శ్రీరస్తు

శ్రీ ధన్వంతరయేనమః.

వైద్యవిద్యా పారంగతులగు

శ్రీమదింద్రకంఠవల్లభాచార్యులచే రచింపబడిన

# వైద్యచింతామణి

## ప్రథమ సంపుటము

శ్రీ బదుకృష్ణదాసుగారి ఆంధ్రతాత్పర్యసహితము


చెన్నపురి:

వావిళ్ల రామస్వామిశాస్త్రులు అండ్ సన్స్

వారిచే ప్రకటితము

1952.



*All Rights Reserved.*

Printed by
V. VENKATESWARA SASTRULU
of V. RAMASWAMY SASTRULU &
AT THE 'VAVILLA' PRESS
Madras.—1952.

# పీఠిక

ఈ ప్రపంచమున జన్మమందిన ప్రతిమానవునకును పురుషార్థచతుష్టయసాధనమునకు శరీరమే ముఖ్యకారణము. అది రక్తమాంసమేదోమజ్జాస్థిచర్మ సిరాదియుక్తమై అపథ్యాదిదోషవ్యాజమువలనను పూర్వజన్మకృతపాపమువలనను అనేకవిధవ్యాధులకు నావల మగును. ఆ వ్యాధులబారినుండి శరీరరక్షణము చేసికొని ఆరోగ్యమునుపొంది సుఖింపఁగోరుట అత్యావశ్యకము. శరీరారోగ్యములేక మఱి యెన్ని విధములయిన భాగ్యములున్నను నిరర్థకములే. కనుక శరీరారోగ్యదీర్ఘాయుస్సంపాదనము మానవునకు ప్రథమకర్తవ్యము. ఆమార్గము నుపదేశించునది ఆయుర్వేదము.

అట్టి ఆయుర్వేదమును మన ప్రాచీనఋషులు శ్రీధన్వంతరివద్దనుండి [illegible]దేశమందిరి. అంతటితో నాగక తమతపోబలముచే బుద్ధిసూక్ష్మముచే నావేదమును వ్యాప్తిగావించిరి. వారు సర్వరోగనిదానములు స[illegible]విధచికిత్సలు సుశ్రుతాదుల కనుభూతము గావించిరి. సుశ్రుతాదుల [illegible]నుగ్రహముచే శ్రీమదింద్రకంఠవల్లభాచార్యుఁడు ఈవైద్యచిన్తామణి [illegible]యనుగ్రంథమును లోకమునకు ప్రసాదించెను. ఈగ్రంథము లోకమున ప్రచారమునొందుసందర్భమున వర్ణనాతీతములగు దోషములకు నిలయమయ్యెను. అట్టి దోషములనెల్ల యథాశక్తి వైద్యగ్రంథాంతరములసాయమున తొలగింపఁజేసి ప్రకరణాదులు విస్పష్టముగా విభజించి యీముద్రణము నిప్పటికి ప్రచురింపఁగలిగితిమి. దీనిని [illegible]ఠించువారు గుణదోషములు తెలియఁజేసినచో ముద్రణాంతరమున [illegible]గుల కృతజ్ఞతతో దిద్దుకొందుము.

ఇదివరలో ఈశ్రేణి వైద్యగ్రంథములు ప్ర[illegible] [illegible], [illegible], అష్టాంగహృదయము

# వైద్యచింతామణి

## విషయసూచిక


| విషయము. | పుట. |
|---|---|
| మంగళాచరణమ్ | 1 |
| **అష్టస్థానపరీక్ష** | |
| నాడీపరీక్షాప్రకారము | 3 |
| వాతనాడీలక్షణము | 4 |
| పైత్యనాడీలక్షణము | ,, |
| శ్లేష్మనాడీలక్షణము | ,, |
| వాతపిత్తనాడీలక్షణము | ,, |
| వాతశ్లేష్మనాడీలక్షణము | ,, |
| పిత్తశ్లేష్మనాడీలక్షణము | 5 |
| అజీర్ణాదులయందు నాడీలక్షణము | ,, |
| సన్నిపాతనాడీలక్షణము | ,, |
| క్షయనాడీలక్షణము | ,, |
| స్పర్శలక్షణము | 6 |
| రూపలక్షణము | ,, |
| శబ్దలక్షణము | ,, |
| నేత్రపరీక్షాలక్షణము | 7 |
| పురీషలక్షణము | ,, |
| మూత్రపరీక్షాలక్షణము | ,, |
| జిహ్వాపరీక్షాలక్షణము | 8 |
| **పంచలక్షణనిదానప్రకరణమ్** | |
| పంచవిధ రోగవిజ్ఞానస్వరూపము | 8 |
| నిదానపర్యాయశబ్దములు | 9 |
| పూర్వరూపము | ,, |
| రూపము | ,, |
| ఉపశయానుపశయలక్షణములు | 10 |
| సంప్రాప్తి | 11 |

| విషయము. | పుట. |
|---|---|
| సంప్రాప్తిభేదము | 11 |
| వికల్పము-ప్రాధాన్యము-విధిస్వరూపములు | ,, |
| బలకాలస్వరూపము | ,, |
| నిదానపంచకోపసంహారము | 12 |
| నిదానభేదము | ,, |
| మతాంతరనిదానానువాదము | ,, |
| రోగము రోగాంతరమును గల్గించు క్రమము | 13 |
| **జ్వరప్రకరణమ్** | |
| సర్వజ్వరకర్మవిపాకము | 14 |
| సర్వజ్వరశాంతి | ,, |
| శీతజ్వరకర్మవిపాకము | ,, |
| శీతజ్వరశాంతి | ,, |
| మరియొకవిధము | 15 |
| అష్టవిధజ్వరములకు శాంతి | ,, |
| జ్యోతిశ్శాస్త్రాభిప్రాయము | ,, |
| జ్వరసంప్రాప్తి | 16 |
| జ్వరమునకు పూర్వరూపము | ,, |
| జ్వరమునకు విప్రకృష్టకారణము | ,, |
| జ్వరవిభాగములు | 17 |
| వాతజ్వరలక్షణము | |
| పిత్తజ్వరలక్షణము | |
| శ్లేష్మజ్వరలక్షణము | |
| వాతపిత్తజ్వరలక్షణము | |
| వాతశ్లేష్మజ్వరలక్షణము | |

శారీర - ని -- ఉత్తరస్థానములు), ఇలాజుల్ గుర్బా
వైద్యము), చరకసంహిత (సూత్ర - శారీర - ఇంద్రియ-నిదా
చికిత్స - సిద్ధి - కల్పస్థానములు), కాలజ్ఞానము, వైద్యశతశ్లోకి,
కుమారతంత్రము, గదనిగ్రహము, బసవరాజీయము, క్షేమ
శార్ఙ్గధరసంహిత, దేహతత్త్వనిర్ణయము, దేశీయవైద్య
చారుచర్య, రసరత్నాకరము, రాజమార్తాండము, లోలంబరా
వస్తుగుణమహోదధి, వృక్షాయుర్వేదము, శార్ఙ్గధరకృతత్రిశతి,
శారీరము, పరహితసంహిత (సాధారణకాండము), షట్ప్రసని
నాడీజ్ఞానము, మసూచికము, సహదేవపశువైద్యశాస్త్రము, రస
విషవైద్యచింతామణి, మాధవనిదానము. మఱియు సుశ్రుతము
గను, ఆయుర్వేదము, ధన్వంతరినిఘంటువు, మదనకామర
త్వరలో ముద్రణమగును. విద్యార్థులు మా చేయు వైద్యగ్ర
చేయూత యొసఁగుదురు గాక అని ప్రార్థించెదము.

వావిళ్ల రామస్వామిశాస్త్రులు అం

# వైద్యచింతామణి

## విషయసూచిక


| విషయము. | పుట. |
|---|---|
| మంగళాచరణమ్ | 1 |
| **అష్టస్థానపరీక్షా** | |
| నాడీపరీక్షాప్రకారము | 3 |
| వాతనాడీలక్షణము | 4 |
| పైత్యనాడీలక్షణము | „ |
| శ్లేష్మనాడీలక్షణము | „ |
| వాతపిత్తనాడీలక్షణము | „ |
| వాతశ్లేష్మనాడీలక్షణము | „ |
| పిత్తశ్లేష్మనాడీలక్షణము | 5 |
| అజీర్ణాదులయందు నాడీలక్షణము | „ |
| సన్నిపాతనాడీలక్షణము | „ |
| [illegible]యనాడీలక్షణము | „ |
| స్పర్శలక్షణము | 6 |
| రూపలక్షణము | „ |
| శబ్దలక్షణము | „ |
| నేత్రపరీక్షాలక్షణము | 7 |
| పురీషలక్షణము | „ |
| మూత్రపరీక్షాలక్షణము | „ |
| జిహ్వాపరీక్షాలక్షణము | 8 |
| **పంచలక్షణనిదానప్రకరణమ్** | |
| పంచవిధ రోగవిజ్ఞానస్వరూపము | 8 |
| నిదానపర్యాయశబ్దములు | 9 |
| పూర్వరూపము | „ |
| రూపము | „ |
| ఉపశయానుపశయలక్షణములు | 10 |
| సంప్రాప్తి | 11 |
| సంప్రాప్తిభేదము | 11 |
| వికల్పము-ప్రాధాన్యము-వీటిస్వరూపములు | „ |
| బలాబలస్వరూపము | „ |
| నిదానపంచకోపసంహారము | 12 |
| నిదానవిశేషము | „ |
| మతాంతరనిదానానువాదము | „ |
| రోగము రోగాంతరమును గల్గించు క్రమము | 13 |
| **జ్వరప్రకరణమ్** | |
| సర్వజ్వరకర్మవిపాకము | 14 |
| సర్వజ్వరశాంతి | „ |
| శీతజ్వరకర్మవిపాకము | „ |
| శీతజ్వరశాంతి | „ |
| మణియుక్తవిధము | 15 |
| అష్టవిధజ్వరమునకు శాంతి | „ |
| జ్యోతిశ్శాస్త్రాభిప్రాయము | „ |
| జ్వరసంప్రాప్తి | 16 |
| జ్వరమునకు పూర్వరూపము | „ |
| జ్వరమునకు విప్రకృష్టకారణము | „ |
| జ్వరవిభాగములు | 17 |
| వాతజ్వరలక్షణము | |
| పిత్తజ్వరలక్షణము | |
| శ్లేష్మజ్వరలక్షణము | |
| వాతపిత్తజ్వరలక్షణము | |
| వాతశ్లేష్మజ్వరలక్షణము | |

| విషయము. | పుట. | విషయము. |
|---|---|---|
| శ్లేష్మవాతజ్వరలక్షణము | 19 | జ్వరవర్జ్యములు |
| పిత్తశ్లేష్మజ్వరలక్షణము | 20 | అసాధ్యదోషసామాన్యలక్షణము |
| శ్లేష్మపిత్తజ్వరలక్షణము | ,, | స్త్రీసంగమదోషలక్షణము |
| అజీర్ణజ్వరలక్షణము | ,, | విషమదోషలక్షణము |
| అభిఘాతజ్వరలక్షణము | ,, | విషమశీతదోషలక్షణము |
| భూతజ్వరలక్షణము | 21 | రక్తజిహ్వాకదోషలక్షణము |
| ఆహికజ్వరలక్షణము | ,, | పీతజిహ్వాకదోషలక్షణము |
| ఆహికజ్వరనామములు | ,, | కృష్ణజిహ్వాకదోషలక్షణము |
| మతాంతరమున సంతతాదిజ్వరముల | | శ్వేతజిహ్వాకదోషలక్షణము |
| లక్షణములు | 22 | సప్తవిధదోషములకు-కాలప్రమాణ |
| ధాతుగతజ్వరనామములు | ,, | జ్వరదినచర్య |
| రసగతజ్వరలక్షణము | 23 | వాతికాదిజ్వరదినప్రమాణము |
| రక్తగతజ్వరలక్షణము | ,, | గంజిపోయవలసినకాలము |
| మాంసగతజ్వరలక్షణము | ,, | త్రిదోషములకు త్రివిధలంఘనము |
| మేదోగతజ్వరలక్షణము | ,, | లంఘనము చేయరానివారు |
| మజ్జాగతజ్వరలక్షణము | ,, | ప్రకారాంతరమున జ్వరము |
| అస్థిగతజ్వరలక్షణము | 24 | వాతజ్వరలక్షణము |
| శుక్లగతజ్వరలక్షణము | ,, | పైత్యజ్వరలక్షణము |
| విషమజ్వరలక్షణము | ,, | శ్లేష్మజ్వరలక్షణము |
| మహారాఖ్యజ్వరలక్షణము | ,, | వాతపైత్యజ్వరలక్షణము |
| శీతజ్వరలక్షణము | 25 | వాతశ్లేష్మజ్వరలక్షణము |
| దోషహేతుకజ్వరలక్షణము | ,, | పైత్యశ్లేష్మజ్వరలక్షణము |
| అంతర్దాహజ్వరలక్షణము | ,, | వాతపైత్యశ్లేష్మజ్వరలక్షణము |
| విషమశీతజ్వరలక్షణము | 26 | భూతావేశజ్వరలక్షణము |
| ఆమజ్వరలక్షణము | ,, | అభిచారజ్వరలక్షణము |
| ఆగంతుకాష్టజ్వరనామములు | ,, | దైవప్రకోపజ్వరలక్షణము |
| గ్రహావేశజ్వరలక్షణము | ,, | భీతిజ్వరలక్షణము |
| ఔషధజ్వరలక్షణము | ,, | పిశాచజ్వరలక్షణము |
| విషజజ్వరలక్షణము | 27 | గంధర్వజ్వరలక్షణము |
| క్రోధ-భీ శోకజ్వరములలక్షణములు | ,, | తాంత్రికజ్వరలక్షణము |
| కామజ్వరలక్షణము | ,, | మహారాఖ్యజ్వరలక్షణము |
| అభిచారజ్వరలక్షణము | ,, | ప్రలాపజ్వరలక్షణము |
| జ్వరదోషోత్పత్తి | ,, | శీతజ్వరలక్షణము |

| విషయము. | పుట. | విషయము. | పుట. |
|---|---|---|---|
| శ్వసనజ్వరలక్షణము | 44 | సన్నిపాతజ్వరలక్షణము | 66 |
| శ్రమజ్వరలక్షణము | 45 | పురాణజ్వరలక్షణము | 67 |
| హారిద్రాజ్వరలక్షణము | ,, | కుమ్ముజ్వరలక్షణము | ,, |
| కామజ్వరలక్షణము | 46 | ఏకాహికజ్వరలక్షణము | 68 |
| ప్రాతఃకాలజ్వరలక్షణము | 47 | ద్వ్యాహికజ్వరలక్షణము | ,, |
| మధ్యాహ్నజ్వరలక్షణము | ,, | త్ర్యాహికజ్వరలక్షణము | 69 |
| సాయంకాలజ్వరలక్షణము | 48 | చాతుర్థికజ్వరలక్షణము | 70 |
| నిశాజ్వరలక్షణము | ,, | పంచాహికజ్వరలక్షణము | ,, |
| కోపజ్వరలక్షణము | 49 | సంతతజ్వరలక్షణము | 71 |
| ప్రలాపజ్వరలక్షణము | ,, | సతతకజ్వరలక్షణము | ,, |
| అభయజ్వరలక్షణము | 50 | పక్షాంతికజ్వరలక్షణము | 72 |
| జ్వరహీనజ్వరలక్షణము | 51 | వాతజ్వరకషాయములు | 73 |
| సంధిమాంసజ్వరలక్షణము | 52 | పిత్తజ్వరకషాయములు | 75 |
| ఆమజ్వరలక్షణము | 53 | శ్లేష్మజ్వరకషాయములు | 77 |
| అగ్నిమాంద్యజ్వరలక్షణము | ,, | వాతపిత్తజ్వరకషాయములు | 79 |
| వమనజ్వరలక్షణము | 54 | వాతశ్లేష్మజ్వరకషాయము | 80 |
| తృష్ణాజ్వరలక్షణము | ,, | పిత్తశ్లేష్మజ్వరకషాయము | ,, |
| హిక్కాజ్వరలక్షణము | 55 | ద్వంద్వజ్వరకషాయము | 81 |
| అనిద్రాజ్వరలక్షణము | 56 | అజీర్ణజ్వరకషాయము | ,, |
| కాసజ్వరలక్షణము | ,, | ఏకాహికజ్వరకషాయము | ,, |
| రసగతజ్వరలక్షణము | 57 | ద్వ్యాహికజ్వరకషాయము | ,, |
| రక్తగతజ్వరలక్షణము | 58 | త్ర్యాహికజ్వరకషాయము | 82 |
| మాంసగతజ్వరలక్షణము | ,, | చాతుర్థికజ్వరకషాయము | ,, |
| మేదోగతజ్వరలక్షణము | 59 | పంచాహికజ్వరకషాయము | ,, |
| అస్థిగతజ్వరలక్షణము | ,, | సర్వాహికజ్వరకషాయము | ,, |
| మజ్జాగతజ్వరలక్షణము | 60 | సన్నిపాతాదిజ్వరకషాయము | ,, |
| శుక్లగతజ్వరలక్షణము | 61 | అంతర్గతజ్వరకషాయము | 83 |
| పిటకాజ్వరలక్షణము | ,, | పురాణజ్వరకషాయము | ,, |
| విస్ఫోటకజ్వరలక్షణము | 62 | రక్తగతజ్వరకషాయము | ,, |
| కంపజ్వరలక్షణము | 63 | విషమజ్వరకషాయములు | |
| శోఫజ్వరలక్షణము | 64 | శీతజ్వరకషాయము | |
| అభిఘాతజ్వరలక్షణము | ,, | దోషపాకజ్వరకషాయము | |
| త్రికాలజ్వరలక్షణము | 65 | అంతర్దాహజ్వరకషాయము | |

| విషయము. | పుట. |
|---|---|
| విషమశీతజ్వరకషాయము | 85 |
| సర్వదోషజ్వరములకు పంచకోల కషాయము | 86 |
| అష్టమూలకషాయము | ,, |
| అష్టాదశ మూలకషాయము | ,, |
| సంధ్యాజ్వరకషాయము | 87 |
| రాత్రిజ్వర కషాయము | ,, |
| వాతపిత్తకఫజ్వరములకు - హిరణ్యగర్భరసము | 88 |
| వాతపిత్తకఫజ్వరములకు - శరభేశ్వర రసము | ,, |
| జ్వరములకు నారసింహరసము | 89 |
| జ్వరములకు - గరుడధ్వజరసము | ,, |
| సర్వజ్వరములకు - నారాయణరసము | ,, |
| సర్వజ్వరములకు, వైష్ణవీరసము | 90 |
| సర్వజ్వరములకు, లక్ష్మీనారాయణరసము | ,, |
| సర్వజ్వరములకు, భూతేశ్వరరసము | 91 |
| సర్వజ్వరములకు, త్రిపురాంతకరసము | ,, |
| సర్వజ్వరములకు కాలకంధరరసము | 92 |
| సర్వజ్వరములకు శాంభవీరసము | 93 |
| సర్వజ్వరములకు భద్రకాళీరసము | ,, |
| సర్వజ్వరములకు భువనేశ్వరరసము | 94 |
| సర్వజ్వరములకు ఉమామహేశ్వర రసం | ,, |
| ఉగ్రజ్వరమునకు పితామహరసము | 95 |
| సర్వజ్వరములకుభారతీరసము | ,, |
| సర్వజ్వరములకు కల్యాణరసము | ,, |
| విషమజ్వరములకు భార్గవీరసము | 96 |
| దోషజ్వరములకు రసేంద్రరసము | ,, |
| దోషజ్వరములకు విశ్వంభరరసము | ,, |
| అర్ధనారీశ్వరరసము | 97 |
| అజీర్ణజ్వరములకు - హుతాశనరసము | ,, |
| శీతజ్వరములకు - రామబాణరసము | 98 |
| శీతజ్వరములకు - ఏకమూర్తిరసము | 98 |
| ద్విమూర్తిరసము | ,, |
| త్రిమూర్తిరసము | 99 |
| శీతజ్వరములకు - చంద్రభానురసము | ,, |
| సూర్యప్రభావకరసము | ,, |
| శీతగజాంకుశము | 100 |
| శీతభంజనరసము | ,, |
| ఆహ్నిక, చాతుర్థిక, శీతజ్వరములకు, పంచమూర్తిరసము | 101 |
| ఆహ్నికజ్వరములకు, మహాజ్వరాంకుశరసము | ,, |
| చాతుర్థికజ్వరములకు, [illegible]రసము | ,, |
| అష్టజ్వరములకు, అఘోరనృసింహరసము | 102 |
| అష్టజ్వరములకు చంద్రశేఖరరసము | ,, |
| దోషజ్వరములకు విషామృతరసము | 103 |
| సర్వజ్వరాంకుశము | 104 |
| సర్వజ్వరములకు శీతజ్వరాంకుశము | ,, |
| నవజ్వరములకు జ్వరధూమకేతురసము | ,, |
| నవజ్వరేభాంకుశరసము | ,, |
| వాతజ్వరమునకు పిప్పల్యాదిచూర్ణము | 105 |
| ద్రాక్షాదిచూర్ణము | ,, |
| కఫజ్వరములకు కళింగాదిచూర్ణము | ,, |
| కఫజ్వరములకు త్రిఫలాదిచూర్ణము | ,, |
| కఫజ్వరాదులకు కట్ఫలాదిచూర్ణము | ,, |
| కఫపిత్తజ్వరమునకు, కటుకీచూర్ణము | 106 |
| విషమజ్వరమునకు భూనింబాదిచూర్ణము | ,, |
| విషమజ్వరములకు [illegible]చూర్ణము | ,, |
| విషమజ్వరములకు [illegible] | ,, |
| ఏకాహికాదిజ్వరములకు [illegible] చూర్ణము | 107 |
| విషమజ్వరాగ్నిమాంద్యములకు [illegible] చూర్ణము | 107 |
| విషమజ్వరమునకు దీప్యాదిచూర్ణము | ,, |
| శీతజ్వరమునకు, [illegible] కల్యాణము | ,, |
| జీరకాదిచూర్ణము | 108 |

విషమజ్వరములకు పంచతిక్తఘృతము ,,
షట్పలఘృతము 112
అమృతాద్యఘృతము ,,
శుంఠ్యాదిఘృతము ,,
ఆహ్నికజ్వరములకు అమృతషట్పల ఘృతము 113
జీర్ణజ్వరములకు వాసాదిఘృతము ,,
పిప్పల్యాదిఘృతము ,,
భూతజ్వరమునకు మధూకనస్యము 114
భూతజ్వరములకు వ్యోషాది నస్యము ,,
దోషజ్వరమునకు నస్యములు ,,
శీతజ్వరనస్యము 115
ఆహ్నికజ్వరనస్యము ,,
చాతుర్థికజ్వరములకు హింగునస్యము ,,
మునిద్రుమనస్యము ,,
జీర్ణజ్వరములకు నస్యము ,,
మూర్ఛాజ్వరమునకు ఆర్ద్రకాదినస్యము ,,
జ్వరహర ధూపములు 116
శీతజ్వరధూపము
దోషజ్వరధూపము ,,
జ్వరములకు అజాదిధూపము ,,
ఆగంతుకాదిజ్వరపథ్యము ,,
విషమజ్వరపథ్యములు 122
తరుణజ్వరములకు అపథ్యములు ,,
సర్వజ్వరములకు అపథ్యములు ,,


## సన్నిపాతప్రకరణమ్


సన్నిపాతభేదములు 123
వాతోల్బణసన్నిపాతలక్షణము 124
పిత్తోల్బణసన్నిపాతలక్షణము ,,
కఫోల్బణసన్నిపాతలక్షణము ,,
వాతపిత్తోల్బణసన్నిపాతలక్షణము ,,
వాతశ్లేష్మోల్బణసన్నిపాతము 125
పిత్తకఫోల్బణసన్నిపాతలక్షణము ,,
హీనవాత, మధ్యపిత్త, శ్లేష్మాధిక, సన్నిపాతలక్షణము ,,
హీనవాతమధ్యకఫపిత్తాధికసన్నిపాతలక్షణము ,,
హీనపిత్తమధ్యకఫవాతాధికసన్నిపాతలక్షణము ,,
హీనపిత్తమధ్యవాతశ్లేష్మాధికసన్నిపాతలక్షణము 126

| విషయము. | పుట. |
|---|---|
| విషమశీతజ్వరకషాయము | 85 |
| సర్వదోషజ్వరములకు పంచకోల కషాయము | 86 |
| అష్టమూలకషాయము | ,, |
| అష్టాదశమూలకషాయము | ,, |
| సంధ్యాజ్వరకషాయము | 87 |
| రాత్రిజ్వరకషాయము | ,, |
| వాతపిత్తకఫజ్వరములకు - హిరణ్యగర్భరసము | 88 |
| వాతపిత్తకఫజ్వరములకు - శరభేశ్వరరసము | ,, |
| జ్వరములకు నారసింహరసము | 89 |
| జ్వరములకు - గరుడధ్వజరసము | ,, |
| సర్వజ్వరములకు - నారాయణరసము | ,, |
| సర్వజ్వరములకు, వైష్ణవీరసము | 90 |
| సర్వజ్వరములకు, లక్ష్మీనారాయణరసము | ,, |
| సర్వజ్వరములకు, భూతేశ్వరరసము | 91 |
| సర్వజ్వరములకు, త్రిపురాంతకరసము | ,, |
| సర్వజ్వరములకు కాలకంధరరసము | 92 |
| సర్వజ్వరములకు శాంభవీరసము | 93 |
| సర్వజ్వరములకు భద్రకాళీరసము | ,, |
| సర్వజ్వరములకు భువనేశ్వరరసము | 94 |
| సర్వజ్వరములకు ఉమామహేశ్వర రసం | ,, |
| ఉగ్రజ్వరమునకు పితామహరసము | 95 |
| సర్వజ్వరములకు భారతీరసము | ,, |
| సర్వజ్వరములకు కల్యాణరసము | ,, |
| విషమజ్వరములకు భార్గవీరసము | 96 |
| దోషజ్వరములకు రసేంద్రరసము | ,, |
| దోషజ్వరములకు విశ్వంభరరసము | ,, |
| అర్ధనారీశ్వరరసము | 97 |
| అజీర్ణజ్వరములకు - హుతాశనరసము | ,, |
| శీతజ్వరములకు - రామబాణరసము | 98 |
| శీతజ్వరములకు - ఏకమూర్తిరసము | 98 |
| ద్విమూర్తిరసము | ,, |
| త్రిమూర్తిరసము | 99 |
| శీతజ్వరములకు - చండభానురసము | ,, |
| సూర్యప్రభావతి రసము | ,, |
| శీతగజాంకుశము | 100 |
| శీతభంజనరసము | ,, |
| ఐకాహిక, చాతుర్థిక, శీతజ్వరములకు, పంచమూర్తిరసము | 101 |
| ఐకాహికజ్వరములకు, మహాజ్వరాంకుశరసము | ,, |
| ఐకాహికచాతుర్థికజ్వరములకు, రసరాజరసము | ,, |
| అష్టజ్వరములకు, అమోఘాస్త్ర రసము | 102 |
| అష్టజ్వరములకు చంద్రహాసరసము | ,, |
| దోషజ్వరములకు విషామృతరసము | 103 |
| సర్వజ్వరాంకుశము | 104 |
| సర్వజ్వరములకు భేదిజ్వరాంకుశము | ,, |
| నవజ్వరములకు జ్వరధూమకేతురసము | ,, |
| నవజ్వరేభాంకుశరసము | ,, |
| వాతజ్వరమునకు పిప్పల్యాదిచూర్ణము | 105 |
| ద్రాక్షాదిచూర్ణము | ,, |
| కఫజ్వరములకు కళింగాదిచూర్ణము | ,, |
| కఫజ్వరములకు త్రిఫలాదిచూర్ణము | ,, |
| కఫజ్వరాదులకు కట్ఫలాదిచూర్ణము | ,, |
| కఫపిత్తజ్వరమునకు, కటుకీచూర్ణము | 106 |
| విషమజ్వరమునకు భూనింబాదిచూర్ణము | ,, |
| విషమజ్వరములకు మరిచాదిచూర్ణము | ,, |
| విషమజ్వరములకు జీరకగుడము | ,, |
| ఏకాహికాదిజ్వరములకు నింబాది చూర్ణము | 107 |
| విషమజ్వరాగ్నిమాంద్యాదులకు శృంగబేరాది చూర్ణము | 107 |
| విషమజ్వరమునకు దీప్యాదిచూర్ణము | ,, |
| శీతజ్వరమునకు, గోజిహ్వాదికల్కము | ,, |
| జీరకాదిచూర్ణము | 108 |

| విషయము. | పుట. |
|---|---|
| ధూర్తభైరవచూర్ణము | 108 |
| షడ్భాగాదిచూర్ణము | ,, |
| తాళీసాదిచూర్ణము | 109 |
| త్రిఫలాదిచూర్ణము | ,, |
| లవంగాదిచూర్ణము | ,, |
| దారుణజ్వరములకు, ధాన్యాది చూర్ణము | 110 |
| గోరోచనాదిచూర్ణము | ,, |
| సర్వజ్వరములకు, సితోపలాదిచూర్ణము | ,, |
| అష్టవిధజ్వరములకు భార్గ్యాది చూర్ణము | 111 |
| పిత్తజ్వరమునకు శతధౌతఘృతము | ,, |
| విషమజ్వరములకు పంచతిక్తఘృతము | ,, |
| షట్పలఘృతము | 112 |
| అమృతాద్యఘృతము | ,, |
| శుంఠ్యాదిఘృతము | ,, |
| అభిషంగజ్వరములకు అమృతషట్పల ఘృతము | 113 |
| జీర్ణజ్వరములకు వాసాదిఘృతము | ,, |
| పిప్పల్యాదిఘృతము | ,, |
| భూతజ్వరమునకు మధూకనస్యము | 114 |
| భూతజ్వరములకు హింగ్వాది నస్యము | ,, |
| దాహజ్వరమునకు నస్యములు | ,, |
| శీతజ్వరనస్యము | 115 |
| అభిషంగజ్వరనస్యము | ,, |
| ధాతుస్థజ్వరములకు హింగునస్యము | ,, |
| ముని(ద్రు)మనస్యము | ,, |
| జీర్ణజ్వరములకు నస్యము | ,, |
| మహాజ్వరమునకు అగ్ర్యాదినస్యము | ,, |
| జ్వరహర ధూపములు | 116 |
| శీతజ్వరధూపము | |
| దాహజ్వరధూపము | ,, |
| జ్వరములకు అరాదిధూపము | ,, |
| విషమజ్వరమునకు పలాదిధూపము | 116 |
| సర్వజ్వరములకు మహాతార్క్ష్యధూపము | ,, |
| గుగ్గుల్వాదిధూపము | 117 |
| ధాతుస్థజ్వరమునకు ఉలూక పక్షధూపము | ,, |
| విషమజ్వరములకు శ్రీంధవాద్యంజనము | ,, |
| సర్వజ్వరహరజ్వరాంజనము | ,, |
| జ్వరాంతపానములు | ,, |
| జ్వరాపథ్యములు | 118 |
| మధ్యమజ్వరపథ్యములు | ,, |
| జ్వరపథ్యములు | 119 |
| జీర్ణజ్వరపథ్యములు | 120 |
| ఆగంతుకాదిజ్వరపథ్యము | ,, |
| విషమజ్వరపథ్యములు | 122 |
| దారుణజ్వరములకు అపథ్యములు | ,, |
| సర్వజ్వరములకు అపథ్యములు | ,, |


## సన్నిపాతప్రకరణమ్


| | |
|---|---|
| సన్నిపాతభేదములు | 123 |
| వాతోల్బణసన్నిపాతలక్షణము | 124 |
| పిత్తోల్బణసన్నిపాతలక్షణము | ,, |
| కఫోల్బణసన్నిపాతలక్షణము | ,, |
| వాతపిత్తోల్బణసన్నిపాతలక్షణము | ,, |
| వాతశ్లేష్మోల్బణసన్నిపాతము | 125 |
| పిత్తకఫోల్బణసన్నిపాతలక్షణము | ,, |
| హీనవాత, మధ్యపిత్త, శ్లేష్మాధిక, సన్నిపాతలక్షణము | ,, |
| హీనవాతమధ్యకఫపిత్తాధికసన్నిపాతలక్షణము | ,, |
| హీనపిత్తమధ్యకఫవాతాధికసన్నిపాతలక్షణము | ,, |
| హీనపిత్తమధ్యవాతశ్లేష్మాధికసన్నిపాతలక్షణము | 126 |

| విషయము. | పుట. |
|---|---|
| హీనకఫమధ్యవాతపిత్తాధికసన్నిపాత లక్షణము | 126 |
| హీనకఫమధ్యపిత్తవాతాధికసన్నిపాత లక్షణము | ,, |
| మతాంతరమున సన్నిపాతభేదములు | ,, |
| సంధికసన్నిపాతలక్షణము | 127 |
| అంతకసన్నిపాతలక్షణము | ,, |
| హృద్దాహసన్నిపాతలక్షణము | ,, |
| చిత్తవిభ్రమసన్నిపాతలక్షణము | 128 |
| శీతాంగసన్నిపాతలక్షణము | 129 |
| తాంద్రికసన్నిపాతలక్షణము | ,, |
| కంఠకుబ్జసన్నిపాతలక్షణము | 130 |
| కర్ణికసన్నిపాతలక్షణము | ,, |
| కర్ణికయందసాధ్యలక్షణము | ,, |
| భుగ్ననేత్రసన్నిపాతలక్షణము | 131 |
| రక్తష్ఠీవసన్నిపాతలక్షణము | ,, |
| ప్రకారాంతరమున రక్తష్ఠీవిసన్నిపాత లక్షణము | ,, |
| ప్రలాపసన్నిపాతలక్షణము | 132 |
| జిహ్వకసన్నిపాతలక్షణము | ,, |
| అభిన్యాససన్నిపాతలక్షణము | 133 |
| సాధ్యసన్నిపాతములు | ,, |
| అసాధ్యసన్నిపాతములు | ,, |
| సన్నిపాత దివసప్రమాణము | ,, |
| ధాతుపాక లక్షణము | 135 |
| మలపాకలక్షణము | ,, |
| సంధికసన్నిపాత కషాయము | ,, |
| అంతకసన్నిపాత కషాయము | ,, |
| హృద్దాహసన్నిపాతకషాయము | ,, |
| చిత్తవిభ్రమసన్నిపాతమునకు కషాయము | 136 |
| శీతాంగసన్నిపాతమునకు కషాయము | ,, |
| తాంద్రికసన్నిపాతమునకు కషాయము | ,, |

| విషయము. | పుట. |
|---|---|
| మరియొక కషాయము | 136 |
| కంఠకుబ్జసన్నిపాతమునకు కషాయము | ,, |
| కర్ణికసన్నిపాతమునకు కషాయము | ,, |
| భుగ్ననేత్రసన్నిపాతమునకు కషాయము | 137 |
| రక్తష్ఠీవసన్నిపాతమునకు కషాయము | ,, |
| ప్రలాపసన్నిపాతమునకు కషాయము | ,, |
| జిహ్వకసన్నిపాతమునకు కషాయము | ,, |
| అభిన్యాససన్నిపాతమునకు కషాయము | ,, |
| త్రయోదశసన్నిపాతములకు కషాయము | 138 |
| దశమూల కషాయము | ,, |
| సంధికసన్నిపాతమునకు భూతభైరవ రసము | ,, |
| అన్తకసన్నిపాతమునకు విజయభైరవ రసము | 139 |
| హృద్దాహసన్నిపాతమునకు సంగర భైరవరసము | ,, |
| చిత్తవిభ్రమసన్నిపాతమునకు మదన భైరవరసము | ,, |
| శీతాంగసన్నిపాతమునకు ఆనంద భైరవరసము | 140 |
| తాంద్రికసన్నిపాతమునకు మహా భైరవరసము | ,, |
| కంఠకుబ్జసన్నిపాతమునకు స్వచ్ఛంద భైరవరసము | 141 |
| కర్ణికసన్నిపాతమునకు కల్యాణ భైరవరసము | ,, |
| భుగ్ననేత్రసన్నిపాతమునకు విదారణ భైరవరసము | 142 |
| రక్తష్ఠీవసన్నిపాతమునకు సన్నిపాత భైరవరసము | ,, |

| విషయము. | పుట. |
|---|---|
| ప్రలాపసన్నిపాతమునకు కారుణ్యభైరవరసము | 142 |
| జిహ్వకసన్నిపాతమునకు సిద్ధభైరవరసము | 143 |
| అభిన్యాససన్నిపాతమునకు కరవాలభైరవరసము | ,, |
| త్రయోదశసన్నిపాతములకు త్రయోదశభైరవవిశేషనామములు | 144 |
| సన్నిపాతములకు వీరవిక్రమరసము | ,, |
| సన్నిపాతములకు త్రివిక్రమరసము | ,, |
| సన్నిపాతములకు, జయవిక్రమరసము | 145 |
| సన్నిపాతములకు, మహేంద్రరసము | ,, |
| సన్నిపాతములకు లోకేశ్వరరసము | 146 |
| సర్వసన్నిపాతములకు మహాభైరవరసము | ,, |
| సన్నిపాతములకు మృత్యుంజయరసము | ,, |
| సన్నిపాతములకు ప్రళయానలరసము | 147 |
| సన్నిపాతములకు, పాశుపతాస్త్రరసము | ,, |
| త్రయోదశసన్నిపాతములకు రోగవిదారణరసము | 148 |
| త్రయోదశసన్నిపాతములకు రాజరాజేశ్వరరసము | ,, |
| సన్నిపాతములకు, కాలాగ్నిరుద్రరసము | 149 |
| సన్నిపాతములకు మృతసంజీవినిరసము | ,, |
| సన్నిపాతములకు ధన్వంతరిరసము | 150 |
| త్రయోదశసన్నిపాతములకు ఫణిభూషణరసము | ,, |
| సన్నిపాతములకు సన్నిపాతదావానలరసము | 151 |
| సన్నిపాతములకు రోగభంజనరసము | ,, |
| సన్నిపాతములకు దోషజ్వరములకు కాలభైరవరసము | 152 |
| సకలసన్నిపాతములకు ప్రాణాగ్నికుమారరసము | 152 |
| సర్వసన్నిపాతములకు సుదివ్యాగ్నికుమారరసము | 153 |
| సర్వసన్నిపాతములకు ఉత్తమాగ్నికుమారరసము | ,, |
| సన్నిపాతజ్వరశోషజ్వరములకు విశ్వంభరరసము | 154 |
| అసాధ్యసన్నిపాతములకు మహాకాలాగ్నిరుద్రరసము | ,, |
| సన్నిపాతములకు యోగసాధరసము | 155 |
| సన్నిపాతములకు విషసూచికారరసము | ,, |
| సన్నిపాతములకు సన్నిపాతకులాంతకరసము | 156 |
| సన్నిపాతములకు పంచవక్త్రరసము | ,, |
| త్రయోదశసన్నిపాతములకు పరశురామావతారము | ,, |
| చిత్తవిభ్రమసన్నిపాతమునకు కణాద్యంజనము | 157 |
| తాంద్రికసన్నిపాతమునకు రాస్నాద్యంజనము | ,, |
| తురంగలాలాద్యంజనము | ,, |
| అభిన్యాసమునకు శిరీషబీజాద్యంజనము | ,, |
| సన్నిపాతశోషములకు హరిద్రాంజనము | 158 |
| జ్యోతిర్మయాంజనము | ,, |
| ప్రబోధాంజనము | ,, |
| బాలసూర్యోదయాంజనము | ,, |
| భైరవాంజనము | 159 |
| విష్ణ్వాంజనము | ,, |
| వీరభద్రాంజనము | ,, |
| ప్రకాశాంజనము | ,, |
| దివ్యాంజనము | ,, |

| విషయము. | పుట. |
|---|---|
| సంధికసన్నిపాతమునకు నిర్గుండ్యాది ధూపము | 160 |
| హృద్దాహసన్నిపాతమునకు అగరు ధూపము | ,, |
| సర్వసన్నిపాతములకు నాగార్జున ధూపము | ,, |
| సన్నిపాతములకు క్షేత్రపాలకధూపము | ,, |
| చిత్తవిభ్రమ సన్నిపాతమునకు కుంభోద్భవనస్యము | 161 |
| తాంద్రికసన్నిపాతములకు కృష్ణాది నస్యము | ,, |
| కంఠకుబ్జసన్నిపాతమునకు కృష్ణాది నస్యము | ,, |
| కర్ణికసన్నిపాతమునకు మరిచాదినస్యము | ,, |
| భుగ్ననేత్రసన్నిపాతమునకు మరిచాదినస్యము | ,, |
| రక్తష్ఠీవిసన్నిపాతమునకు దూర్వాది నస్యములు | 162 |
| భస్మేశ్వరనస్యము | ,, |
| అర్కేశ్వరనస్యము | ,, |
| సన్నిపాతములకు ఈశ్వరీమూలాది నస్యము | ,, |
| సన్నిపాతములకు సువర్ణాదిలేపము | 163 |
| కర్ణమూలశోఫచికిత్సలు | ,, |
| సన్నిపాతానుపానములు | ,, |


## క్షయప్రకరణమ్


| | |
|---|---|
| ఇష్టదేవతాస్తుతి | 164 |
| క్షయరోగపరివారములు | ,, |
| క్షయరోగకర్మవిపాకము | ,, |
| కదళీదానం, బోధాయనః | 165 |
| క్షయరోగహరప్రతిమాదానము | ,, |
| జ్యోతిశ్శాస్త్రాభిప్రాయము | 166 |
| క్షయరోగశాంతి | ,, |

| విషయము. | పుట |
|---|---|
| రాజయక్ష్మనిదానము | 166 |
| అనులోమ విలోమ క్షయసంప్రాప్తి | 167 |
| పూర్వరూపము | ,, |
| వాతక్షయరోగలక్షణము | 168 |
| పిత్తక్షయరోగలక్షణము | ,, |
| శ్లేష్మక్షయరోగలక్షణము | ,, |
| వాతపిత్తక్షయరోగలక్షణము | ,, |
| వాతశ్లేష్మక్షయరోగలక్షణము | 169 |
| పిత్తశ్లేష్మక్షయరోగలక్షణము | ,, |
| సన్నిపాతక్షయరోగలక్షణము | ,, |
| రక్తక్షయరోగలక్షణము | ,, |
| క్షయకు ప్రధానలక్షణములు | ,, |
| ఏకాదశరూప షడ్రూప త్రిరూపక్షయల వివరణము | 170 |
| పునరసాధ్యలక్షణము | ,, |
| సాధ్యలక్షణము | 171 |
| పునరసాధ్యలక్షణము | ,, |
| వ్యవాయాదిశోష భేదములు | ,, |
| వ్యవాయశోషలక్షణము | ,, |
| శోకశోషలక్షణము | ,, |
| జరాశోషలక్షణము | 172 |
| అధ్వశోషలక్షణము | ,, |
| వ్యాయామశోషలక్షణము | ,, |
| వ్రణశోషలక్షణము | ,, |
| ఉరఃక్షతక్షయనిదానలక్షణము | 173 |
| క్షతక్షయమునకు అసాధ్యలక్షణము | 174 |
| క్షయసాధ్యాసాధ్యలక్షణములు | ,, |
| మహాక్షయులు | ,, |
| క్షయరోగశాంతిక్రమము | 177 |
| జన్మభేదేన క్షయరోగవివరణము | 178 |
| క్షయరోగగుణములు | 180 |
| రక్తక్షయలక్షణము | ,, |
| రాజయక్ష్మలక్షణము | 181 |

| విషయము. | పుట. |
|---|---|
| సన్నిపాతక్షయలక్షణము | 181 |
| మూర్ఛాక్షయలక్షణము | 182 |
| శోషక్షయలక్షణము | ,, |
| వమనక్షయలక్షణము | 183 |
| గ్రహణీరోగక్షయలక్షణము | ,, |
| శోఫక్షయలక్షణము | 184 |
| తృష్ణాక్షయలక్షణము | ,, |
| అతిసారక్షయలక్షణము | ,, |
| మందాగ్నిక్షయలక్షణము | 185 |
| పాండుక్షయలక్షణము | ,, |
| అజీర్ణక్షయలక్షణము ఇది శూలక్షయ లక్షణము | 186 |
| రక్తక్షయలక్షణము, ఇదే కఫక్షయ | 187 |
| ఉద్గారక్షయలక్షణము, ఇదే కాసక్షయ, | |
| దాహక్షయలక్షణము ఇదే శ్వాసక్షయము | 188 |
| తంద్రాక్షయలక్షణము | ,, |
| హిక్కాక్షయలక్షణము ఇదే హిక్కాక్షయము | 189 |
| నిద్రాక్షయలక్షణము | ,, |
| క్షయరోగములకు మహాగ్నిసర సుందరరసము | 190 |
| నీలకంఠరసము | 191 |
| చింతామణిరసము | ,, |
| త్రైలోక్యచింతామణిరసము | 192 |
| రాజమృగాంకరసము | 193 |
| సువర్ణభూపతిరసము | 194 |
| హేమాభ్రకరసిందూరము | 195 |
| మృగాంకరసము | ,, |
| కంఠాదమృతరసము | 196 |
| వసంతకుసుమాకరము | ,, |
| శంఖేశ్వరరసము | 197 |
| కాలరుద్రరసము | 198 |
| శంఖగర్భపోటలీరసము | 198 |
| హేమగర్భరసము | ,, |
| నాగేశ్వర రసము | 199 |
| కుముదేశ్వరరసము | 200 |
| స్వయమగ్నికుమారరసము | ,, |
| నవరత్నరాజమృగాంకరసము | 201 |
| హేమగర్భపోటలీరసము | 203 |
| సర్వక్షయలకు, శాంతవల్లభరసము | 204 |
| లోకనాథరసము | 205 |
| సర్వరోగములకు, పూర్ణచంద్రోదయ రసము | 208 |
| పిప్పల్యాది రసాయనము | 210 |
| మాక్షికర్ణిరసాయనము | ,, |
| అశ్వగంధరసాయనము | 211 |
| క్షయలకు తాళకసిందూరము | 212 |
| క్షయలకు వరాహాది లేహ్యము | 214 |
| క్షయలకు క్షుద్రాహరీతకీలేహ్యము | ,, |
| క్షయలకు ఖర్జూరాది లేహ్యము | 216 |
| క్షయలకు వాసాది లేహ్యము | 218 |
| క్షయలకు కూష్మాండఘృతము | 219 |
| క్షయలకు పంచసారఘృతము | 220 |
| అశ్వగంధాది ఘృతము | ,, |
| క్షయలకు అర్ద్రకఘృతము | 221 |
| చం[illegible]ఘృతము | 222 |
| పిప్పల్యాద్యఘృతము | ,, |
| క్షయలకు, పిప్పల్యాసవము | 223 |
| ద్రాక్షాసవము | 224 |
| ఖర్జూరాసవము | 225 |
| క్షయలకు, సూర్యప్రభాగుటికలు | ,, |
| లవంగాదిగుటికలు | 226 |
| ద్రాక్షాదిచూర్ణము | 227 |
| క్షయలకు ఏలాదిచూర్ణము | 228 |
| అశ్వగంధాదిచూర్ణము | ,, |

| విషయము. | పుట. |
|---|---|
| కర్పూరాదిచూర్ణము | 229 |
| త్రికట్వాదిచూర్ణము | ,, |
| రాస్నాదిచూర్ణము | 230 |
| మార్కవాదిచూర్ణము | ,, |
| జాతీఫలాదిచూర్ణము | 231 |
| క్షయలకు అశ్వగంధబలాలాక్షాది తైలము | 232 |
| లాక్షాదితైలము | ,, |
| క్షీరతైలము | 233 |
| చందనాదితైలము | ,, |
| రసధాతువృద్ధిచికిత్స | 234 |
| క్షయలకు పథ్యములు | ,, |
| క్షయలకు అపథ్యములు | 236 |
| **పాండు ప్రకరణమ్** | |
| పాండురోగ కర్మవిపాకము | ,, |
| శిరోరోగసహిత పాండురోగకర్మ విపాకము | 237 |
| పాండురోగభేదములు | ,, |
| నిదానపూర్వకసంప్రాప్తి | ,, |
| పాండురోగ పూర్వరూపము | ,, |
| వాతపాండులక్షణము | 288 |
| పిత్తపాండులక్షణము | ,, |
| కఫపాండులక్షణము | ,, |
| సన్నిపాతపాండునిదానలక్షణము | ,, |
| అసాధ్యపాండులక్షణము | ,, |
| మృద్భక్షణజనితపాండురోగ సంప్రాప్తి | 240 |
| పాండువులకు పునర్నవాదికషాయములు | 241 |
| కఫపాండువునకు దశమూలాది కషాయము | 242 |
| ఫలత్రికాదికషాయము | ,, |
| వాసాదికషాయము | ,, |

| విషయము. | పుట. |
|---|---|
| కేసరాదికషాయ భావితమృత్తు | 242 |
| [illegible] | ,, |
| త్రైలోక్యసుందరరసము | 243 |
| త్రి[illegible]సిద్ధరసము | ,, |
| వాతపాండువునకు రసేంద్రసార భూపతిరసము | 244 |
| త్రైలోక్యరసము | ,, |
| ఉదయభాస్కరరసము | 245 |
| కామేశ్వరరసము | 246 |
| పాండ్వరిరసము | ,, |
| పాండుసూదనరసము | 247 |
| వంగేశ్వరరసము | ,, |
| పాండునిగ్రహరసము | ,, |
| అద్రిలరసము | 248 |
| లోహసుందరరసము | ,, |
| మృత్పాండువునకు నవలోహ మండూరము | 249 |
| పునర్నవామండూరము | ,, |
| నారాయణమండూరము | 250 |
| మధుమండూరము | 251 |
| విభీతకలవణము | 252 |
| శతావర్యాదిమండూరము | ,, |
| గోమూత్రసిద్ధమండూరము | 253 |
| పాండవమండూరము | ,, |
| సిద్ధమండూరము | 254 |
| మండూరవటకములు | ,, |
| దార్వ్యాదివటకములు | 255 |
| పునర్నవాదివటకములు | ,, |
| చందనాదివటకములు | 256 |
| మండూరవజ్రవటకములు | 257 |
| పాండురోగమునకు నవాయసాది చూర్ణము | 258 |
| [illegible]చూర్ణము | [illegible] |

| విషయము. | పుట. |
|---|---|
| లోహాదిచూర్ణము | 259 |
| ఏలాదిచూర్ణము | ” |
| పాండువులకు త్రిఫలాదిలేహ్యము | ” |
| పాండువులకు చించాదిలేహ్యము | 260 |
| లఘుచించాదిలేహ్యము | 261 |
| పాండువులకు పంచకోలఘృతము | 262 |
| మృత్తికా పాండువులకు వ్యోషాది ఘృతము | ” |
| చందనాదితైలము | 263 |
| పునర్నవాదితైలము | 264 |
| పాండువులకు అమృతహరీతకీ | ” |
| సౌభాగ్యశుంఠి | 265 |
| మహాసౌభాగ్యశుంఠీ | 267 |
| పాండువులకు లోహరసము | 268 |
| **కామిలా ప్రకరణము** | |
| కామిలారోగకర్మవిపాకము | 269 |
| కామిలారోగాధిదేవతస్వరూపము | 270 |
| కామిలానిదానము | ” |
| కామిలాలక్షణము | ” |
| కుంభకామిలానిదానము | 271 |
| కామిలాఅసాధ్యలక్షణములు | ” |
| హాలీమకకామిలాలక్షణము | ” |
| పానకీలక్షణము | 272 |
| హాలీమకచికిత్సాక్రమము | ” |
| కామిలాకషాయములు | ” |
| గుడూచీకల్కము | 273 |
| హాలీమకమునకు గుడూచీస్వరసము | 274 |
| ధాత్ర్యాదిచూర్ణము | ” |
| అయోరజాదిచూర్ణము | ” |
| లోహాదిచూర్ణము | ” |
| ద్రాక్షాదిచూర్ణము | ” |
| సితాదిచూర్ణము | 275 |
| హరిద్రాచూర్ణము | ” |

| విషయము. | పుట. |
|---|---|
| అయోరజాదిచూర్ణము | 275 |
| కామిలకు పునర్నవాదిలేహ్యము | ” |
| హాలీమకమునకు ఆమలక్యాది లేహ్యము | 276 |
| హాలీమకమునకు సితాదిలేహ్యము | 277 |
| కుంభకామిలకు పంచాస్యరసము | ” |
| మండూరము | 278 |
| హరిద్రాదిఘృతము | ” |
| అమృతాదిఘృతము | ” |
| శిలాజితుయోగము | ” |
| కటుకహరీతకీయోగములు | ” |
| నస్యాదియోగములు | 279 |
| హాలీమకమునకు లోహాభిషిక్తము | ” |
| గోదుగ్ధపానము | ” |
| కామిలాంజనములు | ” |
| హరీతక్యాద్యంజనము | ” |
| నస్యములు | 280 |
| జాలినీఫలాదినస్యము | ” |
| పటోలఫలాదినస్యము | ” |
| పాండువు, కామిల, కుంభకామిల, హాలీమకము వీనికి పథ్యములు | ” |
| అపథ్యములు | 281 |
| **శోథప్రకరణమ్** | |
| శోథసంప్రాప్తి | ” |
| శోథభేదములు | 282 |
| శోథపూర్వరూపము | ” |
| శోథకారణము | ” |
| సామాన్యలక్షణము | 283 |
| వాతజశోథలక్షణము | ” |
| పిత్తజశోథలక్షణము | ” |
| కఫజశోథలక్షణము | ” |
| ద్వంద్వజసన్నిపాతజశోథలక్షణము | 284 |
| అభిఘాతజశోథ ప్రకార లక్షణము | ” |

| విషయము. | పుట. |
|---|---|
| విషజశోఫనిదానలక్షణములు | 284 |
| శోఫోత్పత్తిక్రమము | 285 |
| శోఫసాధ్యాసాధ్యలక్షణము | ,, |
| అసాధ్యలక్షణము | ,, |
| అష్టవిధశోఫలు | 286 |
| కృత్రిమవిషశోఫనిదానలక్షణములు | ,, |
| పాషాణదోషశోఫలక్షణము | ,, |
| వ్రణశోఫలక్షణములు | 287 |
| జ్వరశోఫలక్షణము | 288 |
| ఖడ్గఘాతశోఫలక్షణము | 289 |
| కామిలాశోఫలక్షణము | 290 |
| సర్పదష్టశోఫనిదానము | ,, |
| గంధకశోఫనిదానము | 291 |
| శోఫలకు కిట్టాదికషాయము | 292 |
| శోఫాంకుశరసము | ,, |
| శోఫముద్గరరసము | 293 |
| శోఫారిరసము | ,, |
| శోఫలకు అగ్నికుమారము | 294 |
| శోఫలకు వజ్రమాండూరము | ,, |
| శోఫలకు త్రింత్రిణీమాండూరము | ,, |
| శోఫలకు పథ్యములు | 295 |
| శోఫలయందు అపథ్యములు | ,, |
| **అతిసారప్రకరణమ్** | |
| అతిసారకర్మవిపాకము | ,, |
| దానమంత్రము | 296 |
| మూఢపకర్మవిపాకము | 297 |
| అతిసారనిదానము | ,, |
| అతిసారసంప్రాప్తి | ,, |
| అతిసారపూర్వరూపము | 298 |
| వాతాతిసారలక్షణము | ,, |
| పిత్తాతిసారలక్షణము | ,, |
| కఫాతిసారలక్షణము | 299 |
| [illegible] | |

| విషయము. | పుట. |
|---|---|
| సన్నిపాతాతిసారము | 299 |
| శోషాతిసారలక్షణము | ,, |
| శోకాతిసారలక్షణము | 300 |
| ఆమాతిసార లక్షణము | ,, |
| ఆమపక్వమలలక్షణములు | ,, |
| అసాధ్యలక్షణము | ,, |
| అతిసారోపద్రవములు | 301 |
| రక్తాతిసారనిదానము | 302 |
| మతాంతరమున ద్వంద్వాతిసార లక్షణము | ,, |
| వాతకఫాతిసారనిదానలక్షణములు. | ,, |
| భస్త్రాతిసారనిదానలక్షణములు | ,, |
| ప్రవాహికాసంప్రాప్తి | 303 |
| ప్రవాహికయందువాతాది భేదములు | ,, |
| ప్రవాహికలక్షణము | ,, |
| అతిసారనివృత్తిలక్షణము | ,, |
| అతిసారమునకు కుటజాష్టక కషాయము | 304 |
| వాతాతిసారమునకు పూతీకాది కషాయము | ,, |
| పథ్యాది కషాయము | ,, |
| సువర్చలాదికషాయము | ,, |
| పిత్తాతిసారమునకు కుంభ్యాదికషాయము | ,, |
| మధుయష్ట్యాదికషాయము | 305 |
| కట్ఫలాదికషాయము | ,, |
| బిల్వాదికషాయము | ,, |
| శ్లేష్మాతిసారమునకు పథ్యాదికషాయము | ,, |
| కృమిశత్ర్వాదికషాయము | ,, |
| గోకంటకాదికషాయము | ,, |
| చవ్యాదికషాయము | 306 |
| సమంగాదికషాయము | ,, |
| [illegible] | ,, |

| విషయము. | పుట. |
|---|---|
| ఆమాద్యతిసారములకు చిత్రకాది కషాయము | 306 |
| శ్లేష్మాతిసారమునకు పూతీకాది కల్కము | 307 |
| అంకోలకల్కము | „ |
| శతావరీకల్కము | „ |
| రక్తాతిసారమునకు తిలాదికల్కము | „ |
| ఆమాతిసారమునకు పాఠాదికషాయము | „ |
| కళింగాదికషాయము | 308 |
| జ్వరాతిసారములకు గుడూచ్యాది కషాయము | „ |
| రక్తాతిసారమునకు ఉశీరాదికషాయము | „ |
| పిత్తశ్లేష్మాతిసారమునకు ముస్తాది కషాయము | „ |
| శ్లేష్మపిత్తరక్తాతిసారములకు సమంగాది కల్కము | 309 |
| శ్లేష్మాతిసారమునకు చిత్రకాది కషాయము | „ |
| రక్తాతిసారాదులకు ముస్త కషాయము | „ |
| శోథాతిసారమునకు దేవదారుకషాయము | „ |
| బాలబిల్వాదికల్కము | 310 |
| పక్వాతిసారమునకు కారుణ్యసాగర రసము | „ |
| లోకనాథరసము | „ |
| మహారసము | 311 |
| కనకసుందరరసము | „ |
| పిత్తాతిసారమునకు లోకేశ్వరరసము | 312 |
| సన్నిపాతాతిసారమునకు తృప్తిసాగర రసము | „ |
| ఆనందభైరవీరసమున కనుపానము | 313 |
| సన్నిపాతాతిసారమునకు సన్నిపాత భైరవము | „ |
| జ్వరాతిసారమునకు పంచామృతపర్పటీ రసము | 314 |
| త్రిదోషాతిసారమునకు ఆనందభైరవ రసము | „ |
| ఆమాతిసారమునకు ఆనందరసము | 315 |
| కపిత్థాష్టకచూర్ణము | „ |
| బృహల్లవంగాదిచూర్ణము | 316 |
| జంబ్వాదిచూర్ణము | „ |
| శ్లేష్మాతిసారమునకు కణాది చూర్ణము | 317 |
| అభ్రసూతాది చూర్ణము | „ |
| ఆమాతిసారమునకు హరీతక్యాది చూర్ణము | „ |
| శుంఠ్యాదిచూర్ణము | „ |
| పక్వాతిసారమునకు లోధ్రాది చూర్ణము | 318 |
| కుటజాదిచూర్ణము | „ |
| రక్తాతిసారమునకు రసాంజనాదిచూర్ణము | „ |
| జ్వరాతిసారమునకు వ్యోషాదిచూర్ణము | „ |
| వాతపిత్తాతిసారమునకు కట్ఫలాది చూర్ణము | 319 |
| భస్మాతిసారమునకు శాల్మలీనిర్యాసాది చూర్ణము | „ |
| ప్రవాహికకు లఘుగంగాధరచూర్ణము | „ |
| వృద్ధగంగాధరచూర్ణము | 320 |
| బృహద్దాడిమాష్టక చూర్ణము | „ |
| సర్వాతిసారములకు భల్లాతకాదిచూర్ణము | „ |
| సూతాదిచూర్ణము | 321 |
| అతిసారమునకు కుటజవటికలు | „ |
| సూతాదివటకములు | 322 |
| అభ్రకాది వటకములు | „ |
| బిల్వాదివటకములు | „ |
| సర్వాతిసారమునకు దాడిమీ వటకములు | 323 |

| విషయము. | పుట. |
|---|---|
| జాతీఫలాదివటుకములు | 323 |
| మరీచాదిగుటికలు, జీరకాదిగుటికలు | ,, |
| ముస్తాదిచూర్ణము | 324 |
| కుటజరసక్రియ | ,, |
| జ్వరాతిసారమునకు దాడిమాది లేహ్యము | 325 |
| నవనీతాది లేహ్యము | ,, |
| సర్వాతిసారములకు మసూరాద్య ఘృతము | 326 |
| పిత్తాతిసారమునకు వత్సకాద్యఘృతము | ,, |
| ప్రవాహికకు త్ర్యూషణ ఘృతము | ,, |
| అతిసారాదులకు బిల్వతైలము | ,, |
| ఆమాతిసారమునకు శుంఠీపుటపాకము | 327 |
| జ్వరాతిసారమునకు దరదాదిపుటపాకము | ,, |
| జాతీఫలాదిపుటపాకము | 328 |
| అతిసారపథ్యములు | ,, |
| అతిసారమునకు అపథ్యములు | 329 |


## సంగ్రహణీ ప్రకరణమ్


| విషయము. | పుట. |
|---|---|
| కర్మవిపాకము | 330 |
| కర్మవిపాకశాంతి | 331 |
| గుదరోగ కర్మవిపాకము | ,, |
| సంగ్రహణీనిదానము | ,, |
| గ్రహణీస్థానము | ,, |
| గ్రహణీసంప్రాప్తి, మరియు లక్షణము | 332 |
| గ్రహణికి పూర్వరూపము | ,, |
| వాతికగ్రహణీకారణము | ,, |
| వాతికగ్రహణీలక్షణము | ,, |
| పిత్తసంగ్రహణీనిదానలక్షణము | 333 |
| కఫసంగ్రహణీనిదానలక్షణములు | 334 |
| సన్నిపాతసంగ్రహణీనిదానము | ,, |
| సన్నిపాతగ్రహణీలక్షణము | ,, |
| అసాధ్యలక్షణము | 335 |
| ఘటీయంత్రగ్రహణీ లక్షణము | ,, |
| వాతజగ్రహణికి శాలిపర్ణ్యాది కషాయము | 335 |
| పిత్తజగ్రహణికి తిక్తాదికషాయము | 336 |
| ఆమగ్రహణికి చాతుర్భద్రాదికషాయము | ,, |
| శుంఠ్యాదికషాయము | ,, |
| పునర్నవాదికషాయము | ,, |
| అగ్నిదీప్తికి నాగరాదికషాయము | ,, |
| అతివిషాదికషాయము | 337 |
| దశమూలాదికషాయము | ,, |
| శ్రీఫలాదికల్కము | ,, |
| గ్రహణీకవాటరసము | ,, |
| వాతగ్రహణికి వజ్రకవాటరసము | 339 |
| గ్రహణీ కాముకవారణసింహరసము | 340 |
| గ్రహణీగజకేసరిరసము | ,, |
| సువర్ణరసపర్పటీరసము | 342 |
| అగ్నికుమారరసము | ,, |
| సూతరాజరసము | 343 |
| పూర్ణచంద్రరసేంద్రరసము | ,, |
| చిత్రాంబరరసము | 344 |
| అగస్త్యసూతరాజరసము | ,, |
| కనకసుందరరసము | 345 |
| క్షారతామ్రరసము | ,, |
| సంగ్రహణులకు నాగరాదిచూర్ణము | 346 |
| పిత్తసంగ్రహణికి యవాన్యాది చూర్ణము | 347 |
| రసాంజనాదిచూర్ణము | ,, |
| శ్లేష్మగ్రహణికి కట్వాదిచూర్ణము | ,, |
| రాస్నాదిచూర్ణము | ,, |
| శ్లేష్మవాతగ్రహణికి కర్పూరాది చూర్ణము | 348 |
| భూనింబాదిచూర్ణము | ,, |
| కోష్ఠాదిచూర్ణము | ,, |
| జాతీఫలాదిచూర్ణము | 349 |

| విషయము. | పుట. |
|---|---|
| లాకీచూర్ణము | 350 |
| సన్నిపాతసంగ్రహణికి ముస్తాదిచూర్ణము | ,, |
| లవంగాదిచూర్ణము | ,, |
| పాఠాదిచూర్ణము | 351 |
| శుంఠీఘృతము | ,, |
| పంచమూలఘృతము | ,, |
| పిత్తగ్రహణికి చందనాదిఘృతము | 352 |
| బిల్వాదిఘృతము | ,, |
| చాంగేరీఘృతము | 353 |
| మరిచాదిఘృతము | ,, |
| శుంఠీఘృతము | 354 |
| గ్రహణులకు తాళీసాదివటుకములు | ,, |
| గ్రహణులకు పారదాదివటుకములు | 355 |
| గ్రహణులకు శంఖవటుకములు | ,, |
| గ్రహణులకు సూతాదిగుటికలు | ,, |
| గ్రహణులకు చిత్రకాదిగుటికలు | 356 |
| గ్రహణులకు కాంకాయనగుటికలు | ,, |
| వార్తాకగుటిక | 357 |
| గ్రహణులకు మధుపక్వహరీతకీ | ,, |
| మహాకల్యాణగుడము | 358 |
| ద్రాక్షాసవము | 359 |
| సంగ్రహణీపథ్యములు | 360 |
| అపథ్యములు | 361 |
| **వాతప్రకరణమ్** | |
| భోగవ్యాధి కర్మవిపాకము | 362 |
| చూర్ణమున్ శాంతి | ,, |
| స్థూలమధ్యవాతశ్శాంతి | 363 |
| పక్షవాతశాంతి | ,, |
| రక్తవాతశాంతి | 364 |
| వాతరక్తవాతపిత్తహరశాంతి | ,, |
| వాతపిత్తహరశాంతి | ,, |
| జ్యోతిశ్శాస్త్రోక్తప్రారంభముచే వాతవ్యాధి నిదానము | ,, |

| విషయము. | పుట. |
|---|---|
| వాతప్రభావకథనము | 365 |
| వాతవ్యాధినిదానము | ,, |
| వాతవ్యాధికి పూర్వరూపము | 366 |
| వాతవ్యాధిస్వరూపము, లక్షణము | ,, |
| కోష్ఠగతవాతలక్షణము | 367 |
| కోష్ఠలక్షణము | ,, |
| ఆమాశయగతవాతలక్షణము | ,, |
| ఆమాశయలక్షణము | ,, |
| పక్వాశయస్థవాతలక్షణము | ,, |
| సర్వాంగవాతలక్షణము | ,, |
| గుదస్థితవాతలక్షణము | 368 |
| శ్రోత్రాదిగతవాతలక్షణము | ,, |
| బృంహితవాత లక్షణము | ,, |
| ప్రలాపకవాతము | ,, |
| రసాజ్ఞాననిదానము | ,, |
| త్వక్శూన్యతావాతనిదానము | 369 |
| త్వగ్గతవాత లక్షణము | ,, |
| రక్తగతవాతలక్షణము | ,, |
| మాంసగతవాత లక్షణము | ,, |
| మేదోగతవాతలక్షణము | ,, |
| అస్థిగతవాతలక్షణము | 370 |
| మజ్జాగతవాతలక్షణము | ,, |
| శుక్రగతవాతలక్షణము | ,, |
| స్నాయుగతవాతలక్షణము | ,, |
| సంధిగతవాతనిదానము | ,, |
| పిత్తకఫావృతప్రాణవాయునిదానము | 371 |
| పిత్తకఫావృత ఉదానవాయునిదానము | ,, |
| పిత్తకఫావృతసమానవాయునిదానము | ,, |
| పిత్తకఫావృతఅపానవాయునిదానము | ,, |
| పిత్తకఫావృతవ్యానవాయునిదానము | ,, |
| ఆక్షేపకవాయుసామాన్యలక్షణము | 372 |
| ఆక్షేపకవాతభేదము | ,, |
| అపతంత్రకవాతలక్షణము | ,, |

| విషయము. | పుట |
|---|---|
| దండాపతానకవాతలక్షణము | 372 |
| అపతానకలక్షణము | 373 |
| అపతానకాసాధ్యలక్షణము | ,, |
| అసాధ్యధనుస్తంభవాతలక్షణము | ,, |
| ధనుర్వాతలక్షణము | ,, |
| కుబ్జవాతలక్షణము | 374 |
| అంతరాయామవాతలక్షణము | ,, |
| బాహ్యాయామవాతలక్షణము | ,, |
| పక్షవధవాతలక్షణము | ,, |
| సర్వాంగవాత(రోగ)లక్షణము | 375 |
| పక్షాఘాతవాతవిశేషలక్షణము | ,, |
| అర్దితవాతనిదానలక్షణములు | ,, |
| వాతార్దితవాయులక్షణము | ,, |
| పిత్తాశ్రితకఫాశ్రితార్దితవాయులక్షణము | ,, |
| అర్దితవాతాసాధ్యలక్షణములు | ,, |
| హనుగ్రహనిదానలక్షణములు | 377 |
| మన్యాస్తంభవాయునిదానలక్షణము | ,, |
| జిహ్వాస్తంభవాయుసంప్రాప్తిలక్షణములు | ,, |
| శిరోగ్రహవాయునిదానము | ,, |
| గృధ్రసీవాతలక్షణము | 378 |
| వాతజగృధ్రసీవాతలక్షణము | ,, |
| వాతశ్లేష్మజగృధ్రసీవాతలక్షణము | ,, |
| విశ్వాచీవాతలక్షణము | ,, |
| క్రోష్టుశీర్ష లక్షణము | ,, |
| ఖంజ పంగు పీనిలక్షణము | 379 |
| కలాయఖంజలక్షణము | ,, |
| వాతకంటకనిదానము | ,, |
| పాదదాహలక్షణము | ,, |
| పాదహర్ష లక్షణము | ,, |
| బాహుశోషనిదానము | 380 |
| అపబాహుకలక్షణము | ,, |
| మూకత్వ, మిన్మిణ, గద్గద, వాత ,, లక్షణములు | ,, |

| విషయము. | పుట. |
|---|---|
| ఆధ్మానవాయులక్షణము | 380 |
| ప్రత్యాధ్మాననిదానము | ,, |
| వాతాష్ఠీలానిదానము | 381 |
| ప్రత్యష్ఠీలానిదానము | ,, |
| తూనీవాతలక్షణము | ,, |
| **అశీతి వాతలక్షణములు** | |
| ధూమవాతలక్షణము(౧) | ,, |
| విధూమవాతలక్షణము (౨) | ,, |
| కుహ్యాంగవాతలక్షణము (౩) | 382 |
| కఫవాతలక్షణము (౪) | ,, |
| జిహ్వాంగవాతలక్షణము (౫) | ,, |
| స్కంధవాతలక్షణము (౬) | ,, |
| కంధరవాతలక్షణము (౭) | 383 |
| పాదవాతలక్షణము (౮) | ,, |
| మధువాతలక్షణము (౯) | ,, |
| వస్తివాతలక్షణము (౧౦) | ,, |
| త్రుతవాతలక్షణము (౧౧) | ,, |
| శృంఖలావాతలక్షణము (౧౨) | 384 |
| విస్ఫోటవాతలక్షణము (౧౩) | ,, |
| స్నాయువాతలక్షణము (౧౪) | ,, |
| గృధ్రవాతలక్షణము (౧౫) | ,, |
| పాండువాతలక్షణము (౧౬) | 385 |
| స్ఖలనవాతలక్షణము )౧౭) | ,, |
| శుక్రవాతలక్షణము (౧౮) | |
| మూత్రవాతలక్షణము (౧౯) | 3[illegible] |
| త్వగ్వాతలక్షణము (౨౦) | ,, |
| భోగవాతలక్షణము (౨౧) | |
| కర్ణవాతలక్షణము (౨౨) | ,, |
| కటివాతలక్షణము (౨౩) | ,, |
| మలబద్ధవాతలక్షణము (౨౪) | ,, |
| మూత్రబద్ధవాతలక్షణము (౨౫) | ,, |
| ఊరుస్తంభవాతలక్షణము (౨౬) | 387 |
| [illegible]వాతలక్షణము (౨౭) | |

| విషయము. | పుట. |
|---|---|
| సుప్తివాతలక్షణము (౨౮) | 387 |
| కంపవాతలక్షణము (౨౯) | ,, |
| బాహుకంపవాతలక్షణము (౩౦) | 388 |
| శిరోవాతలక్షణము (౩౧) | ,, |
| సిరావాతలక్షణము (౩౨) | ,, |
| నయనవాతలక్షణము (౩౩) | ,, |
| నాసావాతలక్షణము (౩౪) | ,, |
| ముఖవాతలక్షణము (౩౫) | 389 |
| ఉదరవాతలక్షణము (౩౬) | ,, |
| వస్తీవాతలక్షణము (౩౭) | ,, |
| అజీర్ణవాతలక్షణము (౩౮) | ,, |
| ఆమ్లవాతలక్షణము (౩౯) | ,, |
| అనులోమవాత లక్షణము (౪౦) | 390 |
| విలోమవాతలక్షణము (౪౧) | ,, |
| ధనుర్వాతలక్షణము (౪౨) | ,, |
| పక్షఘాతవాదులక్షణము (౪౩) | ,, |
| అర్ధాంగవాతలక్షణము (౪౪) | 391 |
| పార్శ్వవాతలక్షణము (౪౫) | ,, |
| ఆక్షేపవాతలక్షణము (౪౬) | ,, |
| అగ్నివాతలక్షణము (౪౭) | ,, |
| ఆఢ్యవాతలక్షణము (౪౮) | 392 |
| పాండువాతలక్షణము (౪౯) | ,, |
| స్వేదవాతలక్షణము (౫౦) | ,, |
| [illegible]వాతలక్షణము (౫౧) | ,, |
| [illegible]లక్షణము (౫౨) | ,, |
| [illegible]ణము (౫౩) | 393 |
| మలమధ్యవాతలక్షణము (౫౪) | ,, |
| ర[illegible]లక్షణము (౫౫) | ,, |
| [illegible]ణవాతలక్షణము (౫౬) | ,, |
| ఖంజవాతలక్షణము (౫౭) | 394 |
| కళాయవాతలక్షణము (౫౮) | ,, |
| సర్వాంగవాతలక్షణము (౫౯) | ,, |
| స్థూలవాతలక్షణము (౬౦) | ,, |
| గుల్ఫవాతలక్షణము (౬౧) | 394 |
| అంగుళీవాతలక్షణము (౬౨) | 395 |
| జానువాతలక్షణము (౬౩) | ,, |
| జంఘావాతలక్షణము (౬౪) | ,, |
| అస్థివాతలక్షణము (౬౫) | ,, |
| శాకవాతలక్షణము (౬౬) | ,, |
| భ్రమణవాతలక్షణము (౬౭) | 396 |
| పంగువాతలక్షణము (౬౮) | ,, |
| దండవాతలక్షణము (౬౯) | ,, |
| మందవాతలక్షణము (౭౦) | ,, |
| కోష్ఠవాతలక్షణము (౭౧) | 397 |
| గుల్మవాతలక్షణము (౭౨) | ,, |
| మజ్జావాతలక్షణము (౭౩) | ,, |
| శుక్రవాతలక్షణము (౭౪) | ,, |
| వసావాతలక్షణము (౭౫) | 398 |
| [illegible]వాతలక్షణము (౭౬) | ,, |
| దధివాతలక్షణము (౭౭) | ,, |
| కర్ణవాత లక్షణము (౭౮) | ,, |
| ఊర్ధ్వవాత లక్షణము (౭౯) | ,, |
| ఆమవాతలక్షణము (౮౦) | 399 |
| కోష్ఠగతవాతచికిత్స | ,, |
| ఆమాశయగతవాతచికిత్స | ,, |
| పక్వాశయగతవాతచికిత్స | 400 |
| సర్వాంగవాతచికిత్స | ,, |
| గుదస్థితవాతచికిత్స | 401 |
| శ్రోత్రాదిగతవాతచికిత్స | ,, |
| బృంథవాతచికిత్స | ,, |
| ప్రలాపకవాతచికిత్స | ,, |
| రసోత్థానవాతచికిత్స | 402 |
| సుప్తివాతచికిత్స | ,, |
| ధాతుగతవాయుచికిత్స | ,, |
| స్నాయుగతచికిత్స | ,, |
| సంధిగతవాతచికిత్స | 403 |

| విషయము. | పుట. |
| --- | --- |
| పిత్తకఫాశ్రిత ప్రాణాదివాతచికిత్స | 403 |
| ఆక్షేపకవాతమునకు బలాతైలము | ,, |
| మహారాస్నాదికషాయము | 404 |
| శీతవాతమునకు మహాబలాది కషాయము | 405 |
| పక్షాఘాతవాతమునకు మాషాది కషాయము | ,, |
| కపికచ్ఛ్వాదికషాయము | 406 |
| గృధ్రసీవాతమునకు రాస్నాది కషాయము | ,, |
| స్వచ్ఛందభైరవరసము | ,, |
| సమీరపన్నగరసము | 407 |
| వాతరాక్షసరసము | ,, |
| వాతారిరసము | 408 |
| సమీరగజకేసరిరసము | 409 |
| మృతసంజీవనరసము | ,, |
| వాతగజాంకుశరసము | 410 |
| వ్యాధిగజకేసరిరసము | ,, |
| సూర్యప్రభాఘుటిక | 411 |
| లఘువాతవిధ్వంసనవటి | 413 |
| సపిష్టకుమారము | ,, |
| వాతవిధ్వంసనరసము | ,, |
| సమీరపన్నగరసము | 414 |
| రసేంద్రచింతామణి | ,, |
| కాలకంటకరసము | 415 |
| త్రిగుణాఖ్యరసము | 416 |
| విధూమవాతమునకు వాతారిరసము | ,, |
| ఏకాంగవాతమునకు స్వర్ణారిరసము | 417 |
| మరియొక వాతారిరసము | ,, |
| జిహ్వాంగవాతమునకు వాతాంకుశ రసము | 418 |
| స్కంధవాతమునకు వాతముద్గర రసము | ,, |

| విషయము. | పుట. |
| --- | --- |
| పాదవాతమునకు స్వచ్ఛందనాయక రసము | 419 |
| వస్తివాతమునకు స్వచ్ఛందభైరవ రసము | ,, |
| శృంఖలావాతమునకు త్రిగుణాఖ్య రసము | 420 |
| శుక్లవాతమునకు ఫణిపతిరసము | ,, |
| నష్టేంద్రియమునకు వాతాంతక రసము | 421 |
| సూతికావాతమునకు [illegible] రసము | 422 |
| సూతికావాతమునకు వాతవిధ్వంసి రసము | ,, |
| కటివాతమునకు, వాతకేసరిరసము | 423 |
| ఊరుస్తంభవాతమునకు వాతగజాంకుశరసము | 42 |
| గండవాతమునకు [illegible] | |
| శిరోవాతమునకు [illegible] | ,, |
| ముఖవాతమునకు [illegible] | 425 |
| అర్దితవాతములకు [illegible] రసము | ,, |
| విలోమవాతమునకు వాతవిధ్వంస[illegible] రసము | 426 |
| విలోమవాతమునకు [illegible] రసము | 427 |
| పక్షఘాతవాతమునకు, [illegible] రసము | |
| ఆతపవాతమునకు వాతశార్దూ[illegible] | |
| అగ్నివాతమునకు వీరభద్రరసము | ,, |
| సుప్తవాతమునకు కనకసుందరరసము | 429 |
| రక్తవాతమునకు రక్తవాతాంతక రసము | ,, |
| ధనుర్వాతమునకు వాతచక్రరసము | ,, |

| విషయము. | పుట. |
| --- | --- |
| స్త్యానవాతమునకు వాతోన్మూలన రసము | 430 |
| గుల్ఫవాతమునకు ప్రాణవల్లభరసము | ,, |
| జంఘావాతమునకు లక్ష్మీవిలాసరసము | 431 |
| ధనుర్వాతాదులకు విష్ణుపరాక్రమ రసము | ,, |
| దండవాతమునకు విజయభైరవరసము | 432 |
| మందవాతమునకు కాలకంటకరసము | ,, |
| కోష్ఠవాతమునకు స్వచ్ఛందభైరవ రసము | 433 |
| గుల్మవాతమునకు త్రివిక్రమరసము | ,, |
| దధివాతారిరసము | 434 |
| ఊర్ధ్వవాతమునకు వాతారిరసము | ,, |
| శుంఠీచూర్ణము | ,, |
| నారాచచూర్ణము | 435 |
| హింగ్వాదిచూర్ణము | ,, |
| రాస్నాదిచూర్ణము | ,, |
| శిగ్రుమూలాదిచూర్ణము | 436 |
| అజామోదాదిచూర్ణము | ,, |
| కుష్ఠాదిచూర్ణము | ,, |
| ధూమవాతమునకు త్రిఫలాది చూర్ణము | 437 |
| స్నాయువాతమునకు మునిద్రుమ చూర్ణము | ,, |
| భోగవాతమునకు ఏరండమూల చూర్ణము | ,, |
| మలమధ్యవాతమునకు వాకుచ్యాది చూర్ణము | ,, |
| ముఖవాతమునకు విళంగాదిధూమ పానము | 438 |
| పథ్యాదిగుగ్గులు | ,, |
| ద్వాత్రింశకగుగ్గులు | 439 |
| షడశీతిగుగ్గులు | 440 |

| విషయము. | పుట. |
| --- | --- |
| భ్రమవాతమునకు విశ్వాద్యగుగ్గులు | 442 |
| వాతాదులకు శుంఠ్యాదిగుగ్గులు | ,, |
| అస్థిమజ్జాగతజ్వరమునకు కేతకాది తైలము | 443 |
| బాహ్యాయామవాతమునకు సర్జ తైలము | ,, |
| సర్జతైలము | ,, |
| పక్షాఘాతవాతమునకు గ్రంథికాది తైలము | ,, |
| పక్షాఘాతమునకు మాషాదితైలము | ,, |
| సమస్తవాతములకు లఘువిషగర్భ తైలము | 444 |
| మహావిషగర్భతైలము | ,, |
| ప్రసారిణీతైలము | 446 |
| శతావరీతైలము | 447 |
| మాషతైలము | 448 |
| శతావరినారాయణతైలము | 449 |
| ప్రసారిణీతైలము రెండవప్రకారము | 451 |
| విషగర్భతైలము | 453 |
| వ్యాఘ్రతైలము | ,, |
| మహాబలాదితైలము | 455 |
| శతావరీతైలము | 456 |
| చందనాదితైలము | 458 |
| రాస్నాపూతికతైలము | 459 |
| బలాతైలము | 461 |
| గ్రీవస్తంభాదివాతమునకు మాషాది తైలము | 462 |
| బాహుకంపవాతమునకు మాషతైలము | 463 |
| అష్ఠీలాదివాతములకు విషతిందుకతైలము | ,, |
| స్వరహీనవాతమునకు వాతకులాంతక తైలము | 464 |
| కర్ణవాతమునకు శతమూలాదితైలము | ,, |
| సర్వవాతములకు అర్కాదితైలము | 465 |

| విషయము. | పుట. |
|---|---|
| ఏరండపుటపాకము | 465 |
| రసోనపాకము | 466 |
| కుబేరపాకము | 467 |
| లశునపాకము | 468 |
| స్కంధవాతమునకు ఇంద్రవారుణి ఘుటికలు | 469 |
| మధువాతమునకు పిప్పల్యాదిఘుటికలు | ,, |
| స్నాయువాతమునకు ద్రాక్షాది ఘుటికలు | ,, |
| ఆఢ్యవాతమునకు ప్రభావతి వటుకములు | 470 |
| పంగువాతమునకు ప్రభావతివటుకములు | ,, |
| స్నాయువాతమునకు పంచానన కల్పము | 472 |
| పక్షఘాత అర్దిత వాతములకు భృంగాది నస్యము | ,, |
| మూర్ఛావాతమునకు మధూకాది నస్యము | ,, |
| అర్దితాదివాతములకు శాల్మల్యాది నస్యము | 473 |
| మూర్ఛాదులకు కుంకుమాదినస్యము | ,, |
| సర్వవాతములకు త్రికటుకాదినస్యము | ,, |
| వాతసాధ్యాసాధ్యములు | 474 |
| వాతరోగపథ్యములు | ,, |
| అపథ్యములు | 476 |


## రక్తపిత్తప్రకరణమ్


| విషయము. | పుట. |
|---|---|
| రక్తపిత్త కర్మవిపాకము | 477 |
| రక్తపిత్తమునకు జ్యోతిశ్శాస్త్రాభిప్రాయము | ,, |
| రక్తపిత్తనిదానము | 478 |
| రక్తపిత్తమునకు పూర్వరూపము | 479 |
| రక్తపిత్తాసాధ్యలక్షణము | ,, |
| వాతజరక్తపిత్తలక్షణము | ,, |
| పైత్తికరక్తపిత్తలక్షణము | 479 |
| కఫజరక్తపిత్తలక్షణము | 480 |
| కఫవాయుసంబంధమువలన రక్తపిత్త ప్రవర్తన | ,, |
| ద్వంద్వజసన్నిపాతరక్తపిత్తనిదానము | ,, |
| సాధ్యాసాధ్యరక్తపిత్తలక్షణములు | ,, |
| రక్తపిత్తోపద్రవలక్షణము | 481 |
| అసాధ్యలక్షణము | ,, |
| రక్తపిత్తోపచారములు | ,, |
| రక్తపిత్తమునకు త్రిఫలాదికషాయము | 482 |
| హ్రీబేరాదికషాయము | ,, |
| ఇక్ష్వాదికషాయము | 483 |
| చందనాదికషాయము | ,, |
| ఉశీరాదికషాయము | ,, |
| అమృతాదికషాయము | ,, |
| ముద్గాదికషాయము | 484 |
| ద్రాక్ష్యాదికషాయము | ,, |
| అటరూషాదికషాయము | ,, |
| వాసాకషాయము | ,, |
| రక్తపిత్తకుఠారరసము | ,, |
| సుధానిధిరసము | 485 |
| రక్తపిత్తమునకుఖర్జూరాదిపానకము | ,, |
| రక్తపిత్తమునకు ఉశీరాదిచూర్ణము | 486 |
| వృక్షాదిచూర్ణము | 487 |
| చందనాదిచూర్ణము | ,, |
| పత్రకాదిచూర్ణము | 488 |
| కర్పూరాదిచూర్ణము | ,, |
| కూష్మాండాది లేహ్యము | 489 |
| ఖండకూష్మాండలేహ్యము | 490 |
| వాసాఖండాదిలేహ్యము | ,, |
| ఖండవాసాలేహ్యము | 491 |
| వాసాఘృతము | 493 |
| కూష్మాండఘృతము | 494 |

| విషయము. | పుట. |
|---|---|
| దూర్వాదితైలము | 494 |
| వృషాదిస్వరసము | 495 |
| వాసాస్వరసప్రశ్యము | ,, |
| మధ్వాదిపేయము | ,, |
| శతావర్యాదిపేయము | 496 |
| నాసారక్తమునకు పంకీతక్యాదినస్యము | ,, |
| దాడిమీపుష్పాదినస్యములు | ,, |
| ఆర్ద్రగాదినస్యము | ,, |
| రక్తపిత్తహారవమనములు | ,, |
| ఆరగ్వధాదిరేచనము | 497 |
| రక్తపిత్తమునకు పథ్యములు | ,, |
| అపథ్యములు | 498 |
| చతుర్వింశతిపైత్యనిదానము | 499 |
| ఆవర్తపైత్యలక్షణము | ,, |
| వివర్తపైత్యలక్షణము | 500 |
| మూర్ఛ్యావర్తపైత్యలక్షణము | ,, |
| కామిలాపైత్యలక్షణము | ,, |
| అమ్లపైత్యలక్షణము | ,, |
| రక్తపైత్యలక్షణము | 501 |
| స్వేదపైత్యలక్షణము | ,, |
| ఉన్మాదపైత్యలక్షణము | ,, |
| పుండరీకపైత్యలక్షణము | 502 |
| భుజంగపైత్యలక్షణము | ,, |
| కరపాదపైత్యలక్షణము | ,, |
| శీతపైత్య లక్షణము | ,, |
| మూర్ఛాపైత్య లక్షణము | ,, |
| మధురపైత్యలక్షణము | 503 |
| కటుకపైత్యలక్షణము | ,, |
| క్రోధపైత్యలక్షణము | ,, |
| భ్రంశపైత్యలక్షణము | ,, |
| శిరఃపైత్యలక్షణము | ,, |
| క్షుధాపైత్యలక్షణము | 504 |
| తృష్ణాపైత్యలక్షణము | ,, |

| విషయము. | పుట. |
|---|---|
| దుర్భాషాపైత్యలక్షణము | 504 |
| చర్మపైత్యలక్షణము | ,, |
| దుర్గంధపైత్యలక్షణము | ,, |
| మదనపైత్యలక్షణము | 505 |
| చతుర్వింశతిపిత్తములకు, పిలాది చూర్ణము | ,, |
| భ్రంశపిత్తమునకు భృంగరాజచూర్ణము | ,, |
| ఆవర్తపైత్యమునకు పైత్యాంతకరసము | 506 |
| వివర్తపైత్యమునకు బడబాగ్నిరసము | ,, |
| మూర్ఛ్యావర్తపైత్యమునకు మృగజరసము | 507 |
| కామిలాపైత్యమునకు కపర్దకరసము | ,, |
| అమ్లపైత్యమునకు సుధానిధిరసము | ,, |
| అమ్లపిత్తమునకు సంజీవరసము | 508 |
| అమ్లపిత్తమునకు పిత్తభంజనరసము | 509 |
| లీలావిలాసరసము | 510 |
| స్వేదపైత్యమునకు అమృతేశ్వరరసము | ,, |
| ఉన్మాదపైత్యమునకు చండభైరవ రసము | 511 |
| పుండరీకపైత్యమునకు విశ్వ[illegible] రసము | ,, |
| సర్వపైత్యములకు పాశబద్ధరసము | 512 |
| శీతపైత్యమునకు పూర్ణాభ్రకరసము | ,, |
| మూర్ఛాపైత్యమునకు పైత్యాంతక రసము | 513 |
| మధురపైత్యమునకు పైత్యగజాంకుశరసము | ,, |
| కటుకపైత్యములకు గజకేసరిరసము | ,, |
| క్రోధపైత్యమునకు కాలాచరసము | 514 |
| శిరఃపైత్యమునకు పైత్యకాలాంతక రసము | ,, |
| క్షుధాపైత్యమునకు పిత్తభంజనరసము | 515 |

| విషయము. | పుట. |
|---|---|
| తృష్ణాపైత్యమునకు పైత్యహింసక రసము | 515 |
| చర్మపైత్యమునకు పిత్తవిధ్వంస రసము | 516 |
| మదనపైత్యమునకు రామబాణ రసము | ,, |
| సర్వపైత్యములకు మహాకుమారీ తైలము | 517 |
| మహాశతావరి తైలము | 518 |
| ఆమలక తైలము | 520 |
| కేతకీ తైలము | ,, |
| భృంగామలక తైలము | 521 |
| మహాచించాది లేహ్యము | 522 |
| మహాబిల్వాది లేహ్యము | 525 |
| శతావరీరసాయనము | 527 |
| పైత్యరోగములయందు పథ్యములు | 529 |
| పైత్యరోగములయం దపథ్యములు | ,, |
| **అరుచి ప్రకరణమ్** | |
| కర్మవిపాకము | ,, |
| జ్యోతిశ్శాస్త్రాభిప్రాయము | 530 |
| అరోచకాదిస్వరూపములు | ,, |
| అరోచకకారణము - వాతజారోచక లక్షణము | 531 |
| పిత్తజన్యఅరోచకలక్షణము | ,, |
| కఫజన్యఅరోచకలక్షణము | ,, |
| శోకజాద్యరోచకలక్షణములు | ,, |
| తాళీసాదిచూర్ణము | 532 |
| ఖాండవచూర్ణము | ,, |
| యవానీఖాండవచూర్ణము | 533 |
| ఆమలకాదిచూర్ణము | ,, |
| కర్పూరాదిచూర్ణము | 534 |
| షవ్వ్యాదిచూర్ణము | ,, |
| దాడిమచూర్ణము | ,, |

| విషయము. | పుట. |
|---|---|
| పిప్పల్యాదిచూర్ణము | 534 |
| శుంఠ్యాదిచూర్ణము | 535 |
| ఖండార్ద్రకయోగము | ,, |
| ఆర్ద్రకమాతులుంగావలేహ్యము | 536 |
| శృంగబేరాదిలేహ్యము | 537 |
| కారవ్యాదిగుటిక | ,, |
| రాజికాదిశిఖరిణీ | ,, |
| తామ్రశిఖరిణీ | ,, |
| అమృతప్రభావటికములు | 538 |
| లవణార్ద్రకయోగము | ,, |
| జీరకాదిఘృతము | ,, |
| అరుచికి పథ్యములు | 539 |
| అరుచికపథ్యములు | ,, |
| **ఛర్ది ప్రకరణమ్** | |
| ఛర్దిరోగకర్మవిపాకము | 540 |
| జ్యోతిశ్శాస్త్రాభిప్రాయము | ,, |
| ఛర్దినిదానము, సంప్రాప్తి పిని లక్షణము | ,, |
| పూర్వరూపము | 541 |
| వాతచ్ఛర్దిలక్షణము | ,, |
| పిత్తచ్ఛర్దిలక్షణము | 542 |
| కఫచ్ఛర్దిలక్షణము | ,, |
| సన్నిపాతచ్ఛర్దిలక్షణము | ,, |
| అసాధ్య ఛర్దిలక్షణము | ,, |
| ఆగంతుకచ్ఛర్దిలక్షణము | 543 |
| పునఃఅసాధ్యచ్ఛర్దిలక్షణము | ,, |
| ఛర్ద్యుపద్రవములు | ,, |
| పిత్తచ్ఛర్దికి పర్పటాదికషాయము | ,, |
| గుడూచ్యాదికషాయము | 544 |
| త్రిదోషచ్ఛర్దికి బిల్వాదికషాయము | ,, |
| ముద్గకషాయము | ,, |
| ఆమ్రాస్థికషాయము | ,, |
| జంబూపల్లవాదికషాయము | ,, |

| విషయము. | పుట. |
|---|---|
| లాజాదిచూర్ణము | 545 |
| విడంగాదిచూర్ణము | ,, |
| ఏలాదిచూర్ణము | ,, |
| హరీతకీచూర్ణము | ,, |
| జాతీపత్రచూర్ణము | 546 |
| పారదాదిచూర్ణము | ,, |
| మక్షికాశకృద్రసలేహము | ,, |
| కోలాద్యవలేహము | ,, |
| మయూరపక్షభస్మావలేహము | ,, |
| దధిత్థరసాదిలేహము | 547 |
| బిల్వాదిలేహ్యము | ,, |
| పద్మకాదిఘృతము | 548 |
| పటోలాద్యఘృతము | ,, |
| పంచభస్మలును పూర్ణచంద్రోదయ సిందూరము | ,, |
| లాజాదికల్పము | 549 |
| కృష్ణాదికల్పము | ,, |
| కార్పాసాస్థికల్పము | ,, |
| ఛర్దులయందనుపానములు | ,, |
| పిత్తఛర్దులకుపచారములు | 550 |
| వాతచ్ఛర్దులకుపచారములు | ,, |
| వమనసామ్యప్రయోగము | ,, |
| ఛర్దిరోగములకు పథ్యములు | 551 |
| ఛర్దిరోగములకు అపథ్యములు | 552 |
| **కాసప్రకరణమ్** | |
| కాసకర్మవిపాకము | ,, |
| రెండవప్రకారము | 553 |
| మూడవప్రకారము | ,, |
| జ్యోతిశ్శాస్త్రాభిప్రాయము | ,, |
| కాసకారణము, సంప్రాప్తి, నిరుక్తి | ,, |
| కాససంఖ్య | 554 |
| పూర్వరూపము | ,, |
| వాతజకాసలక్షణము | ,, |

| విషయము. | పుట. |
|---|---|
| పిత్తజకాసలక్షణము | 554 |
| కఫజకాసలక్షణము | 555 |
| క్షతజకాసనిదానము | ,, |
| క్షతజకాసలక్షణము | ,, |
| క్షయజకాసనిదానము | ,, |
| క్షయకాసలక్షణము | 556 |
| సాధ్యాసాధ్యవిచారము | ,, |
| క్షయజకాసకు సన్నిపాతలక్షణము | ,, |
| వింశతిశ్లేష్మరోగములు | 557 |
| పూర్వకాసలక్షణము | ,, |
| క్షయకాసలక్షణము | ,, |
| రక్తకాసలక్షణము | 558 |
| చిప్పికాకాసలక్షణము | ,, |
| వాతకాసలక్షణము | ,, |
| పిత్తకాసలక్షణము | ,, |
| క్షతకాసలక్షణము | 559 |
| శుక్తికాసలక్షణము | ,, |
| ఆమకాసలక్షణము | ,, |
| పాండుకాసలక్షణము | 560 |
| కృష్ణకాసలక్షణము | ,, |
| శ్లేష్మకాసలక్షణము | ,, |
| దధికాసలక్షణము | ,, |
| శ్లేష్మజిహ్వకకాసలక్షణము | ,, |
| కంఠజిహ్వకకాసలక్షణము | 561 |
| ఉపజిహ్వకకాసలక్షణము | ,, |
| జిహ్వకకాసలక్షణము | ,, |
| ఊర్ధ్వకకాసలక్షణము | ,, |
| శ్లేష్మభంగకాసలక్షణము | ,, |
| మిశ్రకాసలక్షణము | 562 |
| వాతకాసలకు దశమూలయవాగువు | ,, |
| పంచమూలకషాయము | ,, |
| పిత్తకాసలకు సింహాస్యాదికషాయము | ,, |
| బలాదికషాయము | ,, |

| విషయము. | పుట. |
|---|---|
| శట్యాదికషాయము | 563 |
| శట్యాదికషాయము మతాంతరము | „ |
| కంటకార్యాదికషాయము | „ |
| పిప్పల్యాదికషాయము | „ |
| భార్గ్యాదికషాయము | 564 |
| కులుత్థాదికషాయము | „ |
| పౌష్కరాదికషాయము | „ |
| గురుపంచమూలీకషాయము | „ |
| వాసాదికషాయము | „ |
| కాసలకు రుద్రపర్పటీరసము | 565 |
| భూతాంకుశరసము | „ |
| పిత్తకాసహరరసము | 566 |
| తారేశ్వరరసము | „ |
| సూర్యరసము | 567 |
| కాసవిధ్వంసనరసము | „ |
| హేమగర్భపోటలీరసము | 568 |
| పర్పటీరసము | „ |
| తామ్రపర్పటీరసము | 569 |
| హేమగర్భపోటలీరసము రెండవ ప్రకారము | 570 |
| కాసకేసరిరసము | 571 |
| నీలకంఠరసము | „ |
| లోకనాథపోటలీరసము | 572 |
| అమృతార్ణవరసము | „ |
| అగ్నిరసము | 578 |
| రసయోగాగ్నికుమారరసము | „ |
| స్వయమగ్నిరసము | 574 |
| సర్వాంగసుందరరసము | „ |
| విజయభైరవరసము | 575 |
| *త్రినేత్రకరసము | 576 |
| అనుకాసమునకు చంద్రామృతరసము | „ |
| పాండుకాసకు కాససంహారభైరవరసము | |

| విషయము. | పుట. |
|---|---|
| శ్లేష్మజిహ్వాకకాసమునకు శిలోత్తాళరసము | 577 |
| చిత్రకాదిలేహ్యము | „ |
| క్షుద్రావలేహము | 578 |
| మహాక్షుద్రాదిలేహము | „ |
| లఘుక్షుద్రాదిలేహ్యము | 579 |
| క్షతకాసలకు ఇక్ష్వాదిలేహ్యము | 580 |
| వాసాకూష్మాండలేహ్యము | „ |
| పిప్పల్యాదిలేహ్యము | „ |
| కంటకార్యాదిలేహ్యము | 581 |
| అగస్త్యహరీతక్యవలేహము | 582 |
| ఆర్ద్రకాదిలేహ్యము | 583 |
| వ్యాఘ్రీహరీతక్యాదిలేహ్యము | „ |
| కాసఖండపావలేహ్యము | „ |
| ఖండామలకలేహ్యము | 584 |
| కాసలకు శుంఠ్యాదిచూర్ణము | 585 |
| శ్లేష్మకాసకు భద్రముస్తాదిచూర్ణము | „ |
| కటుత్రయాదిచూర్ణము | „ |
| భార్గ్యాదిచూర్ణము | „ |
| లవంగాదిచూర్ణము | 586 |
| పిప్పల్యాదిచూర్ణము | „ |
| కర్పూరాదిచూర్ణము | „ |
| త్రికటుకాదిచూర్ణము | 587 |
| ద్విక్షారాదిచూర్ణము | „ |
| ఘనాదిగుటికలు | „ |
| హరీతక్యాదిగుటికలు | „ |
| త్రిజాతాదిగుటికలు | „ |
| మరీచ్యాదిగుటికలు | 588 |
| లవంగాదిగుటికలు | „ |
| ధనంజయగుటికలు | „ |
| ఖదిరాదిగుటికలు | 589 |
| [illegible]దిగుటికలు | „ |

| విషయము. | పుట. | విషయము. | పుట. |
|---|---|---|---|
| పిప్పల్యాదిగుటికలు | 590 | అసాధ్యలక్షణము | 600 |
| కఫాగ్నిచటుకములు | ,, | సామాన్యశ్వాసికషాయము | ,, |
| దగ్గులకు వాశపులాదిఘృతము | ,, | శుంఠ్యాదికషాయము | ,, |
| కఫకాసకు వ్యోషాదిఘృతము | ,, | ద్రాక్షాదికషాయము | ,, |
| పిప్పల్యాదిఘృతము | 591 | పుష్కరాదికషాయము | 601 |
| నిర్గుండీఘృతము | ,, | దేవదార్వాదికషాయము | ,, |
| వ్యాఘ్ర్యాదిఘృతము | ,, | సింహ్యాదికషాయము | ,, |
| గుడూచ్యాదిఘృతము | ,, | వాసాదికషాయము | ,, |
| త్ర్యూషణాదిఘృతము | 592 | మరీచ్యాదికషాయము | ,, |
| కంటకారీఘృతము | ,, | సూర్యావర్తరసము | 602 |
| కాసధూమములు | 593 | అమృతార్ణవరసము | ,, |
| అర్కమూలాదిధూమము | ,, | శ్వాసహేమాద్రిరసము | ,, |
| మనశ్శిలాదిధూమము | ,, | ఉదయభాస్కరరసము | ,, |
| తాళీసపత్త్రాదిధూమము | 594 | శ్వాసకాలేశ్వరరసము | 603 |
| హరిద్రాధూమము | ,, | శ్వాసకుఠారరసము | 604 |
| కాసకు పథ్యములు | ,, | శ్వాసకుఠారలేహ్యము | 605 |
| కాసలకు అపథ్యములు | ,, | పంచవక్త్రసారలేహ్యము | ,, |
| **శ్వాసప్రకరణము** | | కళింగాదిలేహ్యము | ,, |
| కర్మవిపాకము | 595 | లఘువ్యాఘ్ర్యాదిలేహ్యము | 606 |
| అన్యకర్మవిపాకశాంతి | ,, | క్షుద్రాదిలేహ్యము | ,, |
| శ్వాసభేదములు | 596 | కంటకార్యాదిలేహ్యము | 607 |
| సంప్రాప్తి | ,, | వాసావలేహ్యము | 608 |
| మహాశ్వాసలక్షణము | ,, | ద్రాక్షావలేహ్యము | ,, |
| ఊర్ధ్వశ్వాసలక్షణము | 597 | హరిద్రాద్యవలేహ్యము | ,, |
| ఊర్ధ్వశ్వాసాసాధ్యతాకారణము | ,, | భార్గ్యాదిలేహ్యము | ,, |
| ఛిన్నశ్వాసలక్షణము | ,, | గుడాద్యవలేహ్యము | 609 |
| తమకశ్వాసలక్షణము | 598 | శిలాద్యలేహ్యము | ,, |
| ప్రతమకనిదానలక్షణములు | 599 | విభీతకలేహ్యము | ,, |
| క్షుద్రశ్వాసనిదానలక్షణములు | ,, | శృంగ్యాదిచూర్ణము | ,, |

| విషయము. | పుట. |
|---|---|
| శుంఠ్యాదిచూర్ణము | 609 |
| మర్కటీచూర్ణము | 610 |
| శఠ్యాదిచూర్ణము | ,, |
| భార్గ్యాదిచూర్ణము | ,, |
| విడంగాదిచూర్ణము | ,, |
| దాడిమాదిచూర్ణము | 611 |
| కూష్మాండశిఫాచూర్ణము | ,, |
| పారదాదిగుటికలు | ,, |
| లవంగాదిగుటికలు | ,, |
| త్రికటుపటుకములు | 612 |
| ఫలత్రయగుటికలు | ,, |
| శాలీసఘృతము | ,, |
| పంచసారఘృతము | 613 |
| భార్గీగుడహరీతకీరసాయనము | ,, |
| శ్వాసహ ద్రవ్యములు | 614 |
| అపథ్యములు | ,, |

## హిక్కారోగప్రకరణము

| విషయము. | పుట. |
|---|---|
| కర్మవిపాకము | 615 |
| హిక్కానిదానము | ,, |
| హిక్కానిరుక్తి | ,, |
| హిక్కాభేదములు | 616 |
| పూర్వరూపము | ,, |
| అన్నజహిక్కానిదానము | ,, |
| యమళహిక్కాలక్షణము | ,, |
| క్షుద్రజహిక్కాలక్షణము | ,, |
| గంభీరహిక్కాలక్షణము | 617 |
| మహాహిక్కాలక్షణము | ,, |
| అసాధ్యహిక్కాలక్షణము | ,, |

| విషయము. | పుట. |
|---|---|
| కులుత్థాది కషాయము | 618 |
| అభయాదికల్కము | ,, |
| చంద్రమూలికషాయము | ,, |
| దశమూలీకషాయము | ,, |
| మరియొక కులుత్థాదికషాయము | ,, |
| ధాత్ర్యాదికషాయము | 619 |
| గాంధారీఘృతప్రయోగము | ,, |
| శంఖావర్తరసము | ,, |
| మేఘనాదంబరరసము | ,, |
| మాత్రాది లేహము | 620 |
| శిఖిలేహము | ,, |
| పిప్పల్యాది లేహము | ,, |
| కోలమజ్జాది లేహములు | ,, |
| యష్ట్యాదిపానములు | 621 |
| విశ్వాచూర్ణము | ,, |
| కృష్ణాదిచూర్ణము | ,, |
| శృంగ్యాదిచూర్ణము | ,, |
| భార్గ్యాదిచూర్ణము | ,, |
| దశమూలాదియోగము | 622 |
| హింగ్వాదియోగము | ,, |
| పాటలీయోగము | ,, |
| నాగదుగ్ధయోగము | ,, |
| హిక్కాపరిహారములు | 623 |
| కపిత్థాది లేహములు | ,, |
| రక్తచందనస్వరసయోగము | ,, |
| మధుకనస్యము | ,, |
| మక్షికాశకృన్నస్యము | ,, |
| మాషాదిధూమము | 624 |
| హింగ్వాదిధూమము | ,, |

| విషయము. | పుట. |
|---|---|
| హోమాది ప్రయోగము | 624 |
| పిప్పల్యాదిలేహము | ,, |
| పీనస్యాలయందు పథ్యములు | ,, |
| అపథ్యములు | 625 |
| **స్వరభేద ప్రకరణము** | |
| స్వరభేదనిదానసంప్రాప్తులు | ,, |
| వాతికస్వరభేదలక్షణము | 626 |
| పైత్తికస్వరభేదలక్షణము | ,, |
| కఫజస్వరభేదలక్షణము | ,, |
| సన్నిపాతజస్వరభేదలక్షణము | ,, |
| క్షయకృతస్వరభేదము మేదోజస్వరభేదలక్షణములు | ,, |
| అసాధ్యలక్షణము | 627 |
| యష్టిమధుకకషాయము | ,, |
| కటుకాదికషాయము | ,, |
| బదరీకల్కము | ,, |
| వాతికస్వరభేదమునకు మరిచప్రపానము | ,, |
| ఉపచారములు | 628 |
| పిత్తజస్వరభేదమునకుపచారములు | ,, |
| పయఃపానము | ,, |
| కఫజస్వరభేదమునకు పిప్పలీయోగము | ,, |
| శాకజంబ్వాది కబలగ్రహము | ,, |
| ఖదిరభార్గ్యము | 629 |
| శతావరీచూర్ణము | ,, |
| చవ్యామ్లవేతసచూర్ణము | ,, |
| అజామోదాదిచూర్ణము | ,, |
| ఫలత్రికచూర్ణము | 630 |
| బ్రాహ్మ్యాదిచూర్ణము | ,, |
| పథ్యాదిచూర్ణము | ,, |
| నిదిగ్ధికాదిలేహము | ,, |
| ధాత్రీఫలాదిలేహము | 631 |
| జాతీఫలాదిలేహము | ,, |
| గుడూచ్యాదిలేహము | ,, |
| నానాస్వరభేదమునకు నాగవల్లీ ప్రయోగము | ,, |
| వ్యాఘ్రీప్రయోగము | 632 |
| పిత్తస్వరభంగమునకు శుంఠీప్రయోగము | ,, |
| గోరక్షవటికములు | ,, |
| గండూషము | ,, |
| స్వరభేదమునకు పథ్యములు | 633 |
| అపథ్యములు | ,, |
| **ప్రమేహ ప్రకరణము** | |
| ప్రమేహకర్మవిపాకము | ,, |
| శూలమేహకర్మవిపాకము | 634 |
| వాతమేహకర్మవిపాకము | ,, |
| మధుమేహాదికర్మవిపాకము | ,, |
| ప్రమేహనిదానము | ,, |
| ప్రమేహసంప్రాప్తిభేదములు | 635 |
| కఫాదిమేహసంప్రాప్తి | ,, |
| పూర్వరూపము | 636 |
| వింశతిమేహములయొక్క భేదములు | ,, |
| కఫజనితదశమేహములవివరము | ,, |
| ఉదకమేహలక్షణము | ,, |
| ఇక్షుమేహలక్షణము | 637 |
| సాంద్రమేహలక్షణము | ,, |
| సురామేహలక్షణము | ,, |
| సికతామేహలక్షణము | ,, |

| విషయము. | పుట. |
| --- | --- |
| శుక్ల మేహలక్షణము | 637 |
| శీత మేహలక్షణము | ,, |
| పిష్ట మేహలక్షణము | 638 |
| శనైర్మేహలక్షణము | ,, |
| లాలామేహలక్షణము | ,, |
| పిత్తజన్యషణ్మేహములు | ,, |
| క్షార మేహలక్షణము | ,, |
| హరిద్ర మేహలక్షణము | ,, |
| రక్త మేహలక్షణము | ,, |
| మంజిష్ఠా మేహలక్షణము | ,, |
| నీలమేహ కాలమేహ లక్షణములు | 639 |
| వాతజనిత మేహచతుష్టయము | ,, |
| మజ్జా మేహలక్షణము | ,, |
| వసా మేహలక్షణము | ,, |
| హస్తి మేహలక్షణము | ,, |
| మధు మేహలక్షణము | ,, |
| శ్లేష్మజ మేహోపద్రవములు | ,, |
| పైత్యజ మేహోపద్రవములు | 640 |
| వాతజ మేహోపద్రవములు | ,, |
| అసాధ్య మేహలక్షణము | ,, |
| స్త్రీలకు ప్రమేహోత్పత్తికలుగక యుండుటకు కారణము | ,, |
| అసాధ్యలక్షణము | ,, |
| మధుమేహోత్పత్తికారణము | 641 |
| మధుమేహమునకు రెండుప్రకారములు | ,, |
| [illegible]మూత్రలక్షణము | ,, |
| [illegible]మూత్రలక్షణము | ,, |
| పిడకాభేదములు | 642 |
| పిడకాలక్షణము | 642 |
| అసాధ్యపిడకాలక్షణము | 643 |
| పిడకోపద్రవములు | ,, |
| మర్మస్థానవివరము | ,, |
| మేహరోగమునందు మూత్రపరీక్ష | ,, |
| అన్యమూత్రపరీక్ష | 644 |
| కఫజన్యమేహములకు లోధ్రాదికషాయములు | ,, |
| కఫజనితదశమేహములకు కషాయములు | ,, |
| పిత్తజమేహసామాన్యకషాయము | 645 |
| పిత్తజప్రమేహములకు విశేషకషాయములు | ,, |
| కఫవాతజమేహములకు కషాయము | 646 |
| పిత్తవాతజమేహములకు కషాయము | ,, |
| త్రిఫలాదికషాయము | ,, |
| అన్యత్ త్రిఫలాదికషాయము | ,, |
| [illegible] | 647 |
| విడంగాదికషాయము | ,, |
| కపిత్థ[illegible]కషాయము | ,, |
| ఏలాది చూర్ణము | ,, |
| మూత్రరోధమునకు [illegible] చూర్ణము | ,, |
| త్రిఫలాదిచూర్ణము | 648 |
| [illegible] చూర్ణము | ,, |
| [illegible] చూర్ణము | ,, |
| [illegible] | 649 |
| [illegible] | ,, |
| [illegible] | ,, |
| [illegible] | 650 |

| విషయము. | పుట. |
|---|---|
| మేఘనాద రసము | 650 |
| మేహారిరసము | ,, |
| లఘుచంద్రోదయరసము | ,, |
| వంగేశ్వరరసము | 651 |
| మేహకుంజరకేసరిరసము | ,, |
| పంచలోహరసాయనము | 652 |
| మహావంగేశ్వరరసము | 653 |
| వసంతకుసుమాకరరసము | ,, |
| జలజామృతరసము | 654 |
| మేహాంతకరసము | ,, |
| మహామృగాంకరసము | 655 |
| మేహగజకేసరిరసము | 656 |
| నారికేళరసాయనము | ,, |
| శైలాజాదిరసాయనము | 657 |
| మధుస్నుహీరసాయనము | 658 |
| మహావరంగాదిరసాయనము | 659 |
| మేహమునకు శృంగపుష్పరసాయనము | 661 |
| మేహములకు చణకయోగము | 662 |
| అంకోలాదియోగము | ,, |
| గంధకయోగము | ,, |
| శిలాజిత్తుయోగము | ,, |
| స్వర్ణమాక్షికభస్మయోగము | 663 |
| త్రిఫలాదియోగము | ,, |
| చంద్రకళావటుకములు | ,, |
| బహుమూత్రమునకు జాత్యాది వటుకములు | ,, |
| త్రికట్వాదిగుగ్గులు | 664 |

| విషయము. | పుట. |
|---|---|
| గోక్షురాదిగుగ్గులు | 664 |
| చందనాదితైలము | 665 |
| అశ్వగంధాదిపాకము | 666 |
| శాలపాకము | 667 |
| ద్రాక్షాపాకము | ,, |
| మేహరోగములకు పథ్యములు | 668 |
| మేహరోగమునకు అపథ్యములు | ,, |


## మూత్రకృచ్ఛ్రప్రకరణమ్


| | |
|---|---|
| కర్మవిపాకము | ,, |
| జ్యోతిశ్శాస్త్రాభిప్రాయము | ,, |
| మూత్రకృచ్ఛ్రనిదానము | ,, |
| సంప్రాప్తి | ,, |
| వాతజమూత్రకృచ్ఛ్రలక్షణము | 670 |
| పిత్తజమూత్రకృచ్ఛ్రలక్షణము | ,, |
| కఫజమూత్రకృచ్ఛ్రలక్షణము | ,, |
| సన్నిపాతజమూత్రకృచ్ఛ్రలక్షణము | ,, |
| శల్యజమూత్రకృచ్ఛ్రలక్షణము | ,, |
| అశ్మరీజశుక్రజమూత్రకృచ్ఛ్ర లక్షణములు | 671 |
| పురీషమూత్రకృచ్ఛ్రలక్షణము | ,, |
| వాతమూత్రకృచ్ఛ్రోపచారములు | ,, |
| సుంఠియుక్త కషాయము | ,, |
| పిత్తజమూత్రకృచ్ఛ్రమునకు కుశకాశాది కషాయము | ,, |
| త్రికంటకాదికషాయము | 672 |
| శతావరీకషాయము | ,, |
| పాషాణభేదికషాయము | ,, |

| విషయము. | పుట. |
|---|---|
| గోక్షురాదికషాయము | 673 |
| హరీతక్యాదికషాయము | ,, |
| యవాదికషాయము | ,, |
| కఫజమూత్రకృచ్ఛ్రమునకు ఏలాచూర్ణము | ,, |
| వాతమూత్రకృచ్ఛ్రమునకు ఏలాదిచూర్ణము | ,, |
| వస్త్యామయాంతకచూర్ణము | 674 |
| త్రిఫలాదిచూర్ణము | ,, |
| పురీషజమూత్రకృచ్ఛ్రమునకు ఖర్జూరాదిచూర్ణము | ,, |
| చంద్రకలారసము | 675 |
| కృచ్ఛ్రాంతకరసము | 676 |
| లఘులోకేశ్వర రసము | ,, |
| వైశ్రాన్తగర్భరసము | 677 |
| బృహద్గోక్షురాదిలేహ్యము | ,, |
| నారికేళ ఘృతము | 679 |
| శతావర్యాదిఘృతము | ,, |
| త్రికంటకాద్యగుగ్గులు | 680 |
| దాడిమాదిరసపానము | ,, |
| యవక్షారపానము | ,, |
| మూత్రకృచ్ఛ్రమునకు పథ్యములు | 681 |
| అపథ్యములు | 682 |


## మూత్రాఘాతప్రకరణమ్


| విషయము. | పుట. |
|---|---|
| మూత్రాఘాతనిదానము భేదములు | ,, |
| వాతకుండలికాసంప్రాప్తిలక్షణములు | ,, |
| అన్యద్వాతకుండలికాలక్షణము | 683 |
| అష్ఠీలాలక్షణము | 683 |
| వాతవస్తిలక్షణము | ,, |
| మూత్రాతీతలక్షణము | ,, |
| మూత్రజఠరలక్షణము | 684 |
| మూత్రోత్సంగలక్షణము | ,, |
| మూత్రక్షయలక్షణము | ,, |
| మూత్రగ్రంథిలక్షణము | 685 |
| మూత్రశుక్రలక్షణము | ,, |
| ఉష్ణవాతలక్షణము | ,, |
| మూత్రసాదలక్షణము | ,, |
| విడ్విఘాతలక్షణము | 686 |
| వస్తికుండలికాలక్షణము | ,, |
| అసాధ్యలక్షణము | 687 |
| సాధ్యాసాధ్యవిచారములు | ,, |
| త్రిఫలాదికషాయము | ,, |
| గోధావర్యాదికషాయము | ,, |
| దశమూలాదికషాయము | 688 |
| గోక్షురాదికషాయము | ,, |
| వరుణాదికషాయము | ,, |
| కర్కటీబీజాదిచూర్ణము | ,, |
| స్వగుప్తాదిచూర్ణము | ,, |
| ఉశీరాదిచూర్ణము | 689 |
| గోక్షురాదివటకములు | ,, |
| ఉష్ణవాతమునకు యవాదియోగము | 690 |
| శ్వదంష్ట్రాద్యఘృతము | ,, |
| చిత్రకాద్యఘృతము | 691 |
| మూత్రాఘాతమునకు పథ్యములు | ,, |
| అపథ్యములు | 692 |

శ్రీరస్తు

శ్రీమద్ధన్వంతరయే నమః

ఆంధ్రతాత్పర్యసహిత

# వైద్యచింతామణి

## మంగళాచరణమ్

శ్లో. శ్రీనాథం పార్వతీనాథం వాణీనాథం సరస్వతీమ్,
దుర్గావటుకహేరంబాన్ సతతం చ నమామ్యహమ్. ౧

తా. లక్ష్మీదేవిభర్తయగు మహావిష్ణువును, పార్వతీదేవిభర్తయగు మహాదేవుని, సరస్వతీదేవి భర్తయగు బ్రహ్మదేవుని, మఱియు దుర్గ వటుకభైరవుడు వినాయకుడు అనువారిని యెల్లప్పుడును నమస్కరించెదను. అని గ్రంథకర్త గ్రంథారంభమునందు శిష్టాచారసిద్ధమగు నిష్టదేవతానమస్కారరూపమైన మంగళమును నిర్విఘ్నపరిసమాప్తికొఱకును నధ్యేతలగు మంగళముకొఱకును జేయుచున్నాడు.

శ్రీవత్సగోత్రతిలకః జగద్వైద్యపితామహః,
అమరేశ్వరభట్టస్య ప్రియసూనుర్గుణోన్నతః. ౨
తాదృశావల్లభేంద్రేణ క్రియతే హితకారకః,
వైద్యచిన్తామణిర్నామ భైషజ్యగ్రంథఉత్తమః. 3

తా. శ్రీవత్సగోత్రమును ప్రకాశింపజేయువాడును, లోకమునందలి వైద్యవరులకు పితామహతుల్యుడు (పరమాచార్యుడు)ను, అమరేశ్వరభట్టు లనువారికి పుత్రుడును వైద్యగుణములచే నున్నతుడును నైన వల్లభేంద్రుడు (భాచార్యుడు)ను వానిచేత వైద్యచింతామణి యను పేరుగల హితకరమగు వైద్యగ్రంథోత్తమము రచియింపబడుచున్నది. అని ప్రతిజ్ఞను గ్రంథకర్త చేయుచున్నాడు.

ఆదౌ కర్మవిపాకశ్చ జ్యోతిశ్శాస్త్రమత స్తథా,
తత స్తదుక్తశాన్తిశ్చ జపదానాదిసంయుతా. ౪

నిదానం లక్షణాన్యేవ సమ్యగ్విస్తారితాని తథా,
కషాయా రసయోగాశ్చ చూర్ణానిగుటికా లేహ్యకాః.
ఘృతం తైలఞ్చ నస్యఞ్చ ధూమాఞ్జనవిధీ తతః,
లేపస్సాధ్యాసాధ్యరూపం పథ్యాపథ్యవిధి స్తథా.
ప్రాయశో జ్వరముఖ్యానాం రోగాణాం క్రమశో బ్రువే,
రసయోగానుపానాని తత్ర తత్రైవ చ బ్రువే.
తతశ్చ ద్రవ్యసంశుద్ధి ర్భస్మాదికరణం తథా,
యన్త్రాదీనాం స్వరూపఞ్చ పరిమాణవిధి స్తతః.
కన్దసారాదివిజ్ఞానమ్పరిభాషాసమన్వితమ్,
గరాపహాదినిర్దేశః క్రియతే తదనన్తరమ్. ౯
ఇత్యేవఙ్క్రమశో హ్యత్ర స్పష్టం లోకహితాయ చ,
వక్ష్యతే వైద్యశాస్త్రీయవిషయస్సర్వవిస్తరః. ౧౦

తా. మొట్టమొదట గర్భవిపాకము, జ్యోతిశ్శాస్త్రాభిప్రాయము, జ్యోతిశ్శాస్త్రవిహితమైన జపదానాదిశాంతివిధి, పిమ్మట నిదానము, లక్షణసమ్యగ్విస్తారములు, కషాయయోగములు, రసయోగములు, చూర్ణములు, వటికలు, లేహ్యములు, ఘృతములు, తైలములు నస్యములు, ధూపములు, అంజనవిధులు, లేపములు, సాధ్యాసాధ్యస్వరూపములు, పథ్యాపథ్యములు అను యీక్రమముతో చాలవఱకు జ్వరము మొదలైనసర్వరోగములకును వివరమును చెప్పెదను. రసయోగముల కనుపానముల నాయాయోగములలోనే వరుసగా చెప్పెదను. అటుపిమ్మట ద్రవ్యశుద్ధులు, భస్మప్రక్రియలు, విద్యాధరాది యన్త్రముల స్వరూపములు, పరిమాణములు, కందసారాదిపరిభాషావిజ్ఞానము, విషచికిత్సలు వ్రాయబడును. ఈప్రకారము క్రమముగా నీగ్రంథమునందు లోకహితముగాను వైద్యశాస్త్రసంబంధమగునంతవిషయము సవిస్తరములలోఁ జెప్పబడును. అని గ్రంథకర్త గ్రంథవిషయమును సంగ్రహముగా ముందు నిరూపించి చెప్పుచున్నాడు.

---

# అష్టస్థానపరీక్షా

అవతారిక:—గ్రంథకర్త తనగ్రంథమునందు చెప్పబోవురోగముల కన్నిటికి నన యోగించునౌషధముల కావశ్యకమైనద్రవ్యశుద్ధి భస్మాదివిధానము మొదలైనవి గ్రంథాంతమందు వివరింపబోవుచు రోగనిదానమునకు సంబంధించినవిషయములను "చరకశాస్త్ర

యము”గా గ్రంథారంభమునందు చేయుచున్నాడు. అందు నిదానము ప్రాచీనసంప్రదాయానుసారముగా బంచలక్షణయుక్తమై యుండును. నవీనసంప్రదాయము ననుసరించి యష్టస్థానపరీక్ష యను పేర నెనిమిదివిధములుగా నుండును. ప్రాచీననవీనసంప్రదాయసమ్మేళనరూపముగు దనగ్రంథమునందు రెండువిధములగు నిదానముల యావశ్యకత గలదు. ఎట్లనగా:—జ్వరాదులకు ఆహారాదిబాహ్యహేతువులు మొదలైన నిదానము, పూర్వరూపము, లక్షణములు, సంప్రాప్తి, ఉపశయానుపశయములు నెట్లు ప్రతిప్రకరణమునందును వివరింపబడెనో, అటులనే “జ్వరో భీషణదాహశ్చ నాడీ సూక్ష్మగతి స్తథా” అని సన్నిపాతజ్వరలక్షణమునందు నాడీలక్షణమును, “తిమిరోష్ణప్రలాపనమ్” అని వాతజ్వరమున నుష్ణస్పర్శముండునని స్పర్శలక్షణమును, “కృష్ణవర్ణం ముఖం” అని అందులోనే రూపలక్షణమును, “దాహో వికలకంఠతా” అని శ్లేష్మజ్వరమున శబ్దలక్షణమును, “శ్యావత్వఞ్చ ముఖవక్త్రనేత్రమలతా” అని వాతజ్వరమునందే నేత్రలక్షణమును, “రక్తమూత్రపురీషతా” అని మూత్రపురీషలక్షణమును, “జిహ్వాసరక్తవర్ణానుకటుకా” అని రక్తజిహ్వకమునందు జిహ్వాలక్షణమునుగూడ దెలియుటావశ్యకమను విషయమును స్పష్టపరచుటవేళ నట్టి యష్టస్థానపరీక్షారూపమగు నిదానస్వరూపమును ముందు వివరింపుచున్నాడు:—

ఆదౌసమస్తరోగేషు హ్యష్టస్థానం పరీక్షయేత్,
నాడీం స్పర్శం చ రూపంచ శబ్దం నేత్రే పురీషకమ్, ౧౧
మూత్రవర్ణం చజిహ్వాం చ హ్యేతాన్పశ్యేద్భిషగ్వరః,

తా. నాడి, స్పర్శ (దేహమును తాకిచూచుట), రూపము, శబ్దము, నేత్రములు, మూత్రము, పురీషము, నాలుక, సమస్తరోగజ్ఞాననిదానభూతములైన యీయెనిమిదిస్థానములను వైద్యుడు ముందుగా పరీక్షింపవలయును.

అంగుష్ఠమూలమాశ్రిత్య హ్యంగుళీత్రయమాత్రికా. ౧౨
యవబీజప్రమాణేన నాడీ సర్వాంగసంగతా,

తా. నాడి బొటనవ్రేలిమొదలును ఆశ్రయించి మూడువ్రేళ్లవరకు యవప్రమాణముగలిగి శరీరమంతయు వ్యాపించియుండును నా రోగ్యవ్యాధిస్వరూపములను దెలుపుచుండును.

నాడీపరీక్షణప్రకారము

కరమూలే పాదమూలే నాడీ వహతి దృశ్యతాం. ౧౩
నారీణాం వామభాగే చ పుంసాం దక్షిణభాగకే,
వాతపిత్తద్వయస్యాపి శ్లేష్మణశ్చ గతిస్తథా. ౧౪

నిదానం లక్షణాశ్చైవ సమ్ప్రాప్త్యాదియుత స్తథా,
కషాయా రసయోగాశ్చ చూర్ణా వటుకలేహ్యకాః. ౫
ఘృతం తైలఞ్చ నస్యఞ్చ ధూమాఞ్జనవిధీ తతః,
లేపస్సాధ్యాసాధ్యరూపం పథ్యాపథ్యవిధి స్తథా. ౬
ప్రాయశో జ్వరముఖ్యానాం రోగాణాం క్రమశో బ్రువే,
రసయోగానుపానాని తత్ర తత్రైవ చ బ్రువే. ౭
తతశ్చ ద్రవ్యసంశుద్ధి ర్భస్మాదికరణం తథా,
యన్త్రాదీనాం స్వరూపఞ్చ పరిమాణవిధి స్తతః. ౮
గన్ధసారాదివిజ్ఞానమ్పరిభాషాసమన్వితమ్,
గరాపహాదినిర్దేశః క్రియతే తదనన్తరమ్. ౯
ఇత్యేవం క్రమశో హ్యత్ర స్పష్టం లోకహితాయ చ,
వక్ష్యతే వైద్యశాస్త్రీయవిషయస్సర్వవిస్తరః. ౧౦

తా. మొట్టమొదట కర్మవిపాకము, జ్యోతిశ్శాస్త్రాభిప్రాయము, జ్యోతిశ్శాస్త్రవిహితమైన జపదానాదిశాంతివిధి, పిమ్మట నిదానము, లక్షణసమ్ప్రాప్త్యాదులు, కషాయయోగములు, రసయోగములు, చూర్ణములు, వటుకలు, లేహ్యములు, ఘృతములు, తైలములు, నస్యములు, ధూపములు, అంజనవిధులు, లేపములు, సాధ్యాసాధ్యస్వరూపములు, పథ్యాపథ్యములు అను నీక్రమమునఁ జాలవఱకు జ్వరము మొదలైనసర్వరోగములను గూర్చి వివరము చెప్పెదను. రసయోగముల కనుపానముల నాయాయోగములలోనే యుచితముగా జెప్పెదను. అటుపిమ్మట ద్రవ్యశుద్ధులు, భస్మప్రక్రియలు, విద్యాధరాది యన్త్రముల స్వరూపములు, పరిమాణములు, గంధసారాదిపరిభాషావిజ్ఞానము, విషచికిత్సలు వ్రాయబడును. ఈప్రకారము క్రమముగా నీగ్రంథమునందు లోకహితముగా నుండు వైద్యశాస్త్రసంబంధమగునంతవిషయము సమస్తవిస్తరములతోఁ జెప్పబడును. అని గ్రంథకర్త గ్రంథవిషయమును సంగ్రహముగా ముందు నిరూపించి చెప్పుచున్నాడు.

---

# అష్టస్థానపరీక్ష

అవతారిక:— గ్రంథకర్త తనగ్రంథమునందు జెప్పబోవురోగముల కన్నిటికి నుపయోగించునౌషధముల కావశ్యకమైనద్రవ్యశుద్ధి భస్మాదివిధానము మొదలైనది గ్రంథాంతమందు వివరింపబోవుచు రోగనిదానమునకు సంబంధించినవివరణమును "కరంజాఖ్యా

యము"గా గ్రంథారంభమునందు చేయుచున్నాడు. అందు నిదానము ప్రాచీనసంప్రదాయానుసారముగా పంచలక్షణయుక్తమై యుండును. నవీనసంప్రదాయము ననుసరించి యష్టస్థానపరీక్ష యను పేర నెనిమిదివిధములుగా నుండును. ప్రాచీననవీనసంప్రదాయ సమ్మేళనరూపమగు దన గ్రంథమునందు రెండువిధములగు నిదానముల కావశ్యకత గలదు. ఎట్లనగా:—జ్వరాదులకు ఆహారాదిబాహ్యహేతువులు మొదలైన నిదానము, పూర్వరూపము, లక్షణములు, సంప్రాప్తి, ఉపశయానుపశయములు నెట్లు ప్రతిప్రకరణమునందును వివరింపబడెనో, అటులనే "జ్వరే భీషణదాహశ్చ నాడీ సూక్ష్మగతి స్తథా" అని సన్నిపాతజ్వరలక్షణమునందు నాడీలక్షణమును, "తిమిరోష్ణప్రలాపనమ్" అని వాతజ్వరమున నుష్ణస్పర్శ ముండునని స్పర్శలక్షణమును, "కృష్ణవర్ణం ముఖం" అని అందులోనే రూప లక్షణమును, "దాహో వికలకంఠతా" అని శ్లేష్మజ్వరమున శబ్దలక్షణమును, "శ్యావత్వఙ్నఖవక్త్రనేత్రమలతా" అని వాతజ్వరమునందే నేత్రలక్షణమును, "రక్తమూత్రపురీషతా" అని మూత్రపురీషలక్షణమును, "జిహ్వాపరక్తవర్ణానుకటుకా" అని రక్తజిహ్వాకమునగు జిహ్వాలక్షణమునుగూడ దెలియు టావశ్యకమను విషయము స్పష్టపడుటచేత గ్రంథ యష్టస్థానపరీక్షారూపమగు నిదానస్వరూపమును ముందు వివరించుచున్నాడు:—

ఆదౌ సమస్తరోగేషు హ్యష్టస్థానం పరీక్షయేత్,
నాడీం స్పర్శం చ రూపంచ శబ్దం నేత్రే పురీషకమ్, ౧౧
మూత్రవర్ణం చ జిహ్వాం చ హ్యేతాన్యష్టౌ భిషగ్వరః,

తా. నాడి, స్పర్శ (దేహమును తాకిచూచుట), రూపము, శబ్దము, నేత్రములు, మూత్రము, పురీషము, నాలుక, సమస్త రోగజ్ఞాననిదానభూతములైన ఈయెనిమిదిస్థానములను వైద్యుడు ముందుగా పరీక్షింపవలయును.

అంగుష్ఠమూలమాశ్రిత్య హ్యంగులీత్రయమాత్రికా. ౧౨
యవబీజప్రమాణేన నాడీ సర్వాంగసంగతా,

తా. నాడి బొటనవ్రేలిమొదలును ఆశ్రయించి మూడువ్రేళ్లపాటు యవప్రమాణముగగల్గి శరీరమంతయును వ్యాపించియుండు నారోగ్యవ్యాధిస్వరూపములను దెలుపుచుండును.

## నాడీపరీక్షణప్రకారము

కరమూలే పాదమూలే నాడీ వహతి దృశ్యతామ్. ౧౩
నారీణాం వామభాగే చ పుంసాం దక్షిణభాగకే,
వాతపిత్తద్వయస్యాపి శ్లేష్మణశ్చ గతి స్తథా.

యథా నాడీ తథాచర్యా విజ్ఞేయా వైద్యసత్తమైః,

తా. వేలిను బెట్టునంతను, రాగిపలు ప్రక్కలను నాడి నడకలు బయటికి తెలియగుచుండును. కాబట్టి అట్టి తేరములందు స్త్రీల పెదముట్టులను ఘటునలను నడిపెట్టు నను నాడీపరీక్ష చేసి వాతపిత్తకఫముల యొక్కగతి తెలియవలెను. మరికను నాడీగతిని వలనే రోగియొక్క చర్యయుగూడ వైద్యోత్తముడు గమనించి రోగనిర్ణయముము చేయ వలెను. (అనగా కేవల నాడీగతినిబట్టి రోగనిర్ణయమును చేయుట యుక్తముకాదు. ఒకప్పుడు మ్మషేయమగు నాడీచలనము రోగనిర్ణయము చేయుటకు చాలదని భావము.)

### వాతనాడీలక్షణము

వాతనాడీ వక్రగతి ర్జ్ఞేకలావుకసర్పవత్.
బాలస్య డోలికాభాచ జలూకాయా గతిర్భవేత్, ౧౪

తా. వాతనాడి కాకివలెను లావుకపిట్టవలెను పామువలెను ఊగుచుండెడి ఉయ్యాలతొట్టెవలెను జలగవలెను వక్రగతియై నడచును.

### పైత్యనాడీలక్షణము

చపలా పిత్తనాడీ చ గచ్ఛేత్ స్పందమానకబర్హివత్.
హారీతగతిర్వాపి కపోతగతి సన్నిభా. ౧౫

తా. పైత్యనాడి చంచలమై కప్పవలెను, బొంతుకవలెను నెమలివలెను హారీత పిట్టవలెను గువ్వవలెను నడుచును.

### శ్లేష్మనాడీలక్షణము

కఫాత్ స్థిరగతి ర్నాడీ కుక్కుటస్య గతిర్యథా,
మరాళస్యేవ చటకా త్తిత్తిభోర్వాపి గతిర్యథా, ౧౬

తా. శ్లేష్మనాడి కోడివలెను హంసవలెను పిచ్చుకవలెను లకుముకిపిట్టవలెను మందముగా నడుచును.

### వాతపిత్తనాడీలక్షణము

క్షణే విషధరస్యేవ క్షణే మండూకబర్హివత్.
వాతపిత్తగతిం ప్రాహుర్విజ్ఞేయం చ భిషగ్వరైః, ౧౭

తా. వాతపిత్తనాడీలక్షణమున పామువలె వక్రముగను, క్షణమున కప్పనెమలివలె గంతులిడునదిగను నడుచును.

### వాతశ్లేష్మనాడీలక్షణము

క్షణే లావుకవద్గచ్ఛే త్స్మరాళగమనా క్షణే. ౧౮

వాతశ్లేష్మయుతా నాడీ విజ్ఞేయా చ భిషగ్వరైః,

తా. వాతశ్లేష్మనాడి క్షణమున లావుకపిట్టవలెను, క్షణమున హంసవలెను నడుచును.

పిత్తశ్లేష్మనాడీలక్షణము

క్షణే కుక్కుటవద్గచ్ఛేత్ క్షణే గచ్ఛేన్మయూరవత్. ౨౦
పిత్తశ్లేష్మగతిర్జ్ఞేయా వైద్యశాస్త్రవిశారదైః,

తా. పిత్తశ్లేష్మనాడి క్షణమున కోడివలెను క్షణమున నెమలివలెను నడచునని తెలిసికొనవలెను.

అజీర్ణాదులయందు నాడీలక్షణము

అజీర్ణే గజవద్గచ్ఛేత్ జీర్ణే చాఽసుప్తకాకవత్. ౨౧
సుప్తకాకో యథా గచ్ఛేత్తథా స్త్రీసంగమే సతి,
హంసవన్మందగా నాడీ విజ్ఞేయా మలబంధకే. ౨౨

తా. అజీర్ణమునందు నాడి మదించిన ఏనుగవలెను అగ్నిదీపనమునందు నిదురలేని కాకివలెను నడుచును; స్త్రీసంగమమైనతరువాత నాడి నిదురపోవు కాకివలె తొట్రుకొనుచు నడుచును; మలబద్ధమునందు నాడి హంసవలె నడుచును.

సన్నిపాతనాడీలక్షణము

కాష్ఠభారస్య మధ్యే తు మూషికాగమనం యథా,
కుటిలం శిథిలం మందం సూక్ష్మం చ చపలం తథా. ౨౩
సన్నిపాతాద్గతిం నాడ్యా విజానీయాద్భిషగ్వరః,

తా. సన్నిపాతనాడి కట్టెలమోపునందు చుంచు ప్రాకినట్లు వంకరగను శిథిలముగను మెల్లగను సూక్ష్మముగను చంచలముగను నడుచును.

సంశయనాడీలక్షణము

భుక్తే చ స్నాతమాత్రే చ నిద్రితే చాప్యుపోషితే. ౨౪
వ్యాయామక్రాంతదేహే చ భూతావిష్టే సరోదనే,
సుందరీభిశ్చ సంయుక్తే మద్యపానే మతిభ్రమే, ౨౫
గాంధారీభక్షణే చైవ పవనాయామసాధనే,
శశకుక్కుట మండూకసర్పమాంసాదిభక్షణే.
అపస్మారక్రాంతదేహే నాడీ సమ్యఙ్న బుధ్యతే,
నాడీగతిమవిజ్ఞాయ చికిత్సాం తనుతే తు యః

యథా నాడీ తథాచర్యా విజ్ఞేయా వైద్యపారగైః,

తా. శోణిమశికట్టునందును, కాలివీలము ప్రక్కను నాడి వదలుదు బయటికి దెలియుచుండును. కాబట్టి ఆప్రదేశములందు స్త్రీల కెడమతట్టునను పురుషుల కుడితట్టునను నాడీపరీక్షజేసి వాతపిత్తశ్లేష్మములయొక్క గతి తెలియదగినది. మఱియొకం నాడీగతిని వలెనే రోగియొక్క చర్యనుగూడ వైద్యోత్తముడు పరిశీలించి రోగనిశ్చయముచేయవలెను. (అనగా కేవల నాడీగతినిబట్టి రోగనిశ్చయమును జేయుట యుక్తముకాదు. ఒకప్పుడు దుర్జ్ఞేయమగు నాడీచలనము రోగనిశ్చయమును జేయుటకు చాలదని భావము.)

## వాతనాడీలక్షణము

వాతనాడీ వక్రగతి ర్జౌకలావుకసర్పవత్. ౧౫
బాలస్య డోలికాభాచ జలూకాయా గతిర్భవేత్,

తా. వాతనాడి కాకివలెను లావుకపిట్టవలెను పామువలెను ఊగుచుండెడి పిల్లకాయలతొట్లవలెను జలగవలెను వక్రగతియై నడుచును.

## పైత్యనాడీలక్షణము

చపలా పిత్తనాడీ చ గచ్ఛేన్మండూకబర్హివత్. ౧౬
పారావతగతిశ్చాపి కపోతగతి సన్నిభా.

తా. పైత్యనాడి చంచలమై కప్పవలెను, పురివిచ్చియాడెడు నెమలివలెను పాలపిట్టవలెను గువ్వవలెను నడుచును.

## శ్లేష్మనాడీలక్షణము

కఫాత్స్థిరగతిర్నాడీ కుక్కుటస్య గతిర్యథా, ౧౭
మరాళస్యేవ చటకా టిట్టిభోర్వాశ్చ గతిర్యథా,

తా. శ్లేష్మనాడి కోడివలెను హంసవలెను పిచ్చుకవలెను లకుముకిపిట్టవలెను మందముగా నడుచును.

## వాతపిత్తనాడీలక్షణము

క్షణే విషధరస్యేవ క్షణే మండూకబర్హివత్. ౧౮
వాతపిత్తగతిం ప్రాహుర్విజ్ఞేయం చ భిషగ్వరైః,

తా. వాతపిత్తనాడీలక్షణమున పామువలె వక్రముగను, క్షణమున కప్ప నెమలివలె గంతులిడుచునడిగను నడచును.

## వాతశ్లేష్మనాడీలక్షణము

క్షణే లావుకవద్గచ్ఛేత్ క్షణాద్ధంసగతిః క్షణే.

వాతశ్లేష్మయుతానాడీ విజ్ఞేయా చ భిషగ్వరైః,

తా. వాతశ్లేష్మనాడి క్షణమున లావుకపిట్టవలెను, క్షణమున హంసవలెను నడుచును.

### పిత్తశ్లేష్మనాడీలక్షణము

క్షణే కుక్కుటవద్గచ్ఛేత్ క్షణే గచ్ఛేన్మయూరవత్. ౨౦
పిత్తశ్లేష్మగతిర్జ్ఞేయా ప్రస్పష్టాభ్యాం విశారదైః,

తా. పిత్తశ్లేష్మనాడి క్షణమున కోడివలెను క్షణమున నెమలివలెను నడచునని తెలిసికొనవలెను.

### అజీర్ణాదులయందు నాడీలక్షణము

అజీర్ణే గజవద్గచ్ఛేత్ జీర్ణే చాఽసుప్తకాకవత్. ౨౧
సుప్తకాకో యథా గచ్ఛేత్తథా స్త్రీసంగమే సతి,
హంసవన్మందగా నాడీ విజ్ఞేయా మలబంధకే. ౨౨

తా. అజీర్ణమునందు నాడి మదించిన ఏనుగవలెను అగ్నిదీపనమునందు నిదురలేని కాకివలెను నడుచును; స్త్రీసంగమమైనతరువాత నాడి నిదురబోవు కాకివలె తొట్రుకొనుచు నడుచును; మలబద్ధమునందు నాడి హంసవలె నడుచును.

### సన్నిపాతనాడీలక్షణము

కాష్ఠభారస్య మధ్యే తు మూషికాగమనం యథా,
కుటిలం శిథిలం మందం సూక్ష్మం చ చపలం తథా. ౨౩
సన్నిపాతాద్గతిం నాడ్యా విజానీయాద్భిషగ్వరః,

తా. సన్నిపాతనాడి కట్టెలమోపునడుమ చుంచు ప్రాకినట్లు వంకరగను శిథిలముగను మెల్లగను సూక్ష్మముగను చంచలముగను నడుచును.

### సంశయనాడీలక్షణము

భుక్తే చ స్నాతమాత్రే చ నిద్రితే చాప్యుపోషితే. ౨౪
వ్యాయామక్రాంతదేహే చ భూతావిష్టే సరోదనే,
సుందరీభిశ్చ సంయుక్తే మద్యపానే మతిభ్రమే. ౨౫
గాంధారీభక్షణే చైవ పవనాయామసాధనే,
శశకుక్కుట మండూకసర్పమాంసాదిభక్షణే. ౨౬
అపస్మారక్లాంతదేహే నాడీ సమ్యఙ్న బుధ్యతే,
నాడీగతిమవిజ్ఞాయ చికిత్సాం తనుతే తు యః ౨౭

స రోగీ నరకం యాతి విజానానో భిషగ్వరః,

తా. భోజనముచేసినవానికిని, స్నానముచేసినవానికిని, నిద్రపోయిలేచినవానికిని, ఉపవాసముచేసినవానికిని, త్రోవనడిచి వ్యాయామముచేసి బడలినవానికిని, ఘర్మముపట్టిన వానికిని, యేడ్చినవానికిని, స్త్రీసంభోగముచేసినవానికిని, మద్యపానము చేసినవానికిని, వెఱ్ఱి పట్టినవానికిని, బంగితాగినవానికిని, యోగాభ్యాసముచేయువానికిని, ఉండేలు ఈఁడి కప్ప పాము వీటిమాంసమును భక్షించినవానికిని, అపస్మారరోగముచే బడలినవానికిని, నాడి సహజముగ నడవదు; గనుక తెలియబడదు. కావున వైద్యుడు నాడిగతిని తెలియకనే చికిత్సనుచేసిన రోగికి జన్మాంతరమునందు పాపశేషముచే సంభవించిన యీరోగమునకు కారణభూతమైన నరకమును ఆవైద్యుడు జెందును.

## స్పర్శలక్షణము

అథ స్పర్శమిమం వక్ష్యే కించి దుష్ణం ప్రభంజనే. ౨౮
అత్యుష్ణం పిత్తరోగే తు హ్యథవా చాతిశీతలమ్,
కించిచ్ఛీతం శ్లేష్మరోగే ద్వంద్వజే చ యథాయథమ్. ౨౯

తా. వాతరోగికి శరీరము కొంచెము ఉష్ణముగనుండును. పైత్యరోగికి మిక్కిలి ఉష్ణముగాగాని మిక్కిలి చల్లగాగాని ఉండును. శ్లేష్మరోగికి కొంచెము చల్లగా నుండును. ద్వంద్వరోగికి అనేకరీతులంగ నుండును.

## రూపలక్షణము

తతస్స్వరూపం వక్ష్యేద్వై శ్యామాభం చ ప్రభంజనే,
హారిద్రం రక్తవర్ణం వా గాత్రం పిత్తే వినిర్దిశేత్. ౩౦
పాండురస్య చ వర్ణస్య స్వరూపం కఫరోగతః,
మిశ్రితం ద్వంద్వరోగే తు వివర్ణం సాన్నిపాతికే. ౩౧

తా. వాతరోగమునందు శరీరము నల్లగా నుండును. పైత్యరోగమునందు శరీరము పచ్చగాగాని యెఱ్ఱగాగాని వుండును. శ్లేష్మరోగమునందు ,శరీరము తెల్లగానుండును. ద్వంద్వరోగమునందు శరీరము మిశ్రవర్ణమై వుండును. సన్నిపాతమునందు శరీరము వివర్ణముగ నుండును.

## శబ్దలక్షణము

తతశ్శబ్దగుణం వక్ష్యే సమశబ్దస్సమీరణే,
హార్ష్ణి చోల్బణవాక్పిత్తే శ్లేష్మరోగే చ హీనవాక్. ౩౨
ద్వంద్వజే మిశ్రవాక్ జ్ఞేయో భిషక్ఛాస్త్రవిశారదైః,

తా. వాతధాతువుగలవాడు సమమైనమాటలుగలవాడుగనుండును; పైత్యధాతువు గలవాడు నవ్వు వదురుట ఇవిగలవాడుగనుండును; శ్లేష్మధాతువుగలవాడు హీనస్వరముగల వాడుగనుండును; ద్వంద్వధాతువుగలవాడు మిశ్రభాషలాడుచుండును.

## నేత్రపరీక్షాలక్షణము

తతో నేత్రపరీక్షా చ వక్ష్యతే శాస్త్రనిశ్చితా. 33
కించిద్ధూమ్రం శ్యామవర్ణం తోయం స్రవతి మారుతే,
పీతం లోహితవర్ణం చ లోచనం పిత్తరోగతః. 34
మలపూర్ణం క్వచిన్నేత్రం పాండురం శ్లేష్మకేపరమ్,
హారిద్రారక్తభే నేత్రే భవేతాం సాన్నిపాతికే. 35
అథ చాపీతవర్ణే తు కామిలాయాం విశేషతః,

తా. వాతరోగికి కన్నులు నల్లగాగాని కొంచెము ఉబ్బుగాగాని నీరుకారుచుగాని వుండును. పైత్యరోగికి కన్నులు పచ్చగాగాని యెఱ్ఱగాగాని వుండును. శ్లేష్మరోగికి కన్నులు పుసికట్టిగాని తెల్లగాగాని వుండును. సన్నిపాతరోగికి కన్నులు పచ్చగాగాని యెఱ్ఱగాగాని వుండును. కామిలారోగికి కన్నులు పచ్చగానుండును.

## పురీషలక్షణము

పురీషలక్షణం వక్ష్యే పవమానే చ బద్ధవిట్. 36
అథవా శ్యామలా విట్స్యాత్పిత్తే హారిద్రరక్తకమ్,
పిచ్ఛిలం వా క్వచిత్పక్వం మలం శ్లేష్మణి కఫేనిలమ్. 37
ఆమేవా శ్లేష్మణా తుల్యం ద్వంద్వజే మిశ్రితం భవేత్,

తా. వాతరోగికి మలము బద్ధగించిగాని నల్లగగాని వుండును. పైత్యరోగికి మలము పచ్చగగాని యెఱ్ఱగగాని యుండును. శ్లేష్మరోగికి మలము తెల్లగగాని లేక బంకగాగాని నురుగుకట్టిగాని యుండును. ఆమదోషమునందు శ్లేష్మమునందువలెనే యుండును. ద్వంద్వ రోగికి మలము మిశ్రవర్ణము కలిగియుండును.

## మూత్రపరీక్షాలక్షణము

తతో మూత్రపరీక్షా చ వక్ష్యతే శాస్త్రనిశ్చితా.
వాయౌ చ పాండురం మూత్రం రక్తవర్ణం చ పైత్తికే,
అథవా పీతవర్ణం చ కామిలాయాం తథైవ చ.
శ్వేతవర్ణం కఫే చైవ ద్వంద్వజే మిశ్రితం భవేత్

తా. వాతరోగికి మూత్రము తెల్లగనుండును; పైత్యరోగికి మూత్రము ఎఱ్ఱగా గాని పచ్చగాగాని ఉండును; కామిలారోగికి పచ్చగానుండును; శ్లేష్మరోగికి తెల్లగా నుండును.

### జిహ్వాపరీక్షాలక్షణము

జిహ్వా శీతా ఖరస్పర్శా స్ఫుటితా మారుతేఽధికే, ౪౦
శ్యావా శోణా భవేత్పిత్తే శ్వేతా జిహ్వా ద్రవా కఫే,
సకంటకా చ శుష్కా చ సాన్నిపాతికలక్షణా. ౪౧
మిశ్రవర్ణా భవేజ్జిహ్వా ద్వంద్వజే పరికీర్తితా,
ఏవం పరీక్ష్య వైద్యస్తు పశ్చాత్కుర్యాచ్చికిత్సితమ్. ౪౨

తా. నాలుకకగిలి ముల్లుబారి పచ్చగానుండిన వాతరోగమనియు నల్లగాగాని ఎఱ్ఱగాగానివుండిన పైత్యరోగమనియు ద్రవముకలిగి తెల్లగానుండిన శ్లేష్మరోగమనియు ముల్లుబారి ద్రవములేక నల్లగానుండిన సన్నిపాతమనియు, మిశ్రవర్ణముగనుండిన ద్వంద్వరోగమనియును తెలిసికొనవలయు. వైద్యులగువారు ఈయెనిమిది స్థానములను చక్కగా పరీక్షించి చికిత్సచేయవలయును.

అష్టస్థాన పరీక్షానామ ప్రకరణము సంపూర్ణము.

# పంచలక్షణనిదానప్రకరణమ్

అవతారిక:— వెనుకటియుల్లాసమునందు నవీనసంప్రదాయమునకు సంబంధించిన "అష్టస్థానపరీక్ష" యనునిదానగ్రంథమును వ్రాసి ముగించి ప్రాచీనసంప్రదాయమునకు జెందిన "పంచలక్షణనిదానము" నీవిలాసమునందు వ్రాయుచున్నాడు:—

### పంచవిధ రోగవిజ్ఞానస్వరూపము

నిదానం పూర్వరూపాణి రూపాణ్యుపశయ స్తథా,
సంప్రాప్తిశ్చేతి విజ్ఞానం రోగాణాం పంచధా స్మృతమ్. ౧

తా. రోగములను దెలిసికొనుట కుపాయములు, నిదానమని పూర్వరూపమని రూపమని ఉపశయమని సంప్రాప్తియని ఇటుల అయిదువిధంబులుగనుండును. అందునిదానమనఁగా ఆదికారణము. అది సమీపకారణమని దూరకారణమని రెండువిధములుగనుండును. అందు వాతాదికుపితదోషములు సమీపకారణమనియు కఫాదికములను పుట్టించెడుశీతాది ఋతువులు దూరకారణమనియు అవలింత ఆలస్యము మొదలగునవి పూర్వరూపమనియు

శరీరసంతాపము మొదలగునవి రూపమనియుగూడ రోగము తెలియుటకు ఔషధప్రయోగము ఉపశయమనియు రోగముయొక్క నిర్వృత్తి (శరీరములో నుత్పత్తియగుక్రమము) ని బోధించునది సంప్రాప్తియనియును తెలిసికొనవలయును.

## నిదానపర్యాయశబ్దములు

నిమిత్తహేత్వాయతన ప్రత్యయోత్థానకారణైః
నిదానమాహుః పర్యాయైః...

తా. నిమిత్తము హేతువు ఆయతనము ప్రత్యయము ఉత్థానము కారణము నిదానము అనునవి నిదానపర్యాయశబ్దములని యెఱుంగవలయు. (నిదానమనగా నెట్టిలక్షణముకలదో మాధవనిదానటీకలో గననగును.)

## పూర్వరూపము

ప్రాగ్రూపం యేన లక్ష్యతే
ఉత్పిత్సురామయో దోషవిశేషేణానధిష్ఠితః,
లింగమవ్యక్తమల్పత్వాద్వ్యాధీనాం తద్యథాయథమ్. 2

తా. ఏలక్షణముచే రాబోవు వ్యాధి తెలియబడుచున్నదో అది పూర్వరూప మన బడును మరియు నీపూర్వరూపము సామాన్యమనియు విశేషమనియు రెండువిధములనుండును, అందు సామాన్య పూర్వరూపము జనింపబోవురోగము వాతాదిదోష భేదము ననుసరించి యే దోష మేరసాధిధాతువును జేరదినందువలన గలుగునో ఆవివరమును సూచింపక సామాన్యముగా జ్వరాదిరోగోత్పత్తినిమాత్రము సూచించునది. విశేషపూర్వరూపమనగా జనింప బోవు జ్వరాదులలో ప్రధానమగు దోష మల్పముగా ప్రకోపించియుండుటచే నాదోష లక్షణమునుగూడ విశేషించి సూచించునది అని తెలిసికొనవలెను.

## రూపము

తదేవ వ్యక్తతాం యాతం రూపమిత్యభిధీయతే,
సంస్థానం వ్యంజనం లింగం లక్షణం చిహ్నమాకృతిః.

తా. పూర్వరూపమునందు దవ్యక్తముగా నుండువ్యాధి స్వరూపము కానిపించుట రూపమనంబడు. నారూపము సంస్థానమనియు వ్యంజనమనియు లింగమనియు లక్షణమనియు చిహ్నమనియు ఆకృతియనియు ఇటుల పర్యాయశబ్దములు గలదని యెఱుంగందగు.

## ఉపశయానుపశయలక్షణములు

హేతువ్యాధివిపర్యస్త విపర్యస్తార్థకారిణాం,
ఔషధాన్నవిహారాణాముపయోగం సుఖావహం. ౫
విద్యాదుపశయం వ్యాధే స్సహిసాత్మ్యమితి స్మృతః,
విపరీతోనుపశయో వ్యాధ్యసాత్మ్యమితి స్మృతః.

తా. హేతువిపరీతము వ్యాధివిపరీతము హేతువ్యాధివిపరీతము హేతువిపర్యస్తార్థకారి వ్యాధివిపర్యస్తార్థకారి హేతువ్యాధి విపర్యస్తార్థకారులగు ఔషధము అన్నము విహారము వీటియొక్క హితకారకప్రయోగమును ఉపశయమని యెరుంగవలయును. ఇదియె వ్యాధిసాత్మ్య మనంబడు. వీటికి విపరీతములగు ఔషధము అన్నము విహారము మొదలగు వాటియొక్క సేవయె అనుపశయ మనంబడు. ఇదియె వ్యాధికి అసాత్మ్యమనంబడు. అందు (హేతువిపరీతమనగా) రోగోత్పత్తి కారణమునకు విరుద్ధ ఔషధాన్నవిహారములు శీతజ్వరమునకు శొంఠ్యాది ఔషధములు వాయువువలన జనించినరోగమునకు మాంసరసయుక్త భోజనము. దివానిద్రవలనగలిగిన పడిశమునకు రాత్రియందు జాగరణవిహారము మొదలగునవియని తెలియవలయు. (వ్యాధి విపరీతమనగా) కేవలరోగమునకు విరుద్ధములగు ఔషధాన్నవిహారములు అతిసారస్తంభనకు అగరుశొంఠి అభిని మొదలగునవి. విషమునకు దిరిశనపుపట్ట, కుష్ఠమునకు చంద్ర మొదలగునవి, మేహమునకు పసుపు, మానసిక వ్యాధికి గురుసేవ మంత్రజపము దేవతోపాసన మొదలగునవియని తెలియవలయును. (హేతువ్యాధివిపరీతమనగా) నిదానము వ్యాధి వీటికి విపరీతములగు ఔషధాన్నవిహారములు, వాయువలన జనించినవాపునకు దశమూలాది వాతనాశకౌషధము, శోథనాశ ఔషధము, వాతకఫగ్రహణికి దోషహారమగు మజ్జిగ సంగ్రహణి నాశకమగు ఔషధము. శీతజ్వరమునకు గంజి మొదలగుశీతహారపానీయము జ్వరహారౌషధము. దివానిద్రవలన జనించిన తంద్రకు రూక్షపదార్థములు రాత్రి జాగరణ మొదలగు విహారములని తెలియవలయు. (హేతువిపర్యస్తార్థకారి యనగా) కారణమువలన జనించినవ్యాధికి కారణతుల్యగుణమును జేయు ఔషధాన్నవిహారములు, పిత్తప్రధానవ్రణశోథకు పిత్తకారకౌషధాదులు, పక్వవ్రణములకు విదాహకరమగు అన్నము, వాతోన్మాదమునకు భీతినిపుట్టించుట మొదలగునవియని తెలియవలయు. (వ్యాధి విపర్యస్తార్థకారి యనగా) వ్యాధ్యతిశయమును గలుగంజేయు ఔషధాన్నవిహారములు, వాంతులకు వాంతికరమగు అన్నము, మదనఫలము మొదలగు ఔషధము. అతిసారమునకు రేచనకారకమగు ఔషధము. పాలు మొదలగు అన్నము, మఱియు స్వల్పముగా వాంతులగుచుండిన ప్రబలముగా వాంతిచేయించుట

ఇవి మొదలగునవియని తెలియవలయును. (హేతువ్యాధివిపర్యస్తార్థకారియనగా) హేతు వ్యాధి వీటికి అనుగుణమగు కార్యముచేయు ఔషధాన్నవిహారములు, అగ్నివలన కాలిన దానికి అగరులేపనము విషముపై విషనాశకవిషము మొదలగు ఔషధములు, మద్యము యొక్క యున్మాదమునకు మద్యపానము, వ్యాయామమునుచేయు అన్నము, అమువలన కలిగిన మూఢవాతమునకు నీటియందు యీదుటయని తెలిసికొనవలయును.

## సంప్రాప్తిః

యథా దుష్టేన దోషేణ యథా చానువిసర్పతా,
నిర్వృత్తిరామయస్యాసౌ సంప్రాప్తిర్జాతిరాగతిః. ౭

తా. వాతాదిదోషములు కుపితములై తమతమమార్గములవలన శరీరమునం దెట్లు వ్యాపించుటచే రోగము పుట్టుచున్నదో దానిని సంప్రాప్తి యనియెదరు. దానినే జాతియని ఆగతియని వచించెదరు.

## సంప్రాప్తిభేదము

సంఖ్యావికల్పప్రాధాన్యబలకాలవిశేషతః,
సా భిద్యతే యథాత్రైవ వక్ష్యంతేష్టౌ జ్వరా ఇతి. ౮

తా. సంఖ్య వికల్పము ప్రాధాన్యము బలము కాలము ఇట్టిభేదములచే సంప్రాప్తి అయిదువిధములుగనుండు. అందు, సంఖ్యయనగా జ్వరములు (౮) యనుట.

## వికల్పము-ప్రాధాన్యము-వీటిస్వరూపములు

దోషాణాం సమవేతానాం వికల్పోంశాంశకల్పనా,
స్వాతంత్ర్యపారతంత్ర్యాభ్యాం వ్యాధేః ప్రాధాన్యమాదిశేత్. ౯

తా. జ్వరాదిరోగములలో నెద్దానియందైనను ఒకటిగ జేరియుండు వాతాదిదోష ములయొక్క సూక్ష్మ సూక్ష్మాంశముల నూహచే గల్పించుట వికల్పమనబడును. మఱియు జ్వరాదిరోగములయందు ఇతరరోగములు సంక్రమించినప్పుడు వ్యాధులయొక్క స్వాతంత్ర్యమును పారతంత్ర్యమునుబట్టి వ్యాధియొక్క ప్రాధాన్యము నెరుగవలెను.

## బలకాలస్వరూపము

హేత్వాదికార్త్స్న్యావయవైర్బలాబలవిశేషణం,
నక్తందినర్తుభుక్తాంశైర్వ్యాధికాలో యథా మలమ్. ౧౦

తా. నిదానాదికములు సంపూర్ణావయవములచే వ్యాప్తములగుచుండగా ఆ వ్యాధి బలముగలదియని తెలియవలయును. మరియు న్యూనావయవములవలన వ్యాప్తమైయుండినా దుర్బలమని తెలియవలయును. మఱియు రాత్రిపవలు వసంతాదిఋతువులు [illegible]

యొక్క సూక్ష్మభాగములచేత వాయువాతాదిదోషముల ననుసరించి వ్యాధియొక్కవృద్ధి క్షయములకు హేతువైనది కాలమనబడును.

## నిదానపంచకోపసంహారము

ఇతి ప్రోక్తో నిదానార్థస్స వ్యాసేనోపదిశ్యతే,
సర్వేషామేవ రోగాణాం నిదానం కుపితా మలాః. ౧౧

తా. ఈరీతిగ నిదానాదులకు లక్షణములు సంగ్రహముగ జెప్పంబడియె. జ్వరాది ప్రకరణములలో విస్తరముగ జెప్పెదము. వాతపిత్తకఫములు ప్రకోపించుటయే సమస్త రోగములకు ముఖ్యమైన నిదానమని యెరుంగవలెను.

## నిదానవిశేషము

తత్ప్రకోపస్య తు ప్రోక్తం వివిధాహితసేవనమ్,

తా. వాతపిత్తకఫములను దోషములు ప్రకోపించుట కనేకవిధములగు నహితాహారవిహారముల సేవించుటయే కారణమగును.

## మతాంతరనిదానానువాదము

నిదానార్థకరో రోగో రోగస్యాప్యుపజాయతే. ౧౨
తద్యథా జ్వరసంతాపాద్రక్తపిత్తముదీర్యతే,
రక్తపిత్తాజ్జ్వరస్తాభ్యాం శోషశ్చాప్యుపజాయతే. ౧౩
ప్లీహాభివృద్ధ్యా జఠరం జఠరాచ్ఛోఫ ఏవచ,
అర్శోభ్యో జాఠరం దుఃఖం గుల్మశ్చాప్యుపజాయతే. ౧౪
దివాస్వాపాదిదోషైశ్చ ప్రతిశ్యాయశ్చ జాయతే,
ప్రతిశ్యాయాదథో కాసః కాసాత్సంజాయతే క్షయః. ౧౫
క్షయోరోగస్య హేతుత్వే శోషస్యాప్యుపజాయతే,

తా. ఒకరోగ మింకొకరోగమునకు హేతువై నిదానార్థకరమగును. అదియెట్లనగా:—జ్వరసంతాపమువలన రక్తపిత్తము, రక్తపిత్తమువలన జ్వరము యీరెంటివలన శోషము, (ధాతుశోషము) ప్లీహాభివృద్ధివలన జఠరరోగము, ఉదరమువలన వాపు, మూలవ్యాధివలన నుదరరోగము, గుల్మరోగము ఇవి జనించు. పగటియందు నిద్రించుట మొదలగువాటివలనపడిశము, పడిశమువలనదగ్గు, దగ్గువలన ధాతుక్షయము ఇవి జనించు. ఆ ధాతుక్షయ క్షయరోగమునకు కారణమగుచున్నది.

—ఒక రోగము రోగాంతరమును గల్గించునట్టి విధము—

తే పూర్వం కేవలా రోగాః పశ్చాద్ధేత్వర్థకారిణః. ౧౬
కశ్చిద్ధి రోగో రోగస్య హేతుర్భూత్వా ప్రశామ్యతి,
న ప్రశామ్యతి చాప్యన్యో హేతుత్వం కురుతేఽపి చ. ౧౭
ఏవం కృచ్ఛ్రతమానృణాం దృశ్యన్తే వ్యాధిసఙ్కరాః,
తస్మాద్యత్నేన సద్వైద్యైరిచ్ఛద్భిః సిద్ధిముత్తమామ్,
జ్ఞాతవ్యో వక్ష్యతే యోఽయం జ్వరాదీనాం వినిశ్చయః. ౧౮

తా. శరీరమును బాధించుచుండువ్యాధులు కేవలములుగానుండి కారణాంతర సహాయముచేత నింకొకవ్యాధికి హేతువులగును. అట్లు మఱియొకరోగమును కలిగించిన మొదటివ్యాధి యొక్కొక్కటి యింకొకరోగమును బుట్టించగనే స్వయముగనే శాంతించును. మఱియొక్కొక్కటి తాను శాంతింపకుండ ననువర్తింపుచు నింకొకరోగమునకు హేతువగుచుండును. ఈవిధముగా గష్టసాధ్యములైన వ్యాధిసంకరము లనేకములు మనుజులకు సంభవించుచుండును. అందువలన నతియత్నముతో సిద్ధినిగోరినవైద్యుడు పైపై ప్రకరణములలో జెప్పబడుజ్వరాదులయొక్క వినిశ్చయమును దెలిసికొనవలెను.

పంచలక్షణనిదానంనామ ద్వితీయోవిలాసః.

---

# జ్వరప్రకరణమ్

అవ. గ్రంథకర్త "మంగళాదీని మంగళమధ్యాని" అను మహాభాష్యకారవచనము చొప్పున నిదివఱలో రెండుప్రకరణములను జెప్పి తిరిగి రోగనివరణమున కారంభమగు నీజ్వరప్రకరణమున కాదియందుగూడ మధ్యమంగళరూపమైన స్వేష్టదేవతావందనము నాచరించి జ్వరప్రకరణమును జెప్పుటకు బ్రతిజ్ఞను జేయుచున్నాడు.—

ప్రణమ్య జగదుత్పత్తిస్థితిసంహారకారణం,
స్వర్గాపవర్గయోర్ద్వారం త్రైలోక్యశరణం శివమ్. ౧
ఆదౌ జ్వరప్రకరణం వక్ష్యతే సచికిత్సికమ్,
భిషజాం సుఖబోధాయ చాయుర్వేదానుసారతః. ౨

తా. జగత్తున కుత్పత్తిస్థితి సంహారములకు గారణభూతుడును అంతవత్ఫలములగు స్వర్గాదులకును, అనంతఫలమగు మోక్షమునకునుగూడ నుపాయభూతుడును, [illegible] ములకు రక్షకుడును నగుమంగళస్వరూపుడైన శివునికి నమస్కరించి [illegible]

వలి వైద్యులకు సుఖబోధకలుగుటకై ఆయుర్వేదానుసారముగా చికిత్సాక్రమముగ జ్వరప్రకరణమును జెప్పబోవుచున్నాను.

### సర్వజ్వరకర్మవిపాకము

దేవస్వాహరణాచ్చైవ జాయతే వివిధో జ్వరః,
జ్వరో మహాజ్వరశ్చైవ రౌద్రో వైష్ణవ ఏవ చ. 3

తా. దేవద్రవ్యమునుహరించుటవలన సామాన్యజ్వరము మహాజ్వరము రుద్రజ్వరము వైష్ణవజ్వరము ఇటుల నాలుగువిధములైనజ్వరము జనించును.

### సర్వజ్వరశాంతి

జ్వరే రుద్రజపం కుర్యాన్మహారుద్రం మహాజ్వరే,
మహారుద్రం జపేద్రౌద్రే వైష్ణవే తద్ద్వయం జపేత్. ౪

తా. సామాన్యజ్వరమునందు రుద్రజపమును జేయవలయును. మహాజ్వరమునందు మహారుద్రజపమును జేయవలయును. రౌద్రజ్వరమునందు మహారుద్రమునే జేయవలయును. వైష్ణవజ్వరమునందు రెండు మహారుద్రములను జేయవలయును.

### శీతజ్వరకర్మవిపాకము

యే పునః క్రూరకర్మాణః పాపాః పిశునచేతసః,
తే భవేయుస్సదా శీతజ్వరవన్తస్తదేనసా. ౫

తా. క్రూరకర్మచేయువారలు పాపముచేయువారలు కొండెముచెప్పెడివారలు సదా శీతజ్వరపీడితులగుదురని యెరుంగవలయును.

### శీతజ్వరశాంతి

శాంతయేయుతసంఖ్యాకం ప్రకుర్యాత్ప్రియతో జపం,
జాతవేదసమంత్రేణ బ్రాహ్మణాన్భోజయేత్తతః. ౬
సురామాంసోపహారాద్యైర్బలిస్సర్వత్ర శస్యతే,
సహస్రకలశస్నానం శతభోజనమేవ చ. ౭
శీతజ్వరే పునః కుర్యాదభిషేకం హరేర్బుధః,

తా. శీతజ్వరపీడితుడు జాతవేదసమంత్రమును పదివేలు జపించి పిదప బ్రాహ్మణభోజనము జేయించి మద్యము మాంసము వీటిచే బలినొసంగి పిదప ఈశ్వరునికి సహస్రఘటాభిషేకమును జేసి శతబ్రాహ్మణభోజనమును విష్ణువునకు అభిషేకమును జేసిన శీతజ్వరము నివర్తించును.

మఱియొకవిధము

సహస్రకలశస్నానం రుద్రేణేశస్య కారయేత్. ౮
బ్రాహ్మణాన్భోజయేచ్ఛక్త్యా జపేద్వా జాతవేదసం,

తా. రుద్రముచే ఈశ్వరునికి సహస్రఘటాభిషేకము జేయించి శక్త్యనుసారముగ బ్రాహ్మణుల కన్నమిడి జాతవేదసమంత్రమును జపించిన శీతజ్వరము నివర్తించును.

అష్టవిధజ్వరమునకు శాంతి

వేదానాం శ్రవణం హితస్య చరణం విప్రస్య సంతర్పణమ్. ౯
కృష్ణస్య స్మరణం శుభస్య కరణం ద్రవ్యస్య విశ్రాణనం,
అశ్వత్థభ్రమణం సురత్నధరణం దీనస్య సంరక్షణం. ౧౦
హాన్యాదష్టవిధం జ్వరం కుముదినీనాథో యథోగ్రం తమః,

తా. వేదశ్రవణము హితాచరణము బ్రాహ్మణసంతర్పణము కృష్ణస్మరణము శుభాచరణము ద్రవ్యదానము అశ్వత్థప్రదక్షిణము యోగ్యములగు రత్నములను ధరించడము దీనరక్షణము యీక్రియలంజేసిన అష్టవిధజ్వరములు నివర్తించును.

సహస్రనేత్రస్య సహస్రబాహో స్సహస్రవక్త్రస్య సహస్రమూర్ధ్నః,
సహస్రపాదస్య సహస్రనామ్నః సహస్రనామ్నాం పఠనం జ్వరఘ్నమ్.

తా. సహస్రనేత్రములు సహస్రబాహువులు సహస్రముఖములు సహస్రశిరస్సులు సహస్రపాదములు సహస్రనామములుగల విరాట్స్వరూపుడగు శ్రీవిష్ణుమూర్తి యొక్క నామసహస్రపఠనముంజేసిన జ్వరము నివర్తించును.

గణేశ్వరం వా గరుడేశ్వరం వా గౌరీశ్వరం వా దినేశ్వరం వా.
మహేశ్వరీం వా కులదైవతం వా సంపూజయేత్తజ్జ్వరిణాం ప్రశస్తం,

తా. గణపతినిగాని విష్ణుమూర్తినిగాని ఈశ్వరునిగాని సూర్యునిగాని పార్వతీదేవినిగాని కులదైవమునుగాని జ్వరితులు పూజించుట ప్రశస్తంబులని యెఱుగవలయు.

జ్యోతిశ్శాస్త్రాభిప్రాయము

నీచస్థితస్య భానోర్భవతి దశాయాం జ్వరశ్శిరోరోగః. ౧౩
దృఙ్నాశబంధపీడాః కుష్ఠస్య చ దర్శనం శ్విత్రమ్,
క్షీణేందు దశాయామప్యేవం...

తా. నీచక్షేత్రమందుండు సూర్యునిదశామధ్యమందు జ్వరము శిరోరోగము అక్షినాశము, బంధనము, పీడ, కుష్ఠువు, బొల్లి ఇవిగలుగునని యెఱుంగవలయు చంద్రదశయందును నిటుల గలుగునని తెలిసికొనవలయు.

సుహృద్బంధుసమాయోగో భూమిలాభస్తు కేతుదే. ౧౪
దేహపీడాజ్వరో వ్యాధిస్త్రిషమధ్యగతే బుధే,
శనేరంతర్గతే స్వేవం బోధ్యశ్చాత్రవినిశ్చయః. ౧౫
తద్వైకృతనిరాసాయ జపహోమాదికం చరేత్,

తా. కేతుదశామధ్యమునందు బుధాంతర్దశలో స్నేహితులు బంధువులు వీరలతో సమాగమము భూమిమిత్తకలహము దేహపీడ జ్వరము ఇవిగలుగు. మరియు శనిదశామధ్యమున సగా ఇటులనే గలుగునని యెఱుంగవలయు. దానిని నివారించుటకై జపహోమాదులం జేయవలయు.

## జ్వరసంప్రాప్తి

మిథ్యాహారవిహారాభ్యాం దోషాహ్యామాశయాశ్రయాః. ౧౬
బహిర్నిరస్య కోష్ఠాగ్నిం జ్వరదాస్యూరసానుగాః,

తా. దేశకాలప్రకృతులకు, విరుద్ధములయిన ఆహారవిహారములవలన వాతపిత్త శ్లేష్మములామాశయము నాశ్రయముగా గొని కోష్ఠాగ్నిని బయటికినెట్టి రసధాతువును అనుసరించి జ్వరమును జనింపఁజేయు.

## జ్వరమునకు పూర్వరూపము

శ్రమోఽరతిర్వివర్ణత్వం వైరస్యం నయనప్లవః. ౧౭
ఇచ్ఛాద్వేషౌ ముహుశ్చాపి శీతవాతాతపాదిషు,
జృంభాంగమర్దో గురుతా రోమహర్షో రుచిస్తమః. ౧౮
అప్రహర్షశ్చ శీతం చ భవంత్యుత్పత్స్యతి జ్వరే.

తా. శ్రమ, దేనియందును యిష్టములేకయుండుట, వైవర్ణ్యము, విరసత్వము, కన్నుల నీరుకారుట, చలిగాలి యెండ వీటియందు మాటిమాటికి ఇష్టములేకయుండుట, ఆవలింతలు, ఒడలువిఱుచుట, శరీరము బరువుగనుండుట, గగుర్పాటు, అరుచి, యేమియు తోచకయుండుట, సంతోషము లేకయుండుట, చలి ఇవియన్నియు జ్వరమునకు పూర్వరూపములని యెఱుంగవలయు.

## జ్వరమునకు విప్రకృష్టకారణము

తతో రోగపరివ్యాప్తిప్రతాపేమృత్యుసన్నిభః, ౧౯
జ్వరోదక్షాధ్వరధ్వంసిరుద్రోర్ధ్వనయనోద్భవః,

తా. దక్షునియజ్ఞమును సంహరించి కోపపూర్ణుండగు శివుని నుదుటినుండి పుట్టి నదియు, రోగములన్నిటిని వ్యాపించు స్వభావముగలదియు ప్రతాపమునం మృత్యు సమానమగు జ్వరముగలుగు.

## జ్వరవిభాగములు

జ్వరస్సప్తవిధః ప్రోక్తో వాతాత్పిత్తాత్కఫాత్తథా. ౨౦
భూతాత్ జీర్ణాభిఘాతేభ్యో ద్వంద్వాచ్చ పరికీర్తితః,

తా. జ్వరము, వాత పిత్త కఫ భూత అజీర్ణ అభిఘాత ద్వంద్వజములని ౭ విధములుగ నుండును.

## వాతజ్వరలక్షణము

కృష్ణవర్ణం ముఖం తృష్ణా హ్యంగవైకల్యకండుతే. ౨౧
తిమిరోష్ణప్రలపనమలబంధవిదాహకమ్,
శైత్యం సపులకం గాత్రం లక్షణం వాతికజ్వరే. ౨౨

తా. ముఖము నల్లబారుట, నోరెండుట(దప్పి), శరీరమునొచ్చుట, దురద, తిమురు గలుగుట, శరీరము, వెచ్చగనుండుట, తరుచుమాటలాడుట, మలబద్ధకము ఒడలు మిక్కిలి మండుట, జలుబు, గగుర్పాటు ఇట్టిలక్షణములుగలిగియుండిన వాతజ్వరమనియెఱుంగ వలయు.

సర్వాంగే వివిధవ్యథా శ్రుతిహరస్సంగోమలానాం క్లమః,
శ్యావత్వఙ్నఖవక్త్రనేత్రమలతా తృష్ణారుచిర్జృంభణమ్. ౨౩
సంధౌ విశ్లథతా ముఖే విరసతా తోదః కపోలే భృశం,
స్వేదస్యాసవిపాకహానిరనిశం వాతజ్వరే లక్షణమ్. ౨౪

తా. సర్వావయవములయందు నానావిధమగువేదన, చెవుడు, మలబంధము, బడలిక, చర్మము గోళ్లు ముఖము కన్నులు మలము ఇవి నల్లగనుండుట, పెదవులెండుట, అరుచి, ఆవలించుట, శరీరసంధులు వదలినటులనుండుట, ముఖము రసముగనుండుట, కపాలమునందునొప్పి, చెమటలేకుండుట, చక్కగ నిద్రపట్టకపోవుట, ఆహారము పాక మందముండుట ఇట్టిలక్షణములుగలది వాతజ్వరమని యెఱుంగవలయు.

## పిత్తజ్వరలక్షణము

అతినిద్రాతిసారశ్చ రక్తమూత్రపురీషతా,
ప్రలాపస్తిక్తవక్త్రత్వం ఛర్దిర్హిక్కాస్యశోషణమ్.
దాహోమూర్ఛాచసంతాపో లక్షణం పైత్తికజ్వరే,

తా. అతినిద్రగలుగుట, అతిసారము, మూత్రము పురీషము నల్లనైనవిగనుండుట, కళ్లలాడుట, నోరుచేదుగనుండుట, వాంతి, ఎక్కిళ్లు, నోరెండుట, ఒడలుపగులుట, మూర్ఛ, శరీరములో తాపము, యిట్టిలక్షణములుగలది పైత్యజ్వరమని తెలిసికొనవలయును.

పిత్తాత్తం వమనం తృషా భ్రమమహానాసాస్యపాకోఽరతిః, ౨౬
శీతేచ్ఛాకటుకాస్యతా ప్రలపనం మూర్ఛామలస్రంసనమ్,
స్వేదశ్వాసదాహతాపయుగపద్వాక్తిస్తనోః పీతతా. ౨౭
మూత్రాదౌ బహురక్తరూపజననం పిత్తజ్వరే జాయతే,

తా. పసరు వమనమగుట, దప్పి, భ్రమ, మదము, ముక్కులు, నోరు, యివి పుండుగనుండుట, అరతి, శీతపదార్థములయందు వాంఛ, నోరుచేదుగనుండుట, కలవరించుట, మూర్ఛ, భేదులు, చెమటు, ఒగర్పు, ఒడలుమంట, లోపలితాపము యివియన్నియు నేకకాలమందు జనించుట, శరీరము పచ్చగనుండుట, మలమూత్రములు ఎఱ్ఱగనుండుట, యిట్టిలక్షణములుగలది పిత్తజ్వరమని యెఱుంగవలయును.

## శ్లేష్మజ్వరలక్షణము

ఆస్యం శ్వేతం పక్షిరుజాకాసశ్వాసశ్చ జాయతే. ౨౮
అరుచిర్జృంభణం హిక్కా దాహో వికలకంఠతా,
ఊర్ధ్వశ్వాసశ్చ కండూశ్చ లక్షణం శ్లేష్మజజ్వరే. ౨౯

తా. ముఖము తెల్లబారుట, ప్రక్కలు నొచ్చుట, దగ్గు, శ్వాస, అరుచి ఒడలు విరుచుట, ఎక్కిళ్లు, శరీరములో తాపము, కంఠస్వరము మారుట (బొంగురుపోవుట), ఎగవూపిరివిడుచుట, దురదగలుగుట ఇట్టిలక్షణములచే శ్లేష్మజ్వరమని యెఱుంగవలయును.

హృల్లాసారుచిపీనసామధురతా వక్త్రే ప్రలాపోవమి,
స్రోతోరోధజడత్వ శీతపిటకాగాత్రేషు వేగాల్పతా. ౩౦
స్తంభశ్వాసగురుత్వతిప్రసరణం హృల్లేపతంద్రాలసాః,
పాండుః పంచవిధః త్వగాదిషు భృశం శ్లేష్మజ్వరే లక్షణమ్. ౩౧

తా. ఓకరింత (వోకు), అరుచి, పీనస, నోరుతియ్యగనుండుట, వదరుట, వాంతి, మలమూత్రాదిమార్గములు కఫముచే నడ్డబడుట, శరీరము చల్లగా నుండుట పిటకలు బొబ్బలు) లేచుట, జ్వరవేగ మల్పముగ వెడలుట, శరీరము స్తంభించుట, శ్వాస, శరీరము బరువుగనుండుట, అతిసారము, హృదయమునందు జిగటగనుండుట, తంద్ర, అలసట, త్వగాదులయందు పంచవిధములగు పాండువులు ఇట్టిలక్షణములుగలది శ్లేష్మజ్వరమని తెలిసికొనవలయు.

### వాతపిత్తజ్వరలక్షణము

అంగవైకల్యకృష్ణాస్యం ప్రలాపో హ్యతినిద్రతా,
స్వేదః పురీషబంధశ్చ వాతపిత్తజ్వరాకృతిః. 3౨

తా. శరీరము వికలముగ (పట్టుతప్పి) నుండుట ముఖము నల్లబారియుండుట కల్లలాడుట నిద్ర అధికముగగలుగుట చెమట మలబద్ధము ఇట్టిలక్షణములచే వాతపిత్తజ్వరమని యెఱుంగవలయు.

శిరోర్తిమూర్ఛావమిదాహమోహకంఠాస్యశోషారతిపర్వభేదాః,
ఉన్నిద్రతా తృడ్భ్రమరోమహర్షజృంభాతివాక్త్వంచపలాత్సపిత్తాత్.

తా. తలనొప్పి, మూర్ఛ, వమనము, మంట, మోహము, కంఠము, ముఖము ఇవి యెండుట, అరతి, సంధులయందు నొప్పుట, నిద్రలేకపోవుట, దప్పి, భ్రమ, గగుర్పాటు, ఒడలువిరుచుట, పిచ్చిమాటలాడుట ఇట్టిలక్షణములచే వాతపిత్తజ్వరమని తెలిసికొనవలయు.

### వాతశ్లేష్మజ్వరలక్షణము

అంగవ్యథా శ్వాసకాసం శ్వేతాస్యం కంధరావ్యథా,
రోమహర్షణమాలస్యం వాతశ్లేష్మజ్వరాకృతిః. 3౪

తా. శరీరమునొచ్చుట, ఉబ్బసము, దగ్గు ముఖము తెల్లగనుండుట కుతికెనొచ్చుట గగుర్పాటు పాలుమాలిక ఇవిగలిగిన వాతశ్లేష్మజ్వరమని యెఱుంగవలయు.

స్నిగ్ధం ఘోరముఖం శిరోవ్యథయుతా సర్వాంగపీడా భవే,
న్నేత్రే, వారియుతే కరోతి వమనం శ్లేష్మాచరోమాంచకః. 3౫
దీర్ఘం నిశ్వసనం తథాతి దహనం చాసుప్తిదోషాకులో,
మూత్రం చాపి సుఫేనిలం నిగదితం శ్లేష్మజ్వరే వాతికే. 3౬

తా. శరీరముజిడ్డుగనుండుట, నోరుప్పగనుండుట, శిరోవేదన సర్వావయవములయందువేదన కన్నులనీరుకారుట వమనము కఫము శరీరమునందు రోమాంచము దీర్ఘముగ నిట్టూర్పువిడుచుట అతితాపము నిద్రలేకయుండుట మూత్రమునురుగుగట్టుట యిట్టి లక్షణములచే వాతశ్లేష్మజ్వరమని యెఱుంగవలయు.

### శ్లేష్మవాతజ్వరలక్షణము

వాతహాసరుచినాశశిరోరుక్పీనస శ్వసనకాసవిబంధాః,
శీతజాడ్యతిమిరభ్రమతంద్రాశ్లేష్మవాతజనితజ్వరలింగమ్. 3౭

తా. వాతము, నవ్వుట, అరుచి, శిరస్సునందువేదన, పీనస, ఉబ్బసము, దగ్గు, మలబంధము, శీతలము, జడత్వము, తిమిరము, భ్రమ, తంద్ర, యిట్టిలక్షణములుగలిగిన శ్లేష్మవాతజ్వరమని తెలిసికొనవలయు.

పిత్తశ్లేష్మజ్వరలక్షణము

స్వేదః ప్రలాపో నిద్రా చ రోమహర్షణకాసకమ్,
వహ్నేర్వ్యథా చ సన్తాపః పిత్తశ్లేష్మజ్వరాకృతిః. ౩౮

తా. చెమట, కల్లలాడుట, నిద్ర, గగుర్పాటు, దగ్గు, నొప్పినొచ్చుట, శరీరతాపము ఇవికలిగియుండిన పిత్తశ్లేష్మజ్వరమని యెఱుంగవలయును.

నేత్రైః పశ్యతి నీలపీతతిమిరం రోమ్ణాం తథోద్ధర్షణం,
కంపోఽరోచకవిస్మయా నచరతిస్వేక్త్రికటుతోరతా. ౩౯
పాదౌ దాహయుతౌ గళగ్రహయుతే చోన్నిద్రతాచ్ఛర్దిషీ,
మూత్రం కుంకుమపాండువర్ణకలితం సశ్లేష్మ పిత్తజ్వరే. ౪౦

తా. నేత్రములకు, నలుపు పసుపు చీకటి ఇటులగనుపడుట, రోమహర్షము, శరీరమువణకు, అరుచి, ఆశ్చర్యపడుట దేనియందిచ్ఛ లేకపోవుట, నోరు చేదుగను ఉప్పగ నుండుట, పాదములయందుమంట, కఫముకంఠమునందు నిండియుండుటచే గొంతుపట్టుట, నిద్రలేకయుండుట, వాంతి, మూత్రము కుంకుమవలె యెఱ్ఱగను తెలుపుగను స్రవించుట, యిట్టిలక్షణములుగలిగిన పిత్తశ్లేష్మజ్వరమని యెఱుంగందగును.

శ్లేష్మపిత్తజ్వరలక్షణము

శీతం స్తంభస్స్వేదదాహౌ ద్రవత్వం తృష్ణా కాసశ్లేష్మపిత్తప్రవృద్ధిః,
మోహస్తంద్రాలిప్తతిక్తాస్యతా చ జ్ఞేయం రూపం శ్లేష్మపిత్తజ్వరస్య.

తా. శీతము, జడముగనుండుట, చెమట, శరీరతాపము మొదలగునవి, దప్పి, దగ్గు, శ్లేష్మ పిత్తములు వృద్ధిపొందుట, మోహము, తంద్ర, నోరుబంకగనుండి చేదుగనుండుట, యిట్టిలక్షణములచే శ్లేష్మపిత్తజ్వరమని యెఱుంగవలయును.

అజీర్ణజ్వరలక్షణము

జ్వరశ్చ గుంభనం హిక్కా మందాగ్నిర్జానుని వ్యథా,
అమ్లస్వాభావికోద్గారావజీర్ణజ్వరలక్షణమ్. ౪౧

తా. జ్వరము, కడుపులో బెట్టెపెట్టినట్లుండుట, ఎక్కిళ్లు, అగ్నిమాంద్యము, మోకాళ్లనొచ్చుట, స్వభావముగాని పుల్లగాని తేపులువచ్చుట యిట్టిలక్షణములచే అజీర్ణజ్వరమని యెఱుంగవలయును.

అభిఘాతజ్వరలక్షణము

అధ్వవ్యాయామతశ్చైవ జాయతే జ్వరఉత్కటః,
తృష్ణాసర్వాంగవైకల్యం స్వేదస్సంతాపవిభ్రమమ్. ౪౩

శీతలం భోజనే వాంఛా హ్యభిఘాతజ్వరాకృతిః.

తా. దూరమునడచి అలసినను పనిచేసి అలసినను, అభిఘాతజ్వరముపుట్టును. దాని లక్షణంబులెట్టివియనిన, దప్పి, శరీరమునొచ్చుట, చెమట, శరీరము మంట, కళ్లలాడుట, శరీరము చల్లగనుండుట, భోజనమునందిచ్ఛ ఇవియని యెఱుంగవలయు.

భూతజ్వరలక్షణము

అపస్మారో విరూపాక్ష్యగ్నిర్వశ్చ ప్రలాపకమ్. ౪౪
అతీవ భోజనే వాంఛా క్రోధహాస్యశ్చ గానకమ్,
హాస్యం చ నర్తనం తంద్రా స్యాద్భూతజ్వరలక్షణమ్. ౪౫

తా. తెలివితప్పియుండుట, వికృతముగుచూపులుచూచుట, ఉగ్రమైనజ్వరముగలుగుట, కల్లలాడుట, మిక్కిలి భోజనముమీదయిచ్ఛగలుగుట, శరీరము గగుర్పొడుచుట, పాడుట, నవ్వుట, ఆడుట, తంద్ర, యిట్టిలక్షణములుగలిగియుండిన, భూతజ్వరమని యెఱుంగవలయు.

ఆహ్నికజ్వరలక్షణము

అతఃపరం ప్రవక్ష్యామి హ్యాహ్నికజ్వరలక్షణమ్,
శీతం సపులకం కాసతృష్ణాసన్తాపదృగ్రుజః. ౪౬
శిరోరుగంగవైకల్యం కుక్షిపార్శ్వం సహాంకమ్,
అపథ్యవాంఛా తంద్రా చ పాదహస్తముఖశోథకః. ౪౭
గాత్రం పాండురవర్ణం చ పీతవర్ణే చ లోచనే,
నఖవక్త్రచ నీరక్తం హ్యతిసారశ్చ జాడ్యకమ్. ౪౮
కరపాదవిదాహశ్చ హ్యాహ్నికజ్వరలక్షణమ్,

తా. శీతలము, గగుర్పాటు, దగ్గు, దప్పి, తాపము, కన్నులు, తలనొప్పి, శరీరము సడలుట, కడుపు, పక్కలు వీటియందునొప్పి, అపథ్యపదార్థములయందాశ, మైకము, కాళ్లు, కడుపు, ముఖము, వీటియందువాపు, దేహము తెల్లబారియుండుట, కన్నులుపచ్చగనుండుట, గోళ్లు, కనురెప్పలు ఇవిరక్తహీనములగుట, అతిసారము, జడత్వము, అరికాళ్లు, అరిచేతులు ఇవిమండుట, ఇట్టిలక్షములుగలిగిన, ఆహ్నికజ్వరమని యెఱుగవలయు. (ఆహ్నిక జ్వరము లుపేక్షించిన గలుగునుపద్రవము లివియని గ్రహించుటుచితము.)

ఆహ్నికజ్వరనామములు

ఐకాహికం ద్వ్యాహికం చ త్ర్యాహికం చ చతుర్థకమ్.
పంచాహికం చార్ధపక్షం పాక్షికం మాసికం తథా,

వాతపిత్తశ్లేష్మదోషైర్జ్వరం విద్యాద్విషమగ్వాశః. ॥౧౦

తా. వాతపిత్తశ్లేష్మములు మూడుదోషములచేత, ఏకాహికము, ద్వ్యాహికము, త్ర్యాహికము, చాతుర్థికము, పంచాహికము, అర్ధపక్షము, పాక్షికము, మాసికములని యాహికజ్వరము లనేకవిధములఁ జెప్పంబడుచున్నవి.

## మతాంతరమున సంతతాదిజ్వరములలక్షణములు

యస్సంతతమహోరాత్రం వర్తతే సతు సన్తతః,
అహోరాత్రం తు యో ద్విస్స్యాత్స భవేత్సతతజ్వరః. ॥౧౧
ఏకస్మిన్నేకదాహ్నిస్తోదిసేఽన్యేద్యుష్కసంజ్ఞకః,
దినమేకమతిక్రమ్య సమయాంత్స్మ తృతీయకః. ॥౧౨
దినద్వయం విముచ్యాథ దినమధ్యే చతుర్థకః,
ముక్త్వైకాహం ద్వ్యహంజాతశ్చాతుర్థికవిపర్యయః. ॥౧౩
ఉపేక్షయా ధాతుగతాస్సంతతాదిజ్వరాస్మృతాః,

తా. ఏజ్వరము, అహోరాత్రములు అవిచ్ఛిన్నముగ నుండునో అని సంతతజ్వరమనియును, అహోరాత్రములలో రెండుమార్లువచ్చునది సతతజ్వరమనియును, ప్రతిదినమునందు రాత్రిగాని పగలుగాని నియతముగవచ్చునది అన్యేద్యుష్కమనియును, ఒకదినము నతిక్రమించివచ్చునది త్ర్యాహికమనియును, మధ్యకాలమున రెండుదినములు విడిచి వచ్చునది చాతుర్థికమనియును, ఒకదినము విడిచి తిరిగి రెండుదినములు కాచుచుండునది చాతుర్థికవిపర్యయమనియు తెలిసికొనవలయును. మఱియు నీసంతతాదిజ్వరములను సకాలమున చికిత్సింప నుపేక్షించినచో రసరక్తాదిధాతువులఁజేరి ధాతుగతజ్వరముగునని తెలియవలెను.

## ధాతుగతజ్వరనామములు

రసాసృఙ్మాంసగాశ్చైవ మేదోమజ్జాస్థిశుక్లగాః. ॥౧౪
ధాతుస్థానప్రవిష్టైస్తు దోషైస్సప్తవిధా జ్వరాః,
త్రిభిస్త్రిభిస్తు దివసైర్ధాతుం సంక్రమతే జ్వరః. ॥౧౫

తా. రసగతము, రక్తగతము, మాంసగతము, మేదోగతము, మజ్జాగతము, అస్థిగతము, శుక్లగతము, ఇట్టుల యేడు (౭) ధాతుస్థానములయందు, దోషప్రకోపముచే, జ్వరము సప్తవిధంబులగుచునుండును. ఈజ్వరము మూడుదినంబు లతిక్రమించిన క్రమముగ నొక్కొక ధాతుగతంబగునని తెలియంగవలయును.

### రసగతజ్వరలక్షణము

ముఖస్య విరసత్వం చ స్వేదనం రోమహర్షణమ్,
రసస్థానగతస్యైతత్ ప్రోక్తం లింగం జ్వరస్య తు. ౫౬

తా. ముఖమునకు విరసత్వముగలుగుట, చెమట, గగుర్పాటు మొదలగు యిట్టి లక్షణములుగలది రసగతజ్వరమని యెఱుంగవలయు.

### రక్తగతజ్వరలక్షణము

తీవ్రజ్వరోతిదాహశ్చ స్వేదాలస్యగుతిభ్రమాః,
అంగవైకల్యమూర్ఛాచ జ్వరే రక్తగతే స్మృతాః. ౫౭

తా. అతితీవ్రజ్వరము, అతిదాహము, చెమట, ఆలసట, మతిభ్రమ, శరీరము నొప్పి, మూర్ఛ, యిట్టిలక్షణములుగలది రక్తగతజ్వరమని యెఱుంగవలయు.

### మాంసగతజ్వరలక్షణము

దవథుర్గాత్రపారుష్యమాధ్మానం శూలముల్బణమ్,
జ్వరే మాంసగతే చైవ భవంతీతి వినిశ్చయః. ౫౮

తా. కడుపులోమంట, శరీరము బిరుసుగనుండుట, కడుపుబ్బుట, విశేషశూలల యిట్టిలక్షణములుగలది మాంసగతజ్వరమని యెఱుంగవలయు.

అతితీవ్రజ్వరశ్శ్వాస స్స్వేదస్తృష్ణాంగకవ్యథా,
తంద్రా విదాహః పులకః మూర్ఛా మాంసగతజ్వరే. ౫౯

తా. అతితీవ్రజ్వరము, దగ్గు, చెమట, దప్పి, శరీరమునొప్పి, తంద్ర, తాపము, గగుర్పాటు, మూర్ఛ, ఇట్టిలక్షణములచే మాంసగతజ్వరమని యెఱుంగవలయు.

### మేదోగతజ్వరలక్షణము

భృశం స్వేదస్తృషా మూర్ఛా ప్రలాపశ్ఛర్దిరేవ చ,
దౌర్గంధ్యారోచకౌ గ్లానిర్మేదస్థే చాసహిష్ణుతా. ౬౦

తా. మిక్కిలిచెమట, దప్పి, మూర్ఛ, పదరుట, వాంతి, దేహదౌర్గంధ్యము, అరుచి, గ్లాని, వేదనను సహించకపోవుట, ఇట్టిలక్షణములుగలది మేదోగతజ్వరమని తెలియవలయు.

### మజ్జాగతజ్వరలక్షణము

హిక్కా శ్వాసో భ్రమః కాసో గాత్రాణామపి పీడనమ్,
జ్వరే మజ్జాగతే నౄణాం ప్రాణానామవరోధనమ్. ౬౧

తా. ఎక్కిళ్లు, శ్వాస, భ్రమ, (ఒడలు తిరుగుట) దగ్గు, అవయవములనొప్పుట, ప్రాణవాయువునిరోధించుట, ఇట్టిలక్షణములుగలది మజ్జాగతజ్వరమని తెలియవలయు.

### అస్థిగతజ్వరలక్షణము

అంతర్దాహో బహిశ్శీతం సతతం కుటిలజ్వరః,
క్షీణపాండురదేహశ్చ జ్వరే చాస్థిగతే భవేత్. ౭౨

తా. శరీరములో తాపము, శరీరము వెలపలశీతము, సదాకుటిలజ్వరము, శరీరము చిక్కి తెల్లబారియుండుట, ఇవిగలది అస్థిగతజ్వరమని యెఱుంగవలయు.

శిరస్నాయ్వస్థిసంధీనాం రుజాఽఽధ్మానం జ్వరేఽస్థిగే,

తా. సిరలు, నరములు, ఎముకలు, సంధులు, వీటియందు వేదన, కడుపుబ్బుట, ఇట్టిలక్షణములుగలది, అస్థిగతజ్వరమని యెఱుంగవలయు.

### శుక్లగతజ్వరలక్షణము

బహునిద్రా ప్రలాపశ్చ సంజ్ఞానాశశ్చ జాయతే. ౭౩
శుక్లప్రాప్తే జ్వరే సోఽయమసాధ్యః పరికీర్తిత,
ఏతాన్యవిపరీతానిలక్షణాని చయస్యవై. ౭౪
సంత్యసౌ కష్టసాధ్యస్స్యాదితి జ్ఞేయం భిషగ్వరైః,

తా. విశేషనిద్ర, వదరుట, సంజ్ఞలేకపోవుట, ఇట్టిలక్షణములుగలిగియుండిన శుక్లగతజ్వరమనియు, అసాధ్యమనియును, ఈలక్షణములు స్వల్పముగనుండిన కష్టసాధ్యమనియును, తెలిసికొనవలయు.

### విషమజ్వరలక్షణము

క్షణే శీతం క్షణే చోష్ణం క్షణేపి జ్వర ఉత్కటః, ౭౫
క్వచిన్నిద్రా న వా స్యాపో ద్వితీయేఽహ్ని జ్వరః క్వచిత్,
జ్వరశ్చాతుర్థికో వాపి విషమజ్వరలక్షణమ్. ౭౬

తా. ఒకక్షణమునందు శీతము, మఱియొకక్షణమునందు ఉష్ణము, ఒకప్పుడు విశేషజ్వరము, ఒకానొకసమయమునందు నిద్ర, నిద్రయేలేకుండుట, జ్వరము ౨ దినములకు నొకపర్యాయముగాని, మరియొకసమయములో ౪ దినములకుగాని వచ్చుట, ఇట్టిలక్షణములుగలది, విషమజ్వరమని తెలిసికొనవలయు.

### మూర్ఛాజ్వరలక్షణము

జ్వరాణాం దారుణానాం చ భీష్మో మూర్ఛాజ్వరో భవేత్,
ప్రవర్తతే యదా శీతం తదా తంద్రాజ్వరోగ్రతా. ౭౭
యదా జ్వరవిముక్తిస్స్యాత్తదా ముక్తిర్హిమూర్ఛనాత్,

దోషజ్వరసమం విద్యాత్తం జ్వరం మృత్యూరూపకమ్,
జ్వరేష్వసాధ్యః కాలాంతే జాయతే ఒయం శరీరిణామ్,

తా. మూర్ఛాజ్వరము భయంకరమగుజ్వరములలో మహాభయంకరమైన[illegible]గా నుండును. ఎప్పుడు చలి కలుగునో అప్పుడే తంద్ర (మైకము) కలిగి జ్వరము[illegible] కలిగియుండును. ఎప్పుడు జ్వరమువిడుచునో అప్పుడే మూర్ఛసగా నివర్తించుగాన, నీ జ్వరము దోషజ్వరసమమనిరి. జ్వరములలో నసాధ్యమైన మృత్యు[illegible]సమసియుండును. ప్రాణాంత కాలమునందుజనించుననియును తెలిసికొనవలయును.

— శీతజ్వరలక్షణము —

శీతం కంపో భ్రమోత్కంఠో రోమహర్షో విజృంభణమ్
శిరఃకట్యూరుపార్శ్వార్తిః పిండికోద్వేష్టన క్లమః,
నేత్రత్వఙ్నఖపీతత్వం తృష్ణా తిక్తాస్యతా తథా.
శుష్కకాసోపపత్తిశ్చ లింగం శీతజ్వరస్య తు,

తా. చలి, వణుకు, మిగుల భ్రమ, గగుర్పాటు, ఆవలించుట, శిరస్సు, నడుము తొడలు, పక్కలు, ఇవి నరియగొట్టినటులనుండుట, పిక్కలు పీకుట, బడలిక, కన్నులు శరీరము గోళ్ళు ఇవి పచ్చగనుండుట, దప్పి, నోరు చేదుగనుండుట పొడిదగ్గుగలుగుట, ఇట్టి లక్షణములుగలది శీతజ్వరమని వచించెదరు.

— దోషహేతుకజ్వరలక్షణము —

శరీరం శీతలం యస్య స్వేదాహా తాపౌ కరే పది. ౨౧
స్వరస్తు దుర్బలః పిత్తప్రకోపో జాయతే జ్వరే,
జ్ఞానాజ్ఞాన క్రియాజన్య దోషహేతుక ఉచ్యతే. ౨౨

తా. శరీరము శీతలముగనుండుట, కాలుచేతులయందు మంట, వేడి, హీనస్వరము, పిత్తప్రకోపము, ఇట్టిలక్షణములుగలజ్వరము, జ్ఞానాజ్ఞాన క్రియారూపదోష జన్యమని యెఱుంగవలయు. (అనగా తెలిసియు తెలియకను నపథ్యాహారవిహారస్త్రీసంగమాది దోషములవలన గలుగునని యెఱుంగవలెనని భావము.)

— అంతర్దాహజ్వరలక్షణము —

అంతర్దాహోఽధికం తృష్ణా ప్రలాపశ్శ్వసనో భ్రమః,
సంధ్యస్థి శూలమస్వేదో దేహావర్చోవిహీనతా. ౨౩
అంతర్దాహస్య లింగాని జ్వరస్యైతాని లక్షయేత్,

తా. అంతర్దాహము అధికముగ గలుగుట, దప్పి, వదరుట, శ్వాస, భ్రమ, అస్థిసంధుల యందుశూల, చెమటలేకయుండుట, దేహము కాంతిహీనముగనుండుట, ఇట్టిలక్షణములచే అంతర్దాహజ్వరమని యెఱుంగవలయు.

### విషమశీతజ్వరలక్షణము

ఆదౌ మధ్యే తథాన్తేవ మధ్యే ఽన్తే వా ప్రకుప్యతి. ౨౪
శీతం జ్వరే భ్రమో మూర్ఛా దాహః కంపతమో యది,
దీర్ఘసాధ్యేతి విజ్ఞేయా జ్వా ర్త్రిర్విషమశీతలా. ౨౫

తా. చలి, జ్వరమునకారంభమునందు మధ్యనుతుదినిగూడ గాని లేక మధ్యనుతుదిని గాని కలిగి భ్రమము, మూర్ఛ, ఒడలుమంట, వణకు, కండ్లుచీకట్లుక్రమ్ముట యీలక్షణములు కలిగియున్నచో విషమశీతజ్వరమనబడు. ఇదిదీర్ఘకాలసాధ్యమని యెఱుంగవలయు.

### ఆమజ్వరలక్షణము

లాలాప్రసేకో హృల్లాసస్తమ్భస్త్వగ్గుర్వ్యరోచకమ్,
తంద్రాలస్యవికారాస్యవైరస్య గురుగాత్రతాః, ౨౬
క్షుతం చ బహుమూత్రం చ స్తబ్ధతా బలవాన్జ్వరః,
ఆమజ్వరస్య లింగాని న దద్యాత్తత్ర భేషజమ్. ౨౭

తా. చొంగకారుట, ఓకరింత(డోకు) స్తంభించియుండుట, చర్మముబరువుగనుండుట, అరుచి, మైకము, అలసట, వికారము, నోరు విరసముగానుండుట, శరీరము బరువుగనుండుట, తుమ్ములు, బహుమూత్రము, జడత్వము, జ్వరమున కధికబలము, ఇట్టిలక్షణములుగలది ఆమజ్వరమని యెఱుంగవలయు. (ఇట్టిజ్వరమునకు ఔషధమివ్వంబనదు.)

### ఆగంతుకాష్టజ్వరనామములు

గ్రహావేశౌషధవిషక్రోధభీశోకకామజః,
అభిచారోద్భవశ్చైవ హ్యష్టరూపో జ్వరస్స్మృతః. ౨౮

తా. ఆగంతుకజ్వరము, గ్రహావేశజము, ఔషధజము, విషజము, క్రోధజము, భయజము, శోకజము, కామజము అభిచారజము అని, యిట్టుల ఎనిమిదివిధంబులుగనుండు.

### గ్రహావేశజజ్వరలక్షణము

భూతాభిషంగాదుద్వేగో హాస్యరోదనగౌరవమ్,

గ్రహావేశము (భూతముపట్టుట) వలన కలుగుజ్వరమునందు మనసున దొంతరపాటు, నవ్వు, ఏడుపు, ఒడలుబరువు ఇవికలిగియుండును.

### ఔషధజజ్వరలక్షణము

ఓషధీగంధజే మూర్ఛాశిరోరుగ్వమథుః క్షవః. ౨౯

తా. మూర్ఛ, శిరోవ్యథ, వాంతి, తుమ్ములు ఇవిగలజ్వరము, ఓషధులయొక్క వాసనవలనగలిగినదని యెఱుంగవలయు.

విషజజ్వరలక్షణము

శ్యావాస్యతా విషకృతే తథాతీసారఏవచ,
భక్తారుచిః పిపాసా చ తోదశ్చ సహ మూర్ఛయా. ౧౦

తా. ముఖమునల్లగనుండుట, అతిసారము, అన్నమునందిష్టములేకయుండుట, దప్పి, దేహమునందు పోట్లు, మూర్ఛ యిట్టిలక్షణములుకలది విషజ్వరమని తెలియవలయు.

క్రోధ-భీ-శోకజజ్వరములలక్షణములు

భయాత్ప్రలాపశ్శోకాచ్చ భవేత్కోపాచ్చ వేపథుః.

తా. భయజ్వరము, శోకజ్వరము, వీటివలనపదురుట, క్రోధజ్వరమువలన కంపము, గలిగియుండు.

కామజ్వరలక్షణము

కామజే చిత్తవిభ్రంశ స్తంద్రాలస్యమభోజనమ్. ౧౧
హృదయే వేదనా చాస్య గాత్రం చ పరిశుష్యతి,

తా. కామజ్వరమునందు, చిత్తభ్రంశము, తంద్ర, ఆలస్యము, భోజనము నందిచ్ఛ లేకయుండుట, హృదయమందు వేదనగలుగుట, శరీరముశుష్కించుట, ఇట్టిలక్షణములు గలిగియుండు.

అభిచారజ్వరలక్షణము

తంత్రాభిచారకైర్మంత్రైర్జాయతే యస్య వై జ్వరః. ౧౨
మోహో మూర్ఛా చ తృష్ణా స్యాత్ స్ఫోటకం జాయతే తథా,

తా. మోహము, మూర్ఛ, దప్పి, బొబ్బలు, ఇట్టిలక్షణములుగల అభిచారజ్వరము, తంత్రములు, అభిచారమంత్ర ప్రయోగములు వీటిచే జనించునని తెలిసికొనవలయు.

జ్వరదోషోత్పత్తి

అథ సప్తవిధా దోషా వక్ష్యంతే శాస్త్రనిశ్చితాః. ౧౩
తరుణజ్వరమధ్యే తు హ్యపథ్యజనితా స్తథా,

తా. తరుణజ్వరమునందు అపథ్యములుచేసిన, సప్తవిధదోషములుపుట్టును. అవి యెవ్వియనిన:

షట్వమ్లతిక్తకటుకకషాయస్వాదుభోజనాత్. ౧౪

జలపానేన శీతేన వనితాసంగమాద్రుషః. ౮౪
వ్యాయామచింతాశోకైశ్చ జ్వరే దోషసముద్భవః,

తా. తరుణజ్వరములో మద్యము, పులుసు, కారము, చేదు, తీపు, వగరు వీటిని సేవించినను, ఉదకపానము, శైత్యోపచారము, స్త్రీసంగమము, కోపము, దూరమునడచుట, శోకము, చింత, వీటివలనను మహాదోషములు పుట్టును.

### జ్వరవర్జ్యములు

కుసుమం చందనం చంద్రం తాంబూలం రక్తమంశుకం. ౮౫
ఆజ్యం గుడం చ తిలజం సురభిద్రవ్యభోజనే,
తూలశయ్యాం నవ్యవస్త్రం వాయుభూయిష్ఠమందిరమ్. ౮౬
నారీస్పర్శావలోకం చ జ్వరితః పరివర్జయేత్,

తా. పుష్పములు, శ్రీగంధము, వెన్నెల (లేక పచ్చకర్పూరము), తాంబూలము, ఎఱ్ఱనివస్త్రము, నెయ్యి, బెల్లము, నూనె, పరిమళద్రవ్యములు, భోజనము, దూదిపఱుపు, నూతనవస్త్రము, ఎక్కువ గాలివచ్చేయిల్లు, స్త్రీలనుస్పృశించుట, చూచుట, వీటినిజ్వరితుడు వర్జింపవలయు.

### అపథ్యదోషసామాన్యలక్షణము

తంద్రా మూర్ఛా భ్రమోదాహః ప్రలాపో హృది వేదనా. ౮౭
అపథ్యదోషా విజ్ఞేయా వైద్యవిద్యావిశారదైః,

తా. అపథ్యములవలన, తంద్ర, మూర్ఛ, భ్రమము, ఒడలుమంట, కల్లలాడుట, రొమ్మునొచ్చుట, ఇట్టిదోషములు జనించు.

### స్త్రీసంగమదోషలక్షణము

తరుణజ్వరమధ్యే చ యువత్యాస్సంగమో యది. ౮౮
జాయతే దారుణో దోషో హ్యంగవైకల్యకంపనే,
వక్షోంతరే చ సంతాపః ప్రలాపో దాహవిభ్రమౌ, ౮౯
పాణిపాదతలే శైత్యం దోషః స్త్రీసంగజస్స్మృతః,

తా. జ్వరప్రకోపకాలమునందు స్త్రీసంగమము కలిగినయెడల శరీరమునొచ్చుట, వణకు, రొమ్ములోమంట, కల్లలాడుట, తాపము, భ్రమించుట, కాళ్లుచేతులు చల్లనైయుండుట, ఇట్టిదారుణమగుదోషములు జనించునని యెఱుంగవలయు.

### విషమదోషలక్షణము

తృష్ణాజ్వరశ్చ సంతాపః నాడీ కుటిలవేగినీ. ౯౦

అంతర్దాహో, మదో మూర్ఛా లింగం విషమదోషకే,

తా. దాహము, జ్వరము, తాపముగలుగుట, నాడికఠినమై, వేగముగ నడుచుట, కడుపుబ్బియుండుట, మదము, మూర్ఛగలుగుట, యిట్టిలక్షణములుగలది విషమదోషమని యెఱుంగవలయు.

విషమశీతదోషలక్షణము

దినే ద్విత్రిచతుర్వారం ముహుః శీతం ముహుర్జ్వరః. ౯౧

దాహో మోహశ్శిరోరుక్చ జిహ్వా కఠినకంతకా,

దోషం విషమశీతం చ జానీయుర్వైద్యపారగాః. ౯౨

తా. ప్రతిదినము, యిరుమారు ముమ్మారు నలుమాఱు చలి యొకప్పుడు జ్వరవేగ మొకప్పుడు వచ్చుచు విడుచుచుండుట, ఒడలుమంట, మోహము, తలనొప్పి, నాలుక యందు కఠినమగుముల్లుకలిగియుండుట, ఇట్టిలక్షణములుగలది, విషమశీతదోషమని యెఱుంగవలయు.

రక్తజిహ్వాకదోషలక్షణము

జిహ్వా సరక్తవర్ణా సకంటకా ద్రవసంయుతా,

జ్వరస్తృష్ణావిదాహశ్చ రక్తజిహ్వాకలక్షణమ్. ౯౩

తా. నాలుక యెఱ్ఱనై ముల్లుబారి తడితోగూడియుండుట, జ్వరమువచ్చుట, దప్పి, శరీరతాపము, ఇవిగలిగిన, రక్తజిహ్వాకదోషమని తెలిసికొనవలయు.

పీతజిహ్వాకదోషలక్షణము

జిహ్వా పీతా స్ఫుటచ్ఛుష్కా కంటకాఢ్యా జ్వరో భ్రమః,

మదో మూర్ఛాగాఢదథ్చ పీతజిహ్వాకలక్షణమ్. ౯౪

తా. నాలుకపచ్చనై యుండుట, పగిలి తడిలేకముల్లుబారియుండుట, జ్వరము, భ్రమము, మూర్ఛ, డగ్గుత్తిక ఇవిగలిగిన, పీతజిహ్వాకదోషమని తెలిసికొనవలయు.

కృష్ణజిహ్వాకదోషలక్షణము

కృష్ణాజిహ్వాసు కఠినా కంటకాఢ్యా జ్వరో భ్రమః,

శ్వాసః కండూర్మదస్తృష్ణా స్యాద్దోషః కృష్ణజిహ్వాకః. ౯౫

తా. నాలుకనల్లనై యుండుట, పిడకవలె గట్టిగానుండుట, ముల్లుబారియుండుట, జ్వరతాపము, భ్రమము, ఒగర్పు, శరీరము దురద (జిల), మదము, దప్పి ఇవిగలిగిన, కృష్ణజిహ్వాకదోషమని తెలిసికొనవలయు.

### శ్వేతజిహ్వాకదోషలక్షణము

జిహ్వా శ్వేతాగళస్ఫోటశ్చాంగవైకల్యకంపనే,
భ్రమస్స్వేదోతిసారశ్చ హ్యుష్ణదాహశ్చిత్తవిభ్రమః. ౯౬
క్షణే క్షణేతిమూర్ఛా చ శ్వేతజిహ్వాకలక్షణమ్,

తా. నాలుక తెల్లగనుండుట, గొంతుపగిలియుండుట, శరీరమునొచ్చుట, వణుకుట, భ్రమ, చెమట, అతిసారము, త్రేపులు, మనసున విభ్రమము, పలుమారు కెక్కువగా మూర్ఛ, ఇవికలిగిన శ్వేతజిహ్వాకదోషమని యెఱుంగవలయు.

### సప్తవిధదోషములకు కాలప్రమాణము

ఏతేషాం సప్తదోషాణాం ప్రమాణం చార్ధమాసకమ్. ౯౭
అథవా సప్తదివసం విజ్ఞేయం శాస్త్రపారగైః,

తా. ఇందులో చెప్పబడిన సప్తవిధదోషములకు కాలప్రమాణము. ౧౫ దినములు లేక ౭ దినములని తెలిసికొనవలయు.

### జ్వరదినచర్య

అథ జ్వరదినే చర్యా వక్ష్యతే శాస్త్రసమ్మతా. ౯౮
జ్వరస్యాదిదినే కుర్యాల్లంఘనం చ తతః పరమ్,
ద్వితీయేహని చోత్తిష్ఠ కుర్యాచ్చైవ దంతధావనమ్. ౯౯
జిహ్వానిర్లేఖనం కృత్వా క్షాళయేదుష్ణవారిణా,
మూర్ధ్ని వస్త్రం తతో బధ్వా శయనం వామభాగతః. ౧౦౦
పూర్వవల్లంఘనం కుర్యా తృతీయే దివసే తతః,
చతుర్భాగావశేషం తు హ్యుష్ణతోయం క్వచిత్పిబేత్. ౧౦౧
తత్తోయదోషనాశార్థమద్యాత్కటకబీజకమ్,
చతుర్థే దివసే ప్రాప్తే పూర్వవల్లంఘనం చరేత్. ౧౦౨
పంచమేహాని సంప్రాప్తే యవాగూప్రాశనం తతః,
షష్ఠేహాని తథా కుర్యాత్ ప్రాతరైవ సప్తమేహాని. ౧౦౩
గండూషం పూర్వవత్కృత్వా పథ్యౌషధం సంపిబేత్తతః,
యవాగూం పూర్వవత్పీత్వా పథ్యౌషధం త్రిదినం పిబేత్. ౧౦౪
అథవా నవమే దద్యాజ్జ్వరముక్తో భవేత్తతః,
పథ్యం లఘుతరం దేయం విరేకస్తదనంతరమ్. ౧౦౫

తా. జ్వరమువచ్చినదినమునందు లంఘనముచేయవలయు. రెండవదినము ఉదయమున లేచి దంతధావనముచేసికొని నాలికగీచుకొని ఉష్ణోదకముతో పుక్కిలించి ముఖము కడుగుకొనవలయు; పిదప తలకు బట్టకట్టుకొని నడుముచెయ్యి కిందుగా పెట్టుకొని పరుండి ఆదినమంతయు లంఘనముచేయవలయును. మూడవదినము చాతుర్భాగావశేషముగా నీళ్లు కాచిత్రాగవలయు; ఆనీళ్లలోనిదోషము హరించుటకై, ఒకచిల్లగింజను గంధముతీసి దానిని లోపలికి తీసికొనవలయు. ౪-వ దినమునందు, పూర్వమువలెనే లంఘనముచేయవలయు. ఐదవదినమునందు గంజిత్రాగవలయు. ఆరవదినమునందును అలాగే చేయవలయు. ఏడవ దినమునందు గండూషమునుచేసి ఔషధముపుచ్చుకొని యవాగుత్రాగవలయు. ఇటుల మూడుదినము లాచరించవలయు. లేక ఔషధముమాత్రము తొమ్మిదవదినమునుండి పుచ్చుకొనిన జ్వరమువిడుచును. పిమ్మట లఘుతరమైన పథ్యమిడవలయు. ఆవెనుక విరేచనమునకు పుచ్చుకొనవలయు.

### వాతికాదిజ్వరదినప్రమాణము

అతఃపరం ప్రవక్ష్యామి జ్వరవారప్రమాణకమ్,
సప్తరాత్రం వాతికే చ షడ్రాత్రం పైత్తికే జ్వరే. ౧౦౬
నవరాత్రం శ్లైష్మికేచ ద్వంద్వజే దశరాత్రకమ్,
జ్వరపాకో భవేద్యత్ర హ్యతఊర్ధ్వం జ్వరం హరేత్. ౧౦౭

తా. వాతజ్వరమునకు ౭ దినములు, పైత్యజ్వరమునకు ౬ దినములు, శ్లేష్మజ్వరమునకు ౯ దినములు, ద్వంద్వజ్వరమునకు ౧౦ దినములు ప్రమాణము. ఈప్రమాణముచొప్పున జ్వరము పక్వమై విడుచును. ఈకాలమును అతిక్రమించి జ్వరము విడువకుండిన పురాణజ్వరచికిత్స చేయవలయు.

### గంజిపోయవలసినకాలము

వాతికే చాపరాహ్ణే స్యాత్పూర్వాహ్ణే చాథ పైత్తికే,
శ్లైష్మికే చాథ మధ్యాహ్నే యవాగూపానమిష్యతే. ౧౦౮

తా. వాతజ్వరముగలవానికి అపరాహ్ణమందును, పైత్యజ్వరముగలవానికి పూర్వాహ్ణమందును, శ్లేష్మజ్వరముగలవానికి మధ్యాహ్నమందును గంజిపోయవలయు.

### త్రిదోషములకు త్రివిధలంఘనము

లంఘనం త్రివిధం ప్రోక్తం కఫేపిత్తేఽనిలేక్రమాత్,
లంఘనం చోపవాసస్స్యాల్లంఘనం భోజనం లఘు.
ల్లంఘనం చోష్ణపానీయం లంఘనం పరమౌషధమ్,

తా. లంఘనములు 3 విధములు. శ్లేష్మజ్వరముగలవానికి, ఉపవాసమే లంఘనము, పిత్తజ్వరముగలవానికి, లఘుభోజనమే లంఘనము వాతజ్వరముగలవానికి ఉష్ణోదకపానమే లంఘనమనియు జ్వరమునం దిట్టిలంఘనమే పరమౌషధమనియు తెలియంగవలయు.

లంఘనముచేయరానివారు

అతిసారకిగర్భిణ్యో ర్వృద్ధానాం చ శిశో స్తథా. ౧౧౦
క్షీణవీర్యాధ్వయాతానాం నేత్రరోగిసయక్ష్మిణోః,
గ్రహణీరోగిణాం చైవ లంఘనం పరివర్జయేత్. ౧౧౧

తా. అతిసారవ్యాధులుగలవారు, గర్భిణీస్త్రీలు, వృద్ధులు, శిశువులు, శుక్రము క్షీణించినవారు, దూరమునడచి అలసినవారు, నేత్రరోగముగలవారు, క్షయరోగులు, గ్రహణీరోగముగలవారు వీరలు లంఘనమును వర్జింపవలయు.

## ప్రకారాంతరమున జ్వరములు

వాతజ్వరలక్షణము

రోమహర్షశ్చ సర్వాంగే లలాటే భ్రువి నేత్రయోః,
కపాలే కర్ణయోశ్శూలం జడత్వం వేదనా సదా. ౧౧౨
మందాగ్ని ర్మలబద్ధశ్చ శీతం శీతలతా ఽరుచిః,
సన్తాపః కరపాదే చ వాతజ్వరసముద్భవే. ౧౧౩
ప్రజాపీడనపాపాత్స నిత్యం స్యాత్స ప్తరాత్రకమ్,
తారుణ్యం పఞ్చరాత్రం స్యాద్గతే తస్మిన్ప్రదీయతామ్. ౧౧౪
వీరవిక్రమనామాయం రసో వాతగజాంకుశః,
మాగధీమాక్షికయుతో వాతజ్వర నివారణః ౧౧౫

తా. సర్వాంగమునందు గగుర్పాటు, ముఖము, కనుబొమలు, కన్నులు, కపాలము చెవులు, వీట్లయందు శూల, జడత్వము, సదా వేదన, అగ్నిమాంద్యము, మలబద్ధము, చలిజలుబు, అరుచి, చేతులు, కాళ్లు వీట్లయందు సంతాపము ఇట్టిలక్షణములుగల వాతజ్వరము ప్రజాపీడనపాపమువలన సభవించునని తెలియంగవలయు. అది నిత్యముగ సప్తరాత్రదినములుండును. అందు ఐదురాత్రములు ప్రకోపముగ నుండునుగాన, అయిదు రాత్రములుగడచినపిదప, పిప్పలిచూర్ణము, తేనె ఈ అనుపానమునందు వీరవిక్రమ రసముగాని, వాతగజాంకుశముగాని సేవింపజేసిన వాతజ్వరము నివర్తించును.

## పైత్యజ్వరలక్షణము

జ్వరో దారుణదాహశ్చ ప్రలాపో బహువేదనా,
శిరోఽక్షివేదనాకంపో హ్యనిద్రా సత్వహీనతా. ౧౧౬
ఉద్గారో వమనం హిక్కా శిరోభ్రమణసారకమ్,
దశగాత్రం తు మర్త్యానై వ్యపీడయేచ్చ నిరంతరమ్. ౧౧౭
ప్రజాపీడనపాపాచ్చ పైత్యజ్వరసముద్భవే,
వరాళే జీరకేత ప్తే సిందూరం వీరవిక్రమమ్. ౧౧౮
సేవయేత్పంచరాత్రాంతే బుద్ధిమాంశ్చ భిషగ్వరః,

తా. జ్వరము, విశేషదాహము, వదరుట, బహువేదన, శిరస్సు నేత్రములు వీటియందునొప్పి, వణకు, నిద్రలేకయుండుట, బలహీనము, త్రేపులు, వమనము, ఎక్కిళ్లు, తలవణకు, అతిసారము, ఇట్టిలక్షణములుగల పైత్యజ్వరము, ప్రజాపీడన పాపమువలన సంభవించునని యెఱుంగవలయు. ఇది పదిదినములు నిరంతరము బాధించుగాన, లవంగములు, జీలకఱ్ఱ వీటిని వెచ్చజేసిచూర్ణించి యీ అనుపానమందు, సిందూరము, వీరవిక్రమరసము వీనిసైదుదినములైనపిమ్మట సేవించిన, నీపైత్యజ్వరము నివర్తించును.

## శ్లేష్మజ్వరలక్షణము

జ్వరశ్శీతం శిరోభారః కాసశ్వాసకఫా స్తథా. ౧౧౯
సర్వసంధిషు శూలం చ శీతలం మూర్ధ్ని వేపనా,
జడత్వం సర్వగాత్రాణాముద్గారో వమనం సదా. ౧౨౦
ఆనాహస్సుప్తిహానిశ్చ మందాగ్నిర్మలబద్ధకః,
ప్రజాక్షోభమహాపాపాచ్ఛ్లేష్మజ్వరసముద్భవే. ౧౨౧
పీడయే ద్ద్వాదశదినం తారుణ్యంస ప్తరాత్రకమ్,
మాగధం మరిచం విశ్వం వరాళం చూర్ణితం మధు. ౧౨౨
వీరవిక్రమసిందూరరసం వాతగజాంకుశమ్,
సేవేత బుద్ధిమాన్మ ర్త్యశ్లేష్మజ్వరనివృత్తయే. ౧౨౩

తా. జ్వరము, చలి, శిరోభారము, దగ్గు, ఉబ్బసము, కఫము, సర్వసంధులయందు శూల, జలుబు, తలనొప్పి, సర్వావయవములు జడముగనుండుట త్రేపులు, వమనము, కడుపుఉబ్బరము, నిద్రలేకయుండుట, అగ్నిమాంద్యము, మలబద్ధము, ఇట్టిలక్షణములుగల శ్లేష్మజ్వరము, ప్రజాక్షోభమహాపాపమువలన సంభవించునని యెఱుంగవలయు. ఈజ్వరము

పండ్రెండుదినములుబాధించును, అందు, ఏడురాత్రులు ప్రకోపముగనుండును. పిడప్ప పిప్పళ్లు, మిరియాలు, శొంఠి, లవంగము, వీనినిచూర్ణించి, తేనెచేర్చి, యీ అనుపానము నందు, వీరవిక్రమరసముగాని, లేక, సిందూరము, వాతగజాంకుశముగాని సేవించిన యీ జ్వరము మానును.

### వాతపైత్యజ్వరలక్షణము

సర్వాంగే వేదనాకంప శ్శిరశ్శూలం చ దారుణమ్,
ఉద్గారో వమనం శీతం ప్రలాపో బహుభాషణమ్. ౧౨౪
స్వేదో దాహ స్త్వనిద్రా చ జిహ్వావదనకంటకాః,
శోషో మూర్ఛాభ్రమశ్చైవ మందాగ్ని ర్మలబన్ధకః. ౧౨౫
స్రావశ్చ నేత్రతోయస్య జానుజంఘాతి వేదనా,
ప్రజాక్షోభమహాపాపాద్వాతపైత్యజ్వరోద్భవే. ౧౨౬
పీడయేత్షోడశదినం తారుణ్యంచ దినాష్టకమ్,
గ్రంధికం దేవకుసుమం మాగధీం మాతులీకం తథా. ౧౨౭
మహాలంకేశ్వరో దేయో జోగీన్ద్రాఖ్యో మహారసః,
త్రిదినం చతురో వారాన్ వాతపైత్యజ్వరం హరేత్. ౧౨౮

తా. సర్వావయవములందునొప్పి, వణకు, దారుణమగుతలపోటు, త్రేపులు, వాంతి, చలి, కలవరించుట, మిక్కిలిమాటలాడుట, చెమట, ఒడగుచుంట, నిద్రలేకయుండుట, నాలుక, నోరు, ముల్లుబారియుండుట, నోరెండుట, మూర్ఛ, భ్రమ, అగ్ని మాంద్యము, మలబద్ధము, కన్నులనీరుకారుట, మోకాళ్లు పిక్కలు ఇవినొచ్చుట, ఇట్టి లక్షణములుగల వాతపైత్యజ్వరము, ప్రజాక్షోభమహాపాపమువలన సంభవించుననియెఱుంగవలయును ఇది, పదియారుదినములుబాధించును.ఇందు ౮ దినములు ప్రకోపముగనుండును. మోడి, పిప్పలిమూలము, లవంగములు, పిప్పళ్లు, వీనినిచూర్ణించి తేనెచేర్చి, యీఅనుపానమునందు, మహాలంకేశ్వరముగాని మహాజోగీన్ద్రరసముగాని, 3 దినములు నాలుగేసి అవర్తులుసేవించిన, యీవాతపైత్యజ్వరము నివర్తించును.

### వాతశ్లేష్మజ్వరలక్షణము

సర్వాంగం శిథిలంకంపశ్శిరోత్తుస్యత్కటుశూలకమ్,
మందాగ్ని ర్మలశోషశ్చ శ్వాసశ్శ్లేష్మాజ్వర స్తథా. ౧౨౯
వదనం మధురం స్వేదఆస్యాత్సు ప్తిశూన్యతా,

లలాటే భ్రువి నేత్రే చ కపాలే కర్ణయోరుజా. ౧౩౦
ప్రలాపో బహుభాషిత్వం ప్రజాక్షోభసముద్భవమ్,
వాతశ్లేష్మజ్వరం ప్రాహు స్తరుణస్త్రిదినం భవేత్. ౧౩౧
వ్యోషం వరాళచూర్ణం చ మాక్షికం వీరవిక్రమః,
మహాజ్యోగీరసశ్చైవ వాతశ్లేష్మజ్వరం హరేత్. ౧౩౨

తా. సర్వావయవములు శిథిలముగనుండుట, వణుకు, శిరస్సు, కన్నులు వీనియందు విశేషశూల, అగ్నిమాంద్యము, మలముశుష్కించుట, శ్వాస, శ్లేష్మము, జ్వరము, నోరు తియ్యగనుండుట, చమట, కడుపుబ్బరము, నిద్రలేకయుండుట, లలాటము, కనుబొమలు కన్నులు, కపాలము, చెవులు వీనియందుపోట్లు, కలవరించుట, విశేషముగమాటలాడుట, ఇట్టిలక్షణములుగల వాతశ్లేష్మజ్వరము, ప్రజాక్షోభమహాపాపమువలన జనించునని యెఱుంగ వలయు. నిది 3 దినములు ప్రకోపముగనుండును. శొంఠి, పిప్పలి, మిరియాలు, లవంగములు, వీనిని, చూర్ణించి తేనెచేర్చి యీ అనుపానమునందు, వీరవిక్రమరసము, లేక, మహాజ్యోగినీరసము, వీనిలో దేనినైన సేవించిన, నీవాతశ్లేష్మజ్వరము నివర్తించు.

### పైత్యశ్లేష్మజ్వరలక్షణము

జ్వరో దారుణఉద్గారో వమనం శోషమూర్ఛితమ్,
దాహః కంటకజిహ్వాత్వమనిద్రాశ్వాసకాసకాః. ౧౩౩
కఫోద్ధృతి స్తథాధ్మానం శిరస్తోద స్తథాక్షి చ,
తోయం స్రవతి శీతం చ శీతలం స్వేదఉత్కటః. ౧౩౪
ప్రజాక్షోభమహాపాపాత్ పైత్యశ్లేష్మజ్వరోద్భవః,
త్రిరాత్రం తరుణశ్చైవ త్రికాలం వ్యోషజీరకం. ౧౩౫
వరాళం మాక్షికయుతం దేయో వాతగజాంకుశః,
సుదర్శనరసశ్చైవ పైత్యశ్లేష్మజ్వరం హరేత్. ౧౩౬

తా. భయంకరమగుజ్వరము, త్రేపులు, వాంతి, శోష, మూర్ఛ, ఒడలుమంట, నాలుకముల్లుబారియుండుట, నిద్రలేకయుండుట, ఉబ్బసము, దగ్గు, మిక్కిలి కఫము, కడుపుబ్బరము, తలనొప్పి, కన్నులనీరుకారుట, శరీరము చల్లగా నుండుట, జలుబు, మిక్కిలిచమట, యిట్టిలక్షణములుగల పైత్యశ్లేష్మజ్వరము, ప్రజాక్షోభమహాపాపమువలన జనించునని తెలిసికొనవలయును. ఇది 3 దినములు ప్రకోపముగనుండును. శొంఠి, పిప్పలి, మిరియాలు, జీలకఱ్ఱ, లవంగములు ఇవిచూర్ణించి, తేనెచేర్చి యీ అనుపానమునందు వాతగజాంకుశము, సుదర్శనరసము, వీనిలో దేనినైననిచ్చిన, పైత్యశ్లేష్మజ్వరము హరించును.

### వాతపైత్యశ్లేష్మజ్వరలక్షణము

సర్వాంగం శిథిలం కంపశ్శిరోరుగ్నేదనాక్షిణి,
హిధ్మాహిక్కా శిరఃకంపస్తంద్రా శోషః ప్రలాపకః. ౧౩౭
హీనస్వరశ్చాతిసారఉద్గారో వమనం సదా,
శ్వాసో మూర్ఛాకపాలార్తిః కర్ణేనాదశ్శ్రమస్సదా. ౧౩౮
కరపాదద్వయే నిత్యం స్వేదః కంఠేపిపాసుతా,
జిహ్వాకంటకశోషం చ పూర్వజన్మకృతాత్తథా. ౧౩౯
ప్రజాక్షోభమహాపాపాద్వాతపిత్తకఫాస్తథా,
జ్వరముత్పాద్య నిత్యం చ పీడయన్తి భృశం నరమ్. ౧౪౦
తారుణ్యంతు ద్విరాత్రం స్యాత్త్రికాలం దీయతే యది,
వరుణావల్కలం వ్యోషం వరాళం మాక్షికంతథా, ౧౪౧
సుదర్శనరసో నిత్యం జోగీరససమన్వితః,
వాతపిత్తకఫం హన్తి హ్యాయురారోగ్యవర్ధనః. ౧౪౨

తా. సర్వాంగశైథిల్యము, కంపము, తలనొప్పి, కన్నులునొప్పి, హిధ్మ, ఎక్కిళ్లు
తలవణుకు, తంద్ర, శోష, వదరుట, హీనస్వరము, అతిసారము, త్రేపులు, వాంతి, ఎ
ప్పుడు శ్వాస, మూర్ఛ, కపాలమునపోటు, చెవులయందునాదము, ఎల్లప్పుడు శ్రమ, క
ములు, పాదములు వీనియందు సర్వదాచమటు, గొంతెండుట, నాలుక ముల్లుబారియు
డుట, ఇట్టిలక్షణములుగల వాతపైత్య కఫజ్వరము, పూర్వజన్మకృత ప్రజాక్షోభమహ
పాపమువలనజనించునని యెఱుంగవలయును. ఇది ౨ దినములు ప్రకోపముగనుండునుగాన
పిదప, పులిమిడిపట్ట, శొంఠి, పిప్పలి, మిరియాలు, లవంగములు, వీనిని చూర్ణించి తే
చేర్చి, యీ అనుపానమునందు, సుదర్శనరసము, జోగిరససహితముగనిచ్చిన, వాతపి
కఫజ్వరము నివర్తించుటయేగాక నాయురారోగ్యములు వృద్ధినొందును.

### భూతావేశజ్వరలక్షణము

ప్రలాపో దారుణస్తాపో జ్వరశ్శీతం శిరోవ్యథా,
రక్తాక్షివదనం హిక్కా వదనేద్రవహీనతా. ౧౪
శ్వాసశ్లేష్మాసత్వహానిర్విష్టాచైవ శ్రమామహాన్,
వేదనాజానుజంఘే చ స్వేదస్సర్వాంగశీతలమ్. ౧౪
హీనస్వరశ్చాతిసారః పూర్వజన్మకృతాత్తథా,
ప్రజాక్షోభమహాపాపాద్భూతావేశజ్వరోద్భవే. ౧౪

తారుణ్యం సర్వదైవ స్యాద్ద్వికాలం వోష్ణపజీరకం,
వరాళం మాగధం చాత్ర సేవయేద్ధూర్జటీరసమ్. ౧౪౬
జోగీరససమాయుక్తం భూతావేశజ్వరాపహామ్,

తా. కలవరించుట, [illegible], జ్వరము, చలి, [illegible], కన్నులు ముఖముయెర్రగనుండుట, యెక్కుళ్లు [illegible], శ్వాస, కఫము, బలహీనము, హిధ్మ, విశేషశ్రమ, మోకాళ్లు పిక్కలు వీటియందు పెడన, చమట, సర్వాంగశీతలము, హీనస్వరము, అతిసారము, ఇట్టిలక్షణములుగల భూతావేశజ్వరము, పూర్వజన్మమందుచేయబడిన ప్రజాక్షోభమహాపాపమువలన సంభవించునని యెఱుంగవలయును. ఇది యెల్లప్పుడు ప్రకోపముగనుండునుగాన మిరియాలు, జీలకఱ్ఱ, లవంగములు, పిప్పళ్లు, వీనిని కషాయము కాచి ఈ అనుపానమునందు, ధూర్జటీరసము, జోగీరసము, వీనిని ప్రాతస్సాయంకాలములయందు సేవించిన నివర్తించును.

## అభిచారజ్వరలక్షణము

హింకా జ్వరో దారుణశ్చహృల్లాసో వమనం తథా. ౧౪౭
హిధ్మాశ్వాసః కఫశ్శూలం జడత్వం సత్వహీనతా,
ప్రలాపో భుక్తివాంఛా చ జిహ్వాకంటకనిద్రివా. ౧౪౮
శిరోభారశ్శిరఃకంపస్సుప్తిహానిః పిపాసుతా,
రక్తాక్షితోయం స్రవతి పూర్వజన్మకృతాత్తథా. ౧౪౯
ప్రజాపీడనపాపాచ్ఛహ్యభిచారజ్వరోద్భవే,
తారుణ్యం ద్విదినం నిత్యం జ్వరాదాదీయ తేరసః. ౧౫౦
శారిబాదివ్యపుష్పం చ మాగధీమాతీకంయది,
గంధర్వరసనామా చ జోగీరససమాహ్వయః. ౧౫౧
అభిచారజ్వరం హంతి హ్యాయురారోగ్యవర్ధనః,

తా. దారుణమగుజ్వరము, ఎక్కుళ్లు, ఓకిరింతలు, వమనము, హిధ్మ, శ్వాస కఫము, శూల, జడత్వము, బలహీనత, కలవరింత, భోజనవాంఛ, నాలుకముళ్లుబారి ద్రవములేకయుండుట, శిరోభారము, తలవణుకు, నిద్రహీనత, దప్పి, కన్నులుయెఱ్ఱగనుండి నీరుకారుట, ఇట్టిలక్షణములుగల అభిచారజ్వరము పూర్వకృత ప్రజాపీడన మహాపాపము వలన సంభవించునని యెఱుంగవలయు. ఈజ్వరము ౨ దినములు ప్రకోపముగనుండును, జ్వరాదియందే సుగంధపాలవలుపు, లవంగములు, పిప్పళ్లు, యివిచూర్ణించి తేనెవైచి,

యీ అనుపానముతో, గంధర్వరసము, జోగీరసము, యీ రెండును చేర్చి యిచ్చిన, అభిచార జ్వరము నివర్తించును. ఆయురారోగ్యవృద్ధియును గలుగును.

**దైవప్రకోపజ్వరలక్షణము**

జ్వరశీతం శిరోభారస్స్వేదస్సర్వాంగశీతలమ్. ౧౫౨

హిధ్మాహిక్కా శిరఃకంపో జడత్వం శూలముత్కటమ్,

మూర్ఛాశోషశ్రమశ్చైవ తంద్రాశ్వాసః కఫస్తథా. ౧౫౩

హీనస్వరస్సుప్తినాశో మందాగ్నిర్మలబన్ధకః,

ఉద్గారోవమనం రక్తనేత్రాద్వైతో యనిస్సృతిః. ౧౫౪

పూర్వపాపవశాచ్చైవ జాయతే దారుణజ్వరః,

దైవప్రకోపనామాఖ్యస్తరుణాంతం త్యజన్నరః. ౧౫౫

ద్విశాలం జీరకం వ్యోషం వరాళం మాతులుంగం తథా,

వైష్ణవీరసమాలిహ్య జోగినీరసముత్తమం. ౧౫౬

దైవప్రకోపనామాయం జ్వరశ్శామ్యతి దారుణః,

తా. జ్వరము, చలి, శిరోభారము, చెమట, సర్వాంగశీతలము, హిధ్మ, ఎక్కిళ్లు, తలవణుకు, జడత్వము, మిక్కిలిశూల, మూర్ఛ, శోష, శ్రమ, తంద్ర, శ్వాస, కఫము, హీనస్వరము, నిద్రలేకపోవుట, అగ్నిమాంద్యము, మలబద్ధకము, త్రేపులు, వమనము, కన్నులెఱ్ఱగనుండి నీరుగారుట, యిట్టిలక్షణములుగలిగిన దైవప్రకోపమనెడు దారుణ జ్వరము,పూర్వపాపవశమువలన జనించునని యెఱుంగవలయును. ఈజ్వరమునకు తరుణముగ నుండు కాలమునువదిలి పిదప, జీలకఱ్ఱ, శొంఠి, పిప్పలి, మిరియాలు, లవంగములు వీనిని చూర్ణించి, తేనెచేర్చి, యీ అనుపానముతో వైష్ణవీరసము, జోగీరసము, వీనిని రెండు కాలములయందు సేవించిన, దైవప్రకోపజ్వరము మానును.

**భీతిజ్వరలక్షణము**

దారుణేజ్వరఉత్పన్నే ప్రలాపో బహుభాషితా, ౧౫౭

తంద్రాస్వేదో మహాంస్తాపోరక్తాదృక్సత్వహీనతా,

శిరోర్తివేదనాకంపో దుర్భాషాభుక్తివాంఛితమ్. ౧౫౮

సుప్తిహానిశ్శిరోభ్రంశశ్శ్వాసశ్లేష్మాసుశూలకమ్,

సర్వాంగంశిథిలం శీతం రోమహర్షణశీతలమ్. ౧౫౯

దాహో హృదయమధ్యేతు పిటకాదంతమూలరోగాః,

ప్రజాపీడనపాపాచ్చ భీతిజ్వరసముద్భవః. ౧౬౦

తారుణ్యం త్రిదినంచాదౌ ప్రయుంజ్యాదిద మౌషధమ్,
గ్రంథికం దీప్యకం పుష్ప ముమామాహేశ్వరో రసః. ౧౬౧
జోగీరససమాయుక్తః మాక్షికం మాగధీవిషా,
భీతిజ్వరం చాశు హంతిజీవేద్వర్షశతం నరః. ౧౬౨

తా. దారుణమగుజ్వరముకలిగినవెంటనే కలవరించుట, విశేషముగసంభాషించుట, తంద్ర, చమట, మిక్కిలితాపము, కన్నులయందు యెరుపు, బలహీనత, శిరస్సు కన్నులు వీనియందునొప్పి, వణుకు, దుర్భాషలాడుట, భోజనవాంఛ, నిద్రలేకపోవుట, తలవ్రేల వేయుట, శ్వాస, కఫము, శూల, సర్వాంగశిథిలత్వము, చలి, గగుర్పాటు, శీతలము, హృదయమధ్యమునందుమంట, దంతములసంధులయందుకురుపులు, యిట్టిలక్షణములుగల భీతిజ్వరము మహాపాపమువలనజనించునని యెఱుంగవలయును. ఇది మొదట 3 దినములు ప్రకోపముగనుండునుగాన ఆదియందే మోడి, ఓమము, లవంగములు, పిప్పలి, అతివస ఇవి చూర్ణించి తేనెచేర్చి యీ అనుపానముతో ఉమామహేశ్వరరసము జోగీరసము చేర్చి యిచ్చిన భీతిజ్వరము నశించి నూరేండ్లు బ్రతుకును.

### పిశాచజ్వరలక్షణము

రక్తాక్షిదంతవదనం దుర్భాషాబహుభాషణమ్,
దాహమోహపిపాసార్తిహాత్కారాదారుణోజ్వరః. ౧౬౩
సర్వాంగే మూర్ధ్ని కంపశ్చ భుక్త్వాపిచ్ఛాహ్యహర్నిశం,
రోదనం వమనం హిక్కాకాసశ్వాసశ్చ శీతలమ్. ౧౬౪
నాడీసూక్ష్మాగతిర్వేగోహాస్యం గీతమనల్పతః,
ప్రజాపీడనపాపేన పిశాచజ్వరసంభవే. ౧౬౫
వరుణావల్కలం ధాన్యం మాగధీం మాక్షికం తథా,
రసభూపతిసిందూరజోగీరససమాయుతమ్. ౧౬౬
త్రికాలం దాపయేత్తస్య పిశాచ జ్వరనాశనమ్,
జ్వరాదౌ తరుణం త్యక్త్వా బుద్ధిమాంశ్చ భిషగ్వరః. ౧౬౭
అరణ్యతులసీపత్రం సర్పకంచుక*వేశకమ్,
భూతాంకుశం నిశాంరాజింలశునం రామఠం తథా. ౧౬౮

*వేశవారశబ్దమున నంత్యపదలోపముకలిగినది వేశశబ్దము దానిపైని స్వార్థమున కప్రత్యయము. సత్యభామ సత్యయన్నట్లు.

కౌశికం నింబపత్రం చ జటిలాం శృంగదారుకే,
లవణం గార్ధభీం విష్టాం కాకమార్జారరోమకమ్. ౧౬౯
త్రికాలం ధూపయేన్నిత్యం నేత్రయోర్గరుడాంజనమ్,
నిత్యేపేక్ష్యమాహారం చ పైశాచజ్వరనాశనమ్. ౧౭౦
ఆరోగ్యమాయుర్వృద్ధిశ్చ వి.....స్తకేపరమ్,

తా. కన్నులు దంతములు ముఖము ఇవియెఱ్ఱగనుండుట, దుర్భాషలాడుట, విశేషముగసంభాషించుట, ఒడలుమంట, మోహము, దప్పి, హూంకారముచేయుచుండుట, దారుణమైనజ్వరము, సర్వావయవములయందును శిరస్సుయందును వణకు, యెల్లప్పుడు భోజనవాంఛ, రోదనము, వాంతి, హిక్క, కాస, శ్వాస, శీతలము, నాడీగమనమెప్పుడు సూక్ష్మముగను వేగముగను నుండుట, హాస్యము, విశేషగానము ఇట్టిలక్షణములుగల పిశాచజ్వరము ప్రజాక్షోభమహాపాపమువలన జనించునని యెఱుంగవలయును. ఇట్టి పిశాచజ్వరమునకు పులిమిడిపట్టి, ధనియాలు, పిప్పలి యివిచూర్ణించి తేనెచేర్చి, యీ అనుపానమునందు భూపతిరసము, సిందూరము, జోగీరసము వీనిని మూడుకాలములయందు జ్వరపాకకాలములనెరింగి ఇవ్వవలయును. మరియు, అడవితులసి, పాముకుబుసము, * సంభారిము, భూతాంకుశము, పసపు, ఆవాలు, ఊర్లిపాయలు, యింగువ, గుగ్గిలము, వేపఆకు, జటామాంసి, దుష్పికొమ్ము, వృద్ధదారు, ఉప్పు, గాడిదలద్ది, కాకి పిల్లి వీటిరోమములు ఇవి యన్నియుంజేర్చి, మూడుకాలములయందు ధూపమిడి నేత్రములకు గరుడాంజనముపేసిన పిశాచజ్వరము నివర్తించును; పిదప స్నానముచేయించవలయును. ఇందువలన నారోగ్యము, ఆయుర్వృద్ధియు గలుగును.

## గంధర్వజ్వరలక్షణము

సర్వాంగశుష్కతాఽసత్వం జ్వరశూలం చ శీతలమ్. ౧౭౧
పీతోవర్ణో నేత్రతోయం హాస్యం గీతం శిరోవ్యథా,
జడత్వం సర్వసంధీనాం తంద్రాలస్యమతిభ్రమాః. ౧౭౨
క్రోధశ్చాత్యంతమందాగ్ని శ్వాసశ్లేష్మస్సముద్భవః,
మూర్ఛా మహాశ్రమశ్శోషస్స్వప్నే శుక్లస్యనిస్స్రుతిః. ౧౭౩
హిక్కాహిక్కాఽతిమూత్రత్వం ప్రజాపీడనపాపజే,
గంధర్వజ్వర ఉత్పన్నే తరుణం చ పరిత్యజేత్. ౧౭౪

*సంభారమనగా సంబారుఅని లోకమునవాడబడునది.

ద్వికాలం శారిబొంథాన్యం వరాళం గ్రంధికం విషాం,
రసభూపతి సిందూరే జోగీరస ముపాదదేత్. ౧౭౫
గాంధర్వం తు జ్వరం హాన్యాజ్జీవేద్వర్ష శతం నరః,

తా. సర్వావయవములుశుష్కించుట, బలహీనత, ప్రలాపము, శూల, శీతలము, శరీరము పీతవర్ణముగనుండుట, కన్నులెఱ్ఱబారుట, హాస్యము, గానము, తలనొప్పి, సర్వసంధులయందు జడత్వము, తంద్ర, ఆలస్యము, చిత్తభ్రమ, క్రోధము, అత్యంత అగ్నిమాంద్యము, శ్వాస, శ్లేష్మము, మూర్ఛ, మిగుల శ్రమ, శోష, స్వప్నమందు యింద్రియ స్ఖలనమగుట, హిక్కా, ఎక్కిళ్లు, మూత్రస్రావము ఇట్టిలక్షణములుగల గంధర్వజ్వరము ప్రజాపీడనపాపమువలనజనించునని యెఱుంగవలయును. ఈ జ్వరమునకు ప్రకోపముగ నుండు కాలమునువదలి పిదప, గూడపాలవేళ్లవలుపు, ధనియాలు, లవంగములు, మోడి, వస యీ అనుపానములతో భూపతిరసము, రససిందూరము, జోగీరసము, వీనిని సేవించిన, గంధర్వజ్వరము నివర్తియగుటయేగాక, రోగి నూరుసంవత్సరములు జీవించును.

తాంద్రికజ్వరలక్షణము

దారుణజ్వరశీతే చ మందాగ్నిర్మలబన్ధకః. ౧౭౬
హీనస్వరశ్శూలతంద్రే ప్రలాపస్సత్వహీనతా,
స్వేదో లలాటే కంఠే చ దేహభారశ్శిరోవ్యథా. ౧౭౭
శ్వాసశ్శ్లేష్మా ముఖం దీనం జిహ్వావదనకంటకమ్,
హృత్తాపో బలహీనత్వం హిక్కాహిక్కాడ్కణేక్షణే. ౧౭౮
తేజోహానిర్వికారశ్చ నాడీ సూక్ష్మా చ వేగగా,
ప్రజాపీడనపాపాచ్చ తాంద్రికజ్వరసంభవః. ౧౭౯
పురుషం పీడయేన్నిత్య మష్టాదశదినాని చ,
త్యక్త్వా తు తరుణందద్యాత్త్రికాలం వ్యోషజీరకమ్. ౧౮౦
వరుణావల్కలం చైవ రసంవాతగజాంకుశం,
సుదర్శనం భూపతించతాంద్రికజ్వర శాన్తయే. ౧౮౧

తా. దారుణమగుజ్వరము, చలి, అగ్నిమాంద్యము, మలబద్ధము, స్వరహీనత, శూల, తంద్ర, కలవరింత, బుద్ధిమాంద్యము, ముఖము కంఠము వీనియందుచమట, దేహము బరువుగనుండుట, తలపోటు, శ్వాస, కఫము, ముఖదైన్యము, నాలుక నోరు వీనియందు ముల్లుబారియుండుట, హృదయతాపము ,నిస్సత్తువ, హిక్క పలుమారు ఎక్కిళ్లు, తేజోహీనత,

వికారము, నాడీసన్నముగా వేగముతోఁగూడినదగుచుండుట, ఇట్టిలక్షణములుగల తాంద్రిక జ్వరము ప్రజాపీడన మహాపాతకమువలన జనించునని యెఱుంగవలయును. ఈజ్వరము, పదునెనిమిదిదినములు బాధించును. అందు, ప్రకోపముగనుండుదినములువదలి పిపప, శొంఠి, పిప్పలి, మిరియాలు, జీలకఱ్ఱ, పులిమిడిపట్ట, వీనికషాయమునందు, వాతగజాంకుశము, సుదర్శనరసము, భూపతిరసము, ప్రాతర్మధ్యాహ్నసాయములయందు సేవించిన తాంద్రిక జ్వరముమానును.

## మూర్ఛాజ్వరలక్షణము.

జ్వరోత్పత్తిస్తథా మూర్ఛా సత్వహానిశ్శిరోభ్రమః,
హీనస్స్వరశ్చాతిసారః ప్రలాపో బహుభాషణమ్. ౧౮౨
ముఖే చ శోషస్సర్వాంగే శూలం మూత్రస్య నిస్సృతిః,
జిహ్వావదనతిక్తత్వం శ్వాసోత్పత్తిశ్చ శీతకమ్. ౧౮౩
నేత్రం స్రవతి తోయం చ కరపాదం చ శీతలమ్,
రక్తాక్షిరక్తమూత్రత్వం మూర్ఛాజ్వరసముద్భవే. ౧౮౪
త్యక్త్వాతరుణకాం నిత్యం త్రికాలం గ్రంథిధాన్యకమ్,
వరాళంమాక్షికయుతం భూపతిర్వీరవిక్రమః. ౧౮౫
జోగీరసః ప్రయోక్తవ్యో మూర్ఛాజ్వరహరః పరః,

తా. జ్వరము, మూర్ఛ, బలహీనత, తలదిరుగుట, హీనస్వరము, అతిసారము, పదరుట, బహుభాషణము, నోరుయెండుట, సర్వావయవములయందు శూలల, మూత్రస్రావము, నాలుక, నోరు ఇవి చేదుగనుండుట, శ్వాస, చలి, కన్నులనీరుకారుట, కరపాద శీతలము, కన్నులుయెఱ్ఱగనుండుట, మూత్రముయెఱ్ఱగనుండుట ఇట్టిలక్షణములుగల మూర్ఛాజ్వరము పూర్వజన్మకృత పాపము వలన జనించునని యెఱుంగవలయును. ఈజ్వరమునకు ప్రకోపకాలమునువదిలి, పిదప పిప్పలిమూలము, ధనియాలు, లవంగములు ఇవి చూర్ణించి తేనెచేర్చి యనుపానమునందు భూపతిరసము, వీరవిక్రమరసము, జోగిరసము వీనిని త్రికాలములయందు సేవింపజేసిన మూర్ఛాజ్వరముమానును.

## ప్రలాపజ్వరలక్షణము

జ్వరాద్భ్రమదుర్వాఖే సర్వాంగం పాండురం తథా. ౧౮౬
నఖేరక్తవిహీనత్వం శీతలం కదళీసమమ్,
నాడ్యస్సూక్ష్మగతిర్వేగః హృత్తాపః కంఠశోషణమ్. ౧౮౭
[illegible] పీతకో దేహో నిస్సత్వం స్వరహీనతా,

అనిద్రాశ్రమదోషా చ స్వేదః కంఠలలాటకే. ౧౭౮

లాలోత్పత్తిశ్చ వదనే పూర్వపాపవశాత్తథా,

ప్రలాపజ్వరఉత్పన్నః పీడయేదతిదుఃఖకృత్. ౧౭౯

తత్క్షణం తు జ్వరం త్యక్త్వా త్రికాలంచ చతుర్దినమ్,

మాగధీగ్రంథికం వహ్నిర్వ్యోషణాత్వక్చవియతామ్. ౧౮౦

వరాళం మాతులీకయుతం రసో వాతగజాంకుశః,

జోగీరససమాయుక్తః ప్రలాపజ్వరనాశకః. ౧౮౧

తా. జ్వరారంభమునందు భ్రమ, దుర్భాష, సర్వావయవములు తెల్లగనుండుట, గోళ్లయందురక్తములేకయుండుట, అరటిచెట్టువలె దేహము శీతలముగనుండుట, నాడికి సన్నముగాను, వేగముగను, గమనముగలుగుట, హృదయతాపము, గొంతుయెండుట, దేహముముల్లుబారి పచ్చగనుండుట, బలహీనముగనుండుట, హీనస్వరము, నిద్రలేకపోవుట, శ్రమ, వాతాదిదోషోద్రేకము, కంఠము ముఖము పీసియందుచమట, నోటియందు సొంగ, యిట్టిలక్షణములుగల ప్రలాపజ్వరము పూర్వ కృతపాపజన్యమని యెఱుంగవలయును. అజ్వరమునకు ప్రకోపముగనుండు కాలమునువదిలి, పిదప పిప్పలి, మోడి,చిత్రమూలము, పులిమిడిపట్టలవంగములు ఇవి చూర్ణముచేసి తేనెచేర్చియీయానుపానమునందు వాతగజాంకుశము, జోగీరసము, నాలుగుదినములు త్రికాలములయందు సేవింపంజేసిన ప్రలాపజ్వరముమానును.

## శీతలజ్వరలక్షణము

అంతర్జ్వరో మహాతాపస్సర్వాంగం శీతలం తథా,

స్వేదోద్భవశ్చ నిస్సత్వం వా న్త్రిర్హిక్కా చ దారుణా. ౧౮౨

శోషో మూర్ఛా భ్రమశ్చైవ కాసశ్శ్వాసః కఫోద్భవః,

శిరోభ్రమణహృచ్ఛూలం నాడీ హ్యంతర్భవేద్ధ్రుశా. ౧౮౩

రక్తేన కంటకా జిహ్వా రక్తవర్ణా సశోషణా,

తంద్రా నిద్రావిహీనత్వం పూర్వపాపవశాత్తథా. ౧౮౪

శీతలజ్వరఉత్పన్నే ప్రజాపీడనపాపజే,

త్రివారం వా చతుర్వారం వరాళం గ్రంథిధాన్యకే. ౧౮౫

మాగధీం మాతులీకయుతాం దద్యాద్వాతగజాంకుశం,

జోగీరససమాయుక్తం శీతలజ్వరనాశకమ్. ౧౮౬

తా. లోజ్వరము, మిగులతాపము, సర్వాంగశీతలము, చెమట, నిస్సత్తువ, వాంతి, దారుణమగు ఎక్కిళ్ళు, శోష, మూర్ఛ, భ్రమ, కాస, శ్వాస, కఫము, తలదిరుగుట, హృదయశూల, నాడికి అంతస్థితిగలుగుట, కన్నులెఱ్ఱగనుండుట, నాలుక ముల్లుబారి రక్తవర్ణముగనుండి ద్రవములేకయుండుట, తంద్ర, నిద్రలేకపోవుట, ఇట్టిలక్షణములుగల శీతలజ్వరము, ప్రజాపీడన పాపమువలనసంభవించునని యెఱుంగవలయును. లవంగములు, మోడి, ధనియాలు పిప్పళ్ళు ఇవిచూర్ణముచేసి తేనెచేర్చి యీయనుపానమునందు వాతగజాంకుశము, జోగీరసము, వీనిని 3 దినములుగాని, లేక ౪. దినములుగాని సేవించిన, శీతలజ్వరము మానును.

## స్వేదజ్వరలక్షణము

జ్వరస్స్వేదో మహాశీతం శీతలంబహుభాషణమ్,
దుర్భాషా హ్యతితంద్రా చ హీనస్వరశిరోభ్రమా. ౧౯౭
శ్వాసోమూర్ఛాభ్రమశ్చైవజిహ్వాకంటకితామృదుః,
వైరూప్యం వేదనాకార్శ్యం నాడీసూక్ష్మాతివేగతా. ౧౯౮
హిధ్మాహిక్కాతథోద్గారశ్శోషః కర్ణకపాలకే
ఆననంకరపాదం చ పీతవర్ణంశిరోవ్యథా. ౧౯౯
పూర్వపాపాత్రజాతోఘాత్స్వేదజ్వరసముద్భవే,
త్రిదినం వాథ చత్వారి పంచషడ్వాదినానిచ ౨౦౦
వ్యోషంగ్రంథికధాన్యేచవరాళమథశారిబా,
వరుణా త్వక్పదీయేత మాతులకం చార్ద్రకద్రవః. ౨౦౧
సువర్ణభూపతిశ్చైవ రసో వాతగజాంకుశః,
వీరవిక్రమనామా చ స్వేదజ్వరనివారకః. ౨౦౨

తా. జ్వరము, చెమట, మిగులచలి, జలుబు, బహుభాషణము, దుర్భాషలాడుట, అతితంద్ర, హీనస్వరము, తలదిరుగుట, శ్వాస, మూర్ఛ, శ్రమ, నాలుకముల్లుబారి మృదువుగనుండుట, వికారరూపములుగలుగుట, వేదన, కృశించుట, నాడిసూక్ష్మమై వేగముగలిగియుండుట, హిధ్మ, ఎక్కిళ్ళు, త్రేకరింత, చెవులు, కపాలము వీనియందు శోష, ముఖము, చేతులు, పాదములు, వీనియందు పీతవర్ణము, తలనొప్పి, ఇట్టిలక్షణములుగల స్వేదజ్వరము, పూర్వకృత ప్రజాద్రోహ పాపమువలనసంభవించును. శొంఠి, పిప్పలి,మిరియాలు పిప్పలిమూలము, ధనియాలు, లవంగములు, సుగంధిపాలవేళ్లవలుపు, పులిమిడిపట్టు, వీనిని చూర్ణముచేసి తేనె, అల్లపురసములోచేర్చి యీ యనుపానమునందు సువర్ణభూపతి,

వాతగజాంకుశము, వీరవిక్రమరసము వీనిని ౩ లేక ౪ లేక ౫ లేక ౬ దినములుసేవిం చిన నిస్వేదజ్వరము నివర్తించును.

## క్రిమిజ్వరలక్షణము

జ్వరశ్చదారుణశ్శూల మున్నతోదరగౌరవమ్,
ఉద్గారశ్చ తథాశ్వాసస్స్వేదస్సర్వాంగశీతలమ్. ౨౦౩
హిధ్మాహిక్కాశిరోభ్రంశో మూర్ఛాశోషశ్రమో మహాన్,
నిస్సత్వం వమనే నిత్యం పతతిక్రిమివింశతిః. ౨౦౪
త్రింశచ్చైవ శతం చాపి హ్యనాహశ్చాగ్ని మాంద్యకం,
అనిద్రాశోకసంతాపాః క్రిమిజ్వర సముద్భవే. ౨౦౫
తరుణంతంవిసృజ్యాదౌ ద్వికాలం దినపంచకమ్,
ఘురటీకదళీ సారం క్రిమిఘ్నం వ్యోషరాస్నకే. ౨౦౬
గండీరం శారిబాం క్షౌద్రం తాళకేశ్వరనామకమ్,
సూతసిందూరసంమిశ్రం సేవయేద్బుద్ధిమాన్నరః. ౨౦౭
క్రిమిజ్వరోవినశ్యేచ్చజీవేద్వర్ష శతం నరః,

తా. దారుణమగుజ్వరము శూల, కడుపుపెరిగి బరువగుట, త్రేపులు, శ్వాస, చమట, సర్వాంగశీతము, హిధ్మ, ఎక్కిళ్ళు తలదిరుగుట, మూర్ఛ, శోష, మిగులశ్రమ, బలహీనత, వమనమునందు నిత్యము పురువులు ౨౦, ౩౦, ౧౦౦ ఈరీతిగపడుట, అగ్ని మాంద్యము, కడుపుఉబ్బుట, నిద్రలేకపోవుట, శోకము, సంతాపము, ఇట్టిలక్షణములుగల క్రిమిజ్వరము, ప్రజాక్షోభపాపమువలన జనించునవియెఱుంగవలయును. మొదటతరుణ జ్వరమునువదలి బేతరాళి, అరటిక్షారము, వాయువిళంగములు, శొంఠి, పిప్పలి, మిరియాలు, సన్నరాస్నము, సన్నజెముడు, గూడపాల, తేనె వీని యనుపానముతో తాళకేశ్వరరసము, సూతసిందూరరసము ౫ దినములు, త్రికాలములయందు సేవించిన క్రిమిజ్వరముమానును.

## హారిద్రాజ్వరలక్షణము

జ్వరశ్శీతం జడత్వం చ సర్వాంగం పీతవర్ణకమ్. ౨౦౮
రక్తహీనం నఖం నేత్రం శూలం సంధిషు శోభకః,
హిధ్మాహిక్కా తథోద్గారఃకరపాదం చ శీతలమ్. ౨౦౯
శిరోవాతశ్శిరోభ్రంశో జిహ్వావదనతిక్తతా,
పిపాసాకంఠశోషశ్చహృత్తాపశ్చాగ్నిమాంద్యకం, ౨౧౦

మలబంధో మలేశోషో౽ప్యరుచిశ్శ్లేష్మణస్సదా,
నిష్ఠ్యూతిః ఫేనిలం వక్త్రం తాపశ్చ బహుభాషణమ్. ౨౧౧
ప్రజాపీడనపాపేన హారిద్రా జ్వరసంభవే,
తారుణ్యే శూన్యతాం యాతే చత్వారిదివసానివై. ౨౧౨
వరాళం శారిబా ధాన్యం మౌక్తికం ధూర్జటీరసః,
జోగీరసో వైష్ణవాఖ్యస్సుదర్శనరసో హితః. ౨౧౩
హారిద్రా జ్వరనాశాయ నాత్ర కార్యా విచారణా,

తా. జ్వరము, చలి, జడత్వము, సర్వావయవములు పచ్చగనుండుట, గోష్ఠ నేత్రములు ఇవిరక్తవిహీనముగనుండుట, శూల, సర్వసంధులయందు వాపు, హిధ్మ, బొబ్బలు, త్రేపులు, కరములయందును పాదములయందును శీతలము, శిరోవాతము, శిరోభ్రంశము, నాలుక నోరు ఇవిచేదుగనుండుట దప్పి, గొంతుయెండుట, హృదయతాపము, అగ్నిమాంద్యము, మలబద్ధము, మలశోషణము, అరుచి, కఫముపుమియుట, నోటియందునురుగ కట్టుట, తాపము, మిగుల సంభాషించుట యిట్టిలక్షణములుగల హారిద్రాజ్వరము, ప్రజాపీడనపాపమువలన సంభవించునని యెఱుంగవలయును. ఈజ్వరమునకు ప్రతీకారము జాటినసిస్మట లవంగములు, గూడపాల, ఘనిసూలు, వీనిని గాడ్దనుచేసి తేనె చేర్చి యీ అనుపానమునందు, ధూర్జటీరసము, జోగీరసము, వైష్ణవీరసము, సుదర్శనరసము వీనిని ౪ దినములుసేవించిన హారిద్రాజ్వరము నివర్తించును.

## కామజ్వరలక్షణము

జ్వరో గంభీరసంతాపః కంఠే లింగే భ్రువోర్ద్వయోః. ౨౧౪
నాభిమూలే హృదస్థానే స్తనమూలే లలాటకే,
విదాహో౽రతిచింతే చ నాడీవేగో బలాధికః. ౨౧౫
పిపాసా చ శిరోభ్రంశస్త్వన్నకాంక్షా ముహుర్ముహుః,
మానసీ రతికాంక్షా చ మందహాసో౽ప్యనిద్రతా. ౨౧౬
ప్రజాపీడనపాపేన కామజ్వరసముద్భవే,
ద్వికాలం చందనం లేప్యం మహారాజమృగాంకకమ్. ౨౧౭
చింతామణిరసం దద్యాద్ద్రాక్షాఖర్జూరమిశ్రితమ్,
తరుణ్యే శూన్యతాం యాతే కామజ్వరనివృత్తయే. ౨౧౮

తా. జ్వరము, లోపలసంతాపము, కంఠము, లింగము, కనుబొమలు, నాభిమూలము హృదయము, స్తనమూలము, లలాటము, వీనియందు దాహ్యవతాపము, చింత, నాడి వేగ

ముగ తోఁచకుండుట, బలముగలిగియుండుట, దప్పి, తలదిరుగుట, అన్నమునందు పలుమారు యిచ్ఛ, మనస్సునందు మైథునేచ్ఛ, మందహాసము, నిద్రలేకయుండుట, ఇట్టిలక్షణములు గలకామజ్వరము ప్రజాపీడన పాపమువలనజనించునని యెఱుంగవలయును. ఈజ్వరము కారుణ్యము తీరినమిమ్మట మంచిగంధము రెండుపూటలు లేపనముచేసి, మహారాజమృగాంకరసము, చింతామణిరసము యీ రెంటిని ద్రాక్ష, ఖర్జూరము, వీనితోఁ సేవింపఁజేసిన యెడల శీఘ్రకాలమునందే నివర్తించును.

## ప్రాతఃకాలజ్వరలక్షణము

అర్కోదయస్య కాలే చ జ్వరో దాహశ్శిరోవ్యథా,
శైథిల్యం సర్వగాత్రాణాముద్గారశ్చాగ్నిమాంద్యకమ్. ౨౧౯
జిహ్వావదనతిక్తత్వం ప్రలాపో బహుభాషణమ్,
కరపాదతలం శీతం పూర్వపాపవశాద్భవేత్. ౨౨౦
ప్రాతఃకాలజ్వరోత్పత్తిస్తరుణం విస్మృజేద్భిషక్,
ద్వికాలం వరుణామూలం వరాళం మాతీకందదేత్. ౨౨౧
జోగీరసఞ్చసిందూరం ప్రాతఃకాలజ్వరే సదా,

తా. సూర్యోదయకాలమునందు జ్వరము, తాపము, తలనొప్పి, సర్వావయవముల యందు శైథిల్యము, త్రేపులు, అగ్నిమాంద్యము నాలుక, నోరు ఇవి చేదుగనుండుట, కలవరించుట, వదరుట, కరపాదశీతలము ఇట్టిలక్షణములుగల ప్రాతఃకాలజ్వరము, పూర్వకృతపాపమువలన జనించునని తెలిసికొనవలయును. ఈజ్వరమునకు ప్రకోపకాలమునువదలి, పులిమిడివేరు, లవంగములు ఇవిచూర్ణముచేసి తేనెచేర్చి, యీయనుపానమునందు, జోగీరసము, సిందూరము, వీనిని రెండుకాలములసేవించిన నివర్తియగును.

## మధ్యాహ్నజ్వరలక్షణము

దాహో మోహో జ్వరశ్శూలం కంఠే నిర్ధ్రివతా తథా. ౨౨౨
స్వేదఃకంఠే లలాటే చ రక్తపూయాతిసారకమ్,
శోషో హిక్కాశ్రమశ్చైవ కండూతిర్బహుభాషణమ్. ౨౨3
బహుమూత్రంబలం హీనంహిక్కా హిక్కా శిరోవ్యథా,
కఫఃకంఠేమహాశీతం మధ్యాహ్నజ్వరసంభవే. ౨౨౪
ఉపవాసోఽత్రసంత్యాజ్య స్తారుణేశ్శూన్యతాంగతే,
ద్వికాలం సూతసిందూరం జోగీరసయుతం పిబేత్. ౨౨౫
మాగధీం శర్కరాయుక్తం మధ్యాహ్నజ్వరశాన్తయే,

తా. దేహము మంట, మోహము, జ్వరము, శూల, కంఠమునందు ద్రవములేక యుండుట, కంఠము ముఖము పీనియందుచమట, నెత్తురుబంకవిరేచనములు, శరీరము చిక్కుట, శ్రమ, దురద, బహుభాషణము, అతిమూత్రము, బలహీనత, పిపాస, ఎక్కిళ్ళు, తలనొప్పి, కంఠమునందు కఫమునిండియుండుట, మిగులచలి ఇట్టి లక్షణములుగల మధ్యాహ్నజ్వరము, ప్రజాపీడన పాపము చేజనించునని యెఱుంగవలయును. పిప్పలిచూర్ణమునందు సూతసిందూరము, జోగిరసము, శర్కరచేర్చి యుక్తకాలమందు సేవించిన యాజ్వరము నివర్తించు. ఈజ్వరమునకు లంఘనము చేయంజనదు;

### సాయంకాలజ్వరలక్షణము

సాయంకాలే మహాశీతం జ్వరో దాహః ప్రలాపకః. ౨౨౬
ఆనాహోమలశోషశ్చ హిక్కా హిధ్మా శిరోవ్యథా,
జిహ్వావదనతిక్తత్వముద్గారో వమనం తథా. ౨౨౭
ప్రజాపీడనపాపేన సాయంకాలజ్వరోద్భవే,
మధ్యాహ్నజ్వరవత్కార్యా చికిత్సా చ భిషగ్వరైః, ౨౨౮

తా. సాయంకాలమునందు, మిగులచలి, జ్వరము, ఒడలుమంట, కలవరింత, కడుపుబ్బరము, మలశోషము, ఎక్కిళ్లు, పిపాస, తలనొప్పి, నాలుక, ముఖము ఇవిచేదు త్రేపులు, వమనము ఇట్టిలక్షణములుగల సాయంకాలజ్వరము, ప్రజాపీడన మహాపాపము వలనజనించునని యెఱుంగవలయు. ఈజ్వరమునకును మధ్యాహ్నజ్వరమునకు చెప్పి యుండు చికిత్సనే చేయవలయును.

### నిశాజ్వరలక్షణము

నిశాయాం దారుణశ్శీతజ్వరశ్శీతం పిపాసుతా,
తంద్రా ప్రలాపో నిస్సత్వం శోషః కర్ణకపాలకే. ౨౨౯
సుప్తిహానిర్విదాహశ్చ కరపాదం చ శీతలమ్,
అతిసారో మూత్రసారః పూర్వజన్మకృతార్భవేత్. ౨౩౦
నిశాజ్వరః ప్రజాక్షోభాత్తస్యాత్రాతం తరుణంభిషక్,
ద్వికాలం వరుణామూలం వరాళం సూతికం దదేత్. ౨౩౧
శీతభూపతిసిందూరం జోగిరససమాయుతమ్,
నిశాజ్వరం హరేచ్ఛీఘ్రం నాత్ర కార్యా విచారణా. ౨౩౨

తా. రాత్రియందు దారుణమగుశీతజ్వరము, చలువ, దప్పి, తంద్ర, కలవరింత, బలహీనత, కర్ణములు కపాలము, వీనియందుశోష, నిద్రలేకయుండుట, దివాహము, కర

పాదశీతలము, అతిసారము, మూత్రస్రావము ఇట్టిలక్షణములుగల నిశాజ్వరము, ప్రజాక్షోభమహాపాతకమువలన సంభవించునని యెఱుంగవలయును. ఈజ్వరముయొక్క ప్రకోపకాలమును వదిలి పులిమిడిపట్టు, లవంగములు ఇవి చూర్ణించి యీ చూర్ణమున తేనె, శీతభూపతిసింధూరము, జోగీరసముచేర్చి ప్రాతస్సాయంకాలములయందు ఇచ్చిన నిశాజ్వరముమానును.

### శోషజ్వరలక్షణము

శోషసన్తాపమూర్ఛాశ్చ ప్రలాపో బహువేదనా,
నేత్రం స్రవతి తోయం చ వైరూప్యం చాంగశీతలమ్. ౨౩౩
ఆనాహశూలం శుష్కాంగం మూత్రవేగో ముహుర్ముహుః,
రోమహర్షణమందాగ్ని శ్వాసనిష్ఠీవనం సదా. ౨౩౪
వక్త్రే శోషశ్చ జిహ్వాయాం కంటకం రక్తజిహ్వతా,
ప్రజాపీడనపాపాచ్చ శోషజ్వరసముద్భవే. ౨౩౫
త్యక్త్వా తు తరుణం దేయో ద్వికాలం దేవపుష్పకైః,
ధాన్యకై ర్మాతుకయుతై ర్వైష్ణవీరస ఉత్తమః. ౨౩౬
జోగీరససమాయుక్త శ్శోషజ్వరనివారణః,

తా. ధాతుశోష, సంతాపము, మూర్ఛ, కలవరించుట, మిగులవేదన, కన్నుల నీరుకారుట, వైరూప్యము, శరీరమంతయు శీతలము, కడుపుబ్బరము, శూల, శరీరము శుష్కించుట, మూత్రము అతివేగముగ పలుమారు స్రవించుట, గగుర్పొడుచుట, అగ్నిమాంద్యము, శ్వాస, ఉమియుట, నోరుఎండుట, నాలుకముల్లుబారి యెఱ్ఱగనుండుట, యిట్టిలక్షణములుగల శోషజ్వరము ప్రజాపీడనపాపమువలన సంభవించునని యెఱుంగవలయును. ఈజ్వరమునకు ప్రకోపముగనుండుకాలమునువదిలి లవంగములు, ధనియాలు ఇవిచూర్ణముచేసి తేనెచేర్చి యీఅనుపానమునందు వైష్ణవీరసము, జోగీరసము ఇచ్చిన నివర్తించును.

### వ్రణజ్వరలక్షణము

వ్రణశూలం చ శైథిల్యం జ్వరశ్శీతం శిరోవ్యథా. ౨౩౭
శ్వాసశ్శ్లేష్మా బలం హీనం నిద్రాలస్యమతిభ్రమాః,
నిస్సత్వం చైవ శుష్కాంగమరుచి స్తిక్తజిహ్వతా. ౨౩౮
కపాలే కర్ణయోశ్శోషః నేత్రే శూలం చ కంపనమ్,
కరపాదతలం శీతం పూర్వజన్మకృతేన చ. ౨౩౯

ప్రజాపీడనపాపేన వ్రణజ్వరసముద్భవే,
తారుణ్యే శూన్యతాం యాతి ద్వికాలం ధూర్జటీరసమ్. ౨౪౦
వ్యోషం వరాళచూర్ణం చ లక్ష్మీనారాయణం రజః,
వ్రణాన్తకరసం నిత్యం వీరవిక్రమనాయకమ్. ౨౪౧
సేవయేద్బుద్ధిమాన్వైద్యో వ్రణజ్వరనివృత్తయే,

తా. వ్రణము, శూల, శిథిలత్వము, శిరోభారము, శ్వాస, కఫము, బలహీనత, నిద్ర, ఆలస్యము, చిత్తభ్రంశము, నిస్సత్తువ, శరీరశుష్కత్వము, అరుచి, నాలుకచేదు, కపాలము కర్ణములు వీటియందుశోష, నేత్రములయందుశూల, వణుకు, కరపాదశీతలము ఇట్టిలక్షణములుగల వ్రణజ్వరము పూర్వజన్మకృత ప్రజాపీడనపాపముచే సంభవించునని యెఱుంగవలయును. ఈజ్వరమున తారుణ్యముతీరినపిమ్మట శొంఠి, పిప్పలి, మిరియాలు, లవంగములు వీటిని చూర్ణించి ఈఅనుపానమునందు ధూర్జటీరసము, లక్ష్మీనారాయణ చూర్ణము, వ్రణాంతకరసము, వీరవిక్రమరసము వీటిని రెండుకాలములయందు సేవించిన తప్పక నివర్తించును.

## ఆతపజ్వరలక్షణము

ఆతపే చండసూర్యస్య చరతస్తు ద్వియామకే. ౨౪౨
జ్వరో దారుణసంతాపః ప్రలాపో బహువేదనా,
పిటకం దంతమూలే చ దాహో మోహశ్శిరోవ్యథా. ౨౪౩
ముఖం కుంకుమసంకాశం జిహ్వావదనముద్రవమ్,
అతిసారశ్శిరోభ్రంశస్తంద్రానిద్రా సదా భవేత్. ౨౪౪
నేత్రాత్స్రవతి తోయం చ భ్రమశ్చైవ క్షణేక్షణే,
వేదనాహృదయాంతశ్చ కంపశ్చ కరపాదయోః. ౨౪౫
ఏవం లక్షణయుక్తస్తు జాయతే హ్యాతపజ్వరః,
ఉపవాసం పరిత్యజ్య హ్యాజ్యేనాభ్యజ్య మానవః. ౨౪౬
బదరీపత్రసంయుక్తే హ్యుష్ణతోయే కవోష్ణకే,
స్నాపయేద్వరుణామూలం వరాళం ధూర్జటీరసమ్. ౨౪౭
భోగీరసం సితాయుక్తం సేవయేత్కాలయుగ్మకే,
శాల్యన్నం గవ్యతక్రం చ భోజయేద్బుద్ధిమాన్భిషక్. ౨౪౮
ఆతపజ్వరనాశస్స్యాద్భిజ్ఞైవేద్యార్కశతం నరః,

తా. చండసూర్యుని ... తీక్ష్ణముగ రెండవయామమునుండి ... జునికి దారుణమగుజ్వరము, మిగులసంతాపము, కలవరింత, విశేష వేదన, దంతమూలముల యందుపురుపులు, తాపము, మోహము, తలనొప్పి, ముఖము కుంకుమవలె నెఱ్ఱగనుండుట నాలుక నోరు వీటియందు ద్రవములేక యుండుట, అతిసారము, తల వ్రేలబడుట, తంద్ర యెల్లపుడు నిద్రవచ్చుట, కన్నులనీరు కారుట, ప్రతిక్షణమునందు, భ్రమకలుగుట, హృద యము నడుము వీటియందునొప్పి, కరములు పాదములు వీటియందు వణుకు ఇట్టిలక్షణ ములుగల ఆతపజ్వరము సంభవించునని యెఱ్ఱంగవలయును. ఈజ్వరమున నుపవాసము చేయగూడదు. నేతితో అభ్యంగనము జేసి రేగుఆకులువేసి కాచబడిన (౮) కడవల ఉష్ణోదక ముచే స్నానముచేసి ఉలిమిడివేరు, లవంగములు వీటినిచూర్ణించి ఆచూర్ణముతోటి చక్కెరచేర్చి యీఅనుపానమునందు ధూర్జటీరసము, జోగీరసము వీటినిరెండుకాలముల యందుసేవించి సన్నవరియన్నము ఆవుమజ్జిగ వీటిని భుజించిన ఆతపజ్వరము నివర్తించును. ఉపవాసముచేయంజనదు.

### స్వరహీనజ్వరలక్షణము

మహాహీనస్వరో మందజ్వరో మోహః ప్రలాపవాక్. ౨౪౯
నాడ్యాస్సూక్ష్మగతిర్వేగస్స్వేదస్సర్వాంగశీతలమ్,
సర్వాంగకంపశ్శూలం చ బాహుపాదజడత్వకమ్. ౨౫౦
జిహ్వావదనశోషశ్చ హిక్కాశ్వాసాత్కారవచ్చ,
సఫేనం వదనం తిక్తం కృష్ణవర్ణం సకంటకమ్. ౨౫౧
తంద్రా చ జ్ఞానమాన్యత్వం సర్వాంగం శిథిలం తథా,
పూర్వపాపవశాచ్చైవ స్వహీనజ్వరోద్భవే. ౨౫౨
తారుణ్యం చైకరాత్రం స్యాద్వరుణావల్కలేన చ,
వ్యోషం వరాళచూర్ణం చ మిశ్రితం మాక్షికేన చ. ౨౫౩
మహారాజమృగాంకశ్చచిన్తామణిరసం తథా,
జోగీరసం ప్రయుఞ్జీత స్వరహీనజ్వరాపహామ్. ౨౫౪

తా. మిక్కిలిహీనస్వరము, మందజ్వరము, మోహము, ప్రలాపము, నాడి సూక్ష్మ ముగానుండి వేగగతిగలుగుట, చెమట, సర్వాంగశీతలము, సర్వాంగకంపము, శూల, బాహువులు పాదములు ఇవిజడముగనుండుట, నాలుక నోరుఎండుట, ఎక్కిళ్ళు, ఖుస గలుగుట, నోటియందునురుగు చేదు నలుపు ముల్లు ఇవిగలిగియుండుట, తంద్ర, అజ్ఞానము జెందియుండుట, సర్వాంగశిథిలత్వము, ఇట్టిలక్షణములుగల స్వరహీనజ్వరము పూర్వపాప

వశమువలన సంభవించునని యెఱుఁగవలయును. ఊలిమిడిపట్ట, శొంఠి, పిప్పలి, మిరియాలు, లవంగములు ఇవి చూర్ణించి తేనె చేర్చి యీ అనుపానమునందు, మహారాజమృగాంకరసము, చింతామణిరసము, జోగీరసము చేర్చియిచ్చిన స్వసహీనజ్వరముమానును. ఈ జ్వరము ఒకదినము ప్రకోపముగనుండును.

## అభిఘాతజ్వరలక్షణము

పాషాణాద్యభిఘాతేన భారాధ్వగమనాదిభిః,
వాతశ్లేష్మప్రకోపాత్తు సూక్ష్మో జ్వర ఉదీర్యతే. ౨౫౫
నిస్సత్త్వం కాంతిహీనత్వం శిరోభారోంగశుష్కతా,
స్వేదః కంఠలలాటే చ రక్తాక్ష్యద్రవజిహ్వతే. ౨౫౬
ఏవం విధం జ్వరం ప్రాహురభిఘాతజ్వరం బుధాః,
పూర్వజన్మకృతాత్పాపాదభిఘాతజ్వరోద్భవః. ౨౫౭
అజ్ఞానాద్వా ప్రమాదాద్వా ప్యభిఘాతజ్వరే సతి,
అభ్యఙ్గే వనితాయోగే స్నానేఽనుస్తాతథైవ చ. ౨౫౮
చందనాలేపనే పుష్పధారణే గమనే స్మృతే,
అపథ్యభోజనేవాపి బలవాన్భవతి జ్వరః. ౨౫౯
కదాచిన్మరణం ప్రాహురభిఘాతజ్వరోల్బణే,
ద్వికాలం సేవయేన్నిత్యం ధూర్జటిం వైష్ణవీ సమ్. ౨౬౦
జోగీరసం వా సేవేత హ్యభిఘాతజ్వరాపహామ్,

తా. రాలు కఱ్ఱలు మొదలగువానివలన శరీరమునకు దెబ్బతగిలినందు చేతను, బరువులు మోయుంట, దారినడచుట శరీరబలమునకు మించినపనులు జేయుట మొదలగువానిచేతను శరీరమునందలి వాతశ్లేష్మములు ప్రకోపించుటవలన సూక్ష్మమైనజ్వరముకలుగును. అందు నీరసము, శరీరకాంతిచెడుట, తలభారము, దేహము శుష్కించుట, కంఠము నుదురు వీని యందు చెమటు, కండ్లెఱ్ఱగానుండుట, నాలుకద్రవములేకుండుట ఇట్టిలక్షణములుకలుగును. దీనినభిఘాతజ్వరమందురు. ఇది పూర్వజన్మకృతపాపమువలనగలుగును. ఈజ్వరముకలిగియు న్నప్పుడు తెలియకగాని ప్రమాదవశమునగాని అభ్యంగము, స్త్రీసంయోగము, స్నానము, నిదురమేల్కొనుట, చందనముబూసికొనుట, పువ్వులబెట్టుకొనుట, దారినడచుట, అపథ్యకర మైనభోజనముచేయుట అనునవిచేసిచో జ్వరముమిక్కుటమై యొకప్పుడు మరణమును గూడగలుగజేయునని యందురు. ఈజ్వరమునందు దుంక్త్రాను పానములతో నిత్యమును రెండుపూటలను ధూర్జటిరసమును వైష్ణవీరసమును సేవింపవలెను. లేక జోగీరసమునైనను సేవింపవలెను. అట్లుసేవించిన నభిఘాతజ్వరము నశించును.

### ఆమజ్వరలక్షణము

ఆమం విరిచ్యతేఽసత్వం జ్వరశ్శీతం శిరోవ్యథా. ౨౬౧
కుక్షిశూలం చ కంపశ్చ దాహశ్శ్రమశిరోభ్రమాః,
కరపాదతలం శీతముద్గారో వమనం తథా. ౨౬౨
రక్తాక్షిజిహ్వావదనం కాసశ్వాసకఫాస్తథా,
సుప్తిహానిశ్చాక్షితోయస్రావస్స్యాద్బహులకోత్కటమ్. ౨౬౩
పూర్వజన్మకృతాత్పాపాదామజ్వరసముద్భవే,
జాతీఫలం జాతిపత్రం నిర్యక్షో వృత్తపర్ణికా. ౨౬౪
శారిబావ్యోషదీప్యం చ మోచకం దోఽహిఫేనకమ్,
వరాళమేతత్కల్కం చ మిశ్రితం మాక్షికేన చ. ౨౬౫
సింధూరం మాలినీసూతం తథా వజ్రకవాటకమ్,
సేవయేద్బుద్ధిమాన్వైద్యో హ్యామజ్వరనివారకమ్, ౨౬౬

తా. ఆమమువిరేచనమగుట, నిస్సత్తువ, జ్వరము, చలి, శిరోవ్యథ, కడుపునొప్పి, వణుకు, తాపము, శ్రమ, తలదిరుగుట, కరపాదశీతలము, త్రేపులు, వాంతి, కన్నులు ముఖము నాలుక ఇవియెఱ్ఱగనుండుట, కాస, శ్వాస, కఫము, నిద్రలేకపోవుట, కన్నుల నీరుకారుట, కన్నులయందుమిక్కిలిపోటు, ఇట్టిలక్షణములుగల ఆమజ్వరము పూర్వపాప వశమువలనసంభవించును. జాజికాయ, జాపత్రి, ఖూరుగబంక, నిమఖోప్తి, గూడపాలవలుపు, శొంఠి, పిప్పలి, మిరియాలు, ఓమము అటటిదుంప, నల్లమందు, లవంగములు ఇవియన్నియు కల్కముచేసి తేనెచేర్చి యీ అనుపానమునందు సిందూరము, మాలినీరసము, గ్రహణీ వజ్రకవాటము వీటిని సేవింపజేసిన ఆమజ్వరము నివర్తించును.

### అగ్నిమాంద్యజ్వరలక్షణము

అగ్నిమాంద్యజ్వరేహీనం సత్వం కాన్తివిహీనతా,
మందాగ్నిర్మలబద్ధశ్చ జ్వరో దాహశ్శిరోవ్యథా. ౨౬౭
కాసశ్శ్వాసశ్చ శుష్కాంగమన్నద్వేషో హ్యరోచకమ్,
ఉద్గారో వమనం హిక్కా జిహ్వావదనతిక్తతా. ౨౬౮
నిర్భాగ్యం ముఖశోషశ్చ పాణిపాదం సశూలకమ్,
పూర్వజన్మకృతాత్పాపా దగ్నిమాంద్యజ్వరోద్భవః. ౨౬౯
చతుర్దినం ద్వికాలం చ వ్యోషచూర్ణం తథార్ద్రకమ్,
భూపతిం రససిందూరం రసం వాతగజాంకుశమ్. ౨౭౦

సేవయేద్బుద్ధిమాన్వైద్యో హ్యగ్నిమాంద్యజ్వరాపహమ్,

తా. అగ్నిమాంద్యజ్వరమునందు నిస్సత్తువ, కాంతిహీనత, మందాగ్ని, మలబద్ధకము, జ్వరము, తాపము, తలనొప్పి, కాస, శ్వాస, శరీరముశుష్కించుట అన్నద్వేషము. నోరురుచిలేకుండుట, త్రేపులు, వాంతి, హిక్కా, నాలుక నోరు ఇవిచేదుగనుండుట, వీర్యబలములేకుండుట, ముఖముఎండుట, పాదములు హస్తములు వీటియందుపోట్లు, ఇట్టిలక్షణము లగ్నిమాంద్యజ్వరమునగలుగును. ఇదిపూర్వజన్మకృతమహాపాపముచేజనించునని యెఱుంగవలయు. ఈజ్వరమునకు శొంఠి, పిప్పలి, మిరియాలు, ఇవిచూర్ణించి అల్లపురసముచేర్చి యీ యనుపానమునందు భూపతీరసము, వాతగజాంకుశము, వీటినినాలుగు దినములు రెండుకాలములయందుసేవించిన నివర్తించును.

### వమనజ్వరలక్షణము

వమనజ్వర ఆమ్లంచతిక్తం వమతి సంవతం. ౨౬౧
హృది దాహోంగ సంతాపస్స్వేదః కంఠలలాటకే,
శ్రమోభ్రమోతిసారశ్చ తృష్ణానిస్సత్వతా తథా. ౨౬౨
కరపాదద్వయం శీతం సర్వాగం శిథిలం తథా,
వైవర్ణ్యం క్షీణధాతుత్వం పూర్వజన్మకృతాత్తథా. ౨౬౩
ప్రజాపీడనపాపాచ్చ వమనజ్వరసంభవః,
ద్వికాలం చతురో మాసాన్ వరాళం ధాన్యమాత్రకం. ౨౬౪
పంచామృతం పర్పటం చ మహాలంకేశ్వరం రసమ్,
సేవయేద్బుద్ధిమాన్వైద్యో వమనజ్వరనాశకమ్. ౨౬౫

తా. వమనజ్వరమునందు పుల్లగను చేదుగను వమనమగును. హృదయమందుమంట శరీరతాపము, కంఠము ముఖము వీటియందు చెమట, శ్రమ, భ్రమ, అతిసారము, దప్పి, నిస్సత్తువ, కరపాదశీతలము, సర్వాంగశైథిల్యము, వైవర్ణ్యము, ధాతుక్షయము, ఇట్టిలక్షణములుకలుగును. ఈవమనజ్వరము పూర్వకృతప్రజాక్షోభమహాపాపమువలన సంభవించునని యెఱుంగవలయును. లవంగములు, ధనియాలు ఇవిచూర్ణముచేసి యీచూర్ణమునందు తేనెచేర్చి పంచామృతరస పర్పటీరసము, మహాలంకేశ్వరరసము వీటిని ౪ మాసములు ౨ కాలములయందుసేవించిన వమనజ్వరము నివర్తించును.

### హిక్కాజ్వరలక్షణము

హిక్కాచ జృంభణం శీతం దాహశ్శ్వాసశ్చాగ్నిమాంద్యకమ్,
[illegible] గాత్రత్వం వాంతి స్త్రీక్తాన్యసంయుతా. ౨౬౬

కపాలే కర్ణనాసే చ దాహః శీతాలం చ కంపనమ్,
విదాహస్సుప్తిశూన్యత్వం నిటలాదంతవేష్టకే. ౨౭౭
హీనస్వరశ్శిరోభ్రంశః కఫః కంఠే శ్రమస్తథా,
పూర్వపాపానుసారేణ హిధ్మాజ్వరసముద్భవే. ౨౭౮
కాలద్వయే దుర్గ్రహస్య బీజచూర్ణం నిశాన్వితః,
పిపీలికా మాక్షికం చ త్రుటిచూర్ణం తథైవచ. ౨౭౯
వైష్ణవీరససంయుక్తం జోగీరససమన్వితమ్,
హిధ్మాజ్వరే ప్రదాతవ్యం జీవేద్వర్షశతం నరః. ౨౮౦

తా. హిధ్మా, ఆవలింతలు, శీతము, ఆనాహము, అగ్నిమాంద్యము, చెమట, సర్వావయవములు చల్లగనుండుట, చేదుగను పుల్లగను వమనమగుట, కపాలము చెవులు ముక్కు వీటియందు వేడిమి పోట్లు ఇవిగలుగుట, పణుకు, అధికతాపము నిద్రలేకయుండుట, పండ్లచిగుళ్లయందు పుండ్లగుట, హీనస్వరము, తలప్రేలపేయుట, కంఠమునందు కఫము ఇట్టిలక్షణములుగల హిధ్మాజ్వరము పూర్వపాపానుసారముగ సంభవించునని యెఱుంగవలయును. దూలగొండివిత్తుల చూర్ణము, పసుపు, సోంపు, సన్నఏలకలు వీనిచూర్ణమునందు పుట్టతేనెవైచి యీ యనుపానమునందు వైష్ణవీరసము, జోగీరసము వీటిని ౨ కాలములయందు సేవించిన హిధ్మాజ్వరముమానును. మఱియు ౧౦౦ సంవత్సరములు జీవించును.

## హిక్కాజ్వరలక్షణము

జ్వరో మారుతశీతం చ హిక్కాశీతలమేవ చ,
స్వేదో మందాగ్నిరానాహ స్తృష్ణాకంటకిజిహ్వతా. ౨౮౧
నిస్సత్వతా వమిశ్శ్వాసః ప్రలాపశ్చాతిసారకః,
సుప్తిశ్శిరోభారో హృత్తాపస్సంధిశూలకమ్. ౨౮౨
ప్రజాపీడనపాపాచ్చ హిక్కాజ్వరసముద్భవే,
జ్వరాదౌనాస్తితారుణ్యం ద్వికాలం వ్యోషధాన్యకమ్. ౨౮౩
గ్రంధికం శిఖరీబీజచూర్ణం కార్పాసచూర్ణకమ్,
సిందూరం వైష్ణవీసూతం జోగీరససమాహ్వయం. ౨౮౪
హిక్కాజ్వరే దదేత్త్రివ్రే జీవేద్వర్షశతం నరః,

తా. జ్వరము, వాతమువలన చలి, ఎక్కిళ్లు, శరీరము చల్లగనుండుట, చెమట, అగ్నిమాంద్యము, కడుపుబ్బరము, దప్పి, నాలుకముల్లుబారియుండుట, నిస్సత్తువ, వమ

నము, శ్వాస, వదరుట, అతిసారము, నిద్రలేకయుండుట, తలనొప్పి, హృదయతాపము, సంధులయందుశూల ఇట్టిలక్షణములుగల హిక్కాజ్వరము ప్రజాపీడనమను పాపమువలన జనించునని యెఱుంగవలయును. జ్వరారంభమునందే శొంఠి, పిప్పలి, మిరియాలు, ధనియాలు, పిప్పలిమూలము, ఉత్తరేణిగింజలచూర్ణము, పత్తిగింజలచూర్ణము, ఈ యనుపానమునందు సిందూరము, వైష్ణవీరసము, జోగిరసము వీటితోచేసినదైన ౨ కాలముల యందుసేవించిన హిక్కాజ్వరమునివర్తించి ౧౦౦ సంవత్సరములు జీవించును.

## అనిద్రాజ్వరలక్షణము

అనిద్రాజ్వరసంతాపతృష్ణామోహాశ్రమభ్రమాః. ౨౮౫
జిహ్వావదనశోషశ్చ శ్వాసశ్శీతలగాత్రతా,
ప్రలాపో బహుపిత్తం చ జానుజంఘాతివేదనా. ౨౮౬
హీనస్వరస్సదాకాస మూర్ఛాశోషశిరోభ్రమాః,
పూర్వపాపానుసారాచ్చ హ్యనిద్రాజ్వరసంభవే. ౨౮౭
ద్వికాలం గ్రంథికం ధాన్యం వరాళం వ్యోషశారిబాః,
సుదర్శనం ధూర్జటించ స్వర్ణభూపతిమాదదేత్. ౨౮౮
అనిద్రా జ్వరనాశాయ హ్యాయుర్వృద్ధిర్భవేత్సదా,

తా. నిద్రలేకపోవుట, జ్వరము, సంతాపము, దప్పి, మోహము, శ్రమ, భ్రమ, నాలుక నోరు ఇవియెండుట శ్వాస, శరీరముచల్లగానుండుట, కలవరించుట, మిగులపిత్తముగ నుండుట, మోకాళ్లు పిక్కలు వీటియందువేదన, హీనస్వరము, ఎల్లప్పుడుదగ్గు, మూర్ఛ, శరీరము శుష్కించుట, తలదిరుగుట ఇట్టిలక్షణములుగల అనిద్రాజ్వరము పూర్వపాపవశము వలన సంభవించునని యెఱుంగవలయును. పిప్పలిమూలము, ధనియాలు, లవంగములు, శొంఠి, పిప్పలి, మిరియాలు, సుగంధిపాలవేళ్ల వలుపు వీటిచూర్ణమునందు సుదర్శనరసము, ధూర్జటిరసము, సువర్ణభూపతిరసము వీటిని ౨ కాలములయందు సేవింపజేసిన అనిద్రాజ్వరముమానును. ఆయుర్వృద్ధికలుగును.

## కాసజ్వరలక్షణము

జ్వరః కాసః పిపాసాచ ష్ఠీవనం రక్తఫేనిలమ్. ౨౮౯
[illegible] మూర్ఛా [illegible] భ్రమాః,
[illegible] ౨౯౦
నిస్సత్త్వం స్వరభేదశ్చ [illegible] పాలకే,
[illegible]మాలం ఛాతిసారో హిక్కాహిక్కా హ్యనిద్రతా. ౨౯౧

ప్రజాపీడనపాపాచ్చ శ్వాసజ్వరసముద్భవే,
ద్వికాలం తరుణేచాపి వట్టాశం శారిబా మిశ్రే. ౨౯-౨
వరుణా వల్కలం వద్యాశ్చముమామాహేశ్వరం రసమ్,
జోగిరసం భూపతిం చ శ్వాసజ్వరనివృత్తయే. ౨౯-౩

తా. జ్వరము, దప్పి, నెత్తురుతో మిళితమగు సురుగుగాని, లేక, కేవలరక్తము గాని, మిక్కిలి తెల్లగాగానిఉమియుట, మూర్ఛ, శ్వాస, శ్రమ, స్రేపులు, వాంతి, తంద్ర, తలదిరుగుట, వణుకు, నిస్సత్తువ, హీనస్వరము, చెవులు, కపాలము వీటియందు తాపము, కడుపునొప్పి, అతిసారము, హిక్క, ఎక్కిళ్ళు, నిద్రలేకపోవుట యిట్టి లక్షణములుగల శ్వాసజ్వరము ప్రజాపీడనపాపమువలన సంభవించునని యెఱుంగవలయును. ఈజ్వరము ప్రకోపముగనుండుటలేదుగాన లవంగములు సుగంధపాలవలుప్పు, సోంపు, ఉలిమిడిపట్టు, వీని చూర్ణమునందు ఉమామాహేశ్వరరసము, జోగిరసము, భూపతిరసము వీటిని ౨ కాలములయందు సేవించిన శ్వాసజ్వరము నశించును.

రసగతజ్వరలక్షణము

ఆదావేవ సముత్పద్యేతాదిధాతుగతో జ్వరః,
తత్రా నిద్రా విదాహశ్చ తృష్ణా జిహ్వాసకంటకా. ౨౯-౪
భ్రమశ్శ్రమశ్శిరోభారశ్శ్వాసః శ్లేష్మా తథైవ చ,
శైత్యం కంఠస్వేదతా చ నాడ్యావేగ గతిస్తథా. ౨౯-౫
హీనస్వరస్సత్వహానిః జిహ్వా కంటకతా ద్రవా,
పూర్వజన్మకృతాత్పాపాజ్జ్వరో రసగతో భవేత్. ౨౯-౬
ద్వికాలం వ్యోషచూర్ణం చ మాక్షికం గ్రంధికం విషా,
ఉమామాహేశ్వరం చైవ స్వర్ణభూపతిమేవ చ. ౨౯-౭
జోగీరసం చ సేవేత జ్వరం రసగతం హరేత్,

తా. బాహ్యజ్వరాదియందే రసధాతువుయందు జ్వరముపుట్టును. ఇట్టిజ్వరమునందు నిద్రలేకపోవుట, నాలుక ముల్లుబారియుండుట, మిక్కిలితాపము, దప్పి, భ్రమ, శ్రమ, తలనొప్పి, శ్వాస, శ్లేష్మము, జలుబు, కంఠమునందుచెమట, నాడీప్రచారము వేగముగనుండుట, హీనస్వరము, బలహీనత, నాలుకముల్లుబారి ద్రవములేకయుండుట ఇట్టి లక్షణములుకలుగును. రసగతజ్వరము పూర్వజన్మకృతపాపముచే జనించునని యెఱుంగవలయును. శొంఠి, పిప్పలి, మిరియాలు, పిప్పలిమూలము, అతివస ఇవిచూర్ణించి తేనెచేర్చి

యీ యను పానమునందు ఉమామహేశ్వరరసము, సువర్ణభూపతిరసము, జోగీరసము వీటిని రెండు కాలములుసేవించిన రసగతజ్వరము నివర్తించును.

## రక్తగతజ్వరలక్షణము

జ్వరే రక్తగతే చైవ స్వేదశ్శీతం శిరోవ్యథా. ౨౯౮
దాహో మోహశ్శిరోభ్రంశో హ్యతీసారస్సుశీతలమ్,
నిస్సత్వం శుష్కతాంగానాం తోయం స్రవతి నేత్రతః. ౨౯౯
హృత్తాపశ్శిథిలం చాంగం కరపాదవిదాహకః,
అమయుక్తం సరేద్రక్తం తంద్రాలస్యం శిరోవ్యథా. ౩౦౦
ప్రజాక్షోభమహాపాపాత్ జ్వరో రక్తగతో భవేత్,
వరాళం శారిబా వ్యోషం వచా ధాన్యం సువర్శనమ్. ౩౦౧
మాతీకం ధూర్జటిశ్చైవ గంధర్వరసఏవ చ,
జోగీరససమాఖ్యశ్చ జ్వరం రక్తగతం హరేత్. ౩౦౨

తా. జ్వరము రక్తగతమైయుండిన, చెమట, శీతము, తలనొప్పి, ఒడలుమంట, మోహము, తలదిరుగుట, అతిసారము, మిక్కిలిజలుబు, నిస్సత్తువ, అవయవములు శుష్కించుట, కన్నులనీరుకారుట, హృదయతాపము, శారీరశైథిల్యము, కరములు పాదములు మండుట, అమయుక్తమైనరక్తము మలముతోబడుట, తంద్ర, అలసట, తలనొప్పి యిట్టి లక్షణములుగల రక్తగతజ్వరము, ప్రజాక్షోభపాపమువలన జనించునని యెఱుంగవలయు. లవంగములు, సుగంధపాలవలుపు, శొంఠి, పిప్పలి, మిరియాలు, వస, ధనియాలు ఈ చూర్ణమునందు తేనెచేర్చి సుదర్శనరసము, ధూర్జటీరసము, గంధర్వరసము, జోగీరసము వీటినిసేవించిన రక్తగతజ్వరముమానును.

## మాంసగతజ్వరలక్షణము

జ్వరాదౌ రసఉత్పన్నస్సప్తరాత్రవ్యతిక్రమే,
తతశ్చ రక్తమాశ్రిత్య సవింశతిదినాత్పరమ్. ౩౦౩
జ్వరో మాంసగతస్స్యాచ్చ పార్థమాసావధిస్సదా,
శీతముత్పాదయేచ్ఛోషో జ్వరో దాహోబలం హరేత్. ౩౦౪
శుష్కాంగం స్వరహానిస్స్యాత్ ముద్గారో వమనం సదా,
హిధ్మాహిక్కాతథాధ్మానం జిహ్వావదనతిక్తతా. ౩౦౫
పూర్వజన్మకృతాత్పాపాజ్జ్వరో మాంసగతో భవేత్,
త్రికాలం మాసమేకం చలత్యే నారాయణం రజః. ౩౦౬

పంచామృతరసం చాపి సింధూరం వాపి సేవయేత్,

తా. బాహ్యాజ్వరమాదియందు రసమునందుపుట్టి యేడురాత్రులు అతిక్రమించిన రక్తగతమగును. ఆరక్తగతమగుజ్వరము ౨౧దినము లతిక్రమించిన మాంసగతమగును.అందు ఒకటిన్నరమాసముండును. చలి, నోరెండుట. వీనితో జ్వరమువచ్చిశరీరతాపమును బల హీనతను కలుగజేయును. త్రేపులు, హిధ్మా, ఎక్కిళ్లు, కడుపుబ్బుట, నాలుక నోరు ఇవి చేదుగనుండుట, ఇట్టిలక్షణములుగలదిగనుండును. ఈజ్వరము, పూర్వపాపవశమువలన సంభవించునని యెఱుంగవలయును.లక్ష్మీనారాయణచూర్ణము, పంచామృతరసము, సిందూ రము వీటిని ఒకమాసము రెండుకాలములయందు సేవింపజేసిన నివర్తించును.

## మేదోగతజ్వరలక్షణము

మాసద్వయే గతే పశ్చాజ్జ్వరో మేదోగతో భవేత్. ౩౦౭
శీతం మరుతఉద్రిక్తాచ్ఛిరశ్శూలం చ దారుణమ్,
శిరోభ్రమణకమ్పే చ పిపాసాజీర్ణ హిధ్మకే. ౩౦౮
అన్నద్వేషశ్శుష్కతా చ పూర్వపాపవశాద్భవేత్,
ద్వికాలం చతురో మాసాన్ గజగంధరసాయనమ్. ౩౦౯
పంచామృతం చ మాండూరం పర్పటీనామకం రసం,
క్రవ్యాదసూతం సేవేత మేదోగత జ్వరాపహామ్. ౩౧౦

తా. జ్వరము రెండుమాసములుగడిచిన మేదోగతమగును. అందు వాతోద్రేకము వలన చలి, దారుణమగుతలపోటు, తలదిరుగుట, వణుకు, దప్పి, అజీర్ణము, హిధ్మ, అన్న ద్వేషము, మిక్కిలిశుష్కించుట, ఇట్టిలక్షణములు కలుగును. ఈ మేదోగతజ్వరము పూర్వపాపమువలన జనించునని యెఱుంగవలయును. గజగంధరసాయనము, పంచామృత రసము, మండూరము, పర్పటీరసము, క్రవ్యాదరసము వీటిని ౪ మాసములు ౨ కాల ములయందుసేవించిన మేదోగతజ్వరముమానును.

## అస్థిగతజ్వరలక్షణము

పంచమాసాత్పరం చైవ జ్వరో హ్యస్థిగతో భవేత్,
శుష్కాంగం బలహీనత్వం పాండువర్ణశ్చ శోభకః. ౩౧౧
తేజోహానిశ్చ నిశ్వాస శిరోభ్రమణశూలకే,
పీతవర్ణం నేత్రయుగ్మం కరపాదతలం నఖం. ౩౧౨
రక్తహీనం చాతివర్మహ్యేనాహాశ్చాగ్నిమాంద్యకం,
అన్నద్వేషస్త్వజీర్ణత్వమరోచకవిరేచనే. ౩౧౩

ఉద్గారో వమనం కాసః శ్లేష్మా దారుణకో భవేత్,
పూర్వజన్మకృతాత్పాపాజ్జ్వరో హ్యస్థిగతో భవేత్. ౩౧౪
ద్వికాలం చతురో మాసాన్ లక్ష్మీనారాయణం రజః,
మాక్షికే మిశ్రితం దద్యాదథవా రస ఉత్తమః. ౩౧౫
మండూరో ధూర్జటిశ్చైవ హ్యుమామహేశ్వరో రసః,
రసః క్రవ్యాదనామా చ జ్వరం చాస్థిగతం హరేత్. ౩౧౬

తా. మేదోగతమగుజ్వరము ౫ మాసములుండిన అస్థిగతమగును. అప్పుడు శరీరము శుష్కించుట, బలహీనత, శరీరము తెల్లపాఱుట, వాపు, నిస్సత్తువ, తేజోహీనత, తల దిరుగుట, తలనొప్పి కన్నులు పచ్చగనుండుట, హస్తములు పాదములు నఖములు కండ్లరెప్పలు ఇవి రక్తహీనములుగనుండుట, కడుపుబ్బుట, అగ్నిమాంద్యము, అన్నద్వేషము, అజీర్ణము, అరుచి, భేదులు, త్రేపులు, వమనము, శ్వాస, విశేషముగ కఫముకలుగుట ఇట్టి లక్షణములుకలుగును. ఈ యస్థిగతజ్వరము పూర్వజన్మకృతపాపమువలన సంభవించునని యెఱుంగవలయు. ఈజ్వరము లక్ష్మీనారాయణచూర్ణమును తేనెచేర్చి దానినిగాని లేక మాండూరరసము, ధూర్జటిరసము, ఉమామహేశ్వరీరసము, క్రవ్యాదరసము వీటిలో నేదైనను ౪ మాసములు రెండువేళలయందు సేవించిన నివర్తించును.

### మజ్జాగతజ్వరలక్షణము

వత్సరద్వితయాంతే చ జ్వరో మజ్జాగతో భవేత్,
సర్వాంగశోషో నిస్సత్త్వం జానుజంఘాతివేదనా. ౩౧౭
శిరోఽక్షివేదనాకంపః తంద్రానైరాశ్యమేవచ,
ఉద్గారస్తిక్తవమనం గ్రహణీహ్యపదేవచ. ౩౧౮
హీనస్స్వరశ్శోషమూర్ఛాహిక్కాశ్వాసాగ్నిమాంద్యకం,
అన్నద్వేషస్త్వజీర్ణత్వం హిక్కాభ్రాంతిశ్చ జాయతే. ౩౧౯
ప్రజాపీడనపాపాచ్చ జ్వరో మజ్జాగతో భవేత్,
ద్వికాలం పంచమాసాంస్తు సుదర్శనరసాయనం. ౩౨౦
రససిందూరకం చైవ పంచామృతరసంతథా,
క్రవ్యాదరసమాపీయ లిప్త్వా లాక్షికతైలతః. ౩౨౧
జ్వరో మజ్జాగతో నశ్యేదాయురారోగ్యమావహేత్,

తా. అయుస్థిగతజ్వరము ౨ సంవత్సరములుండిన మజ్జాగతమగును. అందు శరీరాంగములు శుష్కించుట, నిస్సత్తువ, మోకాళ్ళు పిక్కలు వీటియందువిశేషముగా

నొప్పి, శిరస్సు కన్నులు పీడించుచుండు వేదన, వణుకు, తంద్ర, విదాహము త్రేపులు, చేదుగ పసరు వమనమగుట, గ్రహణీరోగము, హీనస్వరము ధాతుశోష, మూర్ఛ, కడుపుబ్బుట, అగ్నిమాంద్యము, అన్నద్వేషము, తినినయన్నము జీర్ణముకాకుండుట, ఎక్కిళ్ళు, బుద్ధిభ్రంశము ఇట్టిలక్షణములు కలుగును. ఈ మజ్జాగతజ్వరము పూర్వకృత ప్రజాపీడన పాపమువలన జనించునని తెలిసికొనవలయును. సువర్ణవరసాయనము, రససింధూరము, పంచామృతరసము, క్రవ్యాదరసము వీటిని ౫ నెలలు ౨ కాలములయందు సేవింపజేసిన, కౌశిక తైలముచే లేపనముచేసిన మజ్జాగతజ్వరము మాన్పుటయేగాక నాయుస్సు ఆరోగ్యము వీటినిగలుగంజేయు.

### శుక్లగతజ్వరలక్షణము

వత్సరత్రితయాంతేతు జ్వరశ్శుక్లగతో భవేత్. 3౨౨
జ్వరస్తు దారుణ స్తత్ర హీనస్వరశిరోభ్రమా,
పాండువర్ణశ్చ సర్వాంగేశోషశ్శూలాతిసారకే. 3౨3
కంపశ్శ్వాసో మహాన్ జాయేతాన్న ద్వేష స్త్వరోచకః,
మందాగ్ని ర్వమనం స్వేదశ్శీతలం కరపాదయోః. 3౨౪
పూర్వపాపానుసారేణ జ్వరశ్శుక్లగతో భవేత్,
ద్వికాలం చతురో మాసాన్ షణ్మాసాన్వా ప్రయోజయేత్. 3౨౫
లక్ష్మీనారాయణం చూర్ణం మాక్షికేన విమిశ్రితం,
మాండూరం పర్పటీంవాపి పంచామృతరసం తథా. 3౨౬
సేవయేద్బుద్ధిమాన్నిత్యం జ్వరం శుక్లగతం హరేత్,

తా. మజ్జాగతమగుజ్వరము 3 - సంవత్సరములుండిన శుక్లగతమగును. అందు దారుణమగుజ్వరము, శరీరము శుష్కించుట, హీనస్వరము, తలదిరుగుట, సర్వావయవములు తెల్లగనుండుట, వాపు, శూల, అతిసారము, వణకు, మిగులశ్వాస, అన్నద్వేషము, అరుచి, అగ్నిమాంద్యము, వాంతి, చెమట, కరపాదశీతలము, ఇట్టిలక్షణములు కలుగును. ఈ శుక్లగతజ్వరము పూర్వపాపమువలన సంభవించునని యెఱుంగవలయును. లక్ష్మీనారాయణచూర్ణము తేనెతో జేర్చిగాని అందుమండూరము, పర్పటీరసము, పంచామృతరసము వీనినిగాని ౪ నెలలు లేక, ౬ నెలలుగాని రెండు కాలములయందు సేవించిన శుక్లగతజ్వరము నివర్తించును.

### సిటకాజ్వరలక్షణము

జ్వరో దారుణసంతాపో దాహమోహశిరోభ్రమాః. 3౨౭
శ్వేతసర్షపతుల్యం చ సర్వాంగే పిటకోద్భవః,

జిహ్వావదనశుష్కత్వే కంటకే ను ప్తిరాస్యతా. 3౨౮
ప్రలాపో బహుభాషిత్వం నేత్రయోర్వేదనోద్భవః
ఘూత్కారః ఫేనసంజుష్టస్స్వరహీనత్వశీతలే. 3౨౯
సర్వాంగకంపనం చైవ జానుజంఘాతివేదనా,
ఉద్గారో వమనం హిక్కా పిటకా జ్వరసంభవే. 330
త్యక్త్వా తరుణతాం వైద్యో లంఘనం వర్జయేద్బుధః,
ద్వికాలం చతురో వారాన్ ద్రాక్షాఖర్జూరధాన్యకం. 33౧
వోషణం వరాళం కల్కంచ ధూర్జటీరసమిశ్రితమ్,
జోగీరసం ప్రయుఞ్జీత పిటకజ్వరనాశకమ్. 33౨

తా. జ్వరము, దారుణమగుతాపము, దాహము, మోహము, శిరోభ్రమము, సర్వావయవములయందు తెల్లావాలతోసమమగు కురుపులులేచుట, నాలుక నోరు ఇవి యెండి ముల్లుబారియుండుట, నిద్రలేకయుండుట, కలవరించుట, విశేషముగమాటలాడుట, కన్నులయందువేదన, నురుగులతోఁగూడికొనిన ఘూత్కారము, హీనస్వరము, శీతలము, సర్వావయవములువణుకుట, మోకాళ్లు పిక్కలు వీటియందు మిక్కిలి వేదనగలుగుట, త్రేపులు, వాంతి, ఎక్కిళ్లు, ఇట్టిలక్షణములుగల పిటకజ్వరము ప్రజాపీడనపాపమువలన సంభవించునని యెఱుంగవలయు. ఈజ్వరమునందు లంఘనము వేయక ప్రకోపకాలమును వదలి, ద్రాక్ష, ఖర్జూరము, ధనియాలు, శొంఠి, పిప్పలి, మిరియాలు, లవంగములు వీటినికల్కముచేసి, యీకల్కమునందు ధూర్జటీరసము, జోగీరసము వీటిని, ౪ దినములు ౨ కాలములయందు సేవింపజేసిన పిటకజ్వరముమానును.

### స్ఫోటకజ్వరలక్షణము

దారుణోజ్వరతాపశ్చ విలాపో బహువేదనా,
ముద్గబీజసమాశ్చైవ స్ఫోటకాదాహ ఉత్కటః. 333
తథైవ హృదిసన్తాపస్తంద్రాశోషః ప్రలాపకః,
నిస్సత్వం స్వరహీనత్వం శ్వాసశ్చైవ సవేదనః. 33౪
కుక్షిశూలం చాతిసారసూక్ష్మనాడీ వివర్ణతా,
హాస్యం గీతం సుప్తిహానీరక్తాతిస్రావయేజ్జలమ్. 33౫
పూర్వపాపవశాచ్చైవ స్ఫోటకజ్వరసంభవే,
దినమేకం చతుర్వారం వరాళం ధాన్యజీరకం. 33౬

ప్రాప్తం దద్యాదుష్ణతోయం స్ఫోటః జ్వరనాశకం,
తాపఘ్నం త్రిదినం ప్రోక్తం పశ్చాదారోగ్యసంభవః. ౩౩౭

తా. దారుణముగజ్వరతాపము, పిడుపు, మిగుల వేదన, చెమటతో సహాసమగు కురుపులు, మిగులమంట, హృదయమందుమంట, తంద్ర, శోష, ప్రలాపము, నిస్సత్తువ, స్వరహీనత, వేదనతోఁగూడిన శ్వాస, కుక్షిశూల అతిసారము, నాడిసూక్ష్మముగనుండుట, వివర్ణము, హాస్యము, గానము, నిద్రలేకయుండుట, కన్నులెఱ్ఱగనుండి నీరుకారుట ఇట్టి లక్షణములుగల స్ఫోటకజ్వరమును, పూర్వపాపవశమువలన నుత్పన్నమగు లవంగములు, ధనియాలు, జీలకఱ్ఱ, ద్రాక్ష వీటికల్కము, ఉష్ణోదకము వీటిని నొకదినమునకు, నాలుగు పర్యాయములు సేవించిన స్ఫోటకజ్వరముమానును. ఇవిమూడుదినములు ప్రకోపముగనుండు పిదప ఆరోగ్యమగును.

## కంపజ్వరలక్షణము

జ్వరో భీషణకంపశ్చ సర్వాంగం హ్యతిశీతలమ్,
తథా హిధ్మా శిరోభారస్స్వల్పస్స్వేదసముద్భవః. ౩౩౮
నాడ్యా సూక్ష్మగతిర్వేగో నేత్రం స్రవతి జీవనమ్,
దాహో మోహ శ్శిరోభ్రంశ శ్శ్వాసశ్చైవ సవేదనః. ౩౩౯
నిస్సత్వం కర్ణయోర్ఘోషో జిహ్వావదనకంటకమ్,
అనిద్రాచాతిసారశ్చ హ్యుద్గారోఽప్లవమి స్తథా. ౩౪౦
జడత్వం సర్వసంధీనాం నిష్ఠ్యూతిః పిష్టవద్భవేత్,
ప్రజాక్షోభమహాపాపాత్కంపజ్వరసముద్భవే. ౩౪౧
త్రిదినం తరుణం త్యక్త్వా ద్వికాలం దీయతాం తతః,
వరాళం ధాన్యకం వహ్నిర్వరుణావల్కలం మిశిః. ౩౪౨
సుదర్శనరస శ్చైవ హ్యమామాహేశ్వరోరసః,
మహాజోగిరసశ్చైవ కంపజ్వరనివారకః. ౩౪౩

తా. జ్వరము, భయంకరముగువణుకు, సర్వాంగములయందతిశీతలము, హిక్క, తల బరువు, స్వల్పముగచెమటగలుగుట, నాడి సూక్ష్మమై వేగగతి కలిగియుండుట, కన్నులనీరు కారుట, తాపము, మోహము, తలవ్రేలాడుట, శ్వాస, వేదన, నిస్సత్తువ, చెవులయందు ధ్వనిగలుగుట, నాలుక నోరు వీటియందుముండ్లులేచుట, నిద్రలేకయుండుట, అతిసారము, త్రేపులు, పుల్లగా వాంతియగుట, సర్వసంధులయందుజడత్వము, పిండితోసమముగ నుమియుట ఇట్టి లక్షణములుకల కంపజ్వరము ప్రజాక్షోభమహాపాపమువలన జనించునని

యెఱుంగవలయును. ఇదిమూండుదినములు ప్రకోపముగనుండును. పిపప, లవంగములు, ధనియాలు, చిత్రమూలము, ఉలిమిడిట్టి, సోంపు వీటియొక్క అనుపానమునందు సువర్ణ రసము, ఊష్ణేశ్వరరసము, మహాజోగీరసము, వీటిని రెండుకాలములయందు సేవించిన కంపజ్వరముమానును.

—॥ శోఫజ్వరలక్షణము ॥—

జ్వరశ్చ దారుణశ్శీతం శోఫస్సర్వాంగసంగతః,
మూర్ధ్ని చాత్యంతశూలం చ శోషః కర్ణకపాలకే. ౩౪౪
నిస్సత్వం వమనం హిధ్మా రోమహర్షశ్చ జృంభణం,
ప్రజాపీడనపాపాచ్చ శోఫజ్వరసముద్భవే. ౩౪౫
తారుణ్యం పంచరాత్రం స్యాత్ త్రికాలం గ్రంథికం వచామ్,
వ్యోషం వహ్నిం మిశిం రాస్నాంగంధర్వరసముత్తమమ్. ౩౪౬
మహాజోగీరసం చైవ రసం వాతగజాంకుశం,
సేవయేద్బుద్ధిమాన్వైద్యశ్శోఫజ్వరనిబర్హణమ్. ౩౪౭

తా. దారుణజ్వరము, శీతము, సర్వాంగములయందు వాపు, తలపోటు, చెవులు కపాలము వీటియందుశోష, నిస్సత్తువ, వమనము, హిధ్మ, గగుర్పాటు, ఒడలువిరుపు ఇట్టి లక్షణములుగల శోఫజ్వరము ప్రజాపీడన పాపమువలన జనించునని యెఱుంగవలయును. ఈజ్వరము అయిదురాత్రులు ప్రకోపముగనుండును. పిపప పిప్పలిమూలము వస, శొంఠి, పిప్పలి, మిరియాలు, చిత్రమూలము సోంపు, సన్నరాష్ట్ర వీటినిచూర్ణముచేసి యీయను పానమునందు గంధర్వరసము, మహాజోగీరసము, వాతగజాంకుశము వీటిని 3 కాలములయందు సేవించిన నివర్తించును.

—॥ ఆనాహజ్వరలక్షణము ॥—

ఆనాహో మలబద్ధశ్చ మందాగ్నిర్వలిశూలకమ్,
జ్వరశ్శీతం శిరోభారః కర్ణయోర్ఘోషఉత్కటః. ౩౪౮
చాపల్యం చంచలానాడీ హ్యతిసూక్ష్మాచ వేగితా,
పిపాసా కంఠశోషశ్చ బలహాన్యంగభారకే. ౩౪౯
పాండువర్ణశ్చ రక్తాక్షి సర్వదా రోమహర్షణం,
మూత్రం ముహుర్ముహుశ్శ్వేగాత్రస్వేదో నాహజే జ్వరే. ౩౫౦
లంఘయేత్పంచరాత్రం చ తతః కుర్యాచ్చికిత్సితమ్,
త్రికాలం సేవయేత్ స్తత్సేవ్యమాంత్రికశోషణశ్వరమ్. ౩౫౧

సుదర్శనరసం వైశ్వానరంచ రసగ్రాహపతిమ్,
ఉమామాహేశ్వరం చైవ ధూర్జటిం రసమేనచ. ౩౫౨
ఆనాహోజ్వరనాశస్స్యా జీవేద్వర్ష శతం నరః.

తా. కడుపుబ్బుట, మలబద్ధకను, అగ్నిమాంద్యము, మలస్థానమునశూల, జ్వరము, చలి, తలనొప్పి, చెవులయందు విశేషధ్వని, చాపల్యము, నాడి మిక్కిలిచంచలముగను అతిసూక్ష్మముగను అతివేగముగనడుచుట, దప్పి, కంఠముఎండుట, బలహీనత, శరీరము అతిబరువుగనుండుట, శరరీము తెల్లగనుండుట, కన్నులెఱ్ఱగనుండుట, ఎల్లపుడుగగుర్పొడుచుట, మూత్రముమాటిమాటికి నతివేగముగ వెడలుట, ఇట్టిలక్షణములుగల ఆనాహజ్వరము ప్రజాపీడన మహాపాపమువలన సంభవించునని యెఱుంగవలయును. ఈజ్వరమునకు ౫ దినములు లంఘనము జేయవలయును. సిదప శొంఠి, పిప్పలి, మిరియాలు, మోడి వీటిని చూర్ణముజేసి అందు తేసగాని: చనుబాలుగాని చేర్చి యీయనుపానమునందు సుదర్శన రసము: వైశ్వానరరసము, ఉమామాహేశ్వరరసము, ధూర్జటీరసము వీటిని 3 కాలముల యందుసేవించిన ఆనాహజ్వరనుమానును. ఆరోగి ౧౦౦ వత్సరములు జీవించును.

## త్రికాలజ్వరలక్షణము

ప్రాతఃకాలే చ మధ్యాహ్నే సాయాహ్నే శీతవాన్జ్వరః. ౩౫౩
ప్రలాపో దంతఘట్టశ్చ హాస్యం గీతం విరూపతా,
ముఖం కుంకుమసంకాశం నిస్సత్వం స్వరహీనతా. ౩౫౪
తంద్రాఽనిద్రా తథా దాహో జిహ్వావదనకంటకమ్,
మూర్ఛాచాతిశ్రమశ్చైవ శోషశ్శ్వాసోఽధృతిస్తథా. ౩౫౫
హిక్కా-శోషః కర్ణమూలే గ్రహణీవ్యాపదేవచ,
ప్రజాపీడనపాపాచ్చ త్రికాలజ్వరసంభవే. ౩౫౬
తరుణం చతురోవారాం స్త్ర్యక్త్వా కాలంతతఃపరం,
వరాళం వరుణో దీప్యంవృద్ధదార్వ్యటరూషకమ్. ౩౫౭
జాతీఫలం జాతిపత్రం త్రిఫలాచోచకోచకమ్,
కల్కీకృత్య ప్రదద్యాత్తు ధూర్జటిం పర్పటీరసం. ౩౫౮
ఉమామాహేశ్వరం సూతం త్రికాలజ్వరనాశకమ్,

తా. ప్రాతఃకాలము, మధ్యాహ్నము సాయంకాలము, వీట్లయందు చలిజ్వరము, కలవరించుట, పండ్లుకొరుకుట, హాస్యము, గానము, వైరూప్యము, ముఖము కుంకుమవలె నెఱ్ఱగనుండుట, నిస్సత్తువ, హీనస్వరము, తంద్ర, నిద్రలేకపోవుట, దేహముమండుట, నాలుక

నోరు ఇవిమ్ముల్లుబారియుండుట, మూర్ఛ, శోష, అతిశ్రమ, శ్వాస, అస్థైర్యము, ఎక్కిళ్లు కర్ణమూలను వ్యాధి, గ్రహణీవ్యాధి ఇట్టిలక్షణములుగల త్రికాలజ్వరము ప్రజాపీడనపాపముచలన జనించునని తెలియంగవలయును. ఇది ౪ దినములు ప్రకోపముగనుండును. లవంగములు, ఊలిమిడిపట్ట, జీలకఱ్ఱ, వృద్ధదారు, అడ్డసరము, జాతీఫలము, జాపత్రి, కరకతాడియుసిరికలు, లవంగపట్ట, మునగపట్ట, వీటినికల్కముచేసి, యీకాయముపానమునందు ధూర్జటీరసము, పర్పటీరసము, ఉమామాహేశ్వరరసము వీటిని 3 కాలములయందు ౪ దినములు ప్రకోపకాలమునువిడిచి సేవించిన నివర్తించును.

## సన్నిపాతజ్వరలక్షణము

జ్వరో౽ భీషణదాహశ్చ నాడీసూక్ష్మగతి స్తథా. ౩౫౯
స్వేదశ్శీతంచ సర్వాంగే పిపాసా కంఠకంటకమ్,
హీనస్వరో౽బుద్ధి హానిర్హాస్యం దుర్భాషణం తథా. ౩౬౦
స్వల్పశ్రుతిః కర్ణనాదః స్తంద్రాఘోషః కపాలకే,
నిస్సత్వమంగజడతా సర్వసంధిషు మారుతః. ౩౬౧
రక్తాక్షీ కంటకాజిహ్వా మూర్ఛా శోష శ్రమ స్తథా,
శిరో౽భ్రమణశూలంచ ప్రలాపః శ్వాసకాసకౌ. ౩౬౨
పూర్వపాపానుసారాచ్చ సన్నిపాతజ్వరోద్భవే,
తారుణ్యం చైకరాత్రం స్యాచ్చతుర్వారంది నేదినే,
అర్ద్రికద్రవసంయుక్త ఉమామహేశ్వరో రసః. ౩౬౪
ధూర్జటీరసకో దేవో రసో వాతగజాంకుశః,
గంధర్వరసయుక్తశ్చ సన్నిపాతజ్వరాపహాః. ౩౬౫

తా. జ్వరము, భయకరమగుతాపము, నాడికి సూక్ష్మగమనము, చెమట, సర్వాంగశీతము, దప్పి, కంఠమునందు ముల్లుబారియుండుట, హీనస్వరము, బుద్ధిహీనస్వత, హాస్యము, దుర్భాషణలాడుట, చెవులుమందముగవినుట, చెవులయందుధ్వనికలంగుట, తంద్ర, కపాలమునందు నాదముగలుగుట, నిస్సత్వము, సర్వావయవములు జడముగనుండుట, సర్వసంధులయందువాతము, నాలుక ముల్లుగనుండి ముల్లుబారియుండుట, మూర్ఛ, శోష, శ్రమ, తలతిరుగుట, శూల, వదరుట, ఉబ్బసము, దగ్గు ఇట్టిలక్షణములుగల సన్నిపాతజ్వరము పూర్వపాపవశమువలన సంభవించునని తెలియంగవలయును. ఈజ్వరము ౧ దినము ప్రకోపముగ [illegible] అల్లపురసమునందు ఉమామహేశ్వరరసము, ధూర్జటీరసము, వాతగజాం

కుశము గంధర్వరసము, వీటిని దినమొకటికి నాలుగుసారులు సేవించిన సన్నిపాతజ్వరము మానును.

## ——పురాణజ్వరలక్షణము——

జ్వరః కార్శ్యం సత్వహానిః కాసశ్శ్వాసః కఫోద్భవః,
శిరోభ్రమణకోలేచ మందాగ్నిర్మలశోషణం. 3౬౬
అన్నద్వేషో హ్యజీర్ణత్వమరుచిర్వీర్యనాశనం,
శోఫస్సర్వాంగభారశ్చ శైథిల్యం కఫమారుతం. 3౬౭
పూర్వపాపానుసారేణ పురాణజ్వరసంభవే,
మహాలవంగాదిమహాచూర్ణం పంచామృతసుపర్పటీం. 3౬౮
దద్యాన్మండూరసిందూరే పురాణజ్వరశాంతయే,

తా. జ్వరము, చిక్కిపోవుట, బలహీనము, కాస, శ్వాస, కఫముపడుట, తల తిరుగుట, శూల, అగ్నిమాంద్యము, మలముశోషించుట, అన్నద్వేషము, అజీర్ణము, అరుచి, వీర్యబలముతగ్గుట, సర్వాంగములయందుశోఫ, శరీరముబరువుగనుండుట, సర్వాంగశైథిల్యము, కఫవాతోద్రేకము ఇట్టిలక్షణములుగల పురాణజ్వరము పూర్వపాపవశముచే సంభవించునని యెఱుంగవలయు. మహాలవంగాదిచూర్ణమునందు పంచామృతరసము, పర్పటీరసము, మండూరము, రససిందూరము వీటిని జేర్చిసేవించిన పురాణజ్వరముమానును.

## ——శుష్కజ్వరలక్షణము——

భీమజ్వరో మహాతాపశ్శిరోదృగ్వేదనాభ్రమః. 3౬౯
శుష్కాంగం శీతలం స్వేదః ప్రలాపో దన్తఘట్టనమ్,
జడత్వం సర్వగాత్రాణామానాహశ్చాగ్నిమాంద్యకమ్. 3౭౦
పులకశ్చ క్షుధాతృష్ణశ్చ ప్రలేపస్సుప్తిశూన్యతా,
తంద్రైవం గుణసంప్రాప్తిర్ధుర్వ్యాఘ్రాక్రోధసంయుతా. 3౭౧
పూర్వపాపానుసారేణ శుష్కజ్వరసముద్భవే,
తారుణ్యే శూన్యతాం యాతే ధూర్జటీరసముత్తమమ్. 3౭౨
పంచామృతం పర్పటీంచ హ్యశ్వగంధాదిచూర్ణకమ్,
మాక్షికైర్మిశ్రితం నిత్యం సేవయేద్బుద్ధిమాన్భిషక్. 3౭౩
శుష్కజ్వరం హరేచ్చైవ జీవేద్వర్షశతం నరః,

తా. భయంకరమగుజ్వరము, మిగులతాపము, శిరస్సు కన్నులు వీటియందువేదన, భ్రమ, శరీరముశుష్కించుట, శీతలము, చెమట, వదరుట, పండ్లుకొరుకుట, సర్వావయవ

ములయందు జడత్వము, కడుపుబ్బుట, అగ్నిమాంద్యము, గగుర్పొడుచుట, మాంసాస్థులయందు నర్మమంటుకొనిపోవుట, తంద్ర, దుర్భాషలాడుట, క్రోధము ఇట్టిలక్షణములు గల శుష్కజ్వరము పూర్వపాపమువలన సంభవించునని తెలిసికొనవలయును. అశ్వగంధాది చూర్ణము, ఖర్పరటీరసము, పంచామృతరసము, పర్పటీరసము వీనిని తేనెతో గలిసి తారు గ్యముతీరిన వనుక పుచ్చుకొనిన శుష్కజ్వరము నివర్తించుటయేగాక, రోగి ౧౦౦ సంవత్సరములుజీవించును.

## ఏకాహికజ్వరలక్షణము

జ్వరోతిదారుణశ్చైవ దాహో మోహశ్శిరోవ్యథా. ౩౨౪
ప్రలాపో బహుదుర్భాషాహ్యుద్గారో వమనం సదా,
హిక్కా శ్వాసశ్శిరోభ్రంశస్సత్వహానిః పిపాసుతా. ౩౨౫
ఏకరాత్రమతిక్రమ్య సశీతజ్వరసంభవః,
పూర్వజన్మకృతాత్పాపాదేతజ్జ్వరసముద్భవః. ౩౨౬
ఉపవాసద్వయం కార్యమౌషధం సేవయేదను,
వరాళం గ్రంధికం పత్రం జోగీరససుభూపతీ. ౩౨౭
వైష్ణవీరసనామానమేకాహజ్వరశాంతయే,

తా. దారుణమగుజ్వరము, తాపము, మోహము, తలనొప్పి, వదరుట, విశేష దుర్భాషలాడుట, త్రేపులు, వమనము, హిక్క, శ్వాస, తలదిరుగుట, బలహీనత, దప్పి, దినమువిడిచి దినము శీతము(చలి)తోగూడినజ్వరము ఇట్టిలక్షణములుగల ఏకాహిక జ్వరము పూర్వపాపమువలన జనించునని యెఱుంగవలయును. ఈజ్వరమునకు ౨ దినములు ఉపచారపూర్వకముగ లంఘనముచేయించి పిదప ఔషధములనివ్వవలయును. లవంగములు, మోడి, లవంగపత్రి యీఅనుపానమునందు, జోగీరసము భూపతీరసము, వైష్ణవీరసము వీటిని సేవింపజేసిన ఏకాహికజ్వరముమానును.

## ద్వ్యాహికజ్వరలక్షణము

జ్వరో రౌద్రో మహాశీతమతిక్రమ్య ద్విరాత్రకం. ౩౨౮
దాహో మోహశ్శిరోభారః పిపాసాస్వేదఉత్కటః,
ఉద్గారో వమనం హిక్కా హృచ్ఛూలశ్చ భ్రమవేదనే. ౩౨౯
సన్తాపః కరపాదేచ సుప్తిహా నిర్బలక్షయః,
[illegible]వ్యాళిః ఫేనయుక్తాచ కర్ణ[illegible] శీతలమ్. ౩౩౦

పూర్వపాపానుసారాచ్చ ద్వ్యాహికజ్వరసంభవః,
తారుణ్యే శమనార్థం యాతే భూపతిరసఉత్తమః. ౩౮౧
జోగీరసః ప్రదాతవ్యో ద్వ్యాహిక జ్వరశాంతయే,

తా. రెండురాత్రులను అతిక్రమించి శీఘ్రమగుజ్వరమువచ్చుట, మిగులచలి, తాపము, మోహము, తలబరువు, దప్పి, మిగులచెమట, ప్రేపులు, వాంతి, హిక్క, కన్నులు తిరుగుట, నొప్పి, కరములు పాదములు వీటియందు సంతాపము, నిద్రలేకయుండుట, బలహీనత, నురుగుతో కిరియుమియుట, కరపాద శీతలము ఇట్టి లక్షణములుగల ద్వ్యాహిక జ్వరము పూర్వపాపవశమువలన జనించునని తెలిసికొనవలయును. తరుణత్వము తీరిన వెనుక నీజ్వరము భూపతీరసము, జోగీరసము వీటిని యుక్తానుపానములతో సేవించిన నివర్తించును.

## త్ర్యాహికజ్వరలక్షణము.

జ్వరో ఘోరో మహాశీతమతిక్రమ్య త్రిరాత్రకమ్, ౩౮౨
రోదనం కంపితం చాంగం దాహో మోహశ్శ్రమస్తథా,
నిస్సత్వం శుష్కతాంగానాం నేత్రే తోయస్రవస్సదా. ౩౮౩
అరుచిశ్చాగ్నిమాన్ద్యంచ జడత్వం సర్వసంధిషు,
అజీర్ణారుచివిష్టంభ భక్తద్వేషాస్తథైవచ. ౩౮౪
శ్వాసః కఫో మహాశోషః పూర్వపాపానుసారతః,
త్ర్యాహికజ్వరఉత్పన్నే జాయన్తే నిత్యదుఃఖదే. ౩౮౫
ద్విజద్రవ్యాపహరణాచ్చిరకాలంచ పీడయేత్,
తారుణ్యం చైకరాత్రం స్యాచ్ఛీతభూపతిమిశ్రితం. ౩౮౬
గంధర్వరసనామానం మహాజోగీరసం తథా,
మాక్షికే సేవయేన్నిత్యం త్రిరాత్రజ్వరనాశకమ్. ౩౮౭

తా. 3 రాత్రులుగడచినపిదప భయంకరమగుగొప్పశీతజ్వరము, రోదనము, శరీరమువణకు, తాపము, మోహము, శ్రమ నిస్సత్త్వవ, అవయవములుశుష్కించుట, కన్నులయందెల్లప్పుడు నీరుకారుట, అరుచి, అగ్నిమాంద్యము, సర్వసంధులయందుజడత్వము, అజీర్ణము, అన్నమందిష్టములేకయుండుట, విష్టంభము, అన్నద్వేషము, శ్వాస, కఫము, ధాతువులు మిక్కిలిశుష్కించుట ఇట్టిలక్షణములుగల త్ర్యాహికజ్వరము బ్రాహ్మణద్రవ్యాపహారరూపమగు పూర్వపాపవశముచే జనించునని తెలియవలయును. జ్వరారంభమునందొక

దినము ప్రకోపకాలము పిమ్మట, బహుకాలము నిత్యముపీడించును. శీతభూపతిరసము, గంధర్వరసము, మహాజోగీరసము తేనెతో జేర్చి సేవించిన త్ర్యాహికజ్వరమునశించును.

## చాతుర్థికజ్వరలక్షణము

దివసాంశ్చతురో హిత్వా చైత స్మిన్దివసే జ్వరః,
శైథిల్యం దారుణం శీతం దాహో మూర్ఛాతిశోషణమ్. ౩౮౮
శుష్కాంగం మూర్ధ్నిశూలం చ హ్యస్థ్నారోఽద్రవజిహ్వతా,
శీతలం కరపాదంచ హ్యగ్నిమాంద్యమరోచకమ్. ౩౮౯
అన్నద్వేషో హ్యజీర్ణత్వం శ్వాసశ్శ్లేష్మా శిరోభ్రమః,
పూర్వపాపానుసారాచ్చ చాతుర్థికసముద్భవే. ౩౯౦
ద్వికాలం సేవయేన్నిత్యం వరాంశం శర్కరాం మధు,
జోగీరసం వైష్ణవం చైవ రసభూపతినామకం. ౩౯౧
చాతుర్థికజ్వరం హన్తి నాత్ర కార్యా విచారణా,

తా. ౪ అహోరాత్రములతిక్రమించి జ్వరమువచ్చుట, అంగశైథిల్యము, మిగుల చలి, తాపము, మూర్ఛ, మిక్కిలిధాతుశోష, శరీరముశుష్కించుట, కపాలముపోటు, త్రేనుపులు, నాలుకద్రవములేకయుండుట, కరపాదశీతలము, అగ్నిమాంద్యము, అరోచకము, అన్నద్వేషము, అజీర్ణము, శ్వాస శ్లేష్మము, తలదిరుగుట, ఇట్టిలక్షణములుగల, చాతుర్థికజ్వరము పూర్వపాపవశమువలన జనించునని యెఱుంగవలయును. లవంగములచూర్ణమునందు శర్కరకలిపి తేనెచేర్చి యీయను పానమునందు, జోగీరసము, వైష్ణవీరసము, రసభూపతి వీటిని సేవింపజేసిన చాతుర్థిక జ్వరముమానును. సందేహముపలదు.

## పంచాహికజ్వరలక్షణము

జ్వరస్యాస్యద్దారుణం శీతం విహాయ దినపంచకమ్. ౩౯౨
దాహో మూర్ఛా శమశ్చైవ శ్వాసశ్శ్లేష్మా హ్యనిద్రతా,
శుష్కాంగం సత్వహీనత్వం శీతలం కంపమారుతౌ. ౩౯౩
శిరోఽతి వేదనాత్యంతమ్ తృష్ణాహిక్కా శిరోభ్రమః,
ఆధ్మానం చాగ్నిమాంద్యంచ హ్యన్నద్వేషో హ్యజీర్ణకమ్. ౩౯౪
శోఫమూత్రాతిసారంచ పూర్వపాపానుసారతః,
పంచాహికజ్వరోత్పత్తౌ మాసం మాసద్వయందదేత్. ౩౯౫
లక్ష్మీనారాయణం, లేహ్యం పంచామృతరసంతథా,
పర్పటీరసనామానం రసభూపతిమేవ చ. ౩౯౬

మహాజోగీరసశ్చైవ పంచాహజ్వరశాన్తయే,

తా. ౫ రాత్రులుగడచినపిదప మిగులచలితోకూడజ్వరము, తాపము, మూర్ఛ, శ్రమ, శ్వాస, కఫము నిద్రలేకపోవుట, శరీరము శుష్కించుట, బలహీనత, శీతలము, వణుకు, వాతోద్రేకము, శిరస్సు నేత్రములు వీటియందునొప్పి, అంతర్దాహము, తలదిరుగుట, కడుపుబ్బుట, అగ్నిమాంద్యము, అన్నద్వేషము, అజీర్ణము, శోఫ, శూల, అతిసారము ఇట్టిలక్షణములుగల పంచాహికజ్వరము, పూర్వపాపవశమువలన జనించునని యెఱుంగవలయును. లక్ష్మీనారాయణలేహ్యము, పంచామృతరసము, పర్పటీరసము, భూపతీరసము, జోగీరసము ఒకమాసము లేక ౨ మాసములుగాని సేవించిన పంచాహిక జ్వరము మానును.

## పక్షాంతజ్వరలక్షణము

పక్షాంతేచ జ్వరశ్శీతం దాహో మోహశ్శిరోవ్యథా. ౩౯౭
మందాగ్నిర్మలబద్ధశ్చ హ్యజీర్ణారుచి కామిలాః,
పాండుశ్శోఫశ్చ శుష్కాంగః నిస్సత్వః కాంతిహీనతా. ౩౯౮
సర్వాంగం పీతవర్ణంచ నఖే నేత్రేచ పీతిమా,
ప్రజాపీడనపాపాచ్చ పక్షాన్తజ్వరసమ్భవః. ౩౯౯
ద్వికాలం చతురో మాసాన్ సుదర్శనరసాయనమ్,
పర్పటీం ధూర్జటిశ్చైవ జోగీరససమాహ్వయం. ౪౦౦
మాక్షీకేనచ సేవేత పక్షాన్తజ్వరశాన్తయే,

తా. ౧౫ దినములుగడిచినపిదప మరల జ్వరము, శీతము, దాహము, మోహము, తలనొప్పి, అగ్నిమాంద్యము, మలబద్ధము, అజీర్ణము, అరుచి, కామిల, పాండువు, వాపు, శరీరము శుష్కించుట, నిస్సత్తువ, కాంతిహీనత, సర్వావయవములయందుపసిమి, గోళ్ళు కన్నులు ఇవిపచ్చగనుండుట, యిట్టిలక్షణములుగల పక్షాంతకజ్వరము ప్రజాపీడనపాపము వలన సంభవించునని యెఱుంగవలయును. సుదర్శనరసాయనము, పర్పటీరసము, ధూర్జటీరసము, జోగీరసము వీటిని తేనెతోటి ౪ మాసములు ౨ కాలములయందు సేవించిన పక్షాంతకజ్వరముమానును.

## మాసాంతజ్వరలక్షణము

మాసాంతేచ జ్వరశ్శీతం దాహస్సన్తాపమూర్ఛితే. ౪౦౧
శిరోభార శ్శిరోభ్రంశ శ్శ్వాసశ్లేష్మాబలాల్పతా,
అజీర్ణారుచివిష్టంభా అన్నద్వేషశ్శిరోభ్రమః. ౪౦౨

అక్షికర్ణే చ శూలంచ పీనసో నేత్రవారిచ,
పూర్వపాపానుసారాచ్చ మాసాంతజ్వరసమ్భవే. ౪౧౩
ద్వికాలం చతురో మాసాః కాకజంఘా కషాయకే,
ధూర్జటీరసమాదద్యాత్పంచామృతరసం తథా. ౪౧౪
మహాజోగీరసశ్చైవ మాసాంత జ్వరశాంతయే,

తా. మాసముగడచినపిదప జ్వరము, చలి, దాహము, సంతాపము, మూర్ఛ, తలనొప్పి, తలప్రేలబడుట, శ్వాస, కఫము, బలహీనత, అజీర్ణము అరుచి, మలబద్ధము, అన్నద్వేషము, తలదిరుగుట, కన్నులు చెవులు వీటియందుశూల, పీనస, నేత్రములు నీరుకారి పుసికట్టుట ఇట్టిలక్షణములుగల మాసాంతజ్వరము పూర్వపాపవశమువలన జనించునని యెఱుంగవలయును. దీనికి నెలుగు (నెలమసంధి) కషాయమున, ధూర్జటీరసము, పంచామృతరసాయనము, జోగీరసము వీటినికలిపి ౪ మాసములకాలము రెండుపూటలయందుసేవించిన మాసాంతకజ్వరముమానును.

## వర్షాంతికజ్వరలక్షణము

వర్షాంతేచ భవేచ్ఛీతం జ్వరో దాహశ్శిరోవ్యథా. ౪౧౫
కర్ణే కపాలే నాసాయాం భృశం సాగరఘోషకః,
శుష్కాంగం సత్వహీనత్వం సంధిషుశూలాతిశోషకౌ. ౪౧౬
అగ్నిమాంద్యమజీర్ణత్వమన్నద్వేషో హ్యరోచకః,
నేత్రం స్రవతి తోయంచ సప్తధాతుషు శోషణమ్. ౪౧౭
హిక్కాశోషశ్రమశ్చైవ జిహ్వావదనతిక్తతా,
ప్రజాపీడనపాపాచ్చ వత్సరజ్వరసంభవే, ౪౧౮
ద్వికాలం పంచమాసాంశ్చ సుదర్శనరసాయనం,
ఉమామాహేశ్వరం సూతం పంచామృతసుపర్పటీం. ౪౧౯
మహారాజమృగాంకంచ జోగీరససమాయుతం,
సేవయేద్బుద్ధిమాంశ్చైవ వర్షాంతజ్వరశాంతయే. ౪౨౦

తా. సంవత్సరముగడచినపిదప మరల చలి, జ్వరము, దాహము, తలనొప్పి, చెవులు, కపాలము ముక్కు వీటియందు సాగరపుధ్వనివంటి ధ్వనిగలుగుట, శరీరము శుష్కించుట, నిస్సత్తువ, కీళ్లయందు శూల మిక్కిలి వాపు ఇవిగలుగుట, అగ్నిమాంద్యము, అజీర్ణము, అన్నద్వేషము, అరుచి, కన్నులయందు నీరుకారుట, సప్తధాతువులు [illegible]ంచుట, హిక్కి [illegible], నోరు నాలుక ఇవి చేదుగనుండుట,

ఇట్టిలక్షణములుగల సంవత్సరజ్వరము ప్రజాపీడనపాపమువలన జనించునని తెలిసికొన వలయును. సుదర్శనరసాయనము, ఉమామహేశ్వరరసము, పంచామృత పర్పటీరసము, మహారాజమృగాంకము, జోగీరసము వీటిని ౫ మాసములు, ౨ కాలములయందు అనుపాన యుక్తముగ సేవింపజేసిన, వర్షాంతరజ్వరముమానును.

యదిదం వైద్యశాస్త్రం సిద్ధాంతం ప్రథమం భిషక్
జ్ఞాత్వా రోగనిస్పత్తిస్థం కుర్యాత్స చికిత్సితం ౪౧౧

తా. ఈవైద్యశాస్త్రసిద్ధాంతమగు రోగనిదానమును ఎఱిగి, వైద్యులయినవారు చికిత్సజేయవలయును.

జ్వరనిదానము సమాప్తము

## వాతజ్వరకషాయములు

అతఃపరం ప్రవక్ష్యామి కషాయాన్భిషగుత్తమాః,
శ్రీఖండశ్చామృతాముస్తా నాగరంచ దురాలభా. ౪౧౨
ఏషాం చతుర్గుణే తోయే సంపక్వః పాదశేషితః,
క్వాథో వాతజ్వరం హన్తి రామేషురివ రావణం. ౪౧౩

తా. ఇటుపిమ్మట జ్వరములకు కషాయయోగములజెప్పెదను. మంచిగంధము, తిప్పతీగ, తుంగముస్తలు, శొంఠి, దూలగొండివేళ్లు ఇవి సమభాగములుగవైచి నాలుగురెట్లు నీళ్లుపోసి నాల్గవభాగము మిగులునట్లుకాచిన. కషాయముఇచ్చిన వాతజ్వరముమానును.

ఉరుబూకః స్థిరాశుంఠీతక్కోలం హంసపాదికా,
ఏషాం చతుర్గుణే తోయే సంపక్వఃపాదశేషితః. ౪౧౪
క్వాథో వాతజ్వర హన్తి రామేషురివ రావణం,

తా. ఆముదపువేళ్లు, కోలపొన్నవేళ్లు, శొంఠి, తక్కోలములు, హంసపాదివేళ్ళు ఇవిసమాంశములుగ నాల్గురెట్లు నీళ్లలోవైచి కషాయముబెట్టి చతుర్భాగావశేషముగదించి యిచ్చిన వాతజ్వరము నివర్తించును.

గుడూచీ పిప్పలీమూల నాగరైః పాచితం శృతం. ౪౧౫
దద్యాద్వాతజ్వరే పూర్ణలింగే సప్తదివాసరాన్,

తా. తిప్పతీగె, మోడి, శొంఠి వీటినికషాయముబెట్టి వాతజ్వరము ప్రకోపముగనున్నపుడు ౭ దివసంబులుఇచ్చిన వాతజ్వరమునివారించును.

గుడూచీ శారిబా ద్రాక్షా శతపుష్పా పునర్నవా. ౪౧౬
సగుడశ్శృత ఏతేషాం వాతజ్వరనివారణః,

తా. తిప్పతీగె, సుగంధపాలవలుపు, ద్రాక్ష, సదాప, తెల్లగలిజేరు ఇవికషాయము పెట్టి ఆకషాయమునందు బెల్లముచేర్చియిచ్చిన, వాతజ్వరముమానును.

ద్రాక్షా గుడూచీ కాశ్మర్యస్త్రాయమాణా సశారిబా. ౪౧౭
పాయ ఏషాం చ నృసస్య వాతజ్వరహరః పరః,

తా. ద్రాక్ష, తిప్పతీగె, గుమ్ముడి, కలుగ్రాసుగ, సుగంధపాలవలుపు, చవ్యము ఇవి కషాయముపెట్టియిచ్చిన వాతజ్వరముమానును.

అమృతానాగరం చైవ ధాన్యకం బిల్వమూలకం. ౪౧౮
ఏతేషాం గుడసంయుక్తః క్వాథో వాతజ్వరం హరేత్,

తా. తిప్పతీగె, శొంఠి, ధనియాలు, మారేడువేళ్ళు ఇవికషాయముపెట్టి ఆకషాయమునందు బెల్లముచేర్చి పుచ్చుకొనిన వాతజ్వరముమానును.

పిప్పలీ శారిబా ద్రాక్షా శతపుష్పా హరేణుకైః. ౪౧౯
కృతః కషాయస్సగుడశ్శీఘ్రం వాతజ్వరాపహః,

తా. పిప్పలి, సుగంధపాలవలుపు, ద్రాక్ష, సదాప, రేణుకలు ఇవికషాయముకాచి ఆకషాయము గుడసహితముగపుచ్చుకొనిన శీఘ్రముగా వాతజ్వరముమానును.

శాలిపర్ణీ బలా ద్రాక్షా గుడూచీ శారిబా తథా. ౪౨౦
ఆసాం క్వాథం పిబేత్కోష్ణం తీవ్రవాతజ్వరచ్ఛిదం,

తా. కోలపొన్నవేళ్ళు, చిట్టాముట్టి, ద్రాక్ష, తిప్పతీగ, సుగంధపాలవలుపు ఇవి కషాయముపెట్టిపుచ్చుకొనిన తీవ్రమగు వాతజ్వరమునశించును.

కాశ్మరీ శారిబా ద్రాక్షా త్రాయమాణామృతాభవః. ౪౨౧
కషాయస్సగుడః పీతో వాతజ్వరవినాశనః,

తా. చల్లగుమ్మడి (గుమ్మడిటేకువేరు), సుగంధపాలవలుపు, ద్రాక్ష, కలుగ్రాసుగ, తిప్పతీగ ఇవికషాయముపెట్టి అందుబెల్లమువైచియిచ్చిన వాతజ్వరములుతొలగును.

ధాతకీ బదరీ క్షుద్రా బలా శుంఠీ హరీతకీ. ౪౨౨
క్వాథ ఆసాం గజం సింహో యథా వాతజ్వరం హరేత్,

తా. ఆరెపువ్వు, రేగువేళ్ళు, వాకుడువేళ్ళు, ముత్తవపులగవేళ్ళు, శొంఠి, కరక్కాయలవలుపు ఇవిసమభాగములుగ కషాయముపెట్టియిచ్చిన, వాతజ్వరములుమానును.

జయంతీ త్రిఫలా కస్యా విష్ణుక్రాంతా చ నాగరం. ౪౨౩
వాతజ్వరం నిహంత్యేషాం క్వాథః పిప్పలికాయుతః,

తా. తక్కలివేళ్ళు, త్రిఫలములు, గూడపాలవేళ్ళు, విష్ణుక్రాంత, శొంఠి ఇవిసమ భాగములుగ కషాయము పెట్టి అందుపిప్పలిచూర్ణముచేర్చియిచ్చిన వాతజ్వరములునశించును.

వటప్రరోహాః కేశాంబుధరో నీలీ జయానిశా. ౪౨౪
శుంఠీవిభీతకశ్చైషాం క్వాథో వాతజ్వరాపహః,

తా. మఱ్ఱియూడలు, కురువేరు, తుంగగడ్డలు, నీలివేరు, తక్కలివేరు, పసుపు శొంఠి, తాడికాయలు ఇవి సమముగవైచి కషాయము పెట్టి పుచ్చుకొనిన వాతజ్వరములునశించును.

రాస్నారగ్వధదేవదారు మధుకద్రాక్షాకణారేణుకైః. ౪౨౫
త్రాయంతికలశీ పునర్నవవచామాంసీశతాహ్వాఘనైః,
కాశ్మర్యాంశుమతీబలా మధురసాధాన్యాకపటోలకైః, ౪౨౬
శుంఠ్యా చ క్వథితం సితామధుయుతం వాతజ్వరఘ్నం పయః,

తా. దుంపరాస్న, రేలచెక్క, దేవదారు, అతిమధురము, ద్రాక్ష, పిప్పలి, రేణుకలు, కాలుగ్రచ్చ, నక్కతోకపొన్న, తెల్లగలిజేరు, వస, జటామాంసి, సదాప, తుంగముస్తెలు, చల్లగుమ్ముడువేరు, చంగలికోష్టు, గూడపాల, చాగనారగడ్డ, ధనియాలు, మఱ్ఱియూడలు, నీలివేళ్లు, శొంఠి ఇవికషాయము పెట్టి అందు తేనె చక్కెరచేర్చి పుచ్చుకొనిన వాతజ్వరముమానును.

## పిత్తజ్వరకషాయములు

ఆరణ్యముద్గజలదకేశాహ్వామృతనాగరం. ౪౨౭
ద్విబలాజీరకం క్వాథం పిబేత్పైత్తజ్వరాపహం,

తా. అడవిపెసర, తుంగముస్తెలు, కురువేరు, తిప్పతీగ, శొంఠి, చిన్నముత్తవపులగ, పెద్దముత్తవపులగ, జీలకఱ్ఱ ఇవిసమాంశములుగవైచి కషాయముగాచి ఇచ్చిన పైత్త్యజ్వరము నశించును.

పర్పటో వాసకస్తిక్తః కైరాతో ధన్వయాసకః. ౪౨౮
ప్రియంగుశ్చ కృతః క్వాథ ఏషాం శర్కరయా యుతః,
పిపాసా దాహపిత్తాస్రయుతం పిత్తజ్వరం జయేత్. ౪౨౯

తా. పర్పాటకము, అడ్డసరము, కటుకరోహిణి, సీమనేలవేము, దురదగొండివేరు, ప్రేంకణపువేరు వీటిని కషాయము పెట్టి అందుశర్కరవైచి పుచ్చుకొనిన దప్పి, తాపము, పిత్తరక్తము వీటితోయుక్తమగు పిత్తజ్వరము నివారించును.

ఏకం పర్పటకం శ్రేష్ఠం సపటోలంచ చందనం,
పిత్తజ్వరహరం శ్రేష్ఠం సనిమ్బోదీచ్య నాగరమ్. ౪౩౦

తా. పర్పాటకముమాత్రమైనను లేక, చేదుపొట్ల, చందనము చేర్చిగాని లేక, వేళయింపలు, కురువేరు, శొంఠి, ఇవియన్నియు చేర్చిగాని కషాయము పెట్టి పుచ్చుకొనిన పిత్తజ్వరము హరించునని మతభేదములుగ వచించెనరు.

పర్పటామృతా ధాత్రీక్వాథః పిత్తజ్వరం హరేత్,
[illegible] నసంశయః. ౪౩౧

తా. పర్పాటకము, తిప్పతీగె ఉసిరికెవలుపు యివికషాయముకాచి అందు శర్కర, తేనె చేర్చి పుచ్చుకొనిన పిత్తజ్వరముమానును.

ఖర్జూరశ్చందన ద్రాక్షా మలకామృతసంయుతః,
తృష్ణాదాహజ్వరం హంతి పైత్తం ఖర్జూరపంచకమ్. ౪౩౨

తా. ఖర్జూరము, చందనము, ద్రాక్ష, ఉసిరికెవలుపు, తిప్పతీగె, వీటిమైదింటిని కషాయముకాచి పుచ్చుకొనిన దప్పి, దాహము వీటితోగూడిన పిత్తజ్వరము మానును.

గుడూచీ కాండమాహృత్య నిఃక్వాథ్యైతజ్జలం పిబేత్,
యష్టి మధుసితాయుక్తం పిత్తజ్వరనివారణం. ౪౩౩

తా. తిప్పతీగెకషాయముకాచి అందు యష్టిమధుకచూర్ణము, చక్కెర యివి చేర్చి పుచ్చుకొనిన పిత్తజ్వరము మానును.

గుడూచ్యుశీరముస్తాభిః కుష్ఠచందననాగరైః,
క్వాథః పిత్తజ్వరం హంతి గరుత్మానివ పన్నగాన్. ౪౩౪

తా. తిప్పతీగ, వట్టివేరు, తుంగముస్తెలు, చెంగల్వకోష్ఠము, చందనము, శొంఠి ఇవి సమాంశములుగ కషాయము పెట్టి పుచ్చుకొనిన పిత్తజ్వరము మానును.

కాకజంఘాచాతిబలావాఖ్యశీరాంబుదనాగరం,
ధాత్రీకుస్తుంబురుశ్చైషాం క్వాథః పైత్తం జ్వరం హరేత్. ౪౩౫

తా. పెలుమసంధి, పెద్దముత్తవపులగ, వట్టివేరు, తుంగముస్తలు, శొంఠి, ఉసిరికెవలుపు, కొతిమెర్లు ఇవికషాయముపెట్టియిచ్చిన పైత్యజ్వరముమానును.

శతావరీ ధాన్యకం యష్టిరాస్నాముస్తా చ కారవీ,
పటోలం నాగరం కేశ్యక్వాథః పైత్తజ్వరాపహః. ౪౩౬

తా. పిల్లితీగెవేరు, ధనియాలు, యష్టిమధుకము, దుంపరాష్ట్ర, తుంగముస్తలు, నల్లజీలకర్ర, చేదుపొట్ల, శొంఠి, కురువేరు ఇవిసమాంశములుగ కషాయముకాచి యిచ్చిన పైత్యజ్వరము మానును.

ఐరేయవనముద్గాఖ్యమమృతాఫలదాంబుభిః,
[illegible] నాగరయష్ట్యాహ్వా క్వాథః పైత్తజ్వరం హరేత్. ౪౩౭

తా. గుంతుకబుడమ, కాడు పెసరు, తిప్పతీగె, జటామాంసి, కురువేరు, శొంఠి, ముత్తపుపులగము, యష్టిమధుకము ఇవి సమాంశములుగ కషాయము కాచి యిచ్చిన పైత్య జ్వరము మానును.

దురాలభాపర్పటకప్రియంగుభూనింబవాసాకటురోహిణీనామ్,
క్వాథం పిబేచ్ఛర్కరయావగాఢంతృష్ణాస్రపైత్తజ్వరదాహయుక్తః.

తా. దూలగొండి, పర్పాటకము, ప్రేంఖణము, నేలవేము, అడ్డసరము, కటుకరోహిణి ఇవి సమాంశములుగవైచి కషాయముపెట్టి శర్కరవైచియిచ్చిన దప్పి, రక్తపిత్తము, జ్వరము, మంట ఇవి నివర్తించును.

అంబుదచందనవారిగుడూచీశారిబనాగరకుష్ఠకునింబైః,
పక్వపిత్తమిదం వినిహన్తిచపిత్తస్థానగతజ్వరమాశుచతోయమ్. ౨౩౯

తా. తుంగముస్తెలు, చందనము, కురువేరు, తిప్పతీగ, సుగంధపాల, శొంఠి, కోష్ఠము, నేలవేము ఇవి సమాంశములుగవైచి కషాయముపెట్టియిచ్చిన పైత్యజ్వరము నివారణమగును.

చందనం శారిబోశీరమిక్షుఖండం శతావరీ,
ముద్గాహ్వ్యేలాశ్రుతంచైషాం పైత్తజ్వరవినాశనమ్. ౨౪౦

తా. చందనము, సుగంధపాల, వట్టివేరు, చెరుకు, పిల్లిగడ్డలు, పచ్చపెసలు, ఏలకులు ఇవి సమాంశములుగవైచి కషాయముపెట్టియిచ్చిన పైత్యజ్వరము నివర్తించును.

ద్రాక్షాపర్పటరాజవృక్షకటుకాముస్తాభయాకాం జలమ్,
మూర్ఛాశోషనిదాఘతృట్ప్రలపనభ్రాంత్యాఢ్యపిత్తజ్వరే. ౨౪౧
దుస్పర్శప్రమహాకిరాతకటుకాసింహాస్యరేణూద్భవః,
క్వాథశ్శర్కరయాన్వితోహరతి తృడ్దాహాస్రపిత్తజ్వరమ్. ౨౪౨

తా. ద్రాక్ష, పర్పాటకము, రేలచెక్క, కటుకరోహిణి, తుంగముస్తలు, కరకపిందెలు వీటిని సమభాగములుగవైచి కషాయముపెట్టియిచ్చిన మూర్ఛ, శోష, శరీరసంతాపము, దప్పి, వదరుట, మనశ్చాంచల్యము ఇట్టిగుణములుగల పిత్తజ్వరముమానును. మఱియు దురదగొండి, అతివస, సీమనేలవేము, కటుకరోహిణి, అడ్డసరము, పర్పాటకము వీటినిసమభాగములుగవైచి కషాయముపెట్టి అందు శర్కరకలిపిపుచ్చుకొనినను రక్తపిత్తజ్వరము సగా మానును.

## శ్లేష్మజ్వరకషాయములు

వాసావచావజ్రవల్లీ వ్యాఘ్రీనాగరరోహిణీ,
స పిప్పలీమధుశ్చైషాం క్వాథశ్శ్లేష్మజ్వరాపహః. ౨౪౩

తా. అడ్డసరపుయాకులు, వస, నల్లేరు, వాకుడువేరు, శొంఠి, కటుకరోహిణి ఇవి కషాయముపెట్టిపిప్పలిచూర్ణమువైచి తేనెచేర్చిపుచ్చుకొనిన కఫజ్వరము మానును.

క్షుద్రాటరూషారాస్నాభిః పంచకోలైశ్శృతం జలం,
మధునా పాయయేచ్ఛూలశ్లేష్మజ్వరవినాశనమ్. ౧౧౧

తా. వాకుడువేరు, అడ్డసరపుయాకులు, సన్నరాష్ట్ర, *పంచకోలములు ఇవి కషాయముపెట్టి తేనెచేర్చియిచ్చిన శూలయుక్తమగు శ్లేష్మజ్వరము నివర్తించును.

నిదిగ్ధికా నాగరకామృతానాం క్వాథం పిబేన్మిశ్రితపిప్పలీకం,
కఫజ్వరారోచకకాసశూలశ్వాసాగ్నిమాంద్యేషుచ పీనసేషు. ౧౧౫

తా. వాకుడువేరు, శొంఠి, తిప్పతీగె వీటినికషాయముపెట్టి పిప్పలిచూర్ణముచేర్చి పుచ్చుకొనిన కఫజ్వరము, అరుచి, కాస, శూల, శ్వాస, అగ్నిమాంద్యము, పీనస వీటిని హరించును.

కుష్ఠమింద్రయవాముర్వా పటోలైర్వాపి సాధితం,
పిబేన్మరిచసంయుక్తం పచూర్ణం శ్లేష్మకజ్వరే. ౧౧౬

తా. గోష్ఠు, కొడిశపాల, చాగ, చేదుపొట్ల ఇవికషాయముకాచి మిరియాల చూర్ణముచేర్చి పుచ్చుకొనిన శ్లేష్మజ్వరము హరించును.

రాజద్రుసోమశివ నింబపటోలమూర్వా
తిక్తాభయాకులినికాద్వయసింహికాభిః. ౧౧౭
క్వాథఃకణామధుయుతః సహిపీనసాఢ్యం
శ్లేష్మజ్వరం శ్వసనకాసయుతం నిహంతి. ౧౧౮

తా. రేలచెక్క, తిప్పతీగె, ఉసిరికవొలుపు, వేపయాకులు, చేదుపొట్ల, చాగ, కటుకరోహిణి, కరక్కాయ, వాకుడువేరు, మానిపసపు, మంచిపసపు, అడ్డసరము వీని కషాయమునందు పిప్పలిచూర్ణము, తేనెచేర్చి పుచ్చుకొనిన పీనస, కాసశ్వాసయుక్తమగు శ్లేష్మజ్వరము హరించును.

నిదిగ్ధికాశృంగరాజః కుండలీకట్ఫలం వచా,
నాగరం దీప్యకం చైషాం క్వాథః శ్లేష్మజ్వరాపహః. ౧౧౯

తా. వాకుడు, గుంటగలగర, తెల్లపుప్పి, కాయఫలము, (కవ్వగుమ్మడు) వస,శొంఠి, ఓమము ఇవి సమాంశములుగ కషాయముకాచియిచ్చిన శ్లేష్మజ్వరములు మానును.

భూనింబనింబపిప్పల్యశ్శటీ శుంఠీ శతావరీ,

---

* పిప్పళ్లు, మోడి, చెవ్యము, చిత్రమూలము, శొంఠి ఇవి పంచకోలములు.

గుడూచీ బృహతీ చైషాం క్వాథో హన్యాత్కఫజ్వరం. ౪౫౦

తా. సీమనేలవేము, వేపబెరడు, పిప్పళ్లు, కచ్చూరములు, శొంఠి, చల్లపిల్లిగడ్డ, తిప్పతీఁగె, చిన్నములక వీనిని కషాయము పెట్టిపుచ్చుకొనిన శ్లేష్మజ్వరము నివర్తించును.

బీజపూరశివాపథ్యా నాగరగ్రంథికైశ్శృతం,
సక్షారంచ పిబేచ్ఛ్లేష్మజ్వరే ద్వాదశవాసరాన్. ౪౫౧

తా. మాదీఫలపువేరు, ఉసిరికపప్పు,కరకకాయ, శొంఠి, మోడి వీనిని కషాయము పెట్టి అందు యవక్షారమువేచి జ్వరముజనించిన పండ్రెండు దినములుసేవించిన, శ్లేష్మజ్వరము నివర్తించును.

పటోలత్రిఫలా తిక్తా సఠీ వాసామృతాభవః,
క్వాథో మధుయుతః పీతో హన్యాత్కఫకృతం జ్వరమ్. ౪౫౨

తా. చేదుపొట్ల. కరకతాండ్రయుసిరికలు, కటుకరోహిణి, కచ్చూరములు, అడ్డసరము, తిప్పతీగె ఇవి కషాయము కాచి అందు తేనెవైచి పుచ్చుకొనిన శ్లేష్మజర్వము నివర్తించును.

కంటకారీ బాణపుంఖీ వాసాఘంటీసునాగరైః,
క్వాథః శ్లేష్మజ్వరం హన్తి పిప్పలీ చూర్ణమిశ్రితః. ౪౫౩

తా. వాకుడువేళ్లు, వెంపలివేళ్లు, అడ్డసరపుఈనెలు, ములుగోరింటవేరు, శొంఠి ఇవి సమాంశములుగ కషాయము కాచి యీకషాయమునందు పిప్పలిచూర్ణము చేర్చి యిచ్చిన శ్లేష్మజ్వరము మానును.

వాతపిత్తజ్వరకషాయములు

త్రిఫలా శాల్మలీరాస్నా రాజవృక్షాటరూషకైః,
శృతమంబు హరేచ్ఛీఘ్రం వాతపిత్తోద్భవం జ్వరం. ౪౫౪

తా. కరక, తాడి, యుసిరికలు, బూరుగబంక, సన్నరాస్నము, రేలగిజరు, అడ్డసరము ఇవి కషాయము బెట్టిఇచ్చినవాతపిత్తజ్వరము శీఘ్రముగ నివర్తించును.

విశ్వామృతాబ్దభూనింబ*పంచమూలసమన్వితః,
శృతః కషాయో హంత్యాశు వాతపిత్తోద్భవం జ్వరమ్. ౪౫౫

తా. అతివస, తిప్పతీగ, తుంగముస్తెలు, నేలవేము, హ్రస్వపంచమూలములు ఇవి సమభాగములుగ కషాయముబెట్టి పుచ్చుకొనిన వాతపిత్తజ్వరముహరించును.

---

* కోలాకుపొన్న, ముయ్యాకుపొన్న, పెద్దములక, వాకుడు, చిరిపల్లేరు ఇవి హ్రస్వపంచమూలములనబడును.

### త్ర్యాహికజ్వరకషాయము

అరణ్యతులసీ ద్రాక్షా శుంఠీ భార్గీ విశాలికా. ౪౮౭
సహదేవీ బలాక్వాథస్త్ర్యాహికం నాశయేల్లఘు,

తా. అడవితులసి ద్రాక్ష, శొంఠి, గంటుభారంగి, పాపరవేరు, సహదేవి, ముత్తవపులగము ఇవి సమాంశములుగ వైచి కషాయమునుబెట్టి పుచ్చుకొనిన త్ర్యాహికజ్వరము శీఘ్రముగ మానును.

### చాతుర్థికజ్వరకషాయము

పటోలచవికా శుంఠీ జీవనీ తులసీ బలా. ౪౮౮
విష్ణుక్రాంతా వరాక్వాథో హరేచ్చాతుర్థికం జ్వరం,

తా. చేదుపొట్ల, చవ్యము, శొంఠి, వెలుమసంధి, తులసి, పెద్దముత్తవపులగము, విష్ణుక్రాంత, పిల్లిపీచర ఇవి సమాంశములుగ కషాయముఁబెట్టి పుచ్చుకొనినచాతుర్థిక జ్వరము మానును.

### పంచాహికజ్వరకషాయము

త్రిబలాజీవనీశుంఠీ వారాహీ శారిబాఽమృతా. ౪౮౯
కటుంభరా హరిద్రాభిః క్వాథః పంచాహికం హరేత్,

తా. పెద్దముత్తవపులగము, చిన్నముత్తవపులగము, నాగముత్తవపులగము, వెలుమసంధి, శొంఠి, నేలతాడిగడ్డలు, సుగంధపాల, తిప్పతీగ, కటుకరోహిణి, పసపు ఇవి సమాంశములుగకషాయముఁబెట్టియిచ్చిన పంచాహికజ్వరముమానును.

### సర్వాహికజ్వరకషాయము

బలాత్రయధ్వాంక్షజంఘానింబభూనింబచిత్రకైః. ౪౯౦
విశ్వవారాహీకాభ్యాశ్చ క్వాథస్సర్వాహికాపహః,

తా. ముత్తవపులగములు, వెలుమసంధి, వేపయినాకులు, నేలవేము, చిత్రమూలము, శొంఠి, నేలతాడిగడ్డలు ఇవి సమభాగములుగవైచికషాయముఁబెట్టి పుచ్చుకొనిన సర్వాహికజ్వరములు నశించును.

### సన్తతాదిజ్వరకషాయము

పటోలేంద్రయవాదారుత్రిఫలాముస్తగోస్తనీ. ౪౯౧
మధుకామృత వాసానాం క్వాథం క్షౌద్రయుతం పిబేత్,
సన్తతే సతతే చైవ ద్వితీయకతృతీయకే. ౪౯౨
చాతుర్థికేవావిషమే దాహపూర్వే నవజ్వరే,

తా. చేదుపొట్ల, కొడిశపాల, దేవదారు, త్రిఫలములు, తుంగగడ్డలు, బ్రాహ్మి, అతిమధురము, తిప్పతీగె, అడ్డసరము వీనిని కషాయముఁబెట్టి తేనెచేర్చియిచ్చిన సన్తతజ్వరము, సతతజ్వరము, ద్వ్యాహికజ్వరము, త్ర్యాహికజ్వరము, చాతుర్థిక జ్వరములను విషమజ్వరములు, దాహపూర్వజ్వరము, తరుణజ్వరము ఇవియన్నియుం నశించును.

## అంతర్గతజ్వరకషాయము

పటోల రోహిణీముస్తాకాకజంఘామహౌషధ. ౭౯౩
విశాలాపర్పటైఃక్వాథో జ్వరమన్తర్గతం హరేత్,

తా. చేదుపొట్ల, కటుకరోహిణి, తుంగముస్తలు, వెలమసంధి, శొంఠి, పాపరవేళ్లు, పర్పాటకము ఇవి కషాయమును బెట్టియిచ్చిన అంతర్గతజ్వరము మానును.

## పురాణజ్వరకషాయము

బ్రాహ్మీమృతా కాకజంఘా సహదేవీ బలాకణా. ౭౯౪
కృతః క్వాథో విశ్వయుక్తః పురాణజ్వరనాశకః,

తా. బ్రాహ్మి, తిప్పతీగ, వెలమసంధి, సహదేవి, పెద్దముత్తవపులగ, పిప్పలి, శొంఠి ఇవి కషాయముకాచి పుచ్చుకొనిన పురాణజ్వరము నివర్తించును.

ఆరణ్యతులసీద్వాంతిజంఘా వ్యాఘ్రీ బలావచా. ౭౯౫
శుంఠీ నిశాద్వయక్వాథః పురాణజ్వరనాశకః,

తా. కుక్కగగ్గెర, వెలమసంధి, వాకుడు, ముత్తవపులగము, వస, శొంఠి, మానిపసపు, మంచిపసపు ఇవి సమాంశములుగఁజేర్చి కషాయముకాచియిచ్చిన పురాణజ్వరము మానును.

## రక్తగతజ్వరకషాయము

పద్మపత్రం చ భూపీలుర్వాజిగంధా చ చిత్రకమ్. ౭౯౬
బలాశుంఠీవచేత్యేషాం క్వాథో రక్తజ్వరాపహః,

తా. తామరరేకులు, నేలగోలుగు, పెన్నేరుగడ్డ, చిత్రమూలము, పెద్దముత్తవపులగ, శొంఠి, వస ఇవి సమభాగములుగ కషాయముకాచి పుచ్చుకొనిన రక్తగతజ్వరము మానును.

## విషమజ్వరకషాయములు

ముస్తామృద్రాక్షామృతా శుంఠీ ధాత్రీ క్వాథస్సమాక్షికః. ౭౯౭
పిప్పలీచూర్ణసంయుక్తో విషమజ్వరనాశకః,

తా. తుంగముస్తలు, చిన్నములకపేరు, తిప్పతీగె, శొంఠి, ఊశిరికపప్పు వీనిని కషాయముకాచి పిప్పలిచూర్ణముచేర్చియిచ్చిన విషమజ్వరమునివర్తించును.

పాఠో కటోలలశునపిచుమందకచిత్రకైః. ౪౯౮
సచవ్యనాగరైః క్వాథో విషమజ్వరనాశకః,

తా. విషబొద్ది, చేదుపొట్ల, వెల్లుల్లి, వేపయాకులు, చిత్రమూలము, చవ్యము, శొంఠి ఇవి సమాంశములుగ కషాయముకాచి పుచ్చుకొనిన విషమజ్వరము మానును.

అర్కచిత్రకవాసాఖ్యా నిర్గుండీ బృహతీ దరీ. ౪౯౯
చవ్యకైః నాగరక్వాథో విషమజ్వరనాశకః,

తా. జిల్లేడువేళ్ళు, చిత్రమూలము, అడ్డసరపుయాకులు, వావిలివేళ్ళు, ములకవేళ్ళు, పెన్నదూలగొండి, చవ్యము, శొంఠి ఇవి సమాంశములుగ కషాయముపెట్టి పుచ్చుకొనిన విషమజ్వరము మానును.

భూనింబశ్చందనం శుంఠీ యష్టీత్యైతైః ప్రసాధితం. ౫౦౦
కషాయం ప్రపిబేన్నిత్యం విషమజ్వరనాశనమ్,

తా. నేలవేము, మంచిగంధము, శొంఠి, యష్టిమధుకము ఇవి సమముగవైచి కషాయముకాచి పుచ్చుకొనిన విషమజ్వరము నివర్తించును.

## శీతజ్వరకషాయము

అశ్వత్థత్వఙ్నాగరోగ్రగంధానిమ్బశలాలికా. ౫౦౧
కాకజంఘా బలాక్వాథశ్శీతజ్వరనివారకః,

తా. రావిచెక్క, శొంఠి, వస, వేపయాకులు, వెలమసంధి, పెద్దముత్తవపులగ ఇవి సమాంశములుగ కషాయముపెట్టియిచ్చిన శీతజ్వరము నివారించును.

విష్ణుకాంత్రా సహాదేవీ శుంఠీ భూనింబశారిబా. ౫౦౨
మధుపిప్పలికాయుక్తః క్వాథశ్శీతజ్వరాపహః,

తా. విష్ణుక్రాంత, సహాదేవి, శొంఠి, నేలవేము, గూడపాలవలుపు ఇవి కషాయముపెట్టి తేనె, పిప్పలిచూర్ణముచేర్చి పుచ్చుకొనిన శీతజ్వరము మానును.

బదరీత్రిబలా శుంఠీ శారిబాముస్తపర్పటైః, ౫౦౩
కాకజంఘాసహాభ్యాంచక్వాథశ్శీతజ్వరం హరేత్,

తా. రేగాకు, పెద్దముత్తవపులగ, చిన్నముత్తవపులగ, నాగముత్తవపులగ, శొంఠి, గూడపాలవలుపు, తుంగముస్తలు, పర్పాటకము, వెలమసంధి, సహాదేవి ఇవి సమాంశములుగ కషాయముపెట్టియిచ్చిన శీతజ్వరము నివర్తించును.

ఆరణ్యతులసీ శుంఠీ విష్ణుక్రాంతాంబుజాఖ్యకైః ౧౦౪
బలయా వరితో యుక్తైః క్వాథశ్శీతజ్వరాపహః,

తా. అరణ్యతులసి, శొంఠి, విష్ణుక్రాంత, తామరతూండ్లు, పెద్దముత్తవపులగ ఇవి సమముగ జేర్చి కషాయము కాచి పిప్పలిచూర్ణము జేర్చి యిచ్చిన శీతజ్వరము మానును.

### దోషహేతుజ్వరకషాయము

వరుణాపథ్యా శాండిల్య కుండలీ సింధువారకైః. ౧౦౫
ద్విస్థిరానాగరైర్యుక్తః క్వాథో దోషజ్వరాపహః,

తా. ఉలిమిడివేరు, చిత్రమూలము, మారేడువేళ్ళు, తెల్లయుప్పివేళ్ళు, వావిలాకు, కోలపొన్న, ముయ్యాకుపొన్న, శొంఠి వీనిని సమముగ కషాయముబెట్టియిచ్చిన దోషహేతుకజ్వరము నివర్తించును.

### అంతర్దాహజ్వరకషాయము

మధుకం జీరకం కేశ్యముశీరం కుష్ఠధాన్యకే. ౧౦౬
శతాహ్వా నాగరంచేతి క్వాథో౽న్తర్దాహనాశనః,

తా. యష్టిమధుకము, జీలకఱ్ఱ, కురువేరు, వట్టివేరు, చెంగల్వకోష్ఠు, ధనియాలు, సదాప, శొంఠి ఇవి సమముగ కషాయముబెట్టియిచ్చిన, అంతర్దాహజ్వరము నివర్తియగును.

పాటలీకుసుమైర్యష్ట్యాః పద్మకోశీరచందనైః,
ధాత్ర్యా కుష్ఠేన చ క్వాథో హ్యంతర్దాహనివారకః. ౧౦౭

తా. కలిగొట్టుపువ్వు, యష్టిమధుకము, పద్మకము, వట్టివేరు, చందనము, ఉసిరికెపప్పు, చంగల్వకోష్ఠు వీనిని సమముగ కషాయముబెట్టి పుచ్చుకొనిన అంతర్దాహజ్వరము మానును.

చూతాశ్వత్థవటప్లక్షజంబూత్వక్పల్లవాదిభిః,
మధుజీరయుతైః క్వాథో హ్యంతర్దాహనివారకః. ౧౦౮

తా. మామిడి, రావి, మఱ్ఱి, జువ్వి, నేరేడు, వీటిచెక్క చిగుళ్ళు మొదలగునవి, యష్టిమధుకము, జీలకఱ్ఱ వీనిని సమముగకషాయము బెట్టి పుచ్చుకొనిన అంతర్దాహజ్వరము నివర్తించును.

### విషమశీతజ్వరకషాయము

చిత్రక ద్విబలాపాఠా నాగరేశ్వరపద్మకైః,
తులస్యావరయా క్వాథో హరేద్విషమశీతలమ్. ౧౦౯

తా. చిత్రమూలను, పెద్దముత్తవపులగ, చిన్నముత్తవపులగ, విషబొద్ది, శొంఠి, తెకేశ్వరివేరు, పద్మకము, తులసి, పిల్లిపీచర ఇవి సమముగ కషాయము పెట్టి పుచ్చుకొనిన విషమశీతజ్వరము నివర్తించును.

సువహానీలినీంద్రాణీ త్రిబలాద్విస్థిరావచా,
విశ్వాపద్మకజః క్వాథో హరేద్విషమశీతలమ్. ॥౧౦

తా. దుంపరాష్ట్ర, నీలివేరు, వావిలియాకు, మూడు ముత్తవపులగములు, కోలపొన్న, ముయ్యాకుపొన్న, వస, శొంఠి, పద్మకము ఇవి సమభాగములుగ జేర్చి కషాయము పెట్టి పుచ్చుకొనిన విషమశీతజ్వరము నివర్తించును.

సర్వదోషజ్వరములకు పంచకోలకషాయము

మాగధీ గ్రంధికం చవ్యం చిత్రకం నాగరంత్వితి,
పంచకోలమయం క్వాథస్సర్వదోషనివారకః. ॥౧౧

తా. పిప్పళ్ళు, మోడి, చవ్యము, చిత్రమూలము, శొంఠి వీనిని సమాంశములుగ కషాయము పెట్టి పుచ్చుకొనిన దోషజ్వరము మానును. ఇదియె పంచకోలకషాయమనంబడును.

అష్టమూలకషాయము

త్రిబలా ద్విస్థిరా బిల్వబృహతీద్వయనాగరైః,
అష్టమూలైః కృతః క్వాథస్సర్వదోషనిబర్హణః. ॥౧౨

తా. మూడుముత్తవపులగములు, కోలపొన్న, ముయ్యాకుపొన్న, మారేడువేరు, పెద్దవాకుడువేరు, ములకవేరు, శొంఠి యివి సమముగ కషాయము కాచి పుచ్చుకొనిన దోషజ్వరము మానును. ఇదియె అష్టమూలకషాయ మనంబడును.

అష్టాదశమూలకషాయము

బృహతీద్వయతర్కారీ బలాపాటలబిల్వకౌ,
శ్రీపర్ణీదుండుకశ్చైవ ద్వే స్థిరే చిత్రకం వరా. ॥౧౩
[illegible] నిర్గుండి కాశిగుర్వరుణాకుండలీద్వయమ్,
ఇత్యష్టాదశమూలానాం క్వాథో దోషవినాశనః. ॥౧౪

తా. చిన్నములక, పెద్దములక, తక్కిలి, ముత్తవపులగ, కలిగొట్టు, మారేడు, పెగ్గుమ్మడు, దుండిలము, కోలపొన్న, ముయ్యాకుపొన్న, చిత్రమూలము, పిల్లిపీచర, జిల్లేడు, వావిలి, మువగ, తెలిమిడి, నల్లదుంప్పి, తెల్లదుంప్పి యీ పదునెనిమిది మూలికలు సమముగ జేర్చి కషాయము పెట్టి పుచ్చుకొనిన దోషజ్వరము మానును.

భూనింబః పర్పటశ్చైవ [illegible] త్రియంగుశ్చిత్రకం జయా,
[illegible]లభార్గీకశ్చైషాం క్వాథో దోషజ్వరాపహః.

తా. నేలవేము, పర్పాటకము, చవ్యము, ప్రేంఖణపుపువ్వు, చిత్రమూలము తిక్కలిపెళ్లు, దూలగొండివేళ్లు, అల్లము ఇవి సమముగ వైచి కషాయము పెట్టి పుచ్చుకొనిన దోషజ్వరములు నివర్తించును.

పటోలః కుండలీ వ్యాఘ్రీ శ్రీపర్ణీ హంసపాదికా,
అర్కశ్శుంఠీపరాచైషాం క్వాథో దోషజ్వరాపహః. ॥౧౫॥

తా. చేదుపొట్ల, తెల్లయుప్పి, వాకుడు, గుమ్ముడు, హంసపాది, జిల్లేడువేరు, సిల్లిపీచర, శొంఠి యివి సమముగ కషాయము పెట్టియిచ్చిన దోషజ్వరములు నివర్తించును.

ముస్తాపర్పటపేరండః ప్రియంగుస్తండులీ వచా,
చిత్రకం నాగరం చైషాం క్వాథస్సర్వజ్వరాపహః. ॥౧౬॥

తా. తుంగముస్తలు, పర్పాటకము, ఆముదపువేరు, ప్రేంఖణపుపువ్వు, చిత్రీవేరు, వస, చిత్రమూలము, శొంఠి ఇవి సమభాగములుగ కషాయము పెట్టియిచ్చిన సర్వజ్వరములు నివర్తించును.

రాజవృక్షఫలం శుంఠీ కాసమర్దాబ్దవాసకాః,
పటోలో ధాన్యకం చైషాం క్వాథస్సర్వజ్వరాపహః. ॥౧౭॥

తా. శొంఠి, కసివిందవేరు, తుంగముస్తలు, అడ్డసరపాకులు, చేదుపొట్ల, ధనియాలు ఇవి సమభాగములుగ కషాయము పెట్టియిచ్చిన సర్వజ్వరములు నివర్తించును.

భూనింబశ్చిత్రకం చవ్యం శరపుంఖ గుడూచికా,
విష్ణుక్రాంతార్ద్రకం చైషాం క్వాథస్సర్వజ్వరాపహః. ॥౧౮॥

తా. నేలవేము, చిత్రమూలము, చవ్యము, ములువెంపలి, తిప్పతీగె, విష్ణుక్రాంతము, అల్లము ఇవి సమముగవైచి కషాయము బెట్టి పుచ్చుకొనిన, సర్వజ్వరములు నివర్తించును.

## సంధ్యాజ్వరకషాయము

కణాభూనింబచక్రాంగీ మూర్వా ధాత్రీపటోలకైః,
విశాలయా నాగరేణ క్వాథస్సంధ్యాజ్వరాపహః. ॥౧౯॥

తా. నేలవేము, పిప్పళ్లు, కటుకరోహిణి, చాగవేరు, ఉసిరికెపువ్వు, చేదుపొట్ల పాపరవేరు, శొంఠి ఇవి సమాంశములుగ కషాయముకాచి పుచ్చుకొనిన సంధ్యాజ్వరము మానును.

## రాత్రిజ్వర కషాయము

విష్ణుక్రాంతా వరా శుంఠీ కాకజంఘాబలాత్రయం,
రోహిణీతిక్తకైరేభిః క్వాథో రాత్రిజ్వరాపహః. ॥౨౦॥

తా. విష్ణుక్రాంతము, పిల్లిపీచరవేరు, శొంఠి, వెలమసంధి, పెద్దముత్తవపులగ, చిన్నముత్తవపులగ, నాగముత్తవపులగ, కటుకరోహిణి ఇవి సమాంశములుగ కషాయముకాచి పుచ్చుకొనిన రాత్రిజ్వరము నివర్తించును.

విశాలా శారిబా కుంతీ సహాదేవీ వరాబలా,
మరిచైస్సంయుతైః క్వాథో హరేచ్ఛీఘ్రం నిశాజ్వరమ్. ౹౹౧౧

తా. పాచరవేరు, గూడసాలవేరు, శొంఠి, సహాదేవివేరు, పిల్లిపీచరవేరు, పెద్దముత్తవపులగము, మిరియాలు ఇవి సమముగ కషాయముకాచి పుచ్చుకొనిన రాత్రిజ్వరము నివర్తించును.

## వాతపిత్తకఫజ్వరములకు - హిరణ్యగర్భరసము

సువర్ణం రజతం తామ్రం ప్రవాళం పారదం సమం,
గంధకం చ మనోఽశ్మాచ తాళకం కటురోహిణీ. ౹౹౧౨
ఏతాని సమభాగాని హ్యజాదుగ్ధేన మర్దయేత్,
దినం పచేద్గజపుటే మూషాస్థః ప్రతిపన్నిభక్. ౹౹౧౩
స్వాంగశీతలముద్ధృత్య మర్దితం మృదుచూర్ణితమ్,
అనుపానవిశేషేణ దద్యాత్స్వల్లద్వయోన్మితం. ౹౹౧౪
వాతపిత్తకఫద్వం ద్వంత్రిదోషోత్థం జ్వరం హరేత్,
హిరణ్యగర్భనామాయం రసశ్రేష్ఠః ప్రకీర్తితః. ౹౹౧౫

తా. సువర్ణభస్మము, వెండిభస్మము, తామ్రభస్మము, ప్రవాళభస్మము, శుద్ధిచేసినరసము, గంధకము, మణిశిల, తాళకము, కటుకరోహిణి ఇవి సమాంశములుగ ఖల్వమునందునిచి మేకపాలతో మర్దించి, మూసయందునిచి చీలమన్నుఇచ్చి ౧ దినము గజపుటమిడి స్వాంగశీతలమునదీసి మరల మృదువుగచూర్ణముచేసి, ౨ వల్లములరెత్తు అనుపానయుక్తముగ సేవించిన వాతపిత్తకఫజ్వరములు, త్రిదోషజ్వరములు వీనిని నివర్తింప చేయును.

## వాతపిత్తకఫజ్వరములకు - శరభేశ్వరరసము

సంశుద్ధం పారదం గంధం వత్సనాభం చ హింగుళమ్,
టంకణం చ సమం మర్ద్యం చిత్రమూలకషాయకే. ౹౹౧౬
సంపచ్య వాలుకాయంత్రే త్ర్యహయామం వజ్రమూషకే,
[illegible]ముద్ధృత్య విచూర్ణ్య [illegible] త్రికటుకద్రవైః, ౹౹౧౭

వాతపిత్తకఫైశ్చోగ్రం జ్వరం హరతి తత్క్షణాత్,
సన్నిపాతం నిహన్త్యాశు రసోవై శరభేశ్వరః. ॥౨౮

తా. శుద్ధిచేసిన రసము, గంధకము, నాభి, ఇంగిలీకము, వెలిగారము ఇవి సమభాగములుగ ఖల్వమునందునిచి చిత్రమూలకషాయముచే మర్దించి వజ్రమూషయందునిచి వాలుకాయంత్రమునందు ౨ యామములువండి స్వాంగశీతలమునదీసి మరలచూర్ణించి గురిగింజప్రమాణము శొంఠి, పిప్పలి, మిరియాలకషాయముతో సేవించిన వాతపిత్తకఫసన్నిపాతమువలనగల్గుజ్వరములు మానును.

### జ్వరములకు నారసింహరసము

అమృతం పారదం గంధం నేపాళం చ సమాంశకం,
అర్కమూలకషాయేణ మర్దయేత్ప్రహరత్రయం. ॥౨౯
డోలాయన్త్రే యామమాత్రం పచేదేనం ప్రయోజయేత్,
గుంజామాత్రం జ్వరం హన్తి నారసింహరసోత్తమః. ॥౩౦

తా. శుద్ధిచేసిన పాదరసము, నాభి, గంధకము, నేపాళము ఇవి సమాంశములుగ చేర్చి ఖల్వమునందునిచి జిల్లేడువేళ్లకషాయముచే ౩ యామములు మర్దించి డోలాయంత్రమున ౧ ఝామువండి స్వాంగశీతలమున దించి మరల మర్దించి గుంజామాత్రము అనుపానయుక్తముగ నిచ్చిన జ్వరములు నివర్తించును.

### జ్వరములకు - గరుడధ్వజరసము

విషసూతాభ్రగంధాని వ్యోషం హింగుళసైంధవే,
లవంగం పిప్పలీమూలం సర్వం తుల్యం విమర్దయేత్. ॥౩౧
దినం హంసపదీద్రావైః కౌక్కుటే పుటకే పచేత్,
చూర్ణీకృతస్తతో దేయో హ్యనుపానవిశేషతః. ॥౩౨
మాషమాత్రం జ్వరం హన్తి రసోయం గరుడధ్వజః,

తా. శుద్ధిచేసిననాభి, శుద్ధిచేసినరసము, అభ్రకభస్మము, శుద్ధిచేసినగంధకము, శొంఠి, పిప్పలి, మిరియాలు, ఇంగిలీకము, సైంధవలవణము, లవంగములు, పిప్పలిమూలము ఇవి సమముగ ఖల్వమునందునిచి హంసపాదియాకురసముచే ౧-దినముమర్దించి కుక్కుటపుటమునవండి స్వాంగశీతలమునదీసి మరల చూర్ణించి మాషప్రమాణము అనుపానయుక్తముగనిచ్చిన జ్వరము నివర్తించును.

### సర్వజ్వరములకు - నారాయణరసము

గంధకం త్రికటుం చాభ్రం రోహిణీం తాళకం సమమ్. ॥౩౩

పంచకోలకషాయేణ మర్దితం దివసద్వయమ్. ॥౩౪
మూషాయాం భూధరే పక్త్వా స్వాంగశీతలముద్ధరేత్,
జమ్బుకాండజపిత్తైశ్చ భావితం దివసద్వయమ్. ॥౩౫
నాగవల్లీరసైర్దద్యాత్సర్వజ్వరహరం పరం,
దోషజ్వరం సన్నిపాతం హన్తి సత్యం న సంశయః. ॥౩౬
నారాయణరసో నామకమలాకథితః పురా,

తా. శుద్ధిచేసినగంధకము, శొంఠి, పిప్పలి, మిరియాలు, శుద్ధిచేసినఅభ్రకము, కటుకరోహిణి, తాళకము ఇవి సమాంశములుగ ఖల్వమునందునిచి పంచకోలకషాయమున ౨ దినములుమర్దించి వజ్రమూషయందునిచి చీలమన్నుఇచ్చిభూధరయంత్రమునవండి స్వాంగశీతలమునదీసి మరల నక్క, మీను వీనిపిత్తములచే ౨ దినములు భావనచేసి, గురిజా మాత్రము తమలపాకులరసముతోనిచ్చిన సకలజ్వరములు, దోషజ్వరములు, సన్నిపాతములు ఇవియన్నియు నివర్తించును.

సర్వజ్వరములకు, వైష్ణవీరసము

హింగుళం వత్సనాభం చ చక్రాంగీం త్రికటుం తథా. ॥౩౭
చిత్రమూలకషాయేణ సమభాగం విమర్దయేత్,
డోలాయన్త్రే యామమాత్రం పచేన్నిత్యాతతః పిబేత్. ॥౩౮
ఆర్ద్రికస్వరసానుపానేన మాషమాత్రం జ్వరాపహామ్,
ద్వంద్వజ్వరం సన్నిపాతం పురాణం విషమజ్వరం. ॥౩౯
నాశయత్యఖిలం ఘోరం సామ్నాయం వైష్ణవీరసః,

తా. శుద్ధిచేసినయింగిలీకము, శుద్ధిచేసినవాభి, కటుకరోహిణి, శొంఠి, పిప్పలి, మిరియాలు ఇవి సమభాగములుగ ఖల్వమునందునిచి చిత్రమూలకషాయముచే నొక యామముమర్దించి మరల వాకషాయమునందే డోలాయంత్రమున నొకయామమువండి, స్వాంగశీతలమునదీసి మాషమాత్రము అల్లపురసముతో సేవించిన ద్వంద్వజ్వరములు, సన్నిపాతములు, పురాణజ్వరములు, విషమజ్వరములు ఇవియన్నియు నివర్తించును.

సర్వజ్వరములకు, లక్ష్మీనారాయణరసము

గంధకం శిఖితుత్థం చ టంకణం తాళకం సమం. ॥౪౦
పునర్నవామూలరసే మర్దితం ప్రహరత్రయమ్,
[illegible]యేద్యామమాత్రం చ డోలాయన్త్రేణ బుద్ధిమాన్. ॥౪౧

గుంజాద్వయం పిబేచ్చానుపానే సర్వజ్వరాపహం,
దోషజ్వరం హరేత్తీవ్రం లక్ష్మీనారాయణో రసః. ౫౪౨

తా. గంధకము, మయిలుతుత్తము, వెలిగారము, తాళకము ఇవి సమభాగములుగ చేర్చి ఖల్వమునందుంచి తెల్లగలిజేరు వేళ్లరసముచే 3 యామములు మర్దించి యారసము నందే డోలాయంత్రమున ౧ యామముపండి, సాంగశీతలమునదీసి ౨ గురిగింజలయెత్తు అనుపానయుక్తముగ సేవించిన సర్వజ్వరములు దోషజ్వరములు ఇవి నివర్తించును.

## సర్వజ్వరములకు, భూతేశ్వరరసము

శుద్ధసూతం విషం గంధం నేపాళం దరదం సమం,
మర్ద్యం వహ్నికషాయేణ డోలాయన్త్రే దినం పచేత్. ౫౪3
సముద్ధృత్యాథ మత్స్యస్య పిత్తే యామం విమర్దయేత్,
స్నుహీక్షీరే విమర్ద్యాథ ద్వియామం మాషమాత్రకః. ౫౪౪
ఆర్ద్రికస్వరసైర్దత్తో జ్వరం హన్తి న సంశయః,
అర్కమూలకషాయేణ సన్నిపాతం నిహన్తి చ. ౫౪౫
దధ్యన్నం దాపయేత్పథ్యం తృషి తక్రం పిబేదను,
భూతేశ్వరరసో నామ్నా భూతేశ్వరవినిర్మితః. ౫౪౬

తా. శుద్ధిచేసినరసము, శుద్ధిచేసినసాభి, గంధకము, నేపాళము, ఇంగిలీకము ఇవి సమాంశములుగగూర్చి ఖల్వమునందునిచి చిత్రమూలకషాయముచేమర్దించి, ఆకషాయమునందే డోలాయంత్రమునపండి సాంగశీతలమునదీసి పిమ్మట చేపచేదుచే నొకయామము మర్దించి మరల బొంతజెముడుపాలచే రెండుయామములు. మర్దించి మాషమాత్రము అల్లపురసముతో సేవించిన సర్వజ్వరములు, జిల్లేడువేళ్ల కషాయముతో సేవించిన సన్నిపాత ములుమానును. పథ్యము పెరుగన్నమిడి దాహమునకు మజ్జిగనియ్యవలయును. ఇయ్యది సాంబమూర్తిచే జెప్పంబడిన భూతేశ్వరరస మనంబడును.

## సర్వజ్వరములకు, త్రిపురాంతకరసము

రసగంధాభ్రకం తుల్యం దినమేకం విమర్దయేత్,
భృంగరాజరసే ఖల్వే వజ్రమూషాన్తరే క్షిప. ౫౪౭
కాక్కుటేవ పుటే పక్త్వా సాంగశీతలముద్ధరేత్,
మత్స్యజకోలజైః పిత్తైస్త్రియామం మర్దయేత్పునః. ౫౪౮
ఆర్ద్రికస్యానుపానేన గుంజామాత్రం పిబేత్తతః,
వాతికం పైత్తికం చైవ శ్లేష్మకం చాహికం జ్వరమ్, ౫౪౯

త్రిదోషద్వంద్వజం హన్తి హ్యనుపానవిశేషతః,
తక్రభక్తం భవేత్పథ్యం తృషార్తే శర్కరాజలమ్. ౫౦
శంభునా కథితః పూర్వం రసోయం త్రిపురాన్తకః,

తా॥ రసము, గంధకము అభ్రకము, ఈ మూడును సమముగ చేర్చి ఖల్వమునందు గుంటగలగరాకురసముచే నొకదినము మర్దించి గుళికలుచేసి ఆరనిచ్చి వజ్రమూషయందునిచి కుక్కుటపుటమిడి, సాంగశీతలమునదీసి చేప, మేక, అడవిపంది వీనిపిత్తములచే మూడు యామములు మర్దించి గుంజామాత్రము, అల్లపురసముతో నిచ్చిన వాతజ్వరము, పిత్తజ్వరము కఫజ్వరము, ఐకాహికాదివిషమజ్వరములు ఇవి మాన్పుటయేగాక, త్రిదోషజ్వరము,ద్వంద్వజ్వరము, ఇవిఅన్నియు అనుపానభేదముచే సేవించిన నివారించును. మరియు మజ్జిగఅన్నము పథ్యమిడి దాహమునకు శర్కరోదకము నివ్వవలయును.

### సర్వజ్వరములకు కాలకంధరరసము

విషం మనశ్శిలాసూతం గంధకం టంకణం కణా. ౫౧
ధూర్తబీజం సమం ఖల్వే దినం హంసపదీరసే,
మర్దితం శోషితం క్షిప్త్వా శరావేషుపుటే పచేత్. ౫౨
ఆరణ్యకోత్పలశతైస్సాంగశీతలముద్ధరేత్,
స్నుహీక్షీరేణ సమ్మర్ద్య మత్స్యపిత్తేన భావయేత్. ౫౩
గుంజామాత్రం ప్రదాతవ్యః సర్వజ్వరహరః పరమ్,
అనుపానవిశేషేణ దత్తో దోషజ్వరం హరేత్. ౫౪
పథ్యం దేయం సుశాల్యన్నం ముద్గసూపేన సంయుతమ్,
తృషి శీతజలం దేయమిక్షుకాండాని భక్షయేత్. ౫౫
హరిణా కథితః పూర్వం రసోయం కాలకంధరః,

తా॥ నాభి, మణిశిల, రసము, గంధకము, వెలిగారము, పిప్పళ్లు, ఉమ్మెత్తవిత్తులు, ఇవి సమభాగములుగ చేర్చి ఖల్వమునందునిచి హంసపాదియాకురసముచేమర్దించి ఎండనిచ్చి మూకుడుయందునిచి పైనమూకుడునుంచి చీలమన్ను ఇచ్చి నూరుఅడవిపిడకలచేపుటమిడి సాంగశీతలమునదీసి జెముడుపాలతో నొకయామము మర్దనజేసి పిదప చేపపిత్తముచే భావనజేసి గుంజామాత్రము అనుపానభేదముచేనిచ్చిన సర్వజ్వరములు నశించుటయేగాక ననుపానవిశేషముచే నిచ్చిన దోషజ్వరములుకూడ శమించును. ఇందుకు పథ్యము పెసర [illegible] శాల్యన్నము, దాహమునకు శీతోదకము చెరుకుముక్కలు చీకిని నివ్వవలయును.

### సర్వజ్వరములకు శాంభవీరసము

శుద్ధపారద గంధౌ ద్వౌ టంకణం నాగరాభయే. ౫౫౬
ఏరండకస్త్రిబీజాని గౌరీపాషాణకం సమమ్,
మర్ద్యం జంబీరనీరేణ ఖల్వమధ్యే దినత్రయం. ౫౫౭
శరావే దినమేకం చ పుటే కుక్కుటకే పచేత్,
స్వాంగశీతలముద్ధృత్య దశాంశం మరిచం క్షిపేత్. ౫౫౮
మరిచార్ధం విషం క్షిప్త్వా మర్ద్య మేరణ్డతైలతః,
గుంజామాత్రం ప్రదాతవ్యం సర్వజ్వరహరం పరం. ౫౫౯
దధ్యన్నం దాపయేత్పథ్యం తృషార్తే నారికేళజం,
పార్వతీనిర్మితః పూర్వం నామ్నాయం శాంభవీరసః. ౫౬౦

తా. శుద్ధిచేసినపాదరసము, గంధకము, వెలిగారము, శొంఠి, కరక్కాయలు, ఆముదపువిత్తులు, నేపాళములు, గౌరీపాషాణము ఇవి సమాంశములుగ ఖల్వమునందు చేర్చి నిమ్మపండ్లరసముచే మూడుదినములు మర్దించి మూకుడ్లయందునిచి చీలమన్ను ఇచ్చి నొకదినము కుక్కుటపుటమిడి, స్వాంగశీతలమునదీసి, ఔషధమునకు పదియవపాలు మిరియములు, మిరియములలో సగభాగము నాభిచేర్చి ఆముదముతో మర్దించి గుంజామాత్రము అనుపానసహితముగనిచ్చిన సర్వజ్వరములు నివర్తించును. పెరుగన్నము పథ్యమిడిదాహమునకు నారికేళోదకము నివ్వవలయును. ఇయ్యది పార్వతీదేవిచే నిర్మింపబడినశాంభవీరసమనంబడును.

### సర్వజ్వరములకు భద్రకాళీరసము

శుద్ధసూతం విషం చాభ్రం త్రికటుం గంధటంకణే,
ధూర్తబీజం సైంధవం చ తుల్యం తుల్యం విచూర్ణయేత్. ౫౬౧
వజ్రమూషాగతం పాచ్యం వాలుకాయంత్రసంజ్ఞకే,
ద్వియామాన్తే సముద్ధృత్య మత్స్యపిత్తేన భావితమ్. ౫౬౨
మాషమాత్రం చానుపానై ర్భక్షయే దేహ దోషజాన్,
సర్వజ్వరాన్హరేచ్ఛ్రేష్ఠో భద్రకాళీరసోత్తమః. ౫౬౩

తా. శుద్ధిచేసినరసము, నాభి, అభ్రకము, శొంఠి, పిప్పలి, మిరియాలు, గంధకము, వెలిగారము, నల్లయుమ్మెత్తవిత్తులు, సైంధవలవణము ఇవిసమముగచేర్చిచూర్ణించి, వజ్రమూషయందునిచి వాలుకాయంత్రమునరెండుజాములువండి స్వాంగశీతలమునదీసి చేప

పిత్తమున భావనచేసి మాషమాత్రము అనుపానవిశేషముగనిచ్చిన దోషయుక్తములగు సర్వ జ్వరములు నూనును.

### సర్వజ్వరములకు భువనేశ్వరరసము

గౌరీపాషాణమభ్రం చ విషం మణిశిలాం రసమ్,
దన్తిబీజం సమం ఖల్వే మర్దయేద్దివసత్రయం. ౨౬౪
కారవేల్లచ్ఛదరసైః పుటే కుక్కుటకే పచేత్,
ఉద్ధృత్య చూర్ణయేత్ఖల్వే ద్వియామం చ భిషగ్వరః. ౨౬౫
గుంజామాత్రం శృంగిబేరరసైర్వా కటుకద్రవైః,
పిబేత్సర్వజ్వరం హన్తి రసోయం భువనేశ్వరః. ౨౬౬

తా. గౌరీపాషాణము, అభ్రకము, వత్సనాభి, మణిశిల, *రసము, నేపాళములు ఇవి సమముగ ఖల్వమునందునిచి కాకరాకుపసరుచే మూడుదినములు ఖణ్ణిగామర్దించి కుక్కుట పుటమిడి సాంగశీతలమునదీసి పిదపఖల్వలమునందువైచి రెండు యామములు మర్దించి గుంజామాత్రము అల్లపురసమునందుగాని లేక శొంఠి పిప్పలి మిరియాలకషాయము నందుగాని యిచ్చిన సర్వజ్వరములుమానును.

### సర్వజ్వరములకు ఉమామహేశ్వరరసము

సంశుద్ధరసభస్మాభ్రం సమం ఖల్వే విమర్దయేత్,
కాకజంఘాకషాయేణ దినమేకం నిరంతరం. ౨౬౭
డోలాయన్త్రే యామయుగ్మం పాచ్యం తీవ్రాగ్నినా తతః,
శిఖికుక్కుటపిత్తాభ్యాం మర్దయేద్యామయుగ్మకమ్. ౨౬౮
ఆర్ద్రికస్య ద్రవైర్దద్యాన్మాషమాత్రం జ్వరాపహామ్,
తక్రభక్తం భవేత్పథ్యం వృంతాకఫలసంయుతమ్. ౨౬౯
ఉమామహేశ్వరో నామ రసోయం శ్రేష్ఠఉచ్యతే,

తా. పరిశుద్ధమైనరసభస్మము, అభ్రకము ఈరెండును సమముగ ఖల్వమునందునిచి ౧ దినము వెలమసంధికషాయముచే మర్దించి డోలాయంత్రమున ౨ యామములు తీవ్రాగ్నినిపండి, సాంగశీతలమునదీసి నెమలి, కోడి వీని పిత్తములచే ౨ యామములుభావన చేసి మాషమాత్రము అల్లపురసముతోనిచ్చిన సర్వజ్వరములు మానును. ఇందుకు పథ్యము వంకాయ మజ్జిగసహితముగ అన్నంబిడవలయును.

---

* రసమనగానిచ్చట రసభస్మమనిభావముకాని లేక రసకర్పూరముగానైనను వాడవలెను.

### ఉగ్రజ్వరమునకు పితామహరసము

పారదం వత్సనాభం చ హింగుళం కటురోహిణీ. ౫౨౦
తామ్రభూతిమయోభస్మతాళకం చ సమం క్షిపేత్,
అర్కమూలకషాయేణ మర్దితం వటకీకృతం. ౫౨౧
కూపికాయాం వినిక్షిప్య విలింపేద్వస్త్రమృత్తికాం,
త్రియామం వాలుకాయంత్రే పచేన్మృద్వగ్నినా భిషక్. ౫౨౨
గుంజామాత్రః ప్రదత్తశ్చేదత్యుగ్రం నాశయేజ్జ్వరం,
పితామహరసోనామ సర్వదోషనికృంతనః. ౫౨౩

తా. రసభస్మము, నాభి, ఇంగిలీకము, కటుకరోహిణి, తామ్రభస్మము, ఉక్కుభస్మము, తాళకము ఇవి సమాంశములుగ ఖల్వమునందునిచి జిల్లేడువేళ్లకషాయమున మెత్తగ నూరి గుళికలుచేసి గాజుకుప్పెయందునిచి చీలమన్నుఇచ్చి వాలుకాయంత్రమున మృద్వగ్నిచే 3 యామములువండి స్వాంగశీతలమునదీసి గుంజామాత్రము (అనుపాన విశేషముగ)నిచ్చిన సర్వజ్వరములు నివర్తించును.

### సర్వజ్వరములకుభారతీరసము

వచాపారదగంధాభ్ర వత్సనాభం సమంసమం,
ముండీద్రవే దినం మర్ద్యం మూషాయాం భూధరే పుటే. ౫౨౪
పక్వాచటకపిత్తేన భావయేద్దివసద్వయమ్,
అనుపానవిశేషేణ దత్తో గుంజాప్రమాణతః, ౫౨౫
సర్వజ్వరాన్నిహంత్యేవ సామ్నాయం భారతీరసః,

తా. వస, రసభస్మము, గంధకము, అభ్రకము, నాభి ఇవి సమాంశములుగగూర్చి బోడతరపుఆకురసమున నొకదినముమర్దించి వజ్రమూషయందునిచి భూపుటంబిడి ఊరపిచ్చుకచేదున రెండుదినములుభావనజేసి గుంజాప్రమాణము అనుపానయుక్తముగ సేవించిన సర్వజ్వరములు నివర్తించును.

### సర్వజ్వరములకు కల్యాణరసము

తాళకం గంధకం చైవ శంఖభస్మ సమంసమమ్. ౫౨౬
మర్ద్యం జంబీరనీరేణ డోలాయన్త్రై దినం పచేత్,
తన్నిత్వా చూర్ణితం కృత్వా దద్యాద్వల్లద్వయం హితమ్. ౫౨౭
అనుపానం విశేషేణ సర్వజ్వరహరం పరం,
కల్యాణరసనామాయం బ్రహ్మణా నిర్మితః పురా. ౫౨౮

తా. తాళకము, గంధకము, శంఖభస్మము ఇవి సమాంశములుగ చేర్చి నిమ్మపండ్ల రసమున మర్దించి డోలాయంత్రమున ౧ దినము వండి, స్వాంగశీతలమున దీసి, చూర్ణము చేసి ౧-గురిగింజలంత అనుపానవిశేషమున ఇచ్చిన సర్వజ్వరములు నివర్తించును.

## విషమజ్వరములకు భార్గవీరసము

రసం గంధక నేపాళం సమం ఖల్వే విమర్దయేత్,
అశ్వత్థవల్కలద్రావైర్డోలాయంత్రేణ పాచయేత్. ౫౭౯
యామమాత్రం తతో నీత్వా చైకగుంజా ప్రమాణకం,
సితాకణాయుతం ఖాదేద్విషమజ్వరనాశకమ్. ౫౮౦
సర్వజ్వరం క్షణాద్ధన్తి నామ్నాయం భార్గవీరసః,

తా. రసము, గంధకము, నేపాళములు ఇవి సమాంశములుగ ఖల్వమునందునిచి రావిచెక్క కషాయముచే మర్దించి ఆకషాయమునందే డోలాయంత్రమున ౧ యామము వండి స్వాంగశీతలమున దీసి గుంజామాత్రము పంచదార, పిప్పలిచూర్ణము గలయనుపానమునందు సేవించిన విషమజ్వరములు సర్వజ్వరములు, క్షణమాత్రములో నివర్తించును.

## దోషజ్వరములకు రసేంద్రరసము

శుద్ధసూతఞ్చాభ్రభస్మ మృతతామ్రం తథా విషమ్. ౫౮౧
గంధకఞ్చ సమం పిష్ట్వా వ్యాఘ్రమూలకషాయకే,
మూషాస్థం వాలుకాయన్త్రే దినం మందాగ్నినా పచేత్. ౫౮౨
తతశ్చూర్ణీకృతం మాషమాత్రం యుక్తానుపానతః,
ఖాదేద్దోషజ్వరం హన్తి సన్నిపాతనికృన్తనః. ౫౮౩
రసేంద్రరసనామాయం శంభునా పరికీర్తితః,

తా. శుద్ధరసము, అభ్రకభస్మము, తామ్రభస్మము, శుద్ధిచేసిననాభి, శుద్ధగంధకము ఇవి సమాంశములుగ చేర్చి తెల్లజిల్లేడువేర్లకషాయముచే మర్దించి మూషయందునిచి వాలుకాయన్త్రమున ౧ దినము మందాగ్నిచే వండి స్వాంగశీతలమున దీసి మెత్తగ చూర్ణించి మాషమాత్రము యుక్తమైన అనుపానముతో సేవించిన దోషజ్వరములు సన్నిపాతజ్వరములు మానును. ఇయ్యది ఈశ్వరునిచే నిర్మింపబడిన రసేంద్రరసమనబడును.

## దోషజ్వరములకు విశ్వంభరరసము

శుద్ధసూతం చాభ్రభస్మహింగుళం విష తాళకమ్. ౫౮౪
సర్వం తుల్యం ఖల్వమధ్యే మర్దయేద్దివసద్వయం,
మాంసపాదీకషాయేణ కాకమాచీకషాయకే పచేత్. ౫౮౫

చూర్ణీకృత్య పచేదేవం పునః కుక్కుటసంజ్ఞకే,
కూర్మవారాహతిమిజైః పిత్తైస్త్రిదినభావితః, ౫౮౬
మాషమాత్రం దదేదేనమనుపానవిశేషతః,
త్రిదోషసన్నిపాతోత్థమత్యుగ్రం నాశయేజ్జ్వరమ్. ౫౮౭
ఇచ్ఛానుసారపథ్యాశీ త్విక్షుఖండాని భక్షయేత్,
తృష్ణాయాం నారికేళాంభః పిబేదమ్బుసశ్కరమ్. ౫౮౮
విష్ణునా కథితః పూర్వం విశ్వంభరరసోత్తమః,

తా. శుద్ధిచేసినరసము, అభ్రకము, ఇంగిలీకము, నాభి, తాళకము ఇవి సమాంశములుగచేర్చి ఖల్వమునం దునిచి హంసపాదిఆకుకషాయమున ౨ దినములుమర్దించి ౧ కుక్కుటపుటంబిడి సాంగశీతలమునదీసి నూరి మరల కుక్కుటపుటంబిడి సాంగశీతలమున దీసి తాబేలు, పంది, మీనము వీని చేదున 3 దినములు భావనజేసి మాషమాత్రము అనుపానవిశేషముగనిచ్చిన త్రిదోషసన్నిపాతమువలనగలిగిన తీవ్రజ్వరములు నివర్తించును. ఇచ్ఛాపథ్యంబిడి చెరుకు ఖండములు, దాహమునకు నారికేళోదకము, శర్కరోదకము వీనిని నివ్వవలయును. ఇదియ శ్రీవిష్ణుమూర్తిచే వచింపబడిన విశ్వంభరరసమని దెలియ వలయును.

అర్ధనారీశ్వరరసము

శుద్ధసూతం విషం వంగం హింగుళం చ సమాంశకమ్. ౫౮౯
శ్వేతదూర్వారసే ఖల్వే మర్దయేద్ఘటికాత్రయమ్,
శ్వేతదూర్వారసైః ప్రస్థే డోలాయంత్రే దినం పచేత్. ౫౯౦
డోలాయంత్రరసే క్షిప్తే పశ్చాదౌషధం మర్దయేత్పునః,
యత్కర్ణే దీయతే హ్యేష తత్పార్శ్వే జ్వర నాశనః. ౫౯౧
అర్ధనారీశ్వరో నామ శంభునా పరికీర్తితః,

తా. శుద్ధిచేసినరసము, నాభి, వంగభస్మము, ఇంగిలీకము ఇవి సమాంశములుగ ఖల్వమునందువైచి తెల్లగరికెరసముచే 3 ఘడియలుమర్దించి ఆరసమునందే డోలాయంత్రమున ౧ దినమువండి డోలాయన్త్రమున మిగిలినరసముచే మరల ఔషధమునుమర్దించి యేచెవియందు దీయౌషధమువైచిన నాపార్శ్వమందుజ్వరము విడుచును. ఇది శంభునిచే చెప్పబడిన యర్ధనారీశ్వరరసమనబడును.

అజీర్ణజ్వరములకు - హుతాశనరసము

కుష్ఠం గంధం విషం వ్యోషం త్రిఫలాపారదం స[illegible]ం. ౫౯౨

భృంగాంబునా మర్దయేచ్చ ముద్గమానవటీకృతా,
అజీర్ణశ్వాసకాసఘ్నా దీపనీ రుచివర్ధినీ. శ్లో 3
హుతాశనరసో నామ జ్వరాణాం చ వినాశకః.

తా. చెంగల్వకోష్ఠు, గంధకము, నాభి, శొంఠి, పిప్పళ్లు, మిరియాలు, కరక, తాడి, ఉశిరికెలు, రసము, ఇవియన్నియు సమములుగ గుంటగలగరాకురసముచే మర్దించి పెసల గింజప్రమాణముమాత్రలుచేసి సేవించిన అజీర్ణము, జ్వరము, శ్వాస, కాస వీనిని శమింపజేయుటయే గాక అగ్నిదీపనము, రుచి వీనిని సగాగలుగంజేయును.

## శీతజ్వరములకు - రామబాణరసము

పారదం చ పలం తుత్థం గంధకం సమభాగకం. శ్లో ౪
ఉన్మత్తదళసారేణ మర్దయేత్ప్రహరద్వయం,
ముద్గమాత్రం తు వటుకం గోక్షీరేణ పిబేత్త్ర్యహం. శ్లో ౫
రామబాణరసో నామ శీతజ్వరనివారణః,

తా. శుద్ధరసము, చమూభస్మము, శుద్ధమైనమైలుతుత్థము, శుద్ధగంధకము ఇవి సమభాగములుగ ఖల్వమునచేర్చి ఉమ్మెత్తఆకురసముచే ౨ యామములు మర్దించి పెసరగింజలంత మాత్రలుచేసి ఆవుపాలతో 3 దినములుపుచ్చుకొనిన శీతజ్వరము నివర్తించును.

## శీతజ్వరములకు - ఏకమూర్తిరసము

శుద్ధం మూషకపాషాణం మాతులుంగే విపాచితం. శ్లో ౬
యామమాత్రం సముద్ధృత్య సూక్ష్మచూర్ణాని కారయేత్,
సితాయాంయవమాత్రం చ దద్యాద్వా నిర్భవేద్ధ్రువం. శ్లో ౭
శీతజ్వరం హరేచ్ఛీఘ్రం హ్యేకమూర్తిరసాహ్వయః,

తా. శుద్ధిచేసినయెలుకపాషాణము లేసెయందు ౧ యామముపండి సాంగశీతలమునదీసి సూక్ష్మముగ చూర్ణించి యవలంతమాత్రలుచేసి పంచదారతో సేవించిన వాంతియగుటయు, పిదప శీతజ్వరము నివర్తించును.

## ద్విమూర్తిరసము

నేపాళం మూషపాషాణం మాతులుంగే విపాచితమ్, శ్లో ౮
చూర్ణితం ద్వియవం దద్యాచ్ఛీతజ్వరవినాశకః,
ద్విమూర్తిరసన్నామాయం విష్ణునా పరికీర్తితః. శ్లో ౯

తా. శుద్ధనేపాళములు, శుద్ధిచేసినయుల్లిపాషాణము ఇవి సమాంశములుగ జేర్చి తేనెయందుడికించి మరలచూర్ణించి ౨ యవగింజలంత * (ఆవుపాలతో సేవించినను లేక వెల్లుల్లి, త్రికటుకషాయము వీనితోనైన) సేవించిన శీతజ్వరము మానును.

## త్రిమూర్తిరసము

ద్వితుత్థం మూషపాషాణం మాక్షికాస్త్రే విపాచితం,
కారవేల్లిపత్రరసే తుల్యం తుల్యం విమర్దయేత్. ౬౦౦
డోలాయన్త్రే విపాచ్యాథ యామాన్త్రేచ సముద్ధరేత్,
తతో ధుత్తూరజైర్ద్రవ్యం గుంజామాత్రం ప్రదాపయేత్. ౬౦౧
గవ్యక్షీరానుపానేన శీతజ్వరనివారణః,
శంభునా కథితః పూర్వం నామ్నా త్రైమూర్తికో రసః. ౬౦౨

తా. శుద్ధమైనమైలుతుత్థము, శుద్ధమైనపాలతుత్థము తేనెలోనుడికించిన శుద్ధమగు నుల్లిపాషాణము ఇవి సమభాగములుగావైచి కాకరాకురసముచే మర్దించి డోలాయంత్రమున ౧ యామునముదుండి సాంగశీతలమునదీసి మరల నుమ్మెత్తఆకురసమునమర్దించి గురిగింజ ప్రమాణము ఆవుపాలతోనిచ్చిన శీతజ్వరము నివర్తించును.

## శీతజ్వరములకు - చండభానురసము

ఏకభాగం కర్పరంచ ద్విభాగం శుద్ధతాళకం,
చతుర్భాగం శిలాక్షారం కుమారీద్రవమర్దితం. ౬౦౩
వజ్రమూషాగతం పక్త్వా దినం కౌక్కుటకే పుటే,
గుంజాద్వయం ప్రదాతవ్యం జీరకస్యానుపానతః. ౬౦౪
చండభానురసో నామ శీతజ్వరనివారణః,

తా. శుద్ధమైనపాలతుత్థము ౧ భాగము, శుద్ధిచేసినతాళకము ౨ భాగములు, రాసున్నము ౪ భాగములు ఇవి ఖల్వమునందునిచి కలుబందరసముచే మర్దించి వజ్రమూషయందునిచి ౧ కుక్కుటపుటమిడి సాంగశీతలమునదీసి ౨ గురిగింజలంత జీలకఱ్ఱ యనుపానమునందు కలిపిసేవించిన శీతజ్వరము నివారించును. (పథ్యము పెసరగంజి యివ్వవలయును.

## సూర్యపావకరసము

త్రిపాషాణం ద్వితుత్థం చ నేపాళం తాళకం సమం. ౬౦౫

---

* ఈయనుపానములు టీకాకారునివలన నూహించి వ్రాయబడినవి. అనుగుణములని తోచెడిని పంచదార అనుపానమేయుక్తము.

మర్దయేం ధత్తూరక ద్రావైః కుక్కుటీపుటపాచితం,
సాంగశీతలముద్ధృత్య కోలపిత్తేన భావయేత్, ౨౦౬
గుంజామాత్రం ప్రదాతవ్యం శీతజ్వరనివారకం,
సూర్యపావకనామాయమీశ్వరేణ ప్రకల్పితః. ౨౦౭

తా. శుద్ధిచేయబడినఉల్లిపాషాణము, గౌరీపాషాణము, దొడ్డిపాషాణము, మైలతుత్థము, పాలతుత్థము, నేపాళములు, తాళకము ఇవి సమభాగములుగ ఖల్వమునందునిచి ఉమ్మెత్తఆకురసముచే మర్దించి కుక్కుటపుటమిడి సాంగశీతలమునదీసి మరల అడవిపంది పిత్తముచే భావనజేసి గుంజామాత్రము అనుపానయుక్తముగ సేవించిన శీతజ్వరము శమించును.

## శీతగజాంకుశము

ఏకభాగం శుద్ధరసం ద్విభాగం వత్సనాభకం,
శిఖితుత్థం త్రిభాగం చ చతుర్భాగాశ్చ కర్పూరిం. ౨౦౮
సమ్మర్ద్యోన్మత్తజద్రావైర్దోలాయన్త్రేణ పాచయేత్,
తస్మిత్వా చూర్ణితం కృత్వా గుంజామాత్రం ప్రదాపయేత్. ౨౦౯
శీతజ్వరం నిహంత్యాశు రసశ్శీతగజాంకుశః,

తా. *శుద్ధిచేసినపాదరసము ౧ భాగము, శుద్ధిచేసిననాభి ౨ భాగములు, శుద్ధిచేసిన మైలతుత్థము ౩ భాగములు, కర్పూరి ౪ భాగములు ఇవి ఖల్వమునందునిచి ఉమ్మెత్తఆకురసమున మర్దించి డోలాయంత్రమునందువండి సాంగశీతలమునదించి మరల చూర్ణించి గుంజామాత్రము అనుపానసహితముగ సేవించిన, శీతజ్వరము నివర్తించును.

## శీతభంజనరసము

ద్వితుత్థం మరిచం సూతమ్మాషపాషాణనాగరే. ౨౧౦
మర్దయేత్కారవేల్లస్య రసైః కౌక్కుటకే పుటేత్,
మత్స్యపిత్తే భావయిత్వా గుంజామాత్రం ప్రదాపయేత్. ౨౧౧
శర్కరాసంయుతం హ్యేష క్షణాచ్ఛీతజ్వరం హరేత్,
హరేణ కథితః పూర్వం నామ్నాయం శీతభంజనః. ౨౧౨

తా. శుద్ధిచేసినమైలతుత్థము, పాలతుత్థము, మిరియాలు, రసభస్మము, ఉల్లిపాషాణము, శొంఠి ఇవి సమాంశములుగ ఖల్వమునందునిచి కాకరాకురసముచే మర్దించి కుక్కుట

* రసభస్మము [illegible] [illegible].

పుటమిడి సాంగశీతలమున దీసి మరల చేపచేదుచే భావనజేసి గుంజామాత్రము శర్కరాను పానమునందు సేవించిన శీతజ్వరము హరించును.

### అహిక, అస్థిగత, శీతజ్వరములకు, పంచమూర్తిరసము

నేపాళం మూషపాషాణం ద్వితుత్థం తాళకం సమమ్,
గృహకన్యారసే మర్ద్యం ద్వియామంచ ప్రయత్నతః. ౬౧౩
డోలాయన్త్రే పచేద్యామం తస్మిన్ త్వాత్స్యపిత్తకే,
భావితం చణమాత్రంచ దద్యాచ్ఛుద్ధానుపానతః. ౬౧౪
ఆహికాస్థిగతం శీతం జ్వరం హన్తి న సంశయః,
పంచమూర్తిరసోనామ ప్రాణినాంహితకారకః. ౬౧౫

తా. శుద్ధిచేసిననేపాళములు, ఉల్లిపాషాణము, మైలతుత్థము, పాలతుత్థము, తాళకము ఇవి సమాంశములుగజేర్చి ఖల్వమునందునిచి కలబందరసముచే ౨ యామములు మర్దించి డోలాయంత్రమున ౧ జామువండి సాంగశీతలమునదీసి చేపచేదుచే భావనజేసి శెనగగింజలంత ఆవుపాలతోనిచ్చిన ఆహికజ్వరములు, అస్థిగతజ్వరములు, శీతజ్వరములు ఇవి నివర్తించును.

### ఆహికజ్వరములకు, మహాజ్వరాంకుశరసము

శుద్ధసూతం విషం గంధం ధూర్తబీజం త్రిభిస్సమమ్,
చతుర్ణాం వ్యోషం ద్విగుణం వ్యోషం మర్దయేత్ఖల్లమధ్యకే. ౬౧౬
జమ్బీరకస్య ద్రావేణ హ్యార్ద్రకస్య రసైస్తథా,
మహాజ్వరాంకుశో నామ జ్వరాణాం నాశకః పరః. ౬౧౭
ఏకాహికం ద్వ్యాహికంచ త్ర్యాహికంచ చతుర్థకం,
విషమంచ త్రిదోషోత్థం హన్తి సద్యో న సంశయః. ౬౧౮
మహాజ్వరాంకుశోఽయం శ్రీవిష్ణునా కథితః పురా,

తా. శుద్ధిచేసినపాదరసము ౧ భాగము, శుద్ధిచేసినవత్సనాభి ౧ భాగము, గంధకము ౧ భాగము, ఉమ్మెత్తవిత్తులు 3 భాగములు, శొంఠి, పిప్పలి, మిరియాలు ౧౨ భాగములు ఇవియన్నియు ఖల్వమునందుంచి నిమ్మపండ్లరసము అల్లపురసము వీనిచే మర్దించి (౨ గురిగింజలంత) సేవించిన ఏకాహికము, ద్వ్యాహికము, త్ర్యాహికము, చాతుర్థికము, విషమము, త్రిదోషములవలనబుట్టినజ్వరము ఇవియన్నియుం నివర్తించును.

### ఆహికాస్థిగతజ్వరములకు, నవసాధరసము

విషంవిషం ద్వితుత్థంచ రసం రక్తశిలావచా, ౬౧౯

తాళకం గంధకం తుల్యం మర్దయేల్లశునద్రవే,
డోలాయన్త్రే దినం పక్త్వా భావయేచ్ఛర్కరాపి త్తకే. ౬౨౦
గుంజామాత్రం ప్రదత్తోయమజాక్షీరానుపానతః,
ఆహ్నికాస్థిగం దోషశీతజ్వరం హరేత్ జ్వరమ్. ౬౨౧
క్షీరాన్నం శర్కరాయుక్తం భోజయేద్ఘృతసంయుతం,
తృషి శీతజలం పేయం నారికేళోదకం తు వా. ౬౨౨
ప్రాణినాం హితకారోయం నవనాథరసోత్తమః,

తా. నాభి, ఉల్లిపాషాణము, మయూరతుత్థము, పాతతుత్థము, శుద్ధరసము, దొడ్డిపాషాణము, వస, తాళకము, గంధకము ఇవి సమాంశములుగ వెల్లుల్లిరసముచే మర్దించి డోలాయంత్రమున ౧ దినముండి సాంగశీతలమునదీసి సక్కరచేదుచే భావనజేసి గుంజామాత్రము మేకపాలతో సేవించిన ఆహ్నిక, అస్థిగత, దోష, శీతజ్వరములు మానును. శర్కరక్షీరఘృతయుక్తమగు అన్నము భుజించి దాహమునకు శీతోదకము, నారికేళోదకము పుచ్చుకొనవలయును.

## అష్టవిధజ్వరములకు, అఘోరాస్త్రరసము

విషతాళశిలానాశ్చ గౌరిపాషాణతస్సమాః. ౬౨౩
సూతభూతేస్త్రయో భాగా నిర్గుండీ తులసీద్రవైః,
పృథక్పృథక్ఖల్లమధ్యే మర్దయేద్ద్విదినం తతః. ౬౨౪
తిలప్రమాణవటికాశ్ఛాయా శుష్కాశ్చ కారయేత్,
జ్వరానష్టౌ సన్నిపాతాంస్త్రయోదశ నివారయేత్. ౬౨౫
అనుపానవిశేషేణ హ్యఘోరాస్త్రం చ నామతః,

తా. ఉల్లిపాషాణము, తాళకము, మణిశిల, గౌరీపాషాణము ప్రతిది ఒక్కొక్కభాగము, రసభస్మము మూడుభాగములు ఇవి ఖల్వమునవైచి వావిలి, తులసి వీనియాకు రసములచే ప్రత్యేకముకొక్కదినముమర్దించి తిలప్రమాణము వటుకములుజేసి నీడను యెండించి అనుపానవిశేషయుక్తముగనిచ్చిన త్రయోదశసన్నిపాతములు, అష్టవిధజ్వరములు ఇవి యున్నియు నివర్తించును.

## అష్టజ్వరములకు చంద్రహాసరసము

ద్విభాగం పారదం దద్యాత్త్రిభాగం శుద్ధగంధకమ్. ౬౨౬
దరదం తు ద్విభాగంచ చతుర్భాగంతు టంకణం,

అమృతంతు ద్విభాగంచ శిలాఖ్యాపి ద్విభాగికామ్. ౬౨౭
సురాష్టారం చతుర్భాగం వ్యోషం షోడశభాగకం,
లవంగై లాజాతికో శాన్యప్రమాద్ద్విత్రిద్విభాగకాః. ౬౨౮
దన్తిబీజం ద్విభాగఞ్చ జంబీరఫలవారిణా,
భృంగరాజస్య నిర్గుణ్డ్యా నాగవల్ల్యార్ద్రకేణచ. ౬౨౯
త్రిఫలాయారసేనాపి మర్దయిత్వా చతుర్ఘటీః,
ప్రత్యేకం మార్దవే జాతే హ్యనుపానవిశేషతః. ౬౩౦
జ్వరమష్టవిధం హన్తి సన్నిపాతాం త్రయోదశ,
మాషమాత్రప్రయోగేణ చంద్రహాసరసోత్తమః. ౬౩౧

తా. శుద్ధిచేసినపాదరసము ౨ భాగములు, శుద్ధిచేసిన అమరశిలగంధకము ౬ భాగములు, ఇంగిలీకము ౨ భాగములు, వెలిగారము ౪ భాగములు, నాభి ౨ భాగములు, మణిశిల ౨ భాగములు, సురాకారము ౪ భాగములు, శొంఠి, పిప్పలి, మిరియాలు ౧౬ భాగములు, లవంగాలు ౨ భాగములు, ఏలకులు ౩ భాగములు, జాజికాయ ౨ భాగములు నేపాళపువిత్తులు ౨ భాగములు ఇవియన్నియు శుద్ధిచేసి ఖల్వమునందునించి నిమ్మపండ్లరసము, గుంటగలజరాకు, వావిలాకు, తమలపాకులు అల్లము, కరకతాడియుశిరికెలు వీనిరసముచే ప్రత్యేకప్రత్యేకము ౪ ఘడియలు మర్దించి మాషమాత్రము వటకములుజేసి నీడనుయెండించి అనుపానవిశేషసహితముగనిచ్చిన అష్టవిధజ్వరములు త్రయోదశ సన్నిపాతములు ఇవి మానును.

### దోషజ్వరములకు విషామృతరసము.

నిర్విషం సూతగంధం చ ప్రత్యేకంచ పలంపలమ్,
దన్తిబీజం ద్విపలికం ద్విపలం తాళకం తథా. ౬౩౨
నారికేళాంబునా ఖల్వే మర్దయేత్త్రిదినం భిషక్,
గుంజామాత్రా వటీ దేయా దోషజ్వరవినాశనీ. ౬౩౩
నేత్రాంజనేషూపయోజ్యో విషామృతరసో హ్యయం.

తా. శుద్ధమైన రసము, గంధకము ఇవిప్రత్యేకమొకపలము, నేపాళములు రెండుపలములు, తాళకము ౨ పలములు ఇవియన్నియు ఖల్వమునందునించి టెంకాయనీళ్లచే మూడుదినములుమర్దించి గుంజామాత్రము అనుపానయుక్తముగ పుచ్చుకొనిన దోషజ్వరములు నివర్తించుటయేగాక, నేత్రములయందు అంజనమునకు నుపయోగించునని తెలియవలయును.

## సద్యోజ్వరాంకుశము

రసంచ నాగం వంగంచ సమాంశం మేళయేత్తథా. ౬౩౪
అమృతంచాపి సదృశం మర్దయేదుష్ణవారిణా,
కటుత్రయేణ దాతవ్యం గుంజామాత్రం భిషగ్వరైః. ౬౩౫
సద్యోజ్వరాంకుశో నామ సద్యోజ్వరవినాశకః.

తా. రససిందూరము, నాగభస్మము, వంగభస్మము, నాభి ఇవి సమముగ చేర్చి ఖల్వమునందునిచి వేడినీళ్లచేమర్దించి కటుత్రయానుపానముచే గుంజామాత్రము సేవించిన సద్యోజ్వరములు నశించును.

## సర్వజ్వరములకు భేదీజ్వరాంకుశము

పారదం హింగుళం నాభం ప్రత్యేకం నిష్కసమ్మితం. ౬౩౬
ద్వినిష్కం గంధకం చైవ టంకణం చ ద్వినిష్కకం,
మరిచం పంచనిష్కం స్యాత్ షణ్ణిష్కం దన్తిబీజకమ్. ౬౩౭
సింహికాఫలజద్రావైస్సంమర్ద్య శ్లక్ష్ణతాం నయేత్,
మాషమాత్రాం వటీం కృత్వా ఛాయాశుష్కాం చకారయేత్.
ఆర్ద్రికద్రవయుక్తాం వా జ్వరే జీర్ణే ప్రయోజయేత్,
సర్వజ్వరహరశ్చైవ నామ్నా భేదీజ్వరాంకుశః. ౬౩౮

తా. పాదరసము, ఇంగిలీకము, నాభి ఇవి ప్రత్యేకమొకనిష్కము, గంధకము రెండునిష్కములు, వెలిగారము రెండునిష్కములు, మిరియాలు అయిదు నిష్కములు, నేపాళములు ఆఱునిష్కములు, వీనిని ఖల్వమునందునిచి ములకపండ్లరసముచే మెత్తగ మర్దించి మాషమాత్రము వటికలుచేసి నీడనుఎండించి సర్వజ్వరములయందును జ్వరము జీర్ణించినతరువాత నల్లమురసముతో నిచ్చిన మలదోషము నివర్తించి జ్వరములు మానును.

## నవజ్వరములకు జ్వరధూమకేతురసము

అహ్నాత్సమం సూతసముద్రఫేనహింగూలగంధం పరిమర్ద్య యామం,
నవజ్వరే వల్లయుగం త్రిఘస్రమార్ద్రాంభసాయం జ్వరధూమకేతుః.

తా. పాదరసము, గంధకము, ఇంగిలీకము, సముద్రఫేనము ఇవియన్నియు సమభాగములుగ ఖల్వమునందునిచి (అల్లపురసముచే) నొకయామముమర్దించి రెండు వల్లముల ప్రమాణము అల్లపురసమునందు మూడుదినములుసేవించిన నవజ్వరములు మానును.

## నవజ్వరాంకుశరసము

శుద్ధరసం బలిం టంకణమామ్రమణం చ విమర్దితం మీనభపైశ్చ పిత్తైః,

దినత్రయం వల్లయుగం ప్రదద్యాద్వ్రంతాకతక్రోధనమత్ర పథ్యం.
నవజ్వరేభాంకుశనామధేయః క్షణేన ఘర్మోద్గమమాతనోతి,

తా. రసము, గంధకము, వెలిగారము, మిరియాలు వీనిని సమముగ చేపచేదుచే భావనచేసి మూడుదినములు రెండుపల్లముల ప్రమాణము నిచ్చిన జ్వరమునునశింపంచేసి చెమటనుగలుగంజేయును. పథ్యము, పంకాయి, మజ్జిగ అన్నమునిడవలయును.

వాతజ్వరమునకు పిప్పల్యాదిచూర్ణము

తుల్యాంశం మర్దయేత్ఖల్వే పిప్పలీ హింగుళం విషమ్. ౧౮౨
ద్విగుంజం మధునా దేయం వాతజ్వరవినాశనమ్,

తా. పిప్పలి, ఇంగిలీకము, నాభి ఇవి సమాంశములుగ ఖల్వమునమర్దించి ౨ గురిగింజలంత తేనెతోనిచ్చిన వాతజ్వరము నివర్తించును.

ద్రాక్షాదిచూర్ణము

ద్రాక్షాదురాలభాపథ్యా పట్టికాస్సమచూర్ణితాః. ౧౮౩
ఏతాగుడాన్వితానూనం నాశయంత్యనిలజ్వరమ్,

తా. ద్రాక్ష, దూలగొండి, కరకపింజెలు, పోకలు ఇవి సమభాగములుగ చూర్ణముచేసి బెల్లముచేర్చి పుచ్చుకొనిన వాతజ్వరము నివర్తించును.

కఫజ్వరములకు కలింగాది చూర్ణము

కళింగరోహిణీ నిశాకటుత్రికేభకేసరం. ౧౮౪
విచూర్ణితం కఫజ్వరం నిహన్తి కోష్ణవారిణా,

తా. కొడిశపాల, కటుకరోహిణి, పసపు, త్రికటుకములు, నాగకేసరములు ఇవి సమముగచూర్ణముచేసి కొంచెముష్ణముగనుండు ఉదకముతో సేవించిన కఫజ్వరము మానును.

కఫజ్వరములకు త్రిఫలాదిచూర్ణము

లిహ్యా జ్జ్వరార్తస్త్రిఫలాం పిప్పలీంచ సమాక్షికామ్. ౧౮౫
కాసే శ్వాసే చ కాసేచ సర్పిషావా సుఖీభవేత్,

తా. కరక, తాండ్ర, ఉసిరికలు, పిప్పళ్లు వీనిని సమముగచూర్ణముచేసి తేనెతో సేవించిన కఫజ్వరము మానుటయేగాక తేనె, నెయ్యి వీనిలో దేనితోనైన కాస, శ్వాస ఇవి నివర్తించును.

కఫజ్వరాదులకు కట్ఫలాదిచూర్ణము

కట్ఫలం పౌష్కరం శృంగీ యవానీకారవీ తథా. ౧౮౬
కటుత్రయంచ సర్వాణి సమభాగాని చూర్ణయేత్,

ఆర్ద్రికస్వరసైర్లిహ్యాన్మధునా వా కఫజ్వరీ. ౖ౧౦
కాసశ్వాసారుచిచ్ఛర్దిశ్లేష్మానిలనివృత్తయే,

తా. కాయఫలము, పుష్కరమూలము, కర్కాటకశృంగి, ఓమము, నల్ల జీలకఱ్ఱ శొంఠి, పిప్పలి, మిరియాలు ఇవి సమభాగములుగ చూర్ణముచేసి అల్లపురసము లేక తేనె వీనితో సేవించిన కఫజ్వరము, కాస, శ్వాస, అరుచి, వాంతి శ్లేష్మవాతము వీనిని నివర్తింపం జేయును.

### కఫపిత్తజ్వరమునకు, కటుకీచూర్ణము

సశర్కరామక్షమాత్రాం కటుకీం చోష్ణవారిణా. ౖ౧౧
పీత్వా జ్వరం జయేచ్ఛీఘ్రం పిత్తశ్లేష్మసముద్భవమ్,

తా. అక్షమాత్రము కటుకరోహిణీచూర్ణమున శర్కరచేర్చి యుష్ణోదకముతో సేవించిన కఫపిత్తజన్యమగు జ్వరమునివర్తించును.

### విషమజ్వరమునకు భూనింబాదిచూర్ణము

భూనింబపథ్యాఘనకంటకారీత్రాయన్తికానాగరయాసతిక్తాః. ౖ౧౨
వాట్యాలకచ్చూరకణాపటోల తిక్తేంద్రజలగ్రంథి కపర్పటాశ్చ,
ఏభిఃకృతః షోడశభిశ్చచూర్ణో జ్వరానశేషాన్విషమాన్నిహన్తి.

తా. నేలవేము, కరకపిందెలు, తుంగముస్తలు, వాకుడు, కలుగ్రాసుగ, శొంఠి, దూలగొండి, కటుకరోహిణి, చిట్టాముదపువేరు, గచ్చూరములు, పిప్పళ్లు, చేదుపొట్ల, ములకవేళ్లు, కురువేరు, పిప్పలిమూలము, పర్పాటకము వీనిని సమభాగములుగ చూర్ణముచేసి పుచ్చుకొనిన సమస్తవిషమజ్వరములు నివర్తించును.

### విషమజ్వరములకు మరిచచూర్ణము

పీతో మరిచచూర్ణేన తులసీపత్రజో రసః,
ద్రోణపుష్పభవో వాపి నిహన్తి విషమజ్వరాన్. ౖ౧౩

తా. తులసిఆకురసమునందు, మిరియాలచూర్ణముచేర్చిగాని లేక తుమ్మిపూలరసమునందు మిరియాలచూర్ణముచేర్చిగాని సేవించిన విషమజ్వరములుమానును.

### విషమజ్వరములకు జీరకగుడము

జీరకం గుడసంయుక్తం విషమజ్వరనాశనమ్,
అగ్నిమాంద్యం జయేచ్ఛీతవాతరోగహరం పరమ్. ౖ౧౪

తా. జీలకఱ్ఱ బెల్లముతో చేర్చి భక్షించిన విషమజ్వరము, అగ్నిమాంద్యము, శీతవాతరోగము ఇవి నశించును.

ఏకాహికాదిజ్వరములకు నింబాదిచూర్ణము

నిమ్బచ్ఛదోదశపలస్త్ర్యూషణస్య పలత్రయం,
త్రిపలం త్రిఫలాయాశ్చ త్రిపలం లవణత్రయమ్. ౬౫౬
ద్వౌ క్షారౌ ద్విపలౌ చైవ యవానాః పలపంచకమ్,
సర్వైరేభిః కృతం చూర్ణం ప్రత్యూషే భక్షయేన్నరః. ౬౫౭
ఏకాహికం ద్వ్యాహికంచ తథా త్రిదివసజ్వరం,
చాతుర్థికం మహాఘోరం శమయేత్సంతతజ్వరమ్. ౬౫౮

తా. వేపపట్ట ౧౦ పలములు, శొంఠి, పిప్పలి, మిరియాలు 3 పలములు, కరకతాడియుసిరికలు 3 పలములు, లవణములు 3 పలములు, ద్విక్షారములు ౨ పలములు, ఓమము ౫ పలములు ఇవియన్నియుచేర్చి చూర్ణముచేసి ప్రాతఃకాలము నందు భక్షించిన ఏకాహికజ్వరము, ద్వ్యాహికజ్వరము, త్ర్యాహికజ్వరము, చాతుర్థిక జ్వరము ఇవియన్నియు నశించును.

విషమజ్వరాగ్నిమాంద్యాదులకు భృంగరాజచూర్ణము

సర్వాంగం భృంగరాజస్య ఛాయాశుష్కం విచూర్ణయేత్,
తత్సమం త్రిఫలాచూర్ణం సర్వతుల్యాం సితాం క్షిపేత్. ౬౫౯
ఏకీకృతం చైకపలం భక్షయేద్విషమజ్వరం,
అగ్నిమాంద్యంచ విడ్బంధం పాండుతాం హరతిద్రుతమ్. ౬౬౦

తా. గుంటగలగరను సమూలముగ నీడనుయెండించి చూర్ణముచేసి ఆచూర్ణమునకు సమము కరక, తాడి, ఉసిరికలచూర్ణముచేర్చి యీచూర్ణమునకు సమము శర్కరచేర్చి కలిపి (అనుపానయుక్తముగ) ౧ పలముభక్షించిన విషమజ్వరము, అగ్నిమాంద్యము, మల బద్ధము పాండువు, ఇవిమానును.

విషమజ్వరమునకు దీప్యాదిచూర్ణము

దీప్యాభయారామఠవహ్ని విశ్వక్షారద్వయాజీరకయుగ్మకృష్ణాః,
ఫలత్రయం సైంధవమిత్యమీషాం కృతోహిచూర్ణో విషమజ్వరఘ్నః.

తా. ఓమము, కరక్కాయలు, ఇంగువ, చిత్రమూలము, శొంఠి, యవక్షారము, సర్జక్షారము, నల్లజీలకఱ్ఱ, మంచిజీలకఱ్ఱ, పిప్పలి, కరక, తాడి, ఉసిరికలు, సైంధవలవణము ఇవియన్నియుచూర్ణముచేసి సేవించిన విషమజ్వరము నివర్తించును.

శీతజ్వరమునకు, గోజిహ్వాకాదికల్కము

గోజిహ్వాకాజయామూలం పిష్ట్వా తండులవారిణా,

పీతం శీతజ్వరం హన్తి పాఠాద్భిర్మరిచేనచ. ౬౬౨

తా. ఎద్దునాలుకచెట్టువేరు, తక్కలివేరు, బియ్యముకడిగిన నీళ్లతో నూరి సేవించి నను లేక అగలశొంఠికషాయమున మిరియాలచూర్ణము చేర్చి సేవించినను శీతజ్వరము నివర్తించును.

## జీరకాదిచూర్ణము

జీరకం లశునం వ్యోషం పాఠాం పిష్ట్వోష్ణవారిణా,
శీతజ్వరస్యాగమనే పిబేద్గుడయుతేన చ. ౬౬౩

తా. జీలకఱ్ఱ, వెల్లుల్లి, శొంఠి, పిప్పలి, మిరియాలు, అగలుశొంఠి ఇవియన్నియు ఉష్ణోదకముచే నూరి జ్వరాదియందే గుడయుక్తముగ పుచ్చుకొనిన శీతజ్వరము నివర్తించును.

## భూతభైరవచూర్ణము

తాళకం శుక్తికాచూర్ణం తుల్యం తత్రో భవాంపి,
నవమాంశం తు తుత్థం స్యాన్మర్దయేత్కన్యకాద్రవైః. ౬౬౪

తత్తు సంశుష్కముష్టాలైర్వాన్యైర్గజపుటే పచేత్,
శీతం తత్పేషయేచ్చూర్ణం గుంజామాత్రం సితాయుతం. ౬౬౫

ప్రభాతే భక్షయేత్తేన యాతి శీతజ్వరః క్షయం,
హన్తిర్భవతి కస్యాపి కస్యాపి న భవత్యపి. ౬౬౬

ఏకేన దివసేనైవ హన్తి శీతజ్వరం పరం,
మధ్యాహ్నసమయే పథ్యం భక్తం శిఖరిణీం తథా. ౬౬౭

తా. తాళకము, ముత్యపుచిప్పచూర్ణము ఇవిరెండు సమముగ చేర్చి వీనికి తొమ్మిదవభాగము మయిలతుత్థముకలిపి ఖల్వమునందునిచి కలబందరసానమర్దించి ఎండించి మూషయందునిచి ఏరుపిడకలచే గజపుటమిడి స్వాంగశీతలమునదీసి చూర్ణము చేసి గుంజామాత్రము శర్కరచేర్చి ప్రాతఃకాలమున సేవించిన శీతజ్వరమునశించును, ముక్కునుండి నెత్తురుపుచ్చుకొనిన కొందరికి వాంతియగును; ఒకానొకరికి రాకపోవును. ఒకదినమునకు శీతజ్వరము నివారించును. మధ్యాహ్నమున అన్నము రసాలయును పెరుగుతో చేయబడిన వ్యంజనము నీయవలయును.

## పథ్యాదిచూర్ణము

పథ్యాత్రికత్రయపాచూర్ణం కర్షమాత్రం గుడేనచ,
[illegible]ం నాశయత్యాశు పక్షిణం విషమజ్వరమ్. ౬౬౮

తా. కరక్కాయలు, కొడిశపాల ఇవి సమముగ చూర్ణముచేసి కర్షమాత్రము గుడ సహితముగ సేవించిన విషమ శీతజ్వరము నివర్తించును.

—॥ తాలీసాదిచూర్ణము ॥—

తాలీసం మరిచం శుంఠీ పిప్పలీవంశరోచనమ్,
ఏకద్విత్రిచతుఃపంచకర్షైర్భాగాన్ప్రకల్పయేత్. ౬౧౯
ఏలాత్వచోస్తు కర్షార్థం ప్రత్యేకం భాగమావహేత్,
ద్వాత్రింశత్కర్షతులితా ప్రదేయా శర్కరా బుధైః. ౬౨౦
తాలీసాద్యమిదం చూర్ణం రోచనం పాచనం స్మృతమ్,
కాసశ్వాసజ్వరహరం ఛర్ద్యతీసారనాశనమ్. ౬౨౧
శోషాధ్మానహరం ప్లీహగ్రహణీపాండురోగజిత్,
పక్త్వా వా శర్కరాం చూర్ణం క్షిపేత్స్యా గుటికా మతా. ౬౨౨

తా. తాలీసపత్రి ౧ భాగము, మిరియాలు ౨ భాగములు, శొంఠి ౩ భాగములు, పిప్పలి ౪ భాగములు, తవక్షీరి ౫ భాగములుచేర్చి ఏలకులు, లవంగపట్ట యీరెండును అరఅర భాగముచేర్చి చూర్ణముచేసి ౩౨ భాగములు శర్కరచేర్చి సేవించిన రుచి, అగ్నిదీప్తి వీటిని గలుగంజేయుటయేగాక కాస, శ్వాస, జ్వరము, వాంతి, అతిసారము, శోష, కడుపుబ్బుట, ప్లీహ, గ్రహణి, పాండురోగము వీనిని నశింపజేయును. ఇందు పంచదారపాకముపట్టి యందులో మిగిలినవస్తువులచూర్ణమును జేర్చి వటుకలు చేయవచ్చును. ఇది తాలీసాదివటుకలు.

—॥ త్రిఫలాదిచూర్ణము ॥—

కాసశ్వాసజ్వరహరా పిప్పలీ త్రిఫలాయుతా,
చూర్ణితా మధునా లీఢా భేదినీ చాగ్నిబోధినీ. ౬౨౩

తా. పిప్పళ్లు, త్రిఫలములు ఇవి సమముగ చూర్ణముచేసి తేనెతో సేవించిన భేది, అగ్నిదీప్తి వీనినిగలుగంజేయుటయేగాక కాస, శ్వాస, జ్వరము వీనిని నశింపంజేయును.

—॥ లవంగాదిచూర్ణము ॥—

లవంగజాతీఫలపిప్పలీనాం భాగం ప్రకల్ప్యాక్షసమానమేషాం,
పలద్వయం వై మరిచస్య దేయం పలాని చత్వారి మహౌషధస్య.
సితాం సమాంచూర్ణమిదం ప్రదద్యాద్రోగానిమాన్నాశుబలాన్నిహన్తి,
కాసజ్వరారోచక మేహగుల్మశ్వాసాగ్నిమాంద్యగ్రహణీప్రదోషాన్.

తా. లవంగములు, జాజీఫలము, పిప్పలి వీనిని ప్రత్యేకము కర్షమెత్తుచూర్ణించి మిరియాలచూర్ణము ౨ పలములు, శొంఠిచూర్ణము ౪ పలములు, ఈచూర్ణమునకు సమముగ శర్కరసేవించిన ప్రబలమగు కాస, జ్వరము, అరుచి, మేహములు, గుల్మములు, శ్వాస, అగ్నిమాంద్యము, గ్రహణిదోషము వీనిని నివర్తింపంజేయును.

దారుణజ్వరములకు, ధాన్యాదిచూర్ణము

ధాన్యం లవంగం చ మహౌషధంచ
కోష్ణాంబుపీతం తరుణజ్వరఘ్నమ్,
ఏభిశ్శృతం హన్తి తథాగ్నిమాంద్యం
శ్వాసాద్యజీర్ణం విషమం చ వాతమ్. ౬౭౬

తా. ధనియాలు, లవంగములు, శొంఠి వీనిని సమభాగములుగ చూర్ణించి, ఆచూర్ణమును కొంచెముష్ణముగనుండునుదకముచే సేవించిన తరుణజ్వరమునివర్తించును. లేక వీనినికషాయముకాచిపుచ్చుకొనిన అగ్నిమాంద్యము, శ్వాస, అజీర్ణము, విషమవాతము ఇవి నశించును.

గోరోచనాదిచూర్ణము

గోరోచనా చ మరిచం రాస్నా కుష్ఠం చ పిప్పలీ,
ఉష్ణోదకేన పీతా శ్చేత్సర్వజ్వరవినాశకాః. ౬౭౭

తా. గోరోచనము, మిరియాలు, సన్నరాస్న, కోష్ఠము, పిప్పలి ఇవి సమముగ చూర్ణించి ఉష్ణోదకముతోటిసేవించిన సర్వజ్వరములు మానును.

సర్వజ్వరములకు, సితోపలాదిచూర్ణము

సితోపలా షోడశస్యాదష్టౌ స్యాద్వంశరోచనా,
పిప్పలీ స్యాచ్చతుఃకర్షా హ్యేలా స్యాచ్చ ద్వికర్షికా. ౬౭౮
ఏకకర్షస్త్వచః కార్యం చూర్ణయేత్సర్వమేకతః,
సితోపలాదికం చూర్ణం మధుసర్పిర్యుతం లిహేత్. ౬౭౯
కాసశ్వాసక్షయహరం హస్తపాదాంగదాహజిత్,
మందాగ్నిం సుప్తజిహ్వాత్వం పార్శ్వశూల మరోచకం. ౬౮౦
జ్వరమూర్ధ్వగతం రక్తం పిత్తమాశు వ్యపోహతి,

తా. కలకండ ౧౬ కర్షములు, వెదురుప్పు, ౮ కర్షములు, పిప్పళ్లు ౪ కర్షములు, ఏలకులు, ౨ కర్షములు, లవంగపట్ట, ౧ కర్షము, ఇవియన్నియుజేర్చిచూర్ణించి తేనె,

నెయ్యి వీటితో సేవించిన, కాస, శ్వాస, క్షయ, హస్తసులు పోగొట్టును. శరీరము కృశిం మందుట, అగ్నిమాంద్యము, సుప్తజిహ్వాత్వము, పార్శ్వశూలాల, అరుచి, జ్వరము, ఊర్ధ్వ గతరక్త పిత్తము వీనిని శీఘ్రముగ నశింపజేయును.

అష్టవిధజ్వరములకు భార్గ్యాదిచూర్ణము

భార్గీ కర్కటశృంగీచ చవ్యం తాళీసపత్రకమ్. ఉ॥ ౧

మరిచం మాగధీమూలం ప్రత్యేకం ద్విపలం భవేత్,
షట్పలం శృంగబేరం చ ద్విపలం పిప్పలీద్వయమ్. ఉ॥ ౨
చాతుర్జాతముశీరం చ పలమేకం పృథక్పృథక్,
చాతుర్జాతసమా శుభ్రా శర్కరాసముయోజితా. ఉ॥ ౩
జ్వరమష్టవిధం హన్తి కాసం శ్వాసం చ దారుణమ్,
శోఫశూలోదరాధ్మానదోషత్రయహరం పరమ్. ఉ॥ ౪

తా॥ భారంగి, కర్కాటకశృంగి, చవ్యము, తాళీసపత్రి, మిరియాలు, మోడి విఇయన్నియు ప్రత్యేకముగ రెండేసిపలములుచేర్చి, సొంఠి ౬ పలములు మంచిపిప్పళ్లు గజపిప్పళ్లు ౨ పలములు, చాతుర్జాతములు, వట్టివేరు ఇవి ప్రత్యేకముగ నొక్కొక్క పలము చూర్ణించి చాతుర్జాతమునకు సమముగ చక్కెరచేర్చి సేవించిన, అష్టవిధజ్వరములు కాస, శ్వాస, వాపు, శూల, ఉదరము, ఆధ్మానము దోషత్రయములు, ఇవియన్నియును నశించును.

పిత్తజ్వరమునకు శతధౌతఘృతము

శతధౌతఘృతస్య లేపతో దవథుర్నాశముపైతి తత్క్షణాత్,
అథవా పిచుమందపత్రజస్వరసప్రోత్థితఫేనలేపతః. ఉ॥ ౫

తా॥ ౧౦౦ మార్లుకడగబడినఘృతమును లేపనముజేసిన పిత్తజ్వరతాపముమానును. లేక వేపాకురసమును చిలికి ఆరసమునందుపుట్టిన నురుగును లేపనముజేసినను పిత్తజ్వర మంటలు మానును.

విషమజ్వరములకు పంచతిక్తఘృతము

వృషనింబామృతా వ్యాఘ్రీ పటోలానాం శృతేనచ,
కల్కేన పక్వం సర్పిస్తు నిహన్యాద్విషమజ్వరాన్. ఉ॥ ౬
పాండుం కుష్ఠం విసర్పంచ క్రిమీనర్శాంసి నాశయేత్,

తా॥ అడ్డసరము, వేప, తిప్పతీగె, వాకుడు, చేదుపొట్ల, వీటియొక్కకషాయ కల్కములతో నెయ్యిచేర్చికాచి పానముచేసిన విషమజ్వరములు, పాండువు, కుష్ఠువు, విసర్పి, క్రిములు, అర్శ వీనిని నశింపజేయును.

### షట్పలఘృతము

శుంఠీ కణా చిత్రకం చ చవ్యం గ్రంథికమేవచ, ౬౮౭
కుర్యాత్పంచపలాన్భాగాన్యైకైకస్య చ కుట్టితాన్,
జలద్రోణే విపక్తవ్యం యావత్పాదావశేషితం. ౬౮౮
ఏతైస్తు పలికైః కల్కైః సైంధవేన సమన్వితైః,
ఘృతప్రస్థేన సంయుక్తం ఘృతశేషం విపాచయేత్. ౬౮౯
షట్పలం నామ విఖ్యాతం విషమజ్వరనాశనం,
కాసశ్వాసాతిదౌర్బల్యప్రతిశ్యాయిత్వమేవ చ. ౬౯౦
ప్లీహోర్ధ్వవాతశ్వయథుపాండురోగాంశ్చ నాశయేత్,

తా. శొంఠి, పిప్పలి, చిత్రమూలము, చవ్యము, మోడి, యివియన్నియు ప్రత్యేకము, ఐదేసిపలములు చేర్చి నలియగొట్టి ద్రోణప్రమాణజలమునందువైచి నాలవభాగము మిగులునటుల కాచి వడియగట్టి అందువైనిచెప్పిన శొంఠి మొదలైనవి ఒక్కొక్కపలము, సైంధవలవణ మొక్కపలము, నెయ్యి ఒకప్రస్థముచేర్చి తిరిగి నేయి మిగులునట్లువండి వడియగట్టిన నది షట్పలఘృతమనంబడును. దీనిని పానముచేసిన విషమజ్వరములు, కాస, శ్వాస, మిక్కిలిదౌర్బల్యము, పీనస, ప్లీహ, ఊర్ధ్వవాతము శోఫ, పాండురోగము ఇవి యన్నియు నివర్తించును.

### అమృతాద్యఘృతము

అమృతా త్రిఫలాపటోలయాసైశ్శృతమేభిర్విధివద్ఘృతేవిపక్వమ్.
విషమజ్వరనాశనం ప్రధానం క్షయగుల్మారుచికామిలాపహారి,

తా. తిప్పతీగె, కరక, తాడి, ఉసిరికలు, చేదుపొట్ల, దూలగొండి వీనికషాయము నందు నెయ్యిచేర్చి కాచిన అమృతాద్యఘృతమనంబడును. ఇదిసేవించిన విషమజ్వరము, క్షయ, గుల్మము, అరుచి, కామిల వీనిని నశింపంజేయును.

### శుంఠ్యాదిఘృతము

శుంఠీకణాగ్రంధికచవ్యవహ్ని క్షారాః పృథక్త్వేకపలప్రమాణాః.
ప్రస్థం ఘృతం చార్ద్రకవారిమస్తూ ప్రస్థద్వయం తద్విపచేత్కషాయే,
సంసిద్ధమాజ్యం విషమజ్వరేషు జీర్ణజ్వరే వర్షభవేపి శస్తమ్. ౬౯౩

తా. శొంఠి, పిప్పళ్ళు, మోడి, చవ్యము, చిత్రమూలము, యవక్షారము వీనిని ప్రత్యేకముగ నొక్కొక్కపలముచేర్చి కషాయముపెట్టి ఒకప్రస్థమున నెయ్యి, ఒకప్రస్థము అల్లపురసము, పెరుగుమీదితేట, ఒకప్రస్థమువైచి ఘృతపక్వముగకాచి సేవించిన విషమజ్వరములు, సంవత్సరమునుండివచ్చుచు జీర్ణించిన జ్వరము, ఇవియన్నియు నశించును.

### ఆహికజ్వరములకు అమృతషట్పలఘృతము

నాగరం చవికాక్షారః పిప్పలీమూలచిత్రకం,
కృష్ణాచపలికాన్భాగాన్ ఘృతప్రస్థే విపాచయేత్. ౭౯౯
శృంగబేరరసప్రస్థం మధుప్రస్థం తథైవ చ,
ఏకాహికం ద్వ్యాహికం చ త్ర్యాహికం చ చతుర్థకం. ౮౦౦
ఏతాన్సర్వాన్జ్వరాన్హన్తి స్థూలం చ కురుతే భృశమ్,
దుర్నామశ్వాసకాసఘ్నం బలవర్ణాగ్నివర్ధనమ్. ౮౦౧

తా. శొంఠి, చవ్యము, యవక్షారము, పిప్పలిమూలము, చిత్రమూలము, పిప్పళ్లు, ఇవియన్నియు ప్రత్యేక మొక్కొకపలముచేర్చి కల్కముచేసి అందు నెయ్యిప్రస్థము, అల్లపురసముప్రస్థము, తేనెప్రస్థముచేర్చి కాచిన అది అమృతషట్పలఘృతమనంబడును. అది పుచ్చుకొనిన ఏకాహికము, ద్వ్యాహికము, త్ర్యాహికము, చాతుర్థికము మొదలగుజ్వరములు దుర్నామ, శ్వాస,దగ్గు వీనిని నశింపఁజేయుటయేగాక శరీరపుష్టి, బలము, కాంతి అగ్నిదీప్తి వీనిని గలుగఁజేయును.

### జీర్ణజ్వరములకు వాసాదిఘృతము

వాసాం గుడూచీం త్రిఫలాం త్రాయమాణాం దురాలభాం,
పక్త్వా తేన కషాయేణ పయసో ద్విగుణేన చ. ౮౦౨
పిప్పలీముస్తమృద్వీకాచందనోత్పలనాగరైః,
కల్కీకృతైశ్చ విపచేద్ఘృతం జీర్ణజ్వరాపహామ్. ౮౦౩

తా. అడ్డసరము, తిప్పతీగె, కరక, తాడి, ఉసిరికలు, కలుగానుగ, దూలగొండి వీనిని సమాంశములుగ కషాయముపెట్టి ఆకషాయమునకు రెండింతలు పాలుచేర్చి పిప్పలి, తుంగముస్తలు, ద్రాక్ష, రక్తచందనము, నల్లకలువగడ్డలు, శొంఠి వీనినికల్కముచేసి ఆకషాయమునందుచేర్చి కాచిన వాసాదిఘృతమనంబడును. ఇది సేవించిన జీర్ణజ్వరములు నివర్తించును.

### పిప్పల్యాదిఘృతము

పిప్పల్యశ్చందనం ముస్తముశీరం కటురోహిణీ,
కళింగకా త్వామలకీ శారిబాతివిషా స్థిరా. ౮౦౪
ద్రాక్షామలకబీజాని త్రాయమాణా నిదిగ్ధికా,
సిద్ధమేభిర్ఘృతం సద్యో జీర్ణజ్వరమపోహతి. ౮౦౫

క్షయం కాసం శిరశ్శూలం పార్శ్వశూలమరోచకం,
అంగాభితాపమగ్నిం చ విషమం సన్నియచ్ఛతి. ౮౦౬
పిప్పల్యాద్యమిదం త్వాపి ఘృతం క్షీరేణ పచ్యతే,

తా. పిప్పళ్లు,రక్తచందనము, తుంగముస్తలు వట్టివేరు, కటుకరోహిణి, కొడిశపాల, ఉసిరికయొలుపు, సుగంధపాల, అతివస, కోలపొన్న, ద్రాక్ష, ఉసిరికకిత్తులు, కలుకొనుగ, వాకుడు వీనిని సమాంశములుగవైచి కషాయముపెట్టి పిప్పళ్లు మొదలైనవానినే కల్కము చేసి అందు నెయ్యిచేర్చి కాచిన నది పిప్పల్యాదిఘృతమనబడును. ఇదిపుచ్చుకొనిన జీర్ణ జ్వరము సన్నిపాతాలమునందే నివర్తించుటయేగాక, క్షయ, దగ్గు, తలపోటు, పార్శ్వశూల అరుచి, దేహమందలిమంట, విషమాగ్ని వీనిని నశింపంజేయును. కొందఱు దీనియందు పాలనుకూడచేర్చి పాకముజేయుందురు.

భూతజ్వరమునకు మధూకనస్యము

మధూకసారం మరిచం సైంధవం పిప్పలీ వచా. ౮౦౭
సంజ్ఞాప్రబోధనం నస్యం జ్ఞేయం భూతజ్వరే సదా,

తా. ఇప్పబంక, మిరియాలు, సైంధవలవణము, పిప్పళ్లు, వస వీనిని సమముగచేర్చి చూర్ణించి నస్యముచేసిన సంజ్ఞనుగలుగజేసి భూతజ్వరమును నివర్తింపంజేయును.

భూతజ్వరములకు వ్యోషాది నస్యము

కుర్యాద్భూతజ్వరే నస్యం వ్యోషాష్టతులసీదళైః. ౮౦౮

తా. శొంఠి, పిప్పలి, మిరియాలు ఇవిచూర్ణముచేసి ఎనిమిదితులసీదళములతో జేర్చి నస్యముచేసిన భూతజ్వరము మానును.

దోషజ్వరమునకు నస్యములు

ఏరండతైలబీజాని మరిచం యోజయేద్భిషక్,
నస్యం దోషజ్వరం హన్తి మరిచం మాతులుంగకేన వా. ౮౦౯

తా. ఆముదము, ఆముదపువిత్తులు, మిరియాలు వీనినిగూర్చి నస్యముచేసినను లేక తేనె, మిరియాలపొడి ఇవిచేర్చి నస్యముచేసినను దోషజ్వరములు నివర్తించును.

అగస్త్యపత్రస్వరసే సైంధవంత్ర్యూషణాయుతం,
నస్యం దోషజ్వరం హన్తి నారీక్షీరేణవాయుతమ్. ౮౧౦

తా. సైంధవలవణము, శొంఠి, పిప్పలి, మిరియాలు ఇవి చూర్ణముచేసి అగిశాకు రసముచేగాని, చనుబాలతోగాని నస్యముజేసిన దోషజ్వరములు మానును.

## శీతజ్వరనస్యము

గిరికర్ణ్యాశ్చ మూలం సమరిచం లశునాయుతం,
నస్యం శీతజ్వరం హన్తి ఏకద్విత్రిచతుర్థకమ్. ౮౧౧

తా. కొండగోగు వేరుచెక్క, మిరియాలు, వెల్లుల్లి ఇవి చేర్చి నూరి నస్యము జేసిన ఏకాహికాది ఆహికజ్వరములు మానును.

## ఆహికజ్వరనస్యము

అజమోదా సైంధవం చ మరిచం లశునం సమం,
అర్కపత్రరసైర్నస్యం ఆహికజ్వరనాశకమ్. ౮౧౨

తా. జిల్లేడాకురసములో ఓమము, సైంధవలవణము, మిరియాలు, వెల్లుల్లి నూరి కలిపి నస్యము జేసిన ఆహికజ్వరములు మానును.

## చాతుర్థికజ్వరములకు హింగునస్యము

చాతుర్థికో గచ్ఛతి రామఠస్య ఘృతేన జీర్ణేన యుతస్య నస్యాత్,
లీలావతీనాం నవయౌవనానాం ముఖావలోకాదివ సాధుభావః.

తా. పాతనెయ్యితోటి ఇంగువ చాదికలిపి నస్యము చేసిన విలాసముగలిగిన యౌవనముగల స్త్రీ ముఖదర్శనమువలన సాధుభావమెటుల నశించునో అటులనే చాతుర్థిక జ్వరము నశించును.

## మునిద్రుమనస్యము

అఖండితశరత్కాలకళానిధిసమాననే,
చాతుర్థికహరం నస్యం మునిద్రుమదళాంబునా. ౮౧౪

తా. సంపూర్ణమగు శరత్కాల చంద్రునితో సమమగు ముఖముగల ప్రియురాలా అవిశాకురసమును నస్యము జేసిన చాతుర్థికజ్వరము మానును.

## జీర్ణజ్వరములకు నస్యము

శిరోగౌరవశూలఘ్నమింద్రియప్రతిబోధనం,
జీర్ణజ్వరే గుణకరం దద్యాచ్ఛీర్షవిరేచనమ్. ౮౧౫
మధునా వాథ తైలేన జ్వరఘ్నేన ప్రయోజయేత్,

తా. జీర్ణజ్వరమునందు తేనెచేగాని లేక తైలముచేగాని నస్యము చేసిన తల బరువు, శూల, నశించి ఇంద్రియములకు జాగ్రత్త గలుగునని యెఱుంగవలయును.

## మూర్ఛాజ్వరమునకు ఆర్ద్రికాదినస్యము

ఆర్ద్రికస్య రసైర్నస్యం మూర్ఛాయాంమాచరేజ్జ్వరే. ౮౧౬

తా. మూర్ఛాజ్వరమునందు అల్లపురసమును నస్యము జేసినది నివర్తించును.

—॥ జ్వరహర ధూపములు ॥—

ఆరణ్యతులసీబిల్వాం కాకజంఘాత్రపశోణితా,
ఖరవిష్ఠా కాకపక్షః ధూపోయం జ్వరనాశకః. ౮౧౭

తా. అడవితులసి, మారేడుబంక, వెలమసంధి, దర్భ, పసపు, గాడిదెలద్ది, కాకి యీకెలు ఇవి చేర్చిధూపము వేసిన జ్వరము మానును.

—॥ శీతజ్వరధూపము ॥—

లశునత్వక్సాజమోదం శుష్కగౌధికరామఠం,
ఆరణ్యతులసీ చైషాం ధూపశ్శీతజ్వరం హరేత్. ౮౧౮

తా. ఉల్లిపొట్టు, ఓమము, ఎండినబల్లి, ఇంగువ, కుక్కగగ్గెర ఇవియన్నియుజేర్చి పొగవేసిన శీతజ్వరము నివర్తించును.

—॥ దోషజ్వరధూపము ॥—

మహిషాక్షీ సర్షపశ్చ కృష్ణాజీరకబంధకీ,
అర్కపుష్పం కుశో హింగుసాజమోదం హరీతకీ. ౮౧౯
ఏరండతైలతో హ్యేషాం ధూపోయం దోషనాశనః,

తా. మహిసాక్షి, తెల్లావాలు, పిప్పళ్లు, జీలకఱ్ఱ, వెలమసంధి, జిల్లేడుపువ్వు, దర్భ, ఇంగువ, ఓమము, కరక్కాయ ఇవియన్నియు చూర్ణించి ఆముదముతో చేర్చి పొగ వేసిన దోషజ్వరములు మానును.

—॥ జ్వరములకు అజాదిధూపము ॥—

అజాయాశ్చర్మరోమాణి వచాకుష్ఠపలఙ్కషా. ౮౨౦
నింబపత్రాణి మధు చ ధూపయే జ్జ్వరశాంతయే,

తా. మేకచర్మమునందలి రోమములు, వస, కోష్ఠు, పల్లేరు, వేపాకు, తేనె ఇవి యన్నియుంచేర్చి ధూపమిడిన జ్వరములు నివర్తించును.

—॥ విషమజ్వరమునకు వచాదిధూపము ॥—

వచా హరీతకీ సర్పిర్ధూపస్స్యాద్విషమజ్వరే. ౮౨౧

తా. వస, కరక్కాయ వీనిని చూర్ణముచేసి నెయ్యిచేర్చి ధూపమిడిన విషమ జ్వరము మానును.

—॥ సర్వజ్వరములకు మసూరాతుషధూపము ॥—

మసూరాతుషకైర్ధూపస్సర్వజ్వరగదాపహః,

తా. చిరిశెనగపొట్టుధూపమిడిన సర్వజ్వరములు నివర్తించును.

## గుగ్గుల్వాదిధూపము

పురధ్యామవచాసర్జనింబార్కాగరుదారుభిః. రా౨౨
సర్వజ్వరహరో ధూపః శ్రేష్ఠోయమపరాజితః,

తా. గుగ్గిలము, కామంచిగడ్డి, వస, సర్జరసము, వేపాకు, జిల్లేడాకు, అగురు దేవదారు ఇవియన్నియు చూర్ణముచేసి ధూపమిడిన సర్వజ్వరములు హరించును.

## చాతుర్థికజ్వరమునకు ఉలూకపక్షధూపము

కృష్ణాంబరే దృఢం బద్ధో గుగ్గులూలూకపక్షకః. రా౨౩
ధూపాచ్చాతుర్థికం హన్యాత్తమస్సూర్య ఇవోదితః,

తా. నల్లగుడ్డయందు గుగ్గిలము, గుడ్లగూబరెక్కలుకట్టి ధూపమిడిన చాతుర్థిక జ్వరము నివర్తించును.

## విషమజ్వరములకు, సైంధవాద్యంజనము

సైంధవం పిప్పలీచైవ తండులాస్సమనశ్శిలాః. రా౨౪
నేత్రాంజనం తైలపిష్టం శస్యతే విషమజ్వరే,

తా. సైంధవలవణము, పిప్పళ్లు, తండులములు, మణిశిల ఇవితైలముచేనూరి నేత్రములకు అంజనంబిడిన విషమజ్వరములు మానును.

## ద్వ్యాహికజ్వరాంజనము

ఊర్ణనాభస్య జాలేన వర్తిం కృత్వా ప్రయత్నతః. రా౨౫
జ్వాలయేత్తిలతైలేన కజ్జలం గ్రాహయేచ్ఛనైః,
అంజయేన్నేత్రయుగళం ద్వ్యాహికం తు జ్వరం జయేత్. రా౨౬

తా. సాలెపురుగు అల్లినజాలమును తెచ్చి వత్తిజేసి నూనెచే వెలిగించి కాటుకబట్టి ఆకాటుకను కన్నుల అంజనంబిడిన ద్వ్యాహికజ్వరము నివర్తించును.

## జ్వరానుపానములు

జీరకం చ త్రికటుకం నిర్గుండీ వహ్నిభృంగరాట్,
వాశాగుడూచీ శిగ్రుత్వక్ నాగవల్లీదళానిచ. రా౨౭
శర్కరా తులసీ చాథ లవంగం లశునం ఘనాః,
ఇమాని చానుపానాని జ్వరాణాం భిషగుత్తమాః. రా౨౮

తా. జీలకఱ్ఱ, శొంఠి, పిప్పలి, మిరియాలు, వావిలి, చిత్రమూలము, గుంటగలగర,

అడ్డసరము, తిప్పతీగ, మునగచెక్క, తమలపాకులరసము, చక్కెర, తులసీ, లవంగములు వెల్లుల్లి, తుంగముస్తలు ఇవి జ్వరానుపానములని తెలియవలయును.

## జ్వరకృత్యములు

వమనం లంఘనం కాలే యవాగూస్స్వేదనాని చ,
కటుస్తిక్తో రసశ్చేతి పాచనం తరుణజ్వరే. ౨౨
సన్నిపాతేత్విదం సర్వం కుర్యాదామేకఫాపహం,
అవలేహోంజనం నస్యం గండూషశ్చ రసక్రియాః. ౨౩౦
పాదయోర్హస్తయోర్భాలే కంఠకూపే చ గండయోః,
స్వేదోఽభ్రష్టకుళుత్థానాం చూర్ణఘర్షణమేవచ. ౨౩౧

తా. తరుణజ్వరమునందు యుక్తకాలమున వమనము, లంఘనము యవాగుప్రాశనము, చెమటతీయుట, కారము, చేదు, రసములుగల వస్తువులు పాచనౌషధములు వీనిని జేయవలయును. సన్నిపాతజ్వరమునందు యీపైజెప్పిన యుపచారము లన్నియుంజేయవలయును. ఆమజ్వరమునందు కఫనాశకక్రియలు, అవలేహము, అంజనము, నస్యము, గండూషము, రసక్రియలు వీని నివ్వవలయును. మఱియు అరిచేతులు, అరికాళ్లు, కుతికె పల్లము, దవడలు వీనియందు చెమట కలుగుటకు వేచినయులవలపిండితో నాయా ప్రదేశముల రాచవలయును.

## మధ్యమజ్వరపథ్యములు

పురాతనాః షష్టికశాలయశ్చ వార్తాకసౌభాంజనకారవేల్లం,
వేత్రాగ్రమాషాఢఫలం తథైవ కర్కోటికం మూలకపోతకీం చ.
ముద్గైర్మసూరైశ్చణకైః కుళుత్థైర్మకుష్ఠకైర్వావిహితశ్చ యూషః,
పాఠామృతావాస్తుకతండులీయజీవన్తిశాకాని చ కాకమాచీ. ౨౩౩
ద్రాక్షాకపిత్థాని చ దాడిమాని వైకంకతాన్యేవ పచేలిమాని,
లఘూని సాత్మ్యాని చ భేషజాని పథ్యాని మధ్యజ్వరిణామమూని.

తా. ౬౦ దినములపంటగల పాతబియ్యపుఅన్నము, వంకాయలు, మునగకాయలు, కాకరకాయలు, వేపచిగురు, ఆషాఢఫలము, దోసకాయలు, ముల్లంగి, బచ్చలికూర, పెసలు, చిరిశెనగలు, శెనగలు, ఉలవలు, అడవిపెసలు వీనియూషము, అగళిశొంఠి, తిప్పతీగె, చక్రవర్తికూర, చిట్టికూర, పాలకూర, కాచి యీయామాకుకూరలు ద్రాక్ష, వెలగ, దాడిమ, కానరేగు పక్వములగు నీఫలములు లఘువుహితముగనుండు ఔషధములు వీనినన్నిటిని మధ్యజ్వరితుని కివ్వందగును.

జ్వరపథ్యములు

తండులీయకవాస్తూక బాలమూలకపర్పటాన్,
పటోలం తిక్తశాకం చ గుడూచీపల్లవాన్యపి. ౧౩౫
కాలశాకం నింబపుష్పం మారిషం దార్వికాదళం,
జీవన్తీంచాపి చాంగేరీం సునిషణ్ణకమాలుకం. ౧౩౬
పత్రశాకప్రియాణాం తు జ్వరితానాం ప్రదాపయేత్,
ముద్గాన్మసూరాంశ్చణకాన్కుళుత్థాంశ్చ మకుష్ఠకాన్. ౧౩౭
యూషార్థం యూషసాత్మ్యానాం జ్వరితానాం ప్రదాపయేత్,
లావాన్కపింజలానేణాన్పృషతాన్శరభాన్ఛశాన్. ౧౩౮
కాలపుచ్ఛాన్ కురంగాంశ్చ తథైవ మృగమాతృకాన్,
మాంసార్థం మాంససాత్మ్యానాం జ్వరితానాం ప్రదాపయేత్. ౧౩౯
సారసక్రౌంచశిఖినస్తథా తిత్తిరికుక్కుటాః,
జ్వరితానాం న శస్యన్తే ఇతి కేచిద్వ్యవస్థితాః. ౧౪౦
వృన్తాకం పీలుకర్కోటపటోలకకటిల్లకమ్,
ఫలశాకకృతే దేయం సర్వం సస్నేహమేవ చ. ౧౪౧
వత్సరోషితధాన్యస్య తండులాద్యం జ్వరే హితం,
రోటికార్థం ప్రదాతవ్యం ద్వివర్షోషితమల్పశః. ౧౪౨
గోధూమాదియథాసాత్మ్యమన్యదప్యల్పమర్పయేత్,

తా. చిల్లీకూర, చక్రవర్తికూర, లేతముల్లంగి, పర్పాటకము, చేదుపొట్లఆకు, చేతరాసి, తిప్పతీగెచిగుళ్లు, కాలశాకము, వేపపూలు, తొయ్యకూర, ద్వారికాదళము, పాలకూర, చుక్కకూర, చెంచలికూర, ఆనుగాకు వీనిని ఆకుకూరలయందిష్టముగల జ్వరితుల కియ్యందగును. మఱియు పెసలు, చిరుశెనగలు, ఉలవలు, అడవిపెసలు వీనిచే చేయబడు యూషములు యూషమందిష్టముగలజ్వరితులకియ్యందగును. లావుకపక్షి, కపింజలపక్షి, జింక, దుప్పి, శరభము, కుందేలు, కాలపుచ్ఛము, లేడి ఈలాటి మృగమాంసములు మాంసమందిష్టముగల జ్వరితుల కియ్యందగును. మఱియు సారసపక్షి, క్రౌంచపక్షి, నెమలి, తిత్తిరిపక్షి, కోడి ఇట్టి పక్షులమాంసమును జ్వరితున కివ్వందగదు. మఱియు వంకాయ గొలుగుకాయ, నక్కదోసకాయ, పొట్లకాయ, కాకరకాయ ఇట్టికూరలయందిష్టము గలవారికి చమురులేకనే యివ్వందగును. సంవత్సరపు పాతబియ్యపు అన్నమునివ్వలయును.

రొట్టెయిచ్చునెడల ౩ సంవత్సరముల పాతబియ్యపుపిండిచేసియునది నొసంగవలయును. గోధుమపిండి, జ్వరితునికిష్టముండినయెడల, కొంచెముగ నివ్వవలయును.

### జీర్ణజ్వరపథ్యములు

విరేచనం ఛర్దనమంజనం చ నస్యం చ ధూమోప్యనువాసనం చ,
సంస్వేదనం సంశమనం వ్యవాయోభ్యంగోవగాహాశ్శిశిరోపచారః,
ఏణః కులింగో హరిణో మయూరో లావశ్శశస్తిత్తిరికుక్కుటౌచ.
క్రౌంచః కురంగః పృషతశ్చకోరః కపింజలో వార్తికకాలపుచ్ఛౌ,
గవామజాయాశ్చ పయోఘృతం చ హారీతకీపర్వతనిర్ఝరాంభః.
ఏరండతైలం సితచందనం చ ద్రవ్యాణి సర్వాణి పురేరితాని,
జ్యోత్స్నాచ ప్రియాలింగనమప్యథస్యాద్వర్గఃపురాణజ్వరిణాంసుఖాయ.

తా. విరేచనము, వమనము, అంజనము, నస్యము, ధూమము, అనువాసనస్తి, చెమటవచ్చునటులజేయుట, శమనము, స్త్రీసంభోగము, అభ్యంగనము, నీళ్లలోనిలిచి స్నానముజేయుట, శైత్యోపచారము, జింక, పిచ్చుక, లేడి, నెమలి, లావుకపక్షి, కుందేలు, తిత్తిరపక్షి, కోడి, క్రౌంచపక్షి, నల్లనిమచ్చలలేడి, తెల్లనిమచ్చలలేడి, చకోరము, కపింజలపక్షి, పెలిచపిట్ట, కాలపుచ్ఛమనుపక్షి వీనిమాంసము, ఆవుపాలు, లేక మేకపాలు, నెయ్యి, కరక్కాయ, సెలయేటినీరు, ఆముదము, శ్రీగంధము, వెనుకజెప్పిన తండులేయకాది సర్వద్రవ్యములు, వెన్నెల, స్త్రీఆలింగనము ఇవియన్నియు జీర్ణజ్వరితునికి సుఖకరమగు పథ్యములని యెఱుంగవలయును.

### ఆగంతుకాదిజ్వరపథ్యము

ఆగంతుకే జ్వరే నైవ నరః కుర్వీత లంఘనమ్, ౬౮౭
అభిఘాతసముత్థానే పానాభ్యంగే చ సర్పిషః,
రక్తావసేకైర్మద్యైశ్చ తథా మాంసరసోదనైః. ౬౮౮
క్షతజే వ్రణజేవాపి క్షతవ్రణచికిత్సితం,
ఇత్యాగంతుజ్వరే పూర్వం భిషగ్భిః పథ్యమీరితం. ౬౮౯
క్రోధజే పిత్తజిత్కార్యా క్రియా సద్వాక్యమేవచ,
ఓషధీగంధజే కుర్యాత్కర్మపిత్తప్రసాదనం. ౬౯౦
అభిచారాభిశాపోత్థే జపహోమాది భేషజమ్,
ఉత్పాతగ్రహపీడోత్థే దానం స్వస్త్యయనాదయః. ౬౯౧

క్రోధోత్థితే పిత్తహరం కామజే క్రోధమేవచ,
కామశోకభయోద్భూతే సర్వా వాతహారీ క్రియా. ౧౫౨
ఆశ్వాసనం చేష్టలాభో హర్షదాయీని యాని చ,
హర్షేణ చ వినశ్యన్తి కామశోకభయజ్వరాః. ౧౫౩
విశేషతః పునశ్చాత్ర కామక్రోధసముత్థితే,
భయశోకసముద్భూతిః కామక్రోధహరౌషధం. ౧౫౪
భూతాభిషంగజే భూతావేశనం తాడనం హితమ్,
అధ్వశ్రాన్తి జ్వరేఽభ్యంగం దివానిద్రాం చకారయేత్. ౧౫౫
మనఃక్షోభ సముత్పన్నే మనసస్సాంత్వనాని చ,
ఇత్యాగంతుజ్వరే పూర్వైర్భిషగ్భిఃపథ్యమిష్యతే. ౧౫౬

తా. ఆగంతుకజ్వరమునందు లంఘనముగూడదు. అభిఘాత జ్వరమునందు నెయ్యి త్రాగుట అభ్యంగనము వీనియం దుపయోగింపవలెను. క్షతజవ్రణజజ్వరములయందు రక్తమోక్షము, మద్యపానము, మాంసయుక్తమగు భోజనము ఇట్టి పథ్యములు జేయందగును. మఱియు క్షతజ్వరము, వ్రణజ్వరము వీనియందు క్షతవ్రణములకు జేయందగు చికిత్సను గూడ చేయవలయును. ఇవి ఆగంతుకజ్వరపథ్యములు. మఱియు క్రోధజ్వరమునందు పిత్తశమనక్రియను చేసి మంచిమాటలం జెప్పవలయును. ఓషధిగంధజజ్వరమునందు పిత్తశామక క్రియలను జేయవలయును. మఱియు అభిచారము, అభిశాపము వీనివలనబుట్టిన జ్వరములయందు జపము, హోమము మొదలగు క్రియలం జేయవలయును. ఉత్పాతము, గ్రహపీడ వీనివలన గలిగిన జ్వరమునందు దానముపుణ్యాహవాచనము మొదలగు క్రియల జేయవలయును. మఱియు క్రోధజ్వరమునందు పిత్తహరచికిత్సనే జేయవలయును. కామజ్వరమునందు క్రోధమును గలుగజేయవలయును. కామము, శోకము, భయము వీనివలనగలిగిన జ్వరమునందు వాతనాశకసర్వక్రియలు చేయవలయును. మఱియు ఊరడించుట, ఇష్టలాభము, హర్షదాయకపదార్థములు ఇవి కలుగునట్లు చేయవలయును. మఱియు భయము, శోకము వీనిచేగలిగినజ్వరమునందు క్రమముగ క్రోధము, కామము వీనినిగలుగజేయవలయును. మఱియు కామక్రోధహరౌషధములను వాడవలెను. భూతాభిషంగజ్వరమునందు వాని దేహమునందు ఆవేశము, తాడనము మొదలగు క్రియలచేయవలయును. మార్గాయాసము వలనగలిగిన జ్వరమునందు అభ్యంగనము, దివానిద్ర వీనినిజేయవలయును. మనశ్చింతచే గలిగిన జ్వరమునందు మనస్సును శాంతిపరచునట్టి చికిత్సనుజేయవలయును. ఇవన్నియు ఆగంతుకజ్వరపథ్యములని యెఱుంగవలయును.

విషమజ్వరపథ్యములు

విషమే ప్రతికుర్వీత భిషగ్వమనరేచనైః,
విష్ణోర్నామసహస్రస్య పఠనం శ్రవణం శ్రుతేః. ౧౫౭
దేవానాం బ్రాహ్మణానాం చ గురూణామపి పూజనమ్,
బ్రహ్మచర్యం తపో హోమః ప్రదానం నియమో జపః. ౧౫౮
సాధూనాం దర్శనం నిత్యం రత్నౌషధవిధారణమ్,
మఙ్గళాచరణం చైవ వర్గస్సర్వజ్వరాపహాః. ౧౫౯

తా. విషమజ్వరముగలవాడు వమనము, విరేచనము, విష్ణుసహస్రనామపఠనము, వేదశ్రవణము, దేవబ్రాహ్మణగురుపూజనము, తపోహోమ దాననియమ జప సత్పురుషుల దర్శనములు, రత్నములు, ఔషధులు వీనిని ధరించుట మంగళాచరణము ఇట్టిక్రియలం జేయవలయును.

తరుణజ్వరములకు అపథ్యములు

స్నానం విరేకం సురతం కషాయం,
వ్యాయామమభ్యంజనమహ్ని నిద్రామ్. ౧౬౦
దుగ్ధం ఘృతం వైదళమామిషం చ తక్రం సురాం స్వాదుగురుద్రవంచ,
అన్నం ప్రవాతంభ్రమణంచరోషంత్యజేత్ప్రియత్నా త్తరుణజ్వరార్తః.

తా. స్నానము, విరేచనము, మైథునము, కషాయము, దేహవ్యాయామము, అభ్యంగనము, పగటియందునిద్ర, పాలు, నెయ్యి, పప్పు, మాంసము, మజ్జిగ, మద్యము, తియ్యని పదార్థములు, ద్రవపదార్థములు, అన్నము, విశేషగాలి, తిరుగుట, క్రోధము ఇవి యన్నియు తరుణజ్వరముగలవాడు విడువవలయును.

సర్వజ్వరములకు అపథ్యములు

వమివేగం దన్తకాష్ఠమసాత్మ్యమపి భోజనం,
విరుద్ధాన్యన్నపానాని విదాహీని గురూణి చ. ౧౬౨
దుష్టాంబుక్షారమమ్లాని పత్రశాకం విరూఢకం,
న్యూషితాంబుచ తాంబూలం కలింగం లకుచం ఫలమ్. ౧౬౩
త్రోటిమత్స్యం చ పిణ్యాకం నవాన్నం పిష్టవైకృతం,
అభిష్యందీతి చైతాని జ్వరితః పరివర్జయేత్. ౧౬౪
వ్యాయామం చ వ్యవాయం చ స్నానం చాక్రీడనాని చ,

జ్వరముక్తో న సేవేత యావన్నో బలవాన్భవేత్. ౮౬౫

తా. వమనముజేయుట, సరిపడనివస్తువులభుజించుట, పరస్పర విరుద్ధమగుపదార్థముభక్షించుట, మిగులదాహమును గలుగజేయునవియు గురుపదార్థములను, దుష్టోదకము, క్షారములు, పులుసు, ఆకుకూరలు, మొలకలు, పాచిసీళ్లు, తాంబూలము, కరిబూజఫలము, నిమ్మపుడు సొరచేపలు, గానుగపిండి, క్రొత్తబియ్యపన్నము, పిండివంటలు, స్రోతస్సులయందు, జిగురుగలిగించుపదార్థములు ఇవియన్నియు జ్వరితుడువిడువవలయును. మఱియు శ్రమకరమగుపనిజేయుట, స్త్రీసంగమము, స్నానము, క్రీడలుమొదలగునవి జ్వరముక్తుడుగనుండినను శక్తిగలుగునంతవరకు జేయంజనదు.

వైద్యచింతామణౌ, జ్వరప్రకరణం నామ తృతీయో విలాసః.

---

# సన్నిపాతప్రకరణమ్

అతఃపరం ప్రవక్ష్యామి సన్నిపాతజ్వరక్రమం,
కంఠే లలాటే హృదయే స్వేదస్తంద్రా మతిభ్రమః. ౧
అంగవ్యథా శిరోరుక్చ దాహస్సర్వాంగనేత్రయోః,
నేత్రే శోణితపీతే చ మూర్ఛా భ్రాన్తిః ప్రలాపకః. ౨
హృచ్ఛూలం గుంభనం హిక్కాకాసశ్శ్వాసశ్చ హర్షణమ్,
సన్నిపాతజ్వరే ఘోరే వైద్యోవిద్యాత్తు లక్షణమ్. 3

తా. కంఠము, లలాటము, హృదయము వీనియందు చెమటగలిగియుండుట, మైకము, చిత్తభ్రమ, శరీరమునందునొప్పి, తలనొప్పి, శరీరము కన్నులు వీనియందు మండుట, కన్నులుఎఱ్ఱగగాని, పచ్చగగానియుండుట, మూర్ఛ, భ్రాంతికలుగుట, కలవరించుట, హృదయశూల, గుండెలోపీకు, ఎక్కిళ్లు, దగ్గు, ఉబ్బసము, నవ్వు ఇట్టిలక్షణములుగలిగియుండిన సన్నిపాతజ్వరమని తెలియవలయును.

## సన్నిపాతభేదములు

ఏకోల్బణాస్త్రయస్తే స్యుర్ద్వ్యుల్బణాశ్చ తథేతి షట్,
త్ర్యుల్బణశ్చ భవేదేకో విజ్ఞేయస్సతు సప్తమః. ౪
ప్రవృద్ధమధ్యహీనాశ్చ వాతపిత్తకఫైశ్చ షట్,
సన్నిపాతజ్వరాస్త్వేవం స్యుర్విశేషాత్త్రయోదశ. ౫

తా॥ సన్నిపాతమునందు ఏకోల్బణముగ నుండునవిమూడు. రెండుదోషములు ప్రకోపముగ నుండునవిమూడు. వాతపిత్తకఫములుమూడును ప్రకోపములుగ నుండునది యొకటి. వాతపిత్తకఫములకు, హీన, మధ్య, అధికములను గలుగజేయునవి ఆఱు. ఇటుల పదుమూడువిధములుగలదిగనుండును. అవియెవ్వియనిన, వాతోల్బణము, పిత్తోల్బణము, కఫోల్బణము, వాతపిత్తోల్బణము, వాతశ్లేష్మోల్బణము, పిత్తకఫోల్బణము, హీనవాత మధ్య పిత్తశ్లేష్మాధికము, హీనవాతమధ్యకఫపిత్తాధికము, హీనపిత్తమధ్యకఫవాతాధికము, హీనపిత్త మధ్యవాతశ్లేష్మాధికము, హీనకఫమధ్యవాతపిత్తాధికము, హీనకఫమధ్యపిత్తవాతాధికము, వాతపిత్తకఫాధికము (అనగా ప్రసిద్ధసన్నిపాతము). ఇటుల సన్నిపాతజ్వరము ౧౩ భేదములుగలదిగ నుండును.

### వాతోల్బణసన్నిపాతలక్షణము

అస్థిసంధిశిరశ్శూలం ప్రలాపో గౌరవం భ్రమః,
వాతోల్బణే స్యాద్ద్వ్యనుగే తృష్ణా కంఠాస్యశుష్కతా. ౬

తా॥ అస్థిసంధులయందును శిరస్సుయందును పోటు, కలవరించుట, శరీరము బరువుగ నుండుట, భ్రమ, దప్పి, కంఠము నోరు ఇవి యెండుట ఇట్టిలక్షణములుగలిగి కఫము పిత్తము హీనములుగనుండు వాతోల్బణసన్నిపాతమని వచించెదరు.

### పిత్తోల్బణసన్నిపాతలక్షణము

రక్తవిణ్మూత్రతా దాహస్స్వేదస్తృడ్బలసంక్షయః,
మూర్ఛాచేతి త్రిదోషే స్యాల్లింగం పిత్తే గరీయసి. ౭

తా॥ పిత్తాధికసన్నిపాతమునందు మలము మూత్రము ఎఱ్ఱగనుండుట, శరీరదాహము, చెమట, దప్పి, బలక్షయము, మూర్ఛ ఇట్టిలక్షణములు గలిగియుండును.

### కఫోల్బణసన్నిపాతలక్షణము

ఆలస్యారుచిహృల్లాస దాహవమ్యరతిభ్రమైః,
కఫోల్బణం సన్నిపాతం తంద్రాకాసేనచాదిశేత్. ౮

తా॥ కఫోల్బణసన్నిపాతమందు పనులయం దిచ్ఛలేకుండుట, అరుచి, ఓకరింత, హృదయమునమంట, వమనము, మనసున నుల్లాసములేకయుండుట, భ్రమ, తంద్ర, దగ్గు ఇట్టిలక్షణములు గలిగియుండునని తెలియవలయును.

### వాతపిత్తోల్బణసన్నిపాతలక్షణము

భ్రమః పిపాసా దాహశ్చ గౌరవం శిరసోఽతిరుక్,
వాతపిత్తోల్బణే విద్యాల్లింగం మందకఫే జ్వరే. ౯

తా. వాతపిత్తోల్బణసన్నిపాతమందు భ్రమ, దప్పి, శరీరతాపము, శరీరము సరుపుగనుండుట, విశేషతలనొప్పి ఇట్టిలక్షణములు గలిగియుండునని యెఱుంగవలయును.

వాతశ్లేష్మోల్బణసన్నిపాతము

శైత్యం కాసోఽరుచి స్తంద్రా పిపాసా దేహదాహరుక్,
వాతశ్లేష్మోల్బణే వ్యాధౌ లింగం పిత్తావరే విదుః. ౧౦

తా. వాతశ్లేష్మోల్బణ అల్పపిత్త సన్నిపాతమునందు శైత్యము, దగ్గు, అరుచి, తంద్ర, దప్పి, దేహతాపము, శరీరమునొప్పి ఇట్టిలక్షణములు గలిగియుండును.

పిత్తకఫోల్బణసన్నిపాతలక్షణము

ఛర్దిశ్శైత్యం ముహుర్దాహ స్తృష్ణా మోహోఽస్థివేదనా,
మందే వాతే వ్యవస్యంతి లింగం పిత్తకఫోల్బణే. ౧౧

తా. పిత్తకఫాధికమందవాతసన్నిపాతమునందు వాంతి, శైత్యము, మాటిమాటికి తాపము, దప్పి, మోహము, ఎముకలయందు నొప్పి ఇట్టిలక్షణములు గలిగియుండును.

హీనవాత, మధ్యపిత్తశ్లేష్మాధిక, సన్నిపాతలక్షణము

ఛర్దిః ప్రతిశ్యాయాలస్యే తంద్రారుచ్యగ్నిమార్దవమ్,
హీనవాతే మధ్యపిత్తే చిహ్నం శ్లేష్మాధికే మతమ్. ౧౨

తా. హీనవాతమధ్యపిత్తశ్లేష్మాధికసన్నిపాతమునందు వాంతి, పడిశము, ఆలస్యము, తంద్ర, అరుచి, అగ్నిమాంద్యము ఇట్టిలక్షణములు గలిగియుండును.

హీనవాతమధ్యకఫపిత్తాధికసన్నిపాతలక్షణము

హారిద్రనేత్రమూత్రత్వక్ దాహ స్తృష్ణా భ్రమోఽరుచిః,
హీనవాతే మధ్యకఫే లింగం పిత్తాధికే మతమ్. ౧౩

తా. హీనవాతమధ్యకఫపిత్తాధికసన్నిపాతమునందు కన్నులు మూత్రము చర్మము ఇవి పచ్చగనుండుట, తాపము, దప్పి, భ్రమ, అరుచి ఇట్టిలక్షణములు గలిగియుండునని తెలియవలయును.

హీనపిత్తమధ్యకఫవాతాధికసన్నిపాతలక్షణము

శిరోరుగ్వేపథుశ్శ్వాస ప్రలాపచర్ద్యరోచకాః,
హీనపిత్తే మధ్యకఫే లింగం వాతాధికే మతమ్. ౧౪

తా. హీనపిత్తమధ్యకఫవాతాధికసన్నిపాతమునందు తలనొప్పి, వణకు, శ్వాస, కలవరించుట, వాంతి, అరుచి ఇట్టిలక్షణములు గలిగియుండును.

## హీనపిత్తమధ్యవాతశ్లేష్మాధికసన్నిపాతలక్షణము

అతిగౌరవతంద్రేచ ప్రలాపోస్థిశిరోతిరుక్,
హీనపిత్తే మధ్యవాతే లింగం శ్లేష్మాధికే మతమ్. ౧౫

తా. హీనపిత్తమధ్యవాత శ్లేష్మాధికసన్నిపాతమునందు శరీరము మిక్కిలి బరువు, తంద్ర, కలవరించుట, ఎముకలు శిరస్సు వీనియందు మిక్కిలి నొప్పి ఇట్టిలక్షణములు గలిగియుండునని యెఱుంగవలయును.

## హీనకఫమధ్యవాతపిత్తాధికసన్నిపాతలక్షణము

పర్వభేదోగ్నిదౌర్బల్యం తృష్ణాదాహోరుచిర్భ్రమః,
కఫే హీనే మధ్యవాతే లింగం పిత్తాధికే విదుః. ౧౬

తా. హీనకఫమధ్యవాతపిత్తాధికసన్నిపాతమునందు గణుపులయందునొప్పి, అగ్నిమాంద్యము, దప్పి, తాపము, అరుచి, భ్రమ ఇట్టిలక్షణములుగలిగియుండునని తెలియవలయును.

## హీనకఫమధ్యపిత్తవాతాధికసన్నిపాతలక్షణము

కాసశ్వాసప్రతిశ్యాయముఖశోషాతిపార్శ్వరుక్,
కఫే హీనే మధ్యపిత్తే లింగం వాతాధికే స్మృతమ్. ౧౭

తా. హీనకఫమధ్యపిత్తవాతాధికసన్నిపాతమునందు దగ్గు, ఉబ్బసము, పడిశము, నోరుఎండుట, అధికమైనపార్శ్వశూల ఇట్టిలక్షణములు గలిగియుండునని ఎఱుంగవలయును.

## మతాంతరమున సన్నిపాతభేదములు

సన్ధికశ్చాంతకశ్చైవ హృద్దాహశ్చిత్తవిభ్రమః,
శీతాఙ్గస్తాంద్రికశ్చైవ కంఠకుబ్జశ్చ కర్ణికః. ౧౮
భుగ్ననేత్రశ్చ రక్తోష్ఠః ప్రలాపో జిహ్వక స్తథా,
అభిన్యాస ఇతి ప్రోక్తా స్సన్నిపాతాస్త్రయోదశ. ౧౯
షట్సాధ్యాస్సప్త చాసాధ్యా విజ్ఞేయా వైద్యపారగైః,

తా. సంధికము, అంతకము, హృద్దాహము, చిత్తవిభ్రమము, శీతాంగము, తాంద్రికము, కంఠకుబ్జము, కర్ణికము, భుగ్ననేత్రము, రక్తోష్ఠము, ప్రలాపము, జిహ్వకము, అభిన్యాసములని సన్నిపాతములు ౧౩. వీనియందు సాధ్యములు ౬, అసాధ్యములు ౭ ని ఎఱుంగవలయును.

### సంధికసన్నిపాతలక్షణము

స్వరూపం పూర్వకుక్షిశూలం శోఫోవాతికవేదనాః. ౨౦
కఫస్తంద్రాతితాపశ్చ సన్ధికే సన్నిపాతకే,

తా. మొదటనే ఎక్కువకడుపునొప్పి, శూల, శరీరమువాచుట, వాతసంబంధమైన వేదన, దగ్గు, తంద్ర, అతితాపము ఇట్టిలక్షణములు గలిగియుండిన సంధికసన్నిపాతమని ఎఱుంగవలయును.

అన్యచ్చ:—

పూర్వమేవ కృతశూలసంభవం శోఫవాత బహువేదనాన్వితం.
శ్లేష్మతాపబలహాని జాగరం సన్నిపాతమిహ సంధికం విదుః,

తా. జ్వరమునకు పూర్వమే కడుపునొప్పి, వాపు, వాతసంబంధమగు ననేకవేదనలు కలుగుట, దగ్గు, తాపము, బలహీనత, నిద్రలేకపోవుట యిట్టిలక్షణములు గలిగియుండిన సంధికసన్నిపాతమని ఎఱుంగవలయును.

### అంతకసన్నిపాతలక్షణము

సదాహమోహస్తాపశ్చ శిరః కంపః ప్రలాపనమ్. ౨౨
వాన్తిర్హిక్కా జ్వరశ్చైవ హ్యన్తకే సన్నిపాతకే,

తా. దేహముపైనిమంట, మోహము, లోపలతాపము, తలవణుకు, కలవరించుట, వాంతి, ఎక్కిళ్లు, జ్వరము ఇట్టిలక్షణములుగలది అంతకసన్నిపాతమని యెఱుంగవలయును.

అన్యచ్చ:—

దాహం కరోతి పరితాపనమాతనోతి. ౨౩
మోహం దదాతి విదధాతి శిరః ప్రకంపం,
హిక్కాం కరోతి కసనం చ సమాదధాతి. ౨౪
జానీహి తం విబుధవర్జితమంతకాఖ్యమ్,

తా. శరీరదాహము, అంతస్సంతాపము, మోహము, తలవణుకు, ఎక్కిళ్లు దగ్గు ఇట్టి లక్షణములుగలది అంతకసన్నిపాతమని తెలియవలయును. ఇది యసాధ్యము.

### హృద్దాహసన్నిపాతలక్షణము

ప్రలాపతాపమోహాశ్చ కంఠే వై వేదనాభ్రమః. ౨౫
విదాహోఽతి తృషా కాసో జాడ్యం కంపః ప్రలాపనమ్,
స్వేదో లలాటే కంఠే చ రుగ్దాహే సన్నిపాతకే. ౨౬

తా. తఱుచుమాటలాడుట, తాపము, మోహము, కంఠమునందునొప్పి, భ్రమ, విశేషముగా దేహము మంట, పెదవులెండుట, దగ్గు, జడత్వము, వణకు, కలవరించుట, కంఠము లలాటము వీనియందు చెమటగలిగియుండుట యిట్టిలక్షణములుగలిగినది రుగ్దాహసన్నిపాతమని తెలియవలయును.

అన్యచ్చః—

ప్రలాపపరితాపన ప్రబలమోహమాంద్యభ్రమాః,
పరిభ్రమణవేదనావ్యథితకంఠమన్యాహనుః. ౨౬
నిరంతరతృషాకరః శ్వసనకాసహిక్కాకులస్స,
కష్టతరసాధనో భవతి హన్తి రుగ్దాహకః. ౨౭

తా. వదురుట, సంతాపము, ప్రబలమగు మోహము, శ్రమ, పొర్లాడుట, శరీరమునందునొప్పి, కంఠము పెడతలనరము దవడలు వీనియందునొప్పి, నిరంతరము దప్పి, శ్వాస, దగ్గు, ఎక్కిళ్లు యిట్టిలక్షణములుగలది రుగ్దాహసన్నిపాతము కష్టసాధ్యము లేక అసాధ్యమని యెఱుంగవలయును.

—— చిత్తవిభ్రమసన్నిపాతలక్షణము ——

సర్వావయవవైకల్యం వాతపిత్తప్రకోపనమ్,
భ్రమమోహభ్రుకుటిలగీతనృత్యప్రలాపనమ్, ౨౮
మహాఘోరస్సన్నిపాతో జ్ఞాతవ్యశ్చిత్తవిభ్రమః,

తా. సర్వావయవములు పట్లుతప్పుట, వాతపిత్తములు ప్రకోపించుట, భ్రమియుట, మోహము, కనుబొమలుముడిపడుట, పాడుట, ఆడుట, కలవరించుట యిట్టిలక్షణములుగలది మహాఘోరమగు చిత్తవిభ్రమసన్నిపాతమని యెఱుంగవలయును.

అన్యచ్చః—

యది కథమపి పుంసాం జాయతే దేహపీడా, ౨౯
భ్రమమదపరితాపామోహవైకల్యభావౌ,
వికలనయనహాసోన్మత్తగీతప్రలాపా. ౨౯
హ్యభిదధతి న సాధ్యం కేపి చిత్తభ్రమాఖ్యమ్,

తా. శరీరమునొప్పి, భ్రమ, మదము, సంతాపము, మోహము, శరీరము కన్నులు వీటియందు వికారము, నవ్వుట, ఆడుట, పాడుట, కలవరించుట యిట్టిలక్షణములుగల చిత్తవిభ్రమసన్నిపాతము ఎట్టులనో మనుజునికికలిగినచో నిది యసాధ్యమని కొందఱు వచింతురు.

### శీతాంగసన్నిపాతలక్షణము

సర్వాంగం చంద్రవచ్ఛీతం శ్వాసశ్వాసప్రకోపనమ్. 30
హిక్కా సర్వాంగశైథిల్యం వాన్తి సన్తాపమూర్ఛనమ్,
అతిసారో గాత్రకంపశ్శీతాంగే సన్నిపాతకే. 31

తా. శరీరము మిక్కిలి చంద్రునివలె చల్లగనుండుట, దగ్గు, ఉబ్బసము మిక్కుటముగనుండుట, ఎక్కిళ్లు, సర్వాంగములయందు పటుత్వము లేకయుండుట, వాంతి, తాపము, మూర్ఛ, విరేచనము, శరీరమువణకుట ఇట్టిలక్షణములుగలది శీతాంగసన్నిపాతమని యెఱుంగవలయును.

అన్యచ్చ:—

హిమసదృశశరీరం వేపథుశ్శ్వాసహిక్కా,
శిథిలితసకలాంగః క్షిన్ననాదోగ్రతాపః,
క్లమదవథుసకాసచ్ఛర్ద్యతీసారయుక్త,
స్త్వరితమరణహేతుశ్శీతగాత్రః ప్రభావాత్. 33

తా. శరీరము మిక్కిలి మంచువలె చల్లగనుండుట, వణకు, ఉబ్బసము, ఎక్కిళ్ళు, సర్వావయవములు వదలినటుల నుండుట, క్షీణనాదముగలుగుట, గొప్పతాపముగలుగుట, బడలికగలిగియుండుట, ఒడలుమంట, దగ్గు, వాంతిభేది ఇట్టిలక్షణములుగలిగిన శీతాంగసన్నియని యెఱుంగవలయును. ఇది యసాధ్యముగాన ఔషధములేదు.

### తాంద్రికసన్నిపాతలక్షణము

బద్ధప్రలాపస్తంద్రాచ జిహ్వాశ్యావా సకంటకా,
కఠినా నిర్ద్రవా శుష్కా సన్తాపశ్చాతిసారకః. 34
శ్వాసః కండూర్విరూపా దృక్తోయం స్రవతి లోచనమ్,
జ్వరస్త్వత్యుత్కటశ్చైవ తాంద్రికే సన్నిపాతకే. 35

తా. నిలిచినిలిచి తరుచుగ మాటలాడుట, మైకము, నాలుక నల్లనై ముల్లుబారి కఠినమై ద్రవములేక యెండియుండుట, మిక్కిలి తాపము, విరేచనము, ఉబ్బసము, దురద, కన్నులు పెద్దచేసిచూచుట, కన్నులనీరుకారుట, తీవ్రమగుజ్వరము ఇట్టిలక్షణములుగలది తాంద్రికసన్నిపాతమని యెఱుంగవలయును.

అన్యచ్చ:—

ప్రభూతా తంద్రార్తి జ్వరకఫ పిపాసాకులతరో
భవేత్శ్యామా జిహ్వా పృథులకఠినా కంటకవృతా,

అతీసారశ్శ్వాసః క్లమసపరితాపశ్శ్రుతిరుజా,
భృశం కంఠే జాడ్యం శయనమనిశం తాంద్రికగదే. ౩౬

తా. మిగులతంద్ర, బాధ జ్వరము, కఫము, దప్పి, నాలుక నల్లనై మిగుల కఠినమై ముల్లుబారియుండుట, అతిసారము, ఉబ్బసము, బడలిక, పరితాపము, చెవిపోటు, కంఠమునందుజడత్వము ఇట్టిలక్షణములు గలది తాంద్రికసన్నిపాతమని యెఱుంగవలయును.

### కంఠకుబ్జసన్నిపాతలక్షణము

అతిదాహశ్శిరఃకంపః కంధరస్యాపి కుబ్జతా,
విలాపస్తాపనం మూర్ఛా చాంగశైథిల్యకంపనం. ౩౭
ఛర్దిర్హిక్కాంగుంభనం చ హ్యుత్తమాంగవ్యథా తథా,
సఏవం సన్నిపాతోఽయం జ్ఞాతవ్యః కంఠకుబ్జకః, ౩౮

తా. మిగులదాహము, తలవిసరుట, మెడకుదియబడుట, ఏడ్చుచుండుట, తాపము, మూర్ఛ, అవయవములు వదిలినటులుండుట, వణుకుట, వాంతి, ఎక్కిళ్లు, డగ్గుత్తిక, తలనొప్పి ఇట్టిలక్షణములుగలది కంఠకుబ్జసన్నిపాతమని యెఱుంగవలయును.

అన్యచ్చ:—

శిరోఽర్తికంఠగ్రహ దాహమోహ కంపజ్వరారక్తసమీరణార్తిః
హానుగ్రహస్తాపవిలాపమూర్ఛాస్స్యాత్కంఠకుబ్జః ఖలుకష్టసాధ్యః. ౩౯

తా. తలనొప్పి, గొంతుపట్టు, దాహము, మోహము, వణుకు, జ్వరము, రక్తవాత సంబంధమగుబాధ, దౌడలుబిగబట్టుట, సంతాపము, ఏడ్చుట, మూర్ఛ ఇట్టిలక్షణములు గలది కష్టసాధ్యమగు కంఠకుబ్జసన్నిపాతమని యెఱుంగవలయును.

### కర్ణికసన్నిపాతలక్షణము

ప్రలాపజిహ్వాస్ఫుటనహిక్కాకాసాంగకంపనమ్,
కర్ణాన్తశోషస్తాపశ్చ కర్ణికే సన్నిపాతకే. ౪౦

తా. తరుచుమాటలాడుట, నాలుకపగులుట, ఎక్కిళ్లు, దగ్గు, వణుకు, చెవిమొదటవాపు, తాపము ఇట్టిలక్షణములుగలది కర్ణికసన్నిపాతమని తెలిసికొనవలయును.

### కర్ణికయందసాధ్యలక్షణము

సన్నిపాతజ్వరస్యాన్తే కర్ణమూలే సుదారుణః,
శోథస్సంజాయతే తేన కశ్చిదేవ ప్రముచ్యతే. ౪౧
జ్వరస్య పూర్వం జ్వరమధ్యతో వా జ్వరాన్తతో వా శ్రుతిమూలశోథః,
క్రమాదసాధ్యః ఖలుకష్టసాధ్యస్సుఖేన సాధ్యో మునిభిః ప్రదిష్టః. ౪౨

తా. సన్నిపాతజ్వరాంత్యమునందు కర్ణమూలమున భయంకరముగ వాపుగలుగును. దానిచే నొకానొకడు జీవించును. మరియొకటి అట్టి వాపు జ్వరాదియందైన అసాధ్యమనియు, జ్వరమధ్యమందైనకష్టసాధ్యమనియు, జ్వరాన్తమునందైన సుఖసాధ్యమనియును వచించెదరు.

భుగ్ననేత్రసన్నిపాత లక్షణము

భుగ్నం విలోచనద్వంద్వం తోయస్రావశ్చ సన్తతమ్,
నిరీక్షణేన రహితం ప్రలాపభ్రమకంపనమ్. ४३
జ్ఞాతవ్యస్సన్నిపాతోయం భుగ్ననేత్రాఖ్య ఉద్ధతః,

తా. కన్నులువక్రములైయుండుట, నీరుకారుట, చూపులేకయుండుట, తరుచు మాటలాడుట, భ్రమయుట, వణకు ఇట్టిలక్షణములుంగలిగిన భుగ్ననేత్రసన్నిపాతమని తెలియవలయును.

అన్యచ్చ.—

జ్వరబలాపచయస్స్మృతిశూన్యతాశ్వసనభుగ్నవిలోచనమోహితః,
ప్రలపనభ్రమకంపనశోషవాం స్త్యజతి జీవితమాశు సభుగ్నదృక్,

తా. జ్వరము, బలక్షయము, స్మృతినాశము, శ్వాస, వక్రదృష్టి, మూర్ఛ, వదరుట, భ్రమ, కంపము, వాపు ఇట్టిలక్షణములుగలది భుగ్ననేత్రసన్నియని ఎఱుంగవలయును. ఇది మృత్యువును గలుగంజేయును.

రక్తోష్ఠసన్నిపాతలక్షణము

జిహ్వోష్ఠద్వయవిస్ఫోటో రక్తస్రావశ్చ వేగతః. ४४
శ్వాసశ్శిరో భ్రమః కంపో జిహ్వా శ్యామా సకంటకా,
రక్తోష్ఠసన్నిపాతోయం విజ్ఞేయశ్చ సుభీషణః. ४५

తా. నాలికె పెదవులుపగిలి నెత్తురుకారుచుండుట, దగ్గు, తలదిరుగుట, వణుకు, నాలికె నల్లనై ముల్లుబారియుండుట ఇట్టిలక్షణములుగలది భయంకరమైన రక్తోష్ఠసన్నిపాతమని యెఱుంగవలయును.

ప్రకారాంతరమున రక్తష్ఠీవిసన్నిపాతలక్షణము

రక్తష్ఠీవీ జ్వరవమితృషా మోహశూలాతిసారా
హిక్కాధ్మానభ్రమణదవథుశ్వాససంజ్ఞాప్రణాశాః
శ్యావారక్తాప్యథచ రసనామండలోద్ధానరూపా,
రక్తష్ఠీవీ నిగదిత ఇహ ప్రాణహంతా ప్రసిద్ధః. ४६

తా. రక్తముమియుట, శ్వాసము, వాంతి, దప్పి, మోహము, శూల, అతిసారము, ఎక్కిళ్లు, కడుపుబ్బుట, సొమ్మసిల్లుట, తాపము, ఉబ్బసము, ప్రజ్ఞలేక యుండుట, నాలికె నల్లనైనను, ఎఱ్ఱనైననుండుట, నాలికయందు దేహమున బగ్గలుగలుగుట ఇట్టిలక్షణములుగలది రక్తష్ఠీవిసన్నిపాతమని తెలియవలయును. ఇది ప్రాణములదీయును.

### ప్రలాపసన్నిపాత లక్షణము

కంపః ప్రలాపస్సన్తాపో వాతశ్లేష్మప్రకోపనం,
హిక్కాతాపజ్వరశ్చైవ ప్రలాపే సన్నిపాతకే. ౪౮

తా. కంపము, తరచుమాటలాడుట, అతితాపము. వాతశ్లేష్మప్రకోపము, ఎక్కిళ్లు, తాపజ్వరము ఇట్టిలక్షణములుగలది ప్రలాపసన్నిపాతమని తెలియవలయును.

కంపప్రలాపపరితాపనశీర్షపీడా
ప్రౌఢప్రభావపవమాన కఫోన్యచిన్తాః.
ప్రజ్ఞాప్రణాశవికలప్రచురప్రవాదః
క్షిప్రం ప్రయాతి పితృపాలపదం ప్రలాపీ. ౪౯

తా. కంపము, వదురుట, సంతాపము, తలనొప్పి, వాతము, శ్లేష్మము ప్రకోపముగ నుండుట, అన్యచింత, యేమితోచకయుండుట, (చిత్తవైకల్యము) తరుచుగ మాటలాడుట ఇట్టిలక్షణములుగలది ప్రలాపసన్నియని తెలియవలయును. ఈప్రలాపసన్నిపాతమున శీఘ్రముగా యమునికడకు రోగి చనునని తెలియవలెను.

### జిహ్వకసన్నిపాతలక్షణము

నిశ్వాసవేగసన్తాపః శ్వాసః కఠినజిహ్వతా,
కంటకాశ్యామజిహ్వాత్వం మూకబాధిర్యజాడ్యకాః. ౫౦
జిహ్వకస్సన్నిపాతోయమసాధ్యఇతి నిర్దిశేత్,

తా. నిట్టూర్పు వేగముగ విడుచుట, తాపము దగ్గు నాలుక కఠినమై ముల్లుబారి నల్లనైయుండుట, మాటలుడుగుట, చెముడు, జడత్వము ఇవిగలిగిన జిహ్వకసన్నిపాతమని తెలియవలయును. ఇది అసాధ్యము.

అన్యచ్చ.—

శ్వసనకాసదవథ్వతివిహ్వలః కఠినకంటకసంవృతజిహ్వకః. ౫౧
బధిరమూకబలక్షయలక్షణో భవతి కష్టతరస్సతుజిహ్వకః,

తా. నిట్టూర్పు, దగ్గు, సంతాపము, వివశముగనుండుట, నాలుకకఠినముగనుండి ముల్లుబారియుండుట, చెవుడు, మాటలులేకయుండుట, బలక్షయము ఇట్టిలక్షణములు గలది జిహ్వకసన్నియని తెలియవలయును. ఇది కష్టసాధ్యము.

## అభిన్యాససన్నిపాతలక్షణము

దోషత్రయజ్వరశ్శ్వాసస్స్నిగ్ధాస్యత్వమనిద్రతా, ౫౨
అంగవైకల్యతాపేచ బలహానిస్తృషామదః,
ఇత్యుత్కటస్సన్నిపాతో హ్యభిన్యాసస్సుదారుణః. ౫౩

తా. వాతపిత్తశ్లేష్మము లేకమైయుండుజ్వరము, శ్వాస, నోరుజిడ్డుగనుండుట, నిద్రలేకుండుట, ఒడలు వికలముగనుండుట, తాపము, బలహీనత, దప్పి, మదము ఇవిగలిగియుండిన అసాధ్యమగు అభిన్యాససన్నిపాతమని తెలియవలయును.

అన్యచ్చ.—

దోషత్రయస్నిగ్ధముఖత్వ నిద్రావైకల్య నిశ్చేష్టనకష్టవాచః,
బలప్రణాశశ్శ్వసనగ్రహాశ్చాభిన్యాసఉక్తోనను మృత్యుకల్పః. ౫౪

తా. వాతపిత్తశ్లేష్మము లేకమైయుండుట, ముఖము స్నిగ్ధముగ నుండుట, నిద్రలేకయుండుట, నిశ్చేష్టితముగ నుండుట, కష్టముగ సంభాషించుట, బలహాని, శ్వాసాదిబంధము ఇట్టి లక్షణములుగలది అభిన్యాససన్నిపాతమని తెలియవలయును. ఇదిగూడనసాధ్యము.

## సాధ్యసన్నిపాతములు

సన్ధికస్తాంద్రికశ్చైవ ప్రలాపశ్చిత్తవిభ్రమః,
జిహ్వకః కర్ణికశ్చైవ షట్ సాధ్యాః పరికీర్తితాః. ౫౫

తా. సన్ధికసన్ని, తాంద్రికసన్ని, ప్రలాపసన్ని, చిత్తవిభ్రమసన్ని, జిహ్వకసన్ని, కర్ణికసన్నిపాతములు ఈయారును సాధ్యములని వచించెదరు.

## అసాధ్యసన్నిపాతములు

హృద్దాహశ్చాన్తకో భగ్ననేత్రస్స్యాత్కంఠకూజనః,
రక్తోష్ఠశ్శీతగాత్రశ్చ హ్యభిన్యాసోతిదారుణః. ౫౬
సన్నిపాతాస్సప్త చైతే హ్యసాధ్యాః పరికీర్తితాః,

తా. హృద్దాహసన్నిపాతము, అన్తకసన్నిపాతము, భగ్ననేత్రసన్నిపాతము, కంఠకుబ్జసన్నిపాతము, రక్తోష్ఠసన్నిపాతము, శీతగాత్రసన్నిపాతము, అభిన్యాససన్నిపాతము ఈ యేడును అసాధ్యములని వచించెదరు.

## సన్నిపాత దివసప్రమాణము

సన్ధికే సప్తదివసాహ్యన్తకే వాసరా దశ. ౫౭
హృద్దాహే వింశతిశ్చైవ విభ్రమే హ్యేకవింశతిః,

ఏకః పక్షశ్శీతగాత్రే తాంద్రికే పంచవింశతిః. ౫౮
అథవా వాసరాస్సప్త కంఠకుబ్జే త్రయోదశ,
మాసత్రయం కర్ణికేచ భుగ్ననేత్రే దినాష్టకమ్. ౫౯
దశవాసరాశ్చ రక్తోష్ఠే ప్రలాపేతు చతుర్దశ,
జిహ్వకే షోడశదినాన్యభిన్యాసోర్ధమాసికః. ౬౦
ఏతేషాం సన్నిపాతానాం ప్రమాణం పరికీర్తితం,

తా. సన్ధికమునకు ౭ దినములు, అన్తకసన్నికి ౧౦ దినములు, హృద్దాహసన్నికి ౨౦ దినములు, చిత్తవిభ్రమసన్నికి ౨౧ దినములు, శీతగాత్రసన్నికి ౧౫ దినములు, తాంద్రికసన్నికి ౨౫ దినములు లేదా ౭ దినములు, కంఠకుబ్జసన్నికి ౧౩ దినములు, కర్ణికసన్నికి, ౯౦ దినములు, భుగ్ననేత్రసన్నికి ౮ దినములు, రక్తోష్ఠసన్నికి ౧౦ దినములు, ప్రలాపసన్నికి ౧౪ దినములు, జిహ్వకసన్నికి ౧౬ దినములు, అభిన్యాససన్నికి ౧౫ దినములు ఇటుల సన్నిపాతదినప్రమాణములం తెలిసికొనవలయును.

సద్యస్త్రిపంచసప్తాహైర్దశద్వాదశభిర్దినైః. ౬౧
ఏకవింశతిభిర్యుక్తస్సన్నిపాతీ సుజీవతి,

తా. సన్నిపాతజ్వరము వచ్చిననాడును ౩, ౫, ౭, ౧౦, ౧౨, ౨౧ దినముల యందును మరణము సంభవించును. ఆదినములు దాటినచో మనుజుడు బ్రదుకును.

సప్తమీ ద్విగుణా యావన్నవమ్యైకాదశీ తథా. ౬౨
ఏషా త్రిదోషమర్యాదా మోక్షాయచ వధాయచ,
పిత్తకఫానిలవృద్ధ్యా దశదివసద్వాదశాహసప్తాహాత్. ౬౩
హన్తి విముంచతి పురుషం త్రిదోషజో ధాతుమలపాకాత్,

తా. సన్నిపాతమునందు ౭, ౧౪, ౯, ౧౮, ౧౧, ౨౨ యీసంఖ్యలుగలదివసములు చంపుటకుగాని, విడిచిపెట్టుటకుగాని ప్రమాణదినములని యెఱుంగవలయును. మఱియు, సన్నిపాతజ్వరమునందు పిత్తము ప్రకోపించియుండి అందు ధాతుపాకముగలిగియుండిన ౧౦ దివసంబులనియు, కఫప్రకోపమునందు ధాతుపాకముగలిగియుండిన ౧౨ దివసంబులనియు, వాతప్రకోపమునందు ధాతుపాకముగలిగియుండిన ౭ దివసంబులనియు, క్రమముగ మరణప్రమాణదివసంబుల నెఱుంగవలయును. ఇటులనే, వాత, పిత్త, కఫప్రకోపముల యందు మలపాకముగలిగి పైసంఖ్యగలదినంబు లతిక్రమించిన జీవించునని యెఱుంగ వలయును.

### ధాతుపాక లక్షణము

నిద్రానాశో హృది స్తమ్భో విష్టంభో గౌరవాఽరుచీ. ౬౮
అరతిర్బలహానిశ్చ ధాతూనాం పాకలక్షణం,

తా. నిదురలేకయుండుట, రొమ్ముడుచుకొనుట, మలమూత్రనిరోధనము, శరీరము బరువుగనుండుట అరుచి, దేనియం దిష్టములేకయుండుట, బలహీనత ఇట్టిలక్షణములు గలది ధాతుపాకమని యెఱుంగవలయును.

### మలపాకలక్షణము

దోషప్రకృతిగామిత్వం లఘుతా జ్వరదేహయోః. ౬౯
ఇంద్రియాణాం చ వైమల్యం దోషాణాం పాకలక్షణం,

తా. వాతపిత్తకఫములు వికృతిమాని ప్రకృతిలోనికి వచ్చుట, జ్వరము దేహము ఇవిలఘువుగనుండుట, ఇంద్రియములు ప్రసన్నములుగనుండుట ఇట్టిలక్షణములుగలది దోషపాకమని యెఱుంగవలయును.

### సంధికసన్నిపాత కషాయము

మహాబలాం కోలమూలం గ్రంథికం చవ్యచిత్రకే. ౭౦
సువహాకట్ఫలశ్చేతి క్వాథస్సన్ధికనాశనః,

తా. పెద్దముత్తవపులగ, ఊడుగవేరు, పిప్పలిమూలము, చవ్యము, చిత్రమూలము, సన్నరాస్న, కవ్వగుమ్ముడు ఇవి సమభాగములుగవైచి, కషాయముపెట్టియిచ్చిన సంధిక సన్నిపాతముమానును.

### అంతకసన్నిపాత కషాయము

వహ్నిః శ్వదంష్ట్రా నిర్గుండీ పటోలః కోలమూలకే. ౭౧
త్రికటుస్సర్షపశ్చేతి క్వాథ స్త్వంతకనాశనః,

తా. చిత్రమూలము పెద్దపల్లేరు, వావిలి, చేదుపొట్ల, చవ్యము, పిప్పలిమూలము, త్రికటుకములు, ఆవాలు ఇవి సమాంశములుగ కషాయముకాచియిచ్చిన అంతక సన్ని పాతముమానును.

### హృద్దాహసన్నిపాతకషాయము

కటువృక్షఃకుండలినోవరుణోఽగ్నిశ్చపర్పటీ. ౭౨
సర్పాక్షీనాగరంచేతి క్వాథో రుద్దాహనాశనః,

తా. వరగోగు, తెల్లవుప్పి, నల్లవుప్పి, ఉలిమిడి, చిత్రమూలము, పర్పాటకము, సర్పాక్షి, శొంఠి ఇవి సమముగవైచి కషాయము కాచియిచ్చిన హృద్దాహసన్నిపాతము మానును.

—॥ చిత్తవిభ్రమసన్నిపాతమునకుకషాయము ॥—

నిర్గుండీ బృహతీబీజం మరిచం లశునం కణా. ౧౯
భృంగనాగరకంచేతి క్వాథః చిత్తభ్రమాపహః,

తా. వావిలి, ములకపంటివిత్తులు, మిరియాలు, ఉల్లిపాయలు, పిప్పళ్లు, గుంటగలగర, శొంఠి ఇవి సమభాగములుగ కషాయముకాచి యొసంగిన చిత్తవిభ్రమ సన్నిపాతముమానును.

—॥ శీతాంగసన్నిపాతమునకు కషాయము ॥—

పంచకోలం త్రికటుకం కటువృక్షఃకుమారికా. ౨౦
పటోలః పర్పటశ్చేతి క్వాథశ్శీతాంగనాశనః,

తా. పంచకోలములు, త్రికటుకములు, వరగోగు, కలబంద, చేదుపొట్ల, పర్పాటకము ఇవి సమాంశములుగ కషాయముపెట్టియిచ్చిన శీతాంగసన్నిపాతము మానును.

—॥ తాంద్రికసన్నిపాతమునకు కషాయము ॥—

కటువృక్షః పంచకోలం తిక్తశాకోశ్వగుగ్గులూ. ౨౧
గృహధూమశ్చేత్యమీషాం క్వాథస్తాంద్రికనాశకః,

తా. వరగోగు, పంచకోలములు, ఉలిమిడివేరు, పెన్నేరుగడ్డ, గుగ్గిలము ఇవి సమభాగములుగ కషాయముకాచి కరధూపమువైచియిచ్చిన తాంద్రికసన్నిపాతముమానును.

—॥ మఱియొకకషాయము ॥—

పాటలాచిత్రవరుణ సింధువారదురాలభా. ౨౨
పటోలనాగరైః క్వాథస్తాంద్రికే సన్నిపాతకే,

తా. కలిగొట్టు, చిత్రమూలము, ఉలిమిడి, తెల్లవావిలి, దూలగొండి, చేదుపొట్ల, శొంఠి ఇవి సమభాగములుగ కషాయముపెట్టియిచ్చిన తాంద్రికసన్నిపాతము మానును.

—॥ కంఠకుబ్జసన్నిపాతమునకు కషాయము ॥—

బిల్వాకాశ్మర్యతర్కారీపటోలం కోలపర్పటే. ౨౩
వ్యాఘ్రీచ నాగరం చైషాం క్వాథః కంఠకుబ్జజిత్,

తా. మారేడువేరు, పెద్దగుమ్ముడు, తక్కాలి, చేదుపొట్ల, చవ్యము, పర్పాటకము వాకుడు, శొంఠి ఇవి సమముగ కషాయముపెట్టియిచ్చిన కంఠకుబ్జసన్నిపాతము మానును.

—॥ కర్ణికసన్నిపాతమునకు కషాయము ॥—

త్రిబలా త్రికటుర్వ్యాఘ్రీ చిత్రకం గ్రంధికం వరా. ౨౪
రవిమూలంచేత్యమీషాం క్వాథస్సాన్యత్కర్ణికాపహః,

తా. ముత్తవపులగములు మూడు, త్రికటుకములు, వాకుడు, చిత్రమూలము, పిప్పలిమూలము, పెన్నేరు, జిల్లేడువేరు ఇవియన్నియు సమముగచేర్చి కషాయము పెట్టి యిచ్చిన కర్ణికసన్నిపాతము మానును.

భుగ్ననేత్రసన్నిపాతమునకు కషాయము

స్వాదుకంటకనిర్గుండ్యౌ గ్రంధికం ఘనపర్పటౌ. 21
శుంఠీరవిరితి క్వాథో భుగ్ననేత్రం హరేద్ధ్రువమ్,

తా. పల్లేరు, వావిలి, పిప్పలిమూలము, తుంగముస్తలు, పర్పాటకము, శొంఠి, జిల్లేడువేరు ఇవి సమముగచేర్చి కషాయపెట్టియిచ్చిన భుగ్ననేత్రసన్నిపాతము మానును.

రక్తోష్ఠసన్నిపాతమునకు కషాయము

ఫలత్రయం పర్పటకః పటోలో వహ్నిపాటలే. 22
శుంఠ్యర్క ఇతిచ క్వాథో రక్తోష్ఠే సన్నిపాతకే,

తా. త్రిఫలములు, పర్పాటకము, చేదుపొట్ల, చిత్రమూలము, కలిగొట్టు, శొంఠి, జిల్లేడు ఇవి సమముగ కషాయముపెట్టి యిచ్చిన రక్తోష్ఠసన్నిపాతము మానును.

ప్రలాపసన్నిపాతమునకు కషాయము

అంకోలం చిత్రకం దార్వీ పటోలో నాగరామృతం. 23
గ్రంధికం వరుణశ్చేతి క్వాథో హన్తి ప్రలాపకం,

తా. ఊడుగవేళ్లు, చిత్రమూలము, మానిపసపు, చేదుపొట్ల, శొంఠి, తిప్పతీగె, పిప్పలిమూలము, ఉలిమిడివేరు ఇవి సమముగ కషాయము, పెట్టియిచ్చిన ప్రలాపసన్నిపాతము మానును.

జిహ్వాకసన్నిపాతమునకు కషాయము

కుండలీ కటుపృశ్న్యౌ పంచకోలం బలాత్రయమ్. 24
ఏషాం క్వాథః కణాయుక్తో జిహ్వాకే సన్నిపాతకే,

తా. తెల్లయుప్పి, పరగోగువేరుచెక్క, పిప్పళ్లు, పిప్పలిమూలము, చవ్యము చిత్రమూలము, శొంఠి, పెద్దముత్తవపులగ, చిన్నముత్తవపులగ, నాగముత్తవపులగ ఇవి సమభాగములుగజేర్చి కషాయముపెట్టి ఆకషాయమునందు పిప్పలి చూర్ణము కలిపి సేవించిన జిహ్వాకసన్నిపాతము నివర్తించును.

అభిన్యాససన్నిపాతమునకు కషాయము

ద్వికుండలి ద్విబృహతీ త్రిబలా త్రిఫలావచాః. 25
పంచకోలమితి క్వాథస్త్వభిన్యాసం హరేద్ధ్రువం,

తా. తెల్లయుప్పి, నల్లయుప్పి, వాకుడు, ములక, పెద్దముత్తవపులగ, చిన్నముత్తవ పులగ, సాగముత్తవపులగ, కరక్కాయ, తాడికాయ, ఉసిరికవలుపు, వస, పిప్పళ్ళు పిప్పలిమూలము, చవ్యము, చిత్రమూలము, శొంఠి ఇవి సమముగ వైచి కషాయము పెట్టి యిచ్చిన అభిన్యాసనన్నిపాతము నివర్తించును.

త్రయోదశసన్నిపాతములకు కషాయము

కణాజయాస్తి భూనింబా వచాపిప్యకనాగరే. ౮౦
పటోలం పర్పటశ్చేతి క్వాథస్స్యాత్సన్నిపాతజిత్,

తా. పిప్పళ్లు, తక్కలివేళ్ళు, నెలవేము, వస, ఓమము, శొంఠి, చేదుపొట్ల, పర్పాటకము ఇవి సమభాగములుగ వైచి కషాయము పెట్టిపుచ్చుకొనిన పదుమూడుసన్నిపాతములు మానును.

దశమూల కషాయము

బలాజయా బృహత్యౌచ శ్రీపర్ణి బిల్వపాటలే. ౮౧
డుండుకశ్చ స్థిరే హ్యేష వర్గోయం దశమూలకః,
శుంఠీయుతః కషాయోయం సన్నిపాతాన్జయేత్సమాన్. ౮౨

తా. ముత్తవపులగవేళ్లు, తక్కలివేళ్లు, వాకుడువేళ్లు, ములకవేళ్ళు, పెగ్గుమ్ముడు వేళ్ళు, మారేడువేళ్ళు, కలిగొట్టువేళ్ళు, దుందిలపువేళ్ళు, కోలపొన్నవేళ్ళు, ముయ్యాకు, నేలపొన్న ఇవి సమాంశములుగ కషాయము పెట్టి అందు శొంఠిచేర్చి సేవించిన సర్వసన్నిపాతములు మానును.

సంధికసన్నిపాతమునకు భూతభైరవరసము

పారదం గంధకం తామ్రం మర్ద్యం వహ్నికషాయకే,
వజ్రమూషాన్తరే పాచ్యం వాలుకాయన్త్రకే దినమ్. ౮౩
మార్జారజాంబుకైః పిత్తైర్భావితం ప్రహరద్వయమ్,
గుంజామాత్రం చానుపానైర్దద్యాచ్ఛీతోదకేనవా. ౮౪
సన్నికం తత్క్షణే హన్తి దధ్యన్నం పథ్యమాచరేత్,
నారికేళోదకం పానే రసోయం భూతభైరవః. ౮౫

తా. రసము, గంధకము, తామ్రభస్మము ఇవి సమాంశములుగ చిత్రమూలకషాయముచే మర్దించి వజ్రమూషయందునిచి వాలుకాయంత్రమున ౧ దినము వండి పిల్లి నక్క పీటిపిత్తములచే ౨ యామములు మర్దించి గుంజామాత్రము అనుపానవిశేషమున

గాని శీతోదకముచేగాని సేవించిన సంధికసన్నిపాతముమానును. దీనికి పథ్యము పెరుగన్నము భుజించి దాహమునకు నారికేళోదకమును బుచ్చుకొనవలయును.

## అన్తకసన్నిపాతమునకు, విజయభైరవరసము

హారవీర్యం వత్సనాభం వంగం నాగం మృతాభ్రకమ్,
మర్దయే ద్దినమేకంచ కటుత్రితయజే రసే. ౮౬
ద్వియామం వాలుకాయన్త్రే పాచితం వజ్రమూషయా,
స్వాంగశీతలముద్ధృత్య శునీపిత్తేన భావయేత్. ౮౭
చణమాత్రం పిబేచ్చాను నారికేళోదకేనచ,
తత్క్షణేన వినశ్యేత్తు హ్యంతకస్సన్నిపాతకః. ౮౮
ఇచ్ఛాపథ్యం ప్రదాతవ్యం రసో విజయభైరవః,

తా. రసభస్మము, శుద్ధిచేసిననాభి, వంగభస్మము, నాగభస్మము, అభ్రకభస్మము ఇవియన్నియు సమాంశములుగ ఖల్వమునందునిచి, త్రికటుకరసముచే నొకదినము మర్దించి, వజ్రమూషయం దునిచి వాలుకాయంత్రమున ౨ యామములు వండి స్వాంగశీతలమున దీసి ఆడకుక్కపిత్తమునభావనచేసి శెనగగింజప్రమాణము నారికేళోదకముతో బుచ్చుకొనిన అంతకసన్నిపాతము తత్క్షణమునందే మానును. ఇందుకు నిచ్ఛాపథ్యంబిడవలయును.

## హృద్దాహసన్నిపాతమునకు సంగరభైరవరసము

మృతతామ్రం మృతం తీక్ష్ణం త్రిక్షారం పారదం సమమ్. ౮౯
పఞ్చకోలకషాయేణ దినమేకంతు మర్దయేత్,
డోలాయన్త్రే పచేద్యామం భావ్యం కుక్కుటపిత్తకే. ౯౦
ద్విమాషమాత్రం దాతవ్యం మధుపిప్పలికాయుతం,
హృద్దాహం హన్తి శీఘ్రేణ రసస్సంగరభైరవః. ౯౧

తా. తామ్రభస్మము, లోహభస్మము, సద్యక్షారము, యవక్షారము, సజ్జకారము రసభస్మము ఇవియన్నియు సమాంశములుగ పంచకోలకషాయముచే ౧ దినము మర్దనచేసి ఈకషాయమునందే డోలాయంత్రమున ౧ యామము వండి కోడిపిత్తమున భావనచేసి ౨ మాషములయెత్తు పిప్పలిచూర్ణము, తేనె ఈయనుపానములతో సేవించిన హృద్దాహసన్నిపాతము మానును.

## చిత్తభ్రమసన్నిపాతమునకు మదనభైరవరసము

రసం మణిశిలాగంధం సైంధవం మృతతామ్రకం,
బృహతీఫలజద్రావే మర్దితం గుళికీ కృతమ్. ౯౨

మూషాయాం భూపుటే యామం వాలుకాయన్త్రకే పచేత్,
స్వాంగశీతలముద్ధృత్య గవ్యపిత్తేన భావయేత్. ౯౩
చణమాత్రం ప్రదాతవ్యం నారికేళజలేనచ,
అథవా త్రికటుద్రావైర్నాశయేచ్చిత్తవిభ్రమమ్. ౯౪
దధ్యన్నం దాపయేత్పథ్యం రసో మదనభైరవః,

తా. శుద్ధిచేసినరసము, మణిశిల, గంధకము, సైంధవలవణము, తామ్రభస్మము వీనిని సమాంశములుగ ఖల్వమునందునిచి ములకపండ్లరసమున మర్దించి గుళికలుచేసి వజ్రమూషయందునిచి వాలుకాయంత్రమున ౧ యామము భూపుటమిడిస్వాంగశీతలమునదీసి గోవుపిత్తమున భావనజేసి, శెనగగింజంతప్రమాణము నారికేళోదకము లేక త్రికటుకషాయము వీనియందు సేవించిన చిత్తవిభ్రమసన్నిపాతముమానును. ఇందుకు పథ్యము పెరుగన్న మివ్వవలయును.

—శీతాంగసన్నిపాతమునకు ఆనందభైరవరసము—

టంకణం హింగుళం గంధం హారవీర్యంచ తాళకమ్. ౯౫
తీక్ష్ణం వంగం తామ్రనాగే మర్దితం త్రిఫలాద్రవైః,
పర్పటస్య కషాయేణ డోలాయంత్రే దినం పచేత్. ౯౬
ఫణిపిత్తేన సంభావ్యం గుంజామాత్రం ప్రదాపయేత్,
తత్క్షణం నాశయేచ్చైవ శీతాంగం సన్నిపాతకమ్. ౯౭
తక్రభక్తం భవేత్పథ్యం రసో హ్యానందభైరవః,

తా. శుద్ధిచేసినవెలిగారము, ఇంగిలీకము, గంధకము, రసము, తాళకము, లోహభస్మము, వంగభస్మము, తామ్రభస్మము వీనిని సమభాగములుగ ఖల్వమునందునిచి, త్రిఫలకషాయమున మర్దించి పర్పాటకకషాయమునందు డోలాయంత్రమున ౧ దినము వండి కృష్ణసర్పముయొక్క పిత్తమున భావనజేసి గుంజామాత్రము అనుపానవిశేషమునిచ్చిన తత్క్షణమునందే శీతాంగసన్నిపాతము మానును. ఇందుకు పథ్యము మజ్జిగన్నంబిడవలయును.

—తాంద్రికసన్నిపాతమునకు మనోభైరవరసము—

త్రిక్షారం పంచలవణం మృతతామ్రం రసం సమం. ౯౮
అర్కమూలకషాయేణ దినాని త్రీణి మర్దయేత్,
సంశోష్య వాలుకాయంత్రే దినం వైవజ్రమూషయా. ౯౯
స్వాంగశీతలముద్ధృత్య ఖరపిత్తేన భావయేత్,
దాతవ్యం మాషమాత్రంచ మధుకస్యానుపానతః. ౧౦౦

తత్క్షణేన వినశ్యేత్తు తాంద్రికస్సన్నిపాతకః,
క్షనో భైరవనామాయం రసస్సర్వత్ర పూజ్యతే. ౧౦౧

తా. సర్జక్షారము, యవక్షారము, సజ్జక్షారము, పంచలవణములు, తామ్రభస్మము, రసభస్మము వీనిని సమాంశములుగ గ్రహించి ఖల్వమునందునిచి జిల్లేడుపాలకషాయమున 3 దినములు మర్దించి, వజ్రమూషయందునిచి వాలుకాయంత్రమున ౧ దినము వండి స్వాంగశీతలమున దించి గాడిదపిత్తముచే భావనచేసి గురుమాత్రము తేనెతో సేవించిన తాంద్రికసన్నిపాతము మానును.

## కంఠకుబ్జసన్నిపాతమునకు స్వచ్ఛందభైరవరసము

రసం గంధం టంకణంచ విషం వంగం ఘృతం సమమ్,
త్రిఫలాయాః కషాయేణ మర్దితం దివసత్రయమ్. ౧౦౨
డోలాయంత్రే యామమాత్రం పాచితం మన్దవహ్నినా,
కోలపిత్తే భావయిత్వా గుంజామాత్రం ప్రదాపయేత్. ౧౦౩
ఆర్ద్రికస్యానుపానేన నిహన్యాత్కంఠకుబ్జకమ్,
దధ్యన్నం దాపయేత్పథ్యం తృష్ణాయాం శీతలం జలమ్. ౧౦౪
రాజోపచారాన్కుర్వీత రసః స్వచ్ఛందభైరవః,

తా. రసము, గంధకము, వెలిగారము, నాభి, వంగభస్మము వీనిని సమాంశములుగ త్రిఫలకషాయముచే 3 దినములు మర్దించి యీకషాయమునందే డోలాయంత్రమున ౧ యామము మందాగ్నిచే వండి స్వాంగశీతలమున దించి పందిపిత్తమున భావనజేసి గుంజామాత్రము అల్లపురసముతో నిచ్చిన కంఠకుబ్జసన్నిపాతముమానును. ఇందుకు పథ్యము పెరుగన్నమిడి శీతోదకము దాహమునకిచ్చి రాజోపచారములంజేయవలయును.

## కర్ణికసన్నిపాతమునకు కళ్యాణభైరవరసము

రసం విషం విషం గంధం నాగం వంగం కణాసమమ్, ౧౦౫
దినమేకం చిత్రకేణ మర్దితం గుళికీకృతమ్,
వజ్రమూషాగతం పాచ్యం వాలుకాయన్త్రకే దినమ్. ౧౦౬
స్వాంగశీతలముద్ధృత్య మత్స్యపిత్తేన భావితమ్,
చణమాత్రం ప్రదాతవ్యం కర్ణికం హన్తి తత్క్షణాత్. ౧౦౭
క్షీరాన్నం శర్కరాయుక్తం పథ్యం దద్యాత్ప్రయత్నతః,
భక్షయేదిక్షుఖండాని రసః కళ్యాణభైరవః. ౧౦౮

తా. రసము, నాభి, పామువిషము, గంధకము, సీసభస్మము, వంగభస్మము, పిప్పళ్ళు వీనిని సమాంశములుగ ౧ దినము చిత్రమూలకషాయముచే మర్దించి గుళికచేసి వజ్రమూష యందునిచి వాలుకాయంత్రమున ౧ దినము వండి స్వాంగశీతలమునదీసి మత్స్యపిత్తముచే భావనజేసి శెనగగింజప్రమాణము అనుపానయుక్తముగ సేవించిన కర్ణికసన్నిపాతము మానును. ఇందుకు పథ్యము పాలన్నము శర్కర యుక్తముగభుజించి పిదప చెరుకుబిళ్లలను భక్షించవలయును.

### భగ్ననేత్రసన్నిపాతమునకు విదారణభైరవరసము

హారవీర్యం తామ్రవంగే హ్యర్కక్షీరేణ మర్దితం,
డోలాయంత్రే పచేద్యామమేణపిత్తేన భావితమ్. ౧౦౯
గుంజామాత్రం ప్రదాతవ్యం త్రికటుక్యనుపానతః,
తత్క్షణేన వినశ్యేత్తు భగ్ననేత్రః సుదారుణః. ౧౧౦
రసో విదారణః ఖ్యాతో భైరవః ప్రాణరక్షకః,

తా. రసభస్మము, తామ్రభస్మము, వంగభస్మము వీనిని సమభాగములుగ జిల్లేడు పాలచే మర్దించి డోలాయంత్రమున ఈపాలచే ౧ యామమువండి పిదప జింకపిత్తమున భావనచేసి త్రికటు అనుపానముతో గుంజామాత్రము సేవించిన భగ్ననేత్రసన్నిపాతము మానును.

### రక్తోష్ఠసన్నిపాతమునకు సన్నిపాతభైరవరసము

శుద్ధసూతం విషం చాభ్రం గంధకం నాగటంకణే, ౧౧౧
వటక్షీరే దినం మర్ద్యం డోలాయన్త్రే దినం పచేత్,
మత్స్యమాహిషమాయూరపిత్తైర్భావ్యం దినత్రయమ్, ౧౧౨
దేయం ద్విమాషమాత్రం చ కణాక్వాథానుపానతః,
తత్క్షణేన నిహన్యాద్వై రక్తోష్ఠం హ్యతిభీషణమ్, ౧౧౩
ప్రసిద్ధస్సన్నిపాతాఖ్యభైరవో రస ఉత్తమః,

తా. రసము, నాభి, అభ్రకభస్మము, గంధకము, సీసభస్మము, వెలిగారము వీనిని సమాంశములుగ మఱ్ఱిపాలతో ౧ దినము మర్దించి డోలాయంత్రమున ౧ దినము వండి మీను, ఎనుబోతు, నెమలి వీనిపిత్తములచే ౩ దినములు భావనచేసి ౨ మాషముల ప్రమాణము పిప్పలికషాయముతో సేవించిన రక్తోష్ఠసన్నిపాతము మానును.

### ప్రలాపసన్నిపాతమునకు కారుణ్యభైరవరసము

పారదాభ్రే సమే ఖల్వే భృంగనీరేణ మర్దయేత్. ౧౧౪

వాలుకాయన్త్రకే పక్త్వా యామాన్తర్యామమాత్రకమ్,
స్వాంగశీతలముద్ధృత్య వారాహశిఖిపిత్తకే. ౧౧౪
భావితం మాషమాత్రంతు దద్యాద్దేవత్ప్రలాపజిత్,
తక్రభక్తం భవేత్పథ్యం నారికేళజలం పిబేత్. ౧౧౫
సర్వరోగాన్నిహన్త్యేష రసః కారుణ్యభైరవః,

తా. శుద్ధమైనరసభస్మము, అభ్రకభస్మము వీనిని సమముగ గుంటగలగరాకురసమున మర్దించి వజ్రమూషయందునిచి వాలుకాయంత్రమున ౧ యామము వండి స్వాంగశీతలమునదీసి అడవిపంది, నెమలి వీనిచేదున భావనచేసి అనుపానయుక్తముగ మాషప్రమాణముసేవించిన ప్రలాపసన్నిపాతముగాక సర్వరోగములు మానును.ఇందుకు పథ్యము మజ్జిగన్నము భుజించి నారికేళోదకము పానముచేయవలయును.

## జిహ్వకసన్నిపాతమునకు సిద్ధభైరవరసము

పారదం తాళకం తుల్యం కుమారీరసమర్దితమ్. ౧౧౬
డోలాయన్త్రే పచేద్యామం మత్స్యపిత్తేన భావయేత్.
చణకద్వయమాత్రంచ దేయం మధుకణాయుతమ్, ౧౧౭
జిహ్వికా సన్నిపాతఘ్నో రసోయం సిద్ధభైరవః,

తా. రసభస్మము, తాళకము వీనిని సమాంశములుగ జేర్చి కలబందరసముచే మర్దించి ఈరసమునందే డోలాయంత్రమున ౧ యామమువండి చేపపిత్తముచే భావనచేసి ౨ శెనగగింజలంత పిప్పలిచూర్ణము తేనె ఈయనుపానముతో సేవించిన జిహ్వక సన్నిపాతముమానును.

## అభిన్యాససన్నిపాతమునకు కరవాలభైరవరసము

హరవీర్యం రామఠంచ త్రిక్షారం కటుకత్రయమ్. ౧౧౮
గన్ధకం పంచలవణం పంచాగ్నిం త్రిఫలావిషమ్,
ఏతాని సమభాగాని హ్యర్కమూలకషాయకే. ౧౨౦
మర్దయేద్ద్వి దినం చాథ వాలుకాయన్త్రకే పచేత్,
ద్వియామాన్తే సముద్ధృత్య శునీపిత్తేన భావయేత్. ౧౨౧
గుంజాద్వయం ప్రదాతవ్యం నారికేళానుపానతః,
అభిన్యాసం హరేచ్ఛీఘ్రం దధ్యన్నం పథ్యమాచరేత్. ౧౨౨
ప్రసిద్ధః కరవాలాఖ్యభైరవో రస ఉత్తమః,

తా. రసము, ఇంగువ, సద్యక్షారము, యవక్షారము, సువేకారము, త్రికటుకములు, గంధకము, పంచలవణములు, చిత్రమూలపువేళ్ళు, వసగోగు, జిల్లేడువేళ్ళు, సొగదుంప, నల్లజీడి, కరక్కాయయొలుపు, తాడికాయయొలుపు, ఉసిరికయొలుపు, నాభి ఇవియన్నియు సమభాగములుగజేర్చి జిల్లేడువేళ్లకషాయముచే ౨ దినములు మర్దించి, మూషయందునిచి వాలుకాయంత్రమున ౨ ఝాములు వండి సాంగశీతలమునదీసి ఆడుకక్కపిత్తముచేభావన చేసి ౨ గురిగింజలంత నారికేళోదకముతోనిచ్చిన అభిన్యాససన్నిపాతము మానును. ఇందుకు పథ్యము పెరుగన్నం బిడవలయును.

### త్రయోదశసన్నిపాతములకు త్రయోదశభైరవవిశేషనామములు

భూతో విజయసంజ్ఞశ్చ సంగరో మదనస్తతః. ౧౨౩
ఆనందసంజ్ఞశ్చ తథా మనస్సంజ్ఞస్తథైవ చ,
స్వచ్ఛందసంజ్ఞకశ్చాపి కళ్యాణశ్చ విదారణః. ౧౨౪
సన్నిపాతోథ కారుణ్యస్సిద్ధాఖ్యః కరవాలకః,
భైరవాఖ్యా విజానీయాత్త్రయోదశ రసాభిషక్. ౧౨౫

తా. భూత భైరవము, విజయభైరవము, సంగరభైరవము, మదనభైరవము, ఆనందభైరవము, మనోభైరవము, స్వచ్ఛందభైరవము, కళ్యాణభైరవము, విదారణభైరవము సన్నిపాతభైరవము, కారుణ్యభైరవము, సిద్ధభైరవము, కరవాలభైరవము ఈ ౧౩ ను త్రయోదశసన్నిపాతములకు క్రమముగ త్రయోదశభైరవులని యెఱుంగవలయును.

### సన్నిపాతములకు, వీరవిక్రమరసము

పారదం టంకణం గంధం విషతిందుకబీజకం,
సైంధవం గ్రంథికం హింగు సమభాగం విచూర్ణయేత్. ౧౨౬
డోలాయంత్రే పచేద్యామం కోలపిత్తేన మర్దయేత్,
గుంజామాత్రం ప్రదత్తస్తు సర్వాన్ వై సన్నిపాతకాన్. ౧౨౭
నిహన్తి తత్క్షణాదేవ రసోయం వీరవిక్రమః,

తా. రసము, వెలిగారము, గంధకము, ముశిణివిత్తులు, సైంధవలవణము, పిప్పలిమూలము పేల్చినయింగువ యివిసమాంశములుగ చూర్ణముగావించి మంచినీట డోలాయంత్రమునం దొకయామమువండి పిదప పందిపిత్తముచే భావనచేసి గుంజామాత్రమనుపానయుక్తముగ నిచ్చిన సకలసన్నిపాతములను తత్క్షణమునందే నశింపజేయును.

### సన్నిపాతములకు త్రివిక్రమరసము

శుద్ధసూతం విషం తాళం భృంగనీరేణ మర్దితం. ౧౨౮

ప్రహరద్వయమాత్రం చ వాలుకాయన్త్రకే పచేత్,
వజ్రమూషేణ శీతాగ్నౌ ... మృదుచూర్ణయేత్. ౧౨౯
వల్లద్వయప్రమాణేన దద్యాత్సన్నిగ్రస్త కాద్రవైః,
త్రివిక్రమరసో నామ సన్నిపాతకులాంతకః. ౧౩౦

తా. రసభస్మము, నాభి, తాళకము వీనిని సమాంశములుగజేర్చి ౨ ఝాములు గుంటగలగరాకురసమున మర్దించి వజ్రమూషయందునిచి వాలుకాయంత్రమున ౨ యామములు వండి సాంగశీతలమునదీసి చూర్ణముగావించి ౨ వరిగింజలంత వావిలాకు రసముతో సేవించిన సన్నిపాతములు మానును.

సన్నిపాతములకు, జయవిక్రమరసము

విషం మనశ్శిలాతాళం గంధకం టంకణం సమం,
సర్వం జమ్బీరనీరేణ దినాని త్రీణి మర్దయేత్. ౧౩౧
డోలాయంత్రే పచేద్యామంతం నీత్వా చూర్ణయేత్తతః,
మత్స్యపిత్తే భావయిత్వా దద్యాద్గుంజాప్రమాణతః. ౧౩౨
సన్నిపాతాన్నిహన్త్యాశు రసోయం జయవిక్రమః.

తా. నాభి, మణిశిల, తాళకము, గంధకము, వెలిగారము వీనిని సమాంశములుగ గ్రహించి నిమ్మపండ్లరసముచే 3 దినములు మర్దించి యీరసమునందే డోలాయంత్రమున ౧ యామము వండి సాంగశీతలమున గ్రహించి పిదప మత్స్యపిత్తముచే ౧ దినము భావన చేసి గురిగింజప్రమాణము అనుపానవిశేషముతో నిచ్చిన సన్నిపాతములు మానును.

సన్నిపాతములకు, మహేంద్రరసము

సుశుద్ధం గరళం సూతం తాళకంచ మనశ్శిలా, ౧౩౩
రక్తపాషాణకం తుల్యం సర్వం ఖల్వే తు మర్దయేత్,
దుత్తూరపత్రజరసైరేకాహం మందవహ్నినా. ౧౩౪
డోలాయంత్రే విపాచ్యాథ శ్లక్ష్ణచూర్ణంతు కారయేత్,
గుంజామాత్రం ప్రదాతవ్యమనుపానవిశేషతః. ౧౩౫
సన్నిపాతాన్నిహన్త్యాశు మహేంద్రస్సరసోత్తమః,

తా. శుద్ధిచేసిననాభి, శుద్ధమైనరసభస్మము, తాళకము, మణిశిల దొడ్డిపాషాణము ఇవి సమభాగములుగ ఖల్వమునందునిచి ఉమ్మెత్తాకురసమున మర్దించి ఈరసమునందే డోలాయంత్రమున ౧ దినము మందాగ్నిచే వండి సాంగశీతలమునదీసి మెత్తగ చూర్ణించి గుంజామాత్రము అనుపానవిశేషయుక్తముగ నిచ్చిన సన్నిపాతములు నశించును.

### సన్నిపాతములకు లోకేశ్వరరసము

తాళకం దరదం సూతం వత్సనాభం సమం సమం. ౧౩౬
సర్వం భూనిమ్బనీరేణ మర్దయేద్గోళకీకృతమ్,
వజ్రమూషాన్తరే క్షిప్త్వా లేప్యా వస్త్రాన్మృత్తికా. ౧౩౭
వాలుకాయన్త్రకే పక్త్వా ద్వియామం మన్దవహ్నినా,
స్వాంగశీతలముద్ధృత్య ఛాగపిత్తేన భావయేత్. ౧౩౮
గుంజామాత్రం ప్రదత్తస్తు సన్నిపాతాని హన్త్యసౌ,
లోకేశ్వరరసో నామ్నా శమ్భునా పరికీర్తితః. ౧౩౯

తా. తాళకము, ఇంగిలీకము, రసభస్మము, నాభి వీనిని సమాంశములుగ నేలవేము రసమున మర్దించి ముద్దజేసి వజ్రమూషయం దునిచి చీలమన్నుయిచ్చి వాలుకాయంత్రమున రెండుయామములు మందాగ్నిచే వండి స్వాంగశీతలమునదీసి మేకచేదుచే భావన చేసి గుంజామాత్రము అనుపానయుక్తముగ నిచ్చిన సన్నిపాతములు మానును.

### సర్వసన్నిపాతములకు మహాభైరవరసము

మృతసూతం మృతం తామ్రం మృతలోహం మృతాభ్రకం,
మృతకాన్తం సమం ఖల్వే మర్ద్యం హంసపదీరసైః. ౧౪౦
విపాచ్య వాలుకాయన్త్రే కాచకూప్యన్తరే దినమ్,
ఉద్ధృత్య చూర్ణయేత్ఖల్వే కోలపిత్తేన భావయేత్. ౧౪౧
గుంజామాత్రం ప్రదత్తస్తు సర్వథా సన్నిపాతజిత్,
మహాభైరవనామాయం రసో భైరవనిర్మితః. ౧౪౨

తా. రసభస్మము, తామ్రభస్మము, లోహభస్మము, అభ్రకభస్మము, కాంతభస్మము వీనిని సమాంశములుగ ఖల్వమునం దునిచి హంసపాదియాకురసముచే మర్దించి గాజుకుప్పెయం దునిచి చీలమన్నుబూసి వాలుకాయంత్రమున నొకదినమువండి స్వాంగశీతలమునదీసి పందిపిత్తమున భావనచేసి గుంజామాత్రము అనుపానయుక్తముగ సేవించిన సర్వసన్నిపాతములు నశించును.

### సన్నిపాతములకు మృత్యుంజయరసము

మృతతామ్రాభ్రకే తాళం హరవీర్యం చ గన్ధకం,
సముద్రఫేనం చ సమం ఖల్వమధ్యే వినిక్షిపేత్. ౧౪౩
మర్దనం లాంగలీద్రావైః కృత్వా గజపుటే పచేత్,
స్వాంగశీతలముద్ధృత్య శిఖిచ్ఛాగాహిమత్స్యజైః. ౧౪౪

పిత్తైర్భావ్యం చతుర్యామం దేయం వల్లద్వయం హి తత్,
అనుపానవిశేషేణ సర్వథా సన్నిపాతసుత్. ౧౪౫

రోగమృత్యుభయం హన్తి మృత్యుంజయరసోత్తమః,

తా. అభ్రకభస్మము, తామ్రభస్మము, తాళకము రసము, గంధకము, సముద్రఫేనము వీనిని సమాంశములుగ ఖల్వమునం దునిచి పొత్తిదుంపరసమున మర్దించి యామద్వయం దునిచి ఒకగజపుటంబిడి సాంగశీతలమునదీసి నెమలి, మేక, త్రాచుపాము, చేప వీని చేదులచే నాలుగుఝామములు మర్దించి, రెండువల్లముల ప్రమాణము అనుపానయుక్తముగ సేవించిన పదమూడుసన్నిపాతములు మానును. రోగభయమును బోగొట్టుటయేగాక మృత్యుభయమునుగూడ నీమృత్యుంజయరసము పోగొట్టును.

## సన్నిపాతములకు ప్రళయానలరసము

పారదం వత్సనాభంచ హింగుళం టంకణం సమం. ౧౪౬
త్రిక్షారం పంచలవణం దీప్యకం కృష్ణజీరకమ్,
మృతతీక్ష్ణం మృతం తామ్రం సర్వం ఖల్వే విమర్దయేత్. ౧౪౭
కటుత్రయకషాయేణ వాలుకాయన్త్రకే పచేత్,
షడ్యామాన్తే సముద్ధృత్య ఫణిపిత్తేన భావయేత్. ౧౪౮
గుంజామాత్రప్రదానేన సన్నిపాతాన్ సమాన్జయేత్,
అనుపానవిశేషేణ రసోయం ప్రళయానలః. ౧౪౯

తా. రసభస్మము, నాభి, ఇంగిలీకము. వెలిగారము, సర్జక్షారము, యవక్షారము, సురేకారము, పంచలవణములు,ఓమము, నల్లజీలకఱ్ఱ, ఉక్కుభస్మము, తామ్రభస్మము వీనిని సమాంశములుగచేర్చి త్రికటుకషాయమున మర్దించి యామషయందునిచి వాలుకా యంత్రమునందు ఆరుఝామములు వండి సాంగశీతలమునదీసి తాచుపాముచేదుచే భావన చేసి గుంజామాత్రము అనుపానవిశేషయుక్తముగ నిచ్చిన ౧౩ సన్నిపాతములు మానును.

## సన్నిపాతములకు, పాశుపతాస్త్రరసము

ద్విపాషాణం ద్వితుత్థం చ నేపాళం తాళకం విషం,
సర్వతుల్యం శుద్ధసూతం అర్కక్షీరేణ మర్దయేత్. ౧౫౦
డోలాయన్త్రే పచేద్యామం సముద్ధృత్య విచూర్ణయేత్,
భావితం ఫణిపిత్తేన గుంజామాత్రం భిషగ్వరః. ౧౫౧

లశునస్య చ నీరేణ బ్రహ్మరంధ్రే విలేపయేత్,
తత్క్షణేన సహాన్త్యాశు సన్నిపాతాంస్త్రయోదశ. ౧౫౨
రసః పాశుపతాస్త్రోయం శఙ్కరేణ ప్రకల్పితః,

తా. ఉల్లిపాషాణము, గౌరీపాషాణము, మైలతుత్థము, పాలతుత్థము, నేపాళములు, తాళకము, నాభి ఇవి సమాంశములు; వీనికన్నిటిని సమాంశము శుద్ధమైనరసభస్మము వీనికన్నిటిని నేకముగ జిల్లేడుపాలచే మర్దించి డోలాయంత్రమున ౧ యామము వండి సాంగశీతలమున గ్రహించి చూర్ణించి పాముచేదుచే భావనచేసి గుంజామాత్రము వెల్లుల్లిరసముచే బ్రహ్మరంధ్రమునందు కత్తిచే చివ్వి లేపనముచేసిన త్రయోదశసన్నిపాతములు తత్క్షణమునందే మానుచు.

## త్రయోదశసన్నిపాతములకు రోగవిదారణరసము

హారవీర్యం వత్సనాభం టంకణం మాక్షికం కణా. ౧౫౩
తాళకం గంధకం చాభ్రం త్రిపాషాణం చ సైంధవం,
సర్వం భృంగస్య నీరేణ మర్దయేత్ప్రహరత్రయమ్. ౧౫౪
గుంజామాత్రప్రదానేన సన్నిపాతన్నమాన్యయేత్,
దధ్యన్నం దాపయేత్పథ్యం తృష్ణార్థం శీతలం జలమ్. ౧౫౫
ధన్వన్తరిప్రకథితో రసో రోగవిదారణః,

తా. రసము, నాభి, వెలిగారము, హేమమాక్షికము, పిప్పళ్లు, తాళకము, గంధకము, అభ్రకము, ఉల్లిపాషాణము, గౌరీపాషాణము, దొడ్డిపాషాణము, సైంధవలవణము వీనిని సమాంశములుగ చేర్చి గుంటగలగరాకు రసమున 3 ఝూములు మర్దించి గుంజామాత్రము అనుపానవిశేషయుక్తముగనిచ్చిన త్రయోదశసన్నిపాతములు మానును. ఇందుకు పథ్యము పెరుగన్నమిడి దాహమునకు శీతోదకము నివ్వవలయును.

## త్రయోదశసన్నిపాతములకు రాజరాజేశ్వరరసము

హారవీర్యం శుద్ధగంధం తాళకం మాక్షికం సమమ్. ౧౫౬
త్రిక్షారం దీప్యకం హింగుమర్దితం దివసద్వయం,
చిత్రమూలకషాయేణ వాలుకాయంత్రకే పచేత్. ౧౫౭
ద్వియామాన్తే సముద్ధృత్య మత్స్యపిత్తేన భావయేత్,
దత్తో గుంజామితస్సర్వసన్నిపాతవినాశనః. ౧౫౮
అనుపానవిశేషేణ రాజరాజేశ్వరో రసః,

తా. శుద్ధరసము, శుద్ధగంధకము, తాళకము, హేమమాక్షికము, త్రిక్షారములు, ఓమము, ఇంగువ వీనిని సమభాగములుగ చేర్చి చిత్రమూలకషాయమున రెండుదినములు మర్దించి వాలుకాయంత్రమున రెండుయామములు వండి పిదప చేపచేదుచే భావనచేసి గుంజామాత్రము అనుపానవిశేషసహితముగ సేవించిన త్రయోదశసన్నిపాతములు మానును.

## సన్నిపాతములకు, కాలాగ్నిరుద్రరసము

త్రిక్షారం పంచలవణం సూతభస్మవిషం సమమ్. ౧౪౯
సర్వం త్రిఫలసారేణ దినాని త్రీణి మర్దయేత్,
పాచితం వాలుకాయంత్రే దినం తద్వజ్రిమూషయా. ౧౫౦
సాంగశీతలముద్ధృత్య పంచపిత్తేన భావయేత్,
ఫణిపిత్తేథవా భావ్యం గుంజామాత్రం ప్రదాపయేత్. ౧౫౧
సన్నిపాతాన్హరేద్ఘోరాన్ దధ్యన్నం పథ్యమాచరేత్,
నారికేళోదకం పేయం త్విక్షుఖండాని భక్షయేత్. ౧౫౨
కాలాగ్నిరుద్రనామాయ మీశ్వరేణ ప్రకల్పితః,

తా. త్రిక్షారములు, పంచలవణములు, రసభస్మము, నాభి యివి సమముగ, త్రిఫల కషాయముచే మూడుదినములు మర్దించి మూషయందునిచి వాలుకాయంత్రమున నొక దినము వండి సాంగశీతలమున దించి పిదప చేప, యెనుము, నెమలి, మేక, పంది వీనిపిత్తములచేనైనను లేక పాముపిత్తముచేనైనను భావనచేసి గురిగింజప్రమాణము అనుపానయుక్తముగ నిచ్చిన సన్నిపాతములు మానును. ఇందుకు పథ్యము పెరుగన్నమిడి, దాహమునకు టెంకాయనీరు ఇవ్వవలయును. పిదప చెరుకుబిళ్ళలను యివ్వవలయును. ఇది యీశ్వరనిర్మితమైనకాలాగ్ని రుద్రరసము.

## సన్నిపాతములకు మృతసంజీవనిరసము

శుద్ధసూతం విషం గంధం హింగుళం కటురోహిణీమ్. ౧౫౩
భృంగరాజస్య నీరేణ మర్దయేద్దివసత్రయమ్,
మాషమాత్రాం వటీం కుర్యాదార్ద్రికస్యానుపానతః. ౧౫౪
దేయో హ్యమృతసంజీవరసోయం సన్నిపాతజిత్,

తా. రసము, నాభి, గంధకము, ఇంగిలీకము, కటుకరోహిణి వీనిని సమభాగములుగచేర్చి గుంటగలగరాకురసముచే 3 దినములు మర్దించి మాషప్రమాణము వటుకములు చేసి ౧ వటుకము అల్లపురసముతో నిచ్చిన సన్నిపాతములు మానును.

### సన్నిపాతములకు ధన్వంతరిరసము

శుద్ధసూతం విషం చాభ్రం స్వర్ణం లోహంచ మౌక్తికమ్. ౧౬౫
త్రిక్షారం మాక్షికం వంగం హింగుళం గ్రంథికం సమం,
చిత్రమూలకషాయేణ హంసపాదీరసేనచ. ౧౬౬
అర్కమూలకషాయేణ భృంగరాజరసేనచ,
పంచకోలకషాయేణ మైభిస్త్వద్యం దినత్రయమ్. ౧౬౭
కాచపాత్రే నిధాయాథ వాలుకాయన్త్రకే పచేత్,
త్రియామాన్తే సముద్ధృత్య కంపిత్తైః భావయేత్. ౧౬౮
మాషమాత్రప్రదం ఖాదేదనుపానవిశేషతః,
సన్నిపాతాన్నిహంత్యాశు ధన్వన్తరిరసోత్తమః. ౧౬౯

తా. శుద్ధరసము, నాభి, అభ్రకము, సువర్ణభస్మము, లోహభస్మము, ముత్యముల భస్మము, త్రిక్షారములు, హేమమాక్షికము, వంగభస్మము, ఇంగిలీకము, పిప్పలిమూలము వీనిని సమభాగములుగ చేర్చి చిత్రమూలకషాయము, హంసపాది అకురసము, జిల్లేడువేళ్ల కషాయము, గుంటగలగరాకురసము, పంచకోలకషాయము వీనిచే 3 దినములు మర్దించి గాజుపాత్రయందునిచి వాలుకాయంత్రమునందు 3 యామములుపండి సాంగశీతలమున దీసి చేప, ఎనుబోతు, నెమలి, మేక, అడవిపంది వీటిపిత్తములచే భావనజేసి మినుపగింజ ప్రమాణము అనుపానయుక్తముగ సేవించిన సన్నిపాతములు మానును.

### త్రయోదశసన్నిపాతములకు ఫణిభూషణరసము

తాళకం దరదం వంగం మృతనాగం మృతాభ్రకం,
స్వర్ణైస్సమం సూతభస్మ మర్ద్యం నిర్గుండికారసైః. ౧౭౦
పాచితం వాలుకాయంత్రే ద్వియామం మన్దవహ్నినా,
స్వాంగశీతలముద్ధృత్య మాత్స్యమాహిషకాచ్ఛపైః. ౧౭౧
వారాహశిఖిజైః పిత్తైర్భావితం చ పృథక్పృథక్,
అనుపానవిశేషేణ దద్యాద్వల్లద్వయం హితమ్. ౧౭౨
సన్నిపాతాన్నిహన్త్యాశు స్వేచ్ఛాపథ్యం సమాచరేత్,
శంభునా కథితః పూర్వం రసోయం ఫణిభూషణః. ౧౭౩

తా. తాళకము, ఇంగిలీకము, వంగభస్మము, సీసభస్మము, అభ్రకభస్మము వీనికి సమము రసభస్మము ఇవియన్నియుంచేర్చి వావిలాకురసముచే మర్దించి మూషయందునిచి వాలుకాయంత్రమున మందాగ్నిచే ౨ యామములు వండి సాంగశీతలమునదీసి పిదప చేప

ఏనుబోతు, తాబేలు, అడవిపంది, నెమలి వీనిపిత్తములచే వెవ్వేరుగ భావనచేసి ౨ వల్లములప్రమాణము అనుపానవిశేషముతో నిచ్చిన ౧౩ సన్నిపాతములు మానును. ఇందు కిచ్ఛాపథ్యం బిడవలయును.

## సన్నిపాతములకు సన్నిపాతదావానలరసము

తాళకం నాగవంగే ద్వే పారదీర్యంచ టంకణం,
త్రిక్షారం పంచలవణం గరళం పార్వతీశిలా. ౧౭౪
ఏతాని సమభాగాని నిమ్బనీరేణ మర్దయేత్,
పాచయే ద్వాలుకాయంత్రే దినం తత్తీవ్రవహ్నినా. ౧౭౫
స్వాంగశీతలముద్ధృత్య శిఖిభాగాహిపిత్తకైః,
భావితో మాషమాత్రస్తు ప్రదత్తో దోషనాశనః. ౧౭౬
సన్నిపాతాన్నిహన్త్యాశు దద్యాత్సం పథ్యమాచరేత్,
దావానలరసః ఖ్యాతో వీతిహోత్ర ప్రకల్పితః. ౧౭౭

తా. తాళకము, సీసభస్మము, వంగభస్మము, రసభస్మము, వెలిగారము, త్రిక్షారములు, పంచలవణములు, గౌరీపాషాణము, నాభి వీనిని సమాంశములుగ వేపాకురసమున మర్దించి మూషయందునిచి వాలుకాయంత్రమునందు గాఢాగ్నిచే ౧ దినము వండి స్వాంగశీతలమునదీసి నెమలి, పాము, మేక వీనిపిత్తములచే మర్దించి మాషమాత్ర మనుపానయుక్తముగ సేవించిన సన్నిపాతములు దోషములు ఇవి మానును. పథ్యము పెరుగన్నము నివ్వవలయును. ఇది యగ్నికల్పితమగు దావానలరసము.

## సన్నిపాతములకు రోగభంజనరసము

మృతసూతం మృతాభ్రంచ మృతతామ్రం విషం సమం,
జమ్బీరఫలజద్రావైర్మర్దితం ప్రహరత్రయమ్. ౧౭౮
దోలాయంత్రే దినం పక్త్వా శిఖిపిత్తేన భావయేత్,
గుంజామాత్రప్రదానేన సన్నిపాతాన్సమాన్జయేత్. ౧౭౯
సర్వరోగవినాశీ స్యాద్రసోయం రోగభంజనః,

తా. రసభస్మము, అభ్రకభస్మము, తామ్రభస్మము, నాభి వీనిని సమాంశములుగ చేర్చి నిమ్మపండ్లరసముచే ౩ యామములు మర్దించి డోలాయంత్రమున ౧ దినము వండి స్వాంగశీతలమునదించి నెమలిచేదుచే భావనచేసి గుంజామాత్రము అనుపానసహితముగ నిచ్చిన సన్నిపాతములు మానుటయేగాక సర్వరోగములు నివర్తించును.

### సన్నిపాతములకు దోషజ్వరములకు కాలబైరవరసము

తాళకం గంధకం తామ్రం హారవీర్యంచ టంకణమ్. ౧౮౦
త్రిక్షారం సైంధవం బోళం మరిచంచ సమంసమమ్,
సర్వం ఖల్వే దినం మర్ద్యం డోలాయన్త్రే దినం పచేత్. ౧౮౧
మత్స్యవారాహమాహిషకమఠానాం చ పిత్తకైః,
దినం సుభావితం చాథ మాషమాత్రం ప్రయోజయేత్. ౧౮౨
ఆర్ద్రికస్యానుపానేన సన్నిపాతవినాశకమ్,
దోషజ్వరహారం చాపి హ్యనుపానవిశేషతః. ౧౮౩
దధ్యన్నం దాపయేత్పథ్యం తక్రభక్తమథాపి వా,
నారికేళోదకం వాపి శర్కరావారివా పిబేత్. ౧౮౪
భక్షయేదిక్షుఖణ్డానప్యుపచారైః ప్రకల్పయేత్,
సర్వరోగాన్నిహన్త్యాశు రసోయం కాలబైరవః. ౧౮౫

తా. తాళకము, గంధకము, తామ్రభస్మము, రసము, వెలిగారము, త్రిక్షారములు సైంధవలవణము *బోళము, మిరియాలు వీనిని సమాంశములుగ చేర్చి, ౧ దినము మర్దించి †డోలాయంత్రమున ౧ దినము వండి స్వాంగశీతలమున దించి పంది, ఎనుబోతు, తాబేలు వీనిపిత్తములచే ౧ దినము భావనచేసి మాషమాత్రము అల్లపురసముతో సేవించిన సన్నిపాతములు మానుటయేగాక అనుపానవిశేషముచే నిచ్చిన దోషజ్వరములు, సర్వరోగములు మానును. ఇందుకు పథ్యము పెరుగన్నము లేక మజ్జిగన్నము ఇచ్చి దాహమునకు టెంకాయనీరు పానకము చెరుకుతుంటలు వీనిని నివ్వవలయును.

### సకలసన్నిపాతములకు ప్రాణాగ్నికుమారరసము

రసం విషం చాభ్రగంధే మర్దితం పార్వతే రసే,
మూషాయాంతు నివేశ్యాథ భూధరే పాచితం తథా. ౧౮౬
స్వాంగశీతలముద్ధృత్య ఖల్వమధ్యే వినిక్షిపేత్,
మత్స్యాజశిఖిజైః పిత్తైర్భావితంచ పృథక్పృథక్. ౧౮౭
గుంజామాత్రప్రదానేన సన్నిపాతాన్సమాన్జయేత్,
విఖ్యాతస్తు కుమారోయం రసః ప్రాణాగ్నిపూర్వకః. ౧౮౮

---

* బోళ మనగా బాలింతబోలు.

† మర్దనమునకును డోలాయంత్రమునకును ద్రవము చెప్పబడనందున మంచినీరు చే వాడవలెను.

తా. శుద్ధిచేసినరసము, నాభి, అభ్రకభస్మము, గంధకము వీనిని సమాంశములుగ చేర్చి ఖల్వమునందునిచి పర్పాటకకషాయముచేనూరి వజ్రమూషయం దునిచి భూధరపుట మిడి సాంగశీతలమునదీసి మరల ఖల్వమునందునిచి చేప, మేక, నెమలి వీనిపిత్తములచే వేర్వేరుగ భావనచేసి గురిగింజప్రమాణము అనుపానయుక్తముగనిచ్చిన సర్వసన్నిపాత ములు మానును. ఇది ప్రాణాగ్నికుమారమని ఖ్యాతి నందినది.

## సర్వసన్నిపాతములకు సుదివ్యాగ్నికుమారరసము

హారవీర్యం విషం తుల్యం మర్ద్యం వహ్నికషాయకే,
మూషాయాం భూధరే పాచ్యం వాలుకాయంత్రకేదినమ్. ౧౮౯
సాంగశీతలముద్ధృత్య కటుత్రైలేన భావయేత్,
పాదాంశమమృతం క్షిప్త్వా మర్దితం నీలికాద్రవైః. ౧౯౦
గుంజాద్వయప్రదానేన సన్నిపాతాన్సమాన్జయేత్,
సుదివ్యాగ్నికుమారోయం ప్రాణినాం ప్రాణదాయకః. ౧౯౧

తా. శుద్ధరసభస్మము, నాభి యివి సమముగ ఖల్వమునందునిచి చిత్రమూల కషాయముపైచి మర్దించి వజ్రమూషయందునిచి వాలుకాయంత్రమున ౧దినము భూపుట మిడి సాంగశీతలమునదీసి మరుదినంబునందు ఆవనూనెచే భావనచేసి అందు ౪-వభాగము శుద్ధిచేసిన నాభిపైచి నీలిఆకురసముచే మర్దించి ౨ గురిగింజలంత అనుపానయుక్తముగ నిచ్చిన సర్వసన్నిపాతములు మానును. ఇది సుదివ్యాగ్నికుమారము.

## సర్వసన్నిపాతములకు ఉత్తమాగ్నికుమారరసము

రసం మృతాభ్రకం కాన్తం తీక్ష్ణం తామ్రం విషం సమమ్,
మర్ద్యం హంసపదీద్రావైః కాచకూప్యాన్తరే క్షిపేత్. ౧౯౨
వస్త్రమృత్స్నాం విలేప్యాథ వాలుకాయంత్రకే పచేత్,
షడ్యామాన్తే సముద్ధృత్య సూక్ష్మచూర్ణంతు కారయేత్. ౧౯౪
మాషమాత్రప్రయోగేణ సన్నిపాతాన్సమాన్జయేత్,
ఇచ్ఛాపథ్యం ప్రదాతవ్యమిక్షుఖండాని భక్షయేత్. ౧౯౫
తృష్ణాయాం నారికేళామ్బు శర్కరామ్బుపిబేదపి,
ఉత్తమాగ్నికుమారోయమశ్విభ్యాంచ ప్రకల్పితః. ౧౯౬

తా. రసభస్మము, అభ్రకభస్మము, కాంతభస్మము, లోహభస్మము, తామ్రభస్మము, నాభి వీనిని సమాంశములుగచేర్చి హంసపాదిఆకురసముచే మర్దించి గాజుకుప్పెయందునిచి చీలమన్ను ఇచ్చి వాలుకాయంత్రమున ౬ యామములువండి సాంగశీతలమునదీసి సూక్ష్మ

ముగ చూర్ణమునుచేసి మినుపగింజప్రమాణము అనుపానయుక్తముగనిచ్చిన సర్వసన్నిపాతములు మానును. ఇచ్ఛాపథ్యంబిడి చెరుకుబిళ్లలను భక్షించుటకు నిచ్చి దాహమునకు టెంకాయనీళ్లు పానకమును నివ్వవలయును. ఈయుత్తమాగ్నికుమార మశ్వినీదేవతలచే చెప్పఁబడెను.

### సన్నిపాతజ్వరదోషజ్వరములకు విశ్వంభరరసము

శుద్ధసూతస్య భస్మాభ్రం హింగుళం తాళకం విషమ్,
తుల్యం తుల్యం ఖల్వమధ్యే మర్దయిత్వా దినత్రయం. ౧౯౭
హంసపాదీకషాయేణ కుక్కుటీపుటపాచితమ్,
చూర్ణీకృత్య పుటేచ్చాపి పునః కుక్కుటసంజ్ఞకే. ౧౯౮
కూర్మవారాహమత్స్యజైః పిత్తైస్త్రిదినభావితం,
మాషమాత్రం ప్రదాతవ్యమనుపానవిశేషతః. ౧౯౯
దోషోత్థం సన్నిపాతోత్థ మత్యుగ్రం నాశయేజ్జ్వరం,
ఇచ్ఛాపథ్యం తతో భుక్త్వా చేక్షుఖండాంశ్చ భక్షయేత్. ౨౦౦
తృషితో నారికేళాంబు పిబేచ్ఛర్కరయాంబునా,
విష్ణునా కథితః పూర్వం విశ్వంభరరసోత్తమః. ౨౦౧

తా. రసభస్మము, అభ్రకభస్మము, ఇంగిలీకము, నాభి, తాళకము ఇవిసమముగచేర్చి ఖల్వమునందునిచి హంసపాదిఆకురసముతో 3 దినములు మర్దనచేసి కుక్కుటపుటమిడి సాంగశీతలమునదీసి చూర్ణించి మరల కుక్కుటపుటంబిడి తాబేలు, పంది, మీను వీనిపిత్తములచే వేర్వేరుగా 3 దినములు మర్దించి మాషమాత్రము అనుపానవిశేషముచే నిచ్చిన దోషజ్వరములు, సన్నిపాతములు, తీవ్రజ్వరములు ఇవిమానును. ఇందు కిచ్ఛాపథ్యంబిడి చెరుకుబిళ్లల నివ్వవలయును. దాహమునకు నారికేళోదకము, పంచదారతోఁగూడిన యుదకము నివ్వవలయును. ఇది విష్ణువుచే జెప్పబడిన విశ్వంభరరసము.

### అసాధ్యసన్నిపాతములకు మహాకాలాగ్నిరుద్రరసము

హింగుళం తాళకం సూతం శిలాటంకణగంధకం,
సమం సర్వసమం నాభం సర్వేభ్యస్త్రిగుణం విషమ్. ౨౦౨
జంబీరవారిణాఽపేష్య శ్లక్ష్ణ్యం యామచతుష్టయమ్,
సర్షప్రమాణవటికాశ్ఛాయాశుష్కాః ప్రదాపయేత్. ౨౦౩
అనుపానవిశేషేణ సన్నిపాతాన్నిహన్తి చ,
ఇక్షుఖండం జలస్నానం దధ్యన్నం పథ్యమాచరేత్. ౨౦౪

నారికేళోదకం పేయం ద్రాక్షాఖర్జూరదాడిమమ్,
కుంకుమాగరుకర్పూరచందనేన విలేపనమ్. ౨౦౫
రోగిణాం హితమాచారం కారయేచ్ఛ భిషగ్వరః,
మహాకాలాగ్నిరుద్రోయం మహాదేవేన భాషితః. ౨౦౬

తా. ఇంగిలీకము, తాళకము, రసము, మణిశిల, వెలిగారము, గంధకము వీనిని సమాంశములుగచేర్చి యిన్నిటికి సమము నాభి, వీనికన్నిటికి మూడింతలు గరళము వీని నన్నిటిని ఖల్వమునందుంచి నిమ్మపండ్లరసముచే ౪ యామములు మర్దించి, ఆవాలంత మాత్రలుచేసి నీడయందు 3 దినములు ఎండించి అనుపానయుక్తముగ నిచ్చిన అసాధ్యములగు ౧3 సన్నిపాతములు నివర్తించును. దీనికి పథ్యము పెరుగన్నమిడి నారికేళోదకము దాహమున కిప్పించి చెరుకుఖండములు, ద్రాక్ష, ఖర్జూరము, దాడిమఫలములు వీనిని నొసంగి కుంకుమ, అగురు, కర్పూరము, చందనము వీనిని లేపనముచేసి రోగి కెటుల హితమో అటుల నుపచారములజేయవలయును. ఇదియ మహాదేవునిచే వచింపంబడిన కాలాగ్నిరుద్రరస మనంబడును.

**సన్నిపాతములకు యోగనాథరసము**

పారదం గంధకం తుత్థం శిలానాభంచ మాక్షికమ్,
గరళం హింగుళం చాభ్రం తీక్ష్ణం తామ్రం సమాంశకమ్. ౨౦౭
కరంజమూలనిర్గుండీ మార్కవద్రవమర్దితమ్,
ఘుటికాం మాషమాత్రాం చ ఛాయాశుష్కాం చ కారయేత్.
యోగనాథరసోనామ హ్యనుపానవిశేషతః,
సన్నిపాతాన్నిహంత్యాశు సర్వదోషనివారణః. ౨౦౮

తా. రసము, గంధకము, మైలతుత్థము, మణిశిల, నాభి, హేమమాక్షికము గరళము, ఇంగిలీకము, అభ్రకము, లోహభస్మము, తామ్రభస్మము వీనిని సమాంశములుగ ఖల్వమునందునించి కానుగ, వావిలి, గుంటగలగర వీనిరసముచే 3 దినములు మర్దించి మినపగింజలంత వటుకములుచేసి నీడను ఎండించి అనుపానయుక్తముగ సేవించిన సన్నిపాతములు మానును. ఇది యోగనాథరసము.

**సన్నిపాతములకు విషమసూచికారసము**

సూతం సర్వవిషం నాభం దుత్తూరరసమర్దితమ్,
సూచికాగ్రేణ దాతవ్యం సన్నిపాతకులాంతకమ్. ౨౧౧

తా. రసభస్మము, గరళము, నాభి వీనిని సమముగ ఖల్వమునందునిచి ఉమ్మెత్తాకు రసముచే మర్దించి సూదికొనచే వచ్చునంత సేవించిన సన్నిపాతములు మానును.

### సన్నిపాతములకు సన్నిపాతకులాంతకరసము

రసం గంధం విషం తుల్యం సమభాగం కటుత్రయమ్,
ద్విభాగం శంఖభస్మస్యాజ్జమ్బీరరసమర్దితమ్. ౨౧౧
మాషప్రమాణాం వటికాశ్ఛాయా శుష్కాశ్చ కారయేత్,
తీవ్రానుపానసంయుక్తః సన్నిపాతకులాంతకః. ౨౧౨
రోగిణాంచ ప్రయోక్తవ్యం తక్రభక్తస్య భోజనమ్,

తా. రసము, గంధకము, నాభి, త్రికటుకములు ఇవి సమభాగము శంఖభస్మము ౨ భాగములు వీనినన్నిటిని ఖల్వమునందువైచి నిమ్మపండ్లరసముచే మర్దించి మినపగింజలంత ప్రమాణము మాత్రలుచేసి నీడను యెండించి తీవ్రానుపానయుక్తముగ నిచ్చిన ౧౩ సన్నిపాతములు మానును. ఇది సన్నిపాతకులాంతకమను నౌషధము. దీనిని రోగులకు ప్రయోగించినప్పుడు మజ్జిగన్న మిడవలెను.

### సన్నిపాతములకు పంచవక్త్రరసము

శుద్ధసూతం విషం గంధం మరిచం టంకణం కణా. ౨౧౩
ధుత్తూరపత్రజరసే దినమేకంతు మర్దయేత్,
పంచవక్త్రరసం దద్యాద్ద్విగుంజం సన్నిపాతకే. ౨౧౪
అర్కమూలకషాయంతు సవ్యోషమనుపాయయేత్,

తా. రసము, నాభి, గంధకము, మిరియాలు, వెలిగారము, పిప్పళ్లు వీనిని సమాంశములుగ చేర్చి ఉమ్మెత్తఆకురసముచే ౧ దినము మర్దించి గుంజాప్రమాణవటుకములు జేసి యెండించి జిల్లేడువేళ్లకషాయములో శొంఠి, పిప్పలి, మిరియాలచూర్ణమువైచి ౨ గురిగింజలంతమాత్రము ఇచ్చిన సన్నిపాతములు మానును. ఇదియ పంచవక్త్రరసము.

### త్రయోదశసన్నిపాతములకు పరశురామావతారము

నాగం గంధం రసం చైవ నాగతుల్యంతు టంకణమ్. ౨౧౫
త్రిభాగం వత్సనాభంచ కర్పరీతుద్విభాగికా,
చతుర్భాగం చిత్రకంచ జమ్బీరరసమర్దితమ్. ౨౧౬
గుంజామాత్రాంతు వటికామనుపానేన సేవయేత్,
సన్నిపాతకులం హన్తి తత్క్షణేన న సంశయః. ౨౧౭

తా. నాగభస్మము ౧ భాగము, గంధకము ౧ భాగము, రసము ౧ భాగము, వెలిగారము ౧ భాగము, నాభి ౩ భాగములు, చిత్రమూలము ౪ భాగములు వీనినన్నిటిని ఖల్వమునందునిచి నిమ్మపండ్లరసముచే మర్దించి గురిగింజప్రమాణము మాత్రలుజేసి అనుపానయుక్తముగనిచ్చిన త్రయోదశసన్నిపాతములు మానును. ఇది పరశురామ కుఠారము.

### చిత్తవిభ్రమసన్నిపాతమునకు కణాద్యంజనము

కణోషణోగ్రాలవణోత్తమానికరంజబీజక్షణదామలాని,
పథ్యాక్షసిద్ధార్థకహింగు శుంఠీయుతాని బస్తాంబుని మిశ్రితాని.
పిష్ట్వాగుటీయం నయనే విధేయా ప్రచేతనేతి ప్రథితాన్వితార్థా,
చిత్తభ్రమాపస్మృతిభూతదోషశిరోఽక్షిరోగభ్రమనాశహేతుః.

తా. పిప్పళ్లు, మిరియాలు, వస, సైంధవలవణము, కానుగవిత్తులు, పసపు, ఉసిరికవలుపు, కరక్కాయ, తాండ్రకాయ, ఆవాలు, , ఇంగువ శొంఠి వీనిని చూర్ణముచేసి గొఱ్ఱెమూత్రమున మర్దించి గుటికలుచేసి చాది నేత్రములకు అంజనముచేసిన చైతన్యము గలిగి చిత్తభ్రమ, అపస్మారము, భూతబాధ, శిరోరోగము, నేత్రరోగము, భ్రమ వీనిని నశింపజేయును.

### తాంద్రికసన్నిపాతమునకు రాస్నాద్యంజనము

రాస్నామనశ్శిలాతైలమంజనం చైవ తాంద్రికే,

తా. సన్నరాస్న, మణిశిల వీనితో సిద్ధమైనతైలమును నేత్రములయందిడిన తాంద్రికసన్నిపాతము మానును.

### తురంగలాలాద్యంజనము

తురంగలాలాలవణోత్తమేందు మనశ్శిలామాగధికామధూని.
నియోజితాన్యక్షిణినిశ్చితంద్రాక్ తంద్రాంసనిద్రాంవినివారయన్తి,

తా. గుఱ్ఱపుచొంగ, సైంధవలవణము, నల్లతుమ్మికపట్ట, మణిశిల, పిప్పళ్లు వీనిని సమముగ తేనెతో మర్దించి కన్నులకు అంజనమువేసిన నిద్రతోగూడియుండు తాంద్రిక సన్నిపాతము మానును.

### అభిన్యాసమునకు శిరీషబీజాద్యంజనము

శిరీషబీజం మరిచం బస్తమూత్రేణ పేషయేత్. ౨౨౧
అంజనం తదభిన్యాసే సంజ్ఞాబోధనమిష్యతే,

తా. దిరిశనపువిత్తులు, మిరియాలు వీనిని సమముగ గోష్టపంచితముచేసూరి అంజనం బిడిన అభిన్యాసన్నిపాతము మానును.

### సన్నిపాతదోషములకు హారిద్రాంజనము

హారిద్రాం త్రికటుం హింగుబృహతీఫలజద్రవే. ౨౨౨
మర్దితం యామమాత్రంచ భావితం చాఖుపిత్తకే,
అంజనాత్సర్వదోషఘ్నం హారిద్రాఖ్యం మహాంజనమ్. ౨౨౩

తా. పచ్చిపసపు, శొంఠి, పిప్పలి, మిరియాలు, ఇంగువ వీనిని సమాంశములుగ ములకపండ్లరసముచే ౧ యామము మర్దించి ఎలికచేదుచే భావనజేసి (ఆవుపంచితమున గాని చనుబాలనుగాని నిమ్మపండ్లరసమునగాని) చాది కన్నులయందు అంజనంబిడిన సర్వ దోషములు నివర్తించును.

### జ్యోతిర్మయాంజనము

శఙ్ఖం తార్క్ష్యం వచా హింగు సైన్ధవం మరిచం కణా,
జంబీరఫలజద్రావే చైకాహోమర్ద్దయేత్తతః. ౨౨౪
గృధ్రమూషకమార్జారపిత్తైర్భావ్యం పృథక్పృథక్,
జ్యోతిర్మయాంజనమిదం సన్నిపాతహరం పరమ్. ౨౨౫

తా. శంఖములు, రసాంజనము, వస, ఇంగువ, సైంధవలవణము, మిరియాలు, పిప్పళ్లు వీనిని సమాంశములుగ నిమ్మపండ్లరసముచే ౧ దినము మర్దించి మరల గద్ద, ఎలుక, పిల్లి వీని పిత్తములచే వేరువేరుగ భావనచేసి మాత్రలుచేసి యెండించి (నేతితోగాని నిమ్మపండ్లరసముతోగాని అరగదీసి) కన్నులుయందునిచిన ౧౩ సన్నిపాతములు మానును

### ప్రబోధాంజనము

శిరీషబీజం త్రికటుకం సైన్ధవం మూత్రమర్దితం,
ప్రబోధాంజనమిత్యేత త్సన్నిపాతాన్సమాఞ్జయేత్. ౨౨౬

తా. దిరిశనపువిత్తులు, త్రికటుకములు, సైంధవలవణము వీనిని గోమూత్రమున మర్దించి మాత్రలుచేసి నీడనుయెండించి (గోమూత్రమునగాని నిమ్మపండ్లరసమునగాని చాది) కన్నులయందువైచిన సకలసన్నిపాతములు మానును.

### బాలసూర్యోదయాంజనము

సైన్ధవం నిష్కమాత్రంచ నిష్కం వకుళబీజకమ్,
నిష్కమాత్రం తు మరిచం గవ్యమూత్రేణ మర్దితమ్. ౨౨౭
బాలసూర్యోదయఖ్యాతమఞ్జనం సన్నిపాతనుత్,

తా. సైంధవలవణము, పొగడవిత్తులు, మిరియాలు వీనిని సమాంశములుగ గోమూత్రముచే మర్దించి కణికలుజేసి (గోమూత్రమునచాది) కన్నులయందు అంజనము బిడిన సకలసన్నిపాతములు మానును.

### భైరవాంజనము

రామఠం సైన్ధవం కృష్ణాగవ్యాజ్యేన సుసంయుతమ్. ౨౨౮
అఞ్జనం సన్నిపాతఘ్నం నామ్నేదం భైరవాఞ్జనమ్,

తా. ఇంగువ, సైంధవలవణము, పిప్పళ్ళు వీనిని సమాంశములుగ ఆవునేతితో మర్దించి కన్నులయందిడిన సన్నిపాతములు మానును.

### విజ్ఞానాంజనము

ఏరండబీజం నాదేయం మరిచం గవ్యమూత్రకే. ౨౨౯
అఞ్జనం సన్నిపాతఘ్నం విజ్ఞానాఖ్యం ప్రకాశకమ్,

తా. ఆముదపువిత్తులు, సైంధవలవణము, మిరియాలు వీనిని సమాంశములుగ గోమూత్రముచే నూరి (మాత్రలుచేసి యెండించి నిమ్మపండ్లపులుసుచే చాది) కన్నుల యందిడిన సన్నిపాతములు మానును. మఱియు జ్ఞానప్రకాశము కలుగును.

### వీరభద్రాంజనము

ఏరండబీజం హింగుర్ద్వే సమే జమ్బీరనీరకే. ౨౩౦
వీరభద్రాఞ్జనమిదం సన్నిపాతాన్సమాజ్ఞయేత్,

తా. ఆముదపుపప్పు, ఇంగువ వీనిని సమాంశములుగ నిమ్మపండ్లరసమున మర్దించి అంజనము వేసిన సన్నిపాతములు మానును. ఇది వీరభద్రాంజన మనబడును.

### ప్రకాశాంజనము

హిఙ్గు సౌవర్చలవణం కృష్ణా జమ్బీరజద్రవే. ౨౩౧
అఞ్జనం సన్నిపాతఘ్నం ప్రకాశాఖ్యం మహాంజనమ్,

తా. ఇంగువ, సౌవర్చలవణము, పిప్పళ్ళు వీనిని సమాంశములుగ నిమ్మపండ్లపులుసుచే నూరి (మాత్రలుచేసి యెండించి నిమ్మపండ్లరసమున చాది) అంజనంబిడిన సన్నిపాతము నివర్తించును. ఇది ప్రకాశాఖ్యాంజనము.

### దివ్యాంజనము

హరీతకీ విభీతక్యోర్బీజం సైన్ధవరామఠే. ౨౩౨
త్రికటుం గవ్యమూత్రేణ పేషితం గుళికీకృతమ్,
దివ్యాంజనమిదం ప్రోక్తం సన్నిపాతహరం విదుః. ౨౩౩

తా. కరక్కాయ తాడికాయలుకోనిసన్నా, సైంధవలవణము ఇంగువ, త్రికటుకములు వీనిని సమాంశములుగ గోమూత్రమున మర్దించి సూత్రులుజేసి (చనుబాలు లేక నూనె నిమ్మపండ్లరసము, వీనిచే అరగదీసి) కన్నులవైచిన సన్నిపాతములు మానును. ఇది దివ్యాంజన మనబడును.

### సంధికసన్నిపాతమునకు నిర్గుండ్యాదిధూపము

నిర్గుండీపురసహితస్సిద్ధార్థకనింబపత్రసంయుక్తః,
సర్జరసేన సమేతో ధూపస్సంధికగ్రహం హరతి. ౨౩౪

తా. వావిలియాకు, గుగ్గిలము, తెల్లఆవాలు, వేపాకు వీనిని *సర్జరసముతో చేర్చి ధూపమిడిన సంధికసన్నిపాతము మానును. మఱియు గ్రహములు వదలును.

### హృద్దాహసన్నిపాతమునకు అగరుధూపము

అగరుఘనసారసల్లకకరరుహనతనీరచందనైర్యుక్తః,
సర్జరసేన సమేతోధూపో హృద్దాహకం హన్తి. ౨౩౫

తా. కృష్ణాగరు, కర్పూరము, అందుగబంక, గోళ్లు, గ్రంథితగరము, కురువేరు చందనము వీనిని †సర్జరసముతో చేర్చి ధూపమిడిన హృద్దాహసన్నిపాతము మానును.

### సర్వసన్నిపాతములకు నాగార్జునధూపము

సర్పకూర్పాసశాండిల్యకుశాలశునదీప్యకే,
మయూరపత్రం తులసీఖరవిష్ఠాచ గుగ్గులుః, ౨౩౬
ధూపోయం సన్నిపాతఘ్నో భవేన్నాగార్జునోదితః,

తా. పాముకూసము, మారేడుపత్రి, దర్భ, ఉల్లిపొట్టు, ఓమము, నెమలియాకలు తులసి, గాడిదెమలము, గుగ్గిలము వీనినన్నిటిని సమాంశములుగ చేర్చి ధూపమిడిన సర్వసన్నిపాతములు నశించును. ఇది నాగార్జునునిచే చెప్పబడినధూపము.

### సన్నిపాతములకు క్షేత్రపాలకధూపము

సారంగవిష్ఠాలశునం కోలవిష్ఠాజమోదకమ్. ౨౩౭
లాక్షాగుగ్గులు నాదేయం శిఖిపత్రశ్చ జీవనీ,
ఫణికూర్పాససరటవృశ్చికా భృంగపత్రకః. ౨౩౮
ధూపోయం సన్నిపాతఘ్నః క్షేత్రపాలప్రకల్పితః,

తా. జింకపెంటికలు, వుల్లిపొట్టు, అడవిపంది పెంటికెలు, గుఱ్ఱపుఓమము, లక్క, గుగ్గిలము, సైంధవలవణము, నెమలియాకెలు, వెలుమసంధి పాముకూసము యెండినపూసర

---

* అందుగుబంకతో చేయబడిన యక్షధూపమను ద్రవ్యము. † గుగ్గిలము.

వల్లితోక, తేలుకొండి, తుమ్మెదరెక్కలు వీనిని చూర్ణించి ధూపమిడిన ౧౩ సన్నిపాతములు నివర్తించును.

## చిత్తవిభ్రమసన్నిపాతమునకు కుంభోద్భవనస్యము

కుంభోద్భవతరోరంభో గుడవిశ్వకణాన్వితమ్. ౨౩౯
నిహితం నసి నూనం స్యాచ్చిత్తవిభ్రమనాశనమ్,

తా. అగశిఆకురసమునందు బెల్లము, శొంఠి, పిప్పళ్లు వీనిని చూర్ణించి చేర్చి నస్యముచేసిన చిత్తవిభ్రమసన్నిపాతము మానును.

## తాంద్రికసన్నిపాతమునకు కృష్ణాదినస్యము

కృష్ణామనశ్శిలావైరమ జనమేతద్ధితాంద్రికే త్విష్టమ్. ౨౪౦
అమృతాపటోలయూషో వ్యోషయుతస్తాంద్రికం జయతి,

తా. పిప్పళ్లు, మణిశిల, తాళకము వీనిని నూరి అంజనముచేసినను లేక తిప్పతీగె, చేదుపొట్ల వీనియూషమునందు శొంఠి, పిప్పలి, మిరియాలచూర్ణమునుచేర్చి నస్యముచేసినను తాంద్రికసన్నిపాతము మానును.

## కంఠకుబ్జసన్నిపాతమునకు కృష్ణాదినస్యము

అపనయతి కంఠకుబ్జం కృష్ణాపామార్గపత్రయుఙ్నస్యమ్. ౨౪౧
అథవాపి సలిలసహితం త్రికటుకకటుతుంబినీనస్యం,

తా. పిప్పళ్లు, ఉత్తరేణియాకురసమునచేర్చి నస్యముచేసినను లేక త్రికటుకములు, చేదుసొర వీనిని ఉదకముతోనూరి యావుదకమును నస్యముచేసినను కంఠకుబ్జసన్నిపాతము నశించును.

## కర్ణికసన్నిపాతమునకు మరిచాదినస్యము

అశిశిరజలపరిమృదితం మరిచకణాలవణజం రజస్త్వరితమ్. ౨౪౨
నస్యవిధానే కలితం కిల కర్ణికనాశనం గదితం,

తా. మిరియాలు, పిప్పళ్లు, సైంధవలవణము వీనిచూర్ణమును వేడినీళ్లతోనూరి నస్యముచేసిన కర్ణికసన్నిపాతము మానును.

## భుగ్ననేత్రసన్నిపాతమునకు మరిచాదినస్యము

మరిచ తురగగంధా మాగధీసింధుజాతం
లశునమధుకసారైరుగ్రగంధాద్రికాభ్యామ్. ౨౪౩
ఛగలకజలపిష్టం సంయుతం నాసికాయాం
సపది భవతి నస్యం భుగ్ననేత్రప్రమాథి,

తా. మిరియాలు, పెన్నేరుగడ్డ, పిప్పళ్లు, సైంధవలవణము, వెల్లుల్లి, ఇప్పబంక, వస, అల్లము వీనిని నేకముగచేర్చి మేకపంచితమున మర్దించి నస్యముచేసిన భుగ్ననేత్ర సన్నిపాతము మానును.

రక్తష్ఠీవిసన్నిపాతమునకు దూర్వాదినస్యములు

దేయం దూర్వారసైర్నస్యం రసైర్దాడిమపుష్పజైః. ౨౪౪
అథవా త్రిఫలా దూర్వాజలం రక్తహారం పరం,

తా. గరికెరసమునుగాని లేక దాడిమపుష్పరసమునుగాని లేక దూర్వారసమునందు త్రిఫలములచూర్ణమును చేర్చిగాని నస్యముచేసిన రక్తష్ఠీవిసన్నిపాతమునందు రక్తముపడుట నివర్తించును.

భస్మేశ్వరనస్యము

ఏకభాగం వత్సనాభం త్రిభాగమరిచాన్వితమ్. ౨౪౫
భస్మషోడశభాగంచ కాననోత్పలసంభవం,
సూక్ష్మచూర్ణీకృతం సర్వం నస్యం వై సన్నిపాతజిత్. ౨౪౬
నస్యమ్భస్మేశ్వరం నామ శంభునా పరికీర్తితం,

తా. నాభి ౧ భాగము, మిరియాలు 3 భాగములు, ఏరుపిడకల విభూతి ౧౬ భాగములు వీని నన్నిటిని చూర్ణించి నస్యముచేసిన సన్నిపాతములు నివర్తించును.

అర్కేశ్వరనస్యము

పలమాత్రం శుద్ధభస్మ కాననోత్పలసమ్భవమ్. ౨౪౭
అర్కక్షీరేణ సమ్మర్ద్య పాదాంశం మరిచం క్షిపేత్,
సూక్ష్మచూర్ణీకృతం సర్వం నస్యం స్యాత్సన్నిపాతజిత్. ౨౪౮
నస్యమర్కేశ్వరం నామ సన్నిపాతకులాన్తకమ్,

తా. ఏరుపిడకలవిభూతి ౧ పలము, జిల్లేడుపాలచే మర్దించి యిందుకు నాలుగో భాగము మిరియాలచూర్ణముచేర్చి కజ్జలిగా నూరి నస్యముచేసిన సన్నిపాతములు నివర్తించును.

సన్నిపాతములకు ఈశ్వరీమూలాదినస్యము

ఈశ్వరీమూలచూర్ణం చ తద్బీజం తత్సమం స్మృతమ్. ౨౪౯
తదర్ధం మరిచం యుక్తం నస్యం స్యాత్సన్నిపాతనుత్,

తా. ఈశ్వరివేరు, ఈశ్వరివిత్తులు వీనిని సమాంశములుగచేర్చి చూర్ణించి దీనిలో సగము మిరియాలచూర్ణముచేర్చి నస్యముచేసిన సన్నిపాతములు నివర్తించును.

### సన్నిపాతములకు సువర్ణాదిలేపము

సువర్ణముక్తారజతప్రవాళకస్తూరికాకుంకుమరోచనాని. ౨౫౦
వరాటరుద్రాక్షమధూకబిల్వకుష్ఠాని ఖర్జూరపునర్నవే చ,
ద్రాక్షాకణానాగరపుత్రజీవసారంగశృంగం కతకస్య బీజమ్. ౨౫౧
ఏరండమూలం శరశంఖకంచ మయూరకం శ్వేతపునర్నవాఖ్యః,
స్తన్యేన ఘృష్ట్వావిదధీతజిహ్వాలేపం సహన్యాదపి సన్నిపాతమ్.

తా. సువర్ణము, ముత్యములు, వెండి, పగడములు, కస్తూరి, కుంకుమపువ్వు, గోరోచనము, గవ్వలు, రుద్రాక్ష, యష్టిమధుకము, బిల్వఫలము, చెంగల్వకోష్ఠు, ఖర్జూరము, గలిజేరు, ద్రాక్ష, పిప్పళ్లు, శొంఠి, పుత్రజీవి, లేడికొమ్ము, చిల్లగింజలు, ఆముదపువేరు, వెంపలివేరు, ఉత్తరేణివేరు, తెల్లగలిజేరు వీనినన్నిటిని చనుబాలచేనూరి నాలుకకు లేపనము చేసిన, సన్నిపాతములు నివర్తించును.

### కర్ణమూలశోఫచికిత్సలు

కులిత్థః కట్ఫలం శుంఠీ కారవీత్రైస్సమాంశకైః,
సుఖోష్ణైర్లేపనం కార్యం కర్ణమూలే ముహుర్ముహుః. ౨౫౩

తా. ఉలవలు, కాయఫలము, శొంఠి, ఓమము వీనిని సమభాగములుగ ఉష్ణోదకముతో నూరి కర్ణమూలమునందు లేపనముచేసిన శోఫ నివర్తించును.

శిగ్రురాజికయోః పిష్టం కర్ణమూలే ప్రలేపయేత్,
కర్ణమూలభవశ్శోఫస్తేన లేపేన శామ్యతి. ౨౫౪

తా. మునగవేరుయొక్కపట్టు, ఆవాలు వీనిని నూరి లేపనముచేసిన కర్ణమూలమునందు జనించినవాపు నివర్తించును.

### సన్నిపాతానుపానములు

కటుత్రయం సైన్ధవంచ నిర్గుండీ శిగ్రుమూలకమ్,
వరుణార్కా యవక్షారం వహ్నిస్తు కటువృక్షకః. ౨౫౫
ఆర్ద్రకం పిప్పలీమూలం కషాయా వివిధా అపి,
ఏతే వై సన్నిపాతానామనుపానే ప్రకీర్తితాః. ౨౫౬

తా. శొంఠి, పిప్పలి, మిరియాలు, సైంధవలవణము, వావిలి, మునగవేరు, ఉలిమిడివేరు, జిల్లేడువేరు, యవక్షారము, వరగోగు, చిత్రమూలము, అల్లము, పిప్పలిమూలము, పంచకోలములు, దశమూలములు, అష్టాదశమూలములు ఇవి మొదలగువాని కషాయములన్నియుం సన్నిపాతానుపానములని యెఱుంగవలయును.

సన్నిపాతప్రకరణంనామ చతుర్థోవిలాసః.

# క్షయప్రకరణమ్

—ఇష్టదేవతాస్తుతి—

శ్లో. శ్రీసర్వమంగళా కాన్తం శాన్తం సచ్చిత్స్వరూపిణమ్,
ధ్యాత్వా వక్ష్యామి యక్ష్మాణం సనిదానచికిత్సితమ్.

—క్షయరోగపరివారములు—

క్షయరోగే జ్వరో రాజా తస్య పత్నీతు కామిలా,
చమూపతిః పాండురోగో రక్తపిత్తస్తు పుత్రకః. ౧
సౌఖ్యం శోఫాతిసారౌచ మంత్రిణౌ శ్వాసకాసకౌ,
గూఢచారౌ వాతపిత్తౌ వాజినౌ వాన్తికారుచీ. ౨
గ్రహణ్యర్శోగుల్మశూలా గాయకాస్తూర్యవాదకాః,
శిరోమణి శ్శిరోరోగః పీనసశ్ఛ్వేతపత్రకమ్. ౩
భక్తద్వేషో భద్రపీఠం భద్రదన్తీచ సాహసః,
స్వరక్షయస్తు తాంబూలం సత్వహానిశ్చ చందనమ్. ౪
బలక్షయో భుజబలం నిష్ఠ్యూతిర్హిమవాలుకః,
అనేకరోగానుగతో బహురోగపురోగమః. ౫
ఏతేన పరివారేణ రోగరాజో విరాజతే,
అసాధ్యోయం మహారోగో సహస్రదివసావధిః. ౬

తా. క్షయరోగమునందు జ్వరము రాజు, కామిల అతనిభార్య, పాండురోగము సేనాపతి, రక్తపిత్తము పుత్రుడు, శోఫ, అతిసారమును సౌఖ్యము, శ్వాసకాసలు మంత్రులు, వాతపిత్తములు గూఢచారులు, శాంతి అరుచియు గుఱ్ఱములు, గ్రహణి అర్శస్సు గుల్మము శూల ఇవి గాయకులు తూర్యవాదకులు, శిరోరోగము శిరోమణి, పీనస శ్వేతచ్ఛత్రము, అన్నద్వేషము భద్రసింహాసనము, సాహసము భద్రగజము, స్వరభంగము తాంబూలము మనోహాని చందనము, బలక్షయము భుజబలము, నోటనీరు పచ్చకర్పూరము ఇట్లనేక రోగములు వెనుకను అనేకరోగములు ముందుగను కలిగి ఇట్టిపరివారముతోగూడి రోగ రాజుగా క్షయము ప్రకాశించుచున్నది. కావున నీమహారోగము వెయ్యిదినము లవధిగ గలిగి మిక్కిలి యసాధ్యమై యుండును.

—క్షయరోగకర్మవిపాకము—

బ్రహ్మహా క్షయరోగీ స్యాత్క్షేత్రహార్యజనాంతకః,

తా. బ్రహ్మహత్యచేసినవానికి బ్రాహ్మణక్షేత్రమును, అపహరించినవానికి స్త్రీహత్య చేసినవానికిని క్షయరోగములు జనించును.

కదళీదానం, బోధాయనః

కారయేత్కదళీం దివ్యాం పత్త్రైస్సర్వత్ర సంయుతామ్. ౭
ఫలపూగేన సంయుక్తాం సువర్ణస్య పలేన తు,
యథా విభవతః కుర్యాద్వస్త్రేణావేష్ట్య సూత్రకైః. ౮
బ్రాహ్మణాన్భోజయేచ్చాపి భక్ష్యైర్నానావిధైశ్శుభైః,
హోమం చ కారయేత్తత్ర యథావద్బ్రాహ్మణేన చ. ౯
తస్మై తాం కదళీం దద్యాత్ వస్త్రాలంకారపూర్వికామ్,
పూజితాయ దరిద్రాయ వ్రతస్థాయాత్మవేదినే. ౧౦
ధర్మజ్ఞాయాతిదాన్తాయ మన్త్రేణానేన తాం క్షయీ,
హిరణ్యగర్భపురుషపరాత్పరజగన్మయ. ౧౧
రంభాదానేన దేవేశ క్షయం క్షపయ మే ప్రభో,
పుణ్యాహవాచనం కార్యం బ్రాహ్మణైర్వేదపారగైః. ౧౨
శిష్టైరిష్టైర్బంధుభిశ్చ సహాభోజనమాచరేత్,

తా. క్షయరోగముగలమనుజుడు ద్రవ్యానుసారముగ పలపరిమితముగు సువర్ణముచే పత్త్రములు ఫలములతోగూడియుండు నొక అరటిచెట్టును జేయించి, దానిపై వస్త్రమును సూత్రమునుగట్టి పూజించి నానావిధమగు భక్ష్యభోజ్యాదులచే బ్రాహ్మణభోజనము చేయించి పిదప పూజితుఁడును, దరిద్రుఁడును, నియమముగలవాడును, ధర్మజ్ఞుడును, శాంతుడును నగు బ్రాహ్మణునిచే హోమముచేయించి పిదప నాబ్రాహ్మణునికి వస్త్రాలంకార పూర్వకముగ పూజించి హిరణ్యగర్భపురుష ఇత్యాదిమంత్రములచే కదళీదానం బొసంగి పుణ్యాహవాచనమునుంజేసి పిదప శిష్టులగుబ్రాహ్మణులు ఇష్టులు బంధువులతోడ భుజించిన క్షయరోగము నివర్తించును.

క్షయరోగహరప్రతిమాదానము

ధర్మశాస్త్రాణ్యవిజ్ఞాయ ప్రాయశ్చిత్తం దధాతి యః. ౧౩
రాజయక్ష్మా భవేత్తస్య రోగపీడాతిదారుణా,
పూర్వోక్తేన విధానేన ప్రదద్యాత్ప్రతిరూపకమ్. ౧౪
క్షయరోగస్య ఘోరస్య వక్ష్యమాణాకృతిస్స్వయం,

రాజయక్ష్మా కృశతనుశ్శరచాపధర స్తథా, ౧౫
దక్షిణేన కరేణాపి సభయం కృతతర్జనః,
దధ త్రీన్నేత్రం దంష్ట్రాభ్యాం దష్టోష్ఠో హన్తుముద్యతః. ౧౬

తా. ఏమనుజుడు ధర్మశాస్త్రములను దెలియక ప్రాయశ్చిత్తములను విధించునో అట్టిమనుజునికి క్షయరోగము జనించి దారుణముగ బాధించునుగాన శరచాపాద్యాయుధములుంగలిగి తర్జనితో బెదిరించునదిగను మూడునేత్రములుంగలదిగను కోరలచే అధరోష్ఠమును కొరుకుచు, చంప నుద్యుక్తముగ నుండునదిగ ప్రతిమను జేయించి యీప్రతిమను వెనుకటిప్రకారముగ దానముచేసిన క్షయరోగము నివర్తించును.

## జ్యోతిశ్శాస్త్రాభిప్రాయము

కుష్ఠకండూవికారశ్చ క్షయరోగో భగందరః,
గజాదివాహనభయం భవేద్యస్యేనగో బుధః. ౧౭

తా. జన్మకాలమునందు సూర్యక్షేత్రమున బుధుడుండినను లేక సూర్యునితో గూడియుండినను కుష్ఠు, కండు, క్షయ, భగందరము, గజాదివాహనములవలన భయము ఇవి జనించునని యెఱుంగవలయును.

చంద్రక్షేత్రే యదాచాంద్రిర్విద్యతే యస్య జన్మని,
స జాతః క్షయరోగీ స్యాత్కుష్ఠవానపి పాణ్డుమాన్. ౧౮

తా. జన్మకాలమునందు చంద్రక్షేత్రమున బుధుడుండగ జన్మించినవాడు క్షయ, కుష్ఠువు, పాండువు ఇవి గలవాడగును.

## క్షయరోగశాంతి

బ్రహ్మచర్యేణ దానేన తపసా దేవతార్చనైః,
సత్యేనాచారయోగేన రవిమండలసేవయా, ౧౯
వైద్యవిప్రార్చనేనాపి రోగరాజో నివర్తతే,

తా. బ్రహ్మచర్యము, దానము, తపస్సు, దేవతాపూజ, సత్యము, ఆచారయోగము, సూర్యనమస్కారములు, వైద్యపూజ, బ్రాహ్మణపూజ ఇట్టిక్రియలజేసిన క్షయరోగము నివర్తించును.

## రాజయక్ష్మనిదానము

వేగరోధాత్క్షయాచ్చైవ సాహసాద్విషమాశనాత్. ౨౦
త్రిదోషో జాయతే యక్ష్మా గదో హేతు చతుష్టయాత్,

తా. వాతాదికములు మలమూత్రములు వీటివేగమును నిరోధించుట, రసాదిధాతు క్షయము, సాహసము, విషమాశనము ఈనాలుగు కారణములచే త్రిదోషాత్మకమగు క్షయ వ్యాధి జనించును.

### అనులోమ విలోమ క్షయసంప్రాప్తి

కఫప్రధానైర్దోషైస్తు రుద్ధేషు రసవర్త్మసు. ౨౧
అతివ్యవాయినో వాపి క్షీణే రేతస్యనంతరాః,
క్షీయంతే ధాతవస్సర్వే తతశ్శుష్యతి మానవః. ౨౨
రాజ్ఞశ్చంద్రమసో యస్మాదభూదేషకిలామయః,
తస్మాత్తం రాజయక్ష్మేతి కేచిదాహుర్మనీషిణః. ౨౩

తా. కఫప్రధానమగు వాతాదిదోషములచే రసవాహినీమార్గములు నిరోధింప బడియుండగా సర్వధాతువులు ఆయాస్థలములయందే శోషించుటవలన క్రమముగ రసము, రక్తము, మాంసము ఇత్యాది సప్తధాతువులు క్షీణించును. ఇది అనులోమక్షయయని యెరుంగవలయును. మరియు అతిమైథునముచే వీర్యము క్షీణించిన వాయువు కుపితమై మజ్జాదిధాతువులు క్షీణింపచేయును. దానివలన మనుజుడు శుష్కించును. ఈరోగము రాజగుచంద్రునికి కలుగుటచేత నిద్దానికి రాజయక్ష్మయనిపేరు కలిగెనని కొందరు చెప్పెదరు.

### పూర్వరూపము

శ్వాసాంగసాదకఫసంస్రవతాలుశోష
వమ్యగ్నిసాదమదపీనసకాసనిద్రాః,
శోషే భవిష్యతి భవన్తి సచాపిజన్తు
శ్శుక్లేక్షణో భవతి మాంసపరో రిరంసుః. ౨౪
స్వప్నేషు కాకశుకశల్లకి నీలకంఠ
గృధ్రాస్తథైవ కపయః కృకలాసకాశ్చ,
తం వాహయన్తి సనదీర్విజలాశ్చ పశ్యే.
చ్ఛుష్కాం స్తరూన్పవనధూమదవార్దితాంశ్చ. ౨౫
ష్ఠాల్యమత్రాన్నపానాదౌ శుచావప్యశుచీక్షణమ్.
మక్షికాతృణకేశాదిపాతః ప్రాయోన్నపానయోః. ౨౬

తా. శ్వాస శరీరము కృశించుట, కఫస్రావము, తాలుశోష, వాంతి, అగ్ని మాంద్యము,మదము,పడిశెము, దగ్గు, నిద్ర ఇవిక్షయరోగమునకు పూర్వరూపములు. మరియు

కన్నులు తెల్లగనుండుట, మాంసభక్షణయం దిచ్ఛగలుగుట, స్త్రీసంభోగమునందిచ్ఛ, స్వప్నమునందు కాకులు, చిలుకలు, ముండ్లపంది, నెమలి, గద్ద, కోతులు, తొండ వీనిపై గూర్చుండినటులనుండుట, మరియు నదులు శుష్కించి యుదకరహితములుగను, అరణ్యమందు, శుష్కవృక్షములు వాయువు, ధూమము, దావాగ్ని వీనిచే పీడింపబడినటులను స్వప్నమందు చూచుట, వంటపాత్రలు నీరుత్రాగెడిపాత్రలు అన్నము నీళ్లు మొదలైన వానిని శుచిగానున్నను అశుచిగానున్నట్లు అనుమానము కలుగుట, అన్నపానములయందు ఈగలు తృణములు వెండ్రుకలు మొదలైనవి పడినట్లు కానవచ్చుట, ఇట్టివి రాజయక్ష్మకు పూర్వరూపములని యెరుంగవలయును.

## వాతక్షయరోగలక్షణము

సంకోచస్స్కంధపార్శ్వానాం స్వరభేదో జ్వరో భ్రమః,
వాతయక్ష్మణి విజ్ఞేయం లక్షణం చాతిశైత్యతా. ౨౭

తా. భుజశిరస్సులు ప్రక్కలు ఇవి వంగియుండుట, స్వరభేదము జ్వరము భ్రమ దేహము మిక్కిలి శీతలముగనుండుట ఇట్టిలక్షణములుగలది వాతక్షయ యని యెరుంగవలయును.

## పిత్తక్షయరోగలక్షణము

జ్వరో దాహోతిసారశ్చ రక్తవాంతిర్భ్రమో మహాన్,
వీర్యస్తంభోఽరతిః క్షైణ్యం లక్షణం పిత్తజక్షయే. ౨౮

తా. జ్వరము, అతితాపము, అతిసారము, రక్తవాంతి, మిక్కిలి భ్రమ, ఇంద్రియము స్తంభించుట, తోచకుండుట, చిక్కిపోవుట ఇట్టిలక్షణములుగలది పిత్తజక్షయయని యెరుంగవలయును.

## శ్లేష్మక్షయరోగలక్షణము

గురుత్వం శిరసశ్ఛర్దిః కాసకంఠవ్యథారుచీ,
ఊర్ధ్వశ్వాసశ్చ విజ్ఞేయం లక్షణం కఫయక్ష్మణః. ౨౯

తా. తల బరువుగా నుండుట, వాంతి, కంఠమునకు కఫమడ్డపడి బాధగా నుండుట అరుచి, ఊర్ధ్వశ్వాస యిట్టిలక్షణముగలది శ్లేష్మక్షయయని యెరుంగవలయును.

## వాతపిత్తక్షయరోగలక్షణము

స్వరభేదో జ్వరో దాహశ్శూలం ఛర్దిర్వ్యరోచకః,
వాతపిత్తక్షయే జ్ఞేయం లక్షణంతు మహాబలే. 3౦

తా. స్వరభేదము, జ్వరము, తాపము, శూల, వాంతి, అరోచకము ఇట్టిలక్షణములుగలది వాతపిత్తక్షయ యని యెఱుంగవలయును.

### వాతశ్లేష్మక్షయరోగలక్షణము

స్వరభేదః కఫః కంఠే శూలం కాసో వమిః క్షయే,
వాతశ్లేష్మోద్భవే లింగం జ్ఞాతవ్యం చ చికిత్సకైః. 30

తా. స్వరభేదము, కంఠమునందుకఫముచుట్టుకొనుట, కడుపునొప్పి, దగ్గు, వాంతి ఇట్టి లక్షణములుగలది వాతశ్లేష్మక్షయ యని యెఱుంగవలయును.

### పిత్తశ్లేష్మక్షయరోగలక్షణము

ఆలస్యం బహునిద్రాచ స్వల్పదాహో భ్రమో జ్వరః,
వాంతిశ్శోణితపూయస్య పిత్తశ్లేష్మోద్భవే క్షయే. 32

తా. దేహమున మాంద్యముగ నుండుట, మిగులనిద్రగలుగుట, కొంచెము తాపము గలుగుట, భ్రమ, జ్వరము, నెత్తురు చీము ఇవి వాంతియగుట ఇట్టిలక్షణములుగలది పిత్తశ్లేష్మక్షయ యని యెఱుంగవలయును.

### సన్నిపాతక్షయరోగలక్షణము

వాతపిత్తకఫానాం చ త్రిభిస్స్యాల్లక్షణైర్యుతః,
సన్నిపాతక్షయో జ్ఞేయః కష్టసాధ్య ఇతి స్మృతః. 33

తా. వాత పిత్త కఫముల లక్షణములు మూడును కలిసియుండిన సన్నిపాతక్షయ మనియు నది కష్టసాధ్యమనియు యెఱుంగవలయును.

### రక్తక్షయరోగలక్షణము

స్వరభేదోనిలాచ్ఛూలం సంకోచశ్చాంగపార్శ్వయోః,
జ్వరో దాహశ్చాతిసారో రక్తవాంతిరసృక్ క్షయే. 34

తా. వాతమువలన కడుపునందు శూల స్వరభేదము శరీరము పక్కలు ఇవి వంగియుండుట, జ్వరము, తాపము, అతిసారము, రక్తమును గ్రక్కుట ఇట్టిలక్షణములు గలది రక్తక్షయ యని యెఱుంగవలయును.

### క్షయకు ప్రధానలక్షణములు

అంసపార్శ్వాభితాపశ్చ సంతాపః కరపాదయోః,
జ్వరస్సర్వాంగగశ్చైవ లక్షణం రాజయక్ష్మణః. 35

తా. భుజశిరస్సులు పార్శ్వములు వీనియందుతాపము, చేతులు కాళ్లు వీని యందుమంట, సర్వాంగజ్వరము ఇట్టిమూడులక్షణములును ప్రధానముగా క్షయరోగము నందు కలుగునని యెఱుంగవలయును.

### ఏకాదశరూప షడ్రూపత్రిరూపక్షయలవివరణము

స్వరభేదోనిలాచ్ఛూలం సంకోచశ్చాంసపార్శ్వయోః,
జ్వరోదాహోఽతిసారశ్చ పిత్తాద్రక్తస్య చాగమః. ౩౬
శిరసః పరిపూర్ణత్వమభక్తశ్ఛందఏవచ,
కాసః కంఠస్యచ ధ్వంసో విజ్ఞేయః కఫకోపతః. ౩౭
ఏకాదశభిరేతైర్వా షడ్భిశ్చాపి సమన్వితమ్,
కాసాతిసారపార్శ్వార్తి స్వరభేదారుచిజ్వరైః. ౩౮
త్రిభిర్వా పీడితం లింగైర్జ్వరకాసాసృగామయైః,
జహ్యాచ్ఛోషార్దితం జన్తుమిచ్ఛంత్సువిపులం యశః. ౩౯

తా. త్రిదోషోత్పన్నక్షయరోగము ఏకాదశరూపములుగలదిగాని షడ్రూపములు గలదిగాని త్రిరూపములుగలదిగాని ఇటుల 3 విధములుగలదిగనుండును. అందు వాత ప్రకోపమువలన స్వరభేదము శూల భుజములు ప్రక్కలు ఇవి వంగియుండుట, పిత్త ప్రకోపమువలన జ్వరము, తాపము, అతిసారము, నోటివలనరక్తముపడుట, కఫప్రకోపము వలన శిరోభారము, అన్నద్వేషము, దగ్గు, మెడ నిలువకయుండుట ఇటుల ఇవి యన్నియుంజేరిన ఏకాదశరూపక్షయ యనంబరగును. వాతప్రకోపమువలన ప్రక్కల యందు నొప్పి, స్వరభేదము, పిత్తప్రకోపమువలన అతిసారము, జ్వరము, కఫప్రకోపము వలన దగ్గు, అరుచి ఇటుల యన్నియుంజేరిన షడ్రూపక్షయయనంబరగుమ. పిత్తప్రకో పమువలన జ్వరము, కఫప్రకోపమువలన దగ్గు, వాతప్రకోపమువలన రక్తవికారము ఈ గుణములచే త్రిరూపక్షయ యనంబరగును. ఇటుల ఏకాదశరూప, షడ్రూప, త్రిరూప, క్షయలక్షణములుకలిగియున్న క్షయరోగికి కీర్తికోరినవైద్యుఁడు చికిత్సింపక విడువవలెను.

### పునరసాధ్యలక్షణము

సర్వైర్వార్ధైస్త్రిభిర్వాపి లింగైర్మాంసబలక్షయే,
యుక్తో వర్జ్యశ్చికిత్స్యస్తు సర్వరూపస్తతోన్యథా. ౪౦
మహాశనే క్షీయమాణమతిసారనిపీడితం,
శూనముష్కోదరం చైవ యక్ష్మిణం పరివర్జయేత్. ౪౧

తా. బలమాంసములు క్షీణించియుండగా ఏకాదశలక్షణములచేగాని షడ్లక్షణము లచేగాని త్రిలక్షణములచేగాని గూడుకొనినవానికి చికిత్సజేయందగును. బలమాంసక్షయము లేనప్పుడు సర్వలక్షణములుకలక్షయమైనను చికిత్సింపదగును. మరియు మిక్కిలి భుజించి

నను క్షయించువాడు అతిసారనిపీడితుడు కడుపు వృషణములు వీనియందు వాపుగల వాడునగు క్షయరోగిని విడువవందగును.

సాధ్యలక్షణము

జ్వరానుబంధరహితం బలవంతం క్రియాసహం,
ఉపక్రమేదాత్మవంతం దీప్తాగ్నిమకృశం నరమ్. ४२

తా. జ్వరములేనివాడును, బలము క్షీణించనివాడును, చికిత్సనోర్చువాడును, ప్రజ్ఞగలవాడును, అగ్నిదీప్తిగలవాడును, మిగుల కృశించనివాడును నగు నట్టి క్షయ రోగికి చికిత్సంజేయందగును.

పునరసాధ్యలక్షణము

శుక్లాక్షమన్నద్వేష్టారమూర్ధ్వశ్వాసనిపీడితమ్,
కృచ్ఛ్రేణ బహుమేహంతం యక్ష్మా హన్తీహ మానవమ్. ४३

తా. కన్నులు తెల్లగనుండుట, అన్నద్వేషము, ఊర్ధ్వశ్వాసచే బాధపడుట, అతి కష్టముగ నెక్కువసార్లు మూత్రమునువిడుచుట ఇట్టిలక్షణములుగల నరుని క్షయ చంపు నని తెలియవలయును.

వ్యవాయాదిశోషభేదములు

వ్యవాయశోకవార్ధక్య వ్యాయామాధ్వప్రశోషిణః,
వ్రణోరః క్షతసంజ్ఞా చ శోషిణో లక్షణైశ్శృణు. ४४

తా. వ్యవాయశోష, శోకశోష, వార్ధక్యశోష, వ్యాయామశోష, అధ్వశోష, వ్రణశోష, ఉరఃక్షతశోష ఇటుల యీయేడింటిలక్షణంబులం దెలియంజేసెదను.

వ్యవాయశోషలక్షణము

వ్యవాయశోషీ శుక్రస్య క్షయలింగైరుపద్రుతః,
పాండుదేహో యథాపూర్వం క్షీయంతే చాస్య ధాతవః. ४५

తా. అతిమైథునముచే క్షీణమైన పురుషునియొక్క శిశ్నము, వృషణములు వీని యందు వేదనగలిగి మైథునవిషయమందు శక్తిలేకయు అల్పశుక్లము రక్తస్రావము మొదలగుశుక్రధాతుక్షయచిహ్నములు మరియు శరీరము తెల్లగనుండుట, శుక్రము మొదలు రసపర్యంతము ధాతువులు క్రమముగా క్షీణించుట ఇట్టిలక్షణములుగలది వ్యవాయక్షయయని తెలియవలయును.

శోకశోషలక్షణము

ప్రధ్యానశీలస్స్రస్తాంగశ్శోకశోష్యపి తాదృశైః,

వినా శుక్రక్షయకృతైర్వికారై రుపలక్షితః. ౪౬

తా. యెల్లప్పుడు చింత, కాళ్ళు చేతులువదలినటుల బలహీనముగానుండుట, శుక్రక్షయమునకు గలుగుశిశ్న వేదన మొదలగులక్షణములుగాక పాండుత్వము ధాతుక్షయము ఇట్టిలక్షణములు గలిగియుండిన శోకక్షయ యని యెరుంగవలయును.

## జరాశోషలక్షణము

జరాశోషీ కృశో మందవీర్యబుద్ధిబలేంద్రియః,
శ్వసనోఽరుచిమాన్భిన్నకాంస్యపాత్రహతస్వరః, ౪౭
ష్ఠీవతి శ్లేష్మణా హీనం గౌరవారతిపీడితః,
సంప్రస్రుతాస్యనాసాక్షిశ్శుష్కరూక్షమలచ్ఛవిః. ౪౮

తా. కృశించుట, వీర్యము బుద్ధి బలము ఇంద్రియములు ఇవి మందములుగనుండుట, ఒగరుపు, అరుచి, పగిలిన కంచుపాత్రధ్వనివంటి స్వరముగలుగుట, కఫహీనముగనుమియుట, జడత్వము పనులయం దనుకూలముగా నుండకుండుట, ముఖము ముక్కులు నేత్రములు వీనివలన నీరు స్రవించుట, గట్టిగను రూక్షముగను మలము వెడలుట, శరీరము కాంతిలేక యుండుట ఇట్టిలక్షణములుగలది జరాక్షయ యని తెలియవలయును.

## అధ్వశోషలక్షణము

అధ్వప్రశోషీ స్రస్తాంగస్సంభృష్టపరుషచ్ఛవిః,
ప్రసుప్తగాత్రావయవశ్శుష్కక్లోమగళాననః. ౪౯

తా. అవయవములు వదిలినటులుండుట, శరీరము వేపుడుగింజవలె గరగరలాడుట, అవయవపటుత్వము లేకయుండుట (క్లోమ) పిపాసాస్థానము గొంతు నోరు ఇవి యెండుట ఇట్టిలక్షణములుగలది అధ్వక్షయ యని యెరుంగవలయును.

## వ్యాయామశోషలక్షణము

వ్యాయామశోషీ భూయిష్ఠమేభిరేవ సమన్వితః,
లింగైరురఃక్షతసమైస్సంయుక్తశ్చ క్షతం వినా. ౫౦

తా. వ్యాయామశోషయందు స్రస్తాంగతాద్యధ్వశోషలక్షణములు అధికముగ గలిగియుండును. మరియు క్షతరహితముగ ఉరక్షతశోషలక్షణములున్ను గలిగియుండును.

## వ్రణశోషలక్షణము

రక్తక్షయాద్వేదనాభిస్తథైవాహారయన్త్రణాత్,
వ్రణినశ్చ భవేచ్ఛోషస్స చాసాధ్యతమో మతః. ౫౧

తా. వ్రణముగలమనుజునికి రక్తక్షయము, వేదన, ఆహారహీనత వీనిచే క్షయ జనించెనేని రోగి జీవించడు.

## ఉరఃక్షతక్షయనిదానలక్షణము

ధనురాయచ్ఛతోత్యర్థం భారముద్వహతో గురుమ్,
యుధ్యమానస్య బలిభిః పతతో విషమోచ్ఛ్రతః. ౫౨
వృషం హయం వా ధావంతం దమ్యం వాన్యం నిగృహ్ణతః,
శిలాకాష్ఠాశ్మనిర్ఘాతాన్క్షిపతో నిఘ్నతః పరాన్. ౫౩
అధీయానస్య వాత్యుచ్చైర్దూరాద్వా వ్రజతో భృశమ్,
మహానదీం చ తరతో హయైర్వా సహ ధావతః. ౫౪
సహసోత్పతతో దూరం తూర్ణం వా విప్రనృత్యతః,
తథాన్యైః కర్మభిః క్రూరైర్భృశమభ్యాహతస్య చ. ౫౫
విక్షతే వక్షసి వ్యాధిర్బలవాన్సముదీర్యతే,
స్త్రీషు చాతిప్రసక్తస్య రూక్షాల్పప్రమితాశినః. ౫౬
ఉరో విరుజ్యతేత్యర్థం భిద్యతేథ విదహ్యతే,
ప్రపీడ్యతే తథా పార్శ్వే శుష్యత్యంగం ప్రవేపతే. ౫౭
క్రమాద్వీర్యం బలం వర్ణో రుచిరగ్నిశ్చ హీయతే,
జ్వరో వ్యథా మనోదైన్యం విడ్భేదాగ్నివధాదపి. ౫౮
దుష్టశ్యావస్సుదుర్గంధిః పీతో విగ్రథితో బహుః,
కాసమానస్య చాభీక్ష్ణం కఫస్రావః ప్రవర్తతే. ౫౯
సక్షతీ క్షీయతేత్యర్థం తథా శుక్రౌజసః క్షయాత్,

తా. చిరకాలము అంబులు వేయువానికిని, మిగుల భారమును మోయువానికిని, బలశాలితో పోట్లాడువానికిని, మిట్టపల్లములనుండి పడినవానికిని, ఉన్నతస్థలమునుంచి దుమికినవానికిని, పరుగిడుచుండెడి గుఱ్ఱములు మొదలగువానిని నిగ్రహించువానికిని, పెద్ద రాయి పెద్దకఱ్ఱ వాడిశిలరాయి వీనిని విసరువానికిని, పరులను కొట్టెడువానికిని, గట్టిగ అధ్యయనముజేయువానికిని, మిగులదూరము పరుగులిడువానికిని, నదులయందు ఈదు వానికిని, ఎగిరి దూరముగ దుముకువానికిని, అతివేగము నృత్యము చేయువానికిని, ఇతర సాహసకృత్యములు చేయువానికిని, మిగుల స్త్రీసంభోగముచేయువానికిని, మిగుల రూక్షముగను అల్పముగను ఆహారముచేయువానికిని రొమ్ముయందు ఉరఃక్షతక్షయజన్మించును. అందు రొమ్ము పగిలినటులనుండుట, పొడిచినటులనుండుట, మంటగలుగుట, పీడగలుగుట,

ప్రక్కలు చిక్కియుండుట, శరీరమువణకుట, క్రమముగ వీర్యము బలము కాంతి రుచి అగ్నిదీప్తి ఇవి క్షీణించుట, జ్వరము, నొప్పి, మనోఽస్థైర్యము, భేదులు, అగ్నినాశము, దగ్గినపుడు దుష్టముగను నల్లగను దుర్గంధముగను పచ్చగను పుట్టిగను కఫముపడుట, ఇట్టి లక్షణములు కలిగియుండును. అట్టివాడు శుక్రము ఓజస్సు క్షీణించుటచే మిక్కిలి క్షీణించినవాడగును.

## క్షతక్షయమునకు అసాధ్యలక్షణము

ఉరోరుక్శోణితచ్ఛర్దిః కాసో వైశేషికః క్షతే. ౬౦
క్షయే సరక్తమూత్రత్వం పార్శ్వపృష్ఠకటిగ్రహాః
ఏతాని యస్య లక్ష్యంతే సనర్జ్యస్సిద్ధిమిచ్ఛతా. ౬౧

తా. రొమ్మునొప్పి, రక్తవాంతి, మిగులదగ్గు, రక్తక్షయ, మూత్రము రక్తవర్ణముగనుండుట, ప్రక్కలు, వీపుకటిప్రదేశము ఇవి ఈడ్చి పట్టినటులనుండుట ఇట్టి లక్షణములుగల క్షతక్షయ మసాధ్యము.

## క్షయసాధ్యాసాధ్యలక్షణములు

అల్పలింగస్య దీప్తాగ్నేస్సాధ్యో బలవతోనవః,
పరిసంవత్సరో యాప్యస్సర్వలింగం వివర్జయేత్. ౬౨
పరం దినసహస్రాత్తు యది జీవతి మానవః,
సుభిషగ్భిరుపక్రమ్య స్తరుణశ్శోషపీడితః. ౬౩

తా. స్వల్పలక్షణములుగలవానికి అగ్నిదీప్తిగలవానికి బలవంతునికి క్షయ నూతనముగజనించిన సాధ్యము. సంవత్సరముగడిచిన యాప్యము పైజెప్పినలక్షణములు సంపూర్ణముగనుండిన అసాధ్యము. ఇట్టిరోగి చిన్నవాడై వెయ్యిదినములు జీవించిన పిదప మంచి వైద్యుడు చికిత్సజేయందగును.

## మహాక్షయలు

పార్వత్యువాచ:—

గంగాధరమహాదేవ మృగాంకధరశంకర,
మమేశ లోకరక్షణ్యా ఆదిమధ్యాంతకారణ. ౬౪
వింశతి క్షయభేదాంశ్చ పుంసాం స్త్రీణాం మహోద్భుతాః,
బ్రాహ్మాద్యలోకరక్షార్థం మహాపాతకసంభవాః. ౬౫
శ్రుత్వాతుపార్వతీవాక్యమాదరాచ్ఛంకరో బ్రవీత్,

ఈశ్వరః —

ఇమం ప్రశ్నం మహాదేవి సర్వభూతహితావహమ్. ౧౬
భుక్తిముక్తికరం ప్రాహురాయురారోగ్యవర్ధనం,
జన్మాన్తరేషు మర్త్యైశ్చ పుంభిస్స్త్రీభిర్దురాత్మభిః. ౧౭
మదయౌవనకామాంధ్యరాగద్వేషానువర్తిభిః,
రాజకాన్తా రాజపుత్రీ గుర్వాచార్యసుతాస్తథా. ౧౮
తత్పత్నీ తు స్వపత్నీ వా పితృవ్యదయితాసు తా,
మాతులీవాపి చైతాసాం వధతోవంచనాత్తథా. ౧౯
నిశాయాంసుప్తికాలే చ మార్గేఽరణ్యేఽథ పర్వతే,
సంచారే పీడనాస్మాద్భైర్నిర్దయం పాపమార్జితమ్. ౨౦
స్త్రీహత్యాపాపకరణాత్తతః కాలాంతరే గతే,
కాలపాశవశంగత్వా స్థూలదేహం పరిత్యజేత్. ౨౧
యాతనాదేహధారీచ మత్కుణాం కూపమావిశేత్,
వింశతిం యోజనాన్నిమ్నం విస్తృతంచ తథైవతు. ౨౨
తన్మధ్యం మత్కుణైస్సాంద్రం మహాఘోరతరం భవేత్,
దుర్దర్శం సర్వభూతానాం నరైస్త్రీఘాతిభిర్యుతమ్. ౨౩
అయం కూపప్రవేశశ్చ స్తంభయేచ్చ దురాత్మనః,
రుదితం చాప్యహోరాత్రం పితృమాసాత్తథైవ చ. ౨౪
శతసంవత్సరే పూర్ణే పునర్జన్మచ భూతలే,
నానాయోనిముఖోత్పన్నం క్వచిత్కాలాంతరే గతే. ౨౫
క్షయో దారుణరూపశ్చ హ్యుత్పన్నః పీడయేన్నరమ్,
ఆదౌ జ్వరః పాండుశోఖాకామిలాగ్రహణీభ్రమః. ౨౬
ఉద్గారో వమనం శూల మగ్నిమాంద్యమరోచకం,
శీతలం స్వేదమూర్ఛాయే జానుజంఘాతివేదనా. ౨౭
హీనస్వరశ్శిరోభారః కాసశ్శ్వాసః కఫస్తథా,
పాదే బాహ్వోశ్చ సన్తాపస్త్వంతర్దాహశ్చ శోషణమ్. ౨౮
అజీర్ణారుచివిష్టంభ హిధ్మాహిక్కాపిపాసుతాః,
ఏతే గుణాః క్షయే రోగే లక్షణాని విదుర్బుధాః. ౨౯

తా. పార్వతి యిట్లు పలికెను:—ఓగంగాధర ! ఓమహాదేవ ! చంద్రశేఖర ! ఓ శంకర ! అదిమధ్యాన్తరహిత ! స్త్రీలకు పురుషులకు సంభవించుమహాఘోరములగు వింశతి క్షయభేదములను లోకమును రక్షించుటకు ఇచ్ఛయించు నాకు చెప్పవలయునని యడిగిన పార్వతీవాక్యమును విని, ఈశ్వరుడు వచించుచున్నాడు:—ఓపార్వతీ ! నీవుచేయు ప్రశ్న సర్వభూతహితకరమయినదియు, భుక్తిముక్తికరమయినదియు, ఆయుస్సు ఆరోగ్యము వీనినివృద్ధిచేయునదియనియును జెప్పుచున్నారుగాన జన్మాంతరములయందు మర్త్యులగుపురుషులు స్త్రీలు దుర్మార్గులై మదము యౌవనము కామాంధ్యరాగద్వేషములయందు వర్తించినవారలై రాజభార్య, రాజపుత్రి, గురుపుత్రి, ఆచార్యపుత్రి, ఆచార్యులభార్య, స్వభార్య, పినతండ్రిభార్య, పినతండ్రికూతురు, మేనమామభార్య వీర్లను రాత్రియందు నిద్రబోవుకాలమందు అయినను, మార్గమందుగాని, వనమందుగాని, పర్వతమునందుగాని సంచరించుకాలమునందయినను,వధచేసిగాని, వంచనము జేసిగాని పీడించినందువలన పాపము సంపాదింపబడునది. ఆస్త్రీహత్యారూపపాపమువలన కొంతకాలము గడచినపిదప కాలపాశవశమునుపొంది స్థూలదేహమును వదలి యాతనాదేహమునుధరించి యిరువైయోజనములలోతును అంతయవెడల్పుగలిగి దానిమధ్యమునందు *మత్కుణములచే నిండియుండి మహాభయంకరమైనదియు సర్వభూతములకు చూచుట కశక్యమయినదియు, స్త్రీహత్య చేయువారిచేకూడియుండునదియునగు మత్కుణకూపమును ప్రవేశించెదరు. అకూప ప్రవేశము వెలపలరానీయక స్తంభించుటచే అహోరాత్రములు పిత్రుమానముచే నూరు సంవత్సరములు పూర్ణమగునంతవరకు రోదనముజేయుచుండి మరల భూతలమున నానా యోనులజన్మించిన నరుని కొంతకాలము గడచినపిదప దారుణమగు క్షయరోగము జనించి పీడించును. ఈరోగమందు ఆదియందు 'జ్వరము, పాండువు, వాపు, కామిల, గ్రహణి, భ్రమ, త్రేపులు, వమనము, శూల, అగ్నిమాంద్యము, అరుచి, జలుబు, చెమట, మూర్ఛ, మోకాళ్లు పిక్కలు వీనియందు విశేషనొప్పి, స్వరహీనత, తలబరువు, దగ్గు, ఉబ్బసము, కఫము, పాదములు బాహువులు వీనియందు సంతాపము, అంతర్దాహము, శోష, అజీర్ణము, అరుచి, మలబద్ధము, హిధ్మ, ఎక్కిళ్లు, దప్పి ఇవి కలుగునని యెఱుంగవలయును.

## క్షయరోగశాంతిక్రమము

ఏతే వింశతిరూపాశ్చ వ్యాక్రమ్య చ సదా నరం,
స్త్రీహత్యాపాపసంభూతాః క్షయాస్సంపీడయన్తి చ. ౮౦

---

* నల్లులు

తత్పాపశమనార్థాయ విధేయం విష్ణుపూజనమ్,
తులసీబిల్వపత్రైశ్చ కమలైః కరవీరకైః. ౮౧
అష్టాక్షరీమహామంత్రం నిర్మలః ప్రజపేత్పుమాన్,
దశలక్షం తతః కుర్యాదభిషేచనకం పునః. ౮౨
తామ్రం శతపలం లింగం పంచసూత్రవిధానతః,
పంచామృతేన స్నపనం రుద్రాధ్యాయైశ్చ కారయేత్. ౮౩
పంచవిప్రైర్మహాప్రాజ్ఞైర్గ్రంథత్రయవిశారదైః,
పునః పంచాక్షరీమంత్రం ప్రణవేన చ జాపయేత్. ౮౪
కలశే పంచలక్షం చ హ్యభిషేకం చ కారయేత్,
ఆలింగ్య ఖట్వాఛాయాస్థో దానం కుర్యాద్విచక్షణః. ౮౫
శ్రోత్రియాయ దరిద్రాయ హ్యుపదానాని పంచ వై,
పారదం తిలతైలం చాప్యాజ్యం కార్పాసమాహిషౌ. ౮౬
ఇతి విప్రాయ కార్యాణి యుక్తదక్షిణయా సహ,
దానకర్మసమాప్తౌ తు పూర్వపాపాద్విముచ్యతే. ౮౭
నరకోత్తారణం నౄణాం జాయతే నాత్ర సంశయః,
ఆయుర్వేదవిధానేన ద్వికాలం చాష్టమాసకమ్. ౮౮
మహారాజమృగాంకోయం చిన్తామణిరసస్తథా,
చంద్రోదయశ్చవిఖ్యాతస్స్వర్ణరసస్తథా. ౮౯
ధూర్జటీరసఇత్యేషవసంతకుసుమాకరః,
విజయా శుంఠికాఖ్యాతా సేవ్యాస్స్యుః క్షయపీడితైః. ౯౦
కాశికాదిమహాతైలైర్మర్దనం లేపనం సదా,
హితం భవతి సర్వత్ర వింశతి క్షయరోగిణామ్. ౯౧

తా. స్త్రీహత్యాదిపాపములవలన జనించినవింశతిక్షయలు పురుషుని ఆక్రమించి బాధించుచుండుగాన తత్పాపశమనార్థమై తులసీ బిల్వపత్రములు, కమలములు, కరవీరములు వీనిచే విష్ణుపూజంజేసి, అష్టాక్షరీమహామంత్రమును పరిశుద్ధుడై పదిలక్షలు జపించి, పిదప నాకు అభిషేకముచేయువిధ మెటులనిన ౧౦౦ పలములరాగితో పంచసూత్రవిధానముగ లింగమునుజేయించి, పంచామృతములచేతను, రుద్రాధ్యాయములచేతను అభిషేకమునుజేయించి, విశేషజ్ఞానులును గ్రంథత్రయవిశారదులగు అయిదుగురు

బ్రాహ్మణులచే కలశమునందు పంచాక్షరీమంత్రమును ప్రణవసహితముగ జపింపంజేసి ఆకలశోదకముచే క్షయరోగి కభిషేకము జేయించి, శ్రోత్రియుండును దరిద్రుడునగు బ్రాహ్మణునికి తామ్రలింగమును ఆలింగనచేసి సుంచపుసీడను, అశతపలపరిమితమగులింగమును దానముజేయవలయును. పిదప పాదరసము, సూనె, నెయ్యి, పత్తి, యెనుము ఇటుల అయిదు ఉపదానముల విప్రునికి దానవిధానమునందు జెప్పబడియుండు దక్షిణతో దానం బిడవలయును. ఇటులంజేసిన పూర్వపాపమువలన విడువఁబడి నరకనివృత్తుఁడగు పిదప ఆయుర్వేదవిధానముచొప్పున మహారాజమృగాంకము, చింతామణి, చంద్రోదయము, సుదర్శనరసము, ధూర్జటీరసము, వసంతకుసుమాకరము, విజయశాంతి వీనిని ౮ మాసములు రెండుకాలములయందు సేవించి కాళికాదిమహాతైలమును మర్దనజేసిన వింశతిక్షయలు నివర్తించును.

## జన్మభేదేన క్షయరోగవివరణము

ప్రథమః పంచమే వర్షే ద్వితీయస్సప్తమే సమే,
తృతీయశ్చాష్టమేఽబ్దే తు చతుర్థః దశమేఽబ్దికే. ౯౨
పంచమో ద్వాదశే వర్షే షష్ఠశ్చాపి త్రయోదశే,
సప్తమక్షయసమ్ప్రాప్తి ర్వత్సరే చ చతుర్దశే. ౯౩
అష్టమష్షోడశే వర్షే నవమస్తు తదుత్తరే,
దశమక్షయసమ్ప్రాప్తి ర్వత్సరేష్టాదశే తథా. ౯౪
ఏకాదశః క్షయశ్చాపి తథా వింశతివత్సరే,
ద్వాదశః పంచవింశేచ త్రయోదశఉదీరితః. ౯౫
త్రింశే వయసి సంప్రాప్తే మహాదుఃఖకరస్సదా,
చతుర్దశక్షయప్రాప్తిః పంచత్రింశేచ వత్సరే. ౯౬
క్షయః పంచదశశ్చాపి సప్తత్రింశేచ వత్సరే,
షోడశక్షయసంప్రాప్తి రష్టత్రింశేచ వత్సరే. ౯౭
క్షయస్సప్తదశశ్చైవ చత్వారింశేచ వత్సరే,
అష్టాదశః క్షయశ్చైవ త్రిచత్వారింశవత్సరే. ౯౮
పంచచత్వారింశకే చ క్షయస్త్వేకోనవింశతిః,
అష్టచత్వారింశకే చ వింశతి క్షయసంభవః. ౯౯
ఈదృగ్విధో మహాదేవి ప్రతిజన్మ చ పీడయేత్,

జన్మని ప్రథమే దేవి రక్తక్షయ ఉదాహృతః. ౧౦౦
ద్వితీయే రాజయక్ష్మాచ సంతాపస్తు తృతీయకే,
చతుర్థే జన్మని ప్రాప్తే మూర్ఛాక్షయ ఉదాహృతః. ౧౦౧
పంచమే శోషసంజ్ఞశ్చ షష్ఠే చ వమనక్షయః,
సప్తమే గ్రహణీ శూలమష్టమే శోఫనామకః. ౧౦౨
నవమే శుష్కనామాచ దశమే చాతిసారకః,
ఏకాదశేచ మందాగ్నిః ద్వాదశేచ వివర్ణకః. ౧౦౩
త్రయోదశే జన్మని చ హ్యజీర్ణక్షయసంభవః,
చతుర్దశేతిక్తనామా హ్యర్ద్ధారస్తు తదుత్తరే. ౧౦౪
షోడశేజన్మని ప్రాప్తే దాహక్షయసముద్భవః,
భవే సప్తదశేచైవ తంద్రాక్షయ ఉదాహృతః. ౧౦౫
జన్మన్యష్టాదశేచైవ హిధ్మాక్షయసముద్భవః,
జన్మన్యేకోనవింశేచ దారుణక్షయసంభవః. ౧౦౬
వింశే జన్మని సంప్రాప్తే హారిద్రాక్షయసమ్భవః,
స్త్రీహత్యాపాపసంభూతో వివిధం గుణమాశ్రితః. ౧౦౭

తా. మనుజులచే జేయంబడిన స్త్రీహత్యాపాపమువలన జనించువింశతిక్షయలలో ప్రథమజన్మమందు అయిదుసంవత్సరములవయస్సున రక్తక్షయ జనించుననియు, రెండవజన్మమందు ఏడుసంవత్సరముల యీడున రాజయక్ష్మజనించుననియు, మూడవజన్మమందు ఎనిమిదిసంవత్సరముల ప్రాయమున సన్తాపక్షయకలుగుననియు, నాలుగవజన్మమందు పదిసంవత్సరములయీడున మూర్ఛాక్షయ ఉత్పన్నంబగుననియు, అయిదవజన్మమందు పండ్రెండుసంవత్సరములవయస్సున శోషక్షయ జనించుననియు, ఆరవజన్మమందు పదమూడు సంవత్సరములకు వమనక్షయ బుట్టుననియు, ఏడవజన్మమందు పదునాల్గుసంవత్సరములకు గ్రహణిశూలక్షయపుట్టుననియు, ఎనిమిదవజన్మమందు పదహారుసంవత్సరములకు శోషక్షయ జనించుననియు, తొమ్మిదవ జన్మమందు పదియేడు యేడులకు శుష్కక్షయ బుట్టుననియు, పదియవజన్మమందు పదునెనిమిదివత్సరంబులకు అతిసారక్షయజనించుననియు, పదునొకొండవజన్మమందు ఇరువదిసంవత్సరములకు మందాగ్నిక్షయకలుగుననియు, పండ్రెండవ జన్మమందు ఇరువైఅయిదుయేండ్లకు వివర్ణక్షయజనించుననియు, పదుమూడవజన్మమందు ముప్పదివత్సరంబులకు అజీర్ణక్షయబుట్టుననియు, పదునాలుగవజన్మమందు ముప్పది అయిదుసంవత్సరములకు తిక్తక్షయజనించుననియు, పదిహైదవజన్మమందు ౩౭ సంవత్సర

ములకు ఉద్గారక్షయయనియు, పదియారవజన్మమందు వెలావ యేడున దాహక్షయ ఉత్ప న్నంబగుననియు పదియేడవజన్మమందు నలుభైయబ్దంబులకు తంద్రాక్షయబుట్టుననియు, పదు నెనిమిదవజన్మమందు నలభైమూడుసంవత్సరంబులకు హిక్కాక్షయబుట్టుననియు, పందొమ్మి దవజన్మమందు నలభైఐదుసంవత్సరంబులకు దారుణక్షయజనించుననియు, ఇరువదవజన్మ మందు నలభైయెనిమిదవసంవత్సరంబున హరిద్రాక్షయజనించుననియును ఇటుల స్త్రీహత్య పాపముచే వింశతిక్షయలు జనించునని యెఱుంగవలయును.

## క్షయరోగగుణములు

జ్వరశ్శీతం శిరోభ్రంశో గ్రహణీ శూలముత్కటమ్,
వేదనా కంఠశోషశ్చ శుష్కాంగం స్వరహీనతా. ౧౦౮
అనలో హ్నాది సన్తాప ఉన్మాదో వమనం సదా,
కాసశ్శ్వాసః కఫోద్రేక ఆధ్మానం చాగ్నిమాన్ద్యకమ్. ౧౦౯
అజీర్ణారుచివిష్టంభమన్నద్వేషశ్శిరో భ్రమః,
నిస్సత్వం శుష్కతాంగానాం హిక్కా హిధ్మా హ్యనిద్రతా.
ఏతే గుణాశ్చ విజ్ఞేయాః క్షయరోగేషు సూరిభిః,

తా. జ్వరము, శీతము, తలవ్రేలబడుట, గ్రహణి, శూలనొప్పి, కంఠముఎండుట, శోష, శరీరము శుష్కించుట, హీనస్వరము, హృదయమందు మంట, సంతాపము, ఉన్మా దము, వాంతి, దగ్గు, ఉబ్బసము, విశేషకఫము, కడుపుబ్బుట, అగ్నిమాంద్యము, అజీర్ణము, అరుచి, విష్టంభము, అన్నద్వేషము, తలదిరుగుట, నిస్సత్తువ అవయవములు శుష్కించుట, ఎక్కిళ్లు, హిధ్మ, నిద్రలేకయుండుట ఇట్టిలక్షణములుగలిగిన క్షయరోగమని యెఱుంగ వలయును.

## రక్తక్షయలక్షణము

దినాష్టకం దశదినం పక్షం మాసంచ తద్ద్వయమ్. ౧౧౧
షణ్మాసం వా స్త్రి తే శోషే, నాసికావదనాత్తథా,
ఆసనాత్ కర్ణరంధ్రాచ్చ రక్తం పతతి వై భృశమ్. ౧౧౨
స్వేదస్సర్వాంగసన్తాపో జ్వరో మూర్ఛాతిశోషకః,
నిస్సత్వం కాన్తిహీనత్వం స్వరస్స్వల్పస్త్వరోచకః. ౧౧౩
శీతలం చాపి మందాగ్నిరన్నద్వేషో హ్యరోచకః,
అజీర్ణో మలబంధశ్చ శ్వాసః కాసః కఫస్తథా. ౧౧౪

రక్తక్షయ ఇతి ఖ్యాతః పంచమాసం చ పీడయేత్,

తా. ఎనిమిదిదినములుగాని, పదిదినములుగాని, ఒకపక్షముగాని, మాసముగాని, రెండుమాసములుగాని, ఆరుమాసములుగాని క్షయఆశ్రయించియుండిన ముక్కు, నోరు, ఆసనము, కర్ణరంధ్రములు వీనివలన రక్తముస్రవించుట, చెమట, సర్వాంగసంతాపము, జ్వరము, మూర్ఛ, అత్యంతశోష, నిస్సత్తువ, కాంతిహీనత, అల్పస్వరము, అరుచి, జలుబు, అగ్నిమాంద్యము, అన్నద్వేషము, అరోచకము, అజీర్ణము, మలబంధము, శ్వాస, దగ్గు కఫము ఇట్టిలక్షణములుగల రక్తక్షయగలిగి అయిదుమాసములు బాధించుచుండును.

### రాజయక్ష్మలక్షణము

జ్వరో దారుణదాహశ్చ సన్తాపో హృది మండలమ్. ౧౧౫
పిపాసా కంఠశోషశ్చ గ్రహణీ హ్యతిసారకః,
శుష్కాంగ స్వరహీనత్వే శ్వాసకాసకఫా స్తథా. ౧౧౬
నిస్సత్వం కాన్తిహీనత్వం మూర్ఛాశోషో దినేదినే,
వేదనాజానుజంఘే చ మహాదుఃఖకరీ సదా. ౧౧౭
హిధ్మాహిక్కాచ మన్దాగ్ని స్త్రీహత్యాజన్యపాపతః,
రాజయక్ష్మణి చోత్పన్నే షణ్మాసాత్తు న జీవతి. ౧౧౮

తా. జ్వరము, దారుణమగుతాపము హృదయమధ్యమందుమంట, మండలములు, దప్పి, కంఠముఎండుట, * గ్రహణి, అతిసారము, శరీరము శుష్కించుట, హీనస్వరము, శ్వాస, దగ్గు, కఫము, నిస్సత్తువ, కాంతిహీనత, మూర్ఛ, శోష, మోకాళ్లు పిక్కలు వీని యందు విశేషవేదన, హిధ్మ, ఎక్కిళ్లు, అగ్నిమాంద్యము ఇట్టిలక్షణములుగల రాజయక్ష్మ స్త్రీవధపాపమువలన జనించునని యెరుంగవలయును. అది జనించినపిదప ఆరుమాసంబులు మాత్రమే జీవించుననియును నెరుంగవలయును.

### సన్తాపక్షయలక్షణము

జ్వరో మూర్ఛా చ సన్తాపః పిపాసా కంఠశోషకః,
గ్రహణీ శూలశోషంచ శుష్కాంగస్వరహీనతే. ౧౧౯
ఉద్గారో వమనం శూలం కాసశ్వాసకఫా స్తథా,
సన్తాపశ్చాపి హృన్మధ్యే శిరోభ్రమణకంపనే. ౧౨౦

---

* అపక్వమైన ఆహారమే మలద్వారమున వచ్చునది గ్రహణి పక్వమైన దధికముగా వచ్చున దతిసారము అని భేదము.

పూర్వపాపవశాచ్చైవ సన్తాపక్షయసమ్భవః,
పీడయేన్నవమాసం చ జీవత్యపి న జీవతి. ౧౨౧

తా. జ్వరము, మూర్ఛ, సంతాపము, దప్పి, కంఠమువెండుట, గ్రహణి, శూల శోష, శరీరము చిక్కుట, హీనస్వరము, త్రేపులు, వమనము, కాస, శ్వాస, కఫము, హృదయమధ్యమందుమంట, తలదిరుగుట, వణుకు ఇట్టిలక్షణములుగల సంతాపక్షయ, పూర్వపాపవశమువలన జనించునని యెరుంగవలయును. ఇది తొమ్మిదిమాసములుండును. రోగి అవలజీవించు లేక జీవించడనియును తెలియవలయును.

### మూర్ఛాక్షయలక్షణము

జ్వరో దారుణమూర్ఛా చ దాహసంతాపశోషకాః,
ఉద్గారో వమనం తిక్తం శుష్కతా చ శిరోభ్రమః. ౧౨౨
కాసశ్శ్వాసః కఫో హిక్కా హిధ్మారోచకశూలకం,
ఆధ్మానం చాగ్నిమాన్ద్యం చ హ్యన్నద్వేషస్త్వజీర్ణకమ్. ౧౨3
పూర్వపాపానుసారేణ మూర్ఛాక్షయసముద్భవః,
పీడయేత్సప్తమాసోస్తే జీవత్యపి నజీవతి. ౧౨౪

తా. జ్వరము, దారుణమగుమూర్ఛ, శరీరతాపము, లోపల సంతాపము, శోష, త్రేపులు, చేదగు పసరుకక్కుట, తలదిరుగుట, శరీరముశుష్కించుట, దగ్గు, ఉబ్బసము, కఫము, ఎక్కిళ్లు, హిధ్మ, అరుచి, శూల, కడుపుబ్బుట, అగ్నిమాంద్యము, అన్నద్వేషము, అజీర్ణము ఇట్టిలక్షణములుగల మూర్ఛాక్షయ పూర్వపాపానుసారముగ జనించును. అది యేడుమాసములవరకు బాధించును. అవల జీవించును లేక జీవించకనైనను యుండును.

### శోషక్షయలక్షణము

జ్వరశ్శోషః పిపాసా చ హ్యన్నద్వేషస్త్వరోచకః,
ఉద్గారో శూలసన్తాపౌ మందాగ్నిర్మలబంధకమ్. ౧౨౫
నిస్సత్వం శుష్కతాంగానాం జానుజంఘాతివేదనా,
శిరోక్షి వేదనాకంప తంద్రాలస్యశిరోభ్రమాః, ౧౨౬
కాసశ్శ్వాసః కఫోద్రేకః పూర్వపాపానుసారతః,
శోషక్షయే సముత్పన్నే హ్యష్టమాసాన్న జీవతి. ౧౨౭

తా. జ్వరము, శోష, దప్పి, అన్నద్వేషము, అరోచకము, త్రేపులు, శూల, సంతాపము, అగ్నిమాన్ద్యము, మలబద్ధము, నిస్సత్తువ, అవయవములు శుష్కించుట, మోకాళ్లు పిక్కలు వీనియందు విశేషనొప్పి, శిరస్సు కన్నులు వీనియందునొప్పి, వణుకు, నిద్ర లేక

యుండుట, ఆలస్యము, తలదిరుగుట, దగ్గు, ఉబ్బసము, కఫోద్రేకము ఇట్టిలక్షణములు గలిగియుండు శోషక్షయ పూర్వకృతపాపముచే జనించునని యెఱుంగవలయును. ఇది యెనిమిదిమాసములకు పిదప జీవించనీయదని యెఱుంగవలయును.

### వమనక్షయలక్షణము

జ్వరో దారుణ ఉద్గారో హృల్లాసో వమనం సహ,
శుష్కాంగ గ్రహణీశూలకాసశ్వాసకఫాస్తథా. ౧౨౮
అన్నద్వేషో హ్యజీర్ణత్వం పిపాసా కంఠశోషణమ్,
వైరూప్యం చాంగవైకల్యం శిరోక్ష్ణాం వేదనా సదా. ౧౨౯
పూర్వపాపానుసారాచ్చ వమనక్షయసమ్భవః,
పీడయేన్నిత్యదుఃఖార్తో వత్సరాన్తే న జీవతి. ౧౩౦

తా. దారుణమగుజ్వరము, త్రేపులు, ఓకిరింతలు, వమనము, శరీరము శుష్కించుట, గ్రహణి, శూల, దగ్గు, శ్వాస, కఫము, అన్నద్వేషము, అజీర్ణము, దప్పి, కంఠము ఎండుట, వైరూప్యము, అవయవములు వికలముగనుండుట, శిరస్సు కన్నులు వీనియందు సదా నొప్పి ఇట్టిలక్షణములుగల వమనక్షయ పూర్వపాపవశముచే జనించునని యెఱుంగ వలయును. అది సంవత్సరము బాధించును. ఆవల మరణమును గలుగంజేయును.

### గ్రహణీశూలక్షయలక్షణము

జ్వరస్సర్వాంగశోషశ్చ గ్రహణీశూలమేవచ,
ఉద్గారశ్చాగ్నిమాంద్యంచ హ్యన్నద్వేషస్త్వరోచకః. ౧౩౧
అజీర్ణం శ్వాసకాసౌచ కఫో హిక్కా శిరోవ్యథా,
పిపాసా కంఠశోషశ్చ జానుజంఘూతివేదనా. ౧౩౨
హీనస్వరో మదో మూర్ఛా పూర్వపాపానుసారతః,
గ్రహణీ క్షయఉత్పన్నః పీడయేన్నిత్యదుఃఖకృత్. ౧౩౩
వత్సరద్వితయస్యాన్తే జీవత్యపి న జీవతి,

తా. జ్వరము, సర్వావయవములు శుష్కించుట, గ్రహణి, శూల, త్రేపులు, అగ్నిమాంద్యము, అన్నద్వేషము, అరోచకము, అజీర్ణము, శ్వాస, కాస, కఫము, ఎక్కిళ్లు తలనొప్పి, దప్పి, కంఠశోష, మోకాళ్లు పిక్కలు వీనియందు విశేషవేదన, హీనస్వరము, మదము, మూర్ఛ యిట్టిలక్షణములుగల గ్రహణిశూలక్షయ పూర్వపాపమువలన జనించునని యెఱుంగవలయును. అది రెండుసంవత్సరములు బాధించి పిదప, మరణమును గలుగఁజేయును.

—శోఫక్షయలక్షణము—

జ్వరశ్శోఫః పిపాసాచ హృత్యాధ్మానం చాగ్నిమాంద్యకమ్. ౧౩౪
అజీర్ణారుచివిష్టంభ కాసశ్వాసః కఫా స్తథా,
నిస్సత్వం కాన్తిహీనత్వం జానుజంఘాతివేదనా. ౧౩౫
శిరసో భ్రమణం హిక్కా హృల్లాసో వమనం తథా,
శుష్కాంగం భ్రమపిత్తేచ పూర్వజన్మకృతా స్తథా. ౧౩౬
స్త్రీహత్యాజన్యపాపాచ్చ శోఫక్షయః సముద్భవః,
పీడయేత్పంచవర్షాణి మహాదేవి నిరంతరమ్. ౧౩౭

తా. జ్వరము, వాపు, దప్పి, కడుపుబ్బుట, అగ్నిమాంద్యము, అజీర్ణము, అరుచి, మలబద్ధము, దగ్గు, ఉబ్బసము, కఫము, నిస్సత్తువ, కాంతిహీనత, మోకాళ్ళు పిక్కలు వీని యందు అతివేదన, తలదిరుగుట, ఎక్కిళ్ళు, ఓకిరింత, వమనము, శరీరముఎండుట, భ్రమ, పిత్తము ఇట్టిలక్షణములుగల శోఫక్షయ పూర్వకృతస్త్రీవధపాపమువలన జనించునని యెఱుంగవలయును. ఇది అయిదుసంవత్సరములు బాధించుననియును యెఱుంగవలయును.

—శుష్కక్షయలక్షణము—

జ్వరస్సర్వాంగశోషశ్చ నిస్సత్వం కాన్తిహీనతా,
పిపాసా కంఠశోషశ్చ కాసశ్శ్వాసః కఫోద్భవః. ౧౩౮
ఆధ్మానం చాగ్నిమాంద్యం చ హ్యన్నద్వేష స్త్వరోచకః,
అజీర్ణం స్వరహీనత్వం పూర్వపాపానుసారతః. ౧౩౯
శుష్కక్షయస్స్త్వవర్షం పీడయేచ్చ నిరంతరమ్,

తా. జ్వరము, సర్వావయవములు శుష్కించుట, నిస్సత్తువ, కాంతిహీనత, దప్పి, కంఠముఎండుట, దగ్గు, ఉబ్బసము, కఫము, కడుపుబ్బుట, అగ్నిమాంద్యము, అన్నద్వేషము, అరోచకము, అజీర్ణము, స్వరహీనత ఇట్టిలక్షణములుగల శుష్కక్షయ పూర్వపాపవశమువలన జనించునని యెఱుంగవలయును. ఇది యేడుసంవత్సరములు బాధించును.

—అతిసారక్షయలక్షణము—

జ్వరో దాహశ్చాతిసారశ్శూలం సన్తాప ఉత్కటః. ౧౪౦
ఉద్గారశ్శీతలం హిధ్మా హిక్కారోచకమాంద్యకే,
నిస్సత్వం కాన్తిహీనత్వం శుష్కాంగస్వరహీనతే. ౧౪౧
కాసశ్శ్వాసః కఫస్స్వేదః పూర్వపాపానుసారతః,
అతిసారక్షయోత్పత్తిః పీడయేద్వత్సరద్వయమ్. ౧౪౨

తా. జ్వరము, తాపము, అతిసారము, శూల, లోపలసంతాపము, త్రేపులు, జలుబు, హిక్క, ఎక్కిళ్ళు, అరోచకము, మాంద్యము, నిస్సత్తువ, కాంతిహీనత, శరీరము శుష్కించుట, హీనస్వరము, దగ్గు, ఉబ్బసము, కఫము, చెమట ఇట్టిలక్షణములుగల అతిసారక్షయ పూర్వకృతపాపమువలన జనించుననియు ఇది రెండుసంవత్సరములు బాధించుననియును యెఱుంగవలయును.

## మందాగ్నిక్షయలక్షణము

జ్వరశ్శీతం శిరోభారో మందాగ్నిర్మలబద్ధకః,
హృల్లాసో వమనం చైవ శుష్కాంగం సత్వహీనతా. ౧౪౩
కాసశ్వాసకఫాహిక్కాహ్యన్నద్వేష స్త్వరోచకః,
కుక్షిశూలం విదాహశ్చ పిపాసా కంఠశోషకః. ౧౪౪
అనిద్రాశుష్కజిహ్వాత్వం తిక్తవక్త్రమజీర్ణకః,
పూర్వపాపానుసారోయం మందాగ్నిక్షయసమ్భవః. ౧౪౫
పీడయేచ్చాబ్దదశకం ప్రాణినం బహుదుఃఖకృత్,
క్రవ్యాదరసనామానమష్టౌ మాసాన్ సదా నరమ్. ౧౪౬
లక్ష్మీనారాయణం లేహ్యం రసం వాతగజాంకుశమ్,
సువర్ణభూపతిం చైవ సేవయేద్బుద్ధిమాన్భిషక్. ౧౪౭
లేపః కౌశికతైలస్య మందాగ్నిక్షయనాశకృత్,

తా. జ్వరము, శీతలము, తలబరువు, అగ్నిమాంద్యము, మలబద్ధము, ఓకిరింత, వమనము, శరీరము శుష్కించుట, సత్వహీనత, కాస, శ్వాస, కఫము, హిక్క, అన్న ద్వేషము, అరోచకము, కడుపుశూల, విదాహము, దప్పి, కంఠముఎండుట, నిద్రలేక యుండుట, నాలుకయెండుట, నోరుచేదు, అజీర్ణము ఇట్టిలక్షణములుగలమందాగ్నిక్షయ పూర్వకృతపాపముచే జనించును. ఇది ౧౦ సంవత్సరములు బాధించును. క్రవ్యాదరసము లక్ష్మీనారాయణలేహ్యము, వాతగజాంకుశము, సువర్ణభూపతి వీనిని ౮ మాసములుసేవించి కౌశికతైలమును లేపనముజేసిన మందాగ్నిక్షయ నివర్తించును.

## పాండుక్షయలక్షణము

జ్వరస్సర్వాంగశోషశ్చ పాండువర్ణశ్చ సర్వతః. ౧౪౮
హృల్లాసో వమనం హిక్కా హ్యశ్మానం చాగ్నిమాంద్యకమ్,
అన్నద్వేషస్త్వజీర్ణత్వ మరుచిశ్శూలముత్కటమ్. ౧౪౯

పిపాసా కంఠశోషశ్చ వైవర్ణ్యం ధాతుశోషణమ్,
హీనస్వరో హృదశ్శూలం గ్రహణీహ్యాతిసారకః. ౧౫౦
స్త్రీహత్యాపాపవశతః పాండుక్షయసముద్భవః,
నవాబ్దం పీడయేద్దేహి పాండుక్షయ ఇతీరితః. ౧౫౧

తా. జ్వరము, సర్వావయవములు శుష్కించుట, శరీరము తెల్లగనుండుట, త్రేపులు, వమనము, హిధ్మ, కడుపుబ్బుట, అగ్నిమాంద్యము, అన్నద్వేషము, అజీర్ణము, అరుచి, విశేషశూల, దప్పి, కంఠముఎండుట, వైవర్ణ్యము, ధాతువుశుష్కించుట, హీనస్వరము, గుండెలో శూల, గ్రహణి, అతిసారము ఇట్టిలక్షణములుగల పాండుక్షయ స్త్రీలవధపాతకమువలన జనించునని యెఱుంగవలయును. ఇది తొమ్మిదివత్సరములు బాధించును.

## అజీర్ణక్షయలక్షణము ఇది శూలక్షయలక్షణము

జ్వరశ్శూలం చాతిసారస్తథా మూర్ఛా శిరోవ్యథా,
హృల్లాసో వమనం హిధ్మా కాసశ్వాసకఫాస్తథా. ౧౫౨
అన్నద్వేషస్త్వజీర్ణత్వం నిస్సత్వం కాన్తిహీనతా,
సన్తాపబహుంపిత్తేచ శుష్కాంగ స్వరహీనతే. ౧౫౩
హిధ్మా హిక్కా శిరోభారః పూర్వపాపానుసారతః,
శూలక్షయస్సముత్పన్నో వత్సరాన్ షట్చ పీడయేత్. ౧౫౪
స్త్రీహత్యాపాపసంభూతాః దారుణా వింశతిక్షయాః,
తేషాం మధ్యే విశేషేణ మహాదుఃఖకరాస్సదా. ౧౫౫
పిత్తదోషం సమాశ్రిత్య క్షయాస్సప్త భవన్తి హి,
పూజాభిషేకహోమాంశ్చ దానకర్మ తథైవ చ. ౧౫౬
స్త్రీహత్యాపాపనాశాయ హ్యాచరేద్బుద్ధిమాన్నరః,
ద్వికాలం దశమాసాన్తం లక్ష్మీనారాయణం రసమ్. ౧౫౭
చంద్రోదయం ధూర్జటిం చ వైష్ణవీనామక రసమ్,
మహారాజమృగాంకంచ క్రవ్యాదిరసముత్తమమ్. ౧౫౮
ఉమామాహేశ్వరం నిత్యం సేవయేద్బుద్ధిమాన్నరః,
శూలక్షయం హరేచ్ఛీఘ్రం జీవేద్వర్షశతం నరః. ౧౫౯

తా. జ్వరము, శూల, అతిసారము, మూర్ఛ, తలనొప్పి, ఓకిరింత, త్రేపులు వమనము, ఎక్కిళ్లు, శ్వాస, కాస, కఫము, అన్నద్వేషము, అజీర్ణము, నిస్సత్తువ, కాంతి

హీనత, సంతాపము, పిత్తోద్రేకము, శరీరము శుష్కించుట, హీనస్వరము, హిధ్మ, తలబరువు ఇట్టిలక్షణములుగల అజీర్ణక్షయ పూర్వకృతపాపమువలన జనించుననియు, అది ౬ సంవత్సరములు పీడించుననియును ఎరుంగవలయును. వింశతిక్షయలును స్త్రీవధపాపము వలన జనించును. అందు పిత్తమును ఆశ్రయించి గలిగెడు క్షయలు *నేడు విధంబులు గాన నీస్త్రీవధ పాపముహరించుటకు ఈశ్వరపూజ, అభిషేకము, హోమము దానము, వీనిని జేయవలెను. లక్ష్మీనారాయణరసము, చంద్రోదయము, ధూర్జటీరసము, వైష్ణవీరసము, మహారాజమృగాంకము, క్రవ్యాదిరసము, ఉమామాహేశ్వరరసము వీనిని పదిమాసములు రెండు కాలములయందు సేవించిన శూలక్షయనివర్తించి ౧౦౦ సంవత్సరములు జీవించును.

## తిక్తక్షయలక్షణము, ఇదే కఫక్షయ

జ్వర స్తిక్తకఫోనిత్యం దారుణస్సుప్తిశూన్యతా,
శుష్కాంగ సత్వహీనత్వే కాసశ్వాసశ్శిరోవ్యథా. ౧౬౦
అన్నద్వేష స్త్వజీర్ణత్వమరుచిర్వమనం సదా,
హిక్కాహిధ్మాతథోద్గారః పూర్వపాపవశా త్తథా. ౧౬౧
కఫక్షయే సముత్పన్నే పీడయేద్ద్వాదశాబ్దకమ్,

తా. దారుణమైన జ్వరము, చేదుగనుండు కఫము, నిద్రలేకయుండుట, శరీరము శుష్కించుట, బలములేకయుండుట, దగ్గు, ఉబ్బసము, తలనొప్పి, అన్నద్వేషము, అజీర్ణము, అరుచి, వమనము, ఎక్కిళ్లు, హిధ్మ, త్రేపులు ఇట్టిలక్షణములుగల తిక్తక్షయ పూర్వపాపవశముచే జనించి పండ్రెండు సంవత్సరములు పీడించునని యెరుంగవలయును.

## ఉద్గారక్షయలక్షణము, ఇదే కాసక్షయ

జ్వరస్సర్వాంగశుష్కత్వం కాసో నిస్సత్వమేవచ. ౧౬౨
హృత్తాపశ్చాపి శూలంచ కంఠతో రుధిరస్రుతిః,
కఠినా శీతలంచాంగం స్వేదశ్శీతం శిరోవ్యథా. ౧౬౩
హృల్లాసో వమనం హిధ్మా హ్యన్నద్వేష స్త్వరోచకమ్,
పూర్వపాపానుసారాచ్చ కాస క్షయసముద్భవః. ౧౬౪
పీడయేద్వత్సరానష్టౌ స్త్రీహత్యాజన్యదోషతః,

తా. జ్వరము, సర్వావయవములు శుష్కించుట, దగ్గు, నిస్సత్తువ, హృదయ తాపము, శూల, గొంతునుండి కఠినమైన రక్తముపడుట, జలుబు, శరీరము చల్లగనుండుట,

* 1. రక్తక్షయ, 2. సంతాపక్షయ, 3. అతిసారక్షయ, 4. మందాగ్నిక్షయ, 5. పాండుక్షయ, 6. అజీర్ణక్షయ, 7. హారిద్రాక్షయ అనునవి.

చెమట, శీతలము, తలనొప్పి, ఓకిరింత వమనము, హిధ్మ, అన్నద్వేషము, అరుచి ఇట్టిలక్షణములుగల కాసక్షయ పూర్వజన్మ కృతస్త్రీవధపాపమువలన జనించి యెనిమిదిసంవత్సరములు పీడించునని యెరుంగవలయును.

దాహాక్షయలక్షణము ఇదేశ్వాసక్షయ

జ్వరశ్శీతం శిరోభారశ్శ్వాసశ్శుష్కాంగమారుతే. ౧౬౫
అనిద్రాదాహ సంతాపాహ్యత్యన్తం సత్వహీనతా,
హృల్లాసో వమనం నిత్యమాధ్మానం చాగ్నిమాంద్యకమ్. ౧౬౬
అన్నద్వేషస్త్వజీర్ణత్వమరుచిశ్శూలముత్కటమ్,
గ్రహణీహ్యతిసారశ్చ సన్తాపో హృది మండలమ్. ౧౬౭
శ్వాసోద్ధృతిస్తథా తంద్రాహ్యత్యంతం శిరసో వ్యథా,
స్త్రీహత్యాపాపవశతః శ్వాసక్షయసముద్భవః. ౧౬౮
పీడయేద్వత్సరానష్టౌ మహాపాతకసమ్భవః,

తా. జ్వరము, శీతము, తలబరువు, శ్వాస, శరీరముశుష్కించుట, వాయువు, నిద్రలేకయుండుట, శరీరతాపము, లోపలసంతాపము, విశేషనిస్సత్తువ, త్రేపులు, వమనము, కడుపుబ్బుట, అగ్నిమాంద్యము, అన్నద్వేషము, అజీర్ణము, అరుచి, విశేషశూల, గ్రహణి, అతిసారము, హృదయమధ్యమందుమంట, పొడలు గలుగుట, శ్వాస, తంద్ర, మిక్కిలి తలనొప్పి ఇట్టిలక్షణములుగల శ్వాసక్షయ స్త్రీవధపాపమువలన జనించి యెనిమిది సంవత్సరములు బాధించునని యెఱుంగవలయును.

తంద్రాక్షయలక్షణము

జ్వరస్తంద్రాశిరోభారో మందాగ్నిర్మలబద్ధకమ్. ౧౬౯
హృల్లాసో వమనం నిత్యం శుష్కాంగస్వరహీనతే,
కాసశ్వాసకఫాహిధ్మాహ్యన్నద్వేషస్త్వజీర్ణకమ్. ౧౭౦
కుక్షిశూలం చాతిదాహః పిపాసా కంఠశోషణమ్,
అనిద్రా శుష్కజిహ్వాత్వం వదనే తిక్తతాఽరుచిః. ౧౭౧
పూర్వపాపానుసారాచ్చ తంద్రాక్షయసముద్భవః,
పీడయేద్దశవర్షాణి మహాదుఃఖకరస్సదా. ౧౭౨
క్రవ్యాదరసనామానం మాసానష్టౌ సదానరమ్,
లక్ష్మీనారాయణాఖ్యం చ రసం వాతగజాంకుశమ్. ౧౭౩

సువర్ణభూపతిం చైవ సేవయేద్బుద్ధిమాన్భిషక్,
లేపః కౌశికతైలస్య తంద్రాక్షయవినాశకః. ౧౭౪

తా. జ్వరము, తంద్ర, తలబరువు, అగ్నిమాంద్యము, మలబద్ధము, పీనిరింత, వమనము శరీరముశుష్కించుట, స్వరహీనత, దగ్గు, ఉబ్బసము, కఫము, హిక్క, అన్న ద్వేషము, అజీర్ణము, కడుపుశూల, విశేషతాపము, దప్పి, కంఠము ఎండుట, నిద్రలేక యుండుట, నాలుకయెండుట, నోరుచేదు, అరుచి ఇట్టిలక్షణములుగలతంద్రాక్షయ పూర్వ పాపవశమువలన జనించి పదిసంవత్సరములు బాధించునని యెరుంగవలయును. క్రవ్యాద రసము, లక్ష్మీనారాయణరసము, వాతగజాంకుశరసము, సువర్ణభూపతిరసము వీనిని యెనిమిది మాసములుసేవించి కౌశికతైలము లేపనముజేసిన తంద్రాగ్నిక్షయనివర్తించును.

## హిధ్మాక్షయలక్షణము ఇదే హిక్కాక్షయ

శుష్కజ్వరస్తథా శీతం శుష్కాంగం దాహఉత్కటః,
హిక్కా శ్వాసః కఫశ్శూలం మందాగ్నిర్మలశోషణమ్. ౧౭౫
ఉద్గారో వమనం స్వేదః కాసశ్చైవ బలక్షయః,
అజీర్ణారుచివిష్టంభాऽనిద్రాలస్యమతిభ్రమాః. ౧౭౬
నిస్సత్వం కాన్తిహీనత్వం పూర్వపాపానుసారతః,
హిధ్మాక్షయస్సముత్పన్నః పీడయేద్దశవత్సరాన్. ౧౭౭

తా. శుష్కజ్వరము, శీతము, శరీరముశుష్కించుట, విశేషతాపము, ఎక్కిళ్లు, శ్వాస, కఫము, శూల, మందాగ్ని, మలము శుష్కించుట, త్రేపులు, వమనము, చెమట, కాస, మిక్కిలిబలక్షయము, అజీర్ణము, అరుచి, మలబద్ధము, నిద్రలేకయుండుట, బుద్ధిభ్రమ, నిస్సత్తువ, కాంతిహీనత ఇట్టిలక్షణములుగల హిధ్మాక్షయపూర్వపాపవశమువలన జనించి పదిసంవత్సరములు బాధించునని యెఱుంగవలయును.

## హరిద్రాక్షయలక్షణము

జ్వరశ్శీతం విదాహశ్చ పిపాసా కంఠశోషణమ్,
హిక్కోర్ధ్వగతిశ్చ నిస్సత్వముద్గారశ్చాగ్నిమాంద్యకమ్. ౧౭౮
అన్నద్వేషస్త్వజీర్ణత్వం కాసశ్శ్వాసః కఫోऽనిలః,
హృత్తాపశ్శూలముత్కృష్టం పాండుశ్శోథో హలీమకమ్. ౧౭౯
సర్వాంగపీతవర్ణత్వం శోషో మూర్ఛా దినేదినే,
స్త్రీహత్యాపాపవశతః హరిద్రాక్షయసమ్భవః. ౧౮౦
మాసానష్టౌ పీడయేచ్చ జీవితం నాస్త్యతఃపరమ్,

తా. జ్వరము, శీతము, విదాహము, దప్పి, కంఠమునొడుట, ఎక్కిళ్లు, నిస్సత్తువ, త్రేపులు, అగ్నిమాంద్యము, అన్నద్వేషము, అజీర్ణము, దగ్గు, శ్వాస, కఫము, వాయువు, హృదయతాపము, పిపాసలు, పాండువు, శోఫ, హలీమకమను కామిల, సర్వావయవములు పచ్చగనుండుట, ధాతుక్షయ, మూర్ఛ ఇట్టిలక్షణములుగల హరిద్రాక్షయపూర్వకృత స్త్రీవధపాపమువలన జనించి యొనిమిదిమాసములు జీవించిన పిదపమృత్యువును జెందునని తెలుసుకొనవలయును.

క్షయలక్షణములు ముగిసెను

## క్షయరోగములకు మహాకనకసుందరరసము

రసగంధకనాగాంశ్చ రసకం మాక్షికాభ్రకే. ౧౮౧
కాంతవిద్రుమముక్తాశ్చ వంగం శుద్ధఞ్చ తాళకం,
భస్మకృత్వా ప్రయత్నేన ప్రత్యేకం కర్షసంమితమ్. ౧౮౨
సర్వతుల్యం శుద్ధహేమభస్మకృత్వా ప్రయోజయేత్,
మర్దయే త్త్రిదినం సర్వం హంసపాదీరసైర్భిషక్. ౧౮౩
తతో వై గోళకాన్కృత్వా కాచకూపాం వినిక్షిపేత్,
రుద్ధ్వా తత్కాచకూపీం చ సప్తవస్త్రేణ వేష్టయేత్. ౧౮౪
తతో వై సికతాయంత్రే త్రిదినం క్రమవహ్నినా,
పశ్చాత్తం స్వాంగశీతం సంయుద్ధ్య పూర్వోదితే రసే. ౧౮౫
వినిక్షిపేత్కరండేథ సంపూజ్య రసరాజకం,
మహాకనకసింధూరో రాజయక్ష్మహరః పరః. ౧౮౬
పాండురోగం శ్వాసకాసకామిలాగ్రహణీగదాన్,
కృమిశోఫోదరావర్త గుల్మమేహగుదాంకురాన్. ౧౮౭
మందాగ్నిం ఛర్దిమరుచిమామశూలహలీమకాన్,
జ్వరాన్ ద్వంద్వాదిజాన్సర్వాన్సన్నిపాతాంస్త్రయోదశ. ౧౮౮
పిత్తరోగమపస్మారం వాతరోగాన్వినాశయేత్,
రక్తపిత్తప్రమేహాంశ్చ స్త్రీణాం రక్తస్రుతిం తథా. ౧౮౯
వింశతి శ్లేష్మరోగాంశ్చ మూత్రరోగం నిహంత్యసౌ,
హేమవర్ణశ్చ బల్యశ్చ ఆయుశ్శుక్రవివర్ధనః. ౧౯౦
మహాకనకసిందూరః కశ్యపేన వినిర్మితః,

తా. జ్వరము, శీతము, విదాహము, దప్పి, కంఠముఎండుట, ఎక్కిళ్లు, నిస్సత్తువ, త్రేపులు, అగ్నిమాంద్యము, అన్నద్వేషము, అజీర్ణము, దగ్గు, శ్వాస, కఫము, వాయువు, హృదయతాపము, పరిపుటులు, పాండువు, ఉబ్బు, హలీమకమను కామిల, సర్వావయవములు పచ్చగనుండుట, ధాతుక్షయ, మూర్ఛ ఇట్టిలక్షణములుగల హారిద్రాక్షయపూర్వకృత స్త్రీవధపాపమువలన జనించి యెనిమిదిమాసములు జీవించిన పిదపమృత్యువును జెందునని తెలుసుకొనవలయును.

క్షయలక్షణములు ముగిసెను

## క్షయరోగములకు మహాకనకసుందరరసము

రసగంధకనాగాంశ్చ రసకం మాక్షికాభ్రకే. ౧౮౧
కాంతవిద్రుమముక్తాశ్చ వంగం శుద్ధఞ్చ తాళకం,
భస్మకృత్వా ప్రయత్నేన ప్రత్యేకం కర్షసంమితమ్. ౧౮౨
సర్వతుల్యం శుద్ధహేమభస్మకృత్వా ప్రయోజయేత్,
మర్దయేత్త్రిదినం సర్వం హంసపాదీరసైర్భిషక్. ౧౮౩
తతో వై గోళకాన్కృత్వా కాచకుప్యాం వినిక్షిపేత్,
రుద్ధ్వా తత్కాచకూపీం చ సప్తవస్త్రేణ వేష్టయేత్. ౧౮౪
తతో వైసికతాయంత్రే త్రిదినం క్రమవహ్నినా,
పశ్చాత్తం స్వాంగశీతం సంమర్ద్య పూర్వోదితే రసే. ౧౮౫
వినిక్షిపేత్కరండేథ సంపూజ్య రసరాజకం,
మహాకనకసింధూరో రాజయక్ష్మహరః పరః. ౧౮౬
పాండురోగం శ్వాసకాసకామిలాగ్రహణీగదాన్,
కృమిశోఫోదరావర్త గుల్మమేహగుదాంకురాన్. ౧౮౭
మందాగ్నిం ఛర్దిమరుచిమామశూలహలీమకాన్,
జ్వరాన్ ద్వంద్వాదిజాన్సర్వాన్సన్నిపాతాంస్త్రయోదశ. ౧౮౮
పిత్తరోగమపస్మారం వాతరోగాన్వినాశయేత్,
రక్తపిత్తప్రమేహాంశ్చ స్త్రీణాం రక్తస్రుతిం తథా. ౧౮౯
వింశతి శ్లేష్మరోగాంశ్చ మూత్రరోగం నిహంత్యసౌ,
హేమవర్ణశ్చ బల్యశ్చ ఆయుశ్శుక్రవివర్ధనః. ౧౯౦
మహాకనకసిందూరః కశ్యపేన వినిర్మితః,

తా. జ్వరము, శీతము, విదాహము, దప్పి, కంఠముఎండుట, ఎక్కిళ్లు, నిస్సత్తువ, త్రేపులు, అగ్నిమాంద్యము, అన్నద్వేషము, అజీర్ణము, దగ్గు, శ్వాస. కఫము, నాలుగువు హృదయతాపము, పార్శ్వశూల, పాండువు, వాపు, హలీమకమనుకామిల, సర్వాంసయిన ములు పచ్చగనుండుట, ధాతుశోష, మూర్ఛ ఇట్టిలక్షణములుగల హరిద్రాక్షయము పూర్వజన్మ స్త్రీవధపాపమువలన జనించి తొమ్మిదిమాసములు జీవించిన పిదపమృత్యువును పొందునని తెలుసుకొనవలయును.

క్షయలక్షణములు ముగిసెను

## క్షయరోగములకు మహాకనకసుందరరసము

రసగంధకనాగాంశ్చ రసకం మాక్షికాభ్రకే. ౧౮౧
కాంతవిద్రుమముక్తాశ్చ వంగం శుద్ధఞ్చ తాళకం,
భస్మకృత్వా ప్రయత్నేన ప్రత్యేకం కర్షసంమితమ్. ౧౮౨
సర్వతుల్యం శుద్ధహేమభస్మకృత్వా ప్రయోజయేత్,
మర్దయేత్త్రిదినం సర్వం హంసపాదీరసైర్భిషక్. ౧౮౩
తతో వై గోళకాన్కృత్వా కాచకుప్యాం వినిక్షిపేత్,
రుద్ధ్వా తత్కాచకూపీం చ సప్తవస్త్రేణ వేష్టయేత్. ౧౮౪
తతో వైసికతాయంత్రే త్రిదినం క్రమవహ్నినా,
పశ్చాత్తం స్వాంగశీతం సంమర్ద్య పూర్వోదితే రసే. ౧౮౫
వినిక్షిపేత్కరండేథ సంపూజ్య రసరాజకం,
మహాకనకసింధూరో రాజయక్ష్మహరః పరః. ౧౮౬
పాండురోగం శ్వాసకాసకామిలాగ్రహణీగదాన్,
కృమిశోఫోదరావర్త గుల్మమేహగుదాంకురాన్. ౧౮౭
మందాగ్నిం ఛర్దిమరుచిమామశూలహలీమకాన్,
జ్వరాన్ ద్వంద్వాదిజాన్సర్వాన్సన్నిపాతాంస్త్రయోదశ. ౧౮౮
పిత్తరోగమపస్మారం వాతరోగాన్వినాశయేత్,
రక్తపిత్తప్రమేహాంశ్చ స్త్రీణాం రక్తస్రుతిం తథా. ౧౮౯
వింశతి శ్లేష్మరోగాంశ్చ మూత్రరోగం నిహంత్యసౌ,
హేమవర్ణశ్చ బలశ్చ ఆయుశ్శుక్రవివర్ధనః ౧౯౦
మహాకనకసింధూరశ్శంకరేణ వినిర్మితః,

తా. రసభస్మము, గంధకభస్మము, నాగభస్మము, కల్కప్పరిభస్మము, మాక్షీక భస్మము, అభ్రకభస్మము, కాంతభస్మము, పగడభస్మము, ముత్యములభస్మము, వంగభస్మము, తాళకభస్మము ఇవియన్నియు ప్రత్యేకము కర్షమాత్రముజేర్చి వీనికన్నిటికి సమముగ సువర్ణభస్మముజేర్చి ఖల్వమునందునిచి హంసపాదిఆకురసమున మూడుదినములు మర్దించి పిదప ఘుటికలుచేసి గాజుకుప్పెయందునిచి యాకుప్పెకు నేడుపొరలు వస్త్రమునుజుట్టి ప్రత్యేకముగ చీలమన్నుఇచ్చి పిదప వాలుకాయంత్రమున మూడుదినములు క్రమాగ్నిచేవండి స్వాంగశీతలమునదీసి మరల హంసపాదిరసముచే మర్దించి కరాటమునం దునిచి పూజించి పిదప సేవించిన క్షయ, పాండురోగము, శ్వాస, కాస, కామిల, గ్రహణి, కృమిరోగము, వాపు, ఉదరరోగము, ఉదావర్తము, గుల్మము, మేహము, మూలవ్యాధి, అగ్నిమాంద్యము, వాంతి, అరుచి, ఆమము, శూల, హలీమకము, సర్వజ్వరములు, ద్వంద్వజ్వరములు, త్రయోదశసన్నిపాతములు, పైత్యరోగములు, అపస్మారము, వాతరోగము, రక్తపిత్తము, ప్రమేహములు, స్త్రీలయొక్క ప్రదరరోగములు, వింశతిశ్లేష్మరోగములు, మూత్రరోగము వీనినన్నిటిని పోగొట్టుటయేగాక శరీరమునకు స్వర్ణచ్ఛాయ, బలము, ఆయువు, వీర్యము వీనిని గలుగంజేయును. ఇది కశ్యపమహామునిచే నిర్మింపబడిన మహాకనక (సింధూర) సుందరరసమని బరంగును.

### నీలకంఠరసము

విషం క్షుద్రాహ్వ్యశీరం చ హరిద్రాగోపయో మధు, ౧౯౧
కుటజస్య త్వచాచూర్ణం సమాంశం మాషమాత్రకమ్,
రాజయక్ష్మహరం ఖాదేద్రసోయం నీలకంఠకః. ౧౯౨

తా. నాభి, వాకుడువేరు, వట్టివేరు, పసపు, కొడిశపట్ట వీనిని చూర్ణించి ఆవుపాలు తేనెతో మాషమెత్తుసేవించిన క్షయలు మానును.

### చింతామణిరసము

రసేంద్రవైక్రాంతకరౌప్యతామ్రసలోహముక్తాఫలగంధహేమ్నః,
త్రిర్భావయేచ్చార్ద్రకమార్కవహ్నిరసైరజాగోపయసాతథైవ. ౧౯౩
అర్శః క్షయం కాసమరోచకంచ జీర్ణజ్వరం పాండుమపిప్రమేహాన్,
గుంజాప్రమాణం మధుమాగధీభ్యాం లీఢం నిహన్యాద్విషమంచవాతమ్.
చిన్తామణిఃఖ్యాత ఇతిప్రపఞ్చే వినిర్మితఃపర్వతరాజపుత్ర్యా,

తా. రసము, వైక్రాంతము, రజితము, తామ్రము, లోహము, ముత్యములు, బంగారము వీనిభస్మములను సమభాగములుగ చేర్చి, అల్లపురసము, గుంటగలగరాకురసము,

చిత్రమూలరసము వీనిచే ప్రత్యేకముగ మూడుమూడుమార్లుభావనచేసి పిదప మేకపాలు, ఆవుపాలు వీనిచే ప్రత్యేకముగ మూడుమూర్లుభావనజేసి గుంజాప్రమాణము తేనె, పిప్పలి చూర్ణము వీనిఅనుపానమున సేవించిన అర్శ, క్షయ, కాస, అరుచి, జీర్ణజ్వరము, పాండువు, ప్రమేహము, విషమవాతము వీనిని నశింపంజేయును. ఇది పార్వతీదేవిచే నిర్మింపబడిన చింతామణిరసమని యెఱుంగవలయును.

## త్రైలోక్యచింతామణిరసము

సూతాభ్రస్వర్ణతారారుణభిదురశిలాతాప్యగంధప్రవాళా. ౧౯౭
లోహముక్తాశంఖతాళంసమమిదమనల క్వాథతస్సప్తభావ్యం,
నిర్గుండీసూరణాంభః పవిరవిపయసా త్రిః పృథగ్భావయిత్వా. ౧౯౮
చాపూర్యైతైర్వరాటానథమిహిరపయష్టం కణాలి ప్తవక్త్రాన్,
కృత్వా భాండేచ రుద్ధ్వాగజపుటజఠరే యుక్తితస్తత్పక్త్వా.
ధృత్వైతన్మర్దయిత్వా తదఖిలతులితం సూతభస్మప్రదద్యాత్,
వైక్రాంతం సూతతుర్యాంశకమథమిళితం సప్తశశ్చిత్రమూలమ్.
త్వగ్ద్రాణాస్తేన తుల్యం విషమునలవరంటంకణం చోషణంచ,
పథ్యాజాతీఫలం చామరకుసుమకణా నాగరం వత్సనాభా. ౧౯౯
త్తుర్యాంశం మేళయిత్వా పృథగథదివసం మర్దయేల్లుంగతోయైః,
ఏష త్రైలోక్యచిన్తామణి రఖిలగదధ్వాంతవిధ్వంసహంస. ౨౦౦
స్తత్తద్రోగానుపానై రుషసి కబళితస్సార్ధవల్లప్రమాణః,
వాతవ్యాధ్యామవాతజ్వరజఠరకృమిశ్వాస శూలాసవాతే. ౨౦౧
పిత్తాసృక్క్షైణ్యకాసక్షయ కఫజగదోరఃక్షతాజీర్ణమేహే,
కుష్ఠాతీసారపాండువ్రణతమకగదార్శోగ్రహణ్యామయేషు ౨౦౨
ఖాంజ్యేచాపాప్యథ్యవాతే శ్రుతి భగజగదే సర్వదైవప్రశస్తః,

తా. రసము, అభ్రకము, స్వర్ణము, రజితము, మాణిక్యము, వజ్రము, మణిశిల, సువర్ణమాక్షికము, గంధకము, పగడము, లోహము, ముత్యములు, శంఖములు తాళకము వీనిని సమభాగములుగ గ్రహించి ఖల్వమునందునిచి చిత్రమూలపుకషాయముచే ఏడుమార్లుభావన జేసి పిదప వావిలి, కంద, నల్లేరు వీని రసము, జిల్లేడుపాలు వీనిచే ప్రత్యేకముగ మూడుమూడుమార్లుభావనజేసి పెద్దగవ్వలయందు నిండించి వానికి జిల్లేడుపాలతో వెలిగారమును నూరి చీలచేసి భాండమునందునిచి మూకుడుమూసి చీలమన్నునిచ్చి గజపుటమిడి సాంగ

శీతలమునదీసి గవ్వలతోనే మరల చూర్ణించి ఆచూర్ణమునకు సమభాగము రసభస్మము, రసభస్మమునకు నాలవపాలు వైక్రాంతభస్మము, రసభస్మమునకు యేడవపాలు మునగవేరుపట్ట చూర్ణము దాల్చినిచూర్ణము అయిదవభాగమును, వత్సనాభి, చిత్రమూలము, పేల్చినవెలిగారము, మిరియాలుగూడ ప్రత్యేకముగ ఐదవభాగము, కరక, జాతీఫలము, లవంగములు, పిప్పళ్లు, శొంఠి ఇవియన్నియు ప్రత్యేకముగ నాభికి నాలవభాగము ఇటుల వీనినన్నిటిని చేర్చి ఒకదినము మాదీఫలపురసముచే మర్దించి ప్రాతఃకాలమున అర్ధవల్లప్రమాణము ఆయారోగమునకు తగుపాటి అనుపానముతో సేవించిన వాతవ్యాధి, ఆమవాతము, జ్వరము, ఉదరరోగము, క్రిములు, శ్వాస, శూల, రక్తవాతము, రక్తపిత్తము, క్షీణత్వము, కాస, క్షయ, కఫరోగము, ఉరఃక్షతక్షయ, అజీర్ణము, ప్రమేహము, కుష్ఠువు, అతిసారము, పాండువు, వ్రణము, గ్రహణి, తమకశ్వాస, అర్శస్సు, పంగువాతము, అఢ్యవాతము, కర్ణరోగము, యోనిరోగము వీనినన్నిటిని నివర్తింపంజేయును. ఇది త్రైలోక్యచింతామణి యనంబరగును.

## రాజమృగాంకరసము

రసభస్మ త్రిభాగఞ్చ హేమభస్మైకభాగకమ్. ౨౦౧
మృత తామ్రం చైకభాగం శిలాగన్ధక తాళకం,
ప్రత్యేకం చ ద్విభాగం తదేకీకృత్య విచూర్ణయేత్. ౨౦౨
వరాటాః పూరయేత్తేన హ్యజాక్షీరేణ టంకణం,
పిష్ట్వా తేన ముఖం రుద్ధ్వా మృద్భాండే తాన్నిరోధయేత్. ౨౦౩
శుద్ధే గజపుటే పక్త్వా చూర్ణయేత్స్వాంగశీతలమ్,
రసో రాజమృగాంకోయం చతుర్గుంజః క్షయాపహః. ౨౦౪
దశపిప్పలికాః క్షౌద్రే మరి చైకోనవింశతిః,
సఘృతే దాపయేత్పథ్యం రాజయోగ్యం చ కారయేత్. ౨౦౫

తా. రసభస్మము మూడుభాగములు సువర్ణభస్మమొకభాగము, తామ్రభస్మమొక భాగము, మణిశిల రెండుభాగములు, గంధకము రెండుభాగములు, తాళకభస్మము రెండు భాగములు ఇవియన్నియుచేర్చి చూర్ణించి గవ్వలయందునిచి వెలిగారమును మేకపాలతో నూరి చీలజేసి ఆగవ్వలను భాండమునందునిచి మూతుడుమూసి చీలమన్ను ఇచ్చి యేరుదు పిడకలచే గజపుటంబిడి స్వాంగశీతలమునదీసి యాగవ్వలతో ఔషధమును మరల చూర్ణించి కరాటమునం దునిచి నాలుగుగుంజములయెత్తు ఔషధమును పదిపిప్పళ్లు పందొమ్మిదిమిరియాలు వీనిని చూర్ణించి తేనెచేర్చిగాని లేక ఆవునెయ్యిచేర్చిగాని పుచ్చుకొనిన క్షయరోగము నివర్తించును. దీనికి రాజయోగ్యముగ పథ్యమివ్వందగును.

### సువర్ణభూపతిరసము

శుద్ధం సూతం సమం గంధం మృతశుల్బం తయోస్సమమ్,
అభ్రలోహకయోర్భస్మ కాంతభస్మ సువర్ణజమ్. ౨౦౬
రాజతం చ విషం సమ్యక్పృథక్స్యాత్సమం భవేత్,
హంసపాదీరసైర్మర్ద్యం దినమేకం వటీకృతమ్. ౨౦౭
కాచకుప్యాం వినిక్షిప్య మృదా సంలేపయేద్బహిః,
శుష్కాం తాం వాలుకాయన్త్రే శనైర్మృద్వగ్నినా పచేత్. ౨౦౮
చతుర్గుంజమితం దేయం పిప్పల్యార్ద్రద్రవేణ తు,
క్షయం త్రిదోషజం హన్తి సన్నిపాతాంస్త్రయోదశ. ౨౦౯
ఆమవాతం ధనుర్వాతం శృంఖలావాతమేవ చ,
ఆఢ్యవాతం పంగువాతం కఫవాతాగ్నిమాంద్యకే. ౨౧౦
కటివాతం సర్వశూలం నాశయేన్నాత్ర సంశయః,
గుల్మశూలముదావర్తం గ్రహణీ మతిదుస్తరామ్. ౨౧౧
ప్రమేహముదరం సర్వమశ్మరీం మూత్రవిడ్గ్రహం,
భగందరం సర్వకుష్ఠం విద్రధిం మహతీం తథా. ౨౧౨
శ్వాసం కాసమజీర్ణం చ జ్వరమష్టవిధం తథా,
కామిలాం పాండురోగం చ శిరోరోగం చ నాశయేత్. ౨౧౩
అనుపానవిశేషేణ సర్వరోగాన్వినాశయేత్,
యథా సూర్యోదయే నశ్యేత్తమస్సర్వగతం తథా. ౨౧౪
సర్వరోగవినాశస్స్యాద్భక్షితే స్వర్ణభూపతౌ,

తా. రసమొకభాగము, గంధకమొకభాగము, తామ్రభస్మము రెండుభాగములు, అభ్రకభస్మము ౧ భాగము, లోహభస్మము ౧ భాగము, కాంతభస్మము ౧ భాగము, సువర్ణభస్మము ౧ భాగము, రజతభస్మము ౧ భాగము, వత్సనాభి ౧ భాగము వీనినన్నిటిని నేకముగజేర్చి ఖల్వమునందునిచి హంసపాదిరసముచే ౧ దినము మర్దించి మాత్రలుజేసి గాజుకుప్పెయందునిచి వస్త్రముజుట్టి చీలమన్నుఇచ్చి యెండించి వాలుకాయంత్రమున మందాగ్నిచే మెల్లిగ పక్వముజేసి స్వాంగశీతలమునదీసి నాలుగుగుంజముల యెత్తువంతున అల్లపురసమునందు పిప్పలిచూర్ణముపైచి ఆ అనుపానమునందు సేవించిన త్రిదోషక్షయ, త్రయోదశసన్నిపాతములు, ఆమవాతము, ధనుర్వాతము, శృంఖలావాతము, ఆఢ్యవాతము, పంగువాతము, కఫవాతము, అగ్నిమాంద్యము, కటివాతము, సర్వశూలలు, గుల్మశూల, ఉదా

వర్తము, అతి దుస్తరమగు గ్రహణులు, ప్రమేహము, ఉదరము, సర్వాశ్మరి, మూత్ర కృచ్ఛ్రము, మలబద్ధము, భగందరము, సర్వకుష్ఠువులు, విద్రధి, శ్వాస, కాస, అజీర్ణము, అష్టవిధజ్వరములు, కామిల, పాండురోగములు, శిరోరోగము, ఇవియన్నియు నశించును. మరియు అనుపానభేదయుక్తముగ సేవించిన సూర్యోదయకాలమున సర్వగతమగు తమస్సు నశించుభంగి సమస్తరోగములు నశించును. ఇది స్వర్ణభూపతిరసమనంబడును.

## హేమాభ్రకరససిందూరము

అభ్రకం రససిందూరం మిశ్రితం హేమభస్మనా. ౨౧౫
గుంజామాత్రం ప్రయుఞ్జీత రసేనార్ద్రకజేన తత్,
క్షయం చ క్షయపాండుం చ క్షయకాసం చ కుంభకమ్. ౨౧౬
జయేన్మండలమాత్రేణ పూర్వకర్మవిపాకజాన్,

తా. అభ్రకభస్మము, రససిందూరము, సువర్ణభస్మము వీనినిసమముగచేర్చి గుంజము యెత్తు అల్లపురసముతో నొకమండలముసేవించిన పూర్వకర్మవిపాకమువలన జనించిన క్షయ, క్షయపాండువు, క్షయకాస, కుంభకామిల ఇవన్నియు నశించుదును.

## మృగాంకరసము

రసేనతుల్యంకనకంప్రయోస్తుసామ్యేనయుంజ్యాన్నవమౌక్తికాని.
రసప్రమాణో బలిరగ్నిభాగః క్షారశ్చ సర్వం తుషవారిణాతు,
సమ్మర్ద్యవస్త్రేతు విధాయ గోలం దినం పచేత్తం లవణేన పూర్ణే.
భాండేమృగాంకోయమతిప్రగల్భః క్షయాగ్నిమాంద్యగ్రహణీగదేషు,
సాజ్యోషణాభిర్మధుపిప్పలీభిర్వల్లోస్య దేయో న తతోధికస్తు.
పథ్యంహితంశీతలమేవయోజ్యం.త్యాజ్యంసదాపిత్తకరంవిదాహి,

తా. రసము ౧ భాగము, సువర్ణభస్మము ౧ భాగము, ముత్యములభస్మము ౨ భాగములు, గంధకము ౧ భాగము, వెలిగారము 3 భాగములు వీనినన్నిటినిచేర్చి కాంజికమున మర్దించి ఘుటికజేసి వస్త్రముతోజుట్టి లవణముచే పూరింపబడిన భాండమధ్యమునందునించి పచనము జేసిన మృగాంకరసమనంబడును. వల్లప్రమాణము, మిరియాలు, పిప్పళ్లు వీనిని చూర్ణించి తేనె, నెయ్యి యీఅనుపానమున సేవించిన క్షయ, అగ్నిమాంద్యము, గ్రహణి వీనిని నశింపంజేయును. శీతలమగుపదార్థములను పథ్యం బివ్వవలయును. పిత్తము విదాహము వీనిని గలుగంజేయు పదార్థములను నివ్వంజనదు. వల్లముకంటె నెక్కువమాత్ర నివ్వ జనదు.

### పంచామృతరసము

భస్మసూతాభ్రలోహానాం శిలాజితు విషం సమమ్. ౨౨౦
గుడూచీత్రిఫలాక్వాథసంస్కృతం గుగ్గులం తథా,
మృతనేపాళతామ్రం చ సూతతుల్యం నియోజయేత్. ౨౨౧
ఏకీకృత్యద్విగుంజం తు భక్షయేద్రాజయక్ష్మనుత్,
పంచామృతరసో నామ హ్యనుపానం మృగాంకవత్. ౨౨౨

తా. రసభస్మము, అభ్రకభస్మము, లోహభస్మము, శిలాజితు, నాభి, తామ్రభస్మము వీనినన్నిటిని సమభాగములుగ జేర్చి తిప్పతీగె త్రిఫలములకషాయములతో శుద్ధిచేసిన గుగ్గిలము, నేపాళదేశమందలి శుద్ధకరాటమునందుంచుకొని రెండుగుంజముల ప్రమాణము మృగాంకరసమునకు జెప్పిన అనుపానముతో సేవించిన రాజయక్ష్మరోగము నివర్తించును. ఇది పంచామృతరసమనంబడును.

### వసంతకుసుమాకరము

ప్రవాళరసమౌక్తికాభ్రకమిదం చతుర్భాగకం,
పృథక్పృథగథక్షిపేద్రజతహేమనీద్వ్యంశకే. ౨౨౩
అయోభుజగరంగకం పృథగిదం త్రిభాగాన్వితం,
శుభేహనితుభావయేద్భిషగశేషకం సప్తశః. ౨౨౪
ద్రవైర్వృషనిశేక్షుజైః కమలమాలతీపుష్పజై
రసైః కదళికాభవైర్మలయచందనోద్భూతకైః,
వసంతకుసుమాకరోరస పతిర్ద్వివల్లోఽమిత
స్సమస్తగదహృద్భవేత్కిల నిజానుపానైరయమ్. ౨౨౫
దదేచ్చ సమధూషణైః క్షయగదేషు సర్వేష్వపి
ప్రమేహరుజిరాత్రిభి స్సమధుశర్కరాభిస్సహ,
సితామలయజద్రవైర్మహాతి రక్తపిత్తేథవా
సితామధుసమన్వితైర్వృషభపల్లవానాంద్రవైః. ౨౨౬
త్రిజాకసుచందనైరపిచ తుష్టిపుష్టిప్రదో
మనోభవకరః పరోవమిషు శంఖపుష్పీరసైః,
అభీరురసశర్కరామధుభిరమ్లపిత్తామయే
పరేషుచ యథోచితం ననుగదేషు సంసేవయేత్. ౨౨౭

తా. ప్రవాళభస్మము ౪ భాగములు, *రసభస్మము ౪, ముత్యపుభస్మము ౪, అభ్రక భస్మము ౪, రౌప్యభస్మము ౨, సువర్ణభస్మము ౨, లోహభస్మము ౩, నాగభస్మము ౩, వంగభస్మము ౩ ఇవియన్నియు నేకముగ ఖల్వమునం దునిచి అడ్డసరము, పసపు, చెరుకు, తామరపూలు, జాజిపూలు, అరటిగడ్డ చందనము వీనిరసములచేతగాని లేక కషాయములచేతగాని ప్రత్యేకముగ నొక్కొక దానిచే ఏడుభావనలుచేసి కరాటమునం దునిచికొని రెండువల్లముల ప్రమాణము అనుపానవిశేషములచే సేవించిన సమస్తరోగములు నశించును. మరియు మిరియాలచూర్ణము, తేనె వీనితో సేవించిన సమస్తక్షయలు; పసుపు చూర్ణము, తేనె, శర్కర వీనితో సేవించిన ప్రమేహములు; గంధపుచెక్క కషాయము, శర్కర వీనితోగాని శర్కర, తేనె, అడ్డసరపాకు రసము వీనితోగాని సేవించిన రక్తపిత్తము; జాపత్రి, దాల్చిన్ని, ఏలకులు, చందనము వీనిచూర్ణమున సేవించిన తుష్టి, పుష్టి, కామో ద్దీపము వీనినిగలుంజేయును. మరియు శంఖపుష్పిరసముతో సేవించిన వాంతులు; పిల్లిపీచర రసమున శర్కర, తేనె చేర్చిసేవించిన ఆమ్లపిత్తము నివర్తించుటయేగాక అనుపానవిశేష ముచే సేవించిన సర్వరోగములు నివర్తించును. ఇది వసంతకుసుమాకర మనంబడును.

## శంఖేశ్వర రసము

శంఖస్య పలయం నిష్కం చతుర్నిష్కం వరాటికా,
కర్షార్థం నీలతుత్థం స్యాత్సర్వతుల్యం తు గంధకమ్. ౨౨౮
గంధతుల్యం మృతం నాగం నాగతుల్యం మృతం రసం,
టంకణం రసతుల్యాంశం మర్ద్యం పాచ్యం మృగాంకవత్. ౨౨౯
షడ్గుంజాస్తు దదేత్క్షౌద్రైః కణయా మరిచైర్ఘృతైః,
రాజరోగహరస్సోయం నామ్నా శంఖేశ్వరో రసః. ౨౩౦

తా. శంఖము ఒకనిష్కము, గవ్వలు నాలుగునిష్కములు, మైలతుత్థం అర్థ కర్షము వీనికన్నిటికిసమం గంధకము, గంధకమునకుసమము నాగభస్మము, నాగభస్మమునకు సమము రసభస్మము, రసభస్మమునకుసమము వెలిగారము వీనినన్నిటినిచేర్చి మృగాంకరసము నందు జెప్పబడియుండురీతిని మర్దించి పుటంబిడవలయును. ఇది రాజరోగహరమగు శంఖేశ్వరరసమని చెప్పనంబడియెను. దీనిని ఆరుగుంజములపరిమాణము పిప్పలిచూర్ణము తేనె అనుపానమునగాని లేక మిరియాలచూర్ణము నెయ్యి అనుపానమునగాని సేవించిన క్షయరోగము నివర్తించును.

---

* రససిందూరం వేయుంట సంప్రదాయము.

### హారరుద్రరసము

తీక్ష్ణం శుల్బం నాగతారే మారితం కనకం క్రమాత్,
ఏకద్విత్రిచతుఃపంచభాగాః షట్ శుద్ధసూతకమ్. ౨౩౧
చాఙ్గేర్యాశ్చ ద్రవైర్మర్ద్యం దినమేకం వటీకృతమ్,
మృగాంకవత్పచేత్స్థాల్యాం వాలుకాభిః ప్రపూరితమ్. ౨౩౨
ఉద్ధృత్య చూర్ణయేచ్ఛ్లక్ష్ణం హారరుద్రో రసోత్తమః,
మృగాంకవత్క్షయం హంతి తద్వన్మాత్రానుపానకమ్. ౨౩౩

తా. ఉక్కుభస్మము ౧ భాగము, తామ్రభస్మము ౨, నాగభస్మము ౩, రజితభస్మము ౪, స్వర్ణభస్మము ౫, రసభస్మము ౬ వీనినన్నిటిని జేర్చి పులిచింతాకురసమున నొక దినము మర్దించియుండలుచేసి మృగాంకరసమునందు జెప్పియున్నరీతిని వాలుకాయంత్రమునందు పచనముచేసి సాంగశీతలమునదీసి మెత్తగ చూర్ణించి కరాటమునం దుంచుకొని మృగాంకరసమునందు జెప్పంబడియుండు ప్రమాణానుపానయుక్తముగ సేవించిన క్షయరోగము నివర్తించును.

### శంఖగర్భపోటలీరసము

శంఖనాభిం గవాం క్షీరైః పేషయేన్నిష్కషోడశమ్,
తేన మూషా ప్రకర్తవ్యా తస్మధ్యే భస్మసూతకమ్. ౨౩౪
నిష్కార్ధం గంధకం త్రీణి నిష్కాణ్యత్ర వినిక్షిపేత్,
రుద్ధ్వా తద్వేష్టయేద్వస్త్రైర్మృత్తికాం లేపయేద్బహిః. ౨౩౫
పక్త్వా గజపుటే పశ్చాన్మూషయా సహ చూర్ణయేత్,
గుంజైకాస్యానుపానైశ్చ క్షయం హన్తి మృగాంకవత్. ౨౩౬
పోటలీ శంఖగర్భోయం యోజయేద్వాతపిత్తజమ్,

తా. శంఖముయొక్క బొడ్డును ౧౬ నిష్కములు గ్రహించి ఆవుపాలతో నూరి మూతసహితముగ మూసచేసి ఆమూసయందు ౧౪ నిష్కము రసభస్మము మూడునిష్కములు శుద్ధిచేసినగంధకచూర్ణముపైచి దానిపై మూతవేసి శుద్ధవస్త్రమునుజుట్టి దానిపై చీలమన్నుఇచ్చి గజంపుటంబిడి సాంగశీతలమునదీసి మూషసహితముగ నూరి గుంజాప్రమాణము అనుపానయుక్తముగ సేవించిన మృగాంకరస మెటుల క్షయను నివర్తింపంజేయునో అటుల నిదియును వాతము పిత్తమువలని క్షయను నివర్తింపంజేయును.

### హేమగర్భరసము

రసభస్మ ద్వినిష్కంతు స్వర్ణభస్మైకనిష్కకం. ౨౩౭

శుద్ధగంధం ద్వినిష్కం తు మర్దయేచ్చిత్రకద్రవైః,
ద్వియామాంతే విశోష్యాథ తేన పూర్యా వరాటికా. ౨౩౮
గోక్షీరైష్టంకణం పిష్ట్వా తేన రుద్ధ్వా వరాటికాం,
వరాటీం మృణ్మయే భాండే రుద్ధ్వా గజపుటే పచేత్. ౨౩౯
స్వాంగశీతా విచూర్ణ్యాథ పోటలీ హేమగర్భికా,
మృగాంకవచ్చతుర్గుంజా భక్షితా రాజయక్ష్మనుత్. ౨౪౦

తా. రసభస్మము రెండునిష్కములు, స్వర్ణభస్మము ఒకనిష్కము, శుద్ధిచేసిన గంధకము రెండునిష్కములు వీనినన్నిటిని చిత్రమూలరసమున రెండుయామములు మర్దించి పిదప ఎండించి గవ్వలయందునిచి మూతవేసి వెలిగారమును ఆవుపాలతో నూరి చీల చేసి భాండమునందునిచి మూకుడుమూసి చీలజేసి గజపుటంబిడి స్వాంగశీతలమునదీసిన దానిని హేమగర్భపోటలీరస మనియెదరు. దీనిని నాలుగుగుంజముల ప్రమాణము మృగాంక రసమువలె సేవించిన క్షయ నివర్తించును.

### నాగేశ్వర రసము

మృతసూతం మృతం నాగం గంధకం తుత్థటంకణే,
ప్రత్యేకం నిష్కమాత్రం స్యాన్మృతశుల్బం ద్వినిష్కకమ్. ౨౪౧
శంఖచూర్ణం ద్వినిష్కం స్యాన్నవనిష్కం వరాటికాం,
పూరయేత్పూర్వవచ్చూర్ణం పుటయేల్లోకనాథవత్. ౨౪౩
తతశ్చార్కదలద్రావైర్మర్దయిత్వా పుటేత్పునః,
ఆదాయ చూర్ణయేచ్ఛ్లక్ష్ణం తుల్యాంశైర్మరిచైర్యుతమ్.
చూర్ణాచ్చతుర్గుణం గంధమేకీకృత్య విచూర్ణయేత్,
పంచమాషం ఘృతైర్లేహ్యమసాధ్యం రాజయక్ష్మకమ్. ౨౪౪
శోథోదరార్శోగ్రహణీజ్వరాన్ గుల్మం చ నాశయేత్,

తా. శుద్ధిచేసినరసభస్మము, నాగభస్మము, గంధకము, తుత్థము, వెలిగారము ప్రత్యేక ప్రత్యేకముగ ఒకనిష్కముఎత్తుచేర్చి తామ్రభస్మము రెండునిష్కములు, శంఖభస్మము రెండునిష్కములు ఈతొమ్మిది నిష్కములు ఒకటే గవ్వయందు పూరించి లోకనాథరసమునందు జెప్పియుండుపద్ధతిని పుటంబిడి పిదప జిల్లేడుఆకులరసమునందు మర్దించి మరల గవ్వయందునిచి పుటంబిడి స్వాంగశీతలమునదీసి మెత్తగ చూర్ణించి చూర్ణమునకు సమము మిరియాలు దానికి నాలుగింతలశుద్ధగంధకమువైచి వీనినన్నిటిని యేకముగ

చేర్చి చూర్ణించి ౫ మాషములయెత్తు నేతితోసేవించిన అసాధ్యమగుక్షయ, శోఫ, ఉదర రోగము, అర్శస్సు, గ్రహణి, జ్వరము, గుల్మము ఇవియన్నియు నివర్తించును.

## కుముదేశ్వరరసము

పారదం శోధితం గంధమభ్రకంచ సమం సమమ్. ౨౪౬
తదర్ధం దరదం దద్యాత్తదర్ధంచ మనశ్శిలామ్,
సర్వార్ధం మృతలోహంచ ఖల్వమధ్యే వినిక్షిపేత్. ౨౪౭
ద్విస్సప్తభావనా దేయాశ్శతావర్యా రసేన చ,
తతస్సిద్ధో భవత్యేష కుముదేశ్వరసంజ్ఞకః. ౨౪౮
సితయా మరిచేనాథ ద్విత్రిగుంజాప్రమాణతః,
భక్షయేత్ప్రాతరుత్థాయ పూజయిత్వేష్టదేవతాః. ౨౪౯
యక్ష్మాణముగ్రం హంత్యేష వాతపిత్తకఫామయాన్,
జ్వరాదీనఖిలాన్రోగాన్ యథా దైత్యాన్జనార్దనః. ౨౫౦
సతతాభ్యాసయోగేన వలీపలితనాశనః,

తా. శుద్ధిచేసినరసము, గంధకము, అభ్రకభస్మము ఇవిమూడును సమభాగములుగ చేర్చి వీనికిసగము శుద్ధిచేసినయింగిలీకము, ఇంగిలీకమునకుసగము శుద్ధిచేసినమణిశిల, అన్నిటికిసగము లోహభస్మము వీనినన్నిటిని ఖల్వమునందునిచి పిల్లిపీచరరసమునందు ౧౪ భావనలుజేసిన సిద్ధమగును. దీనిని రెండు లేక మూడుగుంజముల ప్రమాణము శర్కరతోను మిరియాలచూర్ణముతోను ఇష్టదేవతాపూజనుచేసి పిదప ఔషధమునుపుచ్చుకొనిన ఉగ్రమగు క్షయ, వాతరోగము, పిత్తరోగము, కఫరోగము, సమస్తజ్వరములు వీనినన్నిటిని నశింపంజేయును. మఱియు సతతాభ్యాసముజేసిన ముదిమిని నశింపంజేయును.

## స్వయమగ్నికుమారరసము

శుద్ధసూతా ద్ద్విధా గంధం కుర్యాత్ఖల్వేన కజ్జలీమ్. ౨౫౧
తయోస్సమతీక్ష్ణచూర్ణం మర్దయేత్కన్యకాద్రవైః,
ద్వియామాంతే కృతం గోళం తామ్రపాత్రే వినిక్షిపేత్. ౨౫౨
ఆచ్ఛాద్యైరండపత్రేణ యామార్ధం చాతపే క్షిపేత్,
ధాన్యరాశౌ న్యసేత్పశ్చాదహోరాత్రాత్సముద్ధరేత్. ౨౫౩
సంచూర్ణ్య గాలయేద్వస్త్రే సత్యం వారితరం భవేత్,
భావయేత్కన్యకాద్రావైస్సప్తధా భృంగజైస్తథా. ౨౫౪

కాకమాచీకురంటోత్థద్రవైర్యుండ్యాత్పునర్నవైః
సహదేవ్యమృతానీలీ నిర్గుండీ చిత్రజైస్తథా. ౨౫౫
సప్తధాతుపృథక్ ద్రావైర్భావ్యం శోష్యం తథా తపే,
సిద్ధయోగో హ్యయం ఖ్యాతః సిద్ధానాం చ ముఖాగతః. ౨౫౬
అసుభూతో మయా ప్రోక్తః సర్వరోగగణాపహః,
స్వర్ణాదీన్మారయే దేవం మూర్ఛాకృత్యే దు లోహవత్. ౨౫౭
త్రిఫలామధుసంయుక్తం సర్వరోగేషు యోజయేత్,
త్రికటుత్రిఫలైలాజాతీ ఫలలవంగకైః. ౨౫౮
నవభాగోన్మితైరేతైస్సమః పూర్వరసో భవేత్,
సంచూర్ణ్యలోడయేత్క్షౌద్రైర్భక్ష్యం నిష్కద్వయం తతః. ౨౫౯
స్వయమగ్నిరసో నామ్నా క్షయకాసనికృంతనః,

తా. శుద్ధిచేసినరసము ౧ భాగము, గంధకము ౨ భాగములు వీనిని ఖల్వమునందునిచి ఖజ్జలిచేసి వీనికి సమముగ లోహభస్మముచేర్చి కలబందరసమున రెండుయామములు మర్దించి గోళముచేసి తామ్రపాత్రయందునిచి దానిపై ఆముదపుఆకులచే గప్పి అర్ధయామము ఎండయందునిచి పిదప ధాన్యరాశియందు ఒకరాత్రి పగలు ఉంచి పిదప చూర్ణించి వస్త్రఘాలిత మొనర్చి కలబందరసము, గుంటగలగరరసము, కాచిఆకురసము, గోరింట ఆకురసము, బోడతరపాకురసము, తెల్లగలిజేరురసము, సహదేవిరసము, తిప్పతీగరసము, నీలిఆకురసము, వావిలి ఆకురసము, చిత్రమూలపువేళ్లరసము ఈరసములచే ప్రత్యేకముగ ఏడుమార్లుభావనజేసి యెండనుయెండించిన ఔషధము సిద్ధమగును. పిదప శొంఠి, పిప్పలి, మిరియాలు, కరక, తాండ్ర, ఉసిరికలు, ఏలకలు, జాజికాయ, లవంగములు, వీనిని సమభాగములుగ చూర్ణించి చూర్ణమునకు సమముగ పైజెప్పంబడినరసమును జేర్చి మరల మర్దించి రెండునిష్కములయెత్తు ఔషధమును తేనెచేర్చి సేవించిన క్షయరోగము కాస ఇవి నివర్తించును. ఇదియే స్వయమగ్నికుమారరస మనబడును. ఈప్రక్రియతో స్వర్ణము రజతము మొదలగు లోహములనుగూడ చూర్ణించి కలిపి మారణము చేయవచ్చును.

### నవరత్నరాజమృగాంకరసము

సూతం గంధకహేమతారరసకం వైక్రాంతకాంతాయసమ్.
వంగం నాగపవిప్రవాళవిమలా మాణిక్యగారుత్మతం,
తాప్యం మౌక్తికపుష్యరాగజలజం వైడూర్యకం శుల్బకమ్,

శుక్తిస్తాలకమభ్రహింగుళశిలాగోమేదనీలం సమం,
గోక్షూరైః ఫణివల్లి సింహవదనా ముండీకణాచిత్రకైః. ౨౬౪
ఇక్షుచ్ఛిన్నరుహాహారప్రియజయా ద్రాక్షావరాజద్రవైః,
కంకోలైర్మదనాగకేసరజలైర్భావ్యం పృథక్సప్తధా. ౨౬౫
భాండే సింధుభృతే మృగాంకవదయం పాచ్యః క్రమాగ్నౌదినం
భూయః ప్రాక్సముదాహృతైర్ద్రవవరైస్తం భావయేత్పూర్వవ
త్పశ్చాత్షోడశభాగశీతలరజః కస్తూరికాభ్యాం యుతం
గోప్యాద్గోప్యతమం రసాయనమిదం శ్రీశంకరేణోదితమ్. ౨౬౬
గుంజామాత్రమిదం కణామధుయుతం శోషంచ పాండ్వామయం,
వాతవ్యాధిముపద్రవైశ్చ సహితం మేహాంస్తథా వింశతిమ్.
సంయుక్తంతుహరీతకీఫలగుడైర్వాతాస్రకండుజ్జయు,
గంభీరం చగుడూచిసత్వసణాక్షౌద్రైస్తు సంయోజిత. ౨౬౭
శ్వాధ్మానారుచిశూలమాంద్యకసనాపస్మారవాతోదరాన్,
శ్వాసాంస్సంగ్రహణీం హలీమకమథోసర్వజ్వరాన్నాశయే. ౨౬౮
ధాతూన్పోషయతిక్షయం క్షపయతి శ్యామాశతం యావనం,
ప్రౌఢాటోపయుతం కరోతి సహసా తారుణ్యగర్వోద్ధతం. ౨౬౯
హీనాటోపముపేతగర్వవిపశం సంసేవితో నిత్యశః,
సిద్ధో రాజమృగాంకఏషజయతి స్వస్యానుపానైర్గదాన్. ౨౭౦

తా. పాదరసము, గంధకము, సువర్ణభస్మము, రజితభస్మము, కల్కప్పురివైక్రాంత భస్మము, కాంతభస్మము, లోహభస్మము, వంగభస్మము, నాగభస్మము, వజ్రభస్మము, పగడభస్మము, విమలభస్మము, మాణిక్యభస్మము, మరకతభస్మము, హేమమాక్షికభస్మము, మౌక్తికభస్మము, పుష్యరాగభస్మము, శంఖభస్మము, వైడూర్యభస్మము, తామ్రభస్మము, ముత్యపుచిప్పలభస్మము, తాళకభస్మము, అభ్రకభస్మము, ఇంగిలీకభస్మము, మనుశిలభస్మము, గోమేధికభస్మము, నీలమణిభస్మము వీనినన్నిటిని సమభాగములుగ జేర్చి పల్లేరు తమల పాకులు, అడ్డసరం, బోడతరం, పిప్పలి, చిత్రమూలం చెరుకు తిప్పతీగ, బిల్వము, గంజాయి, ద్రాక్ష, శతావరీ కంకోలము, కస్తూరి, నాగకేసరములు వీనిరసములు లేక కషాయములచేతగాని ప్రత్యేకముగ నొక్కొక్కదానియందు ఏడేసిమార్లుభావనజేసి ఘుటికజేసి యెండించివస్త్రమునందుజుట్టి ఉప్పుచే నిండింపబడిన భాండమధ్యమునందునిచి క్రమముగ మంద మధ్యమ గాఢాగ్నులచే నొకదినమువండి సాంగశీతలమునదీసి మరల

పూర్వోక్తములగు రసములచే పూర్వమువలెనే భావనజేసి పిదప పచ్చకర్పూరము, కస్తూరి వీనిని పదుసారవభాగములుగ జేర్చి మాత్రలుచేసి నీడనుయెండించి కరాటమునందునిచి గుంజాప్రమాణము ఔషధములో గుంజాప్రమాణము పిప్పలిచూర్ణము తేనెచేర్చి సేవించిన వాపు, పాండురోగము, వాతోపద్రవములు, వింశతిమేహములు, కరకచూర్ణము, బెల్లము, ఈయనుపానమున సేవించిన బలిష్ఠమగువాతరక్తము తిప్పసత్తు, పిప్పలిచూర్ణము, తేనె వీనితో సేవించిన ఆధ్మానము, అరుచి, శూల, అగ్నిమాంద్యము, కాస, అపస్మారము, వాతోదరము, శ్వాస, సంగ్రహణి, హలీమకము, జ్వరము, క్షయ ఇవన్నియు నివర్తించుటయే గాక ధాతుపుష్టిని గలుగంజేసి ౧౦౦ గురు స్త్రీలయొక్క మదమును జయింపంజేయునదిగ నుండును. మఱియు రాజమృగాంకరసమువలె ఆయా అనుపానవిశేషములచే సేవించిన సర్వరోగముల నివర్తింపంజేయును. ఇది శంకరునిచే జెప్పంబడిన మిక్కిలి గోప్యతరంబగు నవరత్నరాజమృగాంకరసమని యెఱుంగవలయును.

## హేమగర్భపోటలీరసము

సూతాత్పాదప్రమాణేన హేమ్నః పిష్టం ప్రకల్పయేత్,
తయోస్సార్ధద్విగుణో గంధో మర్దయేత్కాంచనారతః. ౨౭౧
కృత్వా గోళం క్షిపేన్మూషాసంపుటే ముద్రయేత్తతః,
పచేద్భూధరయంత్రేణ వాసరత్రితయం బుధః. ౨౭౨
తత ఉద్ధృత్య తత్సర్వం దద్యాద్గంధం చ తత్సమం,
మర్దయేచ్చార్ద్రకరసైశ్చిత్రకస్వరసేన చ. ౨౭౩
స్థూలపీతవరాటాంశ్చ పూరయేత్తేన యుక్తితః,
ఏతస్మాదౌషధాత్కుర్యాదష్టమాంశేన టంకణమ్. ౨౭౪
టంకణార్థం విషం దత్వా పిష్ట్వా సేహుండదుగ్ధకైః,
ముద్రయేత్తేన కల్కేన వరాటానాం ముఖానిచ. ౨౭౫
భాండే చూర్ణవిలిప్తేథ ధృత్వా ముద్రాం ప్రదాపయేత్,
గర్తే హస్తోన్మితే ధృత్వా పుటేద్గజపుటేన చ. ౨౭౬
స్వాంగశీతం రసం జ్ఞాత్వా ప్రదద్యాల్లోకనాథవత్,
పథ్యం మృగాంకవజ్జ్ఞేయం త్రిదినం లవణం త్యజేత్. ౨౭౭
యదాచ్ఛర్దర్భవేత్తస్య దద్యాచ్ఛిన్నాశృతం తథా,
మధుయుక్తం తథా శ్లేష్మకోపే దద్యాద్గుడార్ద్రకమ్. ౨౭౮

వీరేకే భర్జితా భంగా ప్రదేయా దధిసంయుతా,
జయేత్కాసం క్షయం శ్వాసం గ్రహణీమరుచిం తథా. ౨౭౯
అగ్నించ కురుతే దీప్తం కఫవాతాన్నియచ్ఛతి,
హేమగర్భయుతో జ్ఞేయో రసః పోటలికాభిధః. ౨౮౦

తా. శుద్ధరసము ౧ భాగము, సువర్ణభస్మము పావుభాగము, గంధకము ౨౪ భాగము వీనిని నేకముగచేర్చి దేవకాంచనపుష్పరసముచేనూరి గుటికచేసి మూషయందునిచి మూతమూసి చీలచేసి భూధరయంత్రమున 3 దినములువండి సాంగశీతలమునదీసి దానికి సమముగ శుద్ధిచేసిన గంధకమునుజేర్చి ప్రత్యేకముగ అల్లపురసము చిత్రమూలరసము వీని యందు మర్దించి గవ్వలయందునిచి ఈ ఔషధమునకు ౧౮ వ భాగము టంకణము, టంకణ మునకు సగము నాభిచేర్చి జెముడుపాలచే నూరి యాగవ్వలకు చీలజేసి ఆగవ్వలను సున్నముపూసిన భాండమునందునిచి బాగుగ చీలజేసి గజములోతు పల్లమునందు ఏరు పిడకలచే గజపుటంబిడి సాంగశీతలమునదీసి, లోకనాథరసమువలె అనుపానయుక్తముగ నివ్వవలయును. పథ్యము మృగాంకరసములో జెప్పియుండురీతిగ నుండుటయేగాక 3 దినములు లవణవర్జితముగ నుండవలయును. వమనమగువానికి తిప్పతీగ కషాయమున తేనె చేర్చియు శ్లేష్మప్రకోపమునకు బెల్లము అల్లముచేర్చియు విరేచనమగువానికి వేచిన గంజా యాకు పెరుగుచేర్చి యివ్వవలయును. మరియు, కాస, క్షయ, శ్వాస, గ్రహణి, అరుచి, కఫము, వాంతి వీనిని నశింపజేయుంటయేగాక అగ్నిదీప్తిని గలుగంజేయును. ఇదియే హేమగర్భపోటలీరస మనబడును.

### సర్వక్షయలకు, కాంతవల్లభరసము

కాంతం షోడశభాగంచ చతుర్దశమయోరజః,
కిట్టం ద్వాదశకం చైవ దశభాగం తు టంకణమ్. ౨౮౧
మనశ్శిలాష్టభాగాచ షడ్భాగంచ శిలాజితు,
సర్వేణచ సమం సూతం గంధకం చాపి తత్సమమ్. ౨౮౨
ఆర్ద్రిమాషోదరే న్యస్య వాలుకాయంత్రకే క్షిపేత్,
పాచయేత్సప్తరాత్రం తు సంగ్రాహ్యం సూక్ష్మచూర్ణితమ్.
సేవితం మధునా యుక్తం నిష్కార్ధేన సమన్వితం,
పాండురోగం క్షయం గుల్మం గ్రహణీంశ్చాపి నాశయేత్. ౨౮౩
కాసం శ్వాసం జ్వరం ఛర్దిప్లీహోదరమరోచకం,
మందాగ్నిం కుష్ఠరోగంచ మూలరోగం భగందరమ్. ౨౮౪

వాతశూలం హరేద్వృష్య మత్యంతమతిదీపనం,
తుష్టిపుష్టికరం కాంతివర్ధనం బలవర్ధనమ్. ౨౮౬
కాంతవల్లభనామ్నాయం విష్ణునా నిర్మితః పురా,
సర్వపాండుక్షయహరో లోకస్యారోగ్యకారకః. ౨౮౭

తా. * కాంతభస్మము ౧౬ భాగములు, ఉక్కుభస్మము ౧౪ భాగములు, మండూరము ౧౨ భాగములు, పేల్చినవెలిగారము ౧౦ భాగములు, మణిశిల ౮ భాగములు, కర్పూరశిలాజితు ౬ భాగములు, పాదరసము ౬ భాగములు, గంధకము ౬౬ భాగములు వీనినన్నిటిని శుద్ధిచేయవలసినవానిని శుద్ధిచేసి ఖల్వము నందునిచి నిమ్మపండ్లరసముతో మర్దించి ఆర్ద్రిమూషయందుగాని లేక గాజుకుప్పెయందుగాని వైచి వాలుకా యంత్రమునందు సప్తరాత్రములువండి సాంగశీతలమునదీసి ఖల్వమునందుచూర్ణించి అర్ధ నిష్కముపంతున తేనె అనుపానముతో ౨ కాలములయందు సేవించిన పాండువు, క్షయ, గుల్మము, గ్రహణి, కాస, శ్వాస, జ్వరము, వాంతులు, ప్లీహోదరములు, అరుచి, అగ్ని మాంద్యము, కుష్ఠువు, మూలవ్యాధి, భగందరము, వాతశూల వీనిని హరించుటయేగాక, మిగుల వీర్యము, అగ్నిదీపనము, మనస్సంతోషము, శరీరపుష్టి, కాంతి, బలము వీనిని గలుగంజేయును. ఈరసము విష్ణుమూర్తిచే జెప్పంబడిన కాంతవల్లభరసమనంబడును.

## లోకనాథరసము

శుద్ధో బుభుక్షితసూతో భాగద్వయమితో భవేత్,
తథా గంధస్య భాగౌ ద్వౌ కుర్యాత్కజ్జలికాంతయోః. ౨౮౮
సూతాచ్చతుర్గుణేష్వేవ కపర్దేషు వినిక్షిపేత్,
భాగైకం టంకణం దత్వా గోక్షీరేణ విమర్దయేత్. ౨౮౯
తథా శంఖస్య ఖండానాం భాగానష్టౌ ప్రకల్పయేత్,
క్షిపేత్సర్వం పుటస్యాంతశ్చూర్ణలిప్తశరావయోః. ౨౯౦
గర్తే హస్తోన్మితే ధృత్వా పచేద్గజపుటేన చ,
స్వాంగశీతం సముద్ధృత్య పిష్ట్వా తత్సర్వమేకతః. ౨౯౧
షడ్గుంజాసమ్మితం చూర్ణమేకోనత్రింశదూషణైః,
ఘృతేన వాతజే దద్యాన్నవనీతేన పిత్తజే. ౨౯౨

---

* కాంతము మొదలైనవి శుద్ధిచేసి పచ్చివిగనే వేయుటగూడ సంప్రదాయమున్నది. గోమూత్రశిలాజితువేయుటయు గలదు.

క్షౌద్రేణ శ్లేష్మజే దద్యాదతీసారే క్షయే తథా,
అరుచౌ గ్రహణీరోగే కార్శ్యే మందానలే తథా. ౨౯౩
కాసే శ్వాసేషు గుల్మేషు లోకనాథో రసో హితః,
తస్యోపరి ఘృతాన్నంచ భుంజీత కబళత్రయమ్. ౨౯౪
మంచే క్షణైకముత్తానశ్శయీతానుపధానకే,
అనమ్లమన్నం సఘృతం భుంజీత మధురం దధి. ౨౯౫
ప్రాయేణ జాంగలం మాంసం ప్రదేయం ఘృతపాచితం
సుదుగ్ధభక్తం దద్యాచ్చ జాతేగ్నౌ సాంధ్యభోజనే. ౨౯౬
సఘృతాన్ముద్గవటకాన్వ్యం జనేష్వేవ చారయేత్,
తిలామలకకల్కేన స్నాపయేత్సర్పిషాథవా. ౨౯౭
అభ్యంజయేత్సర్పిషా చ స్నానం కోష్ణోదకే న చ,
క్వచిత్తైలం న గృహ్ణీయాన్నబిల్వం కారవేల్లకమ్. ౨౯౮
వార్తాకం శఫరీం చించాం త్యజేద్వ్యాయామమైథునం,
మద్యం సంధానకం హింగు శుంఠీ మాషాన్మసూరకాన్. ౨౯౯
కూశ్మాండరాజికాం వాపి కాంజికం చైవ వర్జయేత్,
త్యజేపత్యుగ్రనిద్రాంచ కాంస్యపాత్రే చభోజనమ్. ౩౦౦
కకారాదియుతం సర్వం త్యజేచ్ఛాకఫలాదికం,
పథ్యోయం లోకనాథస్య శుభనక్షత్రవాసరే. ౩౦౧
పూర్ణే తిథౌ శుక్లపక్షజాతే చంద్రబలే తథా,
పూజయిత్వా లోకనాథం కుమారీం భోజయేత్తతః. ౩౦౨
దానం దద్యాత్ ద్విఘటికాఃపథ్యే గ్రాహ్యో రసోత్తమః,
రసాత్సంజాయతే తాపస్తదా శర్కరయా యుతమ్. ౩౦౩
సత్వం గుడూచ్యా గృహ్ణీయా ద్వంశరోచనయా యుతమ్,
ఖర్జూరం దాడిమం ద్రాక్షామిక్షుఖండాని చాహరేత్. ౩౦౪
అరుచౌ నిస్తుషం ధాన్యం ఘృతభృష్టం సశర్కరమ్,
దద్యాత్తథా జ్వరే ధాన్యగుడూచీక్వాథమాహరేత్. ౩౦౫
ఉశీరవాసకక్వాథం దద్యాత్సమధుశర్కరమ్,
రక్తపిత్తే కఫే శ్వాసే కాసేచ స్వరసంక్షయే. ౩౦౬

అగ్నిభృష్టజయాచూర్ణం మధునా నిశి దీయతాం,
నిద్రానాశేతిసారేచ గ్రహణ్యాం మందపావకే. ౩౦౭

సౌవర్చలాభయాకృష్ణా చూర్ణముష్ణజలైః పిబేత్,
శూలే జీర్ణే తథా కృష్ణా మధుయుక్తా జ్వరే హితా. ౩౦౮

ప్లీహోదరే వాతరక్తే ఛర్ద్యాం చైవ గుదాంకురే,
నాసికాదిస్రుతే రక్తే రసం దాడిమపుష్పజమ్. ౩౦౯

దూర్వాయాస్స్వరసం నస్యే ప్రదద్యాచ్ఛర్కరాయుతం,
కోలమజ్జాకణాబర్హిపత్రభస్మ సశర్కరమ్. ౩౧౦

మధునా లేహయేచ్ఛర్ది హిక్కాకోపస్య శాంతయే,
విధిరేష ప్రయోజ్యస్తు సర్వస్మిన్ పోటలీరసే. ౩౧౧

మృగాంకే హేమగర్భేచ మౌక్తికాఖ్యే రసేపి చ,
ఇత్యయం లోకనాథాఖ్యో రసస్సర్వరుజో జయేత్. ౩౧౨

తా. మిక్కిలిశుద్ధమైగ్రాసార్థియగుపాదరసము ౪ భాగములు, మిక్కిలి శుద్ధమగుగంధకము ౨భాగములు వీనిని కజ్జలిచేసి రసమునకు నాలుగుభాగములు గలగవ్వలయందునిచి టంకణమొకభాగము ఆవుపాలతో నూరి సంధియందు చీలచేసి శరావమునందునిచి వానిపైని ౮ భాగములు శంఖఖండములునునిచి చీలచేసి శరావసంపుటములను హస్తోన్నిత ప్రమాణముగల పల్లమునందు గజపుటంబిడి స్వాంగశీతలమున దీసి శరావములయందుండు ఔషధమును శంఖభస్మము నేకముగజేర్చి చూర్ణించిన లోకనాథరసమనిబరంగును. ఆరు గుంజముల ప్రమాణము ఔషధమునందు ౫ మిరియాలచూర్ణమును కలిపిసేవించిన వాత రోగము, వెన్నతో సేవించిన పిత్తరోగము, తేనెతో సేవించిన శ్లేష్మరోగము, అతిసారము క్షయ, అరుచి, గ్రహణి, అర్శస్సు, మందాగ్ని, దగ్గు, ఉబ్బసము, గుల్మము ఇవి యన్నియు నశించును. ఔషధమునుసేవించినతోడనే ఘృతసహితముగ, మూడుకవళముల అన్నముభుజించి మంచమునందు తలకు యెత్తులేక సాధారణముగ వెల్లిగల క్షణమాత్రము శయనించి పిదప పులుసును వర్జించి ఘృతసహితమగు, అన్నము తియ్యనిపెరుగు, ఘృత పక్వమగు జాంగలమాంసము అగ్నిదీప్తిగలిగియుండిన రాత్రులయందు పాలన్నము, ఘృతసహితముగనుండు పెసరపుంటలు, ఘృతపక్వములగు వ్యంజనములు ఇవి యివ్వందగిన పథ్యములు.

తిలలు, ఉశీరిక వీనినినూరి కల్కముజేసి వీనిచేనైనను లేక ఘృతముచేనైనను అభ్యంజనస్నానము ఉష్ణోదకముచే జేయవలయును. నూనె, బిల్వఫలము, కాకరకాయలు.

మత్స్యములు, వంకాయలు, చింతపులుసు, మిగుల తిరుగుట, మైథునము, మద్యపానము, మరియు సంధానమువలన సిద్ధమగుశాసవాదులు ఇంగువ, శొంఠి, మినుములు, చిరుశెనగలు గుమ్మిడికాయ, ఆవాలు, గంజి, మిక్కిలి నిద్ర, కంచుపాత్రయందుభోజనము, *కంద మొదలగు, కకారాది పదవాచ్యశాకఫలములు వీనిని యివ్వంజనదు. మరియు, తిథివార నక్షత్ర తారాచంద్రబలయుక్త, శుక్లపక్షతిథియందు ఈలోకనాథరసమునుపూజించి కన్యకకు అన్నంబిడి బ్రాహ్మణులకు యథాశక్తిగ దానంబొసంగి తోడనే రెండు గడియలలో ఔషధమును పుచ్చుకొనవలయును. ఔషధసేవనవలన తాపము జనించెనేని శర్కర, తిప్పసత్తు, తవక్షీరి, ఖర్జూరము, దాడిమఫలము, ద్రాక్ష, చెరుకుబిళ్లలు వీనిని భక్షించవలయును. మరియు, అరుచిరోగమునందు పొట్టుతీసిన ధనియాలను నేతితో వేయించి చూర్ణించి శర్కరచేర్చి యివ్వవలయును. మరియు జ్వరమునందు ధనియాలు, తిప్పతీగ వీనికషాయము నివ్వవలయును. రక్తపిత్తము, కఫము, శ్వాస, కాస, స్వరక్షయము వీనికి వట్టివేరు, అడ్డసరపాకుకషాయమున తేనె, శర్కరచేర్చి యివ్వవలయును. నిద్రానాశము, అతిసారము, అగ్నిమాంద్యము వీనియందు వేయించిన గంజాయిచూర్ణమున తేనె, శర్కరచేర్చి, రాత్రియం దివ్వవలయును. శూల, అజీర్ణము వీనియందు సౌవర్చలవణము, కరక్కాయ, పిప్పళ్లు వీనిని వేయించి చూర్ణించి ఉష్ణోదకముతో నివ్వవలయును. జ్వరమునకు పిప్పలిచూర్ణము, తేనెచేర్చి యివ్వవలయును. ప్లీహము, ఉదరము, వాతరక్తము, ఛర్దిమూలవ్యాధి, ముక్కుయందురక్తము స్రవించడము వీనికి దాడిమపుష్పరసమున ఔషధమును జేర్చి యివ్వవలయును. మరియు నాసారక్తమునందు గరికరసమున శర్కరజేర్చి నస్యముజేయవలయును. వాంతి, హిక్క వీనికి రేగువిత్తుల యందుండు పప్పుచూర్ణము, పిప్పలిచూర్ణము, నెమలియాకెభస్మము వీనికి తేనె, శర్కర చేర్చి యివ్వవలయును. ఇటులనే సమస్తపోటలీరసములయందును రాజమృగాంకరసము నందును హేమగర్భరసమునందును మౌక్తికరసమునందును అనుపాన పథ్యాదులని యెరుంగవలయును. ఇది లోకనాథునిచే చెప్పంబడిన లోకనాథరసంబని యెరుంగవలయును. ఇది సర్వరోగములను జయించును.

### సర్వరోగములకు, పూర్ణచంద్రోదయరసము

పలం మృదుస్వర్ణదళం రసేన్ద్రం పలాష్టకం షోడశగంధకస్య,
శోణైశ్చ కార్పాసభవప్రసూనైర్ద్దినం విమర్ద్యాథకుమారికాద్భిః.

---

* కారవేల్లము, కటిల్లకము, కందము, కాకమాచి మొదలగు కకారాది శాకము లని తాత్పర్యము.

తత్కాచకుప్యే నిహితం సుగాఢే మృత్కర్పటై_స్త్రివసత్రయంచ,
పచేత్త్రియామాగ్నిసికతాఖ్యయంత్రే తతో రజః పల్లవరాగరమ్యమ్.
నిగృహ్య చైతస్య ఫలం పలాని చత్వారి కర్పూరరజ_స్తథైవ,
జాతీఫలం చోషణ మింద్రపుష్పం కస్తూరికాయా ఇహ శాణమేకమ్.
చంద్రోదయో౽యం కథితశ్చ మాషో భుక్తో౽హివల్లీదళమధ్యవర్తీ,
మదోద్ధతానాం ప్రమదాశతానాం గర్వాధికత్వం శ్లథయత్యకాండే.
శృతం ఘనీభూతమతీవ దుగ్ధం మృదూని మాంసాని సమండకాని,
పైష్టాని ఖాద్యాని పయాంసి వేగాదానందదాయీన్యపరాణి చాత్ర.

వలీపలితనాశన_స్తనుభృతాం వయః_స్తంభన
స్సమ_స్తగదఖండనః ప్రచురరోగపంచాననః,
గృహేనరసరాడయం భవతి యస్య చంద్రోదయ
స్సపంచశరదర్పితో మృగదృశాం కథం వల్లభః. ౩౧౮

తా. శుద్ధిచేసినఅపరంజిరేకు ఒకపలము, శుద్ధిచేసినరసము ౮ పలములు, శుద్ధిచేసిన గంధకము ౧౬ పలములు వీనిని ఖల్వమునందునిచి యెఱ్ఱపత్తిపువ్వులరసముచే నొకదినము మర్దించి పిదప కలబందరసముచే మర్దించి (మరల రావిచిగుళ్లరసముచే ఒకయామము మర్దించి) గాజుకుప్పెయందునిచి (మూతవైచి) కుప్పెకు బాగుగ వస్త్రమునజుట్టి దానిపై చీలజేసి యెండించి సుముహూర్తమునందు సికతాయంత్రమున దీపాగ్ని, కమలాగ్ని, గాఢాగ్ని యిట్టుల మూడుదినములు వండి స్వాంగశీతలమునదీసిన నది * చిగురుటాకువలె నెఱ్ఱగనుండును. దానిని గ్రహించి పచ్చకర్పూరము ౧ పలముచేర్చి పిదప జాజికాయ, మిరియాలు, లవంగములుగూడ పచ్చకర్పూరము ఎత్తుగనేవేసి కస్తూరి ఒకశాణప్రమాణముచేర్చి చూర్ణముచేసి వీనినన్నిటిని నేకముగకలిపి మాషమాత్రము తమలపాకుతో సేవించిన యౌవనమదముగల నూర్గురు స్త్రీలయొక్కమదమును బోగొట్టదగినవీర్యబలము కలుగును. ఈయౌషధమునుసేవించినపైని చిక్కగా కాచినపాలలో పంచదారవైచి దానిని త్రాగవలెను. మృదుమాంసములను, మండములను పేయలను, పిండివంటకములను, మఱియు పాలు మొదలగు త్వరలో నానందమును వీర్యపుష్టిని నిచ్చుపదార్థములను భుజింపవలెను. ఈచంద్రోదయము ముదిమి వలనగల్గిన ముడుతలను తలనెరుపును బోగొట్టుచు వయస్సును నిలబెట్టును. సమస్తరోగ

* పైనబారినరససింధూరము చిగురుటాకువలె నుండును. అడుగున బంగారము ఎండుగడ్డిరంగుతో నుండును. అదిగూడ మీదుదానితోచేర్చి వాడుట సంప్రదాయము.

ములను ఖండించును. ప్రబలమైనదీర్ఘవ్యాధులపట్లసింహామువంటిది, ఎవనిగృహామందీచంద్రో దయమనురసరాజ ముండదో వాడు మన్మథపీడితుడైనను స్త్రీలను వనుపగలశక్తిగలవా డెట్లగును? కాబట్టి దీని నందరును గృహామందు సంగ్రహించి సేవింపుచుండవలెనని భావము.

## పిప్పల్యాది రసాయనము

పిప్పల్యాదశపట్పలాని మరిచాంజాజీ కృమిఘ్నాస్తథా,
పావిత్ర్యార్ద్రికయోః పలానిచ పృథక్చత్వారి వహ్నేః పృథక్,
భృఙ్గగ్రంథికచవ్యలోహరజసాం ద్వేద్వేపలేఽష్టాపలా,
స్యాద్వాప్యాచ్ఛసితాం మధుద్విగుణిత ప్రస్థం సమాలోడ్యత,
త్సర్వం ధాన్యపుటే నిధాయ దశపఞ్చాహాన్యతః సేవయేత్,
కాసం శ్వాసమరోచకం క్షయమథోమన్దాగ్ని పాణ్డ్వామయా,
దుస్స్వప్నం విషమప్యనేకవిధయాభిన్నం నిహన్యాత్క్షణా,
త్పిప్పల్యాదిరసాయనం పరమిదం ప్రోక్తం పురా బ్రహ్మణా. ౩౨౨

తా. పిప్పళ్లు ౧౬ పలములు, మిరియాలు ౪ పలములు గంటుభారంగి ౪ పలములు, వాయువిళంగాలు ౪ పలములు, శొంఠి ౪ పలములు, జీలకఱ్ఱ ౪ పలములు, చిత్రమూలము ౨ పలములు, గుంటగలగరాకుచూర్ణము ౨ పలములు చవ్యము ౨ పలములు, మోడి ౨ పలములు, లోహము ౨ పలములు, చక్కెర ౮ పలములు తేనె ౨ ప్రస్థములు వీనినన్నిటిని చేర్చి ౧౫ రోజులు ధాన్యపుటమిడి సేవించిన కాస, శ్వాస రుచి, క్షయ, మందాగ్ని పాండువు, అనేకవిధములైన దుస్స్వప్నములు, విషములు వీనిని నశింపజేయును. ఇది బ్రహ్మప్రోక్తమైన పిప్పల్యాదిరసాయనము.

## హస్తికర్ణరసాయనము

హస్తికర్ణ్యాస్సమూలాయాః పలానాం ద్విశతం భవేత్,
ఛేదయిత్వా తతస్సమ్యక్ ద్రోణే పక్త్వారసాళకే. ౩౨౩
అష్టభాగావశేషే తు దధిదుగ్ధం సమం క్షిపేత్,
ద్విప్రస్థం శర్కరాం చైవ చతుఃప్రస్థం ఘృతం తథా. ౩౨౪
ఘృతాత్తు షష్ఠభాగం స్యాద్వక్ష్యమాణం చ కల్కకం,
త్రికటుత్రిఫలాచైవ చాతుర్జాతముశీరకమ్. ౩౨౫
అశ్వగంధావిడంగాని త్రుటీము స్తైలవాలుకం,
రోహిణీ మధుకం కుంభీ గోక్షికాచైవ ధాన్యకమ్, ౩౨౬

స్వర్త్యేరేతైస్సమైస్సిద్ధం మేళయిత్వా పచేచ్ఛనైః,
రాసాయనికపాకేన తతో ధాన్యపుటే క్షిపేత్. 326

సేవేత మండలం చైతత్ హస్తికర్ణిరసాయనం,
జ్వరం పురాణమరుచిం క్షయం ముఖశిరోగదాన్. 327

స్ఖాలిత్యం గళరోగం చ సూతికారుగనిద్రతే,
నాశయేద్దేహపుష్టిం చ తనుతే నాత్ర సంశయః. 328

హస్తికర్ణిమహాలేహ్యమశ్వినీదేవనిర్మితం,

తా. కొండబలరక్కసిగడ్డ 200 పలములు తరిగి ద్రోణప్రమాణముగలకలితో అష్టభాగావశేషముగ కషాయముకాచి వడియగట్టి ఆవుపాలు ఒకప్రస్థము, పెరుగుఒకప్రస్థము, చక్కెర రెండుప్రస్థములు, నెయ్యి నాలుగుప్రస్థములు వీనినన్నిటిని ఆకషాయమునందు వైచి కాచుచు నందు శొంఠి, పిప్పలి, మిరియాలు, కరక, తాడి, యుశిరికెలు, చాతుర్జాతములు, పట్టివేళ్లు, పెన్నేరుగడ్డ, వాయువిడంగములు, సన్నరయాలకలు, తుంగముస్తలు, కూతురుబుడమవేళ్లు, కటుకరోహిణి, అతిమధురము, తెగడ, గూడపాలవేళ్లు, ధనియాలు వీనిని సమముగ చూర్ణించి నేతికి ఆరవభాగముచేర్చి రసాయనపాకముగవండి సాంగశీతలమునదీసి ధాన్యపుటమిడి ఒకమండలము ప్రాతఃకాలమునందు సేవించిన పురాణజ్వరము, అరుచి, క్షయ, ముఖరోగము, తలనొప్పి, గళరోగము, స్వప్నస్ఖలనము, సూతికారోగము, నిద్రలేకయుండుట వీనిని నశింపజేయుటయేగాక దేహపుష్టిని గలుగంజేయును. ఇది అశ్వినీదేవతలచే నిర్మింపబడిన హస్తికర్ణిరసాయనలేహ్యమని యెఱుంగవలయును.

## అశ్వగంధరసాయనము

అశ్వగంధాం వింశతిపలాం సూక్ష్మచూర్ణం తు కారయేత్. 330
ద్రోణద్వయం గవాం క్షీరం గోఘృతం ప్రస్థమాత్రకం,
సర్వమేకీకృతం పాత్రే శనైర్మృద్వగ్నినా పచేత్. 331
చిక్కణం పాకమాయాతే సితాదశపలం తథా,
చాతుర్జాతకధాన్యాని ద్రాక్షాం ఖర్జూరచందనే. 332
జాతీఫలం శఠీగ్రంధిస్తుగాక్షీరీం కటుత్రయమ్,
హ్రీబేరం దేవకుసుమం గ్రంధికం చవ్యచిత్రకే. 333
ప్రత్యేకం కర్షమాత్రం తు ఘృతార్థం మాక్షికం క్షిపేత్,
శీతీభూతే నిధాతవ్యం ధాన్యే పక్షం తథైవ చ. 334

పాచయం ప్రాశశ్చ సేవేత జ్ఞాత్వా చాగ్నిబలం వరః,
షడ్విధాంశ్చ క్షయాన్ హన్తి తథైవాపకరహాపిణః. 33౫
రక్తపిత్తం చామ్లపిత్తం కామిలాం పాండుతామపి,
అస్థిజ్వరం పురాణం చ నాశయేన్నాత్ర సంశయః. 33౬
అగ్నిదీప్తికరం చైవ హ్యోజో బలవివర్ధనం,
గర్భిణీ వృద్ధబాలానాం సౌకుమార్యం ప్రశస్యతే. 33౭
కృశానాం బృంహణం బల్యం క్షీణ వీర్యప్రవర్ధనం,
భాషితం కామదేవేన హ్యశ్వగంధారసాయనమ్. 33౮

తా. పెన్నేరుగడ్డలు ౨౦ పలములు మెత్తగచూర్ణించి రెండుద్రోణముల ఆవు పాలు, ఆవునెయ్యి ఒకప్రస్థము వీనిని ఒకపాత్రయందునిచి అందుపైచూర్ణమునువైచి మృద్వగ్నిచే చిక్కనగువరకు వండి పదిపలములచక్కెరవైచి పక్వమగువరకు కాచి అందు లవంగపట్ట, లవంగపత్రి, నాగకేసరములు, యాలకులు, ధనియాలు, ద్రాక్ష, ఖర్జూరము, చందనము, జాజికాయ, కచ్చూరములు, తవక్షీరి, త్రికటుకములు, కురువేరు, లవంగములు, మోడి, చవ్యము, చిత్రమూలము వీనిని సమముగ కర్షప్రమాణములుగ గ్రహించి చూర్ణించి చేర్చి పక్వముగవండి, చల్లారిన పిదప అర్ధప్రస్థము తేనెచేర్చి ౧౫ దినములు ధాన్యపుటమిడి ప్రాతస్సాయంకాలములయందు సేవించిన ఏకాదశరూప షడ్రూపక్షయలు, రక్తపిత్తము, అమ్లపిత్తము, కామిల, పాండువు, అస్థిగతజ్వరము, పురాణజ్వరము వీనిని నశింపజేయుటయేగాక అగ్నిదీప్తి, తేజస్సు, బలము, గర్భిణీవృద్ధ, బాలురకు సుకుమారత్వము, అగ్నిపుష్టి, క్షీణవీర్యవృద్ధి వీనినిగలుగంజేయును. ఇది కామదేవునిచే జెప్పంబడిన అశ్వగంధరసాయనమని యెరుంగవలయును.

### క్షయలకు తాళకసిందూరము

శుద్ధతాళకచూర్ణంచ శిలాచూర్ణం సమంసమం,
రక్తకార్పాసపారేణ మర్దయిత్వా దినత్రయమ్. 33౯
మూషాయాం నిక్షిపేత్సర్వం సప్తవారం పుటే పచేత్,
సిందూరం హరితాళస్య చేంద్రగోపప్రభం భవేత్. 340
ఏతత్సమ్యక్ సమాలోడ్య నానారోగేషు యోజయేత్,
పత్రవల్లీరసైర్యుక్తం శ్లేష్మక్షయవినాశకమ్. 341
గోక్షురస్య రసైర్యుక్తం రక్తక్షయవినాశకం,
నారికేళోదకైర్యుక్తం వాతశ్లేష్మక్షయాపహమ్. 342

హరీతకీ చూర్ణయోగాత్ శ్వాసక్షయ వినాశకం,
పిప్పలీచూర్ణయోగేన కాసక్షయవినాశకమ్. 343

సితయా మధునా యుక్తం పిత్తక్షయవినాశకం,
నిర్గుండీచూర్ణసంయుక్తం కఫజ్వరవినాశకమ్. 344

నవనీతేన సంయుక్తం హిక్కాఛర్దినివారణం,
మంజరీసారసంయుక్తం చాతుర్థికనివారణమ్. 345

తథార్జునత్వక్చూర్ణేన శుక్లమేహవినాశకం,
కార్పాసబీజచూర్ణేన బహుమూత్రం వినాశయేత్. 346

శంఖచూర్ణేన సంయుక్తం క్రిమికుష్ఠవినాశకం,
అపామార్గస్య సారేణ గుదరోగం వినాశయేత్. 347

వృశ్చికాళ్యారసైర్యుక్తం మూత్రకృచ్ఛ్రవినాశకం,
ధూమచూర్ణేన సంయుక్తం గ్రహణీదోషనాశకమ్. 348

దాడిమీకుసుమసారేణ హిక్కాగ్రహణి నాశకం,
ఏతత్సమ్మానితం చూర్ణం మయా పూర్వంచ భాషితమ్. 349

తాళసిందూరకం నామ్నా సర్వరోగహరం పరం,

తా. శుద్ధిచేసిన తాళక చూర్ణము, మణిశిలాచూర్ణము వీనిని సమముగ ఖల్వమునందునిచి యెఱ్ఱపత్తిపూలరసముచే మూడుదినములు మర్దించి, మూషయందునిచి యేడు మార్లుపుటంబెడిన వారితాళకసిందూరము ఇంద్రగోపసమమగు కాంతిగలదగును. దానిని కలిపియారి సర్వరోగములకు ప్రయోగించవలయును. ఆదెటులనిన, పత్రవల్లీరసముచే పుచ్చుకొనిన శ్లేష్మక్షయ, పల్లేరువేళ్లరసముచేపుచ్చుకొనిన రక్తక్షయ, నారికేళోదకముచే పుచ్చుకొనిన వాతశ్లేష్మక్షయ, కరక్కాయచూర్ణముతో పుచ్చుకొనిన శ్వాసక్షయ, పిప్పలి చూర్ణముతో పుచ్చుకొనిన కాసక్షయ, చక్కెర తేనె వీనితోపుచ్చుకొనిన పిత్తక్షయ, వావిలిచూర్ణముతో పుచ్చుకొనిన కఫజ్వరము, వెన్నతోపుచ్చుకొనిన ఎక్కిళ్లు, వాంతి *మంజరీకషాయముతో పుచ్చుకొనిన చాతుర్థికజ్వరము, మద్దిపట్టచూర్ణముతో పుచ్చుకొనిన శుక్లమేహము, పత్తివిత్తులచూర్ణముతో సేవించిన బహుమూత్రరోగము, శంఖచూర్ణముతో పుచ్చుకొనిన క్రిమి, కుష్ఠువు ఉత్తరేణు ఆకురసముచే పుచ్చుకొనిన గుదరోగము, తేలుమణిచెట్టు ఆకురసముతో పుచ్చుకొనిన మూత్రకృచ్ఛ్రము, కరిధూమచూర్ణ

* మంజరీ = తిలకవృక్షము.

ముతో పుచ్చుకొనిన గ్రహణీదోషము, దాడింబపుష్పలరసములో పుచ్చుకొనిన హిక్కా, గ్రహణి ఇవి నివర్తించును. ఇటుల అనుపానవిశేషయుక్తముగ సేవించిన సర్వరోగములు నివర్తించునని యెఱుంగవలయును. ఇది నేను సమ్మానపూర్వకముగా నమ్మియున్న అనుభవ యోగము. దీనినే తాళకసిందూరమని చెప్పెదరు.

### క్షయలకు వరాళాదిలేహ్యము

వరాళం వింశతిపలం పంచకోలంచ తత్సమమ్. ౩౫౧
మరిచం వింశతిపలం జ్యోతిష్మత్యాశ్చతుష్పలం,
చతుష్షష్టిపలం తేషాం చతుర్ద్రోణే జలే పచేత్. ౩౫౧
చతుర్భాగావశేషేస్మిన్కషాయే వస్త్రగాలితే,
గుడస్య వింశతిం పంచక్షిప్త్వా మృద్వగ్నినా పచేత్. ౩౫౨
సమ్యక్కాక్వథేథ సంపక్వే శుంఠ్యాదీన్ ప్రతివాపయేత్,
మధుప్రస్థం సమాలోడ్య ధాన్యమధ్యే నిధాపయేత్. ౩౫౩
ఏతత్ప్రాశనమాత్రేణ కాసశ్వాసాన్ జయేన్నరః,
క్షయం క్షయకృతాన్వ్యాధీన్ జ్వరం భూతగ్రహం తథా ౩౫౪
అర్ధమాసప్రయోగేణ రాజయక్ష్మా ప్రధావతి,
ఉదరాగ్నిరయం తేన బడబాగ్నిసమో భవేత్. ౩౫౫
మాంగల్యం బల్యమాయుష్యం సప్తధాతుబలప్రదం,

తా. లవంగములు ౨౦ పలములు, పంచకోలములు ౨౦ పలములు, మిరియాలు ౨౦ పలములు, జ్యోతిష్మతివిత్తులు ౪ పలములు వీనినన్నియు నాలుగుద్రోణములనీళ్లయం దునిచి, నాలవపాలు మిగులునటుల కాచి వడియకట్టి అందు ౨౫ పలముల పాతబెల్లము కలిపి మరల వడియకట్టి మృద్వగ్నిచే మెల్లగ లేహ్యపాకముగవండి *శుంఠ్యాదిచూర్ణ మును గలిపి ఆలేహ్యము చల్లారినపిదప తేనె ౧ ప్రస్థముగలిపి ధాన్యపుటంబిడి పిదప రెండుకాలములసేవించిన కాస, శ్వాసక్షయ, క్షయకృతవ్యాధులు, జ్వరము, భూత గ్రహములు నశించును. అర్ధమాసముసేవించిన రాజయక్ష్మరోగము, ఉదరము, అగ్ని మాంద్యము వీనిని నశింపజేయుటయేగాక మంగళము, బలము, ఆయుష్యము, సప్తధాతు వులకు బలము వీనిని గలుగంజేయును.

### క్షయలకు క్షుద్రాహరీతకీలేహ్యము

క్షుద్రాపాఠామృతావాసాదశమూలంచ చిత్రకమ్. ౩౫౬

* శుంఠ్యాదిచూర్ణము కాసప్రకరణమున గలదు.

కాసమర్ధబలైరండా బలాహ్వాతిబలా తథా,
నిర్గుండీ వైజయంతీచ భార్గీ నాగరచవ్యకే. ౩౫౭
ఏతేషాం సముదాయస్య పలానాం పంచవింశతిం,
చతుర్ద్రోణే జలే క్షిప్త్వా పచేదష్టావశేషితమ్. ౩౫౮
హారీతకీసహస్రంతు మూత్రే పక్వాంతు జర్జరం,
గుడస్యచ తులాంచైవ శోధయిత్వా క్షిపేత్తథా. ౩౫౯
నిర్గుండీ భృంగరాజశ్చ హరిద్రార్ద్రికమేవచ,
ధాత్రీవాసామృతా బ్రాహ్మీతుద్రార్కశ్చ పునర్నవా. ౩౬౦
పృథగ్వా ఆఢకం చైవ తథా తైలం ఘృతం తథా,
శనైర్మృద్వగ్నినా సమ్యగ్విపచేన్మతిమాన్ భిషక్. ౩౬౧
ఏలాత్వక్పత్రకం చైవ లవంగం మరిచం ఘనా,
విళంగమజమోదాచ జీరకద్వయనాగరమ్. ౩౬౨
చిత్రకం హింగు కుష్ఠంచ త్రిఫలా లవణత్రయం,
చవ్యం కర్కటశృంగీచ భార్గీ పుష్కరకం వచా. ౩౬౩
ప్రత్యేకం ద్విపలం చూర్ణమేషాం భూపతిమప్యథ,
సువారే సుదినే చైవ పక్వే తస్మిన్నిదాపయేత్. ౩౬౪
మధునశ్చాఢకం దద్యాత్ స్నిగ్ధభాండే నిధాపయేత్,
శంఖదుందుభినాదాద్యైర్బ్రాహ్మణైః స్వస్తి వాచయేత్. ౩౬౫
దేవబ్రాహ్మణవైద్యాంశ్చ పూజయిత్వా యథాక్రమమ్,
ధాన్యరాశౌ నిధాతవ్యం మాసం వా పక్షమేవవా. ౩౬౬
ప్రాయశ్చిత్తం బలిం దత్వా ప్రాతఃప్రాతస్తు సేవయేత్,
ఊర్ధ్వశ్వాసం కాసరోగం హృద్రోగంచ బలక్షయమ్. ౩౬౭
క్షయానేకాదశవిధాన్సర్వవ్యాధీన్నిబర్హయేత్,
నాసాదిముఖరోగాంశ్చ గుల్మప్లీహమహోదరమ్. ౩౬౮
పాండుం శోథం క్రిమిం ఛర్దిం హిక్కారోగం స్వరక్షయమ్,
మందాగ్నిం వాతతిమిరం పక్తిశూలం గళగ్రహమ్. ౩౬౯
అర్శాంస్యష్టప్రకారాణి భగందరమరోచకం,

క్షుద్రాహరీతకీలేహ్యం చంద్రవాక్యన్ద్రిభాషితమ్. ౩౭౦

తా. వాకుడువేళ్లు, విషబొద్దివేళ్లు, తిప్పతీగ, అడ్డసరము, *దశమూలములు, చిత్రమూలము, కళివిందవేళ్లు, చిట్టిముట్టివేళ్లు, ఆముదపువేళ్లు, జిబిలికెవేళ్లు, ముత్తవపులగవేళ్లు, వావిలివేళ్లు, తక్కాలివేళ్లు, గంటుభారంగి, చవ్యము, శొంఠి ఇవియన్నియు ఒకటొకటి పలముచేర్చి, నలగదంచి, అందు ౪ ద్రోణములనీళ్ళుపోసి యెనిమిదవపాలు మిగులునటులకాచి పాతబెల్లము నూరుపలములుకలిపి వడియకట్టి పొయిమీదబెట్టి ౧౦౦౦ కరక్కాయలు నలియగొట్టి గోమూత్రములో ఉడికించి ఆకాయలలోని గింజలు తీసివైచి ఆవలుపులు కషాయమునందువైచి మరియు వావిలిఆకు, గుంటగలగరాకు, పచ్చిపసపు, అల్లము, ఉసిరికెకాయలు, అడ్డసరము తిప్పతీగ, మండూకబ్రహ్మిఆకు, వాకుడు, జిల్లేడు, గజ్జేరాకు వీనిరసములు ప్రత్యేకముగ అఢకప్రమాణముచేర్చి ఆకషాయమునందువైచి వీని నన్నియుచేర్చి అందు నూనె ఆవునెయ్యి ప్రత్యేకముగా అఢకప్రమాణము జేర్చి లేహ్యపాకముగవండి అందు ఏలకులు, ఆకుపత్రి, లవంగపుచెక్క, లవంగములు, మిరియాలు, తుంగముస్తలు, వాయువిళంగములు, ఓమము జీలకఱ్ఱ, నల్లజీలకఱ్ఱ, శొంఠి, చిత్రమూలము, ఇంగువ, చెంగల్వకోష్టు, కరకతాడియుశిరికెలు, సైంధవలవణము, సౌవర్చలవణము, బిడాలవణము, చవ్యము, కర్కాటకశృంగి, భారంగి, పుష్కరమూలము, వస ఇవియన్నియు ప్రత్యేకము రెండేసిపలముల చూర్ణమును ఆలేహపాకమునందుకలిపి చల్లారినపిదప భూపతిరసము ౨ పలములును, అఢకము తేనెయుచేర్చి నేతితోనూరినకుండయందునిచి ధాన్యపుటంబిడి మాసముగాని లేక పక్షముగాని ఉంచితీసిసేవించిన ఊర్ధ్వశ్వాస, కాసరోగము, హృద్రోగము, బలక్షయము, ఏకాదశరూపక్షయములు, సర్వవ్యాధులు, నాసాదిముఖరోగములు, గుల్మము, ప్లీహరోగము, మహోదరము, పాండువు, క్రిమిరోగము, వాంతి, ఎక్కిళ్లు, స్వరభేదము, అగ్నిమాంద్యము, వాతజనితతిమిరము, పంక్తిశూల, గళగ్రహము అష్టవిధార్శస్సులు, భగందరము, అరుచి ఇవియన్నియు నివర్తించును. ఇది చంద్రవాక్చంద్రభాషితమైన క్షుద్రాహరీతకీలేహ్యము.

### క్షయలకు బబ్బూరాదిలేహ్యము

బబ్బూలవాశాబృహతీకురంట నిర్గుండితర్కారిశతావరీశ్చ,
ప్రత్యేక ముష్ట్యాపలవింశతిం చ ద్రోణోదకే చాష్టగుణావశిష్టే.
పక్వేచ భృంగ్యాశ్చ కురణ్టకస్య బ్రాహ్మ్యావిషాదాశ్చ కటిల్లకస్య,

* బిల్వము, దుండిలము, గుమ్మడిటేకు, మారెన్నెల్లి, కడిలి, కోలపొన్న, ముయ్యాకుపొన్న, పెద్దములక, చిన్నములక, పల్లేరు ఇవి దశమూలములు.

బబ్బూలవాసాదికసప్తకస్య రసాన్సమస్తాన్ద్విగుణాన్ శృతస్య. 327
ప్రస్థద్వయం చాపి గుడస్య యుక్త్వా లేహ్యాఖ్యపాకం విదధీత వహ్నౌ,
క్షారత్రయం చోషణకం త్రిజాతం రాస్నాంగరాం పుష్కరమూలకఞ్చ,
భార్గీనిశావహ్నివచాశ్చ భృంగరాజంచ దార్వీంగజపిప్పలీంచ,
గ్రంథిం విషాం దాడిమకంపటూని ప్రత్యేకకర్షద్వయసమ్మితాని. 328
సంచూర్ణ్యచైతాని నిధాయతస్మిన్ శీతే క్షిపేదష్టపలం చ తత్ర,
మధుప్రభాతేతు లిహేచ్చకర్షం లేహ్యం త్విదం నాశయతే క్షయంద్రాక్.
పఞ్చాపి కాసాన్శ్వసనఞ్చదాహంకఫంచ హిక్కాం తృషమాస్యలాలామ్,
ఛర్దిం ప్రమేహాంచసపాణ్డురోగంమహోదరం యామళకాఖ్యహిక్కామ్.
క్షుద్రాంచ నాభీరుజమంగకమ్పమ్మూర్ఛాంచసద్యః ప్రబలాంశ్చరోగాన్,
బబ్బూలకాద్యం విదితం హి లేహ్యమ్ పురాపురారాతి ముఖోపదిష్టమ్.

తా. నల్లతుమ్మచెక్క, అడ్డసరపువేర్లు, ములకవేర్లు, గోరింటవేర్లు, వావిలివేర్లు, తక్కిలివేర్లు, పిల్లపీచరవేళ్ళు ఇవియన్నియు ప్రత్యేకము ౨౦ పలములుచేర్చి నలియగొట్టి ద్రోణమునీళ్లుబోసి ఎనిమిదవభాగము మిగులునటులకాచి వడియకట్టి ఆకషాయమునందు ౨ ప్రస్థములపాతబెల్లముకలిపి పడియబోసిపొయిమీదబెట్టి అందు తుమ్మఇగుళ్లరసము, అడ్డసరపాకురసము, ములకాకురసము, గోరింటాకురసము, వావిలిఆకురసము, తక్కెలాకురసము, పిల్లపీచరరసము, గుంటగలగరాకురసము, వల్లారాకురసము, నల్లగోరింటాకురసము, గజ్జెరాకురసము, కాకరాకురసము ఈరసములు ప్రత్యేకము రెండేసిప్రస్థములుచేర్చి లేహ్యపాకమునవండి అందు సర్జక్షారము, యవక్షారము, వెలిగారము, త్రికటుకములు, త్రిజాతకములు సన్నరాష్ట్ర, త్రిఫలములు పుష్కరమూలము (యిందుకు బదులు ఆముదపువేళ్ళు) భారంగి, పసపు, చిత్రమూలము, వస, గుంటగలగర, మానిపసపు, గజపిప్పలి, అతివస, పిప్పలిమూలము, దాడిమపట్ట, పంచలవణములు ఇవియన్నియు ప్రత్యేకము ౨ కర్షములయెత్తు చూర్ణించి కలిపి చల్లారినపిదప ౮ పలములుతేనెచేర్చి (ధాన్యపుటంబిడి) ప్రాతఃకాలమునందు కర్షప్రమాణము పుచ్చుకొనిన మహాక్షయ, పంచవిధకాసలు, శ్వాస, దాహము, కఫము, ఎక్కిళ్ళు, దప్పి, చొంగపడుట, వాంతి, ప్రమేహము, పాండువు, మహోదరము, యామళకమను హిక్క, క్షుద్రహిక్క, నాభియందునొప్పి, కంపము, మూర్ఛ, ఇవియన్నియు నివర్తించును. మఱియు ప్రబలరోగములన్నియు వెంటనే పోవును. ఇది శివునిచే జెప్పబడిన బబ్బూలాదిలేహ్యమని ఖ్యాతిచెందెను.

## దగ్గులకు వాసాదిలేహ్యము

వాసావ్యాఘ్రశర్కబృహతీ నిర్గుండీకంటకారికాః,
పృథక్పృథగ్వింశతి పలా ద్విద్రోణే సలిలే పచేత్. 328
అష్టభాగావశేషేతు తు లార్ధగుడసంయుతే,
వాసాకురంటకార్కానాం గుడూంచ్యాః కాసమర్దినః. 329
అర్కస్య భృంగ్యానిర్గుండ్యాస్స్వరసం కుడవం పృథక్,
ఘృతస్య కుడవం చైవ తైలస్య కుడవం క్షిపేత్. 330
దర్వ్యాత్వాలోడ్య విపచేత్సమ్యక్పాకం చ కారయేత్,
భార్గికర్కటశృంగ్యోశ్చ ప్రత్యేకం ద్విపలం తథా. 331
పిప్పలీం పిప్పలీమూలం చవ్యచిత్రకనాగరాః,
జటిలాం సైంధవం చైవ చాతుర్జాతకమేవచ. 332
తాళీసపత్రం మరిచం పౌష్కరం త్రిఫలాం తథా,
ప్రత్యేకం పలికాః భాగాః సూక్ష్మచూర్ణం తు కారయేత్.
ప్రక్షిప్య మాక్షికం ప్రస్థం శీతే తస్మిన్వినిక్షిపేత్,
స్నిగ్ధభాండస్థితం తత్తు ధాన్యరాశౌ నిధాపయేత్. 334
అక్షమాత్రప్రమాణేన భక్షయేత్ప్రాతరుత్థితః,
ప్రబలం క్షయరోగంచ కాసం శ్వాసంచ నాశయేత్. 335
హృద్రోగగుల్మహిక్కార్శః ప్లీహనానావిధనోరుజః,
వృద్ధిమాంద్యోద్భవం చైవ లేహ్యం వాసాదికం జయేత్. 336

తా. అడ్డసరము సమూలము, తెల్లజిల్లేడుసమూలము, పెద్దములకవేళ్ళు, వావిలి ఆకు, వాకుడువేళ్ళు వీనినన్నిటిని ప్రత్యేకముగ ఇరువదిపలములుచేర్చి రెండుద్రోణముల నీళ్లయందువైచి యెనిమిదవభాగము మిగులునటుల కాచి ఆవేళ్లను తీసివైచి ఆకషాయము వడియగట్టి అందు యాభైపలములు పాతబెల్లముకలిపి వడియగట్టి అందు అడ్డసరపాకు రసము దుష్టపాకురసము, జిల్లేడుసమూలరసము, తిప్పతీగరసము, కసివింద ఆకురసము, తెల్లజిల్లేడురసము, గుంటగలగరాకురసము, వావిలి ఆకురసము, నెయ్యి, నూనె, ఒక్కొక్కటి ఒక్కొక్క కుడవమువంతున చేర్చి లేహ్యపాకముగ వండి గంటుభారంగి కర్కాటకశృంగి ఇవిరెండేసిపలములు పిప్పళ్లు, పిప్పలిమూలము, చవ్యము, చిత్రమూలము, శొంఠి, వస, సైంధవలవణము, యాలకులు, లవంగపుచెక్క, ఆకుపత్రి, నాగ

కేసరములు, తాళీసపత్రి, మిరియాలు, పుష్కరమూలము, కరకతాడి, ఉసిరికెలు ఇవి వెవ్వేరుగ నొక్కొక్కపలమువంతున చూర్ణించి ఆలేహ్యమునందువైచి చల్లారినతరువాత తేనె నొకప్రస్థముచేర్చి కలిపి చమురుకుండయందు దునిచి ధాన్యపుటమిడి తాండ్రకాయంత ప్రమాణముసేవించిన ప్రబలమగుక్షయ, కాస, శ్వాస, హృద్రోగము, గుల్మము, హిక్క, అర్శస్సు, ప్లీహము, మాంసము, ఆంత్రవృద్ధి ఇవియన్నియు మానును. ఇది వాసాది లేహ్యము.

## క్షయలకు కూశ్మాండఘృతము

కూశ్మాండకరసం ప్రస్థం ధాత్రీ వాశా శతావరీ,
విదారీక్షురసం క్షీరం ప్రస్థం ప్రస్థం ఘృతం తథా. 3౮౭
మృద్వగ్నినాప చేత్సర్పిర్మధు ప్రస్థార్ధమేవ చ,
వ్యోషం జాతీం తుగాక్షీరీం మధుకం కృష్ణజీరకమ్. 3౮౮
త్రిజాతకం జటాం కుష్ఠం ముస్తాం శైలేయచందనే,
శారివోశీరరాస్నాశ్చ శతపుష్పాం బలాత్రయమ్. 3౮౯
కర్షమాత్రం తు సంయోజ్య తత్సర్వం ఘృతభాజనే,
నిధాయ కర్షమాత్రం తు పయసా సహ సేవయేత్. 3౯౦
క్షయకాసజ్వరాన్మూర్ఛాం రక్తపిత్తం జ్వరం హరేత్,
మూత్రాఘాతం ప్రమేహం చ హృద్రోగం రక్తగుల్మకమ్. 3౯౧
యోనిదోషం రజోదోషం పుష్టిదం బలవర్ధనం,
వంధ్యా చ లభతే గర్భం పుమాన్శుక్రబలం వ్రజేత్. 3౯౨
కూశ్మాండఘృతమిత్యేతత్క్షయరోగే ప్రశస్యతే,

తా. బూడిదెగుమ్మడికాయలరసము ౧ ప్రస్థము, పండుఉసిరికకాయలరసము ౧ ప్రస్థము, అడ్డసరపాకురసము ౧ ప్రస్థము, చన్నచర్లగడ్డలరసము ౧ ప్రస్థము నేలగుమ్మడి గడ్డలరసము ౧ ప్రస్థము, చెరుకురసము ౧ ప్రస్థము, పాలు ౧ ప్రస్థము ఇవి కలియబోసి అందు నెయ్యి ౧ ప్రస్థము వైచి అందు త్రికటుకములు, జాజికాయలు, తవక్షీరి, యష్టిమధుకము, నల్లజీలకఱ్ఱ, ఏలకులు, లవంగములు, లవంగపత్రి, జటామాంసి, చెంగల్వకోష్ఠు, తుంగముస్తలు ఱాతిపువ్వు, చందనము, సుగంధపాలవేళ్లు, వట్టివేళ్లు, సన్నరాస్న, సదాప, ముత్తవపులగములుమూడు ఇవి ప్రత్యేకము కర్షమెత్తు చూర్ణించి ఆఘృతమునందు కలిపి సన్నపుమంటచే ఘృతపాకముగ కాచి చల్లారిన పిదప అర్ధప్రస్థము తేనెచేర్చి కర్షమాత్రము సేవించిన క్షయ, కాస, జ్వరములు, మూర్ఛ

రక్తపిత్తము, జ్వరము, మూత్రాఘాతము. బహుమూత్రము, హృద్రోగము, రక్తగుల్మము, యోనిదోషము, రజోదోషము వీనిని పోగొట్టుటయేగాక పుష్టి, బలము వీనిని గలుగంజేయును. మరియు వంధ్యయైనను గర్భమును ధరించును. పురుషులు శుక్రబలమును పొందుదురు. ఇది కూశ్మాండఘృతము. క్షయరోగమున ప్రశస్తము.

### క్షయలకు పంచసారఘృతము

వాసాఽమృతాభృంగరాజకాసమర్దనిదిగ్ధికాః. ౩౯౩
సంక్షుద్య రసమాదాయ ద్విగుణం సర్పిషః క్షిపేత్,
భార్ఙ్గి విళంగత్రిఫలారాస్నావ్యోషయవాహ్వయాన్. ౩౯౪
తథా కర్కటశృంగీంచ కర్షంకర్షం విచూర్ణయేత్,
ఆదాప్య తత్పచేన్మందం ఘృతశేషం సమాహరేత్. ౩౯౫
కర్షమాత్రం సేవితం తు నాశయేత్తత్క్షణేన చ,
శ్వాసం క్షయమసృక్పిత్తం హృద్రోగం విషమజ్వరమ్. ౩౯౬
పంచసారమిదం సర్పిః పంచకాసనివారణం,

తా. అడ్డసరపురసము, తిప్పతీగెరసము, గుంటగలగరరసము, కసివిందాకురసము, వాకుడురసము ఇవన్నియు సమముగ నొకటొకటికి ప్రస్థ ప్రస్థము, అందు రెండుప్రస్థములు నర నెయ్యిచేర్చి వీనియందు భారంగి, వాయువిళంగములు, త్రిఫలములు, సన్నరాస్న, త్రికటుకములు, యవక్షారము, కర్కాటకశృంగి వీనినన్నియు ప్రత్యేకము కర్షప్రమాణములుగ చూర్ణించి నేతిలోచేర్చి ఘృతశేషముగవండి పిదప కర్షమాత్రము సేవించిన శ్వాస, క్షయ, రక్తపిత్తము, హృద్రోగము, విషమజ్వరము, పంచకాసలు వీనిని నివర్తింపంజేయును. ఇది పంచసారఘృతము.

### అశ్వగంధాది ఘృతము

అశ్వగంధా శతపలం బలాయా గోక్షురస్యచ. ౩౯౭
పునర్నవాయాః మూలానాం పలాని దశ కల్పయేత్,
శతావర్యా విదార్యాశ్చ గుడూచ్యా యవమాషయోః. ౩౯౮
షట్పలానిచ పంచానాం పృథక్తేషాం సమాహరేత్,
షట్త్రింశదాఢకే తోయే షడంశపరిశేషితమ్. ౩౯౯
పచేత్ర్యాఢకమాజ్యంచ ద్విగుణంచ పయః క్షిపేత్,
పిష్ట్వాకల్కానిమాన్ దద్యాత్కార్షికాంశ్చ పృథక్ పృథక్.

త్రిజాతకం త్రికటుకం రాస్నాం మధుకమేవ చ,
సమం గోశీరకేచాపి క్షీరశుక్లాజమోదకౌ. ౪౦౧
దీప్యకఞ్చాపి మృద్వీకాం మంజిష్టాం రామఠం తథా.
వనోత్పలైస్సర్వమేతచ్ఛ నైర్మృద్వగ్నినా పచేత్. ౪౦౨
ఘృతశేషం తతః పూతం ఘృతభాండే నిధాపయేత్,
మాసం ధాన్యే స్థితం పీత్వా మహావ్యాధేర్విముచ్యతే. ౪౦౩
ఏకాదశస్వరూపాంశ్చ క్షయానేతద్వ్యపోహతి,
ఊరుస్తమ్భే చిరగతే రక్తపిత్తే చిరోద్ధితే. ౪౦౪
పురాణజ్వరదాహేషు సర్పిరేతదనుత్తమం,
వలీపలితఖాలత్వశైథిల్యస్వరవైకృతమ్. ౪౦౫
నాశయేత్తత్క్షణాదేతదశ్వగన్ధాఘృతమ్పరం,

తా. పెన్నేరుగడ్డ నూరుపలములు; చిట్టాముట్టి, పల్లేరు, తెల్లగలిజేరువేళ్లు ఇవి ప్రత్యేకము పదిపలములు; పిల్లపీచర, తెల్లనేలగుమ్ముడు, తిప్పతీగ, యవలు, మినుములు ఇవి ప్రత్యేకము ఆరుపలములు వీని నన్నియుఁ జేర్చి ముప్పదియారు ఆఢకముల నీళ్లయం దునిచి ఆరవభాగము మిగులునటుల కాచి వడియగట్టి అందు మూడుఆఢకముల నెయ్యి, ఆరుఆఢకముల పాలుచేర్చి అందు త్రిజాతకములు, త్రికటుకములు, సన్నరాస్న, యష్టిమధుకము, సహదేవి, వట్టివేరు, తెల్లనేలగుమ్ముడుదుంప, ఓమము, గుఱ్ఱపువాము, ద్రాక్ష, మంజిష్ఠ, పేల్చినయింగువ వీనినన్నిటిని కర్షప్రమాణముచూర్ణించి అందుచేర్చి అడవిపిడకలచే మృద్వగ్నియందువండి ఆఘృతమును వడియగట్టి సిద్ధమగు దానిని పిదప ఒకమాసము ధాన్యపుటమిడి సేవించిన మహావ్యాధులు, ఏకాదశక్షయలు, ఊరుస్తంభవాతము, రక్తపిత్తము, పురాణజ్వరము, దాహము మొదలగునవి నివర్తించును. మఱియు శరీరముడుతలు, తలనెరుపు, బట్టతల, శరీరము మొద్దుబారుట, స్వరభంగము వీనిని నశింపజేయును. ఇది యశ్వగంధాఘృత మనబడును.

### క్షయలకు ఆర్ద్రకఘృతము

ఆర్ద్రకస్య రసద్రోణే సమం క్షీరఘృతాఢకమ్. ౪౦౬
పిష్టైర్యవానీసింధూత్థదీప్యకద్వయహింగుభిః,
పక్వం హన్తి క్షయం శోథామర్శాంసి గ్రహణీమపి. ౪౦౭

తా. ద్రోణప్రమాణముగల అల్లపురసమునందు ఒక ద్రోణముపాలు ఒక ఆఢకము నెయ్యిచేర్చి ఓమము, సైంధవలవణము, నల్లజీలకఱ్ఱ, మంచిజీలకఱ్ఱ, ఇంగువ వీనినిచూర్ణించి అందువైచి ఘృతపక్వముగ వండి సేవించిన క్షయ, వాపు, అర్శస్సు, గ్రహణి వీనిని నశింపజేయును.

## పరాశరఘృతము

యష్టీం బలాం గుడూచీంచ పంచమూలం సమాంశకః,
సంచూర్ణ్య షోడశగుణే పక్త్వా తోయేఽష్టశేషతః. ౪౦౮
క్వాథేన సదృశం ధాత్రీ రసం చేక్షురసం తథా,
విదార్యాశ్చ రసం చైవ ఘృతంచ సమభాగకమ్. ౪౦౯
క్షీరం దధిసమం చాత్ర నవనీతం తు తత్సమం,
ద్రాక్షాతాళీసపత్రం చ పథ్యాం పాదాంశతః పృథక్. ౪౧౦
సంయోజ్య సర్వం విపచేద్ఘృతశేషం శనైస్తతః,
సిద్ధం ఘృతంచ పానేపినస్యే వస్తౌ ప్రదాపయేత్. ౪౧౧
నాశయేద్రాజయక్ష్మాణం పాండురోగం చ దారుణం,
హాలీమకార్శసీ సత్యం రక్తపిత్తంచ దారుణమ్. ౪౧౨
లేపనాద్దుష్టవీసర్పపిత్తదగ్ధవ్రణాపహాం,
పరాశరఘృతం నామ పరాశరవినిర్మితమ్. ౪౧౩

తా. యష్టిమధుకము, ముత్తవపులగ, తిప్పతీగ, *పంచమూలములు వీనినన్నిటిని సమాంశములుగవైచి కషాయముబెట్టి ఆకషాయమునకు సమము ఉసిరికరసము, చెరుకురసము, నేలగుమ్మడురసము, నెయ్యి, పాలు, వెన్న ఇవిప్రత్యేకముగ చేర్చి ద్రాక్ష తాళిసపత్రి, కరక, ఇవి యొక్కొకటి నేతికి నాలవభాగముగ చేర్చి ఘృతపక్వముగ కాచి నస్యము, పానము, వస్తికర్మ ఇవిచేసిన రాజయక్ష్మ, పాండురోగము, హాలీమకము అర్శస్సు, రక్తపిత్తము వీనిని నశింపజేయుటయేగాక లేపనమువలన దుష్టవిసర్పములు, దగ్ధవ్రణములు ఇవి నివర్తించును. ఇది పరాశరనిర్మితమైన పరాశరఘృత మనబడును.

## పిప్పల్యాద్యఘృతము

జలద్రోణం విపక్తవ్యం యావత్పాదావశేషితమ్,
పిప్పలీం చందనం లోధ్రం హ్రీబేరోశీరపర్పటమ్. ౪౧౪

---

* ఇచ్చట కోలపొన్న, ముయ్యాకుపొన్న, పెద్దములక, వాకుడు, పల్లేరు అను లఘుపంచమూలములు వేయవలెను.

పాఠాం భూనింబయష్ట్యాహ్వా త్రాయంతీం నీలముత్పలం,
ముస్తకేంద్రయవే శుంఠీం కటుకం సుదురాలభామ్. ౪౧౫
త్వక్పత్రే వృషమూలంచపృథగర్ధపలైర్యుతం,
అజాక్షీరేణాఢకేనఘృతప్రస్థేనయోజితమ్. ౪౧౬
క్వాథమేతద్విపక్తవ్యం యావచ్ఛిష్యేద్ఘృతం తతః,
సుపూతం ఘృతభాండస్థకర్షమాత్రం ప్రయోజయేత్. ౪౧౭
హంతి యక్ష్మాణముత్యుగ్రం రక్తపిత్తం త్రిదోషజం,
శ్వాసం కాసం క్షతక్షైణ్యంపిప్పల్యాద్యం ఘృతం త్విదమ్. ౪౧౮

తా. ద్రోణము (వెయ్యిన్నియిరువైనాలుగు తులముల) ఉదకమునందు పిప్పలి, రక్తచందనము, లొద్దుగచెక్క, కురువేరు, వట్టివేరు, పర్పాటకము, అగలుశొంఠి, వేలవేము, యష్టిమధుకము, కలుక్రానుగ, నల్లకలువ, తుంగముస్తెలు, కొడిశపాల, శొంఠి, కటుకరోహిణి, దూలగొండి, దాల్చిన్ని, ఆకుపత్రి, అడ్డసరపువేరు ఇవియన్నియు ప్రత్యేకము రెండుతులములు నలియగొట్టివైచి నాలవపాలు మిగులునటుల కాచి ఆకషాయమునకు సమముగ మేకపాలు, ఒకప్రస్థము నెయ్యిచేర్చి ఘృతపక్వముగ కాచి పుచ్చుకొనిన క్షయ, త్రిదోషమువలన పుట్టినరక్తపిత్తము, శ్వాస, కాస, క్షతక్షీణత వీనిని నివర్తింపజేయును. ఇది పిప్పల్యాద్యఘృతము.

క్షయలకు, పిప్పల్యాసవము

పిప్పలీ మరిచం చవ్యం హరిద్రాచిత్రకో ఘనః,
విడంగం క్రముకోలోధ్రః పాఠా ధాత్ర్యేలవాలుకమ్. ౪౧౯
ఉశీరం చందనం కుష్ఠం లవంగం తగరం తథా,
మాంసీత్వగేలాపత్రంచ ప్రియంగుర్నాగకేసరమ్. ౪౨౦
ఏషామర్ధపలాన్భాగా న్సూక్ష్మచూర్ణీకృతాన్సుభాక్,
జలద్రోణద్వయే క్షిప్త్వా దద్యాద్గుడతులాత్రయమ్. ౪౨౧
పలాని దశ ధాతక్యా ద్రాక్షాషష్టిపలా భవేత్,
ఏతాన్యేకత్ర సంయోజ్య మృద్భాండే చ వినిక్షిపేత్. ౪౨౨
జ్ఞాత్వా గతరసం సర్వం పాయయేదగ్న్యపేక్షయా,
క్షయం గుల్మోదరం కార్శ్యం గ్రహణీం పాండుతాం తథా.
అర్శాంసి నాశయేచ్ఛీఘ్రం పిప్పల్యాద్యాసవస్త్వయమ్,

తా. పిప్పళ్లు, మిరియాలు, చవ్యము, పసుపు, చిత్రమూలము, తుంగముస్తలు, వాయువిడంగములు, పోకలు, లొద్దుగ, అగిలు శొంఠి, కాకి కేవలుపు, కూతురుబుడమ, వట్టివేరు, చందనము, కోష్ఠము, లవంగములు, గ్రంథితగరము, జటామాంసి, లవంగపట్ట, ఏలకులు, ఆకుపత్రి, ప్రేంఖణము, నాగకేసరములు వీనిని సమముగ ప్రత్యేకము అరపలము వంతున చేర్చి మెత్తగ చూర్ణించి, రెండు ద్రోణముల ఉదకమునందునిచి అందు 3౦౦ పలముల బెల్లము, ఆరెపువ్వు ౧౦ పలములు, ద్రాక్ష, ౬౦ ఫలములు చేర్చి, మట్టికుండయందునిచి ఆకుండముఖమును బంధించి ఒకమాసముగాని లేక ఒకపక్షముగానియుంచి పిదపఅగ్నిబలానుసారముగ సేవించిన క్షయగుల్మోదరము, కార్శ్యము, పాండువు, అర్శస్సు వీనిని శీఘ్రముగ నశింపజేయును.

## ద్రాక్షాసవము

మృద్వీకాయాస్తులార్ధంతు ద్విద్రోణేఽపాం విపాచయేత్. ౪౨౩
పాదశేషే కషాయేచ పూతే శీతే ప్రదాపయేత్,
గుడస్య ద్వితులాం పాదం ధాతక్యా ఘృతభాజనే.
నిధాయ సర్వం చూర్ణంచ వక్ష్యమాణం వినిక్షిపేత్,
విడంగం ఫలినీకృష్ణా త్వగేలాపత్రకేసరే. ౪౨౪
మరిచం చ భిషక్కృత్వా చూర్ణం పలమితం పృథక్,
పిధాయ వక్త్రభాండస్య సంధిం లిమ్పేన్మృదా తతః. ౪౨౫
భూమౌ నిఖాయ మాసం వా పక్షం వా సేవయేత్తతః,
రోగీ యథాబలం పీతః కాసశ్వాసగళామయాన్. ౪౨౫
హన్తి యక్ష్మాణముత్యుగ్రమురస్సంధానకారకః,
చతుర్థభాగాం ద్రాక్షాయా ధాతకీమత్ర కేచన. ౪౨౬
ప్రయచ్ఛన్తి తతో వీర్యమేతస్యోచ్చైః ప్రజాయతే,

తా. ద్రాక్ష ౫౦ పలములు రెండు ద్రోణముల నీళ్లయందునిచి నాలవభాగము మిగులునటుల కషాయముకాచి చల్లార్చి వడియకట్టి అందు ౨౦౦ పలముల పాతబెల్లము ౫౦ పలముల ఆరెపువ్వుచూర్ణమువైచి నేతితో మాగినకుండయందునిచి అందు వాయువిడంగములు ప్రేంఖణపువ్వు పిప్పళ్లు, లవంగపట్ట, ఏలకులు, ఆకుపత్రి, నాగకేసరములు, మిరియాలు, వీనిని ప్రత్యేకము పలప్రమాణము చేర్చి చూర్ణించి సందిబంధించివైచి యొక నెలదినములు భూమిలోనునిచి పిదప బలానుసారముగ సేవించిన కాసశ్వాసములు, గళరోగ

ములు, రాజయక్ష్మ, ఉరః క్షతము వీనిని నశింపఁజేయును. కొందఱువైద్యులు ద్రాక్షకు నాలవభాగము ఆరెపువ్వ చేర్చుకొనవలయునని వచించిరి. దీనివలన ద్రాక్షయొక్క వీర్య మెక్కువగును.

### ఖర్జూరాసవము

పంచప్రస్థం సమాదాయ ఖర్జూరస్య విచక్షణః. ౪౨౭
ద్రోణాంభసి పచేత్సమ్యక్ తదుత్తార్య వ గాలయేత్,
కుంభం సుధూపితం కృత్వా ప్రక్షిపేత్తం రసం శుభమ్. ౪౨౮
హాపుషా తామ్రపుష్ప్యాశ్చ కషాయం తత్ర నిక్షిపేత్,
ద్వారం నిరుధ్య సుదృఢం నిక్షిపేద్వసుధాతలే. ౪౨౯
సప్తకద్వయయోగేన సిద్ధోఽయం చాసవో రసః,
రోగరాజం తథా శోఫం ప్రమేహాం పాండుకామిలాః. ౪౩౦
గ్రహణీం పంచగుల్మాంశ్చ నాశయత్యతివేగతః,

తా. ఖర్జూరము ౮౦ పలములు ద్రోణప్రమాణోదకమునందువైచి వండి వానిని తీసి వడియగట్టి ధూపితమగుకుంభమునందు పైకషాయమును వైచి బోడతరము ధాతకీ పుష్పము వీనిని కషాయముబెట్టి అందు వైచి కుంభము మూతిని బిగించి ౧౪ దివసములు భూమియందు బెట్టిన సిద్ధమగును. పిదప సేవించిన క్షయ, వాపు, ప్రమేహము, పాండు, కామిల గ్రహణి, పంచగుల్మములు వీనిని నివర్తింపంజేయును.

### క్షయలకు, సూర్యప్రభాఘుటికలు

దార్వీవ్యోషవిడంగచిత్రకవచాపీతాకరంజామృతా. ౪౩౧
దేవాహ్వాతివిషాత్రివృత్సకటుకా కుస్తుంబరుః శారవీ,
ద్వౌ క్షారౌ లవణత్రయం గజకణాచవ్యం తథాపుష్కరః. ౪౩౨
తాళీసం కణమూలపుష్కరజటాభూనిమ్బసంజ్ఞిం తథా,
భార్గీ పద్మకజీరకోశకుటజోదస్తీత్వచాభద్రకమ్. ౪౩౩
సర్వం కర్షసమాంశకం సుభిషజాసూక్ష్మంచ సంచూర్ణితం,
తద్వత్పంచపలం వరాగిరిజతుస్యాత్పంచ ముష్టిఃపురో. ౪౩౪
లోహం చ ద్విపలం పలద్వయమథోతాప్యస్య సంమిశ్రయేత్,
క్షిప్త్వా పంచపలాం విపాయ సితతాం వంశ్యం పలంయోజయేత్.
ఏకైకం త్రిసుగంధవస్తుపలికం క్షౌద్రైర్ఘృతైర్లేహ్యావత్,

సంకృత్య సహసాంశకేన ఘుటికా కార్యా సువర్ణోన్వితా.
సా చ బ్రహ్మముఖాంబుజప్రకటితా సూర్యప్రభానామతః,
శోషం కాసమురఃక్షతం సతమకం పాండ్వామయం కామిలామ్,
గుల్మంవిద్రధిపార్శ్వశూల ముదరం స్త్రీషు క్షయంచ క్రిమీన్,
కుష్ఠార్శో విషమజ్వరగ్రహణికా మూత్రగ్రహం నాశయే. ౪౩౮
ద్భుక్త్వైకా ఘుటికా ప్రహృష్టమనసా యోజ్యం యథేష్టాశనం,
నాస్త్యేతత్సమమౌషధం త్రిజగతి ప్రోక్తాహితా ప్రాణినా. ౪౩౯
ముద్దామ ప్రమదామదద్విపిబరాట్ సింహాస్తు సూర్యప్రభా,

తా. మానిపసపు, శొంఠి, పిప్పలి, మిరియాలు, వాయువిడంగములు, చిత్రమూలము, వస, పసుపుగోరింట, కానుగ, తిప్పతీగ, దేవదారు, అతివస, తెగడ, కటుకరోహిణి, ధనియాలు, ఓమము, యవక్షారము, వెలిగారము, సైంధవలవణము, బిడాలవణము, కాచలవణము,గజపిప్పలి, చవ్యము, నల్లజీడివిత్తులు, తాళిసపత్రి, పిప్పలిమూలము, పుష్కరమూలము, జటామాంసి, నేలవేము, భారంగి, పద్మకము, జీలకఱ్ఱ, జాజికాయ, కొడిశపట్ట, దంతిమూలము, దాల్చిని, భద్రముస్తలు ఇవియన్నియు ప్రత్యేకము ౧ తులము త్రిఫలములు ౨౦ తులములు, శిలాజిత్తు ౨౦ తులములు, గుగ్గిలము ౮ తులములు, లోహము ౮ తులములు, సువర్ణమాక్షికము ౮ తులములు, చక్కెర ౨౦ తులములు, తవక్షీరి, లవంగపట్ట, ఆకుపత్రి, ఏలకులు ఇవి ప్రత్యేకము ౪ తులములు వీనినన్నిటిని మెత్తగ చూర్ణించి అందు తేనె నెయ్యి సమముగాచేర్చి లేహ్యమువలెచేసి ఒకతులప్రమాణము వటుకములుజేసిన నవి సూర్య ప్రభావగుటికలనఁబడును.ఇది బ్రహ్మయొక్కముఖము వలన ప్రకాశమయినదని యెరుంగవలయును. ఇది యొక్కొక్కమాత్రను సేవించిన క్షయ, కాస, ఉరఃక్షతము, తమకశ్వాస, పాండువు, కామిల, గుల్మము, విద్రధి, పార్శ్వశూల, ఉదరము, స్త్రీలయొక్క క్షయ, క్రిమిరోగము, కుష్ఠువు, అర్శస్సు, విషమజ్వరము, గ్రహణి, మూత్రబంధము వీనిని నశింపజేయును. సంతోషముతో యథేష్టముగ భుజించవలయును. ఉత్కటమగుమదముకల స్త్రీలమదమనెడి యేనుగుకు సింహమువంటి యీసూర్యప్రభావటి మూడులోకములలో సాటిలేనిదై ప్రాణులహితమునకై చెప్పబడెను.

## లఘుశివఘుటికలు

కౌటజ త్రిఫలానింబ పటోలఘుననాగరైః. ౪౪౦
భావితంతు దశాహాని శృతైర్ద్విత్రిగుణాన్వితైః,
శిలాజతు ఫలాన్యష్టౌ భావతీ సితశర్కరా. ౪౪౧

త్వక్ క్షీరీ పిప్పలీ ధాత్రీ కర్కటాఖ్యా పలోన్మితా,
నిదిగ్ధీ ఫలమూలాభ్యాం పలం తద్వత్త్రిజాతకాత్. ౨౨౨
మధుత్రిపలకం యుక్త్వా కుర్యాదక్షసమా గుటీః,
దాడిమామ్లపయఃక్షీరరసయూషసురాసవాన్. ౨౨౩
తాం భక్షయిత్వానుపిబేన్నిరన్నో హితభక్ష్యభుక్,
పాండుకుష్ఠజ్వరప్లీహతమకార్శోభగంధరమ్. ౨౨౪
నాశయేన్మూత్రకృచ్ఛ్రాణి మూత్రస్థానగతారుజః,
యద్యత్ర మిళితం స్యాత్తు కాన్తం లోహం తథాభ్రకమ్. ౨౨౫
పలంపలంచ ప్రత్యేకం తదా స్యాత్కిమతఃపరం,
తీవ్రదుఃఖప్రదం పాండుం ప్రమేహందుష్ప్రతిక్రియమ్. ౨౨౬
రాజరోగం మహావ్యాధిం జయేదితి కిమద్భుతం,

తా. శిలాజిత్తు ౮ పలములు; కొడిశపట్ట, కరక, తాడి, ఉసిరికెలు, వేపపట్ట, చేదు పొట్ల, తుంగముస్తలు, శొంఠి వీని రెండుమూడురెట్లుపోసి కషాయము పదిదినములు భావనజేసి అందు ౮ పలములకలకండ, తవక్షీరి, పిప్పళ్లు, ఉశిరికెవలుపు, కర్కాటకశృంగి ఇవి ప్రత్యేకముగ ౧ పలము; వాకుడుసమూలము ౧ పలము; లవంగపట్ట, లవంగపత్రి, ఏలకులు ఇవి ప్రత్యేకముగ ౧ పలము వీనినిచేర్చి చూర్ణించి తేనెచేర్చి అక్షప్రమాణ వటుకములుజేసి భక్షించి పిదప దాడిమపండ్లరసము, పాలు, మాంసరసము, యూషము, మద్యము,ఆసవము వీనిని పానముజేసిన ఔషధసేవకుపూర్వము భోజనముచేయక దరువాత హితమగు భోజనముచేయుచుండిన పాండువు, కుష్ఠువు, ప్లీహము, తమకము, అర్శస్సు, భగందరము, మూత్రకృఛ్రము, మూత్రకోశరోగములు వీనిని నశింపజేయును. మరియు ఈమాత్రల చేయునప్పుడు కాంతభస్మము,లోహభస్మము, అభ్రకభస్మము వీనిని ప్రత్యేకముగ పలప్రమాణము మిళితముజేసి భక్షించిన తీవ్రదుఃఖములు గలుగంజేసెడు క్షయ, పాండువు, కష్టసాధ్యములగు మేహములు, వీనిని నశింపజేయును. రాజయక్ష్మయగు మహావ్యాధిని ద్రుంచుట కభ్యంతరములేదు.

## ద్రాక్షాది చూర్ణము

ద్రాక్షాలాజసితోత్పలం సమధుకం ఖర్జూరగోపీతుగా. ౨౨౭
హ్రీబేరామలకాబ్దచందనకణో శీరం చతుర్జాతకం,
వేల్లం గోక్షురధాన్యనాగరశఠీ కర్పూరతాళీసకైః. ౨౨౮
శ్చూర్ణం శర్కరయా సమం క్షయహరం సంసేవయేత్సర్పిషా,

తా. ద్రాక్షపండ్లు, లాజలు, తెల్లగలుపచుంగ, యష్టిమధుకము, ఖర్జూరపండ్లు, సుగంధిపాల, తవక్షీరి, కురువేరు, ఉశీరికర్పూర పసుగము స్తైలు, శ్రీగంధము, పిప్పళ్లు, వట్టివేళ్లు, ఏలకులు, లవంగములు, నాగకేసరములు, ఆకుపత్రి, వాయువిళంగములు, పల్లేరుకాయలు, ధనిరూలు శొంఠి, కచోరములు, పచ్చకర్పూరము, తాళీశపత్రి వీనిని సమాంశములుగవైచి చూర్ణించి వస్త్రఘాలితచేసి దీనికి సమము చక్కెరకలిపి పేరిన నేతితో సేవించిన క్షయరోగము నశించును.

## క్షయలకు ఏలాదిచూర్ణము

ఏలాం పత్రం నాగపుష్పం లవంగం భాగంభాగం ద్వ్యాచ ఖర్జూరకస్య.
ద్రాక్షాయష్టీ శర్కరా పిప్పలీనాం భాగాన్వైదైస్సమ్మితాంశ్చూర్ణయిత్వా,
సాయంప్రాతః క్షౌద్రయుక్తం విలిహ్యాత్. ౪౫౦
ఏలాద్యేతచ్చూర్ణముచ్చం క్షయే స్యాత్,

తా. ఏలకులు, లవంగపత్రి, నాగకేసరములు, లవంగములు ఇవి ప్రత్యేకముగ ౧ భాగము, ఖర్జూరము ౨ భాగములు, ద్రాక్ష, యష్టిమధుకము పిప్పలి ఇవియన్నియు ప్రత్యేకము ౪ భాగములుచేర్చి చూర్ణించి ౪ భాగములు చక్కెరచేర్చి, తేనెతో సేవించిన క్షయరోగములు మానును.

## అశ్వగంధాచూర్ణము

అశ్వగంధా దశపలం తదర్ధం నాగరాన్వితమ్. ౪౫౧
తదర్ధం కణయా యుక్తం మరిచం చ తదర్ధకం,
చాతుర్జాతం వరాళంచ భార్గి తాళీసపత్రకమ్. ౪౫౨
కచోరజాతీకైటర్య మాంసీ కంకోలముస్తకం,
రాస్నా కటుకరోహిణ్యౌ జీవంతీ కుష్ఠకం తథా. ౪౫౩
పృథక్కర్షమితానేతాం శ్చూర్ణయేత్ సమశర్కరాం,
ప్రాతఃకాలే త్విదం చూర్ణం జలేనోష్ణేన సేవయేత్. ౪౫౪
వాతక్షయే పైత్తికే చాప్యజాగోఘృతసంయుతం,
శ్లేష్మక్షయే క్షౌద్రయుక్తం నవనీతేన మేహకే. ౪౫౫
శిరోభ్రమణపిత్తార్తా గోక్షురేణ సమన్వితం,
క్షతక్షీణస్య దేహస్య విశేషబలవర్ధనమ్, ౪౫౬

మేదోరోగాతిమందాగ్ని కుక్షిశూలోదరాపహామ్,
అనుపానవిశేషేణ సర్వరోగహరం పరమ్. ౧౫౭

తా. పెన్నేరుగడ్డ పదిపలాలు, శొంఠి అయిదుపలాలు, పిప్పలి రెండున్నరపలము, మిరియాలు ఒకటింకాలుపలము, చాతుర్జాతం, (మనగా ఏలకులు, లవంగపట్ట ఆకుపత్రి, నాగకేసరాలు) లవంగములు, భారంగి, తాళిసపత్రి, కచోరములు, జాజికాయలు, కాయ ఫలము, జటామాంసి, కంకోలములు, తుంగముస్తలు, సన్నరాస్న, కటుకరోహిణి, జీవంతి, కోష్ఠ వీనిన్నియు కర్షప్రమాణములుగ చేర్చి చూర్ణించి యీచూర్ణమునకు సమముగ చక్కెరచేర్చి ప్రాతఃకాలమునందు వాతక్షయయందు ఉష్ణోదకముచే సేవించవలయును. పిత్తక్షయయందు మేకనెయ్యి లేక ఆవునెయ్యి వీనితో సేవించవలయును. శ్లేష్మక్షయ యందు తేనెతో సేవించవలయును. మేహరోగమునందు వెన్నతో సేవించవలయును. మరియు, శిరోభ్రమణపిత్తమునందు గోక్షురచూర్ణముతో సేవించవలయును. మరియు ఆయా అనుపానయుక్తముగ సేవించిన మేదోరోగము, అగ్నిమాంద్యము, కుక్షిశూల, ఉదరము వీనిని నశింపజేయుటయేగాక క్షతక్షీణదేహమునకు విశేషబలమును గలుగం జేయును.

## కర్పూరాదిచూర్ణము

కర్పూరచోచకంకోలజాతీఫలదళైస్సమైః,
లవంగమాంసీ మరిచ కృష్ణాశుంఠీక్రమోత్తరైః. ౧౫౮
చూర్ణం సితాసమం హృద్యం సదాహక్షయకాసజిత్,
వైవర్ణ్యపీనసశ్వాస చ్ఛర్దికంఠామయాపహామ్. ౧౫౯
ప్రయుక్తం చానుపానైర్వా భేషజద్వేషిణాం హితమ్,

తా. పచ్చకర్పూరము, దాల్చిన్ని, కంకోలములు, జాజికాయ, జాపత్రి వీనిని ప్రత్యేకముగ ౧ భాగము, లవగము ౧ భాగము, జటామాంసి ౨ భాగములు, మిరియాలు 3 భాగములు, పిప్పళ్ళు ౪ భాగములు, శొంఠి ౫ భాగములు వీనినన్నిటిని నేకముగ చూర్ణించి చూర్ణమునకు సమము చక్కెరచేర్చి సేవించిన దాహము, క్షయ, కాస, వైవర్ణ్యము, పీనస, ఉబ్బసము, వాంతి, కంఠరోగము హరించును. మఱియు ననుపానవిశేషములతో నిచ్చిన నౌషధద్వేషముగలవారికైనను సమస్తరోగములు హరించును.

## త్రికట్వాదిచూర్ణము

త్రికటు త్రిఫలైలాభిర్జాతీఫలలవంగకైః. ౧౬౦

నవభాగోన్మితైరేతైస్సమం తీక్ష్ణం మృతం భవేత్,
సంచూర్ణ్య లోడితం క్షౌద్రే నిత్యం యస్సేవతే నరః. ౪౬౧
కాసం శ్వాసం క్షయం మేహం పాండురోగం భగందరమ్,
జ్వరం మందాగ్నిం [illegible] గ్రహణీం జయేత్.

తా. శొంఠి, పిప్పలి, మిరియాలు, కరక, తాండ్ర, ఉసిరికలు, ఏలకులు, జాజికాయ, లవంగములు వీనిని సమభాగములుగ చూర్ణించి చూర్ణమునకు సమము ఉక్కుభస్మము వేసి కలిపి తేనెతో సేవించిన కాస, శ్వాస, క్షయ, మేహము, పాండురోగము, భగందరము, జ్వరము, మందాగ్ని, [illegible] గ్రహణి వీనినన్నిటిని నశింపజేయును.

## రాస్నాదిచూర్ణము

రాస్నా కర్పూరతాలీసభార్ఙ్గి [illegible] శిలాజితు,
త్రికటు త్రిఫలా [illegible] విడంగదహనాస్సమాః. ౪౬౩
చతుర్దశాయసో భాగాస్తచ్చూర్ణం మధుసర్పిషా,
లీఢం కాసజ్వరశ్వాసరాజయక్ష్మహరం తథా. ౪౬౪
బలవర్ణాగ్నిపుష్టీనాం వర్ధనం దోషనాశనమ్,

తా. సన్నరాస్న, పచ్చకర్పూరము, తాళిసపత్రి, మంజిష్ఠ, శిలాజితు, శొంఠి, పిప్పలి, మిరియాలు, కరక, తాండ్ర, ఉసిరికలు, తుంగముస్తెలు, వాయువిళంగములు, చిత్రమూలము వీనినన్నిటిని సమభాగములుగ చూర్ణించి వస్త్రఘాలితముచేసి చూర్ణమునకు సమము లోహభస్మమునుచేర్చి తేనె నెయ్యి వీనితో శక్త్యనుసారముగ సేవించిన దగ్గు, జ్వరము, ఉబ్బసము, రాజయక్ష్మ అనురోగములు నశింపజేయుటయేగాక బలము, కాంతి, అగ్నిదీప్తి వీనిని గలుగంజేయును.

## మార్కవాదిచూర్ణము

ద్వే పలే మార్కవస్యాపి ధాత్రీ తాప్యపునర్నవా. ౪౬౫
తుగాస్పృక్కాశాలి పర్ణీవాసాదుః స్పృక్కాం స్తథా,
సంచూర్ణ్యాథ పలం యోజ్యం త్రిగంధం మరిచానిచ. ౪౬౬
తాలీసమాగధం చైవ తదర్ధఞ్చ శిలాజితు,
శిలాభేదీం తదర్ధాఞ్చ సర్వం చైకత్ర మిశ్రయేత్. ౪౬౭
సమేన తిలచూర్ణేన శర్కరాంచ సమాంశతః,
భక్షయిత్వా పయఃపానం శస్యతే ఘృతసంయుతమ్. ౪౬౮

తేన క్షయో రాజయక్ష్మా కామిలాచ వినశ్యతి,
అర్శోశ్మరీ జయత్యేష బలవీర్యాదిదోభవేత్. ౪౭౯
శమయేచ్ఛ మహారోగాన్ముక్రాధ్యం కురుతే నరం,

తా. గుంటగలగరసమూలము, ఉసిరికవలుపు, స్వర్ణమాక్షికభస్మము, తెల్లగలిజేరు, శవటీరి, పేలాలపిండి, శాలిపర్ణి, అడ్డసరము, దూలగొండి వీనినన్నిటిని సమభాగములుగ వైచి చూర్ణించి వస్త్రఘాలితమొనర్చి దాల్చిన్ని, ఏలకులు, తమాలపత్రి, మిరియాలు, తాళిసపత్రి, పిప్పళ్ళు వీనినన్నిటిని ప్రత్యేకము ౧ భాగమువంతున చూర్ణించి పైచూర్ణమునకు అర్ధభాగముచేర్చి శిలాజితుభస్మము ½ భాగము, పాషాణభేది 1 భాగము వీనినన్నిటిని నేకముగజేర్చి పిదప వీనికన్నిటికి సమము తిలచూర్ణము, తిలచూర్ణమునకుసమము శర్కరయుచేర్చి నేతితో సేవించి పాలుద్రావిన రాజయక్ష్మ, కామిల, మూలవ్యాధి, అశ్మరీ, మహారోగములు వీనిని నశింపజేయుటయేగాక బలము, వీర్యము, శుక్రము వీనిని వృద్ధిపొందించును.

## జాతీఫలాదిచూర్ణము

జాతీఫలం విడంగాని చిత్రకం తగరం తిలాః. ౪౮౦
తాళీసం చందనం శుంఠీలవంగముపకుంచికా,
కర్పూరశ్చా భయా ధాత్రీ మరిచం పిప్పలీతుగా. ౪౮౧
ఏషామక్షసమాభాగాశ్చాతుర్జాతకసంయుతాః,
పలాని సప్తభంగాయాః సితాసర్వసమామతా. ౪౮౨
చూర్ణమేతత్క్షయం కాసం శ్వాసం చ గ్రహణీగదమ్,
అరోచకం ప్రతిశ్యాయం తథా చానలమందతామ్. ౪౮౩
ఏతాన్రోగాన్నిహంత్యేవ వృక్షానింద్రాశనిర్యథా,

తా. జాజికాయలు, వాయువిళంగములు, చిత్రమూలము, గ్రంధితగరము, తిలలు, తాళీసపత్రి, చందనము, శొంఠి, లవంగములు, చిన్నఏలకులు, కర్పూరము, కరక్కాయ, ఉసిరికవలుపు, మిరియాలు, పిప్పళ్ళు, శవటీరి వీనినన్నిటిని ప్రత్యేకము అక్షప్రమాణము ఏలకులు, లవంగాలు, ఆకుపత్రి, నాగకేసరములు ఇవిప్రత్యేకము ౧ పలము, గంజాయి ౭ పలములు వీనినన్నిటిని జేర్చి చూర్ణించి చూర్ణమునకు సమముగ చక్కెరచేర్చి సేవించిన క్షయ, దగ్గు, ఉబ్బసము, సంగ్రహణి, అరుచి, పీనస, అగ్నిమాంద్యము వీనినన్నిటిని పిడుగు వృక్షముల నశింపజేయు చందంబున నశింపజేయును.

## క్షయలకు అశ్వగంధబలాలాక్షాదితైలము

అశ్వగంధాం బలాం లాక్షాం ప్రస్థం ప్రస్థం పృథక్పృథక్. ౪౭౪
జలద్రోణే విపక్తవ్యం చతుర్భాగావశేషితమ్,
తైలం త్రిమానకం దద్యాత్తైలాన్మస్తు చతుర్గుణమ్. ౪౭౫
అశ్వగంధాబలారాస్నా [illegible]తిముస్తాబ్దచందనమ్,
నిశాతిక్తాశతాహ్వాచ లాక్షా మూర్వాసమూలకా. ౪౭౬
సురదారుస్సమంజిష్ఠా మధుకోశీరశారిబాః,
భార్గీపుష్కరమూలంచ సరళా గ్రంధికం తథా. ౪౭౭
కర్షభాగాని సర్వాణి కల్కీకృత్యనిధాపయేత్,
తైలశేషం పచేద్వహ్నౌ సాంగశీతం సముద్ధరేత్. ౪౭౮
సర్వం జ్వరగణం హంతి శోషంచ పరిబృంహితం,
కాసశ్వాసహరం చైవ సర్వధాతు వివర్ధనమ్. ౪౭౯
క్షతఘాతహరంచైవ గ్రహాపస్మారదాహనుత్,
ఏతదభ్యంజనే శ్రేష్ఠం క్షయవ్యాధిహరం పరమ్. ౪౮౦
అశ్వగంధాబలాలాక్షా తైలం విశ్వహితప్పరం,

తా. పెన్నేరుగడ్డ ౧౬ పలములు, చిట్టాముట్టివేరు ౧౬ పలములు, లక్క ౧౬ పలములు ఈ ద్రవ్యములయందు ఒకద్రోణమునీళ్లుబోసి ౪ గోభాగము మిగులనటుల కాచి వడియబోసి ఆకషాయమునందు ౩ మానికెలనూనె, ౧౨ మానికెలు పెరుగుమీది నీళ్ళుచేర్చి, పెన్నేరుగడ్డ, చిట్టాముట్టివేళ్ళు, రాస్న, రేణుకలు చెంగల్వకోష్ఠు, తుంగముస్తెలు, శ్రీగంధకము, పసుపు, కటుకరోహిణి, సదాప, లక్క, చాగ, ముల్లంగి, దేవదారు, మంజిష్ఠ, అతిమధురము, వట్టివేళ్ళు, సుగంధపాల, గంటుభారంగి, పుష్కరమూలము, సరళదారు, పిప్పలిమూలము వీనినన్నిటిని ఒక్కొకకర్షముఎత్తు చూర్ణించి కలిపి తైలపాకముగవండి అభ్యంజనముచేసికొనిన సర్వజ్వరములు, మిక్కుటమగు వాపు, కాసశ్వాసలు, క్షతఘాతము, గ్రహాపస్మారము, దాహము వీనిని నశింపజేయుటయే గాక, క్షయ వ్యాధిని హరించుటయందు మిక్కిలి యుత్తమముగనుండును. మరియు ధాతువృద్ధిని గలుగజేయును.

## లాక్షాదితైలము

లాక్షాం [illegible]పలాం జలద్రోణే విపాచయేత్. ౪౮౧

యావద్భవేద్వహ్నినాతు జలం పాదావశేషితం,
మండం చతుర్గుణం దత్వా తైల ప్రస్థం విపాచయేత్. ౪౮౨
కాన్తి కుష్ఠా నిశాదారుహ్వ్యాశ్వగంధాబ్ధిచందనం,
రాస్నాచ రోహిణీమూర్వా మూలకంచ శతావరీ, ౪౮౩
బలాఖ్యాయష్టిభిస్తైలం సిద్ధం లాక్షాదికం స్మృతం,
సర్వజ్వరహరం ప్రోక్తం విశేషాత్క్షయనాశకమ్. ౪౮౪

తా. లక్క ౧౩ పలములు నలియగొట్టి ౧ ద్రోణము నీళ్లయందువైచి ౪ వ భాగము మిగులునటుల కాచి పెరుగుమీదనీళ్ళు, నాలుగురెట్లు నూనె ౧ ప్రస్థముపోసి రేణుకలు, చెంగల్వకోష్ఠు, పసపు, దేవదారు, పెన్నేరుగడ్డలు, తుంగముస్తలు, శ్రీగంధము, రాస్న, కటుకరోహిణి, చాగవేళ్ళు, ముల్లంగి, చల్లపిల్లిగడ్డలు, పేరాముట్టివేళ్లు, అతిమధురము వీనినన్నిటిని సమముగా చూర్ణించి ౧౪ కర్షముల చూర్ణముచేర్చి తైలపక్వముగవండి అభ్యంజనముచేసికొనిన సర్వజ్వరములు క్షయలు వీనిని నశింపజేయును. ఇది లాక్షాతైలము.

### క్షీర తైలము

క్షీరే చతుర్గుణే తైలం ద్విప్రస్థం చ తిలోద్భవం,
శతశః పాచితం యష్టి పలకల్కేన యత్నతః. ౪౮౫
పాననస్యాదిభిర్యక్ష్మహరమామయపాండుజిత్,
ఊర్ధ్వజత్రురుజోన్మాదర క్తపిత్తవిసర్పనుత్. ౪౮౬

తా. ౫౧౨ తులముల క్షీరము, ౧౨౮ తులముల నువ్వులనూనె, ౪ తులములు యష్టిమధుకము వీనిని చేర్చి తైలపక్వముగ నూరుసారులు వండిన క్షీరతైల మనంబడును. మరియు నిది పానము, నస్యము ఇవిమొదలగునవిచేసిన రాజయక్ష్మపాండురోగము, ఊర్ధ్వజత్రురోగము, ఉన్మాదము, రక్తపిత్తము, విసర్పి వీనిని నశింపంజేయును.

### చందనాది తైలము

చందనాంబునఖైశ్యామ్యం యష్ట్యాశ్చ శైలేయపద్మకం,
మంజిష్ఠాసరళం దారుసేవ్యైలాపూతికేసరమ్. ౪౮౭
హరిద్రాశారిబాతిక్తా లవంగాగరుకుంకుమం,
త్వగ్రేణు నలికాభిశ్చైషాం తైలం మస్తు చతుర్గుణమ్. ౪౮౮
లాక్షారసం సమం సిద్ధం గ్రహఘ్నం బలవర్ధనం,
అపస్మారజ్వరోన్మాదకృత్యాలక్ష్మీవినాశనమ్. ౪౮౯

ఆయుఃపుష్టికరం చైవ వశీకరణముత్తమం,
విశేషాత్క్షయరోగఘ్నం రక్తపిత్తహరం పరమ్. ౪౯౦

తా. రక్తచందనము, కురువేరు, నఖము నెదురుగ్రంధ్యము, మంచిగంధపుచూర్ణము, యష్టిమధుకము, శిలాజిత్తు, తామరతూడులు, మంజిష్ట, సరళము, దేవదారు, వట్టివేరు, జవ్వాజి, పసపు, సుగంధపాల, కటుకరోహిణి, లవంగములు, అగరు, కుంకుమపువ్వు, దాల్చిన్ని, రేణుకలు వీని నన్నిటిని సమముగా చూర్ణించి వానికి ౪ రెట్లు తిలతైలము, తైలమునకు నాలుగింతలు పెరుగుమీగడతేట వీనియందు పైజెప్పంబడిన వస్తువులను జేర్చి తైలపక్వముగ కాచఁబడిన చందనాదితైల మనఁబడును. ఇది గ్రహపీడ, అపస్మారము, జ్వరము, ఉన్మాదము, ప్రయోగము కృత్యా, అలక్ష్మి, మిక్కుటమగు క్షయ, రక్తపిత్తము వీనిని పోగొట్టుటయేగాక, బలము, ఆయువు, పుష్టి, వశీకరము వీనిని గలుగంజేయును.

## రసధాతువృద్ధిచికిత్స

గుడూచీ శృంగబేరైశ్చ యవానాం క్వథితం జలం,
మరిచైః క్వథితం దుగ్ధం పానే రాత్రౌ ప్రశస్యతే. ౪౯౧
రసస్య తేన వృద్ధిస్యాత్క్షయః శీఘ్రం విముంచతి,

తా. తిప్పతీగ, అల్లము, యవలు వీనిని కషాయముబెట్టి పుచ్చుకొనినను లేక మిరియాలచూర్ణమునువైచి కాచినపాలను రాత్రియందు పుచ్చుకొనినను శీఘ్రముగ క్షయము నివర్తించుటయేగాక రసధాతువృద్ధియును గలుగును.

## క్షయులకు పథ్యములు

దోషాధికస్య బలినో మృదుశుద్ధిరగ్రే
గోధూమముద్గచణకానవశాలయశ్చ,
ఛాగానిమాంస నవనీతపయోఘృతాని
క్రవ్యాదమాంసమపి జాంగలజారసాశ్చ. ౪౯౨
మార్తండచంద్రకిరణైః ప్రతిశోషితాని
తేజాంసి పక్వఫలలాని సుచూర్ణితాని,
రాగాశ్చ షాడబయుతా స్త్వథవేసవారో
బహ్వాశ్చశాంకకిరణామధురోరసశ్చ. ౪౯౩
పక్వాని మోచపనసామ్రఫలాని ధాత్రీ
ఖర్జూరపౌష్కరసమూషకనాళికేరం,

శోభాంజనం వకుళకం నవతాలసస్య
ద్రాక్షాఫలానిచ భిషక్షుభృశంచ దద్యాత్. ౪౯౪

సింహాస్యపత్రమపి గోమహిషీఘృతంచ
ఛాగా శ్రయణ హితవతికపూత్ర లేపః,
షండి శాశిఖరిణీ ప[illegible]
కర్పూరకం మృగమదః శీతచందనంచ. ౪౯౫

వ్యాభ్యం జనాని సుగంధ్యను లేపనాని
స్థానాసనానిరుచి గాణ్య వగాహనాని;
హర్మ్యం ప్రజః స్మరః థామృదుగంధవాహాః
శీతాని లాస్యమపి చంద్రరుచోవిపంచీ. ౪౯౬

సందర్శనం మృగదృశామపి హేమపూర్ణ
ముక్తామణి ప్రచురభూషణధారణంచ,
హోమః ప్రదానమమరద్విజపూజనాని
దివ్యానుపానమపి పథ్యగణః క్షయార్తే. ౪౯౭

తా. దోషాధికక్షయరోగికి బలముగలిగియుండిన ప్రథమతః మృదువుగ విరేచనాదులతో శుద్ధిచేయవలయును పిదప గోధుమలు, పెసలు, శనగలు, పాతబియ్యము, మేకమాంసము, వెన్న, పాలు, నెయ్యి, మాంసముదినుజంతువులమాంసము, అడవిలోనుండు జంతువులమాంసరసము, సూర్యచంద్రకిరణములచే పక్వముచేయబడిన లేహ్యము, పక్వముచేసిన మాంసపుటుసకలు, రాగములు పాడెబలములు, వేసవారము, శశాంకకిరణములను భక్ష్యములు, మధురరసము అరటి, పనస, మామిడి, ఉసిరిక, ఖర్జూరము వీనిపండ్లు, పుష్కరమూలము, పేరీతపండ్లు, టెంకాయ, మునగకాడలు, వకుళపుష్పములు, లేత తాటితీగలు, పచ్చిద్రాక్ష, అడ్డసరముఆకు, ఆవు లేక యెనుము వీనినెయ్యి, మేకలమంద కట్టునివాసము, మేకలదగ్గరనుండుట, మేకపంచితమును శరీరమునకు లేపనముజేసికొనుట, ఖండశర్కర, శిఖరిణి, మద్యము, రసాలయనుపానీయము, పచ్చకర్పూరము, కస్తూరి శ్రీగంధము, శరీరమునకు సుగంధతైలాభ్యంగనము, మంచివాసనగలమెయిపూతలు, ఉత్తమ సుందరమనోహరమైనట్టి స్థానాసనములు, అవగాహనస్నానము, మేడలయందు నివసించుట, సుగంధపుష్పమాలికలు, మన్మథోద్దీపకములగు కథలువినుట, మృదుశీతముగునట్టిగాలి, వేశ్యల నాట్యము, వెన్నెల, వీణావాద్యము, స్త్రీలదర్శనము, సువర్ణముక్తాద్యలంకారములు, మరియు హోమము, దానము, బ్రాహ్మణపూజ, ఉత్తమఅనుపానములు ఇవిక్షయరోగులకు పథ్యము లని తెలియంగవలయును.

### క్షయలకు అపథ్యములు

విరేచనం వేగవిధారణంచ శ్రమశ్చ సుస్వేదనమంజనంచ,
ప్రజాగరస్సాహసకర్మసేవా రూక్షంచ పానం విషమాశనంచ.
తాంబూలకాలింగకలింగమాంసం రసోనవంశాంకురరామఠాని,
అమ్లాని తిక్తాని కషాయకాణి కటూనిసర్వాణివ పత్రశాకమ్.
క్షారాన్విరుద్ధాధ్యశనాని బింబీ రోట్టూటకం చాపి విదాహిసర్వం,
కటిల్లకం కృష్ణమృగామిషం చ వివర్జయేత్వంతతమప్రమత్తః. ౧౨౦

తా. తీక్ష్ణవిరేచనము, మలమూత్రాదివేగధారణము, శ్రమ, స్వేదనము, అంజనము జాగరణ, సాహసకర్మ, రూక్షాన్నము, రూక్షపానము, విషమాశనము, విడెము, కరుబూజా, ఊరపిచ్చికమాంసము, వెల్లుల్లి, వెదురుమొలకలు, ఇంగువ, పులుసు, కారము, వగరు, చేదు యిట్టిరసములు, ఆకుకూరలు, క్షారము, విరుద్ధాన్నము, అత్యశనము, దొండకాయ, దోసకాయ, దాహకరపదార్థములు, కాకరకాయ, నల్లలేడిమాంసము వీనినన్నిటిని క్షయరోగి వర్జింపవలయును.

వైద్యచింతామణౌ క్షయప్రకరణం నామ పంచమోవిలాసః.

# పాండుప్రకరణము

శ్లో. అచ్ఛస్ఫటికసంకాశమిచ్ఛతాం మోక్షదాయకం,
స్వేచ్ఛ మనసీ కృత్వేశమిచ్ఛాపూర్తికరం సతామ్. ౧
పాండురోగం మహాఘోరం సనిదానచికిత్సితం,
వక్ష్యామి చ ప్రపంచేన భిషజాం హితకారకమ్. ౨

తా. తెల్లనిస్ఫటికమువంటి దేహచ్ఛాయకలిగి, కోరినవారికి మోక్షమిచ్చువాడై, సత్పురుషులకోర్కెలను పూర్తిచేయు నీశ్వరుని మనసునందిడికొని మహాఘోరమైన పాండురోగమును నిదానచికిత్సలతోగూడ విస్తరించి వైద్యులహితముకొఱకు వివరింపుచున్నాను.

### పాండురోగ కర్మవిపాకము

దేవద్విజద్రవ్యహారీ పాండురోగీ భవేన్నరః,
కృచ్ఛ్రాతికృచ్ఛ్రౌ కుర్యాచ్చ చాంద్రాయణమతంద్రితః. ౩
కుర్యాత్కూష్మాండహోమంచ స్వర్ణచంద్రేణవాసకృత్,
బ్రాహ్మణేభ్యో యథాశక్తి దద్యాత్ పాండునివృత్తయే. ౪

తా. దేవబ్రాహ్మణద్రవ్యమును అపహరించినవాడు పాండురోగియగును.అట్టివాడు కృచ్ఛ్రము, అతికృచ్ఛ్రము, చాంద్రాయణము ఈప్రాయశ్చిత్తములం జేసికొని పిదప కూశ్మాండహోమముచేసి బంగారముతో నిర్మింపబడిన చంద్రబింబము వస్త్రము వీనిని యథాశక్తి దక్షిణపూర్వకముగ బ్రాహ్మణునికి దానంబొసంగిన పాండురోగము నివర్తించును.

## శిరోరోగసహిత పాండురోగకర్మవిపాకము

యోగ్నిష్టోమాదికర్మాణి ప్రక్రమ్య న సమాపయేత్,
సపాండురోగీ భవతి శిరోవేదనవాం స్తథా. ౫
కృచ్ఛ్రాతి కృచ్ఛ్రే కుర్యాచ్చ చాంద్రాయణమతం ద్రితః,
శతంచ భోజయేద్విప్రాన్మృష్టాన్నేన యథేప్సితమ్. ౬

తా. ఎవడు అగ్నిష్టోమాదికర్మములను ఆరంభించి సమాప్తి జెందించడో అట్టివానికి కపాలశూలయుక్తముగ పాండురోగము జనించును. అట్టివాడు కృచ్ఛ్రము, అతికృచ్ఛ్రము చాంద్రాయణములనెడు ప్రాయశ్చిత్తములంజేసికొని నూరుగురు బ్రాహ్మణులకు ఇష్టాన్న భోజనంబిడిన శిరోవేదనాసహితపాండురోగము నివర్తించును.

## పాండురోగభేదములు

పాండురోగాస్స్మృతాః పంచ వాతపిత్తకఫైస్త్రయః,
చతుర్థస్సన్నిపాతేన పంచమో భక్షణాన్మృదః. ౭

తా. వాతము, పిత్తము, కఫము, సన్నిపాతము, మృద్భక్షణము ఈఅయిదుకారణములవలన అయిదువిధంబులగు పాండురోగములు జనించును.

## నిదానపూర్వకసంప్రాప్తి

వ్యవాయమమ్లం లవణాని మద్యం మృదం దివా స్వప్నమతీవతీక్ష్ణం,
నిషేవమాణస్యవిదూష్యరక్తంకుర్వంతిదోషాస్త్వచిపాండుభావమ్.

తా. మైథునము, పులుసు, ఉప్పు, రసములుకలవస్తువులు, మద్యము, మృత్తిక, దివానిద్ర, అతితీక్ష్ణద్రవ్యము వీనిని మిగులసేవించిన, వాతాదిదోషములు,రక్తమును జెరచి పాండురోగమును గలుగంజేయును.

## పాండురోగ పూర్వరూపము

త్వక్‌స్ఫోటనిష్ఠీవనగాత్రసాదో మృద్భక్షణప్రేక్షణ కూటశోథాః,
విణ్మూత్ర పీతత్వమథావిపాకే భవిష్యతస్తస్య పురస్సరాణి. ౮

తా. చర్మముపగులుట, నోటియందు చొంగకారుట, శరీరము కృశించుట, మట్టిని దినుట, కనుపాపలయందు సూక్ష్మముగవాపు, మలమూత్రములు పసుపువర్ణముగనుండుట,

అజీర్ణముగలుగుట ఇట్టిలక్షణములు పాండురోగమునకు పూర్వస్వరూపములని యెరుంగ వలయును.

### వాతపాండులక్షణము

త్వఙ్మూత్రనయనాదీనాం రూక్షకృష్ణారుణాభతా,
వాతపాండ్వామయే కంపతోదానాహభ్రమాదయః. ౧౦

తా. చర్మము, మూత్రము, కన్నులు ఇవిమొదలగువానియందు రూక్షత, కృష్ణవర్ణము లేక అరుణవర్ణము, వణకు, పోట్లు, కడుపుబ్బరము, భ్రమ ఇవిమొదలగు లక్షణములుగలది వాతపాండువని యెరుంగవలయును.

### పిత్తపాండులక్షణము

పీతమూత్రశకృన్నేత్రో దాహతృష్ణాజ్వరాన్వితః,
భిన్నవిట్కోఽతిపీతాభః పిత్తపాండ్వామయీ నరః. ౧౧

తా. మూత్రము మలము నేత్రములు ఇవి పచ్చగనుండుట, శరీరసంతాపము దప్పి, జ్వరము; మలము పలచనగ వెడలుట, శరీరము మిగుల పసపుచాయగలిగియుండుట ఇట్టిలక్షములుగలది పిత్తపాండువని తెలియవలయును.

### కఫపాండులక్షణము

కఫప్రసేకశ్వయథు తంద్రాలస్యాతిగౌరవైః,
పాండురోగీ కఫాచ్ఛుక్లైస్త్వఙ్మూత్రనయనాననైః. ౧౨

తా. నోటివలన కఫస్రావము, వాపు, తంద్ర, ఆలస్యము, శరీరమునందుబరువు, చర్మము, మూత్రము, నేత్రము, ముఖము ఇవి తెలుపుబారియుండుట ఇట్టిలక్షణములు గలది కఫపాండువయని యెరుంగవలయును.

### సన్నిపాతపాండునిదానలక్షణము

సర్వాన్నసేవనాత్సర్వే దుష్టా దోషాస్త్రిదోషజం,
లింగైః కుర్వన్తి దోషాణాం పాండురోగం సుదారుణమ్. ౧౩

తా. నానావిధములుగ అపథ్యఅన్నభక్షణముచేయునట్టి మనుజుని శరీరమునందు వాతాదిదోషములు కుపితములై పూర్వోక్తవాతాదికముల సర్వలక్షణములతో గూడియుండెడి అతిభయంకరమగు త్రిదోషజన్యపాండురోగమును జనింపజేయును.

### అసాధ్యపాండులక్షణము

శూనాక్షికూటగండభ్రూశ్శూనపన్నాభిమేహనః,
కృమికోష్ఠోఽతిసార్యేత్తమలంచాస్రుక్కఫాన్వితమ్. ౧౪

పాండురోగిణవాసిద్ధ్యేన్నితిజఝటభాషితం,
అన్యేష్వృత్పాండురోగిషు నసిద్ధ్యేంతి మేనిరే. ౧౫
పాండురోగశ్చిరోత్పన్నః ఖరీభూతో నసిధ్యతి,
కాలప్రకర్షాచ్ఛూనాంగో యో వా పీతాని పశ్యతి. ౧౬
బద్ధాల్పవిట్సహరితం సకఫం యోఽతిసార్యతే,
దీనశ్శ్వేతాతిదిగ్ధాంగశ్ఛర్దిమూర్ఛాతృడర్దితః. ౧౭
పాండురోగీ న జీవేత్తు యత్నేనాపి చికిత్సితః,

తా. కనుపొట్టలు దవడలు కనుబొమలు పాదములు బొడ్డు శిశ్నము వీనియందు వాపు, మరియు, కోష్ఠమునందు క్రిములుపుట్టుట, రక్తకఫయుక్తముగ మలముజారుట ఇట్టిలక్షణములు జజ్జటమతమునందు సర్వపాండువులయందు జనించినను, మరియు, ఇతర ఆచార్యులమతమునందు మృద్భక్షణజన్యపాండురోగమునందు జనించినను లేక పాండు రోగము బహుదినములనుండి ఆశ్రయించి దృఢముగనుండినను అట్టిరోగి జీవించడు. మరియు పాండుచాలాకాలము ఆశ్రయించియుండుటవలన శరీరమునందువాపు సమస్తపదార్థములు పచ్చగ గనపడుట, బద్ధముగ అల్పముగ పచ్చగ కఫయుక్తముగ మలమువెడలుట, దైన్యము శరీరము మిక్కిలి తెల్లగనుండుట, వాంతి, మూర్ఛ దప్పి ఇట్టిలక్షణములు గలిగి యుండినను యాపాండురోగి జీవించడు.

సనాస్త్యస్సృక్క్షయాద్యస్య దేహశ్శ్వేతత్వమాప్నుయాత్. ౧౮
పాండుదంతనఖోయస్తు పాండునేత్రశ్చ యో భవేత్,
పాండుసంఘాతదర్శీ చ పాండురోగీ వినశ్యతి. ౧౯

తా. రక్తక్షయమగుటవలన శరీరము మిక్కిలి తెపులు బారియుండువాడును దంతములు గోళ్లు నేత్రములు ఇవి తెల్లగనుండువాడును, సమస్తవస్తువులు తెలుపుగనగుపడు వాడును నగు పాండురోగి జీవించడు.

అంతేషు శూనం పరిహీనమధ్యం మ్లానం తథాంతేషుచ మధ్యశూనం,
గుదేచ శేఫస్యథముష్కయోశ్చ శూనం ప్రతామ్యస్తమసంజ్ఞకల్పం.
వివర్జయేత్పాండుకినం యశోర్థీ తథాతిసారజ్వరపీడితంచ,

తా. రోగికి శరీరమధ్యభాగమునందు వాపుజనించక కాళ్లు చేతులయందుమాత్రము వాపుజనించినను లేక కాళ్లుచేతులయందు వాపులేకనే మధ్యప్రదేశమునందు వాపు జనించినను లేక గుదము శిశ్నము, వృషణములు, వీనియందు వాపుకలిగి మిక్కిలి బడలిక, తెలివి

లేకుండుట ఇవికలిగినను అతిసారము, జ్వరము వీనివలన పీడింపబడినను అట్టిపాండురోగిని కీర్తినిగోరినవైద్యుడు విడువవలెను.

## మృద్భక్షణజనితపాండురోగసంప్రాప్తి

మృత్తికాదనశీలస్య కుప్యత్యన్యతమో మలః. ౨౧
కషాయా మారుతం పిత్తమూషరా మధురాకఫమ్,
కోపయేన్మృద్రసాదీంశ్చ రౌక్ష్యాద్భుక్తంచ రూక్షయేత్. ౨౨
పూరయత్యవిపక్వైవ స్రోతాంసి నిరుణద్ధ్యపి,
ఇంద్రియాణాం బలం హత్వా తేజో వీర్యౌజసీ తథా. ౨౩
పాండురోగం కరోత్యాశు బలవర్ణాగ్నినాశనమ్,

తా. మృత్తికాభక్షణచేయువానిశరీరమునందు వాతాదికములలో ఏదో నొక దోషము కుపితమగును. ఎటులనగా, వగరుగనుండు మృత్తికాభక్షణమువలన వాయువు, క్షారమృత్తికాభక్షణమువలన పిత్తము, మధురమగు మృత్తికాభక్షణమువలన కఫము కుపితమగును. మరియు, నామృత్తికరసాదిసప్తధాతువులను దోషయుక్తములుగజేసి తనరూక్షస్వభావమువలన రక్తమును విశేషముగ రూక్షముగజేసి తాను పక్వముకాకనే నాడీమార్గములను అడ్డగించి ఇంద్రియములకు దౌర్బల్యమునుగలుగంజేసి తేజస్సును, వీర్యమును, ఓజస్సు, బలము, కాంతి, అగ్నిదీప్తి వీనిని నశింపజేసి మృద్భక్షణపాండురోగమును గలుగంజేయును.

నాసికాస్రుతరక్తశ్చ మేహపాండుమయాతురః, ౨౪
సద్యో విముంచతి ప్రాణం సత్యమేవ న సంశయః,

తా. మేహము, పాండువు ఇవిగలమనుజునికి ముక్కుయందు రక్తముస్రవించిన యారోగి, సద్యస్కాలముననే ప్రాణమును త్యజించునని యెఱుంగవలయును.

నయనధవళకాంతిస్వేదనం దేహజాడ్యం. ౨౫
శ్వయథువమనమాంద్యాన్యంగశోషాతిసారౌ,
అరుచిజఘనశోఫా కాసనిద్రాతిపిత్తం. ౨౬
భ్రమణసదనదాహాష్టోడశాసాధ్యపాండౌ

తా. నేత్రములు తెల్లగనుండుట, చెమటపట్టుట, శరీరమునందుజాడ్యము, శరీరమువాపు, వమనము, మాంద్యము, శరీరమునందు శోఫ, అతిసారము, అరుచి, కటిపురోభాగమునందువాపు, దగ్గు, నిదుర, మిగులపైత్యము, శరీరముత్రిప్పుట, అలసట, మిగులదాహము ఈపదునారులక్షణములచే నసాధ్య పాండురోగమని యెఱుంగవలయును.

నయనధవళకాంతిస్స్వేదనం దేహజాడ్యమ్. ౨౭
పవనపదకరోష స్త్వంగశోఫ స్తథైవ,
అరుచిరనలమాంద్యం శ్లేష్మ నిద్రాతియుక్తిః. ౨౮
భ్రమణమతివిదాహో ద్వాదశాసాధ్యపాండౌ,

తా. నేత్రములు తెల్లగనుండుట, చెమటపట్టుట, శరీరమునందు జాడ్యములుగలుగుట, శరీరము వాతముచే పూరించియుండుట, కాళ్ళుచేతులయందువుంట, శరీరము వాచుట, అరుచి, అగ్నిమాంద్యము, కఫముపడుట, నిద్ర, భ్రమ, ఇవికలుగుట శరీరము మిగుల మంటగలిగియుండుట ఇట్టి పన్నెండు లక్షణములుగలది అసాధ్యపాండురోగమని తెలిసికొనవలయును.

పాండువులకు పునర్నవాదికషాయములు

పునర్నవా నింబపటోలశుంఠీ తిక్తామృతాదార్వ్యభయాకషాయః.
సర్వాంగశోఫో దరకాసశూలశ్వాసాపహః పాండుగదం నిహన్తి,

తా. తెల్లగలిజేరువేళ్లు. వేపయాకులు, చేదుపొట్ల, శొంఠి, కటుకరోహిణి, తిప్పతీగ, మానిపసపు, కరక్కాయ వీనిని సమముగ చేర్చి కషాయముబెట్టి యిచ్చిన సర్వాంగశోఫ, ఉదరము, కాస, శూల, శ్వాస, పాండువు వీనిని నివర్తింపజేయును.

చించలోహాశకలేన వా శృతం తక్రలేన సహ తింత్రిణీదలైః.
సిద్ధమంబుదరసం వినాశయేచ్ఛ్వయ్కుపాండుగదశోఫకామిలాః,

తా. ఉక్కుతునకలు, చింతాకు వీనిని కషాయముబెట్టిగాని లేక పాతచిట్టెము, చింతాకు వీనిని కషాయముబెట్టిగాని సేవించిన శుష్కపాండువు, వాపు, కామిల ఇవి నివర్తించును.

వర్షాభూకుండలీవహ్ని శుంఠీహైమవతీస్నుహీః. ౩౧
గోమూత్రేణ పచేత్క్వాథశ్శోథపాండువినాశకః,

తా. గలిజేరువేళ్ళు, తెల్లఉప్పిఆకు, చిత్రమూలము, శొంఠి, కరక్కాయ, జెముడువేళ్ళు వీనిని సమముగ గోమూత్రమునందువైచి కషాయముబెట్టియిచ్చిన వాపుతోయుక్తమగు పాండువు నివర్తించును.

అశ్వత్థవల్కలం శుంఠీం మండూరంచ పునర్నవామ్. ౩౨
ఛాగమూత్రే పచేత్క్వాథశ్శోఫపాండుజ్వరాపహః,

తా. రావిచెక్క, శొంఠి, పాతచిట్టెము, తెల్లగలిజేరువేరు వీనిని సమముగ మేకపంచితమున కషాయముకాచియిచ్చిన వాపుతోయుక్తమగు పాండువు నివర్తించును.

### కఫపాండువునకు దశమూలాదికషాయము

ద్విపంచ మూలీక్వథితం సబిశ్వాం కఫాన్వితే పాండుగదే పిబేచ్చ. ౩౩
జ్వరేతిసారే శ్వయథౌ గ్రహణ్యాం కాసేఽరుచౌ కంఠహృదామయేషు,

తా. *దశమూలములు, శొంఠి వీనిని కషాయముబెట్టి పుచ్చుకొనిన కఫయుక్తమగు పాండురోగము, జ్వరము, అతిసారము, వాపు, గ్రహణి, దగ్గు, అరుచి, కంఠరోగము, హృద్రోగము వీనిని నశింపంజేయును.

### ఫలత్రికాదికషాయము

ఫలత్రికాఽమృతా వాసా తిక్తా భూనిమ్బనింబజః. ౩౪
క్వాథః క్షౌద్రయుతో హన్యాత్పాండురోగం సకామలం,

తా. కరక, తాడి, ఉసిరికెలు, తిప్పతీగె, అడ్డసరము, కటుకరోహిణి, నేలవేము, వేపయీనెలు వీనిని సమముగ కషాయముబెట్టి తేనెచేర్చి పుచ్చుకొనిన కామిలాసహిత పాండురోగము నివర్తించును.

### వాసాదికషాయము

వాసాఽమృతా నింబకిరాతకట్వీకషాయకోయం సమధుర్నిపీతః. ౩౫
సకామలం పాండుమథాస్రపిత్తం హన్యాద్హలీమంచ కఫామయాంశ్చ,

తా. అడ్డసరము, తిప్పతీగె, వేపయీనెలు, నేలవేము, కటుకరోహిణి వీనిని కషాయముబెట్టి తేనెచేర్చి పుచ్చుకొనిన కామిల, పాండురోగము, రక్తపిత్తము, హలీమకము, కఫాదిరోగములు వీనినన్నిటిని నివర్తింపంజేయును.

### కేసరాదికషాయ భావితమృత్తు

నాగకేసరయష్ట్యాహ్వ పిప్పలీ సురసాహ్వయైః. ౩౬
మృద్వేషణాయతల్లాల్యై పితరేద్భావితాం మృదం,

తా. నాగకేసరములు, యష్టిమధుకము, పిప్పళ్ళు, తులసి వీనిని కషాయముబెట్టి ఆకషాయముచే భావనజేసిన మృత్తును భక్షించిన పాండురోగమునకు కారణంబగు మృద్భక్షణేచ్ఛ నివర్తించును.

### పాండుమదేభసింహసూతము

రసగంధవరౌ చ తామ్రశంఖౌ విషవంగాభ్రకకాన్తతీక్ష్ణముండః.
అథ హింగుళటంకణే సమాంశాన్యఖిలాత్తు త్రిగుణం పురాణకిట్టం,

---

* మారేడు, నెల్లి, దుందిలము, గుమ్మడిటేకు, కలిగొట్టు, కోలపొన్న, మయ్యాకుపొన్న, పెద్దములక, వాకుడు, చిరిపల్లేరు.

పశుమూత్రవిశోధితం తు భృష్ట్వా త్రిఫలా భృంగరసార్ద్రికోశ్నపీరైః,
సువిమర్ద్య వరామృతాలివాసాస్వరసైరష్టగుణే పునర్నవోత్థే,
పృథగ నిష్పిష్య ఘనం యథావిహాస్యం ఘుటికా గుంజనిభానుపానైః 39
జ్వరపాండు తృషాస్రపిత్తగుల్మ క్షయకాసస్వర వహ్నిసాదమూర్ఛాః,
పవనాదిసమస్తరాష్ట్రరోగాన్నశయేత్ పిత్తరుజం కషాయయంచ. 40
బహునా కిమసౌ యథార్థనామా సకల వ్యాధిహరో మదేభసింహః,

తా. రసము, గంధకము, తామ్రభస్మము, శంఖభస్మము, నాభి, వంగభస్మము, అభ్రకభస్మము, కాంతభస్మము, ఉక్కుభస్మము, అయోభస్మము, ఇంగిలీకము, వెలిగారము వీనిని సమభాగములుగ చేర్చి వీనికన్నిటికి మూడింతలు గోమూత్రముతోను త్రిఫలకషాయముతోను గుంటగలగరరసము అల్లపు రసముతోను వేచి శుద్ధిచేసిన మండూరమును చేర్చి పిదప త్రిఫలములు, తిప్పతీగ, కదంబపట్ట వీనియొక్క కషాయములచే భావన జేసి పిదప ఔషధమున కెనిమిదిరెట్లు తెల్లగలిజేరురసముపోసి గట్టిపడునటుల పచనముచేసి గుంజాప్రమాణము మాత్రలుచేసి రోగఘ్నానుపానముచే సేవించిన జ్వరము, పాండువు, తృష, రక్తపిత్తము, గుల్మ క్షయ, కాస, స్వరభంగము, అగ్నిమాంద్యము, మూర్ఛ, వాతవ్యాధి మొదలగు ఆ అసాధ్యవ్యాధులు పిత్తవ్యాధి వీనిని నశింపజేయును. వేయేల? సమస్త వ్యాధులను నశింపజేయుటచే నీమదేభ సింహమను పేరు సార్థకమైనది.

## త్రైలోక్యసుందరరసము

రసగంధకలోహాభ్ర గుడూచీ సత్వసూకరాః. 41
త్రిఫలాశిగ్రుమూలాని భృంగసారేణ భావయేత్,
త్రైలోక్యసుందరోనామ్నా రసః పరమపావనః. 42
శర్కరాజ్యం మధూన్యస్య హ్యనుపానం ప్రకీర్తితం,
పథ్యం మృగాంకవద్దేయం పాండురోగం నియచ్ఛతి. 43

తా. రసము, గంధకము, లోహభస్మము, అభ్రకభస్మము, తిప్పసత్తు, నేలతాడి గడ్డలు, త్రిఫలములు, మునగవేరుచెక్క వీనినన్నియు సమాంశములుగ గ్రహించి, గుంటగలగరాకురసముచే భావనజేసి, శర్కర, నెయ్యి, తేనె, యీఅనుపానములతో పుచ్చుకొనిన పాండురోగము నివర్తించును. పథ్యము, మృగాంకరసమునందు జెప్పిన ప్రకారమని యెఱుంగవలయును.

## త్రిమూర్తిసిద్ధరసము

సూతం చ గంధకం తామ్రం నేపాళంమిశ్రయేత్సమం,

మర్దయేచ్చ దినార్ధం తద్గ్రాహ్యం గోజలేనచ. ౪౪
హన్త్యయం సర్వశోఫాంశ్చ పాండురోగం జలోదరమ్,
త్రిమూర్తిసిద్ధయోగోయం సర్వరోగనిబర్హణః. ౪౫

తా. రసము, గంధకము, తామ్రభస్మము, నేపాళములు వీనినిసమముగచేర్చి ౨ ఝాములు మర్దించి గోమూత్రముతో సేవించిన సకలమైనవాపులు, పాండురోగము, జలోదరము, సర్వరోగములు వీనిని నివర్తింపజేయును. ఇది త్రిమూర్తిసిద్ధరసమని యెరుంగవలయును.

## వాతపాండువుకు రససిందూరభూషణరసము

శుద్ధసూతస్య సిందూరం పలమేకం విమర్దయేత్,
వాసారసేనైకయామం తేన కుర్యాచ్చ చక్రికామ్. ౪౬
సుపక్వాం కారయేన్మూషామున్నతాం ద్వాదశాంగులాం,
తన్మధ్యే గంధకం శుద్ధం క్షిపేత్పలచతుష్టయమ్. ౪౭
పూర్వోక్తాం చక్రికాం తత్ర దత్వా రుద్ధ్వా పుటేల్లఘు,
శీఘ్రే సంధే సముద్ధృత్య చక్రికాం తాం విచూర్ణయేత్. ౪౮
చూర్ణాద్దశాంశం దత్వాతు లోహం విమర్దయేత్,
లశునేన దశాంశేన చణమాత్రా వటీ భవేత్. ౪౯
వాతపాండుహరస్సిద్ధో రససిందూరభూషణః,
పిబేచ్చానుపానమార్గమేరండస్య చ మూలికామ్. ౫౦
తక్రే పిష్ట్వాచ కర్షైకం హన్తి పాండుం సకామిలమ్,

తా. శుద్ధిచేసిన రసముచే సిద్ధమగు సిందూరము ౧ పలము, అడ్డసరపాకురసముచే ఒకయామము మర్దించి బిళ్లచేసి ౧౨ అంగుళముల పొడవుగల మూషనుచేసి కాల్చి ఆమూషయందు శుద్ధిచేసిన గంధకమును ౪ పలములు వైచి ఆమూషలో పూర్వోక్త చక్రికనునిచి చీలచేసి లఘుపుటమిడి స్వాంగశీతలమునదీసి చక్రికను తీసి చూర్ణించి ఆచూర్ణమునకు పదింతలు లోహభస్మమునుచేర్చి దానికి పదియవపాలువెల్లుల్లిరసమునువైచి మర్దించి శెనగలంత మాత్రలుచేసి ఉత్తరేణు, ఆముదము వీనివేళ్లను తక్రమున మర్దించి యీ అనుపానమున సేవించిన కామిలాయుక్తమగు పాండురోగము నివర్తించును.

## త్రైలోక్యరసము

పలాని చత్వారి రసస్య పంచగంధస్య సత్వస్య గుడూచికాయాః. ౫౧

వ్యోషస్యచూర్ణస్యచతాలమూల్యాస్సశాల్మలస్యాపిపలత్రయంస్యాత్,
పృథక్పృథక్ షడ్గగనస్య చాష్టౌ లోహస్య సర్వం త్రిఫలాజలేన. ॥౨
ఘృష్టం చతుష్షష్టిమితం తదర్ధాస్స్వరస్యాభావనాశ్చార్ద్రికజద్రవేణ,
శిగ్రుత్థనీరేణ చ షోడశాష్టౌ తథాఽనలోత్థైర్గ్రహకన్యకాయాః. ॥౩

ఆర్ధం ద్రవేణేతి రసోయముక్తః పాండుక్షయశ్వాసగదార్తిహర్తా,
క్షౌద్రేణవైశర్కరయాఘృతేన కర్షాంశమేతస్య భజేత్ప్రయత్నాత్.

తా. శుద్ధిచేసిన రసము ౪ పలములు, గంధకము ౫ పలములు, తిప్పసత్తు, శొంఠి, పిప్పలి, మిరియాలు, నేలతాడిగడ్డ, బూరగబంక వీనిని ప్రత్యేకముగ ౩ పలములు, అభ్రక భస్మము ౬ పలములు, లోహభస్మము ౮ పలములు, వీనినన్నిటిని త్రిఫలకషాయముచే ౬౪ భావనలు అల్లపురసముచే ౩౨ భావనలు, మునగరసముచే, ౧౬ భావనలు, చిత్రమూలపురసముచే ౮ భావనలు, కలుబందరసముచే ౪ భావనలు జేసి కరాటమునందునిచి తేనె, చక్కెర, నెయ్యి యీ అనుపానములతో ౧ కర్షప్రమాణము సేవించిన పాండు, క్షయ, శ్వాస వీనిని నివర్తింపంజేయును.

### ఉదయభాస్కరరసము

భాగాత్పారదతో బలిం ద్విగుణితం శుల్బస్య భాగాష్టకం. ॥౧
శైలేయస్యచ తాలకస్యచ తథా త్రీన్ద్వౌ క్రమాత్ క్షిపేత్,
వ్యోషస్యాపిచ వేదభాగసహితం భాగద్వయం చామృతాత్.
నిర్గుండ్యార్ద్రకభృంగరాజరసతో భావ్యం జయన్తీరసైః,
ప్రత్యేకం దినసప్తకం తు సుదృఢం సంశోష్య సూర్యాతపే. ॥౩
గుంజామాత్రమథార్ద్రకస్య చ రసైర్వ్యోషాన్వితైస్సేవయేత్,
పాండుం కామలయాసహాగ్నిసదనం శోఫం త్రిదోషజ్వరమ్. ॥౪
మేహం ప్లీహజలోదరే గ్రహణికాం కుష్ఠం ధనుర్వాతకం,
క్షిప్రం నాశయతేఽత్ర పష్టికకృతం తక్రేణ శాల్యోదనమ్. ॥౫
పథ్యం చోదయభాస్కరం క్షితితలే రోగాంధకారాపహః,

తా. శుద్ధిచేసిన రసము ౧ భాగము, గంధకము ౨ భాగములు, తామ్రభస్మము ౮ భాగములు, శిలాజితుభస్మము ౩ భాగములు, తాళకభస్మము ౨ భాగములు, శొంఠి పిప్పలి మిరియాలు ప్రత్యేకము ౪ భాగములు, నాభి ౨ భాగములు వీనినన్నిటిని ఖల్వమునందునిచి వావిలిఆకు, అల్లము, గుంటగలగర, తక్కోడాకు వీనిరసములచే ప్రత్యేకము ౭

దినములు మర్దించి యెండయందుయెండించి శొంఠి, పిప్పలి, మిరియాలు వీనిని చూర్ణించి అల్లపురసమునందువైచి ఈఅనుపానమునందు గుంజాప్రమాణము ఔషధమును సేవించిన పాండువు, కామిల, వాపు, అగ్నిమాంద్యము, త్రిదోషజ్వరము, మేహము, ప్లీహ, జలోదరములు, సంగ్రహణి, కుష్ఠువు. ధనుర్వాతము ఇవియన్నియు నశించును. ఇందుకు పథ్యము అరవైదినములు పంటగల ధాన్యపు అన్నము, మజ్జిగ, శాల్యన్నము ఇవి నొసంగందగును. ఇది సమస్తరోగాంధకారములనడచు నుదయభాస్కరరసము.

## కామేశ్వరరసము

పలం సూతం పలం గంధం పథ్యాశ్యోష్ఠస్తు పలత్రయమ్. ౫౬
పృథక్షుస్తైలికీ పత్రం గాశాంర్ధపలోన్మితాః,
త్ర్యూషణం పిప్పలీమూలం విషం చైవ పలంపలమ్. ౫౭
వకకర్ణం నాగపుష్పం రేణుకార్ధపలాన్వితం,
పురాతనగుడేనైవ తులార్ధేన ప్రపాచయేత్. ౫౮
మర్దయేచ్చార్ద్రికద్రావైరేకం యామం ఘృతేనచ,
ఘుటికా బదరాకారాః కారయేద్భక్షయేత్సదా. ౫౯
శోఫపాండుహరస్సోయం రసః కామేశ్వరాభిధః,

తా. శుద్ధిచేసినరస మొకపలము, గంధక మొకపలము, చిత్రమూలము మూడుపలములు, కరక్కాయవొలుపు మూడుపలములు, తుంగముస్తలు యేలకులు ఆకుపత్రి ఇవి ప్రత్యేకము అరపలము, శొంఠి పిప్పలి మిరియాలుప్రత్యేకం ఒక్కొక్కపలము, పిప్పలి మూల మొకపలము, నాభి ఒకపలము, నాగకేసరములు కాలుపలము, రేణుకలు అరపలము ఇవియన్నియు నేకముగచేర్చి చూర్ణించి ౫౦ పలముల పాతబెల్లమును పాకముబట్టి పైచూర్ణమువైచి పిదప అల్లపురసముచే నొకయామము మర్దించి పిదప ఆవునేతితో నొకయామము మర్దించి రేగుగింజలంతమాత్రలుజేసి సేవించిన శోఫ పాండు ఇవి నశించును. ఇది కామేశ్వరరసమనంబడును.

## పాండ్వరిరసము

రసగంధకలోహాంశ్చ పాండ్వరిం పుటయేత్సమాన్. ౬౦
కుమార్యాస్త్రిశ్చతుర్వల్లః కామలాపాండురోగనుత్,

తా. శుద్ధిచేసినరసము, శుద్ధిచేసినగంధకము, లోహభస్మము, మండూరభస్మము [illegible] కలబందరసమున మూడుమార్లు మర్దించి 3

పుటంబులిడిన సిద్ధమగును. అది నాలుగువల్లములప్రమాణము సేవించిన కామిల, పాండువు వీనిని నశింపజేయును. ఇది పాండ్వారిరసము.

### పాండుసూదనరసము

రసం గంధం మృతం తామ్రం నేపాలంచ గుగ్గులుమ్. ౬౧
సమాంశమాజ్యసంయుక్తం ఘుటికాం కారయేద్ధితాం,
వైద్యః ప్రదద్యాదేకైకాం శోథపాండ్వాదిశాంతయే. ౬౨
శీతలం చ జలం చామ్లం వర్జయేత్పాండుసూదనే,

తా. శుద్ధిజేసినరసము, గంధకము, తామ్రభస్మము, నేపాళములు, గుగ్గిలము వీనిని సమాంశములుగ చూర్ణించి నెయ్యిచేర్చి మిరియములగుటికలుజేసి ఒక్కొక్కటి సేవించిన వాపు పాండువు ఇవి నశించును. దీనికి చల్లనీళ్లు పులుసు వీనిని వర్జించవలయును.

### వంగేశ్వరరసము

వంగసూతకయోః కృత్వా సారణాం కన్యకాద్రవైః. ౬౩
సంమర్ద్య వటికాః కృత్వా పాచయేత్కాచభాజనే,
యావచ్చంద్రనిభశ్శుభ్రో వంగేశ్వరరసో భవేత్. ౬౪
పాండుప్రమేహదౌర్బల్యకామిలాతంకనాశనః,

తా. వంగము, రసము వీనిని సమముగచేర్చి*ప్రతిసారణచేసి కలబందరసముచే మర్దించి వటుకములుజేసి కాచకుప్పియందునిచి వండి తెల్లగ భస్మమైనపిదప సొంగశీతలమున దీని అనుపానవిశేషముగ సేవించిన పాండువు, ప్రమేహము, దౌర్బల్యము, కామిల వీనిని నశింపజేయును. ఇది వంగేశ్వరరసము.

### పాండునిగ్రహ రసము

అభ్రభస్మరసభస్మగంధకం లోహభస్మముసలీరజః సమమ్. ౬౫
శాల్మలీ స్వరసతో గుడూచికాక్వాథతశ్చ పరిమర్దితం దినం,
భావయేత్త్రిఫలయార్ద్రికన్యకావహ్నిశిగ్రుజరసైశ్చ సప్తధా.
వల్లయుగ్మపరిమాణతస్త్వయం లేహయేచ్చ ఘృతమాక్షికాన్వితం,
జాయతేఽఖిలరుజాం వినాశకశ్శోథపాణ్డువినివృత్తిదాయకః. ౬౬
సేవితస్తు యవచించికాద్రవైర్నాగరాగ్నిజయపాలజైశ్శృతైః,
ఉష్ణదుగ్ధపరిమిశ్రితాజ్యతః పథ్యమత్ర పరిభాషితం పురా. ౬౭

---

* ప్రతిసారణ యనగా తగరము కరిగించి దానిలో రసమును కలిపి చల్లార్చిన దానికి అర్థము. ఇట్లుచేసిన గుండగును.

తక్రభక్తమపి భోజయేదతి స్నిగ్ధమన్నమతిసూతనం త్యజేత్,
ఏష పాండుహరణే సువిశ్రుతః పాండునిగ్రహరసోరసోత్తమః. ౬౯

తా. అభ్రకభస్మము, రసభస్మము, గంధకము, లోహభస్మము, నేలతాడి గడ్డల చూర్ణము వీనిని సమముగ బూరుగవేరుపట్టరసము, తిప్పతీగకషాయము వీనిచే ప్రత్యేకము నొక్కొక్క దినము మర్దించి, కరక ... సికెకలు కషాయము, అల్లపురసము, కలుబంద రసము, చిత్రమూలరసము, మునగపట్టరసము వీనిచే ప్రత్యేకము ౭ భావనలు జేసిన పాండుని గ్రహరస మనంబడును. అది రెండువల్లములయెత్తు నెయ్యి తేనె అనుపానమునగాని యవలు, చింతాకు వీనిరసములు లేక శొంఠి చిత్రమూలము జయపాలు (దంతివేరు) వీనికషాయము లేక పాలుకాచి నెయ్యిచేర్చిగాని యీయనుపానములతో సేవించిన వాపు పాండు ఇవి నివర్తించును. మరియు కొత్తబియ్యపుఅన్నము స్నిగ్ధాన్నము వీనిని వర్జించి మజ్జిగ అన్నంబిడవలయును.

### అనిలరసము

తామ్రభస్మరసభస్మగంధకం వత్సనాభమపి తుల్యభాగకం,
వహ్నితోయపరిమర్దితః పచేద్యామపాదమథ మందవహ్నినా.
రక్తికాంపునికమనతోగిలనోథపాండుఘునపంకశోషితా,

తా. తామ్రభస్మము, రసభస్మము, గంధకము, వత్సనాభి వీనిని సమభాగములుగ గ్రహించి ఖల్వమునందుని చిత్రమూలపురసముచే మర్దించి మందాగ్నిచే రెండుఘడియలు వండి స్వాంగశీతలమునదీసి రెండుగురిగింజలయెత్తు సేవించిన వాపు పాండువు ఇవి నశించును. ఇది యనిలరసము.

### లోహసుందర రసము

సూతభస్మమృతలోహ గంధకం భాగవర్ధితమిదం వినిక్షిపేత్. ౭౧
దీర్ఘనాళదృఢకూపికోదరే మృత్స్నయాచ పరివేష్ట్యతాం క్షిపేత్,
చుల్లికోపరి చ కూపికాముఖే ప్రక్షిపేచ్చ వరశాల్మలిద్రవమ్. ౭౨
త్రిఫలంచ సుగుడూచికారసం పాచయేచ్చ మృదువహ్నినా దినం,
సాంగశీతలమిదం ప్రగృహ్యాచ త్ర్యూషణార్ద్రకరసేన భావయేత్.
లోహసుందరరసోయమీరితశ్శ్వయథుపాండువినివృత్తిదః పరః,

తా. రసభస్మము ౧ భాగము, లోహభస్మము ౨ భాగములు, గంధకము 3 భాగములు వీనిని నేకముగచేర్చి పొడవుగొట్టముకలి కాచకుప్పెయందునిచి పైన మట్టిచే లేపనముజేసి వాలుకాయంత్రమునందునిచి ఆకుప్పెమూతియందు బూరుగరసము, త్రిఫల

కషాయము, తిప్పతీగరసము వీనిని వేయుచు మందాగ్నిచే నొకదినమువండి స్వాంగశీతలమున దీసి త్ర్యూషణము అల్లము వీనిరసములచే భావనలుజేసి కరాటమున నుంచుకొని సేవించిన శుష్కపాండువు నివర్తించును.

### మృత్పాండువుకు పంచకోలమండూరము

మాండూరం ద్వాదశ పలం గోమూత్రేష్టగుణే పచేత్. ౨౪
పంచకోలం దేవదారు ముస్తావ్యోషం ఫలత్రయం,
పృథగ్విడంగం చ పలం పాకాన్తే చూర్ణితం క్షిపేత్. ౨౫
పాయయే దక్షమాత్రంతు తక్రస్తక్రేణ భోజనం,
పాండుమందాగ్నిశోఫాంశ్చ గ్రహణ్యర్శో హలీమకాన్. ౨౬
ఊరుస్తంభం క్రిమీన్ ప్లీహం గళరోగాంశ్చ నాశయేత్,

తా. ౧౨ పలముల మండూరమును, ౯౬ పలముల గోమూత్రమునందు పచనజేసి అందు *పంచకోలములు, దేవదారు, తుంగముస్తలు, శొంఠి పిప్పలి మిరియాలు, కరక, తాడి, ఉసిరికలు, వాయువిడంగములు ఇవియన్నియు ప్రత్యేకముగ నొక్కొకపలము చేర్చి చూర్ణించి పాకాంతమున చేర్చి అక్షప్రమాణము, అవుమజ్జిగతో పుచ్చుకొని మజ్జిగన్నమును భుజించిన పాండువు, మందాగ్ని, వాపు, గ్రహణి, అర్శస్సు, హలీమకము, ఊరుస్తంభము, క్రిమి, ప్లీహ, గళరోగములు వీనిని నశింపజేయును.

### మహామండూరము

చిత్రకం కుండలీమూలమశక్కంచ పునర్నవా. ౨౭
త్రిఫలాలోహకిట్టం చ పృథగ్దశపలం భవేత్,
గోమూత్రే ద్రోణమాత్రేచ పచేత్పాదావశేషితే. ౨౮
భృంగరాజరసం ప్రస్థం మోరటస్వరసం తథా,
హరిద్రార్ద్రికయోశ్చైవ గోమయస్వరసం తథా. ౨౯
త్ర్యూషణంచ విడంగాని త్రిఫలా చిత్రకం తథా,
దేవదారుద్వే హరిద్రే పిప్పలీమూలమేవచ. ౩౦
హింగుచవ్యవచాపాఠా కాశజీరక మేవచ,
ఏషాం ద్వికర్షికాన్భాగాన్ చూర్ణం కుర్యాత్పృథక్పృథక్. ౩౧

---

* పిప్పళ్లు, పిప్పలికట్టె (మోడి), చవ్యము, చిత్రమూలము, శొంఠి ఇవి పంచకోలములు.

మండూరం ద్విగుణం చూర్ణాత్ శుద్ధమంజనసన్నిభం,
సర్వం గోమూత్రసంయుక్తం శనైర్మృద్వగ్నినా పచేత్. ౮౨
సమాక్షం కుర్యాద్వటుకాన్ ప్రభాతే దేవతాపరః,
ఉపయుంజీత తక్రేణ పాండురోగం భగందరమ్. ౮౩
[illegible] కాసాన్ [illegible] శూ[illegible] [illegible] జ్వరం హరేత్,
అర్శాంసి కామలాం శోథముదరంచ వినాశయేత్. ౮౪
మహామండూరకం హ్యేతదాత్రేయానుమతం శుభం,

తా. చిత్రమూలము, తెల్లపుష్పివేళ్లు, తెల్లజిల్లేడువేళ్లు, తెల్లగలిజేరువేళ్లు, కరక తాడి ఉసిరికలు, *లోహకిట్టము వీనిని ప్రత్యేకము ౧౦ పలములుజేర్చి, ద్రోణప్రమాణ ముగల గోమూత్రమునందు నాలవపాలు మిగులునటుల వండి వడకట్టి అందు గుంటగలగ రాకురసము ౧ ప్రస్థము, చాగరసము, పచ్చిపసపురసము, అల్లపురసము గోమయోదకము ఇవి ప్రత్యేకము నొక్కొక్క ప్రస్థముచేర్చి, శొంఠి పిప్పలి మిరియాలు, వాయువిడంగ ములు, త్రిఫలములు, చిత్రమూలము, దేవదారు, పసపు, మానిపసపు, పిప్పలిమూలము, ఇంగువ, చవ్యము, వస, విషబొద్ది, కల్లువేళ్లు, జీలకఱ్ఱ ఇవియన్నియు ప్రత్యేకము ౨ కర్షములుజేర్చి చూర్ణించి యీచూర్ణమునకు రెండింతలు మండూరముచేర్చి ఇవియంతయు పైజెప్పిన గోమూత్రమునందువైచి మృద్వగ్నిచే వండి వటుకములుజేసి దేవతాభక్తిగల వాడై ప్రాతఃకాలమునందు మజ్జిగతో సేవించిన పాండురోగము, భగందరము, పంచకాసలు ముఖరోగము, దంతరోగము, అర్శస్సు, కామిల, వాపు, ఉదరము వీనిని నశింపజేయును. ఇది ఆత్రేయమునిచే జెప్పంబడిన మహామండూరమని యెరుంగవలయును.

## నారాయణమండూరము

త్రికటుకశిఖిచవ్యం గ్రంథికం హింగుభార్జీ
గజకణమజమోదం దీప్యకం చోగ్రగంధా,
త్రిఫలరజనిదన్తీరోహిణీవజ్రవల్లీ
లశునమరిచపాఠాబాణపుంఖీపునర్నవాః. ౮౫
జయఫలపటుమూర్వాభూమితిక్తావిశాలా,
సమమథమృతలోహం కిట్టభస్మాథభృంగ్యాః.
రుచకఫలహరిద్రాభద్రకైః పూతికాద్భిః,
సురభిజలగరసాభైర్భావయేద్ధాత్రికాద్భిః. ౮౬

* లోహకిట్టమనగానుక్కులోని మలభాగము.

క్వథితసలిలతో వా తక్రతో మూత్రతో వా
పిబతి యది దినాదౌ చైంచబిజప్రమాణమ్,
ప్రబలసకలపాండూః కామిలాం శోఫరోగం
హృద్రుచిశమనలసాంగశూలం గుల్మహృద్రోగశూలమ్. ౮౭
ఉదరరుజమపశ్యం ఘూర్ణదోషం ప్రపార్శ్వపీడామ్,
వివిధవిషమరోగం ఛర్దిదోషం విబంధం,
క్షయమపి సకలోర్ధ్వం శ్వాసకాసౌ త్రిదోషం,
హరతి సపది దిష్టంచైవ నారాయణాఖ్యమ్. ౮౮

తా. త్రికటుకములు చిత్రమూలము, చవ్యము, మోడి, ఇంగువ, భార్జి, గజపిప్పలి, ఓమము, ఖురాసాని ఓమము, నల్లవస. త్రిఫలములు పసపు, దంతివేళ్లు, కటుకరోహిణి, నల్లేరు, వెల్లుల్లి, మిరియాలు, విషబొద్ది, ములువెంపలి, గలిజేరు, సేపాళములు, చేదుపొట్ల, చాగ, నేలవేము, పాపర వీనినన్నిటిని సమాంశములుగచేర్చి చూర్ణించి యీచూర్ణమునకు సమము లోహమును మండూరమును చేర్చుకొని గుంటగలగర, అడవిమాదీఫలము, పసపు, అల్లము, నెమలిఅడుగుఆకు, తులసి, భూతులసి, మామిడి, ఉశిరికెపప్పు వీనిరసములు వీనిచే ప్రత్యేకము భావనలుజేసిన సిద్ధమగును. దానిని చింతగింజప్రమాణము ఉష్ణోదకముచేగాని మజ్జిగచేగాని గోమూత్రముతోగాని సేవించిన ప్రబలమగు సకలపాండువులు, కామిల, వాపు, అరుచి, అగ్నిమాంద్యము, గుల్మము, హృద్రోగము, శూల, ఉదరరోగము పార్శ్వపీడ నానావిధములగువిషమరోగములు, వాంతిరోగము, మలబాధము, క్షయ, శ్వాస, కాస, త్రిదోషములు వీనినన్నిటిని నివర్తింపజేయును. (ఇదియ నారాయణమండూరమని తెలియవలయును.

## మధుమండూరము

గృహీత్వా భిషక్ప్రస్థ మండూరచూర్ణం
శృతే త్రైఫలే మర్దయిత్వాచ యామం,
పుటే పాచయేద్యామయుగ్మం కృశానౌ
పుటానీహ దేయాని చంద్రాక్షివారాః. ౮౯
తథా ధేనుమూత్రే కుమారీరసేచ విధేయశ్చ
పంచామృతే యోగరాజః,
భవేత్సింధునాగైః పుటైస్సిద్ధిదోయం
హ్యచింత్యప్రభావశ్చ మండూరవర్షః. ౯౦

మధుమండూరకఃకణయామధునా
సహహేమమితశ్చిరపాండురుజం,
గిరితోజనకోరుధిరస్యపరం
వివిధార్తిహరస్త్వనుపానబలైః. ౯౧

తా. కిట్టచూర్ణము ౬౪ తులములు త్రిఫలకషాయమునందొకయామము మర్దించి రెండుయామములు అగ్నిచే పుటంబిడవలయును. ఇటుల ౨౧ పుటములువైచి పిదప, గోమూత్రము, కలబందరసము, *పంచామృతము వీనియందు ప్రత్యేకముగనూరి ప్రత్యేకముగ ౨౧ పుటము లిడవలయును. ఇటుల ౮౪ పుటములిడిన అంచిత్యప్రభావముగలదై సర్వసిద్ధులనుగలుగంజేయును. పిప్పలిచూర్ణము తేనె యీఅనుపానమునందు ౬ గురిగింజల యెత్తుసేవించిన చిరకాలముగనుండు పాండురోగమును నశింపంజేసి, శరీరమునందు రక్తవృద్ధిని గలుగంజేయును. మరియు, అనుపానభేదములచే నానారోగములను నివర్తింపంజేయును.

## విభీతకలవణము

కృత్వాగ్నివర్ణం ఖలు పాయసస్తు మూత్రే నిషించేద్బహుశో గవాంచ,
సింధూత్థమేతేన సమం విపాచ్య నిర్ధూమమేవ విభీతకాగ్నౌ. ౯౨
తక్రేణ పీతం మధునాథవా విభీతకాఖ్యం లవణం సుసిద్ధం,
పాండ్వామయిభ్యో హితమేతదస్మాత్ పాండ్వామయఘ్నం నహి కించిదన్యత్.

తా. ఇనుపచిట్టెమును యెఱ్ఱగకాల్చి గోమూత్రమునందు చల్లార్చి యిటుల అనేకమార్లు కాచి చల్లార్చి పిదప ఆచిట్టెమునకు సమము సైంధవలవణమునుజేర్చి ఆగోమూత్రమునందే తాండ్రకఱ్ఱలయొక్క పొగలేని అగ్నిచే వండిన విభీతకలవణమనంబడును. దానిని మజ్జిగతోగాని లేక తేనెతోగాని సేవించిన పాండురోగము నివర్తించును. దీనికన్నను పాండువును పోగొట్టునది వేరే మరియొకటిలేదని యెరుంగవలయును.

## కిరాతాదిమండూరము

కిరాతతిక్తస్సురదారుదార్వీ ముస్తాగుడూచీ కటుకాః పటోలం,
దురాలభాపర్పటకస్సనింబః కటుత్రికం వహ్నిఫలత్రికేచ. ౯౪
ఫలం విడంగస్య సమాంశకాని సర్వైస్సమం చూర్ణమథాయసంచ,
సర్పిర్మధుభ్యాంవటికావిధేయాతత్రానుపానాద్భిషజాప్రయోజ్యా.

* పంచామృతమనగా ఆవుపాలు, పెరుగు, నేయి, తేనె, చక్కెర అనువాని నిశ్రణము.

నిహన్తి పాండుంచహలీమకంచ శోథంప్రమేహం గ్రహణీరుజంచ,
శ్వాసంచ కాసంచసరక్తపిత్తమర్శాంస్యథోరోస్త్వగ్రహమామవాతమ్,
వ్రణాంశ్చగుల్మాన్కఫవిద్రధీంశ్చశ్విత్రంచకుష్ఠం సతతప్రయోగాత్,

తా. నేలవేము, దేవదారు, మానిపసపు, తుంగముస్తలు, లిప్పతీగ, కటుకరోహిణి, చేదుపొట్ల, దూలగొండి, పర్పాటకము, వేప, శొంఠి, పిప్పలి, మిరియాలు, చిత్రమూలము, కరకతాడిఉశిరికెలు, వాయువిడంగములు వీనిని సమాంశములుగ చూర్ణించి యీచూర్ణము సకుసమము లోహభస్మమునుచేర్చి నెయ్యి తేనె వీనిచే మాత్రలుజేసి అనుపానయుక్తముగ సేవించిన పాండువు, హాలీమకము, వాపు, ప్రమేహము, గ్రహణి, శ్వాస, కాస, రక్తపిత్తము, అర్శస్సు, ఊరుస్తంభము, ఆమవాతము, వ్రణములు, గుల్మములు, కఫము,విద్రధి, బొల్లి, కుష్ఠువు ఇవియన్నియును నశించును.

### గోమూత్రసిద్ధమండూరము

గోమూత్రసిద్ధమండూరచూర్ణాద్వై గుడమిశ్రితాత్. ౯౭
పాండురోగం క్షయం యాతి పంక్తిశూలం చ దారుణమ్,

తా. గోమూత్రమునందు పచనముచేయబడిన మండూరచూర్ణమునందు బెల్లము చేర్చి సేవించిన పాండురోగము దారుణమగుపక్తిశూల ఇవి నివర్తించును.

### హంసమండూరము

మండూరం చూర్ణయేచ్ఛ్లక్ష్ణం గోమూత్రేష్టగుణే పచేత్. ౯౮
పంచకోలం దేవదారుముస్తావ్యోషాఫలత్రయం,
విడంగం స్యాత్ప్రతిపలం పాకాన్తే చూర్ణితం క్షిపేత్. ౯౯
భక్షయేత్కర్షమాత్రం చ తక్రే తక్రంచ భోజనే,
పాండుం శోఫం హలీమం చ హన్యాదురుస్తభం చ కామిలామ్,
అర్శాంసి హన్తి నోచిత్రం హంసమండూర ఉచ్యతే,

తా. మండూరమును మెత్తగ చూర్ణించి యెనిమిదింతలగోమూత్రమునందు వండి అందు పిప్పళ్లు, పిప్పలిమూలము, చవ్యము, చిత్రమూలము, శొంఠి, దేవదారు, తుంగముస్తలు *శొంఠి, పిప్పలి, మిరియాలు, కరక, తాడి, ఉశిరికెలు,వాయువిడంగములు వీనిని ప్రత్యేకప్రత్యేకముగ ఒకపలమువంతున చూర్ణించి చేర్చి కర్షమాత్రము వటుకములుజేసి

* శొంఠి రెండుసార్లు చెప్పుటచే రెండుభాగములు వేయవలెను,

మజ్జిగలో కలిపి సేవించిన పాండువు, వాపు, హాలీమకము, ఊరుస్తంభము, కామిల, అర్శస్సు వీనినన్నిటిని నివర్తింపంజేయును. ఇందుకు పథ్యము, మజ్జిగన్న మిడవలయును.*

## సిద్ధమండూరము

మండూరస్య పలాన్యష్టౌ గోమూత్రేష్టగుణే పచేత్. ౧౦౧

పునర్నవా త్రివృత్త్ర్యూషం విడంగం దేవదారుకః,
ద్వినిశే పుష్కరం వహ్నిర్దన్తీచవ్యం ఫలత్రికమ్. ౧౦౨

కుటజస్య ఫలం తిక్తా పిప్పలీ మూలముస్తకే,
విషంచ ప్రతికర్షంచ చూర్ణీకృత్య విమిశ్రయేత్. ౧౦౩

మండూరస్య చ పాకాన్తే అక్షమాత్రా వటీకృతా,
పాండుశోఫోదరానాహ శూల క్రిమిగుల్మనుత్. ౧౦౪

ఇత్యేవం సిద్ధమండూరస్సర్వరోగవినాశకృత్,

తా. మండూరము ౮ పలములు ౬౪ పలములగోమూత్రమునందు పచనజేసి అందు తెల్లగలిజేరు, తెగడ, శొంఠి, పిప్పలి, మిరియాలు, విడంగములు, దేవదారు, పసపు, మానిపసపు, పుష్కరమూలము, చిత్రమూలము, దంతిబీజములు, చవ్యము, కరకతాడి, ఉశిరికెలు కొడిశపాలవిత్తులు, కటుకరోహిణి, పిప్పలిమూలము, తుంగముస్తలు, అతివస ఇవియన్నియు కర్షప్రమాణము చూర్ణించి యీచూర్ణమును ఆమండూరముయొక్క పాకాన్తమున దాని యందు చేర్చి అక్షమాత్ర వటుకములుచేసి సేవించిన పాండు, వాపు, ఉదరము, ఆనాహము, శూల, కృమి, గుల్మము ఇవి మొదలగురోగముల నివర్తింపంజేయును.

## మండూరవటుకములు

సురాహ్వాదార్వీకటుషట్కత్ర్యాప్యం వేల్లం వరాచేతి సమాంశచూర్ణమ్.
మండూరభాగద్వయ †మష్టమూత్రే పక్త్వా గవాం తక్రయుతం చ దేయం,
కామిలా పాండుమేహార్శశ్శోఫకుష్ఠకఫామయాన్. ౧౦౫
ఊరుస్తంభమజీర్ణంచ ప్లీహానం నాశయేద్ధితత్,

---

* ఇందు మాండూరప్రమాణము చెప్పకుండుటచే చూర్ణద్రవ్యములకు సమము (౧౪ పలములు) గ్రహింపవలెను.

† "అష్టమూత్రేణ అనుపదమునకు టీకలో వ్రాసినయర్థమే యుక్తముకాని మాండూరపాకములో నీగ్రంథకారు డనుసరించువిధమునుబట్టి "అష్టగుణేమూత్రే" అనునర్థములో ఛందోభంగము రాకుండ మధ్యమపదలోపిసమాసముచేసి అష్టగుణే అని చెప్పెనని తోచెడిది.

తా. దేవదారు, మానిపసపు, పిప్పలి, పిప్పలిమూలము, చవ్యము, చిత్రమూలము, మిరియాలు, శొంఠి, సువర్ణమాక్షికభస్మము, వాయువిడంగములు, త్రిఫలము ఇవి యన్నియు ప్రత్యేకము ౧ భాగము, మండూరము ౨ భాగములుచేర్చి చూర్ణించి గోవు, మేక, గొఱ్ఱె, ఒంటె, యెనుము, గాడిదె, ఏనుగు, గుఱ్ఱము వీని మూత్రములచే వండి మాత్రలుచేసి అవుమజ్జిగతో సేవించిన కామిల, పాండురోగము మేహము, అర్శస్సు, శోఫ, కుష్ఠువు, కఫరోగము, ఊరుస్తంభము, అజీర్ణము, ప్లీహ వీనినన్నిటిని నశింపజేయును.

## దార్వ్యాదివటుకములు

దార్వీత్వఙ్మాక్షికోథాతు గ్రంథికో దేవదారుచ. ౧౦౭
ఏషాం ద్విపలకాన్భాగాన్కృత్వా చూర్ణం పృథక్పృథక్,
మండూరం ద్విగుణం చూర్ణం శుద్ధమంజనసన్నిభమ్. ౧౦౮
మూత్రే చాష్టగుణే పక్త్వా తస్మిం స్తత్ప్రిక్షిపేద్రజః,
ఉదుంబరసమాన్కృత్వా వటుకాం స్తాన్యథాగ్నిచ. ౧౦౯
ఉపయుంజీత తక్రేణ జీర్ణే సాత్మ్యంచ భోజనం,
మండూరవటుకా హ్యేతే ప్రాణదాః పాండురోగిణః. ౧౧౦
కుష్ఠాని ప్రదరం శోథమూరుస్తంభం కఫామయాన్,
అర్శాంసి కామిలాం మేహం ప్లీహానం శమయన్తిచ. ౧౧౧

తా. మానిపసపు, దాల్చిన్ని, మాక్షికభస్మము, పిప్పలిమూలము, దేవదారు ఇవి యన్నియు ప్రత్యేకము ౨ పలములు చూర్ణించి మెత్తగ చూర్ణించిన మండూరమును ౪ పలములుచేర్చి ౧౬ పలముల గోమూత్రమునందు పచనజేసి కాలుపలప్రమాణము మాత్రలుజేసి అగ్నిపుష్టినెరిగి మజ్జిగతో సేవించిన పాండువు, కుష్ఠువు, వాపు, ఊరుస్తంభము, కఫము, అర్శస్సు, కామిల, మేహము, ప్లీహ ఇవియన్నియు నివర్తించును.

## పునర్నవాదివటుకములు

పునర్నవా త్రివృద్వ్యోషం విడంగం దారుచిత్రకం,
కుష్ఠం హరిద్రే త్రిఫలాదన్తీచవ్యం కళింగకమ్. ౧౧౨
కటుకా పిప్పలీమూలం ముస్తం శృంగీ చ కారవీ,
యవానీ కట్ఫలంచేతి పృథక్పలమితం మతమ్. ౧౧౩
మాండూరం ద్విగుణం చూర్ణం గోమూత్రేష్టగుణే పచేత్,
గుడవద్వటికాన్కృత్వా తక్రేణాలోడ్య తాన్పిబేత్. ౧౧౪

పునర్నవాదిమండూరవటికాశ్విభిర్నిర్మితా,
పాండురోగం పురాణంచ కామిలాంచ హలీమకమ్. ౧౧౫
శ్వాసం కాసంచ యక్ష్మాణం జ్వరం శోథం తథోదరం,
శూలం ప్లీహానమాధ్మానమర్శాంసి గ్రహణీం క్రిమీన్. ౧౧౬
వాతరక్తంచ కుష్ఠంచ సేవనాన్నాశయేద్ధ్రువం,

తా. తెల్లగలిజేరు, తెగడ, శొంఠి, పిప్పలి, మిరియాలు, వాయువిళంగములు, దేవదారు, చిత్రమూలము, కోష్ఠువు, పసపు, మానిపసపు, కరక, తాడి, ఉసిరికలు, దంతిమూలము, చవ్యము, కొడిశపాల, కటుకరోహిణి, మోడి, తుంగముస్తలు, కర్కాటకశృంగి, నల్లజీలకఱ్ఱ, ఓమము, కాయఫలము వీనినన్నిటిని ప్రత్యేకము ౧ పలమువంతున జేర్చి చూర్ణించి అచూర్ణమునందు మండూరము ౨ పలములుచేర్చి యాచూర్ణమునకు ౮ దింతల గోమూత్రమున గుడపాకముగ వండి వటుకములుజేసి మజ్జిగలో కలిపి పుచ్చుకొనిన పాండురోగము, కామిల, హలీమకము, శ్వాస, కాస, క్షయ, జ్వరము, వాపు, ఉదరము, శూల, ప్లీహ, ఆధ్మానము, అర్శస్సు, గ్రహణి, క్రిమి, వాతరక్తము, కుష్ఠువు వీనినన్నిటిని నివర్తింపజేయును. ఇదియ (అశ్వినీదేవతలచే రచియింపబడిన పునర్నవాది మండూరవటుకయోగమని యెరుంగవలయును.

చందనాదివటుకములు

చందనం పిప్పలీమూలం విడంగం పద్మకేసరమ్. ౧౧౭
మంజిష్ఠా మధుకం లోధ్రం చవ్యం చిత్రకశారిబే,
రాస్నాదారునిశాశృంగీ శిరీషః కటురోహిణీ. ౧౧౮
త్రిఫలామరిచం ధాన్యం విషాజాతీఫలం శఠీ,
సైంధవం శీర్షకం హింస్రా దీప్యం తక్కోలచందనే. ౧౧౯
తగరో శీరకాశ్మీరనాగకేసరపర్పటం,
వత్సకో నాగరం చైవ రామఠాంకోలవాలుకమ్. ౧౨౦
సరళం దాడిమామ్లంచ ప్రియంగుం జాతిపుష్పకం,
అశ్వగంధాతుగాహ్వ్యాలాగజోషణపునర్నవే. ౧౨౧
ఏతేషాం సమభాగాశ్చ సితా ద్విగుణసంయుతా,
వటీం నిష్కోన్మితాం ఖాదేద్వాతపిత్తకఫక్షయాన్. ౧౨౨
పాండుగుల్మోదరానాహభగ్నవాతాపతానకాన్,
వటుకా చందనాద్యాఖ్యా సర్వవ్యాధివినాశినీ. ౧౨౩
అశ్విభ్యాం నిర్మితా శ్రేష్ఠా పాత్రేయేణ సుపూజితా,

తా. శ్రీగంధము, మోడి, వాయువిడంగములు, పద్మకేసరములు, మంజిష్ట, యష్టి మధుకము, లొద్దుగ, చవ్యము, చిత్రమూలము, సుగంధపాల, సన్నరాస్న, మానిపసపు, కర్కాటకశృంగి, దిరిశనపుచెక్క, కటుకరోహిణి, త్రిఫలములు, మిరియాలు, ధనియాలు, అతివస, జాజికాయలు, కచ్చూరములు, సైంధవలవణము, మయూరశిఖి, జటామాంశి, ఓమము, తక్కోలములు, రక్తచందనము, గ్రంధితగరము, వట్టివేళ్లు, కుంకుమపువ్వు, నాగకేసరములు, పర్పాటకము, కొడిశపాలవిత్తు, శొంఠి, ఇంగువ, ఊదుగవేరు, కురువేరు, సరళదేవదారు,పుల్లదాడిమ్మపండ్లు, ప్రేంఖణపువ్వు, జాపత్రి, పేన్నేరుగడ్డ. తవక్షీరి, ఏలకులు, గజపిప్పలి, తెల్లగలిజేరు వీనినన్నిటిని సమముగ చేర్చి చూర్ణించి యీచూర్ణమునకు రెండింతలు చక్కెరచేర్చి వరాయెత్తుమాత్రలుచేసి సేవించిన వాతక్షయ, కఫక్షయ, పాండువు, గుల్మము, ఉదరము, అనాహము, భుగ్నవాతము, అపతానకవాతము వీనిని నశింపజేయును. ఇది అశ్వినీదేవతలచే నిర్మింపబడి, ఆత్రేయునిచే ననుమోదింపబడిన చందనాది వటుకములని తెలియవలయును.

## మండూరవజ్రవటుకములు

పంచకోలం సమరిచం దేవదారుఫలత్రికమ్. ౧౨౪
విడంగముస్తా చైతేషాం భాగాస్త్రిఫలసంమితాః,
యావన్త్యేతాని చూర్ణాని మండూరం ద్విగుణం తతః. ౧౨౫
పక్త్వాష్టగుణితేమూత్రే తద్ఘనీభూతముద్ధరేత్,
తతోఽక్షమాత్రాన్వటుకాన్పిబేత్తక్రేణ తక్రభుక్. ౧౨౬
పాండురోగం జయేత్తద్వన్మందాగ్నిత్వమరోచకం,
మండూరవజ్రవటుకో రోగానీకప్రభేదనః. ౧౨౭
అర్శాంసి గ్రహణీశోఫమూరుస్తంభం హలీమకం,
క్రిమిం ప్లీహానముదరం గళరోగంచ నాశయేత్. ౧౨౮

తా. పిప్పలి, పిప్పలిమూలము, చవ్యము, చిత్రమూలము, శొంఠి, మిరియాలు, దేవదారు, కరక, తాడి, ఉసిరికలు, వాయువిడంగములు, తుంగముస్తలు ఇవియన్నియు ప్రత్యేకము మూడేసిపలములు, మండూరము ౭ పలములుచేర్చి ౮ దింతల గోమూత్రమున గట్టిపడువరకు వండి, అక్షమాత్రము వటుకములుజేసి మజ్జిగలో కలిపిపుచ్చుకొని మజ్జిగన్నమును భక్షించిన పాండురోగము, మందాగ్ని, అరుచి, అర్శస్సు, గ్రహణి, వాపు, ఊరుస్తంభము, హలీమకము, క్రిమి, ప్లీహ, ఉదరము, గళరోగము ఇవియన్నియు నివర్తించునని యెరుంగవలయును.

### పాండురోగమునకు నవాయసాది చూర్ణము

చిత్రకం త్రిఫలాముస్తా విడంగం త్ర్యూషణానిచ,
సమభాగాని కార్యాణి నవభాగాహతాయసః. ౧౨౯

ఏతదేకీకృతం చూర్ణం మధుసర్పిర్యుతం లిహేత్,
గోమూత్రమథవా తక్రమనుపానం ప్రశస్యతే. ౧౩౦

పాండురోగం జయత్యుగ్రం త్రిదోషంచ భగందరం,
శోథకుష్ఠోదరార్శాంసి మందాగ్నిమరుచిం క్రిమీన్. ౧౩౧

తా. చిత్రమూలము, కరక, తాడి, ఉసిరికలు, తుంగముస్తలు, వాయువిడంగములు, శొంఠి, పిప్పలి, మిరియాలు వీనిని చూర్ణించి యీ చూర్ణమునకు సమముగ లోహభస్మముజేర్చి తేనె నెయ్యి వీనితో కలిపి సేవించినను లేక ముఖ్యముగ గోమూత్రము, మజ్జిగ వీనితో సేవించినను పాండురోగము, త్రిదోషము, భగందరము, వాపు, కుష్ఠువు, అర్శస్సు, మందాగ్ని, అరుచి, క్రిమి వీనిని నశింపజేయును.

### నవాయసచూర్ణము

త్ర్యూషణం త్రిఫలాముస్తా విడంగం చిత్రకం సమం,
నవాయోరజసో భాగాస్తచ్చూర్ణం మధుసర్పిషా. ౧౩౨

భక్షయేత్పాండుహృద్రోగకుష్ఠార్శః కామిలాపహం,
గోమూత్రేణ పిబేద్వాత పాండురోగంచ నాశయేత్. ౧౩౩

శోథహృద్రోగముదరం క్రిమిం కుష్ఠం భగందరం,
నాశయేదగ్నిమాంద్యం చ దుర్నామకమరోచకమ్. ౧౩౪

ఆర్ద్రికస్య రసేనాపి లిహ్యాత్కఫసమృద్ధిమాన్,
గుంజామేకాం సమారభ్య యావత్స్యుర్నవరక్తికాః. ౧౩౫

తావల్లోహం సమశ్నీయాద్యథాదోషబలం నరః,
నవాయసమిదం చూర్ణం నరోష్టాదశరక్తికాః. ౧౩౬

ప్రలిహ్యన్మధుసర్పిర్భ్యాం పిబేత్తక్రేణ వా సహ,

తా. శొంఠి, పిప్పలి, మిరియాలు, కరక, తాడి, యుసిరికలు, తుంగముస్తలు, వాయువిడంగములు, చిత్రమూలము వీనిని సమముగ చూర్ణించి, యీచూర్ణమునకు లోహచూర్ణము సమముగచేర్చి, తేనె నెయ్యితో సేవించిన పాండువు, హృద్రోగము, కుష్ఠువు, అర్శస్సు, కామిల వీనిని నివర్తింపజేయును. మరియు గోమూత్రముతో సేవించిన వాత పాండువు, వాపు, హృద్రోగము, ఉదరము, క్రిమి, కుష్ఠువు, భగందరము, అగ్ని

మాంద్యము, దుర్నామము, అరుచి వీనిని నివర్తింపంజేయును. మరియు, అల్లపురసముతో సేవించిన కఫము నివర్తించును. ౧ గురిగింజ మొదలు ౯ గురిగింజలంతవరకుగాని లేక, ౧౪ గురిగింజలంత వరకుగాని దోషబలాబలముల నెఱింగి పుచ్చుకొనవలయును.

### లోహాది చూర్ణము

లోహాకటుత్రికకోలయుతం తచ్చూర్ణసమం మృతమాక్షికయుక్తమ్,
క్షౌద్రయుతం హ్యథ తక్రయుతం వా జీర్ణతరేఖిలపాండుగదేషి,

తా. లోహభస్మము, శొంఠి, మిరియాలు, పిప్పళ్లు ఇవి కోలప్రమాణము ప్రత్యేకము వైచి మాక్షికభస్మము వీనికి సమముగ వైచి చూర్ణించి (ఒకతులము) తేనెతోగాని లేక మజ్జిగతోగాని సేవించిన అనేకదినములనుండియుండు పాండురోగము నివర్తించును.

### ఏలాది చూర్ణము

ఏలామాంసిలవంగనాగరకణాముస్తాహిమం ధాన్యకమ్. ౧౩౮
ఖర్జూరంచ తమాలపత్రమధుకోశీరద్వయం పద్మకం,
ద్రాక్షా చందనకుష్ఠకేసరతవక్షీరంచ జాతీఫలమ్. ౧౩౯
గోక్షూరంచ పునర్నవా ముసలికాశ్యామాశ్వగంధామృతా,
ఇత్యేవం సమభాగకం సమసితం సర్పిర్యుతం ఖాదితమ్. ౧౪౦
పాండుక్షీణబలక్షతక్షయహరం పైత్త్యాదివిధ్వంసనం,
హిక్కా కామిల మూత్రరోగశమనం తత్సోమరోగాపహమ్.
దాహోన్మాదమదాత్యయాపహరణం శ్రీపూజ్యపాదోదితం,

తా. ఏలకులు, జటామాంసి, లవంగములు, శొంఠి, పిప్పళ్లు, తుంగముస్తలు, పచ్చకర్పూరము, ధనియాలు, ఖర్జూరపండ్లు, లవంగపత్రి, అతిమధురము, వట్టివేరు, కురివేరు, తామరదుంప, ద్రాక్ష, శ్రీగంధము, చెంగల్వకోష్ఠు, నాగకేసరములు, తవక్షీరి, జాజికాయ, పల్లేరువేళ్లు, తెల్లగలిజేరువేళ్లు, నేలతాడిగడ్డలు, నల్లతెగడవేళ్లు, పెన్నేరుగడ్డ, తిప్పతీగ వీనినన్నిటిని సమభాగములుగ చూర్ణించి యీచూర్ణమునకు సమముగ చక్కెరచేర్చి ఆవునేతితో పుచ్చుకొనిన పాండువు, బలక్షీణము, క్షతక్షయ, పైత్యము, ఎక్కిళ్లు, కామిల, మూత్రరోగము, సోమరోగము, దాహము, ఉన్మాదము, మదాత్యయము వీనినన్నిటిని నివర్తింపంజేయును.

### పాండువులకు త్రిఫలాదిలేహ్యము

త్రిఫలాయాస్త్రయో భాగాస్త్రయ స్త్రికటుకస్యచ. ౧౪౧

భాగశ్చిత్రకమూలస్య విడంగానాం తథైవచ,
పంచాశ్మజతునో భాగా రూప్యస్యచ మలస్యచ. ౧౪౩
శుద్ధలోహస్య రజసో భాగాం శ్చాష్టౌ ప్రకల్పయేత్,
అష్టౌ భాగాస్తుతాప్యస్య తత్సర్వం మధుసంయుతమ్. ౧౪౪
శ్లక్ష్ణచూర్ణం సుసంస్థాప్యమాయసో భాజనే శుభే,
ఉదుంబరసమాం మాత్రాం తతః ఖాదేద్యథాగ్నిచ. ౧౪౫
దినేదినే ప్రయోక్తవ్యం జీర్ణే భోజ్యం యథోచితం,
వర్జయిత్వా కులుత్థాంస్తు కాకమాచీం కపోతకాన్. ౧౪౬
పాండురోగం విషం కాసం యక్ష్మాణం విషమజ్వరం,
కుష్ఠాని జఠరం మేహం శ్వాసం శోషమరోచకమ్. ౧౪౭
విశేషాచ్ఛ హ్యపస్మారం కామిలాగుదకానిచ,

తా. కరక, తాడి, ఉసిరికెలు, శొంఠి, పిప్పలి, మిరియాలు, చిత్రమూలము, వాయువిడంగములు ఇవి ప్రత్యేకము ఒకభాగము, శిలాజితు, రజితభస్మము, మండూరము ఇవి ప్రత్యేకము అయిదుభాగములు, శుద్ధమగులోహచూర్ణము, మాక్షికభస్మము ఇవి ప్రత్యేకము యెనిమిదిభాగములు వీనినన్నిటిని చూర్ణించి తేనెచేర్చి లోహభాండమునం దునిచి మేడికాయతో సమమగు మాత్రలనుజేసి అగ్నిబలానుసారముగ సేవించిన పాండు రోగము, విషము, కాస, క్షయ, విషమజ్వరము, కుష్ఠువు, జఠరము, మేహము, శ్వాస, వాపు, అరుచి, అపస్మారము, కామిల, మూలవ్యాధి వీనిని నివర్తింపంజేయును. మరియు ఔషధము జీర్ణించినపిదప పథ్యము జీర్ణకారియగు అన్నమిడవలయును. ఉలవయూషము, కాచిఆకు, కపోతమాంసము వీనిని వర్జించవలయును.

### పాండువులకు చించాదిలేహ్యము

చించాపత్రం చైకతులామాయసం చతదర్ధకమ్. ౧౪౮
తదర్ధం చిత్రమూలం చతదర్ధం చార్ద్రకం తథా,
పునర్నవాదేవదారుశ్చ తదర్ధం స్యాత్పృథక్పృథక్. ౧౪౯
చవ్యం పిప్పలికామూలం కుడపంచ పృథక్పృథక్,
దశమూలం పలం చైవ పచేత్తోయే చతుర్గుణే. ౧౫౦
చతుర్భాగావశేషే స్మిన్కషాయేచ పరిశ్రితే,
తతో నిక్షిప్య శుద్ధంచ గుడం శతపలోన్మితమ్. ౧౫౧

బీజపూరరసప్రస్థం ప్రస్థం చ సునిషణ్ణకం,
సుపక్వే లేహ్యతాం యాతి యవానీ త్రుటిదీప్యకే. ౧౫౨
వ్యోషం త్రిజాతకం చైవ క్రిమిఘ్నంచ పలం పృథక్,
అయోరజశ్చ త్రిపలం కిట్టస్య తు పలద్వయమ్. ౧౫౩
భృంగీస్వరససిద్ధస్య సూక్ష్మచూర్ణం తు వాపయేత్ ,
శీతే పూతేత్ర లేహ్యేతు క్షౌద్రం ప్రస్థద్వయం క్షిపేత్. ౧౫౪
ఏతచ్చించాదికం లేహ్యం శోఫపాండ్వామయాపహం,
శ్వాసకాసక్షయార్శాం హన్తి పీనసాంశ్చ విశేషతః, ౧౫౫
పార్శ్వశూలం ప్రమేహంచ గుల్మహృద్రోగనాశకం,

తా. చింతాకు ౧౦౦ పలములు, ఇనపచిట్టెము ౫౦ పలములు, చిత్రమూలము ౨౫ పలములు, అల్లము ౧౨౻ పలములు, తెల్లగలిజేరువేళ్లు ౬। పలము, దేవదారు ౬। పలము, చవ్యము ౪ పలములు, పిప్పలిమూలము ౪ పలములు, దశమూలములు ప్రత్యేకము పలముచేర్చి ౨ ద్రోణములనీళ్లువేచి నాలవపాలు మిగులనటులకాచి అందు ౧౦౦ పలముల పాతబెల్లము కలిపి, వడియగట్టి, పొయిమీదబెట్టికాచి మాదీఫలరసము ౧ ప్రస్థము, దూసరిరసము ౧ ప్రస్థము అందుచేర్చి లేహ్యపాకముగవండి ధనియాలు, ఓమములు రెండు, పెద్దయాలకులు, త్రికటుకములు, త్రిజాతకములు, వాయువిళంగములు వీనినన్నియు ప్రత్యేకము పలప్రమాణము చూర్ణించి లోహము 3 పలములు గుంటకలగ రసముతో వండిన మండూరము ౨ పలములు మెత్తగచూర్ణించి కలిపి చల్లారినపిదప ౨ ప్రస్థములు తేనెచేర్చి పూటకు కర్షప్రమాణము సేవించిన వాపు, పాండువు, శ్వాస కాస, క్షయ, పీనస, పార్శ్వశూల, ప్రమేహము, గుల్మము, హృద్రోగము వీనిని నశింపం జేయును.

### లఘుచించాదిలేహ్యము

చించాపత్రస్య తులామర్ధతులాం కృష్ణలోహశకలానామ్. ౧౫౬
ద్విద్రోణేఽపాం విపచేద్వసుభాగగతేథ గుడపలాన్యత్ర,
ప్రక్షిప్య పంచవింశతిమార్ద్రికశకలాని షోడశపలాని. ౧౫౭
ప్రస్థం పునర్నవాపాం విపాచ్య సాంద్రం పునస్తత్ర,
త్రికటుకజీరకచూర్ణం చతుష్పలం తత్సమం చ మండూరమ్.
దత్వావతార్య భాన్డే నిధాయ పక్షం తతో లీఢం,
వినిహన్తి పాండుశోఫగ్రహణీ ప్లీహ ప్రమేహరోగాంశ్చ. ౧౫౮

ఇదమశ్విభ్యాం దిష్టం హ్రస్వం చించాదికం లేహ్యం,

తా. చింతాకు ౧౦౦ పలములు, ఇనుపతునకలు ౫౦ పలములు వీనిని రెండు ద్రోణముల నీళ్లయందునిచి యెనిమిదవభాగము మిగులునటులకాచి బెల్లము ౨౫ పలములు, గలిజేరవేళ్లరసము ౧ ప్రస్థము కలిపి అందు ౧౬ పలముల అల్లపుఖండములుచేర్చి, శొంఠి, పిప్పలి, మిరియాలు, జీలకఱ్ఱ వీనిచూర్ణము ౮ పలములు, లోహభస్మము నాలుగుపలములు కలిపి పక్వముగవండి ౧౫ దినములు ధాన్యపుటమిడి సేవించిన పాండువు, వాపు, గ్రహణి ప్లీహ ప్రమేహము, ఇవియన్నియు నశించును. ఇది అశ్వినీదేవతలచే నిర్మింపబడిన లఘు చించాదిలేహ్య మనంబడును.

### పాండువులకు పంచకోలఘృతము

పంచకోలం యావశూకం భార్గీకుష్ఠఞ్చ పౌష్కరమ్. ౧౬౦
పలాంశాని తు సంయోజ్య హరీతక్యా శతత్రయం,
జలే చతుర్గుణే పక్త్వా పాదశేషేచ పావితే. ౧౬౧
క్షీరం దధిఘృతం చైవ క్వాథ తుల్యంవిమిశ్రయేత్,
పంచకోలాదికల్కంచ ప్రత్యేకం పలకల్పితమ్. ౧౬౨
మేళయిత్వా పచేన్మందం ఘృతశేషం చ పావయేత్,
మృదుపాకం ఘృతం సిద్ధం పానే నస్యేచ వస్తిషు. ౧౬౩
గుణాధికం భవేన్నౄణాం పాణ్డురోగే హలీమకే,
క్షయేచ రాజయక్ష్మాఖ్యే శస్తముక్తం భిషగ్వరైః. ౧౬౪
పంచకోలఘృతం చైతత్పూజ్యపాదేన సాధితం,

తా. పిప్పలి, పిప్పలిమూలము, చవ్యము, చిత్రమూలము, శొంఠి, యవక్షారము, భారంగి, కోష్ఠము, పుష్కరమూలము వీనినన్నిటిని ప్రత్యేకము ౧ పలభాగము, 300 కరక్కాయలు, అంతకు నాలుగింత లుదకములో వైచి నాలుగవభాగము మిగులునటుల కాచి అందు తిరిగి పైజెప్పంబడిన వాని చూర్ణము ప్రత్యేకపలముచొప్పున పాలు, పెరుగు, నెయ్యి వీనిని ప్రత్యేకము కషాయసమభాగములుగజేర్చి మందాగ్నిచే ఘృత పక్వముగవండి పానము, నస్యము, వస్తికర్మ వీనింజేసిన పాండురోగము, హలీమకము, క్షయ ఇవియన్నియు నశించును. ఇది పూజ్యపాదనిర్మితమగు పంచకోలఘృతము.

### మృత్తికా పాండువులకు వ్యోషాదిఘృతము

వ్యోషబిల్వద్విరజనీ త్రిఫలా ద్విపునర్నవాః. ౧౬౫

ముస్తాచాయోరజః పాఠా విడంగం దేవదారుచ,
వృశ్చికాళీచ భార్గీచ సక్షీరైస్తైర్ఘృతం శృతమ్. ౧౬౭

సర్వాన్ప్రశమయత్యాశు వికారాన్మృత్తికాకృతాన్,

తా. శొంఠి, పిప్పలి, మిరియాలు, మారేడువేరు, మానిపసపు, పసపు, కరకతాడి యుసిరికలు, తెల్లగలిజేరు, ఎఱ్ఱగలిజేరు, తుంగముస్తలు, లోహభస్మము, విషబొద్ది, వాయువిడంగములు దేవదారు, తేలుమణివేరు, భారంగి వీనినన్నిటిని చూర్ణించి పాలు, నెయ్యి వీనిని జేర్చి ఘృతపక్వముగ కాచి సేవించిన సమస్తపాండువులను నివర్తింపం జేయును.

## చందనాదితైలము

చందనం సరళం దార్వీ యష్ట్యైలావాలుకం శశీ. ౧౬౭

నఖం శైలేయకం కోపే పద్మకం ఘనకేసరౌ,
తక్కోలకం మురామాంసీ శైలేయం చ హరీతకీ. ౧౬౮

త్వగ్రేణుకే కిరాతంచ శారిబాతిక్తకాగరూ,
కిణిహీవాలకం ద్రాక్షా కషాయం సుపరిస్రుతమ్. ౧౬౯

తైలం మస్తు తథాలాక్షారసం చ సమభాగికం,
మందాగ్నౌ పాచయేత్తైలం సిద్ధం పానేషు వస్తిషు. ౧౭౦

నస్యేచాభ్యంజనేచైవ యోజయేచ్చ భిషగ్వరః,
హన్తి పాండుం క్షయం కాసం గ్రహాపస్మారకుష్ఠకాన్. ౧౭౧

మందజ్వరంచ పామానం బలవర్ణవివర్ధనం,
కరోతి దేహపుష్ట్యోజో మేధాప్రజ్ఞాభివర్ధనమ్. ౧౭౨

రూపసౌభాగ్యదం ప్రోక్తం సర్వభూతవశీకరం,
చందనాద్యమిదం తైలం నాత్ర కార్యా విచారణా. ౧౭౩

తా. చందనము, సరళదేవదారు, మానిపసపు, అతిమధురము, ఏలకులు, వట్టివేరు, కచ్చోరములు, నఖమనేద్రవ్యము, శిలాజితు, కంకోలములు, పద్మకాష్ఠము, తుంగముస్తలు, నాగకేసరములు, తక్కోలములు, జటామాంసి, రాతిపువ్వు కరకపింజెలు, లవంగపట్ట, రేణుకవిత్తులు, సీమనేలవేము, సుగంధపాల, కటుకరోహిణి, కృష్ణాగరు, ఉత్తరేణి, కురు వేరు, ద్రాక్ష వీనినొక్కొక్కపలము ద్రోణమునీటిలోవైచి కషాయముకాచి నూనె కషాయమునకు సరిగాఁజేర్చి మజ్జిక లేట, లక్కకషాయము వీనిని నూనెకు సమభాగ

ముగ జేర్చి మందాగ్నిచే తైలపక్వముగవండిన చందనాదితైలమసంబడును. దీనిని ప్రాశనము, వస్తికర్మ, నస్యము, శరీరమునకు లేపము వీనినిజేసిన పాండు, క్షయ, దగ్ధ,గ్రహబాధ, మంద జ్వరము, అపస్మారము, కుష్ఠము, గజ్జి వీనిని నశింపంజేసి బలము, కాంతి, పుష్టి, తేజస్సు, బుద్ధి, స్మృతి, రూపము, సౌభాగ్యము వీనిని గలుగంజేయుటయేగాక సర్వభూతవశీకరం బగును. ఇది సత్యము.

## పునర్నవాదితైలము

వర్షాభూదహనైరండ త్రిఫలామధుశిగ్రుకాః,
కరంజద్వయతర్కారీ సింధువారజలానిచ. ౧౩౪
తులామితాంశ్చతుర్ద్రోణే సలిలే విపచేచ్ఛనైః,
పాదావశిష్టే క్వాథేస్మిన్ క్షీరాఢకసమన్వితే. ౧౩౫
తైలం పాత్రం కణావహ్ని ర్దీప్యం యష్టిపునర్నవే,
శతపుష్పావాజిగంధా శారిబా వక్రకంటకమ్. ౧౩౬
వచానాగరసింధూత్థలవంగైలాస్సమాస్తథా,
వంగభస్మోగ్రగంధాచ కాన్తగంధకపుష్కరాః. ౧౩౭
చూర్ణయిత్వా మేళయిత్వా పచైత్తైలావశేషితం,
పక్షమభ్యంగయోగేన వాతపిత్తసముద్భవాన్. ౧౩౮
పాండుశోఫోదరానాహ దుష్టకుష్ఠాదికాన్జయేత్,

తా. తెల్లగలిజేరువేళ్లు, చిత్రమూలము, ఆముదపువేళ్ళు, త్రిఫలములు, ఎఱ్ఱ మునగవేళ్లు, కానుగవేళ్లు, నల్లకానుగవేళ్లు, తక్కిలివేళ్ళు, వావిలివేళ్ళు, కురివేరు ఇవి యన్నియు ప్రత్యేకము ౧౦౦ పలములుజేర్చి ౪ ద్రోణములనీళ్ళయందునిచి నాలుగో భాగము మిగులునటులకాచి అందు పాలు ౧ ఆఢకము, నూనె ౧ పాత్రముపైచి, పిప్పళ్లు, చిత్రమూలము, ఓమము, యష్టిమధుకము, తెల్లగలిజేరువేళ్ళు, సదాపవిత్తులు, పెన్నేరుగడ్డ, గూడపాల, చంద్ర, వస, శొంఠి సైంధవలవణము, లవంగములు, ఏలకులు, వంగభస్మము, నల్లవస, కాంతభస్మము, శుద్ధగంధకము, పుష్కరమూలము వీనిని సమాంశ ములుగ చూర్ణించి (నూనెకు ఆరవభాగము) చేర్చి తైలపక్వముగవండి ౧ పక్షము, అభ్యంజనముజేసిన వాతపైత్యసంబంధములగు పాండువు, శోఫ, అనాహము, దుష్టకుష్ఠువు ఇవి మానును.

## పాండువులకు అమృతహరీతకీ

శతావరీ భృంగరాజపునర్నవకురంటకైః. ౧౩౯

ప్రతిసప్తపలం చూర్ణం జలే క్వాథ్యం చతుర్గుణే,
పాదశేషం కషాయంతు వస్త్రపూతం సమాహరేత్. ౧౮౦

హారీతకీఫలం తస్మిన్ షష్ట్యుత్తరశతత్రయం,
పాచయేద్విధివచ్చైవ త్రింశద్దుగ్ధపలం క్షిపన్. ౧౮౧

భిత్త్వా నివారయేద్బీజాన్యార్ద్రితాం రక్షయన్ పునః,
షట్పలౌ రసగంధౌ చ శుద్ధపాత్రే క్షణం పచేత్. ౧౮౨

ఉత్తార్య చాలయేత్తావద్యావత్కఠినతాం వ్రజేత్,
చూర్ణయిత్వా మృతాసత్త్వ పలసప్తకమిశ్రితమ్. ౧౮౩

మధునా వటికాః కృత్వా షష్ట్యాధికశతత్రయం,
ఏకైకస్యామేకవటీ మభయాయాం నివేశయేత్. ౧౮౪

సూత్రేణ బంధయిత్వాథ ఘృతే క్షిప్త్వా ముహూర్తకం,
మధుభాండే క్షిపేత్ప్రాస్యేదేకైకాం భక్షయేద్దినమ్. ౧౮౫

శుష్కపాండుహరా చైషా హ్యమృతాఖ్యా హరీతకీ,

తా. శతావరి, గుంటగలగర, తెల్లగలిజేరు, గోరింట ఇవి ప్రత్యేకముగ ౭ పలముల వంతున జేర్చి చూర్ణించి ౧౧౨ పలముల ఉదకమునందు వైచి చతుర్థాంశశేషముగ కషాయముగాచి వడియగట్టి అందు కరక్కాయలు, ౩౬౦ వైచి, అందు ౩౦ పలములు పాలుచేర్చివండి పిదప కరక్కాయలబీజములను కత్తితో కాయపగిల్చివిడిపోకుండునటుల దీసి గంధకము ౬ పలములు పాదరసము ౬ పలములు పాత్రయందునిచి క్షణమాత్రము పచనచేసిన నది కరుగును. తరువాత గట్టియగును. పిదప దానిని చూర్ణించి అందు తిప్పసత్తు ౭ పలములుచేర్చి తేనెవైచి ౩౬౦ మాత్రలుజేసి పైజెప్పినకరక్కాయలలో నొక్కొకటి నునిచి నూలుతో చుట్టి ముహూర్తకాలమెండలో బెట్టి తేనెభాండమునందునిచి దినమున కొక్కొకటివంతున సేవించిన శుష్కపాండువును నశింపజేయును.

## సౌభాగ్యశుంఠి

నిస్త్వక్కుంతీం చార్ధతులాం ఖండయిత్వా భిషగ్వరః. ౧౮౬

భృంగరాజశ్చ భూపీలు ర్వర్షాభూర్వజ్రవల్లికా,
కురంటకాచ దుస్పర్శా వనశిగ్రుర్నిదిగ్ధికా. ౧౮౭

ఆర్ద్రికం చాటరూషంచ హ్యేతైర్భావ్యం క్రమాత్పృథక్,
ఛాయా శుష్కే తుతద్ద్రివ్యే శర్కరాం చ తులాం క్షిపేత్,

నిక్షిప్య పయసాం ద్రోణం గుడపాకేన పాచయేత్,
విడంగరాస్నాచవ్యాగ్నిన కణాజీరకరేణుకే. ౧౮౯
త్రిపుష్పం నాగకుసుమం సైంధవం చాజమోదకం,
ద్వితుూరం త్రిసుగంధంచ శిలాజిద్ధాన్యకం విషాం. ౧౯౦
కచోరం మరిచం దీప్యమజాజీ గ్రంథికం తథా,
బిడం తాళీసకం భార్జ్గి మాలతీఫలమేవచ. ౧౯౧
మిశీ కంకోలకం వహ్నిజ్జాతిపత్రంచ బోళకం,
నిష్క షోడశమానేన పృథగ్ద్రవ్యాణి దాపయేత్. ౧౯౨
సర్వం సంచూర్ణితం కృత్వా చూర్ణం తద్వస్త్రగాళితం,
రసాయనమిదం శ్రేష్ఠం సర్వరోగనిషూదనమ్. ౧౯౩
మధునా దాపయేత్ప్రీతరనుపానైస్సమంభిషక్,
కాసశ్వాసజ్వరాన్ హిక్కామరుచిం హృది వేదనామ్. ౧౯౪
గ్రంథించ యోనిశూలం చ కటివాతంచ కంపనం,
సంధివాతం కుక్షిశూలం హృచ్ఛూలం శోఫనామకమ్. ౧౯౫
అంగమర్దం శిరోవాతం సూతికాష్టకమేవ చ,
ఆధ్మానం చాంగదాహంచ రక్తస్రావంచ శుక్లకమ్. ౧౯౬
విషమం సన్నిపాతంచ హ్యష్టశూలం తథైవచ,
గుల్మవిద్రధికాంశ్చైవ సూతికాజ్వరమేవచ. ౧౯౭
అన్నద్వేషం నేత్రదాహం పీనసంచ శిరోభ్రమం,
సప్తధాతుగతాం జూర్తిం పురాణంచ జ్వరం హరేత్. ౧౯౮
శీతజ్వరం ముఖరుజం వ్రణాంశ్చ వివిధానపి,
అజీర్ణం చాతిసారంచ నష్టవీర్యత్వమేవచ. ౧౯౯
గర్భస్రావం కంఠశోషం విడ్బంధం చాంత్రకూజనం,
కామిలాం పాండురోగంచ వివిధాన్నాశయేత్క్షయాన్. ౨౦౦
ప్రదరం పిటకం స్ఫోటం బహిరన్తస్థశూలకం,
సౌభాగ్యపుష్టిదా శ్రేష్ఠా ప్రశస్తా సూతికారుజి. ౨౦౧
సౌభాగ్యశుంఠీ విఖ్యాతా భారద్వాజేన నిర్మితా,

తా. చిప్పిననోంతి గల పలములు సన్నపలుకులుగా నొనర్చి వానిని గుంటగలగ రాకు నేలఉసిరికెఆకు, తెల్లగలిజేరాకు, నల్లేరు, గోరింటాకు, దురదగొండి కారుమునగ, ములక, అల్లము, అడ్డసరము వీని రసములచే ప్రత్యేకము నొక్కొకదినము భావనజేసి నీడనుయెండించి అందు నూరుపలములచక్కెర, ఒకద్రోణము పాలునైచి గుడపాకముగ వండి పిదప అందు వాయువిళంగములు, దుంపరాష్న, చవ్యము, పిప్పళ్ళు, జీలకఱ్ఱ, రేణుకలు, లవంగములు, నాగకేసరములు, సైంధవలవణము, ఓమము, సద్యక్షారము, వెలిగారము, మంచిగంధపుచెక్క, అగరు, కృష్ణాగరు, శిలాజతు, ధనియాలు, వస, కచ్చూరములు, మిరియాలు, కురాసానిఓమము, నల్లజీలకఱ్ఱ, మోడి, బిడాలవణము, తాళిశపత్రి, భారంగి, జాజికాయలు, సదాపవిత్తులు, తక్కోలములు, చిత్రమూలము, జాపత్రి, బాలింతబోళము ఇవియన్నియు ప్రత్యేకము ఒకపలము వంతున గ్రహించి చూర్ణించి వస్త్రఘాలిత మొనర్చి పై ఔషధమునందువైచి (యిరువైపలముల ఆవునెయ్యిచేర్చి,) లేహ్యాపాకముగవండి ప్రాతఃకాలమున తేనెతో సేవించిన కాస, శ్వాస, జ్వరము, ఎక్కిళ్ళు, అరుచి, హృదయవేదన, గ్రంధిరోగము, యోనిశూల, కటివాతము, కంపవాతము, సంధివాతము, కుక్షిశూల, హృదయశూల, వాపు, అంగమర్దము, శిరోవాతము, అష్టసూతికారోగములు, ఆధ్మానవాయువు, శరీరతాపము, రక్తస్రావము, శుక్లస్రావము, విషమసన్నిపాతములు, అష్టశూలలు, గుల్మము, విద్రధి, సూతికాజ్వరము, అన్నద్వేషము, నేత్రదాహము, పీనస, తలదిరుగుట, సప్తధాతుగతజ్వరము, పురాణజ్వరము, శీతజ్వరము, ముఖరోగము, నానావిధములగు వ్రణములు, అజీర్ణము, అతిసారము, నష్టవీర్యము, గర్భస్రావము, కంఠశోష, మలబద్ధము, పేగులరచుట, కామిల, పాండువు, అన్నిక్షయలు, ప్రదరము, పిటకలు, స్ఫోటకము, శరీరము వెలపల లోపల నుండునొప్పి వీనినన్నిటిని నివర్తింపచేయుటయేగాక సౌభాగ్యము పుష్టి వీనినిగలుగంజేయును. ఇది సూతికారోగమునకు మిక్కిలి ప్రశస్థముగనుండును. ఇది, భరద్వాజ మహామునిచే నిర్మింపబడిన సౌభాగ్యశొంఠి యని యెరుంగవలయును.

### మహాసౌభాగ్యశుంఠీ

ప్రస్థమాత్రంతు గోక్షీరం శర్కరాపలవింశతిః. ౨౦౨
సమాలోడ్యసుసంపాచ్య లేహ్యపాకేవధారితే,
గ్రంధికం మరిచం భార్గీ చాతుర్జాతం విడంగకమ్. ౨౦౩

జీరద్వయం కరికణాతగరం దీప్యకద్వయం,
వరాళకుష్ఠమధుకమాంసీ తాళీసపత్రకమ్. ౨౦౪

రాస్నాబోళం పృథక్సర్వం త్రినిష్కం పరికల్పయేత్,
ధాన్యాశ్వగంధావహ్నీనాం పలార్ధంచ పృథక్పృథక్. ౨౦౫
పంచనిష్కప్రమాణంతు లోహం భృంగరజ స్తథా,
త్రింశన్నిష్కమితా శుంఠీ మిశీషోడశనిష్కకా. ౨౦౬
సర్వమేకత్ర సంచూర్ణ్య యోజయేన్మతిమాన్భిషక్,
కుడవం గోఘృతం దద్యాన్మధు ద్వికుడువం స్మృతమ్. ౨౦౭
ఏవం సుసాధితాం శుంఠీం ప్రాతరుత్థాయ సేవయేత్,
సేవనాత్సూతికావాయుం గ్రహణీం నైకరూపిణీమ్. ౨౦౮
నాశయేదాశు చానాహం వాతపైత్త్యాదికాం స్తథా,
జ్వరదాహారుచిచ్ఛర్ది పాండుగుల్మాగ్నిమాంద్యకమ్. ౨౦౯
కరపాదవిదాహం చ సర్వరోగం వినాశయేత్,
మహాసౌభాగ్యనామ్నీయం శుంఠీతి ప్రథితా భువి. ౨౧౦

తా. ఒకప్రస్థము ఆవుపాలలో ౨౦ పలములచక్కెరవైచి కలిపి లేహ్యపాకముగ నొనర్చి అందు మోడి, మిరియాలు, భారంగి, చాతుర్జాతములు, వాయువిళంగములు, జీలకఱ్ఱ, నల్లజీలకఱ్ఱ, గజపిప్పళ్లు, గ్రంథితగరము, ఓమము, ఖురాసానిఓమము, లవంగములు, చంగల్వకోష్ఠు, అతిమధురము, జటామాంసి, తాళిసపత్రి, సన్నరాస్న, బాలింతబోళము వీనిని వేర్వేరుగ మూడునిష్కములు; ధనియాలు, పెన్నేరుగడ్డ, చిత్రమూలము వీనిని ప్రత్యేకము అరపలము; లోహము, గుంటగలగరచూర్ణము వీనిని ప్రత్యేకముగ అయిదు నిష్కములు; చివ్వినశొంఠి ముప్పదినిష్కములు; సోపు ౧౬ నిష్కములు వీనినన్నిటిని ఏకముగ చూర్ణించిచేర్చి లేహ్యపాకముగా వండి ఒకకుడువము ఆవునెయ్యి, రెండుకుడువములు తేనెచేర్చిన సిద్ధమగును. దీనిని ప్రాతఃకాలమునసేవించిన సూతికావాయువు, అనేకరూపమగుగ్రహణి, ఆనాహము, వాతపైత్యము మొదలగురోగములు జ్వరము, దాహము, అరుచి, వాంతి, పాండు, గుల్మము, అగ్నిమాంద్యము, కరపాదదాహము, మొదలగు సర్వరోగముల నశింపజేయును. ఇది మహాసౌభాగ్యశొంఠి యనంబడును.

### పాండువులకు లోహాసవము

లోహచూర్ణం త్రికటుకం త్రిఫలాంచ యవానికాం,
విడంగం ముస్తకం చిత్రం పృథక్ పలచతుష్టయమ్. ౨౧౧
ధాతకీకుసుమానాం తు ప్రక్షిపేత్పలవింశతిం,
చూర్ణీకృత్య తతఃక్షౌద్రం చతుష్షష్టిపలం క్షిపేత్. ౨౧౨

దద్యాద్గుడతులాం తత్ర జలద్రోణద్వయం తథా,
ఘృతభాండే వినిక్షిప్య నిదధ్యాన్మాసమాత్రకమ్. ౨౧౩
లోహాసవమముం మర్త్యః పిబేదగ్నికరం పరం,
పాండుశ్వయథుగుల్మాని జఠరాణ్యర్శసాం రుజమ్. ౨౧౪
కుష్ఠం ప్లీహామయం కండూం కాసం శ్వాసం భగందరం,
అరోచకంచ గ్రహణీం హృద్రోగంచ వినాశయేత్. ౨౧౫

తా. లోహభస్మము, శొంఠి, మిరియాలు, పిప్పళ్ళు, కరక, తాడి, ఉసిరికెలు, ఓమము, వాయువిడంగములు, తుంగముస్తలు, చిత్రమూలము ఇవి ప్రత్యేకము ౪ పలములు, ఆకెవువ్వ ౨౦ పలములు వీనిని చూర్ణించి అందు ౬౪ పలములు తేనె, ౧౦౦ పలములు బెల్లము, రెండుద్రోణముల ఉదకము నునిచి యిది అంతయు నేతికుండలో నొక మాసము ముఖము బంధించియుంచిన సిద్ధమగును. దానిని లోహాసవమనియెదరు. దీనిని సేవించిన అగ్నిపుష్టికలుగుటయేగాక పాండువు, వాపు, గుల్మము, జఠరము, అర్శస్సు, కుష్ఠము, ప్లీహ, కండు, కాస, శ్వాస, భగందరము, అరుచి, గ్రహణి, హృద్రోగము వీని నన్నిటిని నివర్తింపజేయును.

---

## కామిలా ప్రకరణమ్

### కామిలారోగకర్మవిపాకము

శ్లో. కామిలీ భక్తచోరస్స్యాత్తస్య వక్ష్యామి నిష్కృతిం,
కుర్యాచ్చ పక్షిరాజంచ విష్ణోర్వాహనముత్తమమ్. ౧
సువర్ణేన యథా శక్త్యా పక్షయోర్మౌక్తికద్వయం,
నాసికాయాం తథా వజ్రముత్తరీయంచ రాజతమ్. ౨
ఏవం కృత్వా గరుత్మంతం ఘృతద్రోణోపరి న్యసేత్,
శ్వేతవస్త్రేణ సంవేష్ట్య శ్వేతమాల్యైస్సమర్చయేత్. ౩
సర్వశాస్త్రార్థతత్త్వజ్ఞం వైష్ణవం ధర్మపాఠకం,
బ్రాహ్మణం త్వర్చయేచ్ఛక్త్యా యజమానస్స్వశక్తితః. ౪
ఉపచారైష్షోడశభిర్దద్యాత్తస్మై విహంగమం,

తా. పూర్వజన్మమందు అన్నము దొంగిలించినవాడు కామిలారోగియగు. అతనికి నిష్కృతి చెప్పంబడుచున్నది. బంగారముతో యథాశక్తిగ విష్ణుదేవునకు వాహనమగు

గరుత్మంతుని ప్రతిమను జేయించి దాని రెండురెక్కలయందు రెండుముత్యములు, ముక్కు యందు వజ్రము, రజితవికారమగు ఉత్తరీయముగలదిగ జేయించి (౧౦-౪ రూపాయల యెత్తు,) ఘృతద్రోణమునం దునిచి తెల్లనివస్త్రమునుజుట్టి తెల్లనిపుష్పమాలికలచే పూజించి, సర్వశాస్త్రములయొక్క వాస్తవమును దెలిసినవాడును విష్ణుభక్తుడును ధర్మపాఠకుడగు బ్రాహ్మణుని యథాశక్తిగ షోడశోపచారములచే పూజించి యీప్రతిమను దానంబివ్వ వలయును.

### కామిలారోగాధి దేవతస్వరూపము

పీతాంగః కామిలారోగః కపాలముసలాన్వితః. ౫
పూజావిధానేత్వాతంక దేవతాత్వ ఉదాహృతః,

తా. కామిలారోగి ఆతంకదేవతాప్రతిమను పూజించునప్పుడు పచ్చనిశరీరము చేతియందు కపాలము ముసలాయుధముల నుంచుకొనియుండునటుల జేసి పూజించ వలయును.

### కామిలానిదానము

పాండురోగీ తు యోత్యర్థపిత్తలాని నిషేవతే. ౬
అస్య పిత్తమసృఙ్మాంసం దగ్ధ్వా రోగాయ కల్పతే,

తా. పాండురోగముగలమనుష్యుడు మిక్కిలి పిత్తకరమగుపదార్థములను భక్షించిన పిత్తము వానియొక్కరక్తమును మాంసమును దహించి కామిలారోగమును కలుగం జేయును. మరియు పాండువులేకనే పిత్తపదార్థములను భక్షించుటచే కామిల జనించునని గూడ యెరుంగవలయును.

### కామిలాలక్షణము

హారిద్రనేత్రస్సుభృశం హారిద్రత్వఙ్నఖాననః. ౭
రక్తపీతశకృన్మూత్రో భేకవర్ణో హతేంద్రియః,
దాహాఽవిపాకదౌర్బల్యం సదనారుచికర్శితః. ౮
కామిలాబహుపిత్తైషా కోష్ఠశాఖాశ్రయామతా,

తా. కామిలారోగము జనించినమనుజునికి నేత్రములు, చర్మము, గోళ్ళు, ముఖము ఇవి మిగుల పసుపువర్ణములుగనుండుట; మలమూత్రములు రక్తమిశ్రిత పీతవర్ణములుగ నుండుట; ఇంద్రియపటుత్వములేకుండుట; వర్షాకాలమందలి కప్పవలె పసుపుఛాయగలిగి యుండుట; దాహము, అజీర్ణము, అశక్తి, గ్లాని, అరుచి ఇట్టిలక్షణములుగలిగియుండును.

మరియు నీరోగము పిత్తాధిక్యమువలన జనించి కోష్ఠస్థానమందలి కరపాదములయందు నాశ్రయించియుండును.

కుంభకామిలానిదానము

కాలాన్తరాత్ఖరీభూతా కృచ్ఛ్రా స్యాత్కుంభకామిలా. ౯

తా. కామిలారోగము శరీరమునందు చిరకాలము నుండుటచే ప్రకోపించి కోష్ఠాశ్రయమగుటచే కుంభకామిల యనంబడును. ఇది కృచ్ఛ్రసాధ్యము.

కామిలా౽సాధ్యలక్షణములు

కృష్ణపీత శకృన్మూత్రో భృశంశూనశ్చ మానవః,
సరక్తాక్షి ముఖచ్ఛర్ది విణ్మూత్రో యశ్చ తామ్యతి. ౧౦

తా. మలము కృష్ణవర్ణముగను, మూత్రము పీతవర్ణముగను, సర్వాంగములయందు వాపు, నేత్రములు, ముఖము వమనము, మలము, మూత్రము ఇవి రక్తవర్ణములుగ నుండుట ఇట్టిలక్షణములుగలిగి మిక్కిలి అశక్తికలిగియున్న కామిలారోగి జీవింపడు.

దాహారుచితృడానాహ తంద్రామోహ సమన్వితః,
నష్టాగ్నిసంజ్ఞః క్షిప్రంహి కామిలావాన్విపద్యతే. ౧౧

తా. కామిలారోగికి తాపము, అరుచి, దప్పి, కడుపుబ్బు, తంద్ర, మోహము అగ్నిమాంద్యము, స్మృతి నాశము ఇట్టిలక్షణములుగల కామిలారోగి శీఘ్రముగా జనిపోవును.

ఛర్ద్యరోచకహృల్లాసజ్వరక్లమనిపీడితః,
నశ్యతి శ్వాసకాసార్తో విడ్భేదీ కుంభకామలీ, ౧౨

తా. వాంతి, అరుచి, ఓకరింత, జ్వరము, గ్లాని శ్వాస, కాస, మలముండలుగట్టుట ఇట్టిలక్షణములుగల కుంభకామిలారోగి జీవింపడని యెరుంగవలయును.

హాలీమకకామిలాలక్షణము

యదాతు పాండువర్ణస్స్యాద్ధరితశ్యావపీతకః,
బలోత్సాహక్షయస్తంద్రా మందాగ్నిత్వం మృదుజ్వరః. ౧౩
స్త్రీష్వహర్షోంగమర్దశ్చ శ్వాసస్తృష్ణారుచిర్భ్రమః,
హాలీమకం తదా తస్య విద్యాదనిలపిత్తతః. ౧౪

తా. శరీరము తెలుపు, పసుపు, శ్యావవర్ణము, ఆకుపచ్చ ఇట్టివర్ణములుగలిగి బలము, ఉత్సాహము ఇవిక్షీణించుట; తంద్ర, అగ్నిమాంద్యము, లఘుజ్వరము, స్త్రీవిషయమందు అప్రీతి, ఒడలునులుపు, శ్వాస, దప్పి, అరుచి, భ్రమ ఇట్టిలక్షణములుగలది వాతపైత్యజనితహాలీమకమని యెఱుంగవలయును.

## పానకీలక్షణము

సంతాపో భిన్నవర్చ_స్త్వం బహిరంతశ్చ పీతతా,
పాండుతా నేత్రరోగశ్చ పానకీలక్షణం వదేత్. ౧౫

తా. దాహము, విచ్ఛేదము *శరీరములోపల వెలపల పచ్చగను, తెల్లగను నుండుట అభిష్యందాది నేత్రరోగము ఇట్టిలక్షణములుగలది పానకీరోగమని తెలిసికొనవలయును.

## హాలీమకచికిత్సాక్రమము

పాండురోగక్రియాం సర్వాం యోజయేచ్చ హాలీమకే,
కామిలాయాంతు యా దృష్టా సాపి కార్యా భిషగ్వరైః. ౧౬

తా. హలీమకమునందు పాండురోగచికిత్సలు, లేక కామిలారోగోపక్రమములు జేయవలయును.

## కామిలాకషాయములు

మధూళికామృతానింబవాసాకతకవాలుకైః,
కషాయః కామిలాం హన్యాత్ససితాఘృతమాక్షికః. ౧౭

తా. పిన్నయిప్పపువ్వు, తిప్పతీగె, వేపయీనెలు, అడ్డసరపుయీనెలు, చిల్లగింజలు, వట్టివేరు వీనిని కషాయముబెట్టి, చక్కెర, నెయ్యి, తేనె వీనిని కలిపిపుచ్చుకొనిన కామిలారోగము నివర్తించును.

పిబేన్నికుంభకల్కం వా ద్విపలం శీతవారిణా,
కుంభస్య చూర్ణం క్షౌద్రం వా త్రైఫలేన రసేనవా. ౧౮

తా. నాగదంతిచూర్ణము రెండుపలములు చల్లనీళ్లతోగాని లేక తెల్లతెగడచూర్ణము తేనెతోగాని త్రిఫలకషాయముతోగాని పుచ్చుకొనిన కామిల నివర్తించును.

త్రివృతానాగరం దన్తీ గవాం క్షీరం సశర్కరం,
త్రిఫలాయాగుడూచ్యావాదార్వ్యానింబస్యవారసమ్. ౧౯
ప్రాతఃప్రాతర్మధుయుతం పిబే చ్ఛేత్కామిలా హరేత్,

తా. తెల్లతెగడ, శొంఠి, దంతివేరు వీనిచూర్ణమును ఆవుపాలు చక్కెర వీనితో చేర్చి పుచ్చుకొనినను, లేక త్రిఫలకషాయము, తిప్పతీగకషాయము మానిపసపుకషాయము,

* శరీరములోపల పచ్చగాను తెల్లగాను నుండుట యనగా మలమూత్రాదులయందారంగు కలిగియుండుట యనియెరుగవలెను,

వీనిలో దేనిచేనైనను ప్రతిదినము ప్రాతఃకాలమునందు తేనె చేర్చిసేవించిన కామిలా రోగము నివర్తించును.

దళనిమ్బా ఘటా శుంఠీ ద్వినిమ్బా చ రసస్తయోః. ౨౦
ఆమలక్యభయాక్వాథప్సుతో హన్తి కామిలాం,

తా. నేలవుశిరికెసమూలము పదివరహాలయెత్తు, శొంఠి రెండువరహాలయెత్తు వీనిని నూరి రసముతీసి పుచ్చుకొనినను, లేక కషాయముబెట్టి పుచ్చుకొనినను, లేక ఉశిరికె, కరక్కాయ వీనిని కషాయముబెట్టి అందు చక్కెరచేర్చి పుచ్చుకొనినను కామిలారోగము మానును.

మూలం గవాక్ష్యామత్స్యక్ష్యానీల్యాక్కర్కటశృంగికా. ౨౧
మాహిషేణ తు తక్రేణ విదార్యాః పల్లవానిచ,
మధుకం వా హిమోదేన సితాకతకచందనే. ౨౨

తా. తెల్లదింటెనవేరు, పొన్నగంటివేరు, నీలివేరు, కర్కాటకశృంగి, నేలగుమ్ముడు చిగుళ్లు వీనిలో దేనినైన బర్రెమజ్జిగతోనూరి పుచ్చుకొనినను లేక యష్టిమధుకము, పంచదార, చిల్లగింజలు, చందనము వీనిని చల్లనినీళ్లతో నూరి పుచ్చుకొనినను కామిలా రోగము మానును.

త్రిఫలాయా గుడూచ్యా వా దార్వ్యా నింబస్య వా రసం,
ప్రాతర్మధుయుతం వైద్యః కామిలార్తాయ యోజయేత్. ౨౩

తా. కరక తాడి యుశిరికెల కషాయముగాని, తిప్పతీగె కషాయముగాని, మ్రాని పసపు కషాయముగాని, వేపయాకులకషాయముగాని ప్రాతఃకాలమునందు తేనెచేర్చి సేవింపజేసిన కామిలారోగము నివర్తించును.

త్రిఫలా నింబకైరాత తిక్తావాసామృతాభవః,
క్వాథో మధుయుతో హన్తి కామిలాం పాండుతామపి. ౨౪

తా. కరక, తాడి, యుశిరికెలు, వేప, నేలవేము, అడ్డసరము, తిప్పతీగె వీనిని కషాయముబెట్టి తేనెచేర్చి పుచ్చుకొనిన కామిల పాండువు ఇవి నశించును.

### గుడూచీకల్కము

గుడూచీపత్రకల్కం వా పిబేత్తక్రేణ కామలీ,

తా. తిప్పతీగెఆకు కల్కముచేసి మజ్జిగజేర్చి పుచ్చుకొనిన కామిలారోగము నివర్తించును.

హలీమకమునకు గుడూచిస్వరసము

గుడూచీ స్వరసస్సర్పిస్సక్షీరం మాహిషం ఘృతమ్. ౨౫
చతుర్గుణేన పయసాపాయయేత్తద్ధలీమకే,

తా. తిప్పతీగెరసము, నెయ్యి, పాలుచేర్చిగాని యెనుమునెయ్యి, నెయ్యికి నాలుగింతలు పాలుచేర్చిగాని పుచ్చుకొనిన హలీమకము మానును.

ధాత్ర్యాదిచూర్ణము

ధాత్రీ లోహరజోవ్యోషనిశాక్షౌద్రాజ్యశర్కరాః. ౨౬
లీఢా నివారయంత్యాశు కామిలాముద్ధతామపి,

తా. ఉశిరికెవొలుపు, లోహభస్మము, శొంఠి, పిప్పలి, మిరియాలు, పసపు వీనిని సమముగ చూర్ణించి తేనె, నెయ్యి, చక్కెర వీనినిచేర్చి సేవించిన కామిలారోగము నివర్తించును.

అయోరజఆదిచూర్ణము

అయోరజోవ్యోషవిడంగచూర్ణం లిహ్యాద్ధరిద్రాత్రిఫలాన్వితం వా.
సశర్కరాకామిలినాం త్రిభండీ హితాగవాక్షీసగుడాచ శుంఠీ,

తా. లోహభస్మము, శొంఠి, పిప్పలి, మిరియములు, వాయువిళంగములు, పసపు, కరక, తాడి, ఉశిరికెలు వీనిని చూర్ణించి శర్కరతోచేర్చిగాని లేక తెగడచూర్ణమును చక్కెరతోచేర్చిగాని తెల్లదింటెనచూర్ణము, శొంఠిచూర్ణము వీనిని బెల్లముతోచేర్చిగాని సేవించిన కామిలారోగము నివర్తించును.

లోహాదిచూర్ణము

లోహచూర్ణం నిశాయుగ్మం త్రిఫలాం కటురోహిణీమ్. ౨౭
ప్రలిహ్యా మధుసర్పిర్భ్యాం కామిలార్తస్సుఖీ భవేత్,

తా. లోహభస్మము, పసపు, మానిపసపు, కరక, తాడి, ఉశిరికెలు, కటుకరోహిణి వీనిని చూర్ణించి తేనె నెయ్యి కలిపి సేవించిన కామిల నివర్తించును.

దార్వ్యాదిచూర్ణము

దార్వీం సత్రిఫలాం వ్యోషం విడంగమయసో రజః. ౨౮
మధుసర్పిర్యుతం లిహ్యాత్కామిలాపాండురోగవాన్,

తా. మ్రానిపసపు, త్రిఫలములు, శొంఠి, పిప్పలి, మిరియములు, వాయువిడంగములు వీనిని చూర్ణించి అయోభస్మముచేర్చి తేనె నెయ్యి వీనితో కలిపి సేవించిన కామిల పాండురోగము ఇవి నివర్తించును.

ఏలాదిచూర్ణము

ఏలాజీరకభూధాత్రీ సితాగవ్యేన భావయేత్. ౩౦
ప్రాతస్సంసేవనం కుర్యాత్కామిలానాశనం పరం,

తా. ఏలకులు, జీలకఱ్ఱ, నేలయుశిరికె వీనిని సమముగ చూర్ణించి చక్కెరచేర్చి ఆవుపాలతో భావనజేసి ప్రాతఃకాలమున పుచ్చుకొనిన కామిల నివర్తించును.

హారిద్రాచూర్ణము

నిశాచూర్ణం కర్షమితం దధ్నః పలమితం తథా. ౩౧
ప్రాతః ప్రసేవనం కుర్యాత్కామిలానాశనం పరం,

తా. పసపుచూర్ణమును కర్షప్రమాణము ౪ కర్షముల పెరుగులో కలిపి పుచ్చుకొనిన కామిల నివర్తించును.

అయోరజాదిచూర్ణము

తుల్యం హ్యయోరజః పథ్యానిశయోః క్షౌద్రసర్పిషా. ౩౨
లోడితం కామలీ లిహ్యాద్గుడక్షౌద్రేణ వా భయా,

తా. లోహభస్మము, కరకచూర్ణము పసపు వీనిని సమముగచేర్చి తేనె నెయ్యి వీనిలో కలిపి సేవించినను లేక కరకచూర్ణమును బెల్లము తేనె వీనితో కలిపి సేవించినను కామిల నివర్తించును.

కామిలకు పునర్నవాదిలేహ్యము

పునర్నవాయామూలానాం తులామానం పచేత్తతః. ౩౩
హస్తికర్ణి చాశ్వగంధా శైలేయం శిగ్రుమూలకం,
దశమూలం బలాభార్గీ మర్కటీ వహ్నిమూలకమ్. ౩౪
కునింబారగ్వధానీలీ వరాదారుద్వికుండలీ,
నిర్గుండీ నీలినీ కుంభానారంగం హ్యాటరూషకమ్, ౩౫
అగ్నిమంథాద్వితులసీ శౌనాసీరీ చ గోక్షురం,
ఏతాని సర్వవస్తూని పృథగ్దశపలాని చ. ౩౬
ద్రోణేషాం పాదశేషేస్మిన్ కషాయే చ పరిశ్రితే,
త్రింశత్పలం గుడం దత్వా పురాణం చ విపాచయేత్. ౩౭
త్రికటు త్రిఫలారాస్నానతచవ్యాగ్నిమూలకం,
తాళీసం జాతిపత్రం చ వరాళం ధాన్యకం నిశా. ౩౮

విడంగం చాజమోదంచ చాతుర్జాతం చ రామఠం,
తక్కోలం మాంసికం భార్గి కాన్తం లోహంచ పుష్కరమ్. ౩౯
జీరద్వయంచ మండూరం సైంధవం హస్తిపిప్పలీ,
సర్వమేతత్సమం చైవ పృథక్కర్షం విచూర్ణయేత్. ౪౦
సాంద్రపాకం సముత్తార్య శీతే పుష్పరసం క్షిపేత్,
లేహ్యరాజం చాక్షమాత్రం ద్వికాలం సేవయేత్తతః. ౪౧
కామిలాం పాండురోగంచ కాసం శ్వాసం హలీమకం,
ఐకాహికం ద్వ్యాహికంచ పురాణం శ్వయథుం హరేత్. ౪౨
సర్వసాదం క్షయం హన్యాద్రక్తపిత్తం చ విద్రధిమ్,
నాశయేన్నాత్ర సందేహః కశ్యపో మునిరబ్రవీత్. ౪౩

తా. తెల్లగలిజేరువేళ్లు ౧౦౦ పలములు; బలరక్కసిగడ్డ, పెన్నేరుగడ్డ, ములుగోరింటవేరు, కారుమునగగడ్డ, దశమూలములు, చిట్టాముట్టివేరు, భారంగి, దూలగొండివేళ్లు, చిత్రమూలము, నేలవేము, రేలవేళ్లు, నీలివేళ్లు, కరక, తాడి, ఉశిరికెలు, దేవదారు, తెల్లపుష్పి, నల్లపుష్పి, వావిలి, నల్లవావిలి, తెగడ, నారదబ్బవేళ్లు, అడ్డసరము, చిరిసెల్లివేరు తులసి, భూతులసి, పెద్దపాపర, పల్లేరు వీనిని ప్రత్యేకముగ ౧౦ దేసిపలములుచేర్చి ౪ తూములనీళ్లయందునిచి ౪-వ భాగము మిగులునటుల కషాయముకాచి అందు పాతబెల్లము ౩౦ పలములు కలిపి సాంద్రపాకముగవండి త్రికటుకములు, త్రిఫలములు, రాస్న, గ్రంథితగరము, చవ్యము, చిత్రమూలము, మోడి, తాళీసపత్రి, జాపత్రి, లవంగములు ధనియాలు, పసపు, వాయువిడంగములు, ఓమము, లవంగపు (దాల్చిని చక్క, ఆకుపత్రి, ఏలకులు, నాగకేసరములు, ఇంగువ, తక్కోలములు, జటామాంసి, భారంగి, కాంతము లోహము, పుష్కరమూలము, జీలకఱ్ఱ, నల్లజీలకఱ్ఱ, మండూరము, సైంధవలవణము, గజపిప్పళ్లు వీనినన్నిటిని ప్రత్యేకము కర్షమెత్తు చూర్ణించి అందుచేర్చి దింపిచల్లారిన పిమ్మట తేనెచేర్చి (ధాన్యపుటంబిడి)అక్షమాత్రము సేవించిన కామిల, పాండువు, కాస, శ్వాస, హలీమకము, ఏకాహికము, ద్వ్యాహికము, పురాణజ్వరము, వాపు, స్వరక్షయము, క్షయ రక్తపిత్తము, విద్రధి వీనిని నశింపంజేయును. ఇది కశ్యపమునిచే వచింపబడిన పునర్నవాది లేహ్యమనంబడును.

### హలీమకమునకు ఆమలక్యాది లేహ్యము

రసమామలకానాంతు సంశుద్ధం యంత్రపీడితం,
ద్రోణం పచేచ్ఛ మృద్వగ్నౌ తత్రేమాని ప్రదాపయేత్. ౪౪

చూర్ణితం పిప్పలీప్రస్థం మధుకం ద్విపలం తథా,
ప్రస్థం గోస్తనికాయాశ్చ ద్రాక్షాయాః కల్కపేషితమ్. ౪౫
శృంగబేరపలే ద్వే తు తుగాక్షీర్యాః పలద్వయం,
తులార్థం శర్కరాయాశ్చ ఘనీభూతం సముద్ధరేత్. ౪౬
మధుప్రస్థసమాయుక్తం లేహయేత్పలసమ్మితం,
హలీమకం కామిలాంచ పాండుత్వం చాపకర్షతి ౪౭

తా. యంత్రముచే తీయబడిన శుద్ధమగు ఉసిరికకాయలరసము ద్రోణప్రమాణము గ్రహించి మృద్వగ్నియందు కాచి అందు పిప్పలిచూర్ణము ౧ ప్రస్థము, యష్టిమధుకము ౨ పలములు, కల్కముగ నొనర్పబడిన గోస్తనీ ద్రాక్ష ౧ ప్రస్థము, శొంఠి, తవక్షీరి ఇవి ప్రత్యేకము ౨ పలములు చక్కెర ౫౦ పలములుచేర్చి లేహ్యపాకముగవండి దించి అందు ౧ ప్రస్థము తేనె యునిచి (ధాన్యపుటమిడి) ౧ పలమువంతున భక్షించిన హలీమకము, కామిల, పాండువు వీనిని నశింపజేయును.

హలీమకమునకు సితాదిలేహ్యము

సితాం తిక్తా బలాయష్టి త్రిఫలారజనీయుగైః,
లేహ్యం లిహ్యాత్సమధ్వాజ్యం హలీమకనివృత్తయే. ౪౮

తా. కటుకరోహిణి, చిట్టాముట్టి, యష్టిమధుకము, కరక, తాడి, యుశిరికలు, మ్రానిపసపు, పసపు వీనినిచూర్ణించి చక్కెరచేర్చి తేనె నెయ్యి వీనిలో కలిపి పుచ్చుకొనిన హలీమకము నివర్తించును.

కుంభకామిలకు పంచాస్యరసము

మృతసూతాభ్రకాన్తాని తీక్ష్ణం వై మృతమాక్షికం,
దేవదారుద్రవైశ్చైవ దినమేకం తు మర్దయేత్. ౪౯
విపచేద్వాలుకాయంత్రే దినాన్తే తత్సముద్ధరేత్,
అమృతోత్పలకల్హారకందయష్టీరసైః పృథక్. ౫౦
పేషయేద్యామమాత్రం తు దద్యాత్ క్షౌద్రసితాయుతం,
రసం పంచాస్యనామానం నాశయేత్కుంభకామిలామ్. ౫౧

తా. రసభస్మము, అభ్రకభస్మము, కాంతభస్మము, ఉక్కుభస్మము, మాక్షికభస్మము వీనిని సమముగజేర్చి దేవదారురసముచేనొకదినము మర్దించి వాలుకాయంత్రముననొకదినము వండి దినాంతమునందు స్వాంగశీతలమునదీసి మరల తిప్పతీగ, నల్లకలువ, కమలము వీని

దుంపలు యష్టిమధుకను పీనిరసముచే ప్రత్యేకము ఒక్కొక్కయామము మర్దించి తేనె, చక్కెర, వీనితో నొకమాసము సేవించిన కుంభకామిల నివర్తించును.

మండూరము

దగ్ధ్వాక్షకాష్ఠైర్మలమాయసంతు గోమూత్రనిర్వాపితమష్టవారాన్,
విచూర్ణ్య లీఢం మధునాచిరేణ కుంభాహ్వయం పాండుగదం నిహన్తి.

తా. ఇనపచిట్టెమును, తాండ్రకట్టెలనిప్పులచే, నెఱ్ఱగ కాచి గోమూత్రమునందు చల్లార్చవలయును. ఇటుల యెనిమిదిమార్లుచేసి పిదప చూర్ణించి తేనెతో సేవించిన కుంభకామిల, పాండువు ఇవి నివర్తించును.

హారిద్రాదిఘృతము

హారిద్రా త్రిఫలానింబబలామధుకసాధితం,
సక్షీరం మాహిషం సర్పిః కామిలాం హన్తి తత్క్షణమ్. ౫౩

తా. పసపు, కరక, తాడి, ఉసిరికలు, వేపవేరు, చిట్టాముట్టివేరు, అతిమధురము వీనిని చూర్ణించి బఱ్ఱెనెయ్యి, నేతికి సగము పాలు, నేతికి చతుర్గుణము నీళ్ళుపోసి నేతికి నాలుగవపాలు పైచూర్ణముచేర్చి ఘృతపక్వముగవండి సేవించిన కామిల నివర్తించును.

అమృతాదిఘృతము

అమృతలతారసకల్కప్రసాధితం తురగవిద్విషస్సర్పిః,
క్షీరచతుర్గుణ మేతద్విత రేచ్ఛ హాలీమకార్తేభ్యః. ౫౪

తా. తిప్పతీగరసము లేకకల్కము దానికి సమముగ బఱ్ఱెనెయ్యి, ఆనెయ్యికి నాలుగింతలు పాలు వీనిని నేకముగచేర్చి ఘృతపక్వముగవండి సేవించిన హాలీమకము నివర్తించును.

శిలాజితుయోగము

గోమూత్రేణ పిబేత్కుంభకామిలాయాం శిలాజితు,

తా. శిలాజితు గోమూత్రమున నూరి కలిపిపుచ్చుకొనిన కుంభకామిల నివర్తించును.

కటుకహారితకీయోగములు

పిబేత్కవోష్ణేన జలేన తిక్తాం సశర్కరాం పాణితలప్రమాణామ్.
నిహన్తి దుష్టామపి కామిలాం సా హారీతకీవా మధునా ప్రయుక్తా,

తా. కటుకరోహిణినినూరి చక్కెరచేర్చి కొంచెము ఉష్ణముగనుండు నుదకముచే పుడిశెడుపుచ్చుకొనినను లేక కరకచూర్ణమునందు తేనెచేర్చి పుచ్చుకొనినను కామిల నివర్తించును.

### నస్యాదియోగములు

అర్కమూలం హరేన్నస్యాత్కామిలాం తండులోదకైః ౫౬
ఏరండ మూలికాపీతా మధునా హన్తి కామిలాం,
అపామార్గశిఫాపీతా సతక్రా కామిలాపహా. ౫౭
విష్ణుక్రాన్తశిఫాతక్ర పీతా వా తద్వినాశినీ,
లాంగలీ పత్రచూర్ణం వా పిబేత్తక్రేణ కామలీ ౫౮
గుడార్ద్రికయుతా హన్తి కామిలాం త్రిఫలాఽశితా,

తా. జిల్లేడువేరును బియ్యపుకడుగుతో నూరి నస్యముచేసినను లేక ఆముదపు వేరును నూరి తేనెతో పుచ్చుకొనినను ఉత్తరేణువేరులునూరి మజ్జిగతో పుచ్చుకొనినను, విష్ణుక్రాంతవేళ్లనునూరి మజ్జిగతో పుచ్చుకొనినను, లాంగలీపత్ర (పొత్తిచెట్టుఆకు) చూర్ణమును మజ్జిగతో పుచ్చుకొనినను, త్రిఫలాచూర్ణమును బెల్లము అల్లపురసము వీనితోచేర్చి పుచ్చుకొనినను కామిలారోగము నివర్తించునని యెరుంగవలయును.

### హాలీమకమునకు అయోభస్మము

మారితస్యాయసశ్చూర్ణం ముస్తాచూర్ణేన సంయుతమ్. ౫౯
ఖదిరస్య కషాయేణ పిబేద్ధర్తుం హాలీమకం,

తా. లోహభస్మము తుంగముస్తలచూర్ణముతో చేర్చి చంద్రకషాయముతో పుచ్చుకొనిన హాలీమకము నివర్తించును.

### గోదుగ్ధపానము

అయే మనోజ్ఞకుండలే స్ఫురన్ముఖేందుమండలే. ౬౦
గవాం పయస్సనాగరం ప్రియే నిహన్తి కామిలాం,

తా. మనోహరములగుకుండలములుగలిగి ప్రకాశించుచంద్రమండలముతో సమానమగు ముఖముగల యోప్రియురాలా ఆవుపాలయందు శొంఠిచూర్ణముచేర్చి సేవించిన కామిల నివర్తించును.

### కామిలాఅంజనములు

హింగు వా లోచనే న్యస్తం కామిలోన్మూలనే క్షమమ్. ౬౧

తా. ఇంగువచాది కన్నులయందు అంజనంబిడిన కామిల నివర్తించును.

### హరీతక్యాద్యంజనము

హరీతకీ సధాత్రికాతథామనోజ్ఞగైరికా,
ఇతిప్రయోజితాంజనే నిహన్తి కామిలారుజమ్. ౬౨

తా. కరక్కాయ, ఉసిరికెవోలుపు, కావిరాయి వీనినినూరి అంజనంబిడిన కామిల నివర్తించును.

అఞ్జనం కామిలార్తానాం ద్రోణపుష్పరసం శుభం,
నిశాగైరికధాత్రీణాం కల్కం వాసం ప్రకల్పయేత్. ౬౩

తా. తుమ్మిపూవులరసము అంజనంబిడినను లేక పసపు, కావిరాయి, నేల ఉసిరిక వీనిని నూరి అంజనంబిడినను కామిల నివర్తించును.

నస్యములు

తోయేన సర్పిషావాపి కుమారీకందనస్యతః,
జాయతే కామిలాఽపేతాపిత్తనేత్రాంతలక్షణా. ౬౪

తా. కుమారీకందము (కలబందపేరు) నెయ్యితోగాని ఉదకముతోగాని చాది నస్యముచేసిన కన్నులు పచ్చగనుండుకామిల నివర్తించును.

జాలినీఫలాదినస్యము

జాలినీఫలకం పిష్ట్వా నస్యాద్వా తండులాంభసా,
జాలినీఫలమధ్యాస్థి శ్యామస్థపనస్యతః, ౬౫
కామలా హన్యతే క్షిప్రం నాత్ర కార్యా విచారణా,

తా. ఆమడబీరవిత్తులను కడుగుతోనూరి నస్యముజేసినను ఆమడబీరవిత్తులలోని పప్పు నల్లఆవాలు వీనిని నస్యముచేసినను కామిల నివర్తించును.

వేణీఫలాదినస్యము

వేణీఫలరసః స్వచ్ఛో నస్యతః కామిలాం హరేత్. ౬౬
కామిలాపైతి వాదూరం సర్పిషాతస్య నశ్యతః,

తా. వేణీఫల (డావరడంగి = దేవతాడి) రసమును నస్యముజేసిన కామిల నివర్తించును. లేక ఆరసమును నెయ్యితోచేర్చి నస్యముజేసినను కామిల నివర్తించును.

పాండువు, కామిల, కుంభకామిల, హలీమకము వీనికి పథ్యములు

ఛర్దిర్విరేచనం జీర్ణాయవగోధూమశాలయః, ౬౭
ముద్గాఢకీమసూరాణాం యూషాజాంగలజారసాః,
పటోలం వృద్ధకూష్మాండం తరుణం కదలీఫలమ్, ౬౮
జీవన్తీ క్షురమత్స్యాశ్చ గుడూచీతండులీయకం,
పునర్నవాద్రోణపుష్పీ వార్తాకం లశునద్వయమ్. ౬౯
పక్వామ్రమభయా బింబీ శృంగీ మత్స్యాగవాం జలం,

ధాత్రీతక్రం ఘృతం తైలం సౌవీరకతుషోదకే. ౨౦
నవనీతం గంధసారో హరిద్రానాగకేసరం,
యవక్షారో లోహభస్మ కషాయాణిచ కుంకుమమ్. ౨౧
యథా దోషమిదం పథ్యం పాండురోగవతాం భవేత్,

తా. వాంతిచేయించుట, విరేచనముచేయించుట, పాతపెయగుయవలు, గోధుమలు, ౬౦ దినములపంటగల పాతబియ్యము, పెసలు, కందులు చిరిసెనగలు వీనియూషము, ఆరణ్యజంతువులమాంసరసము, పొటకాయ. ముదరబాడిదగుమ్ముడుకాయ, లేతఅరటి కాయ, పాలకూర, గొబ్బికూర, పొన్నగంటికూర, తిప్పతీగ, చిట్టికూర, తెల్లగలిజేరు, తుమ్మికూర, వంకాయ, వెల్లుల్లి, ఎఱ్ఱఉల్లి, మామిడిపండు, కరక్కాయ, దొండఆకు, శృంగియను చేపలు, గోమూత్రము, ఉసిరికకాయ, మజ్జిగ, నెయ్యి, నూనె, పులికడుగు, తుషోదకము, వెన్న, మంచిగంధము, పసపు, నాగకేసరము, యవక్షారము, లోహభస్మము, వగరుగనుండుపదార్థములు, కుంకుమపువ్వు ఇవియన్నియు దోషానుసారముగ పాండు రోగము కామిల వీనికి పథ్యములని యెరుంగవలయును.

## అపథ్యములు

రక్తస్రుతిర్ధూమపానం వమివేగవిధారణమ్. ౨౨
స్వేదనం మైథునం శింబీ పత్రశాకాగ్ని రామఠం,
మాషాంబుపానం పిణ్యాకం తాంబూలం సర్షపం సురా. ౨౩
సర్వాణ్యమ్లాని దుష్టాని విరుద్ధాన్యశనాని చ,
గుర్వన్నంచ విదాహీని పాండురోగవతాం విషమ్. ౨౪

తా. రక్తమోక్షణము, ధూమపానము, వాంతియొక్కవేగనిరోధము, చెమట తీయుట, మైథునము చిక్కుడు మొదలగుగింజదినుసులు, చిత్రమూలము, ఇంగువ, మినుములు, ఉదకపానము, గానుగపిండి, తాంబూలము, ఆవాలు, సారాయి, సమస్తపులుసులు, దుష్టములగు విరుద్ధాన్నములు, గుర్వన్నములు, విదాహిపదార్థములు ఇవి పాండురోగము గలవారలకు అపథ్యములని యెరుంగవలయును.

# శోథప్రకరణమ్

## శోథసంప్రాప్తి

శ్లో. రక్తపిత్తకఫాన్వాయుర్దుష్టో దుష్టాన్ బహిస్సిరాః,
నీత్వా రుద్ధగతి స్తైర్హి కుర్యాత్త్వఙ్మాంససంశ్రయమ్. ౧

సోత్సేధం సంహతం శోథం తమాహుర్నిచయాదతః,

తా. వాతము దుష్టంబై కారణవిశేషములచే దుష్టంబులైన రక్తపిత్తకఫములను బాహ్యనాడులయందు వ్యాపింపంజేసి వానిచే నడ్డగింపబడినదై త్వఙ్మాంసములను ఆశ్రయించియుండు వాపునుగలుగంజేయును. అట్టివాపు వుబ్బెత్తుగను కఠినముగను నుండును. మరియు నిది త్రిదోషసంబంధమువలన సన్నిపాతాత్మకమని చెప్పెదరు.

## శోఫభేదములు

సర్వం హేతువిశేషైస్తు రూపభేదాన్నవాత్మకమ్. ౨
దోషైః పృథక్ద్వయైస్సర్వైరభిఘాతాద్విషాదపి,

తా. శరీరమునందుండువాపు, కారణభేదజనితరూపభేదమువలన వాతము, పిత్తము, శ్లేష్మము, వాతపిత్తము, పిత్తశ్లేష్మము, శ్లేష్మవాతము, సన్నిపాతము, అభిఘాతము, విషసంబంధము ఇటుల ౯ విధంబులుగ నుండును.

## శోఫపూర్వరూపము

తత్పూర్వరూపం దవథుశ్శిరాయామోంగగౌరవమ్. 3

తా. సంతాపముగలుగుట, నరములు యీడ్చిపట్టునటులనొచ్చుట, శరీరము జడత్వముగనుండుట ఇట్టిలక్షణములు శోఫకు పూర్వరూపములని యెరుంగవలయును.

## శోఫకారణము

శుద్ధ్యామయాభక్తకృశాబలానాం క్షారామ్లతీక్ష్ణోష్ణగురూపసేవా,
దధ్యామమృచ్ఛాకవిరోధిదుష్టగరోపసృష్టాన్ననిషేవణంచ. ౪
అర్శాంస్యచేష్టానచ దేహశుద్ధిర్మర్మోపఘాతో విషమాప్రసూతిః,
మిథ్యోపచారః ప్రతికర్మణాంచ నిజస్యహేతుః శ్వయథోఃప్రదిష్టః.

తా. వమనము విరేచనము వీనిశోధనవలనను, జ్వరాదిరోగములవలనను, విరుద్ధాన్నభక్షణమువలనను ఉపవాసమువలనను కృశించి బలహీనులుగ నుండువారలకు ఉప్పు పులుసు కారము ఉష్ణము గురుత్వముగలపదార్థములు భుజించుటవలనను; పెరుగు అపక్వముగుద్రవ్యములు మన్ను ఆకుకూరలు వీనిని భక్షించుటవలనను, క్షీరమత్స్యాదివిరుద్ధపదార్థములసేవించుటవలనను, దుష్టాన్నము, విషసంబంధముగల అన్నము వీనిని భుజించుటవలనను, మూలవ్యాధిగలిగియుండుటవలనను, నిశ్చేష్టగనుండుట వమనవిరేచనాదులచే శోధించతగిన దోషములను శోధించకయుండుటవలనను, హృదయాది మర్మస్థానములయందు దెబ్బలు తగులుటవలనను, విషమప్రసవముగలుగుటవలనను వమనాదికార్యములయందు విరుద్ధోపచారములుచేయుటవలనను ఇవిమొదలగుకారణములచేతను వాపు జనించును.

### సామాన్యలక్షణము

సగౌరవం స్యాదనవస్థితత్వం సోత్సేధమూష్మాథసిరాతసుత్వం,
సలోమహర్షశ్చవివర్ణతాచ సామాన్యలింగం శ్వయథోః ప్రదిష్టమ్.

తా. శరీరమునందు జడత్వము, చపలచిత్తము, శరీరమునందుబ్బు, శరీరతాపము, సిరలుకానరాకుండుట, గగుర్పాటు, శరీరమునందు వైవర్ణ్యము ఇవి శోఫకు సామాన్య లక్షణంబులని యెరుంగవలయును.

### వాతజశోఫలక్షణము

చలస్తనుత్వక్పరుషోరుణోఽసితః ససుప్తిహర్షార్తియుతోఽనిమిత్తతః,
ప్రశామ్యతి ప్రోన్నమతి ప్రపీడితో దివాబలీస్యాచ్ఛ్వయథుస్సమీరణాత్.

తా. వాపుయొక్కస్థలము స్థిరముగ నుండకపోవుట, చర్మము పలచనగ కఠినముగ నుండుట, చర్మము ఎఱ్ఱగ లేక నల్లగనుండుట, శరీరమును స్పృశించిన తెలియక యుండుట, శరీరము జిలపరించుట లేక గగుర్పాటుగలిగియుండుట, నిమిత్తములేకనే బాధకలుగుట, శరీరమునొత్తిన పల్లముబడి మరల తత్‌క్షణమునందే ఉబ్బుట, పగటియందు వాపు ప్రబలముగనుండుట ఇట్టిలక్షణములుగలది వాతశోఫయని యెరుంగవలయును.

### పిత్తజశోఫ లక్షణము

మృదుస్సగంధోఽసితపీతరాగవాన్ భ్రమజ్వరస్వేదతృషామదాన్వితః,
యఉష్యతే స్పర్శరుగక్షిరాగకృత్ సపిత్తశోథోభృశదాహపాకవాన్. ౭

తా. శరీరము మృదుత్వముగలిగియుండుట, శరీరము గంధయుక్తముగనుండుట, నలుపు పసుపు ఎరుపు ఇట్టివర్ణములుగలిగియుండుట, భ్రమము, జ్వరము, చెమట, దప్పి మదము ఇవిగలిగియుండుట శరీరము తాకిన నొచ్చుట, నేత్రములు ఎఱ్ఱగ నుండుట, మిక్కిలి మంటగలుగుట, పాకముగలిగియుండుట ఇట్టిలక్షణములుగలది పిత్తజశోఫయని యెరుంగవలయును.

### కఫజశోఫలక్షణము

గురుః స్థిరః పాండురరోచకాన్వితః ప్రసేకనిద్రావమివహ్నిమాంద్యకృత్,
సకృచ్ఛ్రజన్మప్రశమోనిపీడితో నచోన్నమేద్రాత్రిబలీకఫాత్మకః. ౮

తా. గురుత్వము స్థిరత్వము పాండురవర్ణము ఇవిగలిగియుండుట, అరుచిగలుగుట, జొల్లుకారుట, నిద్రవచ్చుట, వాంతి, అగ్నిమాంద్యము ఇవిగలుగుట, సావకాశముగ ఉత్పత్తినాశములుగలుగుట, ఒత్తినపల్లముబడుట, రాత్రులయందు మిగుల వృద్ధిజెందుట ఇట్టిలక్షణములుగలది కఫజశోఫయని యెరుంగవలయును.

### ద్వంద్వజసన్నిపాతజ శోఫలక్షణము

నిదానాకృతిసంసర్గాచ్ఛ్వయథుస్స్యాద్ద్విదోషజః,
సర్వాకృతిస్సన్నిపాతాచ్ఛోఫో వ్యామిశ్రలక్షణః. ౧౦

తా. రెండేసిదోషములయొక్క ఆకారములు లక్షణములు గలిగియుండునది ద్విదోషజన్యశోఫయనియు, సర్వదోషవికారలక్షణములుగలిగి లక్షణసాంకర్యముగలది సన్నిపాతశోఫమనియును తెలిసికొనవలయును.

### అభిఘాతజశోఫనిదాన లక్షణములు

అభిఘాతేన శస్త్రాదిచ్ఛేదభేదక్షతాదిభిః,
హిమానిలోదధ్యనిలైర్భల్లాతకపికచ్ఛుజైః. ౧౧
రసైశ్శూకైశ్చ సంస్పర్శాచ్ఛ్వయథుస్స్యాద్విసర్పవాన్,
భృశోష్మాలోహితాభాసః ప్రాయశః పిత్తలక్షణః. ౧౨

తా. కఱ్ఱలు మొదలగువానిచే ప్రహరించుట, కత్తి మొదలగువానిచే ప్రహరించుట, బద్దలుగ పగులునటులకొట్టుట, గాయములుచేయుట, వీనిచేతను, మంచుగాలి సముద్రపుగాలి జీడిరసము దురదగొండిరసము ముల్లు వీనిసంబంధముచేతను వాపుపుట్టి శరీరమంతయు వ్యాపించునది అభిఘాతశోఫ యనఁబడును. ఈఅభిఘాతశోఫయందు మిగుల దాహము రక్తవర్ణము గలిగియుండుటయేగాక తరుచు పిత్తశోఫలక్షణములు గలిగియుండును.

### విషజశోఫనిదాన లక్షణములు

విషజస్సవిషప్రాణి పరిసర్పణమూత్రణాత్,
దంష్ట్రాదన్తనఖాఘాతాదవిషప్రాణినామపి. ౧౩
విణ్మూత్ర శుక్రోపహతమలవద్వస్త్రసంకరాత్,
విషవృక్షానిలస్పర్శాద్గరయోగావచూర్ణనాత్. ౧౪
మృదుశ్చలోవలంబీచ శీఘ్రో దాహరుజాకరః,

తా. విషజంతువులు శరీరమునందు ప్రాకుటచేతను లేక వానిమూత్రము శరీరమునందుబడుటచేతను లేక విషరహితజంతువులయినను వానికోరలు దంతములు నఖములు వీని అభిఘాతముచేతను లేక విషజంతువులయొక్క మలము మూత్రము శుక్రము వీనిచే మిళితమై మలినమగువస్త్రమును ధరించుటచేతను లేక విషవృక్షములయొక్క గాలి సోకుటవల్లను లేక విషసంబంధములగువస్తువులసంబంధము చేతనున్ను, అట్టివి శరీరమునందు లేపనముచేయుటవల్లనున్ను, విషజశోఫగలిగి మృదుత్వము, చంచలత్వము, వ్రేలాడుట, శీఘ్రవ్యాప్తి దాహము, పీడ ఇట్టిలక్షణములతో గూడియుండును.

### శోథోత్పత్తిక్రమము

దోషాః శ్వయథుమూర్ధ్వం హి కుర్వంత్యామాశయస్థితాః, ౧౫
పక్వాశయస్థా మధ్యేతు వర్చస్థానగతాస్త్వధః,
కృత్స్నం దేహమనుప్రాప్తాః కుర్యుస్సర్వసరం తథా. ౧౬

తా. దుష్టవాతపిత్తశ్లేష్మములు ఆమాశయమునందుండిన రొమ్మునకు పైభాగమున వాపును జనింపఁజేయును. మరియు పక్వాశయమునందుండిన మధ్యభాగమున వాపును గలుగఁజేయును. మరియు మలాశయంబునందుండిన పక్వాశయము మొదలు పాదపర్యంతము వాపును జనింపఁజేయును. శరీరమంతయు వ్యాపించిన సర్వావయవములయందును వాపును గలుగఁజేయును.

### శోథసాధ్యాసాధ్యలక్షణము

యో మధ్యదేశే శ్వయథుస్స కష్టః సర్వగశ్చ యః,
అధోంగేరిష్టభూతస్స్యాద్యశ్చోర్ధ్వం పరిసర్పతి. ౧౭

తా. శరీరమధ్యమునందును జనించినట్టియు, సర్వావయవములయందు వ్యాపించినట్టియు వాపు కష్టసాధ్యము. అధఃప్రదేశమునందు జనించి ఊర్ధ్వముగ వ్యాపించినవాపు అసాధ్య మని యెఱుంగవలయును.

### అసాధ్యలక్షణము

శ్వాసః పిపాసా ఛర్దిశ్చ దౌర్బల్యం జ్వర ఏవచ,
యస్య చాన్నే రుచిర్నాస్తి శోథినం పరివర్జయేత్. ౧౮

తా. శ్వాస, దప్పి, వాంతి, దౌర్బల్యము, జ్వరము, అన్నద్వేషము ఇట్టిలక్షణములు గలశోథ యసాధ్యమని యెఱుంగవలయును.

ఆననే హస్తపాదే చ కుక్షిగుహ్యద్వయేపి చ,
స్త్రీణాం శోథః ప్రవర్తేత యద్యసాధ్యః ప్రకీర్తితః. ౧౯

తా. స్త్రీలకు ముఖము, హస్తములు, పాదములు, కడుపు, యోని, గుదము వీని యందు శోథగలిగియుండిన అసాధ్యమని వచించెదరు.

ఆననే హస్తపాదే చ పుంసాం శోథః ప్రవర్తతే,
పునఃపునః ప్రవర్తేత యద్యసాధ్యః ప్రకీర్తితః. ౨౦

తా. పురుషులకు ముఖము, హస్తములు, పాదములు వీనియందు వాపుకలిగినను, మాటిమాటికి వాపుగలిగినను అసాధ్యమని తెలియవలయును.

## అష్టవిధశోఫలు

### కృత్రిమవిషశోఫనిదానలక్షణములు

కృత్రిమం విషమాశ్రిత్య పూర్ణం శోఫ సముద్భవః,
దారుణశ్చర్మగాత్రేషు జ్వరో రోమ్ణాంచ జృంభణమ్. ౨౧
భారశ్చ సర్వగాత్రాణాం వైవర్ణ్యం నేత్రయుగ్మకే,
మలబంధశ్చాతిసార ఆధ్మానం చాగ్నిమాంద్యకమ్. ౨౨
అన్నద్వేషో హ్యజీర్ణత్వం శ్వాసపూర్వా చ వేదనా,
హిక్కా హిధ్మా చ హృత్తాపశ్శిరోభ్రమణకంపనమ్. ౨౩
వైరూప్యం చాంగవైకల్యం వైవశ్య క్రోధసంభవః,
రాజపత్నీ రాజపుత్రీ స్వపుత్రీణాం వధేనచ. ౨౪
పాపేన కృత్రిమశ్శోఫ ఉద్భవేత్పీడయేత్సదా,
ద్వికాలం చతురో మాసాన్ సంపూర్ణం సేవయేన్నరః. ౨౫
వర్షాభూలేహ్యకం చైవ హ్యుమామాహేశ్వరం రసం,
గంధర్వరసవిఖ్యాతం మండూరాదిరసాయనమ్. ౨౬
కౌశికస్య చ తైలస్య లేపః కృత్రిమశోఫనుత్,

తా. కృత్రిమవిషమును ఆశ్రయించి చర్మమునందును అవయవములయందును సంపూర్ణముగ దారుణమగు వాపు జనించును. అందు జ్వరము, గగుర్పాటు, సర్వావయవములు బరువుగనుండుట, నేత్రములయందు వైవర్ణ్యము, మలబద్ధము, అతిసారము, కడుపుబ్బుట, అగ్నిమాంద్యము, అన్నద్వేషము, అజీర్ణము, ఊర్ధ్వశ్వాససహితముగ వేదన, ఎక్కిళ్లు, హిధ్మ, హృదయతాపము, తలదిరుగుట, వణకు, వైరూప్యము, అవయవములు వికలముగ నుండుట, పరవశమగుట, క్రోధము ఇట్టిలక్షణములు గలిగియుండును. ఈ కృత్రిమశోఫ రాజభార్య రాజపుత్రి, స్వపుత్రి వీర్లను వధించడమువలన గలిగినపాపముచే జనించి పీడించునని యెరుంగవలయును. వర్షాభూలేహ్యము ఉమామాహేశ్వరరసము, గంధర్వరసము, మండూరాదిరసాయనము వీనిని నాలుగుమాసములు సంపూర్ణముగ రెండుకాలములయందు సేవించినను, కౌశికతైలమును లేపనముచేసినను, కృత్రిమశోఫ నివర్తించునని తెలియవలయును.

### పాషాణదోషశోఫలక్షణము

ఆఖుపాషాణగౌర్యౌచ కర్పరీబర్హిణీశిలా. ౨౭
మూలికామిళితం వాథ సేవయేదేకమేవ చేత్,

పాషాణదోషో మాసౌ ద్వౌ హృన్మధ్యం చ సమాశ్రితః. ౨౮
ఆమ్లం తక్రం చ లవణం దధిభక్తం దినేదినే,
దాడిమీబీజపూరశ్చ చించామ్లం చూతమామ్లకమ్. ౨౯
జంబుజంబీరజామ్లం చ భుక్తవంతం తు మానుషం,
ఏషాం నిమిత్తమాత్రాచ్చ పురాకృతకుపైనసః. 3౦
దారుణశ్శోఫఆవిస్స్యాచ్ఛిరోభ్రమణకంపనే,
హిక్కాహిధ్మాతథోద్గారో జ్వరశ్శీతం శిరోవ్యథా. 3౧
కాసశ్శ్వాసః కఫశ్శోషస్తంద్రాలస్యం మతిభ్రమః,
శైథిల్యం సర్వసంధీనాం పిపాసాఽద్రవకంఠతా. 3౨
హీనస్వరశ్చాతిసారో మందాగ్నిశ్శూలముత్కటం,
వైవర్ణ్యం నేత్రయుగ్మేచ లక్షణాని భవన్తి హి. 33
పాషాణ శోఫఉత్పన్నే పీడయేచ్చిరకాలతః,
పూజాభిషేకదానానికృత్వా చైవాష్టమాసకమ్. 3౪
అళర్కాదిమహాలేహ్యముమామాహేశ్వరం రసం,
క్రవ్యాదరసకం సేవేత్ శోఫం పాషాణజం హరేత్. 3౫

తా. శుద్ధిచేయనిమూషపాషాణము, గౌరీపాషాణము, కర్పూరి, మైలతుత్థము ఇవి మాలికామిళితముచేసిగాని లేక మిళితముచేయకగాని యిచ్చినచో, నది ౨ మాసములు హృదయమందుండి అందుమీద పులిసిన తక్రము, లవణము, పెరుగన్నము వీనిని ప్రతి దినము భక్షించుట పుల్లదాడింబఫలములు, మాదీఫలములు, చింతపులుసు, పుల్లనిమామిడి, నిమ్మపండ్లు, నేరేడుపండ్లు వీనిని నిత్యము భక్షించుటచే, దారుణమగు వాపుకలిగి తలదిరుగుట, శరీరమువణకుట, ఎక్కిళ్లు, హిధ్మ, త్రేపులు, జ్వరము, శీతము, తలనొప్పి, దగ్గు, శ్వాస, కఫము, శోషము, తంద్ర, ఆలస్యము, మతిభ్రమ, సర్వసంధులు వదలినటుల నుండుట, దప్పి, కంఠమునందు ద్రవములేకయుండుట, హీనస్వరము, అతిసారము, మందాగ్ని, విశేషశూల, నేత్రములు వివర్ణముగనుండుట ఇట్టిలక్షణములుగలుగును. పూజ, అభిషేకము, దానము వీనినిచేసి అళర్కాదిమహాలేహ్యము, ఉమామాహేశ్వరరసము, క్రవ్యాదరసము వీనిని ౮ మాసములు ౨ కాలములయందు సేవించిన, పాషాణదోషశోఫ నివర్తించును.

## వ్రణశోఫలక్షణములు

వ్రణశోఫేఽతిశూలం చ వేదనాశీతలం జ్వరః,
హిధ్మాహిక్కాశిరోభారశ్శోషస్సర్వాంగగోచరః. 3౬

తంద్రా హ్యున్మీలనంచాపి జడత్వం శ్వాసఉత్కటః,
అనలో హృది సన్తాపో హ్యన్న ద్వేష స్త్వరోచకః. ౩౭
నిద్రావశ్యాంగవైకల్యం సంభవేత్ పాపదోషతః.
వ్రణశోఫస్సముత్పన్నః పీడయేన్నిత్యదుఃఖకృత్. ౩౮
పూజాభిషేకదానాని కృత్వా చైవాష్టమాసకం,
వర్షాభూలేహ్యకాఖ్యాతం కౌశికాదిరసాయనమ్ ౩౯
క్రవ్యాదరసకం సేవేల్లింపే త్తైలం చ కౌశికం,
వ్రణశోఫం హరేచ్ఛీఘ్రం జీవేద్వర్షశతం నరః. ౪౦

తా. వ్రణమునందు కలుగుశోఫ యందు దారుణమగుశూలల, శీతలము, జ్వరము, హిక్క, ఎక్కిళ్లు, తలబరువు, వాపు, సర్వాంగమునవ్యాపించుట, తంద్ర, కన్నులు తెరచు కొనియుండుట, జడత్వము, మిక్కిలిశ్వాస, హృదయమందుమంట, శరీరసంతాపము, అన్న ద్వేషము, అరుచి, నోటియందు ద్రవములేకయుండుట, శరీరమువికలముగనుండుట ఇట్టి లక్షణములు గలుగును. ఈ వ్రణశోఫ పూర్వపాపవశమువలన జనించునని యెరుంగ వలయును. ఇందుకువర్షాభూలేహ్యము, కౌశికాదిరసాయనము, క్రవ్యాదరసము వీనిని ౮ మాసములుసేవించి కౌశికతైలమును లేపనముజేసి పూజ, అభిషేకము, దానము వీట్లను జేసిన వ్రణశోఫ నివర్తించును.

### జ్వరశోఫలక్షణము

జ్వరే పురాణే శుష్కేంగే సర్వాంగం శిథిలం తథా,
శోథోద్ధతి స్తదా వాతః కుక్షీభారో జడత్వకమ్. ౪౧
ఆధ్మానం చాగ్నిమాంద్యంచ నిస్సత్వం మలబద్ధకం,
శోష స్తంద్రాచ హృత్తాపః ఘోషః కర్ణకపాలకే. ౪౨
దాహో మోహశ్శిరోభార స్స్వరోహీనోవిరూపతా,
పూర్వపాపానుసారాచ్చ జ్వరశోఫసముద్భవః. ౪౩
పూజాభిషేకదానాని కృత్వాథో మాసపంచకం,
లక్ష్మీనారాయణం లేహ్యం లక్ష్మీనారాయణం రజః. ౪౪
ఉమామాహేశ్వరం చైవ మండూరాదిరసాయనం,
సేవయేదనుపానైశ్చ ద్వికాలంచ యథోదితైః. ౪౫
లేపః కౌశికతైలస్య జ్వరశోఫోపశాన్తయే,

తా. పురాణజ్వరము, అవయవములు శుష్కించుట, సర్వాంగశైథిల్యము ఇవి కలిగినప్పుడు శోథ బయలువెడలి అందు వాతదోషము, కడుపు నొప్పులుగనగుట, కడుపు బరువుగనుండుట, జడత్వము, కడుపుబ్బుట, అగ్నిమాంద్యము, సత్తువలేకయుండుట, మల బద్ధము, ధాతుశోష, తంద్ర, హృదయతాపము, కపాలము కర్ణములు దీనియందుఘోషము, దాహము, మోహము, తలభారము, హీనస్వరము, వైరూప్యము ఇట్టిలక్షణములుగలుగును. ఈజ్వరశోథ పూర్వపాపానుసారముగ జనించునని యెరుంగవలయును. లక్ష్మీనారాయణ లేహ్యము, లక్ష్మీనారాయణచూర్ణము, ఉమామాహేశ్వరరసము, మండూరాది రసాయనము ఇవి ౧౧ మాసములు ౨ కాలములయందు అనుపానవిశేషములతో సేవించుచు కౌశికతైల లేపనముచేసికొనుచు పూజ, అభిషేకము, దానము వీనిని చేసిన జ్వరశోథ నివర్తించును.

## ఖడ్గఘాతశోథలక్షణము

ఖడ్గఘాతే జ్వరశ్శీతం సర్వాంగం శిథిలం తథా. ౮౬
దారుణంచ తథాశూలమాధ్మానం చాగ్నిమాంద్యకం,
అన్నద్వేషో హ్యజీర్ణత్వం శ్వాస ఉత్కటవేదనా. ౮౭
హిక్కాహిధ్మా తథోద్గారః నిస్సత్వంశీర్షకమ్పనం,
ఇత్యేవం లక్షణైర్యుక్తశ్శోథస్సంజాయతే మహాన్. ౮౮
పూర్వపాపానుసారోఽయం ఖడ్గఘాతాఖ్యశోథకః,
పూజాభిషేకదానాని కృత్వా ద్వ్యస్తమాసకమ్. ౮౯
ధూర్జటీలేహ్యకం చైవ వైష్ణవీరస ఏవచ,
గంధర్వరససంయుక్తః మండూరాదిరసాయనమ్. ౯౦
లేపః కౌశికతైలస్య ఖడ్గఘాతసముద్భవం,
నాశయేత్సేవితశ్శోథం జీవేద్వర్షశతం నరః. ౯౧

తా. ఖడ్గఘాతశోథయందు జ్వరము, శీతము, సర్వాంగశైథిల్యము, మిక్కిలిశూల, కడుపుబ్బుట, అగ్నిమాంద్యము, అన్నద్వేషము, అజీర్ణము, శ్వాస, మిక్కిలివేదన, ఎక్కిళ్లు, హిధ్మ, త్రేనుపులు, నిస్సత్తువ, తలవణుకు ఇట్టిలక్షణములుగలుగును. ఖడ్గఘాతశోథ పూర్వ కృతపాపమువలన జనించునని యెరుంగవలయును. ధూర్జటిలేహ్యము, వైష్ణవీరసము, గంధర్వరసము, మండూరాదిరసాయనము ఇవి ౬ మాసములు ౨ కాలములయందు సేవించుచు కౌశికతైలమును లేపనముచేసి అభిషేకము పూజ దానము వీనినిచేసిన ఖడ్గఘాత శోథ నివర్తించును.

## కామిలాశోఫలక్షణము

కామిలాశోఫకే తాప ఆధ్మానం చాగ్నిమాంద్యకం,
లోచనే పీతవర్ణేచ రక్తం మూత్రం శిరోభ్రమః. ౫౨
దారుణాశోఫజాపీడాజడత్వం కుక్షిభారకః,
వైరూప్యం శీతలం శీతం మందాగ్నిర్మలబన్ధః ౫౩
శూలం సన్తాపనిస్సత్వే చాన్నద్వేషో హ్యరోచకః,
పూర్వపాపానుసారాచ్చ కామిలాశోఫసమ్భవః. ౫౪
పూజాభిషేకదానాని కృత్వా ద్విర్మాసపంచకం,
వర్షాభూలేహ్యకం చైవ వీరవిక్రమసూతకమ్. ౫౫
వైష్ణవీరసకం చైవ క్రవ్యాదరసకం తథా,
సేవయేత్ కామిలాశోఫః వినశ్యేన్నాత్ర సంశయః. ౫౬

తా. సంతాపము, కడుపుబ్బుట, అగ్నిమాంద్యము, కన్నులుపచ్చగనుండుట, మూత్రము ఎఱ్ఱగనుండుట, తలదిరుగుట, దారుణమగుశోఫ పీడ, జడత్వము, కడుపు బరువుగనుండుట, చలి, జలుబు, వైరూప్యము, మందాగ్ని, మలబంధము, శూల, సంతాపము, నిస్సత్తువ, అన్నద్వేషము, అరుచి ఇట్టిలక్షణములుగలకామిలాశోఫ పూర్వకృతపాపము వలన జనించునని యెరుంగవలయును. వర్షాభూలేహ్యము, వీరవిక్రమరసము, వైష్ణవీ రసము, క్రవ్యాదిరసము వీనిని ౫ నెలలు ౨ కాలములయందు సేవించి పూజాభిషేకదానములను చేసిన కామిలాశోఫ నివర్తించును.

## సర్పదష్టశోఫనిదానము

సర్పదష్టైః క్వచిత్కాలే గచ్ఛత్యపి చ మానవైః,
తిలతైలం రాజికాశ్చ తిలపిష్టం తిలాని చ. ౫౭
కపిత్థచూతజంబీరం మత్స్యవారాహమాషకం,
భుక్తాని చేన్మనుష్యాణాం దారుణం శోఫ ఆపతేత్. ౫౮
మందాగ్నిర్మలశోషశ్చ సర్వాసోఽధృతివేదనే,
జడత్వం సర్వసంధీనాం హిధ్మాశీతం చ శీతలమ్. ౫౯
ఇత్యేవం లక్షణైర్యుక్తః పూర్వపాపానుబన్ధతః,
పూజాభిషేకదానాని కృత్వాద్విర్మాసపంచకమ్. ౬౦
వర్షాభూలేహ్యకం నామ లక్ష్మీనారాయణం రజః,
ధూర్జటీరస ఇత్యేష వైష్ణవీరస ఉత్తమః. ౬౧

సంసేవితో మనుష్యాణాం తత్తద్వ్యక్తానుపానతః,
కౌశికీ తైలలేపశ్చ సర్పదష్టజశోఫజిత్. ౬౨

తా. సర్పదష్టమై కొంతకాలము గడచినపిదప నూనె, ఆవాలు, నువ్వుపిండి నువ్వులు, వెలగపండ్లు, మామిడిపండ్లు, నిమ్మపండ్లు, మత్స్యములు, పందిమాంసము, మినుములు వీనిని భక్షించుటవలన దారుణమగువాపు కలిగి అగ్నిమాంద్యము, మలము శుష్కించుట, శ్వాసతోయుక్తమగువేదన, సర్వసంధులు జడముగనుండుట, హిధ్మ, శీతము, జలుబు ఇట్టిలక్షణములుగలుగును. ఈసర్పదష్టశోఫ పూర్వపాపవశమువలన జనించునని యెరుంగవలయును. వర్షాభూలేహ్యము, లక్ష్మీనారాయణచూర్ణము, ధూర్జటీరసము, వైష్ణవీరసము వీనిని ౫ మాసములు సేవించి, కౌశికతైలమును లేపనముజేసి పూజ, అభిషేకము, దానములు వీనినజేసిన సర్పదష్టశోఫ నివర్తించును.

## గంధకశోఫనిదానము

శుద్ధిశూన్యం భక్షితం చేద్గంధకం శోఫసమ్భవః,
హిధ్మాహిక్కా శిరోభ్రంశ శ్వాసో వమనం సదా. ౬౩
దారుణా శోఫపీడా చ గ్రహణీ స్యాతిసారకః,
జ్వరః పిపాసా హ్యుత్కృష్టా గళేవక్త్రేచ నిర్ద్రవః. ౬౪
శ్వాసోఽధృతిశ్చానలశ్చ కరపాదంచ శీతలం,
ప్రలాపస్సుప్తిశూన్యత్వమనలో నేత్రయుగ్మతః. ౬౫
సర్వాంగం పీతవర్ణం స్యాత్ పూర్వపాపానుసారతః,
పూజాభిషేకదానాని కృత్వా ద్విశ్చాష్టమాసకమ్. ౬౬
ధూర్జటీలేహ్యకం చైవ రసం మందూరనామకం,
క్రవ్యాదరసకం నిత్యం సేవయేద్బుద్ధిమాన్నరః. ౬౭
గంధకస్య చ దోషోత్థం శోఫం వై దారుణం హరేత్,

తా. శుద్ధిచేయనిగంధకదోషము సేవించినందువలన కలుగుశోఫయందు హిధ్మ, ఎక్కిళ్లు, తలదిరుగుట, ఓకిరింత, వమనము, దారుణమగువాపు, పాదగ్రహణి, అతిసారము, జ్వరము, విశేషదప్పి, గళము, ముఖము వీనియందు ద్రవములేకయుండుట, విశేషశ్వాస, శరీరముమంట, కరపాదశీతలము, కలవరించుట, నిద్రలేకయుండుట, కన్నులుమండుట, సర్వావయవములు పచ్చగనుండుట ఇట్టిలక్షణములుగలుగును. గంధకశోఫ పూర్వపాపవశమువలన జనించునని యెరుంగవలయును. ధూర్జటీలేహ్యము, మందూరరసము, క్రవ్యాది

రసము వీనిని పదునాలుగుదినములు రెండుకాలములయందు సేవించిన పాండు, అభిషేకము, భోజనములు వీనినిజేసిన గంభీరశోఫ మానును.

—॥ శోఫాదుల కిట్టాదికషాయము ॥—

కిట్టామలకజః క్వాథః పాండుం శోఫంచ కామిలామ్. ౧౮
చించాకిట్టకషాయశ్చ శోఫం పాండుగదం హరేత్,

తా. పురాతన కిట్టము, ఉసిరికెవొలుపు వీనిని కషాయముజెట్టి అందు సిందూరమునువైచి పుచ్చుకొనిన లేక చింతాకు, కిట్టము వీనిని కషాయముకాచి పుచ్చుకొనినను పాండువు, శోఫ, కామిల యివి నశించును.

—॥ శోఫాంకుశరసము ॥—

తామ్రపత్రం త్రిభాగేన రసగంధేన లేపయేత్. ౧౯
నింబద్రవసుపిష్టేన సూర్యతాపే వినిక్షిపేత్,
ఊర్ధ్వాధో గంధకం దత్వా పాచయేదతియత్నతః. ౨౦
దగ్ధాన్యాదాయ పత్రాణి ఖల్వే నిక్షిప్య చూర్ణయేత్,
మత్స్యాక్ష్యాః మర్దనం కృత్వా కాచకూప్యాం నిధాయచ. ౨౧
వాలుకాయంత్రకే క్షిప్త్వా సుదృఢే పాచయేత్తతః,
యామమాత్రంచ పక్త్వైవం స్వాంగశీతలముద్ధరేత్. ౨౨
గుంజామాత్రాం వటీం కృత్వాప్యభయా గుడసంయుతాం,
దద్యాదుభయసంధ్యం చ భిషగేనామనుత్తమామ్. ౨౩
ఆర్ద్రికస్య రసేనాపి శోఫపాండువిభేదనం,
శోఫాంకుశరసో నామ్నా లోకానాం హితకారకః. ౨౪

తా. ఒకభాగము శుద్ధిజేసిన తామ్రపురేకులకు శుద్ధిజేసినరసము 3 భాగములు గంధకము 3 భాగములు వేపాకురసముతో బాగుగ నూరి రేకులకు బాగుగ లేపనముజేసి యెండించి మూకుటియందు గంధకమువైచి యారేకులను దానిపై నునిచి దానిపై గంధకమును వైచి మూకుడుమూసి, చీలజేసి యెండించి పచనజేసి భస్మమైయున్న ఆరేకులనుదీసి మరల పొన్నగంటిరసమున మర్దించి (ముండలుజేసి) గాజుకుప్పెయందునిచి వాలుకాయంత్రమున నొకఝామము గాఢాగ్నిచే పచనజేసి స్వాంగశీతలమునదీసి (మరల పొన్నగంటిరసముచే మర్దించి) గుంజాప్రమాణము మాత్రలుజేసి పూటకొకమాత్ర చొప్పున రెండుపూటలా కరక్కాయలచూర్ణము బెల్లము వీనితోగాని లేక అల్లపురసముతోగాని సేవించిన శోఫ పాండువులు ఇవి నారించును. ఇది శోఫాంకుశరస మనబడును.

## శోఫముద్గరరసము

రసం గంధం మృతం తామ్రం పథ్యా వాలుకగుగ్గులూ,
సమమాజ్యేన సంయుక్తం గుళికాః కారయే త్తతః. ౭౫
ఏకైకాం సేవయేద్వైద్యశ్శోఫపాండ్వాదిశాన్తయే,
శీతలంచ జలం దేయం తక్రం చామ్లం వివర్జయేత్. ౭౬
శోఫముద్గరనామాయం పూజ్యపాదేన నిర్మితః,

తా. రసము, గంధకము, తామ్రభస్మము, కరక్కాయలు, కాచురుబుడమ గుగ్గిలము ఇవియన్నియు సమభాగములుగ ఖల్వమునందు వైచి నెయ్యిచేర్చి మర్దించి గుళికలం జేసి పూటకొకమాత్రచొప్పున చల్లనినీళ్లతో పుచ్చుకొనిన శోఫ పాండువులు నివర్తించును. ఇందుకు పులుసు మజ్జిగ వీనిని వర్జింపవలయును. ఇది పూజ్యపాదునిచే జెప్పంబడిన శోఫ ముద్గరరస మనంబడును.

## శోఫారిరసము

స్వచ్ఛసూతం చ గంధేన కృత్వా కజ్జలికాం శుభామ్. ౭౭
తత శ్శుల్బం సకాంతంచ రాజావర్తం చ రౌప్యకం,
అభ్రకంచ శిలాం తాళం విషవ్యోషపరాజితాః. ౭౮
విషతిందుకబీజాగ్నీ ప్రత్యేకం రససమ్మితం,
సర్వమేకత్ర సంయోజ్య చూర్ణయిత్వా తతఃపరమ్. ౭౯
భృంగరాజరసం దత్వా మర్దయేద్దివసద్వయం,
వటీ కార్యా శోషణీయా దాతవ్యా చణకోపమా. ౮౦
రసశ్శోఫారినామాయం ప్రోక్తో మందారభైరవైః,
స్థౌల్యం రోగమరోచకాగ్నిసదనం శోఫంచ పాండ్వామయమ్.
ప్లీహాంచ గ్రహణీంచ మూలకరుజం వాతం తథానాహకం,
హిక్కాశ్వాసకఫానిలం క్రిమియకృచ్ఛూలం చ జీర్ణజ్వరమ్. ౮౧
సర్వాన్వాతకఫామయాంశ్చ హరతి క్షిప్రం త్రిదోషామయాన్,

తా. రసము గంధకము వీనిని శుద్ధిజేసి సమభాగములుగ ఖల్వమునందువైచి కజ్జలిజేసి యాకజ్జలియందు తామ్రభస్మము, కాంతభస్మము, రాజావర్తముయొక్క భస్మము, రజితభస్మము, అభ్రకభస్మము, శుద్ధమగుమణిశిల, శుద్ధతాళకము, శుద్ధవసనాభి, శొంఠి, పిప్పలి, మిరియాలు, గంటెనవేరు, శుద్ధిచేసిన ముషిణివిత్తులు, చిత్రమూలమ వీనిని ప్రత్యేకము రసమునకు సమముగజేర్చి గుంటగలగరరసముచే ౨ దినములు మర్దించి శెనగ

గింజలంతమాత్రలుజేసి యెండించి (తేనెఅనుపానముతో) సేవించిన స్థౌల్యరోగము, అరుచి, అగ్నిమాంద్యము, శోఫ, పాండువ్రులు, ప్లీహ, గ్రహణి, మూలశంక, వాతరోగము, కడుపుబ్బరము, ఎక్కిళ్ళు, శ్వాస, కఫముతోగూడినవాతము, క్రిమిరోగము, యకృత్ వృద్ధి, శూల, జీర్ణజ్వరము, సమస్తవాత కఫములచేబుట్టిన రోగములు త్రిదోషములవలన బుట్టిన రోగములు ఇవియన్నియు మిగుల శీఘ్రముగ నశించును. ఇది మన్థానభైరవులచే జెప్పబడిన శోఫారిరసము.

## శోఫలకు అగ్నికుమారము

రసం గంధం విషం తుల్యం తీక్ష్ణమౌదుంబరం సమమ్, ౮౩
హంసపాదిద్రవైః ఖల్వే మర్ధితం దివసత్రయం,
కాచకుప్యాం నివేశ్యాథ లేపయేద్వస్త్రమృత్తికామ్. ౮౪
వాలుకాయంత్రకే ధృత్వా శనైర్మృద్వగ్నినా పచేత్,
ద్వియామం సముద్ధృత్య చూర్ణయే న్మాషమాత్రకమ్. ౮౫
ఆర్ద్రికస్యానుపానేన దత్తోయం హి రసోత్తమః,
పీతః ప్రాతశ్చ సాయంచ సర్వశోఫాన్నిహన్తిచ. ౮౬
రసో హ్యగ్నికుమారాఖ్యో యోగోయం రసభూపతిః,

తా. రసము, గంధకము, వసనాభి, ఉక్కుభస్మము, తామ్రభస్మము ఇవియన్నియు సమభాగములుగ గ్రహించి ఖల్వమునందువైచి హంసపాదిరసముచే 3 దినములు మర్దించి గాజుకుప్పెయందు దునిచి చీలజేసి వాలుకాయంత్రమున సూక్ష్మాగ్నిచే ౧౨ ఝాములు వండి, సాంగశీతలమునదీసి చూర్ణించి మినపగింజప్రమాణము అల్లపుస్వరసమున రెండుపూటలును సేవించిన సర్వశోఫలు నివర్తించును. ఈరసశ్రేష్ఠము అగ్నికుమారమని వచించెదరు.

## శోఫలకు వజ్రమాండూరము

సూక్ష్మచూర్ణితమండూరం గోమూత్రే పాచయేద్దినమ్. ౮౭
వజ్రవల్ల్యాః సమాంశేన చించాయాః క్షారతోయుతం,
భక్షితం చాక్షమాత్రం తు హ్యసాధ్యశ్వయథుం జయేత్. ౮౮

తా. మండూరమును సూక్ష్మముగ చూర్ణించి గోమూత్రమునందువైచి ౧ దినము పచనజేసి సాంగశీతలమునదీసి మండూరమునకు సమము నల్లేరుబూడిదె చింతబెరడుబూడిదె పీనినన్నిటిని నేకముగకలిపి అక్షమాత్రము వటికలుజేసి సేవించిన మిక్కుటమగుశోఫలు నశించును.

## శోఫలకు త్రింత్రిణీమాండూరము

తింత్రిణ్యాః కణయా యుక్తం మండూరం సేవయేద్భిషక్,

మండలం హరతి క్షిప్రం శోఫ పాండు క్షయాదికమ్. ౮౯

తా. చింతాకురసములో పిప్పళ్లు (౨ వరహాలయెత్తు), మండూరము (౨ వరహాల యెత్తు) వీనిని నేకముగ కలిపి ౧ మండలము సేవించిన పాండుక్షయ (పురాణజ్వరము) ఇవియన్నియు నశించును.

శోఫలకు పథ్యములు

పురాణశాలి గోధూమపటోలీ తండులీయకం,
ధాత్రీ పృథ్వీకరఘరసీ ద్రాక్షా చందనదాడిమే. ౯౦
తక్రం మధుమధూకేచ శోఫానాం హితమావిదుః,

తా. పాతసంబావుబియ్యము, గోధుమలు, పొట్లకాయలు, చిర్రికూర, ఉసిరి కాయలు, తెల్లగలిజేరు, చేతరాశికూర, ద్రాక్ష, శ్రీగంధము, దాళింబపండ్లు, ఆవుమజ్జిగ, తేనె, ఇప్పపువ్వులు, ఇవియన్నియు శోఫలకు పథ్యంబులని యెరుంగవలయును.

శోఫలయందు అపథ్యములు

దధి నిష్పావకట్వమ్లమత్స్యమద్యవిదాహినః. ౯౧
తిలాసూపశ్చ మాషస్య శోఫానామహితం విదుః,

తా. పెరుగు, అనబకాయలు, లేక అనుములు, కారము, పులుసు, మత్స్యములు, మద్యము, విదాహకరమగువస్తువులు, నువ్వులు, ఉద్దిపప్పు ఇవియన్నియు శోఫలకు అపథ్యంబులని యెరుంగవలయును.

# అ తి సా ర ప్ర క ర ణ మ్

అతిసారకర్మవిపాకము

స్మార్తాగ్నిం శమయేద్యస్తు సోతిసారయుతో భవేత్. ౧
అగ్నిరస్మీత్యృచం జప్త్వా దశాంశం జుహుయాత్తిలాన్,
సర్పిషా చాప్లుతాన్దద్యాద్ధిరణ్యం బ్రాహ్మణాయ వై. ౨
అగ్నిరస్మీత్యృచం చేమాం తారతమ్యేన వా జపేత్,

తా. ఏబ్రాహ్మణుడు స్మార్తాగ్నిని త్యాగము జేయునో అట్టివాడు అతిసారముగల వాడగును. అది నివర్తించుటకై (అగ్నిరస్మి) యను ఋక్కును జపము చేసి, యాఋక్కు చేత దానికి దశాంశము ఆజ్యసహితతిలలను హోమము జేసి, హిరణ్యదానమును సద్బ్రాహ్మణునికి యివ్వవలయును. లేక ఈఋక్కును రోగితారతమ్యానుసారముగ జపముమాత్రము నైనను జేయవలయును.

అతిసారీ స భవతి యస్త్రేతాగ్ని వినాశకః. 3
సువర్ణేనాథ తామ్రేణ కుర్యాత్ప్రతికృతిం బుధః,
పఞ్చాశత్కృత్యనుసారేణ పలేనార్ధేన వా పునః. ४
తథా జ్వాలాకులాం రక్తచందనేన విలేపితాం,
రక్తవస్త్రేణ సంవీతాం మేషస్యోపరి సంస్థితామ్. ౫
రక్తమాల్యైశ్చ సంఛన్నాం ముక్తాదామపరిష్కృతాం,
కనకాచలవర్ణాభాం ద్వాదశార్కనిభాం శుభామ్. ౬
బ్రహ్మచర్యాన్వితే విప్రే కనిష్టే చాగ్నిహోత్రిణి,
అంగులీయకవస్త్రాద్యైః భూషితే తాం నివేదయేత్. ౭
మంత్రేణానేన విధివదగ్నిప్రీత్యర్థమాదృతః,

తా. ఏమనుజుడు త్రివిధశ్రౌతాగ్ని పరిత్యాగము జేయునో అట్టిమనుజుడు అతిసార రోగముగలవాడగును. అది నివర్తించుటకై శక్త్యనుసారము ౧ పలము లేక ½ పల ప్రమాణముగల బంగారుతోగాని లేక తామ్రముతోగాని జ్వాలాకులమైనదిగను, రక్త చందనముచే లేపితముగను, రక్తవస్త్రము చేగూడుకొనినదిగను, మేషవాహనారూఢమైనది గను, రక్తమాల్యములు ముత్యాలహారములుగలదిగను, మేరువుతో సమాన కాంతిగలిగి ద్వాదశార్కసమానముగనుండు అగ్నిప్రతిమను చేయించి బ్రహ్మచర్యవ్రతముగలిగి పూర్వ వయస్సుగల అగ్నిహోత్రికి వస్త్రాలంకారపూర్వముగ నీక్రిందిమంత్రము నుచ్చరింపుచు దానం బొసంగవలయును.

## దానమంత్రము

"త్రేతారూపోగ్నిరీడ్యస్త్వమం తతశ్చాసి వైనృణామ్. ౮
త్వం వేత్థప్రాక్తనం పాపమతిసారం వినాశయ,"
ఏవం కృత్వా నరస్సమ్యగతిసారం వ్యపోహతి,
నీరుజస్స సుఖీ నిత్యం దీర్ఘమాయుశ్చ విందతి. ౯

తా. "ఓఅగ్నీ! గార్హపత్యాహవనీయదక్షిణాగ్నిరూపముగను, అంతమునందు మనుజులను భక్షించువాడవుగనుండు నీవు మనుష్యులయొక్క పూర్వజన్మమందు జేయ బడిన పాపములను తెలిసినవాడవుగాన ఈ అతిసారమును నివర్తింపజేయుము" యను అర్థము గల యీ మంత్రముచే దానమును జేసిన అతిసారము నివర్తించి రోగరహితుడై నిత్య సుఖియై నూరుసంవత్సరములు జీవించును.

## మూడవకర్మవిపాకము

స్త్రీహంతా చాతిసారీ స్యాదశ్వత్థాన్ రోపయేద్దశ,
దద్యాచ్చ శర్కరాధేనుం భోజయేచ్చ శతం ద్విజాన్. ౧౦

తా. స్త్రీహత్య జేసినవాడు అతిసారరోగముగలవాడగును గాన నిది నివర్తించుటకై పదిరావిచెట్లులను తోపువేయించి శర్కరాయుక్తధేనుదానమును జేసి నూరుగురు బ్రాహ్మణులకు భోజనంబిడవలయును.

## అతిసారనిదానము

అథ సర్వాతిసారస్య నిదానం సంప్రవక్ష్యతే,
గుర్వతి స్నిగ్ధతీక్ష్ణోష్ణ ద్రవస్థూలాతిశీతలైః. ౧౧
విరుద్ధాధ్యశనాజీర్ణైర్విషమైశ్చాతిభోజనైః,
స్నేహాద్యైరతిమాత్రైశ్చ మిథ్యాయుక్తైర్విషైర్భయైః. ౧౨
శోకదుష్టాంబుమద్యాతిపానైస్సాత్మ్యర్తుపర్యయైః,
జలాభిరమణైర్వేగవిఘాతైః కృమిదోషతః, ౧౩
నృణాం భవత్యతీసారో లక్షణం తస్య వక్ష్యతే,

తా. గురువు, అతిస్నిగ్ధము, అతితీక్ష్ణము, అత్యుష్ణము, ద్రవము, అతిస్థూలము, అతిశీతలము ఇట్టిపదార్థములచేతను దేశకాలసంయోగవిరుద్ధములగు అన్నపానాదులు అజీర్ణపదార్థములు వీనిసేవచేతను కాలాతిక్రమణభోజనము అతిభోజనము, స్నేహాదికర్మ లధికముగాగాని మిథ్యాప్రయుక్తములుగాగాని జేయుటచేతను, విషప్రయోగముచేతను, భయముచేతను, శోకముచేతను, దుష్టోదకము మద్యము వీనియొక్క అతిపానము, శరీరమునకు ఇమడనిపదార్థసేవ, ఋతులక్షణములమార్పు, జలవిహారము, మలనిరోధము, కృమిదోషము వీనిచే మనుజులకు అన్ని అతిసారంబులు జనించునని యెరుంగవలయును.

## అతిసారసంప్రాప్తి

సంశమ్యాపాం ధాతురంతఃకృశానుంవర్చోమిశ్రోమారుతేనప్రణున్నః,
వృద్ధోఽతీవాధః సరత్యేవ యస్మాద్వ్యాధిం ఘోరంతంత్వతీసారమాహుః,
ఏకైకశస్సర్వశశ్చాపి దోషైశ్శోకేనాన్యః షష్ఠ ఆమేన చోక్తః. ౧౪
కేచిచ్చాహుర్నైకరూపప్రకారం నైవేత్యేవం కాశిరాజో హ్యవాదీత్,

తా. శరీరమందలి ద్రవరూపధాతువు మిగుల వృద్ధిబొంది అగ్నిమాంద్యమును గలుగజేసి మలముతో మిశ్రమమై వృద్ధినంది అపానవాయువుచే ప్రేరితమై అపానమార్గము వలన మాటిమాటికి స్రవించుగాన దానని అతిసారమనియెదరు. ఇట్టిఘోరమగు అతిసార

వ్యాధిని వాతాతిసారమనియు, పిత్తాతిసారమనియు, కఫాతిసారమనియు, సన్నిపాతాతిసారమనియు, శోకాతిసారమనియు, ఆమాతిసారమనియు ఇటుల ఆరువిధంబులుగ నుండునని వచించెదరు. మరియు కొందరు ఈఅతిసారము అనేకరూపములుగచెప్పిరి కాని కాశిరాజు (ధన్వంతరి) అట్లు కాదని చెప్పెను. (ఆరువిధములే యనుట).

అతిసారపూర్వరూపము

హృన్నాభిపాయూదరకుక్షితోదగాత్రావసాదానిలసన్నిరోధాః,
విట్సంగ ఆధ్మానమథావిపాకో భవిష్యత స్తస్య పురస్సరాణి,

తా. హృదయము, బొడ్డు, గుదము, పొత్తికడుపు, మీఁగడుపు, పక్కలు వీని యందుశూల, శరీరముకృశించుట, వాతముయొక్క నిరోధము, మలబన్ధము, కడుపుఉబ్బుట, అజీర్ణము ఇవి అతిసారమునకు పూర్వరూపములని యెరుంగవలయును.

వాతాతిసారలక్షణము

అరుణం ఫేనిలం రూక్షమల్పమల్పం ముహుర్ముహుః. ౧౭
శకృదామం సరుక్శబ్దం మారుతేనాతిసార్యతే,

తా. ఎఱ్ఱగను, నురుగతోఁగూడియు, పేడిగను, మాటిమాటికి కొంచెకొంచెముగను నొప్పి, శబ్దము వీనితోఁగూడి ఆమయుక్తముగ మలము వెడలిన వాతాతిసారమని యెరుంగ వలయును.

పిత్తాతిసారలక్షణము

పిత్తాత్పీతం నీలమాలోహితం వా తృష్ణామూర్ఛాదాహపాకోపపన్నమ్.

తా. పసపువర్ణముగను, నల్లగను, కొంచెము ఎరుపుగను మలము వెడలుట; దప్పి, మూర్ఛ, సర్వాంగతాపము, గుదస్థానమందుపాకము ఇట్టిలక్షణములుంగలది పిత్తాతిసారమని తెలియవలయును.

సారుణోష్ణం ద్రవం ఫేనం పీతవర్ణం మలం సకృత్,
సకృదామంచ సన్తాపో హృచ్ఛూలం దాహఉత్కటః. ౧౮
స్వేదో మూర్ఛాభ్రమ స్తృష్ణా పిత్తాతీసారలక్షణమ్,

తా. మలము ఒకప్పుడు ఎఱ్ఱనై ఉష్ణముగను నురుగుగట్టియు ద్రవముగను; నొక సమయమున పచ్చగను పడుట; మరియొకసమయమున ఆమముపడుట; సన్తాపము, హృదయశూల, విశేషతాపము, చెమట, మూర్ఛ, భ్రమ, దప్పి యిట్టిలక్షణములుంగలది పిత్తాతిసారమని యెరుంగవలయును.

### కఫాతిసారలక్షణము

శుక్లం సాంద్రం శ్లేష్మణా శ్లేష్మయుక్తం విస్రం శీతం హృష్టరోమా
మనుష్యః. ౨౦

తా. తెల్లగను, గట్టిగను, కఫమిశ్రముగను, ఆమగంధముగను, చల్లగను మలము స్రవించుట, గగుర్పొడుచుట ఇట్టిలక్షణములుగలది శ్లేష్మాతిసారమని తెలియవలయును.

ఆమం ఫేనం మలం శ్వేతం కాసశ్శ్వాసస్త్వరోచకః,
కించిన్మాత్రం కుక్షిశూలం శ్లేష్మాతీసారలక్షణమ్ ౨౧

తా. ఆమముగను, నురుగుగను, తెల్లగను, మలముపడుట; దగ్గు, ఉబ్బసము, అరుచి, కొంచెము కుక్షిశూల ఇట్టిలక్షణములుగలది శ్లేష్మాతిసారమని యెరుంగవలయును.

### జ్వరాతీసారలక్షణము

జ్వరసన్తాపహృచ్ఛూలమరోచకవిరేచనం,
ఆమం వా శోణితం వాపి జ్వరాతీసారలక్షణమ్. ౨౨

తా. జ్వరము, సంతాపము, హృదయశూల, అరుచి, విరేచనము ఆమముతోగాని రక్తముతోగాని స్రవించుట యిట్టిలక్షణములుగలది జ్వరాతిసారమని యెరుంగవలయును.

### సన్నిపాతాతిసారము

వారాహస్నేహ మాంసాంబుసదృశం సర్వరూపిణం,
కృచ్ఛ్రసాధ్యమతీసారం విద్యాద్దోషత్రయోద్భవమ్. ౨౩

తా. పందిచమురు మాంసము కడిగిననీరు వీనివలెను, నానారూపములుగను మలము వెడలుట ఇట్టిలక్షణములుగలది సన్నిపాతాతిసారమని యెరుంగవలయును. ఇది (కష్ట సాధ్యము.)

### దోషాతిసారలక్షణము

అంతర్దాహో బహిశ్శీతం కరపాదం చ శీతలం,
ప్రలాపచ్ఛర్దిహిక్కాశ్చ కాసశ్శ్వాసోవిరేచనమ్. ౨౪
కంపవిభ్రమహృల్లాసాశ్వయథు ర్జాగరో మదః,
ఆమం రక్తం మలేశూలం దోషాతీసారలక్షణమ్. ౨౫

తా. అంతర్దాహము, బహిశ్శీతము, కరపాదశీతలము, కలవరించుట, వమనము, ఎక్కిళ్లు, దగ్గు, శ్వాస, విరేచనము, వణుకు, విభ్రమము, ఓకరింత, వాపుగలుట, నిద్రలేకయుండుట, చెమటబట్టుట; ఆమము, రక్తము ఇవి వెడలుట, శూల ఇట్టిలక్షణములుగలది దోషాతిసారమని యెరుంగవలయును. ఇదియు సన్నిపాతాతిసారమే యని తెలియవలెను

### శోకాతిసారలక్షణము

తైస్తైర్భావైశ్శోచతోల్పాశనస్య బాష్పోష్మా వైవహ్నిమావిశ్యజన్తోః,
కోష్ఠంగత్వాక్షోభయే త్తస్యరక్తంతచ్చాధస్స్యాత్కాకణంతీప్రకాశమ్.
నిర్గచ్ఛేద్వై విడ్విమిశ్రం హ్యవిడ్వానిర్గంధం వా గంధవద్వాతిసారః,
శోకోత్పన్నోదుశ్చికిత్స్యోతిమాత్రం రోగోవైద్యైఃకష్టఏషప్రదిష్టః.

తా. ధనబంధుపుత్రనాశాదులవలనగలిగినశోకముచే అన్నముతగ్గుట యేడ్చుట వీనిచే ఉష్ణముగలిగి కోష్ఠమును ప్రవేశించి అగ్ని నధికముగజేసి రక్తమును క్షోభింపజేయును. అట్టిరక్తము గురిగింజకాంతితో సమానమై గుదమార్గమున మలమిశ్రితముగగాని, మలరహితముగగాని, దుర్గంధముగగాని, దుర్గంధరహితముగగాని వెడలునది శోకాతిసారమనంబడును. ఇది చికిత్సించశక్యముగాక కష్టసాధ్యమగునని చెప్పెదరు.

### ఆమాతిసార లక్షణము

అన్నాజీర్ణాత్ప్రద్రుతాః క్షోభయంతః కోష్ఠం దోషా ధాతు సంఘాన్మలాంశ్చ, నానావర్ణం నైకశస్సారయంతశ్శూలోపేతం షష్ఠమేనం వదన్తి. ౨౮

తా. అన్నము జీర్ణించనందువలన వాతాదిదోషములు ప్రకోపించి కోష్ఠమును ప్రవేశించి రసాదిసప్తధాతువులను పురీషాదిమలములను క్షోభింపజేసి మలమును నానా వర్ణములుగను శూలయుక్తముగను పలుమారు వెడలింపంజేయునది ఆమాతిసారమని యెరుంగవలయును.

### ఆమపక్వమల లక్షణములు

సంసృష్టమేభిర్దోషైస్తు న్యస్తమప్స్వవశీదతి,
పురీషం భృశదుర్గంధి పిచ్ఛిలం చామసంజ్ఞికమ్. ౨౯
ఏతాన్యేవ తు లింగాని విపరీతాని యస్య వై,
లాఘవంచ విశేషేణ తస్య పక్వం వినిర్దిశేత్. ౩౦

తా. పూర్వోక్తదోషములచే మిశ్రమమగుమలము ఉదకమందువైచిన మునిగినను మిక్కిలి దుర్గంధముగనుండినను మినమినలాడుచుండినను, ఆమమల మనియెదరు. ఇట్టిలక్షణ ములు లేక ఉదకమునందు తేలిన పక్వమలమనంబడును.

### అసాధ్యలక్షణము

పక్వజాంబవసంకాశం యకృత్పిండనిభంతను,
ఘృతతైలవసామజ్జ వేసవారపయోదధి. ౩౧

ప్రక్షిప్తంమాంసజలాభంచ కృష్ణం నీలారుణప్రభం,
మేచకం కర్బురం స్నిగ్ధం చంద్రికోపగతం ఘనమ్. 32
కోణపం మస్తులుంగాభం దుర్గంధం పతితం బహు,
తృష్ణాదాహారుచి శ్వాసహిక్కాపార్శ్వాస్థిశూలవత్. 33
సమూర్ఛారతిసంమోహాయుక్తం పక్వవలీగుదం,
ప్రలాపయుక్తంచ భిషగ్వర్జయేదతి సారకమ్. 34

తా. పండిన నేరేడుపండువలెను, కుడిప్రక్కనుండు నల్లమాంసమువలెను, సూక్ష్మముగను, నెయ్యి, నూనె, మాంసమునందుండుకొవ్వు, మజ్జ, సంబారునీరు, పాలు, పెరుగు, మాంసముకడిగిననీరు, వీనివలెను, నల్లగను, నలుపు యెరుపుకలిసియు మిక్కిలి నల్లగను, చిత్రవర్ణముగను, జిడ్డుగను, నెమలిరెక్కవలెను, గట్టిగను, పీనుగవలె దుర్గంధముగను, మెదడువలెను, కుడితివలెను అధికముగాను మలము వెడలుట, దప్పి, తాపము, అరుచి, ఉబ్బసము, ఎక్కిళ్లు, పక్కయెముకలయందునొప్పి, మోహము, మూర్ఛ, గుదమువలులు పక్వమై యుండుట, వదరుట ఇట్టిలక్షణములుగల అతిసారము అసాధ్యమని యెఱుంగవలయును.

అన్యచ్చ:—

అసంవృతగుదం క్షీణం దురాధ్మానముపద్రుతం,
గుదే పక్వే గతోష్మాణమతిసారిణముత్సృజేత్. 35

తా. గుదము మూతబడకయుండుట, మిక్కిలి క్షీణించుట, మిక్కిలి కడుపు ఉబ్బుట, వాపుమొదలగు నుపద్రవములుగలుగుట, గుదము పక్వమై మాంసతుల్యముగనుండుట, శరీరమున ఉష్ణము నశించుట ఇట్టిలక్షణములుగల అతిసారరోగిని వైద్యుడు త్యజించవలయును.

## అతిసారోపద్రవములు

శోథం శూలం జ్వరం తృష్ణాం శ్వాసం కాసమరోచకం,
ఛర్ధిమూర్ఛాంచ హిక్కాంచ దృష్ట్వాతీసారిణం త్యజేత్. 36

తా. వాపు, శూల, జ్వరము, దప్పి, శ్వాస, దగ్గు, అన్నద్వేషము, వాంతి, మూర్ఛ, ఎక్కిళ్లు, ఇట్టిలక్షణములుగల అతిసారరోగికి వైద్యుడు చికిత్సంజేయంజనదు.

శ్వాసశూలపిపాసార్తం క్షీణం జ్వరనిపీడితం,
విశేషేణ నరం వృద్ధమతిసారో వినాశయేత్. 37

తా. శ్వాస శూల దప్పి ఇవిగలవాడు, మిక్కిలి కృశించినవాడు, మిక్కిలి జ్వరముచే పీడితుడు, మిక్కిలివృద్ధుడు వీర్లను అతిసారము జంపునని యెఱుంగవలయును.

### రక్తాతిసారనిదానము

పిత్తకృంతియదాతక్ష్ణం ద్రవ్యాణ్యశ్నాతి పైత్తికే,
తదోపజాయతే భీక్ష్ణం రక్తాతీసారకుల్బణః. ౩౮

తా. మనుజుడు పైత్యోల్బణకాలమునందు పిత్తకరములగు పదార్థములను మిగుల భక్షించిన అప్పుడు అతిభయంకరమగు రక్తాతిసారము జనించును.

### మతాంతరమున ద్వంద్వాతిసారలక్షణము

ద్విదోషలక్షణైర్ద్వ్యా దతిసారం ద్విదోషజం,

తా. దోషద్వయలక్షణములతోయుక్తమగు అతిసారము ద్వంద్వాతిసారమనం బడును.

### వాతకఫాతిసారనిదానలక్షణములు

రసైస్స్వాదుకటుప్రాయై రుభౌ వాతకఫౌ నృణామ్. ౩౯
కురుతస్త్వతీసారం రౌద్రౌ వహ్నిం నిహత్య చ,
ద్రవం సఫేనంచ మలం తత్వతోహ్యామగంధికమ్. ౪౦
సశబ్దం వేదనావచ్ఛ గుదం సంపరిపచ్య చ,
నిత్యం గుడగుడావచ్ఛ తంద్రామూర్ఛాభ్రమక్లమైః. ౪౧
ప్రసక్తం సక్థికట్యూర్వరుజానుస్పృష్ఠాస్థిశూలవత్,

తా. తీపు కారముగల ద్రవ్యముల అధికముగ భుజించుటచే వాతకఫములు ప్రకోపించి అగ్నిమాంద్యమును గలుగంజేసి వాతకఫాతిసారమును గలుగంజేయును. ఈయతిసారము నందు ద్రవముగను నురుగుతోగూడియు దుర్గంధముగను శబ్దము నొప్పి ఇవిగలదిగను గుదమునందు గుడగుడయనెడి ధ్వనితోగూడినదిగను మలమువెడలుట తంద్రగలుగుట మూర్ఛ భ్రమ శ్రమ ఇవిగలుగుట గజ్జలు కటిప్రదేశము తొడలు మోకాళ్లు వెన్ను ఎముక వీనియందు శూల ఇట్టిలక్షణములుగలది వాతకఫాతిసారమని యెరుంగవలయును.

### భస్త్రాతిసారనిదానలక్షణములు

కోష్ఠానలం శమయతే బహువారిపీతమ్, ౪౨
శీతం తృషాత్వసమయే, పవనేన నున్నం
స్నిగ్ధం ద్రవం శిథిలతాయుతమామయుక్తమ్,
భస్త్రాద్యథామలమతీవ సరేచ్ఛ జన్తోః
తం కష్టసాధ్యమనిలార్తియుతం సుఘోరమ్. ౪౩
భస్త్రాతిసారకగదం ఖలు నిర్దిశన్తి,

తా. దప్పిగొనినపురుషుడు ఆసమయమునందు చల్లనియుదకపానము నెక్కువగా జేసినయెడల కోష్ఠాగ్ని చల్లబడి వాయువుచే ఆహారాదులుజీర్ణింపకనే గుదము శిథిలమై జిడ్డుగను, ద్రవముగను, ఆమయుక్తముగను మలము వెడలింపంజేయబడినదియ భస్త్రాతిసారమనంబడును. ఇది సంచిలో పూరించినసీరు చిల్లిగుండ నెట్లు విరామములేక కారునో అటులనే మలము స్రవించుచుండును. ఇది భయంకరమై కష్టసాధ్యమగును.

### ప్రవాహికాసంప్రాప్తి

వాయుః ప్రవృద్ధో నిచితం బలాసం నుదత్యధస్తాదహితాశనస్య, ౨౨
ప్రవాహతోల్పం బహుశో మలాక్తం ప్రవాహికాం తాం ప్రవదంతి తజ్జ్ఞాః,

తా. అపథ్యపదార్థములను భక్షించుపురుషునిశరీరమునందు వాయువు కుపితమై సంచితమగు కఫమును అల్పముగగాని లేక అధికముగగాని మలమిశ్రితముగ అపాన ద్వారమునుండి ముక్కినప్పుడు బైటికివెడలింపంజేయు దానిని వైద్యులు ప్రవాహికయని చెప్పుదురు.*

### ప్రవాహికాయందువాతాదిభేదములు

ప్రవాహికా వాతకృతా సశూలా పిత్తాత్సదాహా సకఫా కఫాచ్చ,
సశోణితా శోణితసంభవా చ తాః స్నేహరూక్షప్రభవా మతాస్తు,

తా. వాతజన్యప్రవాహిక శూలయుక్తముగను పిత్తజన్యప్రవాహికదాహయుక్తముగను కఫజన్యప్రవాహికకఫయుక్తముగను రక్తసంభవప్రవాహికరక్తయుక్తముగనునుండును. ఈసర్వప్రవాహికలు తరుచుగ అతిస్నేహము అతిరూక్షము గల పదార్థసేవనవలన కలుగుచున్నవి.

### ప్రవాహికలక్షణము

తాసామతీసారవదాదిశేచ్చ లింగం క్రమం చామవిపక్వతాం చ.

తా. ఆప్రవాహికముల సర్వలక్షణములు, చికిత్సాక్రమము ఆమత్వము విపాకము మొదలగునవి అతిసారమువలెనుండునని యెరుంగవలయును.

### అతిసారనివృత్తిలక్షణము

యస్యోచ్చారం వినా మూత్రం సమ్యగ్వాయుశ్చ గచ్ఛతి,
దీప్తాగ్నిర్లఘుకోష్ఠస్య స్యాత్ గతస్తస్యోదరామయః. ౨౩

తా. ఎవనికి మలము వెడలకయే మూత్రము అపానవాయువు చక్కగ వెడలునో జఠరాగ్నిదీప్తిగలుగునో కోష్ఠము చులకనగ నుండునో అట్టిపురుషునికి అతిసారము నివర్తించినదని యెరుంగవలయును.

* ఇదియే జిగటవిరేచనములనియు నులిగడుపనియు వ్యవహరింపబడును.

అతిసారమునకు కుటజాష్టక కషాయము

కుటజాతివిషాపాఠాధాతకీకుసుమదాడిమలోధ్రభద్రోత్కటీ,
క్వథితః పీతమిదం మధు[illegible]తం నిఖిల[illegible] సహితం [illegible]తమ్,
పీయమానం [illegible] తీవ్రాతిసారం సదాహకం,
రక్తశూలామపీడాఢ్యం హన్తి కుటజాష్టకమ్. ౪౯

తా. కొడిశపాల, కురువేరు, అతివస, తుంగముస్తలు, ఆరెపువ్వు, దాడిమబెరడు, లొద్దుగపట్ట, అగళుశొంఠి వీనిని సమముగ కషాయముబెట్టి యీకషాయమునందు తేనె బూరుగబంకచేర్చి యిచ్చిన దాహము రక్తస్రావము శూల ఆమము వీనితో యుక్తమగు అతితీవ్రమగు అతిసారము నివర్తించును.

వాతాతిసారమునకు పూతీకాది కషాయము

పూతీకం మాగధీం శుంఠీం బలాం ధాన్యం హరీతకీం,
పక్వాంబునా పిబేత్సాయం వాతాతీసారశాంతయే. ౫౦

తా. నేలమడుగువేరు, పిప్పలి, శొంఠి, చిట్టాముట్టి, ధనియాలు, కరక్కాయలు వీనిని కషాయముబెట్టి సాయంకాలమునందు పుచ్చుకొనిన వాతాతిసారము నివర్తించును.

పథ్యాది కషాయము

పథ్యాదారువచాశుంఠీ ముస్తాచాతివిషా మృతా,
క్వాథ ఏషాం హరేత్పీతో వాతాతీసారముల్బణమ్. ౫౧

తా. కరక్కాయవలుపు, దేవదారు, వస, శొంఠి, తుంగముస్తలు, అతివస, తిప్పతీగె వీనిని కషాయముబెట్టి పుచ్చుకొనిన వాతాతిసారము నివర్తించును.

సువర్చలాదికషాయము

సువర్చలవచాహింగు హైమజ్యోతిర్విషాశ్రృతం,
వాతాతీసారహృత్ప్రోక్తం సకటుత్రయమంజసా. ౫౨

తా. సౌవర్చలవణము, వస, ఇంగువ, నేలవేము, చిత్రమూలము, అతివస, శొంఠి, పిప్పలి, మిరియాలు వీనినన్నిటిని కషాయముబెట్టియిచ్చిన వాతాతిసారము మానును.

పిత్తాతీసారమునకు శుంఠ్యాదికషాయము

శుంఠీ సువర్చలా హింగు విజయేంద్రయవాశ్రృతః,
పిత్తాతీసారహృత్క్వాథో నిపీతో మధునాసహ. ౫౩

తా. శొంఠి, సౌవర్చలవణము, ఇంగువ, కరక్కాయవలుపు, కొడిశపాల ఇవి సమముగ కషాయముకాచి తేనెచేర్చి పుచ్చుకొనిన పిత్తాతిసారము మానును.

### మధుయష్ట్యాదికషాయము

మధుయష్టిం సితాం లోధ్రముత్పలం సమతః శృతం,
మధుక్షీరయుతం పీతం రక్తపిత్తాతిసారజిత్. ౫౪

తా. యష్టిమధుకము, చక్కెర, లొద్దుగచెట్టు, నల్లకలువదుంప వీనిని సమభాగములుగ కషాయముబెట్టి తేనె పాలు వీనినిచేర్చి పుచ్చుకొనిన రక్తపిత్తాతిసారములు నివర్తించును.

### కట్ఫలాదికషాయము

కట్ఫలాతి విషాంభోదవత్సకైర్నాగరాన్వితైః,
శృతం పిత్తాతిసారఘ్నం దాతవ్యం మధుసంయుతమ్. ౫౫

తా. కాయఫలము, అతివస, తుంగముస్తలు, కొడిశపాల, శొంఠి వీనిని సమముగ కషాయముబెట్టి తేనెచేర్చి పుచ్చుకొనిన పిత్తాతిసారము నివర్తించును.

### బిల్వాదికషాయము

బిల్వశక్రయవాంభోద వాలుకాతివిషాకృతః,
కషాయో హంత్యతీసారం సామం పిత్తసముద్భవమ్. ౫౬

తా. బిల్వఫలము, కొడిశపాల, తుంగముస్తలు, కురువేరు, అతివస వీనిని సమముగ కషాయముబెట్టి పుచ్చుకొనిన పిత్తాతిసారము నివర్తించును.

### శ్లేష్మాతిసారమునకు పథ్యాదికషాయము

పథ్యాగ్నికటుకాపాఠా వచాముస్తకవత్సకైః,
సనాగరైర్జయేత్క్వాథః కల్కో వా శ్లేష్మికాం స్రుతిమ్. ౫౭

తా. కరక్కాయ, చిత్రమూలము, కటుకరోహిణి, విషబొద్దివేరు, వస, తుంగముస్తలు, కొడిశపాల, శొంఠి వీనిని సమభాగములుగ కషాయముబెట్టిగాని లేక కల్కము చేసిగాని యిచ్చిన శ్లేష్మాతిసారము మానును.

### కృమిశత్ర్వాదికషాయము

కృమిశత్రుర్వచాబిల్వపేశీధాన్యకకట్ఫలే,
ఏషాం క్వాథం భిషగ్దద్యాదతీసారే బలాసజే. ౫౮

తా. వాయువిడంగములు, వస, బిల్వపండు, గిజరు, ధనియాలు, కాయఫలము వీనిని సమముగ కషాయముకాచి పుచ్చుకొనిన శ్లేష్మాతిసారము నివర్తించును.

### గోకంటకాదికషాయము

గోకంటకం మహావ్యాఘ్రీ కషాయం సుశ్రితం పిబేత్,
ఆమశ్లేష్మాతిసారఘ్నం దీపనం పాచనం పరమ్. ౫౯

తా. పల్లేరువేళ్లు, కోలపొన్న, వాకుడువేళ్లు వీనిని కషాయముబెట్టి వడగట్టి పుచ్చుకొనిన ఆమయుక్తశ్లేష్మాతిసారము మానును. దీపనపాచనములు కలుగును.

### చవ్యాదికషాయము

చవ్యం చాతివిషాకుష్ఠం బాలబిల్వం సనాగరం,
వత్సకస్య ఫలం పథ్యాచ్ఛర్దిశ్లేష్మాతిసారనుత్. ౬౦

తా. చవ్యము, అతివస, చెంగల్వకోష్టు, లేతమారేడుకాయ, శొంఠి, కొడిశవిత్తులు, కరక్కాయ వీనిని సమముగ కషాయముబెట్టి యిచ్చిన వాంతితోగూడిన శ్లేష్మాతిసారము మానును.

### సమంగాదికషాయము

సమంగాతివిషా ముస్తా విశ్వహ్రీబేరధాతకీ,
కుటజత్వగ్బాలబిల్వం క్వాథస్సర్వాతిసారనుత్. ౬౧

తా. చిన్నముత్తవపులగ, అతివస, తుంగముస్తలు, శొంఠి, కురువేరు, ఆరెపువ్వు, కొడిశపట్ట, లేతమారేడుకాయ వీనిని కషాయముబెట్టియిచ్చిన సర్వాతిసారములు మానును.

### పంచమూలాదికషాయము

పంచమూలీ బలా బిల్వ గుడూచీ ముస్తనాగరైః,
పాఠా భూనింబబర్హిష్ఠకుటజత్వక్ఫలైశ్శృతమ్. ౬౨
సర్వజం హన్త్యతీసారం జ్వరం చాపి తథా వమిం,
సశూలోపద్రవం శ్వాసం కాసం వాపి సుదుస్తరమ్. ౬౩

తా. *పంచమూలములు, ముత్తవపులగ, బిల్వఫలము, తిప్పతీగ, తుంగముస్తలు, శొంఠి, విషబొద్ది, నేలవేము, కురువేరు, కొడిశపాలపట్ట, కొడిశపాలవిత్తులు వీనిని కషాయముబెట్టి పుచ్చుకొనిన జ్వరము, వాంతి, శూల, శ్వాస, కాస వీనితో యుక్తమగు సన్నిపాతాతిసారము మానును.

### ఆమాద్యతిసారములకు చిత్రకాదికషాయము

చిత్రకం పిప్పలీమూలం వచా కటుకరోహిణీ,
పాఠా వత్సకబీజాని హరీతక్యో మహౌషధమ్. ౬౪
ఏతైరామసముత్థానమతిసారం సవేదనం,
కఫాత్మకం సపిత్తంచ సవాతం హన్తి సంశ్రుతమ్. ౬౫

---

* ఇచ్చట లఘుపంచమూలములు వేయవలెను. అవియేవన:— కోలపొన్న, ముయ్యాకుపొన్న, పెద్దములక, వాకుడు, చిరుపల్లేరు.

తా. చిత్రమూలము, పిప్పలిమూలము, వస, కటుకరోహిణి, అగతిశొంఠి, కొడిశపాలవిత్తులు, కరక్కాయ, శొంఠి వీనిని సమభాగములుగ కషాయముబెట్టి పుచ్చుకొనిన ఆమమువలన జనించు మిగుల వేదనతోగూడుకొనిన అతిసారము కఫాతిసారము, పిత్తాతిసారము, వాతాతిసారము వీనినన్నిటిని నివర్తింపంజేయును.

## శ్లేష్మాతిసారమునకు పూతీకాదికల్కము

పూతీకవ్యోషబిల్వాగ్ని పాఠా దాడిమ హింగుభిః,
యోజయేత్సుకృతైః పేష్యైః శ్లేష్మాతీసారపీడితమ్. ౬౬

తా. నేలమడువేరు, శొంఠి, పిప్పలి, మిరియాలు, మారేడుపండు, చిత్రమూలము, విషబొద్ది, దాడిమబెరడు, ఇంగువ వీనిని సమముగ జేర్చి కల్కముచేసి పుచ్చుకొనిన శ్లేష్మాతిసారము మానును.

## అంకోలకల్కము

అంకోల మూలకల్కస్తండులపయసా సమాక్షికః పీతః,
సేతురివ వారివేగం ఝడితి నిరుంధ్యాదతీసారమ్. ౬౭

తా. అంకోలవేళ్లకల్కమునందు బియ్యపుకడుగు తేనె చేర్చి పుచ్చుకొనిన "జలప్రవాహమును కట్టఅడ్డగించునటుల" నతిసారమును నిరోధించును.

## శతావరీకల్కము

పీత్వా శతావరీకల్కం పయసా క్షీరభుగ్జయేత్,
రక్తాతిసారం పీత్వా వా తథా సిద్ధం ఘృతం నరః. ౬౮

తా. పిల్లపీచరవేళ్లకల్కమునందు పాలుచేర్చిపుచ్చుకొని, క్షీరమునుభుజించిన రక్తాతిసారము మానును. లేక, శతావరీసిద్ధమగుఘృతమును సేవించినను నివర్తించును.

## రక్తాతిసారమునకు తిలాదికల్కము

కల్కస్తిలానాం కృష్ణానాం శర్కరాభాగ్య ద్విభాగతః,
అజాయాః పయసా పీతః సద్యో రక్తం నియచ్ఛతి. ౬౯

తా. నల్లనువ్వులు ౧ భాగమువైచి కల్కముజేసి చక్కెర ౨ భాగములు, మేకపాలు ౪ భాగములు చేర్చి సేవించిన రక్తాతిసారము మానును.

## ఆమాతిసారమునకు పాఠాదికషాయము

పాఠేంద్రయవభూనింబముస్తాపర్పటకశ్శృతం,
జయత్యామమతీసారం జ్వరం చ సమహౌషధమ్. ౭౦

తా. విషబొద్దివేరు, కొడిశపాల, నేలవేము, తుంగముస్తలు, పర్పాటకము, శొంఠి వీనిని సమముగ కషాయముబెట్టియిచ్చిన ఆమాతిసారము మానును.

కళింగాదికషాయము

కళింగాతివిషా శుంఠీ కిరాతాంబు యవైశ్శృతమ్,
జ్వరాతీసారసంతాపం నాశయేత్సంప్రయోజితః. ౨౧

తా. కొడిశపాల, అతివస, శొంఠి, నేలవేము, కురువేరు, యవలు వీనిని కషాయముబెట్టియిచ్చిన జ్వరాతిసారము మానును.

జ్వరాతిసారములకు గుడూచ్యాదికషాయము

గుడూచ్యతివిషాధాన్య శుంఠీ బిల్వాబ్దవాలుకైః,
పాఠా కుటజభూనింబచందనో శీరపర్పకైః. ౨౨
పిబేత్కషాయం సక్షౌద్రం జ్వరాతీసారశాంతయే,
హృల్లాసారోచకచ్ఛర్ది పిపాసా దాహనాశకమ్. ౨౩

తా. తిప్పతీగ, అతివస, ధనియాలు, శొంఠి, మారేడుపండు, తుంగముస్తలు, కురువేరు, విషబొద్ది, కొడిశపాల, నేలవేము, చందనము, వట్టివేరు, పర్పాటకము వీనిని సమముగ కషాయముబెట్టి తేనెచేర్చియిచ్చిన జ్వరాతిసారము, హృల్లాసము, అరుచి, వాంతి, దప్పి, తాపము వీనిని నివర్తింపజేయును.

రక్తాతిసారమునకు ఉశీరాదికషాయము

ఉశీరం వాలుకం ముస్తం ధాన్యకం బిల్వమేవచ,
సమంగాం ధాతకీం లోధ్రం విశ్వమేభిస్తు పాచితమ్. ౨౪
హంత్యరోచకపిచ్ఛామ విబంధమతివేదనం,
సశోణితమతీసారం సజ్వరం వాథ విజ్వరమ్. ౨౫

తా. వట్టివేరు, కురువేరు, తుంగముస్తలు, ధనియాలు, బిల్వఫలము, మంజిష్ఠ, ఆరెపువ్వు, లొద్దుగపట్ట, శొంఠి వీనిని సమముగ కషాయముబెట్టియిచ్చిన ఆమము, అతివేదనతోగూడిన మలబద్ధము, జ్వరముతోగూడియుం లేక గూడకయుం యున్నరక్తాతిసారము ఇవి మానును.

పిత్తశ్లేష్మాతిసారములకు ముస్తాదికషాయము

ముస్తాసాతివిషామూర్వావచాచకుటజస్సమాః,
ఏషాం కషాయస్సక్షౌద్రః పిత్తశ్లేష్మాతిసారహృత్. ౨౬

తా. తుంగముస్తలు, అతివస, చాగ, వస, కొడిశపాల వీనిని సమముగ కషాయము జెట్టి తేనెచేర్చిపుచ్చుకొనిన పిత్తశ్లేష్మాతిసారము మానును.

శ్లేష్మపిత్తరక్తాతిసారములకు సమంగాదికల్కము

సమంగాధాతుకీ బిల్వానుమ్రాస్థ్యం భోజకేసరం,
బిల్వం మోచరసం లోధ్రం కుటజస్య ఫలత్వచౌ. ౭౭
పిబేత్తండులతోయేన సుపిష్టం కల్కమేవచ,
శ్లేష్మపిత్తాతిసారఘ్నం రక్తం వాథ నియచ్ఛతి. ౭౮

తా. చిట్టాముట్టివేరు, ఆరెపువ్వు, బిల్వఫలము, మామిడివిత్తులోనిపప్పు, తామర కింజల్కములు * బిల్వఫలము, బూరుగబంక, లొద్దుగ, కొడిశపాలపట్ట, కొడిశపాల విత్తులు వీనిని కల్కముచేసి బియ్యపుకడుగుచేర్చి పుచ్చుకొనిన శ్లేష్మపిత్తాతిసారము రక్త పిత్తాతిసారము ఇవి మానును.

వాతశ్లేష్మాతిసారమునకు చిత్రకాదికషాయము

చిత్రకోతివిషా ముస్తం బలాబిల్వం సనాగరం,
వత్సకత్వక్ఫలం క్వథ్యా వాతశ్లేష్మాతిసారనుత్. ౭౯

తా. చిత్రమూలము, అతివస, తుంగముస్తలు, చిట్టాముట్టివేరు, బిల్వఫలము, శొంఠి, కొడిశపాలపట్ట, కొడిశపాలవిత్తులు వీనిని సమముగ కషాయముబెట్టి పుచ్చుకొనిన వాతశ్లేష్మాతిసారము మానును.

ఛర్దియుక్తాతిసారాదులకు ముద్గకషాయము

కషాయో భృష్టముద్గానాం సలాజమధుశర్కరః,
నిహన్త్యాచ్ఛర్ద్యతీసారౌ తృష్ణాం దాహం జ్వరం భ్రమమ్. ౮౦

తా. వేయించినపెసలు కషాయముబెట్టి పేలపిండి, తేనె, చక్కెరచేర్చి పుచ్చు కొనిన ఛర్ది, అతిసారము, దప్పి, తాపము, జ్వరము, భ్రమ వీనిని నివర్తింపజేయును.

శోఫాతిసారమునకు దేవదారుకషాయము

సదేవదారుస్సవిషస్సపాఠస్సజన్తుశత్రుస్సఘనస్సతీక్ష్ణః,
సవత్సకః క్వాథ ఉదాహృతోసౌ శోఫాతిసారాంబుధికుంభజన్మా.

తా. దేవదారు, అతివస, విషబొద్ది, వాయువిడంగములు, తుంగముస్తలు మిరియాలు, కొడిశపాల వీనిని సమముగ కషాయముబెట్టి యిచ్చిన శోఫాతిసారము నివారించును.

* బిల్వఫలము రెండుసారులు చెప్పుటచేత రెండుభాగములు వేయవలెను.

బాలబిల్వాదికల్కము

కల్కస్తు బాలబిల్వానాం తిలకల్కశ్చ తత్సమః,
దధ్నస్సారోమ్ల అజ్యాభ్యో హన్యాదే తత్ప్రవాహికామ్. ౧౨

తా. లేతమారేడుకాయలను కల్కముజేసి తిలకల్కము సమముగచేర్చి పెరుగు మీది పుల్లనితేట, నేయి వీనిని చేర్చి పుచ్చుకొనిన ప్రవాహికాతిసారము మానును.

వాతాతిసారమునకు కారుణ్యసాగరరసము

రసభూతే ద్విభాగంధం తస్మాద్ద్విగుణమభ్రకం,
దినం హయ్యారుబుతైలేన పిష్ట్వా యామం విపాచయేత్. ౧౩
రసం మార్కవమూలోత్థే నిర్యాసే సంవిమర్ద్య చ,
త్రిక్షారైః పంచలవణైర్విషవ్యోషాగ్నిజీరకైః. ౧౪
సచిత్రకైస్సమానాంశైర్యుక్తః కారుణ్యసాగరః,
మాషద్వయం ప్రయుంజీత రసస్యాస్యాతిసారకే. ౧౫
సజ్వరే విజ్వరే వాథ సశూలే శోణితోద్భవే,
నిరామే శోథయుక్తేవా గ్రహణ్యాం సానుపానకమ్. ౧౬
అనుపానం వినాప్యేష కార్యసిద్ధిం కరిష్యతి,

తా. రసభస్మము ౧ భాగము, గంధకము ౨ భాగములు, అభ్రకభస్మము ౪ భాగములు వీనిని ఖల్వమునందునిచి, ఆముదముచే నొకదినము మర్దించి ఒకయామమువండి మరల గుంటగలగరవేళ్లరసముచే మర్దించి యవక్షారము, సజ్జక్షారము, వెలిగారము, సైంధవలవణము, సౌవర్చలవణము, బిడాలవణము, కాచలవణము, సముద్రలవణము, వసనాభి, శొంఠి, పిప్పలి, మిరియాలు, జీలకఱ్ఱ, చిత్రమూలము వీనినన్నిటిని సమముగచేర్చి చూర్ణించి కలిపి రెండుమాషముల ప్రమాణము అనుపానయుక్తముగ సేవించిన జ్వరముతో గూడుకొనినదిగాని, లేక జ్వరములేనిదిగాని ఉండు అతిసారము, శూల, రక్తస్రావము, ఆమరహితముగనుండు అతిసారము, వాపుతో గూడియుండు అతిసారము, గ్రహణి వీని నన్నిటిని నివర్తింపజేయును. మరియు దీనిని అనుపానములేక సేవించినను కార్యమును సాధించునదిగ నుండును.

లోకనాథరసము

రసభస్మహ్యేకభాగం చతుర్భాగం తు గంధకమ్. ౧౭
పిష్ట్వా క్షిప్త్వా వరాటేషు టంకణేన నిరుధ్య చ,
భాండే రుద్ధ్వా పుటే పక్త్వా స్వాంగశీతం విచూర్ణయేత్. ౧౮

లోకనాథో రసో నామ్నా షోడశ్రీ గుంజా చతుష్టయం,
శిఫాత్యవిశ్వ విషామస్తా దేవదారువచాన్వితమ్. ౮౯
కషాయమనుపాతవ్యం వాతాతీసారశాంతయే,
క్షీరిణ్యావా కషాయేణ పీతం వాతాతిసారజిత్. ౯౦

తా. రసభస్మము ౧ భాగము, శుద్ధిచేసిన గంధకము ౪ భాగములు వీనిని ఖజ్జలి చేసి గవ్వలయందునిచి వెలిగారమును నూరి వాటిముఖములను బంధించి భాండమునందునిచి చీలజేసి పుటమిడి సాంగశీతలమునదీసి చూర్ణించి ౪ గుంజముల ప్రమాణము తేనెతో సేవించి శొంఠి, అతివస, తుంగముస్తలు, దేవదారు, వస వీనిని కషాయముజేసి, అనుపానముగా సేవించిన, వాతాతిసారము మానును. మరియు, పిన్నపాల, (లేక దుష్టపాలు) వీని కషాయమునందు పుచ్చుకొనినను వాతాతిసారము నివర్తించును.

## మహారసము

భస్మసూతస్య తీక్ష్ణస్య మరిచాజ్యం సమం యుతం,
స్నుక్ క్షీరకాకమాచీభ్యాం మర్ధయేద్యామమాత్రకమ్. ౯౧
నిరుధ్య భూధరే పాచ్యం. దినమేకం మహారసం.
నిష్కార్ధం ఖాదయేచ్చానుపాయయే ద్వాధి సంశృతమ్. ౯౨
సర్పాక్ష్యాః కర్షమాత్రంచ భవేద్వాతాతిసారనుత్,

తా. పాదరసభస్మము, ఉక్కుభస్మము, మిరియాలు, నెయ్యి వీనిని సమముగ ఖల్వమునందువైచి జెముడుపాలు, కాచాకురసము వీనిచే నొకయామము మర్దించి మూశల్లోయం దునిచి చీలమన్నుఇచ్చి ఒకదినము భూపుటమిడి సాంగశీతలమునదీసి ½ నిష్కము సేవించిన సర్పాక్షీకషాయము, కర్షమాత్రము సేవించిన వాతాతిసారము మానును.

## కనకసుందరరసము

శుద్ధసూతసమం గంధం మరిచం టంకణం కణా. ౯౩
స్వర్ణబీజం సమం మర్ద్యం భృంగిద్రావైర్దినార్ధకం,
సుధాతుల్యో రసోఽయం స్యాద్రసః కనకసుందరః. ౯౪
యుక్తో గుంజాద్వయమితో వాతాతీసారనాశనః,
దధ్యన్నం దాపయేత్పథ్యమాజ్యం వాత్ర గవాం దధి. ౯౫

తా. శుద్ధిచేసినరసము, గంధకము, మిరియములు, పేల్చినవెలిగారము, పిప్పళ్లు, ఉమ్మెత్తవిత్తులు వీనిని సమముగ గ్రహించి గుంటగలగరాకురసముచే రెండుయామములు

మర్దించిన నది కనకసుందరరసమనంబడును. దీనిని రెండుగురిగింజలయెత్తుసేవించిన వాతాతి సారము నివర్తించును. దీనికిపథ్యము ఆవు మేక వీనియొక్క పెరుగన్నమిడవలయును.

## పిత్తాతిసారమునకు లోకేశ్వరరసము

రసస్య భస్మనో హేమపాదాంశం మారితం క్షిపేత్,
ఉభయోర్ద్విగుణం గంధం మర్దయేచ్చిత్రకాంబునా. ౯౬
పూర్ణాం వరాటికాం తేన టంకణేన నిరోధయేత్,
మృణ్మయే చూర్ణలిప్తేతు భాండే క్షిప్త్వా నిరుధ్యచ. ౯౭
క్షిప్త్వా గజపుటే పక్త్వా రాత్రౌ గ్రాహ్యః సుశీతలః,
రసో లోకేశ్వరోయం తచ్చూర్ణం గుంజాచతుష్టయమ్. ౯౮
మధునా సహ దాతవ్యం పిత్తాతీసారనాశకం,
బాలబిల్వం గుడం ప్రత్నం పిప్పలీం నాగరం సమమ్. ౯౯
లేహయే న్మధునా సార్ధమనుపానం సుఖావహం,

తా. రసభస్మము ౧ తులము, సువర్ణభస్మము ¼ తులము, గంధకము ౨½ తులము వీనిని ఖల్వమునందునిచి చిత్రమూలపు రసముచే మర్దించి గవ్వలయందునిచి వెలిగారమును నూరి ఆగవ్వలయొక్క ముఖమును బంధించి సున్నముపైన లేపనముజేయబడినమృణ్మయ భాండమునం దునిచి మూకుడుమూసి చీలమన్నుఇచ్చి యెండించి గజపుటమిడి సాంగశీతల మునదీసి చూర్ణించి, నాలుగు గుంజములప్రమాణము తేనె అనుపానముతోనిచ్చిన పిత్తాతిసారములు నివర్తించును. మరియు లేతబిల్వఫలము, ప్రాతబెల్లము, పిప్పలి, శొంఠి వీనిని సమముగ చూర్ణించి తేనెచేర్చి యీ అనుపానముచే సేవించినను అతిసారము నివర్తించును.

## సన్నిపాతాతిసారమునకు తృప్తిసాగరరసము

రసభస్మైకభాగం చ తస్మాద్ద్విగుణగంధకమ్. ౧౦౦
గంధకాద్ద్విగుణం చాభ్రం నిశ్చంద్రం మర్దయేత్తతః,
దినంతు కటుతైలేన రుద్ధ్వా ఛుల్ల్యాం విపాచయేత్. ౧౦౧
యామంచ వాలుకాయన్త్రే సముద్ధృత్య విమర్దయేత్,
హయమారకమూలోత్థరసైర్యామం విమర్ద్యచ. ౧౦౨
పూర్వవత్పాచయేచ్ఛుల్ల్యాం సమాదాయ విమిశ్రయేత్,
త్రిక్షారం పంచలవణం విషాముష్ణం ద్విజీరకమ్. ౧౦౩

తుల్యాం విడంగమేత్రైస్తు యుక్తోయం తృప్తిసాగరః,
భక్షితో మాషమాత్రంచ సన్నిపాతాతి సారజిత్. ౧౦౪
సజ్వరాం గ్రహణీం హన్తి హ్యానుపానయుతో రసః,

తా. రసభస్మము ౧ భాగము, గంధకము ౨ భాగములు, అభ్రకము ౪ భాగములు వీనిని ఖల్వమునందునిచి ఆవనూనెచే మర్దించి కుప్పెయందునిచి చీలమన్నుఇచ్చి పొయి మీదనునిచి వాలుకాయంత్రమున నొకయామమువండి సాంగశీతలమునకీసి మరల వాడ గన్నేరువేళ్లరసముచే నొకయామము మర్దించి కుప్పెయందునిచి పూర్వమువలెనే వాలుకాయంత్రమునవండి సాంగశీతలమునదీసి చూర్ణించి, దానియందు యవక్షారము, సద్యక్షారము, వెలిగారము, సైంధవలవణము, సౌవర్చలవణము, బిడాలవణము, కాచలవణము, సముద్రలవణము, అతివస, చిత్రమూలము, తెల్లజీలకఱ్ఱ, నల్లజీలకఱ్ఱ, వాయువిడంగములు వీనినన్నిటిని ప్రత్యేకము ౧ నిష్కమువంతునచేర్చి చూర్ణించి, మాషమాత్రము అనుపాన సహితముగ ౧ మాసము పుచ్చుకొనిన సన్నిపాతాతిసారము, జ్వరముతోగూడుకొనిన గ్రహణి వీనిని నశింపంజేయును.

## ఆనందభైరవీరసమున కనుపానము

మూలం కటుకరోహిణ్యా బిల్వమజ్జాగుడూచికా. ౧౦౫
దధ్నా పిష్ట్వా పిబేచ్చానువటీం చానందభైరవీమ్,
సన్నిపాతాతిసారఘ్నీం పథ్యం దద్యాచ్చ పూర్వవత్. ౧౦౬

తా. కటుకరోహిణి, బిల్వఫలముయొక్క గిజరు, తిప్పతీగ వీనిని పెరుగుతో మర్దించి ఇది అనుపానముగ *ఆనందభైరవిని సేవించిన సన్నిపాతాతిసారము మానును. పథ్యాదులు పూర్వమువలెనని యెరుంగవలయును.

## సన్నిపాతాతిసారమునకు సన్నిపాతభైరవము

తాళకం గంధకం సూతం వత్సనాభం త్రిభిస్సమం,
శిలాచ టంకణం చైవ హింగుళం సర్వతస్సమమ్. ౧౦౭
మర్దయేచ్చిత్రజంబీరైరార్ద్రకేణ దినత్రయమ్,
సేవితో మాషమాత్రస్తు సన్నిపాతాది భైరవః. ౧౦౮
త్రిదోష జమతీసారం కఫపాండురోచకమ్,
కుక్షిరోగముదావర్తం సన్నిపాతం నికృంతతి. ౧౦౯

---

* ఇది ఈప్రకరణమునందే చెప్పబడినది.

తా. తాళకము, గంధకము, రసము, ఇవిసమభాగములు, నాభి; మణిశిల, వెలిగారము, ఇవి మూడేసిభాగములు, ఇంగిలీకము ౧౨ భాగములుచేర్చి వీనిని ఖల్వమునందునిచి చిత్రమూలము, నిమ్మపండ్లు అల్లము, వీనిరసములచే 3 దినములు మర్దించి మాషమాత్రము గుళికెలుజేసి అనుపానయుక్తముగ సేవించిన సన్నిపాతాతిసారము, కఫపాండువు, అరుచి, ఉదరరోగము, ఉదావర్తము, సన్నిపాతము వీనిని నివర్తింపంజేయును. ఇది సన్నిపాతభైరవము.

## జ్వరాతిసారమునకు పంచామృతపర్పటీరసము

సూతాయస్కీచ తామ్రాభ్రైః సమం ద్విగుణగంధకం,
లోహపాత్రే బాదరాగ్నౌ మృదుపాకాద్భవేద్ద్రవః. ౧౧౦
పాయయేత్కదళీపత్రే సిద్ధా స్యాద్రసపర్పటీ,
పంచామృతాఖ్యా సేయంతు భవేద్వహ్నిప్రదీపనీ. ౧౧౧
జ్వరాతిసారకాసఘ్నీ కామిలా పాండునాశనీ,
అనుపానం మలగ్రాహి కార్యం పాండౌచ మూత్రకమ్. ౧౧౨
దద్యాత్పథ్యంతు తైలామ్లవర్జమన్యచ్చ యుక్తితః,

తా. శుద్ధిచేసినరసము, లోహభస్మము, తామ్రభస్మము, అభ్రకభస్మము ఇవిసమభాగములు, గంధకము ౨ భాగములుచేర్చి యినుపపాత్రయందునిచి రేగుకట్టెలతో మృద్వగ్నిచే పచనజేసిన కరుగును. పిదప దానిని అరటిఆకుపైపోసి నెరిపిన పంచామృత పర్పటియనంబడును. దీనినిసేవించిన జ్వరాతిసారము, దగ్గు, కామిల, పాండువు వీనిని నశింపజేయును. మరియు దీనిని మలమును బంధించుననుపానముతో నివ్వవలెను. పాండురోగమందు గోమూత్రానుపానముతో నివ్వవలెను. ఇందుకు తైలము, పులుసు, వీనినివర్జించి యుక్తమగు పథ్యంబిడవలయును.

## త్రిదోషాతిసారమునకు ఆనందభైరవరసము

దరదం వత్సనాభం చ మరిచం టంకణం కణామ్. ౧౧౩
చూర్ణయేత్సమభాగేన రసో హ్యానందభైరవః,
ఏకగుంజం ద్విగుంజం వా బలం జ్ఞాత్వా ప్రయోజయేత్. ౧౧౪
మధునా లేహయత్యాను కుటజస్య ఫలశ్రృతం,
పాయయేత్ కర్షమాత్రంతు త్రిదోషోత్థాతిసారకే. ౧౧౫
దధ్యన్నం దాపయేత్పథ్యం గవాజ్యం తక్రమేవచ,
పిపాసాయాం జలం పక్వం విజయ్యానహితా క్వచిత్. ౧౧౬

తా. ఇంగిలీకము, నాభి, మిరియములు, వెలిగారము, పిప్పళ్లు వీనిని సమభాగములుగ చూర్ణించి ౧ గుంజముగాని ౨ గుంజములుగాని బలాబలముల నెరింగి తేనెతో సాకించి వెంటనే కొడిశెపాలకషాయమును కర్షమాత్రము త్రాగించిన త్రిదోషాతిసారము మానును. పథ్యము పెరుగన్నము, ఆవునెయ్యి, ఆవుమజ్జిగ, దాహమున ఉష్ణోదకము, వీని నివ్వవలయును. కరక్కాయ నెప్పుడు వాడరాదు ఇది ఆనందభైరవరసము.*

## ఆమాతిసారమునకు ఆనందరసము

జాతీఫలం సైంధవ హింగుశేచ వరాటశుంఠీ విష హేమబీజాః,
సపిప్పలీకం వటికాంచ కుర్యాద్గుంజాప్రమాణాంజలరాజుయుక్త్యాం.
నివాతశుష్కాస్సితయా సమేతో రసోయమానంద ఇతి ప్రదిష్టః,
ఆమాతిసారం గ్రహణీవికారం నిహన్తి వాతం కఫశూలశేషః.

తా. జాజికాయ, సైంధవలవణము, ఇంగిలీకము, గవ్వసున్నము, శొంఠి, నాభి, ఉమ్మెత్తవిత్తులు, పిప్పలి వీనిని చూర్ణించి, ఉదకముతో నూరి గుంజాప్రమాణవటుకములు చేసి యెండించి చక్కెరచేర్చి సేవించిన ఆమాతిసారము, గ్రహణీ వికారము వాతము, కఫశూలము వీనిని నివర్తింపంజేయును. ఇదియ ఆనందరసమనంబడును.

## కపిత్థాష్టకచూర్ణము

అష్టౌ భాగాః కపిత్థస్య షడ్భాగా శర్కరా మతా,
దాడిమం తింతిడీకంచ శ్రీఫలం ధాతకీ తథా. ౧౧౯
అజమోదాచ పిప్పల్యః ప్రత్యేకం స్యుస్త్రిభాగికాః,
మరీచం జీరకం ధాన్యం గ్రంథికం వాలకం తథా. ౧౨౦
సౌవర్చలం యవానీచ చాతుర్జాతం సచిత్రకం,
నాగరం చైకభాగాస్స్యుః ప్రత్యేకం సూక్ష్మచూర్ణితాః. ౧౨౧
కపిత్థాష్టకసంజ్ఞం స్యాచ్చూర్ణమేతజ్జలామయాన్,
నిహన్తి గ్రహణీరోగానతిసారం వ్యపోహతి. ౧౨౨

తా. వెలగపండు ౮ భాగములు, శర్కర ౬ భాగములు, దాడిమఫలము, చింతపండు, మారేడుఫలము, ఆరెపువ్వు, అజామోదము, పిప్పళ్లు ఇవి ప్రత్యేకము 3 భాగములు, మిరియములు, జీలకఱ్ఱ, ధనియాలు, మోడి, కురువేరు, సౌవర్చలవణము ఓమము, లవంగపట్ట, ఆకుపత్రి, ఏలకులు, నాగకేసరములు, చిత్రమూలము, శొంఠి వీనిని

* దీనినే 313 పేజీలో చెప్పబడిన అనుపానముతో గూడ నివ్వవచ్చును.

ప్రత్యేకము ౧ భాగముచేర్చి, చూర్ణించిసేవించిన జలరోగము, గ్రహణి, అతిసారము వీనిని నశింపఁజేయును. ఇది కపిత్థాష్టకచూర్ణ మనబడును.

### బృహల్లవంగాదిచూర్ణము

లవంగమేలాప్యథపత్రముత్పలం హ్రీబేరమాంసీ తగరం సవాలుకం,
కణాచ కంకోలక కేసరాగురూ ఫలంచ జాత్యాశ్చల యోత్థపత్రికే.
అజాజిసత్వ్యోషణపుష్కరం శఠీ ఫలత్రికం కుష్ఠవిడంగచిత్రకం,
శుకోదరాఖ్యం సురదారుధాన్యకం యవానికాయష్టికమామ్లవేతసమ్,
తుగాజమోదాఘనసారమభ్రకం కుళీరశృంగీకటుకాగ్నిమంథకః,
ప్రియంగుముస్తాతివిషాశతావరీ గుడూచిసత్వం త్రివృతాదురాలభా.
సమాని సర్వైశ్చ సమా సితాత్ర వేద్య బృహల్లవంగాద్యరజో నిగద్యతే,
ప్రగేచసాయం ఖలుకర్షసమ్మితే భవన్తి కర్తే బలవీర్యపుష్టయః. ౧౨౮
ప్రమేహకాసారుచియక్ష్మణి స్తథా క్షయా స్రపిత్తగ్రహణీప్రదోషాః
తథాతిసారం ప్రదరం గళగ్రహం నిహన్తి పాండుం స్వరభంగమశ్మరీం.

తా. లవంగములు, ఏలకులు, లవంగపత్రి, కలువదుంప, వట్టివేరు, జటామాంసి, గ్రంథితగరము, కురువేరు, పిప్పళ్లు, కంకోలములు, నాగకేసరములు, కృష్ణాగరు, జాజికాయలు, చందనము, జాపత్రి, మంచిజీలకఱ్ఱ, శొంఠి, పిప్పలి, మిరియములు, పుష్కరమూలము, కచ్చూరములు, కరక, తాడి, ఉశిరికెలు, చెంగల్వకోష్ఠు, వాయువిడంగములు, చిత్రమూలము, తాళిసపత్రి, దేవదారు, ధనియాలు, ఓమము, యష్టిమధుకము, అమ్లవేతసము, తవక్షీరి, అజామోదము, పచ్చకర్పూరము, అభ్రకభస్మము, కర్కాటకశృంగి, మోడి, కటుకరోహిణి, కూరనెల్లి, ప్రేంఖణము, తుంగముస్తలు, అతివస, చల్లపిల్లిగడ్డలు, తిప్పసత్తు, తెగడ, దూలగొండి వీనినన్నిటిని సమముగచూర్ణించి యీచూర్ణమునకు సమముగ చక్కెరచేర్చి ప్రాతస్సాయంకాలములయందు పుచ్చుకొనిన ప్రమేహము, కాస, అరుచి, రాజయక్ష్మ, ధాతుక్షయ, రక్తపిత్తము, గ్రహణిదోషములు, అతిసారము, ప్రదరము, గళగ్రహము, పాండువు, స్వరభంగము, అశ్మరి - వీనిని నశింపఁజేయుటయేగాక బలము, వీర్యము, పుష్టి వీనినికలుగఁజేయును.

### జంబ్వాదిచూర్ణము

జంబూ చూతఫలాస్థీని ద్రాక్షాపత్థ్యాచ పిప్పలీ,
ఖర్జూరం శాల్మలీ ఛిల్లీ తథా దుంబరవల్కలమ్, ౧౨౯

వీతచూర్ణం సమం శ్లక్ష్ణం మధునా సహ భక్షితం,
రక్తపిత్తోద్భవం శీఘ్రం హన్త్యతీసారముల్బణమ్. ౧౨౯

తా. నేలేడుపిత్తలు, మామిడిపిత్తుగానిపూస్త్రా, ద్రాక్ష, కరకాయ,పిప్పళ్లు,ఖర్జూరపు పండ్లు, ఖారుగపట్ట, అత్తిపట్ట వీనిని సమముగచూర్ణించి తేనెచేర్చి భక్షించిన రక్తపిత్తము వలనబుట్టిన అతిసారము నివర్తించును.

శ్లేష్మాతిసారమునకు కటుకాది చూర్ణము

పాఠావచా త్రికటుకం కుష్ఠం కటుకరోహిణీ,
ఉష్ణాంబునా పిబేచ్ఛీఘ్రం శ్లేష్మాతీసారనాశనమ్. ౧౩౦

తా. విషబొద్ది, వస, శొంఠి, పిప్పలి, మిరియములు, చంగల్వకోష్ఠు, కటుకరోహిణి వీనిని సమముగచూర్ణించి, యుష్ణోదకముతో పుచ్చుకొనిన శ్లేష్మాతిసారము మానును.

అ భ యా ది చూ ర్ణ ము

అభయాతి విషా హింగు సౌవర్చలకటుత్రయం,
వీతచూర్ణం సుతప్తాంభః పీతం శ్లేష్మాతిసారజిత్. ౧౩౧

తా. కర్కాకాయ, అతివస, ఇంగువ, సౌవర్చలవణము, శొంఠి, పిప్పలి, మిరియములు వీనిని చూర్ణించి వేడినీళ్లతోపుచ్చుకొనిన శ్లేష్మాతిసారము మానును.

ఆమాతిసారమునకు హరీతక్యాదిచూర్ణము

హరీతకీ ప్రతివిషా సింధు సౌవర్చలం వచా,
హింగుచేతికృతం చూర్ణం పిబేదుష్ణేన వారిణా. ౧౩౨
ఆమాతిసారశమనం గ్రాహీచాగ్నిప్రబోధనమ్.

తా. కరకపిందెలు, అతివస, సైంధవలవణము, సౌవర్చలవణము, వస, ఇంగువ వీనిని సమముగ చూర్ణించి ఉష్ణోదకముతో పుచ్చుకొనిన ఆమాతిసారము మానుటయేగాక గ్రాహకము అగ్నిదీప్తి వీనిని గలుగంజేయును.

శుంఠ్యాదిచూర్ణము

శుంఠీజీరంసైంధవంహింగు జాతీ బీజం తద్వాత్సాహకారం ప్రశస్తం,
మార్తండత్వైట్యోష్ణషితం బిల్వవానంసంతుద్వైతద్వస్త్రపూతంతు చూర్ణం,
దధ్నాచ వటికాం కుర్యాత్తే నైవ సహలేహయేత్,
ఆమాతిసారం మాంద్యంచ హ్యరుచిం హన్తితత్క్షణాత్. ౧౩౩

తా. శొంఠి, జీలకఱ్ఱ, సైంధవలవణము, ఇంగువ, జాజికాయ, మామిడివిత్తులోని పప్పు, ఎండిన బిల్వఫలము వీనిని సమముగ చూర్ణించి వస్త్రఘాలితమొనర్చి పెరుగువైచి వటుకములుజేసి పెరుగుతో సేవించిన, ఆమాతిసారము, అగ్నిమాంద్యము, అరుచి ఇవి తక్షణమే నివర్తించును.

పక్వాతిసారమునకు లోధ్రాది చూర్ణము

లోధ్రంచ ధాతకీబిల్వం ముస్తామ్రాస్థికలింగకం,
పిబే న్మాహిషతక్రేణ పక్వాతీసారనాశనమ్. ౧౩౫

తా. లొద్దుగ, ఆరెపువ్వు, బిల్వఫలము, తుంగముస్తలు, మామిడివిత్తులోనిపప్పు, కొడిశపట్ట వీనిని సమముగ చూర్ణించి బఱ్ఱెమజ్జిగతో పుచ్చుకొనిన పక్వాతిసారము నివర్తించును.

కుటజాదిచూర్ణము

కుటజాతివిషాచూర్ణం మధునా సహ లేహితం,
చిరోత్థితమతీసారం పక్వం పిత్తాస్రజం జయేత్. ౧౩౬

తా. కొడిశపాలపట్ట, అతివస వీనిని సమముగ చూర్ణించి, తేనెకలిపిపుచ్చుకొనిన చిరకాలమునుంచియుండు రక్తపిత్తజన్యమగు పక్వాతిసారము మానును.

రక్తాతిసారమునకు రసాంజనాదిచూర్ణము

రసాంజనం సాతి విషం కుటజస్య ఫలత్వచమ్,
ధాతకీం శృంగబేరంచ పిబే త్తండుల వారిణా. ౧౩౭
క్షౌద్రేణ యుక్తం నుదతి రక్తాతీసారముల్బణమ్,

తా. రసాంజనము, అతివస, కొడిశపట్ట కొడిశవిత్తులు ఆరెపువ్వు, శొంఠి వీనిని సమముగ చూర్ణించి బియ్యపుకడుగులో తేనెజేర్చి దానితో పుచ్చుకొనిన రక్తాతిసారము మానును.

జ్వరాతిసారమునకు వ్యోషాదిచూర్ణము

వ్యోషం వత్సకబీజాని నింబభూనింబమార్కవాః, ౧౩౮
చిత్రకం రోహిణీపాఠా దార్వీహ్యాతివిషాసమమ్,
శ్లక్ష్ణచూర్ణీకృతానేతా తత్తుల్యాం వత్సకత్వచం. ౧౩౯
సర్వమేకత్ర సంయోజ్య పిబే త్తండులవారిణా,
సక్షౌద్రం వా లిహ్యాదేతత్ పాచనం గ్రాహి భేషజం. ౧౪౦

తృష్ణారుచిప్రశమనం జ్వరాతీసారనాశనమ్,
కామిలాం గ్రహణీరోగాన్ గుల్మం ప్లీహానమేవచ. ౧౮౧
శ్వయథుం పాండురోగంచ ప్రమేహాంచ వినాశయేత్,

తా. శొంఠి, పిప్పలి, మిరియములు, కొడిశపాలవిత్తులు, వేపపట్ట, నేలవేము, గుంట గలగర, చిత్రమూలము, కటుకరోహిణి, విషబొద్ది, మానిపసపు, అతివస వీనిని సమముగ చూర్ణించి యీచూర్ణమునకు సమము కొడిశపట్టచూర్ణమును జేర్చి బియ్యపుకడుగుతోగాని తేనెతోగాని కలిపి పుచ్చుకొనిన దప్పి, అరుచి, జ్వరాతిసారము, కామిల, గ్రహణి, గుల్మము, ప్లీహ, వాపు, పాండురోగము, ప్రమేహము వీనిని నశింపజేయుటయేగాక అగ్నిదీప్తి మలరోధము వీనిని గలుగంజేయును.

### వాతపిత్తాతిసారమునకు కట్ఫలాదిచూర్ణము

కట్ఫలం మధుకం లోధ్రం త్వగ్దాడిమఫలస్య చ. ౧౮౨
సతండులజలం చూర్ణం వాతపిత్తాతిసారనుత్,

తా. కాయఫలము, యష్టిమధుకము, లొద్దుగచక్క, దాడిమపండుబెరడు వీనిని సమముగ చూర్ణించి బియ్యపుకడుగులో కలిపి పుచ్చుకొనిన వాతపిత్తాతిసారము మానును.

### భస్త్రాతిసారమునకు శాల్మలీనిర్యాసాదిచూర్ణము

శాల్మలీ శుష్కనిర్యాస యవానీ ధాతకీజటాః. ౧౮3
తిలాస్సర్జరసం వహ్నిం లోధ్రం సమవిచూర్ణితం,
లీఢమాజ్యేనాతి సారం హన్తి భస్త్రాతిసారకమ్. ౧౮౪

తా. బూరుగబంక, ఓమము, ఆరెపువ్వు, జటామాంసి, తిలలు, సర్జరసము లొద్దుగ పట్ట, చిత్రమూలము వీనినన్నిటిని సమముగ చూర్ణించి నేతితో కలిపి సేవించిన అతి సారము భస్త్రాతిసారము మానును.

### ప్రవాహికకు లఘుగంగాధరచూర్ణము

ముస్తమింద్రయవం బిల్వం లోధ్రం మోచరసం తథా,
ధాతకీం చూర్ణయేత్తక్రగుడాభ్యాం పాయయేత్సుధీః. ౧౮౫
సర్వాతిసారశమనం నిరుణద్ధి ప్రవాహికాం,
లఘుగంగాధరం నామ్నా చూర్ణం సంగ్రాహకం పరం. ౧౮౬

తా. తుంగముస్తలు, కొడిశపాల, బిల్వఫలము, లొద్దుగ, బూరుగబంక ఆరెపువ్వు వీనిని సమముగ చూర్ణించి మజ్జిగ బెల్లము వీనిచే పుచ్చుకొనిన సర్వాతిసారములు, ప్రవాహిక వీనిని నశింపజేసి గ్రాహిగనుండును.

వృద్ధగంగాధరచూర్ణము

ముస్తారలుకశుంఠీభిర్ధాతకీలోధ్రవాలకైః,
బిల్వమోచరసాభ్యాంచ పాఠేంద్రయవకత్ఫలైః. ౧౪౭
ఆమ్రబీజ ప్రతివిషాలజ్జాలుభిస్సమాంశకైః,
క్షౌద్రతండులపానీయ పీతైర్గంగేతి ప్రవాహికా. ౧౪౮
సర్వాతిసారో గ్రహణీ ప్రశమం యాతి వేగతః,
వృద్ధగంగాధరం చూర్ణం సరిద్వేగనిబంధకమ్. ౧౪౯

తా. తుంగముస్తలు, పెద్దమానిచక్క, శొంఠి, ఆరెపువ్వు, లొద్దుగ, కురువేరు మారేడుపండు, బూరుగబంక, పిమబొడ్డి, కొడిశపాల, కొడిశవేరు మామిడివిత్తులలోనిపప్పు అతివస, లజ్జాలు (నిద్రభంగి, వీనిని సమముగ చూర్ణించి తేనె, తండులోదకము వీనిచే పుచ్చుకొనిన నది వేగమువంటివేగముగల ప్రవాహిక సర్వాతిసారములు, గ్రహణి వీనిని నశింపజేయును. ఇదియ వృద్ధగంగాధర చూర్ణమనంబడును.

బృహద్దాడిమాష్టకచూర్ణము

దాడిమస్య పలాన్యష్టౌ శర్కరాయాః పలాష్టకం,
పిప్పలీ పిప్పలీమూలం యవానీ మరిచం తథా. ౧౫౦
ధాన్యకం జీరకం శుంఠీ ప్రత్యేకం పలసమ్మితం,
కర్షమాత్రా తుగాక్షీరీ త్వక్పత్రైలాశ్చ కేసరమ్. ౧౫౧
ప్రత్యేకం కోలమాత్రాస్స్యుస్తచ్చూర్ణం దాడిమాష్టకం,
అతిసారం క్షయం గుల్మం గ్రహణీంచ గళగ్రహమ్. ౧౫౨
మందాగ్నిం పీనసం కాసం చూర్ణమేతద్వ్యపోహతి,

తా. దాడింబపండుబెరడు ౮ పలములు, శర్కర ౮ పలములు, పిప్పళ్లు, పిప్పలి మూలము, ఓమము, మిరియములు, ధనియములు, జీలకఱ్ఱ, శొంఠి ఇవిప్రత్యేకము ౧ పలము తవక్షీరి ౧ కర్షము, లవంగపట్ట, ఆకుపత్రి, ఏలకులు, నాగకేసరములు వీనిని ప్రత్యేకము కోల ప్రమాణముచేర్చి చూర్ణించి సేవించిన అతిసారము క్షయ, గుల్మము, గ్రహణి, గళగ్రహము, అగ్నిమాంద్యము, పీనస, కాస వీనిని నశింపజేయును.

సర్వాతిసారములకు భల్లాతాదిచూర్ణము

భల్లాతానాం ద్విఖండానాం ద్వే పలే భర్జితే క్షిపేత్. ౧౫౩
శుంఠ్యాః పలం తుచేతక్యాః పలార్ధం సుమనఃఫలం,
కర్షం మేథీకృష్ణజీరసర్జపాః కోలమాత్రతః. ౧౫౪

తతో యవానీగంధపలాపిప్పలీ రామఠోషణే,
బిడం సైంధవజీరేచ కిర్మాణీసంజ్ఞికం తథా. ౧౫౫

కర్షప్రమాణం విజ్ఞేయం వైద్యవిద్యావిశారదైః,
సర్వమేకత్ర సంచూర్ణ్య యథా సాత్మ్యంతు దాపయేత్. ౧౫౬

దధ్నాసహ తథా ఖాదేత్సర్వాతీసారనాశనం,

తా. రెండుపలుకులుగ పగలగొట్టి వేయించిన నల్లజీడిగింజలు ౨ పలములు, శొంఠి ౧ పలము, కరకపింజెలు ౪ పలము, జాజికాయ ౧ కర్షము, మెంతులు, నల్లజీలకఱ్ఱ, ఆవాలు ఇది ౧ కోలప్రమాణము, ఓమము ౪ పలము, పిప్పలి, ఇంగువ, మిరియాలు, బిడాలవణము, సైంధవలవణము, తెల్లజీలకఱ్ఱ, కురాసానిఓమము ఇవియన్నియు ప్రత్యేకము ౧ కర్షము ఇటులచేర్చి చూర్ణించి బలాబలముల నెఱింగి పెరుగుతోగూడ సేవించిన సర్వాతిసారములు మానును.

## సూతాదిచూర్ణము

సూతం గంధం త్రికటుకం దీప్యకం జీరకద్వయమ్. ౧౫౭

సౌవర్చలం సైంధవంచ రామఠం బిడమేవచ,
శక్రాహ్వాయస్య చూర్ణంతు చూర్ణతుల్యం ప్రదాపయేత్. ౧౫౮

సంగ్రహం శూలమానాహం హన్యాన్నానాతిసారకం,

తా. పాదరసము, గంధకము, శొంఠి, పిప్పలి, మిరియాలు, ఓమము, జీలకఱ్ఱ, నల్లజీలకఱ్ఱ, సౌవర్చలవణము, సైంధవలవణము, ఇంగువ, బిడాలవణము వీనినన్నిటిని సమముగ నైచి చూర్ణించి యీచూర్ణమునకు సమముగ కొడిశపట్టచూర్ణముచేర్చి పుచ్చుకొనిన సంగ్రహణి, శూల, కడుపుబ్బుట, అతిసారము వీనిని నశింపజేయును.

## అతిసారమునకు కుంకుమవటికలు

కీటనిష్ఠీవనే ఘృష్టం నాగఫేనం సకుంకుమమ్. ౧౫౯

తండులప్రమితం దత్తమతిసారనిషూదనం,
ఇదం మయా గురోర్లబ్ధం న తు శాస్త్రైర్భిషగ్వరాః. ౧౬౦

భవతాముపకారాయ గురోస్తత్త్వం ప్రకాశితం,

తా. కుంకుమపువ్వు, అహిఫేనము (నల్లమందు) వీనిని తేనెతోనూరి తండుల ప్రమాణముసేవించిన అతిసారము నివర్తించును. ఇది అస్మద్గురూపదేశలబ్ధముగాన ప్రాణుల కుపకారార్థము ప్రకటింపబడియెను.

### సూతాదివటుకములు

మృతం సూతం మృతం స్వర్ణం మృతం తామ్రం సమం సమమ్,
తుల్యం చ ఖాదిరం సారం తథా మోచరసం క్షిపేత్,
ద్రవైశ్శాల్మలిమూలోత్థైర్మర్దయేత్ప్రహరద్వయమ్. ౧౬౨

చణమాత్రాం వటీం కృత్వా ఖాదేజ్జీరకసంయుతాం,
త్రిదోషాఢ్యమతీసారం సజ్వరం నాశయేద్ధ్రువమ్. ౧౬౩

తా. రసభస్మము, స్వర్ణభస్మము, తామ్రభస్మము వీనిని సమముగ చేర్చి యీ మూటికి సమముగ ఖదిరసారము (కాచు), బూరుగబంక ప్రత్యేకముగ చేర్చి బూరుగ వేళ్లకషాయముచే రెండుయామములు మర్దించి శెనగలంతమాత్రలు జేసి జీలకఱ్ఱరసము అను పానముతో సేవించిన జ్వరముతో యుక్తమగు సన్నిపాతాతిసారము మానును.

### అభయాది వటుకములు

అభయానాగరం ముస్తా గుడేన సహయోజితా,
చతుస్సమేయం గుటికా త్రిదోషఘ్నీ ప్రకీర్తితా. ౧౬౪
ఆమాతిసారమానాహం సవిబంధం విషూచికాం,
కృమీనరోచకం హన్యాద్దీపయత్యాశు చానలమ్. ౧౬౫

తా. కరక్కాయలు, శొంఠి, తుంగముస్తలు వీనిని బెల్లముతో సమముగచేర్చి మర్దించి గుటికలుజేసి సేవించిన సన్నిపాతాతిసారము, ఆమాతిసారము, ఆనాహము, మలబద్ధము, విషూచి, కృములు, అరుచి వీనిని నశింపజేసి అగ్నిదీప్తిని గలుగంజేయును.

### విశ్వాదివటుకములు

విశ్వా జీరకసింధూత్థ హింగుజాతీఫలానిచ,
సామ్రాస్థి శంఖఖండంచ దధ్యామ్లేన ప్రపేషయేత్. ౧౬౬
ఈషదంగారకైర్భృష్ట్వా వటికా కర్ష సమ్మితా,
పక్వాపక్వమతీసారం సశూలం గ్రహణీగదమ్. ౧౬౭
చిరోత్థమచిరోత్థం చ నాశయేన్నాత్ర సంశయః,

తా. శొంఠి, జీలకఱ్ఱ, సైంధవలవణము, ఇంగువ, జాతికాయలు, మామిడివిత్తుల లోనిపప్పు, శంఖఖండము వీనిని సమముగ పుల్లపెరుగుతో మర్దించి కొంచెము నిప్పులయందుంచి వెచ్చజేసి, కర్షప్రమాణము మాత్రలుజేసి సేవించిన పక్వాతిసారము, అపక్వాతిసారము, శూల, గ్రహణి, చిరోత్థములగునదిగాని స్వల్పకాలమున జనించినదిగాని

### పక్వాతిసారమునకు దాడిమీవటుకములు

శుంఠీ జాతీఫలం చాహిఫేనకం ద్విగుణం భవేత్. ౧౬౮
అపక్వం దాడిమీబీజం సర్వతుల్యం ప్రదాపయేత్,
అపక్వదాడిమీకోశే క్షిప్త్వా మృత్స్నాం విలేపయేత్. ౧౬౯
పుటపాకవిధానేన పక్త్వా కోశసమన్వితం,
పిష్ట్వా కల్కం విధాయాథ గుటికాస్సంప్రకల్పయేత్. ౧౭౦
బాదరాస్థిప్రమాణేన తక్రేణ సహపాయయేత్,
పక్వాతిసారశమనీ దాడిమీ వటికా మతా. ౧౭౧

తా. శొంఠి, జాజికాయ ఇవి సమముగను, అహిఫేనము వీనికి రెండింతలు, లేత దాడిమవిత్తులు అన్నిటికి సమముగచేర్చి వాటినంతయు లేత దాడిమకాయబుఱ్ఱయందునిచి గుడ్డజుట్టి దానిపై మన్ను బూసి పుటపాకవిధిచే వండి ఆ బుఱ్ఱతోనూరి రేగుగింజలంత మాత్రలుజేసి మజ్జిగెలో కలిపి పుచ్చుకొనిన పక్వాతిసారము మానును.

### జాతీఫలాదివటుకములు

జాతీఫలంచ ఖర్జూరమహిఫేనం తథైవచ,
సమభాగాని సర్వాణి నాగవల్లీరసేన చ. ౧౭౨
వల్లమాత్రా వటీ కార్యా దేయా తక్రానుపానతః,
అతిసారం జయేద్ఘోరం వైశ్వానరఇవాహుతిమ్. ౧౭౩

తా. జాజికాయలు, ఖర్జూరము, అహిఫేనము వీనిని సమభాగములుగ తమలపాకు రసముచే మర్దించి వల్లమాత్రము వటుకములుజేసి మజ్జిగ అనుపానముతోనిచ్చిన ఘోరమగు అతిసారము మానును.

### మరీచాదిగుటికలు, జీరకాదిగుటికలు

మరిచం ఖర్పరం నాగఫేనం తండులజైర్జలైః,
మర్ద్యం తండులతోయేనగుటీ సర్వాతిసారనుత్. ౧౭౪
జీరకం విజయాబిల్వం నాగఫేనం సమాంశకం,
దధినీరేణ సా కార్యా గుటీ సర్వాతిసారజిత్. ౧౭౫

తా. మిరియాలు, కలుఖర్పరి, అహిఫేనము వీనిని సమముగ తండులోదకముచే మర్దించి తండులోదకముచే పుచ్చుకొనినను లేక జీలకఱ్ఱ, బంగియాకు, బిల్వఫలము అహిఫేనము వీనిని సమాంశములుగచేర్చి పెరుగుమీది తేటచే నూరి మాత్రలుజేసి పుచ్చుకొనినను సర్వాతిసారములు మానును.

### ముస్తాదిచూర్ణము

ముస్తం మోచరసం లోధ్రం ధాతకీబిల్వకోటజే,
అహిఫేనం రసం గంధం సూక్ష్మచూర్ణాని కారయేత్, ౧౭౬
వల్లమాత్రమిదం ఖాదేద్గుడతక్రసమన్వితం,
అతిసారే ప్రవాహేచ గ్రహణ్యాంచ విశేషతః. ౧౭౭

తా. తుంగముస్తలు, బూరుగుబంక, లొద్దుగపట్ట, ఆరెపువ్వు, బిల్వఫలము, కొడిశపాల, అహిఫేనము, రసము, గంధకము వీనిని సమములుగచేర్చి మెత్తగచూర్ణించి వల్లమాత్రము బెల్లము మజ్జిగ యీ అనుపానముతో పుచ్చుకొనిన అతిసారము ప్రవాహిక గ్రహణి వీనిని నివర్తింపజేయును.

### కుటజరసక్రియ

తుణ్ణాం కుటజమూలస్య చూర్ణం తోయార్మణే పచేత్,
క్వాథే పాదావశేషేస్మిన్ లాహే పూతే పునః పచేత్. ౧౭౮
సౌవర్చలయవక్షారబిడసైంధవపిప్పలీ,
పాఠేంద్రయవకాజాజీచూర్ణం దత్వా పలద్వయమ్. ౧౭౯
లిహ్యాద్బదరమాత్రం తు తచ్ఛీతం మధుసంయుతం,
పక్వాపక్వమతీసారం నానావర్ణం సవేదనమ్. ౧౮౦
దుర్వారం గ్రహణీరోగం జయేచ్చైతత్ప్రవాహికాం,

తా. కొడిశపాలపట్టచూర్ణము ౧౦౦ పలములు, ౧౦౨౪ పలములనీళ్ళయందునిచి నాలవపాలు మిగులునటుల కషాయముకాచి వడియబోసి దానియందు సౌవర్చలవణము, యవక్షారము, బిడాలవణము, సైంధవలవణము, పిప్పళ్ళు, విషబొద్ది, కొడిశపాల, వాము వీనిని ప్రత్యేకముగ రెండేసి పలములుచూర్ణించిచేర్చి లేహ్యమువలెవండి చల్లారినపిదప తేనెచేర్చి రేగుపండంత పుచ్చుకొనిన పక్వాతిసారము, అపక్వాతిసారము, నానావర్ణములు కలిగి వేదనాసహితమగు అతిసారము, మిక్కుటమగు సంగ్రహణి, ప్రవాహిక వీనిని నివర్తింపజేయును.

అన్యచ్చ :—

కుటజత్వక్ తులామార్ద్రాం ద్రోణాద్భిశ్చ పచేద్భిషక్. ౧౮౧
పాదశేషం శృతం నీత్వా వస్త్రపూతం పునఃపచేత్,
లజ్జాలుర్ధాతుకీబిల్వం పాఠామోచరసస్తథా. ౧౮౨
ముస్తం ప్రతివిషా చైవ చూర్ణమేషాం పలంపలం.

నిక్షిప్య ప్రపచేత్తావద్యావద్దర్వీ ప్రలేపనమ్, ౧౮౩
జలేన ఛాగదుగ్ధేన పీతో మండేన వా జయేత్,
ఘోరాన్సర్వానతీసారా౯ నానావర్ణాన్సవేదనాన్. ౧౮౪
అసృగ్దరం సమస్తంచ తథార్శాంసి ప్రవాహికాం,

తా. పచ్చికొడిశపాలపట్ట ౧౦౦ పలములు ఒకద్రోణము ఉదకమందునిచి నాలుగవపాలు మిగులునటుల కషాయముకాచి వడియగట్టి అంతర్దామర, ఆరెపువ్వు, బిల్వఫలము, విషబొద్ది, బూరుగబంక, తుంగముస్తలు, అతివస పీనినన్నిటిని ప్రత్యేక మొక పలమువైచి చూర్ణించి ఆకషాయమునందునిచి యెంతవరకు గట్టిపడునో అంతపర్యంతము దర్వీతో కలియబెట్టి ఉదకము, మేకపాలు, పెరుగుమీాదినీళ్ళు వీనితో సేవించిన భయంకర మగు అతిసారములు, నానావర్ణములుగలిగి అతివేదనతోగూడియుండు అతిసారములు, రక్తప్రదరము, అర్శస్సు, ప్రవాహిక వీనిని నశింపంజేయును.

### జ్వరాతిసారమునకు దాడిమాదిలేహ్యము

దాడిమస్య రసప్రస్థం చతుఃప్రస్థే జలే పచేత్. ౧౮౫
చతుర్భాగకషాయేస్మి న్శర్కరా ప్రస్థమేవచ,
నాగరం పిప్పలీ మూలం కణాం ధాన్యకదీప్యకే. ౧౮౬
జాతీపత్రం జాతిఫలం మరిచం జీరకద్వయం,
విజయాం నింబపత్రంచ సమంగావత్సశాల్మలీః. ౧౮౭
అరళ్వతివిషేపాఠాం లవంగంచ పృథక్పలం,
ఘృతస్య మధునఃప్రస్థం సర్వం లేహ్యం విపాచయేత్. ౧౮౮
దాడిమీాలేహ్యకం నామజ్వరాతీసారనాశనం,

తా. దాడింబపండ్లరసము ౧ ప్రస్థము, ౪ ప్రస్థములనీళ్ల యందునిచి, నాలుగవ భాగము మిగులనటుల కషాయముకాచి అందు ౧ ప్రస్థము శర్కర, శొంఠి, పిప్పలీ మూలము, పిప్పళ్ళు, ధనియాలు, ఓమము, జాపత్రి, జాజికాయ, మిరియాలు, జీలకఱ్ఱ, నల్లజీలకఱ్ఱ, బంగిఆకు, వేపాకు, మంజిష్టతీగ, కొడిశపాల, బూరుగపట్ట, పెద్దమానిచక్క, అతివస, విషబొద్ది, లవంగములు వీనినిప్రత్యేకము పలము చూర్ణించిచేర్చి ౧ ప్రస్థము నెయ్యి, తేనె, ౧ ప్రస్థముచేర్చి లేహ్యపాకముగవండిన సిద్ధమగును. దీనిని సేవించిన జ్వరాతిసారములు మానును.

### నవనీతాదిలేహ్యము

గోదుగ్ధనవనీతంతు మధునా సితయాసహ. ౧౮౯

లీఢం రక్తాతిసారేషు గ్రహణ్యాం పరమంహితం,

తా. ఆవుపాలలో తీసిన వెన్న, తేనె, చక్కెర వీనినిచేర్చి పుచ్చుకొనిన రక్తాతిసారము, గ్రహణి ఇవి మానును.

## సర్వాతిసారములకు మసూరాద్య ఘృతము

మసూరాణాం పలశతం జలద్రోణే విపాచయేత్. ౧౯౦
పాదశేషం శృతం నీత్వా దత్వా బిల్వపలాష్టకం,
ఘృతప్రస్థం పచేత్తేన సర్వాతీసారనాశనమ్. ౧౯౧
గ్రహణీం భిన్నవిట్త్వంచ నాశయేచ్చ ప్రవాహికాం,

తా. చిరుశెనగలు ౧౦౦ పలములు, ద్రోణప్రమాణము ఉదకమందునిచి ౪-వ పాలు మిగులునటుల కషాయముకాచి వడియగట్టి అందు బిల్వఫలచూర్ణము ౮ పలములు, నెయ్యి ౧ ప్రస్థముచేర్చి ఘృతపక్వముగవండి పుచ్చుకొనిన సర్వాతిసారములు, గ్రహణి భిన్నవిట్కృత, ప్రవాహిక వీనిని నశింపజేయును.

## పిత్తాతిసారమునకు వత్సకాద్యఘృతము

ఘృతం వత్సకసంసిద్ధం చతుర్గుణజలే శృతమ్. ౧౯౨
పిత్తాతిసారే భిషజా దేయం దీపనపాచనం,

తా. కొడిశపట్ట ఒకభాగము నాలుగుభాగములనీళ్లయందుని,కషాయముకాచి అందు నెయ్యిచేర్చి ఘృతపక్వముగవండి పుచ్చుకొనిన పిత్తాతిసారము మానుటయేగాక అగ్నిదీప్తి, పాచనము వీనిని గలుగంజేయును.

## ప్రవాహికకు త్ర్యూషణ ఘృతము

త్ర్యూషణం త్రిఫలాచైవ చిత్రకో గజపిప్పలీ. ౧౯౩
బిల్వం కర్కటికాహింస్రా విడంగం సనిదిగ్ధికం,
ఘృతప్రస్థం పచేదేభిర్గవాం మూత్రే చతుర్గుణే ౧౯౪
తత్ర్వపూతం పిబేత్కాలం నశ్యేత్తేన ప్రవాహికా,

తా. శొంఠి, పిప్పలి, మిరియాలు, కరక తాడి, ఉసిరికెలు, చిత్రమూలము, గజపిప్పలి, మారేడుపండు, కర్కాటకశృంగి, జటామాంసి, వాయువిళంగములు, ములక వీనిని సమముగ కషాయముబెట్టి ఆకషాయము ఒకభాగము, గోమూత్రము నాలుగుభాగములు, నెయ్యి ఒకభాగముచేర్చి ఘృతపక్వముగ వండి సేవించిన ప్రవాహికరోగము మానును.

## అతిసారాదులకు బిల్వతైలము

తులాం సంతుద్య బిల్వస్య పచేత్పాదావశేషితమ్. ౧౯౫

సక్షీరం సాధయేత్తైలం శ్లక్ష్ణపిష్టైరిమైస్సమైః,
బిల్వంచ ధాతకీ కుష్ఠం శుంఠీ రాస్నాపునర్నవా. ౧౯౬
దేవదారువచాముస్తా లోధ్రం మోచరసాన్వితం,
ఏతన్మృద్వగ్నినా పక్వం గ్రహణ్యర్శోతిసారనుత్. ౧౯౭
బిల్వతైలమితి ఖ్యాతమత్రిపుత్రేణ భాషితం,
గ్రహణ్యర్శోతిసారేషు స్నేహావస్తౌ ప్రయోజితుమ్, ౧౯౮
ఇదం తైలం సమాఖ్యాతంత్రయాణాం తుల్యరూపతః,

తా. నూరుపలములబిల్వఫలము నలియగొట్టి నన్నూరుపలముల నీళ్లయందునిచి నాలవభాగము మిగులునటుల కషాయముకాచి అందు పాలు నూనెచేర్చి పిదప బిల్వఫలము, ఆరెపువ్వు, కోష్ఠము, శొంఠి, రాస్న, తెల్లగలిజేరు, దేవదారు, వస, తుంగముస్తలు, లొద్దుగ, బూరుగబంక వీనిని సమముగచూర్ణించి చేర్చి తైలపక్వముగ మృద్వగ్నిచేకాచి అనువాసనవస్తినొసర్చిన గ్రహణి, అర్శస్సు, అతిసారము వీనిని నశింపజేయును. ఇది అత్రికుమారునిచే జెప్పంబడిన బిల్వతైలమని తెలియవలయును.

## ఆమాతిసారమునకు శుంఠీపుటపాకము

చూర్ణం కించిద్ఘృతాభ్యక్తం శుంఠ్యా ఏరండపత్రకైః. ౧౯౯
వేష్టితం పుటపాకేన విపచేన్మందవహ్నినా,
తత ఉద్ధృత్య తచ్చూర్ణం గ్రాహ్యం ప్రాతస్సితాసమమ్. ౨౦౦
తేన యాన్తి శమం పీడా హ్యామాతీసారసంభవాః,
కుక్షిశూలామశూలఘ్నం విబంధాధ్మాననాశనమ్. ౨౦౧

తా. శొంఠిని చూర్ణించి ఆచూర్ణమును నేతితో కలిపి ముద్దజేసి ఆముదపుఆకులతో చుట్టి మందాగ్నిచే పుటంబిడి పిదప నాచూర్ణమున సమముగ చక్కెరచేర్చి ప్రాతఃకాలము పుచ్చుకొనిన ఆమాతిసారము, అందువలనబుట్టిన కడుపునొప్పి, ఆమశూల, మలబద్ధము, కడుపుబ్బు వీనిని నివర్తింపజేయును.

## జ్వరాతిసారమునకు దరదాదిపుటపాకము

దరదశ్చైకభాగో హి సార్ధభాగో హి ఫేనకః,
అర్ధభాగస్టంకణంచసమం జాతీఫలం తతః. ౨౦౨
పిష్ట్వైతత్పిప్పలీకాలిప్తం సర్వంచ పుటపాచితం,
ముద్గమాత్రం పిబేన్నిత్యం పయసాచ గవాం హితమ్. ౨౦౩

జ్వరాతిసారే మాంద్యే చ నిద్రానాశేఽరుచౌ తథా,
యోజయేద్భిషజా నిత్యం లఘుపుష్టికరం పరమ్. ౨౦౪

తా. ఇంగిలీకము, ౧ భాగము అహిఫేనము ౪ భాగము, వెలిగారము ౪ భాగము, జాజికాయ ౪ భాగము వీనినన్నిటిని నూరి ముద్దజేసి బియ్యపుపిండిచే పూతబూసి పుటంబిడి పిదప ముద్గమాత్రము ఆవుపాలతో పుచ్చుకొనిన జ్వరాతిసారము, మాంద్యము, నిద్రానాశము, అరుచి వీనిని నివర్తింపజేయుటయేగాక బలము పుష్టి వీనిని గలుగంజేయును.

## జాతీఫలాదిపుటపాకము

జాతీఫలం సర్పఫేనం టంకం గంధకజీరకే,
ఏతాని సమభాగాని బాలదాడిమబీజకైః. ౨౦౫
పేషయేత్తేన కల్కేన పూరయేద్దాడిమీఫలం,
అంగారే తచ్ఛగోధూమచూర్ణేనాలేపితం పచేత్. ౨౦౬
అతిసారస్తంభనం స్యాత్పరం దీపనపాచనం,

తా. జాజికాయ, అహిఫేనము, వెలిగారము, గంధకము, జీలకఱ్ఱ వీనిని సమముగ చేర్చి వీనికన్నిటికి లేతదాడింబవిత్తులు రసముచేర్చి నూరి కల్కముచేసి దానిని దాడింబపుండు డొక్కయందునిచి పైన గోధుమపిండి లేపనముచేసి అగ్నిచేఉడికించి తీసిపుచ్చుకొనిన అతిసారము స్తంభించుటయేగాక అగ్నిదీప్తి, జీర్ణము ఇవిగలుగును.

## అతిసారపథ్యములు

వమనం లంఘనం నిద్రా పురాణాశ్శాలిషష్టికాః. ౨౦౭
విలేపీలాజమండశ్చ మసూరస్తువరీరసః,
శశో వైలావహరిణ కపింజలభవారసాః. ౨౦౮
సర్వేషుద్రఘుషాశృంగి డిండిశోమధురాలికా,
తైలం ఛాగం ఘృతం క్షీరం దధితక్రం గవామపి. ౨౦౯
దధిజం వా పయోజం వా నవనీతం గవాం తథా,
నవం రంభాఫలం పుష్పం క్షౌద్రం జంబూఫలానిచ. ౨౧౦
చవ్యం సహార్ద్రికం విశ్వం శాలూకంచ వికంకతం,
కపిత్థం బదరం బిల్వం తిందుకం దాడిమద్వయమ్. ౨౧౧
తాలం వటుఫలం వాపి చాంగేరీవిజయాకణా,
జాతీఫలమఫేనంచ జీరకం గిరిమల్లికా. ౨౧౨

కుస్తుంబురుర్మహానింబః కషాయస్సకలో రసః,
అన్నపానాని సర్వాణి దీపనాని లఘూనిచ. ౨౧౩
నాభేర్ద్వ్యంగుళతోధస్తాచ్ఛస్త్రేణార్ధేందువద్దహేత్,
పృష్ఠవంశాస్థిమూలేపి పథ్యవర్గోతిసారిణామ్. ౨౧౪

తా॥ వాంతి, లంఘనము, నిద్ర ౧౦ దినములపాటగల పాతబియ్యము చిక్కని గంజి, పేలాలుతో జేయబడినమండము, మసూరుధాన్యము, కందులు వీనిరసములు: మరియు కుందేలు, లావుకపక్షి, జింక, కపింజలపక్షి వీనిమాంసరసములు; చిన్నజాతిమత్స్యములు, శృంగిమాంసము * గుగ్గిలము, నూనె, మేక ఆవు వీనినెయ్యి; పాలు, పెరుగు, మజ్జిగ, ఆవువెన్న, అరటిపిందెలు, అరటిపూవ్వులు, తేనె, నేరేడిపండ్లు, అల్లము, శొంఠి, తామరగడ్డ, కానరేగు, వెలగపండు, రేగుపండు, మారేడుపండు, పుల్లనిదాడిమ, తియ్యదాడింబపండు, తాటిపండు, మజ్జీకపండు, చుక్కకూర, బంగి, పిప్పళ్లు, జాజికాయ, అభిని, జీలకఱ్ఱ, కొడిశపాల, వేప సంపూర్ణముగ వగరుపదార్థములు; లఘువుగను దీపనకరములుగనుండు అన్నపానములు ఇవి పథ్యంబులు. మరియు బొడ్డుక్రింద, రెండుఅంగుళములకు అర్ధచంద్రాకారముగను వెన్నుఎముకమూలమునందు అర్ధచంద్రాకారముగను వాతవేయుట హితకరంబని యెరుంగవలయును.

### అతిసారమునకు అపథ్యములు

స్నానావగాహనాభ్యంగగురుస్నిగ్ధాన్నభోజనం,
వ్యాయామమగ్నిసంతాప మతిసారీ వివర్జయేత్. ౨౧౫
నవాన్నోష్ణగురుస్నిగ్ధభోజనం న హితం తథా,
వ్యాయామం మైథునం చింతామతిసారీ వివర్జయేత్. ౨౧౬
స్వేదోంజనం రుధిరమోక్షణ మంబుపానం
స్నానం వ్యవాయమపి జాగరధూమనస్యమ్,
అభ్యంజనం పలలవేగవిఘాతనే చ
రుక్షాణ్యసాత్మ్యశమనంచ విరుద్ధమన్నమ్. ౨౧౭
గోధూమమాషభవవాస్తుకకాకమాచీ
నిష్పావకంచ మధుశిగ్రురసాలపూర్ణం,

* మధురాలిక యనగా గుగ్గిల మనునర్థము విచారణీయము "మధుయష్టివా" అని పాఠముండిన సమంజసమని తోచెడిని.

కూష్మాండతుంబిబదరం గురుచాన్నపానం
జాంబూలమిక్షుగుడమద్య ముపోతికాంచ. ౨౧౮

ద్రాక్షామ్లవేతసఫలం లశునంచ ధాత్రీ
దుష్టాంబు మస్తునవవారిచ నారికేలం,

సంస్నేహపానం మృగమదాఖిలపత్రశాకా
క్షారం రసాని సకలాని పునర్నవాచ. ౨౧౯

ఉర్వారుకం లవణమమ్లమపి ప్రకోపం
వర్జ్యోతిసారగదపీడితమానవేషు.

తా. స్నానము, అవగాహనస్నానము, అభ్యంగనము, గురుపదార్థములు, స్నేహయుక్తమగు అన్నము, సంచరించుట, అగ్నిసంతాపము, క్రొత్తబియ్యపుఅన్నము, ఉష్ణాన్నము, గురుత్వముగల పదార్థములు, స్నిగ్ధపదార్థములు వీనిని భుజించుట; శరీరమును శ్రమపరచుట; మైథునము, చింత, వీనిని అతిసారరోగముగల మనుజుడు వర్జించవలయును. మఱియు చెమటదీయుట నేత్రములకు అంజనము వేయుట, రక్తముదీయుట, స్త్రీసంభోగము జేయుట, జాగరణ, పొగత్రాగుట, నస్యము, మాంసము, మూత్రపురీషనిరోధము, క్షారము, శరీరమునకు ఇమడనిపదార్థములు భుజించుట, విరుద్ధాన్నము, గోధుమలు మినుములు వీనిచే జేయంబడుపదార్థములు, చక్రవర్తికూర, కాచికూర, అనుములు, మునగ, మామిడిపండ్లరసముతో చేయబడినపోళి, పూర్ణముతో జేయబడినపోళి, గుమ్మడికాయ, ఆనుగ, రేగు, గురుత్వముగల అన్నపానములు మొదలగువానిని భుజించుట, నేరేడిపండు, చెరుకు, బెల్లము, మద్యము, బచ్చలికూర, ద్రాక్ష, అమ్లవేతసఫలము, తెల్లపాయలుగల ఉల్లి, ఉసిరికకాయలు, దుష్టములగు ఉదకములు, పెరుగుమీదితేట క్రొత్తనీరు, టెంకాయ, శరీరమునకు చమురుపూసుకొనుట, కస్తూరి, సమస్తములగు ఆకుకూరలు, క్షారములు, సమస్తషూపరసములు, గలిజేరు, దోసకాయ, మిక్కుటముగపులుసు ఉప్పు ఇవియన్నియు అతిసారమునకు అపథ్యములని యెరుంగవలయును.

---

# *సంగ్రహణీప్రకరణమ్

## కర్మవిపాకము

అనన్యగతికాం భార్యామదుష్టాం కారణం వినా,
పరిత్యజతి యస్సోపి గ్రహణీరోగవాన్భవేత్. ౧

---

* సంగ్రహణి యనగా గ్రహణీవ్యాధి యనియర్థము.

తా. పతినే మిగుల ఆశ్రయించి దుష్టురాలుకానిభార్యను కారణములేకనే ఎవడు పరిత్యజించునో ఆట్టిమనుజునికి గ్రహణీరోగము సంభవించును.

## కర్మవిపాకశాంతి

శివనామకసూక్తస్య జపస్స్యాత్తత్ర శాన్తయే,
అష్టోత్తరసహస్రం హి హిరణ్యంచ తథా మధు, ౨
దద్యాద్విత్తానుసారేణ సౌరమంత్రం జపేత్తథా,
ధేనుం సలక్షణాం దద్యాద్వస్త్రాభరణసంయుతామ్. ౩
పయస్వినీం గుణోపేతాం బ్రాహ్మణాయ కుటుంబినే,
వత్సాభరణసంయుక్తాం వస్త్రేణాభరణేన చ. ౪

తా. శివసూక్తమును వెయ్యిన్నియెనిమిదిమార్లు జపించి సువర్ణము, తేనె వీనిని ద్రవ్యానుసారముగ దానంబొసంగి అటులనే సౌరమంత్రజపముచేసి- శుభలక్షణములు గలదియు, వస్త్రాభరణములచే నలంకరింపబడినదియు, మిక్కుటముగ పాలుగలదియు మంచి గుణములుగలగోవును కుటుంబియగుబ్రాహ్మణునకు వస్త్రాభరణాదులచే నలంకరించి దూడతో కూడ దానంబొసంగిన గ్రహణీరోగము నివర్తించును.

## గుదరోగ కర్మవిపాకము

సురాలయే జలే వాపి శకృద్ధోషం కరోతి యః,
గుదరోగో భవేత్తస్య పాపరూపస్సుదారుణః, ౫
మాసం సురార్చనేనైవ గోదానద్వితయేనచ,
ప్రాజాపత్యేన చైకేన శామ్యంతి గుదజా రుజః. ౬

తా. దేవాలయము, ఉదకము వీనిని మలవిసర్జనచే దూషించుమనుజునికి మిక్కిలి దారుణమగు గుదరోగముజనించును. దానినివృత్తికై ఒకమాసము దేవపూజనుజేసి రెండు గోదానములనిచ్చి ఒక ప్రాజాపత్యకృచ్ఛ్రమును జేయవలయును.

## సంగ్రహణీనిదానము

అతిసారే నివృత్తేపి మందాగ్నేరహితాశినః,
భూయస్సందూషితో వహ్నిర్గ్రహణీ మపి దూషయేత్. ౭

తా. అతిసారముజనించి నివర్తించినపిదప అగ్నిపుష్టిలేనికాలమందు అపథ్యసేవన జేసిన జఠరాగ్ని మరల మిక్కిలి దూషింపంబడి గ్రహణిని సగాదూషింపజేయును.

## గ్రహణీస్థానము

షష్ఠీ పిత్తధరానామ యా కళా పరికీర్తితా,
పక్వామాశయమధ్యస్థా గ్రహణీ సా ప్రకీర్తితా. ౮

తా. పక్వాశయము, ఆమాశయము వీనిమధ్యమునందుండు పిత్తము ధారణచేయు అరవకల గ్రహణి యని చెప్పంబడును.

## గ్రహణీసంప్రాప్తి, మరియు లక్షణము

ఏకైకశస్సర్వశశ్చ దోషైరత్యర్థమూర్ఛితైః,
సా దుష్టాబహుశో భుక్తమామమేవ విముంచతి. ౯
పక్వం వా సహజం పూతిముహుర్బద్ధం ముహుర్ద్రవం,
గ్రహణీరోగమాహు స్తమాయుర్వేదవిదో జనాః. ౧౦

తా. వాతపిత్తశ్లేష్మములు ప్రత్యేకముగగాని లేక అన్నియుగాని దుష్టంబులగుటచే గ్రహణిదూషితమై యేయేవస్తువులను భుజించునో ఆయావస్తువులను పక్వముగా లేక అపక్వముగా దుర్గంధయుక్తముగ ఒకప్పుడు బద్ధముగను అప్పుడప్పుడు పలచనగను మాటిమాటికి మలముగ వెడలింపంజేయును. ఈరోగమును ఆయుర్వేదవేత్తలు గ్రహణియని చెప్పెదరు.

## గ్రహణికి పూర్వరూపము

పూర్వరూపం తు తస్యేదం తృష్ణాలస్యం బలక్షయః,
విదాహోన్నస్య పాకశ్చ చిరాత్కాయస్య గౌరవమ్. ౧౧

తా. దప్పి, నిస్సత్తువ, బలక్షయము, భుజించినతోడనే కడుపుయందుమంట, భుజించినఅన్నము త్వరలో పాకముగాక యుండుట, శరీరమునందు గురుత్వము ఇట్టిలక్షణములు గ్రహణికి పూర్వరూపములని యెరుంగవలయును.

## వాతికగ్రహణీకారణము

కటుతిక్తకషాయాతి రూక్షసందుష్టభోజనైః,
ప్రమితానశనాత్యధ్వవేగనిగ్రహమైథునైః. ౧౨
మారుతః కుపితో వహ్నిం సంఛాద్య కురుతే గదాన్,

తా. కారము, చేదు, వగరు, అతిరూక్షపదార్థములు, విరుద్ధములగు పదార్థములు వీనిని భుజించుట; అల్పభోజనము, ఉపవాసము, మిగుల మార్గమునడచుట, మలమూత్రవేగనిరోధము, అతిమైథునము వీనివాయువు ప్రకోపించి అగ్నిమాంద్యమును గలుగంజేసి వాతికగ్రహణిని గలుగంజేయును.

## వాతికగ్రహణీలక్షణము

తస్యాన్నం పచ్యతే దుఃఖం శుక్తపాకం ఖరాంగతా. ౧౩
కంఠాస్యశోషః క్షుత్తృష్ణాతిమిరం కర్ణయోస్స్వనః,

పార్శ్వోరుపంక్షణగ్రీవారుగ శీఘ్ణం విషూచికా. ౧౪
హృత్పీడాకార్శ్యదౌర్బల్య వైరస్యపరికర్తికాః,
గృద్ధిస్సర్వరసానాంచ మనసస్సదనం తథా. ౧౫
జీర్ణే జీర్యతి చాధ్మానం భుక్తే స్వాస్థ్యముపైతి చ,
సవాతగుల్మహృద్రోగ ప్లీహాశంకీచ మానవః, ౧౬
చిరాద్దుఃఖం ద్రవం శుష్కం తన్వామం శబ్దఫేనవత్,
పునః పునస్సృజేద్వర్చః కాసశ్వాసార్దితోఽనిలాత్. ౧౭

తా. మిగుల కష్టముచే అన్నము పచనమగుట, పులితేనుపులువచ్చుట, శరీరము గరగరలాడుట, గొంతు నోరు ఇవి యెండుట, ఆకలి దప్పి ఇవిగలుగుట కన్నులు మబ్బుగ నుండుట, చెవులయందు ధ్వనిగలుగుట, పక్కలు తొడలు గజ్జలు మెడ వీనియందు మిక్కుటముగ పీడగలుగుట, మాటిమాటికి కడుపుయందు సూదులతో పొడిచినటుల నుండుట, రొమ్మునందు నొప్పి, శరీరకృశత్వము, దుర్బలత్వము, నోటియందురుచిచెడుట, గుదమునందు రంపముతో కోయునటుల పీడగలుగుట, సర్వరసభక్షణయందిచ్ఛగలుగుట, చిత్తము, వ్యాకులముగానుండుట, మరియు అన్నము జీర్ణమగునపుడు లేక జీర్ణమైనపిదప కడుపుబ్బుట, ఏవస్తువునైనను భుజించునపుడు స్వస్థముగనుండుట, మరియు వాతగుల్మము హృద్రోగము ప్లీహము ఇవి గలిగినటుల తోచుట, మిగుల నాలశ్యముగను మిగులకష్టముగను ద్రవముగను లేక శుష్కముగను సూక్ష్మముగను ఆమయుక్తముగను నురుగుగను శబ్దయుక్తముగను మాటిమాటికి మలము వెడలుట, దగ్గు ఉబ్బసము ఇవి గలిగియుండుట ఇట్టిలక్షణములుగలది వాతగ్రహణియని యెరుంగవలయును.

## పిత్తసంగ్రహణీనిదానలక్షణము

కట్వజీర్ణవిదాహ్యమ్లక్షారాద్యైః పిత్తముల్బణం,
ఆప్లావయద్ధంత్యనలం జలం తప్తమివానలమ్. ౧౮
సోఽజీర్ణం నీలపీతాభం పీతాభం సార్యతే ద్రవం,
సధూమోద్గారహృత్కంఠదాహారుచితృడర్దితః. ౧౯

తా. కారము అజీర్ణత్వము వెదురుమొలకలు మొదలగు విదాహకారకపదార్థములు, పులుసు ఉప్పు ఇవి మొదలగు పదార్థములసేవనచే పిత్తముకుపితమైజఠరమునందు పూరితమై ఉష్ణోదకము అగ్నిని చల్లార్చునటుల జఠరాగ్నిని నశింపజేసి నీలవర్ణముగలటిన పసుపువర్ణముగలదిగను లేక పసుపువర్ణముగలదిగను అపక్వముగనునుండు మలమును వెడ

లింపజేయుటయేగాక పొగతోగూడిన తేనుపులు హృదయము కంఠము వీనియందు మంట అరుచి దప్పి వీనిని గలుగంజేయును.

## కఫసంగ్రహణీనిదానలక్షణములు

గుర్వతిస్నిగ్ధశీతాది భోజనాదతిభోజనాత్,
భుక్తమాత్రస్య చ స్వాపాద్ధంత్యగ్నిం కుపితః కఫః. ౨౦
తస్యాన్నం పచ్యతే దుఃఖం హృల్లాసచ్ఛర్ద్యరోచకాః,
ఆస్యోపదేహమాధుర్య కాసష్ఠీవనపీనసాః. ౨౧
హృదయం మన్యతే స్తబ్ధముదరం స్తిమితం గురు,
దుష్టో మధురముద్గారః సదనం స్త్రీష్వహర్షణమ్. ౨౨
భిన్నామశ్లేష్మ సంసృష్టగురువర్చః ప్రవర్తనం,
అకృశస్యాపి దౌర్బల్యమాలస్యం చ కఫాత్మకే. ౨౩

తా. గురుత్వకరములగు పదార్థములు చమురుగలపదార్థములు శీతలపదార్థములు మధురపదార్థములు వీనిని భుజించుటవలనను, మిక్కుటముగ భుజించుటవలనను, భుజించిన తోడనే నిద్రించుటవలనను, కఫము కుపితమై జఠరాగ్నిని నశింపజేయును. దీనివలన మిగుల కష్టముచే భుజించినఅన్నముజీర్ణించుట ఓకరింత, వాంతి అరుచి, నోటియందు జిగట, తీపు, దగ్గు, కఫముపడుట, పడిశము, హృదయము కడుపు వీనియందు స్తబ్ధత్వము గురుత్వము, వికారముగను, మధురముగను తేనుపులువచ్చుట, అగ్నిమాంద్యము స్త్రీసంభోగమునం దిచ్ఛలేకయుండుట, పలచనగను ఆమకఫయుక్తముగను గురువుగను మలము వెడలుట, శరీరము చిక్కకనే బలహీనత, ప్రాలుమాలిక ఇట్టిలక్షణములుంగల శ్లేష్మసంగ్రహణి జనించునని యెరుంగవలయును.

## సన్నిపాతసంగ్రహణీనిదానము

పృథగ్వాతాదినిర్దిష్ట హేతులింగసమన్వితం,
త్రిదోషజం వదేదేనం తస్య వక్ష్యామి లక్షణమ్. ౨౪

తా. వాతాదిసంగ్రహణులకు ప్రత్యేకముగ జెప్పంబడిన నిదానములు లక్షణము లన్నియుంగలది సన్నిపాతసంగ్రహణియనంబడును. దీనిలక్షణములు విశేషముగ జెప్పుచున్నారము.

## సన్నిపాతగ్రహణీలక్షణము

ఆమం బహుసపైచ్ఛిల్యం సశబ్దం మందవేదనమ్,
పక్షాన్మాసాద్దశాహాద్వా నిత్యం చాపి విముంచతి. ౨౫

తా. అపక్వము మిగుల జంక మంద వేదన శబ్దము వీనితో యుక్తమై ౧౫ దిన ములు లేక 30 దినములు లేక ౧౦ దినములు లేక నిత్యముగగాని అపానద్వారమువలన మలము వెడలుట సన్నిపాతసంగ్రహణీలక్షణమని యెఱుంగవలయును.

## అసాధ్యలక్షణము

దివా ప్రకోపో భవతి రాత్రౌ శాన్తిం వ్రజత్యపి,
దుర్విజ్ఞేయా దుర్నివారా చిరకాలానుబంధినీ. ౨౬

తా. పగటియందు ప్రకోపించుచు రాత్రులయందు కొంచెము శమించుచు దీర్ఘ కాలము అనుసరించి దుర్నివారముగనుండు సంగ్రహణి యసాధ్యమని యెఱుంగవలయును.

## ఘటీయంత్రగ్రహణీ లక్షణము

ప్రసుప్తిః పార్శ్వయోశ్శూలం తథా జలఘటీధ్వనిః,
తం వదన్తి ఘటీయంత్రమసాధ్యం గ్రహణీగదమ్. ౨౭

తా. శరీరమునందుగిల్లినను నొప్పి తెలియకయుండుట, ఇరుప్రక్కల శూలకలుగుట, కడుపుయందు గళగళధ్వనిగలుగుట ఇట్టిలక్షణములుగలది ఘటీయంత్రగ్రహణియని యెఱుంగవలయును. ఇది యసాధ్యము.

లింగైరసాధ్యోగ్రహణీ వికారోర్యైస్తైరతీసారగదోనిషిద్ధః,
వృద్ధస్యనూనం గ్రహణీ వికారోఽహత్వా తనుంనో వినివర్తతేచ.

తా. అతిసారమునందు జెప్పంబడిన అసాధ్యలక్షణములే గ్రహణిరోగమునందును అసాధ్యలక్షణములు వృద్ధునికి అట్టిగ్రహణి జనించిన మరణముజెందువరకు గ్రహణి నివర్తింపదని యెఱుంగవలయును.

అన్యచ్చ:—

అతీసారే హ్యరిష్టాని గ్రహణ్యామపి లక్షయేత్,

తా. అతిసారమునందుగల ఉపద్రవములు, గ్రహణీరోగమునందు జనించునని యెఱుంగవలయును.

## వాతజగ్రహణికి శాలిపర్ణ్యాదికషాయము

శాలిపర్ణి బలా బిల్వధాన్య శుంఠీ కృతశ్శృతః. ౨౮
ఆధ్మానశూల సహితాం వాతజాం గ్రహణీం జయేత్,

తా. ముయ్యాకుపొన్నవేరు, చిట్టాముట్టివేరు, లేతమారేడుకాయ, ధనియాలు, శొంఠి వీనిని సమముగ కషాయముజేసి పుచ్చుకొనిన కడుపుబ్బు శూల వీనితోగూడిన వాతజగ్రహణి మానును.

పిత్తజగ్రహణికి తిక్తాదికషాయము

తిక్తా మహౌషధరసాంజనధాతకీభిః. ౩౦
పథ్యేంద్రబీజఘనకౌటజభంగురాభిః,
క్వాథో హరేద్బహువిధం గ్రహణీవికారమ్. ౩౧
పిత్తోద్భవం సగుదశూలమతిప్రవృద్ధం,

తా. కటుకరోహిణి, శొంఠి, రసాంజనము, ఆరెపువ్వు, కరకపిందెలు, కొడిశపాల విత్తులు, తుంగముస్తలు, కొడిశపట్ట, తెల్లఅతివస వీనిని సమముగ కషాయముబెట్టియిచ్చిన నానావిధవికారములుగలదియు గుదశూలతోయుక్తమగు పిత్తజగ్రహణి మానును.

ఆమగ్రహణికి చాతుర్భద్రాదికషాయము

గుడూచ్యతివిషా శుంఠీ ముస్తైః క్వాథః కృతో జయేత్. ౩౨
ఆమానుషక్తాం గ్రహణీం గ్రాహీ దీపనపాచనః,

తా. తిప్పతీగ, అతివస, శొంఠి, తుంగముస్తలు వీనినికషాయముబెట్టి పుచ్చుకొనిన ఆమయుక్తమగు సంగ్రహణిమానుటయేగాక మలనిరోధము, అగ్నిదీప్తి, జీర్ణము వీనిని గలుగంజేయును.

శుంఠ్యాదికషాయము

శుంఠీం సముస్తాతివిషాం గుడూచీం పిబే జ్జలేన క్వథితాం సమాంశామ్.
మందానలత్వే సతతామవాతే సామానుబంధే గ్రహణీగదే చ,

తా. శొంఠి, తుంగముస్తలు, అతివస, తిప్పతీగ వీనిని సమభాగములుగ కషాయము బెట్టి పుచ్చుకొనిన అగ్నిమాంద్యము, ఆమవాతము, ఆమయుక్తమగుగ్రహణి వీనిని నశింపంజేయును.

పునర్నవాదికషాయము

పునర్నవావల్లిజబాణపుంఖీ విశ్వాగ్నిపథ్యాచిరిబిల్వబిల్వైః. ౩౪
కృతఃకషాయశ్శమయేద శేషా దుర్నామగుల్మగ్రహణీవికారాన్,

తా. తెల్లగలిజేరువేరు, మిరియాలు, వెంపలివేరు, శొంఠి, చిత్రమూలము, కరకపిందెలు, కానుగపట్ట మారేడుకాయ వీనిని సమముగ కషాయముబెట్టి పుచ్చుకొనిన నానావిధములగు దుర్నామము, గుల్మము, గ్రహణీవికారములు వీనిని నివర్తింపంజేయును.

అగ్నిదీప్తికి నాగరాదికషాయము

నాగరోశీరధనికాయవాన్యతివిషాఘనైః. ౩౫
శ్రీపర్ణ్యాచ కృతం చైషాం దీపనం పాచనం స్మృతం,

తా. శొంఠి, పట్టివేరు, ధనియాలు, ఓమము, అతివస, తుంగగడ్డలు, కోలపొన్న, ముయ్యాకుపొన్న వీనిని కషాయముబెట్టి పుచ్చుకొనిన అగ్నిదీప్తి, జీర్ణము వీనిని గలుగం జేయును.

అతివిషాదికషాయము

అతివిషాఘనవాలకధాతకీకుటజదాడిమలోధ్రసతీశిషాః. 36

విహితమేభిరిదం సలిలం పిబేద్గ్రహణికావిజయీ ప్రసభం నరః,
సర్వజ్వరహరం జ్ఞేయం గ్రహణీవేగనాశనమ్. 37
అరోచకాదిదళనం ధాతువర్ధనకారకం,

తా. అతివస, తుంగముస్తలు, కురువేరు, ఆరెపువ్వు, కొడిశపట్ట, దాడిమబెరడు, లొద్దుగచెక్క, విషబొద్ది వీనిని సమముగచేర్చి కషాయముబెట్టి పుచ్చుకొనిన గ్రహణి, సర్వజ్వరములు, గ్రహణీవేగము, అరుచి మొదలగునవి పోగొట్టుటయేగాక, ధాతువృద్ధిని గలుగంజేయును.

దశమూలాదికషాయము

విశ్వౌషధసమాంశైశ్చ దశమూలైర్బలం శృతమ్. 38
నిహన్యాచ్ఛ్వయథుం చాపి గ్రహణీం సామమామయం,

తా. శొంఠి, దశమూలములు, వీనిని సమనుగాచేర్చి కషాయముబెట్టి పుచ్చుకొనిన, వాపు, ఆమగ్రహణి వీనిని నశింపంజేయును.

శ్రీఫలాదికల్కము

శ్రీఫలశలాటుకల్కో నాగరచూర్ణేన మిశ్రితస్సగుడః. 39
గ్రహణీ గదమత్యుగ్రం తక్రభుజాతు శీలితో జయతి,

తా. లేతమారేడుకాయను కల్కముజేసి అందు శొంఠిచూర్ణము, బెల్లము వీనిని చేర్చి పుచ్చుకొనిన ఉగ్రమగు గ్రహణిరోగము మానును. పథ్యము, మజ్జిగన్నమిడవల యును.

గ్రహణీకవాటరసము

తారమౌక్తికహేమాయః సారాశ్చైకైకభాగికాః. 40
ద్విభాగో గంధకస్సూత స్త్రిభాగో మర్దయేద్భిషక్,
కపిత్థస్వరసైర్గాఢం మృగశృంగేతు తత్క్షిపేత్. 41
పుటేన్మధ్యపుటే నైవ తత ఉద్ధృత్య మర్దయేత్,
బలారసైస్సప్తవారమపామార్గరసైస్త్రిధా. 42

మాషమాత్రో రసో దేయో మధునా మరిచైస్తథా,
హన్యాత్సర్వాతిసారాన్ గ్రహణీం సర్వజామపి. ౪౩
కపాటో గ్రహణీరోగే రసోయం వహ్నిదీపనః,

తా. రజతభస్మము, ముక్తికభస్మము, సువర్ణభస్మము, కాంతభస్మము ఇవి ప్రత్యేకము ౧ భాగము, గంధకము ౨ భాగములు, రసము ౩ భాగములు వీనిని ఖల్వమునందునిచి వెలగపట్టరసముచే మర్దించి లేడికొమ్ముయందునిచి మధ్యమపుటంబిడి స్వాంగశీతలమునదీసి, మరల చిట్టాముట్టివేళ్లరసముచే ౭ భావనలు, ఉత్తరేణు ఆకురసముచే ౪ భావనలుజేసి మాషమాత్రము మాత్రలుచేసి మిరియాలచూర్ణము తేనె యీఅనుపానమున (ఒకమాసము)పుచ్చుకొనిన సర్వాతిసారములు, సర్వగ్రహణులు వీనిని నశింపజేయుటయే గాక, అగ్నిదీప్తిని సగాగలుగంజేయును. ఇది గ్రహణీకవాటరస మనబడును.

అన్యచ్చ:—

తుల్యం జాతిఫలం విశోధితరసం వ్యోషామృతే గంధకమ్. ౪౪
సంపిష్టం సహకారకోమలఫలద్రావైశ్చ గుంజామితం,
నామ్నేదం గ్రహణీకవాటకరసః శ్రీకామదేవోదితః. ౪౫
సర్వాంశ్చ గ్రహణీగదాన్ బహువిధాన్యర్శాంస్యహో నాశయేత్,

తా. జాజికాయలు, శుద్ధిజేసినరసము, శొంఠి, పిప్పలి, మిరియాలు, శుద్ధిచేసిన నాభి, శుద్ధిచేసినగంధకము వీనిని సమాంశములుగ ఖల్వమునందునిచి మామిడిపిందెలరసముచే మర్దించి గుంజామాత్రము పుచ్చుకొనిన సర్వగ్రహణులు, సర్వార్శస్సులు వీనిని నశింపజేయును. ఇదియ (కామదేవునిచే జెప్పంబడిన గ్రహణీకవాటరసమని వచించెదరు.)

అన్యచ్చ:—

రసేన్ద్రగంధాతి విషాభయాభ్రభాగాస్త్రిక్వజయాచపిచ్చా. ౪౬
వచాచజంబీరరసేన పిష్ట్వా నిషేవితః స్యాద్గ్రహణీకవాటః,

తా. పాదరసము, గంధకము, అతివస, కరక్కాయ, అభ్రకభస్మము ఇవి ప్రత్యేకముగ ౧౦ భాగములు; మోచరసము (బూరుగబంక), బంగిఆకు, వస ఇవి ప్రత్యేకము ౩ వంతుభాగములు వీనినన్నిటిని ఖల్వమునందునిచి నిమ్మపండ్లరసముచే మర్దించి మాత్రలుజేసి సేవించిన గ్రహణి నివర్తించును.

అన్యచ్చ:—

రసాభ్రగంధకాః క్షౌరయుగ్మం చవిజయా వచా. ౪౭

సమభాగాని సంగృహ్య భృంగరాజేన మర్దయేత్,
విజయాదన్తి జమ్బీరైః ప్రత్యేకం మర్దయేత్పునః. ౪౮
కృత్వాథ గోళకం తచ్చ గుంజామాత్రప్రమాణతః,
దధి జీరకసంయుక్తం గ్రహణీనాశనం పరమ్. ౪౯
అతిసారం నిహన్త్యాశు కవాటఇతికథ్యతే,

తా. రసము, అభ్రకము, గంధకము, సద్యక్షారము, యవక్షారము, గంజాయిఆకు, వస వీనిని సమభాగములుగ ఖల్వమునందువైచి గుంటగలగరఆకురసముచే మర్దించి పిదప గంజాయిఆకురసము, దంతివేళ్లకషాయము, నిమ్మపండ్లరసము వీనిచే ప్రత్యేకము ౩ దినములు మర్దించి గురిగింజలంతమాత్రలుచేసి పెరుగు జీలకఱ్ఱ యీఅనుపానములచే పుచ్చుకొనిన గ్రహణీ, అతిసారము ఇవి నశించును.

## వాతగ్రహణికి వజ్రకవాటరసము

మృతసూతాభ్రకేగంధం యవక్షారం సటంకణమ్. ౫౦
వచాజయాసమం సర్వం జయన్తీ భృంగజైర్ద్రవైః,
సజం బీరైశ్చ సంమర్ద్య శోషయిత్వాథ గోళకమ్. ౫౧
మన్దవహ్నౌ శనైః స్వేద్యం యామార్ధం లోహపాత్రకే,
ఏతత్ సమం ప్రతివిషాం దత్వామోచరసస్తథా. ౫౨
మర్దయేద్విజయాద్రావైశ్శోష్యం పేష్యం చ సప్తధా,
రసో వజ్రకవాటోఽయం నిష్కార్ధం మధునా లిహేత్. ౫౩
వహ్నిం శుంఠిం విషాం బిల్వం లవణం చూర్ణయేత్సమం,
పిబే దుష్ణాంబునాచాను వాతజాం గ్రహణీం జయేత్. ౫౪

తా. రసభస్మము, అభ్రకభస్మము, గంధకము, యవక్షారము, వెలిగారము, వస గంజాయిఆకు వీనిని సమముగ ఖల్వమునందునిచి తక్కోడాకురసము (టెక్కలి), గుంటగలగరాకురసము, నిమ్మపండ్లరసము వీనిచే మర్దించి, ముద్దజేసి యెండించి లోహపాత్రయందునిచి ౪ ఘడియలు మందాగ్నిచే వండి స్వాంగశీతలమునదీసి ఔషధమునకు సమము అతివస బూరుగబంక కలిపి గంజాయిఆకురసముచే ౨ మార్లు మర్దించి అర్ధనిష్కప్రమాణము గుళికెలుజేసి నీడను యెండించి తేనెతోపుచ్చుకొని పిదప చిత్రమూలము, శొంఠి, అతివస, మారేడుపండు, సైంధవలవణము వీనిని సమముగ చూర్ణించి ఆచూర్ణమును ఉష్ణోదకముతోకలిపి పుచ్చుకొనిన వాతజగ్రహణీ రోగము మానును.

## గ్రహణీ కామదవారణసింహరసము

విశదపారదహింగుళచిత్రకాన్ గగనభస్మసుటంకణజాతికాన్,
కనకబీజమహౌషధి విషాకటుత్రయహరీతకిభస్మసుదీప్యకాన్. ౫౮
గరళబిల్వకళింగకపిత్థకాన్ నళదమోచకదాడిమధాతకీః,
జలదశాల్మలిపిచ్ఛయుతా న్సమాన్కనకపక్వమఫేనమిదం దృఢం.
కనకపత్త్రరసైః పరిమర్దయే న్మరిచ మానవటీ మధుసంయుతా,
వినిహరేద్గ్రహణీగదముత్కటంజ్వరయుతామయుతాంచవిషూచికాం.
జఠరమాంద్యసశూలవిబంధక ప్రబలగుల్మజశూలసుపాండుతాః,
సరుధిరామసమతీవసముత్కటం గ్రహణికామదవారణసింహకః. ౫౯

తా. శుద్ధిచేసినపాదరసము, ఇంగిలీకము, చిత్రమూలము, అభ్రకభస్మము, పేల్చిన వెలిగారము, జాజికాయ, ఉమ్మెత్తవిత్తులు, అతివస, శొంఠి, పిప్పలి, మిరియాలు, కరక పెంకెలు, కాల్చినబూడిదె, ఓమము, నాభి, బిల్వఫలము, కొడిశపాల, వెలగ, వట్టివేరు, అరటిపిందెలు, దాడిమఫలము, ఆరెపువ్వు, తుంగముస్తలు, బూరుగబంక ఉమ్మెత్తకాయతో, పుటమిడిన అఫేనము వీనినన్నియు సమభాగములుగా నేకముగజేర్చి ఉమ్మెత్తఆకురసముచే మర్దించి మిరియాలంతవటుకములుజేసి, తేనెచేర్చిపుచ్చుకొనిన ఉత్కటమగుగ్రహణి రోగము, జ్వరసహితమగువిషూచిక, జ్వరములేనివిషూచిక, అగ్నిమాంద్యము, శూల, విబంధము, నానావిధములగు ప్రబలగుల్మశూలలు, పాండువు, రక్తస్రావము, ఆమముతో గూడిన అతిసారము వీనిని నశింపజేయును.

## గ్రహణీగజకేసరీరసము

గంధం పారదమభ్రకంచ దరదం లోహంచ జాతీఫలం,
బిల్వం మోచరసం విషం ప్రతివిషం వ్యోషం తథా ధాతకీ.
భృష్టామప్యభయాం కపిత్థజలదౌ దీప్యానలౌ దాడిమం,
టంకం భస్మకళింగకం కనకజం బీజంచ యత్తేత్తుణామ్. ౬౦
హ్యేతత్తుల్య మఫేన మేతదఖిలం సంమర్ద్య సంచూర్ణయే,
ద్ధుత్తూరచ్ఛదజైరసై స్సుమతిమాన్కుర్యాన్మరీచాకృతిమ్. ౬౧
దత్త్వాసా గ్రహణీగదం సరుధిరం సామం సశూలంచిరా,
తీసారం వినిహన్తి జూర్తిసహితాం తీవ్రాం విషూచీమపి. ౬౨
సాధ్యాసాధ్యమపి స్వయం పరిహరేదుక్తానుపానైరయం,
నామ్నాతుగ్రహణీమతం గజమదధ్వంసైకకంఠీరవః. ౬౩

తా. గంధకము, పాదరసము, అభ్రకభస్మము, ఇంగిలీకము, లోహభస్మము, జాజి కాయ, బిల్వఫలము, మోచరసము (బూరుగుబంక), నాభి, అతివస, శొంఠి, పిప్పలి, మిరి యాలు, ఆరెపువ్వు వేయించినకరక్కాయపలుపు, వెలగపండుగుజ్జు తుంగముస్తలు,ఓమము, చిత్రమూలము, దాడింబపట్ట, పేల్చినవెలిగారము, కోడిశపాలచూర్ణము, శుద్ధిచేసిన ఉమ్మెత్తవిత్తులు, గచ్చవేరు వీనినన్నిటిని సమముగచూర్ణించి చూర్ణమునకు సమభాగము అభినిచేర్చి చూర్ణించి ఉమ్మెత్తఆకురసముచేనూరి మిరియపుగింజలంతమాత్రలుజేసి సేవించిన గ్రహణి, అతిసారము, రక్తాతిసారము, బహుకాలమునుండి శూలతోగూడిన ఆమాతిసా రము, జ్వరముతోయుక్తమైన తీవ్రమగువిషూచి వీనినన్నిటిని నివర్తింపజేయును. మరియు అనుపానవిశేషముచే సేవించిన సాధ్యాసాధ్యములగు రోగములన్నియు నివర్తించును. ఇది గ్రహణి యను మదగజము మదమునణచుసింహమువంటిగ్రహణి గజకేసరి రసము.

అన్యచ్చ:—

శుద్ధసూతం విషం గంధం టంకణం లోహభస్మకం,
జాతీఫలం ధాతకీచ మరాటం చిత్రమూలకమ్. ౬౪
జీరకం నాగరం సింధుశ్వేతబీజం సపిప్పలం,
మోచసారం బిల్వమజ్జా ముస్తాచాతివిషా పృథక్. ౬౫
సప్తభాగమఫేనంచ సర్వతుల్యం మృతాభ్రకం,
ధుత్తూరత్వక్కషాయేణ మర్దయేద్యామమాత్రకమ్. ౬౬
బదరీబీజతుల్యం చ ఖాదేద్వహ్నికరం పరం,
అనుపానవిశేషేణ గ్రహణీంచ చిరన్తనామ్. ౬౭
సర్వాజీర్ణం ప్రశమయేదనుపానంతు మాతృకం,
గజకేసరి నామాయం గ్రహణీగదనాశకః. ౬౮

తా. శుద్ధిచేసినరసము, నాభి, గంధకము, వెలిగారము, లోహభస్మము,జాజికాయ ఆరెపువ్వు, మరాటిమొగ్గలు, చిత్రమూలము, జీలకఱ్ఱ, శొంఠి, సైంధవలవణము, మామిడి పిందెలు, పిప్పళ్లు, బూరుగబంక, మారేడుగిజరు తుంగముస్తలు, అతివస, అభిని వీని నన్నియు ౭ భాగములుచేర్చి యిన్నిటికి సమముగ అభ్రకభస్మమునుచేర్చి ఖల్వమునం దునిచి ఉమ్మెత్తకషాయముచే నొకయామము మర్దించి రేగుగింజలంతమాత్రలుచేసి అను పానవిశేషముచే నిచ్చిన చిరకాలముగనుండు గ్రహణీరోగము, తేనె అనుపానమున నిచ్చిన సర్వాజీర్ణములు వీనినినశింపజేయుటయేగాక అగ్నిదీప్తినిగలుగంజేయును. ఇదియె గ్రహణిగజకేసరి యనబడును.

## సువర్ణరసపర్పటీరసము

శుద్ధసూతం పలమితం తుర్యాంశ స్వర్ణసంయుతం,
మర్దయేన్నింబునీరేణ యావదేకత్వమాప్నుయాత్. ౧౯
ప్రక్షాళ్యోష్ణాంబునా పశ్చాత్పలమాత్రే సుగంధకే,
ద్రుతే లోహమయే పాత్రే బాదరానలయోగతః. ౨౦
ప్రక్షిప్య చాలయేల్లోహ్యా మందమందం విలోడ్య చ,
తతః పాకం విదిత్వాతు రంభాపత్రే వినిక్షిపేత్. ౨౧
గోమయస్థే తదుపరి రంభాపత్రేణ యంత్రయేత్,
శీతం తచ్చూర్ణితం గుంజాక్రమవృద్ధ్యా నిషేవయేత్. ౨౨
మాషమాత్రం భవేద్యావత్తతో మాత్రాం న వర్ధయేత్,
సక్షౌద్రేణోషణేనైవ లేహయేద్భిషగుత్తమః. ౨౩
గ్రహణీం హన్తిశోషంచ సువర్ణరసపర్పటీ,
సద్యోబలకరీశుక్రవర్ధనీ వహ్నిదీపనీ. ౨౪
క్షయకాసశ్వాసమేహశూలాతిసారపాండునుత్,

తా. శుద్ధిచేసినపాదరసము ౧ పలము, సువర్ణభస్మము ౧ పలము వీనిని ఖల్వమునం దునిచి వేపపట్టరసముచే రెండు నేకముగ కలియువరకు మర్దించి ఉష్ణోదకముచే కడిగి ఒక పలముగంధకమును లోహపాత్రయందునిచి రేగుకట్టెలనిప్పుయందుబెట్టి అందు పైజెప్పిన రసకల్కమునువైచి లోహదండముచే మెల్లగ కలియబెట్టుచువండి పక్వమైన పిదప గోమ యముపై అరటియాకువైచి అందుపై ఔషధము నునిచి దానిపై అరటిఆకువైచి మూసి చల్లారినపిదప చూర్ణించి గుంజామాత్రము మొదలు క్రమముగ ౭ గుంజములవరకు శొంఠి, పిప్పలి, మిరియాలచూర్ణము తేనెకలిపి ఈఅనుపానముతో సేవించిన గ్రహణి, శోష, క్షయ, కాస, ఉబ్బసము, మేహము, శూల, అతిసారము, పాండువు వీనిని నశింపజేయుటయే గాక బలము, అగ్నిదీప్తి, శుక్రవృద్ధి వీనిని గలుగంజేయును.

## అగ్నిసూనురసము

భాగోదగ్ధకపర్దకస్యచ తథా శంఖస్యభాగద్వయమ్. ౨౫
భాగో గంధకసూతయోర్మిళితయోః పిష్ట్వా మరీచస్యచ,
భాగానాం త్రితయం నియోజ్య సకలం నైంబేరసేమర్దితమ్. ౨౬
నామ్నావహ్నిసుతోరసోయమచిరాన్మాంద్యం జయేద్దారుణం,
క్షుప్తేన ఖండైస్సహభక్షితోసౌ క్షీణాన్నరానాశుసమీకరోతి.

సమాగధీచూర్ణఘృతేన లీఢో నరః ప్రముంచేద్గ్రహణీవికారాన్,
శోషజ్వరారోచకశూలగుల్మాన్ పాండూదరార్శోగ్రహణీవికారాన్. ౭౮
తక్రానుపానో జయతి ప్రమేహాన్యుక్త్యా ప్రయుక్తోగ్నిసుతో రసేంద్రః,

తా. గవ్వలభస్మము ౧ భాగము, శంఖభస్మము ౨ భాగములు, గంధకము పాదరసము రెండుచేర్చి ౧ భాగము, మిరియాలు 3 భాగములు వీనినన్నియు ఖల్వమునం దునిచి వేపపట్టరసముచే నూరిన ఔషధము సిద్ధమగును. దీనిని నెయ్యి ఖండచక్కెర ఈఅనుపానముతో పుచ్చుకొనిన చిరకాలముగనుండు అగ్నిమాంద్యము వలని క్షీణతను నశింపజేయును. మరియు, పిప్పలీచూర్ణము నెయ్యిచేర్చి పుచ్చుకొనిన గ్రహణీవికారములు మజ్జిగఅనుపానముతో పుచ్చుకొనిన క్షయ, జ్వరము, అరుచి, శూల, గుల్మము, పాండువు, ఉదరము, అర్శస్సు, గ్రహణివికారములు, మేహము వీనిని నివర్తింపజేయును. ఇదియ అగ్నిసూనురస మనంబడును.

## సూతరాజరసము

రసగంధాభ్రకాణాంచ భాగానేకద్వికాష్టకాన్. ౭౯
సంచూర్ణ్య సర్వరోగేషు యుంజ్యాద్వల్లచతుష్టయం,
గ్రహణీక్షయగుల్మార్శో మేహధాతు గతజ్వరాన్, ౮౦
నిహంతి సూతరాజోయం మండలం తు నిషేవణాత్,

తా. రసము ౧ భాగము, గంధకము ౨ భాగములు, అభ్రకభస్మము ౮ భాగములు వీనిని చూర్ణించి నాలుగువల్లముల ప్రమాణము ४० దినములు పుచ్చుకొనిన సర్వరోగములు, గ్రహణి, క్షయ, గుల్మము, అర్శస్సు, మేహము, ధాతుగతజ్వరము వీనిని నివర్తింపజేయును.

## పూర్ణచంద్రరసేంద్రరసము

సూతం గంధం చాశ్వగంధా గుడూచీ యష్టిర్తోయైర్మర్దయే దేకఘస్రమ్.
క్షుద్రంశంఖంవహ్నిక్రికంలోహకిట్టంభస్మీభూతంసూతతుల్యంతుదద్యాత్,
భూకూష్మాండైస్త్రావతాసంవిమర్ద్య గోళం కృత్వా భూధరేతం పుటేచ్చ.
చూర్ణం కృత్వా నాగవల్లీ రసంతు దత్వా చైతన్మర్దయే దేకయామం,
మత్వాజ్యాభ్యాంపూర్ణచంద్రోరసేంద్రఃపుష్టింవీర్యందీపనంచైవకుర్యాత్
ప్రాయోయోజ్యఃపిత్తరోగే గ్రహణ్యామర్శోరోగే పిత్తజేశోఫయుక్తం,
స్త్రీణాంతాపేశాల్మలీనీరయుక్తంయోజ్యంచాజ్యంవాశతావ్యావిపక్వమ్.

తా. రసము, గంధకము వీనిని పెన్నేరుగడ్డ తిప్పతీగ యష్టిమధుకము వీనికషాయముచే ఒకదినము మర్దించి పిదప గవ్వభస్మము, మౌక్తికభస్మము, మండూరము వీనిని ప్రత్యేకము పాదరసమునకు సమముగఁజేర్చి ఖల్వమునందునిచి * భూకూష్మాండరసముచే నొకదివసము మర్దించి గోళముచేసి భూధరయంత్రమునందు వండి సాంగశీతలమునదీసి చూర్ణించి తమలపాకురసముచే నొకయామము మర్దించి మాత్రలుచేసి కరాటమునందునిచి తేనె నెయ్యి వీనితోసేవించిన పుష్టివీర్యము, అగ్నిదీప్తి వీనిని కలుగంజేయును. మరియు దీనిని మజ్జిగతో పుచ్చుకొనిన పిత్తరోగము, పిత్తసంగ్రహణి, పిత్తజమూలవ్యాధి, బూరుగపట్టరసముచే పుచ్చుకొనిన స్త్రీలయొక్క సంతాపము (రక్తప్రదరము) నశించును. ఈ వ్యాధులయందు శతాహ్వాఘృతము లేక శతావరిఘృతమునైనను పుచ్చుకొనవలయును.

## చిత్రాంబరరసము

శుద్ధసూతం మృతం చాభ్రం గంధకం మర్దయేత్సమం,
లోహపాత్రే ఘృతాభ్యక్తే క్షణం మృద్వగ్నినా పచేత్. ౮౪
చాలయేల్లోహదండేన హ్యావర్తార్య చ భావయేత్,
త్రిదినం జీరకక్వాథైర్మాషమేకం తు భక్షయేత్. ౮౫
గ్రహణీ శాన్తిమాయాతి సర్వోపద్రవసంయుతా,
రసశ్చిత్రాంబరోనామ గ్రహణీగ్రహహృన్మతః. ౮౬
శమయేదనుపానేన హ్యామశూలం ప్రవాహికాం,

తా. శుద్ధిజేసినరసము, అభ్రకభస్మము, గంధకము వీనిని సమముగ మర్దించి లోహపాత్రయందునిచి నెయ్యివైచి మృద్వగ్నిచే ఇనపకఱ్ఱతో కలియబెట్టుచు వండి సాంగశీతలమున దించి పిదప 3 దినములు జీలకఱ్ఱ కషాయముచే భావనచేసి మాషమాత్రము భక్షించిన సర్వోపద్రవములతో గూడిన గ్రహణి, అనుపానయుక్తముగ భక్షించిన ఆమశూల, ప్రవాహిక వీనిని నివర్తింపంజేయును.

## అగస్త్యసూతరాజరసము

రసబలిదరదానై్వ తుల్యభాగేన యుక్త్వా. ౮౭
ద్విగుణితమహిఫేనమ్ స్వర్ణబీజంచ తుల్యం,
మృదుసువిహితచూర్ణం భావయేద్భృంగనీరైః. ౮౮
గ్రహణి జలధిశోషే సూతరాజోహ్యగస్త్యః.

---

* నేలగుమ్మడి యని తాత్పర్యము. ఇది తెలుగుపదమును సంస్కృతములోనికి [illegible] కనబడుచున్నది.

త్రికటుకమధుయుక్త స్సర్వవాన్తించ శూలం
కఫపవనవికారం వహ్నిమాంద్యంచ నిద్రాం,
ఘృతమరిచయుతోయం గుంజమాత్రః ప్రవాహాం
హరతి షడతిసారాన్ జీరజాజీఫలాభ్యామ్. ౯౦

తా. పాదరసము ౧ భాగము, గంధకము ౧ భాగము, ఇంగిలీకము ౧ భాగము ఇవి సమభాగములుగ చేర్చి అహిఫేనము ఉమ్మెత్తవిత్తులు, ఇవి ప్రత్యేకము రెండేశిభాగములు వీనిని చూర్ణించి గుంటగలగరాకురసముచే భావనజేసిన సిద్ధమగును. దీనిని శొంఠి, పిప్పలి మిరియాలు వీనిని చూర్ణించి తేనెచేర్చి యీ అనుపానమున పుచ్చుకొనిన వాంతి, శూల, కఫము, వాతవికారము, అగ్నిమాంద్యము, అతినిద్ర వీనిని నివర్తింపజేయును. మరియు, మిరియాలచూర్ణమున నెయ్యిచేర్చి యీ అనుపానమునందు ౧ గుంజాప్రమాణము పుచ్చుకొనిన ప్రవాహికను నివర్తింపజేయును. మరియు జీలకఱ్ఱ, జాజికాయ వీనిని చూర్ణించి యీ అనుపానమున ౧ గుంజాప్రమాణము పుచ్చుకొనిన షడ్విధాతిసారములను నశింపజేయును, ఇదియ గ్రహణి యనుసముద్రమును శోషింపజేయుటయందు అగస్త్యమహామునీశ్వరునింబోలు రసరాజము.

## కనకసుందరరసము

హింగుళం మరిచం గంధం పిప్పలీ టంకణం విషం,
కనకస్యచ బీజాని సమాంశం విజయాద్రవైః. ౯౧
మర్దయేద్యామమాత్రంతు చణమాత్రావటీకృతా,
భక్షణాద్గ్రహణీం హన్తి రసః కనకసుందరః. ౯౨
అగ్నిమాంద్యం జ్వరం తీవ్రమతిసారంచ నాశయేత్,
దధ్యన్నం దాపయేత్పథ్యం తథా తక్రోదనం చరేత్. ౯౩

తా. ఇంగిలీకము, మిరియములు, గంధకము, పిప్పళ్ళు. వెలిగారము, నాభి వీనిని సమముగ జేర్చి వీనికన్నిటికి సమముగ ఉమ్మెత్తవిత్తులుచేర్చి గంజాయిఆకుకషాయమున ౧ యామము మర్ధించి శెనగలంతమాత్రలుజేసి భక్షించిన గ్రహణి, అగ్నిమాంద్యము, జ్వరము తీవ్రమగు అతిసారము వీనిని నశింపజేయును. పథ్యము పెరుగన్నము, మజ్జిగ అన్నము నివ్వవలయును.

## క్షారతామ్రరసము

శంఖక్షారార్క భూతీచ వరాళం లోహభస్మకం,
అయోమలం యవక్షారం టంకణక్షారమేవచ. ౯౪

త్రికటుం సైంధవం తుల్యం భృంగతోయేన మర్దయేత్,
ఆటరూషరసైర్మర్ద్య మార్ద్రికస్వరసేన చ. ౯౭
చణమాత్రాం వటీం కుర్యాద్రసోయం క్షారతామ్రకః,
శ్వాసే కాసే ప్రతిశ్యాయే పురాణజ్వరపీడితే. ౯౮
మందాగ్నౌ గ్రహణీదోషే త్వనుపానం యథోచితం,
సేవయేత్సప్తరాత్రేణ నాశయేన్నాత్రసంశయః,
చిరకాలానుబంధేచ సేవయే న్మండలావధి,
తత్తద్వ్యాధిహితం పథ్యం నియమేన సమాచరేత్.

తా. శంఖభస్మము, జిల్లేడుక్షారము, తామ్రభస్మము, గవ్వలభస్మము, లోహభస్మము, మండూరము, యవక్షారము, వెలిగారము, శొంఠి, పిప్పలి, మిరియములు, సైంధవలవణము ఇవి యన్నియు సమభాగములుగ ఖల్వమునందునిచి గుంటగలగరాకురసము, అడ్డసరపాకురసము, అల్లపురసము వీనిచే ప్రత్యేకముగ మర్దించి శెనగలంతమాత్రజేసి కరాటమునందునిచి, యథోచితానుపానయుక్తముగ ౭ దినములు భక్షించిన శ్వాస, కాస, ప్రతిశ్యాయము, పురాణజ్వరము, అగ్నిమాంద్యము, గ్రహణీదోషము వీనిని నశింపజేయును. చిరకాలము నుంచియుండినయెడల ౪౦ దినములు భక్షించవలయును. ఆయారోగమునకు తగుపాటి పథ్యమిడవలయును.

## సంగ్రహణులకు నాగరాదిచూర్ణము

నాగరాతివిషా ముస్తా ధాతకీచ రసాంజనం,
వత్సకత్వక్ఫలం బిల్వం పాఠాతిక్తకరోహిణీ. ౯౯
పిబేత్సమాంశకం చూర్ణం సక్షౌద్రం తండులాంబునా,
పిత్తజే గ్రహణీదోషే రక్తం యచ్చోపవేశ్యతే. ౧౦౦
అర్శాంసి హృద్గుహ్యశూలం జయేచ్చైవ ప్రవాహికాం,
నాగరాద్యమిదం చూర్ణం కృష్ణాత్రేయేణ భాషితమ్. ౧౦౧

తా. శొంఠి, అతివస, తుంగముస్తలు, ఆరెపువ్వు, రసాంజనము, కొడిశపాలపట్ట, కొడిశపాలవిత్తులు, మారేడు, అగళ్ళశొంఠి, కటుకరోహిణి ఇవియన్నియు సమభాగములుగ చూర్ణించి బియ్యపుకడుగులోవైచి తేనెచేర్చి పుచ్చుకొనిన పిత్తసంగ్రహణి రక్తసంగ్రహణి, అర్శస్సు, హృదయశూల, గుహ్యశూల, ప్రవాహిక ఇవియన్నియు నశించును. ఇదియ కృష్ణాత్రేయులచే వచింపబడిన నాగరాదిచూర్ణమనంబడును.

పిత్తసంగ్రహణికి యవాన్యాదిచూర్ణము

యవానీ పిప్పలీమూలం చాతుర్జాతకనాగరే,
ధాతకీ తింత్రిణీకృష్ణా వాలుకం చైకభాగకం. ౧౦౨
సితాషడ్భాగసంయుక్తం సర్వం చూర్ణం ప్రకల్పయేత్,
ఏకం కర్షం భక్షయిత్వా హ్యజాక్షీరం పిబేదను, ౧౦౩
నాశయేద్గ్రహణీరోగం పిత్తోత్థం సప్రవాహికమ్,

తా. ఓమము, మోడి, లంగపట్ట, లవంగపత్రి, నాగకేసరములు, ఏలకులు, శొంఠి, ఆరెపువ్వు, చింతబెరడు, పిప్పళ్లు, కురువేరు ఇవియన్నియు ప్రత్యేకము ౧ భాగమువంతున చేర్చి చూర్ణించి, ౬ భాగములు శర్కరచేర్చి నిత్యము ౧ కర్షమువంతున పుచ్చుకొని మేకపాలు పానముచేసిన పిత్తసంగ్రహణి ప్రవాహిక ఇవియన్నియు నశించును.

రసాంజనాదిచూర్ణము

రసాంజనం ప్రతివిషావత్సకస్య ఫలత్వచౌ. ౧౦౪
నాగరం ధాతకీచైతత్సక్షౌద్రం తండులాంబునా,
పిత్తగ్రహణిదోషార్శో రక్తపిత్తాతిసారనుత్. ౧౦౫

తా. రసాంజనము, అతివస, కొడిశపాలవిత్తులు, కొడిశపాలపట్ట, శొంఠి, ఆరెపువ్వు వీనినన్నిటిని సమభాగములుగ చూర్ణించి బియ్యపుకడుగులోచేర్చి తేనెవైచి పుచ్చుకొన్న పిత్తసంగ్రహణి, అర్శస్సు, రక్తపిత్తము పిత్తాతిసారము ఇవియన్నియు నశించును.

శ్లేష్మగ్రహణికి శఠ్యాదిచూర్ణము

శఠీవ్యోషాభయాక్షారౌ గ్రంథికం బీజపూరకం,
లవణామ్లాంబునా పేయం శ్లైష్మికే గ్రహణీగదే.

తా. కచ్చూరములు, శొంఠి, పిప్పలి, మిరియాలు, కరకపిందెలు, యవక్షారము, సజ్జక్షారము, మోడి, మాదీఫలము వీనిని చూర్ణించి నిమ్మపండ్లరసములో వైచి, సైంధవలవణముచేర్చి పుచ్చుకొనిన శ్లేష్మగ్రహణి నివర్తించును.

రాస్నాదిచూర్ణము

రాస్నాపథ్యాశఠీవ్యోషం ద్వౌ క్షారౌ లవణానిచ,
గ్రంథికం మాతులుంగం చ సమమేకత్ర చూర్ణయేత్ ౧౦౬
పిబేదుష్ణేన తోయేన శ్లైష్మికే గ్రహణీగదే,

తా. సన్నరాస్న, కరక, కచ్చూరములు, శొంఠి, మిరియములు, పిప్పళ్లు, యవక్షారము, సజ్జక్షారము, సైంధవలవణము, సూరత్తునల్లవుప్పు, (సౌవర్చలవణము) బిడాల

పణము, మోడి, మాదీఫలము ఇవియన్నియు సమముగ చూర్ణించి వేడినీళ్లతో సేవించిన కఫసంగ్రహణి నశించును.

శ్లేష్మవాతగ్రహణికి కచూరాదిచూర్ణము

కచ్చూరం పంచలవణం రాస్నాం త్ర్యూషణాభయే. ౧౦౮
సర్జక్షారం యవక్షారం మాతులుంగం సమం సమం,
చూర్ణము ష్ణాంబునా పేయం బలవర్ణాగ్నివర్ధనం. ౧౦౯
శ్లైష్మికం గ్రహణీదోషం సవాతంచ వినాశయేత్,

తా. కచ్చూరములు, పంచలవణములు, సన్నరాస్న, శొంఠి, పిప్పలి, మిరియాలు, కరక, సజ్జక్షారము, యవక్షారము, మాదీఫలము ఇవియన్నియు సమభాగములుగ చూర్ణించి వేడినీళ్లతో పుచ్చుకొనిన శ్లేష్మవాతసంగ్రహణిని నశింపజేసి బలము, వర్ణము, అగ్నిదీప్తి వీనిని గలుగంజేయును.

భూనింబాదిచూర్ణము

భూనింబకౌటజ కటుత్రికముస్తతిక్తాః
కర్షాంశకాశ్చ శిఖిమూల మపి ద్వికర్షం. ౧౧౦
*త్వక్కౌటజీం పలచతుష్కమితాం గుడాంభః
పీతం నృణా మిహహరేద్గ్రహణీవికారాన్.

తా. నీమనేలవేము, కొడిశపాలవిత్తులు, శొంఠి, మిరియాలు, పిప్పళ్లు, తుంగముస్తలు, కటుకరోహిణి ఇవియన్నియు ప్రత్యేకము ౧ కర్షముయెత్తు, చిత్రమూలము ౨ కర్షములు, కొడిశపాలపట్ట ౪ పలములు ఇవినియన్నియు చూర్ణించి, గుడోదకముతో సేవించిన సంగ్రహణీజనిత వికారములు నశించును.

వ్యోషాదిచూర్ణము

వ్యోషం దీప్యాజమోదేక్రిమిరిపుదహనౌ రామఠంచాశ్వగంధా.
సింధూత్థం జీరకౌ ద్వౌరుచకబదరికాధాన్యకం తుల్యభాగం,
భంగీచూర్ణం లవంగం ఘృతమధుసహితం శాణమాత్రంచదద్యాత్.
దీప్తిం పుష్టించ కాంతిం బలమపికురుతే నాశయేత్సంగ్రహాఖ్యాం,

తా. శొంఠి, మిరియములు, పిప్పళ్లు, కురాసాని, ఓమము, అజామోదము, వాయువిళంగములు, చిత్రమూలము, ఇంగువ, పెన్నేరుగడ్డ, సైంధవలవణము, జీలకఱ్ఱ, నల్లజీలకఱ్ఱ, సౌవర్చలవణము, నల్లవుప్పు, రేగుపట్ట, ధనియాలు, బంగిఆకుచూర్ణము, లవంగములు ఇవియన్నియు

* త్వక్గ్రాహాకౌటజీ అని యెట్లో సాధుత్వమును కల్పింపవలెను.

సమముగ చూర్ణించి, కాలుతులమునెత్తు నెయ్యి, తేనెచేర్చి సేవించిన అగ్నిదీప్తి, పుష్టి, కాంతి, బలము వీనినికలుగఁజేసి సంగ్రహణిని నశింపఁజేయును.

## తాళీసాదిచూర్ణము

తాలీసం వచయోషణోషణనిశాబిల్వాజమోదాశ్శఠీ,
చాతుర్జాతలవంగధాతకి విషాజాతీఫలం దీప్యకం. ౧౧౩
పాఠా మోచరసామ్రపంచలవణా జాజీద్వయం వేల్లకం,
వృక్షామ్లామ్లవరాపలాశతరుజం మాంస్యద్బుదేవాలకమ్,
ఐంద్రీబ్రహ్మసువర్చలాదృఢపదాకుష్ఠం సమస్తైస్సమా,
వాటీసర్వసమాభయాఖిలసమామత్స్యండికావాసితా. ౧౧౪
చూర్ణోయం గ్రహణీ క్షయాధికసనశ్వాసారుచి ప్లీహహృ
ద్దుర్నామాతి సృతిజ్వరార్తి పవనస్థౌల్యప్రమేహప్రణుత్,
తీవ్రాపస్మృతి పాండుగుల్మజఠర శ్లేష్మోత్థపిత్తోద్భవా
న్స్వాదాధ్మానవిషూచికార్తిమఖిలం మాసార్థ సంసేవనాత్. ౧౧౫
తాళీసాదిరయం ప్రసిద్ధగుణకశ్చూర్ణస్సుసిద్ధోమహా
బాలానాంచ విశేషతో హితకరః సుస్పష్టవాణీప్రదః,
మాంద్యధ్వంసవిధాయకో విజయతే సర్వామయధ్వంసకః
పుష్ట్యాయుర్బలకాంతి ధీస్మృతి మహామేధావిలాసప్రదః. ౧౧౬

తా. తాళీసపత్రి, వస, శొంఠి, మిరియములు, పిప్పళ్లు, మోడి, చిత్రమూలము, చవ్యము, పసపు, మారేడుఫలము, అజామోదకము, కచ్చూరములు, *చాతుర్జాతకములు, లవంగములు, ఆరెపువ్వు, అతివస, జాజికాయ, ఓమము, అగళుశొంఠి, బూరుగబంక, మామిడిపిందెలు †పంచలవణములు, తెల్లజిలకఱ్ఱ, నల్లజిలకఱ్ఱ, వాయువిళంగములు, అమ్లవేతసము, చింతబెరడు, త్రిఫలములు, మోదుగకాయ,జటామాంసి, తంగేడు, కురువేరు, పెద్దపాపర, బ్రాహ్మి, పద్మకము. కోష్ఠము ఇవియన్నియు సమభాగములు వీనికన్నిటికి సమము పేరాముట్టి వీనికన్నిటికిసమము కరకకాయ ఇవియన్నియు చూర్ణించి, చూర్ణమునకు సమము ఖండశర్కరగాని చక్కెరగాని చేర్చి పుచ్చుకొనిన సంగ్రహణి, క్షయ, గొప్పదగ్గు, ఉబ్బసము, అరుచి, ప్లీహము, మూలవ్యాధి, అతిసారము, జ్వరము, వాయువు, స్థూలత, ప్రమేహము, పెద్ద అపస్మారము, పాండువు, గుల్మము, ఉదరము, కఫజవ్యాధి

* దాల్చినిచెక్క, ఏలకులు, ఆకుపత్రి, నాగకేసరములు ఇది చాతుర్జాతకములు.

† సైంధవ, సౌవర్చల, కాచ, బిడ, సాముద్రలవణములు.

పిత్తజవ్యాధి, ఉన్మాదము, కడుపుబ్బుట, విషూచి వీనిని నశింపజేయును. ఈతాళీసాదిచూర్ణము ప్రశస్తమైనగుణములుగలది. మరియు బాలులకు మిసుల సుప యుక్తముగను వాక్కు యిచ్చునదిగను నుండుటయేగాక అగ్నిమాంద్యాది సమస్తరోగము లను నశింపజేసి పుష్టి, ఆయుష్యము, బలము, కాంతి, బుద్ధి, స్మృతి, ధారణ, వీనిని గలుగంజేయును.

## లాహీచూర్ణము

కర్షం గంధకముర్ధపారదయుతం కుర్యాచ్ఛుభాంకజ్జలీ
మక్షం త్ర్యూషణకంచ పంచలవణం సార్ధంచ కర్షం పృథక్,
భ్రష్టం హింగుచ జీరకద్వయయుతం సర్వార్ధభంగాయుతం
ఖాదేట్టంకమితం గ్రహణ్యురుగదీ తక్రస్య బిల్వేనచ. ౧౧౭

తా. గంధకము ౧ కర్షము, పాదరసము, ½ కర్షము వీనినికజ్జలిజేసి, శొంఠి, మిరియాలు, పిప్పళ్లు ఇవి ప్రత్యేకము ౧ అక్షము, పంచలవణములు, ప్రత్యేకముగ ౧½ కర్షము పేల్చినఇంగువ, జీలకఱ్ఱ, నల్లజీలకఱ్ఱ ఇవి ప్రత్యేకము ౧ కర్షము వీనికన్నిటికి సగభాగము బంగిఆకు వీనినన్నియు చూర్ణించి ౧ తులముచూర్ణమును ౪ తులములమజ్జి గతో సేవించిన సంగ్రహణి మానును.

## సన్నిపాతసంగ్రహణికి ముస్తాదిచూర్ణము

ముస్తకాతివిషేబిల్వం కుటజం సూక్ష్మచూర్ణితం,
మధునాచ సమాలీఢం గ్రహణీం సర్వజాం హరేత్. ౧౧౮

తా. తుంగముస్తలు, అతివస, మారేడుఫలము, కొడిశపాలవిత్తులు వీనిని సూక్ష్మముగ చూర్ణించి తేనెతో సేవించిన సన్నిపాతసంగ్రహణి నశించును.

## లవంగాదిచూర్ణము

లవంగకం కోలముశీరచందనే నతఞ్చనీలోత్పలకృష్ణజీరకే,
ఏలా సకృష్ణాగరుభృంగకేసరాకణాస విశ్వానలదం సహాంబునా.
తుగాచ జాతీఫలచంద్రసంజ్ఞకే సమైరమీభిస్సహసూక్ష్మచూర్ణితం,
సురోచనం తర్పణమగ్నిదీపనం బలప్రదం వృష్యతమంత్రిదోషనుత్.
గుదాంకురాన్బద్ధమలం గలగ్రహం సకాసహిక్కారుచియక్ష్మపీనసం,
గ్రహణ్యతీసారమథాసృజక్షయం ప్రమేహగుల్మాంశ్చనిహంతిసత్వరం.

తా. లవంగములు, తక్కోలములు, వట్టివేరు, చందనము, గ్రంధితగరము, నల్ల కలువ, నల్లజీలకఱ్ఱ, ఏలకులు, కృష్ణాగరు, గుంటగలిజేరు, నాగకేసరము, పిప్పళ్లు, శొంఠి,

జటామాంసి, నల్లవట్టివేరు, కురువేరు, వెదురుప్పు, జాజికాయ, పచ్చకర్పూరము వీని నన్నియు సమభాగములుగ చూర్ణించి సేవించిన నోటికిరుచి, తృప్తి, అగ్నిదీప్తి, బలము, వీర్యపుష్టి వీనినిగలుగంజేయును. మరియు త్రిదోషములు, అర్శస్సు, మలబద్ధము, గళగ్రహము, దగ్గు, ఎక్కిళ్లు, అరుచి, క్షయ, పీనసము సంగ్రహణి, అతిసారము, రక్తక్షయము, ప్రమేహము, గుల్మము వీనినన్నిటిని నశింపజేయును.

## పాఠాదిచూర్ణము

పాఠావిషాకుటజచర్మఫలాబ్దతిక్తా
శుంఠీరసాంజనసధాతకిబిల్వచూర్ణం,
సక్షౌద్రతండులజలం గ్రహణీప్రవాహే
రక్తప్రవాహగుదరుగ్గుదజేషు దద్యాత్. ౧౨౨

తా. అగతిశొంఠి, అతివస, కొడిశపాలవిత్తులు, కొడిశపాలపట్ట, తుంగముస్తలు, కటుకరోహిణి, ఆరెపువ్వు, రసాంజనము, శొంఠి, బిల్వఫలము వీనినన్నియు చూర్ణించి బియ్యపుకడుగుయందువైచి తేనెచేర్చి పుచ్చుకొనిన సంగ్రహణి, ప్రవాహిక, రక్తాతిసారము, గుదరోగము, మూలవ్యాధి ఇవన్నియు నశించును.

## శుంఠీఘృతము

ఘృతం నాగరకల్కేన సిద్ధం వాతానులోమనం,
గ్రహణీ పాండురోగఘ్నం ప్లీహకాసజ్వరాపహం, ౧౨౩

తా. శొంఠికల్కముతో ఘృతపాకవిధి ననుసరించి సిద్ధముచేయబడినఘృతము, గ్రహణి, పాండురోగము, ప్లీహ, కాస, జ్వరము ఇవియన్నియు నశించును. మఱియు వాతము ననులోమస్థితికి దెచ్చును.

## పంచమూలఘృతము

పంచమూలాభయవ్యోష పిప్పలీమూలసైంధవైః,
రాస్నా క్షారద్వయాజాజీ విడంగ సటిభిర్ఘృతం, ౧౨౪
కల్కైశ్చ మాతులుంగస్య స్వరసేనార్ద్రకస్యచ,
శుష్కమూలకకోలాంబుచుక్రికాదాడిమాంబుభిః. ౧౨౫
తక్రమస్తు *సురామండ సౌవీరకతుషోదకైః,
కాంజికేనచ తత్పక్వా పీతమగ్నికరం పరం. ౧౨౬
శూలగుల్మోదరానాహకార్శ్యానిలగదాపహమ్,

---

* సురాసౌవీరకతుషోదక కాంజికములయొక్క వివరము పరిభాషవలన దెలియవలెను

తా. బృహత్ పంచమూలములు, వట్టివేరు, శొంఠి, మిరియములు, పిప్పళ్లు, పిప్పలి మూలము, సైంధవలవణము, సన్నరాష్ట్ర, సజ్జక్షారము, యవక్షారము, జీలకఱ్ఱ, వాయు విళంగము, కచోరములు వీనినన్నియు వైచి కల్కముచేసి ఘృతము సిద్ధపరచి మాదీఫల రసము, అల్లపురసము, యెండినముల్లంగియొక్క కషాయము యెండినరేగుపండు కషాయము, చుక్కకూర రసము, దాళింబపండురసము, మజ్జిగ, పెరుగుమీది తేట, సురయొక్క తేట, సౌవీరకము, తుషోదకము, కాంజికము వీనిని ప్రత్యేకముగ నాలుగురెట్లు చేర్చి ఘృత పాకముగా సిద్ధపరచి సేవించిన శూల, గుల్మము, ఉదరము, ఆనాహము, కృశత, వాత రోగము వీనిని నశింపజేయుటయేగాక అగ్నిపుష్టిని గలుగంజేయును.

## పిత్తగ్రహణికి చందనాదిఘృతము

చందనం పద్మకోశీరపాఠామూర్వాకటుత్రయం. ౧౨౭
షడ్గ్రంథాశారిబాస్ఫోటాసప్తపర్ణీ పరూషకం,
పటోలోదుంబరాశ్వత్థ వటప్లక్షకబిల్వకం. ౧౨౮
కటుకారోహిణీముస్తంనింబంచ ద్విపలాంశకం,
ద్రోణేంభసి క్షిపేత్పాదశేషే ప్రస్థం ఘృతం పచేత్. ౧౨౯
కిరాత తిక్తేంద్రయవవరీమాగధికోత్పలైః,
కల్కైరక్షసమైః పేయం తత్పిత్తగ్రహణీగదే. ౧౩౦

తా. శ్రీగంధము, పద్మకము, వట్టివేరు, విషబొద్ది, చాగ, శొంఠి, పిప్పలి, మిరియములు,నల్లవస, గూడపాల, విష్ణుక్రాంతము, యేడాకులఅరటిగడ్డ, చిట్టీత, చేదుపొట్ల మేడిచెక్క, రావిచెక్క, మఱ్ఱిచెక్క, జువ్విచెక్క, మారేడుపండు, కటుకరోహిణి, తుంగముస్తలు, వేప యివిప్రత్యేకముగ రెండుపలములు, ద్రోణప్రమాణము నీళ్లయందునిచి నాలుగవపాలు మిగులునటుల కాచి ఒకప్రస్థము నెయ్యివైచి అందు నేలవేము, కొడిశపాల, పెద్దపిల్లపీచర, పిప్పలి, కలువ వీనిని ప్రత్యేకముగ ఒకతులముచేర్చి కల్కము జేసి చేర్చి ఘృతపక్వముగ కాచి పుచ్చుకొనిన పిత్తగ్రహణి మానును.

## బిల్వాదిఘృతము

బిల్వాగ్ని చవ్యార్ద్రకశృంగబేరక్వాథేన కల్కేనచ సిద్ధమాజ్యం,
సచ్ఛాగదుగ్ధం గ్రహణీగదోత్థం శోథాగ్నిసాదారుచినుత్పరం తత్.

తా. మారేడుపండు, చిత్రమూలము, చవ్యము, అల్లము, శొంఠి వీనినినన్నియు సమభాగములుగవైచి కషాయముకాచి వీనినే సమము గకల్కముచేసి. నెయ్యి, మేకపాలు వీనినన్నియు నేకముగచేర్చి ఘృతపక్వముగవండి పుచ్చుకొనిన సంగ్రహణి, శోఫ, అగ్ని మాంద్యము, అరుచి వీనిని నశింపజేయును.

## చాంగేరీఘృతము

పాఠాం గోక్షురకం శుంఠీం పిప్పలీం చూర్ణయేత్సమం,
సర్వేషాం షోడశగుణైస్తోయైః క్వాథం ప్రకారయేత్. ౧౩౨
పాదశేషం వస్త్రపూతమాదాయైతత్సమం ఘృతం,
ఘృతేన తుల్యం చాంగేరీం త్రయాణాం త్రిగుణం దధి. ౧౩౩
గండారీ పిప్పలీమూలం త్ర్యూషణం చవ్యచిత్రకే,
ప్రత్యేకం ద్విపలోన్మానం క్షిప్త్వా సర్వం విమూర్ఛయేత్. ౧౩౪
మృద్వగ్నినా ఘృతం యావచ్ఛిష్యేత్తదవతారయేత్,
భోజయేద్భోజనే పానే గ్రహణ్యామతిసారకే. ౧౩౫
అగ్నిసందీపనం రుచ్యం చాంగేరీఘృతముత్తమం,

తా. విషబొద్ది, పల్లేరు, శొంఠి, పిప్పలి వీనిని సమభాగములుగ చూర్ణించి చూర్ణమునకు పదహారుభాగముల నీళ్లువైచి నాలవభాగము మిగులునటుల కషాయముకాచి పడియగట్టి కషాయమునకు సమముగ ఆవునెయ్యి, నెయ్యికిసమము పులిచింతరసము, యీమూటికి మూడింతలుపెరుగు, తీగగరిక, పిప్పలిమూలము, శొంఠి, పిప్పలి, మిరియాలు, చవ్యము, చిత్రమూలము వీనినన్నిటిని ప్రత్యేకమురెండుపలములవంతున చూర్ణించి వీనినన్నియు నేకముగ జేర్చి మందాగ్నిచే ఘృతపక్వముగ కాచి సేవించుటయేగాక అన్నముతోచేర్చి భుజించిన, గ్రహణి, అతిసారము వీనిని నశింపజేసి అగ్నిదీప్తి రుచి వీనిని గలుగజేయును.

## మరిచాదిఘృతము

మరిచం పిప్పలీమూలం నాగరం పిప్పలీ తథా. ౧౩౬
భల్లాతకం యవానీచ విడంగం హస్తిపిప్పలీ,
హింగు సౌవర్చలం చైవ బిడం సైంధవకం తథా. ౧౩౭
సాముద్రంచ యవక్షారం చిత్రమూలం వచా తథా,
ఏతైరర్ధపలై రాజ్యం ప్రస్థభాగం విపాచయేత్. ౧౩౮
దశమూలకషాయేణ పయసా చోదకేనచ,
గ్రహణీదోషవిధ్వంసి గర్భాదీర్ణవినాశనమ్. ౧౩౯
విష్టంభమామం దౌర్బల్యం ప్లీహానాహౌ ప్రకర్షతి,

తా. మిరియాలు, మోడి, శొంఠి, పిప్పలి, నల్లజీడిగింజలు, ఓమము, వాయువిడంగములు, గజపిప్పలి, యింగువ, సౌవర్చలవణము,బిడాలవణము, సైంధవలవణము, సాముద్రల

ఏలకులు, నాగకేసరము, చిత్రమూలము,వస వీనిని ప్రత్యేకము అరపలముచొప్పున చూర్ణించి నెయ్యి ఒక ప్రస్థము, పాలు ౪ ప్రస్థములు, దశమూలముల కషాయము ౪ ప్రస్థములు, ఉదకము ౪ ప్రస్థములు వీనినన్నియుజేర్చి ఘృతపక్వముగవండి సేవించిన గ్రహణి, గర్భాజీర్ణము, విష్టంభాజీర్ణము, ఆమజీర్ణము, దుర్బలత్వము, ప్లీహము, కడుపుబ్బరము ఇవియన్నియు నశించును.

## శుంఠీఘృతము

శుంఠీం తు ద్వాదశపలాం జలద్రోణే విపాచయేత్. ౧౪౦
చతుర్భాగావశేషం తు కషాయమవతారయేత్,
సర్పిషః ప్రస్థమాత్రంచ ద్విప్రస్థ క్షీరసంయుతమ్. ౧౪౧
శనైర్మృద్వగ్నినా సమ్యక్ మృదుపాకం పచేద్ఘృతం,
గ్రహణీదోషజాతస్తు కుక్షిరోగో వినశ్యతి. ౧౪౨
శుంఠీ ఘృతమిదం నామ్నా శ్రేష్ఠం కాశ్యపనిర్మితం,

తా. పైబెరడుచిప్పిన శొంఠి ౧౨ పలములు ఒక ద్రోణముదకమునందు వైచి నాలవభాగము మిగులునటుల కషాయముకాచి అందు ఆవునెయ్యి ౧ ప్రస్థము, ఆవుపాలు ౨ ప్రస్థములువైచి ఘృతపక్వముగకాచి సేవించిన గ్రహణీదోషమువలని కుక్షిరోగమును నశింపంజేసి అగ్నిదీప్తిని గలుగంజేయును. ఇదియకాశ్యపమహాముని చే నిర్మింపబడిన శుంఠీ ఘృతమనంబడును.

## గ్రహణులకు తాళీసాదివటుకములు

తాలీసపత్రచవికా మరిచానాం పలంపలమ్. ౧౪౩
కృష్ణాతన్మూలయోర్ద్వేద్వే పలే శుంఠ్యాః పలత్రయం,
చాతుర్జాతముశీరంచ కర్షాంశం సూక్ష్మచూర్ణితమ్. ౧౪౪
చూర్ణస్య త్రిగుణేనైవ గుడేన వటికీకృతాం,
భక్షయేత్తు పలార్ధంచ వాతశ్లేష్మాత్థితే గదే. ౧౪౫
ఉత్కటాం గ్రహణీం ఛర్దిం కాసం శ్వాసం జ్వరారుచీ,
శోఫగుల్మోదరం పాండుం తాలీసాదిర్వినాశయేత్. ౧౪౬

తా. తాళీసపత్రి, చవ్యము, మిరియాలు ఇవి ప్రత్యేకము ౧ పలము; పిప్పలి, పిప్పలిమూలము ఇవిప్రత్యేకము ౨ పలములు; శొంఠి ౩ పలములు; చాతుర్జాతకములు, వట్టివేరు ఇవిప్రత్యేకము ౧ కర్షముఎత్తు వీనినన్నియు చూర్ణించి చూర్ణమునకు మూడింతల బెల్లముతోచేర్చి అర్ధపలప్రమాణము వటుకములుజేసిసేవించిన వాతశ్లేష్మజ

రోగములు, మిక్కుటమగుగ్రహణి, వాంతులు, కాస, శ్వాస, జ్వరము, అరుచి, శోఫ గల్మము, ఉదరవ్యాధి, పాండువు పీనినన్నిటిని నశింపజేయును.

### ——గ్రహణులకు పారదాదివటుకములు——

పారదం గంధకం తారమమృతం చానుశుల్బకం,
త్రిఫలాం త్రిసుగంధం చ చిత్రకోశీరరేణుకాః. ౧౮౭
రజనీద్వయమేతాని సంపేష్య వటుకా కృతా,
గ్రహణీం వివిధం శూలం శోధాతీసారకౌజయేత్. ౧౮౮

తా. పాదరసము, గంధకము, వెండిభస్మము, వత్సనాభి, తామ్రభస్మము, *త్రిఫలములు, †త్రిసుగంధములు, చిత్రమూలము, వట్టివేరు, రేణుకలు, పసుపు, మాని పసుపు వీనినన్నియు చూర్ణించి మంచినీళ్లతో నూరి ఉండలుచేసి పుచ్చుకొనిన సంగ్రహణి వివిధములగు శూలలు, వాపు, అతిసారము వీనిని నశింపజేయును.

### ——గ్రహణులకు శంఖవటుకములు——

చించాక్షారపలం పటుత్రయపలం నింబూరసేమేళయే,
త్తస్మిన్ శంఖపలం ప్రతప్తమసకృన్నిర్వాప్య శీర్ణావధి. ౧౮౯
హింగు వ్యోషపలం రసామృతబలీన్నిక్షిప్య నిష్కాంశకాన్,
బద్ధాశంఖవటీ క్షయే గ్రహణికారుక్పక్తిశూలాదిషు. ౧౯౦

తా. చింతక్షారము ౪ రూపాయలయెత్తు, సైంధవలవణము, బిడాలవణము' నూరుత్తునల్లవుప్పు (సౌవర్చలవణము) ఇవిప్రత్యేకము ౪ రూపాయలయెత్తు వీనినన్నియు నిమ్మపండ్లరసముచే నూరి కలిపి అందు ౪ రూపాయలయెత్తు శంఖమునుకాల్చి శంఖము పొడియయ్యేవరకు చల్లార్చి పిదప ఇంగువ, శొంఠి, మిరియాలు, పిప్పళ్లు, పాదరసము, నాభి, గంధకము ఇవి ప్రత్యేకము నిష్కప్రమాణమువైచి నూరి వుంటలుచేసి పుచ్చుకొనిన క్షయ, సంగ్రహణి, పక్తిశూల వీనిని నశింపజేయును.

### ——గ్రహణులకు సూతాదిఘుటికలు——

సూతకం గంధకం లోహం విషం చిత్రకపత్రకే,
విడంగం రేణుకాం ముస్తమేలాం గ్రంధికకేసరాం. ౧౯౧
ఫలత్రికం త్రికటుకం శుల్బభస్మ తథైవచ,
ఏతాని సమభాగాని ద్విగుణే వటుకాగుడే. ౧౯౨

---

* కరక, తాడి, ఉసిరికలు. † దాల్చిని, ఏలకులు, ఆకుపత్రి.

కాసే శ్వాసే క్షయే గుల్మే ప్రమేహే విషమజ్వరే,
*లూతాయాం గ్రహణీ రోగే శూలే పార్శ్వామయే తథా,
హస్తపాదాదిరోగేషు ఘుటికేయం ప్రశస్యతే,

తా. పాదరసము, గంధకము, లోహభస్మము, వత్సనాభి, చిత్రమూలము, లవంగ పత్రి, వాయువిళంగములు, రేణుకలు, తుంగముస్తలు, ఏలకులు, మోడి, నాగకేసరములు, త్రిఫలములు, త్రికటుకములు, తామ్రభస్మము వీనినన్నియు సమభాగములుగ చూర్ణించి చూర్ణమునకు రెండింతలు బెల్లమువైచి నూరి ఉండలుచేసిపుచ్చుకొనిన దగ్గు, ఉబ్బసము, క్షయ, గుల్మము, ప్రమేహము, విషమజ్వరము, *లూత, సంగ్రహణి, శూల, పార్శ్వశూల యివియన్నియు నశించుటయేగాక కాళ్లుచేతులయందు నొప్పులు సగా మానును.

### గ్రహణులకు చిత్రకాదిఘుటికలు

చిత్రకం పిప్పలీమూలం ద్వౌ క్షారౌ లవణానిచ. ౧౫౪
వ్యోషం హింగ్వజమోదంచ చవ్యమేకత్ర చూర్ణయేత్,
ఘుటికా మాతులుంగస్య దాడిమస్య రసేన వా. ౧౫౫
కృత్వా విపాచయత్యామం దీపయత్యాశు చానలం,

తా. చిత్రమూలము, మోడి, సజ్జక్షారము, యవక్షారము, సముద్రలవణము సైంధవలవణము, సూరతునల్లవుప్పు, బిడాలవణము, కాచలవణము, శొంఠి, మిరియాలు, పిప్పళ్లు, ఇంగువ, ఓమము, చవ్యము వీనినన్నియు సమభాగములుగవైచి చూర్ణించి మాదీఫలరసమునందు కాని లేక, పుల్లదానిమ్మపండ్లరసమునందుగాని నూరి వుంటలుచేసి బలానుసారముగ సేవించిన ఆమమును పచనచేసి అగ్నిదీపనమును గలుగంజేయును.

### † గ్రహణులకు కాంకాయనఘుటికలు

పథ్యా పంచపలాన్యేకమజాజ్యామరిచస్యచ. ౧౫౬
పిప్పలీ పిప్పలీమూలం చవ్య చిత్రక నాగరైః,
పలాభివృద్ధైః క్రమశో యవక్షారం పలద్వయమ్ ౧౫౭
భల్లాతకపలాన్యష్టౌ సూరణో ద్విగుణో మతః,
ద్విగుణేన గుడేనైషా వటికా చాక్షసమ్మితా. ౧౫౮
ఏకైకాం భక్షయేత్ప్రాతస్తక్రమమ్లం పిబేదను,
వహ్నిం సందీపయత్యాశు గ్రహణీ పాండురోగజిత్. ౧౫౯

*లూతావ్రణము. † ఇది అర్శోరోగప్రకరణమునందుండుట యుక్తము.

కాంకాయనేన శిష్యేభ్యః శస్త్రక్షారాగ్నిభిర్వినా,
కథితా ఘుటికా హ్యేషా గుదజానాం వినాశికా. ౧౬౦

తా. కరకపాలుపు ౨౦ రూపాయలయెత్తు, జీలకఱ్ఱ ౧ పలము, మిరియాలు ౨ పలములు, పిప్పళ్లు ౩ పలములు, మోడి ౪ పలాలు, చవ్యము ౫ పలాలు, చిత్రమూలము ౬ పలాలు, శొంఠి ౭ పలాలు, యవక్షారము ౨ పలాలు, జీడిగింజలు ౩౨ రూపాయలయెత్తు, కంద ౬౪ రూపాయలయెత్తు వీనినన్నియు చూర్ణించి చూర్ణమునకు రెండింతలు బెల్లమువైచి ఒక్కొకరూపాయయెత్తువంతున వుంటలుచేసి ప్రాతఃకాలమునందు ఒకమాత్ర చొప్పున పుచ్చుకొని పిదప పుల్లనిమజ్జిగ పానముజేసిన సంగ్రహణి, పాండురోగము వీనిని నశింపజేయుటయేగాక అగ్నిదీప్తిని సరాగలుగంజేయును. మరియు శస్త్రక్షారాగ్ని కర్మలేకనే, *గుదరోగములను నశింపజేయును.

## వార్తాకఘుటిక

చతుఃపలం స్నుహీకాండం త్రిపలం లవణత్రయం,
వార్తాకాః కుడవం చార్కమూలం బిల్వే తథా నలే. ౧౬౧
దగ్ధ్వా ద్రవేణ వార్తాకైర్ఘుటికా భోజనోత్తరం,
భుక్తాభుక్తం పచేచ్చాశు నాశయేద్గ్రహణీగదమ్. ౧౬౨
కాసం శ్వాసం తథార్శాంసి విషూచీం చ హృదామయం,

తా. జెముడుతీగెలు ౧౬ తులములు, సైంధవలవణము, బిడాలవణము, కాచలవణము ఇవియన్నియు ప్రత్యేకము ౪ తులములు, వంకాయలు ౧౬ తులములు, జిల్లేడువేరు ౮ తులములు వీనినన్నియు అగ్నితోదహించి చూర్ణించి వంకాయలరసముతో మర్దించి వుంటలుచేసి భోజనోత్తరము పుచ్చుకొనిన భుజించినఅన్నము త్వరితముగ పచనమగుటయేగాక సంగ్రహణి, దగ్గు, ఉబ్బసము, మూలవ్యాధి, హృద్రోగము వీనిని నశింపజేయును.

## గ్రహణులకు మధుపక్వహారీతకీ

హారీతకీనాం చ శతం డోలాయంత్రే శనైః పచేత్. ౧౬౩
సుస్విన్నం గోమయైర్నీరే సంస్పృష్టేతు పునస్తతః,
పశ్చాత్తు ద్రశలాకాభిశ్ఛిద్రితం తత్సమం తతః. ౧౬౪
శతం పలానాం మధునో వస్త్రపూతం వినిక్షిపేత్,

*గుదరోగము లన అర్శోవ్యాధి.

స్నిగ్ధభాండే వినిక్షిప్య క్షౌద్రం దేయం తథా తథా, ౧౬౫
యథాయథాహి మధునో జలత్వం యాతి నిశ్చితం,
పునర్దేయం మధు తథా యావన్నాయాతి విక్రియామ్. ౧౬౬
తిష్ఠత్యేవం తదాపథ్యా కషాయగుణవర్జితా,
పిప్పలీ మరిచం శుంఠీ లవంగం వంశరోచనామ్. ౧౬౭
ప్రత్యేకం కర్షమాత్రం హి చూర్ణితం తత్ర నిక్షిపేత్,
మధుపక్వాభిధాపథ్యాబలవర్ణాగ్నిదీపనీ, ౧౬౮
ఏకైకాం భక్షయేత్ప్రాతస్సర్వరోగనివారిణీం,
దుష్టవాతం సంగ్రహణీం తథామం దుష్టశోణితమ్. ౧౬౯
జీర్ణజ్వరం ప్రతిశ్యాయం వ్రణం విస్ఫోటకం తథా,
వాతశూలం చాతిసారం సరుజం నాశయత్యపి. ౧౭౦

తా. కరక్కాయలు ౧౦౦ ఆవుపేడనీళ్లతో డోలాయంత్రమునందు మృదువు ఆగువరకు పచనజేసి పిదప నాకరక్కాయలను ముల్లుతో ఛిద్రములుచేసి నేతితో మాగినకుండయందునిచి ౪౦౦ తులములయెత్తు తేనెవైచి తేనె జలభావమును పొందునపుడెల్ల మరల తేనెను వైచుచునుండి జలభావము నివర్తించునపుడు తేనెను వేయుటనిలిపిన దానియందుండు వగరు నివర్తించును. పిదప త్రిఫలములు, లవంగములు, వెదురుప్పు వీనిని ప్రత్యేకముగ ౧ తులముఎత్తు చూర్ణించివైచిన మధుపక్వహారీతకి యనంబడును, దానిని ప్రాతఃకాలమునందు సేవించిన దుష్టవాతము, సంగ్రహణి, ఆమము, దుష్టరక్తము, జీర్ణజ్వరము, పడిశము, విస్ఫోటము, వాతశూల, పీడతోగూడినయతిసారము మొదలగు సర్వరోగములను నశింపజేయుటయేగాక అగ్నిదీప్తి, బలము, వర్ణము వీనిని గలుగంజేయును.

### మహాకల్యాణగుడము

పిప్పలీ పిప్పలీమూలం చిత్రకం గజపిప్పలీ,
ధాన్యాకంచ విడంగాని యవానీ మరిచానిచ. ౧౭౧
త్రిఫలా చాజమోదాచ నలినీ జీరక స్తథా,
సైంధవం రోమకం చాపి సాముద్రం రుచకం బిడమ్. ౧౭౨
ఆరగ్వధశ్చ త్వక్పత్రం సూక్ష్మైలాచోపకుంచికా,
శుంఠీ శక్రయవాశ్చైవ ప్రత్యేకం కర్షసమ్మితమ్ ౧౭౩

మృద్వీకాయాః పలాన్యత్ర చత్వారి కథితానిహి,
త్రివృతాయాః పలాన్యష్టౌ గుడస్యార్ధ తులాం తథా. ౧౭౪
తిలతైలం పలాన్యష్టౌ చామలక్యా రసస్యతు,
ప్రస్థత్రయమిదం సర్వం శనైర్మృద్వగ్నినా పచేత్. ౧౭౫
ఉదుంబరం చామలకం బాదరం వా యథాఫలం,
తావన్మాత్రమిదం ఖాదేద్భక్షయేద్వా యథా బలమ్. ౧౭౬
నిఖిలా న్గ్రహణీరోగాన్ప్రమేహాంశ్చాపి వింశతిం,
ఉరోఘాతం ప్రతిశ్యాయం దౌర్బల్యం వహ్నిసంక్షయమ్. ౧౭౭
జ్వరానపి హరేత్సర్వా న్కుర్యాత్కాంతిం మతిం స్వరం,
యథా బలం వర్ధితా సా రక్తపిత్తంచ విడ్గ్రహమ్. ౧౭౮
ధాతుక్షీణో వయః క్షీణో స్త్రీషు క్షీణో క్షయీ చయః,
తేభ్యో హితశ్చ వంధ్యాయై మహాకల్యాణకో గుడః. ౧౭౯

తా. పిప్పలి, మోడి, చిత్రమూలము, గజపిప్పలి, ధనియాలు, వాయువిళంగములు, ఓమము, మిరియాలు, త్రిఫలములు, అజామోదము, తామరగడ్డ, జీలకఱ్ఱ, సైంధవలవణము, సాంబరువుప్పు, సాముద్రలవణము, బిడాలవణము, సూరతునల్లవుప్పు, రేలగిజరు, దాల్చిని, లవంగపత్రి, సన్నయేలకులు, పెద్దయేలకులు, శొంఠి, కొడిశపాలవిత్తులు ఇవి యన్నియు ప్రత్యేకము ౧ తులము, నల్లద్రాక్ష ౧౬ తులములు, తెగడ ౩౨ తులములు, బెల్లము ౨౦౦ తులములు, నువ్వులనూనె ౩౨ తులములు, ఉశిరికాయలరసము ౭౪ తులములు వీనినన్నియుచేర్చి మందాగ్నిచే వండి దానిని అత్తిపండు లేక ఉశిరికకాయ లేక రేగుపండు వీనిప్రమాణము వుంటలుచేసి శక్త్యనుసారముగ పుచ్చుకొనిన సర్వవిధగ్రహణి, వింశతిమేహములు, గుదరోగములు, పీనస, దుర్బలత్వము, అగ్నిమాంద్యము, సమస్త జ్వరము వీనిని నశింపజేయును. మరియు క్రమవృద్ధిగ భక్షించిన రక్తపిత్తము, విడ్బంధము, ధాతుక్షైణ్యము, వయక్షైణ్యము, క్షయ వీనికి హితకరముగ నుండుటయేగాక కాంతి, బుద్ధి, సుస్వరము వీనిని గలుగజేయును. మరియు గొడ్రాలు సగా పుత్రవతి యగును.

## ద్రాక్షాసవము

మృద్వీకాయాః పలశతం చతుర్ద్రోణాంభసా పచేత్,
ద్రోణశేషేతు శీతేచ పూతే తస్మిన్ప్రదాపయేత్.

స్నిగ్ధభాండే వినిక్షిప్య క్షౌద్రం దేయం తథా తథా, ౧౬౫
యథాయథాహి మధునో జలత్వం యాతి నిశ్చితం,
పునర్దేయం మధు తథా యావన్నాయాతి విక్రియామ్. ౧౬౬
తిష్ఠత్యేవం తదాపథ్యా కషాయగుణవర్జితా,
పిప్పలీ మరిచం శుంఠీ లవంగం వంశరోచనామ్. ౧౬౭
ప్రత్యేకం కర్షమాత్రం హి చూర్ణితం తత్ర నిక్షిపేత్,
మధుపక్వాభిధాపథ్యాబలవర్ణాగ్నిదీపనీ, ౧౬౮
ఏకైకాం భక్షయేత్ప్రాతస్సర్వరోగనివారిణీం,
దుష్టవాతం సంగ్రహణీం తథామం దుష్టశోణితమ్. ౧౬౯
జీర్ణజ్వరం ప్రతిశ్యాయం వ్రణం విస్ఫోటకం తథా,
వాతశూలం చాతిసారం సరుజం నాశయత్యపి. ౧౭౦

తా. కరక్కాయలు ౧౦౦ ఆవుపేడనీళ్లతో డోలాయంత్రమునందు మృదువు అగువరకు పచనజేసి పిదప సాకరక్కాయలను ముల్లుతో ఛిద్రములుచేసి నేతితో మాగినకుండయందునిచి ౪౦౦ తులములయెత్తు తేనెవైచి తేనె జలభావమును పొందునపుడెల్ల మరల తేనెను వైచుచునుండి జలభావము నివర్తించునపుడు తేనెనువేయుటనిలిపిన దానియందుండు వగరు నివర్తించును. పిదప త్రిఫలములు, లవంగములు, వెదురుప్పు వీనిని ప్రత్యేకముగ ౧ తులముఎత్తు చూర్ణించివైచిన మధుపక్వహరీతకి యనంబడును, దానిని ప్రాతఃకాలమునందు సేవించిన దుష్టవాతము, సంగ్రహణి, ఆమము, దుష్టరక్తము, జీర్ణజ్వరము, పడిశము, విస్ఫోటము, వాతశూల, పీడతోగూడినయతిసారము మొదలగు సర్వరోగములను నశింపజేయుటయేగాక అగ్నిదీప్తి, బలము, వర్ణము వీనిని గలుగంజేయును.

### మహాకల్యాణగుడము

పిప్పలీ పిప్పలీమూలం చిత్రకం గజపిప్పలీ,
ధాన్యకంచ విడంగాని యవానీ మరిచానిచ. ౧౭౧
త్రిఫలా చాజమోదాచ నలినీ జీరక స్తథా,
సైంధవం రోమకం చాపి సాముద్రం రుచకం బిడమ్. ౧౭౨
ఆరగ్వధశ్చ త్వక్పత్రం సూక్ష్మైలాచోపకుంచికా,
శుంఠీ శక్రయవాశ్చైవ ప్రత్యేకం కర్షసమ్మితమ్ ౧౭౩

మృద్వీకాయాః పలాన్యత్ర చత్వారి కథితానిహి,
త్రివృతాయాః పలాన్యష్టౌ గుడస్యార్ధతులాం తథా. ౧౭౪
తిలతైలం పలాన్యష్టౌ చామలక్యా రసస్యతు,
ప్రస్థత్రయమిదం సర్వం శనైర్మృద్వగ్నినా పచేత్. ౧౭౫
ఉదుంబరం చామలకం బాదరం వా యథాఫలం,
తావన్మాత్రమిదం ఖాదేద్భక్షయేద్వా యథా బలమ్. ౧౭౬
నిఖిలా న్గ్రహణీరోగాన్ప్రమేహాంశ్చాపి వింశతిం,
ఉరోఘాతం ప్రతిశ్యాయం దౌర్బల్యం వహ్నిసంక్షయమ్. ౧౭౭
జ్వరానపి హరేత్సర్వా న్కుర్యాత్కాంతిం మతిం స్వరం,
యథా బలం వర్ధితా సా రక్తపిత్తంచ విద్రహమ్. ౧౭౮
ధాతుక్షీణో వయః క్షీణో స్త్రీషు క్షీణో క్షయీ చయః,
తేభ్యో హితశ్చ వంధ్యాయై మహాకల్యాణకో గుడః. ౧౩౯

తా. పిప్పలి, మోడి, చిత్రమూలము, గజపిప్పలి, ధనియాలు, వాయువిళంగములు, ఓమము, మిరియాలు, త్రిఫలములు, అజామోదము, తామరగడ్డ, జీలకఱ్ఱ, సైంధవలవణము, సాంబరువుప్పు, సాముద్రలవణము, బిడాలవణము, సూరతునల్లవుప్పు, రేలగిజరు, దాల్చిని, లవంగపత్రి, సన్నఏలకులు, పెద్దఏలకులు, శొంఠి, కొడిశపాలవిత్తులు ఇవి యన్నియు ప్రత్యేకము ౧ తులము, నల్లద్రాక్ష ౧౬ తులములు, తెగడ ౩౨ తులములు, బెల్లము ౨౦౦ తులములు, నువ్వులనూనె ౩౨ తులములు, ఉశిరికాయలరసము ౬౪ తులములు వీనినన్నియుచేర్చి మందాగ్నిచే వండి దానిని అత్తిపండు లేక ఉశిరికకాయ లేక రేగుపండు వీని ప్రమాణము వుంటలుచేసి శక్త్యనుసారముగ పుచ్చుకొనిన సర్వవిధగ్రహణి, వింశతిమేహములు, గుదరోగములు, పీనస, దుర్బలత్వము, అగ్నిమాంద్యము, సమస్త జ్వరము వీనిని నశింపంజేయును. మరియు క్రమవృద్ధిగ భక్షించిన రక్తపిత్తము, విద్రంధము, ధాతుక్షైణ్యము, వయక్షైణ్యము, క్షయ వీనికి హితకరముగ నుండుటయేగాక కాంతి, బుద్ధి, సుస్వరము వీనిని గలుగంజేయును. మరియు గొడ్రాలు సగా పుత్రవతి యగును.

## ద్రాక్షాసవము

మృద్వీకాయాః పలశతం చతుర్ద్రోణాంభసా పచేత్,
ద్రోణశేషేతు శీతేచ పూతే తస్మిన్ప్రదాపయేత్. ౧౮౦

ద్విశతం క్షౌద్రఖండానాం ధాతక్యాః ప్రస్థమేవచ,
కంకోలం చ లవంగం చ ఫలం జాత్యాస్తథైవచ. ౧౮౧
పలాంశకాని మరిచం త్వగేలాపత్రకేసరం,
పిప్పలీ చిత్రకం చవ్య పిప్పలీమూలరేణుకమ్. ౧౮౨
ఘృతభాండే స్థాపయేచ్చ చందనాగరుధూపితే,
కర్పూరవాసితో హ్యేష గ్రహణీ దీపనః పరః. ౧౮౩
అర్శసాం నాశనః శ్రేష్ఠ ఉదావర్తాస్రగుల్మనుత్,
జఠరం కృమి కుష్ఠాని వ్రణాంశ్చ వివిధాంస్తథా. ౧౮౪
అక్షిరోగ శిరోరోగ గళరోగవినాశనః,
జ్వరమామమురోవ్యాధిం పాండురోగం సకామలమ్. ౧౮౫
నామ్నా ద్రాక్షాసవో హ్యేష బృంహణో బలవర్ణకృత్,

తా. ద్రాక్ష ౪౦౦ తులములు అందు నాలుగుద్రోణముల ఉదకమువైచి చతుర్థాంశముగ కషాయముకాచి వడియగట్టి చల్లారినపిదప అందు తేనె ౧౦౦ పలములు, ఖండశర్కర ౧౦౦ పలములు, ఆరెపువ్వు ౬౦ పలములు, తక్కోలములు, లవంగములు, జాజికాయ, మిరియములు, లవంగపట్ట, ఏలకులు, లవంగపత్రి, పిప్పలి, చవ్యము, చిత్రమూలము, మోడి, రేణుకలు వీనిని ప్రత్యేకము ౪ తులములు చేర్చి నేతితో మాగిన కుండకు చందనము అగరు వీనిచే ధూపమిడి అందు పచ్చకర్పూరమువైచి పైజెప్పిన కషాయమునుజేర్చి బంధించిన సిద్ధమగుదానిని పుచ్చుకొనిన సంగ్రహణి, అర్శస్సు, ఉదావర్తము, గుల్మము, ఉదరరోగము, క్రిమి, కుష్ఠువు, వ్రణము, నేత్రరోగము, శిరోరోగము, గళరోగము, జ్వరము, ఆమము, హృదయవ్యాధి, పాండురోగము, కామిల వీని నన్నిటిని నశింపంజేసి అగ్నిదీప్తిని గలుగంజేయును.

### సంగ్రహణీపథ్యములు

నిద్రాచ్ఛర్దనలంఘనే చిరభవా రక్తశాలయః షష్టికాః. ౧౮౬
మండో లాజకృతో మసూరతువరీ ముద్గప్రభూతారసాః,
నిశ్శేషం హృతసారమేవ దధిజం గోక్షీరజాతం గవామ్. ౧౮౭
ఛాగానాం నవనీతమేవ విమలం తద్వత్పయస్సంభవం,
ఛాగల్యాజపయోదధీని తిలజం తైలం సురామాక్షికమ్. ౧౮౮
శాలూకం లకుచం చ దాడిమయుగం నవ్యాని భవ్యానిచ,
రంభాయాః కుసుమం ఫలంచ తరుణం బిల్వంచ శృంగాటకమ్.

చాంగేరీ విజయాకపిత్థకుటజాజాజీక సేరూణిచ,
న్యగ్రోధస్య ఫలంచ తక్రమమలం జాతీఫలం జాంబవమ్. ౧౫౦
ధాన్యాకాని చ తిందుకానిచ మహానింబోరుణాఖ్యేనవం,
క్రవ్యాలావశశైణతిత్తిరరసాః తుద్రా ఝషాస్సర్వశో. ౧౫౧
డిండీశోమధురాలికాచబిలగాస్సర్వేః కషాయో రసః,

తా. నిద్ర, వమనమునకు పుచ్చుకొనుట, లంఘనము, అరవైదినములవంటగల పాతబియ్యము, వరిపేలాలచే జేయఁబడినమండము, మసూరుధాన్యము, కందులు, పెసలు వీనిరసములు నిశ్శేషముగ వెన్నతీసినమజ్జిగ, ఆవు, మేక, గొఱ్ఱె దీనిపాలు, పెరుగు, వెన్న, నువ్వులనూనె, మద్యము, తేనె, తామరగడ్డ, నిమ్మపండు, తీపుపులుసుగల దాడిమఫలములు, అరటిపూలు, అరటిపిందెలు, మారేడు, శింగాడికాయలు, చుక్కకూర, బంగిఆకు, వెలగ, కొడిశపాల, జీలకఱ్ఱ, చొటకొమ్మలు, మఱ్ఱికాయలు, మంచిమజ్జిగ, జాజికాయ, నేరేడు పండు, ధనియాలు, విషముష్టి, పినివేప, అతివస, ఆఖిని, లావపము, కుందేలు, జింక, తిత్తిరి పక్షి, వీనిమాంసము, రసములు, సన్నజాతిగల మత్స్యములు, డిండిశములు, మధురాలికః బిలములలోనుండు వాని మాంసము సంపూర్ణముగా వగరుగలపదార్థములు ఇవి సంగ్రహణీరోగమునకు పథ్యములని యెరుంగవలయును.

## అపథ్యములు

రక్తస్రుతిం జాగరమంబుపానం స్నానం స్త్రియం వేగవినిగ్రహంచ,
నస్యాంజనం స్వేదనధూమపానం శ్రమం విరుద్ధాన్నమథాతపంచ.
గోధూమనిష్పావకలాయ మాషయవారకచ్ఛత్రకరాజమాషాః,
ఉపోదకీవాస్తుకశాకమాచీ కూష్మాండతుంబీమధుశిగ్రుకందాః.
తాంబూలమిక్షుం బదరం రసోలాముర్వారుకంపూగఫలం రసాలమ్.
ధాన్యామ్లసౌవీరతుషోదకాని దుగ్ధం గుడం మస్తుచ నారికేలం,
పునర్నవామూలకబైల్వకాని సర్వాణి శాకానిచ పత్రవంతి. ౧౫౨
దుష్టాంబుగోవారికురంగనాభీకూరం సమస్తాని సరాణిచాపి,
ద్రాక్షామథామ్లం లవణం రసంచ గుర్వన్నపానం సకలంచ పూర్ణమ్,
వైద్యశ్చికిత్సన్గ్రహణీవికారం వివర్జయే త్సంతతమప్రమత్తః,

తా. రక్తస్రావము, జాగరణము, ఉదకపానము, స్నానము, స్త్రీసంభోగము, వేగధారణము, నస్యము, అంజనము, చెమటతీయుట, ధూమపానము, విరుద్ధాన్నము, ఎండ,

గోధుమలు, అనుములు, పటాణి, ఉద్దులు, యవలు, అలసందలు, చకోతపుకూర, చక్రవర్తికూర, కాచి, గుమ్మడికాయ, సొరకాయ, మునగ, కంద, తాంబూలము, చెరుకు, రేగు, రసాలయను పానీయము, దోసకాయ, వక్కలు, మామిడిపండు, ధాన్యామ్లము, సౌవీరమనుగంజివిశేషము, తుషోదకము, పాలు, బెల్లము, పెరుగుమీది తేట, టెంకాయ, గలిజేరు, ముల్లంగి, బిల్వమూలము, ఆకుకూరలు, చెడునీరు, ఆవుమూత్రము, కస్తూరి, క్షారములు, ద్రవద్రవ్యములు, ద్రాక్ష, పులుసు, ఉప్పు ఈ రసములు గుర్వన్నపానములు. ఈపదార్థములన్నియు గ్రహణీరోగికి అపథ్యములని యెరుంగవలయును.

వైద్యచిన్తామణౌ పాండు - కామిల - శోఫ - అతిసార
సంగ్రహణీ - ప్రకరణన్నామ - షష్ఠోవిలాసః.

---

# వాతప్రకరణమ్

అవతారిక:—గ్రంథకర్త "మంగళాదీని మంగళమధ్యాని" అను మహాభాష్యకారవచనప్రకారము గ్రంథమధ్యమునందుగూడ నచ్చటచ్చట మంగళములను చేయువాడై ప్రధానదోషమగు వాతమునకుసంబంధించిన వ్యాధులనుజెప్పు నీప్రకరణారంభమున మంగళమును జేయుచున్నాడు.

వాతాశనైర్భూషితాంగం వందిత్వాహం భిషగ్వరం,
వాతరోగనిదానాదీన్ వక్ష్యామిచ యథామతి. ౧

తా. వాతము నాహారముగా గొనునట్టిసర్పములచే భూషింపబడిన శరీరము గలట్టియు, నిఖిలవైద్యులకు ప్రధానవైద్యుడైనట్టియు శంకరునికి వందన మాచరించి వాతరోగముయొక్క నిదానాదులను నామతి ననుసరించి చెప్పువాడను.

## వాతవ్యాధి కర్మవిపాకము

దేవానాం బ్రాహ్మణానాం వా ధనాపహారణాత్తథా,
స్వామిద్రోహాద్వాతరోగీ భవేదస్యాపి నిష్కృతిః.(కార్యేతి శేషః)

తా. పూర్వజన్మమందు దేవతలు లేక బ్రాహ్మణులు వీరియొక్కధనమును అపహరించినను లేక స్వామిద్రోహమునుచేసినను వాతరోగము జనించును. ఇందుకు ప్రాయశ్చిత్తము జేసికొనవలయును.

## వాతరోగశాంతి

గురుప్రత్యర్థితాం యాతో వాతరోగీ భవేన్నరః,
నామమంత్రేణ కుర్వీత జపం హోమంచ శాంతయే. 3

తా. ఏమనుజుడు గురుద్వేషముచేయునో అట్టిమనుజుడు వాతరోగియగును గాన వాతరోగశాంత్యర్థము అచ్యుత, అనంత, గోవింద అను మొదలగు నామమంత్రములచే జపహోమములు జేయవలయును. "అచ్యుతానన్తగోవిన్ద నామోచ్చారణభేషజమ్ నాశయే త్సకలాన్ రోగాం స్తమస్సూర్యోదయో యథా" అని యభియుక్తోక్తివలన నామమన్త్ర మనగా నచ్యుతాదినామమంత్రమని తాత్పర్యము.

౩. ధనుర్వాతశాంతి

అనిచ్ఛదక్షితాం యస్తు వ్యాపభుం క్తే పరస్త్రియం,
బలాదాక్రమ్య స నరస్సర్వసంధిషు వేదనామ్. ౪
తీవ్రామాప్నోత్యరుచిమూర్ధ నుర్వాతయుతో భవేత్,
జ్వరీత దుపశాంత్యర్థం మహిషీదానమాచరేత్. ౫
కృచ్ఛ్రాతి కృచ్ఛ్రే కుర్వీత చాంద్రాయణమథాపరం,
సూర్యనామజపం చైవ శక్త్యా బ్రాహ్మణతర్పణమ్. ౬
నామత్రయం జపే న్మర్త్యో రోగశాంత్యర్థముత్తమః,
సహస్రనామకం చాపి స్తోత్రం సమ్యగ్విధానతః. ౭
అచ్యుతానంతగోవిందే త్యేతన్నామత్రయం ద్విజః,
అయుతత్రితయావృత్త్యా జపేద్రోగస్య శాంతయే. ౮

తా. ఇచ్ఛలేని ప్రౌఢకాన్స్త్రీని బలాత్కారముగ భోగించినమనుజునికి సర్వ సంధులయందు తీవ్రమగువేదన, అరుచి, జ్వరము వీనిచేబాధితుడగును. మఱియు ధను ర్వాతము జనించును. ఇది నివర్తించుటకై మహిషీదానము, కృచ్ఛ్రము, అతికృచ్ఛ్రము, చాంద్రాయణము ఈప్రాయశ్చిత్తములు సూర్యమంత్రజపము యథాశక్తిగ బ్రాహ్మణభోజనము "అచ్యుత అనంత గోవింద" యనునామత్రయ జపము 30000 సహస్రనామ స్తోత్రమును యథావిధిగ పారాయణము వీనిని నాచరించవలయును.

పక్షవాతశాంతి

సభాయాం పక్షపాతీచ జాయతే పక్షఘాతవాన్,
నిష్కత్రయమితం హేమ స దద్యాచ్ఛ ద్విజాతయే. ౯
*శ్రాద్ధంచ వైష్ణవం కుర్యా దాత్మనో హితమిచ్ఛతా,
సప్తధాన్యాని దద్యాచ్ఛ గోదానం చాపి కారయేత్. ౧౦

*"శ్రద్ధయా దీయత ఇతి శ్రాద్ధమ్" అనువ్యుత్పత్తి ననుసరించి విష్ణుసంబంధమైన ఆరాధనమే ఇచ్చట శ్రాద్ధ మనబడును.

తా. సభయందు పక్షపాతముగ మాటలాడువానికి పక్షఘాతవాయువు జనించును, ఇది నివర్తించుటకై మూడునిష్కములప్రమాణముగల బంగారు బ్రాహ్మణునికి దానం బొసంగి వైష్ణవశ్రాద్ధము, సప్తధాన్యదానము, గోదానము వీనిని జేయవలయును.

రక్తవాతశాంతి

రక్తవస్త్రప్రవాళానాం హారీ స్యాద్రక్తవాతవాన్,
సవస్త్రాం మహిషీం దద్యాత్పద్మరాగసమన్వితామ్. ౧౧

తా. ఎఱ్ఱనివస్త్రములు, పగడములు వీనిని దొంగిలించినవానికి రక్తవాతరోగము జనించును. ఇది నివర్తించుటకై పద్మరాగము, ఎఱ్ఱటివస్త్రము వీనితోయుక్తమగు ఎనుమును బ్రాహ్మణునకు దానం బొసంగవలయును.

వాతరక్తవాతపిత్తహరశాంతి

*సవర్ణాగమనే వాతరక్తవాఞ్జాయతే నరః,
అసవర్ణాగమే వాతపిత్తవా నపి జాయతే. ౧౨
లక్ష్మీనారాయణం రూపం సువర్ణేన ప్రకల్పయేత్,
పలేన వాతదర్ధేన తదర్ధేనాథవా దదేత్. ౧౩
లక్ష్మీనారాయణం రూపం సర్వదా సర్వకామదం,

తా. సవర్ణపరస్త్రీసంభోగము జేయువానికి వాతరక్తరోగము, అసవర్ణపరస్త్రీసంయోగము చేయువానికి వాతపిత్తరోగము జనించును. ఇది నివర్తించుటకై ఒకపలముగాని లేక అరపలముగాని లేక కాలుపలముగాని సువర్ణముతో సమస్తకోరికలనిచ్చు లక్ష్మీనారాయణప్రతిమను జేయించి దానంబిడవలయును.

వాతపిత్తహరశాంతి

లశునం గృంజనం తాలఫలం వాశ్నాతి యో ద్విజః. ౧౪
స వాతపిత్తరోగీ తు భవేచ్చాంద్రాయణం చరేత్,

తా. వెల్లుల్లి, గంజాయి, తాటిపండు వీనినిభుజించిన బ్రాహ్మణునికి వాతపిత్తరోగములు జనించును. నిది నివర్తించుటకై చాంద్రాయణవ్రతం బాచరించవలయును.

జ్యోతిశ్శాస్త్రాభిప్రాయముచే వాతవ్యాధినిదానము

అతిమారుతవేగార్తో పరస్వహారీవిలోల మతిచేష్టః. ౧౫
కర్కటసంస్థే భానౌ స్వపుత్రదృష్టేపుమాన్విశునః,

*ఇచ్చట సవర్ణ యనగా సగోత్ర యని యర్థము.

తా. జననకాలమునందు కర్కాటకరాశియందు సూర్యుడుండి శనిచేత జూడబడిన యట్టిమనుజుడు వాతరోగపీడితుడును, దొంగగను, చలచిత్తుడుగను, కొండెములు జెప్పువాడుగను నుండును.

వాతపిత్తోద్భవా పీడా హీనజైరుగ్రవిగ్రహాః. ౧౬
విదేశగమనం చాపి సౌరిమధ్యే యదా శిఖీ,

తా. మనుజునికి జననకాలమున శనిదశమధ్యమునందు కేతువుండిన వాతపిత్తరోగము, హీనజాతితోకలహము, దేశాంతరగమనము ఇవి సంభవించును.

## వాతప్రభావకథనము

వాయురాయుర్బలం వాయుర్వాయుర్ధాతా శరీరిణామ్. ౧౭
వాయుర్విశ్వమిదం సర్వం ప్రభుర్వాయుః ప్రకీర్తితః,
అశీతిర్వాతజా రోగా జాయంతే తత్ప్రకోపతః. ౧౮
సామాన్యం భేషజం తేషాం స్నేహనం స్వేదనం తథా,
విశేషేణతు యద్దృష్టముచ్యతేత్ర సమాసతః. ౧౯

తా. వాతమే ఆయుస్సుబలములనకు కారణము. దేహధారులజన్మకు వాతమే కారణము. వాయువే సమస్తప్రపంచమునకు నిర్వాహకము. సమస్తమునకు నదే ప్రభువు. అట్టి వాయువు ప్రకోపించిన అశీతివాతములు జనించును ఇందు శరీరమునకు తైలలేపనము, చెమటదీయుట, ఇవి సామాన్యచికిత్సలని యెరుంగవలయును.

## వాతవ్యాధినిదానము

రూక్షశీతాల్పలఘ్వన్నవ్యవాయాతిప్రజాగరైః,
విషమాదుపచారాచ్చ దోషా సృక్స్రావణాదపి. ౨౦
లంఘన ప్లవనాత్యధ్వవ్యాయామాతివిచేష్టనైః,
ధాతూనాం సంక్షయాచ్చింతా శోకరోగాతి కర్షణాత్. ౨౧
వేగసంధారణాదామాదభిఘాతాదభోజనాత్,
మర్మబాధాద్గజోష్ట్రాశ్వశీఘ్రయానాదిసేవనాత్. ౨౨
దేహే స్రోతాంసి రిక్తాని పూరయిత్వానిలో బలీ,
కరోతి వివిధాన్వ్యాధీ న్సర్వాంగైకాంగసంశ్రయాన్. ౨౩

తా. రూక్షముగను, శీతలముగను, అల్పముగను, లఘువుగను నుండుఅన్నమును భుజించుట; మిగుల మైథునము, మిగులజాగరణ, విషమోపచారములు, కఫము, పిత్తము, మలము, మూత్రము, రక్తము వీనిని అధికముగ వెడలింపజేయుట; పల్లము మొదలగువానిపై

దాటుట; నీటియం దీదుట; అధికముగ మార్గమునడుచుట; మిగులపనులచే శ్రమబడుట; రసాదిధాతుక్షయము, చింత, శోకము, దీర్ఘరోగమువలన కృశత్వము, మలమూత్రముల నిరోధము, రసధాతువుదుష్టంబై వాయుమార్గము నడ్డగించుట; కట్టెలు మొదలగువానిచే దెబ్బలుపడుట; ఉపవాసముజేయుట; మర్మస్థానములయందు దెబ్బలుతగులుట; ఏనుగ, ఒంటె, గుఱ్ఱము వీనియందు శీఘ్రగమనము ఇట్టికారణములచే వాయువు శరీరమందు రిక్తమైయుండు నాడీమార్గముల పూరించి తాను బలిష్ఠమై యేకాంగమునందుగాని లేక సర్వాంగములయందుగాని నానావిధములగు వాతరోగములను గలుగంజేయును.

## వాతవ్యాధికి పూర్వరూపము

అవ్యక్తం లక్షణం తేషాం పూర్వరూపమితి స్మృతం,

తా. ఆ వాతవ్యాధియొక్క అవ్యక్తలక్షణములనే పూర్వరూపమని యెఱుంగ వలయును.

## వాతవ్యాధిస్వరూపము, లక్షణము

ఆత్తరూపంతు తద్వ్యక్తమంగానాం లఘుతా పునః. ౨౪
సంకోచః సర్వణాం స్తంభోభంగోస్థ్నాం పర్వణామపి,
లోమహర్షః ప్రలాపశ్చ పార్శ్వపృష్ఠం శిరోగ్రహః. ౨౫
ఖాంజ్యపంగుత్వకుబ్జత్వే శోథోంగానామనిద్రతా,
గర్భశుక్రరజోనాశస్స్పందనం గాత్రసుప్తతా. ౨౬
శిరోనాసాక్షిజత్రూణాం గ్రీవాయాశ్చాపి హుండనం,
భేదస్తోదార్తిరాక్షేపో మోహశ్చాయాసఏవచ. ౨౭
ఏవంవిధాని రూపాణి కరోతి కుపితోఽనిలః,
హేతుస్థానవిశేషాచ్చ భవేద్రోగవిశేషకృత్. ౨౮

తా. వాయువు కుపితమై వ్యక్తమగునప్పుడు శరీరలఘుత్వము, కీళ్లయందు సంకోచము, ఎముకలు కీళ్లు వీని స్తంభనము, పీడ, గగుర్పాటు, తరుచుమాటలాడుట, ప్రక్కలు వీపు తల వీనియందు యీడ్పు, గూని కుంటి పొట్టితనము నిద్రానాశము గర్భము శుక్రము రజస్సు ఇవి నశించుట, శరీరము వణుకుట, శరీరమందు గిల్లినను తెలియకయుండుట, తల ముక్కు కన్నులు గొంతు ఇవి లోపలికి యీడ్చు కొనిపోవుట లేక వంకరపోవుట, శూలముతో పొడిచినటులనుండుట, పగలగొట్టినటులనుండుట, ఆక్షేపకవాతము మోహము ఆయాసము ఇవి గలుగుట (మెడయీడ్చుట, శ్వాస సర్వాంగములయందు పీడ) ఇట్టి లక్షణములను గలుగంజేయును. మరియు హేతువిశేషము, స్థానవిశేషము ఈకారణము వలన అనేకరోగములను జనింపంజేయును.

### కోష్ఠగతవాతలక్షణము

వాతే కోష్ఠాశ్రితే దుష్టే నిగ్రహో మూత్రవర్చసోః,
వృద్ధిహృద్రోగగుల్మార్శః పార్శ్వశూలం చ జాయతే. 29

తా. వాతము కోష్ఠాశ్రితమై దుష్టమైనయెడల మూత్రము, మలము వీనిని బంధించుట, అండవృద్ధి, హృద్రోగము, గుల్మము, అర్శస్సు, పార్శ్వశూల వీనిని గలుగంజేయును.

### కోష్ఠలక్షణము

స్థానాన్యామాగ్నిపక్వానాం మూత్రస్య రుధిరస్య చ,
హృదుండుకః ఫుప్ఫుసశ్చ కోష్ఠ ఇత్యభిధీయతే. 30

తా. ఆమాశయము, పక్వాశయము, అగ్న్యాశయము, మూత్రాశయము, రుధిరాశయము, హృదయము, ఉండుకము, ఫుప్ఫుసము ఇవి కోష్ఠము అని చెప్పబడుచునుండును.

### ఆమాశయగతవాతలక్షణము

హృత్పార్శ్వోదరనాభిరుక్ తృష్ణోద్గారవిషూచికాః,
కాసః కంఠస్య శోషశ్చ శ్వాసశ్చామాశయేనిలే. 31

తా. హృదయము పార్శ్వభాగము ఉదరము బొడ్డు వీనియందుపోట్లు, దప్పి, త్రేపులు, విషూచి, దగ్గు, కంఠముఎండుట, ఉబ్బసము ఇట్టిలక్షణములుగలది ఆమాశయగతవాతమని యెరుంగవలయును.

### ఆమాశయలక్షణము

నాభిస్తనాంతరం జన్తోరాహురామాశయం బుధాః,

తా. ప్రాణులకు బొడ్డు, స్తనములు వీనియొక్కమధ్యప్రదేశము ఆమాశయమని యెరుంగవలయును.

### పక్వాశయస్థవాతలక్షణము

పక్వాశయస్థోంత్రకూజం శూలాటోపౌ కరోతి చ. 32
మూత్రకృచ్ఛ్రపురీషత్వమానాహం త్రికవేదనాం,

తా. వాతము పక్వాశయగతమైనయెడల పేగులు అరచుట, కడుపునొప్పి, గుడగుడధ్వని, మూత్రకృచ్ఛ్రము, పురీషబంధము, కడుపుబ్బుట, ముడ్డిపూస నొచ్చుట ఇట్టిలక్షణములు గలిగియుండును.

### సర్వాంగవాతలక్షణము

సర్వాంగే పవనే క్రుద్ధే గాత్రస్ఫురణభంజనమ్. 33
వేదనాభిః పరీతస్స్యాత్ స్ఫుటన్తీవాస్య సంధయః,

తా. సర్వావయవములయందు వాయువు ప్రకోపించినయెడల శరీరము అదురుట, పగులునట్లు నొప్పి, అనేకవేదనలు సంధులువదిలినటులనుండుట ఇట్టిలక్షణములుగలిగి యుండును.

### గుదస్థితవాతలక్షణము

గ్రహో విణ్మూత్రవాతానాం శూలాధ్మానాశ్మశర్కరాః. ౩౪
జంఘోరు త్రికహృత్పృష్ఠరోగశోషో గుదే స్థితే,

తా. గుదస్థితవాతము ప్రకోపించిన మలము మూత్రము అపానవాయువు వీనిని నిరోధించుట, శూల, కడుపుబ్బుట, మూత్రాశ్మరి, మూత్రశర్కర, పిక్కలు తొడలు ముడ్డిపూస హృదయము వీపు వీనియందునొప్పి, వాపు ఇట్టిలక్షణములు గలిగియుండును.

### శ్రోత్రాదిగతవాతలక్షణము

శ్రోత్రాదిష్వింద్రియవధం కుర్యాత్క్రుద్ధసమీరణః. ౩౫

తా. శ్రోత్రాదిగతవాయువు ప్రకోపించిన నాయాయింద్రియనాశమును జేయును.

### జృంభవాతలక్షణము

పీత్వైకం శ్వాసమనిలం పునస్త్యజతి వేగతః,
ఆలస్య నిద్రాయుక్తశ్చ సజృంభ ఇతి కథ్యతే. ౩౬

తా. వేగముతో నొకసారి గాలిని లోనికిపీల్చి తిరిగి (నోరువిడియుండియే) గాలి పైకి విడిచిపెట్టునది జృంభ యనబడును. ఇట్టిది కలిగి ఆలసత, నిద్ర వీనితోగూడిన నది జృంభ(వాత)మని యెరుంగవలయును.

### ప్రలాపకవాతము

స్వహేతు కుపితాద్వాతాదసంబద్ధం నిరర్థకం,
వచనం యన్నరో బ్రూతే స ప్రలాపః ప్రకీర్తితః. ౩౭

తా. తనకారణమువలన కుపితమయినవాతముచే అసంగతముగను, నిరర్థకముగను మాటలాడుటయే ప్రలాపకవాతలక్షణమని యెరుంగవలయును.

### రసాజ్ఞాననిదానము

భుంజానస్య నరస్యాన్నే మధురప్రభృతీన్ రసాన్,
రసనా యన్న జానాతి రసాజ్ఞానం తదుచ్యతే. ౩౮

తా. మధురాద్యాహారములు భుజించువానినాలుకకు ఇది మధురము ఇది చేదు అని తెలియకపోవుటయే రసాజ్ఞానవాతలక్షణమని యెరుంగవలయును.

### త్వక్శూన్యతావాతనిదానము

స్పృశ్యమానం *త్వచాయాతు శీతోష్ణం మృదుకర్కశం,
నజానాతి బుద్ధి స్త్వక్సా శూన్యేతి పరికీర్త్యతే. ౩౯

తా. చర్మమునందు శీత, ఉష్ణ, మృదు కఠినపదార్థములను స్పృశింపజేసిన వాని గుణములు తెలియకపోవుటయే త్వక్శూన్య(వాత)లక్షణమని యెరుంగవలయును.

### త్వగ్గతవాత లక్షణము

త్వగ్రూక్షా స్ఫుటితా సుప్తా కృశాకృష్ణా చ తుద్యతే,
ఆతన్యతే సరాగాచ పర్వరుక్ త్వగ్గతేనిలే. ౪౦

తా. త్వగ్గతమగువాయువు ప్రకోపించినయెడల చర్మము రూక్షముగను, పగిలియు, మొద్దుబారియు, కృశించియు, నల్లగను యెఱ్ఱగను నుండుట, చర్మమునందు పోట్లు, నొప్పి యిట్టిలక్షణములుగలిగియుండును. ఇది త్వగ్గతవాత మనంబడును.

### రక్తగతవాతలక్షణము

రుజస్తీవ్రాస్ససంతాపా వైవర్ణ్యం కృశతారుచిః,
గాత్రేచారూంషి భుక్తస్య స్తంభశ్చాసృగ్గతేనిలే. ౪౧

తా. వాతము రక్తగతమగునపుడు శరీరపీడ, సంతాపము, వివర్ణత, కృశత్వము, అరుచి, శరీరమందువ్రణములు, భుజించినయాహారము స్తంభించుట ఇట్టిలక్షణములు గలిగి యుండును.

### మాంసగతవాత లక్షణము

గుర్వంగం తుద్యతే స్తబ్ధం దండముష్టిహతం యథా,
సరుక్ శ్రమితమత్యర్థం వాతే మాంససమాశ్రితే. ౪౨

తా. వాతము మాంసగతమగునపుడు శరీరము బరువుగనుండుట, పోట్లు, స్తబ్ధత్వము, కఱ్ఱలు మొదలగువానిచే కొట్టబడినటులనుండుట, నిశ్చలత్వముగనుండుట ఇట్టి లక్షణములు గలిగియుండును.

### మేదోగతవాతలక్షణము

తథా మేదశ్శ్రితః కుర్యాద్గ్రంథీన్మందరుజో వ్రణాన్,

తా. వాతము మేదోగతమగునపుడు గ్రంథులు కొంచెము నొప్పితోగూడిన వ్రణములు ఇవి గలుగును.

* "త్వచా" అనునది భాగురిమతానుసారమాకారాంతశబ్దమని తెలియవలెను.

### అస్థిగతవాతలక్షణము

భేదోఽస్థిపర్వణాం సంధా శూలం మాంసబలక్షయః. ౪౩
అస్వప్నస్సంతతారుక్చ వాతే దుష్టేఽస్థిసంశ్రితే,

తా. వాతము అస్థిగతమై ప్రకోపించియుండిన యెముకలసంధులయందు విరగగొట్టినటులనుండుట, కీళ్లయందునొప్పి, మాంసము బలముక్షీణించుట, నిద్ర లేకపోవుట, యెల్లప్పుడు శరీరమంతయునొప్పి ఇట్టిలక్షణములు గలిగియుండును.

### మజ్జాగతవాతలక్షణము

వాతే మజ్జాగతే పీడా న కదాచిత్ప్రశామ్యతి. ౪౪

తా. వాతము మజ్జాగతమైన దేహామునందు సర్వదా పీడ కలిగియుండునని యెరుంగవలయును.

### శుక్రగతవాతలక్షణము

క్షిప్రం ముంచతి బధ్నాతి శుక్రం గర్భమథాపి వా,
వికృతం జనయేచ్చాపి శుక్రస్థః కుపితోఽనిలః. ౪౫

తా. వాతము శుక్రగతమై దుష్టమగునపుడు రేతస్సు శీఘ్రముగ స్ఖలనమగుట లేక బంధించుట లేక గర్భము వికారమునందుట ఇట్టి లక్షణములుగలిగియుండును.

### స్నాయుగతవాతలక్షణము

శూలమాక్షేపకః కంపః స్తంభస్స్నాయ్వనిలాద్భవేత్,

తా. వాతము స్నాయుగతమగునపుడు శూల, ఆక్షేపకవాతరోగము, వణకు, స్తంభము ఇవి గలిగియుండును.

అన్యచ్చ:—

సర్వాంగైకాంగరోగాంశ్చ కుర్యాత్స్నాయుగతోఽనిలః. ౪౬

తా. వాతము స్నాయుగతమగునపుడు శరీరమునంతయుంగాని లేక ఒక అవయవమునందుగాని నొప్పులు జనించునని యెరుంగవలయును.

### సంధిగతవాతనిదానము

హన్తి సన్ధిగతస్సంధీన్శూలశోథౌ కరోతిచ,

తా. వాతము సంధిగతమగునపుడు *సంధినాశము, శూల, వాపు వీనిని గలుగం జేయును.

* సంధినాశ మనగా సంధులు కదలకుండుట.

### పిత్తకఫావృతప్రాణవాయునిదానము

ప్రాణే పిత్తావృతే ఛర్ది ర్దాహశ్చైవోపజాయతే. ౪౭
దౌర్బల్యం సదనం తంద్రా వైరస్యంచ కఫావృతే,

తా. ప్రాణవాయువు పిత్తావృతమైయుండగా వాంతి, తాపము ఇవి గలుగును. కఫావృతమైయుండిన దుర్బలత్వము, కృశత్వము, తంద్ర, వైరస్యము ఇవి గలుగును.

### పిత్తకఫావృత ఉదానవాయునిదానము

ఉదానే పిత్తయుక్తే తు దాహో మూర్ఛాభ్రమః క్లమః. ౪౮
అస్వేదహర్షౌ మందాగ్ని శ్శీతతా చకఫావృతే,

తా. ఉదానవాయువు పిత్తావృతమైయుండిన తాపము, మూర్ఛ, భ్రమ, శ్రమ ఇవి గలుగును. కఫావృతమైయుండిన చెమటలేకయుండుట, రోమాంచము, అగ్ని మాంద్యము, శైత్యము ఇవి గలుగునని యెఱుంగవలయును.

### పిత్తకఫావృతసమానవాయునిదానము

స్వేదదాహౌష్ణ్యమూర్ఛాస్స్యుస్సమానే పిత్తసంయుతే. ౪౯
కఫేన సక్తవిణ్మూత్రం గాత్రహర్షశ్చ జాయతే,

తా. సమానవాయువు పిత్తావృతమైయుండిన చెమట, తాపము, ఉష్ణము, మూర్ఛ, ఇవిగలుగును. కఫావృతమైయుండిన మలమూత్రనిరోధము, శరీరము గగుర్పొడుచుట ఇట్టిలక్షణములు గలిగియుండును.

### పిత్తకఫావృతఅపానవాయునిదానము

అపానే పిత్తయుక్తేతు దాహౌష్ణ్యం రక్తమూత్రతా. ౫౦
అధఃకాయే గురుత్వంచ శీతతాచ కఫావృతే,

అపానవాయువు పిత్తావృతమైయుండిన తాపము, ఉష్ణము, రక్తమూత్రము; కఫావృతమైయుండిన క్రిందిశరీరము బరువుగనుండుట, శీతలము ఇట్టిలక్షణములు గలిగియుండును.

### పిత్తకఫావృతవ్యానవాయునిదానము

వ్యానే పిత్తావృతే దాహో గాత్రవిక్షేపణం క్లమః. ౫౧
స్తంభనో దండకశ్చాపి శోథశూలౌ కఫావృతే,

తా. వ్యానవాయువు పిత్తావృతమైయుండిన తాపము, ఒడలువిరుచుట, శ్రమ; కఫావృతమైయుండిన శరీరము స్తంభించుట, వాపు, శూల ఇట్టిలక్షణములు గలిగి యుండును.

### ఆక్షేపకవాయుసామాన్యలక్షణము

యదాతు ధమనీస్సర్వాః క్రుద్ధోఽభ్యేతి మారుతః, ౫౨
తదాక్షిపత్యాశు ముహుర్ముహుర్దేహం ముహుశ్చరః,
ముహుర్ముహుస్తదాక్షేపాదాక్షేపక ఇతి స్మృతః. ౫౩

తా. వాయువు శరీరమునందుండు సమస్తధమనులయం దెప్పుడు వ్యాపించి ప్రకోపించునో అప్పుడు మాటిమాటికి శీఘ్రముగ శరీరమునందు సంచరించుచు శరీర మంతయు బిగియంజేయును. ఇదియ ఆక్షేపకవాత మనంబడును.

### ఆక్షేపకవాతభేదము

పిత్తశ్లేష్మాంచితో వాయుర్వాయురేవచ కేవలః,
కుర్యాదాక్షేపకం చాన్యశ్చతుర్థస్త్వభిఘాతజః. ౫౪

తా. పిత్తయుక్తవాతజమనియు, శ్లేష్మయుక్తవాతజమనియు, కేవలవాతజమనియు, అభిఘాతజమనియు ఇటుల ఆక్షేపకవాయువు ౪ విధములుగ నుండును.

### అపతంత్రకవాతలక్షణము

క్రుద్ధస్స్వైః కోపనైర్వాయుః స్థానాదూర్ధ్వం ప్రవర్తతే,
పీడయన్ హృదయం గత్వా శిరశ్శంఖౌచ పీడయేత్. ౫౫
ధనుర్వన్నామయేద్గాత్రాణ్యాక్షిపేన్మోహయేత్తథా,
సకృచ్ఛ్రాదుచ్ఛ్వసేచ్చాపి స్తబ్ధాక్షోఽథనిమీలకః. ౫౬
కపోతఇవకూజేచ్చ నిస్సంజ్ఞస్సోఽపతంత్రకః,

తా. వాయువు కారణవిశేషములచే ప్రకోపించి స్వస్థానమునువదలి యూర్ధ్వముగవ్యాపించి హృదయమందుజేరి శరీరమునందు పీడ, శిరస్సు, కణతలు వీనియందునొప్పి ధనుస్సువలె శరీరమును వంచుట, మోహమును జెందుట, కష్టముగ నిట్టూర్పువిడుచుట, నిలువుకన్నులుబడుట, కన్నులుమూయబడకుండుట, కపోతమువలె ధ్వనిజేయుట, సంజ్ఞ లేకయుండుట ఇట్టిలక్షణములను గలుగంజేయునది అపతంత్రకవాత మనంబడును.

### దండాపతానకవాతలక్షణము

కఫాన్వితో యదా వాయుర్ధమనీష్వేవ తిష్ఠతి. ౫౭
సదండవత్స్తంభయతి కృచ్ఛ్రో దండాపతానకః,

తా. వాయువు కఫాన్వితమై ధమనులయందుండి శరీరమును కఱ్ఱవలె స్తంభింపజేసిన దానిని దండాపతానక మనియెదరు. (ఇదియ కష్టసాధ్యము.)

## అపతానకలక్షణము

దృష్టిం సంస్తభ్య సంజ్ఞాం చ హిత్వా కంఠేన కూజతి. ౪౮
హృది ముక్తే నరః స్వాస్థ్యం యాతి మోహం వృతే పునః,
వాయునా దారుణం ప్రాహు రేకే తమపతానకమ్, ౪౯

తా. వాతము, హృదయమునందు జేరినప్పుడు దృష్టిని స్తంభింపజేసి సంజ్ఞానాశమునుబొందించి కంఠమునందు ధ్వనిని గలుగంజేయును. మరియు వాతము హృదయస్థానమును వదలినపుడు స్వస్థతను గలుగంజేయును. మరల హృదయస్థానమును జెందిన దారుణమగు మోహమునుగలుగంజేయును. ఇదియ "అపతానకవాత" మనంబడును.

## అపతానకాసాధ్యలక్షణము

గర్భపాతనిమిత్తశ్చ శోణితాతి స్రవాచ్చ యః,
అభిఘాతనిమిత్తశ్చ న సిధ్యత్యపతానకః. ౫౦

తా. గర్భపాతనము, మిగుల రక్తస్రావము, అభిఘాతము ఈకారణములచే జనించిన అపతానకవాత మసాధ్యమని యెరుంగవలయును.

## అసాధ్యధనుస్తమ్భవాతలక్షణము

ధనుస్తుల్యం నమేద్యస్తు సధనుస్తమ్భసంజ్ఞితః,
వివర్ణబద్ధవదన స్రస్తాంగో నష్టచేతనః. ౫౧
ప్రస్విద్యంశ్చ ధనుస్తమ్భీ దశరాత్రాన్న జీవతి,

తా. ముఖవైవర్ణ్యము, పండ్లుబిగిసికొనుట, అవయవములు వదలినటులుండుట, సంజ్ఞలేకయుండుట, స్వేదము ఇట్టిలక్షణములుగలిగి శరీరము ధనుస్సువలె వంచుకొనుటయే ధనుర్వాతలక్షణమని యెరుంగవలయును. (ఈరోగి ౧౦ రాత్రులకన్న అధికముగ జీవించడు).

## ధనుర్వాతలక్షణము

కంఠావరోధో ధనురాకృతి స్స్యాచ్ఛ్వాసార్ద్ర దివ్యథా దంతనిబంధనంచ. ౫౨
ముఖస్య శోష శ్శిరస్య కాంతౌ యస్మి౯ ధనుర్వాయురుదాహృతస్సః,

తా. గొంతుబట్టుకొనుట, హృదయమందు శూల, పండ్లు గిట్టుకొనుట, నోరు యెండుట, నల్లనిపదార్థములయందిచ్ఛ ఇట్టిలక్షణములుగలిగి శరీరము ధనుస్సువలె వంచుకొనుటయే ధనుస్తంభవాతలక్షణమని యెరుంగవలయును.*

* దీనియందు మధ్యమధ్యను తెలివికలుగుచుండుటయు గలదు.

### కుబ్జవాతలక్షణము

హృదయం యది వా పృష్ఠమున్నతం క్రమశస్సరుక్. ౬౩
క్రుద్ధో వాయుర్యదా కుర్యాత్తదాతం కుబ్జమాదిశేత్,

తా. వాయువు ప్రకోపించుటవలన హృదయము లేక వీపు ఇవి వేదనగలిగి క్రమముగా ఎత్తుగా పెరిగిన కుబ్జవాతలక్షణమని యెరుంగవలయును.

### అంతరాయామవాతలక్షణము

అంగులీ గుల్ఫజఠరహృద్వక్షోగళసంశ్రితమ్. ౬౪
స్నాయుప్రతాన మనిలో యదా క్షిపతి వేగవాన్,
విష్టబ్ధాక్షః స్తబ్ధహనుర్భగ్నపార్శ్వః కఫం వమన్. ౬౫
అభ్యంతరం ధనురివ యథా నమతి మానవః,
తథా సోఽభ్యంతరాయామం కురుతే మారుతో బలీ. ౬౬

తా. శరీరమధ్యమునందుండువాయువు ప్రకోపించి వేగముతో వేళ్లు, గుల్ఫప్రదేశము, జఠరము, హృదయము, వక్షస్థలము, గళము వీనిని ఆశ్రయించినట్టిస్నాయువుల యందు వ్యాపించుటచే నిలువుకన్నులుబడుట, దవడలు బట్టుకొనుట, పార్శ్వములయందు నొప్పి, కఫమును గ్రక్కుట, మధ్యప్రదేశము ధనుస్సువలె వంగుట ఇట్టిలక్షణములతో గూడి జనించినది అంతరాయామవాయువని తెలియవలయును.

### బాహ్యాయామవాతలక్షణము

మహాహేతుర్బలీ వాయుస్సిరాస్స్నాయుకండరాః,
మన్యాపృష్ఠాశ్రితాబాహ్యాః సంశోష్యానామయేద్బహిః. ౬౭
యత్ర తం బహిరాయామం ప్రవదన్తి భిషగ్వరాః,
తమసాధ్యం బుధాః ప్రాహుర్వక్షః కట్యూరుభంజనమ్. ౬౮

తా. గొప్పకారణమువలన వాతము ప్రకోపించి పెడతల, వీపు వీనిని ఆశ్రయించియుండు బాహ్యశిరలు స్నాయువులు కండరములు వీనిని శోషింపంజేసి వెలపలికి వంచి రొమ్ము, మోకాళ్లు, తొడలు వీనియందు నొప్పిని గలుగంజేసిన దానిని బాహ్యాయామమని వచించెదరు. (ఇది అసాధ్యము.)

### పక్షవధవాతలక్షణము

గృహీత్వార్ధం తనోర్వాయుస్సిరాస్స్నాయూర్విశోష్య చ,
పక్షమన్యతరం హన్తి సంధిబంధాన్విమోక్షయన్. ౬౯

కృత్స్నోఽర్ధకాయస్తస్య స్యాదకర్మణ్యో విచేతనః,
ఏకాంగవాత(రోగ)ంతం కేచిదన్యే పక్షవధం విదుః. 20

తా. వాయువు ప్రకోపించి శరీరముయొక్క అర్ధభాగమును వ్యాపించి సిరలు నరములు వీనిని శోషింపంజేసి అపక్షముచుచంపి సంధిబంధములు వదలింపంజేసి అర్ధశరీరము యేపనిచేయుట కుపయోగములేక చేతనారహితమై యుండునటుల జేసిన దానిని కొందరు ఏకాంగవాత(రోగ)మనియు మరికొందరు పక్షవధమనియుంచు వచించెదరు.

## సర్వాంగవాత(రోగ)లక్షణము

సర్వాంగవాత(రోగ)ంతం కేచిత్ సర్వకాయస్థితేనిలే,

తా. సర్వావయవములయందుండు వాయువుప్రకోపించుటచే సిరలు, నరములు వీనిని శోషింపజేసి శరీరము నుపయోగరహితముగజేయుటయే సర్వాంగవాతరోగలక్షణ మని యెఱుంగవలయును.

## పక్షాఘాతవాతవిశేషలక్షణము

దాహాసంతాపమూర్ఛాస్స్యు ర్వాయౌ పిత్తసమన్వితే. 21
శైత్యశోథ గురుత్వాని తస్మిన్నేవ కఫాన్వితే,
శుద్ధవాతహతం పక్షం కృచ్ఛ్రసాధ్యతమం విదుః. 22
సాధ్యమన్యేన సంసృష్టమసాధ్యం క్షయహేతుకం,
గర్భిణీ సూతికా బాలవృద్ధక్షీణేష్వసృక్స్రుతౌ. 23
పక్షాఘాతం పరిహారేద్వేదనారహితో యది,

తా. పక్షఘాతమున వాయువు పిత్తయుక్తమైయుండిన శరీరతాపము, అంతస్సంతాపము, మూర్ఛ ఇవిగలుగును. కఫయుక్తమైయుండిన శైత్యము, వాపు, గురుత్వము ఇవి గలుగును. కేవలవాయువు ప్రకోపించిన పక్షవధవాతము కష్టసాధ్యము. మరియొకదోషముతోఁగూడిన సాధ్యము. క్షయనుగలుగంజేసినది అసాధ్యము. మరియు గర్భిణి, సూతిక, బాలులు, వృద్ధులు, క్షీణించినవారలు, రక్తమోక్షణముచేసినవారలు వీరలకు పక్షఘాతము జనించినను, పక్షఘాతమున బాధలేకయుండినను దానిని వైద్యుడు విడువవలయును.

## అర్దితవాతనిదానలక్షణములు

ఉచ్చైర్వ్యాహరతోత్యర్థం ఖాదతః కఠినానిచ. 24
హసతో జృంభతో భారాద్విషమాచ్ఛయనాసనాత్,
శిరోనాసోష్ఠచిబుకలలాటే క్షణసంధిగః. 25

అర్ధయత్యనిలో వక్త్ర మర్దితం జనయేత్తతః,
వక్రీభవతి వక్త్రార్థం గ్రీవాచాప్యపవర్తతే. ౨౬
శిరశ్చలతి వాక్సంగో నేత్రాదీనాం చ వైకృతం,
గ్రీవాచిబుకదంతానాం తస్మిన్ పార్శ్వేచ వేదనా. ౨౭
తమర్దితమితి ప్రాహుర్వాతవ్యాధివిశారదాః,
వాతాత్పిత్తాత్కఫాచ్చ స్యాత్త్రివిధం తం సమాసతః. ౨౮

తా. గట్టిగమాటలాడుట, గట్టిగనుండు వస్తువులనుకొరుకుట, మిగుల నవ్వుట, ఆవులించుట, మిగుల బరువు మోయుట, మిట్టపల్లములయందు శయనించుట లేక కూర్చుండుట వీనివలన వాయువు ప్రకోపించి శిరస్సు ముక్కు పెదవి దవడలు నొసలు కన్నులు వీని సంధులు, ముఖము వీనియందు వ్యాపించి పీడనుగలుగంజేసి ముఖముయొక్క అర్ధభాగమును కంఠమును వక్రముగజేసి శిరఃకంపము, మాటలాడుటకు రాకయుండుట నేత్రాదులకువైకల్యము, కంఠము, దవడలు, దంతములు వీనియందు వక్రమైనపార్శ్వమున వేదనకలిగియుండుట ఇట్టిలక్షణములను గలుగంజేయునది అర్దిత వాతమనంబడును. ఇది వాత పిత్త కఫములచే మూడువిధములుగనుండును.

## వాతార్దితవాయులక్షణము

లాలాస్రావో వ్యథాకంపః స్ఫురణం హనువాగ్గ్రహః,
ఓష్ఠయోశ్శ్వయథుః శూలశ్చార్దితే వాతజే భవేత్. ౨౯

తా. చొంగకారుట, వేదన, వణుకు, శరీరముఅదురుట, మాటలడ్డపడుట, చెక్కిళ్లు బిగబట్టుట, పెదవులు మిక్కిలి వాచుట ఇట్టిలక్షణములుగలది వాతార్దితమని యెరుంగవలయును.

## పిత్తార్దితకఫార్దితవాయులక్షణము

పీతమాస్యం జ్వరస్తృష్ణా పిత్తజే మోహధూపనే,
గండే శిరసి మన్యాయాం శోథస్తంభః కఫాత్మకే. ౩౦

తా. ముఖము పచ్చగనుండుట, జ్వరము, దప్పి, మోహము, తాపము ఇవిగలది పిత్తార్దితమనియు; గండస్థలము, శిరస్సు, పెడతలపెద్దనరము వీనియందు వాపు, శరీరము స్తంభించుట ఇట్టిలక్షణములుగలది కఫార్దితవాతమని యెరుంగవలయును.

## అర్దితవాతాసాధ్యలక్షణములు

క్షీణస్యానిమిషాక్షస్య ప్రసక్తావ్యక్తభాషిణః,
న సిధ్యత్యర్దితో గాఢం త్రివర్షం వేపనాన్వితః. ౩౧

తా. బలహీనత, రెప్పపాటులేకయుండుట, పట్టిపట్టి అవ్యక్తముగ మాటలాడుట, (అనగా కొశరుట). వణకుట ఇట్టిలక్షణములుగల అర్దితవాతము మూడుసంవత్సరములనుండి రూఢమైయున్నచో నట్టివాడు జీవించడు.

## హనుగ్రహ నిదానలక్షణములు

జిహ్వానిర్లేఖనా చ్ఛుష్కభక్షణా దభిఘాతతః,
కుపితో హనుమూలస్థః స్రంసయిత్వానిలో హనుమ్. ౮౨
కరోతి వివృతాస్యత్వమథవా సంవృతాస్యతాం,
హనుగ్రహస్స తేన స్యాత్ కృఛ్రాచ్చర్వణభాషణే. ౮3

తా. నాలుకను మిక్కుటముగ గీచుట, ద్రవములేక ఘట్టిగనుండుపదార్థములను తినుట, అభిఘాతము వీనివలన వాయువు కుపితమై దవడలక్రిందుభాగము నాశ్రయించి వ్రేలాడునటుల జేసి నోరు తెరిచిన మూయబడకను లేకమూసిన తెరవబడకనుకుండి మిగుల కష్టముచే భుజించుట, కష్టముచే మాటలాడుట ఇట్టిలక్షణములను గలుగంజేసినదానిని హనుగ్రహవాతమని యెరుంగవలయును.

## మన్యాస్తమ్భవాయునిదానలక్షణము

దివా స్వప్నాశనస్నానవైకృతోర్ధ్వ నిరీక్షణైః,
మన్యాస్తమ్భం ప్రకురుతే శ్వసనః శ్లేష్మణాయుతః. ౮౪

తా. పగలు నిద్రపోవుట, విరుద్ధాన్నభక్షణము, విరుద్ధోదకస్నానము, వికృతముగ ఊర్ధ్వనిరీక్షణము వీనిచే వాయువు ప్రకోపించి శ్లేష్మముతోగూడినదై పెడతల పెద్ద నరమును స్తంభింపంజేసిన దానిని మన్యాస్తంభమని జెప్పెదరు.

## జిహ్వాస్తంభవాయుసంప్రాప్తిలక్షణములు

వాగ్వాహినీ సిరా సంస్థో జిహ్వాం స్తమ్భయతే నిలః,
జిహ్వాస్తమ్భస్సతే నాన్నపానవాక్యేష్వనీశతా. ౮౫

తా. నోటియందుండుసిరల నాశ్రయించిన వాయువు ప్రకోపించి నాలుకను స్తంభింపంజేసి అన్నభక్షణము, ఉదకపానము, సంభాషణము వీనియందు శక్తిలేకయుండునటులజేయుదానిని జిహ్వాస్తంభవాయు వని వచించెదరు.

## శిరోగ్రహవాయునిదానము

రక్తమాశ్రిత్య పవనః కుర్యాన్మూర్ధధరాస్సిరాః,
రూక్షాస్సవేదనాః కృష్ణాస్సోసాధ్యస్స్యాచ్ఛిరోగ్రహః. ౮౬

తా. వాయువు కారణవిశేషమువలన ప్రకోపించి రక్తము నాశ్రయించి శిరమున కాధారముగనుండుసిరలను రూక్షముగను వేదనకలవిగను నలుపుకలవిగను జేయుదానిని శిరోగ్రహవాత మనియెదరు. ఇది యసాధ్యము.

### గృధ్రసీవాతలక్షణము

స్ఫిక్పాయూరుకటీ పృష్ఠజానుజంఘాపదం క్రమాత్,
గృధ్రసీ స్తంభరుక్తోదైర్గృహ్ణాతి స్పందతే ముహుః. ౮౭
వాతా ద్వాతకఫాభ్యాం సా విజ్ఞేయా ద్వివిధా పునః,

తా. పిరుదులు, గుదము, తొడలు, కటిప్రదేశము, వీపు, మోకాళ్ళు, పిక్కలు పాదములు వీనియందు క్రమముగ స్తంభనము, నొప్పి, పోట్లు, పలుమారుచలనము వీనిని గలుగంజేయునది గృధ్రసీవాతమని యెరుంగవలయును. ఇది కేవల వాతమువలనగలుగు నది, వాతకఫములవలన గలుగునది యని రెండువిధములు.

### వాతజగృధ్రసీవాతలక్షణము

వాతజాయాం భవేత్తోదో దేహస్యాతీవ వక్రతా. ౮౮
జానుజంఘోరుసంధీనాం స్ఫురణం స్తబ్ధతా భృశం,

తా. శరీరమునందుపోట్లు, దేహము మిక్కిలి వంకరగనుండుట, మోకాళ్లు పిక్కలు తొడలు వీనిసంధులయందు అదురుట, స్తంభించియుండుట ఇట్టిలక్షణములు గలది వాతజగృధ్రసీవాతమని యెరుంగవలయును.

### వాతశ్లేష్మజగృధ్రసీవాతలక్షణము

వాతశ్లేష్మోద్భవాయాం తు గౌరవం వహ్నిమార్దవమ్. ౮౯
తంద్రా ముఖప్రసేకశ్చ భక్తద్వేష స్తథైవ చ,

తా. వాతశ్లేష్మములవలనగలిగిన గృధ్రసీవాతమునందు శరీరజడత్వము, అగ్ని మాంద్యము, తంద్ర, చొంగకారుట, అన్నద్వేషము ఇట్టిలక్షణములు గలిగియుండును.

### విశ్వాచీవాతలక్షణము

తలం ప్రత్యంగులీనాం యాః కండరాబాహుపృష్ఠతః. ౯౦
బాహ్వోః కర్మక్షయకరీ విశ్వాచీతిహ సోచ్యతే,

తా. భుజపృష్ఠము మొదలు అరిచేతులపర్యంతమునుండు అంగుళీకండరములను చెరిచి చేతులను యేపనియుంచేయుట కసర్థముగచేయునది విశ్వాచీవాత మనియెదరు.

### క్రోష్టుశీర్షలక్షణము

వాతశోణితజశ్శోథో జానుమధ్యే మహారుజః. ౯౧

జ్ఞేయః క్రోష్టుకశీర్షస్తు స్థూలః క్రోష్టుకశీర్షవత్,

తా. మోకాళ్లయందు వాతమువలన రక్తముగడ్డకట్టి వేదనాసహితముగ వాచుట క్రోష్టుశీర్ష వాతమనంబడును. ఇది నక్కతలవలె మోకాలుమోరుకట్టునదిగాన ఆపేరు వచ్చెను.

ఖంజ పంగు పీసిలక్షణము

వాయుః కట్యాశ్రితస్సక్థ్నః కండరామాక్షిపేద్యదా. ౫౨
ఖంజస్తదా భవే జ్జన్తుః పంగుస్సక్థ్నోర్ద్వయోర్వధాత్,

తా. కటిప్రదేశమును ఆశ్రయించినవాయువు ప్రకుపితమై యొక తొడయందుండు కండరములనుచెరిచి కుంటిగ జేసినదానిని ఖంజవాతమనియు, రెండుతొడలయందుండు కండరములనుచెరిచి కుంటిగ జేసిన పంగువాతమనియును వచించెదరు.

కలాయఖంజలక్షణము

కంపతే గమనా రంభే ఖంజన్నివచ లక్ష్యతే. ౫౩
కలాయఖంజం తం విద్యాన్ముక్తసంధిప్రబంధనం,

తా. గమనారంభకాలమునందు కాళ్ళువణంకుట, కుంటుట, సంధులు వదులుట ఇట్టి లక్షణములుగలది కలాయఖంజవాతమని యెఱుంగవలయును.

వాతకంటకనిదానము

రుక్పాదే విషమే న్యస్తే శ్రమాద్వా జాయతే యదా. ౫౪
వాతేన గుల్ఫమాశ్రిత్య తమాహుర్వాతకంటకం,

తా. మిట్టపల్లములయందు అడుగుపెట్టుటవలనగాని, లేక శ్రమమువలనగాని కుపితమగువాయువు గుల్ఫప్రదేశము నాశ్రయించి నొప్పిని గలుగంజేసిన దానిని వాతకంటకమని వచించెదరు.

పాదదాహలక్షణము

పాదయోః కురుతే దాహం పిత్తాసృక్సహితోఽనిలః. ౫౫
విశేషతశ్చంక్రమతః పాదదాహం తమాదిశేత్,

తా. పిత్తరక్తములతో గూడినవాయువు కుపితమై విశేషముగ సంచరించువానికి పాదములయందు మంటను గలుగంజేయును. దానిని పాదదాహవాత మనియెదరు.

పాదహర్షలక్షణము

హృష్యేతే చరణౌ యస్మిన్ భవతశ్చ ప్రసుప్తకౌ. ౫౬
పాదహర్షస్స విజ్ఞేయః కఫవాతప్రకోపజః,

తా. కఫముతోఁగూడినవాతము ప్రకోపించుటచేత పాదములు అదరుచుండుట, గిల్లినతెలియకపోవుటయు ఇట్టిలక్షణములుగలది పాదహర్ష వాతమని యెరుంగవలయును.

### బాహుశోషనిదానము

అంసదేశస్థితో వాయుశ్శోషయేదంసబంధనమ్. ౯౭
అంసబంధనశోషస్స్యా ద్బాహుశోషస్సవేదనః,

తా. భుజశిరస్సులయందు వాయువు ప్రకోపించుటచే వానియందు నొప్పితోఁగూడి భుజములు ఎండిపోయిన బాహుశోషవాతమని యెరుంగవలయును. దీనినే అంసబంధనశోషమనికూడ నందురు.

### అపబాహుకలక్షణము

సిరాస్సంకోచ్య బాహుస్థః స కుర్యాదపబాహుకః. ౯౮

తా. భుజములను ఆశ్రయించియుండుసిరలను సంకోచింపజేయునది అపబాహుక వాతమని యెరుంగవలయును.

### మూక, మిన్మిణ, గద్గద, వాతలక్షణములు

ఆవృత్యవాయు స్సకఫో ధమనీశ్శబ్దవాహినీః,
నరాన్కరోత్యవచసా న్మూకమిన్మిణగద్గదాన్. ౯౯

తా. వాయువు కఫముతోఁగూడి శబ్దవాహినులగు సిరలను అడ్డగించి మనుజులను మూకత్వము, ముక్కుతోమాటలాడుట, గద్గదముగమాటలాడుట ఇట్టిలక్షణములను గల వారుగజేయునుగాన క్రమముగ వానిని మూక, మిన్మిణ, గద్గదవాతములని వచించెదరు.

### ఆధ్మానవాయులక్షణము

సాటోపమత్యుగ్రరుజమాధ్మాతముదరం భృశం,
ఆధ్మానవాతం జానీ యాద్ఘోరం వాతనిరోధజమ్. ౧౦౦

తా. కడుపుయందు గుడగుడశబ్దము, మిగులనొప్పి, కడుపుబ్బరము ఇట్టిలక్షణములు గలది ఆధ్మానవాతమని యెరుంగవలయును. ఇది అపానవాతనిరోధమువలన జనించును.

### ప్రత్యాధ్మాననిదానము

విముక్తపార్శ్వహృదయం తమేవామాశయోత్థితం,
ప్రత్యాధ్మానం విజానీయా త్కఫవ్యాకులితానిలమ్. ౧౦౧

తా. వాతము కఫముతోఁగూడి ప్రకోపించి ఆమాశయమున జనించునదియును, ప్రక్కలును, రొమ్ము వీనియందు పట్టువదలంజేయునదియునగు దానిని ప్రత్యాధ్మానవాతమని వచించెదరు.

### వాతష్టీలానిదానము

నాభేరధస్తాత్సంజాతస్సంచారీ యదివా చలః,
అష్టీలావద్ఘనగ్రంథి రూర్ధ్వమాయతమున్నతః. ౧౦౨
వాతాష్టీలాం విజానీయా ద్బహిర్మార్గావరోధినీం,

తా. నాభికి క్రిందుభాగమునందు పొడవుగను, వెడల్పుగను, గుండురాయివలెను సంచరించుచునైనను సంచరించకనైనను మలమూత్రమార్గము నిరోధించుచుండు గ్రంథిని వాతాష్టీలయని యెఱుంగవలయును.

### ప్రత్యష్టీలానిదానము

ఏతామేవ రుజాయుక్తాం వాత విణ్మూత్రరోధినీమ్. ౧౦౩
ప్రత్యష్టీలామితి వదే జ్జఠరే తిర్యగుత్థితాం,

తా. పైజెప్పంబడిన వాతాష్టీలయే కడుపునందు అడ్డముగబుట్టి నొప్పితోగూడి మలమూత్రాపానవాతములను నిరోధించినదానిని ప్రత్యష్టీలయని తెలిసికొనవలయును.

### ఖల్లీవాతలక్షణము

ఖల్లీతు పాదజంఘోరు కరమూలావమోటనీ. ౧౦౪

తా. పాదములు, పిక్కలు, తొడలు, మణికట్టు వీనియందుండు శిరలను నిరోధించునది ఖల్లీవాతమని యెఱుంగవలయును.

## అశీతివాతలక్షణములు

### ధూమవాతలక్షణము (౧)

విషూచికా వాంతి విదాహకాశ్చ జ్వరోతి తృష్ణాప్యతిసారకశ్చ,
పిత్తంచ మూర్ఛా భ్రమణం వికారో ధూమాఖ్యవాతం తు వదంతి తజ్జ్ఞాః.

తా. విషూచి, వాంతి, శరీరమునందు విదాహము, మిగులజ్వరము, దప్పి, అతిసారము, పిత్తము ప్రబలమగుట, మూర్ఛజెందుట, భ్రమగలుగుట, వికారముగనుండుట ఇట్టిలక్షణములచే ధూమవాతమని యెఱుంగవలయును.

### విధూమవాతలక్షణము (౨)

శరీరేతు విదాహాఢ్యం జ్వరస్యోత్కటతాయుతం,
శిరశ్శూలం రక్తనేత్రం విధూమం వాతకం విదుః. ౧౦౫

తా. శరీరమునందు విదాహము, మిక్కుటమగుజ్వరము, శిరోవ్యథ, నేత్రములు రక్తవర్ణముగ నుండుట ఇట్టిలక్షణములచే విధూమవాతమని యెఱుంగవలయును.

### శుష్కాంగవాతలక్షణము (౩)

వాతాద్భవేజ్జ్వరవిదాహవికారకంప
దేహాతి దుఃఖగతి పీడితవాంతిహృష్టం,
శుష్కాంగకంచ శిరసో భ్రమణం క్షుతాఢ్యం
నిష్ఠీవనం సమలరోధనకుక్షిదాహమ్. ౧౦౭

తా. జ్వరముజనించుట, శరీరమునందు విదాహముగనుండుట, వికారముగనుండుట, వణుకుగలుగుట, నొప్పిగలుగుట, నడుచుటకు శక్తిలేకయుండుట, వాంతియగుట, తలదిరుగుట తుమ్ములువచ్చుట, ఉమియుట, మలము వెడలకయుండుట, కడుపుయందు మంటగలుగుట ఇట్టిలక్షణములచే శుష్కాంగవాతమని యెరుంగవలయును.

### కఫవాతలక్షణము (౪)

దేహశోషో జ్వరః కార్శ్యం కాసశ్చ హ్యల్పభాషితా,
దేహస్థౌల్యం చ యత్రైతత్ కఫవాతస్య లక్షణమ్. ౧౦౮

తా. *శరీరమునందువాపు, జ్వరము, శరీరము చిక్కిపోవుట, దగ్గుగలుగుట, హీనస్వరముగ మాటలాడుట, శరీరము స్థూలించుట ఇట్టిలక్షణములుగలది కఫవాతమని యెరుంగవలయును.

### జిహ్వాంగవాతలక్షణము (౫)

జిహ్వాగ్రబంధనం దోషజ్వరస్తృష్ణాపరిభ్రమః,
మూకతాబధిరత్వంచ జిహ్వాంగానిల లక్షణమ్. ౧౦౯

తా. నాలుక లోపలికీడ్చుకొనుట, దోషజ్వరము, దప్పి, భ్రమ, మూకత్వము, చెవుడు ఇట్టిలక్షణములుగలది జిహ్వాంగవాతమని యెరుంగవలయును.

### స్కంధవాతలక్షణము (౬)

సంతాపో దృష్టిహైన్యం చ శిరోభ్రమణకంపనే,
జ్వరశ్చ కంఠశోదశ్చ స్కంధవాతస్య లక్షణమ్. ౧౧౦.

తా. శరీరమునందు వేడి, నేత్రములు తెలియకయుండుట, తలత్రిప్పుట, వణుకుపుట్టుట, జ్వరము, మెడనొప్పి ఇట్టిలక్షణములుగలది స్కంధవాతమని యెరుంగవలయును.

---

* శరీరమున గొన్నిభాగములు వాపుకలిగి మఱికొన్ని యెండియుండునని "దేహశోష - కార్శ్య" శబ్దములవలన దెలియుచున్నది. కాని తిరిగి దేహస్థౌల్యముగూడ గలుగునని చెప్పుటచే నీలక్షణము దురూహముగా నున్నది.

## కంధరవాతలక్షణము (౭)

దాహః శ్శ్వాస్యాంగశోషశ్చ తంద్రా నిద్రా మతిభ్రమః,
జ్వరస్తృష్ణా వికారశ్చ వాతకంధరలక్షణమ్. ౧౧౧

తా. తాపము, శరీరముకృశించి వాపుకలుగుట, తంద్ర, నిద్రకలుగుట, మతిభ్రమ, (తబ్బిబ్బులాడుట) జ్వరము, దప్పి ఇట్టిలక్షణములుగలది కంధరవాతమని యెరుంగవలయును.

## పాదవాతలక్షణము (౮)

మోహోంగ ఘాతతంద్రేచ జ్వరశ్శూలం చ కంపనం,
అక్షిశూలం కర్ణశూలం శిరశ్శూలం గుదే చ రుక్. ౧౧౨
కటిశూలం పాదశూలం పాదవాతస్య లక్షణం,

తా. మోహము, శరీరమునందుపోట్లు, తంద్ర, జ్వరము, కడుపుయందుశూల, శరీరమువణుకుట, నేత్రములు, చెవులు, శిరము, గుదము, కటిప్రదేశము, పాదములు వీనియందు శూల యిట్టిలక్షణములుగలది పాదవాతమని యెరుంగవలయును.

## మధువాతలక్షణము (౯)

జ్వరః పాండుశ్చ హిక్కాచ నాసికా రక్తసంస్రుతిః. ౧౧౩
దేహకండూశ్శిరః కండూః కాసస్స్యాన్మధువాతకే,

తా. జ్వరము, పాండువర్ణము, ఎక్కిళ్లు, ముక్కులయందు నెత్తురుగారుట, శరీరము శిరస్సు వీనియందు దురద, దగ్గు ఇట్టిలక్షణములుగలిగియుండిన మధువాతమని యెరుంగవలయును.

## వస్తివాతలక్షణము (౧౦)

జ్వరశ్చ వహ్నిమాంద్యంచ నిద్రాభంగవిదాహకౌ. ౧౧౪
దేహావరోధనం దుఃఖం శిరోభంగః పరిభ్రమః,
అతిమూర్ఛాతిశీతంచ వస్తివాతస్య లక్షణమ్. ౧౧౫

తా. జ్వరము, అగ్నిమాంద్యము, నిదురలేకయుండుట, విదాహము, శరీరముమిగుల బద్ధగించుట, శరీరమునందు మిగుల నొప్పులుగలుగుట, తలప్రేలుట, తలదిరుగుట, మిగుల మూర్ఛగలుగుట, శరీరము మిగుల చల్లగనుండుట యిట్టిలక్షణములుగలది వస్తివాతమని యెరుంగవలయును.

## క్షుతవాతలక్షణము (౧౧)

క్షుతం శరీరదౌర్బల్య మన్న ద్వేషో వికారితా,

అగ్నిమాంద్యం జ్వర స్తృష్ణా క్షుతవాతస్య లక్షణమ్. ౧౧౬

తా. తుమ్ములు, దౌర్బల్యము, అన్నద్వేషము, శరీరమునందు వికారము, అగ్నిమాంద్యము, జ్వరము, దప్పి ఇట్టిలక్షణములుగలది క్షుతవాతమని యెరుంగవలయును.

శృంఖలావాతలక్షణము (౧౨)

దేహః పాండుశ్చ శుష్కశ్చ నిద్రానాశశ్శిరోవ్యథా,
వాంతిర్హిక్కాచ విస్ఫోటశ్శృంఖలావాతలక్షణమ్. ౧౧౭

తా. శరీరము, పాండువర్ణముగనుండుట, కృశించుట, నిదురబట్టకయుండుట, తలనొచ్చుట, వాంతి, యెక్కిళ్లుగలుగుట, శరీరమున బొబ్బలుగలుగుట ఇట్టిలక్షణములుగలది శృంఖలావాతమని యెరుంగవలయును.

విస్ఫోటవాతలక్షణము (౧౩)

విస్ఫోటో భ్రమణం చైవ హిక్కాతీవ శిరోరుజా,
నేత్రశూలం దేహపీడా విస్ఫోటానిలలక్షణమ్. ౧౧౮

తా. దేహమున బొబ్బలులేచుట, తలదిరుగుట, ఎక్కిళ్లు, మిక్కిలితలనొప్పి, కన్నులయందు నొప్పి, శరీమునందు పీడ ఇట్టిలక్షణములుగలిగినది విస్ఫోటవాతమని యెరుంగవలయును.

స్నాయువాతలక్షణము (౧౪)

దేహస్య స్ఫుటితం పుంసామంగవైకల్యపీడనే,
దేహశోఫో నేత్రశూలం స్నాయువాతస్య లక్షణమ్. ౧౧౯

తా. శరీరము పగులుపారుట, *పురుషుల అంగవైకల్యము, పీడ, శోఫ, కన్నులయందు నొప్పి ఇట్టిలక్షణములుగలది స్నాయువాతమని యెరుంగవలయును.

గృధ్రవాతలక్షణము (౧౫)

స్ఖలనం వాతశోఫోచ కరపాదవిదాహకౌ,
స్వేదో మూర్ఛాభ్రమ స్తృష్ణా గృధ్రవాతస్య లక్షణమ్. ౧౨౦

తా. పాదములు తడబడుట, శరీరమునందు వాతప్రకోపమగుట, శరీరమునందు వాపుగలుగుట, చేతులు కాళ్లుమండుట, చెమటబట్టుట, మూర్ఛగలుగుట, భ్రమ, దప్పిగలుగుట ఇట్టిలక్షణములుగలది గృధ్రవాతలక్షణమని యెరుంగవలయును.

---

*పురుషుల అంగ మనగా శిశ్నము. ఇది ప్రేలబడియుండుట వైకల్యమనబడును. (అనగా నస్థానము కానుండుట)

### పాంశువాతలక్షణము (౧౬)

స్ఖలనం మేఢ్రపాయ్వోశ్చ విదాహః కరపాదయోః,
స్వేదో మూర్ఛాభ్రమస్తృష్ణా పాంశువాతస్య లక్షణమ్ ౧౨౧

తా. మేఢ్రము గుదము వీనియందు వీర్యము స్రవించుట, చేతులుకాళ్లు వీనియందు మంటలు బుట్టుట చెమటబట్టుట, మూర్ఛగలుగుట, భ్రమము, దప్పిగలుగుట ఇట్టిలక్షణములు గలది పాంశువాతమని యెరుంగవలయును.

### స్ఖలనవాతలక్షణము (౧౭)

వనితాసంగమాంతే చ రేతఃపతనకారణాత్,
భవేచ్ఛీతం స్వేదమూర్ఛే పాదశూలాంగకంపనే. ౧౨౨
అక్ష్ణోస్సత్వవిహీనత్వం తీవ్రశ్వాసోచ్ఛ్రియస్తథా,
దేహతాపశ్చ విజ్ఞేయం స్ఖలనానిలలక్షణమ్. ౧౨౩

తా. స్త్రీసంభోగాంత్యమునందు రేతఃపతనమైనందున శరీరము చల్లగనుండుట చెమట, మూర్ఛ, పాదములయందు నొప్పి, శరీరము వణకుట, కన్నులుసోలుట, తీవ్రమగు శ్వాస, శరీరతాపము ఇట్టిలక్షణములుగలది స్ఖలనవాతమని యెరుంగవలయును.

### శుక్రవాతలక్షణము (౧౮)

శుక్రస్య పుంస్త్వహైన్యం చ విదాహం శ్చ వికారితా,
అంతర్వాయుప్రకోపశ్చ శుక్రవాతస్య లక్షణమ్. ౧౨౪

తా. రేతస్సునందు సంతానజననశక్తిలేకుండుట, శిరమునందు మంట, వికారము, అంతర్వాయువు ప్రకోపించుట ఇట్టిలక్షణములుగలది శుక్రవాతమని యెరుంగవలయును.

### సూతికావాతలక్షణము (౧౯)

అంగమర్దో జ్వరః కంపో పిపాసా గురుగాత్రతా,
శిరస్తోదోఽంఘ్రితాపశ్చ సూతికావాతలక్షణమ్. ౧౨౫

తా. శరీరమంతయు నొచ్చుట, జ్వరమువచ్చుట, శరీరమువణకుట, దప్పిగలుగుట, శరీరము బరువుగనుండుట, తలపోటు, పాదములయందు మంటగలుగుట ఇట్టిలక్షణములు గలది సూతికావాతమని యెరుంగవలయును.

### త్వగ్వాతలక్షణము (౨౦)

చర్మణి స్ఫోటనం చైవ పాదమూలవిదారణం,
కరపాదవిదాహశ్చ త్వగ్వాతస్య తులక్షణమ్. ౧౨౬

[illegible] చర్మసంకోచములుండు, పాదమూలములు బ్రద్దలగుట, చేతులు కాళ్లు మండుట [illegible] త్వగ్వాతమని యెరుంగవలయును. (ఈవాతమునకు రసకర్పూరము [illegible] పుష్పకరసముతో వాతారిరసమునుగాని ౪౦ దినములుసేవించిన నివర్తించును.)

### భోగవాతలక్షణము (౨౧)

ఉద్గారశ్చ విదాహశ్చ హ్యామ్లగంధశ్చ కంపనం,
విస్పష్టం వాయుకోపశ్చ హ్యంగవైకల్యకారకః. ౧౨౭
నేత్రశూలం శిరశ్శూలం భోగవాతస్య లక్షణం,

తా. తేనుపులువచ్చుట, శరీరమునందుమంట, శరీరమునందు పులుసుకంపువేయుట, శరీరమువణంకుట, వాయువుప్రకోపించుటచే అంగములన్నియువికలములగుట, నేత్రములు, శిరము వీనియందు శూల ఇట్టిలక్షణములుగలది భోగవాతమని యెరుంగవలయును.

### కిక్కసవాతలక్షణము (౨౨)

కటిప్రదేశశూలంచ దేహశూలావరోధనే. ౧౨౮
పాదే పీడా శిరోఘ్రాణే కిక్కసానిలలక్షణం,

తా. నడుముచుట్టు శూల, శరీరమంతయునొప్పి, పట్టుపట్టుట, పాదములునొచ్చుట, తలయందునొచ్చుట, ముక్కునొచ్చుట ఇట్టిలక్షణములుగలది కిక్కసవాతమని తెలిసికొన వలయును.

### కటివాతలక్షణము (౨౩)

కటిభంగవికారీ చ మహాశూలీచ రోషణః. ౧౨౯
అపస్మారీచ దుర్భాషీ కటివాతగదాతురః,

తా. మొలచుట్టుపగలకొట్టినటుల నొచ్చుట, వికారము, గొప్పశూల, మిగుల కోపము, అపస్మారము, దుర్భాషలాడుట ఇట్టిలక్షణములుగలది కటివాతమని తెలిసికొన వలయును.

### మలబద్ధవాతలక్షణము (౨౪)

వక్షస్యూర్వావగ్నితాపో మలబంధరుజాన్వితః. ౧౩౦
అనాహశ్చ శిరఃకంపో మలబద్ధస్య లక్షణం,

తా. రొమ్ము తొడలు ఇవి మండుట, మలము వెడలకయుండుట, కడుపుబ్బరముగ నుండుట, తలవణంకుట ఇట్టిలక్షణములుగలది మలబద్ధవాతమని యెరుంగవలయును.

### మూత్రబద్ధవాతలక్షణము (౨౫)

అనాహారుఙ్మూత్రవిబద్ధయుక్తో కంఠావరోధో గుదకీలకంచ. ౧౩౧

ఆధ్మాన యుక్తో హృదయాంతరోధశ్చ్ఛిహ్నం భవే న్మూత్రనిబన్ధవాతే,

తా. మలబంధముతోఁగూడి మూత్రము బంధించియుండుట, పట్టుకొనుట, మూల వ్యాధిగలుగుట, కడుపుబ్బుట, రొమ్మునందుపట్టు గలుగుట ఇట్టిలక్షణములచే మూత్రబద్ధ వాతమని తెలిసికొనవలయును.

ఊరుస్తంభవాతలక్షణము (౭౬)

ఊరుస్తంభశ్చ మేఢ్రే చ గుదే పాదేచ శూలకమ్. ౧౩౨
రక్తవాంతిర్ముఖే శూలమూరువాతస్య లక్షణం,

తా. తొడలు స్తంభమువలె కదలకయుండుట, శిశ్నము గుదము పాదములు శూలించుట, నోట రక్తముగ్రక్కుట, గోళ్ళనొచ్చుట యిట్టిలక్షణములుగలది ఊరు స్తంభవాతమని యెరుంగవలయును. (ఇది అసాధ్యము.)

ఊరువాతలక్షణము (౭౭)

ఫేనిలం పాండురం మూత్రం దేహే నేత్రే చ కంపనమ్. ౧౩౩
యత్ర దేహవికారో౽యమూరువాతః ప్రకీర్త్యతే,

తా. మూత్రము పాండువర్ణముగలిగి నురుగుతో వెడలుట, శరీరము వణుకుట, కన్నులదిరుగుట, శరీరము వికారముగనుండుట ఇట్టిలక్షణములుగలది ఊరువాతమని యెరుంగవలయును.

సుప్తివాతలక్షణము (౭౮)

దేహస్సుప్తిసమాయుక్త గజచర్మోపమో భవేత్. ౧౩౪
యత్ర తాపశ్చ శోషశ్చ సుప్తివాతస్య లక్షణం,

తా. శరీరము ఏనుగుచర్మమువలెనుండి తాకిన తెలియకపోవుట, శరీరముమంట లుగ నుండుట, శరీరాంగములు శోషించుట యిట్టిలక్షణములుగలది సుప్తివాతమని యెరుంగవలయును. (ఇందుకు పంగువాతమునకు చెప్పబడిన ప్రభావతివటుకములను నల్ల కాచిఆకురసమునగాని లేక ఉన్మాదమునకు జెప్పంబడిన గంధకపిష్టముగాని ఆరుమాసంబులు సేవించిన హరించును.

కంపవాతలక్షణము (౭౯)

కరపాదయుగే కంపో దేహభ్రమణముత్కటమ్. ౧౩౫
నిద్రాభంగో మతిక్షీణ్యం కంపవాతస్య లక్షణం,

తా. చేతులు కాళ్లు వణుకుట, శరీరము మిక్కుటముగ తిరుగుట, నిదురపట్టక యుండుట, దేమితోచకయుండుట ఇట్టిలక్షణములుగలది కంపవాతమని యెరుంగ వలయును.

## బాహుకంపవాతలక్షణము (౩౦)

ఏకబాహుప్రకంపశ్చ వికారశ్చాపి దేహగః. ౧౩౬
మహద్దుఃఖం దివారాత్రం బాహుకంపస్య లక్షణం,

తా. ఒకచెయ్యివణుకుట, దేహమునందు వికారముగలిగియుండుట, అహోరాత్రములయందు మిగుల దుఃఖముగలుగుట, యిట్టిలక్షణములుగలది బాహుకంపవాతమని యెరుంగవలయును.

## శీతవాతలక్షణము (౩౧)

దేహేఽతిశీతతా మూర్ఛా నేత్రభ్రమణమేవ చ. ౧౩౭
కంఠశూలం శిరశ్శూలం శీతవాతస్య లక్షణం,

తా. శరీరము చల్లగనుండుట, మూర్ఛగలుగుట, నేత్రములుతిరుగుట, కంఠము శిరస్సు వీనియందుశూల యిట్టిలక్షణములుగలది శీతవాతమని యెరుంగవలయును.

## సిరావాతలక్షణము (౩౨)

సర్వాంగే చ సిరాదుఃఖం శరీరేచ చరాచరమ్. ౧౩౮
దేహః పాండుశ్చ పీతశ్చ సిరావాతస్య లక్షణం,

తా. సర్వావయవములయందలి సిరలలోబాధ, శరీరము కదలుచుగాని కదలకగాని యెల్లప్పుడునుండుట, శరీరము పాండువర్ణముగాని పసుపువర్ణముగాని నుండుట యిట్టి లక్షణములుగలది సిరావాతమని యెరుంగవలయును.

## నయనవాతలక్షణము (౩౩)

నయనే కంపతోదౌ చ శిరోభ్రమణముత్కటమ్. ౧౩౯
ఉష్ణాశ్రుసహితం నేత్రంనేత్రవాతస్య లక్షణం,

తా. నేత్రములు అదురుట, పోటు, తలదిరుగుట, నేత్రములనుండి వేడినీరు కారుట యిట్టిలక్షణములుగలది నయనవాతమని యెరుంగవలయును. మరియు పరంగి చెక్కను ప్రతిదినము రెండుకాలములయందు సేవించినను లేక రసకర్పూరమును సేవింపుచు పులుసు వర్జితముగ మధురపదార్థములు భుజించినను నయనవాతము నివర్తించును.

## నాసావాతలక్షణము (౩౪)

రక్తస్య సంస్రుతిర్ఘ్రాణే నిర్వేదశ్చ మహద్భయమ్, ౧౪౦
శిరోభ్రమణ పిత్తేచ నాసావాతస్య లక్షణం,

తా. ముక్కునుండి రక్తముకారుట, జీవితమందు నిరాశగలుగుట, గొప్పభయము కలవణుకుట, శరీరమున పిత్తాధిక్యముగనుండుట యిట్టిలక్షణములతోగూడినది నాసావాతమని యెరుంగవలయును. (ఇందుకు మట్టిపూడలనస్యముచేసిన నివర్తించును.)

### ముఖవాతలక్షణము (౩౫)

నిష్ఠీవనం కృశత్వం చ ముఖనాసాత్కఫస్య చ. ౧౪౧
కండూశ్శ్వాసశ్చ యత్రస్యుర్ముఖవాతః ప్రకీర్తితః,

తా. శరీరముకృశించుట, శరీరమునందు దురదగలుగుట, ఉబ్బసము, ముక్కు నోరు వీనియందు కఫపుతెమడ కారుట యిట్టిలక్షణములుగలది ముఖవాతమని యెరుంగవలయును.

### ఉదరవాతలక్షణము (౩౬)

ఉదరం శూలయుక్తం చ బాహుకంపశ్శిరోవ్యథా. ౧౪౨
నిద్రానాశోతిపీడా చోదరవాతస్యలక్షణం,

తా. మీద కడుపుయందుశూలించుట, భుజములువణుకుట, తలనొప్పుట, నిదుర పట్టకయుండుట, శరీరమునపీడగలుగుట ఇట్టిలక్షణములుగలది ఉదరవాతమని యెరుంగవలయును.

### కుక్షివాతలక్షణము (౩౭)

కుక్షిశూలం శోషపాండు శిరోభ్రమణకం తథా. ౧౪౩
నేత్రభ్రమో నాభిశూలం కుక్షివాతస్య లక్షణం,

తా. క్రింది కడుపుయందుశూల, శరీరమునందువాపు, శరీరమునందు పాండువర్ణము, తల కన్నులు ఇవి తిరుగుట, బొడ్డుయందుశూలగలుగుట ఇట్టిలక్షణములుగలది కుక్షివాతమని యెరుంగవలయును.

### అజీర్ణవాతలక్షణము (౩౮)

మలస్య బంధోఽవయవే చ దుఃఖం జంఘాదిపాదాన్తశిరస్సుశూలమ్.
మందాగ్నియోగో హ్యరుచిఃక్లమశ్చ హ్యజీర్ణవాతే ప్రవదన్తి తజ్ఞాః,

తా. మలముబద్ధగించుట, అవయవములునొచ్చుట, పిక్కలు మొదలు పాదముల వరకు శూలించుట, తలనొచ్చుట, అగ్నిమాంద్యము, అరుచి, బడలిక ఇట్టి లక్షణములుగలది అజీర్ణవాతమని యెరుంగవలయును.

### ఆమ్లవాతలక్షణము (౩౯)

అరుచిశ్చామ్లముద్గారో మందాగ్నిర్నాభిశూలనమ్. ౧౪౫
గురుత్వం దేహపీడాచ హ్యామ్లవాతస్య లక్షణం,

తా. అరుచిబుట్టుట, పులితేపులువచ్చుట, అన్నము అరగకయుండుట, నాభియందు శూలించుట, శరీరము బరువుగనుండుట, నొచ్చుట ఇట్టిలక్షణములుగలది అష్ఠవాతమని యెరుంగవలయును.

## అనులోమవాత లక్షణము (౪౦)

శిరఃకంఠూశ్చ దేహాశ్చ పాండురశ్ఛర్దనం భ్రమః. ౧౪౬
స్వేదో మూర్ఛాభయం చైవ ధాతుశోషో వికారకృత్,
హాసశ్శ్వాసోఽతినిద్రాచ హ్యనులోమానిలే భవేత్. ౧౪౭

తా. శిరస్సునందు దురదగలుగుట, శరీరము పాండువర్ణముగ నుండుట, వాంతి భ్రమ చెమట మూర్ఛ భయము ఇవిగలుగుట, ధాతువులు శోషించుటచే శరీరమువికారముగనుండుట, నవ్వుట, మిగులనిద్ర, మిగులశ్వాస, ఇట్టిలక్షణములుగలది అనులోమవాతమని యెరుంగవలయును.

## విలోమవాతలక్షణము (౪౧)

అతితంద్రాప్యతిశ్వాసః పాండుతా నేత్రశూలకం,
స్వేదోహిక్కాతివాంతిశ్చ విలోమానిలలక్షణమ్. ౧౪౮

తా. శరీరమునందు మిగుల తంద్ర, శ్వాస యివిగలుగుట, శరీరము పాండువర్ణముగ నుండుట, నేత్రములు శూలించుట, చెమట, ఎక్కిళ్లు, మిక్కిలి వాంతి, ఇట్టిలక్షణములు గలది విలోమవాతమని యెరుంగవలయును.

## ధనుర్వాతలక్షణము (౪౨)

ధనుర్వన్నమనం మూర్ఛా హ్యగ్నిమాంద్యప్రకూజనే,
మృతం కుర్వన్తి చిహ్నాని ధనుర్వాతస్య నిశ్చితమ్. ౧౪౯

తా. శరీరము విల్లువలెవంగుట, మూర్ఛ, అగ్నిమాంద్యము, అవ్యక్తముగ కూయుట ఇట్టిలక్షణములుగలది ధనుర్వాతమని యెరుంగవలయును. ఇది యసాధ్యము.

## పక్షఘాతవాయులక్షణము (౪౩)

శిరసః పాదపర్యంతమర్ధాంగే హతచేష్టతా,
మహాచ్ఛూలం దివారాత్రం పక్షఘాతస్య లక్షణమ్. ౧౫౦

తా. శిరము మొదలు పాదపర్యంతము ఒకపార్శ్వముమాత్రము చేష్టలుడుగు శూలయుండుటగలుగుట మిగుల నొచ్చుట ఇట్టిలక్షణములుగలది పక్షఘాతవాతమని యెరుంగవలయును. (ఇది యసాధ్యము.)

### అర్ధాంగవాతలక్షణము (౪౪)

అర్ధాంగశమనం కంపో నిద్రానాశ స్తథైవచ,
హృదయా ర్తిర్మలం బద్ధమర్ధాంగానిల లక్షణమ్. ౧౫౧

తా. అర్ధశరీరము ఈడ్చుకొనుట, వణకు, నిదురబట్టకయుండుట, గుండెలోపీడ, మలము బంధించుట ఇట్టిలక్షణములుగలది అర్ధాంగవాతమని యెరుంగవలయును. (ఇది యాప్యము.)

### పార్శ్వవాతలక్షణము (౪౫)

దేహస్య శీతలం పార్శ్వేప్యున్మాదశ్చ శిరోభ్రమః,
కర్ణనేత్రే చ విస్ఫోటః పార్శ్వవాతస్య లక్షణమ్. ౧౫౨

తా. శరీరమునందు అర్ధపార్శ్వము చల్లగనుండుట, ఉన్మాదముగలుగుట, తలదిఱుగుట, చెవులు నేత్రములు వీనియందు బొబ్బలుకలుగుట యిట్టిలక్షణములు గలది పార్శ్వవాత మని యెరుంగవలయును. (ఇది యాప్యము.)

### ఆతపవాతలక్షణము (౪౬)

పాండుశ్చ దృష్టిర్భ్రమణం వికారః
ప్రాణస్యహానేర్భయమంగతాపః,
దుఃఖం సదా సంకటతద్వ్యథా చ
శరీర ఇత్యాతపవాతచిహ్నమ్. ౧౫౩

తా. నేత్రములు పాండువర్ణముగనుండుట, శరీరముతిరుగుట, శరీరము వికారముగనుండుట, ప్రాణహానికలుగునటులభయముగనుండుట, తాపము, మిగులసంకటములోనున్నట్లు దుఃఖము నానావిధపీడలు ఇట్టిలక్షణములుగలది ఆతపవాతమని యెరుంగవలయును.

### అగ్నివాతలక్షణము (౪౭)

అగ్నౌ దగ్ధమివాంగమార్తితపనం మూర్ఛావికారశ్శిరో,
భంగశ్చాపి శరీరమార్త్రిమలినం శుష్కాంగతాకోపితా. ౧౫౪
నోమృత్యుర్నసుఖం బలక్షయయుతః కాంతిక్షయో దేహినా,
మగ్నేర్వాత మిమం వద న్తిమునయో యాప్యం సదాబాధకమ్.

తా. శరీరము అగ్నిచే దహింపబడినటులమండుట, మూర్ఛ, వికారము, తలనొప్పి, శరీరమాలిన్యము, కృశత్వము, కోపము, చంపకయేబాధించుట, దౌర్బల్యము, శరీరమునందు కాంతివిహీనత ఇట్టిలక్షణములుగలది అగ్నివాతమని యెరుంగవలయును. (ఇది యాప్యము.)

### అధ్యవాతలక్షణము (౪౮)

వర్షణి గ్రంథయస్తాప శ్శిరోనేత్రే భ్రమస్తథా,
పాదశూలం కర్ణశూలమాధ్యవాతస్యలక్షణమ్. ౧౫౬

తా. శరీరమున కణుతులుకట్టుట, తాపము, శిరస్సు నేత్రములు ఇవిత్రిప్పుట, పాదములు కర్ణములు వీనియందుశూల ఇట్టిలక్షణములుగలది అధ్యవాతమని యెరుంగ వలయును.

### పాండువాతలక్షణము (౪౯)

దేహశ్చ పాండుశ్శ్రమమారుతార్త్తిమూర్ఛాతి కంపభ్రమతాపయుక్తౌ,
స్వేదశ్చ తృష్ణా బధిరత్వరోగః పాండ్వాఖ్యవాతం ప్రవదన్తి తజ్జ్ఞాః.

తా. శరీరము తెల్లగనుండుట, శ్రమ, వాతోపద్రవములుమూర్ఛ, వణుకు, భ్రమ, తాపము, చెమట, దప్పి, చెవుడు ఇట్టిలక్షణములుగలది పాండువాతమని యెరుంగ వలయును. (యిందుకు అధ్యవాతచికిత్సనైనను లేక వాతగజాంకుశమునైనను సేవించ వలయును.)

### స్వేదవాతలక్షణము (౫౦)

భయం బీభత్సతా క్రోధః శోషః కర్ణాంతరే చ రుక్,
మూర్ఛాకంపభ్రమ స్వేదా స్వేదవాతస్య లక్షణమ్. ౧౫౮

తా. భయపడుట, చిత్తవికారము, కోపము, శరీరముశుష్కించుట, చెవియందు నొప్పి, మూర్ఛ, వణుకు, భ్రమ, చెమటయుండుట ఇట్టిలక్షణములుగలది స్వేదవాతమని యెరుంగవలయును.

### సంధివాతలక్షణము (౫౧)

శరీరం గంధలిప్తంచ శూలం వాయుప్రకోపతః,
దేహేచ విక్కృతిశ్చైవ రోమహర్షః ప్రలాపనమ్. ౧౫౯
అంగసంధిషు పీడాచ సంధివాతస్య లక్షణం,

తా. శరీరమునందు గంధముచే పూయబడినటులనుండుట, వాతప్రకోపముచేశూల, శరీరమునందుగాచెలుగట్టుట, గగుర్పాటుగలుగుట, ప్రలాపించుట, అంగసంధులయందు నొప్పులు గలుగుట ఇట్టిలక్షణములుగలది సంధివాతమని యెరుంగవలయును.

### సాధ్యవాతలక్షణము (౫౨)

రోమహర్షణకం చైవ శిరోభ్రమణశూలకే. ౧౬౦

కర్ణబాధిర్యమజ్ఞానం సాధ్యవాతం వినిర్దిశేత్,

తా. గగుర్పొడుచుట, తలదిరుగుట, శరీరముశూలించుట, చెవుడుగలుగుట, అజ్ఞానము గలుగుట యిట్టిలక్షణములుగలది సాధ్యవాతమని యెరుంగవలయును.(దీనికి సంధివాత చికిత్సనే జేయవలయును.)

శిరోవాతలక్షణము (౫౩)

శిరశ్శూలంచ హృచ్ఛూలం రోమహర్షో విశోషణమ్. ౧౮౧
దాహస్సర్వాంగనేత్రేచ శిరోవాతస్య లక్షణం,

తా. తలనొచ్చుట, రొమ్మునొచ్చుట, రోమములు గగుర్పొడుచుట, శరీరముఎండుట, సర్వాంగములు నేత్రములు ఇవిమండుట ఇట్టిలక్షణములుగలది శిరోవాతమని యెరుంగవలయును. (దీనికి రసకర్పూరమునుగాని లేక కాలాగ్నిరుద్రరసమునుగాని సేవింపవలయును.)

స్వరహీనవాతలక్షణము

సంతాపో దేహశుష్కత్వం స్వరహానిశ్చ కంపనమ్. ౧౮౨
మతిభ్రమః కర్ణశూలం స్వరహీనానిలే భవేత్,

తా. శరీరముకాగుట, శుష్కించుట, స్వరముహీనమగుట, వణకుట, తబ్బిబ్బులాడుట, చెవులయందుశూలబుట్టుట ఇట్టిలక్షణములుగలది స్వరహీనవాతమని యెరుంగవలయును.

రక్తవాతలక్షణము (౫౫)

రక్తవాంతిశ్చ హిక్కాచ మూర్ఛాదాహశ్చ కంపనమ్. ౧౮౩
స్వేదః కాంతివిహీనత్వంరక్తవాతస్య లక్షణం,

తా. రక్తవాంతి, ఎక్కిళ్లు, మూర్ఛ, దాహము, శరీరమునందు వణకు, చెమట, కాంతిహీనము ఇట్టిలక్షణములుగలది రక్తవాతమని యెరుంగవలయును.

క్షీణవాతలక్షణము (౫౬)

క్షీణేచ వాతే శిరసో వ్యథాచ నాసానఖేరుజ్నిఖిలాంగకార్శ్యమ్.
దివా చ రాత్రౌ స్వపనప్రణాశః కపాలనేత్రాంగవివృద్ధశూలం,

తా. తలనొప్పి, ముక్కు గోళ్లు ఇవిశూలించుట, శరీరము కృశించుట, ఎల్లపుడు నిదురబట్టకయుండుట, కపాలము కన్నులు శరీరము మిగుల నొచ్చుట ఇట్టిలక్షణములు గలది క్షీణవాతమని యెరుంగవలయును.

## ఖంజావాతలక్షణము (౫౭)

జాగరోనిశ్యహర్నిద్రా హ్యా జీర్తిశ్చాగ్నిమాంద్యకమ్. ౧౬౫
అంగవైకల్యనిశ్చేష్టే ఖంజావాతస్య లక్షణం,

తా. రాత్రులయందు నిదురబట్టకయుండుట, పగటియందు నిద్రించుట, అన్నము జీర్ణముగాకయుండుట, అగ్నిమాంద్యము, అంగములువికలములగుట, శరీరమునందు చేష్ట లేకయుండుట ఇట్టిలక్షణములుగలది ఖంజావాతమని యెఱుంగవలయును.

## కళావాతలక్షణము (౫౮)

శరీరం పాండురం చాస్యే వైవర్ణ్యం రక్తనేత్రతా. ౧౬౬
కృష్ణజిహ్వా చశూలంచ కళావాతస్య లక్షణం,

తా. శరీరము పాండువర్ణముగనుండుట, ముఖమువివర్ణమైయుండుట, నేత్రములు రక్తవర్ణముగ నుండుట, నాలుక కృష్ణవర్ణముగ నుండుట, శరీరమునందు శూల ఇట్టిలక్షణములుగలది కళావాతమని యెఱుంగవలయును.

## సర్వాంగవాతలక్షణము (౫౯)

సర్వాంగవాతే శూలంచ దేహే తాపోఽగ్నిదగ్ధవత్. ౧౬౭
మలమూత్రనిరోధశ్చ నిద్రానాశశ్శిరోవ్యథా,

తా. శరీరమంతయునొచ్చుట, కాలినట్లు మండుట, మలమూత్రములు వెడలకయుండుట, నిదురబట్టకయుండుట, తలనొచ్చుట ఇట్టిలక్షణములుగలది సర్వాంగవాతమని యెఱుంగవలయును.

## స్త్యానవాతలక్షణము (౬౦)

మహాన్ వాతో భవేద్దేహే దివారాత్రంచ శూలకమ్. ౧౬౮
సదా నిరశనం స్వేదస్త్యానవాతస్య లక్షణం,

తా. వాతము మిగులప్రకోపించుట, రాత్రింబగలు మిగుల అంగములు శూలించుట, యెల్లప్పుడు ఆకలిలేకయుండుట, చెమటబట్టుట ఇట్టిలక్షణములుగలది స్త్యానవాతమని యెఱుంగవలయును.

## గుల్ఫవాతలక్షణము (౬౧)

శరీరం పాండువర్ణంచ కటిదేశేచ తాపనమ్. ౧౬౯
శిరశ్శూలం నేత్రశూలం గుల్ఫశూలం విదాహకః,
రాత్రౌ నిద్రా వినాశశ్చ గుల్ఫవాతస్య లక్షణమ్. ౧౭౦

తా. శరీరమునందు పాండువర్ణము, మొలచుట్టుమంట, శిరస్సు నేత్రములు వీని యందుశూల, శరీరమునందు విదాహము, రాత్రులయందు నిద్రాభంగము ఇట్టిలక్షణములు గలది గుల్ఫవాతమని యెఱుంగవలయును.

### అంగుళీవాతలక్షణము (౬౨)

దేహే తాపశ్చాంగుళీనాం దాహశ్చ కరపాదయోః,
అంగుళీ కుబ్జభావశ్చ హ్యాంగుళీవాతలక్షణమ్. ౧౭౧

తా. శరీరమునందుమంట, చేతివ్రేళ్లు కాలివ్రేళ్లు వీనియందుమంట, వ్రేళ్లుముడుచుకొనుట ఇట్టిలక్షణములుగలది అంగుళీవాతమని యెఱుంగవలయును.

### జానువాతలక్షణము (౬౩)

జానుశుష్కత్వకంపౌచ వాంతిర్మూర్ఛామతిభ్రమః,
హృద్దాహో జానుశూలంచ జానువాతస్య లక్షణమ్. ౧౭౨

తా. మోకాళ్లు శుష్కించుట, నొచ్చుట, వణుకుట, వాంతులు మూర్ఛ ఇవిగలుగుట, తబ్బిబ్బుమాటలాడుట, రొమ్మునందుమండుట ఇట్టిలక్షణములుగలది జానువాతమని యెఱుంగవలయును.

### జంఘావాతలక్షణము (౬౪)

భీతవద్గమనం జంఘాశూలం హార్ష్ణోఽనిమీలనం,
భ్రూమధ్యశూలం మూర్ఛాచ జంఘావాతస్య లక్షణమ్. ౧౭౩

తా. మిక్కిలి భీతినొందుచునడచుట, పిక్కలయందుశూలించుట, శరీరము గగుర్పొడుచుట, రెప్పవేయకచూచుట, కనుబొమలనడుమ శూలించుట, మూర్ఛగలుగుట ఇట్టిలక్షణములుగలది జంఘావాతమని యెఱుంగవలయును.

### అస్థివాతలక్షణము (౬౫)

దేహస్య కంపనం మూర్ఛా స్వేదో దాహోఽగ్నిమాంద్యకం,
శ్రోత్రేతిబధిరత్వంచ హ్యస్థివాతస్య లక్షణమ్. ౧౭౪

తా. శరీరమువణకుట, మూర్ఛనొందుట, చెమటపట్టుట, తాపముగలుగుట, అగ్నిమాంద్యము, మిక్కిలి చెవుడుకలుగుట ఇట్టిలక్షణములుగలది అస్థివాతమని యెఱుంగవలయును. (ఇది హరించుటకు గంధకకల్పమునుగాని వాతగజాంకుశ రసమునుగాని సేవింపవలయును.)

### కాకవాతలక్షణము (౬౬)

హస్తే పాదేచ కంపశ్చ శిరోభ్రమణకం తథా,
నేత్రభ్రమణకం చైవ కాకవాతస్య లక్షణమ్. ౧౭౫

తా. చేతులు కాళ్లువణుకుట, తలదిరుగుట, నేత్రములుతిరుగుట ఇట్టిలక్షణములు గలది కాకవాతమని యెరుంగవలయును. (ఇది హరించుటకు, గంధకకల్పమునుగాని లేక సిందూరమును టెంకాయనీళ్లయందుకలిపిగాని లేక కానుగవిత్తులచూర్ణము పిప్పలిచూర్ణము వీనిని ఆరుమాసములు సేవించిన నివర్తియగును.)

భ్రమణవాతలక్షణము (౭౭)

భ్రమణే మారుతే శీఘ్రం మూర్ఛా తృష్ణా వికారకృత్,
కుక్షౌ శోపశ్చ గుల్మశ్చ శాఖాశోషశ్చ లక్షణమ్. ౧౭౬

తా. అడుగడుగునకు మూర్ఛజెందుట, దప్పికలుగుట, వికారముగనుండునటుల కడుపువాపు, గుల్మరోగముగలుగుట, కాలుచేతులు శుష్కించుట ఇట్టిలక్షణములుగలది భ్రమణవాతమని యెరుంగవలయును.

పంగువాతలక్షణము (౭౮)

గృహీతోరుద్వయః పంగౌ గతిభంగశ్చ వాతకే,

తా. రెండుతొడలు ఇరుకుబడి నడుచుటకు శక్తిలేకయుండుటయే పంగువాతమని తెలియవలయును. (దీనినే చచ్చువాతమనియును వచించెదరు. దీనికి గంధకకల్పమును ౬ మాసములు సేవింపవలయును.)

దండవాతలక్షణము (౭౯)

దండవత్ స్తంభతే దేహో మందాగ్నిశ్చాతిశీతతా. ౧౭౭
అపస్మారశ్చ తంద్రాచ కాసః పాండుశ్చయాతుతా,
ఉదరం।గంధలిప్తంవ ద్దృశ్యతే దండవాతకే. ౧౭౮

తా. శరీరము దండమువలె స్తంభించుట, అగ్నిమాంద్యము, మిగుల శైత్యము, అపస్మారము తంద్ర ఇవిగలుగుట, దగ్గుపుట్టుట, శరీరము పాండువర్ణముగనుండుట, నిదుర వచ్చుట, ఉదరమునందు గంధములేపనముచేసికొనినటుల కనబడుట ఇట్టిలక్షణములుగలది దండవాతమని యెరుంగవలయును.

మందవాతలక్షణము (౮౦)

పాండుర్దేహో భ్రమో మూర్ఛా స్వేదఃకంపేచ విభ్రమః,
వాంతిర్హృల్లాసకశ్చైవ మందవాతస్య లక్షణమ్. ౧౭౯

తా. శరీరము పాండువర్ణముగనుండుట, తలతిరుగుట, మూర్ఛగలుగుట, మెడయందు చెమటగలుగుట, మతివిభ్రమము, వాంతిగలుగుట, ఓకిరింతలు ఇట్టిలక్షణములుగలది మందవాతమని యెరుంగవలయును.

## కోష్ఠవాతలక్షణము (౭౧)

దేహే కృశో హరిద్రాభే స్వేదో హీనమలాగమః,
అగ్నిమాంద్యం వికారోఽంగే కోష్ఠవాతస్య లక్షణమ్. ౧౮౦

తా. శరీరము కృశించి పసుపువర్ణముగలిగియుండుట చెమటగలుగుట, స్వల్పముగ మలము వెడలుట, అగ్నిమాంద్యము, అంగములయందు వికారము ఇట్టిలక్షణములుగలది కోష్ఠవాతమని యెరుంగవలయును.

అన్యచ్చ:—

సతతంచాగ్నిమాంద్యంచ శోభాతీసారసంభవః,
దేహంచ పాండురం మూత్రం కోష్ఠవాతస్యలక్షణమ్. ౧౮౧

తా. నిరంతరము అగ్నిమాంద్యము, శరీరమునందు వాపు, అతిసారము, శరీరము నందు పాండువర్ణము, మూత్రము పాండువర్ణముగనుండుట ఇట్టిలక్షణములుగలది కోష్ఠవాతమని యెరుంగవలయును.

## గుల్మవాతలక్షణము (౭౨)

అజీర్తిరోభ్యజనే ద్వేషం కుక్షిశూలం శిరోవ్యథా,
ధాతుశోషో వికారశ్చ గుల్మవాతస్య లక్షణమ్. ౧౮౨

తా. అన్నము అరగకయుండుట, భోజనమునం దిష్టములేకయుండుట, కడుపునందు శూలగలుగుట, తలనొప్పిగలుగుట, ధాతువులు శోషించుట, శరీరము వికారముగనుండుట ఇట్టిలక్షణములుగలది గుల్మవాతమని యెరుంగవలయును.

## మజ్జావాతలక్షణము (౭౩)

సర్వాంగశోభః కంపశ్చ హిక్కాతిచ్ఛర్దనం తథా,
తీవ్రభ్రమణశూలేచ మజ్జావాతస్య లక్షణమ్. ౧౮౩

తా. సర్వాంగములయందు వాపు, శరీరమునందు వణుకు, ఎక్కిళ్లు, వాంతి, శరీరము త్రిప్పుట, శూలబుట్టుట, యెముకలయందుండు క్రొవ్వు శోషించుట ఇట్టి లక్షణములుగలది మజ్జావాతమని యెరుంగవలయును. (దీనికి వాతారిరసమునుగాని లేక వాతగజాంకుశమునుగాని సేవించవలయును.)

## క్షతవాతలక్షణము (౭౪)

ఆనాహో మూత్రకృచ్ఛ్రంచ హ్యంగదాహశ్చ కంపనం,
నాభిశూలం కుక్షిశూలం క్షతవాతస్య లక్షణమ్. ౧౮౪

తా. కడుపుబ్బుట, మూత్రము బొట్లుబొట్లుగ వెడలుట, అవయవములయందు మండుట, శరీరము వణుకుట, నాభి, కుక్షి, పిరియందు శూల ఇట్టిలక్షణములుగలది క్షత వాతమని యెరుంగవలయును.

—— వసావాతలక్షణము (౭౫) ——

గాత్రే శోషశ్చ నేత్రేచ నిద్రాభంగశ్శిరోవ్యథా,
నాసాశూలం శిరశ్శూలం వసా వాతస్య లక్షణమ్. ౧౮౫

తా. శరీరమువాచుట, నేత్రములయం దుబ్బుకలుగుట, నిదురబట్టకయుండుట, తలనొచ్చుట, ముక్కు తల ఇవి శూలించుట (మాంసమునందుండు క్రొవ్వు శోషించుట) ఇట్టిలక్షణములుగలది వసావాతమని యెరుంగవలయును. (ఇది హరించుటకు వాతారిరసమునుగాని లేక వాతగజాంకుశమునుగాని సేవించిననివృత్తియగును.)

—— అణువాతలక్షణము (౭౬) ——

అణువాతే కుబ్జరూపమంగేషు పరిపీడనం,
గాత్రభేదో గతేర్భంగో లక్షణం లక్షయేద్భిషక్. ౧౮౬

తా. శరీరము స్వల్పమగుట (కురచనగుట), అవయవములయందు వేదన, శరీరమునందు విరుపు, నడుచుట కశక్తత ఇట్టిలక్షణములుగలది అణువాతమని యెరుంగవలయును. (ఇదియ యాప్యము.) ఇందుకై వాతగజాంకుశమును సేవించి విషతిందుకతైలమును లేపనము జేయవలయును.)

—— దధివాతలక్షణము (౭౭) ——

అక్షిశూలం కర్ణశూలం నాసాశూలం శిరోభ్రమః,
హిక్కాతి సారకశ్చైవ దధివాతస్య లక్షణమ్. ౧౮౭

తా. కన్నులు చెవులు ముక్కు ఇవి శూలించుట, తలత్రిప్పుట, ఎక్కిళ్లు, అతిసారము ఇట్టిలక్షణములుగలది దధివాతమని యెరుంగవలయును.

—— కర్ణవాత లక్షణము (౭౮) ——

కర్ణవాతేచ బాధిర్యం కర్ణశూలేన పీడనం,
అహోరాత్రం ధ్వనిఃకర్ణే కర్ణశోషశ్చ జాయతే. ౧౮౮

తా. చెవులువినబడకయుండుట, కర్ణములునొచ్చుట, రాత్రింబగళ్లు చెవులలోధ్వని, చెవులెండుట ఇట్టిలక్షణములుగలది కర్ణవాతమని యెరుంగవలయును.

—— ఊర్ధ్వవాత లక్షణము (౭౯) ——

ఉపరోధో మలస్యాపి వాయోరూర్ధ్వశ్వాసశ్చ కాసకః,

అన్నద్వేషశ్చ మందాగ్నిరూర్ధ్వవాతస్య లక్షణమ్. ౧౮౯

తా. మలముబద్ధగించుట, ఊర్ధ్వశ్వాసము, కాస ఇవిగలుగుట; అన్నముయందు ఇచ్ఛ లేకయుండుట;అగ్నిమాంద్యము ఇట్టిలక్షణములుగలది ఊర్ధ్వవాతమని యెరుంగవలయును.

### ఆమవాతలక్షణము (౮౦)

అంగమర్దోఽరుచిస్తృష్ణాహ్యాలస్యం గౌరవం జ్వరః,
అపాకంచ పాండురం మూత్రం తృష్ణాచ్ఛర్దిశ్చ నేత్రకమ్. ౧౯౦
పీతవర్ణం శ్యానతాంగానా మామవాతస్యలక్షణం,

తా. ఒడలినులుపు, అరుచి, దప్పి, అలసట, శరీరము బరువై యుండుట, జ్వరము, అజీర్ణము, ఆయాయవయవములు వాచుట ఇట్టిలక్షణములుగలది ఆమవాతమని యెరుంగ వలయును.

### కోష్ఠగతవాతచికిత్స

విశేషతస్తు కోష్ఠస్థే వాతే క్షీరం పిబేన్నరః. ౧౯౧
వ్యోషసౌవర్చలా జాజీపథ్యాలవణటంకణాభ్యాం,
శారిబా బృహతీపాఠా కలింగాగ్ని యవాగ్రజమ్. ౧౯౨
చూర్ణీకృతం దధిసురాతన్మండోష్ణాంబుకాంజికైః,
పిబేదగ్నివివృద్ధ్యర్థం కోష్ఠవాతహరంపరమ్. ౧౯౩

తా. కోష్ఠగతవాతమునకు విశేషించి పాలుపుచ్చుకొనవలయును లేక శొంఠి మిరియాలు, పిప్పళ్లు, సూరతునల్లఉప్పు, జీలకఱ్ఱ, కరకపింజెలు, సైంధవలవణము, వెలిగారము, సుగంధిపాల, ములక, అగటశొంఠి, కొడిశపాలవిత్తులు, చిత్రమూలము, యవక్షారము వీనినిచూర్ణించి పెరుగు, మద్యము లేక వానిమీదితేట, వేడినీళ్లు (తరవాని) యీ అనుపానములలో దేనితోనైనను పుచ్చుకొనిన కోష్ఠగతవాతమును నశింపజేసి అగ్ని దీప్తిని గలుగంజేయును.

పాచనీయై రసైర్యుక్తై రన్యైర్వాపాచయేన్మలాన్,
విశేషతః పిబేత్క్షీరం నరః కోష్ఠగతేనిలే. ౧౯౪

తా. పచనముచేయునట్టిరసములచేతగాని లేక యితరములైన ఔషధములచేతగాని పాచనముజేసి క్షీరపానముజేసిన కోష్ఠగతవాతము నివర్తించును.

### ఆమాశయగతవాతచికిత్స

ఆమాశయస్థే త్వనిలే ప్రశస్తం ప్రాగ్భోజనాద్దీపనపాచనంచ,
ప్రచ్ఛర్దనం తీక్ష్ణవిరేచనంచ ముద్గాయవా శ్శాలియుతాః పురాణాః.

తా. ఆమాశయగతవాయువు నివర్తించుటకై భోజనాత్పూర్వము దీపన, పాచన ఔషధములనుగాని లేక వాంతి విరేచనమునకు ఔషధమునుగాని యిచ్చి పెసలు, యవలు పాతబియ్యపుఅన్నము వీనిని పథ్యంబిడవలయును.

## పక్వాశయగతవాతచికిత్స

వహ్నేస్సంవర్ధనం కార్యం కర్మోదావర్తికం తథా,
దేహే స్నేహోవిరేకశ్చ పక్వాశయగతేనిలే. ౧౯౬

తా. పక్వాశయగతవాయువు నివర్తించుటకై అగ్నిదీప్తిగలుగునట్టిచికిత్సనైనను లేక ఉదావర్తమునందు జెప్పియుండు నుపచారమునైనను జేయవలయును. లేక శరీరము స్నేహముచేసి విరేచనమునకైనను ఇవ్వందగును.

వాతే జఠరగే దద్యాత్క్షారచూర్ణాదిదీపనం,
శుంఠీ కుటజబీజాగ్నిచూర్ణం కోష్ణాంబుకుక్షిగే. ౧౯౭

తా. *ఉదరమునందుండు వాయువు నివర్తించుటకై దీపనకరములగుక్షారములు, చూర్ణములు వీనిని సేవించవలయును. †కుక్షిగతవాయువు నివర్తించుటకై శొంఠి, కొడిశపాలవిత్తులు, చిత్రమూలము వీని చూర్ణమును వేడినీళ్లతో పుచ్చుకొనవలయును.

పక్వాశయేగతే వాతే హితం స్నేహైర్విరేచనం,
వస్తయశ్శోధనీయాశ్చ ప్రాశ్యాశ్చలవణోత్తరాః. ౧౯౮

తా. పక్వాశయగతవాయువు నివర్తించుటకై విరేచనమునకు ఆముదమును పుచ్చుకొనవలయును. మరియు, వస్తికర్మశోధన ద్రవ్యములు లవణాదిచూర్ణసహితముగ అన్నమును భుజించుట హితములు.

## సర్వాంగవాతచికిత్స

సర్వాంగగతమేకాంగగతం వాపి సమీరణం,
తైలావగాహనం హంతి తోయవేగమివాచలః. ౧౯౯

తా. సర్వాంగవాతము లేక యేకాంగవాతము ఇవి నివర్తించుటకై తైలముతో అభ్యంజనముజేసికొని, ఉష్ణోదకముతో స్నానముజేసిన "పర్వతములు ఉదకవేగమును అడ్డగించుచందంబున" నివర్తింపంజేయును.

---

* ఉదర మనగా మీదకడుపు (చిన్నపేగు)

† కుక్షి యనగా క్రిందికడుపు (పెద్దపేగు)

## గుదస్థితవాతచికిత్స

వాతే గుదాశ్రితే దుష్టే కర్మోదావర్తికం హితం,

తా. గుదాశ్రితవాతదోషము నివర్తించుటకై ఉదావర్తమునందు జెప్పంబడిన చికిత్సోపచారములం జేయందగును.

దశమూలీకషాయేణ మాతులుంగరసేన వా. ౨౦౦
పిబేద్వైరండతైలం వా వస్తికుక్షిగుదాశ్రితే,

తా. వస్తి, కుక్షి, గుదము వీనియందు కుపితమగువాయువు నివర్తించుటకై దశమూలకషాయముతోనైనను లేక మాదీఫలరసముతోనైనను ఆముదమును జేర్చి పుచ్చుకొనవలయును.

## శ్రోత్రాదిగతవాతచికిత్స

శ్రోత్రాదిష్వనిలే దుష్టే కార్యో వాతహరః క్రమః, ౨౦౧
స్నేహాభ్యంగోపనాహాశ్చ మర్దనాలేపనాని చ,

తా. కర్ణాదియింద్రియస్థానములయందు కుపితమగువాయువు నివర్తించుటకై వాతనాశకోపచారములుజేసి నూనెపూయుట, (అభ్యంజనము) ఉపనాహక్రియ, మర్దనము లేపనము మొదలగునవి జేయవలయును.

## జృంభవాతచికిత్స

శుంఠీ పిప్పల్యూషణం దీప్యకశ్చ సింధూద్భూతం చేతి సర్వం పృథగ్వా
పీతం వారా సూక్ష్మచూర్ణీకృతం తు జృంభావాతం నాశయేత్తత్క్షణేన,

తా. శొంఠి, పిప్పలి, మిరియాలు, ఓమము, సైంధవలవణము వీనిసన్నియుంగాని లేక, ప్రత్యేకముగగాని చూర్ణించి ఉదకముజేర్చి సేవించిన తత్కాలమునందే జృంభవాతము నశించును.

## ప్రలాపకవాతచికిత్స

సతగరవరతిక్తాఽఽరేవతాంభోదతిక్తా. ౨౦౩
నలదతురగగంధాభారతీహారహూరాః,
మలయజదశమూలీశంఖపుష్ప్యస్సుపక్వాః. ౨౦౪
ప్రలపనమతిహన్యుః పానతశ్శీఘ్రమేవ,

తా. గ్రంథితగరము, పర్పాటకము, ఏల, తుంగముస్తలు, కటుకరోహిణి, వట్టివేరు, పెన్నేరుగడ్డ, తులసి, నల్లద్రాక్ష, చందనము, దశమూలములు, శంఖపుష్పి వీనిని కషాయముబెట్టి పుచ్చుకొనిన ప్రలాపకవాతము శీఘ్రముగ నశించును.

### రసాజ్ఞానవాతచికిత్స

ఘృష్టే జిహ్వాం జడాం సింధుత్ర్యూషణై స్సామ్లవేతసైః, ౨౦౫
ఆమ్లవేతసకాభావే చుక్రం దాతవ్యమీరితం,
కిరాతతిక్తకః కట్వీకుటజస్య ఫలం త్వచా. ౨౦౬
బ్రాహ్మీఫలంచ పాలాశం రాజికాం కృష్ణజీరకం,
పిప్పలీ పిప్పలీమూలం చిత్రం నాగరమూషణమ్. ౨౦౭
ఏషాం కల్కైర్ఘృష్టాగ్రేజిహ్వామార్ద్రికనీరతః,
తేన సమ్యగ్విజానాతి రసనా సకలాన్ రసాన్. ౨౦౮

తా. నాలుక జడముగనుండిన సైంధవలవణము, శొంఠి, మిరియాలు, పిప్పళ్లు పాలసావిత్తులు (పుల్లప్రబ్బలి) వీనినిచూర్ణించి నాలుకయందు రుద్దవలెను. అమ్లవేతసము దొరకని యెడల చుక్కకూరచేర్చవలెను. లేక సీమనేలవేము, కటుకరోహిణి, కొడిశపాల విత్తులు, కొడిశపాలపట్ట, బ్రాహ్మీ, మోదుగవిత్తులు, ఆవాలు, నల్లజీలకఱ్ఱ, పిప్పళ్లు, మోడి చిత్రమూలము, శొంఠి, మిరియాలు వీనిని కల్కముచేసి అల్లపురసములోచేర్చి మాటి మాటికి నాలుకయందురుద్దిన నాలుక చులకనై రసాజ్ఞానము నివర్తించును.

### సుప్తివాతచికిత్స

సుప్తివాతేత్వసృఙ్మోక్షం కారయేద్బహుశో భిషక్,
దిహ్యాచ్చ లవణాగార ధూమైస్తైలసమన్వితైః. ౨౦౯

తా. సుప్తివాతము నివర్తించుటకై మాటిమాటికి రక్తమునుదీసి సైంధవలవణము కరిధూపము వీనిని తైలముతో చేర్చి లేపనము జేయవలయును. (దీనినే త్వక్శూన్యవాతమని జెప్పెదరు).

### ధాతుగతవాయుచికిత్స

వాయౌ త్వగాశ్రితే స్నేహో ఽభ్యంగస్స్వేదశ్చ యుజ్యతే,
రక్తస్థే శీతలాన్లేపాన్విరేకం రక్తమోక్షణమ్. ౨౧౦

తా. త్వగ్గతవాతదోషము నివర్తించుటకై స్నేహపానము, అభ్యంజనము, చెమట తీయుట ఇట్టిక్రియలంజేయవలయును. మరియు రక్తగతవాతదోషము నివర్తించుటకై శీతమగులేపము విరేచనము రక్తముతీయుట ఇట్టిక్రియలం జేయవలయును.

### స్నాయుగతచికిత్స

స్వేదోపనాహాగ్నికర్మబంధనోన్మర్దనాని చ,
క్రుద్ధే స్నాయుగతే వాతే కారయేత్కుశలో భిషక్. ౨౧౧

తా. స్నాయుగతవాతదోషము నివర్తించుటకై చెమటదీయుట ఉపనాహక్రియ, కాకవేయుట, కట్టుకట్టుట, మర్దనజేయుట ఇట్టిక్రియలం జేయవలయును.

### సంధిగతవాతచికిత్స

ఇంద్రవారుణికామూలం మాగధీగుడసంయుతం,
భక్షయేత్కర్షమాత్రం తత్సంధివాతం వ్యపోహతి. ౨౧౨

తా. వెఱ్ఱిపుచ్చవేరు, పిప్పళ్లు వీనిని చూర్ణించి బెల్లముచేర్చి యొకతులముపుచ్చుకొనిన సంధివాతము నశించును.

### పిత్తకఫాశ్రిత ప్రాణాదివాతచికిత్స

వాతే సపిత్తే కుర్వీత వాతపిత్తహరీం క్రియాం,
సకఫే తత్ర కుర్వీత వాతశ్లేష్మహరీం క్రియామ్. ౨౧౩

తా. పిత్తయుక్తమగు వాయువు నివర్తించుటకై వాతపిత్తహరక్రియను చేయవలయును. అదేవాయువు కఫమిశ్రితమైనచో వాతశ్లేష్మహరక్రియను జేయవలయును.

### *ఆక్షేపకవాతమునకు బలాతైలము

బలామూలకషాయస్య దశమూలీశృతస్య చ,
యవకోలకుళుత్థానాం క్వాథస్య పయసస్తథా. ౨౧౪
అష్టావష్టౌ స్మృతా భాగాస్తైలాదేకస్తదేకతః,
పచేదావాప్య మధురగణం సైంధవసంయుతమ్. ౨౧౫
తథాఽగురుం సర్జరసం సరళం దేవదారుచ,
మంజిష్ఠాం పద్మకం కుష్ఠమేలాం కాలానుసారిచ. ౨౧౬
మాంసీం శైలేయకం పత్రం తగరం సారిబాం వచాం,
శతావరీమశ్వగంధాం శతపుష్పాం పునర్నవామ్. ౨౧౭
తత్సాధుసిద్ధం సౌవర్ణే రాజతే మృణ్మయేపి వా,
ప్రక్షిప్య కలశే సమ్యక్స్వనుగుప్తం నిధాపయేత్. ౨౧౮
ఏతన్మహాబలాతైలం ప్రయుక్తమవిలంబితం,
సర్వానాక్షేపకాదీంస్తు వాతవ్యాధీన్వ్యపోహతి. ౨౧౯
హిక్కాం శ్వాసమధీమంథం గుల్మం కాసం సుదుస్తరం,
షణ్మాసాదుపయుక్తం తదంత్రవృద్ధిం చ నాశయేత్. ౨౨౦

* ఇది తైలములు చెప్పుస్థలమున జెప్పినచో నుచితమై యుండును.

యథా కాలబలం మాత్రాం సూతికాయై ప్రదాపయేత్,
యా చ గర్భార్థినీ నారీ క్షీణశుక్రశ్చ యః పుమాన్. ౨౨౧
వాతక్షీణే మర్మహతే మథితే౽భిహతే తథా,
భగ్నే శ్రమాభిపన్నే చ సర్వథైతత్ప్రశస్యతే. ౨౨౨
ఏతద్ధి రాజ్ఞా కర్తవ్యం కర్తవ్యం రాజపూజితైః,
సుఖిభిస్సుకుమారైశ్చ ధనిభిర్మానవైస్సదా. ౨౨౩

తా. చిట్టాముట్టివేరు, *దశమూలి, యవలు, రేగు, ఉలవలు వీనికషాయము పాలు ఇవిప్రత్యేకము ౪ భాగములు నూనె ౧ భాగము, †మధురగణము, సైంధవలవణము, అగరు, గుగ్గులము, సరళదేవదారు, దేవదారు, మంజిష్ఠ, తామరదుంపకోష్ఠము, ఏలకులు, దేవదారుబంక, జటామాంసి, శిలాజిత్తు, లవంగపత్రి, గ్రంథితగరము, సుగంధిపాల, వస, చల్లపిల్లిగడ్డ, పెన్నేరుగడ్డ, సోపు, తెల్లగలిజేరు ఇవియన్నియు ప్రత్యేకము ౧ తులము ఇటులచేర్చి కల్కముచేసి, పైకషాయముతోచేర్చి తైలముకాచి బంగారు లేక, వెండి లేక మట్టిపాత్రయందునిచి, సేవించిన, త్వరలో ఆక్షేపవాయువు మొదలగు వాత వ్యాధులను నశింపజేయుటయేగాక ఎక్కిళ్లు, శ్వాస, అధిమంథము, గుల్మము, దగ్గు వీనిని నశింపజేయును. మరియు, ఆరుమాసములు లేపనముజేసిన అంత్రవృద్ధినశించును. మరియు బాలింతయొక్కబలమును కాలమును యెరిగియిచ్చిన బాలింతరోగము మానును. మరియు గర్భేచ్ఛయుండు స్త్రీలకు యిచ్చిన గర్భముధరించును. క్షీణధాతువుగల పురుషులకిచ్చిన ధాతువృద్ధిగలుగును. వాయువుచే క్షీణమైనపురుషునికి, మర్మస్థానమునందు దెబ్బబడినవానికి శ్రమజెందినమనుజునికి, అభిఘాతముజెందినవానికి, ఎముకలుమొదలగునవి విరిగినవారికి నొసంగందగును. మరియు రాజులు, రాజపూజితులు, సుఖులు, సుకుమార్లు వరుసగా సేవించిన సుఖమును జెందెదరు.

## మహారాస్నాదికషాయము

రాస్నైరండామృతోగ్రాసహచరచవికారక్తపుష్పాబ్దభార్గీ,
దీప్యానంతాయవానీ వృకసురకృమిజిచ్ఛృంగి శుంఠీ బలాభిః.
మూర్వాతిక్తా సమంగా ద్వివిషశతివరా పిప్పలీయావశూకై,
రక్తశ్రీఖండకారగ్వధకటుకఫలైర్వత్సవృశ్చీకయుక్తైః. ౨౨౪

* దశమూలములు. † మధురగణమనగా: "కాకోలీ క్షీరకాకోలీ" త్యాది సుశ్రుత సూత్రస్థానమందలి ద్రవ్యసంగ్రహణీయాధ్యాయమునందు జెప్పబడినవి.

సర్వైరేతైర్దశాంఘ్రిప్రమితసమలవైః సాధితోష్టావశేషః,
క్వాథో రాస్నాదిరాదౌ మహాదుపపదవాన్కాశికోక్తో నిహంతి.
సర్వాంగైకాంగవాతాన్ శ్వసనకసనవ్యాత్స్వేదశైత్యాతితంద్రా
శూలం తూనీం ప్రతూనీం గళగదనిఖిలాంగవ్యథాకంపఖల్లీః.
విశ్వాచీ శ్లీపదామానిలనిఖిలమహాసూతికారోగసుప్తీ,
జిహ్వాస్తంభాపతాన స్ఫుటనవిమథన క్లీబతాక్షేపకౌబ్జ్యం. ౨౨౮
శోభాటోపాపతంత్రార్దితహనువధరుగ్ గృధ్రశీః పాదశూలం,
వాయుం శ్లేష్మోత్థరోగానపి గిరితనయావల్లభేనోపదిష్టః. ౨౨౯

తా. రాస్న, ఆముదపువేరు, తిప్పతీగ, వస, పచ్చగోరింట, చవ్యము, పర్పాటకము, తుంగముస్తలు, భారంగి, ఓమము, సుగంధి, ఖురాసానివోమము, ఆగపశొంఠి, దేవదారు, వాయువిళంగములు, కర్కాటకశృంగి, శొంఠి, చిట్టాముట్టివేరు, చాగ, కటుకరోహిణి, మంజిష్ఠ, నలుపు తెలుపు అతివస, కచోరములు, కరక, తాండ్ర, ఉశిరికలు, పిప్పళ్లు, యవక్షారము, రక్తచందనము, శేలగిజపు, కాయఫలము, కొడిశపాలపట్ట, తెలగోండివేరు, దశమూలములు వీనినన్నియు సమభాగములుగ కషాయముబెట్టి అష్టమాంశముగకాచి పుచ్చుకొనిన ఏకాంగవాతము, సర్వాంగవాతము, శ్వాస, కాస, చెమట, శైత్యము, అతి తంద్ర, శూల, తూని ప్రతూనీ, గళరోగము, సర్వాంగములయందు పోట్లు, కంపవాతము ఖల్లీవాతము, విశ్వాచీ, శ్లీపదము, ఆమవాతము, బాలింతరోగములు, సుప్తివాతము, జిహ్వా స్తంభము, అపతానకము, పోట్లు, నొప్పులు, క్లీబత్వము ఆక్షేపకవాతము, కుబ్జవాతము, వాపు, ఆటోపము, అపతంత్రవాతము, అర్దితవాతము, హనుగ్రహవాతము, గృధ్రసీవాతము, పాదశూల, వాతశ్లేష్మవ్యాధులు ఇవియన్నియు నశించును.

## శీతవాతమునకు మహాబలాదికషాయము

మహాబలామూలమహౌషధాభ్యాం క్వాథం పిబేన్మిశ్రితపిప్పలీకం,
శీతం సకంపం పరిదాహయుక్తం వినాశయేత్ ద్విత్రిదినప్రయుక్తః.

తా. పేరాముట్టివేరు, శొంఠి వీనికషాయమునందు పిప్పలిచూర్ణమువైచి రెండు మూడుదినములు పుచ్చుకొనిన శీతవాతము, కంపవాతము, దాహము ఇవియన్నియు నశించును.

## పక్షాఘాతవాతమునకు మాషాదికషాయము

మాషాత్మగుప్తా వాతారివాట్యాలకజలశృతం,
హింగుసైంధవసంయుక్తం పక్షాఘాతం వినాశయేత్. ౨౩౧

మాషకే హింగుసింధూత్థే మాషకాద్యాస్తు శాణికాః,

తా. ఉద్దులు, దురదగొండి, ఆముదపువేరు, చిట్టాముట్టివేరు, ఇవి ప్రత్యేకమొక్కొక్క శాణమువైచి కాచినకషాయమునందు పేల్చిన యింగువ మాషమెత్తు సైంధవలవణము మాషమెత్తువైచి పుచ్చుకొనిన పక్షాఘాతవాతమును నశింపంజేయును.

## కపికచ్ఛ్వాదికషాయము

కపికచ్ఛూబలైరండమాషనాగరసాధితం. ౨౩౨
ససైంధవం పిబేత్క్వాథం నాసారంధ్రేణ మానవః,
పక్షాఘాతం నిహంత్యాశు శిరోరోగం హనుగ్రహమ్. ౨౩౩
అర్దితం సంధివాతంచ మన్యాస్తంభం సుదారుణం,

తా. దురదగొండివిత్తులు, చిట్టాముట్టివేరు, ఆముదపువేరు, ఉద్దులు, శొంఠి వీటి కషాయముబెట్టి అందు సైంధవలవణమువేసి ముక్కులో నస్యముచేసిన పక్షాఘాతము, శిరోరోగము, హనుగ్రహము, అర్దితవాతము, సంధివాతము, మన్యాస్తంభము వీనిని నశింపంజేయును.

## గృధ్రసీవాతమునకు రాస్నాదికషాయము

రాస్నామృతారగ్వధదేవదారుత్రికంటకైరండపునర్నవానామ్.
క్వాథం పిబేన్నాగరచూర్ణమిశ్రం *జంఘోరుపృష్ఠత్రికపార్శ్వశూలీ,

తా. రాస్న, (సన్నరాష్ట్రము) తిప్పతీగ, రేల, దేవదారు, చిరిపల్లేరు, ఆముదపువేరు, తెల్లగలిజేరు వీనినికషాయముబెట్టి అందు శొంఠిచూర్ణమువైచి పుచ్చుకొనిన తొడలు, పిక్కలు, వీపు, వెన్నెముకకు క్రిందుభాగము, పక్కలు వీనియందుండు శూల ఇవియన్నియు నశించును.

## స్వచ్ఛందభైరవరసము

శుద్ధసూతం మృతం లోహం తాప్యం గంధకతాళకే. ౨౩౪
పథ్యాగ్ని మంథా నిర్గుండీ త్ర్యూషణం టంకణం విషం,
తుల్యాంశం మర్దయేత్ఖల్వే దినం నిర్గుండికాద్రవైః. ౨౩౫
ముండీ ద్రావైర్దినం చాపి ద్విగుంజం వటకీకృతం,
భక్షయేద్వాతరోగార్తో నామ్నా స్వచ్ఛందభైరవః. ౨౩౬
రాస్నామృతా దేవదారు శుంఠీ వాతారిజం శృతం,
సగుగ్గులుం పిబేత్కోష్ణమనుపానం సుఖావహమ్. ౨౩౭

---

* ఇది గృధ్రసీవాతమునందు కలుగులక్షణమని యభిప్రాయము.

తా. శుద్ధపాదరసము, లోహభస్మము, స్వర్ణమాక్షికభస్మము, శుద్ధగంధకము, తాళకము, కరకపెంచెలు, ఆముదపువిత్తులు, వావిలి, శొంఠి, మిరియాలు, పిప్పళ్లు, పేల్చినవెలిగారము, శుద్ధిచేసినవసనాభి ఈ ౧౩ న్ను సమభాగములుగ గ్రహించి ఖల్వమునవైచి వావిలాకురసముతో ౧ దినముమర్దించి పిదప బోడతరపురసముతో ౧ దినముమర్దించి ౨ గురిగింజలప్రమాణము రాస్న, తిప్పతీగ, దేవదారు, శొంఠి, ఆముదపువేరు వీనికషాయము నందు గుగ్గులమువైచి, ఈఅనుపానముతో పుచ్చుకొనిన వాతరోగములన్నియు నశించును.

## సమీరపన్నగరసము

అభ్రగంధవిషవ్యోషరసటంకణకాన్ సమాన్,
భావయేత్సప్తధా భృంగరసేన స్యాత్సమీరహా. ౨౩౯
శృంగీద్రవేణ వల్లో వాఖండవ్యోషేణ యోజితః,
మహావాతాన్ జయత్యాశు నాసాఘ్రాతః స్మృతిప్రదః. ౨౪౦

తా. అభ్రకభస్మము, గంధకము, వత్సనాభి, శొంఠి, మిరియాలు, పిప్పళ్లు పాదరసము, వెలిగారము వీనినన్నియు సమభాగములుగ ఖల్వమునందువైచి గుంటగలగరాకు రసముతో ౭ మార్లు నూరి యెండించిన సమీరపన్నగరసమనం బడును. ఇది అల్లపురసముతోగాని లేక ఖండశర్కర లేక త్రికటుకచూర్ణము ఈ అనుపానములతో ౩ గురిగింజలయెత్తు రసమునుసేవించిన ప్రబలమగువాతము తత్క్షణమందు నివర్తించుటయేగాక నశ్యముచేసిన తెలివినిసగా గలుగంజేయును.

## వాతరాక్షసరసము

మృతం సూతం తథా గంధం కాంతం చాభ్రకమేవచ,
తామ్రం భస్మీకృతం సమ్యఙ్మర్దయిత్వా సమాంశకమ్. ౨౪౧
పునర్నవాగుడూచ్యగ్నీ సురసాత్ర్యూషణం తథా,
ఏతేషాం స్వరసేనైవ భావయే త్త్రిదినం పృథక్. ౨౪౨
దత్వా లఘుపుటం సమ్యక్ స్వాంగశీతం సముద్ధరేత్,
వాతరాక్షసనామాయం వాతరోగే ప్రయోజయేత్. ౨౪౩
తత్తద్రోగానుపానేన ద్విగుంజామాత్రసేవనాత్,
ఊరుస్తంభం వాతరక్తం గాత్రభంగం తథైవచ. ౨౪౪
ఆమవాతం ధనుర్వాతం వేదనావాతమేవ చ,
పక్షాఘాతం కంపవాతం సర్వసంధిగతం తథా. ౨౪౫

సుప్తవాతం వాతశూలమున్మాదంచ వినాశయేత్,
తత్తద్రోగానుపానేన వాతాశీతివినాశనః. ౨౮౬

తా. *రసభస్మము, గంధకము, కాంతభస్మము, అభ్రకభస్మము, తామ్రభస్మము వీనినన్నియు సమభాగములుగ గ్రహించి తెల్లగలిజేరు, తిప్పతీగె, చిత్రమూలము, తులసి, శొంఠి, మిరియాలు పిప్పళ్ళు వీనిస్వరసము లేక, కషాయమునందు ప్రత్యేకముగా మూడేసి దినములు భావనచేసిన పిదప లఘుపుటంబిడి, సాంగశీతలమున దీసిన వాతరాక్షసరస మనం బడును. ఈరసమును ౨ గురిగింజలప్రమాణము అనుపానభేదములచే సేవించిన ఊరుస్తంభము, వాతరక్తము, గాత్రభంగము, ఆమవాతము, ధనుర్వాతము, వేదనావాతము, పక్షఘాతవాతము, కంపవాతము, సర్వసంధిగతవాతము, సుప్తవాతము, వాతశూల, ఉన్మాదము వీనిని నశింపజేయుటయే గాక అనుపానభేదములచే సేవించిన ౮౦ వాతములను సగా నశింపజేయును.

## వాతారిరసము

రసో గంధో వరా వహ్నిర్గుగ్గులుః క్రమవర్ధితః,
తత్రైకభాగస్సూతస్స్యాద్గంధకో ద్విగుణస్తతః. ౨౮౭
త్రిభాగా త్రిఫలా యోజ్యా చతుర్భాగస్తు చిత్రకః,
గుగ్గులుః పంచభాగోపి రుబుతైలేన మర్దితః. ౨౮౮
క్షిప్త్వా తత్రోదితం చూర్ణం తేన తైలేన మర్దయేత్,
గుటికాం కర్షమాత్రాం తు భక్షయేత్ప్రాతరేవ హి. ౨౮౯
నాగరైరండమూలానాం కషాయం ప్రపిబేదను,
అభ్యంజ్యైరండతైలేన స్వేదయేత్పృష్ఠదేశకమ్. ౨౯౦
విరేకపరిణామేను స్నిగ్ధముష్ణంచ భోజయేత్,
వాతారిసంజ్ఞకో హ్యేష రసో నిర్వాతసేవితః. ౨౯౧
మాసేన మరుతో రోగాన్ హరేత్సురతవర్జితం,

తా. పాదరసము ౧ భాగము, గంధకము ౨ భాగములు, †త్రిఫలములు, 3 భాగములు, చిత్రమూలము ౪ భాగములు, ‡గుగ్గులము ౫ భాగములు ఇటుల క్రమముగ

* రసకర్పూరము వేయుట సంప్రదాయము.

† ఇచ్చట "ఏకాహరీతకీ" త్యాది పరిభాషానుసారము ఒకకరకకాయ రెండు తానికాయలు నాలుగుసిరికకాయలు కలిపినది త్రిఫల మనబడును. అట్టి మిశ్రణము మూడుభాగములు వేయవలెను.

‡ గుగ్గిలమును ఘుంటాముదముతో నూరి పిమ్మట కలుపవలెను.

క్షేప్య చూర్ణించి ఆచూర్ణమును అమృదముతో నూరి కర్షమెత్తు ఔషధమును ప్రాతః కాలమునందు పుచ్చుకొని పిదప శొంఠి, అముదపువేరు వీనికషాయము పుచ్చుకొని వీపునకుముదము పూసి పిసికి నిప్పులచే కాచిన క్షేమలగును. చాలునవితోచిన స్నిగ్ధము ఉష్ణము గలభోజనముజేసి గాలిలేని ప్రదేశమునందు వసించుచుండవలెను. ఇటుల మైథునవర్జితముగ నొకమాసముసేవించిన సర్వవాతములు నివర్తించును.

## సమీరగజకేసరిరసము

నవాహిఫేనం కుచిలం నవాని మరిచాని చ. ౨౫౨

సమభాగాని సర్వాణి రక్తికాప్రమితానిచ,
దేయాన్యమీరే చైతాని తతస్తాంబూలచర్వణమ్. ౨౫౩
కుబ్జే చ ఖంజవాతే చ సర్వజే గృధ్రసీగ్రహే,
అవబాహకా ప్రయోక్తవ్యశ్శోషే కంపే ప్రతానకే. ౨౫౪
విషూచ్యామరుచౌ దేయమపస్మారే విశేషతః,

తా. నూతనమగు నల్లమందు, ముష్టివిత్తులు, క్రొత్తమిరియాలు వీనినన్నియు సమముగ చూర్ణించి గుంజమెత్తు చూర్ణము సేవించి తాంబూలముజేసిన కుబ్జవాతము, ఖంజవాతము, సర్వజవాతము, గృధ్రసీవాతము, అవబాహుకము, వాపు కంపము, ప్రతానకవాతము, విషూచి, అరుచి, అపస్మారము వీనిని నశింపజేయును.

## మృతసంజీవనరసము

మ్లేచ్ఛస్య భాగాశ్చత్వారస్తదర్థం శోధితం విషమ్. ౨౫౫
టంకణం దంతిబీజం చ ప్రత్యేకస్య రసేన వై,
ఏతత్సర్వం తు పిష్ట్వా మర్ద్యం యామద్వయం భిషక్. ౨౫౬
భానుదుగ్ధే స్నుహీదర్వ్యా ద్విగుంజం భక్షయేత్సదా,
ఊరుస్తంభం వాతరోగమామవాతం విశేషతః. ౨౫౭
గ్రహణ్యర్శోవికారాంశ్చ జ్వరమష్టవిధం తథా,
నిహన్తి తత్క్షణాదేవ తమస్సూర్యోదయో యథా. ౨౫౮
మృతసంజీవనోనామ ప్రఖ్యాతోరసశేఖరః,

తా. ఇంగిలీకము ౪ భాగములు, శుద్ధనాభి ౨ భాగములు, వెలిగారము నేపాళము ఇవిప్రత్యేకము ౧ భాగము వీనినన్నియు అల్లపురసమునందు రెండుయామములు మర్దించి పిదప జిల్లేడుపాలు, శతావరిరసము వీనితో భావనచేసి రెండుగుంజములయెత్తు సేవించిన

వాతరోగము, ఊరుస్తంభము, ఆమవాతము, సంగ్రహణి, అర్శస్సు మరియు ఎనిమిది విధములగు జ్వరములు ఇవియన్నియు నశించును. (ఇది మృతసంజీవిన రసమనంబడును.)

### వాతగజాంకుశరసము

మృతం సూతం మృతం లోహం గంధం తాళంచ మాక్షికమ్,
పథ్యా శృంగీవిషం త్ర్యూషణాగ్నిమంథాచ టంకణం,
తుల్యం ఖల్వే దినం మర్ద్యం ముండీ నిర్గుండికార్ద్రవైః. ౨౬౦
ద్విగుంజాం వటికాం ఖాదేత్సర్వవాతప్రశాంతయే,
సాధ్యాసాధ్యం నిహంత్యాశు రసో వాతగజాంకుశః. ౨౬౧

తా. రసభస్మము, లోహభస్మము, గంధకము, తాళకము, స్వర్ణమాక్షికభస్మము, కరక, కర్కాటకశృంగి, వత్సనాభి, శొంఠి, మిరియాలు, పిప్పళ్లు, కూరనెల్లి, వెలిగారము వీనినన్నియు సమభాగములుగ గ్రహించి బోడతరపురసము, నిర్గుండీరసము వీనియందు ప్రత్యేకముగ నొక్కొక దినము నూరి ౨ గుంజములయెత్తుపుచ్చుకొనిన సమస్తవాతములు సాధ్యాసాధ్యవాతరోగములన్నిటిని నశింపంజేయును.

### వ్యాధిగజకేసరిరసము

పారదం గంధకం తాలం విషం త్ర్యూష్యణకం తథా,
త్రిఫలా టంకణక్షారం ప్రత్యేకం శాణమాత్రకమ్, ౨౬౨
దంతిబీజం చైకటంకం సూక్ష్మచూర్ణాని కారయేత్,
భృంగరాజరసేనైవ మర్దయేద్దినసప్తకమ్. ౨౬౩
కాకమాచీరసేనైవ నిర్గుండీరసకేన చ,
మరిచాభా వటీ కార్యా దోషమావేక్ష్య దాపయేత్. ౨౬౪
క్షీరేణ సహ దాతవ్యా చాష్టజ్వరనివృత్తయే,
అశీతిం వాతజాన్ హన్తి నిర్గుండీముస్తకేన వా. ౨౬౫
గుడేన సహ దాతవ్యా చత్వారింశతిపైత్తికే,
అనుపానేన సంయుక్తస్తత్తద్రోగహరస్స్మృతః. ౨౬౬

తా. పాదరసము, గంధకము, తాళకము, వత్సనాభి, శొంఠి, పిప్పలి, మిరియాలు, కరక, తాడి, ఉసిరికలు, వెలిగారము ఇవి ప్రత్యేకము ౪ తులము, నేపాళము ౧ తులము వీనినన్నిటిని సూక్ష్మముగ చూర్ణించి గుంటగలగర, కాచి, వావిలి వీనిరసములతో ప్రత్యేకము ౭ భావనలుజేసి మిరపగింజలంత మాత్రలుచేసి దోషముల నెరిగి క్షీరానుపానముతో సేవించిన ౮ విధములగు జ్వరములు; వావిలాకు, తుంగముస్తలు వీనికషాయమున సేవించిన

ఆశీతివాతములు; బెల్లముతో సేవించిన ౪౦ విధములగు పిత్తములు ఇవి నశించుటయేగాక అనుపాన విశేషములచే సేవించిన సర్వరోగములు నివర్తించును.

## సూర్యప్రభాఘుటిక

చిత్రక త్రిఫలా నింబ పటోల మధుయష్టికాః,
వరాంగి కేసరం చైవ యవానీ చాప్లవేతసమ్. ౨౬౭
భూనింబకం చ దార్వ్యేలా ముస్తా పర్పటకం తథా,
తుత్థకం కటుకా భార్గ్జి చవ్యం పద్మకదీప్యకే. ౨౬౮
పిప్పలీ మరిచం దంతీ సఠీ శుంఠీ సపుష్కరా,
విడంగం పిప్పలీమూలం జీరకం దేవదారుచ. ౨౬౯
పత్రకం కుటజం రాస్నా దురాలంభాఽమృతా త్రివృత్,
లతారుష్కరతాళీసే వృక్షామ్లం లవణత్రయమ్. ౨౭౦
ధాన్యకం చాజమోదా చ కారవీధాతుమాక్షికం,
జాతీఫలం తుగాక్షీరీ వాజిగంధాచ దాడిమమ్. ౨౭౧
కంకోలకముశీరం చ ద్విక్షారం మరిచం తథా,
ఏతాని పలమాత్రాణి సూక్ష్మచూర్ణాని కారయేత్. ౨౭౨
గిరిజస్య పలాన్యష్టౌ ద్వేపలే చైవ గుగ్గులోః,
ప్రస్థమేకం సితాయాశ్చ ఘృతస్య కుడవం తథా. ౨౭౩
గిరిజస్య సమం లోహం ప్రస్థార్ధం మాక్షికస్యచ,
సర్వమేకత్ర సంమిశ్ర్య స్నిగ్ధభాండే నిధాపయేత్. ౨౭౪
ఊరుస్తంభం వాతభవమర్దితం గృధ్రశీం తథా,
విద్రధీ శ్లీపదం గుల్మం పాండురోగం హలీమకమ్. ౨౭౫
కాసం పంచవిధం ఘోరం మూత్రకృచ్ఛ్రం గళగ్రహం,
ఆనాహామశ్మరీం వర్ధ్మగ్రహణీమపబాహుకమ్. ౨౭౬
అరోచకం పార్శ్వశూలముదరం సభగందరం,
హృద్రోగం శూలముత్కంపం విషమజ్వరమేవ చ. ౨౭౭
ఉరఃక్షతేచ యే దోషా ముఖరోగాంశ్చ నాశయేత్,
ప్రాశయే ద్గుటికామేనాం నిత్యం పాణితలోన్మితామ్. ౨౭౮

వివిధాన్నాని భుంజీత యథేష్టంచ యథా సుఖం,
ఘుటికా భాస్కరాభాఖ్యాస్సృష్టా దేవేన శంభునా. ౨౭౯
ప్రమేహం రక్తపిత్తార్శః పాండు కామిల నాశనీ,
అగ్నిసందీపనీ హృద్యా దీర్ఘాయుః పుష్టిదా పురా. ౨౮౦
యే వాత ప్రభవారోగాయే చ పిత్తసముద్భవాః,
కఫరోగాశ్చ యే కేచిత్ ద్వంద్వజాస్సన్నిపాతికాః. ౨౮౧
తే సర్వే ప్రశమం యాంతి భాస్కరేణ తమో యథా,
రోగవిద్రావిణీ సూర్యప్రభాఖ్యాఘుటికామతా. ౨౮౨

తా. చిత్రమూలము, కరక, తాడి, ఉశీరికలు, వేప, చేదుపొట్ల, అతిమధురము, పసపు, నాగకేసరములు, ఓమము, అమ్లవేతసము, సీమనేలవేము, మానిపసుపు, ఏలకులు, తుంగముస్తలు, పర్పాటకము, మైలతుత్తము, కటుకరోహిణి, భారంగి, చవ్యము, పద్మకాష్టము, ఖురాసానిఓమము, పిప్పళ్లు, మిరియాలు, నేపాళము, కచ్చూరము, శొంఠి, పుష్కరమూలము, వాయువిళంగములు, మోడి, జీలకఱ్ఱ, దేవదారు, లవంగపత్రి, కొడిశపట్ట, రాస్న, దూలగొండి, తిప్పతీగె, తెగడ, ప్రేంఖణము, నల్ల జీడిగింజలు, తాళిసపత్రి, వృక్షామ్లము (చింత), సైంధవలవణము, బిడాలవణము, గాజువుప్పు, ధనియాలు, అజామోదము, సోపు, స్వర్ణగైరికము, జాజికాయ, వెదురుప్పు, పెన్నేరుగడ్డ, దాడింబతోలు, తక్కోలము, వట్టివేరు, యవక్షారము, సజ్జక్షారము, *మిరియాలు వీనిని ప్రత్యేకము ౪ తులములవంతున చూర్ణించి శిలాజితుభస్మము ౩౨ తులములు, గుగ్గులము ౮ తులములు, లోహభస్మము ౩౨ తులములు, మాక్షికభస్మము ౮ తులములు వీనినన్నియు నేకముగచేర్చి నేతితో మాగిన కుండయందునిచి చక్కెర ౧ ప్రస్థము, నెయ్యి ౪ ప్రస్థముచేర్చి కలిపి రోగియొక్కబలము నెరింగి ౧ తులముయెత్తువరకు సేవింపజేసిన ఊరుస్తంభవాతము, అర్దితవాతము, గృధ్రసీవాతము, విద్రధి, శ్లీపదము, గుల్మము, పాండురోగము, హలీమకము, ౫ విధములగు కాసలు, మూత్రకృఛ్రము, గళరోగము, ఆనాహము, అశ్మరీ, అండవృద్ధి, సంగ్రహణి, అవబాహుకము, అరుచి, పార్శ్వశూల, ఉదరరోగము, భగందరము, హృద్రోగము, శూల, అధికకంపము, విషమజ్వరము, ఉరఃక్షతము, ముఖరోగము, ప్రమేహము, రక్తపిత్తము, పాండురోగము, కామిల, వాతజరోగములు, పిత్తజరోగములు, కఫజరోగములు, సన్నిపాతజరోగములు వీనినన్నిటిని నశింపజేయుటయేగాక అగ్నిదీప్తి, మనోల్లాసము, ఆయుర్వృద్ధి, పుష్టి వీనిని సగా గలుగంజేయును. (ఇదియ సాంబమూర్తిచే నిర్మింపబడిన సూర్యప్రభాఘుటిక యనంబడును.

---

*మిరియాలు రెండుసార్లు చొప్పునచే రెండుభాగములు వేయవలెను.

### లఘువాతవిధ్వంసవటి

పారదష్టంకణం గంధకం చాశ్మజత్వచ్చనాభిర్వరాట స్తథా తాలకం,
త్ర్యూషణం హేమనీరేణ తన్మర్దయే ద్రక్తికా ఖ్యావటీవాతవిధ్వంసికా.
సన్నిపాతకే ఒశీతిమారుతే శ్లేష్మమాంద్యకే శ్వాససంభవే,
సంగ్రహాభిధేశూలజేగ దేకాససంస్కృతా యోజయేత్సదా. ౯౮౪

తా. పాదరసము, వెలిగారము, గంధకము, శిలాజిత్తు, వత్సనాభి, గవ్వలభస్మము తాళకభస్మము, శొంఠి, మిరియాలు, పిప్పళ్లు వీనినన్నియు సమభాగములుగ జేర్చి ఉమ్మెత్త ఆకురసమునందునూరి గుంజాప్రమాణము మాత్రలుచేసి సేవించిన సన్నిపాతము అశీతి వాయువులు కఫము అగ్నిమాంద్యము శ్వాస సంగ్రహణి శూల దగ్గు ఇవియన్నియు నశించును. (ఇదియ లఘువాతవిధ్వంసవటి యనబడును.)

### వహ్నికుమారము

టంకణం పారదో గంధశంఖౌకపర్దస్సమోవత్సనాభస్త్రిభాగస్తథా,
వల్లిజం హ్యష్టభాగం తథా వహ్నిపూర్వః
కుమారః స్మృతో భృంగనీరేణ సంమర్దితః. ౯౮౫
వాతరోగేషు సర్వేషు శ్వసనే వహ్నిమాంద్యకే,
కఫామయే ప్లీహకాసే శూలే త్వగ్నికుమారకః. ౯౮౬

తా. పేల్చినవెలిగారము, పాదరసము, గంధకము, శంఖభస్మము, గవ్వలభస్మము ఇవి సమభాగములు, వత్సనాభి మూడుభాగములు, మిరియాలు ఎనిమిదిభాగములు వీని నన్నియు గుంటగలిజేరురసమున మర్దించి సేవించిన సమస్తములగు వాతరోగములు, శ్వాస, కఫము, అగ్నిమాంద్యము, ప్లీహ, దగ్గు, శూల ఇవియన్నియు నశించును. (ఇదియ వహ్ని కుమారమనంబడును.)

### వాతవిధ్వంసరసము

రసం గంధం విషం చైవ తామ్రం లోహం సమాక్షికం,
ఏతత్సర్వం సమంయోజ్యం విషం చ ద్విగుణం భవేత్. ౯౮౭
జేపాలం తాళకం చైవ రసతుల్యంచ యోజయేత్,
త్ర్యూషణంచ తథా యోజ్యం సర్వమేకత్ర కారయేత్. ౯౮౮
నిర్గుండీ సూరణ ద్రావైర్శ్యానోశ్చ పయసా తథా,
తర్కార్యా భృంగరాజస్య తథాన్మత్తస్యచ ద్రవైః. ౯౮౯
భావనా ఖలుదాతవ్యా సప్తసప్తక్రమాత్తతః,

ద్వి గుంజం భక్షయేత్ప్రాత ర్మరిచైశ్చ సమన్వితమ్, ౨౯౦
జానుజంఘాకటీపృష్ఠపాదగుల్ఫోష్ఠశీర్షజాన్,
మన్యాస్తంభం హనుస్తంభం త్రికస్తంభంచ శుష్కకమ్ ౨౯౧
జిహ్వాస్తంభం బాహుమూల త్రికస్తంభంచ పాదజం,
అధోభాగేచ యే వాతా స్సర్వాంగే విచరంతి యే. ౨౯౨
సర్వాన్వాతాన్ జయేదాశు వైన్యం నారాయణో యథా,

తా. పాదరసము ౧ భాగము, గంధకము ౧ భాగము, వత్సనాభి ౨ భాగములు, తామ్రభస్మము ౧ భాగము, లోహభస్మము ౧ భాగము, మాక్షికభస్మము ౧ భాగము, శేపాళము ౧ భాగము, తాళకము ౧ భాగము, శొంఠి మిరియాలు పిప్పళ్లు ఇవిమూడున్ను ప్రత్యేకము ౧ భాగము వీనినన్నియుచేర్చి వావిలి, కంద, జిల్లేడుపాలు, తక్కేడు, గుంటగలిజేరు, ఉమ్మెత్త వీనిరసములతో ప్రత్యేకముగ ఏడేసిమార్లు నూరి రెండుగుంజముల ప్రమాణము మిరియాలచూర్ణముతో పుచ్చుకొనిన, మోకాళ్లు, పిక్కలు, మొల, వెన్ను, పాదములు, చీలమండలు, పెదివి, తల వీనియందుగలవాతము, పెడతలపెద్దనరము దవడలు, వెన్నుతుక్రిందిభాగము వీనియందు స్తంభము, శుష్కవాతము, జిహ్వాస్తంభము, బాహుమూల స్తంభము, పాద స్తంభము, అధోభాగమందుజనించు వాయువులు, సర్వశరీరజ వాయువులు వీనినన్నిటిని "నారాయణమూర్తి దారిద్ర్యమును నశింపజేయుభంగి" నశింపజేయును.

## సమీరపన్నగరసము

సూతం తాలకమాక్షికాయసరజో గంధాని తుల్యాంశతః ౨౯౩
వత్సాత్ర్యూషణవహ్నిమంథసురసా శృంగీం విషం టంకణం,
క్షిప్త్వా ఖల్వతలే వదాతసురసాముండీరసైర్మర్దయేత్. ౨౯౪
మాత్రాంవల్లమితాం ససైంధవయుతా దద్యాచ్చ శుంఠ్యగ్నిజైః,

తా. పాదరసము, తాళకము, స్వర్ణమాక్షికభస్మము, లోహభస్మము, గంధకము, కరక, శుంఠి, మిరియాలు, పిప్పళ్లు, కూరచెల్లి, రాస్న, తులసివేరు, కర్కాటకశృంగి, వత్సనాభి, పేల్చినవెలిగారము వీనినన్నియు సమభాగములుగ గ్రహించి తెల్లతులసి, బోడతరము వీనిరసమునందు మర్దించి రెండుగురిగింజలంతమాత్రలుచేసి సైంధవలవణముతో గాని శొంఠి చిత్రమూలము వీనిరసములతోగాని సేవించిన వాతములు మానును.

## రసేంద్రచింతామణి

సూతాత్పంచార్కతైలైకం కృత్వా పిష్టించ గంధకమ్. ౨౯౫

సూతాంశం నాగవల్ల్యాశ్చ ద్రవైః పిష్ట్వా ప్రలేపయేత్,
తామ్రపత్రే ప్రలిప్యైవం రుద్ధ్వా గజపుటే పచేత్. ౨౯౬
ద్విగుంజం త్ర్యూషణే సార్ధపఫ్రాత్వాతం సకంపకం,
నిహన్తి దత్తస్సంతాపమూర్ఛా పిత్తసమన్వితమ్. ౨౯౭

తా. పాదరసము ౫ భాగములు, తామ్రభస్మము ౧ భాగము, గంధకము ౫ భాగములు వీనిని కజ్జలిచేసి. తమలపాకులరసముతో మర్దించి తామ్రరేకులకు లేపనముజేసి మెండించి మూకుటియందునిచి చీలజేసి గజపుటంబిడి సాంగశీతలమున దీసి శొంఠి పిప్పలి మిరియాలచూర్ణముతో సేవించిన సంతాపము, మూర్ఛ, పిత్తము వీనితోగూడిన అర్ధాంగవాతము, కంపవాతము ఇవియన్నియు నశించును.

## కాలకంటకరసము

వజ్రసూతాభ్రహేమార్కతీక్ష్ణముండం క్రమోత్తరం,
మారితం మర్దయేదమ్లవర్గేణ దివసత్రయమ్. ౨౯౮
త్రిక్షారం పంచలవణం మర్దితస్య సమం సమం,
దత్వా నిర్గుండికాద్రావైర్మర్దయేద్దివసత్రయమ్. ౨౯౯
శుష్కమేతద్విచూర్ణ్యాథ విషం చాస్యాష్టమాంశతః,
టంకణం విషతుల్యాంశం దత్వా జంబీరజైర్ద్రవైః. ౩౦౦
భావయేద్దినమేకం తు రసోయం కాలకంటకః,
దాతవ్యస్సర్వరోగేషు సన్నిపాతే విశేషతః. ౩౦౧
ద్విగుంజమార్ద్రికద్రావైర్ఘృతైర్వా వాతరోగిణాం,
నిర్గుండీమూలచూర్ణం తు మాహిషాఖ్యం చ గుగ్గులుమ్. ౩౦౨
సమాంశం మర్దయేదాజ్యే తద్వటీ కర్షసంమితా,
అనుయోజ్యా ఘృతైర్నిత్యం స్నిగ్ధముష్ణంచ భోజనమ్. ౩౦౩
మండలాన్నాశయేత్సర్వాన్వాతరోగాన్న సంశయః,
సన్నిపాతే పిబేచ్చాను రవిమూలకషాయకమ్. ౩౦౪

తా. వజ్రము, పాదరసము అభ్రకము, బంగారు, తామ్రము, ఉక్కు, ముండలోహము వీని భస్మములు ఏకోత్తరవృద్ధిగ తీసుకొని *అమ్లవర్గములతో మూడుదినములు

---

* మాదీఫలము, నిమ్మ, చింత, అమ్లవేతసము, నారింజ వీనిరసములు అమ్లఫలవర్గము, రేగు, పుల్లదానిమ్మ, పులిచింత, చుక్కకూర, కాంజికము ఇవి అమ్లపంచకము వీనినన్నిటిని గాని కొన్నిగానివాడవలెను.

మర్దించి పిదప త్రిక్షారములు పంచలవణములు వీనిని దానికి సమభాగములుగవైచి నిర్గుండి రసమునందు మూడుదినములు మర్దించి యెండించి చూర్ణించి పిదప వత్సనాభి పిప్పలిక్షారము వీనిని ప్రత్యేకముగ చూర్ణమునకు ఎనిమిదవభాగము చేర్చి నిమ్మపండ్లరసమున నొక దినము మర్దించిన కాలకంటకరసమనంబడును. దీనిని రెండుగురిగింజలయెత్తు అల్లపురసముతో గాని లేక నేతితోగాని లేక నిర్గుండీమూలచూర్ణము మహిసాక్షిగుగ్గిలము వీనిని సమభాగములుగచూర్ణించి కర్షమాత్రచూర్ణములో నెయ్యిచేర్చి నూరి దానితోగాని సేవించిన మండలములో సర్వవాయువులు నశించును. మరియు జిల్లేడువేళ్లకషాయముతో సేవించిన సన్నిపాతములు నశించును. ఇందుకు పథ్యము స్నిగ్ధముగను ఉష్ణముగనునుండు అన్నము.

## త్రిగుణాఖ్యరసము

గంధకేఽష్టగుణే సూతం శుద్ధమృద్వగ్నినా క్షణం,
పక్త్వావతార్య సంచూర్ణ్య చూర్ణతుల్యాభయాయుతమ్. ౩౦౫
సప్తగుంజమిదం ఖాదేద్వర్ధయేచ్చ దినేదినే,
క్రమేణైకైకగుంజాంశం యావత్స్యాదేకవింశతి. ౩౦౬
క్షీరాజ్య శర్కరామిశ్రం శాల్యన్నం పథ్యమాచరేత్,
కఫవాతప్రశాంత్యర్థం నివాతే నివసేత్సదా. ౩౦౭
త్రిగుణాఖ్యో రసోనామ త్రిపక్షాత్కఫవాతనుత్,

తా. గంధకము ౮ భాగములు పాదరసము ౧ భాగముచేర్చి క్షణమాత్రము అగ్నిపై నునిచి తీసి చూర్ణించి దానికిసమము కరకచూర్ణముచేర్చి ప్రథమదివసమునందు ఏడుగురిగింజలయెత్తు రెండవదినమందు ఎనిమిదిగురిగింజలయెత్తు ఇటుల దినమున కొక్కొక్కగురిగింజయెత్తువంతున హెచ్చించుచు ౨౧ గురిగింజలుయెత్తు అయ్యేవరకు సేవించి పాలు, నెయ్యి, శర్కర, అన్నము భుజించి గాలిలేనిస్థలమందు సంచరించిన మూడుపక్షములలో కఫయుక్తవాతమును నశింపజేయును. (ఇదియ త్రిగుణాఖ్యరసమనంబడును.)

## విధూమవాతమునకు వాతారిరసము

అష్టభాగా రసస్యాపి విషతిందో స్తథైవ చ. ౩౦౮
గంధకస్య తథైవాష్టౌ త్రిఫలాయాః కటుత్రయాత్,
వహ్నిపత్రకముస్తానామశ్వగంధోగ్రగందయోః. ౩౦౯
రేణుకావిషముష్టానాం పిప్పలీ మూలకస్యచ,
ఏకైకస్తు భవేద్భాగ ఇంద్రదారో స్తథైవచ. ౩౧౦

గుడే చతుర్వింశతికే వటకాచణకాకృతిః,
వాతారిరసనామాయం విధూమాసిలనాశకః. ౩౧౧

తా. శుద్ధిచేసినపాదరసము ౪ పలములు కాంజికమునందు ౩ దివసంబులు బాగుగ నానబెట్టి, యుడికించిన ముష్టిగింజలు ౪ పలములు గంధకము ౪ పలములు శొంఠి పిప్పలి మిరియాలు కరక్కాయవలుపు తానికాయవలుపు ఉసిరికపప్పు చిత్రమూలము ఆకుపత్రి తుంగముస్తలు పెన్నేరుగడ్డ వస రేణుకలు శుద్ధిచేసిననాభి చెంగల్వకోష్ఠు పిప్పలిమూలము దేవదారు వీనిని చూర్ణించి ప్రత్యేకము ౧ పలమువంతున గ్రహించి అందు ౨౪ పలముల బెల్లమువైచి బాగుగ మర్దించి శెనగలంతమాత్రలుచేసి (ఆవునెయ్యి మిరియాలచూర్ణము యీఅనుపానమునందు) వొక్కొక్కమాత్రచొప్పున సేవించిన విధూమవాతముహరించును. (ఇదియ వాతారిరసమనంబడును.)

ఏకాంగవాతమునకు స్వర్నారిరసము

రసభాగో భవేదేకో గంధకో ద్విగుణో మతః,
ద్వాదశబ్రహ్మబీజానాం విషతిందోస్త్రథైవచ. ౩౧౨
త్రిదినం కాంజికే క్షిప్త్వా శోధయేద్విషతిందుకాన్,
ఏకీకృత్య తతశ్చూర్ణం మధునా లోడయేత్తతః. ౩౧౩
స్నిగ్ధభాండే నిధాయాథ ధాన్యరాశౌ వినిక్షిపేత్,
మాసాదూర్ధ్వం తతః స్తస్య ఖాదయేద్రక్తికాద్వయమ్. ౩౧౪
ఏకాంగవాతముత్కృష్ఠం ఖంజకం చ వినిర్జయేత్,
షణ్మాసమేతత్సేవేత రసం స్వర్నారికాహ్వయమ్. ౩౧౫

తా. శుద్ధిచేసినరసము ౧ భాగము, శుద్ధిచేసినగంధకము ౨ భాగములు, మోదుగ విత్తులు ౧౨ భాగములు, కలియందు మూడుదినములు నానబెట్టిన ముష్టిగింజలు ౧౨ భాగములు వీనినన్నిటిని ఖల్వమునందునిచి చూర్ణముచేసి తేనెవైచి కలిపి చేతితోమాగిన కుండయందువైచి ఒకమాసము ధాన్యరాశియందునిచి పిదప రెండుగుంజలచొప్పున ఆరు మాసములు సేవించిన ఏకాంగవాతము ఖంజవాతము ఇవి హరించును.

మరియొకవాతారిరసము

మృతసూతం తీక్ష్ణకాంతా తాళం మాక్షికగంధకే,
తుల్యాంశం మర్దయేత్ఖల్వే హాటార్యార్ద్రకజైర్ద్రవైః ౩౧౬
భృంగజైః కాకమాచ్యుత్థైః గిరికర్ణీద్రవైర్దినం,
మర్దితం భాండగం రుద్ధ్వా పచేన్మందాగ్నినా దినమ్. ౩౧౭

వ్యోషాగ్ని గంధకవిషం సూరణాభయటంకణం,
సమాంశం చూర్ణితం కృత్వా మిశ్రయేత్ పూర్వపాచితే. 3౧౭
త్రిదినం మర్దయేద్ద్రావై ర్ముండీ నిర్గుండి భృంగజైః,
అష్టగుంజామితం ఖాదేత్కఫవాతనికృంతనమ్. 3౧౮

తా. రసభస్మము, లోహభస్మము, కాంతభస్మము, శుద్ధిచేసినతాళకము, హేమమాక్షికభస్మము, శుద్ధిచేసినగంధకము వీనిని సమభాగములుగ ఖల్వమునందువైచి ఆముదపు వేరు, అల్లము, గుంటగలిజేరు, కాచాకు, తెల్లగంటెన వీనిరసములతో ప్రత్యేకము ఒక్కొక్కదినము మర్దించి ఘుటికలుజేసి కుండయందునిచి చీలమన్నుజేసి క్రమముగ మందాగ్నిచే నొకదినమువండి సాంగశీతలమునదీసి ఖల్వమునందువైచి చూర్ణించి దానికి సమముగ శొంఠి, పిప్పలి, మిరియాలు, చిత్రమూలము, శుద్ధగంధకము, శుద్ధనాభి, కంద గడ్డ, కరక్కాయలు, పేల్చినవెలిగారము వీనిచూర్ణమును కలిపి బోడతరము, వావిలి, గుంట గలిజేరు వీనిరసములతో మూడుదినములు మర్దించి యెనిమిదిగుంజముల ప్రమాణము మాత్రలుజేసి పూట కొకమాత్ర చొప్పున అనుపానవిశేషములతో సేవించిన కఫవాతములు నివర్తించును.

## జిహ్వాంగవాతమునకు వాతాంకుశరసము

సూతం పంచపలం ప్రోక్తం పలం స్యాత్తామ్రభస్మకం,
జంబీరాణాం ద్రవైః పిష్టం సూతతుల్యం చ గంధకమ్. 3౧౯
నాగవల్లీరసైః పిష్ట్వా భాండే పిష్టం ప్రకల్పయేత్,
రుద్ధ్వా లఘుపుటే పాచ్యం త్ర్యూషణేన సుమిశ్రితమ్. 3౨౦
జిహ్వాంగకంపవాతార్తో భక్షయేత్తద్విగుంజకం,
వాతాంకుశరసో నామ్నా శంకరేణ ప్రకల్పితః. 3౨౧

తా. శుద్ధిచేసిన పాదరసము ౫ పలములు, తామ్రభస్మము ౧ పలము, శుద్ధగంధకము ౫ పలములు వీనినన్నియు నిమ్మపండ్లరసము, తమలపాకులరసము వీనిచే ప్రత్యేకముగ మర్దించి భాండముయందునిచి చీలమన్నుఇచ్చి లఘుపుటంబిడి సాంగశీతలమునదీసి ఖల్వమునందువైచి మరల మర్దించి శొంఠి, పిప్పలి, మిరియాలు వీనిచూర్ణమును సమముగచేర్చి ౨ గురిగింజలయెత్తువంతున సేవించిన జిహ్వాంగవాతము, కంపవాతము ఇవి హరించును. ఇది శంకరునిచే నిర్మింపబడిన వాతాంకుశరసము.

## స్కంధవాతమునకు వాతముద్గరరసము

శుద్ధసూతం విషం గంధం టంకణంచ మనశ్శిలా,

ధూ_ర్తబీజం సమం ఖల్వే హంసపాదిరసేనచ. ౩౨౩
మర్దితం కజ్జలిం కృత్వా శరావే సంపుటే పచేత్,
స్నుహీక్షీరేణ సంమర్ద్య మత్స్యపిత్తేన భావయేత్. ౩౨౪
గుంజామాత్ర ప్రదానేన స్కంధవాతం వినశ్యతి,
వాతముద్గరనామాయం వాతభుగ్భూషణోదితః. ౩౨౫

తా. పాదరసము, నాభి, గంధకము, పేల్చినవెలిగారము, మణిశిల, ఉమ్మెత్తవిత్తులు వీనినన్నియు శుద్ధిజేసి సమభాగములుగ ఖల్వమునందువైచి హంసపాదిఆకురసముచే మర్దించి ఉంటచేసి శరావమునందునిచి చీలచేసి వాలుకాయంత్రమున ౪ ఝామములువండి సాంగశీతలమునదీసి మరల ఖల్వమునందునిచి జెముడుపాలువైచి మర్దించి పిదప మత్స్య పిత్తముతో భావనజేసి గుంజాప్రమాణము మాత్రలుజేసి అనుపానవిశేషముచే సేవించిన స్కంధవాతము నివర్తించును. ఇది ఫణిభూషణోదితమైన వాతముద్గరరసము.

పాదవాతమునకు స్వచ్ఛందనాయకరసము

మృతసూతం మృతం లోహం గంధకం తాళమాక్షికే,
పథ్యా శృంగీవిషం త్ర్యూషమగ్నిమంథంచ టంకణమ్. ౩౨౬
తుల్యం ఖల్వే దినం మర్ద్యం ముండీనిర్గుండిజద్రవైః,
ద్విగుంజవటికాం ఖాదేత్పాదవాతప్రశాంతయే. ౩౨౭
స్వచ్ఛందనాయకో నామ్నా రసః సర్వానిలాపహః,

తా. రసభస్మము, లోహభస్మము, శుద్ధగంధకము, శుద్ధతాళకము, హేమమాక్షిక భస్మము, కరక్కాయవలుపు, కర్కాటకశృంగి, శుద్ధిజేసిన నాభి, శొంఠి, పిప్పలి, మిరియాలు, కూరనెల్లి, పేల్చినవెలిగారము వీనిని సమభాగములుగ ఖల్వమునందునిచి బోడశరము వావిలి వీనిరసములచే ఒకదినము మర్దించి ౨ గురిగింజలంతప్రమాణము మాత్రలు చేసి అనుపానవిశేషములతో సేవించిన పాదవాతము నివర్తించును. ఇది స్వచ్ఛంద నాయకరసము.

వస్తివాతమునకు స్వచ్ఛందభైరవరసము

శుద్ధసూతం విషం చాభ్రం హింగుళం బలితాళకే. ౩౨౮
తుల్యం తుల్యం ఖల్వమధ్యే క్షీపేన్మర్ద్యం దినత్రయం,
హంసపాదికషాయేణ కుక్కుటీపుటపాచితమ్. ౩౨౯
చూర్ణం కృత్వా తతస్సమ్యఙ్మత్స్యకూర్మవరాహజైః,
పిత్తైర్దినత్రయం భావ్యం మాషమాత్రికనీరతః. ౩౩౦

వస్తివాతం నిహంత్యాశు చాత్యుగ్రం సేవితో రసః,
స్వచ్ఛందభైరవాఖ్యోయం భైరవేణ ప్రకల్పితః. ౩౩౧

తా. రసము, శుద్ధవసనాభి, అభ్రకభస్మము, శుద్ధఇంగిలీకము, శుద్ధిచేసినగంధకము, శుద్ధిచేసినతాళకము వీనిని సమభాగములుగ ఖల్వమునందునిచి హంసపాది ఆకురసముతో 3 దినములు మర్దించి కుక్కుటపుటంబిడి సాంగశీతలమునదీసి ఖల్వమునందువైచి చూర్ణము చేసి చేప, తాబేలు, అడవిపంది వీనిపిత్తములతో ప్రత్యేకముగ నొక్కొక్కదినము భావనచేసి మినపగింజలంత మాత్రలుచేసి అల్లపురసముతో సేవింపుచుండిన మిగుల ఉగ్రమైన వస్తివాతము నివర్తించును. ఇది భైరవనిర్మితమైన స్వచ్ఛందభైరవరసము.

## శృంఖలావాతమునకు త్రిగుణాఖ్యరసము

శుద్ధసూతం విషం గంధం చాభ్రకం చామ్లవేతసైః,
ద్విదినం భావయేత్ఖల్వే హంసపాదిరసైస్తథా. ౩౩౨
కాచకూప్యాం నివేశ్యాథ కుక్కుటీపుటపాచితం,
భావితం మత్స్యపిత్తేన ద్విగుంజం భక్షయేత్సదా. ౩౩౩
అనుపానవిశేషేణ శృంఖలావాతనాశనం,
పథ్యం క్షీరోదనం దేయం నారికేళజలం తృషి. ౩౩౪
త్రిగుణాఖ్యరసో నామ్నా త్రినేత్రముఖచోదితం,

తా. శుద్ధిచేసినరసము, శుద్ధిచేసిననాభి, శుద్ధిచేసినగంధకము, అభ్రకభస్మము వీనిని సమభాగములుగ ఖల్వమునందునిచి అమ్లవేతసము హంసపాదిఆకు వీనిరసములచే రెండుదినములు మర్దించి గాజుకుప్పెయందునిచి కుక్కుటపుటంబిడి సాంగశీతలమునదీసి మరల ఖల్వములో వైచి మత్స్యపిత్తమునభావనజేసి రెండుగురిగింజలంతమాత్రలుచేసి ఒక్కొకమాత్రచొప్పున (వసకషాయమునగాని, లేక ఒబ్బిగోగు చెక్కరసము, మిరియాలు వీనితోగాని) సేవించిన శృంఖలావాతము హరించును. ఇందుకు పథ్యము పాలన్నము టెంకాయనీరు భుజించవలయును. ఇది త్రినేత్రోదితత్రిగుణాఖ్యరసము.

## శుక్లవాతమునకు ఫణిపతిరసము

శుద్ధసూతం సమం గంధం చాభ్రకం లోహభస్మకమ్. ౩౩౫
తామ్రభస్మ సమం మర్ద్యం జంబీరఫలజద్రవైః,
ద్విదినం గుళికాః కృత్వా కాచకూప్యాం వినిక్షిపేత్. ౩౩౬
విలేప్య మృత్తికావస్త్రం వాలుకాయంత్రకే పచేత్,
షడ్యామాంతే సముద్ధృత్య గుంజామాత్రం ప్రదాపయేత్.

అనుపానవిశేషేణ శుక్లవాతం నిహంతి చ,
రసః ఫణిపతిర్నామ రససిద్ధేన నిర్మితః. 337

తా. శుద్ధిచేసినపాదరసము, శుద్ధిచేసినగంధకము, అభ్రకభస్మము, లోహభస్మము, తామ్రభస్మము వీనిని సమభాగములుగ ఖల్వమునందువైచి నిమ్మపండ్లరసముచే రెండు దినములు మర్దించి ఉండలుచేసి గాజుకుప్పెయందునిచి చీలచేసి యెండించి వాలుకా యంత్రమున ఆరుఝాములువండి సాంగశీతలమునదీసి గురిగింజయెత్తు ఔషధమును అనుపానవిశేషముతో (తిటకొవిలవేళ్ల చూర్ణముతోగాని లేక మిరియాలచూర్ణములో నెయ్యి చేర్చిగాని) సేవించిన శుక్లవాతము హరించును. ఇది రససిద్ధనిర్మితఫణిపతి రసము.

## నష్టేంద్రియమునకు వాతాంతకరసము

హేమార్కకాంతలోహాభ్రసూతభస్మచ గంధకం,
వైక్రాంతం విద్రుమం చైవ తారం తాళసమన్వితమ్. 338
సుముహూర్తే ఖల్వమధ్యే చిత్రమూలస్య చ ద్రవైః,
చతుర్యామంచ సంమర్ద్య ఛాయాశుష్కం చ కారయేత్. 340
కుక్కుటీపుటసంపక్వం సాంగశీతలముద్ధరేత్,
ఇదం చ చూర్ణితం శ్లక్ష్ణం తదర్ధం సూతభస్మకమ్. 341
సూతతుల్యం మృతం తాళం సర్వం ఖల్వే విమర్దయేత్,
చిత్రకార్ద్రకనీరేణ నిర్గుండీవారుణీద్రవైః. 342
వాసాజంబీరనీరేణ సప్తవారం పృథక్పృథక్,
గుంజామాత్రప్రయోగేణ కణామధ్వాజ్యసంయుతమ్. 343
సుప్తవాతం వాతశూలం వేదనావాతమేవ చ,
స్నాయువాతం గాత్రభంగం పక్షఘాతం హనుగ్రహమ్. 344
మూర్ఛావాతం చ కంపాఖ్యవాతాశీతిం చ నాశయేత్,
వంధ్యాచ లభతే గర్భం నష్టవీర్యం ప్రశస్యతే. 345
వాతాంతకరసో నామ్నా సర్వరోగనివారకః,
లోకోపకరణార్థాయ హ్యశ్వినీదేవనిర్మితః. 346

తా. సువర్ణభస్మము, తామ్రభస్మము, కాంతభస్మము, లోహభస్మము, అభ్రకభస్మము, రసభస్మము, శుద్ధిజేసినగంధకము, వైక్రాంతభస్మము, ప్రవాళభస్మము, రజితభస్మము, తాళకభస్మము వీనిని సమభాగములుగ సుముహూర్తమున ఖల్వమునందు

వైచి, నాలుగుఝాములు, చిత్రమూలపురసముచే మర్దించి బిళ్ళజేసి నీడనుయెండించి కుక్కుటపుటంబిడి స్వాంగశీతలమునదీసి సూక్ష్మముగ చూర్ణించి చూర్ణమునకుసగము వంగ భస్మము. తాళకభస్మము ప్రత్యేకముగాకలిపి చిత్రమూలము, అల్లము, వావిలి, వాగ, అడ్డసరము, నిమ్మపండ్ల పీనిరసములతో ప్రతిదినిచే ఏడేసిమార్లు మర్దించి గుంజామాత్రము మాత్రలుజేసి చిదప పిప్పలిచూర్ణమునందు తేనెగాని నెయ్యిగానిచేర్చి పూట కొకమాత్ర చొప్పున సేవించిన సుప్తవాతము, వాతశూల, వేదనాయుక్తమగువాతము, స్నాయు వాతము, గాత్రభంగవాతము, పక్షాఘాతవాతము, హనుగ్రహవాతము, మూర్ఛావాతము, కంపవాతము మొదలగు ౮౦ వాతములు, సమస్తరోగములు నశించుటయేగాక గొడ్రాలుగ నుండుస్త్రీ గర్భమును ధరించును. నష్టవీర్యము నగావృద్ధి జెందును. ఇది (అశ్వినీదేవతలచే నిర్మింపబడిన వాతాంతకరసమన బరగును.

## సూతికావాతమునకు బడబానలరసము

శుద్ధసూతం చైకభాగం తామ్రభస్మ చ తత్సమం,
ద్విభాగం గంధకం చైవ త్రిభాగంచ కటుత్రయమ్. ౩౪౭
వహ్నినామా చైకభాగః కోష్ఠం తత్సమభాగకం,
జ్వాలాముఖీరసైస్మర్ద్యం బదరాస్థి ప్రమాణకమ్. ౩౪౮
బడబానలనామాయం సూతికావాతనాశనః,

తా. శుద్ధిచేసినరసము ౧ భాగము, తామ్రభస్మము ౧ భాగము, శుద్ధిచేసినగంధకము ౨ భాగములు, త్రికటుకములు ౩ భాగములు, చిత్రమూలము ౧ భాగము, చెంగల్వకోష్ఠు ౧ భాగము ఇటుల వీనినన్నియు ఖల్వమునందునించి నెమలిచెక్కరసమున ౧ దినము మర్దించి రేగుగింజలంతవటుకములుజేసి (మినుపకట్టు, వెల్లుల్లిరసముతో) పూట కొకమాత్ర చొప్పున సేవించినను) లేక తీటకసిందవేళ్లరసమునగాని లేక ములువెలగపట్ట రసము మిరియాలచూర్ణముతోగాని సేవించిన) ప్రసూతివాతము హరించును.

## సూతికావాతమునకు వాతవిధ్వంసిరసము

రసం గంధకం నాగవంగాచ లోహం
తథా తామ్రజం వ్యోమనిశ్చంద్రకంచ. ౩౪౯
కణాటంకణం చోషణం నాగరం వై
పృథగ్భాగమేకం క్షిపేత్ ఖల్వమధ్యే,
తతో వత్సనాభం చతుష్కార్ధభాగం
దృఢం మర్దయేద్వ్యోషజైశ్చ త్రివారం. ౩౫౦

వరాచిత్రకైర్ద్రార్కకుష్ఠై స్త్రివారం
పృథగ్భావయే త్సింధువారార్ద్రకాద్భిః,
వృషా మోహినీ జంభనీరైః పృథగ్వై
మహాన్ వాతవిధ్వంసకోయం కరేన్ద్రైః. 3౫౧
సమీరేచశూలేతథాశ్లేష్మరోగే గ్రహణ్యాంతథాసన్నిపాతేచ మూకే,
అపస్మారకే మాంద్యకేశీతపిత్తే చకుష్ఠే తథాప్లీహ్ని రోగేచ దద్యాత్.
స్త్రియస్సూతికావాతరోగే తథైవ
ద్విగుంజం ప్రదద్యాద్దిమం సూతరాజమ్,

తా. శుద్ధిచేసినరసము, శుద్ధగంధకము, సీసభస్మము, తగరభస్మము, లోహభస్మము, తామ్రభస్మము, శుద్ధమగు అభ్రకభస్మము, పిప్పళ్ళు, పేల్చినవెలిగారము, మిరియాలు, శొంఠి ఇవి ప్రత్యేకము ౧ భాగము, శుద్ధిజేసిన వసనాభి ౮౹౹ భాగము వీనినన్నిటిని ఖల్వమునందునిచి శొంఠి, పిప్పలి, మిరియాలు వీనికషాయము త్రిఫలకషాయము, చిత్రమూలపురసము, గుంటగలగరాకురసము, చెంగల్వకోష్ఠుకషాయము వీనితో ప్రత్యేకము మూడేసిమార్లు వావిలిఆకు, అల్లము, అడ్డసరము, గంజాయిఆకు, వేపాకు వీనిరసములతో ప్రత్యేకముగ నొక్కొకసారి మర్దించి గుంజాప్రమాణము మాత్రలుజేసి పూటకు ౨ మాత్రలుచొప్పున అనుపానవిశేషములతో సేవింపుచుండిన వాతరోగము, శూలశ్లేష్మరోగము, గ్రహణి, సన్నిపాతము, మూకవాతము, అపస్మారము, అగ్నిమాంద్యము, శీతపిత్తము, కుష్ఠువు, ప్లీహోదరము (ఇవి హరించును, మరియు సక్కపీటాకురసముతో పిప్పలిచూర్ణముగలిపి సేవించిన) ప్రసూతివాతములు హరించును. ఇదియ వాతధ్వంసకరసమనంబడును.

## కటివాతమునకు, వాతకేసరిరసము

హింగుళం వత్సనాభం చ చక్రాంగిం త్రికటుం వచామ్. 3౫3
చిత్రమూలకషాయేణ సమభాగం విమర్దయేత్,
డోలాయంత్రే పచేద్యామం గుంజామాత్రం ప్రయోజయేత్.
వాతకేసరినామాయం కటివాతం నిహంతిచ,

తా. శుద్ధిచేసినఇంగిలీకము, శుద్ధిజేసినవసనాభి, కటుకరోహిణి, త్రికటుకములు, వస వీనిని సమభాగములుగ ఖల్వమునందునిచి చిత్రమూలపుకషాయముచే మర్దించి ముద్దచేసి ఆకాషాయమందే డోలాయంత్రమున ఒకయామమువండి గురిగింజెత్తు సేవించిన కటివాతము హరించును. ఇది వాతకేసరిరసము.

### ఊరుస్తంభవాతమునకు వాతగజాంకుశరసము

అష్టభాగా రసస్యాపి విషతిందో స్తథైవచ. ౩౫౫
గంధకస్య త్రిభాగంచ త్రికటుత్రిఫలే తథా,
మర్దయేజ్జంభనీరేణ గుంజామాత్రం ప్రదాపయేత్. ౩౫౬
అశీతిం వాతజాన్ రోగానూరుస్తంభం విశేషతః,
అనుపానవిశేషేణ హన్యాద్వాతగజాంకుశః. ౩౫౭

తా. శుద్ధిజేసిన పాదరసము ౮ భాగములు, ౩ దినములు కలియందు నానబెట్టిన ముష్టివిత్తులు ౮ భాగములు, శుద్ధిజేసినగంధకము ౩ భాగములు, త్రికటుకములు ౩ భాగములు, త్రిఫలములు ౩ భాగములు వీనిని ఖల్వమునందునిచి, నిమ్మపండ్లరసముతో మర్దించి గురిగింజలంతప్రమాణము మాత్రలుచేసి పూటకు ౩ మాత్రలుచొప్పున నెయ్యి మిరియాల చూర్ణము ఈ అనుపానములతో సేవించిన ఊరుస్తంభవాతము నివర్తించుటయేగాక అశీతివాతములు సగా నివర్తించును.

### కంపవాతమునకు విజయభైరవరసము

మృతం సూతం మృతం తామ్రం మర్ద్యం గోకంటకద్రవైః,
ఏకవింశతివారం చ శోష్యం పేష్యం పునఃపునః. ౩౫౮
చణమాత్రవటీం కుర్యాత్కంపవాతం వినాశయేత్,
అనుపానవిశేషేణ దత్తో విజయభైరవః. ౩౫౯

తా. రసభస్మము, తామ్రభస్మము వీనిని సమభాగములుగ ఖల్వమునందునిచి పల్లేరు వేళ్లరసముతో నూరి యెండించి యిటుల ౨౧ దినములుజేసి శెనగగింజలంత మాత్రలుజేసి నీడనుయెండించి (దుంపరాష్ట్రతో గాని లేక నెయ్యి మిరియాలచూర్ణముతో గాని ౬ మాసములు అనుపానవిశేషముతో సేవించిన కంపవాతము హరించును.

### శీతవాతమునకు, అగ్నికుమారరసము

సూతభస్మైకభాగం చ శుల్బభస్మ తథైవ చ,
విషంచ తత్సమం గ్రాహ్యం గంధకం ద్విగుణీకృతమ్. ౩౬౦
త్రికటుత్రిఫలా చైవ సర్వమేకత్ర మర్దయేత్,
నిర్గుండీ భావనీవహ్ని వ్యాఘ్రీశ్రీవారకం తథా. ౩౬౧
కర్కోటీకాకమాచీభ్యామంద్రవారుణికా తథా,
ఏతేషాం స్వరసైర్వారాన్ భావయేదేకవింశతి. ౩౬౨

రసో హ్యగ్నికుమారాఖ్యః ప్రత్యక్షపరమేశ్వరః,
సన్నిపాతే త్రిదోషేచ శీతాంగే వాతబంధనే. ౩౬౩
అనుపానవిశేషేణ దద్యాదేనం రసోత్తమం,
యమాలయం ప్రతిష్ఠాసో ర్మూర్ధ్నిసూచ్యా నివేశితః. ౩౬౪
సన్నిపాతగదార్తస్య సన్నిపాతం నిహంత్యసౌ,

తా. రసభస్మము, తామ్రభస్మము, శుద్ధిచేసిన వసనాభి ఇవి ప్రత్యేకము ౧ భాగము, శుద్ధిజేసినగంధకము ౨ భాగములు, త్రికటుకములు ౧ భాగము, త్రిఫలములు ౧ భాగము వీనినన్నియు ఖల్వమునందునిచి వావిలాకు, నక్కతోకపొన్నవేళ్లు, చిత్రమూలము, చేతిములకవేళ్లు, దూసరితీగె, గొడ్డుకాకర, నల్లకాచి, పాపరవేళ్లు వీనిరసములతో ౨౧ మారులు భావనజేసి మినుపగింజలంత మాత్రలుజేసి అల్లపురసముతో సేవించిన సన్నిపాతము, శీతంగవాతము, వాతపట్లు ఇవి హరించును. మరియు, సన్నిపాతశీతజ్వరమువలన యమాలయమున కేగుటకు సిద్ధముగనుండువానియొక్క నడినెత్తియందు వెంట్రుకలంటీసి ఈఅగ్నికుమారమునందు సూచ్యగ్రప్రమాణము ఉనిచి రక్తముతోగలియువరకు వ్రేలితో బాగుగ మర్దించిన వాడు జీవించును.* (ఈఅగ్నికుమారరసము ప్రత్యక్షపరమేశ్వరుడుగా జెప్పంబడియెను.

### ముఖవాతమునకు చతుర్ముఖరసము

మృతసూతాభ్రకే తుత్థం రాజావర్తం శిలాజతు, ౩౬౫
గుగ్గులుశ్చ శిలాచైవ సమాంశం మధుమర్దితం,
భక్షయేన్మాషమేకం తు ముఖవాతప్రశాంతయే. ౩౬౬
రసశ్చతుర్ముఖాఖ్యోఽయం ముఖవాతవినాశనః,

తా. రసభస్మము, అభ్రకభస్మము, శుద్ధిచేసినమైలతుత్థము, కలుపురాయి, శుద్ధిచేసిన శిలాజిత్తు, శుద్ధిచేసినగుగ్గిలము, శుద్ధిచేసినమణిశిల వీనిని సమభాగములుగ తేనెతో మర్దించి మినపగింజలంతమాత్రలుచేసి సేవించిన ముఖవాతము శమించును. ఇది చతుర్ముఖరసము.

### అశీతివాతములకు కాలాగ్నిరుద్రరసము

శుద్ధసూతం విషం గంధమజామోదం ఫలత్రయమ్. ౩౬౭
సర్జక్షారం యవక్షారం వహ్నిః సైంధవజీరకే,
సౌవర్చలం విడంగాని టంకణం చ కటుత్రయమ్. ౩౬౮

---

* ఈగుణము అర్థవాదమాత్రకై యున్నది. ఇట్టిరక్తప్రవేశనీయద్రవ్యము లిందు కనబడవు.

విషతిందుస్సర్వసమో జంబీరై ర్మర్దయేద్దినం,
మరిచాభా తు వటికా హ్యగ్నిమాంద్యం ప్రణాశయేత్. 318
అశీతిం వాతజాన్ రోగాన్ గుల్మంచ గ్రహణీగదాన్,
రసః కాలాగ్నిరుద్రోయం పూజ్యపాదేన నిర్మితః. 320

తా. శుద్ధరసము, శుద్ధవసనాభి, శుద్ధగంధకము, అజామోదము, త్రిఫలములు, సజ్జక్షారము, యవక్షారము, చిత్రమూలము, సైంధవలవణము, జీలకఱ్ఱ, సౌవర్చలవణము, వాయువిళంగములు, పేల్చినవెలిగారము, త్రికటుకములు వీనినన్నియు సమభాగములుగ చేర్చి చూర్ణముజేసి ఇందుకు సమముగ శుద్ధిచేసిన విషముష్టిగింజలచూర్ణముకుజేర్చి ఖల్వము నందు వైచి నిమ్మపండ్లరసముచే ౧ దినము మర్దించి మిరపగింజప్రమాణము మాత్రలుజేసి నెయ్యి మిరియాలచూర్ణము ఈఅనుపానముతో సేవించిన అగ్నిమాంద్యము, ముప్పగు ౮౦ వాతములు గుల్మము గ్రహణి ఇవి నశించును.

## విలోమవాతమునకు వాతసమ్మోహనరసము

శుద్ధసూతం విషం చాభ్రం వ్యోషం గంధకటంకణే,
సైంధవం ధూర్తబీజం చ తుల్యంతుల్యం విచూర్ణయేత్. 321
త్రిదినం మర్దయేత్తల్వే కారవల్లీరసేన చ,
వజ్రమూషాంతరే క్షిప్త్వా కాచకూప్యామథాపి తు. 322
వాలుకాయంత్రకే పక్త్వా ద్వియామాంతే సముద్ధరేత్,
ఏతత్సర్వం సమాదాయ మత్స్యపిత్తేన భావయేత్. 323
మాషమాత్రం నిషేవేత హ్యనులోమం నిహంతి చ,
వాతసమ్మోహనో నామ్నా రసోఽత్రిసుతనిర్మితః. 324

తా. శుద్ధిచేసిన రసము, శుద్ధిచేసిన నాభి, అభ్రకభస్మము, శొంఠి, పిప్పలి, మిరియాలు, శుద్ధిచేసినగంధకము, పేల్చినవెలిగారము, సైంధవలవణము, శుద్ధిచేసిన ఉమ్మెత్త విత్తులు వీనినన్నియు సమభాగములుగ ఖల్వమునందునిచి కాకరాకురసముచే 3 దినములు మర్దించి వజ్రమూషయందుగాని లేక గాజుకుప్పెయందుగాని వైచి వాలుకాయంత్రమున 2 యామములు వండి స్వాంగశీతలమునదీసి ఖల్వమునందునిచి చేపపిత్తముతో భావనజేసి మినపగింజలంతమాత్రలుచేసి పూట కొకమాత్ర చొప్పున (తీటకసిందవేళ్లరసములోగాని, వావిలిఆకురసములోగానిచేర్చి) సేవించిన, అనులోమవాతము నివర్తించును. ఆత్రేయనిర్మిత మైన వాతసమ్మోహనరసము.

### విలోమవాతమునకు సింహనాదరసము

శుద్ధసూతం విషం గంధం సమం కర్పరికాశిలా,
దంతిబీజం సమం ఖల్వే మర్దయేద్దినపద్వయమ్. ౩౭౫
కారవల్లీరసైస్సమ్యక్సప్తయామే చ యోజయేత్,
ఉద్ధృత్య చూర్ణయేత్ఖల్వే చానుపానవిశేషతః. ౩౭౬
గుంజామాత్రం ప్రదాతవ్యం విలోమానిలనాశనం,
సింహనాదరసో నామ నిత్యనాథేన నిర్మితః. ౩౭౭

తా. పాదరసము, వసనాభి, గంధకము, మణిశిల, కపురి వీనినన్నియు శుద్ధిజేసి సమభాగములుగ గ్రహించి వీనికి సమముగ నేపాలవిత్తులచూర్ణమును చేర్చి ఖల్వమునం దునిచి, కాకరాకుపసురుచే ౨ దినములు మర్దించి పిదప ౭ యామములు వాలుకాయంత్రమున వండి స్వాంగశీతలమున దీసి చూర్ణించి అనుపానవిశేషముతో గుంజామాత్రము (వావిలాకురసముతోగాని, తీటగసింధరసముతోగాని) సేవించిన విలోమవాతము హరించును. ఇది నిత్యనాథనిర్మితసింహనాదరసము.

### పక్షఘాతవాతమునకు, కాలకంఠరసము

శుద్ధసూతం విషం గంధం మరిచం టంకణం కణా,
ధూర్తబీజం వరాచైవ సమభాగం చ ఖల్వకే. ౩౭౮
తిందుకో బృహతీఘల్గుస్సోమవల్లీకపిత్థకః,
ఆర్ద్రకం భృంగరాజేషాం ద్రవైర్భావ్యం దినత్రయమ్ ౩౭౯
కాచకూప్యాం వినిక్షిప్య వాలుకాయంత్రకే పచేత్,
యామద్వయం చ మందాగ్నౌ స్వాంగశీతలముద్ధరేత్. ౩౮౦
వారాహచ్ఛాగపిత్తైశ్చ భావయేచ్చ దినద్వయం,
గుంజామాత్రం ప్రదత్తస్తు పక్షఘాతం వినాశయేత్. ౩౮౧
త్రికటు త్రిఫలాక్వాథమనుపానం పిబేత్సదా,
కాలకంఠరసో నామ కాలకంఠేన కల్పితః. ౩౮౨

తా. శుద్ధిచేసినరసము, శుద్ధిచేసినవసనాభి, శుద్ధిచేసినగంధకము, మిరియాలు, పేల్చినవెలిగారము, పిప్పళ్లు, శుద్ధిచేసిన ఉమ్మెత్తవిత్తులు, త్రిఫలములు వీనిని సమభాగములుగ చూర్ణించి ఖల్వమునందు వైచి నల్లతుమికి, పెద్దములక, బ్రహ్మమేడి, కావంచివిత్తులు, వెలగ, అల్లము, గుంటగలగర వీనిరసములతో మూడేసి దినములు మర్దించి గాజుకుప్పెయం దునిచి చీలజేసి యెండించి వాలుకాయంత్రమున ౨ యామములు

మందాగ్నితో వండి సాంగశీతలమునదిసి ఖల్వమునందునిచి అడవిపంది, మేక పిత్తి చేప్ప లలో ౨ దినములు భావనజేసి గుంజామాత్రము మాత్రలుజేసి ప్రాతః కాకమాచి చాప్పున, త్రికటుకములు, త్రిఫలములు వీనికషాయముతో సేవించిన పక్షాఘాతవాతము నశించును. ఇది కాలకంఠనిర్మితమైన కాలకంఠరసము.

ఆతపవాతమునకు వాతశార్దూలరసము

విషం సూతాభ్రకే గంధం వచా హింగుళసైంధవే,
లవంగం పిప్పలీమూలం తుల్యం తుల్యం విమర్దయేత్. ४०३

దినం హంసపదీద్రావైః కుక్కుటీపుటపాచితం,
చూర్ణీకృతం తతో దేయమనుపానవిశేషతః. ४०४

ఆతపానిలనిష్కృత్తిస్తమసూర్యోదయే యథా,
వాతశార్దూలనామాయం వాతరోగవినాశనః. ४०५

తా. శుద్ధిచేసిననాభి, శుద్ధిచేసినరసము, అభ్రకభస్మము, శుద్ధిచేసినగంధకము, అతి వస, శుద్ధిచేసిన ఇంగిలీకము, సైంధవలవణము, మోడి వీనిని సమభాగములుగ ఖల్వము నందు వైచి హంసపాదిఆకురసముచే ౧ దినము మర్దించి కుక్కుటపుటంబిడి సాంగశీత మునదిసి చూర్ణించి గుంజయెత్తు (నెయ్యి, మిరియాలచూర్ణముతో) సేవించినసూర్యుడు ఉదయించుటచే అంధకారము ఎటుల తొలుగునో అటుల, ఆతపవాతము నశించును. ఇది వాతహారమగు వాతశార్దూలరసము.

అగ్నివాతమునకు వీరభద్రరసము

మృతం సూతం మృతం తామ్రం మర్దయేత్కంటకీద్రవైః,
ఏకవింశతివారం వై శోష్యం పేష్యం పునఃపునః. ४०६

చణమాత్రాం వటీం ఖాదే దగ్నివాతప్రశాంతయే,
వీరభద్రరసో నామ వీరభద్రేణ భాషితః. ४०७

స్వర్ణక్షీరీవిషావహ్నీ [illegible] వారిణా పేషయేత్సమమ్,
ఈషన్మాత్రే ఘృతే పాచ్యం లేపాద్వాతో వినశ్యతి. ४०८

తా. రసభస్మము తామ్రభస్మము, వీనిని ఖల్వమునం దునిచి పల్లేరువేళ్లకషాయ ముచే ౨౧ మార్లు నూరి యెండించి మాత్రలుజేసి సేవించుటయేగాక బలురక్కసి (పిచ్చికుసుమ), అతివస, చిత్రమూలము వీనిని సమభాగములుగ ఖల్వమునందునిచి ఉదక ముచే నూరి అందు కొంచెము ఘృతమును కలిపి వండి శరీరమునకు లేపనముజేసిన అగ్ని [illegible] శించును.

## సుప్తవాతమునకు కనకసుందరరసము

శుద్ధంచ పారదం శుల్బం గంధకం టంకణం కణా,
కాకజంఘాకషాయేణ దినమేకం తు మర్దయేత్. ౭౮౯
డోలాయంత్రే పచేద్యామం సద్యశ్శీతాగ్నినా తతః,
ఆర్ద్రకస్యానుపానేన మాషమాత్రం పిబేదను. ౭౯౦
సుప్తవాతం నిహంత్యాశు సుందరః కనకాదికః,

తా. శుద్ధిచేసినరసము, తామ్రభస్మము, శుద్ధిచేసినగంధకము, పేల్చినవెలిగారము, పిప్పళ్లు వీనిని సమభాగములుగ ఖల్వమునందునిచి వెలుమసంధివేళ్లకషాయముతో ౧ దినము మర్దించి ఘుటికలు జేసి ఆకషాయమునందే డోలాయంత్రమునందు ౧ యామము గాఢాగ్నిచే వండి మాషమాత్రము అల్లపురసముతో సేవించిన సుప్తవాతము హరించును. ఇది కనకసుందరరసము.

## రక్తవాతమునకు రక్తవాతాంతకరసము

శుద్ధసూతం విషం చాభ్రం విషం త్రికటుకం సమమ్. ౭౯౧
చిత్రమూలకషాయేణ దినం మర్ద్యం చ వాసయా,
అర్కమూలకషాయేణ దినం జంబీరనీరకైః. ౭౯౨
డోలాయన్త్రే పచేద్యామం మాషమాత్రం చ భక్షయేత్,
రక్తవాతం నిహంత్యాశు రక్తవాతాంతకో రసః. ౭౯౩

తా. శుద్ధిచేసినరసము, శుద్ధిచేసినసాభి, అభ్రకభస్మము, అతివస, త్రికటుకములు వీనిని సమభాగములుగ ఖల్వమునందునిచి చిత్రమూలకషాయము, అడ్డసరపాకురసము, జిల్లేడువేళ్లకషాయము, నిమ్మపండ్లపులుసు వీనిచే నొక్కొకదివసము మర్దించి ఘుటికజేసి (వెనుకకషాయములలో నొకదానియందు) డోలాయంత్రమునందు, ఒకయామము పచన జేసి మినుపగింజలంతమాత్రలుజేసి పూటకొకమాత్రచొప్పున, (సీయగొలిమిడికషాయముతో) సేవించిన రక్తవాతమును, (నెయ్యి, మిరియాలచూర్ణముతో సేవించిన క్షీణవాతమును) నశింపజేయును. ఇది రక్తవాతాంతకరసము.

## ఖంజావాతమునకు వాతవజ్రరసము

అభ్రకం గంధకం సూతం విషం వ్యోషంచ సైంధవం,
హింగుళంచ విడంగంచ పిప్పలీ మూలచిత్రకే. ౭౯౪
మర్ద్యం హంసపదీద్రావైః కుక్కుటీపుటపాచితం,
చూర్ణం కృత్వా తతో దేయం హ్యనుపానవిశేషతః. ౭౯౫

మాషమాత్రంచ సేవేత ఖంజావాతం వినాశయేత్,
వాతవజ్ర రసోనామ పార్వతీపతినిర్మితః. ౪౯౬

తా. అభ్రకభస్మము, శుద్ధిచేసినగంధకము, శుద్ధిచేసినరసము, శుద్ధిచేసినవసనాభి, శొంఠి, పిప్పలి, మిరియాలు, సైంధవలవణము, శుద్ధిచేసిన యింగిలీకము, వాయువిడంగములు, మోడి, చిత్రమూలము వీనినన్నియు సమభాగములుగ ఖల్వమునందునిచి హంసపాదిరసముచే ఒకదినము మర్దించి కుక్కుటపుటంబిడి సాంగశీతలమునదీసి చూర్ణించి మాషప్రమాణము (నెయ్యి, మిరియాలచూర్ణము వీనితో సేవించినను లేక దుంపరాష్ట్న చూర్ణముతో) సేవించిన ఖంజావాతము నివర్తించును. (మరియు కళాయవాతమునకు దీనినే సేవింపవలయును.) ఇది పార్వతీపతి నిర్మితమైన వాతవజ్రరసము.

స్త్యానవాతమునకు వాతోన్మూలనరసము

శుద్ధసూతం విషం గంధం ధూర్తబీజం త్రిభిస్సమం,
పంచకోలకషాయేణ మర్దయేద్దివసద్వయమ్. ౪౯౭
మూషాయాం భూధరే పాచ్యం సాంగశీతం విచూర్ణయేత్,
మత్స్యపిత్తే భావయేచ్చ మర్దయేద్దివసద్వయమ్. ౪౯౮
పంచకోలకషాయేణ గుంజామాత్రం ప్రదాపయేత్,
స్త్యానవాతం హరేచ్ఛీఘ్రం వాతోన్మూలనకో రసః. ౪౯౯

తా. పాదరసము, నాభి, గంధకము వీనిని శుద్ధిచేసి వీనికి సమము శుద్ధిచేసిన ఉమ్మెత్తవిత్తులచూర్ణముచేర్చి ఖల్వమునందు వైచి పంచకోలములకషాయముచే రెండు దినములు మర్దించి మూషయందునిచి మూతవైచి చీలజేసి యెండించి భూధరయంత్రమునందు పుటంబిడి సాంగశీతలమునదీసి చూర్ణించి చేపచేదుతో రెండుదినములు భావనజేసి గుంజామాత్రము మాత్రలుజేసి పంచకోలకషాయముతో సేవించిన స్త్యానవాతము హరించు(టయేగాక సర్వవాతములు సగా శీఘ్రముగ నివర్తించును.) ఇది వాతోన్మూలనరసము.

గుల్మవాతమునకు ప్రాణవల్లభరసము

రసం విషం విషాచాభ్రం గంధకం చ మనశ్శిలా,
మర్దితం పర్పటద్రావైర్వజ్రమూషాంతరే క్షిపేత్. ౫౦౦
భూధరే పుటపాకాంతే సాంగశీతలముద్ధరేత్,
ఖల్వమధ్యే వినిక్షిప్య మత్స్యాజశిఖిపిత్తకైః. ౫౦౧
భావితం యామమాత్రం తు గుంజామాత్రం ప్రదాపయేత్,
గుల్మవాతం నిహంత్యాశు ప్రాణవల్లభకో రసః. ౫౦౨

తా. శుద్ధిచేసినరసము, వత్సనాభి, అతివస, అభ్రకభస్మము, గంధకము, మణిశిల వీనన్నియు సమభాగములుగ గ్రహించి ఖల్వమునందు వైచి పర్పాటకకషాయముతో ఏడుదినములు మర్దించి వజ్రమూషయందునిచి భూధరపుటంబిడి సాంగశీతలమునదీసి చేప, మేక, నెమలి వీనిపిత్తములతో ఒకయామము మర్దించి గురిగింజలంతేసిమాత్రలు జేసి అల్లపుస్వరసముతో సేవించిన గుల్భవాతము హరించు(టయేగాక సర్వవాతములు సగా నివర్తించును). ఇది ప్రాణవల్లభరసము.

### జంఘావాతమునకు లక్ష్మీవిలాసరసము

శుద్ధసూతఙ్గ విషం గన్ధం నేపాళం దరదం సమం,
చిత్రమూలకషాయేణ డోలాయం త్రి దినం పచేత్. ౫౦౩
మత్స్యపిత్తేన సంప్లావ్య ద్వియామం చ విమర్దయేత్,
స్నుహిక్షీరే దినం మర్ద్యం ద్విగుంజం భక్షయేత్సదా. ౫౦౪
జంఘావాతం నిహంత్యాశు హ్యనుపానవిశేషతః,
లక్ష్మీవిలాసనామాయం రసః పరమదుర్లభః. ౫౦౫

తా. రసము, నాభి, గంధకము, నేపాళములు, ఇంగిలీకము వీనిని సమభాగములుగ శుద్ధిజేసి ఖల్వమునందు వైచి చిత్రమూలకషాయముతో ౧ దినము మర్దించి డోలాయంత్రమునందు ౧ దినము పచనజేసి సాంగశీతలమునదీసి చేపచేదుచే ౨ యామములు జెముడుపాలతో ఒకదినము మర్దించి ౨ గురిగింజలంతమాత్రలుజేసి (౬ నెలలు బోడతరపాకురసములో మిరియాలచూర్ణమువైచి) అనుపానవిశేషముతో సేవించిన జంఘావాతము నివర్తించును. ఇది లక్ష్మీవిలాసరసము.

### ధనుర్వాతాదులకు విష్ణుపరాక్రమరసము

శుద్ధపారదగంధౌ చ టంకణంచ విషం సమం,
త్రిక్షారం సైంధవం తుల్యం సర్వం దుత్తూరజైర్ద్రవైః. ౫౦౬
మర్దితం గోళకీకృత్య కుక్కుటీ పుటపాచితం,
ఖల్వమధ్యే వినిక్షిప్య మత్స్యవారాహపిత్తకైః. ౫౦౭
భావితం మాషమాత్రంచ దేయం శీతోదకం త్వను,
సన్నిపాతే జ్వరే శ్వాసే దోషే విషమశీతకే. ౫౦౮
అపస్మారే ధనుర్వాతే కంపవాతే సమూర్ఛకే,
తత్క్షణేన నిహంత్యాశు స్వేచ్ఛాపథ్యం ప్రదాపయేత్. ౫౦౯

మనుష్యాణాం హితార్థాయ సర్వరోగభయాపహః,
విష్ణునా కథితః పూర్వం రసో విష్ణుపరాక్రమః. ॥౧౦

తా. శుద్ధిచేసిన రసము, శుద్ధిచేసిన గంధకము, పేల్చినవెలిగారము, శుద్ధిచేసిన వత్సనాభి, సర్జక్షారము, యవక్షారము, టంకణక్షారము, సైంధవలవణము వీనిని సమభాగములుగ ఖల్వమునందువైచి ఉమ్మెత్తాకురసముచే మర్దించి ఘుటికజేసి కుక్కుటపుటమిడి స్వాంగశీతలమునదీసి మరల చూర్ణించి చేప, అడవిపంది వీనిపిత్తములచే భావనజేసి మినపగింజలంత మాత్రలుజేసి పూటకొకమాత్ర చొప్పున శీతోదకముతో గాని లేక రేలవేరు గంధముచేగాని లేక శ్రీగంధముతోగాని సేవించిన సన్నిపాతము, జ్వరము, శ్వాస, విషమశీతదోషములు, అపస్మారము, ధనుర్వాతము, కంపవాతము, మూర్ఛావాతము ఇవియన్నియు హరించును. దీనికి యిచ్ఛాపథ్యం బిడవలెను. మానవులకు హితము కలుగుటకై విష్ణుపరాక్రమమనురసము పూర్వము విష్ణువుచే నిర్మింపంబడియెను.

### దండవాతమునకు విజయభైరవరసము

శుద్ధసూతం విషం గంధం మరిచం నాగరం సమం,
త్రిక్షారం పంచలవణం పేషయేదార్ద్రికద్రవైః. ॥౧౧
కాచకూప్యంతరే క్షిప్త్వా శనైర్మృద్వగ్నినా పచేత్,
స్వాంగశీతం సముద్ధృత్య దశమాంశం విషం క్షిపేత్. ॥౧౨
సూక్ష్మచూర్ణీకృతం ఖల్వే గుంజామాత్రం ప్రదాపయేత్,
ఆర్ద్రికద్రవసంయుక్తం దండవాతం వినాశయేత్. ॥౧౩
బ్రహ్మణా నిర్మితః పూర్వం రసో విజయభైరవః,

తా. శుద్ధిచేసినరసము, శుద్ధిచేసిననాభి, శుద్ధిచేసినగంధకము, మిరియాలు, శొంఠి, సజ్జక్షారము, యవక్షారము, టంకణక్షారము, సైంధవలవణము, సౌవర్చలవణము, బిడాలవణము, కాచలవణము, సముద్రలవణము వీనిని సమభాగములుగ ఖల్వమునందునిచి అల్లపురసముతో నొకదినము మర్దించి గాజుకుప్పెయందునిచి చీలచేసి యెండించి మూడుయామములు మృద్వగ్నిలో పచనజేసి స్వాంగశీతలమునదీసి దానికి పదింట నొక భాగము శుద్ధిచేసిన నాభిచేర్చి బాగుగ నూరి గుంజాప్రమాణము అల్లపుస్వరసముతో సేవించిన దండవాతము నివర్తించును. ఇది బ్రహ్మనిర్మితమైన విజయభైరవరసము.

### మందవాతమునకు కాలకంటకరసము

శుద్ధసూతం మృతం గంధం చాభ్రకం తీక్ష్ణతామ్రకే. ॥౧౪
హింసపాదీ రసైర్మర్ద్యం కాచకూప్యాం నివేశయేత్,

వాలుకాయంత్రకే పాచ్యం షడ్యామాంతే సముద్ధరేత్. ॥౧౫॥
మాషమాత్రప్రయోగేణ మందవాతో వినశ్యతి,
కాలకంటకనామాయం రసః పరమశోభనః. ॥౧౬॥

తా. శుద్ధిచేసినరసము, శుద్ధిచేసినగంధకము, అభ్రకభస్మము, లోహభస్మము, తామ్రభస్మము వీనినన్నియు సమభాగములుగ ఖల్వమునందు వైచి హంసపాదిఆకురసముచే నొకదినము మర్దించి గాజుకుప్పెయందునిచి చీలజేసి వాలుకాయంత్రమున ఆరు యామములువండి స్వాంగశీతలమునదీసి మినపగింజలంత (మినుపకట్టు, వెల్లుల్లిరసము వీనితో) సేవించిన మందవాతము నశించును. ఇది శ్రేష్ఠమగుకాలకంటకరసము.

### కోష్ఠవాతమునకు స్వచ్ఛందబైరవరసము

శుద్ధసూతం విషం గంధం నేపాళం విషచిత్రకే,
అర్క మూలకషాయేణ మర్దయేద్యామమాత్రకమ్. ॥౧౭॥
డోలాయంత్రే పచేద్యామం గుంజామాత్రం ప్రదాపయేత్,
కోష్ఠవాతవినాశస్స్యాద్రసాత్స్వచ్ఛందభైరవాత్. ॥౧౮॥

తా. శుద్ధిచేసిన రసము, శుద్ధిచేసిననాభి, శుద్ధిచేసిననేపాళములు, అతివస, చిత్రమూలము వీనినన్నియు సమభాగములుగజేర్చి ఖల్వమునందువైచి జిల్లేడువేళ్ళకషాయముతో ఒకయామము మర్దించి డోలాయంత్రమునం దొకయామమువండి గుంజాప్రమాణముసేవించిన కోష్ఠగతవాతము నివర్తించుటయేగాక సర్వవాతములు సగా నశించును. ఇది స్వచ్ఛందబైరవరసము.

### గుల్మవాతమునకు త్రివిక్రమరసము

శుద్ధసూతామృతే తామ్రం శిలాతాళంచ గంధకం,
కుష్ఠం మహాబలా పథ్యా శిఖితుత్థం విదారికా. ॥౧౯॥
ఏరండతైలం సంయోజ్య దినమేకం తు మర్దయేత్,
పునర్నవాద్రవేణైవ హ్యనుపానేన వై తథా. ॥౨౦॥
గుంజామాత్రాం వటీం ఖాదే గుల్మవాతనిబర్హణాం,
త్రివిక్రమరసో నామ త్రివిక్రమకృపోదితః. ॥౨౧॥

తా. శుద్ధిచేసినరసము, శుద్ధిచేసిననాభి, తామ్రభస్మము, శుద్ధిచేసిన మణిశిల, శుద్ధిచేసినతాళకము, శుద్ధిచేసినగంధకము, చెంగల్వకోష్ఠు, ముత్తవపులగవేరు, కరక్కాయలు, శుద్ధిచేసినమయిలతుత్థము, నేలగుమ్ముడుగడ్డ వీనినన్నియు సమభాగములుగ ఖల్వమునం దునిచి ఆముదమువైచి. ఒకదినము మర్దించి గురిగింజలంతమాత్రలుజేసి పూట కొకమాత్ర

చొప్పున గలిజేరురసముతో సేవించిన గుల్మవాతము హరించును. ఇది త్రివిక్రమకృపా లబ్ధమైన త్రివిక్రమరసము.

### దధివాతారిరసము

రసగంధకనేపాళం సమం ఖల్వే విమర్దయేత్,
చిత్రమూలకషాయేణ దోలాయంత్రేణ పాచయేత్. ॥౨౨
గుంజామాత్రం హాయయేత్తు దధివాతారికం రసం,

తా. రసము, గంధకము, నేపాళములు వీనినన్నియు శుద్ధిచేసి సమభాగములుగ ఖల్వమునందువైచి చిత్రమూలకషాయముచే నొకదినము మర్దించి దోలాయంత్రమునవండి గురిగింజయెత్తుసేవించిన దధివాతము నివర్తించును. ఇది దధివాతారిరసము.

### ఊర్ధ్వవాతమునకు వాతారిరసము

క్రమోత్తరగుణం శుద్ధం రసం గంధం ఫలత్రయమ్. ॥౨౩
చిత్రకం గుగ్గులుం మర్దయిత్వైరండకతైలకైః,
పున్నాగం బృహతీయుగ్మం దేవదారుసుచూర్ణకమ్. ॥౨౪
ఏతత్పూర్వౌషధసమం మర్దయేద్యామమాత్రకం,
కర్షం ఖాదేత్పిబేత్క్వాథం నాగరైరండమూలజమ్. ॥౨౫
అభ్యజ్యైరండతైలేన పృష్ఠే స్వేదం చ కారయేత్,
విరేచనం భవేత్తేన స్నిగ్ధముష్ణంచ భోజయేత్. ॥౨౬
రసో వాతారినామాయమూర్ధ్వ వాతం చ నాశయేత్,

తా. శుద్ధిచేసినరసము ౧ భాగము, శుద్ధగంధకము ౨ భాగములు, కరక్కాయ 3 భాగములు, తానికాయ ౪ భాగములు, ఉసిరికపప్పు ౫ భాగములు, చిత్రమూలము ౬ భాగములు, శుద్ధిజేసిన గుగ్గిలము ౭ భాగములు వీనినన్నియు ఖల్వమునందునిచి ఆముదముబోసి మర్దించి పిదప దానికి సమముగ సురపొన్నపూలు, ములకవేరు, వాకుడు వేరు, దేవదారు వీనిచూర్ణమును కలిపి ౧ యామము మర్దించి కర్షప్రమాణములుగ వటుకములుజేసి పూటకొకమాత్రచొప్పున శొంఠి ఆముదపువేళ్లకషాయమునందు సేవించి ఆముదముతో వెన్నున అభ్యంజనముచేసి స్వేదస్రావమగునటుల జేయించిన విరేచనమగును. ఊర్ధ్వవాతము నివర్తించును. స్నిగ్ధోష్ణమైన భోజనమిడవలెను. ఇది వాతారిరసము.

### శుంఠీచూర్ణము

మృదుశుంఠీకృతం చూర్ణం పలసప్తమితం బుధైః. ॥౨౭

తత్సమం గోఘృతం దత్వా భర్జయిత్వా తతో బుధః,
శుంఠీ సమం రసోనంచ పిష్ట్వా తత్ర వినిక్షిపేత్. ॥౨౮
పక్షాఘాతం హనుస్తంభం కటిభంగం తథైవచ,
బాహుపీడాం జయేత్తీవ్రాం శుంఠీచూర్ణమిదం క్షణాత్. ॥౨౯

తా. మెత్తనిశొంఠిచూర్ణము ౧౮ తులములు ౧౮ తులముల నేతితో వేయించి వెల్లుల్లి ౧౮ తులములు నూరి కలిపి అగ్నిపుష్టినెరిగి సేవించిన పక్షాఘాతము, హనుస్తంభము, కటిభంగము, బాహుపీడ, వాతరోగము వీనినన్నిటిని నశింపజేయును. ఇది శుంఠీచూర్ణము.

### నారాచచూర్ణము

కర్షమాత్రా భవేత్కృష్ణా త్రివృతా స్యాత్పలోన్మితా,
ఖండాదపి పలం గ్రాహ్యం చూర్ణమేకత్ర కారయేత్. ॥౩౦
మధునాక్షమితం లిహ్యా చ్చూర్ణమాధ్మాననాశనం,

తా. పిప్పళ్ళు, ఒకతులము, తెగడ, నాలుగుతులములు వీనిని చూర్ణించి నాలుగు తులములు ఖండశర్కరచేర్చి కాలుతులము చూర్ణముచంతున తేనెతో సేవించిన ఆధ్మాన వాయువు నశించును.

### హింగ్వాదిచూర్ణము

హింగుగ్రంథికధాన్యజీరకవచా చవ్యాగ్నిపాఠాశఠీః. ॥౩౧
వృక్షామ్లం లవణత్రయం త్రికటుకం క్షారద్వయం దాడిమం,
పథ్యాపౌష్కరవేతసామ్లహపుషా జాజీస్తదేభిః కృతమ్. ॥౩౨
చూర్ణం భావితమేతదార్ద్రకరసైస్స్యాద్బీజపూరద్రవైః,
హింగ్వాద్యాహ్వయమేతదానిల గదాన్హన్యాత్సదా సేవితమ్.

తా. ఇంగువ, మోడి, ధనియాలు, జీలకఱ్ఱ, వస, చవ్యము, చిత్రమూలము, అగళుశొంఠి, కచోరములు, చింతబెరడు, సైంధవలవణము, బిడాలవణము, ఉప్పు, శొంఠి, మిరియాలు, పిప్పళ్లు, యవక్షారము, వెలిగారము, పుల్లదానిమ్మఫలము, కరక్కాయ, పుష్కరమూలము, అమ్లవేతసము, బోడతరము, పెద్దజీలకఱ్ఱ వీనినన్నియు సమముగచూర్ణించి అల్లపురసము, మాదీఫలరసము వీనిచే భావనచేసి యోగ్యమగు అనుపానముతో సేవించిన వాతరోగములు నశించును.

### రాస్నాదిచూర్ణము

రాస్నా శతావరీ దారుకంకోలం లాంగలీకణా,
రక్తచందనమంజిష్ఠా వృద్ధి సైంధవపద్మకమ్. ॥౩౪

అశ్వగంధామృతాహింసా ముస్తైలా శాలిపర్ణికా,
శతపుష్పాజమోదాచ శుంఠీ కుష్ఠం సమాంశతః. ౪౩౫
సంఘృష్టం చూర్ణమేతేషాం భక్షితం తప్తవారిణా,
త్వగస్థిస్నాయుసంభూతం మారుతం హంతి వేగతః. ౪౩౬

తా. రాస్న, శతావరి, దేవదారు, తక్కోలములు, నీటిపిప్పళ్ళు, పిప్పళ్ళు, రక్త చందనము, వృద్ధియనెడుఓషధి, సైంధవలవణము, తామరతూండ్లు, పెన్నేరుగడ్డ, తిప్ప తీగ, అగరు, శొంఠి, తుంగముస్తెలు, ఏలకులు, ముయ్యాకుపొన్న, సదాప, అజామోదము, శొంఠి, కోష్ఠము, వీనినన్నిటిని సమముగ చూర్ణించి వేడినీళ్లతో పుచ్చుకొనిన త్వగ్గత వాతము, అస్థిగతవాతము, స్నాయువాతము యివియన్నియు నశించును.

## శిగ్రుమూలాదిచూర్ణము

శిగ్రుమూలం కణా రాస్నా శుంఠీ గోక్షీరసైంధవే,
వహ్నిశ్చైరండమూలంచ హ్యేభిరేషాం చూర్ణసంభవాః. ౪౩౭
గుటికాః కారయేత్తాసామేకైకాం భక్షయేద్ధ్రువం,
సర్వాంగకుపితో వాయుః శమం యాత్యతివేగతః. ౪౩౮

తా. మునగవేరు, పిప్పళ్ళు, రాస్న, శొంఠి, పల్లేరు, సైంధవలవణము, చిత్ర మూలము, ఆముదపువేరు వీనినన్నియు చూర్ణించి నీటితో ఘటికచేసి సేవించిన సర్వాంగ ములయందు కుపితమగువాయువు అతివేగముగ శమించును.

## అజామోదాదిచూర్ణము

అజమోదా కణా రాస్నా గుడూచీ విశ్వభేషజం,
శతపుష్పాశ్వగంధాచ శతమూలీ సమాంశతః. ౪౩౯
సుశ్లక్ష్ణం చూర్ణమేతేషాం భక్షితం సర్పిషాసహ,
హృత్కుక్షికోష్ఠకంఠస్థం మారుతం హంతి వేగతః. ౪౪౦

తా. ఓమము, పిప్పళ్లు, రాస్నా, తిప్పతీగ, శొంఠి, సోపు, పెన్నేరుగడ్డ, చల్లనీల్లి గడ్డ వీనిని సమభాగములుగ చూర్ణించి, నేతితో సేవించిన, హృద్గత, కుక్షిగత, కోష్ఠగత, కంఠగతవాతములు అతివేగముగ నశించును.

## కుష్ఠాదిచూర్ణము

కుష్ఠ కేంద్రయవాపాఠాపావకోతివిషానిశాః,
ఏతేషాం చూర్ణముష్ణాంబుపీతం హంత్యనిలాన్బహూన్. ౪౪౧

తా. కోష్ఠము, కొడిశపాలవిత్తులు, అగిసెకొంతి, చిత్రమూలము, అతివస, పసుపు వీనన్నిటిని సమముగ చూర్ణించి వేడినీళ్లతో పుచ్చుకొనిన సమస్తవాతవికారములను నశింపు జేయును.

## ధూమవాతమునకు త్రిఫలాదిచూర్ణము

ఏరండతైలం త్రిఫలాగోమూత్రం చిత్రకం విషం,
ఏషాం చూర్ణం ఘృతైః పీతం ధూమవాతం వినాశయేత్.

తా. కరక్కాయలు, తానికాయలు, ఉసిరికపప్పు, చిత్రమూలము, అతివస వీనిని సమభాగములుగ చేర్చి చూర్ణించి (ఆముదము, గోమూత్రము నెయ్యి) అనుపానముతో (౧ మాసము) సేవించిన ధూమవాతము నివర్తించును.

## స్నాయువాతమునకు మునిద్రుమచూర్ణము

తాపసద్రుమమూలస్య త్వక్చోష్యా చూర్ణితా పృథక్,
క్రమాత్తదర్ధం మరిచం తదర్ధంచ లవంగకమ్. ౫౪౩
సర్వం సమాంశకం చూర్ణం శర్కరాసహితం భజేత్,
ఉష్ణోదకేన సంపీతమథవా ఘృతసంయుతమ్. ౫౪౪
స్నాయుజాః పిటకా హంతి వివిధా వాతసంభవాః,
చూర్ణమే తద్భవే ద్దేహో ముక్తకంచుకసర్పవత్. ౫౪౫

తా. అగిసిచెట్టువేళ్ళచూర్ణము ౮ భాగము, మిరియాలచూర్ణము ౪ భాగము, లవంగపుచూర్ణము 1 భాగము వీనినన్నియు నేకముగ చేర్చి ఇందుకు సమము చక్కెరవైచి పూటకొకటికి ౧౪ తులముచొప్పున వేడినీళ్లతోగాని లేక ఆవునేతితోగాని సేవించిన స్నాయువాతమువలన జనించిన పిటకములుమాని శరీరము కుబుసమువిడిచిన పాముపలె నగును.

## భోగవాతమునకు ఏరండమూలచూర్ణము

స్థూలైరండకమూలస్య కర్షం ఘృష్ట్వా జలైః పిబేత్,
భోగవాతవికారంచ సర్వవాతం చ నాశయేత్. ౫౪౬

తా. పెద్దఆముదపువేళ్లను చూర్ణించి కర్షప్రమాణము పాచినీళ్ళలో కలిపి (౪౦ దినములు) సేవించిన భోగవాతము సర్వవాతములు హరించును.

## మలబద్ధవాతమునకు వాకుచ్యాదిచూర్ణము

శతశః పావయేత్ మూత్రం భావయేత్తేన వాకుచీం,
పలద్వయం ఖారిబాం చ తథా కృష్ణతిలాంస్తథా. ౫౪౭

కైడర్యం శంఖపుష్పీంచ సమభాగం విచూర్ణయేత్,
ఉష్ణోదకే పిబేచ్చూర్ణం మలబన్ధం వినాశయేత్. ౧౪౮

తా. భావంచివిత్తులు ౨ పలములు, గూడపాలవేరు, నల్లనువ్వులు, పెద్దమానుచెక్క, కట్లచెక్క వీనినన్నియు సమముగ చూర్ణించి బాగుగ వడియకట్టిన మేకపంచితమున భావన జేసి ఉష్ణోదకములో వైచి సేవించిన మలబద్ధవాతము నివర్తించును.

## ముఖవాతమునకు విళంగాదిధూమపానము

విడంగ హింగ్వపామార్గబీజనక్తాహ్వ సర్షపైః,
అగ్నౌ చూర్ణంవినిక్షిప్య ముఖవాతేచ ధూపయేత్. ౧౪౯

తా. వాయువిళంగములు, ఇంగువ, ఉత్తరేణువిత్తులు, కానుగవిత్తులు, ఆవా వీనినన్నియు చూర్ణించి పొగవేసిన ముఖవాతము నివర్తించును.

## పథ్యాదిగుగ్గులు

పథ్యావిభీతామలకీఫలానాం శతం క్రమేణ ద్విగుణాభివృద్ధం,
ప్రస్థప్రమాణం చపలం కషాఖ్యమ్ ద్రోణేజలేసంస్థిత మేకరాత్రమ్.
అర్ధావశేషం క్వథితం కషాయం భాండే పచేత్తత్పునరేవ లోహే,
అమూనిపిష్ట్వారవతార్యదద్యాద్ద్రవ్యాణిసంచూర్ణ్యపలార్ధకాని.
విడంగదంతీ త్రిఫలాగుడూచీ కృష్ణాత్రివృన్నాగరకోషణాని,
యథేష్టచేష్టేన నరేణ శీఘ్రం హిమాంబుపేనాఖిలభోజినా చ.
నిషేవ్యమాణో వినిహంతి రోగాః సగృధ్రసీం నూతనఖంజతాం చ,
ప్లీహానముగ్రం జఠరాణి పంగుపాండుత్వకండూవమి వాతరక్తమ్.
పథ్యాదికో గుగ్గులురేషనామ్నా ఖ్యాతఃక్షితావప్రతిమప్రభావః,
బలేన నాగేంద్రసమం మనుష్యం జవేన కుర్యాత్తురగేన తుల్యమ్.
ఆయుః ప్రకర్షం విదధాతి చక్షుర్బలం తథా పుష్టికరో విషఘ్నః,
క్షతస్య సంధానకరో విశేషాద్రోగేషు శస్త్రస్నకలేషు తజ్జ్ఞైః. ౧౫౦

తా. *కరక్కాయలు ౧౦౦, తాండ్రకాయలు ౨౦౦, ఉసిరికకాయలు ౪(
పలుకుగుగ్గిలము ౬౪ తులములు వీనినన్నియం ౧౦.౨౪ తులముల ఉదకములో రా
నానబెట్టి ఉదయమున పొయిమీదబెట్టి అర్ధభాగము మిగులునటుల కాచి ఆకషాయము
ద్రవ్యములనన్నిటిని ఇనుపబాణలియందు వైచి బాగుగ కాచి దించి అందు వాయువి

* కరక్కాయలు మొదలైనవానిలోని గింజలనుతీసి వేడినీటిలో వేయవలెను.

మముగ చూర్ణీలము, కరక, తాండ్ర, ఉసిరికలు, తిప్పతీగ, పిప్పళ్లు, తెగడ, శొంఠి, ఛాలి, శ్లో ఇవి ప్రత్యేకముగ రెండుతులములయెత్తు చూర్ణమునువైచిన సిద్ధమగును. దీనిని యథేచ్ఛభోజనము శీతోదకపానము యథేష్టాచరణము జేసినను గృధ్రసి, నూతన ఖంజత్వము, ప్లీహ, ఉదరము, పంగుత్వము పాండు, దురద, వాంతి, వాతరక్తము వీనినన్ని టిని నశింపజేయుటయేగాక యేనుగవంటిబలము, గుఱ్ఱమువంటివేగము. ఆయుర్వృద్ధి, నేత్రపాటవము, శరీరపుష్టి వీనినిగలుగంజేయును. మరియు నరుకుడుదెబ్బలను మాన్పు టయేగాక విషదోషములు సమస్తరోగములను నశింపజేయును. (ఇదియ మహాప్రభా వముగల పథ్యాదిగుగ్గులని బరంగును.)

## ద్వాత్రింశకగుగ్గులు

త్రికటు త్రిఫలాముస్తం విడంగం చవ్యచిత్రకౌ,<br>
వచైలా పిప్పలీమూలం హపుషా సురదారుచ. ॥౬॥<br>
తుంబురుం పౌష్కరం కుష్ఠం విషాచ రజనీద్వయం,<br>
బాహ్లికా జీరకం శుంఠీం శతపుష్పా దురాలభా. ॥౭॥<br>
సౌవర్చలం విడంచాపి క్షారౌద్వౌ రదపిప్పలీ,<br>
సైంధవంచ సమానాని తుల్యాం దత్వాచ గుగ్గులుమ్. ॥౮॥<br>
సాధయిత్వా విధానేన కోలమాత్రాం వటీం చరేత్,<br>
ఘృతేన మధునావాపి భక్షయేతామహర్ముఖే. ॥౯॥<br>
ఆమం హన్యాదుదావర్తమంత్రవృద్ధిం గుదే కృమీన్,<br>
మహాజ్వరోపసృష్టించ భూతోపహతచిత్తతామ్. ॥౧౦॥<br>
ఆనాహోన్మాదకుష్ఠాని పార్శ్వశూలహృదామయాన్,<br>
గృధ్రసీం చ హనుస్తంభ పఘాతాపతానకాన్. ॥౧౧॥<br>
శోఫం ప్లీహానమత్యుగ్రం కామలామపచీం తథా,<br>
నామ్నాద్వాత్రింశకో హ్యేష గుగ్గులుః కథితో మహాన్. ॥౧౨॥<br>
ధన్వంతరికృతో యోగః సర్వరోగనికృంతనః,

తా. శొంఠి, మిరియాలు, పిప్పళ్లు, కరక, తాండ్ర, ఉసిరికలు, తుంగముస్తలు, వాయువిళంగములు, చవ్యము, చిత్రమూలము, వస, ఏలకులు, మోడి, బోడతరము, దేవ దారు, తుంబురుయనెడు గ్రంధ్యము, పుష్కరమూలము, కోష్ఠము, అతివస, పసుపు, మాని పసుపు, మెట్టతోటకూరవేరు, జీలకఱ్ఱ, *శొంఠి, సోపు, తీటకసింద (దూలగొండి) వేరు,

*శొంఠి త్రికటుకములలో చేరినను తిరిగి చెప్పుటచేత రెండుభాగములు వేయవలెను.

సూరతునల్లఉప్పు, బిడాలవణము, యవక్షారము, సజ్జక్షారము, గజపిప్పలి, సై ఇవియన్నియు నొక్కొక్కభాగము వీనికన్నిటికి సమము గుగ్గిలమువైచి గుగ్గులుపాత్, దాయప్రకారముగ ఔషధము సిద్ధపరచి రేగుపండంతగుటికలుజేసి తేనె లేక అనుపానముతో ప్రాతఃకాలమున సేవించిన ఆమము, ఉదావర్తము, అండవృద్ధి, గుల్మ కృమి, మహాజ్వరము, భూతబాధ, ఆనాహము, ఉన్మాదము, కుష్ఠము, పార్శ్వశూల, హృద్రోగము, గృధ్రసి, హనుస్తంభము, పక్షాఘాతము, అపతానకము, శోఫ, ప్లీహ, కామిల, అపచి ఇవియన్నియు నశించును. దీనిని ద్వాత్రింశగుగ్గులువని జెప్పెదరు. సర్వ రోగములు నివర్తించుటకై ధన్వంతరిచే నిర్మింపబడియెను.

### షడశీతిగుగ్గులు

సైర్యకశ్చ విషాదంపు వ్యాఘ్రీయుక్చవికావృషః. ౫౬౩
కృష్ణాబ్ధోగ్రాధాన్యకంచ వాట్యాలామిశికావరీ,
పథ్యాబ్దశుంఠీ ఛిన్నరుహాశతాహ్వాశ్వగంధగోక్షురా. ౫౬౪
విశాఖా మోచకీతిక్తగ్రంధిభార్గీవిదారికాః,
అలంబుషా హస్తికర్ణీబస్తగంధా విషాణికా. ౫౬౫
శివాతక్ ముసలీ కాంతి కాకోలీ దీప్యకముగ్మకం,
త్రివృద్దంతీ శిఖీ శృంగీ కోకిలాక్షోదురాలభా. ౫౬౬
పంచమూలం మహాద్వీర తరుకుష్ఠంచ జోంగకం,
జాతిపత్రీ ఫలైలాశ్చ కేసరం త్వక్కిరాతకమ్. ౫౬౭
కుంకుమం దేవకుసుమం విశాలాసైంధవం నిశా,
మందారమూలం కృమిజి ద్దేవదుగ్ధా రవిప్రియా. ౫౬౮
గజపిప్పల్యపామార్గావానరీనక్తమాలకం,
ఏతైస్సమైస్సమారాస్నా ద్విగుణాస్తు పురశ్శుచిః. ౫౬౯
సూతంగంధం హింగులంచ టంకణం లోహమభ్రకం,
శుల్బం వంగం సూతభస్మ నాగం తాప్యమయోమలమ్. ౫౭౦
మేలయేత్ పురపాదాంశం సర్వమేకత్ర కారయేత్,
పచేచ్చతుర్గుణే క్వాథే పురం షట్కటుజే పురా. ౫౭౧
తుర్యాంశశోషితే క్వాథే పూతే చాత్ర వినిక్షిపేత్,
చూర్ణాని పూర్వముక్తానాం పాచయేన్మృదువహ్నినా. ౫౭౨

ర్ధ్వనతరం తావద్వటికాః కారయేత్తతః,
సమముగచూర్ణప్రమాణా సేవ్యాస్తా మధుసర్పిస్సమన్వితాః. ౫౭౩
చాంతి, ఖేస త్వగ్ధాతుగతాన్వాతాన్ సిరాస్నాయ్వస్థిసంధిగాన్,
సామాన్ని రామాన్సంసృష్టాన్ శ్లేష్మజాన్ హంతి కేవలాన్. ౫౭౪
యత్సోణమగ్నిమాంద్యంచ ర్వాం ధాతుగతం తథా,
గుల్మజానూరుకట్యూరూదరహృత్పృష్ఠికకగాన్. ౫౭౫
అంసమన్యాహనుశ్రోత్రభ్రూశిలలాటాక్షి శంఖగాన్.
ప్రమేహం మూత్రకృచ్ఛ్రంచ శూలమాధ్మానమశ్మరీమ్. ౫౭౬
కింబహూక్త్యాఖిలాన్వాతాన్ వ్రత్యక్షం నస్తాః జయత్యయం,
గుగ్గులుష్షడశీతిర్వై నామ్నా భోజేన కీర్తితః. ౫౭౭
క్షీయమాణేన శిష్యేణ ప్రార్థితేన పునఃపునః,
సవీష రాజయోగోయం న దేయో యస్య కస్యచిత్. ౫౭౮
వత్సరేణాస్య యోగేన షండోపి ప్రమదాప్రియః,
వాజీకరణమన్యచ్చ పరం నాస్మాద్విశేషతః. ౫౭౯
గుణోస్య సేవనాన్నిత్యం యోగస్యాస్త్వంతు బ్రవీమికిమ్,

తా. ముళ్లగోరింట, అతివస, దేవదారు, ములుక, చవ్యము, అడ్డసరము, పిప్పళ్ళు, తుంగముస్తలు, వస, ధనియాలు, చిట్టాముట్టి, పెద్దసోపు, చల్లగడ్డ, కరక, శొంఠి, తిప్పతీగ, కచ్చూరములు, శేలగిజరు, పల్లేరు, గలిజేరు, గిలగిచ్చవేరు, కటుకరోహిణి, మోడి, గంటుభారంగి, నేలగుమ్ముడు, పెద్దబోదసరము, ఆముదపువేరు, అజామోదము, పెద్దమాదు వేరు, ఉశిరికపలుపు, తాసికాయ, నేలతాడిగడ్డ, రేణుకవిత్తులు, కాకోళి, ఓమము, ఖురాసానిఓమము, తెగడ, దంతి, చిత్రమూలము, కర్కాటకశృంగి, నీరుగొబ్బివిత్తులు, యెఱ్ఱ లీటకసింద (శేవటిదూలగొండి) వేరు, బృహత్పంచమూలము అనగా (బిల్వవేరు, కూరనెల్లి, దుందిలము, చల్లగుమ్ముడు, కలిగొట్టు) వెణుతురు, కుష్ఠము, కృష్ణాఅగరు, జాపత్రి, జాజికాయ, ఏలకులు, నాగకేసరములు, లవంగపట్ట, సీమనేలవేము, కుంకుమపువ్వు, లవంగములు, పెద్దపాపరవేరు, సైంధవలవణము, పసపు, మందారపువేరు, వాయువిళంగములు, మేడి, తెల్లజిల్లేడు, గజపిప్పలి, ఉత్తరేణివేరు, లీటకసింపవిత్తులు (దూలగొండిగింజలు), కానుగవేరు, వీనికన్నిటికి సమము సన్నరాస్న, వీటికన్నిటికి రెండింతలుగుగ్గిలము, పాదరసము, గంధకము, ఇంగిలీకము, వెలిగారము, లోహభస్మము, అభ్రకభస్మము, తామ్రభస్మము, వంగభస్మము, రసభస్మము, నాగభస్మము, స్వర్ణమాక్షికభస్మము, మండూరము వీనినన్నియుం

గుగ్గిలమునకు నాలవపాలుచేర్చి *షట్కటుకషాయమునందు గుగ్గిలమున ఆకషాయము చతుర్థాంశము నిలిపి అందు పైజెప్పినచూర్ణములన్నియుచేర్చి ఔషధము గట్టిపడువరకు పచనచేసి గుటికలుచేసి శక్త్యనుసారముగ తేనె లే. యీఅనుపానముతో సేవించిన సప్తధాతుగతవాయువులు, శిరలు, స్నాయువులు, సంధులు వీనియందుండువాయువు, సామవాతము, నిరామవాతము, సన్నిపాతకవాతము, కేవలశ్లేష్మవాతము, క్షయ, అగ్నిమాంద్యము, ధాతుగతజ్వరము, చీలమండలు, మోకాళ్ళు, తొడలు, మొల, రొమ్ము, పక్కలు, చంకలు, మెడ, గొంతు, చెవులు, భ్రూమధ్యము, లలాటము, నేత్రములు, నేత్రములోనుండుగుడ్లు వీనియందుండువాయువు, ప్రమేహము, మూత్రకృఛ్రము, శూల, ఆధ్మానము, అశ్మరి వీనిని నశింపజేయుటయేగాక వాయువు లన్నియు నశించును. మరియు నీఔషధమును సంవత్సరముసేవించిన నపుంసకుడు, పుంస్త్వ ముగలవాడగును. ఇదియ వాజీకరణముక్రియకన్నను శ్రేష్ఠముగనుండును. దీనిని భోజుడు శిష్యునికొరకుపదేశించెను. ఇది షడశీతిగుగ్గులువనబడును.

## భ్రమవాతమునకు, విశ్వాద్యగుగ్గులు

విశ్వైరండశిఫాశుంఠీ దార్వీకుష్ఠం స సైంధవమ్. ౫౮౦
రాస్నామృతాసమం చూర్ణం గుగ్గులు ర్ద్విగుణా స్తథా,
ఏకైకా ఘుటికా తత్ర ప్రత్యహం భక్షితాసతీ. ౫౮౧
పథ్యాశినోఽతివేగేన హంతి విభ్రమమారుతం,

తా. అతివస, ఆముదపువేరు, శొంఠి, మానిపసపు, కోష్ఠము సైంధవలవణము, రాస్న, తిప్పతీగ వీనినన్నియు సమముగ చూర్ణించి చూర్ణమునకు రెండింతలు గుగ్గిలమునుచేర్చి ఘుటికలుజేసి బలానుసారముగ సేవించి పథ్యముగభుజించిన భ్రమవాతము నివర్తించును.

## వాతాదులకు, శుంఠ్యాదిగుగ్గులు

శుంఠీకణాకణామూలం విడంగం దారుసైంధవమ్. ౫౮౨
రాస్నావహ్న్యర్యవానీచ మరిచోగ్రాభయాసమం,
ద్విగుణం గుగ్గులోశ్చూర్ణమాజ్యయుక్తం నిహంతి తాన్. ౫౮౩
వాతం విషూచికాం గుల్మం శూలం కంపంచ గృధ్రసీం,

తా. శొంఠి, పిప్పలి, పిప్పలిమూలము, వాయువిళంగములు, దేవదారు, సైంధవ లవణము, రాస్న, చిత్రమూలము, ఓమము, మిరియాలు, వస, కరక్కాయలు వీనినన్నియు

* కటుషట్కమనగా శొంఠి, పిప్పళ్ళు, మిరియాలు, మోడి, చవ్యము, చిత్ర

గచూర్ణించి చూర్ణమునకు రెండింతలు గుగ్గిలముచేర్చి నేతితో సేవించిన వాయువు, ఛేదులు, గుల్మము, శూల, కంపము, గృధ్రసీవాతము వీనిని నశింపజేయును.

### అస్థిమజ్జాగతజ్వరమునకు కేతకాదితైలము

కేతకనాగబలాతిబలానాం యస్స్వరసేన విపక్వమ్. ౫౮౪
తైలమనల్పతుషోదకసిద్ధం హంత్యస్థిగతం వినిహంతి,

తా. మొగిలియూడలు, చిట్టాముట్టి, పేరాముట్టి వీనిరసమునందు తుషోదకము, నూనె వీనిని చేర్చి, తైలపక్వముగ కాచి శరీరమునకు లేపనముజేసిన అస్థిగతవాతము ంచేయును.

### బాహ్యాయామవాతమునకు సర్జతైలము

ధనుర్వాయుశ్శమం యాతి సర్జతైలస్య మర్దనాత్. ౫౮౫
దశమూలీకషాయస్య పానం నస్యంచ శస్యతే,

తా. సర్జతైలముచే మర్దనజేసి దశమూలీకషాయము పానముచేసి వాతహార ముజేసిన ధనుర్వాయువు నశించును.

### సర్జ తైల ము

సముద్ధరేత్సర్జతైలం యంత్రే చ నలికాభిధే. ౫౮౬
విమర్దనం తేన తనౌ పక్షాఘాతం చ నాశయేత్,

తా. గుగ్గులమును చూర్ణించి నలికాయంత్రముచే తైలముదీసి శరీరమునకు లేపనము న పక్షాఘాతవాయువుగూడ హరించును.

### పక్షాఘాతవాతమునకు గ్రంథికాదితైలము

గ్రంథికాగ్నికణా శుంఠీ రాస్నా సైంధవకల్కితమ్. ౫౮౭
మాషక్వాథశృతం తైలం పక్షాఘాతం వ్యపోహతి,

తా. మోడి, చిత్రమూలము, పిప్పళ్ళు, శొంఠి, రాస్నా, సైంధవలవణము వీనిని ల్కముజేసి ఉద్దులకషాయము, తిలతైలము వీనినన్నిటిని చేర్చి తైలపక్వముగకాచి శరీర మునకు లేపనముజేసికొనిన పక్షాఘాతవాతము నశించును.

### పక్షాఘాతమునకు మాషాదితైలము

మాషాత్మగుప్తాతివిషారుబూకరాస్నాశతాహ్వాలవణైస్సుపిష్టైః
చతుర్గుణేమాషబలాకషాయైతైలంశృతం హంతిహి పక్షఘాతం,

తా. ఉద్దులు, తీటకసింద, (దూలగొండి) అతివస, ఆముదపువేరు, రాస్న, చల్ల పిల్లిగడ్డ, సైంధవలవణము వీనిని చూర్ణించి, ఉద్దులు, చిట్టాముట్టి వీనినికషాయముబెట్టి

మణి

గుగ్గిలమునకు నాలవపాలుచేర్చి *షట్కటుకషాయమునందు గుగ్గిలమును ఆకషాయము చతుర్థాంశము నిలిపి అందు పైజెప్పినచూర్ణములన్నియుచేర్చి వి చూర్ణయేత్, ఔషధము గట్టిపడువరకు పచనజేసి గుటికలుచేసి శక్త్యనుసారముగ లేసె లేయేత్. యీఅనుపానముతో సేవించిన సప్తధాతుగతవాయువులు, శిరలు, స్నాయువులు, పెద్ద సంధులు వీనియందుండువాయువు, సామవాతము, నిరామవాతము, సన్నిపాతకవాతము, కేవలశ్లేష్మవాతము, క్షయ, అగ్నిమాంద్యము, ధాతుగతజ్వరము, చీలమండలు, మోకాళ్ళు, తొడలు, మొల, రొమ్ము, పక్కలు, చంకలు, మెడ, గొంతు, చెవులు, భ్రూమధ్యము, లలాటము, నేత్రములు, నేత్రములోనుండుగుడ్డు వీనియందుండువాయువు, ప్రమేహము, మూత్రకృఛ్రము, శూల, ఆధ్మానము, అశ్మరి వీనిని నశింపజేయుటయేగాక వాయువు లన్నియు నశించును. మరియు నీఔషధమును సంవత్సరముసేవించిన నపుంసకుడు, పుంస్త్వ ముగలవాడగును. ఇదియ వాజీకరణముక్రియకన్నను శ్రేష్ఠముగనుండును. దీనిని భోజుడు శిష్యునికొరకుపదేశించెను. ఇది షడశీతిగుగ్గులువనబడును.

### భ్రమవాతమునకు, విశ్వాద్యగుగ్గులు

విశ్వైరండశిఫాశుంఠీ దార్వీకుష్ఠం స సైంధవమ్. ॥౮౦

రాస్నామృతాసమం చూర్ణం గుగ్గులు ర్ద్విగుణా స్తథా,

ఏకైకా ఘుటికా తత్ర ప్రత్యహం భక్షితాసతీ. ॥౮౧

పథ్యాశినోఽతివేగేన హంతి విభ్రమమారుతం,

తా. అతివస, ఆముదపువేరు, శొంఠి, మానిపసపు, కోష్ఠము సైంధవలవణము, రాస్న, తిప్పతీగ వీనినన్నియు సమముగ చూర్ణించి చూర్ణమునకు రెండింతలు గుగ్గిలమునుచేర్చి ఘుటికలుజేసి బలానుసారముగ సేవించి పథ్యముగభుజించిన భ్రమవాతము నివర్తించును.

### వాతాదులకు, శుంఠ్యాదిగుగ్గులు

శుంఠీకణాకణామూలం విడంగం దారుసైంధవమ్. ॥౮౨

రాస్నావహ్న్యార్యవానీచ మరిచో గ్రాభయాసమం,

ద్విగుణం గుగ్గులో శ్చూర్ణమాజ్యయుక్తం నిహంతి తాన్. ॥౮౩

వాతం విషూచికాం గుల్మం శూలం కంపంచ గృధ్రసీం,

తా. శొంఠి, పిప్పలి, పిప్పలిమూలము, వాయువిళంగములు, దేవదారు, సైంధవ లవణము, రాస్న, చిత్రమూలము, ఓమము, మిరియాలు, వస, కరక్కాయలు వీనినన్నియు

---

* కటుషట్కమనగా శొంఠి, పిప్పళ్ళు, మిరియాలు, మోడి, చవ్యము, చిత్ర మూలము.

సమముగచూర్ణించి చూర్ణమునకు రెండింతలు గుగ్గిలముచేర్చి నేతితో సేవించిన వాయువు, వాంతి, ఛేదులు, గుల్మము, శూల, కంపము, గృధ్రసీవాతము వీనిని నశింపజేయును.

## అస్థిమజ్జాగతజ్వరమునకు కేతకాది తైలము

కేతకనాగబలాతిబలానాం యస్స్వరసేన విపక్వమ్. ౫౦౪
తైలమనల్పతుషోదకసిద్ధం హంతి తమస్థిగతం వినిహంతి,

తా. మొగిలియూడలు, చిట్టాముట్టి, పేరాముట్టి వీనిరసమునందు తుషోదకము, మంచినూనె వీనిని చేర్చి, తైలపక్వముగకాచి శరీరమునకు లేపనముజేసిన అస్థిగతవాతము నశింపజేయును.

## బాహ్యాయామవాతమునకు సర్జతైలము

ధనుర్వాయుశ్శమం యాతి సర్జతైలస్య మర్దనాత్. ౫౦౫
దశమూలీకషాయస్య పానం నస్యంచ శస్యతే,

తా. సర్జతైలముచే మర్దనజేసి దశమూలీకషాయము పానముచేసి వాతహర నస్యముజేసిన ధనుర్వాయువు నశించును.

## సర్జతైలము

సముద్ధరేత్సర్జతైలం యంత్రే చ నలికాభిధే. ౫౦౬
విమర్దనం తేన తనౌ పక్షాఘాతం చ నాశయేత్,

తా. గుగ్గులమును చూర్ణించి నలికాయంత్రముచే తైలముదీసి శరీరమునకు లేపనము జేసిన పక్షాఘాతవాయువుగూడ హరించును.

## పక్షాఘాతవాతమునకు గ్రంధికాది తైలము

గ్రంధికాగ్నికణా శుంఠీ రాస్నా సైంధవకల్కితమ్. ౫౦౭
మాషక్వాథశృతం తైలం పక్షాఘాతం వ్యపోహతి,

తా. మోడి, చిత్రమూలము, పిప్పళ్ళు, శొంఠి, రాస్నా, సైంధవలవణము వీనిని కల్కముజేసి ఉద్దులకషాయము, తిలతైలము వీనినన్నిటిని చేర్చి తైలపక్వముగకాచి శరీరమునకు లేపనముజేసికొనిన పక్షాఘాతవాతము నశించును.

## పక్షాఘాతమునకు మాషాది తైలము

మాషాత్మగుప్తాతివిషారుబూకరాస్నాశతాహ్వాలవణైస్సుపిష్టైః
చతుర్గుణేమాషబలాకషాయేతైలంశృతం హంతిహి పక్షఘాతం,

తా. ఉద్దులు, తీటకసింద, (దూలగొండి) అతివస, ఆముదపువేరు, రాస్న, చల్ల పిల్లిగడ్డ, సైంధవలవణము వీనిని చూర్ణించి, ఉద్దులు, చిట్టాముట్టి వీనినికషాయముబెట్టి

కషాయమునకు నాలవపాలు నూనెపైచి వీనినన్నియు నేకముగచేర్చి తైలపక్వముగకాచి శరీరమునకు లేపనము జేసిన పక్షాఘాతవాయువు హరించును.

### సమస్తవాతములకు లఘువిషగర్భతైలము

తైలాఢకం సమతుషాంబుహయారిహేమ
నిర్గుండికార్క జటిలామృతవల్లిసారం,
ధుత్తూరకుష్ఠఫలిపి విషహేమదుగ్ధా
రాస్నా హయారికటుభీమరిచోపచిత్రా. ౫౫౯

మాంసీవచాదహానసర్షపదేవదారు
దార్వీనిశారుబుజతు త్రిఫలాసమంగాః,
పిష్ట్వా తుషేత్పలమితా విషగర్భమేత
త్తైలం సమస్తపవనామయనాశనం స్యాత్. ౫౬౦

తా. నూనె ౬౪ తులములు, నూనెకుసమము తుషోదకము, గన్నేరు, ఉమ్మెత్త వావిలి, జిల్లేడువేరు, జటామాంసి, తిప్పతీగ వీనికషాయముచేర్చి పిదప ఉమ్మెత్తవిత్తులు, కోష్ఠము, త్రేంకణము, వత్సనాభి, అత్తి, రాస్న, గన్నేరు, మాల్కంగిణివిత్తులు, మిరియాలు, ఎలుకచెవియాకు, జటామాంసి, వస, చిత్రమూలము తెల్లఆవాలు, దేవదారు, మానిపసపు, పసపు, ఆముదపువేరు, లక్క, కరక, తాండ్ర, ఉసిరికలు, మంజిష్ఠ ఇవి ప్రత్యేకము ౪ తులములవంతున చూర్ణించి వీనినన్నియు నేకముగచేర్చి తైలపక్వముగ కాచి శరీరమునకు లేపము జేసిన వాతరోగములన్నియు నశించును. ఇది లఘువిషగర్భతైలము.

### మహావిషగర్భతైలము

ధత్తూరకం చ నిర్గుండీ తుంబినీచ పునర్నవా,
వాతారిశ్చాశ్వగంధాచ ప్రపున్నాటం సచిత్రకమ్. ౫౬౧
శోభాంజనం కాకమాచీకలికారీచనింబకమ్,
మహానింబేశ్వరీ చైవ దశమూలం శతావరీ. ౫౬౨
కారవల్లీ శారిబా చ శ్రావణీచ విదారికా,
వజ్ర్యర్కో మేషశృంగీచ కరవీరద్వయం వచా. ౫౬౩
కాకజంఘా త్వపామార్గో బలా చాతిబలా తథా,
వ్యాఘ్రీ మహాబలా వాసా సోమవల్లీ ప్రసారిణీ. ౫౬౪

పలోన్మితాని చైతాని ద్రోణేంభసి వినిక్షిపేత్,
పచేత్పాదావశేషే స్మిన్క్వాథే మేషాం చతుష్పలమ్. ౫౯౫
త్రికటు ర్విషతిందుశ్చ రాస్నాకుష్ఠం విషాసునః,
దేవదారుర్వత్సనాభో ద్వౌ క్షారౌ లవణానిచ. ౫౯౬
తుత్థకం కట్ఫలం పాఠా భార్గీచ నవసాగరం,
త్రాయంతీ ధన్వయాసశ్చ జీరకం చంద్రవారుణీ. ౫౯౭
తైలప్రస్థం సమాదాయ పాచయేన్మృదువహ్నినా,
విషగర్భమిదం నామ్నా సర్వాన్వాతాన్వ్యపోహతి. ౫౯౮
వక్షోరు కటిజంఘానాం సంధానం శ్లేష్మమేవ చ,
గృధ్రసీంచ మహావాతాన్సర్వాంగగ్రహాణాం తథా. ౫౯౯
దండాపతానకం చైవ కర్ణనాదం చ శూన్యతాం,
వనమధ్యే యథా సింహాత్పలాయంతే త్వరం మృగాః. ౬౦౦
రుజం వాజీభభగ్నానాం నరాణాంచ చతుష్పదాం,
నాశయేన్నాత్ర సందేహో విషగర్భప్రలేపనమ్. ౬౦౧

తా. ఉమ్మెత్త, వావిలి, సొర, గలిజేరు, ఆముదపువేరు, పెన్నేరుగడ్డ, తగిరిస చిత్రమూలము, మునగపట్ట, కాచి, తాండ్ర, వేప, పెనువేప, ఈశ్వరివేరు, * దశమూలములు, చల్లపిల్లిగడ్డ, కాకర, తెల్లసుగంధపాల, బోడతరము, నేలగుమ్ముడు, జముడుపాలు, జిల్లేడు, మద్ది, యెరుపు తెలుపు గన్నేర్లు, వస, వెలుమసంధి, ఉత్తరేణి, చిట్టాముట్టి పేరాముట్టి, ములక, పెద్దముత్తవపులగము, ఆడ్డసరము తిప్పతీగ, ప్రసారిణి వీనినన్నియు ప్రత్యేకము ౪ తులములయెత్తు చూర్ణించి ౧౦,౨౪ తులముల ఉదకములోవైచి కషాయముకాచి చతుర్థాంశముగదించి అందు శొంఠి, మిరియాలు, పిప్పళ్ళు, విషముష్టి విత్తులు, రాస్న, కుష్ఠము, అతివస, తుంగముస్తలు, దేవదారు, వత్సనాభి, యవక్షారము, సర్జక్షారము, సైంధవలవణము, బిడాలవణము, సూరతునల్లవుప్పు, గాజుప్పు, ఉప్పు, మైలుతుత్తము, కాయఫలము, అగళుశొంఠి, గంటుభారంగి, నవాసాగరము, కలుత్రాసుగు, తీటకసిందవేరు, జీలకఱ్ఱ, పెద్దపాపర వీనిని సమభాగములుగ చూర్ణించి యీచూర్ణము ౧౬ తులములు, ౬౪ తులములునూనె వీనినన్నియు నేకముగజేర్చి మందాగ్నిచే తైలపక్వముగ కాచి సిద్ధపరచిన విషగర్భతైలమనంబడును. ఈతైలమును శరీరమునకు లేప

*దశమూలములు ఇదివరలో వ్రాయబడినవి.

నముజేసిన వాతములన్నియు నశించుటయేగాక రొమ్ము, తొడలు, నడుము, మోకాళ్ళ పిక్కలు, శిశ్న వీనియందుండువాతములు, ఆఢ్యవాతము, గృధ్రసీవాతము, మహావాతములు, సర్వాంగవాతము, దండాపతానకము, కర్ణనాదము, తిమురువాతము ఇవి యన్నియు, అరణ్యమునందు సింహమువలనమృగములు పరుగులిడుచందంబున తొలగును. మరియు గుఱ్ఱము ఏనుగవీనిమీదనుంచి పడిభగ్నమైననరునికిగలిగిన నొప్పులు, పశువులకు గలిగిననొప్పులు సగా నశించును.

## ప్రసారిణీతైలము

సమూలపత్రాం పుష్పాఢ్యాం జాతసారాం ప్రసారిణీం,
కుట్టయిత్వా పలశతం కటాహే సమధిశ్రయేత్. ౬౦౨
దధ్నః ప్రస్థాఢకం దద్యాత్ ద్విగుణం చామ్లకాంజికం,
ప్రసారిణీ చతుర్థాంశం తిలతైలంచ నిక్షిపేత్. ౬౦౩
భేషజాని సుపేష్యాథ తత్రేమాని సమావపేత్,
శుంఠీపలాని పంచైవ రాస్నాయాశ్చ పలద్వయమ్. ౬౦౪
ప్రసారిణీ పలే ద్వేచ ద్వేపలే మధుకస్య చ,
ఏతత్సర్వం సమాలోడ్య శనైర్మృద్వగ్నినా పచేత్. ౬౦౫
ఏతత్ప్రభంజనే శ్రేష్ఠం నస్యకర్మణి శస్యతే,
ఏకాంగగ్రహణం వాపి సర్వాంగగ్రహణం తథా. ౬౦౬
అపస్మారం తథోన్మాదం విద్రధిం మందవహ్నితాం,
త్వగ్గాతాశ్చాపి యే వాతాస్సిరాసంధిగతాశ్చ యే. ౬౦౭
అస్థిసంధిగతా యేచ యే చ శుక్రార్తవే స్థితాః,
సర్వాన్వాతామయాన్హానం నాశయత్యేవ సర్వథా. ౬౦౮
హాయం నరం గజం వాపి వాతజర్ఝరితం భృశం,
సద్యః ప్రశమయేత్తైలమేతన్నాత్ర విచారణా. ౬౦౯
ఇంద్రియస్య ప్రజననం వంధ్యానాంచ ప్రజాకరం,
వృద్ధానాం బాలకానాంచ స్త్రీణాం రాజ్ఞాం హితంపరమ్. ౬౧౦
పంగుశ్చాపీతసప్పిర్వా పీత్వా తత్సంప్రథావతి,

తా. *గొంతెమగొమరుచెట్టు సమూలమునుదంచి ౪౦౦ తులములరసమును దీసి బానయందుపైచి ఉడికించుచు, అందు ౨౫౬ తులముల పెరుగు, ౫౧౨ తులముల తర వాణీస్ళ, ౧౦౦ తులములు నూనె చేర్చి, శొంఠి ౨౦ తులములు, రాస్న ౮ తులములు, గొంతెమగొమరు ౮ తులములు, అతిమధురము ౮ తులములు వీనినన్నియు చూర్ణించి అందుచేర్చి మందాగ్నిచే పక్వముగవండి సేవించినను లేక నస్యముజేసినను ఏంకాగ వాతము, సర్వాంగవాతము, అపస్మారము, ఉన్మాదము, విద్రధి, అగ్నిమాంద్యము, చర్మ రోగము, నరములు, అస్థులు వీనిసంధులయందుండువాయువులు, శుక్రగతవాయువు, రజోగత వాయువు, సమస్తవాయువులు వీనిని నిశ్చయముగ నశింపజేయును. మరియు గుఱ్ఱము ఏనుగ, మనుజులు వీర్లకు శరీరము అభిఘాతాదులవలన చితికినయెడల వారికి తత్కాలమునందే ఆరోగ్యము నిచ్చుటయేగాక, పురుషునికి వీర్యవృద్ధి, వంధ్యా స్త్రీలకు గర్భమును గలుగంజేయును. మరియు వృద్ధులు, బాలురు స్త్రీలు, రాజులు వీరికి హిత మగనుండును. మరియు పంగు, గూని మొదలగువారు ఈతైలమును పుచ్చుకొనిన పరుగెత్తుటకు సమర్థులగుదురు.

## శతావరీతైలము

శతావరీ బలాయుగ్మం పర్ణ్యౌ గంధర్వహ_స్తకః, ౬౧౧
అశ్వగంధాశ్వదంష్ట్రాచ బిల్వాః కాశః కురంటకః,
ఏతాన్ సార్థపలాన్భాగాన్ కల్పయేచ్చ విపాచయేత్, ౬౧౨
చతుర్గుణేన నీరేణ పాదశేషం శృతం నయేత్,
సంయోజ్య తైలప్రస్థేచ క్షీరప్రస్థంచ నిక్షిపేత్. ౬౧౩
శతావరీ రసప్రస్థం జలప్రస్థం చ యోజయేత్,
శతావరీ దేవదారు మాంసీతగరచందనే. ౬౧౪
శతపుష్పా బలా కుష్ఠ మేలా శైలేయముత్పలం,
ఋద్ధిర్మేదాచ మధుకం కాకోలీ జీవక_స్తథా. ౬౧౫
ఏషాం కర్షసమైః కల్కైస్తైలం గోమయవహ్నినా,
పచేత్తేనైవ తైలేన స్త్రీషు నిత్యం వృషాయతే. ౬౧౬
నారీచ లభతే పుత్రం యోనిశూలం చ నశ్యతి,
అంగశూలం శిరశ్శూలం కామిలాం పాండుతాం గరమ్. ౬౧౭

*ప్రసారిణి అరునగా గొంతెమగొమరుకాదని కొందఱందురు. స్త్రీలింగముబట్టి లతారూపమనియు నది సీతమసవరమను తీగె యందురు.

గృధ్రసీ ప్లీహశోషాంశ్చ మేహం దండాపతానకం,
సబాహాం వాతరక్తంచ తాపపిత్తసదార్దితే. ౬౧౭
అసృగ్దరం తథాధ్మానం రక్తపిత్తంచ నశ్యతి,
శతావరీతైలమిదం కృష్ణాత్రేయేణ భాషితమ్. ౬౧౮

తా. చల్లపిల్లిగెడ్డలు, చిట్టాముట్టి, పేరాముట్టి, కోలపొన్న, నేలపొన్న, ఆముదపు వేరు, పెన్నేరుగడ్డ, పల్లేరు, సూరేకు, రెల్లు, గోరింట వీనిని ప్రత్యేకము ౧౪ పలము వంతున చేర్చి నూరి కల్కముచేసి దానికి నాలుగింతలు ఉదకముపోసి కషాయముకాచి చతుర్భాగావశేషముగ దించి వడియగట్టి అందు ౧ ప్రస్థమునూనె, ౧ ప్రస్థము ఆవు పాలు, ౧ ప్రస్థముచల్లపిల్లిగెడ్డరసము, ౧ ప్రస్థము ఉదకముపోసి పిదప చల్లపిల్లిగెడ్డలు, దేవదారు, జటామాంసి, గ్రంథితగరము, శ్రీగంధము, పెద్దసోపు, చిట్టాముట్టి, చెంగల్వ కోష్టు, ఏలకులు రాతిపువ్వు, నల్లకలువ, బుద్ధియనెడు గ్రంధ్యము (లేక నేలతాడి) మేద, యష్టిమధుకము, కాకోళి (లేక పెన్నేరుగెడ్డ), జీవకము (లేక గుమ్ముడుగడ్డ) వీనినన్నియు ప్రత్యేకము కర్షప్రమాణముచేర్చి నూరి కల్కముజేసి చేర్చి ఆవుపేడతో జేయబడిన పిడకలచేతైలము కాచి వడియగట్టి పురుషులు శరీరమునకు లేపనముజేసి కొనిన కామోద్రేకముగలిగి ప్రతిదినము స్త్రీలతో రమించెదరు. స్త్రీలు శరీరమునకు లేపనముజేసికొనిన యోనిశూలలు నశించి పుత్రులం గనియెదరు. మఱియు అంగ శూలలు, శిరశ్శూలలు, కామిల పాండు, విషబాధ, గృధ్రసీవాతము, ప్లీహము, శోష మేహములు, దండాపతానకము, తాపముతోగూడిన వాతరక్తము, పిత్తములచే జనించిన స్త్రీలప్రదరరోగములు, కడుపుఉబ్బుట రక్తపిత్తము ఇవియన్నియు నశించును. (ఇదియ కృష్ణాత్రేయులచే వచియింపబడిన శతావరీతైల మనంబడును).

## మాషతైలము

మాష ప్రస్థం సమావాప్య పచే త్సమ్యగ్జలాఢకే,
పాదశేషే రసే తస్మిన్ క్షీరం దద్యాచ్చతుర్గుణమ్. ౬౨౦
ప్రస్థంచ తిలతైలస్య కల్కం దత్వాక్షసంమితం,
జీవనీయాని యాన్యష్టౌ శతపుష్పాససైంధవమ్. ౬౨౧
రాస్నాత్మగుప్తామధుకం బలావ్యోషం త్రికంటకం,
పక్షఘాతార్దితే వాతే కర్ణశూలేచ దారుణే. ౬౨౨
మందశ్రుతౌచ శ్రవణే తిమిరేచ ప్రదోషజే,
హస్తకంపే శిరఃకంపే బాహుశోషేవబాహుకే. ౬౨౩

శస్తం కలాయఖంజేచ పానాభ్యంజనవస్తిభిః,
మాషతైలమిదం శ్రేష్ఠమూర్ధ్వజత్రుగదాపహమ్. ౬౨౪

తా. ఉద్దులు ౬౪ తులములు ౨౫౬ తులముల ఉదకమునందువైచి కషాయము కాచి నాలవపాలు మిగులునటుల దించుకొని అందు కషాయమునకు నాలుగింతలు పాలు నూనె ౬౪ తులములు,*జీవనీయగణము, పెద్దసోపు, సైంధవలవణము, రాస్న, తీటకసింద, అతిమధురము, చిట్టాముట్టి, శొంఠి, మిరియాలు, పిప్పళ్ళు పల్లేరు ఇవి ప్రత్యేకము ౧ తులమువంతున కల్కముజేసివైచి తైలపక్వముగ కాచి పానము, అభ్యంజనము, వస్తికర్మ వీనినిచేసిన పక్షఘాతము, అర్దితవాయువు, కర్ణశూల, చెవుడు, తిమిరరోగము, సన్నిపాతజరోగము, హస్తకంపము, శిరఃకంపము, బాహుశోష, అపబాహుకము, కలాయఖంజము, మెడకొంకులయందుండురోగము ఇవియన్నియు నశించును.

### శతావరినారాయణతైలము

శతావరీ చాంశుమతీ పృశ్నిపర్ణీ శఠీ బలా,
ఏరండస్యచ మూలాని బృహత్యోః పూతికస్యచ. ౬౨౫
గవేధుకస్య మూలాని తథా సహచరస్యచ,
ఏతాన్దశపలాన్భాగాన్ జలద్రోణే పచేద్బుధః. ౬౨౬
పాదావశేషే పూతేచ శృతే చైతాన్సమావపేత్,
పునర్నవావచాదారు శతాహ్వా చందనాగరూ. ౬౨౭
శైలేయం తగరం కుష్ఠం త్రుటీమాంసీ స్థిరాబలా,
అశ్వాహ్వా సైంధవం రాస్నా మంజిష్ఠా ఘనచోరకే. ౬౨౮
కాంతీప్రియంగుఃస్థౌణేయం పలార్థం కల్పయేత్పృథక్,
గవాజపయసోః ప్రస్థౌ ద్వౌ ద్వావత్ర ప్రయోజయేత్. ౬౨౯
శతావరీ రసప్రస్థం తైలప్రస్థం భిషక్పచేత్,
లవంగనఖకంకోల వేల్లకం జీరకం భిషక్. ౬౩౦
త్వక్కటూకంచ కర్పూరం తురుష్కం శ్రీనివాసకం,
స్పృక్కా కుంకుమకస్తూరీ దద్యాదత్రావతారితే. ౬౩౧
అస్య తైలస్య సిద్ధస్య శృణు వీర్యమతఃపరం,
అశ్వానాం వాతరుగ్ణానాం కుంజరాణాం తథా నృణామ్. ౬౩౨

---

*జీవకము, ఋషభకము, మేద, మహామేద, కాకోళి, క్షీరకాకోళి, శారుజనుము, పిల్లిపెసర, పాలకూర, యష్టిమధుకము ఇది జీవనీయగణము.

తైలమేతత్ప్రియో క్త్య్వం సర్వవాతవినాశనుత్,
ఆశుస్మాంశ్చ నరః పీత్వా నిశ్చయేన దృఢో భవేత్. ౬౨౮
గర్భమశ్వతరీ విందేత్కిం పునర్మానుషీ తథా,
హృచ్ఛూలం పార్శ్వశూలంచ తథైవార్ధావభేదకమ్. ౬౩౪
అపచీం గండమాలాంచ వాతరక్తం హనుగ్రహం,
కామలామశ్మరీం పాండుమున్మాదంచ నియచ్ఛతి. ౬౩౫
నారాయణేన గదితం తైలమేతత్కృపాళునా,
నారాయణమితి ఖ్యాతం నామ్నా తస్మాదిదం భువి. ౬౩౬

తా. శతావరీ, ముయ్యాకుపొన్న, కోలపొన్న, కచోరములు, చిట్టాముట్టి, ఆము దపువేరు, ములక, వాకుడు, *గొమ్మనగొట్టిపిండిచెట్టు, పచ్చముల్లుగోరింట వీనినన్నియు ప్రత్యేకము ౪౦ తులములుచేర్చి ౫౧౨ తులముల ఉదకమునందువైచి కషాయము కాచి చతుర్థాంశముగ దించి వడియగట్టి అందు తెల్లగలిజేరు, వస, మానిపసపు, శతావి, చందనము, కృష్ణాగరు, జాతిపువ్వు, గ్రంథితగరము, కుష్ఠము, సన్నయేలకులు, జటామాంసి, ముయ్యాకుపొన్న, చిట్టాముట్టి, పెన్నేరుగడ్డ, సైంధవలవణము, రాస్న, మంజిష్ఠ, తుంగముస్తలు, కచోరములు, రేణుకవిత్తులు, ప్రేంఖణము, గ్రంథిపర్ణిభేదము వీనినన్నియు ప్రత్యేకముగ ౬ తులములుచేర్చి కల్కముజేసి ఆవుపాలు, మేకపాలు ఇవి ప్రత్యేకముగ రెండుప్రస్థములు, పిల్లపీచరరసము ౧ ప్రస్థము, నూనె ౧ ప్రస్థము వీనినన్నియుంజేర్చి తైలపక్వముగకాచి దించుకొని లవంగములు, నఖమనుగ్రంథ్యము, తక్కోలములు, వాయువిళంగములు, జీలకఱ్ఱ, లవంగపట్ట, కటుకరోహిణి, పచ్చకర్పూరము, తురష్కమనుగ్రంథ్యము, శ్రీవాసకము, స్పృక్క అనెడిగ్రంథ్యము, కుంకుమపువ్వు కస్తూరి వీనినన్నియు చూర్ణించి తైలమునందువైచిన సిద్ధమగును. దానిని వాయువుచేత పీడింపబడ్డ గుఱ్ఱములకు, ఏనుగులకు, మనుజులకు లేపనముజేసిన సర్వవాతములు నశించును. నరులు పానముజేసిన దీర్ఘాయువు, బలము, నిశ్చయముగ గలుగును. గుఱ్ఱమునకు సేవింపజేసిన గర్భముధరించును. మనుజులమాటచెప్పనేల. మరియు హృదయశూల, పార్శ్వశూల, ఒంటితలనొప్పి, అపచి, గండమాల, వాతరక్తము, హనుగ్రహము, కామిల, అశ్మరి పాండు, ఉన్మాదము వీనిని నశింపజేయును. (ఇది కృపాళువైననారాయణునిచే జెప్పంబడిన శతావరినారాయణతైల మనంబడును.)

---

* పూతికశబ్దము స్త్రీలింగమైన ఈఅర్థమువచ్చును. పుంలింగములో నుండుట చేత గుంటగలగరచెట్టు అని అర్థము.

## ప్రసారిణీతైలము రెండవప్రకారము

సమూలదళశాఖాయాః ప్రసారిణ్యాశ్శతత్రయం,
శతమేకం శతావర్యా అశ్వగంధా శతం పలమ్. ౬౩౭
కేతకీనాం శతం చైకం దశమూలం శతం శతం,
వాట్యాలకస్యాపి శతం శతం సహచరస్యచ. ౬౩౮
జలద్రోణశతం దత్వా శతభాగావశేషతః,
పచేత్తేనకషాయేణ కషాయాద్ద్విగుణేన చ. ౬౩౯
సుపూతేనారనాళేన దధిమండాఢకేన తు,
క్షీరశుక్తేక్షునిర్యాసచ్ఛాగమాంసరసాఢకైః. ౬౪౦
తైలద్రోణం సమాయుక్తం దృఢేపాత్రే నిధాపయేత్,
ద్రవ్యాణి యాని క్షేప్యాణి తాని వక్ష్యామ్యతఃపరమ్. ౬౪౧
భల్లాతకం నతం శుంఠీ పిప్పలీ చిత్రకం శఠీ,
వచాస్పృక్కా ప్రసారిణ్యౌ పిప్పలీమూలమేవ చ. ౬౪౨
దేవదారు శతాహ్వాచ సూక్ష్మైలాత్వక్చవాలకం,
కుంకుమం మదమంజిష్ఠే రుష్కరం నఖకాగురూ. ౬౪౩
కర్పూరం కుందురునిశే లవంగం ధ్యామచందనే,
కంకోలం కిణిహీముస్తా కాలేయోత్పలపత్రకమ్. ౬౪౪
శఠీహరేణుః శైలేయం శ్రీవాసంచ సకేతకం,
త్రిఫలాకచ్చురాభీరుస్సరళం పద్మకేసరమ్. ౬౪౫
ప్రియంగూశీరబలదం జీవకాదిః పునర్నవా,
దశమూలాని గంధంచ నాగపుష్పం రసాంజనమ్. ౬౪౬
కటుకాజాతి పున్నాగఫలాన్యపిచ సల్లకీం,
భాగాం స్త్రీపలికాన్దత్వా శనైర్మృద్వగ్నినా పచేత్. ౬౪౭
విస్తీర్ణే సుదృఢే పాత్రే పాచ్యైషా తు ప్రసారిణీ,
ప్రయోగః షడ్విధశ్చాత్ర రోగార్తానాం ప్రశస్యతే. ౬౪౮
అభ్యంగాత్త్వగ్గతం హంతి పానాత్కోష్ఠగతం తథా,
భోజనాత్సూక్ష్మనాడీస్థాన్నస్యాదూర్ధ్వగతాంస్తథా. ౬౪౯

పక్వో శ్రయుగతే వస్తి ర్నిరూహాస్సార్వకాయికే,
వక్ష్యే పటుకార్త్తానాం కర్ణో గాణాం యథా స్మృతమ్. ౬౪౦
ఏతదేవ మనుష్యాణాం కుంజరాణాం గవామపి,
అనేనై వచ తై లేన శుష్యమాణా మహాద్రుమాః. ౬౪౧
సిక్తాః పునః ప్రరోహాంతి భవంతి ఫలశాలినః,
వృద్ధోప్యనేన తై లేన పునశ్చ తరుణాయతే. ౬౪౨
న ప్రసూయేత యా నారీ సాయితాచ ప్రసూయతే,
అప్రజః పురుషో యస్తు పీత్వాఽశు లభతే సుతమ్. ౬౪౩
అశీతిం వాతజాన్ రోగాన్ పైత్తికాన్ శ్లేష్మికానపి,
సన్నిపాతసముత్థాంశ్చ నాశయేత్క్షిప్రమేవ చ. ౬౪౪
ఏతేనాంధకవృష్ణీనాం కృతం పుంసవనం మహత్,
కృత్వా విష్ణోర్బలిం చాపి తైలమేతత్ప్రయోజయేత్. ౬౪౫

తా. గొంతెమగోమరుచెట్టుసమూలము ౩౦౦ తులములు, చల్లగెడ్డ ౮౦౦ తులములు, పెన్నేరుగడ్డ ౮౦౦తులములు, మొగలిచండ్లు ౮౦౦ తులములు, దశమూలములు, ప్రత్యేకము ౮౦౦ తులములు, చిట్టాముట్టి ౮౦౦ తులములు, గోరింట ౮౦౦ తులములు, ఉదకము ౧౦౦ ద్రోణములు వీనిని కషాయముకాచి శతాంశముగ అనగా ౧౦౨౪ తులములకషాయము మిగులునటుల కాచి అందు కషాయమునకు రెండింతలు * కూటిసీళ్లు పెరుగుమీది తేట, పాలు, తెల్లచెరుకురసము, మేకమాంసరసము ఇవి ప్రత్యేకము ౧౦౨౪ తులములు, నువ్వులనూనె ౧౦౨౪ తులములు వీనినన్నియు నేకముగచేర్చి, పిదప జీడి గ్రంధితగరము శొంఠి, చిత్రమూలము, పిప్పళ్ళు, కచోరములు, వస, స్పృక్కయనెడ గ్రంధి, గొంతెమగోమరు, మోడి, దేవదారు, శతావరి, ఏలకులు, లవంగపట్ట, కురువేరు కుంకుమపువ్వు, కస్తూరి, మంజిష్ఠ, తెల్లజీడిగింజలపలుకులు, నఖమనుగ్రంధ్యము, అగరు పచ్చకర్పూరము, కుందురుఅనుగ్రంధ్యము, పసపు, లవంగములు, కామంచిగడ్డి, చందనము, తక్కోలములు, ఉత్తరేణి, తుంగముస్తలు, మానిపసపు, చంగల్వకోష్ఠము, తమాలపత్రి, కచ్చూరములు, రేణుకవిత్తులు, శిలారసము, శ్రీవాసము, మొగలి, కరక, తాండ్ర ఉసిరికలు, దూలగొండి, చల్లపిల్లిగడ్డ, సరళదేవదారు, తామరకేసరములు, ప్రేంఖణమ వట్టివేరు, నీరుచిల్లి, జీవకము, ఋషభకము, మేద, మహామేద, కాకోళి, క్షీరకాకో అడవిపెసలు, అడవిఉద్దులు, తెల్లశతావరి, నేలతాడి, గలిజేరు, దశమూలములు, గం

* తరవాణి లేక పులిగంజి.

క్షము, నాగకేసరములు, రసాంజనము, కటుకరోహిణి, జాజికాయలు, పొన్నకాయలు, క్రముకవిత్తులు వీనిని ప్రత్యేకముగ ౧-౨ తులములయెత్తువంతునచేర్చి కల్కముజేసివైచి మందాగ్నిచే తైలపక్వముగకాచి అభ్యంజనముచేసిన చర్మరోగము, పానమువలన కోష్ఠగతవాయువు, భోజనముతోచేర్చి భుజించిన సూక్ష్మనాడీగతవాయువు, నస్యముజేసిన ఊర్ధ్వగతవాయువు, వస్తికర్మచేసిన పక్వాశయగతవాయువు, నిరూహవస్తిక్రియచేసిన సర్వాంగవాతములు (సర్వశరీరమునందుండువాయువు) ఇవియన్నియునశించును. మరియు, పిల్లకాయలు, రోగులు, శిశువులు వీరికి అమృతమువంటిదైయుండును. మరియు ఏనుగు, గుఱ్ఱము, ఆవు వీనివ్యాధులను నివర్తింపజేయును. మరియు, ఎండిపోవుచుండెడివృక్షమునకు దీనిని చిలికించిన మరల చిగిరించి ఫలించును. మరియు, వృద్ధులుసేవించిన తారుణ్యముగలుగును. గొడ్డుస్త్రీలుపానముజేసిన పుత్రవతియగును. పురుషులుపానముజేసిన సంతానముగలుగును. మరియు, వాత-పిత్త-కఫ-సన్నిపాతసంబంధములగువ్యాధులన్నియు శీఘ్రముగ నశించును. మరియు నీతైలముచే అంధక వృష్ణి మొదలగుయాదవులకు పుత్రోత్పత్తి కలిగెను. మరియు నీతైలమును విష్ణుబలిచేసి సేవించవలయును.

## విషగర్భతైలము

నిర్గుండికారసప్రస్థం ప్రస్థం మార్కవజోరసః,
రసో ధుత్తూరజః ప్రస్థో గోమూత్రం ప్రస్థసమ్మితమ్. ౬౪౬
వచాకుష్ఠం హేమబీజం తేజోహ్వా కట్ఫలం తథా,
పలార్ధాంశాని సర్వైస్తు వత్సనాభస్సమో మతః. ౬౪౭
తైలప్రస్థం పచేద్యుక్త్యా వాతరోగేషు శస్యతే,
హేమంతే హరిణాక్షీణాం గాఢమాలింగనం యథా. ౬౪౮

తా. వావిలి, గుంటగలిజేరు, ఉమ్మెత్త వీనిరసములు, గోమూత్రము ఇవి ప్రత్యేకము ౬౮ తులములు, వస, కోష్ఠము, ఉమ్మెత్తవిత్తులు, *తేజోహ్వా, కాయఫలము ఇవి యన్నియు ప్రత్యేకము ౨ తులములు వీనినన్నియు కల్కముజేసి చేర్చి కల్కద్రవ్యములకు సమము వత్సనాభి, నువ్వులనూనె ౬౮ తులములు వైచి, తైలపక్వముగకాచి, అభ్యంజనముజేసిన వాతవ్యాధులన్నియు నశించును.

## వ్యాఘ్రీతైలము

*వ్యాఘ్రీం శిఫాం సమాదాయ కుట్టయిత్వా జలే క్షిపేత్,

---

*తేజోహ్వా యన తేజపత్రి.

*వ్యాఘ్రశీర్షం అనిగూడ నొకపాఠము. ఇది "మృతార్కం విపచేత్" అనుదాని కనురూపమగును.

క్వాథయిత్వా పాదశేషం రసం నీత్వా సుగాలితమ్. ౬౫౯
తైలమర్ధం జలం తద్వచ్ఛాగగవ్యపయోన్వితం,
మదిరాం మస్తుథా న్యామ్లం తైలమానేన దాపయేత్. ౬౬౦
దత్వా కటాహే సుదృఢే సంస్కాప్య విధానతః,
ద్రవ్యాణ్యేతాని సర్వాణి పాదమానేన దాపయేత్. ౬౬౧
దేవదారువచాం కుష్ఠం తగరం చందనం ఘనం,
మంజిష్ఠాం పౌష్కరం రాస్నాం జాతుఙ్గాతంచ సైంధవమ్.
పిప్పలీం మరిచం శుంఠీం మూర్వీం సహాచరం జలం,
అశ్వగంధాత్మగోక్షుర చ చిత్రకం వంశజం వరీమ్. ౬౬౩
శ్వదంష్ట్రాం కేతకీం మూర్వాం యష్టీమధుగిరేక్ష్మదం,
జాతీఫలం చ సుమనః పత్రం కటుకరోహిణీమ్. ౬౬౪
గ్రంధికం శుక్లకందాంచ శతపుష్పాం పునర్నవాం,
జీవనీయగణశ్చైవ తాలంబోలం సకేరమ్. ౬౬౫
నఖంచ కృష్ణపాకంచ వత్సనాభం సుచూర్ణితం,
అస్య తైలస్య పక్వస్య శృణువీర్యమతఃపరమ్. ౬౬౬
అశీతిం వాతజాన్ రోగాన్హన్యాదాశు జరామపి,
అశ్వానాం వాతభగ్నానాం గజానాం శుష్యతామపి. ౬౬౭
వృష్యం తుష్టిప్రదం పుష్టి మేధాగ్నిబలవర్ధనం,
శ్రుతిభ్రంశే ఖంజవాతే క్రోష్టుశీర్షే కటిగ్రహే. ౬౬౮
మన్యాస్తంభే హనుస్తంభే వాతే మేదోగతే తథా,
వంధ్యానాం పుత్రజననే షండానాం కామవర్ధనే. ౬౬౯
అశ్విభ్యాం నిర్మితం చైతత్ప్రజానాం హితకామ్యయా,
అనేనైవ విధానేన మృతార్కం విపచేద్భిషక్. ౬౭౦

తా. *వాకుడుమూలము నీళ్ళచిలకరించి దంచి ఉదకమునవైచి కషాయము కాచి వడియగట్టి అందుకు సగమునూనె, మేక ఆవు వీనిపాలు, మద్యము, పెరుగుమీది తేట, కూటినీళ్ళు వీనినన్నియుం తైలమునకు సమముగజేర్చి పాత్రయందువైచి అందు దేవదారు, వస, కోష్ఠము, గ్రంధితగరము, చందనము, తుంగముస్తలు, మంజిష్ఠ, పుష్కర

*పులితల దంచవలెని యొకవివరము కలదు. కాని ఇది యుక్తమా అని విచారింపవలెను.

మూలము, రాస్న, లవంగపట్ట, లవంగపత్రి, ఏలకులు, నాగకేసరములు, సైంధవలవణము, పిప్పళ్ళు, మిరియాలు, శొంఠి, జటామాంసి, గోరింట, కురువేరు, పెన్నేరుగడ్డ, దురదగొండి, చిత్రమూలము, వెదురుప్పు, శతావరి, పల్లేరు, మొగిలి, చాగ, అతిమధురము, తావిరాయి, జాజికాయ, జాపత్రి, లవంగములు, కటుకరోహిణి, మోడి, అతివస, సోపు, గలిజేరు, జీవనీయగణములయందు జెప్పిన ఔషధములు, గుగ్గిలము, బోళము, కుంకుమపువ్వు, నఖము, గ్రంథ్యము, కృష్ణాగరు, వత్సనాభి వీనిని చూర్ణించి కల్కముజేసి నూనెకు నాలవపాలు చేర్చి మందాగ్నిచే తైలపక్వముగ కాచి అభ్యంజనము చేసిన లాలి వాతములు, ముదిమి వీనిని నశింపజేయును. మరియు, వాయువుచే పీడింపబడిన గుల్మము, పీనుగ వీనికి సేవింపజేసిన వాతములు నివర్తించును. మరియు, మనుజులు సేవించిన వీర్యపుష్టి, సంతోషము, శరీరపుష్టి, బలము, అగ్నిదీప్తి, వీనినిగలుగంజేయును. మరియు, చెవుడు, ఖంజవాతము, క్రోష్టుశీర్షకవాతము, కటిగ్రహవాతము, మన్యాస్తంభవాతము, హనుస్తంభవాతము, మేదోవాతము, ఆంత్రవాతము, ఇవియన్నియు నశించును. మరియు, వంధ్యాస్త్రీలు సేవించిన పుత్రోత్పత్తి గలుగును. నపుంసకుడు సేవించిన పుంస్త్వముగలుగును (ఇదియు లోకహితార్థమై అశ్వినీదేవతలచే, నిర్మింపబడియెను).* ఈవిధానముతోనే చంపబడిన ఎలుగుగొడ్డుతలకాయనుగూడ కషాయముబెట్టి చేయవలెను.

### మహాబలాది తైలము

బలామూలకషాయస్య దశమూలీ శ్రుతస్య చ,
యవకోలకుళుత్థానాం క్వాథస్య పయసస్తథా. ౬౨౧
అష్టావష్టౌ శుభాన్భాగాన్ తైలాద్భాగస్తథైకకం,
పచేదావాప్య మధురం గణసైంధవసంయుతమ్. ౬౨౨
తథాగరుం సర్జరసం సరళం దేవదారుచ,
మంజిష్ఠాం చందనం కోష్ఠమేలాం కోలాంజనేవ రామ్. ౬౨౩
మాంసీం శైలేయకం పత్రం తగరం సారివాం వచాం,
శతావరీమశ్వగంధాం శతపుష్పాం పునర్నవామ్. ౬౨౪
తత్సాధుసిద్ధం సౌవర్ణే రాజతేథవామృణ్మయే,
ప్రక్షిప్య సకలం సమ్యక్ సుగుప్తం స్థాపయేద్బుధః. ౬౨౫
బలాతైలమిదం ఖ్యాతం సర్వవాతవికారనుత్,
యథాబలం భిషఙ్మాత్రాం సూతికాయై ప్రదాపయేత్. ౬౨౬

---

*ఇదికూడ విచారణీయము.

యా చ గర్భార్థినీ నారి క్షీణశుక్రశ్చ యఃపుమాన్,
క్షీణే వాతే మర్మహతే మథితే పీడితే తథా. ౬౭౭
భగ్నేస్థి న్యభిపన్నే చ సర్వథైవ ప్రయోజయేత్,
సర్వానాక్షేపకాందీశ్చ వాతవ్యాధీన్వ్యపోహతి. ౬౭౮
ప్రత్యగ్రధాతుః పురుషో భవేచ్చ స్థిరయౌవనః,
రాజ్ఞామేతత్ప్రదాతవ్యం రాజమాన్యైర్భిషగ్వరైః. ౬౭౯

తా. చిట్టాముట్టివేరు, దశమూలములు, యవలు, రేగు, ఉలవలు వీనికషాయము పాలు ఇవియన్నియు ప్రత్యేకము ౪ భాగములు, నూనె ౧ భాగము. మధురగణము సైంధవలవణము వీనినన్నియుంచేర్చిపిదప అగరు, గుగ్గులము, సరళదేవదారు, దేవదారు మంజిష్ట, చందనము, కోష్ఠము, ఏలకులు, రేగు, నల్లతుమ్మిక, కరక, తాడి, ఉశీరికలు, జటామాంసి, శిలారసము, లవంగపత్రి, గ్రంథితగరము, సుగంధిపాల, వస, చల్లపిల్లిగడ్డ, పెన్నేరుగడ్డ, పెద్దసదాప, గలిజేరు వీనిని కల్కముజేసిచేర్చి పైకషాయమునందువైచి తైలపక్వముగకాచి బంగారుపాత్రయందైనను లేక వెండిపాత్రయందైనను లేక మృణ్మయపాత్రయందైనను నుంచి సేవించిన సర్వవాతములు నశించును. బాలింతకు బలానుసారముగ నిచ్చిన బాలింతరోగము నివర్తించును. వంధ్యాస్త్రీసేవించిన పుత్రవతియగును. పురుషుడు సేవించిన ధాతువృద్ధియగును. మరియు యథాబలముగ సేవించిన క్షీణవాతము మర్మఘాతము, దండాఘాతమువలని పీడ, అస్థిభంగము, అక్షేపకాదివాతములు ఇవి యన్నియుం నశించును. వృద్ధుడుసేవించిన స్థిరయౌవనముగలవాడగును. (ఈతైలము రాజపూజితంబుగనుండును.

## శతావరీతైలము

శతావరీజాతరసం గృహ్ణీయాదఢ్యం త్రపీడితం,
ప్రపూతే తద్రసద్రోణే తైలస్యాఢకమేవచ. ౬౮౦
దధిక్షీరే చ విపచేత్ ద్విప్రాణ్యేతాని దాపయేత్,
శతపుష్పాం వచాం కుష్ఠం మాంసీం శైలేయచందనే. ౬౮౧
ప్రియంగుం పద్మకం ముస్తం హ్రీబేరం శీరకట్ఫలం,
[illegible] కం లోధ్రం స్థౌణేయకకుచందనే. ౬౮౨
[illegible] మేలాం మురాం స్పృక్కాం నాలీకం పద్మకేసరం,
[illegible] వేష్టకం సర్జరసం, [illegible] కర్ణ [illegible] ౬౮౩

పత్త్రాంగం రేణుకాం దార్వీం కచ్చూరం శారిబాం తథా,
మంజిష్ఠాం మధుకం చైవ చూర్ణితాని పృథక్పలమ్. ౬౮౪
మద్యపాకంతు విజ్ఞాయ తైలం తదవతారయేత్,
వస్తౌ పానే తథాభ్యంగే నస్యే భోజ్యే చ దాపయేత్. ౬౮౫
పీడ్యమానే వాయునా తు పక్షాఘాతే ఒధిమంథకే,
అర్దితే కర్ణశూలేచ మన్యాస్తంభే కటిగ్రహే. ౬౮౬
పవనేన శిరఃకంపే సూతికాయాం ప్రదాపయేత్,
మన్యాస్తంభే ధనుఃకంపే హ్యస్థిభంగే చ దారుణే. ౬౮౭
తథా సర్వాంగగే వాయౌ శుష్యమాణేషు ధాతుషు,
అనిలక్షీణరేతస్సు వంధ్యాయాం గర్భిణీషు చ. ౬౮౮
వృష్యం పునర్నవకరం బల్యమారోగ్యదం మహత్,
శతావరీ తైలమిదం సర్వవాతవికారనుత్. ౬౮౯

తా. శతావరివేళ్లను యంత్రములోనుంచి రసముతీసి నది ద్రోణము ౨౫౬ తులములనూనె, అంతయే పెరుగు పాలుచేర్చి, పెద్దసదాప, వస, కోష్ఠము జటామాంసి, శిలారసము, చందనము, ప్రేంఖణము, పద్మకము, తుంగముస్తలు, కురువేరు, వట్టివేరు, కాయఫలము, సైంధవలవణము, అతిమధురము, లొద్దుగచెక్క, స్థౌణేయకము, కుచందనము, చండయనుగ్రంధ్యము, ఏలకలు, *మురయనెడుఓషధి, నఖ్రేక్కయనుద్రవ్యము, తామరతూండ్లు, తామరకేసరములు, శ్రీవేష్టకము, గుగ్గిలము, జీవకమనుగ్రంధ్యము †(లేక సుగంధి)ఋషభకము,(లేకసుగంధి)కచోరములు, రక్తచందనము, రేణుకవిత్తులు, మానిపసుపు, కచోరములు, సుగంధిపాల, మంజిష్ట, అతిమధురము వీనినన్నియు ప్రత్యేకము ౪ తులములవంతునచేర్చి కల్కముజేసి పైకషాయమునందువైచి మధ్యపాకముతో తైలము సిద్ధపరచి వస్తికర్మపానము, అభ్యంజనము, నస్యము వీనియందును అన్నసహితముగను సేవనజేసిన వాయుపీడ, పక్షాఘాతము, అధిమంథము, అర్దితవాతము, కర్ణశూల, ఊరుస్తంభము, కటిగ్రహము, శిరఃకంపవాతము, సూతికావాతము మన్యాస్తంభము, ధనుర్వాతము, కంపవాతము, అస్థిభంగము, సర్వాంగవాతము, సప్తధాతుక్షయము, వాతమువలని శుక్లక్షయము ఇవియన్నియును నశించుటయేగాక, వంధ్యయును పుత్రవతియగును. మరియును మైథునపటుత్వము, వయస్థాపనము, బలము, ఆరోగ్యము, గర్భిణీస్త్రీలకు హితమును, వీనిని గలుగంజేయును.

* ఇదియే మురవ మందురు. † అలభ్యప్రతినిధి.

### చందనాదితైలము

చందనం పద్మకం కుష్ఠముశీరం దేవదారుచ,
నాగకేసరపత్త్రైలాస్త్వక్షాంసీతగరం జలమ్. ౬౯౦
జాతీఫలం ఘోటఫలం కుంకుమం జాతిపత్త్రకం,
నఖం కుందరుకస్తూర్యౌ చండాశైలేయమార్ద్రకమ్, ౬౯౧
పత్త్రాంగం పుష్కరం ముస్తా రక్తచందనశారిబే,
శటీకర్పూర మంజిష్ఠా లాక్షామృష్టిప్రియంగవః, ౬౯౨
శతపుష్పావరీమూర్వా హ్యశ్వగంధామహౌషధం,
శ్రీవేష్టం పద్మకింజల్కం పాటాగరుమారేణవః. ౬౯౩
స్పృక్కాలవంగంకంకోలం ద్రవ్యై రేభిర్ద్వికార్షికైః,
దశమూలకషాయస్య షట్ప్రస్థాః పయసస్తథా. ౬౯౪
యవకోలకుళుత్థానాం బలామూలస్య చైకతః,
కృతం క్వాథంతు షట్ప్రస్థాః తైలస్యచ చతుర్దశ. ౬౯౫
తతః పక్వంతు విజ్ఞాయ క్షిప్రం తదవతారయేత్,
శుభే పాత్రే వినిక్షిప్య హ్యాపద్రైశ్చ సుగంధిభిః. ౬౯౬
ప్రతివాపం తతః కుర్యాదేత్సం యోజనే విధిః,
ప్రాయోయం సుకుమారాణా మీశ్వరాణాం సుఖాత్మనామ్.
స్త్రీణాం తథా సగర్భాణామఙ్కక్ష్మీ కలినాశనం,
అశీతిం వాతజాన్రోగాన్వాతరక్తం విశేషతః. ౬౯౮
సూతికా బాలమర్మాస్థి హతక్షీణేషు పూజితం,
జీర్ణజ్వరం సదాహం వా శీతం వా విషమజ్వరమ్. ౬౯౯
శోషాపస్మారకుష్ఠాని హన్యాద్వంధ్యాసుఖప్రదం,
వ్యాధితానాం హితార్థాయ యే తు కండూతి పీడితాః. ౭౦౦
విశేషాద్రాజదేహానాం శ్విత్రినాంచ సమీరితం,
సర్వకాలప్రయోగేణ కాంతిలావణ్యపుష్టిదమ్. ౭౦౧
వినిర్మితమిదంతైలమాత్రేయేణ మహార్షిణా,
న చాస్మాత్సహసా రోగో ప్రభవత్యూర్ధ్వజత్రుజః. ౭౦౨

అస్య ప్రయోగాత్తైలస్య జరాం న లభతే నరః,
చందనాద్యమిదం తైలం లోకానాంచ హితం మతమ్. ౨౦౩

తా. చందనము, తామరతూండ్లు, కుష్ఠము, వట్టివేరు, దేవదారు, నాగకేసరములు, లవంగపత్రి, ఏలకులు, లవంగపట్ట, జటామాంసి, గ్రంథితగరము, కురువేరు, జాజికాయ, గోట్టెకాయలు, కుంకుమపువ్వు, జాపత్రి, నఖిమను గ్రంథ్యము, కుందుఅను గ్రంథ్యము, కస్తూరి, చండయను గ్రంథ్యము, రాతిపువ్వు, అల్లము, కుచందనము, పుష్కరమూలము, తుంగముస్తలు, రక్తచందనము, సుగంధిపాల, కచోరములు, పచ్చకర్పూరము, మంజిష్ఠ, లక్క, అతిమధురము, కటుకరోహిణి, పెద్దసోపు, చల్లపిల్లిగడ్డ, చాగ, పెన్నేరుగడ్డ, శొంఠి, శ్రీవేష్టము, తామరకేసరములు, అగరుశొంఠి, కృష్ణాగరు, రేణుకపెత్తులు, స్పృక్కయను గ్రంథ్యము, లవంగములు, తక్కోలములు వీనిని ప్రత్యేకము ౧ తులముల వంతున గ్రహించి కషాయముబెట్టి దశమూలములకషాయము ఆరుప్రస్థములు, పాలు ఆరుప్రస్థములు, యవలు రేగు ఉలవలు చిట్టాముట్టి వీనినికలిపి కాచిన కషాయము ఆరు ప్రస్థములు వీనినన్నియు నేకముగజేర్చి* పదునాలుగుప్రస్థములు నూనెపైచి తైలపక్వముగకాచి ఉత్తమభాండమునకు ధూపాదివాసనలుఇచ్చి అందులో తైలమునునిచి పైపేకల్కద్రవ్యములలోని పరిమళద్రవ్యములను కలిపి అభ్యంజనముచేసిన ఆశీతివాతములు, వాతరక్తము, బాలింతరోగము, బాలరోగము, మర్మాఘాతము, అస్థిభంగము, క్షీణవాతము, తాపయుక్తమగుజీర్ణజ్వరము, శీతజ్వరము, విషమజ్వరము, శోష, అపస్మారము, కుష్ఠము, దురద, అత్యుష్ణము, శ్వేతకుష్ఠము ఇవి నశించుటయేగాక వంధ్యాస్త్రీలకు పుత్రోత్పత్తి గలుగును. మరియు, దీనిని సర్వకాలమునందు సేవించిన తేజస్సు, పుష్టి వీనినిగలుగంజేయును. మరియు, నీతైలమును సేవించిన గొంతుకుపైభాగమునందుండురోగములు, ముదిమి ఇవి యెప్పుడును గలుగదు. ఇదియు* సుకుమారులు, రాజులు, స్త్రీలు, గర్భిణీస్త్రీలు వీరలకు సుఖావహముగ నుండుటయేగాక అలక్ష్మి, పాపము ఇవియన్నియు తొలుగును. (ఇదియ సర్వలోకహితావహముగ ఆత్రేయమహాముని చే నిర్మింపబడిన చందనాదితైలము.)

## రాస్నాపూతికతైలము

దశమూలీ బలాదారు వాజిగంధా శతావరీ,
వరుణైరండనిర్గుండీ తర్కారీశిగ్రుమోరటాః. ౨౦౪
సహాచరశ్చిత్రమూలం కరంజోంకోలమూలకం,
పునర్నవాచ భూశీలు శ్శరపుంఖీదురాలభా. ౨౦౫

---

* పాకముచేయునప్పుడు పైకల్కద్రవ్యములలో కస్తూరిపచ్చకర్పూరము మొదలగునవి వేయక తైలము సిద్ధమైనతరువాత చేర్పవలెను.

జీవంతీ విషతిందోశ్చ బీజం హింస్రానిశావరా,
ఆలర్కయవకోలాశ్చ కులిత్థానాం పలం పృథక్. ౨౦౬
ఏతేషాంచ సమం రాస్నాపూతీకంచ తతస్సమం,
కుట్టయిత్వా సర్వమేతద్వి ద్రోణే వారిణి క్షిపేత్. ౨౦౭
అష్టభాగావశేషంతు కషాయమవతారయేత్,
తత్క్వాథం తిలతైలంచ హ్యజాక్షీరంచ తత్సమమ్, ౨౦౮
గుగ్గులుం తగరం మాంసీం త్రికటు త్రిఫలానిచ,
చాతుర్జాతం కచోరంచ విడంగామరదారుణీ. ౨౦౯
హింగురాస్నాం వచాం తిక్తాం పాఠాం యష్టికచిత్రకే,
ప్రియంగుం పిప్పలీమూలం చందనం చవ్యదీప్యకే. ౨౧౦
పరాశం చంపకం కుష్ఠం మంజిష్ఠా మిశిసర్షపాన్,
జాతీఫలం శారిబాం చ తథోశీరం సమాంశకమ్. ౨౧౧
ఏతత్తైలస్య షష్ఠాంశం కల్కద్రవ్యాణి నిక్షిపేత్,
సర్వమేకీకృతం పక్త్వా తైలశేషం విపాచయేత్. ౨౧౨
సుముహూర్తే సునక్షత్రే తద్వస్త్రేణైవ గాలయేత్,
పానలేపనవస్యాదౌ శిరోవస్తిషు యోజితమ్. ౨౧౩
ధనుర్వాతేంతరాయామే గృధ్రస్యామపబాహుకే,
ఆక్షేపకేబహిర్యామే విశ్వాచ్యామపతంత్రకే. ౨౧౪
అర్ద్యవాతే హనుస్తంభే శిరావాతేపతానకే,
భ్రూశంఖకర్ణనాసాక్షి జిహ్వాస్తంభేచ దారుణే. ౨౧౫
కలాయ ఖంజతా పంగు సర్వాంగైకాంగమారుతే,
అర్దితే పాదహర్షేచ పక్షాఘాతే ప్రశస్యతే. ౨౧౬
ఊరుస్తంభం సుప్తవాతం నాశయేన్నాత్ర సంశయః,
రాస్నాపూతికనామైతత్తైలమాత్రేయనిర్మితమ్. ౨౧౭

తా. దశమూలములు, చిట్టాముట్టి, దేవదారు, పెన్నేరుగడ్డ, చల్లపిల్లిగడ్డ, ఉలిమిడి, ఆముదపువేరు, వావిలి, తక్కోడు, మునగ, చెరుకువేళ్లు, పచ్చగోరింట, చిత్రమూలము, కానుగ, అంకోలములు, ఉల్లంగి, గలిజేరు, నేలనక్కెర, వెంపలి, తీటకసింద (మాలగొండి), పాలతూర, ముష్టివిత్తులు, జటామాంసి, పసపు, త్రిఫలములు, తెల్లజిల్లేడు, యవలు, రేగు, ఉలవలు వీనినన్నిటిని పలముచొప్పున వేసి వీనికి సమముగా రాస్న వీనికన్నిటికి

సమము కంపు కానుగపట్ట వీనినన్నియుందంచి రెండుద్రోణములనీటిలో వైచి కషాయము కాచి అష్టమాంశము దించుకొని కషాయమునకు చతుర్థాంశము నూనె, నూనెకుసమము మేకపాలు, గుగ్గులము, గ్రంథితగరము, జటామాంసి, శొంఠి, మిరియాలు, పిప్పళ్ళు, కరక, తాండ్ర,ఉసిరికలు, లవంగపట్ట, లవంగపత్రి,ఏలక్కాయలు, నాగకేసరములు,కచోరములు, వాయువిళంగములు, దేవదారు, ఇంగువ, రాస్న,వస, కటుకరోహిణి, అగళుశొంఠి, అతిమధురము, చిత్రమూలము, ప్రేంఖణము, మోడి, చందనము, చవ్యము, ఓమము, లవంగములు, సంపంగిమొగ్గలు, కుష్ఠము, మంజిష్ఠ, పెద్దపోవు, తెల్లఆవాలు, జాజికాయ, సుగంధపాల, వట్టివేరు వీనినన్నియుం సమముగా వైచి చూర్ణించి నూనెకు ఆరవభాగముచేర్చి మందాగ్నిచే తైలపక్వముగ కాచి సుదినంబునదించి పానము, లేపన, శిరోవస్తి వీనినిజేసిన ధనుర్వాతము, అంతరాయామవాతము, గృధ్రసీవాతము, అవబాహుకవాతము, ఆక్షేపకవాతము, బహిరామవాతము, విశ్వాచీవాతము, అపతంత్రకవాతము, ఆఢ్యవాతము, హనుస్తంభవాతము, శిరావాతము, అపతానకవాతము, భ్రూవాతము, శంఖవాతము, కర్ణవాతము, నాసావాతము, అక్షివాతము, జిహ్వాస్తంభము, కలాయఖంజవాతము, పంగువాతము, సర్వాంగవాతము, ఏకాంగవాతము, అర్దితవాతము, పాదహర్షవాతము, పక్షాఘాతవాతము, ఊరుస్తంభవాతము, సుప్తవాతము వీనినన్నిటిని నశింపజేయును. (ఇదియ ఆత్రేయమహామునిచే నిర్మింపబడిన రాస్నాపూతీకతైలము.)

### బలాతైలము

బలామూలకషాయేణ దశమూలశ్రృతేన చ,
కులిత్థయవకోలానాం క్వాథేన పయసా తథా. ౨౧౮
అష్టాష్టభాగయుక్తేన భాగమేకంచ తైలకం,
గణేన జీవనీయేన శతావర్యేంద్రదారుణా. ౨౧౯
మంజిష్ఠా కుష్ఠశైలేయ తగరాగరుసైంధవైః,
వచా పునర్నవామాంసి సారివాహ్వాయపత్రకైః. ౨౨౦
శతపుష్పాశ్వగంధాభ్యామేలయాచ విపాచయేత్,
గర్భార్థినీనాం నారీణాం పుంసాం చ క్షీణరేతసామ్. ౨౨౧
వ్యాయామక్షీణగాత్రాణాం సూతికానాంచ శస్యతే,
రాజయోగ్యమిదం తైలం సుఖినాం చ విశేషతః. ౨౨౨
బలా తైలమితి ఖ్యాతం సర్వవాతామయాపహాం,

తా. చిట్రాముట్టికషాయము ౪ భాగములు, దశమూలములకషాయము ౪ భాగములు, ఉలవలు, యవలు, రేగువిత్తులోనిపప్పు దీనికషాయము ప్రత్యేకము ౪ భాగములు, ౪ భాగములుపాలు, ౧ భాగము నువ్వులనూనె వీనినన్నియు నేకముగచేర్చి అందు జీవనీయగణమునందు జెప్పంబడిన ఔషధములు చల్లపిల్లిగడ్డ, దేవదారు, మంజిష్ఠ, కోష్ఠము, శాతిఉప్పు, గ్రంథితగరము, అగరు, సైంధవలవణము, వస, తెల్లగలిజేరు, జటామాంసి, తెల్లసుగంధపాల, లవంగపత్రి, పెద్దసోపు, పెన్నేరుగడ్డ, ఏలకులు వీనినన్నియు (నూనెకు చతుర్థాంశమువైచి) కల్కముజేసిచేర్చి తైలపక్వముగగాచి, వడియగట్టిసేవించిన సమస్తవాతములను నివర్తించును. మరియు వంధ్యాస్త్రీలు పానముజేసిన పుత్రులు గనెదరు. ధాతుక్షీణముగల పురుషులుసేవించిన, ధాతువృద్ధిగలుగును. మిగుల మార్గాయాసము జెందినమనుజులుసేవించిన శ్రమనివర్తియగును. బాలింతలుసేవించిన, బాలింతరోగము నివర్తించును. మరియు నిది రాజయోగ్యముగనుండును.

### గ్రీవస్తంభాదివాతమునకు మాషాదితైలము

మాషాయవాతసీ క్షుద్రామర్కటీచ కురంటకః, ౭౨౩
గోకంటుష్టుండుకశ్చైషాం కుర్యాత్ప్రత్తపలం పృథక్,
చతుర్గుణాంబునా పక్త్వాపాదశేషం శృతం నయేత్. ౭౨౪
కార్పాసాస్థీని బదరం శణబీజం కులుత్థకమ్,
పృథక్ చతుర్దశపలం చతుర్గుణజలే పచేత్. ౭౨౫
చతుర్థాంశావశిష్టంచ గృహ్ణీయాత్క్వాథముత్తమమ్,
ప్రస్థమేకంఛాగమాంసం చతుష్షష్టిపలే జలే. ౭౨౬
నిక్షిప్య పాచయేద్ధీమాన్పాదశేషం రసం నయేత్,
తైలప్రస్థే తతః క్వాథా న్సర్వానేతాన్వినిక్షిపేత్. ౭౨౭
కల్కైరేభిశ్చ విపచేదమృతాకుష్ఠనాగరైః,
రాస్నాపునర్నవైరండైః పిప్పల్యా శతపుష్పయా. ౭౨౮
బలాప్రసారిణీభ్యాంచ మాంస్యా కటుకయా తథా,
పృథగర్ధపలైరేతైస్సాధయేన్మృదువహ్నినా. ౭౨౯
హాన్యాత్తైలమిదం శీఘ్రం గ్రీవాస్తంభాపబాహుకౌ,
అర్ధాంగశోషమాక్షేపమూరుస్తంభావతానకౌ. ౭౩౦
శాఖాకంపం శిరఃకంపం విశ్వాచీమర్దితం తథా,
మాషాదిక మిదం తైలం సర్వవాత వికారనుత్,

తా. మినుములు, యవలు, అగిసివిత్తులు, ములుక, దురదగొండివిత్తులు గోరింట ప్లేరు, పినివేప ఇవియన్నియు ప్రత్యేకము ౭ పలములు, వీనిని ౨౫౬ పలములనీళ్ల యందువైచి చతుర్థాంశముగ కషాయముకాచి వడియగట్టి, ప్రత్తిగింజలలోనిపప్పు, రేగు విత్తులలోనిపప్పు, గోగువిత్తులు, ఉలవలు, వీనినన్నియు ప్రత్యేకముగ ౧౬ పలములవంతున ౨౫౬ పలముల నీళ్లయందువైచి, చతుర్థాంశముగ కషాయముకాచి, వడియగట్టి, ఛాగ మాంసము ౧ ప్రస్థము ౬౪ పలములనీళ్లయందువైచి, చతుర్థాంశముగ కషాయముకాచి, వడియగట్టి పిదప ౧ ప్రస్థము నూనెలోవీనినన్నియు నేకముగజేర్చి అందు తిప్పతీగ, కుష్ఠము, శొంఠి, రాస్న, తెల్లగలిజేరు, ఆముదపువేరు, పిప్పళ్లు, పెద్దసోపు, చిట్టాముట్టి వేరు, ప్రసారిణి, జటామాంసి, కటుకరోహిణి వీనినన్నియు ప్రత్యేకముగ ౪ పలము చేర్చి కల్కముచేసివైచి మృద్వగ్నిచే తైలపక్వముగ కాచిసేవించిన గ్రీవాస్తంభవా తము, అపబాహుకవాతము, అర్ధాంగ వాతము, ఆక్షేపకవాతము, ఊరుస్తంభవాతము, అపతానకవాతము, హస్తపాదాది(శాఖా)కంపము, శిరఃకంపము, విశ్వాచీవాయువు, అర్దితవాయువు ఇవియన్నియు నశించుటయేగాక, సర్వవాతములునశించును. ఇది మాష తైల మనబడును.

## బాహుకంపవాతమునకు మాషతైలము.

మాషప్రస్థే వ్యాపామష్టౌ పక్త్వాప్స్విగ్ పాదశేషితే. ౭౩౧
జీవనీయమిసీ వ్యోషరాస్నా యష్ట్యాహ్వాసైంధవైః,
కపికచ్ఛ్వా శృతం తైలం ప్రస్థం క్షీరం చతుర్గుణమ్. ౭౩౨
వస్తినా చాపబాహుంచ బాహుకంపం వినాశయేత్,

తా. మినుములు ౧ ప్రస్థము భాండమునందువైచి దాని కెనిమిదింతలు నీళ్లుబోసి చతుర్భాగావశేషముగ కాచి అందు జీవనీయగణము, పిన్నసదాప, త్రికటుక ములు, రాస్న, యష్టిమధుకము, సైంధవలవణము, దూలగొండివిత్తులు వీనినిచూర్ణించి ప్రత్యేకము (పావుశేరు)చేర్చి మంచినూనె ౧ ప్రస్థము (నాలుగుశేర్లు), పాలు ౪ ప్రస్థములు (పదహారుశేర్లు) వీనినన్నియు నేకముగకలిపి తైలపక్వముగకాచి వస్తికర్మచేసిన అపబాహుకవాతము, బాహుకంపవాతము ఇవి హరించును.

## ఆఢ్మాదివాతములకు విషతిందుకతైలము

విషతిందుకవృక్షస్య రసప్రస్థం ఫలోత్థితం. ౭౩౩
ద్వాభ్యాం కేనారనాళేన సంమిశ్రాల్లోఢ్యయత్నతః,

జంబీరక్షీరం ద్విప్రస్థం ప్రస్థం *శేద్బీజచూర్ణకమ్. ౨౩౫
ప్రస్థమేరండతైలంచ ద్విప్రస్థం తిలతైలకం,
మృద్వగ్నినా పచేద్యావత్పరిహీయేత సర్వకమ్. ౨౩౬
తావత్కషాయం తత్తైలం నవవస్త్రేణ గాలితం,
సర్వాంగసంధ్యస్థిగతామ్లవాయుకఫామయేచానిలఘోరశూలే,
విలోమవాయావనులోమవాయావూరుస్తంభేధనుర్వాతఇదంప్రశస్తం,

తా. విషముష్టిపండ్లరసము ౧ ప్రస్థమున ఆరనాళము రెండాఢకములు, నిమ్మపండ్ల రసము రెండుప్రస్థములు, ముష్టివిత్తులచూర్ణము రెండుప్రస్థములు, మంచినూనె ౧ ప్రస్థము వీనినన్నియు నేకముగ కలిపి తైలపక్వముగ కాచి శరీరమునకు లేపనముజేయు చుండిన సర్వాంగవాతము, సంధివాతము, అస్థివాతము ఆమ్లవాతము, కఫవాతము, ఘోరమగువాతశూలలు, విలోమవాతము, అనులోమవాతము, ఊరుస్తంభవాతము, ధను ర్వాతము ఇవియన్నియు నశించును.

## స్వరహీనవాతమునకు వాతకులాంతకతైలము

రసగంధశిలాతాళచూర్ణం మర్దల్యం చ కాంజికైః. ౨౩౭
లిప్త్వా వస్త్రే కృతాం వర్తిం తైలాక్తాం జ్వాలయేన్ముఖాత్,
స్రావయేద్ధారిహాయేత్తైల మధఃపాత్రే ఘృతైస్సహా. ౨౩౮
తత్తైలం లేపయేత్పత్రే నాగవల్ల్యాంతు భక్షయేత్,
స్వరహీనవికారఘ్నం సర్వవ్రణహారం పరమ్. ౨౩౯

తా. పాదరసము, గంధకము, మణిశిల, తాళకము వీనినన్నియు ప్రత్యేకముగ శుద్ధిజేసి సమభాగములంగచేర్చి ఖల్వమునందువైచి కలితో మర్దించి వస్త్రమునకుపూసి యెండించి వత్తిజేసి నూనెయందు తడిపి దీపము ముట్టించి దానిక్రిందుగ నొకపాత్ర యుంచిచిన అందు నూనె పడియును. ఆనూనెయందు ఆవునెయ్యికలిపి తమలపాకుకు లేపనముజేసి సేవించిన స్వరహీనవాతము, శరీరమునకు లేపనముజేసిన సర్వవ్రణములు నశించును.

## కర్ణవాతమునకు దశమూలాదితైలము

క్వాథశ్చ దశమూలానాం ఛాగక్షీరంచ తత్సమం,
తిలతైలం ద్వయోస్తుల్యం పాచ్యం తైలావశేషితమ్. ౨౪౦

* "తద్బీజచూర్ణక" మనుదానికి ధూరస్థమైనను విషతిందుకమే "తత్" పదముచే తెల్పవలెను.

తత్తైలం నిక్షిపేత్కర్ణే బాధిర్యం నాశయేద్ధ్రువం,

తా. మారేడు, గుమ్ముడు, తక్కిలి, కలిగొట్టు, దుంపెలము, కోలపొన్న, మయ్యాకుపొన్న, పెద్దములుక, నేలములక, పల్లేరు వీనినన్నియు సమభాగములుగ జేర్చి కషాయము బెట్టి కషాయమునకు సమముగ మేకపాలను జేర్చి యీరెంటికి సమముగ మంచినూనెపోచి తైలపాకముగవండి కర్ణములయందువైచిన బధిరత్వము (ధ్వని) యివి శీఘ్రముగ నివర్తి యగును.

## సర్వవాతములకు అర్కాదితైలము

అర్కక్షీరమజాక్షీరం నిర్గుండీ తింత్రిణీరసః. ౨౪౧
తిలతైలసమాం పక్వం వాతాశీతివినాశనం,

తా. జిల్లేడుపాలు, మేకపాలు, వావిలియాకురసము, చింతాకురసము, నూనె వీనిని సమభాగములుగ భాండమునందువైచి తైలపక్వముగ కాచి శరీరమునకు లేపనము జేసిన ౮౦ వాతములు హరించును.

## ఏరండపుటపాకము

నిస్తుషం బీజమేరండం పయస్యష్టగుణే పచేత్. ౨౪౨
తస్మిన్ పయసి సంశోష్య తద్బీజం పరిపేషయేత్,
పశ్చాద్ఘృతేన సంయుక్తం సంపచే న్మృదువహ్నినా. ౨౪౩
కటుత్రికం లవంగంచ ఏలాత్వక్పత్రకేసరం,
అశ్వగంధాం శిఫాం రాస్నాం షడ్గంధాం రేణుకాం వరీమ్. ౨౪౪
లోహం పునర్నవాంశ్యామాముశీరం జాతిపత్రకం,
జాతీఫలం త్వభ్రకంచ కృత్వా చూర్ణంతు మేలయేత్. ౨౪౫
శీతీభూతేవ లేహోయం తస్మిన్ ఖండసమో హ్యయం,
వాతారిపుటపాకోయం ప్రాతరుత్థాయ తం భజేత్. ౨౪౬
అశీతివాతరోగాంశ్చ చత్వారింశచ్చ పైత్తికాన్,
ఉదరాణి తథా చాష్టౌ స్వయం రోగాన్నిహంతి చ. ౨౪౭
వింశతిం మేహజాన్ రోగాన్ సప్తనాడీవ్రణాని చ,
హంత్యష్టాదశకుష్ఠాని క్షయరోగాంశ్చ సప్త చ. ౨౪౮
పంచైవ పాండురోగాంశ్చ పంచశ్వాసాన్ ప్రణాశయేత్,
చతురో గ్రహణీ రోగాన్ దృష్టిరోగం గళగ్రహమ్. ౨౪౯
అనేకవాతరోగాంశ్చ తాన్సర్వాంశ్చ వినాశయేత్,

తా. ఆముదపుగింజలలోనిపప్పు తీసి రెండింతలు పాలుపైచి పచనముజేసి పప్పు యెండించి మెత్తగ నూరి నేతిలో వైచి మందాగ్నితో పచనముజేసి చల్లారినపిదప శొంఠి, మిరియాలు, పిప్పళ్లు, లవంగములు, ఏలకులు, లవంగపట్ట, లవంగపత్రి, నాగకేసరములు, పెన్నేరుగడ్డ, జటామాంసి, రాస్న, వల్లకస. రేణుకవిత్తులు, చల్లసిల్లిగడ్డ, లోహభస్మము, తెల్లగలిజేరు, కరక్కాయ, వట్టివేరు, జాజికాయ, జాపత్రి, అభ్రకభస్మము వీనిని సమభాగములుగ చూర్ణించి వీనినన్నింటిని నేకముగజేర్చి వీనికి సమము పటికపంచదారపాకము బెట్టి అందువైచి బాగుగ కలియబెట్టిన సిద్ధమగును. దీనిని ఉదయమునందు పుచ్చుకొనిన అశీతివాతములు, ౪౦ విధములగు పిత్తరోగములు, ౮ విధములగు ఉదరరోగములు, వింశతి మేహములు, ౨ విధములగు నాడీవ్రణములు, అష్టాదశకుష్ఠువులు, ౨ విధములగుక్షయలు, ౫ విధములగుపాండువులు, ౫ విధములగుశ్వాసలు, ౪ విధములగు సంగ్రహణి, దృష్టిరోగములు, గళగ్రహము, సమస్తవాతరోగములు ఇవియన్నియును నశించుటయేగాక సర్వరోగములు నశించును.

### రసోనపాకము

రసోనం గంధనాశాయ రాత్రౌ తక్రే వినిక్షిపేత్. ౨౫౦
ప్రాతర్నిష్కాస్య తత్పిష్ట్వా తతో దుగ్ధే విపాచయేత్,
నిస్తుషం లశునం ప్రస్థం క్షీరప్రస్థచతుష్టయమ్. ౨౫౧
విపాచ్య సాంద్రీభూతేస్మిన్ సర్పిషః కుడవం క్షిపేత్,
రాస్నావరీ వృషాచ్ఛిన్నా శఠీవిశ్వాసురద్రుమమ్. ౨౫౨
వృద్ధదారుకదీప్యాగ్ని శతాహ్వాస్సపునర్నవాః,
ఫలత్రయం పిప్పలీచ కృమిఘ్నః కర్షసంమితమ్, ౨౫౩
విచూర్ణ్య శీతే మధునః కుడవం తచ్చ యోజయేత్,
సితయా భక్షయేన్మాత్రామాఢ్యవాతే హనుగ్రహే, ౨౫౪
ఆక్షేపకాదౌ భగ్నేచ కట్యూరుస్తంభహృద్గ్రహే,
సర్వాంగే సంధిభంగేచ వాతజాశీతిరోగిణః. ౨౫౫
పథ్యో లశునపాకోయం వర్ణాయుః పుష్టికారకః,

తా. వెల్లుల్లి పొట్టుతీసినది ౬౪ తులములు వాసనపోవుటకు మజ్జిగలో నానబెట్టి మరుదినమునూరి ౨౪౬ తులములపాలలో వైచి ఘట్టిపడునట్లు పచనజేసి అందు ౧౬ తులముల నెయ్యి, రాస్న, చల్లగెడ్డ, అడ్డసరము, తిప్పతీగ, కచోరములు, శొంఠి, దే[illegible] వృద్ధదారు, ఓమము, చిత్రమూలము, పెద్దసోపు, గలిజేరు, కరక, తాడి, ఉసి

కలు, పిప్పళ్లు, వాయువిళంగములు వీనిని ప్రత్యేకముగ-చూర్ణించి ప్రత్యేకము ౧ తులము వైచి చల్లారినపిదప ౧౬ తులముల తేనెచేర్చిన సిద్ధమగుచు. దానిని శర్కరానుపానముతో పుచ్చుకొనిన ఆఢ్యవాతము, హనుగ్రహవాతము, ఆక్షేపకవాతము, భగ్నవాతము, కటివాతము, ఊరుస్తంభవాతము, హృద్రోగము, సర్వాంగవాతము, సంధిభంగవాతము కేమేల? అశీతివాతములు నశించుటయేగాక శరీరకాంతి, ఆయుర్వృద్ధి, పుష్టి వీనిని గలుగం జేయుచు.

## కుబేరపాకము

కుబేరం ప్రస్థనీరేచ క్షిప్త్వా రాత్రౌ చతుర్గుణే. ౨౯౬
క్షీరే ప్రాతః పచేత్సర్వ్యజ్ఞి స్తుషం మృదువహ్నినా,
శీతం కృత్వా సునిష్పన్నే ఘృతం మధుంచ యోజయేత్. ౨౯౭
చాతుర్జాతం త్రికటుకం జాతిపత్రం ఫలం తథా,
దేవపుష్పం విడంగంచ మిశీజీరే ఘనం బలామ్. ౨౯౮
నిశాద్వయం తథా లోహం శుల్బం వంగం పలార్ధకమ్,
ప్రత్యేకం చూర్ణితం క్షిప్త్వా భక్షయేచ్చ పలం బుధః. ౨౯౯
సర్వాన్వాతామయాన్హంతి హ్యగ్నిమాంద్యం బలక్షయమ్,
ప్రమేహం మూత్రకృచ్ఛ్రంచ హ్యశ్మరీం గుల్మపాండుతే. ౩౦౦
పీనసంగ్రహణీదోషమతిసారమరోచకమ్,
మధుపక్వ కుబేరోయం భక్షితో నితరాం జనైః. ౩౦౧
కామవృద్ధికరః స్తన్యధాతువృద్ధికరస్తథా,
కాంతి పుష్టికరో బల్యః కుబేరాఖ్యో రసోత్తమః. ౩౦౨

తా. ఒకప్రస్థము గచ్చకాయలను ప్రస్థపరిమితజలమునందు రాత్రి నానబెట్టి ఉదయమున దానిపప్పుతీసి నూరి దానికి నాలుగింజలపాలువైచి మృద్వగ్నితో పచనముచేసి చల్లారినపిదప నెయ్యి తేనెవైచి అందు లవంగపట్ట, లవంగపత్రి, ఏలకులు, నాగకేసరము, శొంఠి, మిరియాలు, పిప్పళ్లు, జాజికాయ, జాపత్రి, లవంగములు, వాయువిళంగములు, పెద్దసోపు, జీలకఱ్ఱ, తుంగముస్తలు, చిట్టాముట్టివేరు, పసపు, మానిపసపు వీనిచూర్ణము ప్రత్యేకము రెండుతులములు, లోహభస్మము, తామ్రభస్మము, వంగభస్మము ఇవియన్నియు ప్రత్యేకము రెండుతులములు వీనినన్నియు నేకముగచేర్చి కలిపి దేహబలాబలమెరిగి సేవించిన సంపూర్ణవాయువు, అగ్నిమాంద్యము, బలక్షయము, ప్రమేహము, మూత్రకృచ్ఛ్రము, అశ్మరీ, గుల్మము, పాండురోగము, పీనస, సంగ్రహణి, అతిసారము, అరుచి

వీనిని నశింపజేయుటయేగాక కామవృద్ధి, ధాతువృద్ధి, కాంతి, పుష్టి, బలము వీనినిగలుగ జేయును.

## లశునపాకము

నిస్తుషం లశునం ప్రస్థం క్షీరకుంభే పచేత్సుధీః,
ఘృతం చతుఃప్పలం చాపి పచేచ్చ మృదువహ్నినా. ౭౬౩
సుపిష్టస్తే మధునిభే ఖండం ప్రస్థద్వయం క్షిపేత్,
త్ర్యూషణంచ చతుర్జాతం గ్రంథికం చవ్యచిత్రకే. ౭౬౪
విడంగం రజనీయుగ్మం హాపుషాం వృద్ధదారుకం,
పౌష్కరం దీప్యపుష్పంచ సురదారుపునర్నవామ్. ౭౬౫
శ్వదంష్ట్రాం నింబరాస్నేచ శతపుష్పాం వరీం శటీం,
అశ్వగంధాత్మగుప్తేచ ద్రవ్యాణి పిచుమాత్రయా. ౭౬౬
క్షిప్త్వా యథా బలం సేవ్యం రసోనాఖ్యం రసాయనం,
సర్వాన్వాతా మయాన్శూల మపస్మార మురఃక్షతమ్. ౭౬౭
గుల్మోదరవమిప్లీహా వర్ధ్మ వృద్ధిక్రిమీన్జయేత్,
విబంధానాహశోషాంశ్చ వహ్నిమాంద్యం బలక్షయమ్. ౭౬౮
హిక్కాం శ్వాసంచ కాసాంశ్చ హ్యాపతంత్రకమేవచ,
ధనుర్వాతం తథా యామం పక్షఘాతాపతానకౌ. ౭౬౯
అర్ధితాక్షేపకౌ కుబ్జం హనుగ్రహాశిరోగ్రహౌ,
విశ్వాచీం గృధ్రసీం ఖల్లీం పంగువాతంచ సంధిజమ్. ౭౭౦
బాధిర్యం సర్వశూలంచ నాశయేదతివేగతః,
వాతవ్యాధిగజేంద్రస్య కేసరీవ కృతశ్శుభః. ౭౭౧
కఫవ్యాధిప్రశమనో బలపుష్టికరస్స్మృతః,

తా. ౧౦౨౪ తులములపాలలో బాగుగ నొలిచినవెల్లుల్లి ౬౪ తులములువైచి ఉడికించి పిదప ౧౬ తులములు నెయ్యివైచి చక్కగ మధువర్ణముగ పచనజేసి ౧౨౮ తులములు శర్కర, శొంఠి, మిరియాలు, పిప్పళ్ళు, లవంగపట్ట, లవంగపత్రి, ఏలకులు, నాగకేసరములు, మోడి, చవ్యము, చిత్రమూలము, వాయువిళంగములు, పసుపు, మానిపసుపు, కోదశరము, వృద్ధదారు, పుష్కరమూలము, ఓమపు పూవు, దేవదారు, గలిజేరు, పల్లేరు, వేప, రాస్న, సోపు, శతావరి, కచోరములు, పెన్నేరుగడ్డ, తీటకసిందవేరు వీనినన్నియు [illegible] చూర్ణించి ప్ర[illegible]కము ౧ తులమువంతున వైచి బాగుగ కలిసి బలాబల

మలచుదొరిగి సేవించిన సర్వవాతరోగములు, శూల, అపస్మారము, ఉరఃక్షతము, గుల్మము, ఉదరము, వాంతి, ప్లీహము, అండవృద్ధి, క్రిమి, మలబంధకము, ఆనాహవాతము, వాపు, అగ్నిమాంద్యము, మలక్షయము, ఎక్కిళ్ళు, ఊర్ధ్వశ్వాసము, దగ్గు, అపతంత్రకవాతము, ధనుర్వాతము, అంతరాయామవాతము, పక్షాఘాతము, ఆవతానకవాయువు, అర్దితవాతము, ఆక్షేపకవాతము, కుబ్జవాతము, హనుగ్రహవాతము, శిరోగ్రహవాతము, విశ్వాచీవాతము, గృధ్రసీవాతము, ఖల్లీవాతము, పంగువాతము, సంధివాతము, బధిరత్వము, సమస్తశూలలు, కఫము వీనిని శీఘ్రముగ నశింపజేయును. మరియు ఈలశునపాకము వాతవ్యాధియను యేనుగకు సింహమువలె నుండుటయేగాక బలము, పుష్టి వీనిని గలుగంజేయును.

## స్కంధవాతమునకు ఇంద్రవారుణీఘుటికలు

ఇంద్రవారుణికామూలం మాగధీ గుడసంయుతమ్. ౨౨౨
భక్షయేత్కర్షమాత్రంతు స్కంధవాతం హరం భవేత్,

తా. పాపరవేళ్ళు, పిప్పళ్లు వీనినిమాగ్గించి బెల్లముచేర్చి మర్దించి కర్షమాత్రము సేవించిన స్కంధవాతము నివర్తించును.

## మధువాతమునకు పిప్పల్యాదిఘుటికలు

పిప్పలీ పిప్పలీమూలం హింగుళంచ శిలాజితు. ౨౨౩
గుగ్గులుం వర్ధమానాంశాః మాతులుంకేన గుడేనవా,
పిష్ట్వా నిమ్మప్రమాణేన వటుకాః కారయేద్భిషక్. ౨౨౪
పథ్యాశుంఠ్యామృతాక్వాథ పిప్పలీ చూర్ణమిశ్రితం,
భక్షయేన్మాసమాత్రం తు మధువాతం వినాశయేత్. ౨౨౫

తా. పిప్పళ్ళు, మోడి, శుద్ధిచేసినయింగిలీకము, శుద్ధిజేసినశిలాజితు, గుగ్గులము వీని నన్నియు నేకోత్తరవృద్ధిభాగములుగ ఖల్వమునందునిచి తేనెవైచిగాని లేక బెల్లమువైచి గానినూరి నిమ్మప్రమాణము మాత్రలుజేసి పూట కొకమాత్ర చొప్పున కరక, శొంఠి, తిప్పతీగ వీనిని కషాయముబెట్టి పిప్పలిచూర్ణమునుచేర్చి యీఅనుపానముతో నెలరోజులు సేవించిన మధువాతము హరించును.

## స్నాయువాతమునకు ద్రాక్షాదిఘుటికలు

ద్రాక్షాయష్టిక ఖర్జూర మేలాత్వక్పత్రకేసరం,
ఆకులీం చందనం చైవ ముసలీకంద మేవచ. ౨౨౬
ప్రియాళు మజ్జానం తుల్యాం సర్వాంశం జాతికాఫలం,
సిందూరమష్టభాగం చ నవనీతేన మర్దితమ్. ౨౨౭

కారయేద్గుటికాస్సమ్యగ్భావదుపయోజయేత్,
స్నాయువాతం నిహంత్యాశు మహావీర్యకరీ మతా. ౭౭౮
ద్రాక్షాదిగుటికా హ్యేషా వృద్ధానాం స్త్రీరతిప్రదా,

తా. ద్రాక్ష, అతిమధురసము, ఖర్జూరము, ఏలకులు, లవంగపుచెక్క, లవంగపత్రి, నాగకేసరములు, నేలకంగేడుపిత్తులు, శ్రీగంధము, నేలతాడిగడ్డలు, చారపప్పు ఇవి యన్నియు సమభాగములు. వీనికిసమము జాజికాయలు వీనికన్నిటికి యెనిమిదవపాలు రససింధూరము వీనినన్నియు ఖల్వమునందువైచి వెన్నతో మర్దించి చిన్నచిన్నమాత్రలు చేసి సేవించిన స్నాయువాతము నశించును. నష్టవీర్యదోషమునుమాన్పి వీర్యవృద్ధి, దంత వృద్ధి వీనినిగలుగంజేయుటయేగాక వృద్ధులు స్త్రీలనురమించుటకు శక్తినిగనులుగంజేయును. (ఇందుకు పథ్యము మధురపదార్థములను సేవించవలయును.)

ఆఢ్యవాతమునకు ప్రభావతివటుకములు

భాగమేకంతు కర్పూరం తదర్ధం శుద్ధగంధకం. ౭౭౯
తత్సమాని విడంగాని జాతీపత్రం లవంగకం.
జాతీఫలం తథా హ్యేలాం వ్యోషం చాపి సమంసమం. ౭౮౦
శ్లక్ష్ణచూర్ణమిదం సర్వం మర్ధయేద్యామమాత్రకం.
గుడేన మాషమాత్రం తు వటికాం కారయేద్బుధః. ౭౮౧
ఇయం ప్రభావతీ నామ్నా హ్యాఢ్యవాతవినాశినీ,

తా. రసకర్పూరము ౧ భాగము, గంధకము ౪ భాగము, వాయంవిడంగములు ౪ భాగము, లవంగములు ౧ భాగము, జాపత్రి ౧ భాగము, జాజికాయ ౧ భాగము, ఏలకులు ౧ భాగము, శొంఠి ౧ భాగము, పిప్పలి ౧ భాగము, మిరియాలు ౧ భాగము వీనినన్నియు చూర్ణించి అందు బెల్లమువైచి కలిపి ఒకయామము మర్దించి మినుపగింజలంత మాత్రలుచేసి పూట కొకమాత్ర చొప్పున సేవించిన ఆఢ్యవాతము నివర్తించును.

పంగువాతమునకు ప్రభావతివటుకములు

హరిద్రా నింబపత్రాణి పిప్పలీ మరిచానిచ. ౭౮౨
విడంగం భద్రముస్తాచ జీరకం విశ్వభేషజం,
చిత్రకం సైంధవం కుష్ఠం విషం పాఠా హరీతకీ. ౭౮౩
ఏతాని సమభాగాని హ్యాజామూత్రేణ పేషయేత్,
[illegible]మాణవటికాశ్ఛాయా శుష్కాశ్చ కారయేత్. ౭౮౪

ఏకా వ్యుష్ణోదకైః పీతా విషూచీం చ వ్యపోహతి,
లూత విస్ఫోటభేదేచ గోమూత్రేణ విలేపయేత్. ౭౮౫
ఉషామూలేన పీతా చేత్సర్పదష్టవిషం హరేత్,
మేహే రక్తప్రవాహేచ శ్రీగంధేన సమం పిబేత్. ౭౮౬
అర్కక్షీరేణ సంలిప్తా వృశ్చికస్య విషం హరేత్,
హంతి పుష్పంచ పటలం రంభా కందరసాన్వితా. ౭౮౭
కాకమాచీరసైః పీతా తిమిరాణి వినాశయేత్,
నీలికాయా రసై రక్తా రక్తాక్షిత్వం వినాశయేత్. ౭౮౮
గుడేన భక్షితా పంగువాతరోగం వినాశయేత్,
భృంగరాజరసైః పీతా శిరోదాహం హరేద్భ్రశం. ౭౮౯
తండులోదకసంయుక్తా కాసం కృఛ్రం వినాశయేత్,
గోమూత్రేణ యుతా పీతా ప్లీహరోగం వినాశయేత్. ౭౯౦
ఛాగక్షీరసమాయుక్తా వటికా సాశ్వగంధికా,
పీతా మండలపర్యంతం రాజయక్ష్మవినాశినీ. ౭౯౧

తా. పసపు, వేపాకు, పిప్పళ్లు, మిరియాలు, వాయువిళంగములు, తుంగముస్తలు, జీలకఱ్ఱ, శొంఠి, చిత్రమూలము, సైంధవలవణము, చెంగల్వకోష్టు, అతివస, చిరుబొద్ది, కరక్కాయవాలుపు వీనినన్నియు సమభాగములుగ చూర్ణించి ఖల్వమునం దునిచి మేక మూత్రముతో నాలుగుయామములు మర్దించి శెనగలంతమాత్రలుజేసి యెండించి పూట కొకమాత్ర చొప్పున వేడినీళ్లతో సేవించిన విషూచి, గోమూత్రముతోనూరి శరీరమునకు లేపనముజేసిన లూత, విస్ఫోటకవ్రణములు, *నాగురువేరుయొక్క చందనముతో సేవించిన సర్పవిషములు, శ్రీగంధముతో సేవించిన ప్రమేహములు, కుసుమరోగములు, జిల్లేడు పాలచే నూరి లేపనముజేసిన తేలువిషము, అరటిదుంపరసముచే నూరి నేత్రములకువైచిన కంటిలోనుండు పూలు, పటలములు, నల్లకామంచిఆకురసముతో సేవించిన కన్నులయందు బుట్టు తిమిరరోగములు, నీలి ఆకుపసరుతోచాది నేత్రములకు అంజనంబిడిన రక్తోద్రేకము వలని నేత్రరోగములు, బెల్లముతోసేవించిన కుంగువాతరోగంబులును, గుంటగలిజేరాకు పసరుతోసేవించిన శిరోవాతము, శిరస్సునజనించుతాపము, బియ్యపుకడుగుతో సేవించిన కాస, మూత్రకృఛ్రములు, గోమూత్రముతో సేవించిన ప్లీహరోగములు, మేకపాలు, పెన్నేరుగడ్డచూర్ణముతో ౪౦ దినములు సేవించిన సర్వక్షయలు ఇవియన్నియు నశించును.

* నాగురు అనగా చేదానుగు (చేదుపొర). దీనికాయలతో నాగస్వరమనుబూరిని పాములవాండ్లు చేతురు.

### స్నాయువాతమునకు పంచాననకల్పము

మృతసూతం పలం గంధం కాంతం చాభ్రకమేవచ,
తామ్రభస్మమృతం సమ్యక్ నిష్కార్ధం శిఖితుత్థకమ్. ౭౯౨
సింధువారస్య భృంగస్య పత్రచూర్ణం పలత్రయం,
ఖాదిరం ద్విపలం చైవ సర్వం సంచూర్ణ్య నిక్షిపేత్. ౭౯౩
స్నిగ్ధభాండే వినిక్షిప్య ద్వికాలం చోష్ణవారిణా,
నిష్కార్ధమాత్రం సేవేత పథ్యం తక్రౌదనం హితమ్. ౭౯౪
లవణక్షారకామ్లాని వర్జయిత్వా నిషేకరం
చిరకాలసముద్భూతం వాతం స్నాయుకసంజ్ఞితమ్. ౭౯౫
నాశయేన్నాత్ర సందేహో ముక్తకం చూరగా ఇవ,

తా. రసభస్మము, గంధకము, కాంతభస్మము, అభ్రకభస్మము, తామ్రభస్మము ఇవి ప్రత్యేకముగ ౪ తులములు, శుద్ధిచేసినమైలుతుత్థము అర్ధనిష్కము, వావిలి, గుంటగలగర వీనిఆకులచూర్ణము ప్రత్యేకము ౩ పలములు, చండ్రచూర్ణము ౨ పలములు వీని నన్నియు నేకముగజేర్చి బాగుగ చూర్ణించి నేతితోమాగిన భాండమునందునిచి అర్ధనిష్క ప్రమాణము రెండుపూటలు వేడినీళ్ళతో పుచ్చుకొనిన చిరకాలముగ బాధింపుచుండెడి స్నాయువాతము నశించి శరీరముశుద్ధమగును. ఇందుకు పథ్యము ఉప్పు, కారము, పులుసు, మైథునము మొదలగువానిని వర్జించి మజ్జిగఅన్నమును భుజింపవలయును.

### పక్షఘాత అర్దిత వాతములకు భృంగాదినస్యము

భృంగైరండకనిర్గుండ్యో మత్స్యాక్షీచార్కపత్రకమ్. ౭౯౬
సతైలమరిచం నస్యం పక్షఘాతార్దితేషు చ,

తా. గుంటగలగర, ఆముదపుచిగురు, వావిలిచిగురు, పొన్నగంటిఆకు, జిల్లేడు చిగుళ్లు వీనినన్నియు సమభాగములుగ నూరి కల్కముచేసి కల్కమునందు మిరియాల చూర్ణము నూనె వైచి నస్యముచేయించిన పక్షఘాతవాతములు, అర్దితవాతము ఇవి నశించును.

### మూర్ఛావాతమునకు మధూకాదినస్యము

మధూకపిష్టం సితయా చ యుక్తం స్తన్యేన నస్యం వినిహంతిమూర్ఛామ్.
స్తన్యేన వేతుస్వరసేన నస్యాత్ సుచందనం చైవ నిహంతిమూర్ఛాం,

తా. ఇప్పపిండి, కలకండ వీనిని చనుబాలచే నూరి నస్యముచేసినను, లేక చను బాలు, బెత్తురసము, శ్రీగంధము వీనిని యేకముగ జేసి నస్యము జేసినను మూర్ఛావాతము

### అర్దితాదివాతములకు కాశ్మర్యాదినస్యము

కాశ్మరీ చవ్యకుష్ఠైశ్చ లవంగైర్దారుసైంధవైః. ౭౯౮
పిప్పల్యానస్యతో నశ్యేదర్దితః సహనుగ్రహః,

తా. నల్లగుమ్ముడుకొనలు, చవ్యము, చెంగల్వకోష్ఠు, లవంగములు, దేవదారు, సైంధవలవణము, పిప్పలి వీనినన్నియును సమభాగములుగ నీటితో నూరి నస్యముజేసిన అర్దితవాతము, హనుగ్రహవాతము నివర్తించును.

### మూర్ఛాదులకు కుంకుమాదినస్యము

కుంకుమం ఘృతసంయుక్తం మూర్ఛా పిత్తవికారనుత్. ౭౯౯
శిరోభ్రమహరం శ్రేష్ఠనస్యం వై నాత్ర సంశయః,

తా. కుంకుమపువ్వు నేతియందువైచి నస్యముజేసిన మూర్ఛ, పైత్యవికారము, కల్ద్రిప్పుట ఇవియన్నియు మానును. సంశయములేదు.

### సర్వవాతములకు త్రికటుకాదినస్యము

త్ర్యూషణం చిత్రకం చైవ లాంగలీ చేంద్రవారుణీ. ౮౦౦
వచామధూకబీజాని తథా పాఠానదీఫలమ్,
తాళకం వత్సనాభంచ హ్యంకోలం క్షారయుగ్మకమ్. ౮౦౧
ఏవం పంచదశైతాని సమభాగాని కారయేత్,
సూక్ష్మచూర్ణీకృతం చైవ నిర్గుండీ తింత్రిణీరసైః. ౮౦౨
ఆర్ద్రికస్వరసైర్మర్ద్యం త్రిధైవచ విచక్షణః,
ఏతన్నస్యం ప్రదాతవ్యమర్కమూలరసేన చ. ౮౦౩
అపస్మారంచ హృద్రోగం వాతసంకులమేవ చ,
ధనుర్వాతం భ్రమం హంతి హ్యున్మాదం సన్నిపాతకమ్. ౮౦౪
పూజ్యపాదకృతో యోగో నరాణాం హితకామ్యయా,

తా. శొంఠి, పిప్పలి, మిరియాలు, చిత్రమూలము, చన్నచర్లగెడ్డ, పాపరకాయలు, వస, ఇప్పవిత్తులు, చిరుబొద్దివేరు, సముద్రపాలవిత్తులు, శుద్ధతాళకము, శుద్ధవసనాభి, ఊడుగకొనలు, సర్జక్షారము, యవక్షారము వీనినన్నియు సమభాగములుగ సూక్ష్మముగ చూర్ణించి వావిలాకు, చింతాకు, అల్లము వీనిరసములతో మూడుదినములు మర్దించి (గురివిందగింజలంత మాత్రలుజేసి యెండించి పూటకొకమాత్ర చొప్పున జిల్లేడువేళ్లరసముతో సాది) నస్యముజేసిన అపస్మారము, హృద్రోగము, వాతరోగముచే ప్రజ్ఞ తెలియకపడుట, ధనుర్వాతము, భ్రమణవాతము, ఉన్మాదము, సన్నిపాతము ఇవియన్నియుం శమించును.

## వాతసాధ్యాసాధ్యములు

వాతః స్థానవిశేషాచ్చ భవేద్రోగవిశేషకృత్. ౮౦౫
ధనురాదిరసాధ్యస్తు ద్వంద్వలక్షణక స్తథా,
స్థాననామానురూపేణ లింగభేదాద్వినిర్దిశేత్. ౮౦౬
శుద్ధవాతహతం పక్షం కృచ్ఛ్రసాధ్యతమం విదుః,
హనుస్తంభార్దితాక్షేప పక్షఘాతాపతానకాః. ౮౦౭
కాలేన మహతా సాధ్యా హ్యసాధ్యాశ్చ చిరంగతాః,

తా. స్థానవిశేషమువలన వాతము రోగవిశేషముల జనింపజేయును. అందు ద్వంద్వలక్షణములుగలవాతము, ధనుర్వాతము మొదలగునవి అసాధ్యములు. ఇవి స్థాననామానురూపముగాను చిహ్నముల భేదములవలనను దెలిసికొనవలయును. (శుద్ధవాతజనితము) అనగా కేవలవాతజనితమైన పక్షవాతము కష్టసాధ్యము. హనుస్తంభ, అర్దిత, ఆక్షేప, పక్షాఘాత, అపతానక వాతములు చిరకాలసాధ్యములు. చాలాకాలము గడచినయెడల అవియు అసాధ్యములని దెలిసికొనవలయును.

## వాతరోగపథ్యములు

అభ్యంగో మర్దనం వస్తిః స్నేహాం స్వేదోవగాహనమ్. ౮౦౮
సంవాహనం సంశమనం ప్రవృత్తిర్వాతవర్జనం,
అగ్నికర్మోపనాహాశ్చ భూశయ్యాస్నానమాసనం. ౮౦౯
తైలద్రోణీ శిరోవస్తిశ్శమనం నస్యమాతపః,
సంతర్పణం బృంహణం చ కిలాటదధికూర్చికాః. ౮౧౦
సర్పిస్తైలం వసామజ్జా స్వాద్వమ్లలవణా రసాః,
నవీనాస్తిలగోధూమ మాషాస్సంవత్సరోషితాః. ౮౧౧
శాలయః షష్టికాశ్చాపి కులిత్థానాం రసాఃపురః,
గ్రామ్యానూపఖరోష్ట్రాశ్చ ఉరభ్రచ్ఛాగలాదయః. ౮౧౨
ఆమిషాః కోలమహిషన్యం కుఖడ్గిగజాదయః,
ఔదకా హంసకాదంబ చక్రవాకబకాదయః. ౮౧౩
బిలేశయా భేకగోధా నకులశ్చ ద్విజాతయః,
చటకః కుక్కుటోబర్హి స్తిత్తిరశ్చేతి జాంగలాః. ౮౧౪
శిలీంధ్రపర్వతోనక్రో *గర్గరః కవఈలిశః,

*ఇదిమొదలు మత్స్యజాతులు తెలుగున నేయే పేరులతో వాడబడునో విచారింపవలెను

ఏరండచులకీకర్మ శిశుమారస్తిమింగిలః. ౮౧౫
రోహితో మద్గురశ్శృంగీ వర్మీచ ఖుడిశోరఘుషః,
పటోలం శిగ్రువార్తాకం లశునం దాడిమద్వయం. ౮౧౬
పక్వం తాలం రసాలంచ లలదంబుపరూషకమ్,
జంబీరం బదరం ద్రాక్షా నాగరం గోమధూకజం. ౮౧౭
ప్రసారిణీ గోక్షురక శ్శ్వదంష్ట్రా వారిభద్రకః,
పయాంసిచ పయఃపేటీ రుబుతైలం గవాం జలం. ౮౧౮
మత్స్యండీకాచ తాంబూలం ధాన్యామ్లం తింతిడీఫలం,
స్నిగ్ధోష్ణానిచ భోజ్యాని స్నిగ్ధోష్ణం చానులేపనమ్. ౮౧౯
విశేషాత్పవనార్తానామామాశయముపాగతే,
పక్వాశయస్థే మాంసస్థే తథా స్నిగ్ధం విరేచనం. ౮౨౦
ప్రత్యష్ఠానాష్ఠానయోర్వా వర్తిగంధనదీపనం,
అష్ఠీలాఖ్యే మూత్రవిధిశ్శుక్రస్థే క్షయజిత్క్రియా. ౮౨౧
త్వఙ్మాంసాసృక్సిరాప్రాప్తే హితం శోణితమోక్షణమ్,
యథాక్రమం యథా వస్థం యథాచరణమేవ హి. ౮౨౨
వాతవ్యాధౌ సముత్పన్నే పథ్యమేతన్నృణాం భవేత్,

తా. అభ్యంజనము, మర్దనము, వస్తికర్మ, స్నేహము, చెమటదీయుట, అవగాహ స్నానము, అంగమర్దనము, వాతశామకక్రియలు, విరేచనము, గాలిలేనిస్థలమునందు వసించుట, వాతవేయుట, కట్లుకట్టుట, భూమిపై శయనించుట, స్నానము, ఆసనము, నూనెపాత్రయందు కూర్చుండుట, శిరోవస్తికర్మ, శమనక్రియ, నస్యము, ఒత్తడము వేయుట, సంతర్పణక్రియ, బృంహణక్రియలుజేయుట, మజ్జిగ తేట, నెయ్యి, నూనె వస, మజ్జ, తీపు, పులుసు, ఉప్పు ఈరసములు, క్రొత్తనువ్వులు, గోధుమలు, పాతపుద్దులు, ౬౦ దినములకు పండెడుధాన్యములయొక్క పాతబియ్యము, ఉలవలు, గుగ్గులము, గ్రామ్య అనూపమాంసము, మరియు గాడిదె, ఒంటె, పొట్టేలు మేక, పంది, దున్నపోతు, ఖడ్గమృగము, ఏనుగ, దుప్పి వీనిమాంసము, మరియు హంస, కలహంస, చక్రవాకము, కొంగ వీనిమాంసము, కప్పలు, ఉడుము, ముంగిస, ఎండ్రకాయలు వీనిమాంసము, ఊర పిచ్చుకలు, కోడి, నెమలి, తిత్తిరి వీనిమాంసము, జాంగలమాంసము, తుక్కగోడుగు, మొసలి, మరియు గర్గర, కవ, ఈలిశ, ఏరండ, చులకీ కర్మ; శిశుమార, తిమింగిల రోహిత, మద్గుర, శృంగి, వర్మి, ఖుడీశ యనుమత్స్యములు, మరియు పొట్లకాయ, మునగ

కాయ, వంకాయ, ఉల్లి, తియ్యదాడింబ, పుల్లదాడింబ, ఖాటిపండు, మామిడిపండు, పారుచుండెడినీరు, చిట్టీతపండు, నిమ్మపండ్లు, రేగుపండ్లు, ద్రాక్షపండు, కిచ్చిలిపండు, ఇప్పపూలు, ప్రసారిణిఆకు, పల్లేరుఆకు, పొన్నగంటికూర, కూర, వేప, పాలు, *పయఃపేటి, ఆముదము, గోమూత్రము, ఖండశర్కర, తాంబూలము, కూటిసీళ్లు, చింతపండు, మరియు స్నిగ్ధముగను, ఉష్ణముగనుండు [illegible], అనులేపనము, మిగుల వాతముచే పీడితులు, ఆమాశయాశ్రితవాతరోగులు, పక్వాశయస్థితవాతరోగులు, మాంసగతవాతరోగులు వీర్లకు స్నిగ్ధమగు భోజనము, విరేచనము, ప్రత్యాఖ్యాన వాయువుగలవారలకు, గుదవస్తి, లంఘనము, దీపనౌషధములు, అష్ఠీలావాతరోగులకు, మూత్రవిరేచనము, శుక్రగతవాతరోగులకు, క్షయనాశకౌషధములు, మరియు చర్మము, మాంసము, రక్తము, శిరలు వీనియందుండువాతవికారములకు రక్తముతీయుట, ఇట్టుల ఆయారోగులయొక్క క్రమ అవస్థలను అనుసరించి ఆచరించవలయును. ఇవి వాతరోగములకు పథ్యంబులని తెలిసికొనవలయును.

## అపథ్యములు

చింతాప్రజాగరణవేగవిధారణాని
  చ్ఛర్దిః శ్రమోనశనతా చణకాః కలాయాః. ౮౨౩
నీవారకంగుసరవైణవకోరదూష
  శ్యామాకచూర్ణకురువిందముఖాని యాని,
ధాన్యాని తాలతృణజాని చ రాజమాషా
  ముద్గాగుడాగతదినే సలిలం కరీరం. ౮౨౪
జంబూకశేరునలకం క్రముకం మృణాలం
  †లికూరబీజమపి తాలఫలాస్థిమజ్జా,
శాలూకతిందుకకటిల్లకజా రసాలం
  శింబీచవేత్రవరశారదముద్గకంచ. ౮౨౫
శీతాంబురాసభపయోపి విరుద్ధమన్నం
  క్షారోపి శుష్కపలలం క్షితజస్రుతిశ్చ,
క్షౌద్రం కషాయకటుతిక్తరసావ్యవాయో
  హస్త్యశ్వయానమపి చంక్రమణంచ ఖట్వా. ౮౨౬
అధ్వానినోఽశితవతోపి పునశ్చభుక్తిః
  స్నానం ప్రదుష్టసలిలే ద్విజఘర్షణంచ,

---

*[illegible]పాలమీగడ. † లికూరబీజముగా విచారింపవలెను.

నిశ్శేషతంత్ర పరికీర్తిత ఏష వర్గో
నృణాం సమీరణగదేషు సుఖదం న దత్తే. ౮౩౭

తా. ఎల్లపుడు చింత, మిగుల నిద్రమేలుకొనుట, మలమూత్రనిరోధము, వమనము నకు ఔషధము పుచ్చుకొనుట, మిక్కిలి శ్రమజెందుట, ఉపవాసముసేయుట, శెనగలు, కోడిశెనగలు, నీవారధాన్యము, కొఱ్ఱలు, పెరుగుమీదిమీగడ, వెదురుబియ్యము, చామ ధాన్యము, పిండి, కారుబియ్యము మొదలగునవి, తాటిపండు మొదలగునవి, తృణధాన్య ములు, అలసందలు, పెసలు, బెల్లముతోచేర్చినపదార్థములు, పాచినీరు, వెదురుమొలకలు, నేరేడుపండు, చౌటకొమ్ములు, తామరకాడలు, పోకలు, తామరతూండ్లు, లిక్షారబీజములు, తాటివిత్తులోనిమజ్జ, కలువదుంప, తుమికిపండ్లు, కాకర, మామిడిపండ్లు, చిక్కుడు, కందిపప్పు మొదలగునవి, పేముపండ్లు, చేపలు, పచ్చపెసలు, చల్లనినీళ్లు, గాడిదెపాలు, విరు ద్ధాన్నములు, క్షారములు, ఎండినమాంసములు, సెత్తురుదీయుట, లావుకమాంసము, ఒగరు పదార్థములు, మిగులకారము, చేదుపదార్థము, మైథునము, ఏనుగలు గుఱ్ఱములు వీనిమీద యెక్కిపోవుట, మిగుల తిరుగుట, మంచముమీద శయనించుట, కడుపుబ్బరముగ నుండు నపుడు భుజించుట, భోజనముజేసి మరల భోజనముజేయుట, దుష్టోదకస్నానము, పండ్లు గట్టిగ దోముట యివియన్నియు సమస్తవైద్యశాస్త్రములయందును వాతరోగముల కపథ్యం బులని చెప్పంబడియెను.

వాతప్రకరణంనామ సప్తమోవిలాసః.

---

# రక్తపిత్తప్రకరణమ్

## రక్తపిత్త కర్మవిపాకము

మద్యపో రక్తపిత్తీ స్యాత్స దద్యాత్సర్పిషో ఘటం,
మధునోర్ధఘటం చైవ సహిరణ్యం విశుద్ధయే. ౧

తా. పూర్వజన్మమందు మద్యపానముజేసినవాడు రక్తపిత్తరోగముగలవాడగును. ఆట్టిరోగి పూర్ణఘృతకుంభమును, అర్ధఘటము తేనెను, సువర్ణసహితముగ దానంబిడిన రక్త పిత్తము నివర్తించును.

## రక్తపిత్తమునకు జ్యోతిశ్శాస్త్రాభిప్రాయము

చంద్రక్షేత్రే యదా భౌమో జాయతే మనుజస్తదా,
రక్తపిత్తీ చ దుర్నామ నానావ్యాధిసమాకులః.

తా. చంద్రక్షేత్రమునందు అంగారకు డుండగ జనించిన మనుజుడు రక్తపిత్తము, దుర్నామరోగము, నానావ్యాధులు వీనిచే పీడింపబడును.

రక్తపిత్తం జ్వరం దాహమగ్నివాయ్వోరుపద్రవం,
లభతే నాత్ర సందేహశ్చంద్రమధ్యే యదా కుజః. 3
భౌమమంత్రజపః కార్యో హోమః ఖాదిరజైస్తిలైః;
ఘృతేనచ సమాయుక్తైర్దానం రక్తవృషస్యచ. ౪

తా. మనుజునిజన్మసమయమునందు అంగారకుడు చంద్రదశామధ్యగుడాయనేని ఆమనుజునికి రక్తపిత్తము, జ్వరము, దాహము, అగ్ని, వాయువు వీనివలన నుపద్రవము ఇవిసంభవించుగాన అంగారకమంత్రమును జపించి ఘృతసహితముగ చంద్రసమిధలు తిలలు వీనిచే హోమముచేసి రక్తవర్ణముగల వృషభమును దానంబిడిన పైజెప్పంబడిన వ్యాధులు నివర్తించును.

బిల్వచందన బలాశోణ పుష్పైరింగుదీకఫలినీ వకులైశ్చ,
స్నానముద్ధృతహిమగ్నియుతాభిర్భౌమదోషపరినివారణమాహుః.

తా. మారేడు, చందనము, చిట్టాముట్టి, గిలకపూలు, గారచెట్టుఆకు, ప్రేంఖణపుష్ప వకుళపుష్పము ఇవియన్నియు వైచి ఉదకము కాచి రోగికి స్నానముజేయించిన చంద్రస్థానస్థితాంగారకదోషము నివర్తించును.

## రక్తపిత్తనిదానము

ఘర్మవ్యాయామశోకాధ్వవ్యవాయైరతిసేవితైః,
తీక్ష్ణోష్ణక్షారలవణైరమ్లైః కటుభిరేవచ. ౬
పిత్తం విదగ్ధం స్వగుణైర్విదహత్యాశు శోణితం,
తతః ప్రవర్తతే రక్తమూర్ధ్వం చాధో ద్విధాపివా. ౭
ఊర్ధ్వం నాసాక్షికర్ణాస్యైర్మేఢ్రయోనిగుదైరధః,
కుపితం రోమకూపైశ్చ సమస్తైస్తత్ప్రవర్తతే. ౮

తా. ఎండ, వ్యాయామము, శోకము, మిగుల దూరమునడుట, మైథునము, తీక్ష్ణము, ఉష్ణము, యవక్షారాదిక్షారములు, ఉప్పు, పులుసు, కారము వీనిని మిక్కిలి సేవించిన పిత్తము కుపితమై తనదాహాదికగుణములచే రక్తమును త్వరితముగ ప్రకోపింపజేయును. పిదప ఆరక్తము ఊర్ధ్వముఖముగగాని, అధోముఖముగగాని లేక ఊర్ధ్వాధోముఖముగగాని వెడలును. ఊర్ధ్వమనగా ముక్కు, కన్ను, చెవులు, నోరు; అధః అనగ

శిశ్నము, యోని, గుదము మరియు రోగప్రాబల్యమున అతికుపితమైనయెడల సర్వరోమ కూపములవలన సగా వెడలును.

### ర క్తపి త్తమునకు పూర్వరూపము

సదనం శీతకామిత్వం కంఠే ధూమాయనం వమిః,
లోహగంధశ్చ నిశ్వాసో భవత్యస్మిన్భవిష్యతి. ౯

తా. శరీరము కృశించుట, శీతపదార్థములయందు ప్రీతిగలుగుట, కంఠమునందుండి పొగవెడలుట, వాంతి, నిట్టూర్పువిడిచిన యినుము వాసనగలుగుట ఇట్టిలక్షణములు రక్తపిత్తమునకు పూర్వరూపములని యెరుంగవలయును.

### ర క్తపిత్తాసాధ్య లక్షణము

మాంసప్రక్షాళనాభం క్వథితమివచ యత్కర్దమాంభోనిభంచ,
మేదఃపూయాస్రకల్పం యకృదివ యది వా పక్వజంబూఫలాభమ్.
యత్కృష్ణం యచ్చ నీలం భృశమతికుణపాహమోవి చోక్తైర్వికారై,
స్తద్వర్జ్యం ర క్తపి త్తం సురపతిధనుషాయచ్చ తుల్యం విభాతి. ౧౦

తా. ర క్తపి త్తము మాంసమునుకడిగిన నీరువలెగాని, కషాయమువలెగాని, బురదనీళ్లవలెగాని మెదడు, చీము, ర క్తము, మలము వీనివలెగాని పండిననేరేడుపండు వలెగాని, నల్లగగాని, నీలవర్ణముగగాని, పీనుగుకంపుగలదిగగాని ఇంద్రధనుస్సువలె నానా వర్ణములుగలదిగగానియుండిన దౌర్బల్యాదివికారములతోగూడిన అట్టిరోగిని వైద్యుడు విడువవలయును.

### వాతజర క్తపి త్తలక్షణము

శ్యావారుణం సఫేనం చ తనురూక్షంచ వాతికం,

తా. ర క్తపి త్తము నల్లగను, కొంచెమెఱ్ఱగను నురుగుతోగలిసియు సూక్ష్మముగను రూక్షముగను యుండిన యది వాతజన్యమని యెరుఁగవలయును.

### పైత్తికర క్తపి త్తలక్షణము

ర క్తపి త్తం కషాయాభం కృష్ణం గోమూత్రసన్నిభమ్. ౧౧
మేచకాగారధూమాభమంజనాభంచ పైత్తికం,

తా. ర క్తపి త్తము కషాయమువలెగాని, నల్లగగాని, గోమూత్రమువలెగాని, మయూరపు వేయుంమళివలెగాని, కరిధూమమువలెగాని, కాటుకవలెగానియుండిన పిత్తజమని యెర్గంగ వలయును.

### కఫజరక్తపిత్తలక్షణము

సాంద్రం సపాండు సస్నేహం పిచ్ఛిలంచ కఫాత్మకమ్. ౧౩

తా. రక్తపిత్తము గట్టిగను, యించుక తెల్లగను, జిడ్డుగను, జిగురుగ నుండిన కఫజన్యమని యెరుంగవలయును.

### కఫవాయుసంబంధమువలన రక్తపిత్తప్రవర్తన

ఊర్ధ్వగం కఫసంసృష్టమధోగం మారుతానుగం,

తా. రక్తపిత్తము ఊర్ధ్వముఖముగ వెడలిన కఫజమనియు, అధోముఖముగ వెడలిన వాతజమని యెరుంగవలయును. (ఇయసాధ్యము.)

### ద్వంద్వజసన్నిపాతరక్తపిత్తనిదానము

సంసృష్టలింగం సంసర్గాత్త్రిలింగం సాన్నిపాతికమ్. ౧౪

తా. రక్తపిత్తము ద్విదోషలక్షణయుక్తముగనుండిన ద్వంద్వజమనియు, త్రిదోషలక్షణయుక్తమైన సాన్నిపాతికమనియును నెరుంగవలయును.

### సాధ్యాసాధ్యరక్తపిత్తలక్షణములు

ద్విమార్గం కఫవాతాభ్యాముభాభ్యామనువర్తతే,
ఊర్ధ్వం సాధ్యమధో యాప్యమసాధ్యం యుగపద్గతమ్. ౧౫
ఏకమార్గం బలవతో నాతివేగం నవోత్థితం,
రక్తపిత్తం సుఖే కాలే సాధ్యం స్యాన్నిరుపద్రవమ్, ౧౬
ఏకదోషానుగం సాధ్యం ద్విదోషం యాప్యముచ్యతే,
యత్త్రిదోషమసాధ్యం తన్మందాగ్నే రతివేగవత్. ౧౭
వ్యాధిభిః క్షీణదేహస్య వృద్ధస్యానశ్నతశ్చ యత్,

తా. కఫము వాతము ఈరెంటివలన జనించిన రక్తపిత్తము క్రమముగ ఊర్ధ్వాధోమార్గములనుండి వెడలును. అందుఊర్ధ్వముఖముగ వెడలినది సాధ్యము, అధోముఖముగ వెడలినది యాప్యము, ఉభయమార్గములుగ వెడలిన యసాధ్యమనియు నెరుంగదగును. మరియు, బలవంతునికి నూతనముగ జనించి అతివేగములేక ఏకమార్గముగ వెడలినను లేక హేమంతశిశిరాదిఋతువులయందు ఉత్పన్నమైనను అది సుఖసాధ్యమని యెరుంగవలయును. మరియు నొకదోషమువలన జనించిన సుఖసాధ్యమనియు ద్విదోషమువలన జనించిన కష్టసాధ్యమనియు, త్రిదోషమువలనజనించిన రక్తపిత్తము, అగ్నిమాంద్యము అతివేగసహితముగ నుండునదియు అసాధ్యమని యెరుంగవలయును. మరియు వ్యాధివలన క్షీణించినవానికి, వృద్ధునికి, అన్నముతిననివానికి జనించిన రక్తపిత్తము అసాధ్యము యెరుంగవలయును.

### రక్తపిత్తోపద్రవలక్షణము

దౌర్బల్యం శ్వాసకాసజ్వరవమథుమదాః పాండుతా దాహమూర్ఛాః.
భుక్తే ఘోరో విదాహస్త్వధృతిరపి సదా హృద్యతుల్యా చ పీడా,
తృష్ణా కోష్ఠస్య భేదశ్శిరసిచ తపనం పూతినిష్ఠీవనత్వమ్. ౧౯
భక్తద్వేషావిపాకౌ వికృతిరపి భవేద్రక్తపిత్తోపసర్గాః,

తా. దుర్బలత్వము, శ్వాస, కాస, జ్వరము, వాంతి, మత్తత, శరీరము తెల్లగ నుండుట, తాపము, మూర్ఛ, అన్నము భుజించుటవలన, గుండెలో మిగుల మంట, అస్థైర్యము, సర్వకాలములయందు హృదయమున సహించతగనిపీడ, దప్పి, మలము వెడలునపుడు కోష్ఠస్థానమునందు నొప్పి, శిరస్సంతాపము, ఉమిసినయెడల దుర్గంధముగనుండుట, అన్నద్వేషము, అజీర్ణము ఇట్టివికారములు రక్తపిత్తోపద్రవములని యెరుంగవలయును.

### అసాధ్యలక్షణము

యేన చోపహతో రక్తం రక్తపిత్తేన మానవః. ౨౦
పశ్యేద్దృశ్యం వియచ్చాపి తచ్చాసాధ్యమసంశయం.
లోహితం ఛర్దయేద్యస్తు బహుశో లోహితేక్షణః. ౨౧
లోహితోద్గారదర్శీచ మ్రియతే రక్తపైత్తికః,

తా. ఏరక్తపిత్తమువలన రక్తముచెడియుండినమనుజుడు, ఆకసముపదుసటులను, రక్తవర్ణముగను జూచునో అట్టిమనుజుడు, జీవించడు; మరియు రక్తముగ్రక్కినను, కన్నులు మిక్కిలియెఱ్ఱగనుండినను, రక్తయుక్తముగ తేనుపువచ్చినను, సమస్తపదార్థములు రక్తవర్ణముగ గనిపించినను అట్టిమనుజుడు జీవించడు.

### రక్తపిత్తోపచారములు

అతిప్రవృద్ధదోషస్య పూర్వం లోహితపిత్తినః. ౨౨
అక్షీణ బలమాంసాగ్నేః కర్తవ్యమపతర్పణం,
ఊర్ధ్వగే రేచనం శస్తమధోగే వమనం హితమ్. ౨౩
పిత్తాస్రం శమయన్నాదౌ ప్రవృత్తం బలవత్స్రుతం,
హృత్పాండుగ్రహణీ రోగప్లీహగుల్మోదరాదిభృత్. ౨౪
క్షీణమాంసబలం బాలం వృద్ధం శోషానుబంధినం,
అవామ్యమవిరేచ్యం చ శమనైరైరుపాచరేత్. ౨౫
శాలిపర్ణ్యాదినా సిద్ధః పేయో యూషస్త్వధోగతే,
రక్తాతిసారహన్నా చ యోజ్యో విధిరశేషతః. ౨౬

కషాయాణి శీతాని రసాశ్చ జాంగలాః ప్రుతీనయూషాశ్చ సశాలిపిష్టకాః,
హితాని తైలాని చ రక్తపిత్తకే సశీతపేస్యుః కలసిత్తహానిదాః,
మసూరముద్గచణకా స్సమకుష్ఠాఢకీఫలాః,
ప్రశస్తా సూపయూషార్థే కల్పితా రక్తపిత్తినాం,

తా. రక్తపిత్తము జనించినమనుజునికి వాతపిత్తశ్లేష్మములు మిక్కిలి వృద్ధిజెందినప్పుడు బలమాంసములు క్షీణించకయుండెనేని ముందుగనుపవాసము చేయవలయును. మరియుం రక్తపిత్తము ఊర్ధ్వముఖముగ వెడలిన విరేచనమును, అధోముఖముగ వెడలిన వమనమును జేయించవలయును. మరియు బలవంతుడగు మనుజుడు ఆదియందే రక్తపిత్తమునకు చికిత్సజేయడేని హృద్రోగము, హృత్పాండు, గ్రహణి, ప్లీహ, గుల్మము, ఉదరము ఇవి మొదలగురోగములను గలుగంజేయును. మఱియు మాంసము, బలము ఇవి క్షీణించిన మనుజునికి, బాలులకు, వృద్ధులకు, శోషించినవారలకు, రక్తపిత్తరోగమునందు వమనవిరేచనములకు యివ్వంజనదు. శమనోపచారములు మాత్రము జేయందగును. మరియు రక్తపిత్తము అధోముఖముగ వెడలువానికి శాలిపర్ణ్యాదికషాయము. గంజి యివియొసంగి రక్తాతిసారనివర్తకములగు సర్వోపచారములం జేయవలయును. అవియెవ్వియనిన చల్లారిన పాలు, జాంగలాదిమాంసరసములు, గంజి, బియ్యపుపిండిరొట్టెలు, పిత్తహారములగుపదార్థములు, చిరుశెనగలు, పెసలు, శెనగలు, పిల్లిపెసర, కందులు వీనియూషము మొదలగు వానిని యివ్వందగును.

రక్తపిత్తకషాయములు:—

## రక్తపిత్తమునకు త్రిఫలాదికషాయము

త్రిఫలాకృతమాలభవం క్వథితం సితయామధునామిళితం హరతి,
ననుశోణితపిత్తరుజం వివిధం ఘనదాహయుతంచ సశూలగదమ్.

తా. కరక, తాడి, ఉశిరికలు, రేలవేరు వీనిని కషాయముబెట్టి చక్కెర తేనెచేర్చి యిచ్చిన నానావిధములగు రక్తపిత్తము, మిక్కిలి విదాహముతో కూడుకొనిన పిత్తశూల వీనిని నివర్తింపంజేయును.

## హ్రీబేరాదికషాయము

హ్రీబేరముత్పలం ధాన్యం చందనం యష్టికామృతా,
ఉశీరం చ వృషశ్చైషాం క్వాథస్సమధుశర్కరః. 30
పాయయేత్తేన సద్యోహి రక్తపిత్తం ప్రణశ్యతి,
రక్తపిత్తం జయత్యుగ్రం తృష్ణాం దాహ జ్వరం తథా. 3(

తా. కురువేరు, కలువపూలు, ధనియాలు, శ్రీచందనము, యష్టిమధుకము, శిప్ప ప, పట్టివేరు, అడ్డసరము వీనిని సమముగ జేర్చి కషాయముబెట్టి చక్కెర తేనె చేర్చి ఇచ్చిన ఉగ్రమగు రక్తపిత్తము, దప్పి, తాపము, జ్వరము వీనిని నశింపజేయును.

ఇక్ష్వాదికషాయము

ఇక్షూణాం మధ్యకాండాని సకందం నీలముత్పలం,
కేసరం పుండరీకస్య మోచం మధుకపద్మకే. ౩౨
వటప్రరోహాశ్శృంగాశ్చ ద్రాక్షాఖర్జూరమేవచ,
ఏతాని సమభాగాని కషాయముపకల్పయేత్. ౩౩
న్యుషితం మధుసంయుక్తం కషాయం శర్కరాన్వితం,
సప్రమేహం రక్తపిత్తం సప్రమేతన్నియచ్ఛతి. ౩౪

తా. గణుపులుతీసిన చెరుకుఖండములు, నల్లకలువసమూలము, శ్వేతకమలకేసరములు, *మోచరసము, అతిమధురము, పద్మకాష్ఠము, మఱ్ఱివూడకొనలు, ద్రాక్ష, ఖర్జూరము వీనిని సమభాగములుగ కషాయముబెట్టి అందు తేనె చక్కెరచేర్చి పుచ్చుకొనిన ప్రమేహముతో గూడిన రక్తపిత్తము మానును.

చందనాదికషాయము

చందనేంద్రయవాపాఠా కటుకా సుదురాలభా,
గుడూచీ వాలుకం లోధ్రం పిప్పలీ క్షౌద్రసంయుతమ్. ౩౫
కఫాన్వితం జయేద్రక్తం తృష్ణాకాసజ్వరాన్వితం,

తా. చందనము, కొడిసెపాల, విషబొద్ది, కటుకరోహిణి, దూలగొండి, తిప్పతీగ, కురువేరు, లొద్దుగ వీనిని కషాయముబెట్టి పిప్పలిచూర్ణముజేర్చి తేనెకలిపి సేవించిన కఫముతో గూడుకొనిన రక్తపిత్తము, దప్పి, కాస, జ్వరము వీనిని నశింపజేయును.

ఉశీరాదికషాయము

ఉశీరం చందనం పాఠా ద్రాక్షా మధుక పిప్పలీః. ౩౬
సంక్వాథ్య మధునా పీతం రక్తపిత్తహరం ధృవం,

తా. వట్టివేరు, చందనము, అగళుశొంఠి, ద్రాక్ష, యష్టిమధుకము, పిప్పళ్లు వీనిని సమభాగములుగ కషాయముబెట్టి, తేనెచేర్చి పుచ్చుకొనిన రక్తపిత్తము హరించును.

అమృతాదికషాయము

అమృతామధుకం చైవ ఖర్జూరం గజపిప్పలీ. ౩౭

*ఖూర్జుగుబంక.

... క్షౌద్రయుతో హ్యాసాం రక్తపిత్తవికారనుత్,

తా. ద్రాక్షతో, యష్టిమధుకము, ఖర్జూరము, గజపిప్పలి వీనిని సమభాగముగ కషాయముజేసి తేనెచేర్చి పుచ్చుకొనిన రక్తపిత్తము మానును.

## ముద్గాదికషాయము

ముద్గా స్సలాజా స్సయవా స్సకృష్ణా స్సోశీరముస్తాః సహచందనేన.
బలాజలైః సంక్వథితైః కషాయ స్సరక్తపిత్తం శమయత్యుదీర్ణం,

తా. పెసలు, వరిపేలాలు, యవలు, పిప్పళ్లు, వట్టివేరు, తుంగముస్తలు, చందనము, చిట్టాముట్టి, కురువేరు వీనిని సమముగ చేర్చి నలియగొట్టి కషాయముకాచి పుచ్చుకొనిన ఉత్కటమగు రక్తపిత్తము మానును.

## యష్ట్యాదికషాయము

యష్టి మధుసమాయుక్తం క్షీరం సంక్వాథ్య శీతలమ్. 39
శర్కరామధుసంమిశ్రం రక్తపిత్తహరం పిబేత్,

తా. యష్టిమధుకమును పాలయందువైచి కాచి చల్లార్చి చక్కెర తేనెచేర్చి సేవించిన రక్తపిత్తము నివర్తించును.

## ఆటరూషాదికషాయము

ఆటరూషకనిర్యూహే ప్రియంగూమృత్తికాంజనే. ౪౦
విపాచ్య లోధ్రం సక్షౌద్రం రక్తపిత్తహరం పిబేత్,

తా. అడ్డసరపురసము, ప్రేంఖణపువ్వు, ఎఱ్ఱమన్ను, రసాంజనము, లొద్దుగచెక్క వీనిని కషాయముకాచి అందు తేనెచేర్చి పుచ్చుకొనిన రక్తపిత్తము మానును.

## వాసాదికషాయము

వాసాశ్రితంచోత్పలమృత్ప్రియఙ్గులోధ్రాంజనాంభోరుహకేసరాఢ్యమ్.
పీత్వా సితా క్షౌద్రయుతం విజహ్యాత్పిత్తాసృజో వేగముదీర్ణమాశు,

తా. అడ్డసరము, నల్లకలువదుంపలు, ఎఱ్ఱమట్టి ప్రేంఖణము, లొద్దుగచక్క, రసాంజనము, కమలకేసరములు వీనిని కషాయముజేసి అందు చక్కెర తేనె చేర్చి పుచ్చుకొనిన వేగముగవచ్చు రక్తపిత్తము మానును.

## రక్తపిత్తకుఠారరసము

శుద్ధపారద బలిప్రవాళకం హేమమాక్షికభుజంగరంగకమ్. ౪౧
మారితంచ సమమేతదుత్తమం భావయేచ్చ సతతం ద్రవైస్త్రిశః,
చందనస్య కమలస్య మాలతీకోరకస్య వృషపల్లవస్యచ. ౪౨

ధాన్యవారణకణా శతావరీ శాల్మలీ వటజటామృతాద్రవైః,
రక్తపిత్తపరశూరసోత్తమోజాయతే సకలరక్తపిత్తినాం. ౪౪
ప్రాతదో మధువృషద్రవైః రసోఽం సేవితస్తు వసురక్తికామితః,
నాస్త్యనేన సమ ... ప్రహాశకే భేషజం కిమపి రక్తపిత్తినామ్.

తా. శుద్ధిచేసినరసము, గంధకము, ... గడభస్మము, సువర్ణమాక్షికభస్మము, నాగభస్మము, వంగభస్మము వీనిని సమభాగములుగ చేర్చి ఖల్వమునందునిచి శ్రీగంధము, కమలములు, జాజిమొగ్గలు, అడ్డసరపుఆకులు, ధనియాలు, గజపిప్పలి, చల్లపిల్లిగడ్డలు, బూరుగువేరు, మర్రిఊడలు, తిప్పతీగ వీనిరసములచే ప్రత్యేకము మూడుభావనలుజేసి కరాటమునం దుచుకొని దీనిని యెనిమిదిగురిగింజలప్రమాణము అడ్డసరపు ఆకురసము తేనెచేర్చి పుచ్చుకొనిన రక్తపిత్తము నివర్తించును. రక్తపిత్తముగలవారలకు దీనితో సమమగు ఔషధములేదని యెరుంగవలయును.

## సుధానిధిరసము

గంధం సూతం మాక్షికం లోహచూర్ణం సర్వం ఘృష్టం త్రైఫలేనోదకేన,
లోహే పాత్రే గోలికాసాచ కార్యా రాత్రౌ దద్యాద్రక్తపిత్తప్రశాన్త్యై.

తా. శుద్ధిజేసినగంధకము, రసము, స్వర్ణమాక్షికభస్మము, లోహభస్మము వీనినన్నియు సమముగ త్రిఫలకషాయముచే మర్దించి లోహపాత్రయందునిచి మాత్రలుచేసి రాత్రియందు సేవించిన రక్తపిత్తము మానును.

## రక్తపిత్తమునకుఖర్జూరాదిరసాయనము

ఖర్జూరప్రస్థయుగ్మంచ తత్సమం శర్కరాం క్షిపేత్,
గోక్షీరప్రస్థయుగ్మం చ శారిబాద్వయమేవచ. ౪౭
వ్యోషం త్రిజాతకం మాంసీ త్రిఫలాధాన్యకం మిశీ,
కచ్చూరం రేణుకాముస్తా చందనద్వయభార్గికే. ౪౮
తక్కోలమింద్రయవకోవరాళం కృష్ణజీరకం,
ఉశీరం వాలకం కుష్ఠం కపిత్థం త్వాక్షుకుంకుమే. ౪౯
కార్పాసబీజసారంచ ఫలం జాత్యాస్సపత్రకం,
వక్రైకం పలయుగ్మంచ సూక్ష్మచూర్ణం తు కారయేత్. ౫౦
క్షౌద్రమరం ప్రస్థయుగ్మంచ గోఘృతం ప్రస్థమేవచ,
లేహ్యపాకవిశేషేణ పాచయేదేతదుత్తమమ్. ౫౧

సేవయేద్బుద్ధిమాం శ్చైవ మాసం మాసత్రయం తు వా,
రక్తపిత్తం చామ్లపిత్తం శిరోభ్రమణపిత్తకమ్. ౫౨
పిటకాస్ఫోటకం పైత్తం వివిధం పిత్తముల్బణం,
వింశతిం పిత్తజాన్ రోగాన్ జ్వరం నానావిధం తథా. ౫౩
క్షయాంశ్చ వింశతిం చైవ హృల్లాస్యాదం చాగ్నిమాంద్యకం,
ఉన్మాదం శూలసంతాపే హ్యాజీర్ణారుచిదాహకమ్. ౫౪
పిపాసాం కంఠశోషం చ నాశయేన్నాత్ర సంశయః,
సర్వభూతహితం గోప్యం ఖర్జూరాదిరసాయనమ్. ౫౫

తా. ఖర్జూరపుపండ్లరసము ౨ ప్రస్థములు, (తూమెడునీళ్లయందునిచి కషాయము కాచి అందు) రెండుప్రస్థముల చక్కెరచేర్చి ఆవుపాలు ౨ ప్రస్థములు వైచి పక్వముగ వండి అందు సుగంధపాలవేళ్లు, గేదెసుగంధివేళ్లు, త్రికటుకములు, త్రిజాతకములు, జటామాంసి, త్రిఫలములు, ధనియాలు, సదాపాకు, కచ్చూరములు, రేణుకలు, తుంగముస్తలు, మంచిగంధము, రక్తచందనము, భారంగి, తక్కోలములు, కొడిశపాల, లవంగములు, నల్లజీలకఱ్ఱ, వట్టివేళ్ళు, కురువేరు, కోష్ఠు, వెలగపండు, ద్రాక్షపండ్లు, కుంకుమపువ్వు, ప్రత్తిగింజలపప్పు, జాజికాయ, జాపత్రి వీనినన్నియు ప్రత్యేకము ౨ పలములచొప్పున చేర్చి చూర్ణించి అందునిచి ౨ ప్రస్థములతేనె ౧ ప్రస్థము నెయ్యి కలిపి లేహ్యపాకముగవండి ధాన్యపుటమిడి ఒకమాసముగాని లేక మూడుమాసములుగాని సేవించిన రక్తపైత్యము, ఆమ్లపైత్యము, శిరోభ్రమణపైత్యము, పిటకలు, స్ఫోటకపైత్యము, వివిధపైత్యములు, వింశతిపైత్యరోగములు, నానావిధజ్వరములు, వింశతిక్షయలు, ఉన్మాదము, అగ్నిమాంద్యము, ఉన్మాదము, శూల, సంతాపము, అజీర్ణము, అరుచి, ఒడలుమంటు, దప్పి, కంఠశోష వీనిని నశింపజేయును.

## రక్తపిత్తమునకు ఉశీరాదిచూర్ణము

ఉశీరకాళీయకలోధ్రపద్మకం ప్రియంగుకా కట్ఫల శంఖగైరికం,
పృథక్పృథక్చందనతుల్యభాగకంసశర్కరంతండులధావనాప్లుతమ్.
సరక్తపిత్తం తమకం పిపాసాం దాహంచ పీతం శమయేద్ధి సద్యః,

తా. వట్టివేళ్ళు, మానిపసపు, లొద్దుగచెక్క, పద్మకాష్ఠము, ప్రేంకణము, కాయఫలము, శంఖము, గైరికము, చందనము వీనినన్నియు ప్రత్యేకము సమభాగములుగ చూర్ణించి చక్కెరచేర్చి కడుగునీళ్లతో పుచ్చుకొనిన రక్తపిత్తము, తమకము, దప్పి, దాహము వీనిని నశింపజేయును.

### మృద్వీకాదిచూర్ణము

మృద్వీకాం చందనం లోధ్రం ప్రియంగుం చ విచూర్ణయేత్.
చూర్ణమేతత్సి జేద్వాసారససమన్వితం,
నాసికా ముఖపాయుభ్యో యోనిమేఢ్రాచ్చ వేగతః. ౫౮
రక్తపిత్తం స్రవద్ధన్తి సిద్ధో యోగః సుపూజితం,
యచ్చ శస్త్రక్షతే చైవ రక్తం స్రవతి వేగతః. ౫౯
తదప్యనేన చూర్ణేన తిష్ఠత్యాశు ప్రచూర్ణితం,
మేఢ్రతోఽతి ప్రవృత్తే చ బస్తిరుత్తరసంజ్ఞితే. ౬౦

తా. ద్రాక్ష, చందనము, లొద్దుగ, ప్రేంకణము వీనిని సమముగ చూర్ణముజేసి తేనె, అడ్డసరపాకురసము వీనిలోకలిపి సేవించిన ముక్కు, ముఖము, గుదము, యోని, శిశ్నము వీనివలన వేగముగ స్రవించు రక్తపిత్తము మానును. మరియు శస్త్రక్షతమువలన స్రవించు రక్తమునకు లేపనముజేసిన నివర్తించును. మరియు, శిశ్నమువలన రక్తము మిగుల స్రవించుచున్నయెడల ఈచూర్ణముచేర్చిన అడ్డసరకషాయముతో ఉత్తరబస్తికర్మను జేయవలయును.

### చందనాదిచూర్ణము

చందనం నలదం లోధ్రముశీరం పద్మకేసరం,
నాగపుష్పంచ బిల్వంచ భద్రముస్తం సశర్కరమ్. ౬౧
హ్రీబేరం చైవ పాఠాచ కుటజోత్పలమేవచ,
శృంగబేరం సాతివిషా ధాతకీ సరసాంజనా. ౬౨
ఆమ్రాస్థిజంబుసారాస్థి తథామోచరసోపి చ,
నీలోత్పలం సమంగాచ సూక్ష్మైలా దాడిమీత్వచః. ౬౩
చతుర్వింశతిమేతాని సమభాగాని చూర్ణయేత్,
తండులోదకసంయుక్తం మధునాసహ యోజయేత్. ౬౪
అతిసారం హరేచ్ఛర్దిం స్త్రీణాం చాపి రజస్స్రుతిం,
ప్రచ్యుతానాంచ గర్భాణాం స్థాపనం పరమిష్యతే. ౬౫
అశ్వినోస్సమ్మతో యోగో రక్తపిత్తనిబర్హణః,

తా. చందనము, జటామాంసి, లొద్దుగ, వట్టివేరు, తామరకింజల్కములు, నాగకేసరములు, బిల్వఫలము, భద్రముస్తలు, శర్కర, కురువేరు, విషబొద్ది, కొడిశపాలవిత్తులు

కలువపూలు, శొంఠి, అతివస, ఆరెపువ్వు, రసాంజనము, మామిడివిత్తులలోనిపప్పు, నేరేడు విత్తులలోనిపప్పు, * మోచరసము, నల్లకలువపూలు, మంజిష్ఠ, ఏలకులు, దాడిమపండు పైతోలు ఈఇరువైనాలుగు వస్తువులను సమభాగములుగ చూర్ణించి బియ్యపుకడుగు తేనె వీనితో పుచ్చుకొనిన అతిసారము, ... స్త్రీలకు అతిరజస్స్రావము, గర్భస్రావము, రక్తపిత్తము వీనిని నివర్తింపజేయును. (ఈ అశ్వినీదేవతలచే నిర్మింపబడిన చందనాదిచూర్ణమని తెలియవలయును.)

## పత్రకాదిచూర్ణము

పత్ర త్వగేలానత చందనానాం శ్యామాస శుంఠీ మధుకోత్పలానామ్,
ధాత్రీసహాసాద్విగుణోత్తర ణాంచూర్ణంసితాష్టౌ ద్రసమన్వితానాం,
ఖాదే జ్జ్వరేచోత్కటరక్తపిత్తే కాసే క్షయే లోహితమూత్రకృచ్ఛ్రే.
రక్తాతి నిష్ఠీవనగాత్రసాదే దాహేచ సద్యస్స్మృతివిభ్రమేచ,
దేహస్థితే తూర్ధ్వగతేచ వాతే శ్వాసేషు హిక్కాసుహృదామయేషు
మనోభితాపే సతతాంగతాపే యోన్యామయే స ప్రదరే చరోగే,
రక్తేతిమాత్రం పతితేముఖాద్వా గుదాన్నసో మేఢ్రముఖాచ్చయోనేః.
రక్తస్య పిత్తస్య వినాశనార్థం సూక్తం వశిష్టేన చ పత్రకాది,

తా. ఆకుపత్రి ౨ భాగములు, దాల్చిన్ని ౪ భాగములు, ఏలకులు, ౬ భాగములు, గ్రంథితగరము ౮ భాగములు, చందనము ౧౦ భాగములు, నల్లతెగడ ౧౨ భాగములు, శొంఠి ౧౪ భాగములు, యష్టిమధుకము ౧౬ భాగములు, కలువగడ్డలు ౧౮ భాగములు, ఉసిరికెవలుపు ౨౦ భాగములు, అడ్డసరము, ౨౨ భాగములు వీనినన్నియు చూర్ణించి చక్కెర తేనెచేర్చి సేవించిన జ్వరము, ఘోరమైనరక్తపిత్తము, కాస, క్షయ, రక్తమూత్రకృఛ్రము, రక్తముమియుట, శరీరకృశత్వము, తాపము, స్మృతిభ్రంశము దేహస్థితవాతము, ఊర్ధ్వవాతము, ఉబ్బసము, ఎక్కిళ్లు, హృద్రోగము, మనస్సంతాపము, శరీరతాపము, యోనిరోగము, ప్రదరరోగము, ముఖము, గుదము, ముక్కు, శిశ్నము, యోని వీనివలన మిగుల రక్తమును స్రవింపజేయు రక్తపిత్తము వీనిని నశింపజేయును.

## కర్పూరాదిచూర్ణము

కర్పూరకంచ కంకోలం జాతీఫలదళే తథా. ౭౦
లవంగం స్యాత్సమరిచం కృష్ణా శుంఠ్యేకవర్ధితం,
చూర్ణం సమసితం హృద్యం దీపనం వహ్నికారకమ్. ౭౧

* మారుగుబంక.

రక్తపిత్తం ప్రతిశ్యాయం శ్వాసం కాసమరోచకం,
హృద్రోగంచ జయేచ్ఛీఘ్రమింద్రారిమశనిర్యథా. ౭౨

తా. పచ్చకర్పూరము ౧ భాగము, తక్కోలములు ౨ భాగములు, జాజికాయలు 3 భాగములు, జాపత్రి ౪ భాగములు, లవంగములు ౫ భాగములు, మిరియలు ౬ భాగములు, పిప్పళ్లు ౭ భాగములు, శొంఠి ౮ భాగములు వీనినన్నియు చూర్ణించి యీచూర్ణమునకు సమము చక్కెరచేర్చి కలిపి సేవించిన రక్తపిత్తము, పీనస, శ్వాస, దగ్గు అరుచి హృద్రోగము వీనిని నశింపజేయుటయేగాక అగ్నిదీప్తిని గలుగంచేయును.

## కూశ్మాండాది లేహ్యము

పురాణం పీనమానీయ కూశ్మాండస్య ఫలం దృఢం,
తచ్ఛిజా ధారబీజత్వక్ శిరాశూన్యం చ కారయేత్. ౭3

తత స్తస్యచ ఖండాని పచేజ్జలతులాద్వయే,
తస్మిన్నీ రేఽర్ధశిష్టేతు యత్నతశ్శీతలీకృతే. ౭౬

తాని కూశ్మాండఖండాని పీడయేద్దృఢవాససా,
యత్నత స్తజ్జలం నీత్వా పునః పాకాయ ధారయేత్. ౭౫

కూశ్మాండం శోషయేద్ఘర్మే తామ్రపాత్రే తతః క్షిపేత్,
క్షిప్త్వా త స్తఘృతప్రస్థం కూశ్మాండం తేన భర్జయేత్. ౭౬

మధువర్ణం తదాలోక్య తజ్జలం తత్ర నిక్షిపేత్,
సితాయాశ్చ తులాం తత్ర క్షిప్త్వా తల్లేహవత్పచేత్. ౭౭

సుపక్వే పిప్పలీ శుంఠీ జీరణం ద్వేపలే పృథక్,
పృథక్పలార్థం ధాన్యాకపత్రైలామరిచత్వచామ్. ౭౮

చూర్ణమేషాం క్షిపేత్తత్ర ఘృతార్ధం క్షౌద్రమావపేత్,
క్షౌద్రార్ధకాం సితాం ద్రాక్షాం సితార్ధాంచ వినిక్షిపేత్. ౭౯

ద్రాక్షార్ధాని లవంగాని కర్షం కర్పూరకం క్షిపేత్,
తదద్యథాగ్నిబలం ఖాదే ద్రక్తపిత్తీ క్షతక్షయీ. ౮౦

కాసీ శ్వాసీ తతశ్ఛర్ది తృష్ణా జ్వరనిపీడితః,
వృష్యం పునర్నవకరం బలవర్ణప్రసాధనమ్. ౮౧

ఉరస్సంధానకరణం బృంహణం సర్వబోధనం,
అశ్విభ్యాం నిర్మితం శ్రేష్ఠం కూశ్మాండకరసాయనమ్. ౮౨

తా. పండి పెద్దదిగనుండు బూడిదగుమ్మడికాయను దెచ్చి దానియందుండువిత్తులు, గుజ్జు, బెరడు మొదలగునవితీసివైచి ఖండములుగ తరిగి ౨౦౦ పలములనీళ్ళయందువైచి సగము మిగులునటులకాచి చల్లార్చి ఆకూశ్మాండఖండములను గట్టివస్త్రముచే పిండి ఆకషాయముకుంచి ఆఖండములను తామ్రపాత్రయందునిచి యెండించి ౧౬ పలముల నెయ్యి చేర్చి. తేనెవర్ణముగలుగునంతవరకు వేయించి ఆకషాయమును దానియందునిచి ౧౦౦ పలముల చక్కెరచేర్చి పాకముగనుండే దానియందు పిప్పళ్లు, శొంఠి, జీలకఱ్ఱ వీనిని ప్రత్యేకము ౫ పలములు చూర్ణించిచేర్చి మరియు ధనియాలు, ఆకపత్రి, మిరియాలు, దాల్చిన్ని వీనిని ప్రత్యేకము ౪ పలము చూర్ణించిచేర్చి, ౮ పలములు తేనె చక్కెర తేనెకు అర్ధముగను, చక్కెరలో సగము ద్రాక్ష, ద్రాక్షలోసగము లవంగములు, పచ్చకర్పూరము ౧ కర్షము వీనినన్నియుచేర్చిన సిద్ధమగు యీలేహ్యమును అగ్నిబలానుసారముగ సేవించిన రక్తపిత్తము, క్షతక్షయ, కాస, శ్వాస, ఛర్ది, తృష్ణాజ్వరము వీనిని నశింపజేయుటయేగాక వీర్యవృద్ధి, తారుణ్యము, బలము, వర్ణము, రోమ్ము పుష్టి, సర్వవృద్ధి వీనినిగలుగంజేయును. (ఇదియ అశ్వినీదేవతలచే రచియింపబడిన కూశ్మాండాదిలేహ్యమని యెరుంగవలయును.

## ఖండకూశ్మాండలేహ్యము

కూశ్మాండకస్య స్వరసపలానాం శతమాత్రకం,
రసతుల్యం గవాం క్షీరం ధాత్రీచూర్ణం పలాష్టకమ్. ౮౩
మృద్వగ్నినా పచేత్తావద్యావద్భవతి పిండవత్,
ధాత్రీ తుల్యాసితాయోజ్యాపలార్ధం లేహయేదను. ౮౪
ఖండకూశ్మాండకం హ్యేతదభ్యక్తమభ్యాసతో హరేత్,
రక్తపిత్తం హ్యమ్లపిత్తం దాహం తృష్ణాంచ కామిలామ్. ౮౫

తా. బూడిదెగుమ్మడికాయరసము ౧౦౦ పలములు, ఆవుపాలు ౧౦౦ పలములు, ఉశిరికెవొలుపు చూర్ణము ౮ పలములు వీనినన్నియుచేర్చి మందాగ్నిచే ముద్దయగు వరకు వండి చక్కెర ౮ పలములుచేర్చి కలిపి ౪ పలమువంతున భక్షించిన రక్తవాతము, ఆమ్ల పిత్తము, దాహము, దప్పి, కామిల ఇవి మానును.

## వాసాఖండాదిలేహ్యము

తులామాదాయ వాసాయాః పచేదష్టగుణే జలే,
తేన పాదావశేషేణ పాచయేదాఢకం భిషక్. ౮౬
విచూర్ణితాభయానాన్తు ఖండం శతపలం తథా,
శీతీ భూతే తతో దద్యాత్ క్షౌద్రస్యాష్టౌ పలానిచ. ౮౭

వంశోద్భవాచ చత్వారి పిప్పలీ ద్విపలం తథా,
చాతుర్జాతం పలం త్వేకం చూర్ణితం తత్ర దాపయేత్. ౮౭
రక్తపిత్తం నిహంత్యాశు కాసం శ్వాసం క్షతక్షయం,
విద్రధిం జాఠరం గుల్మం తృష్ణాహృద్రోగపీనసాన్. ౮౮
పలార్ధభక్షణం చాస్య యథేష్టం తత్ర భోజనం,

తా. అడ్డసరము ౧౦౦ పలములు, ౮౦౦ పలముల నీళ్లయందువైచి నాలవ భాగము మిగులునటులకాచి ౨౧౬ పలముల కరకచూర్ణము, కలకండ ౧౦౦ పలములు చేర్చి లేహ్యపాకముగవండి చల్లారినపిదప తేనె ౮ పలములు, తవక్షీర ౪ పలములు, పిప్పలిచూర్ణము ౨ పలములు, చాతుర్జాతకచూర్ణము ౧ పలము వీనినన్నియుచేర్చి కలిపి ½పలమువంతున సేవించిన రక్తపిత్తము, కాస, శ్వాస, క్షతక్షయ, విద్రధి, జాఠరరోగము, గుల్మము, తృష్ణ, హృద్రోగము, పీనస ఇవి నశించును. ఇందు కిచ్ఛాపథ్యం బిడవలయును.

## ఖండకావలేహ్యము

శతావరీ ముండితబలామృతాశ్చపలం త్వచాపుష్కరమూలభార్గ్యః.
వృషా బృహత్యౌ ఖదిరస్య మూలం పృథక్పృథక్పంచ పలప్రమాణం,
పక్వం జలే ద్రోణమితేష్టమాంశం యావద్భవేచ్ఛేష మథైవపూతమ్.
విమూర్ఛితస్యాపి నిధాయ ధీమాన్పలానిచ ద్వాదశ మాక్షికస్య,
తథా సువర్ణస్యచ లోహజస్య విద్యాద్ధితం ఖండఘృతే చతుల్యమ్.
దేయం పలం షోడశకం విధిజ్ఞో విపాచయేల్లోహమయే కటాహే,
గుడేన తుల్యంచ యదా భవేత్తత్తుగావిడంగం మగధేజశుంఠ్యౌ.
ద్వౌ జీరకౌ కర్కటకం వరాచధాన్యం తథా చోషణకేసరేచ,
పలప్రమాణం విదధీత తత్తత్సుఘట్టితం చూర్ణమిదం ఘృతేన. ౯౪
స్నిగ్ధేకటాహే ప్రణిధాయయుఞ్జ్యాత్కర్షప్రమాణం ప్రదదేచ్చ లేహ్యం,
ప్రభాతకాలేచ సదుగ్ధపానం గురూణి చాన్నానిచ భోజనాని. ౯౫
రక్తం సపిత్తం సహసా నిహన్తిరక్తప్రవాహంచ సరక్తశూలం,
రక్తాతిసారం రుధిరప్రమేహం తథైవ వస్త్రౌ నిహితం నరాణామ్. ౯౬
భగందరార్శః శ్వయథుం నిహన్తి తథామ్లపిత్తం కిల రాజరోగం,
విశేషతః కుష్ఠయుజశ్చ గుల్మాన్ బలప్రదం వృష్యతమం ప్రదిష్టమ్.
వాతరక్తం ప్రమేహంచ శీతపిత్తం వమిం కృమీన్,
శ్వయథుం పాండురోగం చకుష్ఠం ప్లీహోదరం తథా. ౯౭

ఆనాహం మూత్రసంస్రావ మమ్లపిత్తం నిహన్తిచ,
చక్షుష్యం బృంహణం వృష్యం మాంగల్యం ప్రీతివర్ధనమ్. ౯౯
ఆరోగ్యం పుత్రదం శ్రేష్ఠం కామాగ్నిబలవర్ధనం,
శ్రీకరం లాఘవకరం ఖలేశకార్శ్యం ప్రకీర్తితమ్. ౧౦౦
ఛాగపారావతం మాంసం తైత్తిరం క్రకలాసకం,
కురంగాః కృష్ణసారాశ్చ సర్వేషామేషాం ప్రయోజయేత్. ౧౦౧
నారికేళపయఃపానం సునిష్పన్నం వాస్తుకం,
శుష్కమూలకజీవన్తీ పటోలం బృహతీఫలమ్. ౧౦౨
వార్తాకంచ సుపక్వామ్రం ఖర్జూరం స్వాదుదాడిమం,
కక్కారపూర్వకాకా పంచమాంసం చానూపసంభవమ్. ౧౦౩
వర్జనీయం విశేషేణ ఖండకాద్యం సరుక్షతా,

తా. పిల్లపీచరగడ్డలు, బోదతరము, చిట్టాముట్టి, తిప్పతీగ ఇవి ప్రత్యేకము ౧ పలము, దాల్చిన్ని, పుష్కరమూలము, భారంగి, అడ్డసరము, వాకుడు, ములక, చంద్రవేళ్ళు వీనిని ప్రత్యేకము ౫ పలములవంతునచేర్చి ద్రోణప్రమాణోదకమునందునిచి యెనిమిదవభాగము మిగులునటులకాచి వడియగట్టి అందు స్వర్ణమాక్షికభస్మము ౧౨ పలములు, సువర్ణభస్మము ౧౨ పలములు, లోహభస్మము ౧౨ పలములు, కలకండ ౧౬ పలములు, నెయ్యి ౧౬ పలములు వీనినన్నియుంచేర్చి కలిపి లోహపాత్రయందు లేహపాకముగవండి పిదప తవక్షీరి, వాయువిళంగములు, పిప్పలి, శొంఠి, నల్లజీలకఱ్ఱ, తెల్లజీలకఱ్ఱ, కర్కాటకశృంగి, కరక, తాడి, ఉసిరికెలు, ధనియాలు, నాగకేసరములు వీనిని ప్రత్యేకము ౧ పలమువంతునచేర్చి చూర్ణించి పైజెప్పంబడిన లేహ్యమునందుచేర్చి కలిపి నేతితో మాగినకుండయందునిచి (ధాన్యపుటమిడి) ప్రాతఃకాలమున కర్షప్రమాణము పుచ్చుకొని పాలుతాగి, గుర్వన్నము లనుభక్షించిన రక్తపిత్తము, రక్తప్రవాహికము, రక్తశూల, రక్తాతిసారము, రక్తప్రమేహము, భగందరము, మూలవ్యాధి, వాపు, అమ్లపిత్తము, పిత్తము, క్షయ, కుష్ఠువు, గుల్మము, వాతరక్తము, ప్రమేహము, శీతపిత్తము, వాంతి, కృమి, పాండురోగము, ప్లీహ, ఉదరము ఆనాహము, మూత్రకృఛ్రము వీనినన్నిటిని నశింపజేయుటయేగాక నేత్రములకు హితము, పుష్టి, మాంగల్యము, సంతోషము, ఆరోగ్యము, పుత్రోత్పత్తి, కామము, అగ్నిబలము, సంపత్తు, లఘుత్వము వీనిని గలుగంజేయును. మరియు మేకమాంసము, పారావతమాంసము, తిత్తిరమాంసము, తొండమాంసము, లేడి, జింక వీనిమాంసముల నియ్యందగు నారికేళోదకపానము, చెంచలికూర, పరుగుకూరలు, ముల్లంగి, పాలకూర, పొట్లకాయ, ములక

కాయలు. వంకాయలు, మామిడిపండ్లు వీనిని తినవచ్చును. *కకారపూర్వకములగు శాకములు, అనూపజంతుమాంసములు ఇవియన్నియు వర్జ్యములని యెఱుంగవలయును.

— కామదేవఘృతము —

అశ్వగంధా తులైకా స్యాత్తదర్ధో గోక్షురః స్మృతః. ౧౦౪
బలామృతా శాలిపర్ణీ విదారీచ శతావరీ,
పునర్నవాశ్వత్థశుంగాః కాశ్మర్యాస్తు ఫలాన్యపి. ౧౦౫
పద్మబీజం మాషబీజం దద్యాద్దశపలం పృథక్,
చతుర్ద్రోణాంభసా పక్త్వా పాదశేషం శృతం నయేత్. ౧౦౬
జీవనీయగణః కుష్ఠం పద్మకం రక్తచందనం,
పత్రకం పిప్పలీ ద్రాక్షా కపికచ్ఛూఫలం తథా. ౧౦౭
నీలోత్పలం నాగపుష్పం శారిబే ద్వే బలే తథా,
పృథక్పృథక్కర్షభాగాః శర్కరాయాః పలద్వయమ్. ౧౦౮
రసశ్చ పౌండ్రకేక్షూణామాఢకంచ సమాహరేత్,
ఘృతస్య చాఢకం దత్వా పాచయేన్మృదునాగ్నినా. ౧౦౯
ఘృతమేతన్నిహంత్యాశు రక్తపిత్తమురఃక్షతం,
హలీమకం పాండురోగం వర్ణభేదం స్వరక్షయమ్. ౧౧౦
వాతరక్తం మూత్రకృచ్ఛ్రం పార్శ్వశూలంచ కామిలాం,
శుక్రక్షయమురోదాహం కార్శ్యమోజః క్షయం తథా. ౧౧౧
స్త్రీణాం చైవా ప్రజాతానాం గర్భదం శుక్రదం నృణాం,
కామదేవ ఘృతం నామ్నా హృద్యం బల్యం రసాయనమ్. ౧౧౨

తా. పెన్నేరుగడ్డ ౧ తులము, పల్లేరు ½ తులము, చిట్టాముట్టివేరు, తిప్పతీగ, ముయ్యాకుపొన్నవేళ్ళు, తెల్లనేలగుమ్ముడుగడ్డ, పిల్లపీచరవేళ్ళు, తెల్లగలిజేరు, రావివేళ్ళు, శొంతి, చల్లగుమ్ముడుపండ్లు, పద్మబీజములు, మినుములు వీనినన్నియు ప్రత్యేకము ౧౦ పలములుచేర్చి నాలుగుద్రోణములనీళ్ళయందువైచి నాలవపాలు మిగులునటుల కాచి అందు జీవనీయగణము, చెంగల్వకోష్టు, తామరకాడలు, రక్తచందనము, ఆకుపత్రి, పిప్పలి, ద్రాక్ష, దూలగొండివిత్తులు, నల్లకలువ, నాగకేసరాలు, సుగంధిపాల, గూడపాల, పెద్దముత్తవపులగ, చిన్నముత్తవపులగ వీనినన్నియు ప్రత్యేకము కర్షప్రమాణము కల్కముజేసి వైచి చక్కెర

* కాకర కామంచి కూష్మాండము కర్కటీ (దోస) కేముకము (కరవేల్లము) శాకమాచి)

౨ పలములు, చెరుకురసము అధికము, నెయ్యి అధికము చేర్చి మృద్వగ్నిచే ఘృతపక్వముగ వండిన సిద్ధమగును. దీనిని సేవించిన రక్తపిత్తము, ఉరఃక్షతము, హాలీమకము, పాండురోగము, వర్ణభేదము, స్వరక్షయము, వాతరక్తము, మూత్రకృచ్ఛ్రము, పార్శ్వశూల, కామిల శుక్రక్షయము, రోమ్ములయందుమంట, కృశత్వము, ఓజఃక్షయము వీనిని నశింపజేయుటయేగాక స్త్రీలకుగర్భము, పురుషులకుశుక్రవృద్ధి వీనిని గలుగంజేయును. హృద్యము, బల్యము, రసాయనము గూడనగును. ఇది కామదేవఘృత మనబడును.

## దూర్వాఘృతము

దూర్వామంబుజకింజల్కం మంజిష్ఠాంచైవ వాలకం,
శివాలోధ్రముశీరంచ ముస్తా చందనపద్మకే. ౧౧౩
విపచేత్కార్షికైః కల్కైర్ఘృతప్రస్థం సుఖాగ్నినా,
తండులాంబుహ్యజాక్షీరం దత్వా చైవ చతుర్గుణం. ౧౧౪
తత్పానాద్వమతో రక్తం నావనాన్నాసికాగతం,
కర్ణాభ్యాం యస్య గచ్ఛేచ్చ తస్య కర్ణే ప్రపూరణాత్. ౧౧౫
చక్షుస్స్రావిణి రక్తేచ పూరణాత్తేన చక్షుషోః,
మేఢ్రపాయుప్రవృత్తేషు వస్తినాచ ప్రణాశయేత్. ౧౧౬
రోమకూపే ప్రవృత్తేచ తదభ్యంగే ప్రయోజయేత్,
సర్వేషు రక్తపిత్తేషు తస్మాచ్ఛ్రేష్ఠమిదం ఘృతం. ౧౧౭

తా. గరికవేళ్ళు, తామరకింజల్కములు, మంజిష్ఠ, కురువేరు, కరకపించెలు, లొద్దుగపట్ట, వట్టివేళ్ళు, తుంగముస్తలు, చందనము, పద్మకము వీనిని ప్రత్యేకము ఒక తులముచూర్ణించి కల్కముజేసి ౧౬ పలముల నేతియందువైచి తండులోదకము, మేకపాలు వీనిని నెయ్యికి నాలుగింతలు అధికముగ చేర్చి మందాగ్నిచే ఘృతపక్వముగవండి సేవించిన రక్తవాంతి నివర్తించును. మరియు నస్యముజేసిన నాసారక్తము నివర్తించును. చెవులయందువైచిన కర్ణస్రావిరక్తము నివర్తించును. నేత్రములయందువైచిన నేత్రస్రావిరక్తము నివర్తించును. వస్తికర్మజేసిన మేఢ్రము, గుదము వీనివలన స్రవించురక్తము నివర్తించును. అభ్యంజనముజేసిన రోమకూపములవలన స్రవించురక్తము నివర్తించును. ఇటుల దీనిని సేవించిన సర్వరక్తపిత్తములు మానును. ఇది రక్తపిత్తములయందన్నిటియందు శ్రేష్ఠమైనది.

## దూర్వాతైలము

దూర్వా మధుక మంజిష్ఠా ద్రాక్షేక్షురసచందనైః,

శారిబాఘునక్తాహ్వా స్తైలప్రస్థం విపాచయేత్. ౧౧౮
క్షీరం చతుర్గుణం దత్వా సిద్ధమభ్యంజనే హితం,
రక్తపిత్తం హరత్యేతద్బల్యం వాతహరం తథా. ౧౧౯
దూర్వాతైలమితి ఖ్యాతం సువర్ణకరణం మహత్,

తా. గరికెవేళ్ళు, యష్టిమధుకము, మంజిష్ట, ద్రాక్ష, చెరుకురసము, శ్రీగంధము, సుగంధిపాల, తుంగముస్తలు, పసపు వీనినన్నిటిని సమభాగములు, తైలమొకప్రస్థము, తైలమునకు నాలుగింత లధికముగ పాలు వీనిన్నిటినిచేర్చి తైలపక్వముగ కాచి అభ్యంజనము చేసికొనిన రక్తపిత్తము వాతము వీనిని నశింపజేయుటయేగాక బలమును కాంతిని గలుగం జేయును.

### వృషాదిస్వరసము

వృషాపత్రాణి నిష్పీడ్య రసం సమధుశర్కరం. ౧౨౦
అనేన ప్రశమం యాతి రక్తపిత్తం సుదారుణం,

తా. అడ్డసరపాకురసమున తేనె, చక్కెరచేర్చి పుచ్చుకొనిన దారుణమగు రక్తపిత్తము నివారించును.

### వాసాస్వరసశ్రేష్ఠ్యము

వాసాయాం విద్యమానాయామాశాయాం జీవితస్యచ. ౧౨౧
రక్తపిత్తీ క్షయీ కాసీ కిమర్థమవసీదతి.

తా. భూమియందు రక్తపిత్తముగలవాడు, క్షయరోగముగలవాడు, కాసరోగము గలవాడు వీరలకు జీవితమందు ఆశయుండినయెడల అడ్డసరపాకురసముండగా వారెందుకు శ్రమపడెదరు?

### మధ్వాదిపేయము

మధ్వాటరూషకరసౌ యది తుల్యభాగౌ
కృత్వా నరః పిబత పుణ్యతరం ప్రభాతే. ౧౨౨
తద్రక్తపిత్తమతిదారుణముగ్రవశ్య
మాశు ప్రశామ్యతి జలైరివ వహ్నిపుంజః,

తా. తేనె అడ్డసరపాకురసము సమభాగములుగ జేర్చి ప్రాతఃకాలమునందు పుచ్చుకొనిన అతిదారుణమగు రక్తపిత్తము "ఉదకముచే అగ్నినశించుభంగి" శీఘ్రముగ నశించును.

### శతావర్యాదిపేయము

శతావరీ బలారాస్నా కాశ్మర్యైః పయసాన్వితైః. ౧౨౩
పాయయేద్రక్తపిత్తఘ్నం సద్యశ్శూలహరం శృతమ్,

తా. పిల్లపీచర, చిట్టాముట్టి, సన్నరాష్ట్ర, గుమ్ముడు, ఈత వీనిని కషాయముబెట్టి పుచ్చుకొనిన రక్తపిత్తము శూలల యివి నశించును.

### నాసారక్తమునకు హరీతక్యాదినస్యము

అభయా దాడిమీపుష్పం లాంగలీ పిష్టమంభసా. ౧౨౪
నస్యతో హన్తి నాసాయా రక్తస్రావమతిస్రుతమ్,
త్రిదినం శర్కరా క్షీరప్లుతం గోధూమచూర్ణకం. ౧౨౫
నాసారక్తం వారయతి వేగతో వహదప్యరమ్,

తా. కరక్కాయవలుపు, దాడిమపుష్పములు, నీటిపిప్పలి వీనిని నీళ్లచేనూరి నస్యముచేసినను మరియు చక్కెర, పాలు వీనిచే గోధుమచూర్ణమును మిళితముచే నస్యముజేసినను నాసారక్తము నివర్తించును.

### దాడిమీపుష్పాదినస్యములు

నస్యా ద్దాడిమపుష్పోత్థో రసో దూర్వాభవో తవా. ౧౨౬
నాసాస్రుతం శోణితౌఘం నివారయతి శీఘ్రతః,
ఆమ్రాస్థ్నశ్చ పలాండోర్వా నస్యం నాసావిరక్తజిత్. ౧౨౭
నాసాప్రవృత్తే రుధిరే జలనస్యం ప్రశస్యతే,

తా. దాడిమపుష్పరసము లేక గరికెరసము లేక మామిడివిత్తుయందలి పప్పురసము లేక వుల్లిగడ్డలరసము లేక నీళ్లు వీనిని నస్యముచేసిన నాసికమువలన స్రవించురక్తము నివర్తించు.

### ఆర్ద్రకాదినస్యము

శృంగీ గైరికయోః కల్కం ధాతక్యా మధుకస్యచ. ౧౨౮
ఘ్రాణస్రుతేఽసృజి ప్రోక్తం యోషిత్ క్షీరేణ నావనమ్,

తా. అల్లము, కావిరాయి, ఆరెపువ్వు, యష్టిమధుకము, వీనిని చూర్ణించి చనుబాలలోకలిపి నస్యముజేసిన నాసారక్తము నివర్తించును.

### రక్తపిత్తహరవమనములు

ముస్తేంద్రయవయష్ట్యాహ్వాం మదనాహ్వాం పయోమధు. ౧౨౯
మిశ్రితం వమనం యోజ్యం రక్తపిత్తహరంపరమ్,

తా. తుంగముస్తలు, కొడిశపాల, యష్టిమధుకము, ప్రియంగుపండ్లు, పాలు, తేనె వీనిని వైచి నూరి పుచ్చుకొనిన వమనమగు రక్తపిత్తము హరించును.

యష్టీమధుకసంయుక్తం సక్షౌద్రం వమనం హితమ్. ౧౩౦

తా. యష్టిమధుకమును చూర్ణించి తేనె చేర్చి పుచ్చుకొనిన హితమగువమనంబగును.

ఆరగ్వధాది రేచనము

ఆరగ్వధేన ధాత్ర్యావా త్రివృతా పథ్యయాథవా,
విరేచనం ప్రయోక్తవ్యం శర్కరామాక్షికోత్తరమ్. ౧౩౧

తా. రక్తపిత్తమునకు విరేచనమున కిచ్చునెడల రేలగిజరు, ఉశిరికెవలుపు, తెగడ, కరకపెంచెలు వీనిలో దేనినైన కషాయముబెట్టి అందు చక్కెర తేనెచేర్చి పుచ్చుకొన వలయును.

ద్రాక్షా మధుకకాశ్మర్యసితాయుక్తం విరేచనం,

తా. ద్రాక్ష, యష్టిమధుకము, గుమ్ముడు వీనిని చూర్ణించి చక్కెరచేర్చి పుచ్చుకొనిన విరేచనమగును.

రక్తపిత్తమునకు పథ్యములు

అధోగతే ఛర్దనమూర్ధ్వనిర్గమే విరేచనం స్యాదుభయత్ర లంఘనమ్.
పురాతనాః షష్టికశాలికోద్రవాః ప్రియంగునీవారయవాః ప్రసాదకాః,
ముద్గామసూరాశ్చణకా స్తువర్యో మకుష్ఠకాశ్చాగడువర్మిమతాస్సైః.
శశః కపోతో హరిణైణలావాః శరారిపారావతవర్తకాశ్చ,
బకా ఉరభ్రాశ్చ సకాలపుచ్ఛాః కపింజలాశ్చాపి కషాయవర్గాః. ౧౩౪
గవామజాయాశ్చపయో ఘృతంచ ఘృతంమహిషాశ్యః పనసంప్రియాళుః,
రంభాఫలం కాంచనతండులీయపటోలవేత్రార్ద్రకరీరకాణి. ౧౩౫
పురాణకూష్మాండఫలంచ పథ్యం తాలాని తద్బీజజలాని వాసా,
స్వాదూని చామ్లానిచదాడిమాని ఖర్జూర ధాత్రీ మిశినారికేళమ్. ౧౩౬
కసేరుశృంగాటకపౌష్కరాణి కపిత్థశాలూకపరూషకాణి,
భూనింబశాకం పిచుమందపత్రం తుంబీకళింగాని చ లాజసక్తూ. ౧౩౭
ద్రాక్షాసితా మాక్షికమిక్షువశ్చ శీతోదకం చోద్భిదవారి చాపి,
సేకావగాహౌ శ్శతధౌతసర్పిరభ్యంగయోగః శిశిరప్రదేశః. ౧౩౮
హిమానిలశ్చందనమిందుపాదాః కథావిచిత్రాశ్చ మనోనుకూలాః,
ధారాగృహం భూమిగృహం సుశీతం వైడూర్యముక్తామణి ధారణంచ.

రక్తోత్థితాంభోరుహపత్రశయ్యా క్షౌమాంబరం చోపవనం సుశీతం,
ప్రాయేణ వై చందనభూషితానామాలింగనం చాపి వరాంగనానామ్.
పద్మాకరాణాం సలిలాని నిషేవా చంద్రోదయానాం హిమశీకరాణామ్,
సుశీతలానాం గిరినిర్ఝరాణా మతిప్రశస్తానిచ కీర్తితాని. ౧౪౧
ప్రతీరనీరం హిమవాలుకాని పథ్యం నృణాం శోణితపిత్తరోగే,

తా. రక్తపిత్తము అధోముఖముగ వెడలువానికి వమనమునకును, ఊర్ధ్వముఖముగ వెడలువానికి రేచనమునకును ఇవ్వవలయును. మరియు ఉభయమార్గముల వెడలువానికి లంఘనము ౬౦ దినములపంటగలపాతబియ్యము, కొఱ్ఱలు, పెద్దకొఱ్ఱలు, నీవారధాన్యము, యవలు, పెసలు, చిరుశెనగలు, కందులు, అడవిపెసలు, గండమత్స్యములు, కుందేటి మాంసము, గువ్వపిట్టమాంసము, లేడిమాంసము, జింకమాంసము, లావుకమాంసము, అడవి లనెమలిపిట్టమాంసము, పావురపిట్టమాంసము, వెలిచపిట్టమాంసము, కొంగమాంసము, గొఱ్ఱె మాంసము రాబులుగుమాంసము, కపింజలమాంసము కషాయవర్గములు, ఆవు, మేక వీని పాలు, ఆవునెయ్యి, బఱ్ఱెనెయ్యి, పనసపండు, సారపప్పు, అరటిపండు, కాంచనపుకూర, చిఱ్ఱి కూర,పొట్లకాయ, వేపచిగురు, అల్లము, వెదురుమొలకలు, పాతబూడిదెగుమ్మడికాయ, తాటి పండు, తాటినుంగు(ముంజ)లనీరు, అడ్డసరము, తియ్యదాడిమఫలము, పుల్లదానిమ్మపండు, ఖర్జూరఫలము, ఉశిరికపండ్లు, సదాప, దొండకాయ, తుంగముస్తలు, పరికెగెడ్డ (శింగాడీ) పుష్కరమూలము, వెలగపండు, కందగడ్డలు, పేరీతపండు, నేలవేము, వేపచిగురు, అనప ఫలము, కొడిశపాల, పేలాలు, సత్తుపిండి, ద్రాక్ష, చక్కెర, తేనె, చెరుకు, శీతోదకము, ఊటనీరు, నీటియందుమునుగుట, నూరుమార్లుకడిగిననేతితో అభ్యంగము, చల్లనిప్రదేశము నందు సంచరించుట, చల్లనిగాలి, చందనము, వెన్నెల, చిత్రకథలనువినుట, ధారాగృహము, చల్లనిగృహము, వైడూర్యము, ముత్యము మొదలగుమణులుధరించుట, ఎఱ్ఱకలువలు, కమలములు, వీనిఆకులమీద శయనించుట, తెల్లనిపట్టువస్త్రములు, చల్లగనుండు నుద్యాన వనము, చందనమలదిన స్త్రీలనాలింగనము, సరస్సు, నదులు, చంద్రోదయము, మంచు బిందువులు, చల్లగనుండుసెలయేర్లు వీనియందు విహరించుట, దరులవెంబడినిలిచిననీరు, పచ్చ కర్పూరము ఇవి రక్తపిత్తముగలవారలకు పథ్యములని యెరుంగవలయును.

## అపథ్యములు

వ్యాయామాధ్వనిషేవణం రవికరాస్తీక్ష్ణాని కర్మాణిచ. ౧౪౨
శ్రోతో వేగవిధారణంచ పలలా హస్త్యశ్వయానాని చ,
స్వేదాంబుప్రతిధూమపానసురతక్రోధాః ఖలుస్యాద్గుడో. ౧౪౩

వార్తాకీ తిలమాషస్షపరధితక్షీరాణి కౌపంసయః,
తాంబూలం లలదంబుమద్యలశునం శింబీ విరుద్ధాశనం.  ౧౪౪
కట్వమ్లం లవణం విదాహిచ గణస్త్యాజ్యోఽస్రపిత్తే నృణాం,

తా. సంచరించుట, మార్గమునడచుట, సూర్యకిరణములు, ఉగ్రకర్మలు, మల మూత్రాదివేగనిరోధము, చాపల్యము, గుఱ్ఱములు, ఏనుగులు వీనిని సవారీచేసిపోవుట, చెమట, ధూమపానము, మైథునము, క్రోధము, బెల్లము, వంకాయలు, నువ్వులు, మినుములు, అవాలు, పెరుగు, పాలు, బావినీళ్లు, తాంబూలము, ఊటనీరు, మద్యము, ఉల్లిగడ్డలు, *శింబిధాన్యము, విరుద్ధాన్నము, కారము, పులుసు, ఉప్పు, విదాహపదార్థములు ఇవియన్నియు రక్తపిత్తరోగమునకు అపథ్యంబులని యెరుంగవలయును.

## చతుర్వింశతి పైత్యనిదానము

ఆవర్ణంచ వివర్ణంచ సూర్యావర్తంచ కామిలా,  ౧౪౫
ఆమ్లం రక్తం స్వేదకంచోన్మత్తం పౌండ్రకసర్పకం,
కరపాదంచ శీతంచ మూర్ఛామధురపుష్పకమ్.  ౧౪౬
క్రోధో భ్రంశశ్శిరఃక్షుచ్చతృష్ణాదుర్భాషచర్మణీ,
దుర్గంధం మదనం పిత్తం చతుర్వింశతిధా స్థితమ్.  ౧౪౭
పూర్వాచార్యైరిదం ప్రోక్తం శాస్త్రమార్గవిచారణాత్,

తా. ఆవర్ణపైత్యము, వివర్ణపైత్యము, సూర్యావర్తపైత్యము, కామిలాపైత్యము, ఆమ్లపైత్యము, రక్తపైత్యము, స్వేదపైత్యము, ఉన్మాదపైత్యము, పుండరీకపైత్యము, సర్పపైత్యము, కరపాదపైత్యము, శీతపైత్యము, మూర్ఛాపైత్యము, మధురపైత్యము, కుసుమపైత్యము, క్రోధపైత్యము, భ్రమపైత్యము, శిరఃపైత్యము, క్షుధాపైత్యము, తృష్ణాపైత్యము, దుర్భాషాపైత్యము, చర్మపైత్యము, దుర్గంధపైత్యము, మదనపైత్యములన పైత్యరోగములు యిరువదినాలుగువిధంబులుగ నుండునని పూర్వాచార్యులు వచించిరి.

## ఆవర్ణపైత్యలక్షణము

దేహనేత్ర భ్రమణకం మూర్ఛా స్వేదోఽతి తృష్ణితా.  ౧౪౮
మలమూత్రం పునర్ముక్తమావర్ణం పైత్యలక్షణం,

తా. దేహము, కన్నులు మొదలగునవి తిరుగుట, మూర్ఛ, చెమట, దప్పి, మల మూత్రములు మాటిమాటికి వెడలుట యిట్టిలక్షణములుగలది అవర్ణపైత్యమని యెరుంగవలయును.

* చిక్కుడు, అనుము మొదలైనవి.

—॥ వివర్ణపైత్యలక్షణము ॥—

స్వేదః కాంతిహీనత్వం తృష్ణా దేహశ్చ దౌర్గంధ్యం మలినాంగతా. ౧౪౯
రోమనాశశ్చ స్ఫోటో వివర్ణ లక్షణం మతం,

తా. చెమటబట్టుట, దానివలన దేహము కాంతిలేకయుండుట, దప్పిగలుగుట, దేహము దుర్గంధముగను మలినముగనుండుట, రోమములు నశించుట, తలవ్రేలబడుట, యిట్టిలక్షణములుగలది వివర్ణపైత్యమని యెరుఁగవలయును.

—॥ సూర్యావర్తపైత్యలక్షణము ॥—

సూర్యం దృష్ట్వా భ్రమే న్నేత్రం మూర్ఛాతీవ్రవిదాహకమ్.
సూర్యావర్తనపైత్యస్య లక్షణం శాస్త్రసమ్మతం,

తా. సూర్యునిజూచిన కన్నులుదిరుగుట, మూర్ఛజెందుట, తీవ్రమగుదాహము (మంట)గలుగుట ఇట్టిలక్షణములుగలది సూర్యావర్తపైత్యమని యెరుంగవలయును.

—॥ కామిలాపైత్యలక్షణము ॥—

ముఖం నఖం మలం మూత్రం పీతవర్ణం స్థితం పరమ్. ౧౫౧
తృష్ణామాంద్యం క్షుధామాంద్యం కామిలా పైత్యలక్షణం,

తా. ముఖము, గోళ్లు, మలము, మూత్రము, ఇవిపచ్చగనుండుట, దప్పి, ఆకలిలేకయుండుట ఇట్టిలక్షణములుగలది కామిలాపైత్యమని యెరుంగవలయును.

—॥ అమ్లపైత్యలక్షణము ॥—

ఆమ్లోద్గారశ్చ తృష్ణాచ హ్యరుచిః కాన్తిహీనతా. ౧౫౨
జిహ్వా త్వగ్వ్యాచలత్వం చ హ్యామ్లపిత్తస్య లక్షణం,

తా. పులిత్రేనుపువచ్చుట, పులుసుగవాంతివచ్చుట, దప్పి, అరుచి, కాంతిహీనత, నాలుక, చర్మము ఇవి అదురుట ఇట్టిలక్షణములుగలది అమ్లపైత్యమని యెరుంగవలయును.

అన్యచ్చ:—

అవిపాకక్లమోత్క్లేశ తిక్తామ్లోద్గారగౌరవైః. ౧౫౩
అరుచిః కంఠహృద్దాహమోహమూర్ఛాః క్వచిద్భ్రమః,
తిక్తామ్లకటుకోద్గారః శ్వాసహృల్లాసతాపకాః. ౧౫౪
ప్రలాపః కుక్షిరోధశ్చ హ్యామ్లపిత్తస్య లక్షణం,

తా. అమ్లపైత్యమునందు అజీర్ణము, అయాసము, కడుపులో త్రిప్పుట, చేదుగను పులుసుగను తేపులువచ్చుట, శరీరము భారముగనుండుట, అరుచి, కంఠమునందుతడిలేకయుండుట తాపము, మోహము, మూర్ఛ, ఒకానొకకాలమునందుభ్రమ, చేదుగను

పులుసుగను వగరుగను వాంతిచేయుట, ఉబ్బసము, ఓకిరింత, శరీరముమంట ప్రలాపము, కడుపుయందు బిగియబట్టుట ఇట్టిలక్షణములు గలిగియుండునని తెలిసికొనవలయును.

పునరన్యచ్చ:—

అమ్లాత్పిత్తాచ్ఛిరోఽర్తి ర్జ్వరతనుకృశతా కోష్ఠహృత్కంఠదాహః,
స్వేదో మూర్ఛాపిపాసా కఫసహిత వమిశ్చాస్య శోషోఽరసస్య,
వక్త్రఘ్రాణేన తస్మిన్ జఠరముపగతే చామ్లశేషస్య వాంతిః ౧౫౬
స్తిక్తామ్లోద్గారకండూ బహువిధపిటకామండలాస్యామ్లపిత్తే,

తా. ఆమ్లపిత్తమునందు తలనొప్పి, జ్వరము, శరీరకృశత్వము, కడుపు రొమ్ము పీనియందుతాపము, చెమట, మూర్ఛ, దప్పి, కఫసహితముగను పుల్లగను వాంతియగుట, కుక్షియందు వ్యాపించిన అమ్లపిత్తమువలన నోరు ముక్కు పీనియందు పుల్లగరసము వెడలుట, చేదుగను పులుసుగను త్రేనుపులు, దురద, నానావిధపిటకములు, దద్దులు ఇట్టి లక్షణములు గలిగియుండునని యెరుంగవలయును.

## రక్తపైత్యలక్షణము

రక్తవాంతి ర్మహాహిక్కా తాంబూలోపశమో న చ. ౧౫౭
దేహతాపో వికారశ్చ రక్తపైత్యస్య లక్షణం,

తా. నెత్తురుగ్రక్కుట, విశేషముగ ఎక్కిళ్లువచ్చుట, తాంబూలము సరిపడక యుండుట, దేహముమండుట, వికారము ఇట్టిలక్షణములుగలది రక్తపైత్యమని యెరుంగ వలయును.

## స్వేదపైత్యలక్షణము

అతిస్వేదో దుర్బలత్వం దేహంచ జలపూరితమ్. ౧౫౮
లక్షణం స్వేదపైత్యస్య విజ్ఞేయంచ చికిత్సకైః,

తా. మిక్కిలిచెమట, దౌర్బల్యము, దేహము జలపూరితముగనుండుట ఇట్టిలక్షణములుగలది స్వేదపైత్యమని యెరుంగవలయును.

## ఉన్మాదపైత్యలక్షణము

విదాహశ్చ వికారశ్చ వాంతిర్మూర్ఛా పరిభ్రమః. ౧౫౯
మలమూత్రం త్యజేచ్ఛీఘ్రమున్మత్తస్యచ భాషణం,
ఉన్మాదపైత్తికం హ్యేతల్లక్షణం సముదీరితమ్. ౧౬౦

తా. శరీరము మిక్కిలి మండుట, వికారము, వాంతి, మూర్ఛగలుగుట, శరీరము తిరుగుట, మలమూత్రములు శీఘ్రముగవెడలుట, పిచ్చివానివలె మాటలాడుట ఇట్టిలక్షణములుగలది ఉన్మాదపైత్యమని యెరుంగవలయును.

### పుండరీకపైత్యలక్షణము

పుండరీకాభపిటకాశ్చ రోమహర్షశ్చ కండురా,
ఉష్ణాతిశయనం తృష్ణా పుండరీకేచ పైత్తికే. ౧౬౧

తా. శరీరమునందు తెల్లతామరవంటి పొక్కులుగలుగుట, గగుర్పొడుచుట, దురదగలుగుట, మిగులఉష్ణముగనుండుట, దప్పిగలుగుట ఇట్టిలక్షణములుగలది పుండరీకపైత్యమని యెరుంగవలయును.

### భుజంగపైత్యలక్షణము

భుజంగచర్మవద్దేహా వైవర్ణ్యం మూర్ధ్ని వాతకం,
అరుచిః కుష్ఠరోగశ్చ హ్యంగే చైవ విదాహకః. ౧౬౨
భుజంగపైత్యస్యాసాధ్యం లక్షణంచ ప్రకీర్తితం,

తా. దేహము పాముకుబుసమువలెనుండి వివర్ణమగుట, శిరోవాతము, అరుచి, కుష్ఠువు, విదాహముగలుగుట ఇట్టిలక్షణములుగలది భుజంగపైత్యమనంబడును. (ఇది యసాధ్యము.)

### కరపాదపైత్యలక్షణము

కరపాదే తీవ్రదాహో హ్యంగే వాతాచ్చ శోషణమ్. ౧౬౩
వేదనాకరపాదస్య లక్షణం పైత్యకస్యచ,

తా. చేతులుకాళ్లుమండుట, దేహము వాతమువలన శుష్కించుట, వేదన ఇట్టిలక్షణములుగలది కరపాదపైత్యమని యెరుంగవలయును.

### శీతపైత్య లక్షణము

శీతపైత్యేఽరుచిశ్శైత్యం మందాగ్నిశ్చ భ్రమస్తథా. ౧౬౪
మూర్ఛా తదుపరి స్వేదో జ్ఞేయో వైద్యవిశారదైః,

తా. అరుచి, చలవ, మందాగ్ని, భ్రమ విశేషమూర్ఛగలిగి చెమటబట్టుట యిట్టిలక్షణములుగలది శీతపైత్యమని యెరుంగవలయును.

### మూర్ఛాపైత్య లక్షణము

అరుచిర్మధురం వక్త్రం ప్రసేకో భ్రాన్తమూర్ధతా. ౧౬౫
శిరోరోమాంచకశ్చైవ మూర్ఛాపైత్యస్య లక్షణం,

తా. అరుచి, నోరులియ్యగనుండుట, నోటనీరుకారుట, తలదిరుగుట, వాంతి గలుగుట, గగుర్పాటు ఇట్టిలక్షణములుగలది మూర్ఛాపైత్యమని యెరుంగవలయును.

### మధురపైత్యలక్షణము

అరుచిర్మధురే పైత్త్యే ప్రస్వాపః కాలేచ కోపితా. ౧౬౬
శిరోభ్రమణవాంత్యార్త్యై [illegible] రోమాంచ హర్షణం,

తా. అరుచి, ప్రాతఃకాలమున పిత్తప్రకోపము, తలదిరుగుట, నోరుజియ్యగ నుండుట, వాంతి, రోమాంచము ఇట్టిలక్షణములుగలది మధురపైత్యమని యెరుంగ వలయును.

### కుసుమపైత్యలక్షణము

రక్తప్రవాహోతి తృష్ణా హ్యోత పాసమానం తథా. ౧౬౭
నాసికాయాస్స్రవద్రక్తం కుసుమం పైత్త్యకం విదుః,

తా. నోట రక్తముగ్రక్కుట లేక ముక్కునుండి రక్తముస్రవించుట, మిక్కిలిదప్పి, యెండసరిపడక పోవుట ఇట్టిలక్షణములుగలది కుసుమపైత్యమని యెరుంగవలయును.

### క్రోధపైత్యలక్షణము

తామసం చాపి దుర్భాషా గతి స్తీవ్రాతికోపనమ్. ౧౬౮
క్రోధనాఖ్యస్య పైత్త్యస్య లక్షణం పరికీర్తితం,

తా. తామసాచారము గలిగియుండుట, దుర్భాషలాడుట, నాడికి తీవ్రగమనము గలుగుట, విశేషక్రోధముగలుగుట యిట్టిలక్షణములుగలది క్రోధపైత్యమని యెరుంగ వలయును.

### భ్రంశపైత్యలక్షణము

అపభ్రంశో మతి స్తంభస్సదా చింతానిరీక్షణమ్. ౧౬౯
సంభాషణమతిక్రోధాద్భ్రంశపిత్తస్య లక్షణం,

తా. తబ్బిబ్బుమాటలాడుట, యేమియుతోచకనుండుట, యెల్లప్పుడుచింత, రెప్పపాటులేకచూచుట, మిగుల క్రోధముగమాటలాడుట ఇట్టి లక్షణములుగలది భ్రంశపైత్యమని యెరుంగవలయును.

### శిరఃపైత్యలక్షణము

సదా మూర్ధ్నిభ్రమశ్చైవ ప్రసేకారుచివాంతయః. ౧౭౦
అమ్లద్వేషశ్చ సంతాపశ్శిరఃపైత్త్యస్య లక్షణం,

తా. సదా తలదిరుగుట, నోటనీరుకారుట, అరుచి, వాంతి, పులుపుసరిపడకయుండుట, శరీరతాపము ఇట్టిలక్షణములుగలది శిరఃపైత్యమని తెలియవలయును.

### క్షుధాపైత్యలక్షణము

తీవ్రక్షుథాంగదాహశ్చ హ్యన్నం క్షిప్రం తు జీర్యతే. ౧౭౧
నేత్రశూలం తథా హిక్కా క్షుథాపిత్తస్య లక్షణం,

తా. తీవ్రమగు ఆకలియుండుట, శరీరమునందు విదాహము, శీఘ్రముగ అన్నము జీర్ణించుట, నేత్రశూల, ఎక్కిళ్లు ఇట్టిలక్షణములుగలది క్షుధాపైత్యమని యెరుంగవలయును.

### తృష్ణాపైత్యలక్షణము

ప్రాతఃకాలేతితృష్ణాచ తాపో వక్షస్థలే గళే. ౧౭౨
తృష్ణా పైత్యస్య విజ్ఞేయం లక్షణంచ భిషగ్వరైః,

తా. ప్రాతఃకాలమునందు మిక్కిలి దప్పిగలుగుట, రొమ్ము, కంఠము వీనియందు మంట యిట్టిలక్షణములుగలది తృష్ణాపైత్యమని యెరుంగవలయును.

### దుర్భాషాపైత్యలక్షణము

శరీరం కార్శ్యయుక్తం చ సర్వకార్యేష్వసక్తతా. ౧౭౩
స్వప్నాలాపో వపుశ్శీర్ణం దుర్భాషాపైత్యకం విదుః,

తా. శరీరకృశత్వము, దేనియందిష్టములేకయుండుట, స్వప్నమునందు కలవరించుట, శరీరము శిథిలముగనుండుట ఇట్టిలక్షణములుగలిగినది దుర్భాషాపైత్యమని యెరుంగవలయును.

### చర్మపైత్యలక్షణము

జిహ్వాంగచర్మశీర్ణత్వం కరపాదోష్ఠశీర్ణతా. ౧౭౪
అతి కండ్వాబలం హిక్కా చర్మపిత్తస్య లక్షణమ్,

తా. నాలుక, శరీరము అరచేతులు, కాళ్ళు పెదవులు మొదలగువానియందు చర్మమూడుట, శరీరమునందు మిగులదురద, బలహీనత, ఎక్కిళ్ళు ఇట్టిలక్షణములుగలది చర్మపిత్తమని యెరుంగవలయును.

### దుర్గంధపైత్యలక్షణము

అంతర్దాహో బహిశ్శీతం దుర్గంధం స్వేదకస్తథా. ౧౭౫
దుర్గంధపిత్తస్యైతత్తు లక్షణం సముదాహృతమ్,

తా. శరీరమునందు లోపలదాహము, శరీరము వెలపలచల్లగనుండుట, చెమట, శరీరదుర్గంధము ఇట్టిలక్షణములుగలది దుర్గంధపైత్యమని యెరుంగవలయును.

## మదనపైత్యలక్షణము

తాంబూలచర్వణేనైవ మూర్ఛా రతిషు మోహనమ్. ౧౭౮
శిరోభ్రమణకం చైవ మాదనం పిత్తలక్షణం,

తా. తాంబూలము వేసికొనగనే మూర్ఛకలుగుట, రతివిలాసమునందు తెలివితప్పుట, తలదిరుగుట యిట్టిలక్షణములుగలది మదనపైత్యమని యెరుంగవలయును.

## చతుర్వింశతిపిత్తములకు, ఏలాదిచూర్ణము

ఏలా లవంగంచ ఘనశ్చ భద్రంపాషాణభేదీచ శిలాజితంచ. ౧౭౭
తక్కోలకం చందనజీరకేచ దార్వీంగ యష్టానకులీవరీచ,
ఏకైకవృద్ధిక్రమభాగయుక్తంతచూర్ణ మాత్రంచ గుడూచిసారమ్. ౧౭౮
సర్వస్యతుల్యాసితాచ శుభ్రాభక్ష్యం ద్వికాలం ననుకర్షమాత్రం,
హన్తిం ప్రమేహం గ్రహణీంచసారం తత్సోమరోగం హ్యతిమూత్రరక్తం.
పైత్యేషు సర్వేష్విదమేవశస్తం శుక్లస్య వృద్ధిం జనయేత్సుతం చ,
ఏలాదిచూర్ణం త్విదమాశ్వినేయవి నిర్మితం మానవరక్షణాయ. ౧౮౦

తా. ఏలకులు ౧ తులము, లవంగములు ౨ తులములు, తుంగముస్తలు ౩ తులములు, భద్రముస్తలు ౪ తులములు, కొండపిండిపేళ్ళు ౫ తులములు, కర్పూరశిలాజితు ౬ తులములు, తక్కోలములు ౭ తులములు, మంచిగంధపుపొడి ౮ తులములు, జీలకఱ్ఱ ౯ తులములు, మ్రానిపసపు ౧౦ తులములు, ఉశిరికపప్పు ౧౧ తులములు, పిల్లపీచరవేళ్ళు ౧౨ తులములు, తంగేడువిత్తులు ౧౩ తులములు వీనినన్నియు చూర్ణించి చూర్ణమునకు సమము తిప్పసత్తుచేర్చి వీనికన్నిటికి సమము చక్కెరచేర్చి ప్రాతస్సాయంకాలములయందు కర్షమాత్రము చొప్పున సేవించిన సర్వప్రమేహములు, గ్రహణి, అతిసారము, సోమరోగము, బహుమూత్రము, రక్తస్రావము, సర్వపైత్యములు నశించుటయేగాక శుక్రవృద్ధి, పుత్రోత్పత్తి, వీనిని గలుగంజేయును. ఇది మనుష్యరక్షణమునకు అశ్వినీదేవతలచేత నిర్మింపబడిన ఏలాదిచూర్ణ మనబడును.

## భ్రంశపిత్తమునకు భృంగరాజచూర్ణము

భృంగరాజరసే ప్రస్థే సాధితే మరిచాఞ్జలౌ,
అభయా పిప్పలీభార్గీ సైంధవం పుష్కరాహ్వయం, ౧౮౧
అక్షప్రమాణకం చూర్ణం మిశ్రయిత్వా మధుప్లుతమ్,
భక్షయేత్ప్రాతరుత్థాయ భ్రంశపిత్తం నియచ్ఛతి. ౧౮౨

తా. మిరియాలను అంజలిప్రమాణము గ్రహించి, అందు గుంటగలగరఆకురసము ౧ ప్రస్థముపైచి యెండించి చూర్ణముజేసి కరక్కాయ, పిప్పళ్ళు, గంటుభారంగి, సైంధవలవణము, పుష్కరమూలము (లేక అముదపువేళ్లు) వీనినన్నియు ప్రత్యేకముగ చూర్ణించి ప్రత్యేకము అక్షప్రమాణముకలిపి తేనెతో సేవించిన భ్రంశపిత్తము నివర్తించును.

అవర్ణపైత్యమునకు పైత్యాంతకరసము

మృతసూతాభ్రసుం లోహం తీక్ష్ణం మాక్షీకతాళకమ్,
గంధకం మర్దయేత్తుల్యం యష్టీద్రాక్షామృతాద్రవైః. ౧౮౩
జలమంటపజైః పాఠా ద్విపైర్వైదారికాద్రవైః,
మర్దయేచ్చ దినం ఖల్వే కృత్వా క్షౌద్రయుతా వటీ. ౧౮౪
నిష్కమాత్రా నిహంత్యాశు పిత్తం పిత్తజ్వరం క్షయమ్,
దాహం తృష్ణాం శ్రమం శోషం హంతి పిత్తాంతకో రసః. ౧౮౫
సితాక్షీరం పిబేచ్చాను యష్టీక్వాథం సితాన్వితం,
పిబేద్వా పిత్తశాంత్యర్థం శీతతోయేన వాలకమ్. ౧౮౬

తా. పాదరసభస్మము, అభ్రకభస్మము, అయోభస్మము, తామ్రభస్మము, ఉక్కుభస్మము, మాక్షికభస్మము, తాళకభస్మము, గంధకము వీనినన్నియు ఖల్వమునందుంచి యష్టిమధుకము, ద్రాక్ష, తిప్పతీగె, నీటిమీదపెరిగెడుకూర (నీరుతూటు) విషబొద్ది, నేలగుమ్మడుగడ్డ వీనిరసములతో ఒకదినము నూరి నిష్కమెత్తు మాత్రలంజేసి పూటకొక మాత్రచొప్పున పంచదారతోగాని లేక తేనెతోగాని లేక పంచదార, పాలు వీనితోగాని లేక యష్టిమధుకకషాయమునందు పంచదారవైచి ఆకషాయముతోగాని లేక కురువేరు చూర్ణమును చల్లనినీళ్లయందుకలిపి ఆయనుపానముతోగాని పుచ్చుకొనిన అవర్ణపైత్యము వింశతి, పిత్తములు, పిత్తజ్వరము, క్షయ, దాహము, దప్పి, శ్రమ, శోష ఇవి యన్నియు హరించును.

వివర్ణపైత్యమునకు బడబాగ్నిరసము

పారదం గంధకం చైవ భస్మ లోహాష్టకం సమం,
కుమారీస్వరసేనైవ మర్దితం యామమాత్రకమ్. ౧౮౭
గుంజామాత్రం ప్రదాతవ్యం వివర్ణే పిత్తకే సదా,
నిహన్యాత్సర్వపిత్తార్తిం యోగోయం బడబాగ్నికః. ౧౮౮

తా. శుద్ధిచేసినపాదరసము, శుద్ధగంధకము, తీక్ష్ణభస్మము, అయోభస్మము, తగరభస్మము, నాగభస్మము, రజితభస్మము, సువర్ణభస్మము, తామ్రభస్మము, కాంతభస్మము

పీనినన్నియు సమభాగములుగ ఖల్వమునందువైచి కలుబందరసముతో నొకయామము మర్దించి గుంజాప్రమాణము మాత్రలుజేసి ప్రాతఃకాలమాత్ర చొప్పున పిప్పలిచూర్ణముతో సేవించిన వివర్ణపైత్యము మొదలు సర్వపైత్యములు నివర్తించును.

సూర్యావర్తపైత్యమునకు మృగజరసము

శుద్ధసూతం సమం గంధం టంకణంచ మనశ్శిలా,
ఏలాతక్కోల జాతీఫలం సమభాగంచ ఖల్వకే. ౧౮౯
శతావరీరసేనైవ దినసం సప్తయేద్ధ్రువం,
శర్కరామధుయుక్తం సూర్యావర్తం నిహంతి చ. ౧౯౦
మృగజాఖ్యో రసోహ్యేష భృగుజ్యపాదవినిర్మితః,

తా. రసము, గంధకము, వెలిగారము, మణిశిల, ఏలకులు, తక్కోలము, జాజికాయ వీనిని సమభాగములుగ ఖల్వమునందుంచి పిల్లపీచరవేళ్లరసముతో ఒకదినము నూరి గుంజామాత్రము మాత్రలుచేసి ప్రాతఃకాలమాత్ర చొప్పున (జీలకఱ్ఱచక్కెర వీనితోగాని) తేనె శర్కర వీనితో(గాని)సేవించిన సూర్యావర్తపైత్యము నివర్తించును. ఇది భృగుజ్యపాద నిర్మితమైన మృగజరసము.

కామిలాపైత్యమునకు కపర్దకరసము

రసభస్మ సమం గంధమేలావాలకటంకణే. ౧౯౧
అమృతాశీరకస్థాద్రౌ సమభాగం విచూర్ణయేత్,
ఆర్ద్రకస్య రసైః ఖల్వే ద్వియామాంతం విమర్దయేత్. ౧౯౨
జీరకస్య కషాయేణ ద్విగుంజం భక్షయేత్సదా,
కామిలాపిత్తనాశాయ కపర్దకరసః పరః. ౧౯౩

తా. రసభస్మము, శుద్ధగంధకము, ఏలకులు, కురువేరు, పేల్చినవెలిగారము, తిప్పసత్తు, వట్టివేళ్ళు, చెంగల్వకోష్ఠు, తుంగగడ్డలు వీనినన్నియు సమభాగములుగ చూర్ణించి ఖల్వమునందువైచి అల్లపురసముతో రెండుయామములు మర్దించి రెండుగుంజముల ప్రమాణము మాత్రలుజేసి ప్రాతఃకాలమాత్ర చొప్పున జీలకఱ్ఱకషాయముతో సేవించిన కామిలాపైత్యమును నశింపజేయును. ఇది కపర్దకరసము.

అమ్లపైత్యమునకు సుధానిధిరసము

గంధకం పారదం చాభ్రమేలాగ్రంధికకేసరే,
సమభాగయుతం ఖల్వే జీరకేణ చ మర్దితమ్. ౧౯౪

కాచకూప్యాం పచేత్ క్షిప్త్వా ద్వియామంతు తుషాగ్నినా,
స్వాంగశీతలముద్ధృత్య ద్విగుంజం భక్షయేత్సదా. ౧౯౫
శర్కరామధుసంయుక్తమమ్లపిత్తవికారనుత్,
సుధానిధిరసో నామ సర్వపిత్తవినాశనః. ౧౯౬

తా. శుద్ధిచేసినగంధకము, శుద్ధరసము, అభ్రకభస్మము, ఏలకులు, మోడి, నాగకేసరములు వీనినన్నియు సమభాగములుగ ఖల్వమునందు వైచి జీలకఱ్ఱకషాయముతో ఒక దినము మర్దించి గాజుకుప్పెయందునిచి తుషాగ్నిచే రెండుజాములు పుటంబిడి స్వాంగశీతలమునదీసి రెండుగుంజములయెత్తు తేనెతోగాని లేక చక్కెరతోగాని సేవించిన అమ్లపైత్యము నశించును. ఇది పిత్తహరమగు సుధానిధిరసము.

### అమ్లపిత్తమునకు సంజీవరసము

రసగంధకతామ్రాణి కాంతభస్మ సమాంశకం,
ముసలీరసస్సమ్మర్ద్యం కాచకుప్యాం వినిక్షిపేత్. ౧౯౭
పాచయేద్వాలుకాయంత్రే ద్వియామాంతే సముద్ధరేత్,
సిందూరం త్రిఫలావ్యోషం క్షారం లవణపంచకమ్. ౧౯౮
హింగుగుగ్గులువహ్నీచ కుబేరాక్షిశ్చ టంకణం,
దీప్యత్రయం చ జాతిశ్చ సూరణం విశ్వవత్సకే. ౧౯౯
శిగ్రుద్వయం తథా పుంఖం వ్యాఘ్రీత్రయపటోలకే,
రాక్షసీం వజ్రవల్లీంచ కటభీక్షురపీలుకమ్, ౨౦౦
సమభాగాని సంచూర్ణ్య ఖల్వమధ్యే వినిక్షిపేత్,
భృంగజనార్ద్రకజంబీరరసైః కుర్యాచ్చ భావనాః. ౨౦౧
నిష్కార్ధం మధునా లేహ్యం యామేయామేచ భక్షితం,
అమ్లపిత్తం నిహంత్యాశు సర్వవ్యాధిహరఃపరః ౨౦౨
కుర్యాత్ప్రాణపరిత్రాణం సంజీవరస ఉత్తమః,

తా. రసము, గంధకము, తామ్రభస్మము, కాంతభస్మము వీనినన్నియు సమభాగములుగవైచి నేలతాడిగడ్డలరసముచే మర్దించి గాజుకుప్పెయందునిచి వాలుకాయంత్రమున రెండుయామములు వండి స్వాంగశీతలమునదీసి ఖల్వమునందునిచి ఆసిందూరమును బాగుగ చూర్ణించి పిదప శొంఠి, పిప్పలి, మిరియాలు, కరక, తాడి, ఉసిరికలు, ద్విక్షారములు, పంచలవణములు, ఇంగువ, మహిసాక్షి గుగ్గులము, చిత్రమూలము, గచ్చపప్పు, [illegible], ఖురాసానీఓమము, ఓమము, అజామోదము జాజికాయలు, అడవికండ,

అల్లము, కొడిశెపాల, మునగవేరు, కారుమునగవేరు, నులువెంపలివేరు, నేలముష్టాక, పెద్దములక, రామములక వీనివేళ్ళు, చిత్రమూలము, బలురక్కసిమంప, నల్లేరు, వరనోగు, నేలగోలిమిడి, గాడిదగడపవేళ్ళు వీనినన్నియు ప్రత్యేకము రసమునకు సమభాగములుగ వైచి బాగుగ మర్దించి నెల్లుల్లి, అల్లము, నిమ్మపండ్లు వీనిరసములతో ప్రత్యేకముగ మూడేసి భావనములుజేసి రెండుయామము కొకపర్యాయము అర్ధనిష్కముపంతున తేనె అనుపానముతో గాని, లేక తమలపాకుల అనుపానముతోగాని సేవించి (వేడినీళ్లను పుచ్చుకొని)న ఆమ్ల పైత్యము, (గ్రహణి, అజీర్ణము మొదలగురోగములన్నియు) నశించును. ఇది సంజీవ రసము.

## ఆమ్లపిత్తమునకు, పిత్తభంజనరసము

పారదం గంధకం తామ్రం ముసలీరసమర్దితమ్. ౨౦౩
కాచకూప్యాం వినిక్షిప్య వాలుకాయంత్రకే తథా,
పచేద్విప్రహరం చూర్ణ్య ఖల్వామధ్యే వినిక్షిపేత్. ౨౦౪
త్రిక్షారం పంచలవణం హింగు గుగ్గులుకుష్ఠకం,
కటుత్రయంచ త్రిఫలాం గాంధారీం జాతికద్వయమ్. ౨౦౫
దీప్యత్రయం త్రిఫేనంచ *ముసాంబ్రం విషవత్సకం,
ఏలాద్వయంచ సౌభాగ్యం కౌబేరం వహ్నిమూలకమ్. ౨౦౬
తింత్రిణీఫలకగ్రంథీ చూతం దాడిమకం ఫలం,
సమభాగాని సంచూర్ణ్య ఖల్వామధ్యే వినిక్షిపేత్. ౨౦౭
భావయేత్సప్తవారం చ శృంగబేరర చ సేనతు,
నిష్కార్ధం మధునా లేహ్యం యామేయామేచ తత్పరైః. ౨౦౮
ఆమ్లపిత్తం నిహంత్యాశు గ్రహణీచ వినశ్యతి,
పిత్తభంజననామాయం శంకరేణ ప్రకల్పితః. ౨౦౯

తా. పాదరసము, గంధకము, తామ్రభస్మము వీనినన్నియు సమభాగములుగ ఖల్వమునందువైచి నేలతాటిగడ్డలరసముచే మర్దించి ఘుటికలుజేసి కాచకుప్పెయందునిచి వాలుకాయంత్రమున రెండుయామములువండి స్వాంగశీతలమునదీసి పిదప త్రిక్షారములు, పంచలవణములు, వేల్చినఇంగువ, మహిసాక్షి, గుగ్గులము చెంగల్వకోష్ఠము, త్రికటుక ములు, త్రిఫలములు, గంజాయివిత్తులు, జాజికాయ, జాపత్రి, ఓమము, ఖురాసాని ఓమము, అజామోదము, పోస్తుకాయ, గసగసాలు, నల్లమందు, మూసాంబ్రం, అతివస,

* ముసాంబ్ర మనుపదము దేశ్యము.

కొడిశెపాల, ఏలకులు, పెద్దపిలకలు, వెలిగారము, గచ్చపప్పు, చిత్రమూలము, చింతపండు, మోడి, మామిడిపండు, దాడింబపండు వీనినన్నియుం సమభాగములుగ ఎండించి చూర్ణించి అల్లపురసముతో ఏడుమార్లు భావనజేసి అర్ధనిష్కము తేనె అనుపానముతో రెండుపూటల ఏకపర్యాయము సేవించిన ఆమ్లపిత్తము నశించును. ఇది పిత్తభంజనరసము.

## లీలావిలాసరసము

శుద్ధసూతం తథా గంధం మృతతామ్రాభ్రరౌప్యకం,
తుల్యాంశం మర్దయేద్యామం రుద్ధ్వా పాచ్యం లఘౌ పుటే
అక్షం ధాత్రీంచ పథ్యాంచ క్రమవృద్ధ్యా విపాచయేత్,
జలేనాష్టగుణేనైవ గ్రాహ్యమష్టావశేషితమ్. ౨౧౧
అనేన భావయేత్పూర్వం పక్వసూతం పునఃపునః,
పంచవింశతివారాంశ్చ తావత్తో భృంగజైర్ద్రవైః. ౨౧౨
సంశోష్య భక్షయేచ్చూర్ణం పంచగుంజం మధుప్లుతం,
రసోలీలావిలాసోయమామ్లపిత్తం నియచ్ఛతి. ౨౧౩

తా. పాదరసము, గంధకము, తామ్రభస్మము, అభ్రకభస్మము, రజితభస్మము వీనినన్నియు సమభాగములుగ ఖల్వమునందు వైచి నిమ్మపండ్లరసముచే నొకయామము మర్దించి గాజుకుప్పెయందునిచి లఘుపుటంబిడి పిదప తాడికాయ ౧ భాగము, ఉసిరికపప్పు ౨ భాగములు, కరక్కాయలు 3 భాగములు వీనినన్నియు నేకముగ దంచి వీని కెనిమిదింతలు నీళ్ళుబోసి అష్టావశేషముగ కషాయము కాచి వడియగట్టి ఔషధమును ఖల్వమునందు వైచి పైజెప్పినకషాయముతో ౨౫ మార్లు మర్దించి పిదప గుంటగలగరాకు రసముతో ౨౫ మార్లు మర్దించి యెండించి చూర్ణముజేసి అందు అయిదుగురిగింజలయెత్తు చూర్ణము తేనెతో సేవించిన ఆమ్లపిత్తము నివర్తియగును.

## స్వేదపైత్యమునకు అమృతేశ్వరరసము

రసం గంధం వత్సనాభం వాసాం త్రికటుకం వచాం,
జీరకం చిత్రకం శుంఠీం త్రిఫలాంచ సమం సమమ్. ౨౧౪
తతస్తత్ఖల్వమధ్యస్థం త్రియామం మర్దయేద్భిషక్,
కాచకుప్యాం నివేశ్యాథ త్రిదినం మందవహ్నినా. ౨౧౫
స్వాంగశీతలముద్ధృత్య ద్విగుజం భక్షయేత్సదా,
శర్కరా మధుసంయుక్తం స్వేదపైత్తవికారనుత్. ౨౧౬
అమృతేశ్వరనామాయం రసః పైత్తకులాంతకః,

తా. శుద్ధరసము, శుద్ధగంధకము, శుద్ధ రాత్రి, అభ్రకసరము, త్రికటుకములు, వస, జీలకఱ్ఱ, చిత్రమూలము, శొంఠి. త్రిఫలములు వీనినన్నియు సమభాగములుగ ఖల్వము నందువైచి నిమ్మపండ్లరసముతో మూడుయామములు నూరి గాజుకుప్పెయందునిచి మందాగ్నిచే మూడుదినములువండి సాంగశీతలమునదీసి రెండుగుంజములయెత్తు పంచదారతో సేవించినను లేక తేనెతో సేవించినను స్వేదపైత్యము నశించును. ఇది అమృతేశ్వరరసము.

ఉన్మాదపైత్యమునకు చండభైరవరసము

రసభస్మ త్రిభాగంచ హేమభస్మైకభాగకమ్. ౨౧౭
టంకణం సర్వతుల్యంచ రవిదుగ్ధేన ఖల్వకే,
ద్వియామం మర్దయే త్సమ్యగుద్ధృత్య చ విశోషయేత్. ౨౧౮
కాచకూప్యాం నివేశ్యాథ సప్తవస్త్ర మృదాభృతి,
వాలుకాయంత్రకే పక్త్వా ద్వియామం మందవహ్నినా. ౨౧౯
సాంగశీతలముద్ధృత్య ద్విగుంజం వటకీకృతం,
శర్కరామధునా లీఢమున్మాదం పైత్యక జయేత్. ౨౨౦
చండభైరవనామాయం రసః పరమశోభనః,

తా. రసభస్మము మూడుభాగములు, సువర్ణభస్మము ఒకభాగము, వెలిగారము నాలుగుభాగములు వీనినన్నియు ఖల్వమునందునిచి జిల్లేడుపాలతో రెండుయామములు నూరి ఘుటికజేసి గాజుకుప్పెయందునిచి యేడుగుడ్డలతో చీలజేసి వాలుకాయంత్రము నందు రెండుయామములు మందాగ్నిచే పచనజేసి సాంగశీతలమునదీసి రెండుగుంజముల యెత్తు పంచదార లేక తేనెతోగాని పుచ్చుకొనిన ఉన్మాదపైత్యము హరించును. ఇది చండభైరవరసము.

పుండరీకపైత్యమునకు విశ్వమూర్తిరసము

శుద్ధసూతం సమం గంధం తామ్రభస్మ మనశ్శిలా. ౨౨౧
చందనం త్రిఫలా వాసా కుష్ఠం జీరకదీప్యకే,
ఏతాని సమభాగాని హంసపాదీరసేన చ. ౨౨౨
తతస్సర్వం ఖల్వమధ్యే త్రిదినం మర్దయేద్భిషక్,
తతస్తు గోళకం కృత్వా వజ్రమూషాంతరే క్షిపేత్. ౨౨౩
భూధరే యంత్రకే పాచ్యం సాంగశీతలముద్ధరేత్,
ద్విగుంజం భక్షయేన్నిత్యం పుండరీకం వినాశనమ్. ౨౨౪
విశ్వమూర్తిరయం నామ్నా రసశ్చ పరమాద్భుతః,

తా. శుద్ధరసము, శుద్ధగంధకము, తామ్రభస్మము, శుద్ధమణిశిల, శ్రీగంధము, త్రిఫలములు, అడ్డసరము, చెంగల్వకోష్టు, జీలకఱ్ఱ, ఓమము వీనినన్నియుం సమభాగములుగ ఖల్వమునందువైచి హంసపాదికకురసముచే మూడుదినములు నూరి ముద్దజేసి వజ్రమూష యందునిచి భూధరయంత్రమునందుపచనజేసి స్వాంగశీతలమునదీసి రెండుగుంజములయెత్తు సేవించిన పుండరీకపైత్యము నివర్తించును. ఇది విశ్వమూర్తిరసము.

### సర్వపైత్యములకు పాణిబద్ధరసము

గంధకం పారదం చైవ భస్మ లోహాష్టకం సమమ్. ౨౨౫
జీరకస్య కషాయేణ మర్దితం యామమాత్రకం,
కూపికాయాం వినిక్షిప్య వాలుకాగ్ని ప్రపాచితమ్. ౨౨౬
గాఢాగ్నౌ త్రిదినం చైవ స్వాంగశీతలముద్ధరేత్,
గుంజామాత్రం ప్రదాతవ్యం పైత్తే పాదకరే స్మృతమ్. ౨౨౭
నిహన్యాత్సర్వపిత్తార్తిం యోగోఽయం పాణిబద్ధకః,

తా. శుద్ధగంధకము, శుద్ధరసము, తీక్ష్ణభస్మము, తగరభస్మము, రజితభస్మము, స్వర్ణభస్మము, అయోభస్మము, నాగభస్మము, తామ్రభస్మము, కాంతభస్మము వీనినన్నియు సమభాగములుగ ఖల్వమునందువైచి జీలకఱ్ఱకషాయముతో ఒకయామము మర్దించి గాజుకుప్పెయందునిచి వాలుకాయంత్రమున మూడుదినములు గాఢాగ్నిచే వండి స్వాంగశీతలమునదీసి గుంజమెత్తు (తేనె పిప్పలిచూర్ణముతోగాని, లేక ఉసిరికెవలుపు పంచదారతో) సేవించిన కరపాదపైత్యములు, సర్వపైత్యములు హరించును.

### శీతపైత్యమునకు పూర్ణాభ్రకరసము

శుద్ధసూతం సమం గంధమభ్రకంచ మనశ్శిలా. ౨౨౮
ఏతాని వరుణాద్ద్రావైర్మర్దయేద్దివసద్వయం,
కాచకూప్యాం నివేశ్యాథ వాలుకాయన్త్రకే పచేత్. ౨౨౯
షడ్యామాంతే సముద్ధృత్య సూక్ష్మచూర్ణం తు కారయేత్,
ద్విగుంజం భక్షయేన్నిత్యం శీతపైత్యనివారకమ్. ౨౩౦
పూర్ణాభ్రకరసోనామ పూజ్యపాదవినిర్మితః,

తా. శుద్ధరసము, శుద్ధగంధకము, అభ్రకభస్మము, శుద్ధమణిశిల వీనినన్నియుం సమభాగములుగ ఖల్వమునందువైచి ఉలిమిడిచెక్కరసముతో రెండుదినములు మర్దించి, గాజుకుప్పెయందునిచి, వాలుకాయంత్రమున ఆరుయామములు పచనజేసి స్వాంగశీతలమునదీసి

మర్దించి ఒ గురిగింజలయెత్తు (తేనె, పిప్పలిచూర్ణము లేక నెయ్యి మిరియాలచూర్ణముతో) సేవించిన శీతపైత్యము నివర్తించును. ఇది పూర్ణాభ్రకరసము.

మూర్ఛాపైత్యమునకు పైత్యాంకుశరసము

శుద్ధపారదగంధౌచ టంకణం చాభ్రభస్మకమ్. ౨౩౧
ఏతాని సమభాగాని ఖల్వమధ్యే వినిక్షిపేత్,
భద్రముస్తాకషాయేణ మర్దయేత్త్రిదినం తథా. ౨౩౨
కాచకూప్యాం వినిక్షిప్య పుటయత్తత్తు భూధరే,
స్వాంగశీతలముద్ధృత్య గుంజామాత్రం ప్రదాపయేత్. ౨౩౩
మూర్ఛాపిత్తవినాశాయ సర్వపైత్తనివారణం,
పైత్యాంకుశరసో నామ సంప్లావనః పరమో మహాన్. ౨౩౪

తా. శుద్ధిజేసినరసము, శుద్ధిజేసినగంధకము, వెలిగారము, అభ్రకభస్మము వీని నన్నియు సమభాగములుగ ఖల్వమునందు వైచి భద్రముస్తల కషాయముతో మూడు దినములు మర్దించి గాజుకుప్పెయందునిచి భూధరయంత్రమునందు పుటంబిడి స్వాంగశీతలమునదీసి (మరల ఖల్వమునందునిచి తుంగముస్తలకషాయముతో నూరి) గుంజాప్రమాణము మాత్రలుజేసి పూటకొకమాత్రచొప్పున (నారికడపుకాయనీరుతో) సేవించిన మూర్ఛాపైత్యము నశించును. ఇది పైత్యాంకుశరసము.

మధురపైత్యమునకు పైత్యగజాంకుశరసము

సూతం గంధం టంకణంచ తాళకంచ మనశ్శిలాం,
సర్వం హంసపదీద్రావైర్దిన మేకం విమర్దయేత్. ౨౩౫
వాలుకాయంత్రకే పాచ్యం షడ్యామాంతం నిరుధ్య చ,
దేయా గుంజానుపానేన మధుపిత్తం వినాశయేత్. ౨౩౬
ఆత్రేయమునినా ప్రోక్తో రసః పైత్యగజాంకుశః,

తా. పాదరసము గంధకము, వెలిగారము, తాళకము, మణిశిల వీనినన్నియు శుద్ధిచేసి సమభాగములుగ ఖల్వమునందువైచి హంసపాదియాకురసముతో ఒకదినము మర్దించి గాజుకుప్పెలో నునిచి వాలుకాయంత్రమున ఆరుయామములువండి గుంజమెత్తు అనుపాన యుక్తముగ సేవించిన మధురపిత్తము మానును. ఇది పైత్యగజాంకుశము.

కుసుమపైత్యములకు గజకేసరిరసము

శుద్ధసూతం విషం చాభ్రం గంధకం హింగుతాళకే. ౨౩౭

ఏతాని సమభాగాని ఖల్వమధ్యే వినిక్షిపేత్,
మర్దయేద్భృంగనీరేణ కాచకూప్యంతరే క్షిపేత్. ౨౩౮
వాలుకాయన్త్రకే పాచ్యం దినమేకం తు వహ్నినా,
స్వాంగశీతలముద్ధృత్య చణమాత్రంచ భక్షయేత్. ౨౩౯
కుసుమపిత్తవినాశాయ సర్వపిత్తవినాశకం,
గజకేసరినామాయం సపిత్తగజకేసరీ. ౨౪౦

తా. శుద్ధరసము, శుద్ధవసనాభి, అభ్రకభస్మము, శుద్ధగంధకము, శుద్ధయింగిలీకము, శుద్ధతాళకము వీనినన్నియును సమభాగములుగ ఖల్వమునందునిచి గుంటగలగరరసముచే ఒక దినము నూరి గాజుకుప్పెయందునిచి ఒకదినము వాలుకాయంత్రమున మందాగ్నిచే పచన జేసి చల్లారినపిదప శెనగగింజలంత (తేనె లేక నెయ్యితోగాని) సేవించిన కుసుమపైత్య ములు సర్వపైత్యములు నశించును. ఇది గజకేసరిరసము.

## క్రోధపైత్యమునకు నారాచరసము

రసభస్మసమం గంధం విషం మరిచనాగరే,
త్రిక్షారం పంచలవణం సమభాగంచ ఖల్వకే. ౨౪౧
జీరకస్య కషాయేణ ద్వియామాంతం విమర్దయేత్,
కాచకూప్యంతరే క్షిప్త్వా వాలుకాయంత్రకే పచేత్. ౨౪౨
శనైర్మృద్వగ్నినా పాచ్యం స్వాంగశీతలముద్ధరేత్,
గుంజామాత్రం ప్రదాతవ్యం క్రోధపిత్తనివృత్తయే. ౨౪౩
నారాచరసనామాయం నారాయణముఖోదితః,

తా. రసభస్మము, గంధకము, నాభి, మిరియాలు, శొంఠి, త్రిక్షారములు, పంచ లవణములు వీనినన్నియు సమభాగములుగ ఖల్వమునందువైచి జీలకఱ్ఱకషాయముతో రెండుయామములు నూరి గాజుకుప్పెయందునిచి చీలమన్నుబూసి వాలుకాయంత్రమున నాలుగుఝాములు మృద్వగ్నితో వండి స్వాంగశీతలమునదీసి గురుగింజప్రమాణము (తేనె లేక జీలకఱ్ఱ, పంచదార ఈ అనుపానముతోగాని) సేవించిన క్రోధపైత్యము మానును. ఇది నారాయణోదితనారాచరసము.

## శిరఃపైత్యమునకు పైత్యకాలాంతకరసము

శుద్ధసూతం సమం గంధం నేపాళం దరదం విషమ్. ౨౪౪
ఖల్వమధ్యే వినిక్షిప్య వహ్నిమూలకషాయకైః,
మర్దితం తద్ద్వియామం చ డోలాయన్త్రే దినం పచేత్, ౨౪౫

స్నుహీక్షీరై ర్విమర్ద్యాథ ద్వియామం ఖల్వమధ్యకే,
గుంజామాత్రం ప్రదాతవ్యం శిరఃపిత్తం నియచ్ఛతి. ౨౮౭
పైత్యకాలాంతకో నామ రసః పిత్తవినాశనః,

తా. రసము, గంధకము, నేపాళములు, ఇంగిలీకము, నాభి వీనినన్నియు శుద్ధి చేసి సమభాగములుగ ఖల్వమునందునిచి చిత్రమూలకషాయముతో రెండుయామములు మర్దించి (చిత్రమూలకషాయముచేతనే) డోలాయంత్రమునందు ఒకదినము పచనజేసి బొంతజెముడుపాలతో రెండుయామములు మర్దించి గురుగింజలంతమాత్రలుజేసి పూటకొక మాత్రచొప్పున (ఆవునెయ్యి లేక సున్నపుతేట వీనితో) సేవించిన శిరఃపైత్యము మానును. ఇది పైత్యకాలాంతకరసము.

### క్షుధాపైత్యమునకు పిత్తభంజనరసము

రసగంధాభ్రకం తుల్యం దినమేకం విమర్దయేత్. ౨౮౭
భృంగరాజరసైః ఖల్వే వజ్రమూషాంతరే క్షిపేత్,
కుక్కుటీపుటకే పక్త్వా సాంగశీతలముద్ధరేత్. ౨౮౮
ఆర్ద్రికస్యానుపానేన గుంజామాత్రం పిబేత్తథా,
క్షుధాపిత్తవినాశస్స్యా త్సర్వపిత్తవినాశకః. ౨౮౯
పిత్తభంజననామాయం పిత్తవ్యాధినికృంతనః,

తా. శుద్ధరసము, శుద్ధగంధకము, అభ్రకభస్మము వీనినన్నియు సమభాగములుగ ఖల్వమునందు వైచి గుంటగలగరఆకురసముతో నొకదినము మర్దించి వజ్రమూషయందు (గాని లేక గాజుకుప్పెయందుగాని) ఉనిచి, కుక్కుటపుటంబిడి సాంగశీతలమునదీసి గురిగింజప్రమాణము అల్లపురసముతో సేవించిన క్షుధాపైత్యము, సర్వపైత్యములు మానును. ఇది పిత్తభంజనరస మనబడును.

### తృష్ణాపైత్యమునకు పైత్యహింసకరసము

విషం మణిశిలాసూతం గంధకం టంకణం కణా. ౨౯౦
ధూర్తబీజం సమం ఖల్వే దినం హంసపదీరసైః,
మర్దితం కజ్జలీం కృత్వా శరావైః పుటకే పచేత్. ౨౯౧
స్నుహీక్షీరేణ సంమర్ద్యం గుంజామాత్రం పిబేదను,
సర్వపైత్తవినాశస్స్యా త్తృష్ణా పిత్తంచ నశ్యతి. ౨౯౨
పైత్యహింసకనామాయం రసః ఖ్యాతో మహీతలే,

తా. నాభి, మణిశిల, రసము, గంధకము, వెలిగారము, ఉమ్మెత్తవిత్తులు వీనినన్నియు శుద్ధిచేసి పిప్పళ్లు వీనినన్నిటిని సమభాగములుగ ఖల్వమునందువైచి హంసపాదిఆకురసమున ౧ దినము మర్దించి మూకుటియందునిచి చీలజేసి పుటపచనజేసి సాంగశీతలమునదీసి మరల ఖల్వమునందునిచి బొంతజెముడుపాలతో మర్దించి గుంజామాత్రము మాత్రలుజేసి పూట కొకమాత్ర చొప్పున (కురువేరుకషాయముతోగాని లేక ఉసిరికరసముతోగాని) సేవించిన తృష్ణాపైత్యము సర్వపైత్యములు నివర్తించును. ఇది పైత్యహింసకరసమని ప్రసిద్ధిగాంచెను.

## చర్మపైత్యమునకు పిత్తవిధ్వంసరసము

శుద్ధసూతం విషం చాభ్రం త్ర్యూషణం గంధటంకణే. ౨౫౩
ధూర్తబీజం సైంధవంచ తుల్యం తుల్యం విచూర్ణితం,
ఖల్వమధ్యే వినిక్షిప్య కటిల్ల ద్రవమర్దితమ్. ౨౫౪
వజ్రమూషాగతం కృత్వా వాలుకాయంత్రకే పచేత్,
ద్వియామాంతే సముద్ధృత్య మాషమేవానుపానతః. ౨౫౫
భక్షయే చ్చర్మపైత్తేతు సర్వపైత్తనివారకం,
పిత్తవిధ్వంసనామ్నా తు సిద్ధోయం రసఉత్తమః. ౨౫౬

తా. శుద్ధరసము, శుద్ధనాభి, అభ్రకభస్మము, త్రికటుకములు, శుద్ధగంధకము, వెలిగారము, శుద్ధిచేసినఉమ్మెత్తవిత్తులు, సైంధవలవణము వీనినన్నియు సమభాగములుగ ఖల్వమునందు వైచి కాకరాకురసముతో మర్దించి వాలుకాయంత్రమున ౨ యామములు వండి సాంగశీతలమునదీసి మినపగింజంత (హంసపాదిఆకురసము ! శేరు, (సొటాకు) మేకనెయ్యి ౧ తులము, మిరియాలచూర్ణము, ఈ అనుపానముతోగాని; లేక బోడతర పాకురసముతోగాని లేక తేనె పంచదారతోగాని) సేవించిన చర్మపైత్యము సర్వపైత్య ములు నశించును. ఇది పిత్తవిధ్వంసరసము.

## మదనపైత్యమునకు రామబాణరసము

శుద్ధం సూతం విషం చాభ్రం దినం ఖల్వే విమర్దయేత్,
కాకజంఘాకషాయేణ డోలాయన్త్రే పచేద్భిషక్. ౨౫౭
ద్వియామం తత ఉద్ధృత్య గుంజామాత్రం ప్రదాపయేత్,
ఆర్ద్రికాంబ్వనుపానేన మారపైత్యవిముక్తయే. ౨౫౮
రామబాణరసస్సోయం రామబాణసమో గదే,

తా. శుద్ధిచేసినపాదరసము, శుద్ధనాభి, అభ్రకభస్మము వీనినన్నియు సమభాగ ములుగ ఖల్వమునందునిచి, వెలుమపఁదికషాయమువైచి ౧ దినము మర్దించి డోలా

యంత్రమునందు ౨ యామములు పైజెప్పంబడిన కషాయముతో పచనచేసి గుంజా మాత్రము అల్లపురసముతో సేవించిన మదనపైత్యము నివర్తించును. ఇది రామబాణరస మనబడును.

### సర్వపైత్యములకు మహాకుమారీతైలము

కుమారీస్వరసప్రస్థం మత్స్యాక్షీస్వరసం వరీ. ౨౫౯
ధాత్రీ బింబరసం చాపి కదళీకందకేతకీ,
సహాదేవీ మేఘనాదరసం కేళోదకం తథా. ౨౬౦
చందనం కేతకీపుష్పం మధుకం వకుళం తథా,
శారిబోశీరకేశామ్బుచోచంచోరకచంపకే. ౨౬౧
మృణాళం భద్రముస్తాచ గిరివాలకమేవచ,
పృథక్పృథక్ ద్విపలికం జలద్రోణే విపాచయేత్. ౨౬౨
చతుర్భాగావశిష్టం తు కషాయం తత్ర నిక్షిపేత్,
తత్ర కల్కం ప్రయుంజీత తైలప్రస్థం పయస్సమమ్. ౨౬౩
మంజిష్ఠావాలకోశీరే శారిబాజీరకద్వయం,
ఏలా లవంగపత్రం చ జటామాంసీ తపస్వినీ. ౨౬౪
పౌష్కరం యష్ఠిమధుకం గిరివాలకచంపకే,
జాతీఫలంచ తక్కోలంచక్రాంగీనాగకేసరమ్. ౨౬౫
శ్వేతాబ్జబీజం తగరం మృగనాభిశ్శతావరీ,
చోచం చోరకముస్తేచ కస్తూరీ నిష్కచందనమ్. ౨౬౬
జాతీపుష్పంచ కర్పూరం పుష్పవల్లీ మృణాళకం,
మధూకపుష్పం మృద్వీకా నీలోత్పలసురద్రుమమ్. ౨౬౭
కుంకుమం త్రిఫలాచైవ గుడూచీ చందనం సమం,
విపచేత్తైలశేషంతు సుశీతం గాలయేత్తు తత్. ౨౬౮
ఏతత్తైలం మహావీర్యమభ్యంగాత్సర్వపైత్యజిత్,
అంగదాహే శిరోదాహే నేత్రదాహే చ శస్యతే. ౨౬౯
ఊర్ధ్వజత్రుగతాన్ రోగాన్నాశయేన్నావనేన తు,
మహాకుమారికం తైలందేవైర్య దేవేన భాషితమ్. ౨౭౦
ప్రశస్త దినవక్షత్రే సుముహూర్తే పరిక్షితం,

పూజయేద్దేవతాశ్చైవ వైద్యం చ పరిపూజయేత్. ౨౭౧
స్వస్తివాచనపుణ్యాహం దేవతాదర్శనం చరేత్,
ఏతద్భగవతా ప్రోక్తం సర్వైశ్చర్షిగణై స్తథా. ౨౭౨

తా. కలుబందరసము ౧ ప్రస్థము పొన్నగంటిరసము, చల్లగెడ్డలరసము, ఉసిరిక రసము, దొండాకురసము, అరటిగడ్డరసము, మొగిలిచండ్లరసము, సహదేవిరసము, చిట్టివేళ్ల రసము, యెళసీరు (కొబ్బరిసీరు) ఇవిప్రత్యేకము ౧ ప్రస్థము మంచిగంధము, మొగలి పూవులు, అతిమధురము, పొగడపూలు, సుగంధపాలవేరు, వట్టివేరు, కురువేరు, లవంగపట్ట, కచోరములు, సంపంగిమొగ్గలు, తామరతూండ్లు, పెద్దతుంగగడ్డలు కొండకురువేరు వీని నన్నియు ప్రత్యేకము ౨ పలములుచేర్చి ద్రోణపరిమాణజలమునందువైచి చాతుర్భాగావశేషముగ కషాయముకాచి అందు నువ్వులనూనె ౧ ప్రస్థము పాలు ౧ ప్రస్థమువైచి, అందు మంజిష్ఠ, కురువేరు, వట్టివేరు, సుగంధపాలవేరు, జీలకఱ్ఱ, నల్లజీలకఱ్ఱ, ఏలకులు, లవంగపత్రి, జటామాంసి, భూతజటామాంసి, పుష్కరమూలము, అతిమధురము, కొండ కురువేరు, సంపంగిమొగ్గలు, జాజికాయలు, తక్కోలాలు, కటుకరోహిణి, నాగకేసరములు, తెల్లతామరవిత్తులు, గ్రంథితగరము, కస్తూరి, చల్లపిల్లిగడ్డలు లవంగపట్ట, కచోరములు, తుంగముస్తలు, కస్తూరిపసపు, కుచందనము, జాజిపూలు, పచ్చకర్పూరము, *పుష్పవల్లి, తామరతూడులు, ఇప్పపువ్వు, ద్రాక్ష, నల్లకలువ, దేవదారు, కుంకుమపువ్వు, కరక, తాడి, ఉసిరికలు, తిప్పతీగ, మంచిగంధము, వీనినన్నియు ప్రత్యేకము కర్షమెత్తు చూర్ణించి తైలమునందువైచి తైలపక్వముగ కాచి దించుకొని అభ్యంజనముజేసిన సర్వపైత్యములు, అంగదాహము, నేత్రదాహము ఇవి నశించును. మరియు నస్యముజేసిన శిరోరోగములు, ఊర్ధ్వపైత్యములు, ఊర్ధ్వవాయువులు ఇవియన్నియు నశించును. ఈతైలము ఈశ్వరునిచే పార్వతీదేవికి జెప్పంబడియెను.

### మహాశతావరితైలము

శతావరీరసం ప్రస్థం ధాత్రీఫలరసం తథా,
మండూకపర్ణ్యమలాన్యోశ్యోః ప్రస్థం ప్రస్థం పృథక్పృథక్ ౨౭౩
ముద్గయూషరసం ప్రస్థముపోదక్యా రసం తథా,
బింబస్యచ కుమార్యాశ్చ తథా నీలోత్పలస్యచ. ౨౭౪
ఉర్వారుకరసప్రస్థం ఐలేయస్వరసం తథా,
నారంగం మాతులుంగాఖ్యజంబీరస్వరసం తథా. ౨౭౫

*బూడిదగుమ్మడి.

రంభాకందోదకం ప్రస్థం కూశ్మాండస్వరసం తథా,
అమృతాసహదేవ్యోశ్చభూధాత్ర్యాః తాలకాబ్దయోః. ౨౭౬

నాగవల్లీదళస్యైవ హ్యుద్దీచ్యస్యాబ్జకస్యచ,
ప్రత్యేకం స్వరసం ప్రస్థం తైలం ప్రస్థచతుష్టయం. ౨౭౭

నారికేళజలద్రోణం నారీక్షీరార్ధభాగకం,
గవ్యదుగ్ధం సమం మస్తు ద్విగుణం చందనోదకమ్. ౨౭౮

కోష్ఠం త్రిజాతకం ముస్తాకుంకుమం నాగకేసరం,
పద్మకేసరకంచైవ కూలంసీతకోక్కులచందనే. ౨౭౯

పృథక్పలాని చైతాని సూక్ష్మచూర్ణాని కారయేత్,
దివ్యే ముహూర్తే నక్షత్రే శుద్ధే కాలేచ పాచితం. ౨౮౦

తైలమభ్యంజనే శ్రేష్ఠం నానాపిత్తవికారజిత్,
అంగదాహం శిరోదాహమంతర్దాహంచ నాశయేత్. ౨౮౧

కర్ణనాసాక్షిదాహం చ సర్వాద్త్రైవ వినాశయేత్,
అంతర్గతజ్వరహరం హ్యాస్థిజ్వరహరం తథా. ౨౮౨

ఐకాహికం ద్వ్యాహికంచ త్ర్యాహికంచ చతుర్థకం,
సర్వవాతహరం చైవ పక్షం మాసం ప్రయోజితం. ౨౮౩

షణ్ణవత్యక్షిరోగాంశ్చ ప్రమేహాంశ్చాపి వింశతిం,
క్షీరాబ్ధిమథనాత్పూర్వం శంకరేణామృతోపమం. ౨౮౪

శతావరీతైలమిదం రోగిభ్యో నిర్మితం పురా,

తా. చల్లపిల్లిగడ్డలరసము ౧ ప్రస్థము, ఉసిరికకాయలరసము ౧ ప్రస్థము, మండూకపర్ణి, పొన్నగంటిఆకు వీనిస్వరసములు ప్రత్యేకము ౧ ప్రస్థము, పెసలకషాయము ౧ ప్రస్థము, బచ్చలిఆకురసము ౧ ప్రస్థము, దొండాకురసము, కలుబందరసము, నల్లకలువరసము, దోసకాయరసము, నూగుదోసాకురసము, నారింజపండ్లరసము, మాదీఫలరసము, నిమ్మపండ్లరసము, అరటిగడ్డరసము, పెద్దగుమ్మడికాయరసము, తిప్పతీగె, సహదేవి, నేలవుసిరికె, కురివేరు, తుంగముస్తలు, తమలపాకులు, వట్టివేరు, తామరగడ్డలు వీనిరసములన్నియు ప్రత్యేకము నొకప్రస్థము, మంచినూనె నాలుగుప్రస్థములు, యళనీరు ద్రోణప్రమాణము, చనుబాలు అర్ధద్రోణము, ఆవుపాలు అర్ధద్రోణము, పెరుగుమీది తేట అర్ధద్రోణము, గంధపుచెక్కలకషాయము అర్ధద్రోణము వీనినన్నియు నేకముగజేర్చి

అందు కోష్ఠము, శొంఠి, పిప్పలి, మిరియాలు, తుంగముస్తలు, కుంకుమపువ్వు, నాగకేసర ములు, తామరకేసరములు, జటామాంసి, తక్కోలములు, గంధపుచెక్క వీనినన్నియు ప్రత్యేకము ౧ పలమువంతునజేర్చి చూర్ణించివైచి సుదినంబున సుముహూర్తమునందు సునక్షత్రంబున మంచిరాశియందు తైలపక్వముగ వండి దించుకొని అభ్యంజనము జేసిన సర్వపైత్యములు, శరీరములోపలిదాహము, శిరస్సునయందుమంట, శరీరములోపలమంట, చెవులయందుమంట, కన్నులయందుమంట, ముక్కుయందుమంట, అంతర్గతజ్వరము, అస్థి జ్వరములు, ఏకాహికము, ద్వ్యాహికము, త్ర్యాహికము, చాతుర్థికము, సమస్తవాయువులు, పక్షాహికము, మాసాహికము, తొంభైయారు నేత్రరోగములు ౨౦ మేహములు ఇవి యన్నియు మానును. (ఇదియ క్షీరాబ్ధిమథనాత్పూర్వము సాంబమూర్తిచే అమృతతుల్య ముగా జెప్పంబడిన మహాశతావరితైలము.)

## ఆ మ ల క తై ల ము

ఆమలక్యారసద్రోణం ద్విప్రస్థం తైలమేవచ. ౨౮౫
క్షీరం తత్రైవ సంయోజ్య కల్కద్రవ్యాణి మేలయేత్,
ఏలాత్వఙ్నాగకుసుమం కోష్ఠం యష్టిశ్శతావరీ. ౨౮౬
ఉశీరంచ సమాంశంచ ప్రత్యేకం పలమాత్రకం,
మర్దయేత్సూక్ష్మచూర్ణం తు తైలశేషం తు పాచయేత్. ౨౮౭
శిరస్యంగే తథాభ్యంగో దేహదాహం నివర్తయేత్,
పాదదాహం శిరోదాహం నేత్రదాహం శిరోభ్రమం. ౨౮౮
సర్వాంగదాహశమనం తైలమామలకోత్తమం,

తా. ఉశిరికాయలరసము ద్రోణము అందు మంచినూనె రెండుప్రస్థములు, ఆవుపాలు రెండుప్రస్థములు వీనినన్నియు నేకముగజేర్చి ఏలకులు, లవంగపట్ట, నాగ కేసరములు, చెంగల్వకోష్టు, అతిమధురము, చల్లపిల్లిగడ్డలు, వట్టివేళ్లు వీనినన్నియు ప్రత్యే కము నొక్కొకపలమువంతునచేర్చి చూర్ణించి వస్త్రఘాలితముజేసి తైలమునందుకలిపి తైల- పక్వముగకాచి శిరము శరీరము వీనియందభ్యంగముజేసిన శరీరతాపము, పాదదాహము, శిరోదాహము, నేత్రదాహము, శిరోభ్రమ, సర్వాంగదాహము ఇవియన్నియు శమించును. ఇది ఉత్తమమైన ఆమలకతైలము.

## కే త కీ తై ల ము

కేతకీమూలసారంతు తైలం క్షీరం సమాంశకం. ౨౮౯
చందనం మధుకం కుష్ఠమశ్వగంధాసురద్రుమః,

ఉశీరముత్పలం మాంసీ పత్రాగరునతాబలా. ౨౯౦
ప్రీబేరం నాగపుష్పంచ స్పృక్కా మంజిష్ఠశారిబే,
అగరుర్మృగనాభిశ్చ శతపుష్పాహరేణుకం. ౨౯౧
ఏలాశఠీవచాచోచం సమభాగైశ్చ కల్కితైః,
తైలశేషం విపాచ్యాథ శీతం పూతం ప్రయోజయేత్. ౨౯౨
తైలాభ్యంజనమాత్రేణ వాతశోణితనాశనం,
పిత్తశోణితరోగంచ శ్లేష్మశోణితమామయం. ౨౯౩
అంగదాహం శిరోదాహమంతర్దాహం వినాశయేత్,
జ్వరంచ కేతకీతైలం పురాశ్విభ్యాం వినిర్మితమ్. ౨౯౪

తా. మొగలిచెండ్లరసము, ఆవుపాలు, మంచినూనె, ఇవిమూడును సమభాగములుగ చేర్చి శ్రీగంధము, అతిమధురము, చెంగల్వకోష్ఠు, పెన్నేరుగెడ్డ, దేవదారు, వట్టివేళ్లు, నల్లకలువగడ్డలు, జటామాంసి, ఆకుపత్రి, కృష్ణాగరు, గ్రంథితగరము, చిట్టాముట్టివేరు, కురువేరు, సన్ననాగకేసరములు, స్పృక్క, మంజిష్ఠ, సుగంధపాలవేరు, శ్వేతాగరు, కస్తూరి, సదాపవిత్తులు, రేణుకలు, ఏలకులు, కచోరములు, లవంగపట్ట, వస, వీనినన్నియుం సమభాగములుగనూరి కల్కముజేసి తైలమునందుకలిపి పక్వముగ కాచి అభ్యంజనముజేసిన వాతశోణితము, పిత్తశోణితము, శ్లేష్మశోణితము, శరీరమునందుమంటలు, తలమంటలు అంతర్దాహము, జ్వరము ఇవియన్నియుమానును. (ఇదియ అశ్వినీదేవతలచే నిర్మింపబడిన కేతకీతైల మనంబడును.

### భృంగామలకతైలము

భృంగం చామలకం ప్రస్థం తైలం ప్రస్థంచ పాదశః,
రోహిణీమధుకం కుష్ఠముశీరం చందనోత్పలే. ౨౯౫
ముస్తాం జీరం కుమార్యేకప్రస్థామస్తుచ తద్ద్వయం,
తైలం పక్వం కృతం సమ్యక్స్నాంగశీతం సముద్ధరేత్. ౨౯౬
శిరోభ్యంజననస్యాభ్యాం శిరోరోగం నివారయేత్,
అక్షిరోగమపస్మారం కర్ణశూలంచ వారయేత్. ౨౯౭
ఉన్మాదకఫరోగఘ్నం సర్వరోగనివారణమ్,
కేశానాం భృంగసాదృశ్యం దేహకాంతిం తనోతిచ. ౨౯౮
భృంగామలకసత్తైలం నిత్యనాథేన భాషితమ్,

తా. గుంటగలగరాకురసము ఒకప్రస్థము, ఉసిరికాయలరసము ఒకప్రస్థము, నూనె ఒకప్రస్థము వీనిని నేకముగజేర్చి కటుకరోహిణి, అతిమధురము, చెంగల్వకోష్ఠు, వట్టివేరు, శ్రీగంధము, కలువదుంపలు, తుంగముస్తలు, జీలకఱ్ఱ యివి ప్రత్యేకముగ కాలుప్రస్థము, కలుబందరసము ఒకప్రస్థము, పెరుగుమీది తేట రెండుప్రస్థములు (పైజెప్పిన కల్కద్రవ్యములను పైతేటయందు నూరి, వీనినన్నియు నేకముగ కలిపి సన్నపుమంటచే తైలమును పక్వముగకాచి అభ్యంజనముజేసినను నస్యముజేసినను, శిరోరోగములు, అక్షిరోగములు, అపస్మారరోగములు, కర్ణశూలలు, ఉన్మాదరోగములు, శ్లేష్మరోగములు ఇవి యన్నియు మానుటయేగాక తెల్లనివెంట్రుకలు నల్లనగుట శరీరకాంతి వీనిని గలుగంజేయును. మరియు నిదియసర్వరోగములు నివర్తించుటకై నిత్యనాథునిచే వచింపబడిన భృంగామలకతైలము.

## మహాచించాదిలేహ్యము

చించాపత్రం శతపలం హ్యోయసంచ తదర్ధకం. ౨౯౯
తదర్ధం చిత్రమూలం స్యాత్తదర్ధం కిట్టమార్ధ్రికమ్,
నిర్గుండీ పాటలాబిల్వావాశాదారుపునర్నవాః. ౩౦౦
వరుణా బృహతీచైవ కంటకారీ తథైవచ,
వర్ధపుష్పీవిదారీచ గోపవల్లీచ వాలకం. ౩౦౧
అపామార్గశ్చ ఖదిరో హ్యగ్నిమంథాశ్వగంధికా,
వారాహీ సాలపర్ణీచ వాసంతీ సురసాధుర్వా. ౩౦౨
పాషాణభేదీమూలంచ శోభాజం శకగోక్షురా,
కాకజంఘావిషాణీచ భార్గీ సహాచరా శమీ. ౩౦౩
స్యోనాకవీరవృక్షౌచ శరపుంఖ హ్యశర్కకః,
భృంగం చామలకీ దంతీ నీలపుష్పా విగంధికా. ౩౦౪
ఆరగ్వధామృతావల్లీ కారవల్లీఫలం తథా,
త్రికటు త్రిఫలా చైవ చవ్యగ్రంధికరాస్నకాః. ౩౦౫
దీప్యం విళంగం మధుకం జీరకోశీరపత్రకం,
శ్రీగంధదార్వీ మంజిష్టాస్త్వక్చహ్యబ్దకమేవచ. ౩౦౬
ప్రత్యేకం నవమూలంచ పలషోడశకం క్షిపేత్,
శుష్కదుష్టపలంగ్రాహ్యం భాండగర్భే వినిక్షిపేత్. ౩౦౭
ద్వాదశాఢకతోయంచ క్వాథమష్టావశేషకం,

పురాణస్య గుడస్యాపి పలానాం శతమానయేత్. ౩౦౮
వస్త్రపూతంచ తత్క్వాథం మార్కవఫలరసం తథా,
భృంగరాజార్ద్రకరసం సూక్ష్మపత్రరసం తథా. ౩౦౯
ప్రత్యేకం ప్రస్థమాత్రంచ తచ్చ మందాగ్నినా పచేత్,
వ్యోషతాళీసపత్రాణి చాతుర్జాతవిడంగకే. ౩౧౦
గజకృష్ణానలం చైవ గ్రంథికం వత్సకం తథా,
త్వక్షీరీ ధాన్యకా జాతీదీప్యయుగ్మంహరేణుకమ్. ౩౧౧
జాతీఫలంచ తత్పత్రం లవంగం మాంసికంమధు,
భార్గీసితమరీచం స్యా త్త్రిఫలాకృష్ణజీరకమ్. ౩౧౨
రాస్నాబ్దో శీరదార్వ్యశ్చ కుంకుమం త్రిపుటం శఠీ,
తక్కోలం టంకణం శృంగీ కుష్ఠకం చాహరేద్భిషక్. ౩౧౩
మంజిష్ఠా దేవదారుశ్చ ప్రత్యేకం ద్విపలం తథా,
పటగాళితతచ్చూర్ణం పక్వే సమ్మిశ్రితం భవేత్. ౩౧౪
క్షౌద్రం శతపలం చైవ నిక్షిపే ల్లోహకాంతకౌ,
మండూరంచ తథైవ స్యాత్ప్రత్యేకం పఞ్చయుగ్మకమ్. ౩౧౫
లేహ్యం సమ్యక్ సుపక్వంచ స్నిగ్ధభాండే వినిక్షిపేత్,
ధాన్యరాశౌ వినిక్షిప్య ధన్వంతరి గణాధిపౌ. ౩౧౬
అష్టదిక్పాలకాదీంశ్చ పూజయేచ్చ ప్రయత్నతః,
భిషజస్తు మనస్తుష్టిం వైద్యభాగం ప్రకల్పయేత్. ౩౧౭
ఏకం ధన్వంతరేర్భాగం ద్రవ్యభాగం యథా క్రమం,
ధర్మభాగం మిత్రభాగం ద్వికాలం సేవయేన్నరః. ౩౧౮
అక్షప్రమాణలేహస్య భక్షణం మాసమాచరేత్,
శోఫకామిలపాండూంశ్చ కుంభకశ్వాసకాసకౌ. ౩౧౯
ద్వాదశక్షయరోగాంశ్చ క్రిమిశ్లేష్మజ్వరాన్ హరేత్,
పురాణశూలమత్యుగ్రం మలం బద్ధంచ మూత్రకమ్. ౩౨౦
మేహపిత్తం శోషరోగమగ్నిమాంద్యమరోచకం,
అక్షిశూలోదరానాహ రక్తపిత్తవినాశయేత్. ౩౨౧

నేత్రే రక్తవిహీనత్వం మేహా వింశతి నాశనం,
సర్వరోగహితార్థాయ జనానాం హితకారణాత్. 3౨౨
మహాచించాదినా మేదమశ్వినీదేవనిర్మితం,

తా. ముదిరినచింతాకు ౧౦౦ పలములు, ఇనుముభస్మము ౫౦ పలములు, చిత్రమూలము ౨౫ పలములు, పాతకిట్టము ౧౨౻ పలములు, అల్లము, వావిలిఆకు, పాదిరివేరు, మారేడువేరు, అడ్డసరపువేరు, దేవదారు, తెల్లగలిజేరువేరు, ఉలిమిరివేరు ములకవేరు, వాకుడువేరు, సహదేవివేరు, నేలగుమ్ముడుదుంప, సుగంధపాలవేరు, కురువేరు, ఉత్తరేణివేరు, చంద్రచేవ, ఝల్లివేరు, పెన్నేరుగడ్డ, నేలతాడిగడ్డలు, కోలపొన్నవేరు, గురివిందవేరు, కృష్ణతులసివేరు, ముయ్యాకుపొన్నవేరు, పిండివేరు, మునగవేరు, పల్లేరువేరు, చీకివెలుగువేరు, పెద్దమందువేరు, భారంగి, ములుగోరింటవేరు, జమ్మివేరు, దుందిలపువేరు, వెణుతురువేరు, ములువెంపలివేరు, ముళ్లముస్తెలవేరు, గుంటగలగరఆకు, నేలయుశిరికవేరు, దంతివేరు, విష్ణుక్రాంతవేరు, బోడతరము, రేలవేరు, తిప్పతీగ, కాకరకాయ శొంఠి, పిప్పలి, మిరియాలు, కరక, తాడి, ఉశిరికలు, చవ్యము, మోడి, సన్నరాష్ట్ర, ఓమము, వాయువిడంగములు, అతిమధురము, తెల్లజీలకఱ్ఱ, వట్టివేరు, ఆకుపత్రి, మంచిగంధపుచెక్క, మానిపసపు, లవంగపుచెక్క, తుంగగడ్డలు, వీనిలో పచ్చివేళ్లు ప్రత్యేకము ౧౬ పలములచొప్పునను గ్రంధిదినుసులు ప్రత్యేకము ౮ పలములచొప్పునను కుండలో వైచి పన్నిద్దుమునీళ్లుబోసి కషాయముకాచి అష్టభాగావశేషముగ దించుకొని అందు పాత బెల్లము ౧౦౦ పలములు వైచి కరిగించి వడియగట్టి పొయిమీదబెట్టి అందు మాదీఫల రసము ౧ ప్రస్థము, గుంటగలగరరసము ౧ ప్రస్థము, అల్లపురసము ౧ ప్రస్థము, పులిచెంచిలి ఆకురసము ౧ ప్రస్థము వీనినన్నియు వైచి వండిన లేహ్యపాకముగవచ్చునపుడు త్రికటుకములు, తాళీసపత్రి, లవంగపుచెక్క, ఆకుపత్రి, ఏలకులు, నాగకేసరములు, వాయువిళంగములు, గజపిప్పలి, చిత్రమూలము, మోడి, కొడిశపాల, తవక్షీరి, కొతిమర్లు, జీలకఱ్ఱ, ఓమము, కురాసానిఓమము, రేణుకలు, జాజికాయ, జాపత్రి, లవంగాలు, జటామాంసి, ఇప్పపువ్వు, భారంగి, తెల్లమిరియాలు, కరక్కాయలు, తాడికాయలు, ఉశిరికపప్పు, నల్లజీలకఱ్ఱ, దుంపరాష్ట్ర, తుంగముస్తలు, వట్టివేరు, మానిపసపు, కుంకుమపువ్వు, తెగడ, కచోరాలు, తక్కోలములు, వెలిగారము, కర్కాటకశృంగి, కోష్ఠు, మంజిష్ఠ, దేవదారు వీనినన్నియు ప్రత్యేకము ౨ పలములచొప్పున చూర్ణించి వస్త్రఘాలితమొనర్చి వైచి బాగుగకలియబెట్టి దించుకొని అందు ౧౦౦ పలములు తేనె, లోహభస్మము ౨ పలములు, అయస్కాంతసిందూరము ౨ పలములు, మండూరము ౨ పలములు, చేర్చి నేతితో [illegible]యందువైచి ధాన్యరాశియందునిచి, ధన్వంతరి, గణపతి, అష్టదిక్పాలకులు

పీర్లను పూజించి వైద్యుని సంతోషపరిచి వైద్యభాగంబిచ్చి పిదప ధన్వంతరిభాగము, ద్రవ్యభాగము, ధర్మభాగము, మిత్రభాగము ఇవియొసంగి పిదప పూటకు అక్షప్రమాణము వంతున రెండుకాలములు నొకమాసము సేవించినశోఫ, కామిల, పాండు, కంభకశ్వాస, కాస, ద్వాదశక్షయము, క్రిములు, శ్లేష్మజ్వరము, పురాణశూల, మిగులమలబద్ధము, మూత్రబద్ధము, మేహము, పిత్తము, శోష, అగ్నిమాంద్యము, అరోచకము, అక్షిశూల, ఉదరరోగము, ఆనాహము, రక్తపైత్యము, ఛర్ది, వింశతిమేహములు, ఇవియన్నియు నశించును. మరియు నేత్రములకు రక్తమునుగలుగంజేసి సర్వరోగములను నశింపజేయును. (ఇదియ సర్వలోకహితార్థముగ అశ్వినీదేవతులచేత నిర్మింపబడిన మహాచించాదిలేహ్య మనంబడును.

## మహాబిల్వాదిలేహ్యము

బిల్వమూలం శతపలం తదర్ధంచ విదారికా. 323
తదర్ధం శారిబామూలం తులసీద్వయవాలుకే,
కుండలీద్వయవారాహీ బలాద్వయదురాలభాః. 324
పాటలీ ముద్గపర్ణీచ బృహతీ ద్వయమూలకం,
వాసా గుడూచీ త్రిఫలా దార్వీకేరళ రాస్నకమ్. 325
శరపుంఖీచ మత్స్యాక్షీ వర్షాభూశ్చవ్యపర్పటీ,
మృణాళంపద్మకందంచ లాజాః పాషాణభేదికః. 326
జయాగ్నిశోచ్ఛోత్పలం ముస్తా దేవదారుకపిత్థకం,
చందనం చాశ్వగంధాచ గ్రంథిర్దూర్వా శతావరీ. 327
తండులీయకజీవంతీ వనముద్గా చ పూతికా,
తలపోటకభూధాత్రీ కుస్తుంబురువటాంకురాః. 328
ప్రత్యేకం వింశతిపలం తుణ్ణం తత్ర వినిక్షిపేత్,
దశద్రోణజలే పక్వ మష్టభాగావశేషితమ్. 329
పురాణగుడమామిశ్య్ర తులామాత్రప్రమాణతః,
ఆర్ద్రికస్వరసంచైవ మాతులుంగరసం తథా. 330
ధాత్రీఫలంరసం చైవ త్వైక్షుసారంచ దాడిమం,
జంబీరస్వరసం చైవ కపిత్థఫలసారకమ్. 331
ప్రత్యేకం స్వరసం ప్రస్థం మాక్షికం చ తులార్ధకం,

తదర్ధం గోఘృతం చైవ లేహ్యపాకేన పాచితే. ౩౩౨
చాతుర్జాతకతాలీస మిశీధాన్యకము_స్తకం,
మాంసీచందనతక్కోల జీరకద్వయకుష్ఠకమ్. ౩౩౩
రాస్నావిడంగం మంజిష్ఠా వరాళం పద్మకేసరం,
జాతీఫలంచ తత్పత్రం వహ్నిసైంధవనాగరే. ౩౩౪
ఉశీరం చోత్పలం యష్టిః కోలమూలం శిలాజతు,
మధుస్నుహీ దీప్యకంచ భార్గీప్రీబేరటంకణే. ౩౩౫
మృద్వీకా చవ్య ఖర్జూరవంశరోచనరేణుకాః,
పృథక్పలద్వయం చైవ సూక్ష్మచూర్ణాని కారయేత్. ౩౩౬
మరిచం చూర్ణితం ప్రస్థం లోహం కుడుపసంమితం,
కృష్ణాచూర్ణం చ కుడుపం మాండూరంచ చతుష్పలం. ౩౩౭
కుంకుమం రోచనం చైవ ప్రత్యేకం కర్షమాత్రకం,
కర్షార్ధం మృగనాభిశ్చ హేమ్యాత్రైశ్చ సహామిశ్రితం. ౩౩౮
సుపక్వంచ భిషక్కుర్యాద్ధన్వంతరిసుపూజనం,
ధన్వంతరి మితం భాగం ధర్మభాగంచ దాపయేత్. ౩౩౯
ద్వికాలం సేవయేన్నిత్యం నిష్కత్రితయమానకం,
అమ్లపిత్తమజీర్ణంచ హృద్యదావర్తంచ శోషణం. ౩౪౦
ఏకవింశతి మేహాంశ్చ హ్యష్టగుల్మాన్నిహంతి చ,
ఆధ్మానమృతుశూలంచ హ్యనిలాశీతినాశనం. ౩౪౧
అంగదాహం లింగదాహం నేత్రదాహం వినాశయేత్,
కరదాహం పాదదాహం శిరోభ్రమణకం తథా. ౩౪౨
వీర్యవృద్ధికరంచైవ సర్వధాతువివర్ధనం,
మహాబిల్వాదికం లేహ్యం ధన్వంతరివినిర్మితం. ౩౪౩

తా. పైబెరడుతీసిన మారేడువేరు ౧౦౦ పలములు, నేలగుమ్ముడుగడ్డలు ౫౦ పలములు, గూడపాలవేరు ౨౫ పలములు, తులసి, కరువేరు, భూతులసి, తెల్లపుప్పి, నల్లపుప్పి, నేలతాడిగడ్డలు, చిట్టాముట్టి, పేరాముట్టి, దురదగొండి, కలిగొట్టు, పిల్లిపెసర, ములక, వాకుడు, అడ్డసరము, తిప్పతీగె, త్రిఫలములు, మానిపసపు, దుంపరాస్న, ములువెంపలి, కొమ్మగంటి, తెల్లగలిజేరు, చవ్యము, పర్పాటకము, తామరతూండ్లు తామరగడ్డలు,

సేలాలు, కొండపిండివేరు, తక్కోలము, చిత్రమూలము, కలువగడ్డ, తుంగముస్తలు, దేవదారు, వెలగవేరు, మంచిగంధపుచెక్క, పెన్నేరుగడ్డ, మోడి, గరిక, చల్లపిల్లిగడ్డలు చిట్టివేరు, మనుబాలవేరు, అడవిపెసరవేరు, గొమ్మనగొట్టపిండివేరు, తపిశిచక్క, నేలవుశిరిక, ధనియాలు, మట్టియిగుబ్బ వీనినన్నియు ప్రత్యేకము ౨౦ పలములువంతున దంచి ౧౦ ద్రోణములనీళ్లయందువైచి అష్టభాగావశేషముగ కషాయముకాచి అందు పాతబెల్లము ౧౦౦ పలములు కలిపి అల్లపురసము, మాదీఫలరసము, ఉశిరికపండ్లరసము, చెరుకురసము, దాడింబపండ్లరసము, మంచినిమ్మపండ్లరసము, వెలగపండ్లరసము ఇవియన్నియు ప్రత్యేకము ౧ ప్రస్థము, తేనె ౫౦ పలములు, నెయ్యి ౨౫ పలములు వైచి లేహ్యపాకముగ వచ్చునపుడు అందు ఏలకులు, లవంగపుచెక్క, ఆకుపత్రి నాగకేసరములు, తాళిసపత్రి, సోపు, ధనియాలు, తుంగముస్తలు, జటామాంసి, మంచిగంధపుచెక్క, తక్కోలములు, జీలకఱ్ఱ, నల్లజీలకఱ్ఱ, కోష్ఠు, సన్నరాస్న, వాయువిళంగాలు, మంజిష్ఠ, లవంగాలు, పద్మకేసరములు, జాజికాయ, జాపత్రి, చిత్రమూలము, సైంధవలవణము, శొంఠి, వట్టివేరు, కలువగడ్డ, అతిమధురము, మోడి, కర్పూరశిలాజిత్తు, ఇప్పపువ్వు, ఓమము, భారంగి, కురువేరు, వెలిగారము, ద్రాక్ష, చవ్యము, ఖర్జూరపుపండ్లు, వెదురుప్పు, రేణుకలు వీనినన్నియు చూర్ణించి ప్రత్యేకము ౨ పలములు, మిరియాలచూర్ణము ౧ ప్రస్థము, పిప్పలిచూర్ణము కుడుపప్రమాణము, లోహభస్మము కుడుపప్రమాణము, మండూరము ౮ పలములు, కుంకుమపువ్వు ౧ తులము, గోరోచనము ౧ తులము, కస్తూరి ౪ తులము వీనినన్నియు చూర్ణించిచేర్చి బాగుగ కలియబెట్టి దించి నేతితోమాగిన కుండయందునిచి శాస్త్రోక్తవిధానముగ ధన్వంతరిని పూజించి ధన్వంతరిభాగము ధర్మభాగము వీనిని నొసంగి పిదప రెండుకాలములయందు నిమ్మ్కత్రయ ప్రమాణముసేవించిన అమ్లపిత్తము, అజీర్ణము, ఉదావర్తము, శోష, ఏకవింశతిమేహములు, అష్టగుల్మములు, ఆధ్మానవాయువు, ఋతుశూల, అశీతివాతములు, అంగదాహము, లింగదాహము, నేత్రదాహము, కరదాహము, పాదదాహము, శిరోభ్రమణము ఇవియన్నియు నశించుటయేగాక వీర్యవృద్ధి, సర్వధాతువులకుపుష్టి వీనినిగలుగంజేయును. (ఇదియ ధన్వంతరిచే నిర్మింపబడిన మహాబిల్వాది లేహ్యము.)

### శతావరీరసాయనము

శతావరీ విదారీక్షు కూష్మాండకరసోచ్ఛటాః,
వారాహీమోచ ముద్గాత్మగుప్తాధాత్రీరసాస్తథా. ౩౮౮
నారికేళోదకం క్షీరం సితారంభాఫలం తథా,

ప్రత్యేకం ప్రస్థమాత్రంతు ఘృతంతు పలవింశతిం. ౩౪౫
ఆదాయ సర్వమేకంతు పాచయేన్మృదునాగ్నినా,
త్రిజాతకతుగాద్రాక్షా వాజిగంధాకశేరుకం. ౩౪౬
శారిబా మధుకం శృంగీ మధూకం జాతిపత్రకం,
కోకిలాక్షోశ్వజాజీచ వర్గాష్టకమధూళికాః. ౩౪౭
ప్రియాళశరబ్జం హ్రీబేరం ద్వినిష్కార్ధం పృథక్పృథక్,
కృష్ణాశుంఠీ పలే ద్వేద్వే సర్వం సంచూర్ణయేత్త్రివేత్. ౩౪౮
శీతే మధుపలాన్యష్టతుప్త్వా సంమిశ్రయేత్తతః,
ధాన్యరాశౌ స్థితం పక్షం శుద్ధకోష్ఠం యథా బలం. ౩౪౯
ఏకవారప్రయోగేణ స్త్రీశతం రమతే ముదా,
త్రివారసేవనాద్గచ్ఛేన్నారీర్నిత్యం సహస్రశః. ౩౫౦
వంధ్యాచ లభతే గర్భం క్లీబత్వాన్ముచ్యతే పుమాన్,
బలవర్ణకరం చైవ రుచ్యమాయుష్కరం పరం. ౩౫౧
అసృగ్దరం రక్తపిత్తం ఆమ్లపిత్తం చ నాశయేత్,
కామిలాం పాండురోగంచ రాజయక్ష్మాదికా రుజః. ౩౫౨
సోమరోగం మూత్రకృచ్ఛ్రం శుక్లస్రావంచ నాశయేత్,
సర్వపిత్తభవాన్ రోగాన్ మేహావింశతి నాశనం. ౩౫౩
రసాయనమిదం శ్రేష్ఠం నారాయణవినిర్మితం,

తా. చల్లపిల్లిగడ్డలరసము, నేలగుమ్ముడుగడ్డలరసము, చెరుకుపానకము, ఋాడిదెగుమ్మడికాయరసము, గుంద్రతుంగగడ్డలరసము, నేలతాడిగడ్డలరసము, అరటిదుంపరసము, దూలగొండిరసము, పెసరకట్టు, ఉశిరికపండ్లరసము, టెంకాయనీళ్లు, ఆవుపాలు, చక్కెర, అరటిపండ్లరసము వీనినన్నియు ప్రత్యేకము నొకప్రస్థముచేర్చి అందు ఆవునెయ్యి ౨౦ పలములు వైచి లేహ్యపాకముగ వచ్చునపుడు ఏలకులు, లవంగపుచెక్క, ఆకుపత్రి, తవక్షీరి, ద్రాక్ష, పెన్నేరుగడ్డ, కసేరుకములు సుగంధిపాలవేరు, అతిమధురము, కర్కాటకశృంగి, ఇప్పపూలు, జాపత్రి, గొబ్బివిత్తులు, జీలకఱ్ఱ, అష్టవర్గములు, చాగ, చారపప్పు, తామరగడ్డ, కురువేరు ఇవిప్రత్యేకము, ౨౪ తులములయెత్తు, శొంఠి, పిప్పళ్లు, ప్రత్యేకము ౨ పలములు, వీనినన్నియు చూర్ణించివైచి బాగుగ కలియబెట్టి దించి ఆరినపిదప ౮ పలముల తేనె వైచి ౧౫ దినములు ధాన్యరాశియందుంచి పిదప బలానుసారముగ ప్రతిదినము

ఏకవారము సేవించిన నూరుస్త్రీలతో రమించునటులను, త్రివారము సేవించిన నిత్యము ౧౦౦౦ స్త్రీలతో రమించునటులను, పటుత్వమును గలుగంజేయును. మరియు, వంధ్యా స్త్రీ సేవించిన గర్భమును, నపుంసకుడు సేవించిన పుంస్త్వమునుగలుగును. మరియు అసృగ్దరము, రక్తపిత్తము, అమ్లపిత్తము, కామిల, పాండురోగము, రాజయక్ష్మాదిరోగములు సోమరోగము, మూత్రకృచ్ఛ్రము, శుక్లస్రావము, సమస్తపిత్తములు, వింశతిమేహములు ఇవియన్నియు నశించుటయేగాక అధికముగ బలము, రుచి, ఆయుస్సు వీనిని గలుగంజేయును. ఇదియ నారాయణమూర్తిచే నిర్మింపబడిన శతావరీరసాయనము.

## పైత్యరోగములయందు పథ్యములు

పురాణశాలిగోధూమాః పటోలం తండులీయకమ్. ౩౫౪

ధాత్రీ వయస్థా ఘురసీ ద్రాక్షాదాడిమచందనం,
చతుర్వింశతిపైత్యేషు సేవితంచ హితం సదా. ౩౫౫

తా. పాతవడ్లబియ్యము, గోధుమలు, పొట్లకాయ, చిర్రికూర, ఉసిరికపప్పు, పొన్నగంటికూర, చేతరాసికూర, ద్రాక్ష, దాడిమపండ్లు, చందనము ఇవి చతుర్వింశతి పైత్యరోగములయందు పథ్యంబులని యెరుంగవలయును.

## పైత్తరోగములయం దపథ్యములు

దధి క్షీర గుడం సర్పిర్మాషనిష్పావసర్షపాః,
విదాహి గురువస్తూని వ్యాయామ క్రోధ ఆతపః. ౩౫౬
చతుర్వింశతి పైత్యేషు హ్యపథ్యం సముదాహృతం,

తా. పెరుగు, పాలు, బెల్లము, నెయ్యి, మినుములు, అనుములు ఆవాలు, విదాహకరద్రవ్యములు, గురుపదార్థములు, సంచారము, కోపము, ఉష్ణము, ఎండయందు సంచరించుట ఇవి చతుర్వింశతి పైత్యరోగములయం దపథ్యములని యెరుంగవలయును.

పిత్తప్రకరణంనామ అష్టమో విలాసః.

---

# అరుచిప్రకరణమ్

## కర్మవిపాకము

శ్రద్ధాహీనో ధనీ అదాతాదానరతిర్వా తామసగుణాన్వితో యః,
సోఽరుచిమాన్ శూలీ వా జాయతే తస్య ప్రాయశ్చిత్తం విధాతవ్యమ్. ౧
కృచ్ఛ్రమతికృచ్ఛ్రం చాంద్రాయణం వ్యస్తం సమస్తం వా వ్యాధితార

తమేవ్యన కుర్యాత్, అత్రా శక్తౌ ధనీచ నిత్యం పంచాశద్బ్రాహ్మణ భోజ
నం ప్రతిదినం మిష్టాన్నేన కారయేత్. ౨
తత్రాప్యశక్తౌ జపం హోమం తథా తీర్థం స్నానం వాపి సమాచరేత్,
తీవ్రవైరాగ్యసంయుక్తః కారయేద్బ్రాహ్మణభోజనమ్. 3

తా. ధనవంతుడుగనుండి శ్రద్ధాహీనుడై దానముచేయకనుండినను, లేక తామస దానముజేసినను అట్టిమనుజునికి అరుచిరోగముగాని లేక శూలరోగముగాని గలుగును. అది నివర్తించుటకై కృచ్ఛ్ర, అతికృచ్ఛ్ర, చాంద్రాయణములను వ్యాధితారతమ్యములను తెలిసికొని అన్నిటినిగాని లేక ఒక్కొకటినిగాని ఆచరించవలయును. మరియు నీప్రాయశ్చిత్తముచేయుట కశక్తుడైనవాడు ధనికుడుగ నుండినవాడు వ్యాధినివర్తించువరకు ప్రతిదినము ఏబదిబ్రాహ్మణులకు మిష్టాన్నంబిడవలయును. ధనములేనివాడుగనుండిన జపహోమ తీర్థస్నానములంజేసి తీవ్రవైరాగ్యసంపన్నుడై శక్త్యనుసారముగ బ్రాహ్మణులకు భోజనం బిడిన అరుచిరోగము నివర్తించును.

జ్యోతిశ్శాస్త్రాభిప్రాయము

అతిఃరిభూతః క్రూరే సహజస్థితే మానవో భవతి,
జీవే మందాగ్నిర్జిష్టో దుశ్చిత్తకో పాపకర్మా చ. ४
దుశ్చికిత్స్యస్థానస్థితగురోః ప్రాయశ్చిత్తజపహోమస్నానాదికం విదధ్యాత్,

తా. మనుజుని జననకాలమునందు సహజస్థానమున క్రూరగ్రహములుండినను లేక గురువుసహజస్థానమునందు (క్రూరగ్రహముతో) గూడియుండినను, అట్టిమనుజునికి మందాగ్నిశత్రువులచే పరాజయము దుర్బుద్ధి పాపకృత్యము ఇవి జనించును. ఇవి నివర్తించుటకై జపహోమస్నానాదిక్రియలం జేయవలయును.

అరోచకాదిస్వరూపములు

ప్రక్షిప్తం తు ముఖే చాన్నం జంతోర్న స్వదతే యది,
అరోచకస్స విజ్ఞేయో భక్తద్వేషమథో శృణు. ౫
చింతయన్నథవా చిత్తే స్పృష్ట్వా దృష్ట్వా తు భోజనం,
ద్వేషమాయాతి యజ్జంతుర్భక్తద్వేషస్స ఉచ్యతే. ౬
యాచాన్నేన భవేచ్ఛ్రద్ధా సభక్తాచ్ఛంద ఉచ్యతే,
కుపితస్య భయార్తస్య జ్వరితస్య న బాధకః. ౭

తా. నోటియందు అన్నము మొదలగుపదార్థముల నునిచికొనిన రుచి తెలియక పోవుటయే అరుచిరోగమని తెలిసికొనవలయును. మరియు భోజనముచేయుటకు తలంచి

నను, అన్నమునుజూచినను, ముట్టినను, ద్వేషముగలిగెనేని అది అన్నద్వేషమనంబడును. అన్నమును భుజించుటకు శ్రద్ధలేకయుండుట భక్తాచ్ఛందమనంబడును. ఇవి శోపయుక్తునికి భయముగలవానికి జ్వరితునికి గలిగిన బాధకముకాదు.

## అరోచకకారణము - వాతజారోచకలక్షణము

వాతాదిభిశ్శోకభయాతి లోభ క్రోధైర్మనోజ్ఞాశనరూపగంధైః,
అరోచకాస్స్యుః పరిహృష్టద న్తకషాయ వక్త్రశ్చ నరోనిలేన. ౮

తా. వాతము పిత్తము శ్లేష్మము సన్నిపాతము వీనిప్రకోపమువలనను, శోకము భయము అతిలోభము రోషము వీనివలనను, అప్రియమగు అన్నము రూపము గంధము వీనిజూచుటవలనను అరోచకరోగములు జనించును. అందు పులుసువస్తువులు భుజించిన దంతములు శోరపోవునట్లుండుట నోరు వగరుగనుండుట ఇట్టిలక్షణములు గలిగెనేని వాతజారోచకమని యెరుంగవలయును.

## పిత్తజన్యఅరోచకలక్షణము

కట్వామ్లముష్ణం విరసం చ పూతిపిత్తేన విద్యాల్లవణం చ వక్త్రం,

తా. నోరుచేదుగను, పులుసుగను, ఉష్ణముగను, విరసముగను, దుర్గంధముగను ఉప్పగనుయుండిన పిత్తజన్యారోచకమని యెరుంగవలయును.

## కఫజన్యఅరోచకలక్షణము

మాధుర్యపైచ్ఛిల్యగురుత్వ శైత్యవిబద్ధసంబద్ధయుతం కఫేన. ౯

తా. నోటియందు మాధుర్యము, జిగట, గురుత్వము, శీతలత్వము, భక్షించుట కశక్తత, తెమడ ఇవిగలిగియుండిన, కఫజాఅరోచకమని తెలిసికొనవలయును.

## శోకజాద్యరోచకలక్షణములు

అరోచకే శోకభయాతిలోభ క్రోధాద్యహృద్యాశుచిగంధజేస్యాత్,
స్వాభావికం చాస్య ముఖారుచిశ్చ త్రిదోషజేనైకరసం భవేత్తు.
హృచ్ఛూలపీడనయుతం పవనేన పిత్తా
త్తృట్దాహశోషబహుళం సకఫే ప్రసేకః,
శ్లేష్మాత్మకే బహురుజం బహుభిశ్చ విద్యా
ద్వైగుణ్యమోహజడతాభిరథాపరంచ. ౧౧

తా. శోకము భయము అతిలోభము క్రోధము ప్రియములేనిఅన్నము రూపము గంధము వీనివలన జనించిన అరోచకరోగమునందు నోరు స్వభావముగనుండి అరుచిగ నుండుటయే లక్షణమని యెరుంగవలయును. మరియు హృదయమునందు పీడ శూల ఇవి

గలది వాతజారోచకమనియు, దప్పి తాపము శోష ఇట్టిలక్షణములుగలది పిత్తజారోచక మనియు, నోటియందు కఫస్రావముగలది శ్లేష్మజారోచకమనియు నానావిధమగు వేదనలు, మోహము జడత్వము వైగుణ్యము ఇట్టిలక్షణములుగలిగి నోరు నానారసములతో గూడి యుండునది సన్నిపాతారోచకమని తెలిసికొనవలయును.

## తాళీసాదిచూర్ణము

తాళీసం మరిచం శుంఠీ పిప్పలీ వంశరోచనా,
ఏకద్విత్రిచతుఃపంచకర్షైర్భాగాన్ప్రకల్పయేత్. ౧౨

ఏలాత్వచోస్తు కర్షార్ధం ప్రత్యేకం భాగమావపేత్,
మృతం వంగం మృతం తామ్రం సమభాగాని కారయేత్. ౧౩
ద్వాత్రింశత్కర్షతులితా ప్రదేయా శర్కరా బుధైః,
తాళీసాద్యమిదం చూర్ణం రోచనం పాచనం స్మృతమ్. ౧౪
కాసశ్వాసజ్వరహరం ఛర్ద్యతీసారనాశనం,
శోషాధ్మానహరం ప్లీహగ్రహణీ పాండురోగజిత్. ౧౫

తా. తాళిసపత్రి ౧ తులము, మిరియాలు ౨ తులములు, శొంఠి 3 తులములు, పిప్పళ్లు ౪ తులములు, తవక్షీరి ౫ తులములు, ఏలకులు లవంగపట్ట ఇవి ప్రత్యేకము ½ తులము వీనినన్నియు చూర్ణించి అందు వంగభస్మము, తామ్రభస్మము ఇవి సమభాగ ములు చక్కెర 3౨ కర్షములుచేర్చి పుచ్చుకొనిన అరుచి, అజీర్ణము, కాస, శ్వాస జ్వరము, వాంతి, అతిసారము, శోష, ఆధ్మానము, ప్లీహ, గ్రహణి, పాండురోగము వీనిని నశింపజేయును.

## ఖాండవచూర్ణము

తులాంస్తాళీసచవ్యోషణలవణగజాద్వీశకణా గ్రంథ్యజాజ్యైః,
వృక్షామ్లాగ్నిత్వచస్త్రిఘనబదరధనైర్లాజమోదామ్లవిశ్వాః. ౧౬
సర్వైస్తుల్యాసితాస్యాత్సకలమపిమృదుంచూర్ణమాధాయరక్షేత్,
చూర్ణోయం ఖాండవాఖ్యః కృమివమిజఠరారోచకాజీర్ణహారీ. ౧౭
గుల్మాధ్మానాగ్నిసాధాఽస్యగలగుదరుజాఃశ్వాసకాసౌనిహన్యాత్,

తా. తాళిసపత్రి ౧ భాగము, చవ్యము ౧ భాగము, మిరియాలు ౧ భాగము, సైంధవలవణము ౧ భాగము, నాగకేసరములు ౧ భాగము, పిప్పళ్లు ౨ భాగములు, పిప్పలి మూలము ౨ భాగములు, జీలకఱ్ఱ ౨ భాగములు, చింతబెరడు ౨ భాగములు, చిత్ర

మూలము ౨ భాగములు, లవంగపట్ట ౨ భాగములు, తుంగముస్తలు 3 భాగములు, రేగు 3 భాగములు, ధనియాలు 3 భాగములు, ఏలకులు 3 భాగములు, అజామోదము 3 భాగములు, అమ్లవేతసము 3 భాగములు, శొంఠి 3 భాగములు వీనిని చూర్ణించి అందు 3౯ భాగములు చక్కెర చేర్చి కలిపి అనుపానయుక్తముగ సేవించిన కుములువాంతి, ఉదరము, అరుచి, అజీర్ణము, గుల్మము, ఆధ్మానము, అగ్నిమాంద్యము, ముఖరోగము, గళరోగము, గుదరోగము, శ్వాస, కాస వీనినన్నిటిని నశింపజేయును.

యవానీషాండవచూర్ణము

యవానీ దాడిమం శుంఠీ తిన్త్రిడీ కామ్లవేతసౌ. ౧౯
బదరామ్లంచ కుర్వీత చతుశ్శాణమితానిచ,
సార్ధ ద్విశాణం మరిచం పిప్పలీ దశశాణికా. ౧౯
త్వక్సౌవర్చలధాన్యాక జీరకం ద్విద్విశాణకం,
చతుష్షష్టిమితైశ్శాణైః శర్కరామత్ర యోజయేత్. ౨౦
చూర్ణితం సర్వమేకత్ర యవానీ ఖాండవాభిధం,
చూర్ణం జయేత్పాండురోగం హృద్రోగం గ్రహణీజ్వరమ్. ౨౧
ఛర్దిశోషాతిసారాంశ్చ ప్లీహానాహావిబంధతాః,
అరుచిం శూలమందాగ్నీ - రోజిహ్వాగళామయాన్. ౨౨

తా. అజామోదము, దాడింబపండుబెరడు, శొంఠి, చింతబెరడు, అమ్లవేతసము, పుల్లరేగు వీనినన్నియు ప్రత్యేకము నాలుగు శాణములయెత్తు, మిరియాలు రెండున్నర శాణమెత్తు, పిప్పళ్లు పదిశాణములయెత్తు, లవంగపట్ట, సౌవర్చలవణము ధనియాలు జీలకఱ్ఱ ఇవిప్రత్యేకము రెండుశాణములు వీనిని చూర్ణించి అరవైనాలుగుశాణములయెత్తు చక్కెరచేర్చి కలిపి పుచ్చుకొనిన పాండురోగము, హృద్రోగము, గ్రహణి, జ్వరము, వాంతి, క్షయ, అతిసారము, ప్లీహ, ఆనాహము, మలబంధము, అరుచి, శూల, మందాగ్ని, అర్శస్సు, జిహ్వారోగము, గళరోగము వీనిని నివర్తింపజేయును.

ఆమలకాదిచూర్ణము

ఆమలం చిత్రకం పథ్యా పిప్పలీ సైంధవం తథా,
చూర్ణితో యం గణో జ్ఞేయ స్సర్వజ్వరవినాశనః. ౨3
భేదీరుచికరః శ్లేష్మజేతా దీపన పాచనః,

తా. ఉసిరికవలుపు చిత్రమూలము కరక పిప్పలి సైంధవలవణము ఇవిసమభాగములుగ చూర్ణించి సేవించిన సర్వజ్వరములు, శ్లేష్మములు వీనిని నశింపజేయుటయేగాక భేది, రుచి, దీపనము, పాచనము వీనిని గలుగంజేయును.

## కర్పూరాదిచూర్ణము

కర్పూరచోచ కంకోలజాతీ ఫలదళైస్సమైః. ౨౪
లవంగం నాగమరిచ కృష్ణా శుంఠీ వివర్ధితైః,
చూర్ణం సితాసమం గ్రాహ్యం రోచనం క్షయకాసజిత్. ౨౫
వైస్వర్యశ్వాసగుల్మార్శశ్ఛర్ది కంఠామయాపహం,
ప్రయుక్తం చాన్నపానేషు భిషజా రోగిణాం హితమ్. ౨౬

తా. పచ్చకర్పూరము, లవంగపట్ట, తక్కోలములు, జాజికాయ, జాపత్రి ఇవి ప్రత్యేకము ౧ తులము, లవంగములు ౨ తులములు, నాగకేసరములు 3 తులములు, మిరియాలు ౪ తులములు, పిప్పళ్లు ౫ తులములు, శొంఠి ౬ తులములు వీనిని చూర్ణించి యీచూర్ణమునకు సమము చక్కెర కలిపి పుచ్చుకొనిన అరుచి, క్షయ, కాస, స్వరభేదము, శ్వాస, గుల్మము, మూలవ్యాధి, వాంతి, కంఠరోగము వీనిని నశింపజేయును. (ఇందు స్వేచ్ఛాపథ్య మిడవలయును.)

## చవ్యాదిచూర్ణము

చవ్యామ్లవేతసకటుత్రయతింత్రిడీక తాళీసజీరకతుగాదహనైస్సమాంశైః, చూర్ణం గుడప్రమిళితంత్రిసుగంధియుక్తం వైస్వర్య పీనస కఫారుచిషు ప్రశస్తమ్. ౨౭

తా. చవ్యము, అమ్లవేతసము, శొంఠి, మిరియాలు, పిప్పళ్లు, చింతబెరడు, తాళీసపత్రి, జీలకఱ్ఱ, తవక్షీరి, చిత్రమూలము, లవంగపట్ట, ఆకుపత్రి, ఏలకులు వీనినిచూర్ణించి బెల్లముచేర్చి పుచ్చుకొనిన స్వరభేదము పీనస కఫము అరుచి వీనిని నశింపజేయును.

## దాడిమచూర్ణము

ద్వే పలే దాడిమస్యాష్టౌ ఖండం వ్యోషం పలత్రయం,
త్రిసుగంధిపలం చైకం చూర్ణమేకత్ర కారయేత్. ౨౮
దీపనం రోచనం హృద్యం పీనసశ్వాసకాసజిత్,

తా. దాడింబబెరడు ౨ పలములు, ఖండచక్కెర ౮ పలములు, శొంఠి పిప్పలి మిరియాలు ఇవి ప్రత్యేకము ౧ పలము, లవంగపట్ట ఏలకులు ఆకుపత్రి ఇవి ప్రత్యేకము ౧ పలము వీనిని చూర్ణించి సేవించిన దీపనము, రుచి, హృద్యము వీనిని గలుగంజేయుటయేగాక పీనస శ్వాస వీనిని నివర్తింపజేయును.

## పిప్పల్యాదిచూర్ణము

పిప్పలీ పిప్పలీమూలం చవ్యచిత్రకనాగరమ్. ౨౯

మరిచం దీప్యకం చైవ వృక్షామ్లం సామ్లవేతసం,
ఏలాలవంగం శాలూకం దాడిత్థంచేతికార్షికమ్. 30

ప్రదేయం చాతి శుద్ధాయాః శర్కరాయా శ్చతుఃపలం,
చూర్ణమగ్నిప్రసాదనస్య త్పరమం రుచివర్ధనమ్. 31
ప్లీహాకార్శ్యార్శసాం శ్వాసశూలానాం జ్వరం శమేం,
నిహన్తి దీపయత్యగ్నిం బలవర్ణరుచిప్రదమ్. 32
వాతానులోమనం హృద్యం జిహ్వా కంఠవిశోధనం,

తా. పిప్పలి, పిప్పలిమూలము, చవ్యము, చిత్రమూలము, శొంఠి, మిరియాలు, ఓమము, చింతపండు, అమ్లవేతసము, ఏలకులు, లవంగములు, జాజికాయ, వెలగపండు వీనిని ప్రత్యేకము ఒకతులమువంతునచేర్చి చూర్ణించి తెల్లచక్కెర నాలుగుపలములుజేర్చి కలిపి పుచ్చుకొనిన అగ్నిదీప్తి, రుచి, బలము, వర్ణము వీనిని కలుగజేయును. వాతానులోమనము, హృద్యము, జిహ్వా కంఠము వీనికి శోధనము, మఱియు ప్లీహ, కార్శ్యము, అర్శస్సు, శ్వాస, శూల, జ్వరము. వాంతి వీనిని శమింపజేయును.

## శుంఠ్యాది చూర్ణము

త్రుటీ త్వక్కేసరం పుష్పం పిప్పలీజం ఒకణాద్రికమ్. 33
సమఖండం భాగవృద్ధం చూర్ణితం భక్షయేద్గదీ,
శ్వాసకాసప్రసేకేషు హృత్పార్శ్వరుచి జే గదే. 34
గళామయే ప్రశస్తంచ ముఖపాకగదే హితం,

తా. ఏలకులు, లవంగపట్ట, నాగకేసరములు, లవంగములు, మిరియాలు, పిప్పళ్లు, శొంఠి వీనిని ఏకోత్తరవృద్ధిగచేర్చి చూర్ణించి సమముగ చక్కెరచేర్చి పుచ్చుకొనిన శ్వాస, కాస, జొల్లు, హృద్రోగము, పార్శ్వశూల, అరుచి, గళరోగము, ముఖపాకము వీనిని నివర్తింపజేయును.

## ఖండార్ద్రికయోగము

అర్ద్రికస్య సితాయాశ్చ ద్విగుణాష్టపలాని చ. 35
నిష్కద్వాదశకం తీక్ష్ణమష్టనిష్కా చ మాగధీ,
అష్టనిష్కంచ తన్మూలం పంచనిష్కంచ నాగరమ్. 36
జాతీఫలైలాదహాన వంశాఖ్యాః పంచ నిష్కకాః,
సర్వాణ్యేతాని శుష్కాణి చూర్ణం కృత్వా పృథక్పృథక్. 37

ఆర్ద్రకం ఖండశః కృత్వా గోఘృతేష్టపలే పచేత్,
శర్కరాపూర్ణచూర్ణేన హ్యార్ద్రకం సహ మేలయేత్. 3౮
మండలం సేవయేన్నిత్యం మహాపిత్తవినాశనం,
ఆమ్లపిత్తం నిహంత్యాశు సర్వపిత్తవికారజిత్. 3౯
సర్వారుచిం వాతరోగం మందాగ్నించ నియచ్ఛతి,

తా. అల్లము ౧౬ పలములు, శర్కర ౧౬ పలములు, మిరియాలు ౪ తులములు, పిప్పళ్ళు 3 తులములు, మోడి 3 తులములు, శొంఠి ౧౻ తులము, జాజికాయలు, ఏలకులు, చిత్రమూలము, వెదురుప్పు ఇవి ప్రత్యేకము ౧౻ తులము అల్లము తప్ప వీనినన్నియు యొండించి చూర్ణించి అల్లమును సన్నఖండములుగ జేసి 3౨ తులముల నేతితో భర్జనజేసి అందు పైచూర్ణము శర్కరచేర్చి ౧ మండలము సేవించిన మహాపిత్తములు, ఆమ్లపిత్తము, సర్వపిత్తవికారములు, అరుచి, వాతరోగములు, మందాగ్ని ఇవియన్నియు నశించును.

### ఆర్ద్రకమాతులుంగావలేహ్యము

ఆర్ద్రకస్వరసం ప్రస్థం తదర్ధాంశం గుడం క్షిపేత్. ౪౦
కుడవం బీజపూరామ్లం గాలయిత్వా విచక్షణః,
సర్వం మందాగ్నినా పక్వా తత్రేమాని వినిక్షిపేత్. ౪౧
త్రిజాతకం త్రికటుకం త్రిఫలాయాసమేవచ,
చిత్రకం గ్రంధికం ధాన్యం జీరకద్వయమేవ చ. ౪౨
కర్షాంశం శ్లక్ష్ణచూర్ణంతు మేలయిత్వాతు భక్షయేత్,
అరోచకక్షయహరమగ్నిదీప్తికరం పరమ్. ౪3
కామిలా పాండుశోఫఘ్నం కాసశ్వాసహరంపరం,
ఆధ్మానోదరగుల్మాంశ్చ ప్లీహం శూలంచ నాశయేత్. ౪౪

తా. అల్లపురసము ౬౪ తులములు, బెల్లము 3౨ తులములు మాదీఫలరసము ౧౬ తులములు వీనినన్నియుచేర్చి మందాగ్నిచే పచనచేసి అందు లవంగపట్ట, లవంగపత్రి, ఏలకులు, శొంఠి, మిరియాలు, పిప్పళ్ళు, కరక, తాండ్ర, ఉసిరికలు, దురదగొండివేరు (ధమాసా), చిత్రమూలము, మోడి, ధనియాలు, జీలకఱ్ఱ, నల్లజీలకఱ్ఱ వీనినన్నియు ప్రత్యేకము ౧ తులము చూర్ణించి అందు వైచి కలిపి సేవించిన అరుచి, క్షయ, కామిల, పాండురోగము, వాపు, దగ్గు, శ్వాస, ఆధ్మానము, ఉదరరోగము, గుల్మము, ప్లీహ, శూల మొదలగునవి నశింపజేయుటయేగాక అగ్నిదీప్తిని నగా గలుగంజేయును.

### శృంగబేరాదిలేహ్యము

శృంగబేరరసం వాపి మధునా సహ యోజయేత్,
అరుచిశ్వాసకాసఘ్నం ప్రతిశ్యాయకఫాపహమ్. ४౫

తా. అల్లపురసమునందు తేనె చేర్చి పుచ్చుకొనిన అరుచి, ఉబ్బసము, దగ్గు, పడిశము, కఫము వీనిని నశింపఁజేయును.

### కారవ్యాదిగుటిక

కారవ్యజాజీమరిచం ద్రాక్షావృక్షామ్లదాడిమమ్,
సౌవర్చలం గుడః క్షౌద్రం మేషామం కారవ్యాదిగుటీ శుభా. ४౬
బదరాస్థిమితాహ్యస్యాః గుటికా రోచకనాశినీ,

తా. పెద్దసోపు, జీలకఱ్ఱ, మిరియాలు, ద్రాక్ష, వృక్షామ్లము, దాడిమీఫలము, సూరకునల్లఉప్పు వీనినన్నియు నేకముగఁజేర్చి చూర్ణించి తేనె బెల్లముఁవైచి నూరి రేగు విత్తులంత గుటికలుచేసి నోటియందుంచుకొనిన అరుచిరోగము నశించును.

### రాజికాదిశిఖరిణీ

రాజికాజీరకం కుష్ఠం భృష్టం హింగుచ నాగరమ్. ४౭
సైంధవం దధినో స్రావ్యం వస్త్రపూతం ప్రకల్పయేత్,
రావన్నానం క్షిపేత్తత్ర యథాస్యాద్రుచిరుత్తమా. ४౮
తక్రమేతద్భవేత్సద్యోరోచనం వహ్నిదీపనం,

తా. ఆవాలు, జీలకఱ్ఱ, కోష్ఠము, వేల్చినయింగువ, శొంఠి, సైంధవలవణము వీనినన్నియు చూర్ణించి యథాయోగ్యముగ ఆవుపెరుగుయందుఁజేర్చి దానిని వస్త్రమునందు రుద్ది వడియగట్టి సేవించిన అరుచిరోగమును నశింపఁజేసి అగ్నిదీప్తిని గలుగఁజేయును.

### తామ్రశిఖరిణీ

గవ్యమావర్తితం దుగ్ధం నిబద్ధం దధిమాహిషమ్. ४౯
ఏకీకృత్య పటే ఘృష్టం శుభ్రశర్కరయా యుతం,
ఏలాలవంగకర్పూరమరిచైశ్చ సమన్వితమ్. ౫౦
తామ్రా శిఖరిణీ స్యాత్సా రుచికృత్సర్వవల్లభా,

తా. ఆవుపాలు రెండుభాగములు, ఎనపపెరుగు ఒకభాగముగఁజేర్చి వస్త్రముపై చక్కెరపరిచి అందు పైచెప్పఁబడిన పాలు పెరుగును వైచి బాగుగ మర్దించి వడియగట్టి పాత్రలోనుంచి అందు ఏలకులు లవంగాలు పచ్చకర్పూరము మిరియాలు వీనిని చూర్ణించి

యథాయోగ్యముగచేర్చి సేవించిన అరుచిని నశింపంజేసి రుచిని గలుగంజేయును. ఇది తామ్రశిఖరిణి యనబడును.

## అమృతప్రభావవటుకములు

మరిచం పిప్పలీమూలం లవంగంచ హరీతకీ. ౫౧
యవానీ తిన్త్రిడీం చ దాడిమం లవణత్రయం,
ఏతాని ప మాత్రాణి మాగధీతుంచిత్రకే. ౫౨
ద్వ్యజాజీ నాగరం ధాన్యమేలా ధాత్రీఫలం సమం,
ఏతాన్ద్విపలికాన్భాగాన్ భావయేద్బీజపూరకైః. ౫౩
భావనాత్రితయం కృత్వా గుటికాం కారయేద్బుధః,
చాయాశుష్కాం ప్రకుర్వీత వ్యాజీర్ణస్య ప్రశాంతికృత్. ౫౪
అగ్నించ కురుతే ఘోరం గుటికా చామృతప్రభా,

తా. మిరియాలు, పిప్పలిమూలము, లవంగాలు, కరక, ఓమము, చింత, దాడింబ పండు, సైంధవలవణము, బిడాలవణము, నాచలవణము ఇవియన్నియు ప్రత్యేకము ౪ తులములు, పిప్పళ్ళు, యవక్షారము, చిత్రమూలము, జీలకఱ్ఱ, నల్లజీలకఱ్ఱ, శొంఠి, ధనియాలు, ఏలకులు, ఉసిరికవొలుపు ఇవి ప్రత్యేకము ౮ తులములు వీనినన్నియు చూర్ణించి మాదీఫలరసమునందు ౩ మార్లు భావనజేసి వటుకములుజేసి నీడను యెండించి పుచ్చుకొనిన అజీర్ణమును నశింపంజేసి అగ్నిదీప్తిని గలుగంజేయును.

## లవణార్ద్రకయోగము

భోజనాదౌ సదా పథ్యం లవణార్ద్రకభక్షణమ్. ౫౫
రోచనం దీపనం వహ్నేర్జిహ్వాకంఠవిశోధనం,

తా. భోజనాత్పూర్వము లవణము అల్లముచేర్చి భుజించిన అరుచిని నశింపంజేసి కంఠము నాలుక వీనిని శుద్ధిజేసి అగ్నిదీపనమును గలుగంజేయును.

## జీరకాదిఘృతము

పిష్ట్వా జాజీ సధాన్యాకాఘృతప్రస్థే విపాచయేత్. ౫౬
కఫపిత్తారుచిహరం మందానలవమిం జయేత్,

తా. ౬౪ తులముల నేతియందు జీలకఱ్ఱ ధనియాలు నూరివైచి ఘృతపక్వముగ వండి సేవించిన కఫపిత్తములవలన జనించిన అరుచి మందాగ్ని వాంతులు ఇవియన్నియు నశించును.

## అరుచికిపథ్యములు

విరేకవస్తివమనం యథాబలం సధూమసేకః కబళగ్రహాస్తథా.
కటూని కాష్ఠానిచ దంతఘర్షణే హితాన్నపానాని విచిత్రితాన్యపి,
గోధూమముద్గాఢకశాలిషష్టికామాంసంవరాహాళిశశైణసంభవమ్.
వేశోర్ఘుషాండం మధురాలికేళిశః ప్రోష్టీఖలేశః కవచీచరోహితః,
కర్కారువేత్రాగ్రనవీనమూలకంవార్తాకశోభాంజనమోచదాడిమమ్.
భవ్యంపటోలంరుచకంపయోఘృతంబాలానితాలానిరసోనసూరణం,
ద్రాక్షారసాలంలఙదంబుకాంజికంమద్యంసాలాందధితక్రమార్ద్రకమ్.
కంకోలఖర్జూరపియాలపిండుకః పక్వంకపిత్థం బదరం వికంకతం,
తాలాదిమజ్జాహిమవాలుకాసి పథ్యాయమానీమరిచానిరామఠమ్.
స్వాద్వమ్లతిక్తానిచదేహమార్జనంవర్గోయముక్తో ఒరుచిరోగిణాంహితః,

తా. రోగియొక్క బలాబలమునుయెరిగి వస్తికర్మ రేచనము వమనము వీనిని చేయించవలయును. మరియు ధూమపానము నోటియందు ఔషధకబళము, వేపపుడకతో దంతధావనము నానావిధములగు హితకరఅన్నము, పానము, గోధుమలు, పెసలు,కందులు, ౬౦ దినములపంటగల వాపసంబావియ్యము, మరియు పంది కుందేలు జింక వీనిమాంసము, చేపగుడ్లు, మధురాళి, కేళిశ, ప్రోష్టి, ఖలేశ, కవచీ, రోహిత, ఇట్టిమత్స్యములు, గుమ్మడి కాయ, దోసకాయ, లేతముల్లంగి, వంకాయ, మునగకాయ, అరటిపండ్లు, దాడిమపండ్లు, నిమ్మపండ్లు, సైంధవలవణము, పాలు, నెయ్యి, లేతతాటిముంజలు, వెల్లుల్లి, కంద, ద్రాక్ష, మామిడి, పారెడునీరు, కాంజికము, తేనె, శిఖరిణి, పెరుగు, మజ్జిగ, అల్లము, ఖర్జూరము, సారపప్పు, వెలగపండు, రేగుపండు, శర్కర, కరక, ఓమము, మిరియాలు, ఇంగువ, తీపు పులుసు చేదు ఈరసములు, స్నానము, అభ్యంజనము ఇవి అరుచిరోగములకు పథ్యము లని యెరుంగవలయును.

## అరుచికపథ్యములు

తృష్ణోద్గారక్షుధానేత్రవారివేగవిధారిణమ్. ౬౨
అహృద్యాన్నమసృఙ్మోక్షంక్రోధం లోభం భయంశుచం,
దుర్గంధారూపసేవాం చ న కుర్యాదరుచౌ నరః. ౬౩

తా. దప్పి, ఓకిరింత, ఆకలి, కంటినీరు వీనివేగమునునిరోధించుట, అనిష్టమగు అన్నము, రక్తమోక్షణము, క్రోధము, లోభము, శోకము, దుర్గంధము, వికారముగనుండు వానినిచూచుట, ఇవియన్నియు అరుచియందపథ్యములని తెలిసికొనవలయును.

# ఛర్దిప్రకరణమ్

### ఛర్దిరోగకర్మవిపాకము

యో బ్రాహ్మణాయ కేశకీటకాకసారమేయాద్యుపహతమన్నం,
జానన్నేవ ప్రమాదాత్ప్రియచ్ఛతి సఛర్దిమానన్యజన్మని. ౧

తా. ఏమనుజుడు బ్రాహ్మణులకు వెంట్రుకలు, పురుగులు వీనిచే దుష్టమైనదియు, కాకులు, కుక్కలు వీనిచే స్పృశింపంబడినదిగనుండు నన్నమును అనవధానమువలన బుద్ధిపూర్వకముగనొసంగునో ఆట్టిమనుజునికి జన్మాంతరమునందు ఛర్దిరోగము జనించును.

విశ్వాసఘాతకీ ఛర్ది యుక్తో భవతి తదుపశాంతయే,
పంచాశద్బ్రాహ్మణభోజనం కారయేత్,
అన్నదానంచ యథా శక్త్యా ఆజ్యయుక్తంచ కుర్యాత్,
తేనోపశాంతిర్భవతి. ౨

తా. విశ్వాసఘాతకముజేయువానికి ఛర్దిరోగము జనించును. అది నివర్తించుటకై ౫౦ బ్రాహ్మణులకు అన్నంబిడవలయును లేక శక్త్యనుసారముగ ఘృతయుక్తముగ అన్నదానమును జేయవలయును.

### జ్యోతిశ్శాస్త్రాభిప్రాయము

రిపుస్థానే యదా స్యాతాం చంద్రశుక్రౌ తతో భవేత్,
ఛర్దిమాన్మనుజస్తృష్ణాయుక్తోవాపఽవలోకితే.
క్షీణచంద్రావలోకేతు షష్ఠస్థానస్థితే బుధే,
వాశుక్రబాధోపశాంతయే బుధస్యవా
పూర్వోక్తమేవ సకలం జపాది విదధ్యాత్. 3

తా. జననకాలమునందు ౬ వ యింటిలో చంద్రుడు శుక్రుడు వీరలుండినను లేక వీరలదృష్టిగలిగియుండినను ఛర్దిరోగము లేక తృష్ణారోగము జనించును. మరియు బుధుడు ౬ వ స్థానమునందుండి క్షీణచంద్రునిచే చూడబడెనేని ఛర్దిరోగము లేక తృష్ణారోగముగాని ఉత్పన్నంబగును. శుక్ర బుధుల దోషము నివర్తించుటకై పూర్వోక్తజపాదుల నన్నిటిని జేయవలయును.

### ఛర్దినిదానము, సంప్రాప్తి వీనిలక్షణము

దుష్టైర్దోషైః పృథక్సర్వై ర్బీభత్సాలోకనాదిభిః,
ఛర్దయః పంచ విజ్ఞేయాస్తాసాం లక్షణముచ్యతే. ౪

అతిద్రవై రతిస్నిగ్ధైరహృద్యైర్లవణైరపి,
అకాలే చాతిమాత్రైశ్చ తథాఽసాత్మ్యైశ్చ భోజనైః. ౫
శ్రమాద్భయా త్తథోద్వేగాదజీర్ణాత్కృమిదోషతః,
నార్యాశ్చాపన్నసత్వా యా స్తథాఽతి ద్రుతమశ్నతః. ౬
బీభత్సై ర్హేతుభిశ్చాన్యై ర్ద్రుతముత్క్లేశితో బలాత్,
ఛాదయన్నాననం వేగైరర్దయన్నంగభంజనైః. ౭
నిరుచ్యతే చ్ఛర్దిరితి దోషో వక్త్రం ప్రధావతి,

తా. అతిద్రవము, అతిస్నిగ్ధము, అసహ్యాపదార్థము, లవణములు వీనిసేవన, అకాలమునందు అధికముగ భోజనము, శరీరమునకు ఇమడనిపదార్థములను భుజించుట, శ్రమ, భయము, ఉద్వేగము, అజీర్ణము, కృమిదోషము, స్త్రీలకు గర్భధారణము, అతిత్వరితముగ భోజనముచేయుట వీనిచే వాత పిత్త శ్లేష్మములు ప్రకోపించి వాతచ్ఛర్దియని, పిత్తచ్ఛర్దియని, కఫచ్ఛర్దియని, సన్నిపాతచ్ఛర్దియని భీభత్సపదార్థములను చూచుటచే జనించెడి ఆగంతుక చ్ఛర్దియని ఇటుల ౫ విధంబులుగ ఛర్దిరోగములు జనించును. మరియు ఇతరకారణముల వలన కోష్ఠగతదోషము బైటికివెడలునపుడు, శరీరమునందు విరుపు, పీడ వీనితోగూడ ముఖద్వారమునుపూరించి భుజించిన అన్నాదులు బైటికివెడలునదియే ఛర్దిరోగమనం బడును. *

### పూర్వరూపము

హృల్లాసోద్గారసంరోధాః ప్రసేకో లవణాస్యతా. ౮
ద్వేషోన్నపానేచ భృంశం వమీనాం పూర్వలక్షణం,

తా. ఓకిరింత, తేనుపులు, మలమూత్రములు బద్ధగించుట, నోటియందు జొల్లు కారుట, నోరుకొంచెము ఉప్పగ నుండుట ఇట్టిలక్షణములు ఛర్దిరోగమునకు పూర్వరూపములని యెరుంగవలయును.

### వాతచ్ఛర్దిలక్షణము

హృత్పార్శ్వపీడాముఖశోషశీర్షనాభ్యర్తికాసస్వరభేదతోదైః ౯
ఉద్గారశబ్దప్రబలం సఫేనం విభిన్నకృష్ణం తనుకం కషాయం,
కృచ్ఛ్రేణచాల్పంమహతాచవేగేనార్తో నిలాచ్ఛర్దయతీహదుఃఖం.

* "ఛాదయన్నర్దయతీతి" ఛర్దిః అని వ్యుత్పత్తి అభిప్రాయపడి యిట్లు చెప్ప బడెను. వస్తుతః "ఛర్ద" అనుధాతువునుండి యీరూప ముత్పన్నమైనది.

తా. వాతచ్ఛర్దియందు హృదయము, పక్కలు, శిరస్సు, నాభి వీనియందు శూల, నోరుఎండుట, దగ్గు, స్వరభంగము, సూదులతో పొడుచునట్టులపీడ వీనితో గూడి మిగుల వేగముగను మిగుల కష్టముగను బలముగ ఉద్గారశబ్దముతో నలుపుగ, స్వల్పముగ, వగరుగ, పలచనగ, నురుగుతో వాంతియగును.

## పిత్తచ్ఛర్దిలక్షణము

మూర్ఛా పిపాసా ముఖశోషమూర్ధ తాల్వక్షిసంతాపతమోభ్రమార్తః,
పీతం భృశోష్ణం హరితం సతిక్తం ధూమ్రం చ పిత్తేన వమేత్సదాహమ్.

తా. మూర్ఛ, దప్పి ఇవిగలుగుట; ముఖముఎండుట; తల, దవడలు, కన్నులు ఇవి మండుట; అజ్ఞానము, భ్రమ ఇవిగలుగుట; పచ్చగను, మిగుల ఉష్ణముగను, ఆకుపసురు వర్ణముగను, వగరుగను, నలుపు ఎరుపుగను, దాహయుక్తముగను వమనమగుట ఇట్టి లక్షణములుగలది పిత్తఛర్దియని యెరుంగవలయును.

## కఫచ్ఛర్దిలక్షణము

తంద్రాస్యమాధుర్యకఫప్రసేకసంతోషనిద్రారుచిగౌరవార్తః,
స్నిగ్ధం ఘనం స్వాదుకఫాద్విశుద్ధం సలోమహర్షోల్పరుజం వమేత్తు.

తా. కఫఛర్దియందు కన్నులుమబ్బు. నోటియందుతీపు, కఫప్రసేకము సంమోహము, నిద్ర, అరుచి, గురుత్వము, మరియు జిడ్డుగను, గట్టిగను, తీపుగను, తెల్లగను వాంతియగుట మరియు రోగిశరీరము పైరోమాంచము, అల్పపీడ ఇవి గలుగును.

## సన్నిపాతచ్ఛర్దిలక్షణము

శూలావిపాకారుచిదాహతృష్ణా శ్వాసప్రమోహప్రబలార్తియుక్తం,
ఛర్దిస్త్రిదోషాల్లవణామ్లనీలం సాంద్రోష్ణరక్తం వమతాం నృణాంస్యాత్.

తా. శూల, అజీర్ణము, అరుచి, దాహము, తృష్ణ, శ్వాస, మోహము వీనియుక్తముగ అతివేదనతోను, ఉప్పుగను, పులుసుగను, నీలవర్ణముగను, గట్టిగను, వేడిగను, రక్తమిశ్రమముగను, సర్వదా వాంతియగుట, త్రిదోషజఛర్దియని తెలిసికొనవలయును.

## అసాధ్యచ్ఛర్దిలక్షణము

విట్స్వేదమూత్రాంబువహానివాయుః స్రోతాంసి సంరుధ్యయదోర్ధ్వమేతి,
ఉత్పన్నదోషస్య సమాచితం తందోషం సముద్ధూయనిరస్యకోష్ఠాత్. ౧౮
విణ్మూత్రయోస్తత్సమగంధవర్ణం తృట్శ్వాసకాసార్తియుతం ప్రసక్తం,
ప్రచ్ఛర్దయేద్దుష్టమిహాతివేగాత్తయార్దితశ్చాశు వినాశమేతి. ౧౯

తా. వాయువు మలము, చెమట, మూత్రము, ఉదకము అనువానిని ప్రవహింపజేయుచుండును. స్రోతోమార్గముల నడ్డగించి ఊర్ధ్వముఖంబైనప్పుడు, అదివరలో

కోష్ఠమునందుత్పన్నమైన కఫాదిదోషములను కోష్ఠమునుండి బయటికి నెట్టుచు మలమూత్రములతో సమాన గంధవర్ణములుగలదై దప్పి, శ్వాస, దగ్గు, పీడ వీనితోగూడినదై మనుజునియొక్క కోష్ఠమునందుండి వెడలి కఫముగాని లేక పిత్తముగాని పలుమారు మిగులవేగముగ వమనమగును. ఇట్టివమనముచే పీడింపబడు మనుజుడు మిగుల శీఘ్రముగ నశించును.

### ఆగంతుకచ్ఛర్దిలక్షణము

బీభత్సజా దౌర్హృదజాఽమజాచ అసాత్మ్యతో వా క్రిమిజాచయాహి,
సాపంచమీ తాశ్చ విభావయేత్తుదోషోచ్ఛ్రియేణైవ యథోక్తమాదౌ.
శూలహృల్లాసబహుళా కృమిజా చ విశేషతః,
కృమిహృద్రోగతుల్యేన లక్షణేనచ లక్షితా. ౧౭

తా. బీభత్సపదార్థములను చూచుటచేతను, గర్భిణీస్త్రీకిగల వేవిళ్లచేతను, అజీర్ణముచేతను, ఇమడనిపదార్థములను భుజించుటచేతను, కృములచేతనుగలుగుఛర్ది ఆగంతుకఛర్ది యనంబడును. మరియు, క్రిమిజఛర్దియందు హృదయమునందు శూల, ఓకిరింత, హృద్రోగమునందుగల లక్షణములు ఇవియన్నియు గలిగియుండును.

### పునఃఅసాధ్యచ్ఛర్దిలక్షణము

క్షీణస్య యాచ్ఛర్దిరతిప్రసక్తా సోపద్రవా శోణితపూయయుక్తా,
సచంద్రికాంతాం ప్రవదేదసాధ్యాం సాధ్యాం చికిత్సేదనుపద్రవాంచ.

తా. క్షీణించినమనుజునికి, మిగుల బలముగను, ఉపద్రవసహితముగను, రక్తము చీము వీనితోగూడినదియుంగను, నెమలికండ్లవంటిరేఖలతో గూడినదిగ గనుబడుచు వమనంబైన అట్టిఛర్ది యసాధ్య మనంబడును. మరియు కాసశ్వాసాద్యుపద్రవములు లేకయుండిన ఔషధములచే సాధ్యమని యెరుంగవలయును.

### ఛర్ద్యుపద్రవములు

కాసశ్వాసౌ జ్వరో హిక్కా తృష్ణా వైచిత్త్యమేవ చ,
హృద్రోగస్తమకశ్చైవ జ్ఞేయాశ్ఛర్దేరుపద్రవాః ౧౯

తా. కాస, శ్వాస, జ్వరము, ఎక్కిళ్లు, తృష్ణ, చింత, హృద్రోగము, తమకము ఇవియన్నియు ఛర్దికుపద్రవములని యెరుంగవలయును.

### పిత్తచ్ఛర్దికి పర్పటాదికషాయము

క్వాథః పర్పటజః పీతస్సక్షౌద్రశ్శిశిరీకృతః,
పిత్తచ్ఛర్దిం శిరస్తాప చతుర్ధాహానపోహతి. ౨౦

తా. పర్పాటకము కషాయముబెట్టి చల్లార్చి తేనెచేర్చి పుచ్చుకొనిన పిత్తఛర్ది, తలమంట, కన్నులయందుమంట వీనిని నశింపజేయును.

## గుడూచ్యాదికషాయము

గుడూచీ త్రిఫలారిష్టపటోలైః క్వథితం జలం,
క్షౌద్రయుక్తం నిహంత్యాశు చ్ఛర్దిం పిత్తసముద్భవామ్. ౨౧

తా. తిప్పతీగ, కరక, తాడి, యుశిరికలు, నేలవేము, చేదుపొట్ల వీనికషాయము నందు తేనెచేర్చి సేవించిన పిత్తఛర్ది నివర్తించును.

## త్రిదోషచ్ఛర్దికి, బిల్వాదికషాయము

బిల్వత్వచో గుడూచ్యావా క్వాథః క్షౌద్రేణ సంయుతః,
జయేత్త్రిదోషజాం ఛర్దిం పర్పటః పిత్తజాం యథా. ౨౨

తా. మారేడుపట్ట కషాయమునందుగాని లేక తిప్పతీగకషాయమునందుగాని తేనచేర్చి సేవించిన త్రిదోషఛర్ది నశించును. మరియు పర్పాటకకషాయము పిత్తఛర్దిని నశింపజేయునటులనే యని యెఱుగవలెను.

## ముద్గకషాయము

కషాయో భృష్టముద్గానాం సలాజమధుశర్కరః,
ఛర్ద్యతీసారదాహఘ్నో జ్వరఘ్నః సంప్రకాశితః. ౨౩

తా. పెసలను వేయించి కషాయముకాచి వరిపేలాలు, తేనె, శర్కర యుక్తముగ సేవించిన వాంతి, అతిసారము, దాహము, జ్వరము వీనిని నశింపజేయును.

## ఆమ్రాస్థికషాయము

ఆమ్రాస్థిబిల్వనిర్యూహః పీతస్సమధుశర్కరః,
నిహంతి చ్ఛర్ద్యతీసారం వైశ్వానరఇవాహుతిమ్. ౨౪

తా. మామిడివిత్తులోనిపప్పు, మారేడువేరు వీనికషాయమునందు తేనె శర్కరచేర్చి పుచ్చుకొనిన "అగ్ని ఆహుతిని నశింపజేయుచందంబున" ఛర్ద్యతీసారములను నశింపజేయును.

## జంబూపల్లవాదికషాయము

జంబ్వామ్రపల్లవశ్శృతం క్షౌద్రం దత్వా సుశీతలం పూతం,
లాజైరవచూర్ణ్య పిబే చ్ఛర్ద్యతిసారే పరంసిద్ధమ్. ౨౫

తా. నేరేడు, మామిడి దీనిచిగురుటాకులనుతీసి కషాయముకాచి అందు వరిపేలాలచూర్ణము తేనె చేర్చి పుచ్చుకొనిన వాంతులు అతిసారములు వీనిని నశింపజేయును.

## లాజాదియూషము

లాజామసూరయవముద్గకృతా యవాగూ
శ్ఛర్ద్యాం హితామధుయుతాబహుపిత్తజాయాం,
యూషాస్సుగంధి మధుతిక్తరసాః ప్రయుక్తా
మృద్భృష్టలోష్ఠభవమంబు హితం తృషాయామ్. ౨౬

తా. పరిపేలాలు, మసూరుధాన్యము(మొసర్లు), యవలు, పెసలు వీనిగంజి యందు తేనెచేర్చి పుచ్చుకొనినను, సుగంధముగుపదార్థము, తీపుపదార్థము, చేదుపదార్థము వీనిలో యుక్తమగుమండమును పుచ్చుకొనినను, మిగులపిత్తముచే జనించిన ఛర్దినివర్తించును. మరియు మంటిగడ్డను నిప్పులయందు బాగుగ కాచి నీళ్లలో చల్లార్చి ఆ ఉదకమును పానము జేయవలయును. దీనివలన దప్పిపోవును.

## విడంగాదిచూర్ణము

విడంగత్రిఫలావ్యోషచూర్ణం మధుయుతం లిహేత్,
శామ్యత్యనేన కఫజా ఛ్ఛర్దిస్సోపద్రవా నృణామ్. ౨౭

తా. వాయువిడంగములు, కరక, తాడి, యుసిరికలు, శొంఠి, మిరియాలు, పిప్పళ్లు వీనిని చూర్ణించి తేనెచేర్చి పుచ్చుకొనిన, ఉపద్రవములతోగూడియుండు కఫచ్ఛర్ది శాంతిని జెందును.

## ఏలాదిచూర్ణము

ఏలాలవంగగజకేసరకోలమజ్జా
లాజాప్రియంగుఘనచందనపిప్పలీనాం,
చూర్ణం సితామధుయుతం మనుజో విలిహ్య
చ్ఛర్దిం నిహంతి కఫమారుతపిత్తజాతామ్. ౨౮

తా. ఏలకులు, లవంగములు, నాగకేసరములు, రేగుపండ్లలోనివిత్తులు, పేలాలు, ప్రేంకణము, తుంగముస్తెలు, చందనము, పిప్పళ్లు వీనినన్నియు సమభాగములుగ దంచి బాగుగ చూర్ణించి తేనెతో సేవించిన కఫవాతపిత్తములవలనజనించిన ఛర్ది నివర్తించును*.

## హరీతకీచూర్ణము

హరీతకీనాం చూర్ణంతు లిహ్యాన్మాక్షికసంయుతం,
అధోభాగకృతే దోషే ఛ్ఛర్దిస్తేన నివార్యతే. ౨౯

* ఈచూర్ణము కోరింతదగ్గులో చాలాగుణకారి యని అనుభవము కోరింతదగ్గును "కక్కువాయ్‌దగ్గ"ని కూడ సందురు.

తా. కరక్కాయలచూర్ణమునందు తేనెచేర్చిపుచ్చుకొనిన దోషము అధోభాగమును పొంది ఛర్ది నివర్తించును.

జాతీపత్త్రచూర్ణము

జాతీపత్త్రరసం కృష్ణామరిచం శర్కరా తథా,
ఏతాని మధుయుక్తాని ఘ్నంతి ఛర్దిం చిరోద్భవామ్. 30

తా. జాజిఆకురసమునందు పిప్పళ్ళు, మిరియాలు వీనిని చూర్ణించి వైచి శర్కర తేనెచేర్చి పుచ్చుకొనిన చిరకాలముగనుండు ఛర్ది మానును.

పారదాదిచూర్ణము

రసబలిఘనసారకోలమజ్జాఽమరకుసుమాంబుధరప్రియంగులాజాః,
మలయజమగధాత్వగేలపత్త్రం దళితమిదం పరిభావ్యచందనాద్భిః,
మధుమరిచయుతంరజోస్యమాషంజయతివమింప్రబలాంవిలిహ్యమర్త్యః.

తా. పాదరసము, గంధకము, పచ్చకర్పూరము రేగువిత్తులోనిపప్పు, లవంగములు, తుంగముస్తలు, ప్రేంఖణము, వరిపేలాలు, చందనము, పిప్పలి, లవంగపట్ట, ఏలకులు, లవంగపత్త్రి వీనిచూర్ణమును, చందనకషాయములో భావనజేసి తేనె మిరియములపొడిచేర్చి మాషమెత్తుపుచ్చుకొనిన ప్రబలమగు ఛర్దిని నివర్తించును.

మక్షికాశకృదవలేహము

సితాచందనమధ్వాఢ్యం విలిహేన్మక్షికాశకృత్,
సోపద్రవా పిత్తభవా ఛర్దిరేతేన శామ్యతి. 32

తా. శర్కర, చందనము, తేనె, తేనెటీగలమలము వీనినిచేర్చి సేవించిన ఉపద్రవసహితముగనుండు పిత్తచ్ఛర్ది నివర్తించును.

కోలాద్యవలేహము

కోలామలకమజ్జాచ మక్షికావిట్ సితామధు,
సకృష్ణా తండులో లేహశ్ఛర్దిమాశు వ్యపోహతి. 33

తా. రేగుపప్పు పుశిరికగింజలలోనిపప్పు పిప్పళ్ళులోనిఆవాలు వీనిచూర్ణమునందు తేనెటీగలమలము శర్కర తేనెచేర్చి కలిపి పుచ్చుకొనిన ఛర్ది నివర్తించును.

మయూరపక్షభస్మావలేహము

మయూరపక్షం నిర్దగ్ధ్వా తద్భస్మ మధుమిశ్రితం,
లీఢం నివారయత్యాశు ఛర్దిం సోపద్రవామపి. 34

తా. సెమలియాకలను కాల్చి భస్మముచేసి తేనెచేర్చి పుచ్చుకొనిన, కాసాద్యుప ద్రవయుక్తమైనను ఛర్ది నివర్తించును.

## దధిత్థరసాదిలేహము

దాధిత్థరససంయుక్తం పిప్పలీ మాక్షికం తథా,
ముహుర్ముహుర్నరో లిహ్యాచ్ఛర్దిభ్యః ప్రతిముచ్యతే. 3౫

తా. వెలగపండురసమునందు పిప్పలిచూర్ణము తేనె చేర్చి మాటిమాటికి పుచ్చుకొనిన ఛర్ది నివర్తించును.

## బిల్వాదిలేహ్యము

త్రింశత్పలం బిల్వమూలం పానీయే ఆఢకే పచేత్,
అష్టభాగావశేషే తు కషాయేన పరిస్రుతే. 3౬
గుడం త్రింశత్పలం దత్వా కించిత్పక్వావతారయేత్,
త్రిపలం చాథశుంఠ్యాశ్చ మరిచాశ్చ చతుష్పలమ్. 3౭
పిప్పల్యాః కుడుపార్థంచ చవ్యస్యచ పలం తథా,
ముష్టిస్తాలీసపత్రస్య ముష్టైర్ధం కేసరస్యచ. 3౮
ద్విపలం పిప్పలీమూలం చిత్రకస్య పలం తథా,
పృథక్ త్రిజాతకం కర్షం జీరకస్య చతుష్పలమ్. 3౯
సంచూర్ణ్య తస్మిన్ విపచేన్నిష్ఠం పుష్పరసం పచేత్,
ఏతద్బిల్వాదికం లేహ్యం సర్వాచ్ఛర్దీన్నివారయేత్. ౪౦
హృద్రోగకామిలాగుల్మగ్రహణ్యరుచిపీనసాన్,
హిక్కా కాస క్రిమిశ్వాస ప్లీహారోగగళగ్రహాన్. ౪౧
అర్శాంసి పాండురోగం చ తత్క్షణేన న సంశయః,

తా. తాటతీసిన మారేడువేళ్ళు 3౦ పలములు, ఆఢకము నీళ్లయందువైచి అష్టభాగావశేషముగ కషాయము కాచి అందు 3౦ పలముల బెల్లమువైచి కలిపి వడియగట్టి సుపక్వముగవండి అందు శొంఠి 3 పలములు, మిరియాలు ౪ పలములు, పిప్పళ్ళు ౨ పలములు, చవ్యము ౧ పలము, తాళిసపత్రి ౧ పలము, నాగకేసరములు ½ పలము, మోడి ౨ పలములు, చిత్రమూలము ౧ పలము, ఆకుపత్రి ౧ తులము, లవంగపుచెక్క ౧ తులము, ఏలకులు ౧ తులము, జీలకర్ర ౪ పలములు వీనినన్నియు చూర్ణించి వస్త్రఘాలితమొనర్చి వైచి లేహ్యపాకముగవండి చల్లారినపిదప తేనె ౨౦ పలములువైచి సేవించిన సర్వఛర్దులు

హృద్రోగము, కామిల, గుల్మము, అర్శస్సు, పాండురోగములు ఇవియన్నియు తత్కాలమునందే నశించును.

## పద్మకాదిఘృతము

పద్మకామృతనింబానాం ధాన్యచందనయోః శృతమ్. ౪౨
కల్కే క్వాథేచ హావిషః ప్రస్థం ఛర్దినివారణం,

తా. తామరకాడలు, తిప్పతీగ, వేప, ధనియాలు, చందనము వీనికషాయము నందును కల్కమునందునుచేర్చి నెయ్యి ౧౮ తులములుచేర్చి ఘృతపక్వముగ కాచి పుచ్చుకొనిన ఛర్ది నివర్తించును.

## పటోలాద్యఘృతము

పటోలశుంఠ్యోః కల్కాభ్యాం కేవలం తచ్ఛృతేన వా. ౪౩
ఘృతప్రస్థం విపక్తవ్యం కఫపిత్తవమిం హరేత్,

తా. చేదుపొట్ల, శొంఠి వీనికల్కమునందుగాని లేక కేవలము చేదుపొట్ల శుంఠి కషాయమునందుగాని నెయ్యి ౧౮ తులములుచేర్చి ఘృతపక్వముగ కాచి పుచ్చుకొనిన కఫపిత్తములచే జనించినఛర్దులు నివర్తించును.

## పంచఛర్దులకు పూర్ణచంద్రోదయసిందూరము

తుల్యంతుల్యం రసం గంధం ఖల్వమధ్యే వినిక్షిపేత్. ౪౪
కపిత్థమూలసారేణ మర్దితంచ దినత్రయం,
వటికాం ఛాయయా శుష్కాం భాండమధ్యే వినిక్షిపేత్. ౪౫
కాచకూప్యాం వినిక్షిప్య వాలుకాయంత్రకే పచేత్,
దీపాగ్నౌచ ద్విషడ్యామం స్వాంగశీతం సముద్ధరేత్. ౪౬
కపిత్థమూలసారేణ త్రిదినం మర్దయేత్పునః,
బిల్వమూలకషాయేణ మర్దయే త్త్రిదినం పునః. ౪౭
చాతుర్జాతకకర్పూరలవంగకుసుమాన్వితం,
సర్వం రససమం చైవ మేళయిత్వాథ చూర్ణకమ్. ౪౮
లాజచూర్ణసితామిశ్రం మధునా సహ సేవయేత్,
వల్లద్వయమిదం సూతం వమనస్తంభనం తథా. ౪౯
కాసాదేః పంచఛర్దీనాం హృద్యరుచేర్నాశకస్తథా,
హృద్రోగం స్వరభంగం చ మందాగ్నించ నివారయేత్. ౫౦
పూర్ణచంద్రోదయోనామ నిర్మితశ్శూలపాణినా,

తా. శుద్ధిచేసినరసము, శుద్ధగంధకము వీనిని సమభాగములుగ ఖల్వమునందునిచి వెలగవేళ్లరసముతో మూడుదినములు మర్దించి వటుకములుజేసి నీడనుయెండించి, గాజు కుప్పెయందునిచి భాండమునం దిసుకబోసి అందు కుప్పెనునిచి ౧-౨ యామములు దీపాగ్నిచే పచనజేసి స్వాంగశీతలమునదీసి చూర్ణించి మరల వెలగవేళ్లరసముతో 3 దినములు, మారేడువేరుకషాయముతో 3 దినములు మర్దించి సింధూరమునకుసమము ఏలకులు, లవంగపుచెక్క, ఆకుపత్రి, నాగకేసరములు, పచ్చకర్పూరము, లవంగములు వీనినన్నియు చూర్ణించి కలిపి రెండువల్లములప్రమాణ మౌషధమును, పేలాలపిండి, పంచదార, తేనె వీనితో సేవించిన వమనమును స్తంభించును. మఱియు కాస, శ్వాస, అయిదువిధములగు ఛర్దులు, అరుచి, హృద్రోగము, స్వరభంగము, మందాగ్ని ఇవియన్నియు హరించును.

### లాజాదికల్పము

లాజచూర్ణం సితాయుక్తం సిందూరం మధునా సహ. ౫౧
లిహ్యాత్సకలపిత్తేషు ఛ్ఛర్దిస్తేన వినశ్యతి,

తా. పేలాలపిండి, పంచదార, సిందూరము వీనిలో తేనెవైచి కలిపి సేవించిన సర్వపైత్యములు వాంతులు శమించును.

### కృష్ణాదికల్పము

కృష్ణాలాజకపిత్థామ్లకోలమజ్జాత్రిజాతకైః. ౫౨
వాసాపుష్పోద్భవం వారిగుడూచీకాండజం జలం,
సక్షౌద్రస్సాధితో యోగ స్సర్వచ్ఛర్దినిబర్హణః. ౫౩

తా. అడ్డసరపుపువ్వులరసమునందుగాని లేక తిప్పతీగరసమునందుగాని పిప్పలిచూర్ణము, పేలాలపిండి, వెలగపండుగిజరు, పుల్లరేగువిత్తులలోనిపప్పు, ఏలకులు, లవంగపుచెక్క, ఆకుపత్రి వీనిచూర్ణము తేనెచేర్చి పుచ్చుకొనిన సర్వఛర్దులు నివర్తించును.

### కార్పాసాస్థికల్పము

కార్పాసాస్థిత్రుటీకృష్ణాలాజచూర్ణేన శర్కరాం,
లిహ్యాచ్ఛర్దివినాశాయ రహస్యమిదముత్తమమ్. ౫౪

తా. ప్రత్తిగింజలలోనిపప్పు, ఏలకులు, వేయించినపిప్పళ్లు, పేలాలపిండి వీనినన్నియుం సమభాగములుగ చూర్ణించి శర్కరచేర్చి సేవించిన ఛర్దులు హరించును. (ఇది మిగుల రహస్యమగుక్రియ.)

### ఛర్దులయందనుపానములు

జాతీ లవంగకం లాజా మధుకం శర్కరామధు,

పథ్యాగుడూచికా సత్వ మేలా వై కాంజికం తథా. ౫౫
మాతులుంగం కపిత్థంచ బిల్వమూలం కరంజకం,
ఏతాని వాంతినాశాయ రసయోగేనుపాయయేత్. ౫౬

తా. జాజికాయ, లవంగములు, పేలాలు, యష్టిమధుకము, పంచదార, తేనె, కరక, తిప్పసత్తు, ఏలకులు, కాంజికము, మాదీఫలము, వెలగపండు, మారేడు, కానుగ వీనినన్నియు రసౌషధము సేవించునపుడు ఛర్దిరోగములయం దనుపానములుగ జేర్చుకొన వలయును.

**పిత్తఛర్దులకుపచారములు**

చందనం చాక్షమాత్రంచ నియోజ్యామలకే రసే,
పిబే న్మాక్షీక సంయుక్తం పిత్తచ్ఛర్దివినాశనమ్. ౫౭

తా. ఉశిరికెరసమునందు అక్షప్రమాణము చందనముచేర్చి తేనెవైచి కలిపి సేవించిన పిత్తచ్ఛర్ది వారించును.

**వాతచ్ఛర్దులకుపచారములు**

క్షీరోదకసమా పీతా ఛర్ది ర్వాతేన సంభవా,
ససైంధవం పిబేత్సర్పి ర్వాతచ్ఛర్దినివారణమ్. ౫౮

తా. పాలు, నీళ్లు, పసుపు వీనివలె వాంతియైన నది వాతచ్ఛర్ది యనంబడును. అది నివర్తించుటకై నెయ్యి సైంధవలవణముకలిపి సేవించవలయును.

**వమనామృతయోగము**

గంధకః కమలాక్షశ్చ యష్టీమధుశిలాజతు,
రుద్రాక్షష్టంకణక్షారశ్చైవ సారంగస్య చ శృంగకమ్. ౫౯
చందనం చతుగాక్షీరీ గోరోచనమిదం సమం,
బిల్వమూలకషాయేణ మర్దయేద్యామమాత్రకమ్. ౬౦
మాత్రాం చైవ ప్రకుర్వీత వల్లస్యైవ ప్రమాణతః,
నానావిధానుపానేన ఛర్దిం హంతి త్రిదోషజామ్. ౬౧
వమనామృతయోగోయం కమలాకరభాషితః,

తా. గంధకము, తామరవిత్తులు, యష్టిమధుకము, శిలాజితుభస్మము, రుద్రాక్షలు, టంకణక్షారము, శృంగభస్మము, చందనము, తవక్షీరి, గోరోచనము వీనినన్నియు సమభాగములుగ ఖల్వమునందువైచి మారేడువేరుకషాయముచే నొకయామము మర్దించి

వల్లప్రమాణము మాత్రలుజేసి అనుపానభేదములచే సేవించిన త్రిదోషచ్ఛర్ది శమించును.
(ఇదియ కమలాకరుడుచెప్పిన పద్మామృతయోగ మనంబడును.)

## ఛర్దిరోగములకు పథ్యములు

విరేచనం ఛర్దనలంఘనాని స్నానం జపోలాజకృతశ్చ మండః. ౬౨
పురాతనాశ్శాలికషష్టిముద్గాః లాయగోధూమయవామధూని,
శశాహిభుక్తిత్తిరిలావశాద్యాః పృషత్కజాజాంగలసంజ్ఞితాశ్చ. ౬౩
మనోజ్ఞ నానారసగంధయూషా యూషా అపికూష్మాండవాశ్చ,
గవాంజలం కాంబలికాసురాచ వేత్రాగ్రకస్తుంబురునారికేళమ్. ౬౪
జంబీరధాత్రీ సహకారకోలద్రాక్షా కపిత్థాని సచేలిమాని,
హారీతకీ దాడిమబీజపూర జాతీఫలం శాలినింబవాసాః. ౬౫
సితాశతాహ్వాకరికేసరాణి భక్ష్యా మనఃప్రీతికరా హితాశ్చ,
భుక్తస్య వక్త్రే శిశిరాంబుసేకః కస్తూరికా చందనమిందుపాదాః. ౬౬
మనోజ్ఞగంధాన్యనులేపనాని పానాని పుష్పాణి ఫలాని చాపి,
రూపాణిశబ్దాశ్చ రసాశ్చగంధాః స్పర్శశ్చ యోజ్యాః స్వమనోనుకూలాః.
దాహశ్చ నాభే స్త్రికపార్శ్వపృష్ఠే శస్త్రంహి పథ్యం వమనాతురస్య,

తా. విరేచనము, *వమనము, లంఘనము, స్నానము, జపము, పేలాలమండము; ౬౦ దినముల పాతబియ్యము, పెసలు, బరాకోలు, గోధుమలు, యవలు, మద్యము; మరియు కుందేలు, నెమలి, తిత్తిరి, లావకపక్షి మొదలగునవి అడవియందుండుమృగములు, పక్షులు వీనిమాంసములు; మరియు మంచిరసములు, సువాసనరసము, యూషము, కూష్మాండవము, గోమూత్రము, కాంబలికసురఅనగా (వేళ్ళ ఫలములు వీనియందు ద్రావకముదీసి అందు సమభాగముగ నువ్వుపువ్వులపులుసుచేర్చినమద్యము), పేపచిగురు, ధనియాలు, టెంకాయ, నిమ్మపండ్లు, ఉశిరిక, మామిడి, రేగు, ద్రాక్ష, వెలగ దీనిపండ్లు ఉద్దులు, కరక, దాడిమీఫలము, మాదీఫలము, జాజికాయ, వట్టివేరు, వేప, అడ్డసరము, చక్కెర, పెద్దసోపు, నాగకేసరములు, మరియు మనోల్లాసముగలుగునట్టి హితకరపదార్థములు, భోజనోత్తరము నోటియందు చల్లనినీరువుంచుకొని పుక్కిలించుట, కస్తూరి, చందనము, వెన్నెల, ఉత్తమమగుగంధము, మనస్సునకు అనుకూలముచేయునట్టిపానము, ఫలము, పుష్పము, మనస్సునకు ప్రియకరమగు శబ్దస్పర్శరూపరసగంధములను సేవించుట, మరియు నాభి, వెన్నె

---

*వమనము సరిగా కాక బాధించునప్పుడు సుఖముగా నొకసారి వమనమగుటకు వమనకర్మను చేయవలెనని భావము.

ముళకవ క్రిందిభాగము, పక్షులు, పేస్రు, పిసియుంగు నాతవేచయుట ఇవియన్నియు ఛర్ది రోగమునందు పథ్యములని తెలియవలయును.

ఛర్దిరోగములకు అపథ్యములు

నస్యం వస్తిస్స్వేదనం స్నేహపానం
రక్తస్రావం దంతకాష్ఠం ద్రవాన్నమ్. ౬౮
వ్యోమప్రేక్షాం భీతిముద్వేగముష్ణం
స్నిగ్ధాసాత్మ్యాహ్యాద్యవైరోచకాన్నం,
లంబాబింబీకోశవత్యామధూకం
చిత్రాం వల్లీంసర్షపో దేవదాళీమ్. ౬౯
వ్యాయామం వాఽసాత్మ్యదుష్టాన్నపానం
ఛర్ద్యాం సద్యో వర్జయేదప్రమత్తః. ౭౦

తా. నస్యము, వస్తికర్మము, చెమటదీయుట, స్నేహపానము, రక్తమోక్షణము, దంతకాష్ఠము, పలచటిఅన్నము, ఆకాశమువంక, అవలోకనము, భయము, ఉద్వేగము వేడిమి, స్నిగ్ధము, అసాత్మ్యము అప్రియము అరుచి వీనిని గలుగంజేయును. అన్నము సొరకాయ, దొండకాయ, బీరకాయ అతిమధురము, ఎలుకచెవికూర, ఆవాలు, దేవదాళి, వ్యాయామము, పడనట్టి దుష్టాన్నము ఇవియన్నియు ఛర్దిరోగమునందు అపథ్యములని తెలిసికొనవలయును.

అరుచిఛర్ది ప్రకరణంనామ నవమోవిలాసః.

# కాస ప్రకరణమ్

కాసకర్మవిపాకము

ద్రవ్యాణాం చాల్పసారాణాం స్తేయం కృత్వాన్యవేషతః,
కఫరోగీ భవేత్తేన కాసరోగీచ మానవః. ౧
చరేత్సాంతపనం కృఛ్రమిత్యేవం మనురబ్రవీత్,

తా. బీదలగువారిద్రవ్యమును మోసముజేసి దొంగిలించిన మనుజునికి, కఫరోగము జనించును. దానివలన కాసగూడ కలుగును. సాంతపనకృఛ్రము అను ప్రాయశ్చిత్తము నుజేసిన నివర్తించునని మనువు వచించెను.

## రెండవప్రకారము

త్ర ప్రహారేచ పురుషో జాయతే శ్లేష్మలస్సదా.  ౨
ఉపోష్య దివసం సోపి దద్యాత్పలశతం త్రపు,

తా. తగరమును దొంగిలించిన మనుజునికి కఫరోగము జనించును. అది నివర్తించుటకై ౧ దినము ఉపవాసముచేసి మరుదినము ౪౦౦ తులములతగరము దానంబిచ్చవలయును.

## మూడవప్రకారము

నిత్యానుష్ఠానవిముఖః కఫరోగీ భవేన్నరః.  ౩
పరాభవం స చాప్నోతీత్యాహవై భగవాన్ యమః,
తచ్ఛాంతయే మాసమేకం యావకం భక్షయేన్నరః.  ౪
సహస్రనామపాఠంచ హోమం చాష్టోత్తరాయుతం,
నామమంత్రేణ కుర్వీత చర్వాజ్యంచ హవిర్భవేత్.  ౫

తా. నిత్యకర్మాదులను వర్జించినమనుజునికి కఫరోగము శత్రువులవలన పరాభవము గలుగునని యముడు వచించెను. అది నివర్తించుటకై ౧ మాసమువరకు యావకాన్నమును భుజించి విష్ణుసహస్రనామపఠనము నామమంత్రముతో చర్వాజ్యద్రవ్యములను ౧౦౦౦౮ ఆవర్తులు హోమమునుం జేయవలయును.

## జ్యోతిశ్శాస్త్రాభిప్రాయము

సూర్యే కులీరయాతే బుధేన దృష్టే భవేద్విగతనేత్రః,
కఫమారుతార్తియుక్తః పరస్వహారీ విలోలమతిచేష్టః.  ౬

తా. ఏమనుజునికి జననకాలమునందు కర్కాటకరాశియందు సూర్యుడుండి బుధునిచేత చూడంబడునో ఆట్టిమనుజునికి అంధత్వము, కఫరోగము, వాతరోగము జనించును. మరియు దొంగతనము లేక చంచలబుద్ధి చంచలక్రియలుజేయుట ఇవి గలిగియుండును.

## కాసకారణము, సంప్రాప్తి, నిరుక్తి

ధూమోపఘాతాద్రజసస్తథైవ వ్యాయామరూక్షాన్ననిషేవణాచ్చ,
విమార్గగత్వాదపిభోజనస్య వేగావరోధాత్ క్షవథోస్తథైవ.  ౭
ప్రాణోహ్యుదానానుగతః ప్రదుష్టః సంభిన్నకాంస్యస్వనతుల్యఘోషః,
నిరేతి వక్త్రాత్సహసాసదోషో మనీషిభిః కాసఇతిప్రదిష్టః.  ౮

తా. నోరు ముక్కు వీనియందు పొగ లేక దుమ్ముప్రవేశించి శ్వాసము నడ్డగించుట, మిక్కుటముగ సంచరించుట, రూక్షాన్నభోజనము చేయుట, మిగుల శీఘ్రముగ భుజించుటవలన అన్నము విరుద్ధమార్గములను జెందుట, మలము మూత్రము తుమ్ములు వీనిని నిరోధించుట వీనివలన ప్రాణవాయువు మిక్కిలి దుష్టంబై ఉదానవాయువుతోజేరి పగిలిన కంచుపాత్రధ్వనివంటిధ్వనితో నోటివలన కఫయుక్తంబై బయిలువెడలుదానిని కాసరోగమని వచించెదరు.

## కాససంఖ్య

పంచకాసాస్స్మృతావాతపిత్తశ్లేష్మక్షతక్షయైః,
క్షయాయోపేక్షితాస్సర్వే బలినశ్చోత్తరోత్తరమ్. ౯

తా. కాసరోగము, వాతజము, పిత్తజము, కఫజము, ఉరఃక్షతజము, క్షయజములని ౫ విధంబులుగనుండును. వీనిని ఏవిధంబుగనైనను ఉపేక్షించిన క్షయరోగమును గలుగంజేయును. మరియు నీఅయిదును క్రమముగ నొకటికన్ననొకటి బలిష్ఠముగ నుండును.

## పూర్వరూపము

పూర్వరూపం భవేత్తేషాం శూకపూర్ణగళాస్యతా,
కంఠే కండూశ్చ భోజ్యానామవరోధశ్చ జాయతే. ౧౦

తా. కంఠము నోరు వీనియందు ముల్లుగ్రుచ్చుకొనినట్లుండుట, గొంతుయందునుస, అన్నము మింగకూడకయుండుట ఇట్టిలక్షణములు కాసరోగములకు పూర్వరూపములని యెరుంగవలయును.

## వాతజకాసలక్షణము

హృచ్ఛంఖమూర్ధోదరపార్శ్వశూలీక్షామాననఃక్షీణబలస్వరౌజాః,
ప్రసక్తవేగస్తు సమీరణేన భిన్నస్స్వరః కాసతి శుష్కమేవ. ౧౧

తా. హృదయము, కంఠము, శిరస్సు, ఉదరము, పార్శ్వము వీనియందు శూలముఖమువాడుట, బలము తేజస్సు స్వరము ఇవి క్షీణించుట; యెల్లపుడు దగ్గు వేగముగ నుండుట; స్వరభేదము పొడిదగ్గు ఇట్టిలక్షణములుగలది వాతజకాస మనంబడును.

## పిత్తజకాసలక్షణము

ఉరోవిదాహజ్వరవక్త్రశోషైరభ్యర్దితస్తిక్తముఖస్తృషార్తః,
పిత్తేన పీతాని వమేత్కటూని కాసేత్సపాండుః పరిదహ్యమానః.

తా. రొమ్మునయందుమంట, జ్వరము, నోరుఎండుట, నోరుచేదుగనుండుట, మిగుల దప్పి, పసురుగను చేదుగను వాంతియగుట, శరీరము తెల్లగనుండుట, శరీరముమంట ఇట్టి లక్షణములుగలది పిత్తకాస యని యెరుంగవలయును.

### కఫజకాసలక్షణము

ప్రలిప్యమానేన ముఖేన సీదన్శిరోరుజార్తః కఫపూర్ణదేహః,
అభక్తకామీ గురుకండుయుక్తః కాసేద్భృశం సాంద్రకఫః కఫేన.

తా. నోరు జిగటగనుండుట, తలనొప్పి, శరీరమంతయు కఫపూరితముగనుండుట, అరుచి, శరీరముబరువు, గొంతుయందుదురద, దగ్గునపుడుకఫము వుంటలుంటలుగపడుట ఇట్టి లక్షణములుగలది కఫజకాసయని తెలియవలయును.

### క్షతజకాసనిదానము

అతివ్యవాయ భారాధ్వయుద్ధాశ్వగజనిగ్రహైః,
రూక్షస్యోరః క్షతం వాయుర్గృహీత్వా కాసమావహేత్. ౧౪

తా. మిగుల మైథునముచేయుట, అతిబరువులుమోయుట, మిగుల మార్గమునడచుట, మల్ల యుద్ధముజేయుట, గుఱ్ఱము ఏనుగు వీనివేగము నడ్డగించుట మొదలగుకారణములచే అలసినపురుషునికి కుపితమైనవాయువు హృదయస్థానమునందు గొట్టి కాసను జనింపజేయును.

### క్షతజకాసలక్షణము

స పూర్వం కాసతే శుష్కం తతః ష్ఠీవతి శోణితం,
కంఠేన రుజతాఽత్యర్థం విభిన్నేనేవ చోరసా. ౧౫
సూచీభిరివ తీక్ష్ణాభిస్తుద్యమానేన శూలినా,
దుఃఖస్పర్శేన శూలేన భేదపీడాభితాపినా. ౧౬
పర్వభేదజ్వరశ్వాస తృష్ణావైస్వర్యపీడితః,
పారావత ఇవాకూజన్ కాసవేగాత్ క్షతోద్భవే. ౧౭

తా. మొదట పొడిదగ్గు, పిదప నోటివెంబడి రక్తమిశ్రితముగ కఫము వెడలుట, కంఠమునందువేదన, దగ్గువలన హృదయము పగులునటులనుండుట, సూదితో పొడిచినటులనుండుట, హృదయము స్పృశించిన పగలకొట్టినటులనొప్పి, సంతాపము, గణుపులయందునొప్పి, జ్వరము, శ్వాస, దప్పి, వివర్ణత్వము, గొంతుబొంగురు పావురపిట్టధ్వనివంటిధ్వని ఇట్టిలక్షణములుగలది క్షతజకాస యనంబడును.

### క్షయజకాసనిదానము

విషమాసాత్మ్యభోజ్యాతివ్యవాయాద్వేగనిగ్రహాత్,
ఘృణినాం శోచతాం నౄణాం వ్యాపన్నేఽగ్నౌ త్రయో మలాః.
కుపితాః క్షయజం కాసం కుర్యుర్దేహక్షయప్రదం,

తా. విషమాన్నము భుజించుట, ఇముడనిపదార్థములను భుజించుట, అతిమైథునము, స్నిగ్ధచేమలమూత్రవేగమును నిరోధించుట, శోకించుట ఇట్టికారణములవలన వాత పిత్త శ్లేష్మములు కుపితములై జఠరాగ్నియందు వ్యాపించి దేహమును క్షీణింపఁజేసి క్షయజకాస మును గలుగఁజేయును.

## క్షయకాసలక్షణము

సగాత్రశూలజ్వరదాహమోహాః ప్రాణక్షయం చోపలభేత కాసీ. ౧౯
శుష్కం వినిష్ఠీవతి దుర్బలస్తు ప్రక్షీణమాంసో రుధిరం సపూయమ్,
తం సర్వలింగం భృశదుశ్చికిత్స్యం చికిత్సితజ్ఞాః క్షయజంవదంతి. ౨౦
ఇత్యేషక్షయజః కాసో క్షీణానాం దేహనాశనః,
సాధ్యో బలవతాం వా స్యాద్యాప్యస్త్వేవానవోత్థితః. ౨౧

తా. శరీరమంతయునొప్పి, జ్వరము, దాహము, మోహము, దగ్గునపుడు ప్రాణము పోవునట్లునుండుట, ద్రవములేని కఫమునుఉమియుట, దుర్బలత్వము, సర్వమాంసములు క్షీణించుట, చీమురక్తముగ్రక్కుట ఇట్టిలక్షణములుగలది త్రిదోషజన్యముగను, దుశ్చి కిత్స్యముగనుండిన క్షయజకాశమని యెఱుంగవలయును. మరియు నీక్షయజకాస క్షీణిం చినమనుజులకుజనించిన నశింపఁజేయును. బలిష్ఠులకు నూతనముగ జనించిన సాధ్యమగును. చిరకాలముగనుండిన యాప్యమగును.

## సాధ్యాసాధ్యవిచారము

నవౌకదాచిత్సాధ్యేతామపి పాదగుణాన్వితౌ,
స్థవిరాణాం జరాకాస స్సర్వో యాప్యః ప్రకీర్తితః. ౨౨
త్రీన్పూర్వాన్సాధయేత్సాధ్యా న్పథ్యైర్యాప్యాంస్తుయాపయేత్,

తా. క్షతక్షయజకాసలు నూతనముగ జనించి శాస్త్రములలో చెప్పంబడిన వైద్య పాదలక్షణములు గలిగియుండిన (వైద్యోపచారములచే) కదాచిత్ సాధ్యములగును. వృద్ధులకుజనించిన కాసలు యాప్యములగును. వాతాదిజనిత త్రివిధకాసలు ఔషధసేవనచే సాధ్యములగును. యాప్యకాస పథ్యములవలన ఉపశమింపజేయుచుండవలెను.

## క్షయజకాసకు సన్నిపాతలక్షణము

సన్నిపాతభవో హ్యేషః క్షయకాసస్సుదారుణః. ౨౩
సన్నిపాతహితం తస్మాత్కార్యమత్ర చికిత్సితం,

తా. సన్నిపాతమువలన జనించిన క్షయకాస మిగుల దారుణముగనుండునుగాన దానికి సన్నిపాతహితకరంబగు చికిత్స చేయందగును.

### వింశతిశ్లేష్మరోగములు

పూర్వకాసః *క్షయః కాసో రక్తకాసశ్చ చిప్పికా, ౨౪
వాతకాసః పైత్తకాసః క్షతకాసశ్చ శుక్తికా,
ఆమకాసః పాండుకాసః కృష్ణకాసస్తథైవచ. ౨౫
శ్లేష్మకాసో †దధిఃకాసః కాసశ్చ శ్లేష్మజిహ్వకః,
కంఠజిహ్వోపజిహ్వాచ తథా జిహ్వకకాసకః. ౨౬
ఊర్ధ్వకాసః శ్లేష్మభంగః శ్లేష్మశుష్కసంజ్ఞితః,
ఇత్యేతే వింశతిః కాసాః వక్ష్యామి విధివత్క్రమాత్. ౨౭

తా. పూర్వకాస. క్షయకాస, రక్తకాస, చిప్పికాకాస, వాతకాస, పిత్తకాస, క్షతకాస, శుక్తికాకాస, ఆమకాస, పాండుకాస, కృష్ణకాస, శ్లేష్మకాస, దధికాస, శ్లేష్మజిహ్వకకాస, కంఠజిహ్వకకాస, ఉపజిహ్వకకాస, జిహ్వకకాస, ఊర్ధ్వకాస, శ్లేష్మభంగకాస, శ్లేష్మశుష్కకాస ఇటుల వింశతి శ్లేష్మకాసములని యెఱుంగవలయును.

### పూర్వకాసలక్షణము

జన్మప్రభృత్యనీర్యం చ సతతం కాసపీడనం,
అనారోగ్యం ప్రభాతేచ పూర్వకాసస్య లక్షణమ్. ౨౮

తా. కాసపుట్టినది మొదలు ఇంద్రియములకు బలములేకయుండుట, యెల్లప్పుడు దగ్గు, ఉదయమునందు అనారోగ్యము ఇట్టిలక్షణములుగలది పూర్వకాసయని యెఱుంగవలయును.

### క్షయకాసలక్షణము

దేహశౌష్క్యం చాంగశుష్కమరుచిర్దేహపాండుతే,
శిరోభ్రమశ్చ హిక్కాచ క్షయకాసస్య లక్షణమ్. ౨౯

తా. శరీరము శుష్కించుట, శరీరమంతయు శుష్కరోగముబట్టినటులనుండుట, అన్నముయందు దిష్టములేకయుండుట, శరీరమంతయు పాండువర్ణముగనుండుట, తలదిరుగుట, యెక్కిళ్లు ఇట్టిలక్షణములుగలది క్షయకాసయని యెఱుంగవలయును.

దేహం శుష్యతి శూలరోగసహితం కుక్షివ్యథారోచకం,
హిక్కా శుక్రవినాశగద్గదగళం కంపోగ్నిమాంద్యం జ్వరః. ౩౦

---

* † "క్షయః" "దధిః" అనుచోట్ల విసర్గలు శ్లోకపూర్తికొఱకున్నవి. దేవదత్తః అనుదానికి దేవః అనునట్లు సత్యభామా అనుదానికి సత్యా అనునట్లును సరిపుచ్చుకోవలెను.

శ్లేష్మాగ్రంధినిభశ్చ దుఃఖవిపులం మాంసస్య నిష్ఠీవనం,
శ్వాసశ్చ క్షయకాసలక్షణమిదం వైవర్ణ్యతృష్ణాన్వితమ్. ౩౧

తా. శరీరకృశత్వము, శూల, ఱొమ్మునందుపీడ, అరుచి, ఎక్కిళ్లు, శుక్రక్షైణ్యము, దగ్గుత్తికె, శరీరమునందువణకు, అగ్నిమాంద్యము, జ్వరము, ఉండలుండలుగ కఫముబడుట, మిగుల పీడతో నుమిసిన మాంసముపడుట, శ్వాస, వైవర్ణ్యము, దప్పి ఇట్టిలక్షణములు గలది క్షయకాసయని యెఱుంగవలయును.

### రక్తకాసలక్షణము

శోణితశ్లేష్మయుక్స్రావః హృద్దాహః కాంతిహీనతా,
ఉష్ణాతిశయరౌక్ష్యే చ రక్తకాసే బలక్షయః. ౩౨

తా. దగ్గినపుడు కఫముతోడనే రక్తము వెడలుట, ఱొమ్మునందుమంట, శరీరమునందు కాంతివిహీనత, శరీరము మిగుల ఉష్ణముగనుండుట, దుర్బలత్వము ఇట్టిలక్షణములు గలది రక్తకాసయని యెఱుంగవలయును.

### చిప్పికాకాసలక్షణము

వక్త్రే దుర్గంధతా౽శాంతిరరుచిర్గురుగాత్రతా,
పేశా కాంతిహరః కుష్ఠో మందాగ్నిశ్చిప్పికాసకే. ౩౩

తా. నోటియందు దుర్గంధము, శరీరమున శాంతిలేకుండుట, అరుచి, శరీరమునందు బరువు, శరీరకాంతిహారకముగ కుష్ఠుకస్ఫోటులవుండుట, అగ్నిమాంద్యము ఇట్టిలక్షణములుగలది చిప్పికాకాసయని యెఱుంగవలయును.

### వాతకాసలక్షణము

హృచ్ఛంఖమూర్ధోదరపార్శ్వశూలీ క్షామాననః క్షీణబలస్వరౌజాః,
ప్రసక్తవేగస్తు సమీరణేన భిన్నస్వరః కాసతి శుష్కమేవ. ౩౪

తా. ఱొమ్ము కణత శిరస్సు కడుపు పార్శ్వము ఇవి శూలించుట, నోరుఎండుట, బలము స్వరము ధాతువులు తేజస్సు ఇవి క్షీణించుట, స్వరభేదము, పలుమారు పొడిదగ్గు ఇట్టిలక్షణములుగలది వాతకాసయని యెఱుంగవలయును.

### పిత్తకాసలక్షణము

ఉరోవిదాహజ్వరవక్త్రశోషైరభ్యర్దితస్తిక్తముఖస్తృషార్తః,
పైత్తేన పీతాని వమేత్కటూని కాసేన పాండుః పరిదహ్యమానః. ౩౫

తా. ఱొమ్ముయందు మంట, జ్వరమువచ్చుట, నోరుఎండుట, నోరుచేదుగ నుండుట, మిగులదప్పి, పచ్చగను కారముగను వాంతియగుట, శరీరము పాండువర్ణముగ నుండుట, శరీరతాపము ఇట్టిలక్షణములుగలది పిత్తకాసయని యెఱుంగవలయును.

### క్షతకాసలక్షణము

అతివ్యవాయభారాధ్వయుద్ధాశ్వగజనిగ్రహైః,
రూక్షస్యోరః క్షతం వాయుర్గృహీత్వా కాసమావహేత్.
సపూర్వం కాసతే శుష్కం తతః ష్ఠీవేత్సశోణితం,
కంఠేన రుజతాఽత్యర్థం విభిన్నేనైవ చోరసా. ౩౭
సూచీభిరివ తీక్ష్ణాభిస్తుద్యమానేన శూలినా,
దుఃఖస్పర్శేన శూలేన భేదపీడాభితాపినా. ౩౮
పర్వభేదజ్వరశ్వాసతృష్ణావైస్వర్యపీడితః,
పారావత ఇవాకూజన్కాసవేగాత్క్షతోద్భవాత్. ౩౯

తా. అతిమైథునము, మిగులభారము మోయుట, మిగుల మార్గము నడుచుట, మల్లయుద్ధము చేయుట, గుఱ్ఱము, ఏనుగు మొదలగుజంతువులు పరుగిడునపుడు వాట్లనడ్డగించుట వీనిచే రూక్షముగల మనుజునియొక్క రొమ్ము పగిలి దానియందు వాతము ప్రకోపించి కాసను గలుగంజేయును. ఇది జనించుటకు పూర్వమందు పొడిదగ్గుగలిగి రక్తయుక్తముగ కఫము వెడలుట, కంఠము మిగుల నొచ్చుట, ఱొమ్ము పగిలినటులనుండుట, ఱొమ్ము యందు సూదులచే పొడుచునటుల శూల, శూలచే ఱొమ్మును స్పృశింపకూడకయుండుట పక్కలయందు గొడ్డలితో కొట్టునటులనుండి తాపయుక్తమగు శూలబుట్టుట, సంధులు పగిలినటులనుండుట, జ్వరము, శ్వాస, దప్పి, స్వరభేదము గొంతులో పావురపిట్టవలె గుడగుడశబ్దము ఇట్టిలక్షణములుగలది క్షతకాసయని యెఱుంగవలయును.

### క్షత్తికాసలక్షణము

శుష్కకాసశ్చ మందాగ్నిః కంఠేచ శ్లేష్మసంస్థితిః,
అంగానాంచైవ వైకల్యం క్షత్తికాసం విదుర్బుధాః. ౪౦

తా. పొడిదగ్గు, అగ్నిమాంద్యము, కంఠమునందు తెమడనిలుచుట, అవయవశిథిలత్వము ఇట్టిలక్షణములుగలది క్షత్తికాసయని యెఱుంగవలయును.

### ఆమకాసలక్షణము

అతిశైత్యంచ కాసశ్చ దధ్యాహారనిషేవణాత్,
శిరోఽర్తిః క్షీణతా తృష్ణా హ్యామకాసస్య లక్షణమ్. ౪౧

తా. మిగుల శీతలము, దగ్గు, పెరుగన్నముదినుటవలన తలనొప్పి, శరీరకృశత్వము, దప్పి ఇట్టిలక్షణములుగలది ఆమకాసయని యెఱుంగవలయును. (ఇది కష్టసాధ్యము.)

—॥ పాండుకాసలక్షణము ॥—

దేహే చ పాండురచ్ఛాయా రాత్రౌ శ్లేష్మసముద్భవః,
దివాశ్లేష్మవినాశశ్చ పాండుకాసస్య లక్షణమ్. ౪౨

తా. శరీరమునందు పాండువర్ణము, రాత్రులయందు మిగులదగ్గు, పగటియందు దగ్గులేకయుండుట ఇట్టిలక్షణములుగలది పాండుకాసయని యెఱుంగవలయును.

—॥ కృష్ణకాసలక్షణము ॥—

రాత్రౌ శ్లేష్మప్రకోపశ్చ నిద్రాభోగవివర్జనం,
రాత్రౌ దుఃఖంచ కృష్ణత్వం కృష్ణకాసస్య లక్షణమ్. ౪౩

తా. రాత్రులయందు మిగులదగ్గు, నిదురబట్టకయుండుట, రాత్రులయందు పీడ, శరీరము నలుపుబారియుండుట ఇట్టిలక్షణములుగలది కృష్ణకాసయని యెఱుంగవలయును.

—॥ శ్లేష్మకాసలక్షణము ॥—

శ్లేష్మప్రకోపతః కంఠస్సతతం కఫపూరితః,
దివారాత్రప్రకోపశ్చ శ్లేష్మకాసస్య లక్షణమ్. ౪౪

తా. శ్లేష్మప్రకోపమువలన కుత్తికయందు తెమడతో శ్లేష్మము వ్యాపించియుండుట, రాత్రింబగలుదగ్గు ప్రకోపించియుండుట ఇట్టిలక్షణములుగలది శ్లేష్మకాసయని యెఱుంగవలయును.

—॥ దధికాసలక్షణము ॥—

శ్లేష్మోద్రేకశ్చ కాసశ్చ దధిభుక్తావపాత్మతా,
రాత్రౌ శ్లేష్మా దివా నిద్రా దధికాసస్యలక్షణమ్. ౪౫

తా. శ్లేష్మోద్రేకము దగ్గు, పెరుగుపడకయుండుట, రాత్రులయందు మిగులదగ్గు, పగటియందునిద్ర ఇట్టిలక్షణములుగలది దధికాసయని యెఱుంగవలయును.

—॥ శ్లేష్మజిహ్వాకకాసలక్షణము ॥—

జిహ్వాచాపి సమండలా సపిటికా దేహేచ కండూర్భవేత్,
తిక్తశ్లేష్మవివర్ణశీర్ణతనుతా పీడా హ్యసంభాషితా, ౪౬
నిర్నిద్రత్వమహర్నిశంచ చలతా కర్ణేచ బాధిర్యకం,
ఏవంశ్లేష్మకజిహ్వాకస్తు గదితశ్చైవ హ్యసాధ్యో భవేత్. ౪౭

తా. నాలుకయందుదద్దులు పొక్కులు, శరీరమునందుదురద, కఫముచేదుగ వెడలుట, శరీరము వివర్ణముగను శిథిలముగను నుండుట, మాటలాడుటకు శక్తిలేకయుండుట

నిద్రావిహీనత, రాత్రింబగలు నిరుగలాడుట, చెవులువినబడకయుండుట ఇట్టిలక్షణములు గలది శ్లేష్మజిహ్వక శ్వాసయని యెరుంగవలయును. (ఇది యసాధ్యము.)

### కంఠజిహ్వక శ్వాసలక్షణము

గళజిహ్వాధికః శ్లేష్మా వాంతిర్మూర్ఛాపరిశ్రమః,
నిద్రాభంగో౽విహారశ్చ కంఠజిహ్వాకలక్షణమ్. ౪౮

తా. నాలుక విషముతో సమానముగనుండుట, దగ్గు, వాంతి, మూర్ఛ, బడలిక, నిద్రాహీనత, తిరుగలేకుండుట ఇట్టిలక్షణములుగలది కంఠజిహ్వక శ్వాసయని యెరుంగవలయును.

### ఉపజిహ్వక శ్వాసలక్షణము

జిహ్వోపరి తథా జిహ్వోపన్నభక్షణశూన్యతా,
రాత్రౌ శ్లేష్మప్రకోపశ్చా ప్యుపజిహ్వాకలక్షణమ్. ౪౯

తా. నాలుకపై నాలుక మొలిచినట్లుండుట, అన్నము భుజించుటకు శక్తిలేకయుండుట, రాత్రులయందు మిగుల దగ్గు ఇట్టిలక్షణములుగలది ఉపజిహ్వకశ్వాసయని యెరుంగవలయును.

### జిహ్వక శ్వాసలక్షణము

శ్లేష్మలేపశ్చ జిహ్వాయాం క్షీణవాక్కృశతా తథా,
నిద్రాహానిర్నిశి శ్లేష్మా జిహ్వాశ్వాసస్యలక్షణమ్. ౫౦

తా. నాలుక కఫముచే లేపముచేయబడినటులనుండుట, మాట్లాడుటకు శక్తిలేకయుండుట, శరీరకృశత్వము, నిద్రాహీనత, రాత్రులయందుదగ్గు ఇట్టిలక్షణములుగలది జిహ్వక శ్వాసయని యెరుంగవలయును.

### ఊర్ధ్వశ్వాసలక్షణము

ఆక్షేపణం చ తీవ్రేణ వాయునా శ్లేష్మణస్తథా,
మహామేఘాశ్చత్రసస్యురూర్ధ్వశ్లేష్మప్రపీడితే. ౫౧

తా. తీవ్రమగువాతముచే శ్లేష్మము ఆరింపబడుట, మబ్బు వేసియుండునపుడు మిగుల ఉబ్బసముచే పీడ ఇట్టిలక్షణములుగలది ఊర్ధ్వశ్వాసయని యెరుంగవలయును.

### శ్లేష్మభంగశ్వాసలక్షణము

ఆవిక శ్లేష్మలః కంఠోప్యంగే నేత్రే చ పీతిమా,
బాధిర్యం శ్లేష్మణా ప్రోక్తం భ్రమమూర్ఛాశ్రమక్లమాః, ౫౨
స్యాద్ద్రాపం శ్లేష్మలా జిహ్వా శ్లేష్మభంగస్య లక్షణం,

తా. పంచమూలములు (ముయ్యాకుపొన్న, కోలపొన్న, ములక, వాకుడు, పల్లేరు)వీనివేళ్లను సమముగవైచి కషాయముబెట్టి అందు పిప్పలిచూర్ణముచేర్చి పుచ్చుకొని, ద్రవాన్నము భుజించిన వాతకాస నివర్తించును.

## క్షయకాసలక్షణము

అత్యర్థశోషణం కార్శ్యాఙ్గే వైకల్యదుఃఖితే. ౫౩
కణ్డూశ్చ దేహపాణ్డుత్వం శ్లేష్మక్షయస్య లక్షణం,

తా. శరీరము మిక్కిలి ఆకారముచెడుట, అంగములయందు వైకల్యము, పీడ, శరీరమునందురద, పాండువర్ణము ఇట్టిలక్షణములుగలది క్షయకాస యని యెరుంగవలయును.

## వాతకాసలకు దశమూలయవాగువు

దశమూలీవిశ్వకృతా కాసహిక్కారుజాపహా. ౫౪
యవాగూర్దీపనీవృష్యా వాతరోగవినాశినీ,

తా. దశమూలములు, శొంఠి వీనిని కషాయముబెట్టి అందు బియ్యముడికించి వడిచినగంజి పుచ్చుకొనిన కాస, హిక్క వీనిని నశింపజేయును.

## పంచమూలకషాయము

పంచమూలీకృతః క్వాథః పిప్పలీచూర్ణసంయుతః. ౫౫
రసాన్నమశ్నతో నిత్యం వాతకాసముదస్యతి,

తా. పంచమూలములు (ముయ్యాకుపొన్న, కోలపొన్న, ములక, వాకుడు, పల్లేరు)వీనివేళ్లను సమముగవైచి కషాయముబెట్టి అందు పిప్పలిచూర్ణముచేర్చి పుచ్చుకొని, ద్రవాన్నము భుజించిన వాతకాస నివర్తించును.

## పిత్తకాసలకు సింహాస్యాదికషాయము

సింహాస్యామృతసింహీనాం క్వాథం మధుయుతం తథా. ౫౬
పిబేత్సపిత్తకఫజే కాసే శ్వాసే జ్వరే క్షయే,

తా. అడ్డసరము, తిప్పతీగ, వాకుడు వీనిని కషాయముబెట్టి తేనెజేర్చి పుచ్చుకొనిన పిత్త కఫ జనిత కాస, ఉబ్బసము, జ్వరము, క్షయ వీనిని నశింపజేయును.

## బలాదికషాయము

బలా ద్విబృహతీ ద్రాక్షా వాసాభిః క్వథితం జలమ్. ౫౭
పిత్తకాసాపహం పేయం శర్కరామధుయోజితం,

తా. చిట్టాముట్టివేరు, వాకుడు, ములక, ద్రాక్ష, అడ్డసరము వీనిని సమముగ వైచి కషాయముబెట్టి అందు చక్కెర తేనెచేర్చి పుచ్చుకొనిన పిత్తకాస నివర్తించును.

శర్యాదికషాయము

శఠీ హ్రీబేరబృహతీ శర్కరావిశ్వభేషజం,
పక్త్వా రసం పిబేత్పూతం సఘృతం పిత్తకాసనుత్, ౫౭

తా. కచ్చూరములు, కురువేరు, ములక, శొంఠి వీనిని సమముగవైచి కషాయము బెట్టి అందు నెయ్యి, చక్కెర చేర్చి పుచ్చుకొనిన పిత్తకాస నివర్తించును.

శర్యాదికషాయము మతాంతరము

శఠీ ద్విపంచమూలస్య పిప్పలీద్రాక్షయో స్తథా. ౫౮
కషాయేణ శృతం క్షీరం పిబేత్సమధుశర్కరమ్,

తా. కచ్చూరములు, దశమూలములు, పిప్పలి, ద్రాక్ష వీనిని సమముగవైచి కషాయముబెట్టి అందు పాలువేసి కాచి తేనె శర్కరవైచి పుచ్చుకొనిన కాసలు నివర్తించును.

కంటకార్యాదికషాయము

కంటకారి యుగద్రాక్షా వాసా కచ్చూరవాలకైః. ౬౦
నాగరేణ చ పిప్పల్యా క్వథితం సలిలం పిబేత్,
శర్కరామధుసంయుక్తం పిత్తకాసహరం పరం. ౬౧

తా. వాకుడు, ములక, ద్రాక్ష, అడ్డసరము, కచ్చూరములు, కురువేరు, శొంఠి, పిప్పళ్లు వీనిని కషాయముబెట్టి అందు శర్కర తేనెచేర్చిపుచ్చుకొనిన పిత్తకాస నివర్తించును.

పిప్పల్యాదికషాయము

పిప్పలీ కట్ఫలం శుంఠీ శృంగీ భార్గీ తథోషణమ్,
కారవీ కంటకారిశ్చ సింధువారో యవానికా. ౬౨
చిత్రకో వాసకశ్చైషాం కషాయం విధివత్కృతమ్,
కఫకాసవినాశాయ పిబేత్కృష్ణారజోయుతం. ౬౩

తా. పిప్పలి, కాయఫలము, శొంఠి, కర్కాటకశృంగి, గంటుభారంగి, మిరియములు, ఓమము, వాకుడు, తెల్లవావిలి, అజామోదము, చిత్రమూలము, అడ్డసరము వీనిని సమముగవైచి కషాయముబెట్టి అందు పిప్పలిచూర్ణముచేర్చి పుచ్చుకొనిన కఫకాసము నివర్తించును.

### భార్గ్యాదికషాయము

భార్గీ సనాగరా సింహీ కులుత్థస్య చ మూలకమ్,
పిబేచ్ఛృతం పిప్పలీభిః కాసశ్వాసవ్యపోహనం. ౬౪

తా. గంటుభారంగి, శొంఠి, వాకుడు, ఉలవచెట్టువేరు వీనిని కషాయముబెట్టి పిప్పలిచూర్ణముచేర్చి పుచ్చుకొనిన కాసశ్వాసలు మానును.

### కులుత్థాదికషాయము

కులుత్థకంటకారీభ్యాం తథా బ్రాహ్మణయష్టికా,
శుంఠీ సురభిభిః క్వాథః కాసశ్వాసజ్వరాపహః. ౬౫

తా. ఉలవలు, వాకుడు, గంటుభారంగి, శొంఠి, అందుగుబంక వీనిని సమముగవైచి కషాయముబెట్టి పుచ్చుకొనిన కాసశ్వాసలు జ్వరము మానును.

### పౌష్కరాదికషాయము

పౌష్కరం కట్ఫలం భార్గీ పిప్పలీ విశ్వసాధితమ్,
పిబేత్క్వాథం కఫోద్రేకే కాసే శ్వాసేచ హృద్గదే. ౬౬

తా. పుష్కరమూలము, కాయఫలము, గంటుభారంగి, పిప్పలి, శొంఠి వీనిని కషాయముబెట్టి పుచ్చుకొనిన కఫోద్రిక్తమగు కాసశ్వాస హృద్రోగము ఇవి మానును.

### గురుపంచమూలీకషాయము

అతఃపరం కోమలవాణి కాసశ్వాసప్రతీకారముదీరయామి,
నిహంతి కాసం గురుపంచమూలీ కృతః కషాయశ్చ కణాసహాయః.

తా. కోమలమగువాక్కుగల ఓచంద్రకళా! ఇకమీదట కాసశ్వాసలు నివర్తించుటకై చికిత్సను చెప్పెద* గురుపంచమూలియొక్క కషాయము పిప్పలిచూర్ణసహితముగ సేవించిన కాసశ్వాసలు నివర్తించును.

### వాసాదికషాయము

వాసాహరిద్రాధనికాగుడూచీ భార్గీకణా పౌష్కరరింగిణీనాం,
క్వాథేన మారీచరజోన్వితేన కాసః క్షయం యాతి నకస్యపుంసః.

తా. అడ్డసరము, పసపు, ధనియాలు, తిప్పతీగ, గంటుభారంగి, పిప్పళ్లు, పుష్కరమూలము, పిల్లిపెసర వీనిని సమముగవైచి కషాయముబెట్టి మిరియములచూర్ణమువైచి పుచ్చుకొనిన కాస నివర్తించును.

---

* చల్లగుమ్ముడు, మారేడు, దుందిలము, నెల్లి, కలిగొట్టు

## కాసలకు రుద్రపర్పటీరసము

శుద్ధసూతాద్ద్విగుణితం గంధకం మర్దయేద్ద్రవైః,
వాతారే రార్ద్రికస్యాపి కట్వ్యాశ్శృంగ్యగ్నిమంథయోః. ౧౯
దినమేకం పృథక్కల్కే ప్రాపయేత్పర్పటీవిధౌ,
రసగంధకయోః పాదం తామ్రభస్మ వినిక్షిపేత్. ౨౦
సర్వాం సంమిలితం యావత్తావత్పక్వా ప్రచాలయన్,
గోమయస్థే కదలీపత్రే స్థాపయిత్వా నిక్షిపేత్. ౨౧
ఆచ్ఛాద్య కదలీపత్రం గోమయం తదుపరి న్యసేత్,
శీతం విచూర్ణయేత్పశ్చాచ్ఛుద్ధపాదం విషం క్షిపేత్. ౨౨
రుద్రపర్పటికా హ్యేషా దేయా గుంజాద్వయోన్మితా,
చూర్ణితైః కటునిర్గుండీ మూలనిష్కద్వయైర్యుతా. ౨౩
భృంగరాజరసేనైవ లిహేచ్చ మధునా సహ,
వాతకాసం నిహంత్యాశు సత్యమేవ న సంశయః. ౨౪

తా. శుద్ధిచేసినపాదరస మొకభాగము, గంధకము రెండుభాగములు వీనిని ఖల్వము నందునిచి నూరి ఆముదపువేరు, అల్లము, కర్కాటకశృంగి, చాచి, తక్కలి వీనిరసములచే ప్రత్యేకముగ ఒకదినము మర్దించి పిదప రసగంధకములకు చతుర్థాంశము తామ్రభస్మము చేర్చి మందాగ్నిచే పచనముజేయుచు నంతయు కలయుట కనబడినతోడనే పేడమీద అరటిఆకుపరిచి అందుమీద ఔషదమునుబోసి సెరిపి దానిపై మరల అరటిఆకుపరిచి అందుపై పేడమూసి చల్లారినపిదప ఔషధమునుదీసి చూర్ణిచి ఔషధమునకు చతుర్థాంశము శుద్ధిజేసిననాభిచేర్చి నూరి రెండుగుంజములయెత్తు కటుకరోహిణిచూర్ణము వావిలి వేరుచూర్ణము ప్రత్యేకము ౨ నిష్కములుచేర్చి గుంటగలిజేరురసము తేనెచేర్చి సేవించిన సర్వవాతకాసలు నివర్తించును.

## భూతాంకుశరసము

శుద్ధసూతస్యైకభాగం ద్విభాగం శుద్ధగంధకం,
భాగత్రయం మృతం తామ్రం మరిచం దశభాగికమ్. ౨౫
మృతాభ్రస్య చతుర్భాగం భాగమేకం విషం క్షిపేత్,
*భూతాంకుశస్యైకభాగం సర్వమామ్లేన మర్దయేత్. ౨౬

---

* భూతాంకుశమనునోషధి సహ్యాద్రిలోభేదము తెల్లనిపూలతో పొదవైన కాడలతో నుండును.

రసో భూతాంకుశో నామ మాషకో వాతకాసజిత్,
అనుపానం బిభీతాక్షస్త్రం బిభీతకఫలత్వచా. ౭౭

తా. శుద్ధిచేసినరస మొకభాగము, శుద్ధగంధకము రెండుభాగములు, తామ్రభస్మము మూడుభాగములు, మిరియములు పదిభాగములు, అభ్రకభస్మము నాలుగ భాగములు, నాభి యొకభాగము, భూతాంకుశపువేరు ఒకభాగము వీనిని ఖల్వము నందునిచి నిమ్మపండ్లరసముచే మర్దించి కరాటమునందునిచి యొకమాషమాత్రను తాడికాయ చూర్ణము, తేనె యీఅనుపానమునందు (ఒకమాసము) సేవించిన వాతకాస నివర్తించును.

## పిత్తకాసహరసము

భస్మతామ్రాభ్రతీక్ష్ణానాం కాసమర్దవరీరసైః,
మునిజైర్శ్వేత సామ్లైస మర్దయేచ్చ దినం దినం. ౭౮
నిష్కార్ధం పిత్తకాసార్తో భక్షయే త్షష్టివాసరాన్,
అనుపానేన యుక్తేన పిత్తకాసార్తిహాంరసం. ౭౯
పిత్తకాసముదగ్రంచ నాశయే న్నాత్ర సంశయః,

తా. తామ్రభస్మము, అభ్రకభస్మము, కాంతభస్మము, వీనిని సమభాగములుగ ఖల్వమునందునిచి కసివింద, పిల్లపీచర, అగసి, అమ్లవేతసము వీనిరసము ప్రత్యేకము నొక్కొకదినము మర్దించి అర్ధనిష్కమువంతున యుక్తానుపానముతో రెండుమాసములు సేవించిన పిత్తకాస నివర్తించును. సందేహములేదు. ఇది పిత్తాకాసహారసము

## తా రే శ్వ ర ర స ము

రసపాదం మృతం తారం శిలాతాప్యం చతుర్గుణమ్. ౮౦
వాసాజేక్షురసాభ్యాంచ మర్దయే త్ప్రహారద్వయమ్,
ద్వియామం వాలుకాయంత్రే స్వేద్యమానంచ చూర్ణయేత్. ౮౧
గుంజాద్వయం నిహంత్యాశు కాసం క్షతభవం ధృవమ్,
రసస్తారేశ్వరోనామ హ్యనుపానంచ కథ్యతే. ౮౨
దాడిమం త్రిఫలావ్యోషం త్రయాణాంచ సమంగుడమ్,
చూర్ణితం భక్షయేత్కర్షం క్షతకాసాపనుత్తయే. ౮౩

తా. శుద్ధిచేసినపాదరస మొకభాగము, రజితభస్మము కాలుంభాగము, మణిశిల కాలుభాగము, సువర్ణమాక్షీకభస్మము ౪ భాగములు వీనిని ఖల్వమునందునిచి అడ్డసరము, చెరుకు వీనిరసములచే రెండుయామములు మర్దించి పిదప కాచకుప్పెయందునిచి వాలుకాయంత్రమున రెండుయామములువండి స్వాంగశీతలమునదీసి మరల చూర్ణించి దాడింబ,

త్రిఫలములు, త్రికటుకములు వీనిని సమముగ చూర్ణించి చూర్ణమునకు సమముగ బెల్లము చేర్చి అది ఒకతులము నందు రెండుగురిగింజలెత్తు ఔషధమును జేర్చి సేవించిన శుక కాసలు మానును. ఇది తారేశ్వరరస మనబడును.

## సూర్యరసము

ఏకభాగం రసం గంధం ద్విభాగం తామ్రభస్మచ,
త్రిభాగం తాళకం పంచభాగం శుద్ధం మృతాభ్రకం. ౮౪
చతుర్భాగం వచాకుష్ఠ హరిద్రాగ్ని విషాణిచ,
టంకణం సైంధవం పాఠాం లాంగలీం వ్యోష మేవచ. ౮౫
ప్రత్యేకం చైకభాగాని కల్పయిత్వా విచూర్ణయేత్,
భావయేద్భృంగసారేణ దినమేకం ప్రయత్నతః. ౮౬
ఖ్యాతః సూర్యరసస్సోయం హిక్కా వైస్వర్యకాసజిత్,
అష్టగుంజామితం చైనం మాసమేకం తు సేవయేత్. ౮౭
త్రికంటమూల శుంఠీభ్యామజాక్షీరం సహోదకమ్,
క్షీరావశేషక్వథితం సకణం పాయయేన్నిశి. ౮౮

తా. శుద్ధిచేసిన పాదరము ౧ భాగము, గంధకము ౨ భాగములు, సువర్ణమాక్షికము ౩ భాగములు, తాళకము ౪ భాగములు, అభ్రకభస్మము ౫ భాగములు, వస, చెంగల్వకోష్ఠు, పసపు, చిత్రమూలము, వసనాభి, పేల్చినవెలిగారము, సైంధవలవణము అగళశొంఠి, నీటిపిప్పలి, శొంఠి, పిప్పలి, మిరియాలు వీనిని ప్రత్యేకము ఒక్కొక్క భాగముచేర్చి చూర్ణించి వీనినన్నియు భృంగరాజరసమున ౧ దినము మర్దించి కరాటము నందునిచి ౧ మాషప్రమాణము ౧ మాసము సేవించిన ఎక్కిళ్లు, స్వరభంగము, కాస ఇవి నశించును. మరియు మేకపాలు, పాలకుసమము ఉదకముచేర్చి అందు పల్లేరుచేళ్లు, శొంఠి వైచి పాలు మిగులునటులకాచి వడియగట్టి పిప్పలిచూర్ణముచేర్చి రాత్రియందు సేవించిన కాసలు నివర్తించును.

## కాసవిధూననరసము

రసభాగో భవేదేకో ద్వౌ భాగౌ గంధకస్యచ,
యవక్షారం త్రిభాగం స్యాద్రుచకంచ చతుర్గుణం. ౮౯
మరిచం పంచభాగం స్యాద్భృంగీరసవిమర్దితమ్,
కాసం పంచవిధం హన్యాచ్ఛ్వాసం పంచవిధం హరేత్. ౯౦
ఖ్యాతోఽయం సర్వకాసేషు రసః కాసవిధూననః,

తా. శుద్ధిచేసిన రసము ౧ భాగము, గంధకము ౨ భాగములు, యవక్షారము ౩ భాగములు, సౌవర్చలవణము ౪ భాగములు, మిరియాలు ౫ భాగములు వీనినిఁజేర్చి అల్లపురసముతో మర్దించి పుచ్చుకొనిన పంచవిధకాసలు, పంచవిధశ్వాసలు మానును. ఇది కాసవిధ్వంసనరసమని ప్రసిద్ధమైయున్నది.

## హేమగర్భపోటలీరసము

రసస్య భాగాశ్చత్వారస్తావంతః కనకస్యచ. ౯౧
తయోశ్చ పిష్టికాం కృత్వా గంధోద్వాదశభాగికః,
కుర్యాత్కజ్జలికాం తేషాం ముక్తాభాగాశ్చ షోడశ. ౯౨
చతుర్వింశతిభాగాశ్చ శంఖస్యైకశ్చ టంకణాత్,
ఏతత్తు మర్దయేత్సర్వం పక్వనింబూకజై రసైః. ౯౩
కృత్వా తచ్చ తతో గోలం మూషా సంపుటకే న్యసేత్,
ముద్రాం దత్వా తతో హస్తమాత్రే గర్తేచ గోమయైః. ౯౪
పుటే ద్గజపుటే నైవ స్వాంగశీతం సముద్ధరేత్,
పిష్ట్వా చతుర్గుంజమానం దద్యాద్గవ్యాజ్యసంయుతం. ౯౫
ఏకోనత్రింశదున్మాన మరిచైశ్చవిచూర్ణితైః,
రాజతే మృన్మయే పాత్రే కాచజేవాఽవలేహయేత్. ౯౬
లోకనాథసమం పథ్యం కుర్యాన్నియతమానసః,
కాసే శ్వాసే క్షయే వాతే కఫగ్రహణికాగదే. ౯౭
అతిసారే ప్రయోక్తవ్యా పోటలీ హేమగర్భికా,

తా. శుద్ధిజేసిన రసము ౪ భాగములు, స్వర్ణచూర్ణము ౪ భాగములు యివి రెండును బాగుగ మర్దించి ౧౨ భాగములు గంధకముచేర్చినూరి కజ్జలిజేసి పిదప ౧౬ భాగములు ముత్యాలు, శంఖభస్మము ౨౪ భాగములు, వెలిగారము ౧ భాగము వీని నన్నియుం నేకముగజేర్చి నిమ్మపండ్లరసమున మర్దించి వుండజేసి మూలికలయందునిచి చీల జేసి పేడపిడకలతో గజపుటంబిడి చల్లారినపిదప దీసి చూర్ణించి ౪ గుంజముల ప్రమాణము ౨౯ మిరియాలచూర్ణముతోచేర్చి ఆవునేతితో సేవించి లోకనాథరసమునందు జెప్పిన పథ్యమునుజేసిన కాస, శ్వాస, క్షయ, వాతము, కఫము, సంగ్రహణి, అతిసారము ఇవి యన్నియుం నశించును. ఇది హేమగర్భపోటలీరస మనబడును.

## పర్పటీరసము

భాగా రసస్య ద్వౌ గంధస్యైకస్సా త్యల్లోహభస్మనః. ౯౮

ఏతత్సర్వం ద్రవీభూతం మృద్వగ్నౌ కదలీదళే,
పాతయేద్గోమయగతే తత్రైవోపరి యోజయేత్. ౯౯

తతః పిష్ట్వా ద్రవైరేభిర్మర్దయేత్సప్తధా పృథక్,
భార్గీ శుంఠీ మునివగాం జయానిర్గుండికాథవైః. ౧౦౦

వాస్తుషవాసకకషాయైర్ద్రైశ్చమృష్టంచపుటేల్లఘు,
అగంధఖర్పరో నామ్నా పర్పటీతి రసో భవేత్. ౧౦౧

సర్వరోగహరః సైర్వైస్త్వనుపానైర్ద్విమాషతః,
తాంబూలీపత్రసహితః కాసశ్వాసహరః పరః. ౧౦౨

సకణస్సురసా క్వాథోఽనుపా నేవాసగోజలమ్,

తా. పాదరసము ౧ భాగము, గంధకము ౨ భాగములు, లోహభస్మము ౧ భాగము వీనినన్నిటిని మందాగ్నిలో పచనముజేసి ద్రవించినపిదప పేడపై అరటిఆకు పరిచి దానిపై ఔషధమునువైచి నెరిపి దానిపై అరటిఆకుపరిచి మరల దానిపై పేడ మూసి చల్లారినపిదప భారంగి, శొంఠి, అగసి, కరకతాడి, యుంసిరికలు, తక్కిలి, వావిలి, మిరియాలు, పిప్పళ్లు, అడ్డసరము, నేలుబంద, అల్లము వీనికషాయములో మర్దించి యొండించి లఘుపుటంబిడిన దీనిని అగంధఖర్పరరసమనియును, పర్పటీరసమనియును వచించెదరు. దానిని ౨ మాషముల ప్రమాణము అనుపానయుక్తముగ సేవించిన సర్వరోగములు, తమలపాకులతోగాని లేక తులసికషాయమునందు పిప్పలిచూర్ణయుక్తముగగాని లేక గోమూత్రముతోగాని పుచ్చుకొనిన కాసశ్వాసలు నివర్తించును.

## తామ్రపర్పటీరసము

మృతం తామ్రం త్రిభాగంచ రసం గంధంచ తత్సమమ్. ౧౦౩
భాగమేకం వత్సనాభం కజ్జలీం ఖల్వమధ్యగాం,
గోఘృతేన కృతం కల్కం లోహపాత్రే విపాచయేత్. ౧౦౪
గాలయేదర్కపత్రే తు పర్పటీరససిద్ధయే,
గుంజాద్వయం త్రయం చైవ పిప్పలీ మధుసంయుతమ్. ౧౦౫
త్రిసప్తరాత్రయోగేన రోగరాజం చ నాశయేత్,
అర్ధరాత్రికస్య రసేనైవ సన్నిపాతం నియచ్ఛతి. ౧౦౬
త్రిఫలాఖండసంయుక్తం సర్వపాండుం వినాశయేత్,
వాతారితైలసంయుక్తం సర్వశూలనివారణమ్. ౧౦౭

కుమారీరసయోగేన వాతపిత్తో౽పి శామ్యతి,
వాకుచీరసపంయుక్తం సర్వదద్రువినాశనమ్. ౧౦౮
త్రిఫలామధుసంయుక్తం సర్వమేహనివారణం,
ఖదిరక్వాథపానేన కుష్ఠాష్టాదశనాశనమ్. ౧౦౯
మంథానభైరవేణోక్తా తామ్రపర్పటికా హితా,

తా. తామ్రభస్మము, పాదరసము, గంధకము ఇవి ప్రత్యేకము ౩ భాగములు, వత్సనాభి ౧ భాగము వీనినన్నియు అవునేతితో నూరి కజ్జలిజేసి ఇనపపాత్రలో వైచి నిప్పులమీద నునిచి పక్వముజేసి జిల్లేడుఆకులపైపోసిన పర్పటీరసమనంబడును. దానిని ౨ గుంజములు మొదలు ౩ గుంజములయెత్తువరకు పిప్పలీ చూర్ణము, తేనె వీనితోకలిపి ౨౧ దినము సేవించిన రాజయక్ష్మ, అల్లపురసముతో సేవించిన సన్నిపాతము, త్రిఫల చూర్ణము ఖండశర్కరతో సేవించినసర్వపాండువులు, ఆముదముతో సేవించిన శూలము, కలుబందరసముతో సేవించిన వాతపిత్తము, బావంచిరసముతో సేవించిన సర్వదద్రురోగములు, త్రిఫలచూర్ణమధుయుక్తముగ సేవించిన సర్వమేహములు, చంద్రకషాయములో సేవించిన అష్టాదశకుష్ఠువులు ఇటుల అనుపానభేదములచే సేవించిన ఇవియన్నియు నశించును. (దీనిని మంథానభైరవుడు లోకహితార్థముకొరకై వచించెను.) ఇది తామ్ర పర్పటి యనబడును.

## హేమగర్భపోటలీరసము రెండవప్రకారము

శుద్ధసూతం పలం చైకం పాదాంశం శుద్ధహేమకమ్. ౧౧౦
శుద్ధగంధం పలం చైకం సర్వమేకత్ర యోజయేత్,
త్రయమేతత్తు కుర్వీత శ్లక్ష్ణచూర్ణం ప్రయత్నతః. ౧౧౧
సుదృఢం బంధయేద్వస్త్రే బహిస్సూతసమం బలిం,
వస్త్రే గృహీత్వా పుటికాం తదంతర్బంధయేత్పునః. ౧౧౨
శరావసంపుటే న్యస్య ముఖే ముద్రాం చ కారయేత్,
భూమౌ సంపుటగం క్షిప్త్వా భూధరాఖ్యే పచేత్పుటే. ౧౧౩
స్వాంగశీతం సముద్ధృత్య త్యజేజ్జీర్ణంచ గంధకం,
పునస్సంచూర్ణ్య గుటికాం సుదృఢం బంధయేద్భిషక్. ౧౧౪
తథాబహిర్బలిం దత్వా భూధరాఖ్యే పునః పచేత్,
ఏవం దత్తే మునిపుటే రసస్యాద్ధేమగర్భకః. ౧౧౫

శ్వాసకాసేషు సర్వేషు శూలేషు విహితస్తథా,

తా. శుద్ధపాదరసము ౪ తులములు, శుద్ధబంగారుమాక్షిము ౧ తులము, శుద్ధగంధకము ౪ తులములు వీనినన్నియుంజేర్చి చూర్ణించి ఘట్టివస్త్రమునందు మూటకట్టి పాదరసమునకు సమము గంధకమును వస్త్రముపైపరచి అందుపైమూటనునిచి మరల మూటగట్టి (దానిపై నూలుచుట్టి) పిదప శరావసంపుటమునందునిచి సంధికి ముద్రజేసి భూమియందు పల్లముదీసి యాపల్లమునందు శరావమునునిచి దానిపై కొంచెము మన్నుతో మూసి దానిపై అగ్నియిచ్చి భూధరపుటంబిడి స్వాంగశీతలమునదీసి కాలినగంధకమునుతీసి పారవైచి మరల అందుండుఔషధమును నూరి పైజెప్పిన ప్రకారముగ ౭ మార్లు పుటంబిడిన హేమగర్భపోటలీరస మనంబడును. దీనిని అనుపానయుక్తముగ సేవించిన దగ్గు, ఉబ్బసము, శూల ఇవియన్నియుం నశించును.

## కాసకేసరిరసము

దరదం మరిచం ముస్తం టంకణంచ విషం సమమ్, ౧౧౬
జంబీరాద్భిశ్చ సంమర్ద్య కుర్యాన్ముద్గనిభాం వటీం,
ఆర్ద్రికస్వరసేనైవ కాసం శ్వాసం వ్యపోహతి. ౧౧౭
కఫకేసరినామాయం రసః పరమదుర్లభః,

తా. ఇంగిలీకము, మిరియాలు, తుంగముస్తలు, వెలిగారము, నాభి వీనినన్నియు సమభాగములుగ నిమ్మపండ్లరసముతో నూరి పెసరగింజలంతమాత్రలుజేసి అల్లపురసముతో సేవించిన కాస, శ్వాస ఇవి నశించును. ఇది కఫకేసరిరసము.

## నీలకంఠరసము

సూతకం గంధకం లోహం విషం చిత్రకపత్రకే. ౧౧౮
వరాళం రేణుకం ముస్తా గ్రంధికం నాగకేసరం,
ఫలత్రికం త్రికటుకం శుల్బం తుల్యాం' తథైవచ. ౧౧౯
ఏతాని సమభాగాని గుడం ద్విగుణితం క్షిపేత్,
సంమర్ద్య గుటికాం కృత్వా భక్షయేచ్చణమాత్రకమ్. ౧౨౦
కాసే శ్వాసే తథా గుల్మే ప్రమేహే విషమజ్వరే,
మూత్రకృచ్ఛ్రే మూఢగర్భే వాతరోగేచ దారుణే. ౧౨౧
నీలకంఠరసో నామ్నా శంభునా నిర్మితస్స్వయం,

తా. రసము గంధకము, లోహభస్మము, నాభి, చిత్రమూలము, లవంగపత్రి, వంగములు రేణుకలు, తుంగముస్తలు, మోడి, నాగకేసరములు, కరక, తాడి, యుశి

కలు, శొంఠి, మిరియాలు, పిప్పళ్లు, తామ్రభస్మము ఇవియన్నియుం సమభాగము వీనికి రెండింతలు బెల్లముచేర్చి మర్దించి శెనగగింజలంత మాత్రలుజేసి సేవించిన కాస, శ్వాస, గుల్మము, ప్రమేహము, విషమజ్వరము, మూత్రకృచ్ఛ్రము, మూఢగర్భము, వాతరోగము, ఇవియన్నియు నశించును. (ఇదియ శంభునిచే జెప్పంబడిన నీలకంఠరస మనంబడును.)

## లోకనాథపోటలీరసము

కృత్వాజంభరసేన గంధరసయోః పిష్టిం సమాంశ్యాన్వితే. ౧౨౨
గోలే లావణయంత్రగర్భనిహితే రుద్ధ్వా పచేత్తాం శనైః,
యామానష్టకపర్దజేన సకలం తుల్యేన తద్భస్మనా. ౧౨౩
యుక్తం చిత్రకవారిణా మృదుతరం పిష్ట్వా పుటే త్తత్పునః,
సంపక్వౌషధపోటలీం సహవిషం మారీచ చూర్ణేన తామ్.౧౨౪
మృద్వీయాదనులోకనాథ విధినా దద్యాచ్చ కాసాదిషు,
శోఫామానిలగుల్మశూలకసనశ్వాసగ్రహణ్యాదిషు. ౧౨౫
ప్రౌఢే యక్ష్మణి పాండురోగసహితే చార్శోగ్నిమాంద్యాదిషు,

తా. గంధకము, పాదరసము వీనిని సమభాగములుగజేర్చి నిమ్మపండ్లరసముతో మర్దించియుండజేసి అకజ్జలికి సమము తామ్రముతో డబ్బిచేసి అందు ఔషధము నునిచి మూతవైచి పిదప కుండయం దర్ధభాగము ఉప్పుబోసి అందుపై డబ్బినునిచి మరల కుండ నోటికి సమముగ ఉప్పుబోసి కుండకు మూతమూసి చీలమన్నుజేసి ౮ యామములు అగ్ని యందు పచనజేసి సాంగశీతలమునదీసి ఆడబ్బితో ఔషధమును దానికి సమము గవ్వల భస్మముచేర్చి చిత్రమూలరసముతోనూరి పుటంబిడి చల్లారినపిదప దీని అంచు నాభి మిరియాలచూర్ణము సమముగాచేర్చి చూర్ణించి లోకనాథరసమువలె సేవించిన వాపు, ఆమ వాతము, గుల్మము, శూల, కాస, ఉబ్బసము, సంగ్రహణి, విశుత్రమైనక్షయ, పాండు, అర్శస్సు, అగ్నిమాంద్యము మొదలగువానిని నశింపజేయును.

## అమృతార్ణవరసము

పారదం గంధకం శుద్ధం మృతలోహం చ టంకణమ్. ౧౨౬
రాస్నా విడంగం త్రిఫలా దేవదారుకటుత్రయం,
అమృతాపద్మకాష్టంచ విషం తుల్యం విచూర్ణితమ్. ౧౨౭
త్రిగుంజం సర్వకాసార్తో సేవయేన్మధునా సహ,
అమృతార్ణవనామాయం రసః పూజ్యపదోదితః. ౧౨౮

తా॥ రసము, గంధకము, లోహభస్మము, వెలిగారము, రాస్న, వాయువిళంగములు, కరక, తాండ్ర, ఉసిరికలు, దేవదారు, శొంఠి, మిరియాలు, పిప్పళ్లు, తిప్పతీగ, తామర కాడలు, నాభి వీనినన్నియు సమభాగములుగ చేర్చి చూర్ణించి మూడుగుంజములయెత్తు తేనెతో సేవించిన సర్వకాసలు మానును. దీనిని (అమృతార్ణవరసమనియెదరు.)

## అగ్నిరసము

రసగంధకపిప్పల్యో హరీతక్యక్షవాసకాః,
యష్టిస్సమాగుడం తుల్యం బబ్బూలక్వాథభావితమ్ ౧౨౯
ఏకవింశతివారాంస్తు శోషయిత్వా విమర్దయేత్,
భక్షయేన్మధునా హంతి కాసమగ్నీరసో హ్యయమ్. ౧౩౦

తా॥ రసము, గంధకము, పిప్పలి, కరక, తాండ్ర, అడ్డసరము, అతిమధురము వీని నన్నియు సమభాగములుగ చూర్ణించి దీనికి సమము బెల్లమువైచి నూరి నల్లతుమ్మపట్టకషాయముతో ౨౧ భావనలుజేసి మాత్రలుజేసి యెండించి తేనెతో సేవించిన కాస నశించును. దీనిని (అగ్నిరస మనియెదరు.)

## రసయోగాగ్ని-కుమారరసము

సమానం గంధకరసం తదర్ధం వత్సనాభకం,
రసతుల్యం తామ్రభస్మ ఖల్వే నిక్షిప్య మర్దయేత్. ౧౩౧
హంసపాదిరసేనైవ గుటికాం కారయేత్తతః,
కాచకూప్యాం వినిక్షిప్య వాలుకాయంత్రకే పచేత్. ౧౩౨
స్వాంగశీతలముద్ధృత్య పునః ఖల్వేచ మర్దయేత్,
వహ్నిత్రికటుధత్తూరసైరార్ద్రకవారిణా. ౧౩౩
గుంజామాత్రం ప్రదాతవ్యో మందాగ్నౌ సన్నిపాతకే,
అయమగ్నికుమారస్తు కాసశ్వాసనగుల్మనుత్. ౧౩౪
ధనుర్వాతే త్వజీర్ణేచ శూలేచ క్షయకాసకే,

తా॥ శుద్ధిచేసినరసము, శుద్ధిచేసినగంధకము ఇవిసమము వీనిలోసగము వత్సనాభి రసమునకు సమం తామ్రభస్మము, వీనిని ఖల్వమునందువైచి హంసపాది రసముచే మర్దించి ఘుటికలుచేసి వాలుకాయంత్రమున పండ్రెండుయామములు వండి స్వాంగశీతల మునదీసి చిత్రమూలము, త్రికటుకములు, నల్లఉమ్మెత్త, అల్లము వీనిరసములతో మరల మర్దించి గుంజామాత్రము (అల్లపురసముతో) సేవించిన మందాగ్ని, సన్నిపాతములు

కాస, శ్వాస, గుల్మము, ధనుర్వాతము, అజీర్ణము, శూలము, క్షయకాస ఇవియన్నియు హరించును.

స్వయమగ్నిరసము

సూతాద్ద్విగుణగంధేన మర్దితం కజ్జలమ్. ౧౩౫
తయో స్సమం తీక్ష్ణభస్మ మర్దయే త్కన్యకాద్రవైః,
ద్వియామాంతే కృతం గోళం తామ్రపాత్రే వినిక్షిపేత్. ౧౩౬
ఆచ్ఛాద్యైరండపత్రేణ త్వాతపే వుష్ణతాం నయేత్,
ధాన్యరాశౌ న్యసేత్పశ్చాద్ద్వియామాంతే సముద్ధరేత్. ౧౩౭
సంపేష్యగాలయేద్వస్త్రే సద్యోవారితరం భవేత్,
త్రికటుత్రిఫలాచైలా జాతీఫలలవంగకే. ౧౩౮
ఏతేషాం నవభాగానాం సమం పూర్వోదితం భవేత్,
సంచూర్ణ్య లోడయేత్క్షౌద్రైర్భక్ష్యం నిష్కద్వయం తతః. ౧౩౯
స్వయమగ్నిరసో నామ క్షయకాసనికృంతనః,
ఇంద్రవారుణికామూలం భృంగకృష్ణాతిలైస్సహ. ౧౪౦
భక్షయే త్క్షయకాసార్తో నిష్కమాత్రం ప్రశాంతయే,

తా. శుద్ధరసము ౧ భాగము, శుద్ధగంధకము ౨ భాగములు వీనిని ఖల్వమునందు వైచి బాగుగ మర్దించి దానికిసమము ఉక్కుభస్మముచేర్చి కలబందరసముతో రెండు యామములు మర్దించి ముద్దజేసి రాగిసంపుటములో నునిచి దానిపై ఆముదపాకులనుజుట్టి ఒకయామమువరకు యెండలోనునిచిన నుష్ణంబగును. పిదప దానిని ధాన్యరాశియందు రెండు యామములుగాని (లేక రెండుదినములుగాని) ఉనిచి పిదప దానినిదీసి ఖల్వమునందువైచి మెత్తగ చూర్ణించి వస్త్రఘాలితముజేసి నీటిపైవైచిన తేలినపిదప ఈలోహచూర్ణమునకు సమము త్రికటుకములు, త్రిఫలములు, ఏలకులు, జాజికాయలు, లవంగములు వీనినన్నియు చూర్ణించి కలిపి తేనెచేర్చి రెండునిష్కములచొప్పున సేవించినను లేక నిష్కమురొత్తు, నల్లవావిలివేరు, గుంటగలగర, పిప్పళ్లు, నువ్వులు వీనియనుపానముతో సేవించినను క్షయ కాసము హరించును.

సర్వాంగసుందరరసము

శుద్ధసూతం విషం గంధం శుద్ధతాళం చ మాక్షికమ్, ౧౪౧
ఏతాని సమభాగాని ఖల్వమధ్యే వినిక్షిపేత్,
మాంసపాదిరసేనైవ ద్వియామం మర్దయేద్దృఢమ్. ౧౪౨

కాచకూప్యాం నిధాయాథ వాలుకాయన్త్రకే పచేత్,
స్వాంగశీతలముద్ధృత్య [illegible] ౧౪౩
చిప్పికాసం నిహంత్యేష [illegible]కాసం నియచ్ఛతి,
సర్వాంగసుందరో హ్యేష రోగరాజనికృంతనః. ౧౪౪
దశభిర్మరిచైర్యుక్తాం పథ్యాం పిష్ట్వాంభసా పిబేత్,
నాభిజానాతి కాసం చ నిద్రాసుఖకరీ భవేత్. ౧౪౫

తా. రసము, నాభి, గంధకము, తాళకము, హేమమాక్షికము వీనినన్నియు శుద్ధి చేసి సమభాగములుగ ఖల్వమునందువైచి హంసపాదిరసముతో రెండుయామములు బాగుగ మర్దించి గాజుకుప్పెలో నునిచి వాలుకాయంత్రమున రెండుయామములు మృద్వగ్నితో వండి స్వాంగశీతలమునదీసి ౧౦ మిరియాలు ౧ కరక్కాయ వీనిని వుదకముతో నూరి ఈఅనుపానముతో రెండుగుంజములయెత్తు సేవించిన చిప్పికాకాసము, సర్వకాసలు, క్షయరోగము ఇవి నివర్తించును. ఇది సర్వాంగసుందరరసమనిబరగు.

## విజయభైరవరసము

రసభాగో భవేదేకో గంధకో ద్విగుణో మతః,
త్రిభాగా పిప్పలీ గ్రాహ్యా చతుర్భాగా హరీతకీ. ౧౪౬
విభీతః పంచభాగస్తు వాసా షడ్గుణికా మతా,
భార్గీ సప్తగుణా గ్రాహ్యా త్వేతచ్చూర్ణం ప్రకల్పయేత్. ౧౪౭
బబ్బూలక్వాథమావాప్య భావయేదేకవింశతిం,
వారాన్ విభీతకీమాత్రాం మధునాగుళికాంకృతామ్. ౧౪౮
వక్త్రే కాం భక్షయేత్ప్రాతః కాసశ్వాసవినాశనీం,
బ్రహ్మణా నిర్మితో హ్యేష రసో విజయభైరవః. ౧౪౯

తా. శుద్ధిచేసినరసము ౧ భాగము, శుద్ధగంధకము ౨ భాగములు, పిప్పళ్ళు 3 భాగములు, కరక్కాయలు ౪ భాగములు, తానికాయలబెరడు ౫ భాగములు, అడ్డసరపు ఆకులు ౬ భాగములు, గంటుభారంగి ౭ భాగములు వీనినన్నియు చూర్ణించి నూరి నల్లతుమ్మచెక్కకషాయముతో ౨౧ మార్లు భావనజేసి తానికాయలంతమాత్రలుజేసి యెండించి యందొకమాత్ర చొప్పున ప్రాతఃకాలమున తేనె అనుపానముతో సేవించిన సర్వకాసశ్వాసలు, హరించును. ఇది బ్రహ్మచే నిర్మింపబడిన విజయభైరవ మనబడును.

### *త్రినేత్రకరసము

భస్మతామ్రాభ్రతీక్ష్ణానాం కాసమర్ద వరీరసైః
మునిశ్వేతసాహ్లేన దినం మర్ద్యం సుపిండితం. ౧౫౦
నిష్కార్ధం పిత్తకాసారిం సర్వకాసం నియచ్ఛతి,

తా. తామ్రభస్మము, అభ్రకభస్మము, ఉక్కుభస్మము వీనినన్నియు సమభాగములుగ ఖల్వమునందునిచి కసివింద, పిల్లపీచరవేళ్ళు, అగిశిఆకు, పుల్లప్రబ్బలి వీనిరసములతో, ప్రత్యేకముగ ఒక్కొకదినము మర్దించి (రెండుగురిగింజలంతగాని లేక) అర్ధనిష్క ప్రమాణము(గాని) మాత్రలుజేసి ఎండించి ఒక్కొకమాత్ర చొప్పున సేవించిన పైత్య కాసలు, సర్వకాసలు హరించును.

### ఆమకాసమునకు చంద్రామృతరసము

శుద్ధసూతామృతే గంధం నేపాళంచ సమాంశకమ్. ౧౫౧
అర్కమూలకషాయేణ మర్దితంచ త్రియామకం,
డోలాయన్త్రే యామమాత్రం పాచితంచ సముద్ధరేత్. ౧౫౨
గుంజామాత్రం ప్రదాతవ్యమామకాసం నియచ్ఛతి,
అయం చంద్రామృతో నామ చంద్రనాథేన నిర్మితః. ౧౫౩

తా. రసము, నాభి, గంధకము, నేపాళములు వీనినన్నియు శుద్ధిజేసి సమభాగములుగ ఖల్వమునందునిచి జిల్లేడువేళ్లకషాయముతో 3 యామములు మర్దించి పిదప డోలాయంత్రమున నొకయామమువండి గురిగింజలంతమాత్రలుజేసి యెండించి యందొక్కొక్కమాత్ర చొప్పున సేవించిన ఆమకాసము నివర్తించును. (ఇది చంద్రనాథనిర్మితమైన చంద్రామృతరస మనబడును.

### పాండుకాసకు కాససంహారభైరవరసము

మృతసూతం మృతం చాభ్రం హింగుళం విషతాళకే,
తుల్యంతుల్యం ఖల్వమధ్యే క్షిపేన్మర్ద్యం దినద్వయమ్. ౧౫౪
హంసపాదికషాయేణ కుక్కుటీపుటపాచితం
చూర్ణీకృతంచ తత్సమ్యఙ్మాషమాత్రం ప్రదాపయేత్. ౧౫౫
పాండుకాసవినాశస్స్యా త్సర్వకాసక్షయో భవేత్,
శ్రీమద్గహననాథేన కాససంహారభైరవః. ౧౫౬
రసోయం నిర్మితో యత్నా ల్లోకరక్షణహేతవే,

---

*ఇదియే పిత్తకాసహారసమని పే ౧౫౨ జీలో జెప్పబడినది.

తా. రసభస్మము, అభ్రకభస్మము, శుద్ధఇంగిలీకము, శుద్ధనాభి, తాళకము వీనిని సమభాగములుగ ఖల్వమునందునిచి హంసపాదియాకుకషాయముతో రెండుదినములు మర్దించి కుక్కుటపుటంబిడి స్వాంగశీతలమునదీసి చూర్ణించి మిరపగింజప్రమాణము (పిప్పలి చూర్ణము తేనెచేర్చి) సేవించిన పాండు, కాస, సర్వకాసలు నివర్తించును. ఇది గహన సాధనిర్మితమైన కాససంహారభైరవరసము.

## శ్లేష్మజిహ్వాకకాసమునకు శిలాతాళరసము

త్రికంటకరసైర్భావ్యం తాళకం సమనశ్శిలామ్. ౧౪౭
దినం వాసారసైః పిష్ట్వా వాలుకాయన్త్రపాచితం,
ద్వియామాంతే సముద్ధృత్య తత్తుల్యంచ కటుత్రయమ్. ౧౪౮
నిర్గుండీ మూలచూర్ణం చ త్ర్యూషతుల్యం విచూర్ణయేత్,
శిలాతాళరసోమాత్రం మాషశ్లేష్మికజిహ్వకే. ౧౪౯
వైజయంతీ జయాక్వాథ మాక్షికే నైవ పాయయేత్,
త్రికంటమూలజక్వాథై స్త్రికటూపైశ్చ కాసజిత్. ౧౫౦

తా. శుద్ధతాళకము, శుద్ధమణిశిల వీనిని సమభాగములుగ ఖల్వమునందువైచి పల్లేరువేళ్లకషాయముతో నొకదినము భావనజేసి పిదప అడ్డసరపాకురసముతో ౧ దినము మర్దించి గాజుకుప్పెయందునిచి వాలుకాయంత్రమున రెండుయామములు పంఢీ స్వాంగ శీతలమునదీసి చూర్ణించి చూర్ణమునకు సమము త్రికటుచూర్ణము, త్రికటుచూర్ణమునకు సమము వావిలివేళ్లపట్టచూర్ణముచేర్చి మర్దించి మాషప్రమాణము ఔషధమును, తక్కోలి, కరక వీనికషాయమునందుచేర్చి తేనెవైచి పుచ్చుకొనినను లేక పల్లేరువేరుకషాయము నందు శొంఠి, పిప్పలి, మిరియాలచూర్ణమువైచి ఈఅనుపానముతోగాని సేవించిన శ్లేష్మ జిహ్వాక కాసహరించును. ఇది శిలాతాళరసము.

## చిత్రకాదిలేహ్యము

చిత్రకం పిప్పలీమూలం వ్యోషం ముస్తా దురాలభా,
శటీపుష్కరమూలంచ శ్రేయసీసురసా వచా. ౧౫౧
భార్జీ ఛిన్నారుహా రాస్నా కర్కటాఖ్యా చ కార్షికా,
ద్వితులాంభసి సంపక్వం కషాయే పలవింశతిమ్. ౧౫౨
మత్స్యండికా యా దశ వా సర్పిషః కుడవ ంపచేత్,
సిద్ధేశీతే పృథక్ క్షౌద్రం పిప్పలీకుడవాన్వితమ్. ౧౫౩

నతిష్ఠఃపలం తుగాక్షీ రాస్నాశృఙ్గం తత్ర ప్రదాపయేత్,
లేహోయేత్కాసహృద్రోగ శ్వాస గుల్మ నివారణమ్. ౧౬౪
చిత్రకాద్య మిదం లేహ్యం ఘ్నాతం కాసామయాపహం,

తా. చిత్రమూలము, మోడి, శొంఠి, పిప్పలి, మిరియాలు, తుంగముస్తలు, దురద గొండిమూలము, కచోరములు, పుష్కరమూలము, కరక్కాయ, తులసి, వస, గంటు భారంగి, తిప్పతీగ, సన్నరాస్నము, కర్కాటకశృంగి వీనినన్నియు ప్రత్యేకము కర్ష ప్రమాణముచేర్చి నూరి కల్కముజేసి ౨౦౧ పలములనీటియందుకలిపి (౨౦ పలములు మిగులునట్లు) కషాయముకాచి వడియగట్టి అందు ౨౦ పలములుగాని ౧౦ పలములు గాని బెల్లము, కుడవమెత్తు నెయ్యిచేర్చి లేహపాకముగవండి చల్లారినపిదప తేనె ౧ కుడ వము, పిప్పలిచూర్ణము ఒకకుడవము, వెదురుప్పుచూర్ణము ౪ పలములువైచి కలియబెట్టి సేవించిన కాస రొమ్మునొప్పి శ్వాసము గుల్మము ఇవియన్నియు నివర్తించును. ఇది చిత్ర కాదిలేహ్యము.

## క్షుద్రావలేహము

వ్యాఘ్రీశతంస్యాదభయాశతంచ ద్రోణేజలస్య ప్రపచేత్కషాయమ్.౧౭౫
తులాప్రమాణేనగుడేనయుక్తం పక్వాభయాభిస్సహతాభిరత్ర,
శీతేక్షిపేత్తన్మధునః పలాని పలాని చ త్రీణి కటుత్రయస్య. ౧౬౬
త్వక్పత్రకైలాగరుకేసరాణాం చూర్ణాత్పలంచేతి విదేహదృష్టః,
క్షుద్రావలేహః కఫజాన్వికారాన్ సశ్వాసశోషానపి పంచ కాసాన్.
హిక్కాముదోరోగమపస్మృతించ హత్వా వివృద్ధిం కురుతేఽనలస్య,

తా. నేలములకపండ్లు ౧౦౦, కరక్కాయలు ౧౦౦ ద్రోణప్రమాణోదకము నందు చతుర్థాంశముగ కషాయముకాచి వడియగట్టి అందు పాతబెల్లము ౧౦౦ పలములు కలిపి పైకషాయములోని కరక్కాయల నందువైచి పక్వముజేసి చల్లారినపిదప తేనె ౭ పలములు, త్రికటుచూర్ణము ౩ పలములు, లవంగపట్ట, ఆకుపత్రి, ఏలకులు, అగరు, నాగ కేసరములు వీనినన్నియు ప్రత్యేకము చూర్ణించి ఒకపలముచొప్పునచేర్చి లేహ్యపక్వముగ వండి సేవించిన శ్లేష్మరోగములు, శోష, పంచవిధకాసలు, ఎక్కిళ్లు, రొమ్మునొప్పి, అప స్మారము వీనిని నశింపజేసి అగ్నిదీప్తిని గలుగజేయును. ఇది విదేహునిచేగనిపెట్టబడిన క్షుద్రావలేహము.

## మహాక్షుద్రాదిలేహము

వ్యాఘ్రీమూలం తులాంచైవ పంచకోలం తదర్ధకమ్. ౧౬౭

తదర్ధం గ్రంథికం చైవ భార్గీ రాస్నా పృథక్ పలం,
హరీతక్యాశ్శతం చైవ ద్వికుంభేన జలమేవచ. ౧౬౯
వాసాభృంగజనిర్గుండీ కరంటకుద్రసంభవం
స్వరసం ప్రస్థమేకైకం ప్రస్థం గోఛాగమూత్రయోః. ౧౭౦
పురాణగుడమాదాయ తులామేకాం నిధాపయేత్,
త్రికటు త్రిఫలా గ్రంథి చాతుర్జాతకసైంధవమ్. ౧౭౧
ద్విక్షారం పంచలవణం టంకణం రామఠం పృథక్,
పలంపలం వినిక్షిప్యం కాసానాం వింశతిం జయేత్. ౧౭౨
మహాక్షుద్రాదికో నామ లేహ్యరాజస్సుసేవితః,

తా. నేలములకవేళ్ళు ౧౦౦ పలములు, పంచకోలములు ౫౦ పలములు, *మోడి ౨౫ పలములు, గంటుభారంగి, రాస్న ఇవి ప్రత్యేకము నొక్కొకపలము; కరక్కాయ పలుపు ౧౦౦ పలములు వీనినన్నియు రెండుకుంభముల ఉదకమునందువైచి చతుర్థాంశముగ కషాయముకాచి అందు అడ్డసరము, గుంటగలగర, వావిలి, గోరింట (వీనిఆకులు), నేలములకవేళ్ల వీనిరసము ప్రత్యేకము నొక్కొక్కప్రస్థము, ఆవుపంచితము ఒకప్రస్థము, మేకపంచితము ఒకప్రస్థము, పాతబెల్లము నూరుపలములువైచి పక్వంబగునపు డందు త్రికటుకములు, త్రిఫలములు, మోడి, చాతుర్జాతములు, సైంధవలవణము, యవక్షారము, సజ్జక్షారము, పంచలవణములు, పేల్చినవెలిగారము, పేల్చినఇంగువ వీనిని ప్రత్యేకము నొక్కొకపలముచొప్పునచేర్చి లేహ్యపక్వముగవండి సిద్ధపరిచి సేవించిన ౨౦ కాసలు హరించును. (ఇదియ మహాక్షుద్రాదిలేహ్య మనబడును.)

## లఘుక్షుద్రాదిలేహ్యము

సమూలం కంటకార్యాశ్చ చ పలాచపలాజటా. ౧౭౩
అపామార్గస్య బీజాని దీప్యం సాముద్రకం తథా,
మధునా లేహయేత్సర్వం కాసశ్వాసహరం పరమ్. ౧౭౪
ఉరఃక్షతక్షయే తీవ్రే కఫరక్తవమీషు చ,

తా. వాకుడు సమూలము, పిప్పలి, మోడి, ఉత్తరేణివిత్తులు, జీలకఱ్ఱ, సముద్రలవణము వీనిని సమముగ చూర్ణించి తేనెచేర్చి సేవించిన కాస, శ్వాస, ఉరఃక్షతక్షయ, తీవ్రమగుకఫరక్తవాంతులు వీనిని నశింపజేయును.

* పంచకోలములలో మోడియున్నను తిరిగి మోడివేయవలెనని భావము.

### క్షతకాసలకు ఇక్ష్వాదిలేహ్యము

ఇక్షుః క్షీరబల్లికా పద్మ పద్మకేశాలోత్పలచందనైః. ౧౭౫
మధుకం పిప్పలీ ద్రాక్షా లాక్షా శృంగీ శతావరీ,
ద్విగుణాచ తుగాక్షీరీ సితా సర్వైశ్చతుర్గుణా. ౧౭౬
లేహ్యోక్తం మధుసర్పిర్భ్యాం క్షతకాసనివృత్తయే,

తా. చెరుకువేళ్ళు, పాలగుమ్ముడుగడ్డ, తామరపూవులు, తామరతూండ్లు, నల్ల కలువలు, చందనము, యష్టిమధుకము, పిప్పలి, ద్రాక్ష, లక్క, కర్కాటకశృంగి, పిల్లిపీచర వీనిని సమభాగములుగ చూర్ణించి చూర్ణమునకు రెండుభాగములు తవక్షీరిచేర్చి వీని కన్నిటికి నాలుగురెట్లు చక్కెరచేర్చి నెయ్యి తేనె చేర్చి సేవించిన క్షతకాస నివర్తించును.

### వాసాకూష్మాండలేహ్యము

పంచాశతం పలానాంతు సన్నకూష్మాండతో ఘృతే. ౧౭౭
పక్వం ప్రస్థోన్మితే ఖండతులాం వాసాశృతాఢకే,
శుభ్రాభిధాత్రీఘనైర్భార్గీత్రిసుగంధైశ్చ కార్షకైః. ౧౭౮
ఏలాతి విషధాన్యాకమరిచైశ్చ పలైః పచేత్,
పిప్పలీ కుడుపం చైవ మధుమానం ప్రదాపయేత్. ౧౭౯
కాసం శ్వాసం క్షయం హిక్కా రక్తపిత్తహలీమకాన్,
హృద్రోగమమ్లపిత్తం చ పీనసం చ వ్యపోహతి. ౧౮౦
వాసాకూష్మాండలేహోఽయం వాసవేనోదితః పురాః,

తా. సన్నగతరిగిన పెద్దగుమ్మడికాయఖండములు ౫౦ పలములు, ౧౬ పలముల నేతితో పక్వముగ వేయించి అందు కలకండ ౧౦౦ పలములువైచి ౬౪ పలముల అడ్డసరపుకషాయమునందు పచనజేసి అందు తవక్షీరి, ఉసిరికెవొలుపు, తుంగముస్తలు, భారంగి, లవంగపట్ట, ఏలకులు, లవంగపత్రి ఇవి ప్రత్యేకము ౧ కర్షము, *ఏలకులు, అతివస, ధనియాలు, మిరియాలు ఇవి ప్రత్యేకము ౧ పలము, పిప్పళ్లు ౪ పలములు వీనిని చూర్ణించి అందు వైచి ౮ పలముల తేనెచేర్చి కలిపి లేహ్యపాకముగవండి సేవించిన కాస, శ్వాస, క్షయ, హిక్క, రక్తపిత్తము, హలీమకము, హృద్రోగము, అమ్లపిత్తము, పీనస వీనిని నశింపజేయును.

### పిప్పల్యాదిలేహ్యము

పిప్పలీ మధుకాపక్వం కషాయం సశితోపలమ్. ౧౮౧

---

* ఏలకులు త్రిసుగంధములలో నున్నను తిరిగి వేయవలెను.

ఏకప్రస్థం గవ్యమాజ్యం క్షీరమిక్షురసస్తథా,
యవగోధూమమృద్వీకా చూర్ణమామలకీరసమ్. ౧౮౨
తైలంచ ప్రసృతాంశాని తత్సర్వం మృదువహ్నినా,
పచేల్లేహఘృతక్షౌద్ర యుక్తస్స శ్వాసకాసనుత్. ౧౮౩
క్షయహృద్రోగకాసఘ్నో హితో వృద్ధాల్పరేతసామ్,

తా. పిప్పళ్ళు, అతిమధురము వీనిని నలియగొట్టివైచి కషాయముకాచి అది ౧ ప్రస్థము చక్కెర ౧ ప్రస్థము ఆవుపాలు, నెయ్యి, చెరుకురసము ఇవిప్రత్యేకము ౧౬ పలములు, యవలపిండి, గోధుమపిండి, ద్రాక్ష, ఉసిరికెరసము, మంచినూనె వీనిని ప్రత్యేకము ౨ పలములుచేర్చి, మందాగ్నిచే లేహ్యపక్వముగవండి, పిదప స్వల్పముగ లోహభస్మము నెయ్యి, తేనెచేర్చి కలిపి సేవించిన శ్వాస, కాస, క్షయ, హృద్రోగము వీనిని నశింపజేయును. ఇది వృద్ధులు, క్షీణవీర్యముగలవారలకు హితముగ నుండును.

## కంటకార్యాదిలేహ్యము

కంటకారీం తులాం నీరే ద్రోణే పక్త్వా కషాయకమ్. ౧౮౪
పాదశేషం గృహీత్వా చ తస్మిన్ చూర్ణాని దాపయేత్,
పృథక్పలాంశాన్యేతాని గుడూచీం చవ్యచిత్రకే. ౧౮౫
ముస్తాం కర్కటశృంగించ త్ర్యూషణం ధన్వయాసకం,
భార్ఙ్గీరాస్నాశఠీశ్చైవ శర్కరాపలవింశతిమ్. ౧౮౬
ప్రత్యేకంచ పలాన్యష్టౌ ప్రదద్యాద్ఘృతలోహయోః,
పక్త్వా లేహ్యవదాపక్వే శీతే మధుపలాష్టకమ్. ౧౮౭
చతుష్పలం తు గాక్షీర్యాః పిప్పలీనాం చతుష్పలం,
క్షిప్త్వా నిదధ్యాత్సుదృఢే మృణ్మయే భాజనే శుభే. ౧౮౮
లేహోయం హన్తి కాసార్తిం హిక్కాశ్వాసానశేషతః,

తా. వాకుడు ౧౦౦ పలములు ద్రోణప్రమాణోదకమునందువైచి నాలవపాలు మిగులునటుల కషాయముకాచి అందు తిప్పతీగె, చవ్యము, చిత్రమూలము, తుంగముస్తలు, కర్కాటకశృంగి, శొంఠి, పిప్పలి, మిరియాలు, దూలగొండి, భారంగి, సన్నరాస్న, కచోరములు వీనిని ప్రత్యేకమొకపలముచొప్పున చూర్ణించిచేర్చి చక్కెర ౨౦ పలములు, నెయ్యి లోహభస్మము ఇవిప్రత్యేకము ౮ పలములుచేర్చి లేహ్యపక్వముగ వండి చల్లారినపిదప ౮ పలములు తేనె, తవక్షీరి ౪ పలములు, పిప్పలిచూర్ణము ౪ పల

ములుచేర్చి బాగుగ కలిపి దృఢమగు మృణ్మయపాత్రయందునిచి (ధాన్యపుటమిడి) సేవించిన కాస, ఎక్కిళ్ళు, శ్వాస వీనిని నశింపజేయును.

## అగస్త్యహరీతక్యావలేహము

దశమూలీం స్వయంగుప్తాం శంఖపుష్పీం శఠీం బలాం, ౧౮౯
హస్తిపిప్పల్యపామార్గ పిప్పలీమూలచిత్రకాన్,
భార్గీం పుష్కరమూలంచ ద్విపలాంశం యవాఢకమ్. ౧౯౦
హరీతకీ శతం చైవ జలే పంచాఢకే పచేత్,
యవైః స్విన్నైః కషాయంచ పూతే తచ్చాభయాశతమ్. ౧౯౧
పచేద్గుడతులాం దత్వా కుడవం చ పృథక్ ఘృతం,
తైలం పిప్పలికాచూర్ణం క్షిప్త్వా శీతేచ మాక్షికమ్. ౧౯౨
లిహ్యాద్ద్వే చాభయే నిత్యమతః ఖాదేద్రసాయనం,
వలీంచ పలితం హన్యాద్వర్ణాయుర్బలవర్ధనమ్. ౧౯౩
పంచకాసాన్ క్షయం శ్వాసం హిక్కాంచ విషమజ్వరాన్,
హన్యాత్తథా గ్రహణ్యర్శో హృద్రోగారుచిపీనసాన్. ౧౯౪
అగస్త్యవిహితం ధన్యమిదం శ్రేష్ఠం రసాయనం,

తా. దశమూలములు, దూలగొండి, శంఖపుష్పి కచోరములు, చిట్టాముట్టి, గజపిప్పలి, ఉత్తరేణి, మోడి, చిత్రమూలము, భారంగి, పుష్కరమూలము ఇవి ప్రత్యేకము ౨ పలములు, యవలు ౨౫౬ పలములు, కరక్కాయలు ౧౦౦ వీనినన్నియు ౧౨౮౦ పలముల నీళ్లయందువైచి కషాయముకాచి యవలు ఉడికినపిదప వడియగట్టి కషాయమునందుండు కరక్కాయలను విత్తులనుతొలగించి మరలచేర్చి బెల్లము ౧౦౦ పలములు నెయ్యి ౪ పలములు, నూనె ౪ పలములు, పిప్పలిచూర్ణము ౪ పలములు వీనినన్నియు కలిపి లేహ్యపాకముగవండి చల్లారిన పిదప ౪ పలముల తేనెచేర్చి కలిపి నేతితోనూరిన కుండయందునిచి (ధాన్యపుటమిడి) నిత్యము ౨ కరక్కాయలు అందుండు లేహ్యము భక్షించిన వలీపలితము, పంచవిధకాసలు, క్షయ, శ్వాస, ఎక్కిళ్లు, విషమజ్వరము, సంగ్రహణి, మూలవ్యాధి, అరుచి, పడిశము వీనిని నశింపజేయుటయే గాక వర్ణము, ఆయుష్యము, బలము వీనిని గలుగంజేయును. మరియు రసాయనమగును. ఇది (అగస్త్యమునిచే చెప్పంబడిన హరీతక్యావలేహమనంబడును.

### ఆర్ద్రికాదిలేహ్యము

ఆర్ద్రిసార్ధతులాం గుడస్యచ తదర్ధం పలంధాన్యకమ్. ౧౯౫
దీప్యారోభసితత్రిజాతకటుకాజాజీః పచేద్యుక్తితః,
లేహో రత్నకలేతవైన కథితః ప్రాణప్రియాయా ముహుః. ౧౯౬
కాసార్శో జ్వరపీనస శ్వయథురుగ్గుల్మక్షయఘ్నాంసకః,

తా. అల్లము ౫౦ పలములు, బెల్లము ౫౦ పలములు, ధనియాలు, ఓమము, లోహభస్మము, లవంగపట్ట, ఆకుపత్రి, ఏలకులు, కటుకరోహిణి, జీలకఱ్ఱ వీనిని ప్రత్యేకము ౪ పలమువంతున చూర్ణించిచేర్చి యుక్తిగ లేహ్యపాకముగవండి సేవించిన కాస, అర్శస్సు, జ్వరము, పీనస, వాపు, గుల్మము, క్షయ, వీనిని నశింపజేయును.

### వ్యాఘ్రీహరీతక్యాదిలేహ్యము

సమూలపుష్పచ్ఛదకంటకార్యాస్తులాజలే ద్రోణమితే ప్రపాచ్య. ౧౯౭
హరీతకీనాంచ శతం నిదధ్యాద్దేతత్తు పక్వా చరణావశేషం.
గుడస్య దత్వా శతమేతదగ్నౌ విపక్వముత్తార్య తతస్సుశీతే.
కటుత్రికంచ త్రిపలప్రమాణం పలాని షట్పుష్పరసస్య చాపి.
క్షిపేచ్చతుర్జాతపలం యథాగ్ని ప్రయుజ్యమానో విధినావలేహః.
వాతాత్మకం పిత్తకఫోద్భవంచ ద్విదోషకాసానపి సన్నిపాతాన్,
క్షతోద్భవంచ క్షయజంచ హన్యాత్సపీనసశ్వాసమురఃక్షతంచ.
యక్ష్మాణమేకాదశరూపముగ్రం భృగూపదిష్టంహిరసాయనంస్యాత్,

తా. వాకుడుసమూలము నూరుపలములు, కరక్కాయలు నూరుపలములు ౫౧౨ పలములనీళ్లయందునిచి నాలవపాలు మిగునటుల కషాయముకాచి అందు బెల్లము నూరు పలములుకలిపి లేహ్యపాకముగవండి చల్లార్చి పిదప శొంఠి, పిప్పలి, మిరియాలు, లవంగపట్ట, ఆకుపత్రి, ఏలకులు, నాగకేసరములు ఇవి ప్రత్యేకము ఒకపలము చూర్ణము తేనె ౬ పలములుచేర్చి కలిపి బలానుగుణ్యముగ సేవించిన పిత్త, కఫ, ద్విదోష, సన్నిపాతకాసలు, క్షతజకాస, క్షయజకాస, పీనస, శ్వాస, ఉరఃక్షతము, ఏకాదశరూపక్షయములు వీనిని నశింపజేయును.

### కాసఖండనావలేహ్యము

అజామూత్రం శతపలం మందాగ్నౌ గుడపాకవత్. ౨౦౧
పక్త్వా వైభీతకం చూర్ణం పలద్వాదశమితం క్షిపేత్,

పలం పిప్పలికాచూర్ణం పలమాత్రం మృతాయసమ్. ౨౦౨
కంటకారీ ఫలరజో నిః క్షిపేచ్చ పలద్వయం,
తతో మాసద్వయం ఖాదేట్టంకం కర్షమథాపివా. ౨౦౩
క్షౌద్రగంధాంబునా సార్థం సర్వకాసాత్ప్రముచ్యతే,
అసాధ్యా విషమా యే చ క్షతకాశ్చ జాః పథ్యవర్జితాః ౨౦౪
యే కాసాస్తే త్వసేవనేషు ప్రణశ్యంతి న సంశయః,
కాసఖండననామాయం యోగ ఆత్రేయభాషితః. ౨౦౫

తా. మేకపుంచితము ౧౦౦ పలములు ఒకపాత్రయందునిచి మందాగ్నిచే బెల్లపు పాకమువలె వచ్చునంతవరకు కాచి అందు తానికాయలచూర్ణము ౨ పలములు, పిప్పలి చూర్ణము ౧ పలము, లోహభస్మము ౧ పలము, వాకుడుకాయలచూర్ణము ౨ పలములు వీనినన్నియుఁ జేర్చి తేనె అరటిపండ్లరసముతో తులప్రమాణమువంతున, రెండుమాసములు సేవించిన సర్వకాసలు నశించును. మరియు అసాధ్యములని విడచివేసిన కాసలుకూడ నశించును. ఇది ఆత్రేయమునిచెప్పిన కాసఖండనావలేహము.

## ఖండామలకలేహ్యము

ధాత్రీఫలం దశపలం జలం స్యాద్దాఢకార్థకం,
యోజయిత్వా పచేత్సమ్యక్ఖండం దశపలం క్షిపేత్. ౨౦౬
లేహ్యపాకేన విపచేత్కల్కద్రవ్యాణి దాపయేత్,
ఖర్జూరం ద్విపలం దత్వా గోస్తనీ ద్విపలం తతః. ౨౦౭
పలమాత్రం కణాశుంఠ్యా మరీచం చపలార్థకం,
జాతీఫలంచ తత్పత్రం విళంగంచ సుదీప్యకమ్. ౨౦౮
ద్విజీరకంచ తాళీసం ప్రత్యేకం సార్థకర్షకం,
సర్వమేకత్ర సంచూర్ణ్య లేహ్యపాకే నిధాపయేత్. ౨౦౯
తతః పుష్పరసం దత్వా దశముష్టిసమన్వితం,
ప్రాతస్స్నాయంచ సేవేత సర్వకాసవినాశనమ్. ౨౧౦
శ్వాసకాసార్తిమోహార్తి సర్వపిత్తవినాశనం,
ఖండామలకనామేదం లేహ్యం కాసకులాంతకమ్. ౨౧౧

తా. ఉశిరికెవలుపు ౧౦ పలములు ౧౪ అఢకము నీళ్లయందునిచి బాగుగా కషాయముగాచి వడియగట్టి అందు కలకండ ౧౦ పలములుచేర్చి లేహ్యపాకముగవండి

అందు ఖర్జూరపుపండ్లు ౨ పలములు, ద్రాక్ష ౨ పలములు, శొంఠి ౧ పలము, పిప్పళ్లు ౧ పలము, మిరియాలు ౧½ పలము, జాజికాయ, జాపత్రి, వాయువిళంగములు, ఓమము, జీలకఱ్ఱ, నల్లజీలకఱ్ఱ, తాళీసపత్రి ఇవి ప్రత్యేకము ౧¼ తులముచొప్పున చేర్చి చూర్ణించి లేహ్యమునందువైచి పక్వముగవండి అందు ౧౦ పలములు తేనె కలిపి ప్రాతస్సాయంకాలములయందు (౪౦ దినములు) సేవించిన సర్వకాసలు, మేహములు, శ్వాస, సర్వవైశ్యములు వీనిని నశింపజేయును.

### కాసలకు శుంఠ్యాదిచూర్ణము

శుంఠీ దురాలభైరండమూలం కర్కటశృంగికా,
శతావరీ దేవదారుశ్చూర్ణమేషాం సమాంశతః. ౨౧౨
ఉష్ణేన వారిణా కింవా తైలేనాప్యథ భక్షితం,
వాతజం శ్లేష్మజం కాసం నాశయత్యతివేగతః. ౨౧౩

తా. శొంఠి, దూలగొండి, ఆముదపువేరు, కర్కాటకశృంగి, పిల్లిపీచర, దేవదారు వీనిని సమముగ చూర్ణించి ఉష్ణోదకముతో సేవించినను లేక నూనెతో సేవించినను వాతజకాస, శ్లేష్మజకాస వీనిని నివర్తింపజేయును.

### శ్లేష్మకాసకు భద్రముస్తాదిచూర్ణము

భద్రముస్తాకణాచూర్ణం సమాంశం మధునాసహ,
నిహన్తి భక్షితం శీఘ్రం శ్లేష్మకాసం న సంశయః. ౨౧౪

తా. భద్రముస్తలు, పిప్పళ్లు వీనిని సమాంశములుగ చూర్ణించి తేనెతో సేవించిన శ్లేష్మకాస నివర్తించును.

### కటుత్రయాదిచూర్ణము

కటుత్రయీపావకదేవదారు రాస్నావిడంగ త్రిఫలామృతానాం,
చూర్ణంసమాంశం సితయాసమేతం కాసం జయేద్విష్ణుగదేవ దైత్యాన్.

తా. శొంఠి, పిప్పలి, మిరియాలు, చిత్రమూలము, దేవదారు, సన్నరాస్న, వాయువిడంగములు, కరక, తాడి, ఉశిరికలు, తిప్పసత్తు వీనిని సమముగ చూర్ణించి చూర్ణమునకు సమము చక్కెరచేర్చి పుచ్చుకొనిన విష్ణుమూర్తిగద దైత్యులనువోలె కాసను నివర్తింపజేయును.

### భార్గ్యాదిచూర్ణము

భార్గీ శుంఠీ కణాచూర్ణం గుడేన శ్వాసకాసనుత్,
సంయుతం మధుసర్పిర్భ్యాం చూర్ణం త్రికటుసంభవమ్. ౨౧౫

నిహన్తి తరసా కాసం శ్వాసానివ గజాన్ హరిః,

తా. భారంగి, శొంఠి, పిప్పలి వీనిని సమముగ చూర్ణించి బెల్లముచేర్చి పుచ్చుకొనినను లేక శొంఠి, పిప్పలి, మిరియాలు వీనిని చూర్ణించి అందు తేనె నెయ్యిచేర్చి పుచ్చుకొనినను కాసశ్వాసలు సింహముచే గజములవలె నివర్తించును.

### లవంగాదిచూర్ణము

లవంగజాతీఫలపిప్పలీనాం భాగాన్ ప్రకల్ప్యాక్షమితాం స్తథాక్షమ్,
పలార్ధమానం మరిచం ప్రదేయం పలాని చత్వారి మహౌషధస్య,
సితాసమాతేన సమోస్య చూర్ణం రోగాని మానాశుబలాన్నిహన్తి,
కాసజ్వరారోచకమేహగుల్మ శ్వాసాగ్నిమాంద్యగ్రహణీవికారాన్,

తా. లవంగములు, జాజికాయలు, పిప్పళ్లు ఇవి ప్రత్యేకము ౧ తులము, తాడికాయలు ౧ తులము, మిరియాలు ౨ తులములు, శొంఠి ౪ పలములు వీనినన్నియు చూర్ణించి చూర్ణమునకు సమము చక్కెరచేర్చిపుచ్చుకొనిన కాస జ్వరము అరుచి మేహము శ్వాస అగ్నిమాంద్యము గ్రహణివికారము వీనిని నివర్తింపజేయును.

### పిప్పల్యాదిచూర్ణము

పిప్పలీ పిప్పలీమూల శుంఠీ చూర్ణం సహాక్షకమ్, ౨౧౯
మధునా లేహయేచ్చాశు హరేత్కాసం త్రిదోషజం,

తా. పిప్పళ్లు, మోడి, శొంఠి, తాడికాయ వీనిని సమముగ చూర్ణించి తేనెతో సేవించిన సన్నిపాతకాస నివర్తించును.

### కర్పూరాదిచూర్ణము

కర్పూరం వాలకం కోలా జాతీ ఫలదళే సమమ్. ౨౨౦
లవంగం నాగమరిచ కృష్ణా శుంఠీ ద్వివర్ధితా,
చూర్ణం సితాసమం గ్రాహ్యం రోచనం క్షయకాసజిత్. ౨౨౧
వైస్వర్యశ్వాసకాసఘ్నం ఛర్దిస్తృష్ణాక్షయాపహం,

తా. పచ్చకర్పూరము, కురువేరు, తక్కోలములు, జాజికాయలు, జాపత్రి వీనిని సమముగ గ్రహించి లవంగములు, నాగకేసరములు, మిరియాలు, పిప్పళ్లు, శొంఠి వీనిని క్రమవృద్ధిగ గ్రహించి వీనినన్నియు చూర్ణించి సమముగ చక్కెరచేర్చి పుచ్చుకొనిన క్షయజకాస, స్వరభేదము, శ్వాస, కాస, వాంతి, దప్పి, క్షయ వీనిని నశింపజేయుటయే గాక రుచిని గలుగంజేయును.

## త్రికటుకాదిచూర్ణము

కటుత్రికం చ్ఛిన్నరుహాక్ష్మశానుఃఫలత్రికం వేల్లభపంచ రాస్నా.
సశర్కరం చూర్ణమిదంతు సేవ్యం కాసాటవీదాహదవానలాభం,

తా. శొంఠి, పిప్పలి, మిరియాలు, తిప్పతీగ, చిత్రమూలము, కరక, తాడి, ఉశిరి కెలు, *మిరియాలు, రాస్న వీనిని చూర్ణించి చూర్ణమునకు సమముగ చక్కెరచేర్చి పుచ్చుకొనిన కాస నివర్తించును.

## ద్విక్షారాదిచూర్ణము

ద్వౌక్షారౌ పంచమూలాని పంచైవ లవణానిచ. 223
శఠీనాగరకోదీచ్యే కల్కా మేషాంసుగాలితం,
పాయయేచ్చ ఘృతో న్మిశ్రం సర్వకాసనిబర్హణమ్. 224

తా. సర్జక్షారము, యవక్షారము, పంచమూలములు, పంచలవణములు, కచూర ములు, శొంఠి, కురువేరు వీనిని చూర్ణించి వస్త్రఘాలిత మొనర్చి నెయ్యికలిపి పుచ్చు కొనిన సర్వకాసలు నివర్తించును.

## ఘనాదిగుటికలు

ఘనవిశ్వశివాగుడజాగుటికా త్రిదినం వదనాంబుజమధ్యధృతా,
హరతిశ్వసనంకసనం లలనే లలనేవ హిమం హ్యాదయేవిహితా.

తా. తుంగముస్తలు, శొంఠి, కరక్కాయవాలుపు వీనిని సమాంశములుగ చూర్ణించి అందు బెల్లముకలిపి మాత్రలుచేసి మూడుదినములు నోటిలో నుంచుకొనిన శ్వాసకాసలు స్త్రీని కౌగలించిన జలిపోవునట్లు నివర్తించును.

## హరీతక్యాదిఘుటికలు

హరీతకీ కణా శుంఠీ మరిచం గుడసంయుతైః,
కాసఘ్నో మోదకః ప్రోక్తః పరంచానలదీపనః. 225

తా. కరక్కాయవాలుపు, పిప్పళ్ళు, శొంఠి, మిరియాలు వీనిని సమముగచూర్ణించి అందు బెల్లముకలిపి మాత్రలుచేసి పుచ్చుకొనిన కాసలు నివర్తించుటయేగాక అగ్నిదీప నము కలుగును.

## త్రిజాతాదిగుటికలు

త్రిజాతమర్ధకర్షంచ పిప్పల్యర్ధపలం సితా,
ద్రాక్షా మధుక ఖర్జూరం పలాంశం శ్లక్ష్ణకల్కితం. 226

*మిరియాలు రెండుభాగములు వేయవలెను.

మధునా గుటికా ఘ్నంతి తా హృష్యాః పిత్తశోణితం,
శ్వాసశ్వాసారుచిచ్ఛర్ది మూర్ఛాహిక్కామదభ్రమాన్. ౨౨౮
క్షత క్షయ స్వరభ్రంశ ప్లీహాశోషాఢ్యమారుతాన్,
రక్తనిష్ఠీవహృత్పార్శ్వరుక్పిపాసాజ్వరానపి. ౨౨౯

తా. లవంగపట్ట, ఆకుపత్రి, ఏలకులు ఇవి ప్రత్యేకము ౧ తులము, పిప్పళ్ళు ౨ తులములు, ఖండశర్కర, ద్రాక్ష, అతిమధురము, ఖర్జూరము వీనిని ప్రత్యేకము ౪ తులములవంతునచేర్చి మెత్తగ చూర్ణించి తేనెచేర్చి మాత్రలుజేసి సేవించిన బలము కలుగును. మరిన్ని పిత్తరక్తము, దగ్గు, ఉబ్బసము, అరుచి, వాంతి, మూర్ఛ, ఎక్కిళ్ళు, మదము, భ్రమ, క్షతక్షయ, స్వరభ్రంశము, ప్లీహము, ధాతుక్షయ, ఆఢ్యవాతము, రక్తవాంతి, హృద్రోగము, పార్శ్వశూలాల, దప్పి, జ్వరము ఇవియన్నియు నశించును.

## మరీచ్యాదిగుటికలు

మరిచం కర్షమాత్రం చ పిప్పలీ కర్షసంమితా,
అర్థకర్షో యవక్షారో కర్షయుగ్మంచ దాడిమమ్. ౨౩౦
ఏతచ్చూర్ణీకృతం యుంజ్యాదష్టకర్ష గుడేనహి,
శాణప్రమాణగుటికాః కృత్వా వక్త్రే విధారయేత్. ౨౩౧
అస్యాః ప్రభావాత్సర్వేపి కాసా యాన్త్యేవ సంక్షయం,

తా. మిరియాలు ౧ కర్షము, పిప్పళ్ళు ౧ కర్షము, యవక్షారము అర్థకర్షము, దాడిమపండువోలుపు ౨ కర్షములు వీనిని చూర్ణించి ఈచూర్ణమునందు బెల్లము ౮ కర్షములుచేర్చి శాణప్రమాణము మాత్రలుజేసి నోటిలోనుంచికొనిన సర్వకాసలు నివర్తించును.

## లవంగాదిగుటికలు

తుల్యా లవంగమరిచాక్షఫలత్వచస్స్యు
స్సార్వైస్సమోనిగదితః ఖదిరస్యసారః. ౨౩౨
బబ్బూలవల్కలకషాయవిభావనీయాః
కాసాన్నిహన్తి గుటికాఘుటికాష్టకాన్తే,

తా. లవంగములు, మిరియాలు తాడికాయవోలుపు వీనిని సమముగను వీనికి సమముగ చంద్రచావచేర్చి వీనినన్నిటిని నల్లతుమ్మచెక్కకషాయముచే నూరి మాత్రలుజేసి పుచ్చుకొనిన నొకజాములోపల కాసము నివర్తించును.

## ధనంజయగుటికలు

ధనంజయత్రిజాతకంకణాజటాకటుత్రికం,
రసార్ధ్రకేన భావితం జయేచ్ఛ కాసమాతతమ్. ౨౩౩

తా. మద్దిపట్ట, లవంగపట్ట, ఆకుపత్రి, ఏలకులు, పిప్పలిమూలము, శొంఠి, పిప్పలి, మిరియాలు వీనిని సమభాగములుగ చూర్ణించి అల్లపురసమున మర్దించి గుటికలుజేసి పుచ్చుకొనిన ప్రబలమగు కాస నశించును.

**ఖదిరాదిగుటికలు**

ఖాదిరం పౌష్కరం శృంగీ కట్ఫలం ద్విజయష్టికా,
హరీతకీలవంగంచ వ్యోషంచాతివిషా తథా. ౨౩౪
కారవీయాస మమృతా బృహతీద్వయమష్టకం,
పృథక్కర్షద్వయం గ్రాహ్యం సూక్ష్మచూర్ణంతు కారయేత్.
సర్వైస్సమం ఖాదిరంచ మేళయిత్వా విభావయేత్,
దాడిమత్వగ్రసక్షుద్రా ఖదిరాంభోభిరార్ద్రికైః. ౨౩౬
బబ్బూలత్వగ్దళైః క్వాథై శ్చాటరూషజలేనచ,
సప్తధా భావయేద్వద్ధా గుటికాఖాదిరాభిధా. ౨౩౭
కాసశ్వాసౌ నిహన్త్యాశు దుస్తరౌ చిరజావపి,

తా. చంద్రచావ, పుష్కరమూలము, కర్కాటకశృంగి, కాయఫలము, గంటుభారంగి,కరక్కాయవొలుపు, లవంగములు, శొంఠి, మిరియాలు, పిప్పళ్ళు, అతివస, ఓమము, దూలగొండి, తిప్పతీగ, పెద్దములక, నేలములక, తాడికాయవొలుపు వీనిని ప్రత్యేకము౨తులములువంతునచేర్చి చక్కగ చూర్ణించి యీచూర్ణమునకు సమముగ చంద్రచెక్కచూర్ణమునుచేర్చి దాడింబపండుతోలు, వాకుడువేళ్ళు, చంద్రపట్ట, అల్లము వీనిరసము నల్లతుమ్మపట్ట ఆకులు వీనికషాయము, అడ్డసరపాకురసము వీనిచే ప్రత్యేకము ౭ భావనలు జేసి మాత్రలుజేసి సేవించిన కాసశ్వాసములు చిరకాలముగనుండినవైనను నివర్తించును.

**వ్యోషాదిగుటికలు**

వ్యోషామ్లవేతసౌచవ్యం తాళీసం చిత్రకం తథా. ౨౩౮
జీరకం తింత్రిణీకంచ ప్రత్యేకం కర్షభాగికం,
త్రిసుగంధి త్రిశాణం స్యాద్గుడస్స్యాత్కర్ష వింశతిః. ౨౩౯
సర్వమేకత్ర సంయోజ్య గుటికాకర్షసమ్మితా,
భక్షితా ప్రాతరుత్థాయ సర్వాన్కాసాన్వ్యపోహతి. ౨౪౦
పీనసం శ్వాస మరుచిం స్వరభేదం వ్యపోహతి,

తా. శొంఠి, పిప్పలి, మిరియాలు, ఆమ్లవేతసము, చవ్యము, తాళీసపత్రి, చిత్రమూలము, జీలకఱ్ఱ, చింతబెరడు ఇవిప్రత్యేకము ౧ కర్షము, లవంగపట్ట, ఏలకులు,

లవంగపత్రి ఇవి ప్రత్యేకము ౧ తులములెత్తు, బెల్లము ౨౧ తులములు వీనినన్నియు చేర్చి నూరి కర్షప్రమాణము గుళికలుజేసి ప్రాతఃకాలమునందు పుచ్చుకొనిన సర్వకాసములు, పీనస, ఉబ్బసము, అరుచి, స్వరభేదములం నీని నివారణంజేయును.

పిప్పల్యాదిగుటికలు

సపిప్పలీపుష్కరమూలపథ్యా శుంఠీసటీనుస్తకపూతచూర్ణమ్.
గుడేన యుక్తా గుటికాప్రయోజ్యాశ్వాసేషు కాసేషు వివర్ధితేషు,

తా. పిప్పళ్లు, పుష్కరమూలము, కరక్కాయవొలుపు, శొంఠి, కచ్చూరములు, తుంగముస్తలు వీనిని సమాంశములుగ చూర్ణించి బెల్లముచేర్చి మాత్రలుజేసి పుచ్చుకొనిన వృద్ధినొందిన శ్వాసకాసములు నివర్తించును.

కఫాగ్నివటుకములు

కర్పూర మర్ధకర్షం మృగమదమపి చేవకుసుమకర్షేద్వే. ౨౮౨
మరిచం కణాక్షకలితం హేశ్యాకైకం శుక్తిపరిమాణం,
దాడిమఫలవల్కల పలమఖిలసమం ఖదిరసారముపచూర్ణ్య. ౨౮౩
వటికాముద్గసమానా కృత్వాధృతా శ్లేకఫఘ్నీస్యాత్,

తా. పచ్చకర్పూరము ½ కర్షము, కస్తూరి ½ కర్షము, లవంగములు ౨ కర్షములు, మిరియాలు, పిప్పళ్లు, తాడికాయవొలుపు, ఇవిప్రత్యేకము ½ తులము, దాడింబపండుతోలు ౧ పలము, వీనికి సమము చంద్రచావచేర్చి చూర్ణించి పెసరగింజలంతమాత్రలుజేసి భక్షించిన కాసము మానును.

దగ్గులకు దశమూలాదిఘృతము

దశమూలీ కషాయేణ భార్గి కల్కైర్ఘృతం పచేత్. ౨౮౪
దశతిత్తిరనిర్వ్యూహే స్తత్పరం వాతకాసమత్,

తా. దశమూలకషాయము, భారంగికల్కము, తిత్తిరిపక్షుల మాంసకషాయము వీనియందు నెయ్యిచేర్చి ఘృతపక్వముగకాచి సేవించిన వాతకాసములు నివర్తించును.

కఫకాసకు వ్యోషాదిఘృతము

వ్యోషాజమోదచిత్రక జీరక వద్గ్రంధిచవ్యపక్వఘృతం. ౨౮౫
కఫకాసశ్వాసహరం వాసకరససాధితం సమధు,

తా. శొంఠి, పిప్పలి, మిరియాలు, అజామోదము, చిత్రమూలము, జీలకఱ్ఱ, వస, చవ్యము వీనిని సమభాగములుగచేర్చి కల్కముజేసి అడ్డసరపురసము తేనెచేర్చి నెయ్యిపోసి ఘృతపక్వముగవండి సేవించిన కఫసంబంధమైన కాసశ్వాసములు హరించును.

### పిప్పల్యాదిఘృతము

పిప్పలీ గుడసంసిద్ధం ఛాగక్షీరయుతం ఘృతమ్. ౨౮౬
ఏతదగ్నివివృద్ధ్యర్థం సం క్షంచ క్షయకాసినాం,

తా. పిప్పళ్లు, బెల్లము, మేకపాలు నెయ్యిచేర్చి ఘృతపక్వముగ కాచి సేవించిన క్షయకాస నివర్తించును. అగ్నిని వృద్ధిజేయును.

### నిర్గుండీఘృతము

నిర్గుండీ రసమేకాంశం రసపాదం ఘృతం క్షిపన్. ౨౮౭
పక్త్వా ఘృతావశేషం చ చవ్యం వహ్నిర్విడంగకం,
చాతుర్జాతం కటుః కుష్ఠం సమం చూర్ణం ఘృతే పచేత్. ౨౮౮
అష్టమాంశం ఘృతాచ్చూర్ణం నిర్గుండ్యాఖ్యం ఘృతం పిబేత్,
యవాగూం కృష్ణశాల్యాస్తు తండులైః పరిపాచితామ్. ౨౮౯
నిర్గుండీ ఘృతసంయుక్తాం కాసశ్వాసహరీం పిబేత్,

తా. వావిలిఆకురసము ౧ భాగము, రసమునకునాలుగవవంతు నెయ్యిచేర్చి నెయ్యిమిగులువరకు కాచి అందు చవ్యము, చిత్రమూలము, వాయువిడంగములు, లవంగపట్ట, ఏలకులు, ఆకుపత్రి, నాగకేసరములు, కటుకరోహిణి, చెంగల్వకోష్ఠు వీనిని సమముగ చూర్ణించి యీచూర్ణము నెయ్యికి యెనిమిదవభాగముచేర్చిన నిర్గుండీఘృత మనంబడును. దీనిని నల్లవడ్లతండులములు వేయించి గంజికాచి దానితో సేవించిన కాసశ్వాస నివర్తించును.

### వ్యాఘ్ర్యాదిఘృతము

వ్యాఘ్రీ స్వరసవిపక్వం రాస్నాకైడర్యగోక్షురవ్యోషైః. ౨౯౦
సర్పిస్స్వరోపఘాతం నిహన్తి కాసంచ పంచవిధం,

తా. వాకుడురసమునందు రాస్న, కాయఫలము, పల్లేరు, శొంఠి, పిప్పళ్లు, మిరియాలు, నెయ్యి వీనినిచేర్చి ఘృతపక్వముగ కాచి సేవించిన పంచవిధకాసలు మానును.

### గుడూచ్యాదిఘృతము

సర్పిర్గుడూచీ వృషకంటకారీ క్వాథేన కల్కేనచ సిద్ధమేతత్,
పేయం పురాణజ్వరకాసశూలప్లీహాగ్నిమాంద్యగ్రహణీగదేషు.

తా. తిప్పతీగె, అడ్డసరము, వాకుడు వీనికషాయముచేతను, కల్కముచేతను సిద్ధముజేయబడిన ఘృతమునుసేవించిన పురాణజ్వరము, కాసము, శూల, ప్లీహము, అగ్నిమాంద్యము, గ్రహణి వీనిని నివర్తింపంజేయును.

## త్ర్యూషణాదిఘృతము

త్ర్యూషణం త్రిఫలాద్రాక్షా కాశ్మర్యశ్చాటరూషకం,
ద్వేపాఠే దేవదార్వృద్ధిస్వగుప్తాం చిత్రకం శఠీ. ౨౫౨
బ్రాహ్మీంతామలకీమేదా కాకనాసాశతావరీ,
త్రికంటకం విదారీచ పిష్ట్వా కర్షసమాః ఘృతాత్. ౨౫౩
ప్రస్థం చతుర్గుణం క్షీరం సిద్ధం కాసహరం పిబేత్,
జ్వరగుల్మారుచిప్లీహ శిరోహృత్పార్శ్వశూలనుత్. ౨౫౪
కామిలార్శోనిలాష్ఠీలా క్షతశోషక్షయాపహం,
త్ర్యూషణం నామవిఖ్యాతం ఘృతమేతన్మహోత్తమమ్. ౨౫౫

తా. శొంఠి, పిప్పలి, మిరియాలు, కరక, తాడి, యుసిరికలు, ద్రాక్ష, చల్లగుమ్ముడు పండు, అడ్డసరము, అగసుశొంఠి, విషబొద్ది, దేవదారు, తుంగముస్తలు, దూలగొండి, చిత్రమూలము, కచోరములు, వాకుడు, నేలయుసిరిక, మేద, కాకిదొండ, పిల్లపీచర, పల్లేరు, నేలగుమ్ముడు వీనినన్నిటిని ౧ తులముచొప్పున నూరి ౬౪ తులముల ఆవునేతిలో వేసి నెయ్యికి నాలుగింతలు పాలుజేర్చి ఘృతపక్వముగవండి సేవించిన కాస, జ్వరము, గుల్మము, అరుచి, ప్లీహము, శిరస్సు హృదయము పార్శ్వము వీనియందుశూల, కామిల, అర్శస్సు, వాయువు, అష్ఠీల, క్షతక్షయము, క్షయ వీనిని నశింపజేయును.

## కంటకారీఘృతము

సమూలఫలపత్రాయాః కంటకార్యారసాఢకం,
ఘృతప్రస్థం బలావ్యోషం విడంగం దాడిమం శఠీ. ౨౫౬
సౌవర్చలం యవక్షారం విశ్వామలకపౌష్కరాః,
వృశ్చీవద్బృహతీపథ్యాయవానీ చిత్రకావిషా. ౨౫౭
మృద్వీక చవ్య వర్షాభూదురాలంభామ్లవేతసా,
శృంగీతామలకీ భార్గీ రాస్నా గోక్షురకాః పచేత్. ౨౫౮
కల్కైస్తు సర్వకాసేషు శ్వాసహిధ్మాసు శస్యతే,
కంటకారీ ఘృతం సిద్ధం పంచకాసనిషూదనమ్. ౨౫౯

తా. సమూలముయొక్క వాకుడురసము ౧ ఆఢకము, నెయ్యి ౧ ప్రస్థము, చిట్టాముట్టి, శొంఠి, పిప్పలి, మిరియాలు, వాయువిళంగములు, దాడిమపట్ట, కచూరములు,

సౌవర్చలవణము, యవక్షారము, * శొంఠి, ఉశిరికెవొలుపు, పుష్కరమూలము, ఎఱ్ఱగలిజేరు, ములక, కరక, ఓమము, చిత్రమూలము, అతివస, ద్రాక్ష, చవ్యము, తెల్లగలిజేరు, దూలగొండి, అమ్లవేతసము, కర్కాటకశృంగి, నేలయుసిరిక, భారంగి, రాస్న, పల్లేరు వీనికల్కముతో ఘృతపక్వముగవండి సేవించిన సర్వకాసలు, శ్వాస, ఎక్కిళ్ళు ఇవి నివర్తించును. ఇది పంచకాసలు బోగొట్టుకంటకారీఘృతము.

## కాసధూమములు

దంతీ మూలస్య ధూమాద్వా నిర్గుండీధూమపానతః,
శ్లేష్మా పలాయతే కాస ఇదం ప్రాప్తం తు జంగమాత్. ౨౬౦

తా. దంతివేళ్లచూర్ణమునుగాని, వావిలిఆకుచూర్ణమునుగాని, పొగత్రాగిన శ్లేష్మము కాసము నివర్తించును. ఈక్రియ † ఒకజంగమమునివల్ల లభించినది.

అపామార్గస్య పంచాంగం వేష్టయేన్మ శిలారసైః,
తల్లిప్తవస్త్రే చాలిప్య తాళకం చ మనశ్శిలామ్. ౨౬౧
తత్ తీవ్వాగ్నౌ పిబేద్ధూమం సప్తాహం శ్వాసకాసజిత్,

తా. సమూలమగుఉత్తరేణి రేణుకకషాయముచే నూరి గుడ్డకుపూసి దానిపై తాళకము, మణిశిల యీరెంటినినూరి లేపనముచేసి ఆవస్త్రముచుట్టి పొగత్రాగినశ్వాసకాస లేడుదినములలోపల నివర్తించును.

## అర్కమూలాదిధూమము

అర్కమూలశిలే తుల్యే తదర్ధం చ కటుత్రికమ్. ౨౬౨
చూర్ణితం వహ్నినిక్షిప్తం పిబేద్ధూమం తు యోగవిత్,
భక్షయేదథ తాంబూలం పిబేద్దుగ్ధమథాపి వా. ౨౬౩
కాసః పంచవిధో యాతి శాంతిమాశు న సంశయః,

తా. జిల్లేడువేళ్ళు, మణిశిల వీనినిసమముగచేర్చి శొంఠి, పిప్పలి, మిరియాలు అర్ధభాగముచొప్పునచేర్చి చూర్ణించి పొగత్రాగి పిదప తాంబూలమువేసుకొని పాలుత్రాగిన అయిదు విధములగు కాసలు నశించును.

## మనశ్శిలాదిధూమము

మనశ్శిలాలమరిచ మాంసీ ముస్తేంగుదయుతమ్. ౨౬౪

---

* శొంఠి రెండుభాగములు.

† జంగమముని యనగా జంగమయ్య అని కొందరు అర్థము.

ధూమం తస్యానుపచయం సుఖోష్ణం సగుడం పిబేత్,
ఏషకాసాన్పృథగ్ద్వంద్వ సన్నిపాతసముద్భవాన్. ౨౬౫
శస్త్రైరపి ప్రయోగాణాం సాధయేచ్ప్రసాధితాన్,

తా. మణిశిల, తాళకము, మిరియాలు, జటామాంసి, తుంగముస్తలు, గారవేష్ఫ వీనినిచూర్ణించి బెల్లముకలిపి సుఖోష్ణముగ నెక్కువకాకుండ ధూమపానమొనర్చిన వాత పిత్తశ్లేష్మద్వంద్వసన్నిపాతజకాసలు నివర్తించును.

### జాతీపత్రాదిధూమము

జాతీపత్రశిలాబ్రాహ్మిరోగ్యజయేద్గుగ్గులుం సమమ్.  ౨౬౬
అజామూత్రేణ పిష్టోయం ధూమః శ్వాసహారపరః,

తా. జాజిపత్రి, మణిశిల, అందుగబంక, గుగ్గిలము వీనినిసమముగ మేకపంచి తములో నూరి పొగతాగిన కాస నివర్తించును.

### హరిద్రాధూమము

రాత్రిద్వయశిలాధూమపానాత్కాసశ్శ్రుతిః కుతః. ౨౬౭
జలపానాదపి తథా క్షణేన క్షణదాక్షయే,

తా. పసపు, మానిపసపు, మణిశిల వీనిని సమముగ నూరి పొగతాగిన లేక ఉషః కాలమున ఉదకపానముజేసినను కాసము నివర్తించును.

### కాసకు పథ్యములు

శాలిషష్టికగోధూమమాషముద్గకులుత్థకాః, ౨౬౮
ఛాగ్యాః పయోఘృతం బింబీవార్తాకం బాలమూలకం,
కాస మర్దకజీవన్తీ వాస్తుకం బీజపూరకమ్. ౨౬౯
గోస్తనీ లశునం లాజా వ్యోషముష్ణోదకం మధు,
పథ్యమేతద్యథా దోషముక్తం కాసగదాతురే. ౨౭౦

తా. సన్నవరి, సత్తికములు, గోధుమలు, పెసలు, ఉలవలు, మేకనెయ్యి, పాలు, దొండపండు, వంకాయ, లేతముల్లంగి, కసివిందఆకు, పాలకూర, చక్రవర్తికూర, మాదీఫలము, ద్రాక్ష, ఉల్లి, వరిపేలాలు, శొంఠి, పిప్పలి, మిరియాలు, ఉష్ణోదకము తేనె ఇవి యన్నియుం కాసరోగమునకు పథ్యములని యెరుంగవలయును.

### కాసలకు అపథ్యములు

మైథునం స్నిగ్ధమధురం దివాస్వాపః పయోదధి,
పిష్టాన్నపాయసాదీని కాసీ ధూమంచ వర్జయేత్. ౨౭౧

తా॥ మైథునము, స్నిగ్ధపదార్థములు, మధురపదార్థములు, పగలునిద్రించుట, పాలు, పెరుగు, *పిష్టాన్నము, పాయసాదులు, †ధూమము ఇవియన్నియుం శ్వాసరోగమునకు అపథ్యములని యెరుంగవలయును.

# శ్వాస ప్రకరణమ్

## కర్మ విపాకము

కృతఘ్నో జాయతే మర్త్యః కఫవాన్ శ్వాసకాసవాన్,
ఉష్ణజ్వరీచ నిత్యం హి పిత్తరోగసమన్వితః. ౧
చాంద్రాయణ త్రయం కుర్యా త్పంచాశ ద్విప్రభోజనం,
విష్ణోర్నామజపం కుర్యా త్తథా చైవ ద్విజోత్తమాన్. ౨
పూజయేద్భోజయేద్దద్యా త్తన్మనా నాన్య మానసః,

తా॥ కృతఘ్నుఁడగుమనుజుఁడు కఫము, శ్వాస, కాస, ఉష్ణజ్వరము, పిత్తరోగము ఇవిగలవాఁడుగ జనించును; తన్నివృత్తికై మూఁడుచాంద్రాయణకృచ్ఛ్రములు నేఁబదిబ్రాహ్మణులకుభోజనము, విష్ణునామజపమునుంజేసి పిదప భక్తియుక్తుఁడై దేవబ్రాహ్మణులకు పూజాదులంజేసిన శ్వాసనివృత్తియగును.

## అన్య కర్మ విపాక శాంతి

కురుక్షేత్రాదిదేశేషు కాలేషు గ్రహణాదిషు. ౩
మహాదానాని గృహ్ణీయాన్నిషిద్ధాన్యథవాప్యయం,
అపాత్రభూతో దాతృభ్యో నిషిద్ధేభ్యశ్చ మానవః. ౪
సహాయ శ్వాసకాసైశ్చ కుక్షిస్థ కృమిభి స్తథా,
కండూత్యా చైవ పీడ్యేత తద్రోగస్య ప్రశాంతయే. ౫
మహిషీం యమదైవత్యాం దద్యాద్విత్తానుసారతః,
కామ్యం యద్దీయతే దానం తత్సమగ్రం సుఖావహమ్. ౬
అసమగ్రంతు దోషాయ భవతీహ పరత్రచ,
జపేన్నారాయణస్యాథ నామ్నాం చైవ సహస్రకమ్. ౭

---

* పిష్టాన్న మనగా పిండివంటలు.

† ధూమ మనగా సాధారణమగుపొగ. ఔషధాదులచేత సిద్ధమగుధూమము యోగ్యమే యగునని తెలియవలెను.

హిరణ్యం రక్తవాసాంసి పంచాశద్విప్రభోజనం,
సహస్రకలశస్నానం ప్రకుర్యాద్రోగశాన్తయే. ౮

తా. కురుక్షేత్రాదిపుణ్యదేశములయందు గ్రహణాదిపుణ్యకాలములలో మహాదానము, నిషిద్ధదానము వీనినిగ్రహించినను, తాను అపాత్రుడై పతితులవలన దానముల గ్రహించినను, గజ్జి, శ్వాస, కాస, కుక్షిస్థకృమిరోగము, కండూతి వీనిచే పీడితుడగును. తచ్ఛాన్త్యైకై యమదేవతాకమగు మహిషీదానమును విత్తానుసారముగ జేసి కామ్యదానంబులనగా యథావిధిగ జేసిన సుఖమునుజెందును. అసమగ్రముగ జేసిన ఇహపరలోకములయందు ఫలము జనించదు. మరియు విష్ణుసహస్రనామజపమునుం జేసి, బ్రాహ్మణులకు, హిరణ్యదానము, రక్తవస్త్రదానము, ఏబదిబ్రాహ్మణులకు భోజనము, సహస్రకలశస్నానమును జేసిన శ్వాసరోగము నివర్తించును.

అన్యచ్చ:—

పిశునో నరకస్యాన్తే జాయతే శ్వాసకాసవాన్,
ఘృతం లేన ప్రదాతవ్యం సహస్రపలసంఖ్యయా. ౯

తా. పిశునుడై పూర్వోక్తదానాదులు జేయనివాడు నరకాంతమునందు శ్వాసకాసరోగముగలవాడుగ జన్మించును. తచ్ఛాంత్యైకై సహస్రపలసంఖ్యగల ఘృతదానం బొసంగిన శ్వాస కాస నివర్తియగును.

## శ్వాసభేదములు

మహోర్ధ్వచ్ఛిన్నతమకక్షుద్రభేదైశ్చ పంచధా,
భిద్యతే స మహావ్యాధిశ్శ్వాస ఏకో విశేషతః. ౧౦

తా. శ్వాసరోగము మహాశ్వాస ఊర్ధ్వశ్వాస ఛిన్నశ్వాస తమకశ్వాస క్షుద్రశ్వాస ఇటుల ౫ విధములుగలదిగ నుండును.

## సంప్రాప్తి

యదా స్రోతాంసి సంరుధ్య మారుతః కఫపూర్వకః,
విష్వగ్వ్రజతి సంక్రుద్ధస్తదాశ్వాసం కరోతి చ. ౧౧

తా. వాయువు కఫముతోచేరి ప్రకోపించినదై శ్వాసమార్గములను అడ్డగించి అంతట సంచరించుచు శ్వాసను గలుగం జేయును.

## మహాశ్వాసలక్షణము

ఉద్ధూయమానవాతో యశ్శబ్దవాన్దుఃఖితో నరః,
ఉచ్చైశ్శ్వసితి సంరుధ్య మత్తర్షభ ఇవానిశమ్. ౧౨

ప్రనష్టజ్ఞానవిజ్ఞాన స్తథా విభ్రాన్తలోచనః,
వివృతాక్ష్యాననో బద్ధమూత్రవర్చా విశీర్ణవాక్. ౧౩
దీర్ఘం ప్రశ్వసితం చాస్య దూరాద్విజ్ఞాయతే భృశం,
మహాశ్వాసోపసృష్టస్తు క్షిప్రమేవ విపద్యతే. ౧౪

తా॥ వాతము ప్రకోపించుటచే ఉద్ధృతమువలన శబ్దముతో బంధించబడిన వృషభము వలె ఉచ్ఛ్వాసమును విడుచుట జ్ఞానవిజ్ఞానములు నశించుట స్తబ్ధముగనుండుట, కండ్లు తిరుగబడుట, ముఖనేత్రములు తెరచుట, మలమూత్రములు బంధించుట, వాక్శైథిల్యమును జెందుట ఇట్టిలక్షణములుగలది మహాశ్వాసయనియును నిశ్వాసముగల మనుజుడు దీర్ఘముగ నిట్టూర్పువిడుచుచుండి జీవించడనియును తెలసికొనవలయును.

## ఊర్ధ్వశ్వాసలక్షణము

ఊర్ధ్వం శ్వసితి యో దీర్ఘం న చ ప్రత్యాహరత్యధః,
శ్లేష్మావృతముఖస్రోతాః క్రుద్ధగన్ధవహార్దితః. ౧౫
ఊర్ధ్వదృష్టిర్విపశ్యంశ్చ విభ్రాన్తాక్ష ఇతస్తతః,
ప్రముహ్యన్వేదనార్తశ్చ శుష్కాస్యోఽరతిపీడితః. ౧౬

తా॥ వాతప్రకోపమువలన మిక్కిలి ఊర్ధ్వశ్వాసముగలిగి అది అధోభాగమునకు బోకయుండుట, నోరు నేత్రములు నాసికారంధ్రములు కర్ణరంధ్రములు ఇవి కఫముచే నడ్డగింపబడియుండుట, వాతప్రకోపమువలన పీడ, ఊర్ధ్వ దృష్టిగలుగుట, చంచలదృష్టితో అంతట భ్రమిసిచూచుట, మూర్ఛ వేదనగలుగుట, నోరుఎండుట, దేనియం దాసక్తిలేకయుండుట ఇట్టి లక్షణములుగలది ఊర్ధ్వశ్వాసమని యెరుంగవలయును. (ఇదియు నసాధ్యమే.)

## ఊర్ధ్వశ్వాసాసాధ్యతాకారణము

ఊర్ధ్వశ్వాసే ప్రకుపితే హ్యధశ్శ్వాసో నిరుధ్యతే,
ముహ్యతస్తామ్యతశ్చోర్ధ్వం శ్వాసస్తస్యైవ హన్త్యసూన్. ౧౭

తా॥ ఊర్ధ్వశ్వాసము ప్రకోపించి అధశ్శ్వాసము నడ్డగించి మోహము, బడలిక వీనిని గలుగంజేసి ప్రాణములను నశింపంజేయును.

## ఛిన్నశ్వాసలక్షణము

యస్తు శ్వసితి విచ్ఛిన్నం సర్వప్రాణైర్నిపీడితః,
న వా శ్వసితి దుఃఖార్తో మర్మచ్ఛేదరుజార్దితః. ౧౮

ఆనాహస్వేదమూర్ఛార్తో దహ్యమానేన బస్తినా,
విప్లుతాక్షః పరిక్షీణః శ్వసన్ రక్తైకలోచనః. ౧౯
విచేతాః పరిశుష్కాస్యో వివర్ణః ప్రలపన్నరః,
ఛిన్నశ్వాసేన విచ్ఛిన్నస్సశీఘ్రం విజహాత్యసూన్. ౨౦

తా. విచ్ఛిన్నమగునటుల శ్వాసము వెడలుట, సర్వశరీరపీడ, క్లేశముతో నైనను నిశ్వాసమువిడుచుటకు శక్తిలేకయుండుట, సర్వసంధులయందు పోట్లు, కడుపుబ్బరము, చెమట, మూర్ఛ, బొత్తికడుపుయందుమంట, కన్నులులిరుగుట, బలహీనిచే నిశ్వాసము విడుచుట, కన్నులెఱ్ఱగనుండుట, నోరుఎండుట, చైతన్యము దప్పియుండుట, వైవర్ణ్యము, ప్రలాపము ఇట్టి లక్షణములుగలది ఛిన్న శ్వాసమని యెరుంగవలయును. ఈరోగి శీఘ్రముగ మృతిచెందును.

## తమకశ్వాసలక్షణము

ప్రతిలోమం యదా వాయుః స్రోతాంసి ప్రతిపద్యతే,
గ్రీవాం శిరశ్చ సంగృహ్య శ్లేష్మాణం సముదీర్యచ. ౨౧
కరోతి పీనసం తేన రుద్ధో ఘుర్ఘురకం తథా,
అతీవతీవ్రవేగోత్థ శ్వాసాత్ప్రాణప్రపీడనమ్. ౨౨
ప్రతామ్యతి స వేగేన త్రస్యతే సన్నిరుధ్యతే,
ప్రమోహం కంపమానశ్చ స గచ్ఛతి ముహుర్ముహుః. ౨౩
శ్లేష్మణ్యముచ్యమానేతు భృశం భవతి దుఃఖితః,
తస్యైవ చ విమోక్షాంతే ముహూర్తం లభతే సుఖమ్. ౨౪
తథాఽస్యోద్ధ్వంసతే కంఠః కృచ్ఛ్రాచ్ఛక్నోతి భాషితుం,
న చాపి లభతే నిద్రాం శయానః శ్వాసపీడితః. ౨౫
పార్శ్వే తస్యావగృహ్ణాతి శయానస్య సమీరణః,
ఆసీనో లభతే సౌఖ్యముష్ణం చైవాభినందతి. ౨౬
ఉచ్ఛ్రితాక్షో లలాటేన స్విద్యతా భృశమార్తిమాన్,
విశుష్కాస్యో బహుశ్వాసో ముహుశ్చైవావధమ్యతే. ౨౭
మేఘాంబుశీతప్రాగ్వాతైః శ్లేష్మలైశ్చ వివర్ధతే,
సయాప్యస్తమకశ్వాసస్సాధ్యోవా స్యాన్నవోద్ధితః. ౨౮

తా. వాయువు కంఠము శిరస్సు వీనినాశ్రయించి స్రోతోమార్గములంజెంది కఫ ప్రకోపింపజేసి యాకఫముచే నడ్డగింపబడి పీనస ఘుర్ఘురశబ్దము అతివేగయుక్తమై

ప్రాణపీడాకరమగు శ్వాసనుగలుగంజేసి వాని వేగముచే నిరోధము మోహము వణుకు వీనిని జనిపంజేసి పలుమాఱుదగ్గుట వలన మోహమును బుట్టించుట, కఫము వెడలకయుండిన మిగులపీడ, కఫము వెడలినను ముహూర్తకాలము సుఖము, మరలకంఠమునందు బాధ, మిగులకష్టముగ మాట్లాడుట, నిదురబోవుటను పరుండినను శ్వాసపీడవలన నిదురబట్టక యుండుట, పరుండిన వాతముచే ఇరుపార్శ్వములునీడ్వబడుట, కూర్చుండిన కొంచెము ఆప్యాయమానముగనుండుట, ఉష్ణపదార్థసేవనయం దిష్టపడుట. కన్నులుబ్బుట, నుదుట చెమటబట్టుట, నోరుఎండుట, పలమారు శ్వాసగలుగుట, యేనుగుమీద గూర్చున్నవాని శరీరమువలె శరీరము ఊగులాడుట, మబ్బు వర్షము తూర్పుగాలి కఫకరపదార్థసేవన వీని వలన శ్వాసము వృద్ధిజెందుట ఇట్టిలక్షణములుగలిగిన తమక శ్వాసయని యెరుంగవల యును. (ఇదియాప్యము. క్రొత్తదనములో నొకప్పుడు సాధ్యమగును.)

## * ప్రతమకనిదానలక్షణములు

జ్వరమూర్ఛాపరీతస్య విద్యాత్ప్రతమకం తు తం,
ఉదావర్తరజోఽజీర్ణ క్లిన్నకాయనిరోధజః. ౨౯
తరసా వర్ధతేత్యర్థం శీతైశ్చాశు ప్రశామ్యతి,
మజ్జతస్తమసీవాస్య విద్యాత్ప్రతమకంతుతమ్. ౩౦

తా. జర్వము, మూర్ఛ వీనితోగూడిన ఉదావర్తము, శరీరరంధ్రములందు రజో వ్యాప్తి, విదగ్ధాజీర్ణము, శరీరము ఎల్లప్పుడు తడియుచుండుట, మలమూత్రనిరోధము వీనివలనశీఘ్రముగా వృద్ధినందుచు శీతపదార్థసేవనచే శాంతిని జెందుచు ఇట్టిలక్షణములతో గూడిన పైజెప్పంబడిన తమకమే ప్రతమకమనం బడును. (ఇది మలమూత్రనిరోధము వలన జనించును.)

## క్షుద్రశ్వాసనిదానలక్షణములు

రూక్షాయాసోద్భవః కోష్ఠే క్షుద్రో వాతముదీరయేత్,
క్షుద్రశ్వాసో న సోత్యర్థం దుఃఖవృన్న చ బాధకః. ౩౧
హినస్తి న స గాత్రాణి న చ దుఃఖం యథేతరే,
న చ భోజనపానానాం నిరుణద్ధ్యుచితాం గతిమ్. ౩౨
నేంద్రియాణాం వ్యథాం నాపి కాంచిదాపాదయేద్రుజం,

తా. రూక్షపదార్థసేవ, ఆయాసము వీనిచే క్షుద్రశ్వాస జనించును. ఇది కోష్ఠము నందు స్థిరముగ నిలిచి వాతమును ప్రకోపింపజేయుచుండును. దీనియందు దుఃఖము, అంగ

* ఇదియు తమకశ్వాసలో భేదమే.

బాధ, ప్రాణవియోగము, ఇతరశ్వాసములయందుండునట్టియుపద్రవములు, అన్నపానాదులయొక్కనిరోధము, ఇంద్రియవ్యథ ఇవి కలిగియుండవు. ఇది సుసాధ్యమగును.

### అసాధ్యలక్షణము

సాధ్యా ఉక్తో బలినస్సర్వే శ్వాసా అవ్యక్తలక్షణాః. 33
క్షుద్రస్సాధ్యతమస్తేషాం తమకః కృచ్ఛ్ర ఉచ్యతే,
త్రయః శ్వాసా న సిధ్యన్తి తమకో దుర్బలస్యచ. 34
కామం ప్రాణహరా రోగా బహవో న తు తే తథా,
యథా శ్వాసశ్చ హిక్కా చ హరతః ప్రాణమాశువ. 35

తా. క్షుద్రశ్వాసయును, బలిష్ఠునికి జనించి, అవ్యక్తలక్షణములుగనుండిన అన్ని శ్వాసలును సాధ్యములనియు, తమకశ్వాసము కష్టసాధ్యమనియు, దుర్బలునికి జనించిన తమకశ్వాసము, మహాదాది మూడుశ్వాసములును, అసాధ్యములనియు నెరుంగవలయును. ప్రాణములను హరించునట్టిరోగములు అనేకములుండినను, అవి శ్వాస, ఎక్కిళ్లవ్యాధి ఇవి తక్షణమునందే ప్రాణములను హరించునట్లు హరింపజాలవు.

### దశమూలకషాయము

దశమూలస్య వా క్వాథః పౌష్కరేణావచూర్ణితః,
శ్వాసకాసప్రశమనః పార్శ్వశూలవినాశనః. 36

తా. దశమూలములను కషాయముబెట్టి అందు పుష్కరమూల చూర్ణముచేర్చి పుచ్చుకొనిన శ్వాస, కాస, పార్శ్వశూల ఇవి హరించును.

### శుంఠ్యాదికషాయము

అయి ప్రాణప్రియే జాతీ ఫలలోహితలోచనే,
శుంఠీ భార్గీకృతః క్వాథశ్శ్వాసత్రాసాయపాయయేత్. 37

తా. ఓప్రాణప్రియా! జాజికాయలవంటి యెఱ్ఱని నేత్రములదానా! శొంఠి, భారంగి వీనిని కషాయముబెట్టి పుచ్చుకొనిన శ్వాస హరించును.

### ద్రాక్షాదికషాయము

ద్రాక్షామృతానాగరపక్వతోయం కృష్ణావిమిశ్రం బహురోగనిఘ్నం,
శ్వాసంచ శూలంకసనంచ మాంద్యం జీర్ణజ్వరం చైవ జయేత్సతృష్ణం.

తా. ద్రాక్ష, తిప్పతీగ, శొంఠి వీనిని కషాయముబెట్టి అందు పిప్పలిచూర్ణమును జేర్చి పుచ్చుకొనిన శ్వాస, కాస, శూల, అగ్నిమాంద్యము, జీర్ణజ్వరము, దప్పి వీనిని నివారింపం

### కుళుత్థాదికషాయము

కుళుత్థనాగరవాఘ్రీవాసాభిక్వథితం జలం,
పీతం పౌష్కరసం యుక్తం శ్వాసకాసనివారణమ్. ౩౯

తా. నల్లఉలవలు, శొంఠి, నేలకవేళ్లు, అడ్డసరము వీనిని కషాయము బెట్టి పుష్కర మూలచూర్ణము చేర్చి పుచ్చుకొనిన శ్వాసకాసలు నివర్తించును.

### దేవదార్వ్యాదికషాయము

దేవదారు వచావ్యాఘ్రీ శుంఠీకట్ఫలపౌష్కరైః,
కృతః క్వాథో జయత్యాశు శ్వాసకాసానశేషతః. ౪౦

తా. దేవదారు, వస, వాకుడు, శొంఠి, కాయఫలము, పుష్కరమూలము వీనిని సమముగ కషాయము బెట్టి పుచ్చుకొనిన శ్వాసకాసలు హరించును.

### సింహ్యాదికషాయము

సింహీ నిశా సింహముఖీ గుడూచీ విశ్వోపకుల్యా భృగుజాఘనానాం,
కృష్ణామరీచైర్మిళితః కషాయః శ్వాసాపహో వీదావప యోాద పీడః. ౪౧

తా. వాకుడు, పసపు, అడ్డసరము. తిప్పతీగ, శొంఠి, పిప్పలి భారంగి, తుంగ ముస్తలు వీనిని సమముగ కషాయముబెట్టి అందు పిప్పలిచూర్ణము, మిరియాలచూర్ణము చేర్చి కలిపిపుచ్చుకొనిన శ్వాసహరించును.

### వాసాదికషాయము

వాసాహరిద్రామగధాగుడూచీభార్గీఘనానాగరరింగిణీనాం,
క్వాథేన మారీచకణాన్వితేన శ్వాసశ్శమం యాతి న కస్యపుంసః.

తా. అడ్డసరము, పసుపు, పిప్పలి, తిప్పతీగ, భారంగి, తుంగముస్తలు, శొంఠి, ముద్ద పర్ణి వీనిని సమముగ కషాయముకాచి అందు మిరియాలచూర్ణము పిప్పలిచూర్ణముచేర్చి పుచ్చుకొనిన శ్వాస నివర్తించును.

### మరీచ్యాదికషాయము

మరిచభృంగమహౌషధికుండలీకసనహౌవృషవృశ్చిరభార్గిభిః,
క్వథితమంబుకణా రజసాన్వితం శ్వసనహృత్క్షయకాసవినాశనమ్.

తా. మిరియాలు, గుంటగలగర, శొంఠి, నల్లఉప్పి, కసివింద, అడ్డసరము, గలిజేరు వేరు, గంటుభారంగి వీనిని సమముగ కషాయముబెట్టి అందు పిప్పలిచూర్ణముచేర్చి పుచ్చు కొనిన శ్వాస, క్షయ, కాస ఇవి హరించును.

### సూర్యావర్తరసము

సూతార్ధం బలిమేకయామమఖిలైః కృత్వా ద్వయం మర్దితమ్,
ద్వాభ్యామేవ సమంతు శుల్బభసితం క్షిప్త్వా ఘటీయంత్రకే. ౪౪
పక్త్వైకాహమథాహరేత్ స్నిగదితో వల్లోన్మితశ్శ్వాస,
జిత్సూర్యావర్తరసోథ గంధమరిచైస్సాజ్యైః కఫశ్వాసజిత్. ౪౫

తా. పాదరసము ౧ భాగము, గంధకము అర్ధభాగము వీనిని ఒకయామము మర్దించి వీనికిసమము తామ్రభస్మముచేర్చి ఘుటికజేసి * ఘటీయంత్రమునందునిచి ఒక దినమువండి స్వాంగశీతలమునదీసి శుద్ధగంధకము మిరియాలు వీనిచూర్ణముజేర్చి నెయ్యి గలిసి పుచ్చుకొనిన కఫశ్వాసలు మానును.

### అమృతార్ణవరసము

పారదం గంధకం శుద్ధం మృతం లోహం చ టంకణం,
రాస్నావిడంగం త్రిఫలా దేవదారు కటుత్రయమ్, ౪౬
అమృతాపద్మకం క్షౌద్రం విషం తుల్యం సుచూర్ణితం,
త్రిగుంజం శ్వాసకాసార్తస్సేవయేదమృతార్ణవమ్. ౪౭

తా. శుద్ధిజేసినపాదరసము, గంధకము, లోహభస్మము, పేల్చినవెలిగారము, రాస్న, వాయువిడంగములు, కరక, తాడి, ఉశిరికలు, దేవదారు, శొంఠి, పిప్పలి, మిరియాలు, తిప్పతీగ, పద్మకము, నాభి వీనినన్నియు సమముగ చూర్ణించి మూడు గుంజములయెత్తు తేనెతో సేవించిన కాసనివర్తించును. ఇది అమృతార్ణవరస మనబడును.

### శ్వాసహేమాద్రిరసము

ఆచ్ఛాదితాం శిలాం తామ్రే ద్విగుణం రసగంధయోః,
పిష్ట్వా వాలుకాయంత్రకే పక్త్వాదినార్ధం తత్పునః పచేత్. ౪౮
శ్వాసహేమాద్రినామాయం మహాశ్వాసవినాశనః,
వర్ణవృద్ధికరో హ్యేష సౌవర్ణ్యశ్చ న సంశయః. ౪౯

తా. తామ్రపాత్రయందు మణిశిలను రెట్టింపు రసగంధకములపిష్టిని కప్పివాలు కాయంత్రమున అరదినము వండి స్వాంగశీతలమునదీసి సేవించిన శ్వాస నివర్తించుటయే గాక శరీరకాంతి వర్ణవృద్ధి వీనిని గలుగంజేయును. ఇది శ్వాసహేమాద్రిరసము.

### ఉదయభాస్కరరసము

ధాన్యాభ్రం సూతకం గంధం శ్వేతాపామార్గజద్రవైః,

---

* ఘటీయంత్ర మనగా కొలిమి.

తులాంశం మర్దయేచ్ఛాయః పాత్రే పాతనకే పచేత్. ౫౦
ఊర్ధ్వలగ్నస్తతో గ్రాహ్యో గోరసో హ్యుదయభాస్కరః,
శ్వాసం పంచవిధం హన్తి గుంజాద్వితయమానతః. ౫౧
ఏకనిష్కం లేహయేచ్చ క్షౌద్రేణ కటురోహిణీం,

తా. ధాన్యాభ్రకము, రసము, గంధకము ఇవి సమాంశములుగ తెల్లఉత్తరేణివేళ్ల రసముచే మర్దించి ఊర్ధ్వపాతనాయంత్రమున నొకదినమువండిన పైకుండయందులగ్నమైన రసమునుదీసి రెండుగురిగింజలయెత్తు తేనె కటుకరోహిణి యీ అనుపానముచే సేవించిన పంచవిధశ్వాసలు నివర్తించును. ఇది యుదయభాస్కరరసము.

### శ్వాసకాలేశ్వరరసము

మృతం వంగం మృతం లోహం మృతార్కం మృతమభ్రకమ్.
శుద్ధసూతం తథా గంధం మాక్షికం హింగుళం విషం,
జాతీఫలం లవంగంచ త్వగేలానాగకేసరమ్. ౫౩
ఉన్మత్తకస్య బీజాని జైపాలం రాత్రిదుర్లభే,
ఏతాని సమభాగాని మరిచం తు త్రిభాగికమ్. ౫౪
సర్వం తద్వా క్షిపేత్ఖల్వే లోహదండేన మర్దయేత్,
తావచ్చూర్ణీకృతం ధీమాన్ యావత్సూతో న దృశ్యతే. ౫౫
శక్రాహ్వాయస్య స్వరసైర్భావయేదేకవింశతిం,
ద్విగుంజా ఉత్తమా మాత్రా ఆర్ద్రకస్వరసైర్యుతాః. ౫౬
తదర్ధం బాలవృద్ధేషు పథ్యం దేయం యదుచ్యతే,
పంచశ్వాసాన్ క్షయం కాసం రాజయక్ష్మగదం హరేత్. ౫౭
శ్వాసకాలేశ్వరో నామ దేవానామపి దుర్లభః,

తా. వంగభస్మము, లోహభస్మము, అభ్రకభస్మము శుద్ధిచేసినరసము, శుద్ధిచేసిన గంధకము, సువర్ణమాక్షికభస్మము, ఇంగిలీకము, వసనాభి, జాజికాయ, లవంగములు, లవంగపట్ట, ఏలకులు, నాగకేసరములు, ఉమ్మెత్తవిత్తులు, నేపాళములు, పసపు, దూలగొండివేళ్లు ఇవిసమభాగములు; మిరియాలు 3 భాగములుచేర్చి ఖల్వముసందునిచి లోహదండముచే రసము కనుపడక కలిసిపోవువరకు మర్దించి కొడిశపాలరసముచే ౨౧ భావనలుజేసి దానిని రెండుగురిగింజలంత అల్లపురసముతో సేవించవలయును. బాలురు వృద్ధులు ఒకగురిగింజంతప్రమాణము పుచ్చుకొనిన పంచశ్వాసలు ధాతుక్షయ కాస రాజయక్ష్మ ఇవి నివర్తించును. ఇది దేవతలకైనను దుర్లభమైన శ్వాసకాలేశ్వరరసము.

### శ్వాసకుఠారరసము

రసో గంధో విషం చాపి టంకణంచ మనశ్శిలా. ౫౭
ఏతాని కర్షమాత్రాణి మరిచం చాష్టకర్షకం,
కటుత్రయం కర్షయుగ్మం పృథగత్ర వినిక్షిపేత్. ౫౮
రసశ్శ్వాసకుఠారోయం సర్వశ్వాసనివారణః,

తా. పాదరసము, గంధకము, వత్సనాభి, వెలిగారము, మణిశిల వీనిని ప్రత్యేకము కర్ష ప్రమాణముగ్రహించి మిరియాలు ౮ కర్షములు, శొంఠి పిప్పలి *మిరియాలు ఇవి ప్రత్యేకము ౨ కర్షములు వీనినన్నిటిని శేషముగ చూర్ణించిన శ్వాసకుఠారరస మనం బడును. దానిని సేవించిన శ్వాసకాసలు నివర్తించును.

అన్యచ్చః—

రసం గంధం విషం చైవ టంకణంచ మనశ్శిలా. ౬౦
ఏతాని టంకమాత్రాణి మరిచం చాష్టటంకకం,
ఏకై 'మరిచం దత్వా ఖల్వే సూక్ష్మం విమర్దయేత్. ౬౧
త్రికటుం టంకషట్కం చ దత్వా పశ్చాద్విచూర్ణయేత్,
సర్వమేకత్ర సంయోజ్య కాచకూప్యాం వినిక్షిపేత్. ౬౨
శ్వాసే కాసేచ మందాగ్నౌ వాతశ్లేష్మామయేషు చ,
గుంజామాత్రం ప్రదాతవ్యం పర్ణఖండేన ధీమతా. ౬౩
సన్నిపాతేచ మూర్ఛాయామపస్మారే తథా పునః,
అతిమోహత్వమాపన్నే నస్యం దద్యాద్విచక్షణః. ౬౪
రసశ్శ్వాసకుఠారోయం సర్వశ్వాసగదప్రణుత్,

తా. రసము, గంధకము, వత్సనాభి, వెలిగారము, మణిశిల ఇవి ప్రత్యేకము ౧ తులము, మిరియాలు ౮ తులములు, శొంఠి, పిప్పలి, మిరియాలు ఇవి ప్రత్యేకము ౨ తులములు వీనిని ఖల్వమునందునిచి చూర్ణించి వస్త్రఘాలితమొనర్చి కాచకుప్పియందునిచి సాయంప్రాతఃకాలములయందు గుంజామాత్రము తమలపాకులతో సేవించిన శ్వాస, కాస, అగ్నిమాంద్యము, వాతశ్లేష్మరోగము, సన్నిపాతము, మూర్ఛ, అపస్మారము, అతిమోహము ఇవి నశించును. తెలివితప్పియున్నప్పుడు దీనితో నస్యముగూడ చేయవచ్చును.

---

* మిరియాలు ౧౦ భాగములు వేయవలసియుండును.

శ్వాసకుఠారలేహ్యము

ద్రోణప్రమాణం బృహతీఫలసారం ప్రపీడయేత్. ౧౬
భృంగీకురుంటకావాసా క్షుద్రాశర్కరస్నుహీత్రయం,
ప్రస్థం ప్రస్థం ప్రదాతవ్యం ప్రతిపాకమిదం పునః. ౧౭
భృంగీకటుత్రయం చవ్యం గ్రంధికం చిత్రకం వరా,
చాతుర్జాతంచ తాళీసం లవంగం సైంధవం వచా. ౧౮
దీప్యజీరకభార్ఙ్యశ్చ ప్రత్యేకం తు పలత్రయం,
గుడస్య తులయా యుక్తం లేహపాకేన కారయేత్. ౧౯
శీతే తస్మిన్సమాలోడ్య ప్రస్థం పుష్పరసస్య చ,
నామ్నా శ్వాసారిలేహ్యంచ కాసశ్వాసక్షయాపహమ్. ౧౯
ఛర్దిం హిక్కామయం హన్యాత్పాండూదరభగంధరమ్,
పీనసానాహశమనం విశేషేణ జ్వరం హరేత్. ౨౦

తా. ములకపండ్లరసము ద్రోణము, గుంటగలగర, గోరింట, అడ్డసరము, వాకుడు, ములుముస్తలు, బ్రహ్మజముడు, ఆకుజముడు, నాగజముడు వీనిరసము ప్రత్యేకము ప్రస్థము వీనిని కుండయందువైచి ౧౦౦ పలముల బెల్లము కలిపి లేహ్యపాకముగవండి అందు కర్కాటకశృంగి, త్రికటుకములు, చవ్యము, మోడి, చిత్రమూలము, త్రిఫలములు, ఏలకులు, లవంగపుచెక్క, ఆకుపత్రి, నాగకేసరములు, తాళిసపత్రి, లవంగములు, సైంధవలవణము, వస, ఓమము, జీలకర్ర, గంటుభారంగి వీనిని ప్రత్యేకము ౩ పలములు గ్రహించి చూర్ణించి అందు వైచి తేనెప్రస్థముచేర్చి కలియబెట్టి దించిన లేహ్యము సిద్ధంబగును. దీనిని సేవించిన శ్వాస, కాస, క్షయ, వాంతి, ఎక్కిళ్ళు, పాండు, ఉదరము, భగందరము, పీనస, ఆనాహము, జ్వరము వీనిని నశింపజేయును.

పంచపత్రసారలేహ్యము

వాసా భృంగీచ నిర్గుండీ కురంటాకంటకారికాః,
ఏతేషాం పత్రమాదాయ స్వరసం చ ప్రపీడయేత్. ౨౧
పిప్పలీమధుసంయుక్తం తీవ్రశ్వాసం వ్యపోహతి,

తా. అడ్డసరము, గుంటగలగర, వావిలి, గోరింట, వాకుడు వీని ఆకులరసమును ప్రత్యేకముగదీసి అందు పిప్పలిచూర్ణము, తేనెచేర్చి సేవించిన తీవ్రశ్వాస నివర్తించును.

కళింగాదిలేహ్యము

కళింగఫలసారం చ ప్రస్థం దశపలం గుడమ్. ౨౨

పాచయేదథసంచూర్ణ్య త్రికటు త్రిఫలానిచ,
పృథక్కర్షం మధుద్వేచ పలే లేహ్యం భవేత్తతః. 23
ప్రాతరుత్థాయ నిష్కం తు సేవయేచ్ఛ్వాసకాసవాన్,
పాండుగుల్మోదరాష్ఠీలవాతాధ్మానాదిశూలకాన్. 24
జీర్ణజ్వరం చ శోఫంచ కామిలాంచ వినిర్జయేత్,

తా. కొడిశపాలకషాయము ఒక ప్రస్థమునందు పదిపలముల బెల్లముచేర్చి లేహ్యపాకముగవండి అందు శొంఠి, పిప్పలి, మిరియాలు, కరక, తాడి, ఉశిరికెలు వీనిని ప్రత్యేకము కర్షప్రమాణము చూర్ణించివైచి రెండుకర్షములు తేనెచేర్చి కలియబెట్టిన లేహ్యము సిద్ధంబగును. దానిని ప్రాతఃకాలమునందు నిష్కప్రమాణముసేవించిన శ్వాస, కాస, పాండువు, గుల్మము, ఉదరము, అష్ఠీలవాతము, ఆధ్మానము, శూల, జీర్ణజ్వరము, వాపు, కామిల ఇవి నశించును.

## లఘువ్యాఘ్రీలేహ్యము

క్షుద్రామూలతులాశతంచ విజయాః తుల్యాంబుకుంభేపచేత్. 25
తత్క్వాథే విజయాగుడస్యచ తులాయష్టీచతుర్జాతకం,
వ్యోషం త్రీణి పలాని షణ్మధుపలాన్యావాప్య సిద్ధం జయేత్.
లేహ్యం శ్వాసమురోవిబంధమరుచిం కాసం శిరోహృద్గదం,

తా. వాకుడువేళ్ళు నూరుపలములు, నూరుకరక్కాయలు, 1000 పలముల ఉదకమునందువైచి కషాయముకాచి నాలవభాగము మిగులునటుల దించుకొని దానిని వడియగట్టి ఆకరక్కాయలవిత్తులుతీసి కషాయమునందువైచి నూరుపలములు బెల్లముకలిపి లేహపాకముగవండి అందు యష్టిమధుకము, లవంగపట్ట, ఆకుపత్రి, ఏలకులు, నాగకేసరములు, శొంఠి, పిప్పలి, మిరియాలు వీనిని ప్రత్యేకము మూడుపలములవంతున చూర్ణించి వైచి తేనె ఆరుపలములుచేర్చి కలియబెట్టిన సిద్ధమగును. దానిని సేవించిన శ్వాస, రొమ్ము ఈడ్పు, అరుచి, కాస, శిరోరోగము, హృదయరోగము ఇవి నశించును.

## * క్షుద్రాదిలేహ్యము

వ్యాఘ్రీశతంస్యాదభయాశతంచ ద్రోణేజలస్య ప్రపచేత్కషాయమ్
తులాప్రమాణేన గుడేనయుక్తం పక్త్వాభయాభిస్సహితాభిరత్ర,
శీతే క్షిపేత్షణ్మధునః పలాని పలానిచ త్రీణి కటుత్రయస్య. 26

* ఇది కాసప్రకరణములోగూడ చెప్పబడెను.

త్వక్పత్రశైలాకరికే సరాణాం చూర్ణాత్పలంచేతి విదేహదృష్టః,
క్షుద్రావలేహః కఫజాన్వికారాన్సశ్వాసశోషానపి పంచకాసాన్. ౨౯
హిక్కాముదరోగమపస్మృతించ హత్వా వివృద్ధింకురుతేనలస్య,

తా॥ వాకుడు ౧౦౦ పలములు, కరక్కాయలు ౧౦౦ వీనిని ద్రోణప్రమాణోదకమునందువైచి నాలవపాలు మిగులునటుల కషాయముకాచి వడియగట్టి అందు ౧౦౦ పలముల బెల్లముచేర్చి అందుండుకరక్కాయలలోని విత్తులనుదీసి మరల కషాయమునందు వైచి లేహ్యపాకముగవండి చల్లారినపిదప ౮ పలముల తేనెవైచి కటుత్రయము మూడు పలములు, లవంగపట్ట, ఆకుపత్రి, ఏలకులు, నాగకేసరములు ఇవి ప్రత్యేకము అరపలము చూర్ణించి వైచి కలిపిన సిద్ధమగును. దానిని సేవించిన కఫవికారములు, శ్వాస, శోష, పంచకాసలు, ఎక్కిళ్ళు, హృదయరోగము, అపస్మారము ఇవి నశించుటయేగాక అగ్నిదీప్తిసగా గలుగును. ఇది విదేహదృష్టమైనక్షుద్రాదిలేహము.

## కంటకార్యాదిలేహ్యము

కంటకారీతులాం నీరద్రోణే పక్త్వా కషాయకమ్. ౩౦
పాదశేషం గృహీత్వాచ తస్మింశ్చూర్ణాని దాపయేత్,
పృథక్పలాని చైతాని గుడూచీ చవ్యచిత్రకాః. ౩౧
ముస్తం కర్కటశృంగీచ త్ర్యూషణం ధన్వయాసకః,
భార్గీ రాస్నా శఠీచైవ శర్కరాపలవింశతిః. ౩౨
ప్రత్యేకంచ పలాన్యష్టౌ ప్రదద్యాద్ఘృతతైలయోః,
పక్త్వా లేహత్వమానీయ శీతే మధుపలాష్టకమ్. ౩౩
చతుఃపలం తుగాక్షీర్యాః పిప్పలీనాం చతుఃపలం,
క్షిప్త్వా నిదధ్యాత్సుదృఢే మృణ్మయే భాజనే శుభే. ౩౪
లేహోయం హన్తి హిక్కార్తిం శ్వాసకాసానశేషతః,

తా॥ వాకుడు ౧౦౦ పలములు ద్రోణప్రమాణోదకమునందువైచి నాలవపాలు మిగులునటుల కషాయముకాచి అందు తిప్పతీగ, చవ్యము, చిత్రమూలము,తుంగముస్తలు, కర్కాటకశృంగి శొంఠి, పిప్పలి, మిరియాలు, దూలగొండి, భారంగి, రాస్న, కచ్చూరములు వీనిని ప్రత్యేకము ౧ పలమువంతున చూర్ణించివైచి శర్కర ౨౦ పలములు, నెయ్యి, నూనె ఇవి ప్రత్యేకము ౮ పలములుచేర్చి, లేహ్యపాకముగవండి చల్లారినపిదప తేనె ౮ పలములు, తవక్షీరి ౪ పలములు, పిప్పలిచూర్ణము ౪ పలములు వీనినన్నియుంచేర్చి కలిపి

జేతితో మాగిన పండయందునిచి (ధాన్యపుటమునిడి) పిదప సేవించిన ఎక్కిళ్ళు, శ్వాస, కాస ఇవి నివర్తించును.

## వాసావలేహ్యము

వాసాతులామష్టగుణేచ నీరే విపాచ్యతాం పాదజలేన సాకమ్. ౮౫
తుల్యాఢకంతద్విపచేచ్ఛివానాం ఖండఃప్రయోజ్యస్సకలస్య తుల్యాం,
తతస్సముత్తార్యపలాని చాష్టౌ క్షౌద్రస్యచ ద్వేకిలవంశజాయాః. ౮౬
తీవే త్తథామాగధికాపలార్ధం పలంచతుర్జాతభవం ప్రయోజ్యం,
యోజ్యంపలార్ధంశ్వసనే చ కాసే క్షయే స్రపిత్తే కఫపీనసేచ. ౮౭
హృద్రోగకార్శ్యేక్షకిలవిద్రధౌచ హ్యుర్వరఃక్షతే శోణితవాన్తియుక్తే

తా. అడ్డసరము ౧౦౦ పలములు ౮౦౦ పలములనీళ్లయందునిచి నాలవపాలు మిగులునటులకాచి అందు కరక్కాయచూర్ణము ఒక ఆఢకమువైచి సర్వసమము ఖండశర్కరచేర్చి లేహ్యపక్వముగవండి చల్లారినపిదప తవక్షీరి ౨ పలములు, పిప్పలి ౪ పలము, చాతుర్జాతము ౧ పలము వీనినిచూర్ణించివైచి తేనె ౮ పలములుచేర్చి కలిపి ధాన్యపుటమిడి పిదప సేవించిన శ్వాస, కాస, క్షయ, రక్తపిత్తము, కఫము, పీనస, హృద్రోగము, కృశత్వము, విద్రధి, ఉరఃక్షతము, రక్తవాంతి వీనిని శమింపజేయును.

## ద్రాక్షాదిలేహ్యము

ద్రాక్షాం హరీతకీం ముస్తాం కర్కటశృంగ్యాం దురాలభామ్. ౮౮
సర్పిర్మధుభ్యాం విలిహన్ శ్వాసాన్ జయతి దారుణాన్,

తా. ద్రాక్ష, కరక్కాయ, తుంగముస్తలు, కర్కాటకశృంగి, దూలగొండి వీనిని చూర్ణించి నెయ్యి తేనెచేర్చి సేవించిన దారుణమగుశ్వాసలు మానును.

## హరిద్రాద్యవలేహ్యము

హరిద్రాం మరిచం ద్రాక్షాం కణాం రాస్నాం శఠీం గుడమ్. ౮౯
కటుతైలం లిహన్ జహ్యాచ్ఛ్వాసాన్ ప్రాణహరానపి,

తా. పసపు, మిరియాలు, ద్రాక్ష, పిప్పలి, రాస్న, శొంఠి వీనిని చూర్ణించి అందు బెల్లము, *కటుతైలము వీనిని కలిపిసేవించిన ప్రాణహారములగు శ్వాసలు మానును.

## భార్గ్యాదిలేహ్యము

ప్రలిహేన్మధుసర్పిర్భ్యాం భార్గీం మధుకసంయుతామ్. ౯౦
పథ్యాం తిక్తాకణావ్యోషయుక్తాం వా శ్వాసనాశినీం,

---

* ఆవనూనె.

తా. భారంగి, యష్టిమధుకము వీనినిగాని కరక్కాయ, కటుకరోహిణి, పిప్పళ్లు, శొంఠి, పిప్పలి, మిరియాలు వీనినిగాని సమముగ చూర్ణించి తేనె, నెయ్యి కలిపి సేవించిన శ్వాస మానును.

### గుడాద్యవలేహ్యము

గుడదాడిమమృద్వీకా పిప్పలీ విశ్వభేషజైః ౯౧
మాతులుంగరసక్షౌద్రలీఢం శ్వాసనిబర్హణం,

తా. బెల్లము, దాడింబబెరడు, ద్రాక్ష, పిప్పలి, శొంఠి వీనిని సమముగ మర్దించి మాదీఫలరసము, తేనె చేర్చి కలిపిపుచ్చుకొనిన శ్వాస నివర్తించును.

### శిలాద్యలేహ్యము

శిలా వ్యోషా భయాహింగు మాణిమంథవిడంగకైః,
లేహస్సాజ్యమధుః కాస హిక్కాశ్వాసేషు శస్యతే. ౯౨

తా. మణిశిల, శొంఠి, పిప్పలి, మిరియాలు, ఇంగువ, సైంధవలవణము, వాయువిడంగములు వీనిని సమముగ చూర్ణించి తేనె నెయ్యి చేర్చి పుచ్చుకొనిన కాస, ఎక్కిళ్లు, శ్వాస ఇవి మానును.

### విభీతకలేహ్యము

ప్రస్థం విభీతకానామస్థి వినా సాధయేదజామూత్రే,
లేహోయమేవ లీఢో మధుసహితశ్శ్వాసకాసఘ్నః. ౯౩

తా. విత్తులుతీసినతానికాయలు ఒకప్రస్థము అజామూత్రమునందువండి యెండించి చూర్ణముజేసి తేనెతో కలిపి పుచ్చుకొనిన శ్వాస, కాస మానును.

### శృంగ్యాదిచూర్ణము

శృంగీకటుత్రయఫలత్రయకంటకారిభార్గీచ పుష్కరజటాలవణానిపంచ,
చూర్ణంపిబేదశిశిరేణజలేనహిక్కాశ్వాసోర్ధ్వవాతకసనారుచిషుప్రశస్తమ్.

తా. కర్కాటకశృంగి, శొంఠి, పిప్పలి, మిరియాలు, కరక, తాడి, ఉసిరికెలు, వాకుడు, గంటుభారంగి, పుష్కరమూలము, జటామాంసి, సైంధవలవణము, సౌవర్చలవణము, బిడాలవణము, కాచలవణము, సముద్రలవణము వీనిని సమముగ చూర్ణించి ఉష్ణోదకముతో పుచ్చుకొనిన ఎక్కిళ్లు, శ్వాస, ఊర్ధ్వవాతము, కాస, అరుచి ఇవి నశించును.

### శుంఠ్యాదిచూర్ణము

శుంఠీం కణాం మరిచ నాగదళే త్వగేలే
చూర్ణీకృతం క్రమవివర్ధితమూర్ధ్వమంత్యాత్,

ఖాదేదిదం సమసితం గుదజాగ్ని మాంద్య
కాసారుచిశ్వాసగలామయ హృద్గదేషు. ౯౫

తా. శొంఠి ౭ భాగములు, పిప్పళ్లు ౫ భాగములు, మిరియాలు ४ భాగములు, నాగకేసరములు 3 భాగములు, లవంగపట్ట ౨ భాగములు, ఏలకులు ౧ భాగము వీనిని క్రమముగచూర్ణించి యీచూర్ణమునకు సమము చక్కెరచేర్చి పుచ్చుకొనిన మూలవ్యాధి, అగ్నిమాంద్యము, కాస, అరుచి, శ్వాస, కంఠరోగము, హృదయరోగము ఇవి నివర్తించును.

## మర్కటీచూర్ణము

మార్కటీనాంతు బీజానాం చూర్ణం మాక్షికసర్పిషా,
ప్రలిహ్యాత్ప్రాతరుత్థాయ శ్వాసార్తః స్వాస్థ్యమాప్నుయాత్.

తా. దూలగొండివిత్తులచూర్ణమును తేనె, నెయ్యి వీనితో చేర్చి పుచ్చుకొనిన శ్వాస మానును.

## శఠ్యాదిచూర్ణము

శఠీ భార్గీ వచా వ్యోష పథ్యారుచక కట్ఫలం,
తేజోహ్వా పౌష్కరం శృంగీ సక్షౌద్రం శ్వాసకాసహృత్. ౯౭

తా. కచూరములు, భారంగి, వస, శొంఠి, పిప్పలి, మిరియాలు, కరక్కాయ, సౌవర్చలవణము, కాయఫలము, * తేజోహ్వ, పుష్కరమూలము, కర్కాటకశృంగి వీనిని సమాంశములుగ చూర్ణించి తేనె కలిపిపుచ్చుకొనిన శ్వాసకాస మానును.

## భార్గ్యాదిచూర్ణము

భార్గీనాగరయోశ్చూర్ణం లీఢమార్ద్రికవారిణా,
శ్వాసం నిహన్తి దుర్ధర్షం పంచానన ఇవద్విపమ్. ౯౮

తా. భారంగి, శొంఠి వీనిని, చూర్ణించి అల్లపురసముతో పుచ్చుకొనిన శ్వాస మానును.

## విడంగాదిచూర్ణము

విడంగం పిప్పలీ చైలాత్వచం చ ప్రతికర్షకం,
ద్వికర్ష మారిచం చూర్ణం నాగరంచ చతుఃపలమ్. ౯౯
సర్వైస్తుల్యాసితా యోజ్యా కర్షమాత్రంచ భక్షయేత్,
శ్వాసకాసజ్వరప్లీహ పాండురోగజ్వరాపహమ్. ౧౦౦

* తేజవల్లి.

తా॥ వాయువిడంగములు, పిప్పళ్లు, ఏలకులు, లవంగపట్ట ఇవి ప్రత్యేకము ౧ కర్షము, మిరియాలు ౨ కర్షములు, శొంఠి, ౪ పలములు వీనిని చూర్ణించి చూర్ణమునకు సమము చక్కెరచేర్చి కర్షమాత్రము భక్షించిన శ్వాస కాస, జ్వరము, ప్లీహము, పాండు ఇవి నశించును.

### దాడిమాదిచూర్ణము

దాడిమం నాగరం హింగు కృష్ణాచ లవణం సమం,
అమ్లవేతసరసం యుక్తం శ్వాసహృద్రోగజిద్భవేత్. ౧౦౧

తా॥ దాడింబబెరడు శొంఠి, ఇంగువ, పిప్పళ్లు, సైంధవలవణము వీనిని చూర్ణించి అమ్లవేతసరసముతో చేర్చి పుచ్చుకొనిన శ్వాస, హృద్రోగము మానును.

### కూష్మాండశిఫాచూర్ణము

కుష్మాండకశిఫాచూర్ణం పీతం కోష్ణేన వారిణా,
శీఘ్రం శమయతి శ్వాసం కాసం చాపి సుదారుణమ్. ౧౦౨

తా॥ గుమ్మడివేళ్లచూర్ణమును ఉష్ణోదకముతో పుచ్చుకొనిన శ్వాస, కాస ఇవి మానును.

### పారదాదిగుటికలు

పారదం గంధకం నాగం తామ్రం వ్యోషానలైస్సమం,
సర్జిరసేన సంచూర్ణ్య ప్రదేయా భావనాదశ. ౧౦౩
నాగవల్లీ రసే సమ్యక్ఛార్ద్రికస్య రసైస్తథా,
మరిచాభావటీ కార్యా పారదాదిరియం వటీ. ౧౦౪
మందాగ్నికఫరోగేషు శ్వాసే కాసే విశేషతః,
ఆధ్మానపత్రిపన్నార్తే ప్రదేయా సుఖకారిణీ. ౧౦౫

తా॥ పాదరసము, గంధకము, నాగభస్మము, తామ్రభస్మము, శొంఠి, పిప్పలి, మిరియాలు, చిత్రమూలము, సర్జరసము వీనిని సమభాగములుగ చూర్ణించి తమలపాకు రసముచే ౧౦ భావనలుజేసి అల్లపురసముచే ౧౦ భావనలుజేసి మరిచప్రమాణము మాత్రలుజేసి సేవించిన మందాగ్ని, కఫరోగము, శ్వాస, కాస, ఆధ్మానము ఇవి నశించును. ఇది పారదాదిగుటిక.

### లవంగాదిగుటికలు

లవంగమరిచే తుల్యే వరాయా రసభావితే,
బబ్బూలస్య త్వచః కార్యా వటీ శ్వాసకఫాపహా. ౧౦౬

తా. లవంగములు, మిరియాలు, త్రిఫలములు వీనిని చూర్ణించి తుమ్మచెక్క కషాయముచే భావనజేసి మాత్రలుజేసి సేవించిన శ్వాస, కాస, ఇవి నివర్తించును.

అన్యచ్చ:—

లవంగ త్రికటూ నాగభృంగీ తుత్థా విభీతకైః,
కస్యా రసేనగుటికా కార్యా శ్వాసనివారిణీ. ౧౦౭

తా. లవంగములు, శొంఠి, పిప్పలి, మిరియాలు, నాగకేసరము, గుంటగలగర, వాకుడు, తాడికాయ వీనిని సమముగ చూర్ణించి కలబందరసముచే భావనజేసి మర్దించి మాత్రలుజేసి పుచ్చుకొనిన శ్వాస నివర్తించును.

## త్రికటువటుకములు

త్రికటుం టంకణం నాగపత్రేణ క్రియతే వటీ,
మరీచాభా శ్వాసజేత్రీ నామ్నా త్రికటుజా వటీ. ౧౦౮

తా. శొంఠి, పిప్పలి, మిరియాలు, వెలిగారము వీనిని చూర్ణించి తమలపాకురసముచే నూరి మిరియాలంత మాత్రలుజేసి పుచ్చుకొనిన శ్వాస మానును.

## ఫలత్రయగుటికలు

ఫలత్రయం నాగరదారుకృష్ణాతివిషాద్విపకేసరవేల్లసువర్ణబీజైః,
దినత్రయం భృంగరసైర్విమర్ద్య కార్యా గుటీశ్వాసకఫాపహాస్యాత్.

తా. ఫలత్రయము, శొంఠి, దేవదారు, పిప్పళ్లు, అతివస, నాగకేసరము, మిరియాలు, ఉమ్మెత్తవిత్తులు వీనిని గుంటగలగర ఆకురసముచే మూడుదినములు మర్దించి మాత్రలుజేసి సేవించిన శ్వాస, కఫము ఇవి మానును.

## తాళీసఘృతము

తాలీసపత్రం త్రాయన్తీ జీవన్తీ కుష్ఠసైంధవే,
కణాకరంజ బీజాని పౌష్కరం భీషణాగ్నిభిః. ౧౧౦

పథ్యాజ్యోతిష్మతీయుక్తైః సర్పిర్జలచతుర్గుణం,
హింగుపాదయుతం సిద్ధం సర్వశ్వాసహరం పరమ్. ౧౧౧

తా. తాళీసపత్రి, కలుత్రానుగు, మనుబాల, చెంగల్వకోష్టు, సైంధవలవణము, పిప్పళ్లు, కానుగవిత్తులు, పుష్కరమూలము, చిత్రమూలము, తానికాయ, *జ్యోతిష్మతీబీజము ఇవిసమాంశములు ఒకపదార్థములో నాలుగవపాలు ఇంగువ వీనిని చూర్ణించి నేతికి నాలుగవపాలు చూర్ణము నేతికి చతుర్గుణము నీళ్ళుబోసి ఘృతపక్వముగవండి సేవించిన శ్వాస నివర్తించును.

---

* మాల్కంగిణివిత్తులు.

## పంచసారఘృతము

వాసామృతాభృంగరాజకాసమర్దనిదిగ్ధికాః,
సంక్షుద్య రసమాదాయ ద్విగుణం సర్పిషః క్షిపేత్. ౧౧౨
భార్గి విడంగ త్రిఫలారాస్నావ్యోషయవాహ్వయాన్,
కర్కటాఖ్యాంచ పలికాన్ చూర్ణం దత్వా పచేద్ భిషక్
శ్వాసం క్షయమసృక్పిత్తం హృద్రోగం విషమజ్వరం,
పంచసారమిదం సర్పిః పంచకాసం నివారయేత్. ౧౧౪

తా. అడ్డసరము, తిప్పతీగ, గుంటగలగర, కసివింద, వాకుడు వీనిరసము ౨ భాగములు, నెయ్యి ౧ భాగము ఘృతపక్వముగ కాచుచు అందు భారంగి, వాయువిళంగములు, త్రిఫలములు, రాస్న, త్రికటుకములు, యవక్షారము, కర్కాటకశృంగి వీని చూర్ణము (నేతికి తొమ్మిదవపాలు) కలిపి సిద్ధముచేసి సేవించిన శ్వాస, క్షయ, రక్తపిత్తము, హృద్రోగము, విషమజ్వరము, పంచకాసలు ఇవి హరించును. ఇది పంచసారఘృత మనబడును.

## భార్గిగుడహరీతకీరసాయనము

శతం సంగృహ్య భార్గ్యాస్తు దశమూల్యాః పలం శతం,
శతం హరీతకీనాం చ పచేత్తోయే చతుర్గుణే. ౧౧౫
పాదావశేషే తస్మింస్తు రసే వస్త్రనిపీడితే,
ఆలోడ్య చ తులాం పూతాం గుడస్యాభయాం చ తామ్.
పునఃపచేత్తు మృద్వగ్నౌ యావల్లేహత్వమేతితత్,
శీతే చ మధువస్తత్ర షట్పలాని వినిక్షిపేత్. ౧౧౬
త్రికటు త్రిసుగంధం చ పలమాత్రం పృథక్పృథక్,
యవక్షారం కర్షయుగ్మం సంచూర్ణ్య ప్రక్షిపేత్తతః. ౧౧౭
భక్షయేదభయామేకాం లేహస్యార్ధపలం తథా,
శ్వాసం సుదారుణం హన్తి కాసం పంచవిధం తథా. ౧౧౮
అర్శాంస్యరోచకం గుల్మం శకృద్భేదం క్షయం తథా,
స్వరవర్ణప్రదో హ్యేష జఠరాగ్నేః ప్రదీపనః. ౧౨౦

నామ్నా భార్ఙీగుడః ఖ్యాతో హన్త్యభయాస్సకలైర్గుణైః,

తా. భారంగి, దశమూలములు, కరక్కాయలు ఇవి ప్రత్యేకము ౧౦౦ పలములు ౧౨౦౦ పలములు నీళ్లయందువైచి నాలవపాలు మిగులునటుల కషాయముకాచి వడియగట్టి అందు ౧౦౦ పలముల బెల్లము, విత్తులుతీసిన పైకరక్కాయలనువైచి మందాగ్నిచే లేహ్యపాకముగవండి అందు శొంఠి, పిప్పలి, మిరియాలు, లవంగపట్ట, లవంగపత్రి, ఏలకులు ఇవి ప్రత్యేకము ౧ పలము, యవక్షారము ౨ కర్షములు వీనిచూర్ణము, తేనె ౬ పలములుచేర్చి కలిపి పూటకు ౧ కరక్కాయ ౪ పలములేహ్యము భక్షించిన శ్వాస, పంచవిధ కాసలు, అర్శస్సు, అరోచకము, గుల్మము, హృద్భేదము, క్షయము ఇవి నశించును. మరియు స్వరము వర్ణము జాఠరాగ్ని దీప్తి వీనిని గలుగంజేయును. ఇది భార్ఙీగుడహరీతకి యని ఖ్యాతి జెందినది.

## శ్వాసకు పథ్యములు

విరేచనస్వేదనధూమపాన ప్రచ్ఛర్దనాని స్వపనం దివాచ. ౧౨౧
పురాతనష్షష్టికరక్తశాలి కుళుత్థగోధూమయవాః ప్రశస్తాః,
శశాహిభుక్ తిత్తిరిలావదక్ష శుకాదయో ధన్వమృగాద్విజాశ్చ.
పురాతనం సర్పిరజాప్రభూతం పయోఘృతం వాపి సురామధూని,
పటోలవార్తాకరసోనబింబీ జంబీరభండీరకవాస్తుశాకమ్. ౧౨౩
ద్రాక్షాత్రుటిః పౌష్కరముష్ణవారికటుత్రయం గోజనితంచమూత్రం,
అన్నాని పానాని చ భేషజాని శ్లేష్మానిలఘ్నం శ్వసనే హి తాని.

తా. విరేచనము, స్వేదనము, ధూమపానము వాంతి, దివానిద్ర ౬౦ దినముల పంటగల పాతబియ్యము, ఎఱ్ఱవడ్లు, గోధుమలు, యవలు, కుందేలు, నెమలి, తిత్తిరి, లావుకపిట్ట, పాలపక్షి, చిలుక ఇవి మొదలగువానిమాంసము, జాంగలమృగములు పక్షులు వీని మాంసము, పాతనెయ్యి, మేకనెయ్యి, పాలు, మద్యము, తేనె, పొట్లకాయ, వెల్లుల్లి, దొండకాయ, జంబీరము, చిట్టికూర, వాస్తుకము, ద్రాక్ష, ఏలకులు, పుష్కరమూలము, ఉష్ణోదకము, త్రికటుకములు, గోమూత్రము, శ్లేష్మవాత నివర్తకములగు అన్నములు, పానములు, ఔషధములు ఇవి శ్వాసకు పథ్యములని తెలియవలయును.

## అపథ్యములు

రక్తస్రావం పూర్వవాతో నవాన్నం దృష్ణిసర్పిర్దుగ్ధమంభోపిదుష్టం,
మత్స్యాఃకందాస్సర్షపాశ్చాన్నపానం రూక్షం శీతం గుర్వపిశ్వాసవర్జ్యం.
మూత్రోద్గారచ్ఛర్దితృట్ శ్వాసరోధోనస్యం వస్తిర్దంతకాష్ఠం శ్రమంచ,

తా. రక్తమోక్షము, తూర్పుగాలి, క్రొత్తబియ్యపన్నము, గొఱ్ఱెనెయ్యి, పాలు, దుష్టమగు ఉదకము, మత్స్యము, కందమూలములు, ఆవాలు, రూక్షము శీతలము గురుకరము అగునట్టిఅన్నపానములు, మూత్రము, ఉద్గారము, ఛర్ది, దప్పి, శ్వాస వీనినిరోధము, నస్యము, వస్తికర్మ, దంతకాష్ఠము, శ్రమ వీనిని శ్వాసరోగి వర్జించవలయును.

---

# హిక్కా రోగ ప్రకరణమ్

## కర్మవిపాకము

యోఽకృత్వా బ్రాహ్మణో భుంక్తే స్నానహోమజపాదికం,
స హిక్కారోగసంయుక్తస్తత్పాపస్యాపనుత్తయే,
చాంద్రాయణత్రయం కుర్యాత్ త్రీన్ కృచ్ఛ్రాంశ్చ సమాచరేత్.

తా. బ్రాహ్మణుడు స్నానము, హోమము, జపము వీనిని చేయకనే భోజనముచేసిన హిక్కారోగముగలవాడగును. అప్పాపము నివర్తించుటకై 3 చాంద్రాయణములంజేసి 3 కృచ్ఛ్రములంజేసిన హిక్కారోగము నివర్తించును.

## హిక్కానిదానము

విదాహి గురువిష్టంభి రూక్షాభిష్యందిభోజనైః,
శీతపానాశనస్నానరజోధూమాతపానిలైః,
వ్యాయామకర్మభారాధ్వవేగఘాతాపతర్పణైః,
హిక్కా శ్వాసశ్చ కాసశ్చ నృణాం సముపజాయతే. ౧

తా. విదాహకరములగు మద్యమరిచాదికములు, గురుపదార్థములు, విష్టంభకర పదార్థములు, రూక్షపదార్థములు, అభిష్యందిపదార్థములు వీనిని భోజనము చేయుట, శీతపానము, శీతాన్నభక్షణము, శీతోదకస్నానము, రజస్సు, ధూమము, ఎండ, వాయువు, వ్యాయామము, భారవహనము, అతిమార్గగమనము, మూత్రపురీషాదివేగనిరోధము, అపతర్పణక్రియ వీనిచే ఎక్కిళ్లు, శ్వాస, కాస ఇని జనించును.

## హిక్కానిరుక్తి

ముహుర్ముహుర్వాయురుదేతి సస్వనో
యకృత్తథాం త్రాణీముఖాదివాక్షిపత్,
సఘోషవానాశు హినస్తి యజ్జనాం
స్తతస్తుహిక్కేత్యభిధీయతే బుధైః. ౩

తా. వాయువు, మాటిమాటికిని యుత్కటముగ వేగములు గలదిగా చేయుచు పలుమారు విలక్షణశబ్దయుక్తముగ, నోటివలన బైటికి వెడలించు త్వరితముగ ప్రాణమును నశింపజేయు గాన దీనిని హిక్కా యనియు, (ఎక్కిళ్లనియు) వచించెదరు.

### హిక్కాభేదములు

అన్నజాం యమళాం క్షుద్రాం గంభీరాం మహతీం తథా,
వాయుః కఫేనానుగతః పంచహిక్కాః కరోతి చ. ౪

తా. వాతము కఫముతో గలసి అన్నజహిక్క, యమళహిక్క, క్షుద్రహిక్క, గంభీరహిక్క, మహాహిక్కలను ఐదువిధములగు హిక్కలను గలుగజేయును.

### పూర్వరూపము

కంఠోరసోర్గురుత్వం చ వదనస్య కషాయతా,
హిక్కానాం పూర్వరూపాణి కుక్షేరాటోప ఏవ చ. ౫

తా. కంఠము రొమ్ము వీనియందు గురుత్వము, నోటియందు వగరు, కుక్షియందాటోపము ఇవి హిక్కకు పూర్వరూపములని తెలియవలయును.

### అన్నజహిక్కానిదానము

పానాన్నైరతిసంయుక్తైః సహసా పీడితోఽనిలః,
హిక్కయత్యూర్ధ్వగో భూత్వా విద్యాత్తామన్నజాం భిషక్. ౬

తా. అన్నపానములను మిక్కుటముగ సేవించుటవలన వాతము అకస్మాత్తుగ పీడింపబడినదై ఊర్ధ్వగతంబై ఎక్కిళ్లను గలుగజేయును. ఇది అన్నజహిక్క యనంబడును.

### యమళహిక్కాలక్షణము

చిరేణ యమళైర్వేగైర్యా హిక్కా సంప్రవర్తతే,
కంపయన్తీ శిరోగ్రీవం యమళాం తాం వినిర్దిశేత్. ౭

తా. చిరకాలమువరకు ఎక్కిళ్ళు జంటగగలసి మిగుల తీవ్రముగ బయలువెడలుట, శరీరము కంఠము ఇవి వణకుట ఇట్టిలక్షణములుగలది యమళహిక్క యని యెరుంగవలయును.

### క్షుద్రజహిక్కాలక్షణము

ప్రకృష్టకాలైర్యా వేగైర్మందైస్సమభివర్తతే,
క్షుద్రికా నామ సా హిక్కా జత్రుమూలాత్ప్రధావతి. ౮

తా. చిరకాలము ఎక్కిళ్లు జత్రుమూలమునుంచి మందముగ జనించిన క్షుద్రహిక్క యని యెరుంగవలయును. జత్రుమూలమన మెడకొంకులు.

### గంభీరహిక్కాలక్షణము

నాభి ప్రవృత్తా యా హిక్కా ఘోరా గంభీరనాదినీ,
శుష్కాస్య కంఠజిహ్వా స్యాచ్ఛ్వాసకాసరుజాకరీ,
అనేకోపద్రవవతీ గంభీరా నామ సా స్మృతా. ౯

తా. ఎక్కిళ్లు, నాభినుండి వెడలి గంభీరశబ్దము, నోరు కంఠము నాలుక ఇవి యెండుట, ఉబ్బసము, దగ్గు, దప్పి, జ్వరము మొదలగునుపద్రవములతోగూడి భయంకరముగ వెడలిన గంభీరహిక్కయనంబడును.

### మహాహిక్కాలక్షణము

మర్మాణ్యుత్పీడయన్తీవ సతతం యా ప్రవర్తతే,
మహాహిక్కేతి సా జ్ఞేయా సర్వగాత్రప్రకంపనీ. ౧౦

తా. రొమ్ము నాభి పొత్తికడుపు మొదలగు మర్మస్థలములయందు పీడగలిగించుచు ఎల్లపుడు ఎక్కిళ్ళు, సర్వాంగములయందువణుకు ఇట్టిలక్షణములుగలది మహాహిక్కయని యెరుంగవలయును.

### అసాధ్యహిక్కాలక్షణము

ఆయమ్యతే హిక్కతో యస్య దేహో
దృష్టిశ్చోర్ధ్వా గ్లానిమార్గ యశ్చ నిత్యం,
క్షీణోన్నద్విట్ క్షౌతి యశ్చాతిమాత్రం
తౌ ద్వౌ చాన్త్యౌ వర్జయేద్ధిక్కమానౌ. ౧౧

అతిసంచితదోషస్య భక్తద్వేషకృశస్య చ,
వ్యాధిభిః క్షీణదేహస్య వృద్ధస్యాతివ్యవాయినః. ౧౨

ఏషాం యా సా సముత్పన్నా హిక్కా హంత్యాశు జీవితం,
యా చ కాస ప్రలాపార్తి మోహతృష్ణా సమన్వితా. ౧౩

తా. ఎక్కిళ్లు జనించునపుడు శరీరము ఊర్ధ్వముగ యీడ్వబడుట, ఊర్ధ్వదృష్టి, గ్లాని, శరీరకృశత్వము, అన్నద్వేషము, మిక్కుటముగ తుమ్ములు ఇవిగలిగిన అట్టిరోగిని గంభీరమహాహిక్కలుగలవాడని వైద్యుడు వర్జించవలయును. మరియు, మిక్కుటముగ దోషసంచయము, అన్నద్వేషముచే కృశత్వము, వ్యాధిచే దేహక్షయము ఇవిగలపురుషునికి, వృద్ధునికి, అతిమైథునమునందు ప్రవర్తించినవానికిని, ఎక్కిళ్లలో నేదిజనించినను అట్టిమనుజుడు మృతినిజెందును. మరియు కాసము, ప్రలాపము, పీడ, మోహము, దప్పి వీనితో గూడి ఎక్కిళ్లు జనించిన యదియు నసాధ్యమని యెరుంగవలయును.

కులుత్థాది కషాయము

కులుత్థ నాగరవ్యాఘ్రీ వాసాభిః క్వథితం జలం,
పీతం పౌష్కరసంయుక్తం హిక్కా శ్వాసనివారణమ్. ౧౪

తా. ఉలవలు, శొంఠి, వాకుడు, అడ్డసరము వీనిని కషాయముబెట్టి, అందుపుష్కరమూలము చూర్ణమునుచేర్చి పుచ్చుకొనిన ఎక్కిళ్లు, శ్వాస ఇవి నశించును.

అభయాదికల్కము

అభయానాగరకల్కం పౌష్కరజం యావశూకమరిచైర్వా,
తోయేనోష్ణేన పిబేత్తచ్ఛ్వాసం హిక్కితం జయతి. ౧౫

తా. కరక్కాయ, శొంఠి వీనిని కల్కముగజేసిగాని లేక పుష్కరమూలము, *యవశూకములు, మిరియాలు వీనిని కల్కముజేసిగాని ఉష్ణోదకముతో పుచ్చుకొనిన శ్వాస, ఎక్కిళ్లు ఇవి నివర్తించును.

చంద్రసూరకషాయము

చంద్రసూరస్య బీజాని క్షిపేదష్టగుణే జలే,
యదా మృదూని గృహ్ణీయాత్తతో వాససి గాలయేత్. ౧౬
హిక్కాతివేగకలితస్తజ్జలం పలమాత్రయా,
పిబేత్పునః పునశ్చాపి హిక్కా శీఘ్రం ప్రణశ్యతి. ౧౭

తా. †చంద్రసూరవిత్తులు ౧ భాగము, ౮ భాగముల ఉదకమునందువైచి విత్తులు మెత్తనగువరకు కషాయముగాచి వడియగట్టి ఒక్కొక్కపలముచొప్పున పలుమారు పానముచేసిన ఎక్కిళ్లు నివర్తించును.

దశమూలీకషాయము

దశమూలీ జలశృతం హితం హిక్కా సుయోజయేత్,
శ్వాసకాసహరస్సర్వో విధిరత్రాపి యుజ్యతే. ౧౮

తా. దశమూలములను కషాయముబెట్టి పుచ్చుకొనిన హిక్కారోగము నివర్తించును. మరియు శ్వాసకాసలకు జెప్పినయౌషధములన్నియు హిక్కారోగమునందుపయోగించును.

మఱియొక కులుత్థాదికషాయము

కులుత్థ యవకోలాంబుదశమూలబలాజలం,
పానార్థం కల్పయేత్కాస హిక్కా శ్వాస ప్రశాన్తయే. ౧౯

---

* యవక్షారము. † చంద్రసూర మనగా నాంధ్రమున పేరు విచారింపవలెను.

తా. ఉలవలు, యవలు, రేగు, కురువేరు, దశమూలములు, చిట్టాముట్టి వీనిని కషాయముబెట్టి పుచ్చుకొనిన కాస, ఎక్కిళ్ళు, శ్వాస ఇవి నివర్తించును.

## ధాత్ర్యాదికషాయము

ధాత్రీచ మాగధీ శుంఠీ క్వాథశ్చైషాం సితాయుతః,
హినస్తి హ్యుపయోద్భూతాం హిక్కాం ప్రాణాపనోదినీమ్.

తా. ఉసిరికెవొలుపు, పిప్పళ్ళు, శొంఠి వీనిని కషాయముబెట్టి చక్కెరచేర్చి పుచ్చుకొనిన ప్రాణమును హరించెడిదైనను హిక్కారోగము నివర్తించును.

## కాంతాయోభస్మప్రయోగము

దశమూలీ కషాయేణ మధునా చ సమన్వితం,
కాన్తాయో భస్మహిక్కానాం పంచానాం పంచతాం నయేత్.

తా. దశమూలకషాయమునందు తేనె, కాంతభస్మము వీనిని కలిపి పుచ్చుకొనిన పంచహిక్కలు నివర్తించును.

## శంఖచూళరసము

రసాభ్ర హేమభస్మాని వైక్రాన్తం సర్వతుల్యకం,
సర్వైః పంచగుణం శంఖచూర్ణం శుష్కం విమర్దయేత్. ౨౨
లేహయేన్మధునా మాషచతుష్కం సానుపానకం,
హిక్కాం పంచవిధాం హన్తి ముమూర్షోరపి తత్క్షణాత్. ౨౩

తా. రసభస్మము, అభ్రకభస్మము, సువర్ణభస్మము వీనిని సమభాగములుగ గ్రహించి వీనికి సమము వైక్రాంతభస్మమును వీనికి అయిదింతలు శంఖభస్మమునుజేర్చి శుష్కముగనే మర్దించి నాలుగుమాషములయెత్తు తేనెతో సేవించిన పంచవిధహిక్కలు నివర్తించును.

## మేఘడంబరరసము

తండులీయద్రవైః పిష్టం సూతం తుల్యంచ గంధకం,
వజ్రమూషాగతం చైవ భూధరే భస్మతాం నయేత్. ౨౪
దశమూలకషాయేణ భావయేత్పరిహారద్వయం,
గుంజాద్వయం హరత్యస్య హిక్కాం శ్వాసం జ్వరం కిల. ౨౫
అనుపానేన దాతవ్యో రసోయం మేఘడంబరః,

తా. శుద్ధిజేసినపాదరసము, శుద్ధగంధకము సమములుగ గ్రహించి చిర్రివేళ్లరసముచే నూరి ముద్దజేసి వజ్రమూషయందునిచి భూధరపుటమిడి సాంగశీతలమునదీసి మరల

దశమూలకషాయముచే రెండుదూముల భావనజేసి రెండుగురిగింజలయెత్తు అనుపాన యుక్తముగ సేవించిన హిక్క, శ్వాస, జ్వరము ఇవి నివర్తించును.

## హరిద్రాది లేహము

హరిద్రా మరిచం ద్రాక్షా గుడం రాస్నా కణా శఠీ. ౨౭
పిష్ట్వా తైలేన జలవచ్ఛ్వాసం ప్రాణహరానపి,
హిక్కాం కాసంచ హరతి ప్రబలామపి తత్క్షణాత్. ౨౮

తా. పసుపు, మిరియాలు, ద్రాక్ష, బెల్లము, రాస్న, పిప్పలి, కచ్చూరములు వీనిని చూర్ణించి తైలమునందు కలిపి పుచ్చుకొనిన ప్రాణహరంబులగు శ్వాస, ఎక్కిళ్లు ఇవి నివర్తించును.

## శిఖిపింఛ లేహము

శిఖిపింఛభస్మ కృష్ణా చూర్ణం మధునా మిశ్రితం ముహుర్లీఢం,
హిక్కాం హంతి ప్రబలాం శ్వాసం చైవాతిదుస్తరాం ఛర్దిమ్.

తా. నెమలిరెక్క భస్మము, పిప్పలిచూర్ణము వీనిని తేనెతో కలిపి మాటిమాటికి పుచ్చుకొనిన ప్రబలమగు ఎక్కిళ్లు, శ్వాస, దుస్తరమగు వాంతి ఇవినివర్తించును.

## పిప్పల్యాది లేహము

పిప్పలీమూలమధుక గుడగోఽశ్వశకృద్రసాన్,
హిధ్మాభిష్యందకాసఘ్నాన్ లిహ్యాన్మధుఘృతాన్వితాన్. ౨౯

తా. పిప్పలిమూలము, యష్టిమధుకము, బెల్లము, గోమయము గుఱ్ఱపులద్ది వీని రసములు, తేనె, నెయ్యిచేర్చి పుచ్చుకొనిన ఎక్కిళ్ళు, అభిష్యందము, కాస ఇవి నివర్తించును.

## కోలమజ్జాది లేహములు

కోలమజ్జాంజనం లాజాస్తిక్తా కాంచనగైరికం,
కృష్ణా ధాత్రీ సితా శుంఠీ కాసీసం దధి వాథవా. ౩౦
పాటల్యాస్సఫలం పుష్పం కృష్ణా ఖర్జూరమస్తకే,
షడేతే పాదికా లేహాః హిక్కాఘ్నా మధుసంయుతాః. ౩౧

తా. రేగుపండ్లగింజలు, రసాంజనము, పేలపిండి వీనినిగాని, కటుకరోహిణి, స్వర్ణ గైరికము వీనినిగాని, పిప్పళ్ళు, ఉసిరికెవొలుపు, చక్కెర వీనినిగాని, శొంఠి, కాసీసము, పెరుగు వీనినిగాని, పాటలీపుష్పములుగాని, పిప్పలి, ఖర్జూరము, తుంగముస్తలు, వీనిని చూర్ణించిగాని, తేనెచేర్చి సేవించిన ఎక్కిళ్ళు మానును.

### యష్ట్యాదిపానములు

యష్ట్యాహ్వాం పామాతకీకేణావలీఢం కృష్ణాచూర్ణం శర్కరాఢ్యంచలింవా,
సర్పిః కోష్ణం క్షీరముష్ణం రసోవాహాస్యాదిక్షోః పానతః పంచహిక్కాః.

తా. యష్టిమధుకచూర్ణమును తేనెతోకలిసి పుచ్చుకొనినను లేక పిప్పలి చూర్ణమును శర్కరచేర్చిపుచ్చుకొనినను లేక కొంచెము ఉష్ణముగనుండు పాలు, నెయ్యి, చెఱకురసము వీనిని పుచ్చుకొనినను పంచవిధహిక్కలు మానును.

### విశ్వామూర్ణము

విశ్వాశివాకణాచూర్ణం ససితం సమధుం లిహేత్,
గుడూచీ నాగరం నస్యాత్ హిక్కాధిక్కారకారకమ్. 33

తా. శొంఠి, కరక్కాయ, పిప్పళ్ళు వీనిచూర్ణమున చక్కెర తేనెచేర్చి పుచ్చుకొనినను లేక తిప్పతీగ, శొంఠి వీనిని మర్దించి నస్యముజేసినను హిక్కారోగము మానును.

### కృష్ణాదిచూర్ణము

కృష్ణామలకశుంఠీనాం చూర్ణం మధుసితాయుతం,
ముహుర్ముహుః ప్రయోక్తవ్యం హిక్కాశ్వాసనివారణమ్. 34

తా. పిప్పళ్ళు, ఉసిరికెవొలుపు, శొంఠి వీనిని చూర్ణించి తేనె చక్కెరచేర్చి పలుమారు పుచ్చుకొనినను హిక్క, శ్వాస ఇవి నివర్తించును.

### * శృంగ్యాదిచూర్ణము

శృంగీకటుత్రికఫలత్రయకంటకారీ భార్గీ సపుష్కరజటాలవణానిపైషాం,
చూర్ణం పిబేదశిశిరేణ జలేన హిక్కాంశ్వాసోర్ధ్వవాతకసనారుచిపీనసేషు.

తా. కర్కాటకశృంగి, శొంఠి, పిప్పలి, మిరియాలు, కరక, తాడి, ఉసిరికెలు, వాకుడు, భారంగి, పుష్కరమూలము, జటామాంసి, సైంధవలవణము వీనిని చూర్ణించి ఉష్ణోదకముతో సేవించిన హిక్క, శ్వాస, ఊర్ధ్వవాతము, కాస, అరుచి, పీనస ఇవి నశించును.

### భార్గ్యాదిచూర్ణము

హిక్కా శ్వాసీ పిబేద్భార్గీం సవిశ్వాముష్ణవారిణా,
నాగరం వాసితా భార్గీ సౌవర్చలసమన్వితమ్. 36

---

* ఇది శ్వాసప్రకరణమున గూడ నున్నది.

తా. భారంగి, శొంఠి వీనిని చూర్ణించి యుష్ణోదకముతో సేవించినను, శొంఠి భారంగి, సౌవర్చలవణము వీనిని చూర్ణించి చక్కెరచేర్చి పుచ్చుకొనినను హిక్కా శ్వాసలు మానును.

దశమూలాదియవాగు

దశమూలీ శఠీ రాస్నా పిప్పలీ విశ్వపౌష్కరైః,
శృంగీ తామలకీ భార్గీ గుడూచీనాగరాంబుదైః. 38

యవాగూం మధునా సిద్ధాం కషాయం వా పిబేన్నరః,
కాస హృద్గ్రహపార్శ్వార్తి హిక్కా శ్వాసప్రశాన్తయే. 39

తా. దశమూలములు, కచ్చూరములు, రాస్న, పిప్పలి, శొంఠి, పుష్కరమూలము, కర్కాటకశృంగి, నేలయుసిరిక, గంటుభారంగి, తిప్పతీగ, నాగరముస్తలు వీనిచే సిద్ధము చేయబడిన *యవాగునందు తేనెవైచిపుచ్చుకొనినను లేక వీనికషాయమునుపుచ్చుకొనినను కాస, హృద్రోగము, పార్శ్వశూల, ఎక్కిళ్ళు వీనిని నివర్తింపంజేయును.

హింగ్వాదియవాగు

హింగు సౌవర్చలా జాజీ బిడపౌష్కరచిత్రకైః,
హితా కర్కటశృంగ్యాచ యవాగూః శ్వాసహిక్కినామ్. 3౯

తా. ఇంగువ, సౌవర్చలవణము, జీలకఱ్ఱ, బిడాలవణము, పుష్కరమూలము, చిత్రమూలము, కర్కాటకశృంగి వీనిచే సిద్ధముచేయబడిన యవాగును పానముజేసిన ఎక్కిళ్ళు, శ్వాస ఇవి నశించును.

పాటలీయోగము

పాటల్యాః ఫలచూర్ణేన క్షౌద్రేణచ సమన్వితం,
హేమభస్మ నిహన్త్యేవ హిక్కాః పంచాతిదుస్తరాః. 40

తా. పాటలీఫలచూర్ణమునందు తేనె, స్వర్ణభస్మముచేర్చి సేవించిన ఎక్కిళ్ళు నివర్తించును.

ఛాగదుగ్ధయోగము

హిక్కార్తిం తు పయశ్ఛాగం హన్తి నాగరసాధితం,
అమ్లవేతససారం వా లాజచూర్ణైః ససైంధవైః. 41

* వైవానికకషాయముతో చేయబడిన బియ్యపుగంజి.

తా. మేకపాలయందు శొంఠిచూర్ణమువైచి పక్వముచేసిసేవించినను, అమ్లవేతసరసమునందు పిప్పలిచూర్ణము సైంధవలవణము చేర్చి సేవించినను హిక్కారోగము మానును.

### హిక్కాహరపానములు

మధు సౌవర్చలోపేతం మాతులింగరసం పిబేత్,
హిక్కార్తో మధునా లిహ్యాచ్ఛుంఠీం ధాత్రీకణాస్వితామ్. ౨౧

తా. మాదీఫలరసమునందు తేనె, సౌవర్చలవణము వైచి పుచ్చుకొనినను లేక శొంఠి, ఉశిరికెవొలుపు, పిప్పలి వీనినిచూర్ణమునందు తేనెచేర్చి పుచ్చుకొనినను ఎక్కిళ్లు మానును.

### కపిత్థాదిలేహములు

కపిత్థస్వరసో వాపి రస ఆమలకస్య వా,
పిప్పలీక్షౌద్రసంయుక్తో హిక్కాశ్వాసనివారణః. ౨౨

తా. వెలగపండ్లరసమునందుగాని లేక ఉశిరికెరసమునందుగాని పిప్పలి చూర్ణము తేనెచేర్చి పుచ్చుకొనిన, ఎక్కిళ్ళు, శ్వాస ఇవి నివర్తించును.

### రక్తచందననస్యయోగము

నారీ పయః పిష్టకు చందనంతు కృతం సుఖోష్ణంచ ససైంధవంచ,
పిష్టం తథా సైంధవమంబునా వా నిహన్తి హిక్కాం ననునావనేన.

తా. రక్తచందనమును చనుబాలలోకలిపి కొంచెము వెచ్చచేసి సైంధవలవణమును చేర్చియైనను లేక సైంధవలవణమును ఉదకముతో నూరియైనను నస్యముజేసిన ఎకిళ్ళు మానును.)

### మధుకనస్యము

మధుకం మధుసంయుక్తం పిప్పలీ శర్కరాన్వితా,
నాగరం గుడసంయుక్తం హిక్కాఘ్నం నావనత్రయమ్. ౨౩

తా. యష్టిమధుకము తేనె, లేక పిప్పలి చక్కెర, లేక శొంఠి బెల్లము వీనితో ప్రత్యేకముగ నస్యముజేసిన హిక్కారోగము నివర్తించును.

### మక్షికాశకృన్నస్యము

స్తన్యేన మక్షికా విష్ఠాం నస్యం వాలక్తకోంబునా,
యోజ్యం హిక్కాభిభూతేభ్యస్తన్యం వా చందనాన్వితమ్.

తా. తేనెటీగలమలము చనుపాలలోకలిపి నస్యముజేసినను లేక లక్క పీటితో చాది నస్యముజేసినను లేక స్తన్యమునందు చందనముకలిపి నస్యముజేసినను హిక్క మానును.

### మాషాదిధూమము

ధూమో మాష. నిశాచూర్ణో ఘృతయుక్తస్సంభవో హిక్కా స్త్రీలం,
శ్వాసో ర్ధ్వానిల కాసహృద్గతరుజో హిక్కాస్సశమస్త్వాఅపి. ౪౭

తా. మినుములు, పసుపు, వీనిని చూర్ణించి నెనగపొట్టు చేర్చి ధూపమిడిన శ్వాస, ఊర్ధ్వవాతము, కాస, హృదయరోగము, ఎక్కిళ్లు వీనిని నివర్తింపజేయును.

### హింగ్వాదిధూమము

నిర్ధూమాంగారసం క్షిప్త హింగుమాషరజోభవం,
హిక్కాః పంచాపి హాంత్యాశు ధూమః పీతో న సంశయః. ౪౮

తా. ఇంగువ, మినుములు, వీనిని చూర్ణించి పొగలేని అగ్నియందువైచి ఆధూమమును పానము చేసిన పంచహిక్కలు నశించును.

### హేమాదిప్రయోగము

హేమముక్తాగ్నికాన్తానాం భస్మ వల్లమితం వరం,
బీజపూరరసక్షౌద్ర సౌవర్చలసమన్వితమ్. ౪౯
హన్తి హిక్కాగదం శీఘ్రమేకమాత్రాప్రయోగతః,

తా. హేమభస్మము, ముత్యపుభస్మము, తామ్రభస్మము, కాంతభస్మము వీనిని రెండు గురిగింజలయెత్తు మాదీఫలరసమునందు తేనె సౌవర్చలవణముచేర్చిపుచ్చుకొనిన హిక్కారోగము నశించును.

### పిప్పల్యాదిలోహము

పిప్పల్యామలకీ ద్రాక్షా కోలాస్థి మధుశర్కరాః. ౫౦
విడంగపౌష్కరైర్యుక్తో లోహో హన్తి సుదుర్జయాం,
ఛర్దిం హిక్కాం తథా తృష్ణాం త్రిరాత్రేణ న సంశయః. ౫౧

తా. పిప్పళ్ళు, ఉశిరికెవొలుపు, ద్రాక్ష, రేగువిత్తులలోని పప్పు, చక్కెర, వాయువిళంగములు, పుష్కరమూలము వీనిని చూర్ణించి ఆచూర్ణమునకు సమము లోహభస్మము చేర్చి తేనెకలిపి పుచ్చుకొనిన అసాధ్యమగువాంతి, హిక్క, దప్పి ఇవి మూడురాత్రులలో నివర్తించును.

### హిక్కలయందు పథ్యములు

కచోరం పుష్కరం వ్యోషం మాతులుంగామ్లవేతసౌ,
శాలి షష్టికగోధూమయవముద్గకులుత్థకామ్. ౫౨
నిద్రా హిధ్మాశ్వాసకాస పిపాసాసు హితోగణః,

తా. కచ్చూరములు, పుష్కరమూలము, త్రికటుకములు, మాదీఫలము, క్రొత్త ప్రబ్బలి, అరవైదినములకు పండెడివడ్లబియ్యము, గోధుమలు, యవలు, పెసలు, ఉలవలు నిద్ర ఇవి హిక్కా, శ్వాస, కాస, క్షయరోగము వీనియందు పథ్యములని తెలియవలయును.

## అపథ్యములు

విష్టంభీని విదాహీని రూక్షాణి కఫదాని చ, ౫౩
నిష్పావమాషపిణ్యాక వారిజానూపమాంసకం,
అవిదగ్ధం దన్తకాష్ఠం వస్తిర్మత్స్యాశ్చ సర్షపాః, ౫౪
ఆమ్లం తుంబీఫలం కందం తైలభ్రష్టముపోదకీం,
గురుశీతం చాన్నపానం హిక్కారోగీ వివర్జయేత్. ౫౫

తా. మలబద్ధకరద్రవ్యములు, నెమురుమొలక, మద్యము, మిరియాలు మొదలగు విదాహకరద్రవ్యములు, రూక్షకరద్రవ్యములు, కఫకరద్రవ్యములు, అనుములు, మినుములు, గానుగపిండి, నీటిలోజనించిన ద్రవ్యములు, ఊటభూమిలో జనించిన జంతులమాంసములు, పక్వముచేయబడిన ద్రవ్యములు, దంతకాష్ఠము, వస్తికర్మ, మత్స్యములు, ఆవాలు, పులుసు, ఆనపుకాయ, గడ్డలు, నూనెతో వేయించబడిన మట్టుబచ్చలికూర, గురువైనను శీతకరమైనను నుండు అన్నపానములు వీనిని ఎక్కిళ్ళుగలవారు వర్జింపవలయును.

# స్వరభేదప్రకరణమ్

## స్వరభేదనిదానసంప్రాప్తులు

అత్యుచ్చభాషణవిషాధ్యయనాభిఘాత
సందూషణైః ప్రకుపితాః పవనాదయస్తు,
స్రోతస్సు తే స్వరవహేషుగతాః ప్రతిష్ఠాం
హన్యుస్స్వరం భవతి చాపి హిషడ్విధస్సః. ౧

తా. మిగుల గట్టిగమాటలాడుట, విషసంపర్కము, మిగుల గట్టిగ అధ్యయనము చేయుట, అభిఘాతము (అనగా కాష్ఠాదికములచే కంఠమున ప్రహారణము.) వీనిచే దుష్టంబులై ప్రకోపించిన వాతాదులు స్వరవాహినులయందు జేరినవై స్వరభంగమును గలుగంజేయును. ఇది వాతము, పిత్తము, కఫము, సన్నిపాతము, క్షయము, మేదస్సు లన ఆరు విధంబులుగనుండును.

### వాతికస్వరభేదలక్షణము

వాతేన కృష్ణనయనాననమూత్రవర్చా
భిన్నం శనైర్వదతి గర్దభవత్స్వరంచ,

తా. నేత్రములు, ముఖము, మూత్రము, మలము ఇవి నల్లగనుండుట, గర్దభస్వరమువంటిస్వరము, నింపాదిగా మాటలాడుట ఇట్టిలక్షణములుగలది వాతికస్వరభేదమని యెరుంగవలయును.

### పైత్తికస్వరభేదలక్షణము

పిత్తేన పీతనయనాననమూత్రవర్చా
బ్రూయాద్గళేన సచ దాహసమన్వితేన. ౨

తా. నేత్రములు, ముఖము, మూత్రము, మలము ఇవి పీతవర్ణముగనుండుట, మాటలాడునపుడు కంఠము దాహయుక్తముగనుండుట ఇట్టిలక్షణములుగలది పిత్తజస్వరభేదమని యెరుంగవలయును.

### కఫజస్వరభేదలక్షణము

బ్రూయత్స్వనేన సతతం కఫరుద్ధకంఠః
స్వల్పం శనైర్గ్వదతి చాపి దివా విశేషాత్,

తా. నిరంతరము కఫముచే కంఠనిరోధము, పెద్దధ్వనితో నింపాదిగ మాటలాడుట కఫముచే పగటియందు మిగుల సంకటమునుపొందుట ఇట్టిలక్షణములుగలది కఫజస్వరభేదమని యెరుంగవలయును.

### సన్నిపాతస్వరభేదలక్షణము

సర్వాత్మకే భవతి సర్వవికారసంపత్
తం చాప్యసాధ్యమృషయస్స్వరభేదమాహుః. 3

తా. పూర్వోక్తసర్వస్వరభేదలక్షణయుక్తముగ నుండునది సన్నిపాతజస్వరభేదమని యెరుంగవలయును. ఇది యసాధ్యము.

### క్షయకృతస్వరభేదము మేదోజస్వరభేదలక్షణములు

ధూయేత వాక్ క్షయకృతే క్షయమాప్నుయాచ్చ
సర్వేషు చాపి హతవాక్ పరివర్జనీయః,
అంతర్గతస్వరమలక్ష్యపదం చిరేణ
మేదః కఫాద్వదతి దిగ్ధగళస్తృషాళుః. ౪

తా. మాటలాడునపుడు నోటియందు వణుకు శబ్దవిహీనముగనుండుట, ధాతు క్షయముగలుగుట, ఇట్టిలక్షణముగలిగియుండిన క్షయకృతస్వరభేదమనియెరుంగవలయును. వాతాదిస్వరభేదములయందు రోగికి వాక్కు క్షీణించుచుండినవానిని వర్జించవలయు మరియు, మేదోజస్వరభేదమునందు, మేదస్సుచేతను, కఫముచేతనుకంఠముపూరితమగును. దానివలన పలుకులు ఇతరులకు తెలియకుండునటుల హీనస్వరముగనుండుట, రోగికంఠము శుష్కించి తృషజనించుట ఇవి గలిగియుండును.

## అసాధ్యలక్షణము

క్షీణస్య వృద్ధస్య కృశస్య చాపి చిరోత్థితో య స్సహజోపి జాతః,
మేదస్వినస్సర్వసముద్భవశ్చ స్వరామయో నాపి హి సిద్ధిమేతి. ౫

తా. క్షీణించినవానికి, వృద్ధునికి, కృశించినవానికి, మేదోరోగముగలవానికి జనించిన స్వరభేదము, చిరకాలముగ జనించిన స్వరభేదము, జననకాలము మొదలు జనించిన స్వరభేదము, సాన్నిపాతికస్వరభేదము ఇవి అసాధ్యములు.

## యష్టిమధుకకషాయము

సంపిబేచ్ఛ ససర్పిష్కం యష్టీ మధుకషాయకం,
యష్టిమధుకకషాయములో నెయ్యివైచి పుచ్చుకొనిన స్వరభేదము నశించును.

## కటుకాదికషాయము

కటుకాతివిషా పాఠా దారుముస్తకళింగకాః,
గోమూత్రక్వథితాః పేయాః కంఠరోగవినాశకాః. ౬

తా. కటుకరోహిణి, అతివస, విషబొద్ది, మానిపసపు, తుంగముస్తలు, కొడిశపాల వీనిని గోమూత్రముతో కషాయముబెట్టి పుచ్చుకొనిన స్వరభేదము మానును.

## బదరీకల్కము

బదరీపత్రకల్కం వా ఘృతభృష్టం ససైంధవం,
స్వరోపఘాతే కాసేచ లేహమేనం ప్రయోజయేత్. ౭

తా. రేగుఆకుకల్కము నేతితో వేయించి సైంధవలవణమును చేర్చి సేవించిన స్వరభేదము, కాస ఇవి నివర్తించును.

## వాతికస్వరభేదమునకు మరీచఘృతపానము

స్వరోపఘాతే నిలజే భుక్త్వోపరిఘృతం పిబేత్,
మరీచచూర్ణసహితం మరుత్స్వరహతి ప్రణుత్. ౮

తా. వాతజస్వరభేదమునందు భోజనానంతరము మిరియాలచూర్ణము నేతిలోకలిపి సేవించిన అది మానును.

ఉపచారములు

ఆద్యేత్కోష్ణజలం పేయం జగ్ధ్వా ఘృతగుడౌదనం,
పీతం ఘృతం వా స్త్వనిలం సిద్ధం మార్కవజే రసే. ౯

తా. నెయ్యి, బెల్లముతో చేరిన అన్నము వీనిని భక్షించి ఉష్ణోదకమును పానము జేసినను లేక గుంటగలగర ఆకురసముచే సిద్ధము చేయబడిన ఘృతమును పానముజేసినను వాతజస్వరభేదము నివర్తించును.

పిత్తజస్వరభేదమునకుపచారములు

పైత్తికే తు విరేకస్స్యాత్పయశ్చ మధురైశ్శృతం,
లిహ్యాన్మధురవస్తూనాం చూర్ణం మధుసమన్వితమ్. ౧౦

తా. విరేకమునకు పుచ్చుకొని పిదప మధురపదార్థములతో పక్వమైన క్షీరమునుగాని, మధురవస్తువులను చూర్ణించి అందు తేనెచేర్చిగాని సేవించిన పిత్తజస్వరభేదము నివర్తించును.

పయఃపానము

శర్కరా మధుమిశ్రాణి శృతాని మధురైస్సహా,
పిబేత్పయాంసి యస్యోచ్చైర్వదతోపి హతస్స్వరః. ౧౧

తా. మధురపదార్థముతో పక్వముచేయబడిన క్షీరమును, శర్కర, తేనెలో చేర్చి పుచ్చుకొనిన గట్టిగామాటలాడినందువలనగలుగు స్వరభేదము మానును.

కఫజస్వరభేదమునకు పిప్పలీయోగము

పిప్పలీ పిప్పలీమూలం మరిచం విశ్వభేషజం,
పిబేన్మూత్రేణ మతిమాన్కఫజే స్వరసంక్షయే. ౧౨

తా. పిప్పళ్ళు, మోడి, మిరియాలు, శొంఠి వీనినిచూర్ణించి గోమూత్రములోకలిపి పుచ్చుకొనిన కఫజస్వరభంగము మానును.

కాకజంఘాది కబలగ్రహము

కాకజంఘా వచా కుష్ఠం పిప్పలీ మధుసంయుతం,
సప్తరాత్రం ముఖే ధార్యం కిం నరైస్సహ గీయతే. ౧౩

తా. వెలమసంధి, వస, కోష్ఠము, పిప్పలి వీనిని చూర్ణించి తేనెచేర్చి యేడు రాత్రులు నోటియందుంచుకొని రసమును మింగుచుండిన స్వరభంగము నివర్తించి కిన్నరులతో సమముగ గానము చేయును.

అభిలషతి విజేతుం యస్స్వరప్రణాశం నవాపిళేత్త్రీరం,
ఆమలకీఫలయుక్తం న కేవలం వా ఫలం ధాత్ర్యాః. ౧౪

తా. ఉశిరికపండునుసూరి పాలలోకలిపి పుచ్చుకొనుటగాని, కేవల ముసిరికపండు తినుటగాని స్వరభేదరోగి మానవలెను.

ఖదిరధార్యము

స్వరభేదే తైలంయుక్తం ఖా౦ం ధా యేన్ముఖే,
పథ్యాం పిప్పలీయుక్తం వా సు౦ధా క్తం నాగరేణ వా. ౧౫

తా. ఖదిరసారము, పిప్పలి, కరక్కాయ, వీనిని చూర్ణించి తైలముతో చేర్చిగాని లేక శొంఠితో చేర్చిగాని నోటిలోనుంచిన స్వరభేదము మానును.

శతావరీచూర్ణము

శతావరీచూర్ణ యోగం బలాచూర్ణ మథాపివా,
లాజా శతావరీచూర్ణం లిహ్యా న్మధుసితాయుతమ్. ౧౬

తా. పిల్లపీచరచూర్ణమునుగాని లేక చిట్టాముట్టిచూర్ణమునుగాని లేక పిల్లపీచర చూర్ణము లాజచూర్ణముగాని లేసె చక్కెరచేర్చి పుచ్చుకొనిన స్వరభేదము మానును.

చవ్యామ్లవేతసచూర్ణము

చవ్యామ్లవేతసకటుత్రయ తింతిడీక
తాళీసజీరకతుగాదహనైస్సమాంశైః,
చూర్ణం గుడప్రమృదితం త్రిసుగంధియుక్తం
వైస్వర్యపీనసకఫారుచిషు ప్రశస్తమ్. ౧౭

తా. చవ్యము, అమ్లవేతసము, శొంఠి, మిరియాలు, పిప్పళ్లు, చింతపండు తాళిస పత్రి, జీలకఱ్ఱ, తవక్షీరి, చిత్రమూలము, లవంగపట్ట, ఆకుపత్రి, ఏలకులు వీనిని సమాంశ ములుగ చూర్ణించి బెల్లముచేర్చి పుచ్చుకొనిన వైస్వర్యము, పీనస, కఫము, అరుచి ఇవి మానును.

అజామోదాదిచూర్ణము

అజామోదం నిశాం ధాత్రీం క్షారం వహ్నిం విచూర్ణయేత్,
మధుసర్పిర్యుతం లిహ్యాత్త్రిదోషస్వరభంగనుత్. ౧౮

తా. ఓమము, పసుపు, ఉశిరికెవొలుపు, యవక్షారము, చిత్రమూలము వీనిని చూర్ణించి తేనె నెయ్యిచేర్చి పుచ్చుకొనిన త్రిదోషస్వరభంగము మానును.

### ఫలత్రికచూర్ణము

ఫలత్రికత్ర్యూషణయావశూకచూర్ణాని హన్యుస్స్వరభఙ్గమాశు,
కిం వా కులుత్థం వదనాంతరస్థం స్వరామయం హన్త్యథవాఽస్యగంధా.

తా. కరక, తాడి, ఉసిరికెలు, శొంఠి, పిప్పలి, మిరియాలు, యవక్షారము వీనిని చూర్ణించిగాని లేక ఉలవచూర్ణమునుగాని, పుష్కరమూలచూర్ణమునుగాని పుచ్చుకొనిన, స్వరభేదము మానును.

### బ్రాహ్మ్యాదిచూర్ణము

బ్రాహ్మీ ముండీ వచా శుంఠీ పిప్పలీ మధుసంయుతా,
సేవితా సప్తవారాణి కురుతే కింకిణీధ్వనిమ్. ౨౦

తా. సరస్వతిఆకు, బోడతరము, వస, శొంఠి, పిప్పలి వీనిని చూర్ణించి తేనెతో ఏడురాత్రులుపుచ్చుకొనిన స్వరభంగము మానును. (చిరుగంటలవంటి స్వరముకలుగును.)

### వచాదిచూర్ణము

వచా బ్రాహ్మ్యభయా వాసా పిప్పలీ మధుసంయుతా,
అస్య ప్రయోగాత్సహసా కిన్నరైస్సహ గీయతే. ౨౧

తా. వస, వల్లారియాకు, కరక్కాయ, అడ్డసరము, పిప్పలి వీనిని చూర్ణించి తేనెతో నోటిలో నుంచుకొనిన స్వరభంగము మానును.

### నిదిగ్ధికాదిలేహము

నిదిగ్ధికా తులా గ్రాహ్యా తదర్ధం గ్రంధికస్య తు,
తదర్ధం చిత్రకస్యాపి దశమూలంచ తత్సమమ్. ౨౨
జలద్రోణద్వయే క్వాథ్యం గృహ్ణీయాదాఢకం తతః,
పూతే క్షిపేత్తదర్ధంతు పురాణస్య గుడస్యచ. ౨౩
సర్వమేకత్ర కృత్వా తు లేహవత్సాధు సాధయేత్,
అష్టౌ పలాని పిప్పల్యాస్త్రిజాతకపలం తథా. ౨౪
మరిచస్య పలం చైకం సర్వమేకత్ర చూర్ణితం,
మధునః కుడుపం దత్వా తదశ్నీయాద్యథానలమ్. ౨౫
నిదిగ్ధికావలేహోఽయం భిషగ్భిర్మునిభిర్మతః,
స్వరభేదహరో ముఖ్యః ప్రతిశ్యాయహరస్తథా. ౨౬
కాసశ్వాసాగ్నిమాంద్యాదీన్ గుల్మమేహాగళామయాన్,
ఆనాహం మూత్రకృచ్ఛ్రాణి హన్యాద్గ్రంథ్యర్బుదానిచ. ౨౭

తా. వాకుడు ౧౦౦ పలములు, పిప్పలిమూలము ౫౦ పలములు, చిత్రమూలము ౨౫ పలములు, దశమూలములు ౨౫ పలములు ఇవియన్నియు రెండు ద్రోణములు నీళ్ల యందునిచి కాచి ఒక ఆఢకముగ గ్రహించి, అందు ౩౦ పలములు పాతబెల్లముకలిపి మందాగ్నిచే లేహ్యపాకముగవండి అందు ౮ పలములు పిప్పలిచూర్ణము, లవంగపట్ట, ఏలకులు, ఆకుపత్రి ఇవి ౧ పలము, మిరియాలు ౧ పలము ఇవి చూర్ణించి కలిపి తేనె ౧ కుడుపముకలిపి (ధాన్యపుటమిడి) సేవించిన స్వరభేదము, పీనస, కాస, అగ్నిమాంద్యము, గుల్మము, మేహము, గళగ్రహము, ఆనాహము, మూత్రకృచ్ఛ్రము, గ్రంథి, అర్బుదము వీనిని నశింపజేయును.

### జాతీఫలాదిలేహము

జాతీఫలైలామధుమాతులుంగపత్రైస్సలాజైస్సహపిప్పలీకైః,
కృతోఽవలేహః కురుతే నరాణాం కంఠే ధ్వనిం కింనరనాదతుల్యమ్.

తా. జాజికాయ, ఏలకులు, మాదీఫలము, లవంగపత్రి, పేలాలు, పిప్పళ్ళు వీనిని చూర్ణించి తేనెచేర్చి లేహముగకలిపి పుచ్చుకొనిన కంఠధ్వని కిన్నరధ్వనితో తుల్యముగ నుండును.

### జాతీదళాదిలేహము

జాతీదళత్రుటికృష్ణాలామజ్జకమాతులింగమధులేహః,
సతతాభ్యాసాత్కురుతే కిన్నరమధురస్వరం రుచిరమ్. ఆర్య

తా. జాపత్రి, ఏలకులు, పిప్పళ్ళు, వట్టివేళ్ళు, మాదీఫలము వీనిని చూర్ణించి తేనె చేర్చి లేహముగకలిపి సేవించిన కంఠమునందు కిన్నరవలె మధురధ్వని గలుగును.

### గుడూచ్యాదిలేహము

గుడూచ్యపామార్గవిడంగశంఖినీవచాభయాశుంఠిశతావరీసమం,
ఘృతేన లీఢం ప్రకరోతి మానవం త్రిభిర్దినైః శ్లోకసహస్రధారిణమ్.

తా. తిప్పతీగ, ఉత్తరేణి, వాయువిడంగములు, * శంఖిని, వస, శొంఠి, పిల్లి పీచర వీనిని చూర్ణించి నెయ్యితో కలిపి మూడుదినములు పుచ్చుకొనిన శ్లోకసహస్రమును వచించువాడగును. (ఇది జ్ఞాపకశక్తినిగూడ గలుగజేయును.)

### వాతజస్వరభేదమునకు కాసమర్దఘృతము

కాసమర్దరసం దత్వా భార్గీకల్కం శనైశ్శనైః,
సిద్ధం సర్పిర్హృతం హంతి స్వరభేదం మరుద్భవమ్. ౩౧

* కదలివేరు.

తా. కసివింద ఆకురసము, భార్గీకల్కము వీనిచే సిద్ధముచేయబడిన ఘృతమును పానముజేసిన వాతజస్వరభేదము మానును.

## వ్యాఘ్రీఘృతము

వ్యాఘ్రీస్వరసవిపక్వం రాస్నా వాట్యాలగోక్షురైస్సిద్ధం,
సర్పిస్స్వరోపఘాతం హన్యాత్కాసం చ పంచవిధమ్. 33

తా. వాకుడురసము, రాస్న, చిట్టాముట్టి, పల్లేరు వీనిచే సిద్ధముచేయబడిన ఘృతమును పానముజేసిన స్వరభేదము, పంచవిధకాసలు ఇవి నివర్తించును.

## పిత్తస్వరభంగమునకు శుంఠీఘృతము

శుంఠీత్వచో దుగ్ధతరూత్థితానాం ప్రవాళానాం చ పిష్ట్వా దుగ్ధే విపచేత్తు తేన,
కల్కేన యష్టీమధుకస్య వాపి సశర్కరం పిత్తగలామయఘ్నమ్.

తా. శొంఠి చూర్ణము, మఱ్ఱి మొదలగు క్షీరవృక్షముల యొక్క పట్టలచూర్ణము, పాలచే ఉడికించి చక్కెరచేర్చి పుచ్చుకొనినను, లేక యష్టిమధుకము చూర్ణించి నెయ్యి చక్కెరచేర్చి పుచ్చుకొనినను పిత్తజస్వరభేదము మానును.

## గోరక్షవటుకములు

రసభస్మ తామ్రలోహాశ్చ భావితస్తు త్రిసప్తధా,
క్షుద్రా ఫలరసైస్తద్వత్తుల్యా కార్యా వటీ శుభా. 34
ముఖస్థా నాశయేత్సద్యః స్వరభంగమసంశయం,
గోరక్షనాథైర్గదితా స్వరామయి కృపాళుభిః. 35

తా. * రసభస్మము, తామ్రభస్మము వీనిని వాకుడుపండ్ల రసముచే ౨౧ మార్లు భావనజేసి పెసలతో సమమగుమాత్రలుజేసి ముఖమునందుంచుకొని రసమును మింగుచుండిన స్వరభంగము నివర్తించును. ఇది గోరక్షనాథులచే స్వరభంగరోగులయందలి కృపచే జెప్పబడెను.

## గండూషము

ఆర్ద్రక స్వరసోపేతం సైంధవంచ కటుత్రికైః,
బీజపూరరసైస్సార్ధం గండూషః స్వరభంగజిత్. 36

తా. అల్లపురసమునందు సైంధవలవణము, త్రికటుకములు, మాదీఫలరసము వీనిని చేర్చి † గండూషముజేసిన స్వరభంగము నివర్తించును.

---

* రసభస్మ మనగా రససింధూరమును గ్రహించవలెను.

† గండూష మనగా నోటిలో నుంచుకొనుట.

స్వరభేదమునకుపథ్యములు

స్వేదో వస్తిర్ధూమపానం విరేకః కబళగ్రహః,
నస్యం బాలసిరావేధో యవా లోహితశాలయః. 38
హంసాటవీతామ్రచూడకేకిమాంసరసాస్సురాః,
గోఝంటికః శాకిమాచీ జీవన్తీ బాలమూలకమ్. 39
ద్రాక్షాపథ్యామాతులుంగం లశునం లవణార్ద్రకం,
తాంబూలం మరిచం సర్పిః పథ్యాని స్వరభేదినామ్. 3౯

తా. చెమటతీయుట, వస్తికర్మ, ధూమపానము, విరేచనము, ఔషధము నోటిలో ధరించుట, నస్యము, చిన్న సిరలలోనరక్తమునుదీయుట, యవలు యెఱ్ఱవడ్లు హంస అడవికోడి నెమలి వీనిమాంసరసము, పల్లేరుఆకు, కాచి ఆకు, జీవన్తి (పాల) కూర, లేత ముల్లంగి, ద్రాక్ష, కరక, మాదీఫలము, వెల్లుల్లి, ఉప్పు, అల్లము, తాంబూలము, మిరియాలు, నెయ్యి ఇవి స్వరభేదరోగమునకు పథ్యములని యెఱుంగవలయును.

అపథ్యములు

ఆమ్రకపిత్థం వకుళం శాలూకం జాంబవానిచ,
తిందుకాని కషాయాణి వమి స్స్వప్నం ప్రజల్పనమ్,
అన్నపానం విరుద్ధంచ స్వరభేదే వివర్జయేత్. ४०

తా. మామిడిపండు, వెలగపండు, పొగడపండు, తామరగడ్డలు, జంబూఫలము, నల్ల తుమికిపండ్లు, కషాయరసముగల ద్రవ్యములు, వాంతి, నిద్ర, విశేషముగమాటలాడుట, విరుద్ధాన్నపానములు ఇవి స్వరభేదమునకు అపథ్యములని తెలియవలయును.

కాస, శ్వాస, హిక్కా, స్వరభేదప్రకరణంనామ దశమోవిలాసః.

# ప్రమేహ ప్రకరణమ్.

ప్రమేహకర్మవిపాకము

చండాలీ గమనాత్సర్వః ప్రమేహవ్యాధిమాన్భవేత్,
క్షుత్పిపాసాతురశ్చైవ జాయతే తస్య నిష్కృతిః. ౧
చాంద్రాయణత్రయం కుర్యాద్వ్యవమథ్యం తథా పరం,
జావాలుయాత్సర్పిషా చైతాం జపేన్మంత్రాన్సమాహితః. ౨
ఇదమాపః ప్రవహత ఇతి ద్వాభ్యాం మేధాతిథిర్ఋషిః,

తా॥ చండాలస్త్రీసంపర్కముచేయువానికి మేహరోగము లేక మూత్రరోగము, పిపాసారోగము ఇవి జనించును. దీనికి చాంద్రాయణత్రయమును లేక యసమర్థ్యచాంద్రాయణము నాచరించి పిదప (ఇదమాపః ప్రవహత) ఇత్యాదిమంత్రజపము జేసి యీమంత్రముల తోడనే సహస్రాభ్యహోమముల జేసిన నది నివర్తించును. *

శూలమేహాకర్మవిపాకము

తిర్యగ్గామీ సశూలేన ప్రమేహేన యుతో భవేత్. ౩
కుర్యాత్సాంతపనాద్యంచ ప్రాయశ్చిత్తం యథావిధి,

తా॥ గుఱ్ఱము పీనుగ మొదలగు తిర్యగ్జంతువులయందు మైథునముజేసినవానికి శూల, మేహము జనించును. యథావిధిగ సాంతపనాదికృఛ్రంబుల నాచరించిన నది నివర్తించును.

వాతమేహాకర్మవిపాకము

పర్వవ్యవాయీ మనుజః కన్యాగామీ తథైవచ, ౪
వాతప్రమేహాయుక్తస్స్యాత్కుర్యాచ్చాంద్రాయణవ్రతం,

తా॥ అమావాస్య పూర్ణిమ మొదలగు పర్వతిథులయందు స్వస్త్రీగమనముజేసిన వానికిని, కన్యాగమనముజేసిన వానికిని వాతమేహము జనించును. చాంద్రాయణ ప్రాయశ్చిత్తమును జేసిన నది నివర్తించును.

మధుమేహాదికర్మవిపాకము

మధుమేహీ మాతృగామీస్యా సతతం జాయతే నరః. ౫
యో గచ్ఛే ద్భగినీం నిత్యమిక్షుమేహీ భవేన్నరః,
ప్రాయశ్చిత్తం క్రమాదత్ర షడ్వర్షాణ్యథ పంచ చ. ౬
త్ర్యబ్దమిత్యాచరేత్సమ్యక్ తతో రోగాత్ప్రముచ్యతే,

తా॥ మాతృగమనముజేసినవానికి మధుమేహము, తోబుట్టువుతోపొందినవానికి ఇక్షుమేహము కలుగును. మధుమేహము, ఇక్షుమేహము ఇవిగలవారలు షడబ్ద, పంచాబ్ద, త్ర్యబ్ద కృఛ్రంబుల నాచరించిన అవి నివర్తించును.

ప్రమేహానిదానము

ఆస్యా సుఖం స్వప్నసుఖం దధీని గ్రామ్యౌదకానూపరసాఃపయాంసి,
నవాన్నపానం గుడవైకృతంచ ప్రమేహహేతుః కఫకృచ్చ సర్వం,

* “ఇదమాపః” “ప్రవహతే” అనుమంత్రములకు రెండిటికిని మేధాతిథి ఋషి అని చెప్పి జపాదికముచేయవలెను.

తా. నిశ్చేష్టితుఁడుగ సుఖముగ కూర్చుండుట, మిగుల నిద్రించుట, పెరుగు త్రాగుట, గ్రామము ఉదకము జలప్రాంతము వీనియందుండు జంతువులమాంసరసము, పాలు, క్రొత్తబియ్యపుఅన్నము, క్రొత్తనీరు, గుడపక్వములగు భక్ష్యములు, కఫకరములగు సర్వపదార్థములు వీనిని మిక్కుటముగ సేవించిన ప్రమేహము జనించును.

## ప్రమేహసంప్రాప్తిభేదములు

నవాన్న దధిమద్యాంబు గుడధూమనిషేవణాత్,
దూషయంతి పలం మేదశ్శుక్లం మజ్జాం రసం రజః. ౮
జాయంతే వింశతిర్మేహా దశ సాధ్యాః కఫోత్థితాః,
పిత్తోత్థితాశ్చ షడ్యాప్యాశ్చతురో మారుతాత్త్యజేత్. ౯
సాధ్యాన్ యాప్యానసాధ్యాంశ్చ క్రమేణేత్థం వినిర్దిశేత్,

తా. క్రొత్తబియ్యపుఅన్నము, పెరుగు, మద్యము, ఉదకము, గుడకృతపదార్థములు, ధూమము వీనిని మిక్కుటముగ సేవించుటచే, మాంసము, మేదస్సు, శుక్రము, మజ్జ, రసము, రక్తము ఇవి దుష్టంబులై ఇరువది మేహముల జనింపఁజేయును. అందు కఫజనితంబులగు ౧౦ మేహములు సాధ్యంబులనియు, పిత్తజనితంబులగు ౬ మేహములు యాప్యంబులనియు, వాతజనితంబులగు ౪ మేహములు అసాధ్యంబులనియును క్రమముగ మేహరోగములయొక్క సాధ్యయాప్యకష్టసాధ్యములం దెలిసికొనవలయును.

## కఫాదిమేహసంప్రాప్తి

మేదశ్చ మాంసంచ శరీరజంచ క్లేదం కఫో వస్తిగతః ప్రదూష్య. ౧౦
కరోతి మేహాన్సముదీర్ణముష్ణైస్తానేవ పిత్తం పరిదూష్య చాపి,
క్షీణేషు దోషేష్వవకృష్య ధాతూన్సందూష్య మేహాన్కురుతేనిలశ్చ.
సాధ్యాః కఫోత్థా దశపిత్తజాష్షడ్యాప్యానసాధ్యాః పవనాచ్చతుష్కాః,
సమక్రియత్వాద్విషమక్రియత్వాన్మహాత్యయత్వాచ్చ యథాక్రమం తే.

తా. కఫము వస్తిగతమై ప్రకోపించి మేదస్సు, మాంసము, శరీరమునందలి రసము వీనిం జెరిచి కఫమేహమును గలుగంజేయును. ఇటులనే ఉష్ణపదార్థసేవనవలన పిత్తము ప్రకోపించి పైజెప్పంబడిన మేదఆదుల నన్నిటినిం జెరిచి పైత్తమేహమును గలుగంజేయును. లంఘనాదులచే పిత్తశ్లేష్మములు క్షీణించిన వాతము ప్రకోపించి మజ్జాదిధాతువుల నాకర్షించి వాటిని జెరిచి వస్తిముఖమునందు జేర్చి, వాతజమేహములను గలుగంజేయును. అందు ౧౦ మేహంబులు కఫజనితంబులగునుండును. అవి కఫహారకములగు కటుతిక్తాది సేవనక్రియలు

మేదోమాంసాదులును బక్కపలచని కటులిక్తాదిపదార్థసేవనక్రియలు వ్యాధిబలము ఇవి సమానంబులుగ నుండుటచే సాధ్యంబులుగనుండును. మరియు ౬ మేహములు పిత్తజన్యములుగనుండును. అవి పిత్తహారకమగు శీతమధురాదిపదార్థసేవనచే మేదు, ఆదిధాతువృద్ధి మేదు, ఆది ధాతువులును బక్కపలచనగును. కటులిక్తాదిపదార్థసేవనచే పిత్తవృద్ధియు గలుగు గాన యాప్యములని యెరుంగవలయును. మరియు ౪ మేహంబులు వాతజనితంబులుగ నుండును. అవి అతిగంభీరంబులుగనుండును. మజ్జాదిసప్తధాతువుల నాకర్షించి, మిక్కిలి బాధను గలుగజేయుటవలనను, పైజెప్పినరీతిగ విషమక్రియలగుటవలనను, అసాధ్యంబులని యెరుంగవలయును.

## పూర్వరూపము

దంతాదీనాం మలాఢ్యత్వం ప్రాగ్రూపం పాణిపాదయోః, ౧౩
దాహశ్చిక్కణతా దేహే తృట్ శ్వాసశ్చ ప్రజాయతే.

తా. దంతములు నాలుక దవడలు నేత్రములు కర్ణములు వీనియందు మాచిచేరి యుండుట, చేతులు కాళ్లు ఇవి మండుట, దేహము బంకగ నుండుట, దప్పి శ్వాస ఇట్టి లక్షణములు ప్రమేహరోగమునకు పూర్వరూపములని యెరుంగవలయును.

## వింశతిమేహములయొక్క భేదములు

ఉదకేక్షు సురా సాంద్ర సికతాశుక్ర శీతలాః
పిష్టలాలాశనైః క్షారాః క్షారహారిద్ర రక్తకాః. ౧౪
మంజిష్ఠా నీలకాలాశ్చ వసా మజ్జా మధూత్థితాః,
హాస్తిమేహో వింశతి స్స్యుర్జ్ఞాత్వా వర్ణేన లక్షయేత్. ౧౫

తా. ఉదకమేహము, ఇక్షుమేహము, సాంద్రమేహము, సురామేహము, సికతామేహము, శుక్రమేహము, శీతమేహము, పిష్టమేహము, లాలామేహము, శనైర్మేహము, క్షారమేహము, హారిద్రామేహము, రక్తమేహము, మంజిష్ఠామేహము, నీలమేహము, కాలమేహము, వసామేహము, మజ్జామేహము, మధుమేహము, హాస్తిమేహము ఇటుల మేహరోగంబులు యిరువదివిధంబులని వానివర్ణభేదములచే నెరుంగవలయును.

## కఫజనితదశమేహములవివరము

### ఉదకమేహలక్షణము

స్వచ్ఛం బహుసితం శీతం నిర్గంధముదకోపమం,
మేహ త్యుదకమేహేన కించిదావిలపిచ్ఛిలమ్. ౧౬

తా. నిర్మలముగను, అధికముగను, తెల్లగను, చల్లగను, గంధరహితముగను, ఉదక తుల్యముగను, కొంచెము కలుషముగను, జిగటగను మూత్రము వెడలుటయే ఉదకమేహ లక్షణమని యెఱుంగవలయును.

### ఇక్షుమేహలక్షణము

ఇక్షో రసమివాత్యర్థం మధురం చేక్షు మేహతః,

తా. చెఱకురసమువలె మధురముగ మిక్కుటముగ మూత్రమువెడలుటయే ఇక్షు మేహలక్షణమని యెఱుంగవలయును.

### సాంద్రమేహలక్షణము

సాంద్రీ భవేత్పర్యుషితం సాంద్రమేహం తముచ్యతే. ౧౭

తా. మూత్రమువిడిచిన యొకరఘామునకు పిదప పేరినయెడల దానిని సాంద్ర మేహమని యెఱుంగవలయును.

### సురామేహలక్షణము

సురామేహీ సురాతుల్యముపర్యచ్ఛమధోఘనం,

తా. మూత్రము కల్లువలె వెడలుట, మూత్రము పైభాగమున నిర్మలముగను, అధోభాగమున చిక్కగనుండుట ఇట్టి లక్షణములుగలది సురామేహమని యెఱుంగ వలయును.

### సికతామేహలక్షణము

మూత్రాణూన్సికతామేహీ సికతారూపిణోమలాన్. ౧౮

తా. మూత్రమున ఇసుకవలె కఫఖండములు వెడలిన దానిని సికతామేహమని యెఱుంగవలయును.

### శుక్లమేహలక్షణము

శుక్లాభః శుక్రమిశ్రం వా శుక్రమేహీ ప్రమేహతి,

తా. మూత్రము రేతస్సువలెనుండు శుక్రధాతుయుక్తముగ వెడలిన దానిని శుక్లమేహమని యెఱుంగవలయును.

### శీతమేహలక్షణము

శీతమేహీ సుబహుశో మధురం చాతి శీతలమ్. ౧౯

తా. మూత్రము మధురముగను, మిగుల శీతలముగను పలుమారువెడలిన దానిని శీతమేహమని యెఱుంగవలయును.

— పిష్టమేహలక్షణము —

సంహృష్టరోమా పిష్టేన పిష్టవద్బహుళం సితం,

తా॥ మూత్రము పిండితోకలిపిననీళ్ల వర్ణముగానుండుట, తెల్లగానుండుట, మూత్రము విడుచు కాలంబున రోమములు గగుర్పొడుచుట ఇట్టిలక్షణము గలది పిష్టమేహమని యెఱుంగవలయును.

— శనైర్మేహలక్షణము —

శనై శ్శనై శ్శనై ర్మేహీ మందం మందం ప్రమేహతి. ౨౦

తా॥ మెల్లమెల్లగను కొంచెముకొంచెముగను మూత్రము వెడలిన దానిని శనైర్మేహమని యెఱుంగవలయును.

— లాలామేహలక్షణము —

లాలా తంతుయుతం మూత్రం లాలామేహేన పిచ్ఛిలం,

తా॥ జొల్లువలె తంతుయుక్తముగను జిగటగను మూత్రము వెడలిన లాలామేహమని యెఱుంగవలయును.

## పి త్త జ న్య ప్ర మే హ ము లు.

— క్షారమేహలక్షణము —

గంధవర్ణరసస్పర్శైః క్షారేణ క్షారతోయవత్. ౨౧

తా॥ క్షారోదకమువలె గంధము, వర్ణము, రుచి, స్పర్శములం గలదిగ మూత్రము వెడలుటయే క్షారమేహలక్షణమని యెఱుంగవలయును.

— హారిద్రమేహలక్షణము —

హారిద్రమేహీ కటుకం హరిద్రా సన్నిభం దహాత్,

తా॥ కారముగను, పసుపువర్ణముగను తాపయుక్తముగను మూత్రము వెడలిన దానిని హరిద్రామేహలక్షణమని యెఱుంగవలయును.

— రక్తమేహలక్షణము —

విస్రముష్ణం సలవణం రక్తాభం రక్తమేహతః. ౨౨

తా॥ దుర్గంధముగను, ఉష్ణముగను, ఉప్పగను, రక్తమువలె నెఱ్ఱగను మూత్రము వెడలిన దానిని రక్తమేహమని యెఱుంగవలయును.

— మంజిష్ఠామేహలక్షణము —

విస్రం మాంజిష్ఠమేహేన మంజిష్ఠా సలిలోపమం,

తా. మద్గంధముగను, మంజిష్ఠాకషాయము వంటి వర్ణముగలదిగను మూత్రము వెడలిన దానిని మంజిష్ఠామేహమని యెఱుంగవలయును.

నీలమేహ కాలమేహ లక్షణములు

నీలమేహేన నీలాభం కాలమేహీ మషీనిభమ్. ౨౩

తా. నీలవర్ణముగ మూత్రము వెడలిన దానిని నీలమేహమనియు, బొగ్గువలె నల్లగ మూత్రము వెడలినదానిని కాలమేహమనియును తెలిసికొనవలయును.

## వాతజనిత మేహచతుష్టయము.

మజ్జామేహలక్షణము

మజ్జాభం వా సమజ్జం వా మజ్జా మేహీ ముహుస్త్యజేత్.

తా. మజ్జతో సమమగువర్ణముగలదిగాని లేక మజ్జాయుక్తముగాని పలుమారు మూత్రము వెడలిన దానిని మజ్జామేహమని యెఱుంగవలయును.

వసామేహలక్షణము

వసామేహీ వసామిశ్రం వసాభం మూత్రయేన్ముహుః. ౨౪

తా. వసతోఁగలసిగాని, వసతో సమానముగగాని పలుమారు మూత్రము వెడలిన దానిని వసామేహమని యెఱుంగవలయును.

హస్తిమేహలక్షణము

హస్తీ మత్త ఇవాజస్రం మూత్రం వేగవివర్జితం,
సలసీకం విబద్ధంచ హస్తిమేహీ ప్రమేహతి. ౨౫

తా. మదపుటేనుగుమదముతో సమానముగను, యెల్లప్పుడు వేగరహితముగను, త్వఙ్మాంసమధ్యగతరసయుక్తముగను నిలిచినిలిచి మూత్రము వెడలిన హస్తిమేహమని యెఱుంగవలయును.

మధుమేహలక్షణము

మధుమేహే మధుసమం మధువత్తస్య లక్షణం,

తా. మూత్రము తేనెవలె వెడలినపిదప నామూత్రమును చీమలు, ఈఁగలు ఇవి ముసురుకొనిన దానిని మధుమేహమని యెఱుంగవలయును.

శ్లేష్మ మేహోపద్రవములు

అవిపాకో రుచిశ్ఛర్ది ర్నిద్రా కాసస్స పీనసః. ౨౬
ఉపద్రవా భవంత్యేతే మేహానాం కఫజన్మనాం,

తా॥ అతిశ్లేష్మము, అరుచి, వాంతి, నిద్ర, దగ్గు, పడిశము ఇవి కఫజనితమేహోపద్రవములని తెలిసికొనవలయును.

పైత్యజమేహోపద్రవములు

వస్తి మేహనయో స్తోదో ముష్కావదరణం జ్వరః ౨౭
దాహ స్తృష్ణామ్లికా మూర్ఛా విడ్భేదః పిత్తజన్మనాం,

తా॥ పొత్తికడుపు, మేఢ్రము పిసియుండు సూదులతో పొడిచినటుల బాధ గలుగుట, వృషణములయందలి చర్మముపగులుట, జ్వరము, తాపము, దప్పి, పులితేనుపులు, మలముఉండలై వెడలుట ఇవి పిత్తజనిత మేహోపద్రవములని తెలిసికొనవలయును.

వాతజమేహోపద్రవములు

వాతజనాముదావర్తః కంఠహృద్గ్రహలోలతాః. ౨౮
శూలమున్నిద్రతా శోషః కాసశ్శ్వాసశ్చ జాయతే,

తా॥ ఉదావర్తరోగము జనించుట, కంఠము వక్షస్థలము ఇవి బంధింపబడినటుల నుండుట, సర్వరసములయందిచ్ఛ, శూల, నిద్రలేకయుండుట, శోష, పొడిదగ్గు, శ్వాస, ఇవి వాతజనితమేహోపద్రవములని తెలిసికొనవలయును.

అసాధ్యమేహలక్షణము

యథోక్తోపద్రవావిష్టం హ్యతిప్రసృతవేదనమ్. ౨౯
పిటికా పీడితం ఘోరం ప్రమేహో హంతి మానవం,

తా॥ పైనజెప్పఁబడిన అవిపాకాద్యుపద్రవయుక్తుడై మూత్రముచు మిగుల వేదనాసహితముగ విడుచువాడై ముందుజెప్పబోయెడు శరావికాదిపిటికాయుక్తుడైయుండు మేహరోగి మరణమును జెందునని యెఱుంగవలయును.

*స్త్రీలకు ప్రమేహోత్పత్తికలుగకయుండుటకు కారణము

రజః ప్రవర్తతే యస్మా న్మాసి మాసి విశోధయత్. ౩౦
సర్వాన్ శరీరదోషాంశ్చ న ప్రమేహా స్త్వతస్త్రియాః,

తా॥ స్త్రీకి ప్రతిమాసమున శరీరమునందు సమస్తదోషములను శోధించుచు రజస్సు బయలువెడలుగాన ప్రమేహము జనించనేరదు.

అసాధ్యలక్షణము

జాతః ప్రమేహీ మధుమేహినోవా నసాధ్యఉక్తస్సహిబీజదోషాత్.

---

* ఇది ప్రత్యక్షశాస్త్రాదిప్రమాణవిరుద్ధమయిన విషయముగాన విజ్ఞులచే నంగీకరింపబడదు.

యేచాపి కేచిత్కులజావికారా భవంతి తాంశ్చ ప్రవదంత్యసాధ్యాన్,

తా. మధుమేహముగల పురుషునికి జనించిన వానికి గలుగు ప్రమేహరోగము బీజదోషమువలన జనించినదిగాన అసాధ్యము. మరియు కుష్ఠాపస్మారాదిరోగంబులు సగా వంశానుక్రమముగ జనించెనేని అవియును అసాధ్యంబులని యెఱుంగవలయును.

మధుమేహోత్పత్తికారణము

ఏవం సర్వే ప్రమేహాశ్చ కాలేనా ప్రతికారిణః. ౩౨
మధుమేహత్వమాయాంతి తదాఽసాధ్యా భవంతి హి,

తా. పైచెప్పంబడిన సమస్తప్రమేహములు సకాలమున చికిత్సారహితంబులయ్యెనేని కాలక్రమముగ మధుమేహముగ పరిణమిల్లి అసాధ్యంబులగును.

మధుమేహమున రెండుప్రకారములు

మధుమేహో మధుసమం జాయతే స కిల ద్విధా. ౩౩
క్రుద్ధే ధాతుక్షయాద్వాయౌ దోషావృతపథేథవా,

తా. మధుమేహమునందు మూత్రము తేనెతోసమానముగనుండునది ధాతుక్షయజన్యవాతప్రకోపజమనియు, కఫాదిదోషములచే మూత్రమార్గము నడ్డగింపబడుటచే గల్గునదియుఁ ఇటుల రెండుకారణములచే ౨ విధంబులుగ జనించును.

బహుమూత్రలక్షణము

శోషస్తాపోంగకార్శ్యం చ బహుమూత్రం తృషా భ్రమః. ౩౪
అసామర్థ్యం సర్వగాత్రేషు మేహోయం బహుమూత్రకః,

తా. ధాతుశోష, తాపము, శరీరకార్శ్యము, బహుమూత్రము, దప్పి, భ్రమ ఇవి గలుగుట సర్వావయవములయందు సత్వహీనముగనుండుట ఇట్టిలక్షణములుగలది బహుమూత్రరోగమని యెఱుంగవలయును.

బహుమూత్రలక్షణము

కార్శ్యం స్వేదోంగగంధః కరపదరసనా నేత్రకర్ణోపదాహాః. ౩౫
కాసశ్శైథిల్యమంగేరుచిరపిపిటకాకంఠతాల్వోష్ఠశోషః,
దాహశ్శీతప్రియత్వం ధవళిమతనుతాశ్రాంతతాపీతమూత్రం ౩౬
మూత్రస్థా మక్షికాద్యాశ్చిరమపి బహుమూత్రాఖ్యరోగేప్రవృద్ధే,

తా. బహుమూత్రము వృద్ధినిజెందెనేని కృశత్వము, స్వేదము, శరీరమునందు దుర్గంధము, అరికాళ్లు, అరిచేతులు, నాలుక, నేత్రములు, కర్ణములు వీనియందు తాపము, దగ్గు, శరీరము వదలినటులనుండుట, అరుచి పిటకములు ఇవి జనించుట, కంఠము దవడలు

పోవుట, శరీరమునందు తాపము, శీతపదార్థములయందిచ్ఛ, శరీరము తెల్ల బారుట, ... మూత్రమునందు ఈగలు మొద లగునవి ముసురుట ఇట్టి లక్షణములు గలిగియుండును.

## పిటికాభేదములు

ప్రమేహిణాం ప్రజాయంతే పిటికాస్సర్వసంధిషు ౩౭
శరావికా కచ్ఛపికా జాలినీ వినతాలజీ,
మసూరికా సర్షపికా పుత్రిణీ సవిదారిణీ. ౩౮
విద్రధిశ్చేతి పిటికాః ప్రమేహోపేక్షయా దశ,
సంధిమర్మసు జాయంతే మాంసలేషు చ ధామసు. ౩౯

తా. మేహరోగమునందు సకాలమున చికిత్సజేయక ఉపేక్షజేసిన సకలసంధుల యందు శరావిక, కచ్ఛపిక, జాలినీ, వినత, అలజీ, మసూరికా, సర్షపికా, పుత్రిణీ, విదారిణీ, విద్రధి ఇటుల ౧౦ విధంబులగు ప్రమేహపిటికలు జనించును.

## పిటికాలక్షణము

అంతోన్నతా మధ్యనిమ్నా శ్యావా క్లేదరుజాన్వితా,
శరావమాన సంస్థాన పిటికా స్యాచ్ఛరావికా. ౪౦
గౌరసర్షపసంస్థానా తత్ప్రమాణా చ సర్షపీ,
సదాహా కూర్మసంస్థానా జ్ఞేయా కచ్ఛపికా బుధైః. ౪౧
జాలినీ తీవ్రదాహా తు మాంసజాలసమావృతా,
అవగాఢరుజాక్లేదా పృష్ఠే వా ప్యుదరేపి వా. ౪౨
మహతీ పిటికా నీలా సా బుధైర్వినతా స్మృతా,
మహత్యల్పచితా జ్ఞేయా పిటికా సా తు పుత్రిణీ. ౪౩
మసూరదళసంస్థానా విజ్ఞేయా సా మసూరికా,
రక్తా సితా స్ఫోటయుతా దారుణాత్వలజీమతా. ౪౪
విదారీ కందవృత్తా చ కఠినాచ విదారికా,
విద్రధేర్లక్షణైర్యుక్తా జ్ఞేయా విద్రధికా తు సా. ౪౫

తా. చుట్టూ ఉన్నతముగను, మధ్య పల్లముగను, నలుపువర్ణముగలదిగను, క్లేదము, పోట్లు ఇవిగలిగి మూకుడువలె నుండునది, శరావికయనియును, తెల్లఆవాలవలె జనించి వానితో తుల్యములుగనుండిన సర్షపికయనియును, మంటలతోగూడి తాబేటిపెంకువలె నుండునది కచ్ఛపికయనియును, మిగుల మంటలతోగూడి దుర్మాంసముచే సాక్రమింపబడి

మయుండునది జాలినియనియును, వీపునగాని ఉదరమునందుగాని నీలవర్ణముగలదిగ పిటిక జనించి లోపల పోట్లు తడి ఇవిగలిగి గొప్పగానుండునది కచ్ఛపికయనియును. సన్నపిటికలతో జుట్టబడి గొప్పగ జనించిన నొకపిటిక పుత్రిణియనియును, విదశెనాబద్ధలతో పల్ల్యముగనుండునది మసూరికయనియును, ఎఱ్ఱగానైన లేక తెల్లగగాని జనించి సన్నపిటికలతోగూడి దారుణముగనుండునది అలజియనియును, నేలగుమ్ముడుగడ్డవలె గుండ్రనై కఠినముగనుండిన విదారికయనియును, విద్రధిలక్షణములుగలది విద్రధియనియును తెలియంగవలయు.

## అసాధ్యపిటికాలక్షణము

గుదే హృది శిరస్యంసే పృష్ఠే మర్మసు చోత్థితాః,
సోపద్రవా దుర్బలాగ్నేః పిటికాః పరివర్జయేత్. ౪౬

తా. అగ్నిపుష్టిలేనిమనుజునికి గుదము, హృదయము, శిరస్సు, వీపు, మర్మస్థానములు వీనియం దుపద్రవసహితములుగ జనించిన పిటికలు అసాధ్యంబులని యెఱుంగవలయును.

## పిటికోపద్రవములు

తృట్కాసమాంససంకోచ మోహహిక్కా మదజ్వరాః,
విసర్పమర్మసంరోధాః పిటికానాముపద్రవాః. ౪౭

తా. దప్పి, కాస, మాంససంకోచము, మోహము, ఎక్కిళ్లు, మదము, జ్వరము, విసర్పి, మర్మస్థానములు బిగబట్టుట ఇవి పిటికోపద్రవములని యెరుంగవలయును.

## మర్మస్థానవివరము

భ్రూమధ్యే మూర్ధమధ్యే చ కంఠేచ శిరసస్థలే,
హృదయే నాభిమధ్యే చాప్యక్షోర్వృషణయోరపి. ౪౮
గుల్ఫయోర్జంఘయోః కట్యాం పాదాంగుష్ఠే వ్యవస్థితం,
తర్జన్యాం బాహుమూలేచ మర్మస్థానం చతుర్దశ. ౪౯

తా. కనుబొమలమధ్యప్రదేశము, శిరోమధ్యప్రదేశము, కంఠము, *శిరస్సు, హృదయము, నాభిమధ్యము, నేత్రములు, వృషణములు, చీలమండలు, పిక్కలు, నడుము, కాలిబొటనవ్రేలు, తర్జని, బాహుమూలము ఈ ౧౪ మర్మస్థానములయందుబుట్టిన ప్రమేహపిటికలు అసాధ్యములని యెరుంగవలయును.

## మేహరోగమునందు మూత్రపరీక్ష

వాతపిత్తకఫమేహా సముత్థం మూత్రమగ్నినిహితం పరిపాకాత్

* శిరస్సుయొక్క ఇతరభాగమని యర్థము.

...స్తస్య భాగవశిష్టం కల్కసముద్భవతి చేత్తదసాధ్యమ్. ౫౦

తా. వాతజమేహరోగియొక్క మూత్రమును పాత్రయందుబట్టి సన్నపుసెగను కాచిన యెడ చిక్కనై యైదు అయిదవభాగము మలము మిగిలినను, పిత్తజమేహరోగి యొక్క మూత్రము ఇటులజేసిన ౭ వభాగముమిగిలినను, కఫజమేహరోగియొక్క మూత్రము ఆటులనే చేసిన తొమ్మిదవభాగము మిగిలినను అసాధ్యంబులని యెరుంగ వలయును.

## అన్యమూత్రపరీక్ష

అతిరక్తం మేహరోగే జ్వరే హారిద్రవర్ణకం,
జ్వరే వా మేహరోగే వా హ్యసాధ్యం బహుమూత్రకమ్. ౫౧

తా. మూత్రము మేహరోగమునందు, మిక్కిలి యెఱ్ఱగను, జ్వరమునందు పసుపు వర్ణముగనుండు. జ్వరమునందు గాని ప్రమేహరోగమునందుగాని అట్టిమూత్రము జనించెనేని అసాధ్యమని తెలియవలయును.

యస్య మూత్రం స్రవేత్తైల మధుమద్యనిభం స్రవేత్,
యమేన నీయతే శీఘ్రం కారితః పశువద్ధ్రువమ్. ౫౨

తా. ఏ ప్రమేహరోగియొక్కమూత్రము తైలము, తేనె, మద్యము వీనివలె వెడలునో ఆరోగి యమునిచే శీఘ్రముగ సాకర్షింపబడునని తెలియవలయును.

## కఫజన్యమేహములకు లోధ్రాదికషాయము

లోధ్రాభయాకట్ఫలముస్తకానాం విడంగపాఠార్జునధన్వకానాం,
కదంబసాలార్జునదీప్యకానాం విడంగదార్వీ ఘనశాల్మలీనామ్. ౫౩
చత్వారఏతే మధునా కషాయాః కఫప్రమేహేషు నిషేవణీయాః,

తా. లొద్దుగ, కరక్కాయలు, కాయఫలము, తుంగముస్తలు వీనినికషాయము నందుగాని; వాయువిడంగములు, విషబొద్దివేరు, మద్దిపట్ట, దూలగొండివేళ్లు వీనికషాయము నందుగాని; కడిమిపట్ట, వేపపట్ట, మద్ది, ఓమము వీనికషాయమునందుగాని; వాయువిడంగ ములు, మానిపసపు, తుంగముస్తలు, బూరుగపట్ట వీనికషాయమునందుగాని తేనెచేర్చి పుచ్చుకొనిన కఫజనితప్రమేహములు మానును.

## కఫజనితదశమేహములకు కషాయములు

హారీతకీ కట్ఫలముస్తలోధ్రాః పాఠా విడంగార్జునధన్వయాసాః. ౫౪
ఉభే హరిద్రే తగరం విడంగం కదంబసాలార్జునదీప్యకాశ్చ,
దార్వీవిడంగం ఖదిరో ధవశ్చ సురాహ్వకుష్ఠార్జునచందనాని. ౫౫

దార్వగ్నిమంథౌ త్రిఫలాసపాఠా పాఠా చమూర్వాచతథాశ్వదంష్ట్రా,
యవాన్యుశీరౌహ్యభయాగుడూచీ జంబూశివాచిత్రకసప్తపర్ణాః. ౧౮
పాదైఃకషాయాః కఫమేహినాంతే దశోపదిష్టా మధుసంప్రయుక్తాః,
జలప్రమేహేక్షురసప్రమేహే సాంద్రప్రమేహే చ సురాప్రమేహే,
పిష్టప్రమేహేపిచ శుక్రమేహే క్రమాదమీస్యుస్సికతాప్రమేహే,
శీతప్రమేహేచ శనైఃప్రమేహే లాలాప్రమేహే పిసుఖాయతేషామ్.

తా. కరక్కాయ, కాయఫలము, తుంగముస్తలు, లొద్దుగ వీనికషాయమునందు గాని; విషబొద్దివేళ్ళు, వాయువిడంగములు, మద్దిచెక్క, దూలగొండి వీనికషాయమునందు గాని; పసపు, మానిపసపు, గ్రంథితగరము, వాయువిడంగములు వీనికషాయమునందుగాని; కడిమివేరుపట్ట, యేపెచెక్క, మద్దిపట్ట, ఓమము వీనికషాయమునందుగాని; మానిపసపు, వాయువిడంగములు, చంద్రచక్క, ధవవృక్షము వీనికషాయమునందుగాని; దేవదారు, కోష్ఠము, మద్దిపట్ట, చందనము వీనికషాయమునందుగాని; మానిపసపు, కూరనెల్లివేళ్ళు, త్రిఫలములు, విషబొద్దివేళ్ళు వీనికషాయమునందుగాని; ఓమము, వట్టివేళ్ళు, కరక్కాయలు, తిప్పతీగ వీనికషాయమునందుగాని, నేరేడుచెక్క, ఉశిరికెవొలుపు, చిత్రమూలము వీడాకుల ఆరటిగెడ్డ వీనికషాయమునందుగాని తేనెచేర్చి పుచ్చుకొనిన క్రమముగ కఫజనితంబులగు జలప్రమేహము, ఇక్షుమేహము, సాంద్రమేహము, సురామేహము, పిష్టమేహము, శుక్రమేహము, సికతామేహము, శీతమేహము, శనైర్మేహము, లాలామేహము ఈపది మేహంబులు నివర్తించును.

### పిత్తజమేహసామాన్యకషాయము

లోధ్రార్జునోశీరకుచందనానామరిష్టవాలామలకాభయానాం,
ధాత్ర్యర్జునారిష్టకవత్సకానాం నీలోత్పలాజాజినికాఞ్జనానామ్. ౧౯
చత్వారఏతేవిహితాః కషాయాః పిత్తప్రమేహేమధుసంప్రయుక్తాః,

తా. లొద్దుగ, మద్దివేరుపట్ట, వట్టివేరు, రక్తచందనము వీనికషాయమునందుగాని; వేపయీనెలు, కురువేరు, ఉశిరికెవొలుపు, కరక్కాయ వీనికషాయమునందుగాని; ఉశిరికెవొలుపు, మద్దిపట్ట, వేపయీనెలు, కొడిశపాల వీనికషాయమునందుగాని; నల్లకలువకాడలు, జీలకఱ్ఱ, పసపు, మద్దివేరుపట్ట వీనికషాయమునందుగాని తేనెచేర్చి పుచ్చుకొనిన పిత్తజమేహములు మానును.

### పిత్తజప్రమేహములకు విశేషకషాయములు

ఉశీరలోధ్రాగురుచందనానాముశీరముస్తామలకాభయానామ్. ౨౦

పటోల నింబామలకామృతానాంముస్తాభయాపుష్కరవృక్షకాణాం,
లోధ్రాంబుకాలీయకధాతకీనాం విశ్వార్జునానాం మిశికోత్పలానామ్,
మాంజిష్ఠహారిద్రకనీలకాలక్షారాఖ్యరక్తే క్రమశః కషాయాః,

తా. వట్టివేళ్ళు, లొద్దుగ, చందనము వీనికషాయము; వట్టివేళ్ళు, తుంగముస్తలు, ఉశిరికెవొలుపు, కరక్కాయ వీనికషాయము; చేదుపొట్ల, వేపయీనెలు, ఉశిరికెవొలుపు, తిప్పతీగె వీనికషాయము; తుంగముస్తలు, కరక్కాయ, పుష్కరమూలము వీనికషాయము; లొద్దుగ, మరువేరు, మానిపసపు, ఆరెపువ్వు వీనికషాయము వీనిని క్రమముగ మాంజిష్ట మేహము, హారిద్రమేహము, నీలమేహము, కాలమేహము, క్షారమేహము, రక్తమేహము వీనియందు సేవించిన నివర్తించును.

### కఫవాతజమేహమునకు కషాయము

హరీతకీ కట్ఫలముస్తలోధ్రైః కుచందనోశీరకృతః కషాయః. ౬౨
క్షౌద్రేణయుక్తః కఫవాతమేహం నిహంతి పీతా రజసా చ పీతః,

తా. కరక్కాయ, కాయఫలము, తుంగముస్తలు, లొద్దుగ, రక్తచందనము, వట్టివేళ్ళు వీనిని కషాయముబెట్టి అందు తేనె, పసపుచూర్ణమునుచేర్చిపుచ్చుకొనిన కఫజవాత మేహము నివర్తించును.

### పిత్తవాతజమేహమునకు కషాయము

విడంగం రజనీ ద్వంద్వం ఖదిరోశీరపూగజః. ౬3
క్వాథఃపీతః ప్రగేహంతి మేహం పిత్తానిలోద్భవమ్,

తా. వాయువిడంగములు, పసపు, మానిపసపు, చంద్రచావ, వట్టివేళ్ళు, పోకలు వీనిని కషాయముబెట్టి ప్రాతఃకాలమునందు పుచ్చుకొనిన పిత్తవాతజన్య మేహము నివర్తించును.

### త్రిఫలాదికషాయము

త్రిఫలాదారుదార్వ్యబ్దకాథః క్షౌద్రేణ మేహహా. ౬౪
గుడూచ్యాస్స్వరసః పీతో మధునా సర్వమేహజిత్,

తా. కరక, తాడి, ఉశిరికెలు, మానిపసపు, తుంగముస్తలు వీనిని కషాయముబెట్టి అందు తేనెచేర్చిగాని, తిప్పతీగెస్వరసమునందు తేనెచేర్చిగాని పుచ్చుకొనిన సర్వమేహములు నివర్తించును.

### అన్యత్ త్రిఫలాదికషాయము

ఫలత్రికం దారునిశావిశాలముస్తాచ నిష్క్వాథ్యనిశాసమేతమ్. ౬౫
పిబేత్కషాయం మధునా ప్రయుక్తం సర్వప్రమేహేషు సముత్థితేషు

తా. కరక, తాడి, ఉశీరికలు, దేవదారు, పసపు, పాపరవేరు, తుంగముస్తలు వీనిని కషాయముబెట్టి అందు పసపుచూర్ణము, తేనెచేర్చి పుచ్చుకొనిన సర్వమేహములు నివర్తించును.

### పలాశశతపుష్పకషాయము

పలాశశతపుష్పాణాం క్వాథశ్శర్కరయా యుతః. ౬౬
నిషేవితః ప్రమేహాంశ్చ హంతి నానావిధానపి,

తా. మోదుగపట్ట సోపు వీనిని కషాయముబెట్టి అందు శర్కరకలిపి పుచ్చుకొనిన సర్వమేహములు నివర్తించును.

### విడంగాదికషాయము

విడంగ రజనీయష్టి విశ్వా గోక్షురకైః కృతః. ౬౭
కషాయో మధునా హంతి ప్రమేహాన్ దుస్తరానపి,

తా. వాయువిళంగములు, పసపు, యష్టిమధుకము, శొంఠి, పల్లేరు, వీనిని సమభాగములుగ కషాయముబెట్టి తేనె చేర్చి పుచ్చుకొనిన దుస్తరములగు ప్రమేహములు నశించును.

### కపిత్థనిర్యాసకషాయము

కపిత్థనిర్యాసవరాబ్దకం చ కార్పాసగుంజాకతకాస్థిదార్వీ. ౬౮
త్వక్కైంశుకం తింత్రిణిబీజకంచ సిద్ధం జలం మేహహరం సమధూప్తం,

తా. వెలగబంక, త్రిఫలములు, తుంగముస్తలు, పత్తిగింజలు, గురుగింజలు, చిల్లగింజలు, మానిపసపు, మోదుగచెక్క, చింతగింజలు వీనినన్నియు సమభాగములుగజేర్చి కషాయముబెట్టి అందు తేనెచేర్చి పుచ్చుకొనిన సర్వమేహములు నశించును.

### ఏలాదిచూర్ణము

ఏలా శిలాజతుకణా, పాషాణోద్భేదినిర్మితం చూర్ణమ్. ౬౯
తండులజలేన పీతం ప్రమేహరోగం హరత్యాశు,

తా. ఏలకులు, శిలాజితు, పిప్పళ్లు, పాషాణభేది,(కొండపిండివేళ్లు) వీనిని చూర్ణించి బియ్యపుకడుగుతో పుచ్చుకొనిన ప్రమేహములు నశించును.

### * మూత్రరోధమునకు కర్కట్యాదిచూర్ణము

కర్కటీ బీజసింధూత్థ త్రిఫలా సమభాగికమ్. ౭౦
పీతముష్ణాంభసా చూర్ణం మూత్రరోధం నివారయేత్,

* ఇది యీప్రకరణమునం దప్రస్తుతము.

తా. దోసవిత్తులు, సైంధవలవణము, కరక, తాడి, ఉసిరికలు వీనిని సమభాగములుగ చూర్ణించి ఉష్ణోదకముతో పుచ్చుకొనిన మూత్రనిరోధము నివర్తించును.

* త్రిఫలాదిచూర్ణము

ఏకా హారీతకీ యోజ్యా ద్వౌ చ యోజ్యౌ విభీతకౌ. ౭౧
చత్వార్యామలకాన్యేవ త్రిఫలైషా ప్రకీర్తితా,
త్రిఫలా శోథమేహఘ్నీ నాశయేద్విషమజ్వరాన్. ౭౨
దీపనీ శ్లేష్మపిత్తఘ్నీ కుష్ఠహంత్రీ రసాయనీ,
సర్పిర్మధుభ్యాం సంయుక్తా సేవ్యా నేత్రామయాన్జయేత్. ౭౩

తా. కరక్కాయ ౧ భాగము, తానికాయ ౨ భాగములు, ఉశిరికవొలుపు ४ భాగములు వీనిని చూర్ణించి నెయ్యి తేనెచేర్చిపుచ్చుకొనిన వాపు, మేహము, విషమజ్వరము, శ్లేష్మపిత్తము, కుష్ఠము, నేత్రరోగము వీనిని నశింపంజేయుటయేగాక అగ్నిదీప్తిని సగా గలుగంజేయును.

తలపోటకచూర్ణము

తలపోటకపంచాంగం ఛాయాశుష్కం విచూర్ణయేత్,
తదర్ధ మప్యామలకం తదర్ధం రజనీద్వయమ్. ७४
మధుతక్రేణ వా పీతం సర్వమేహాపహం పరం,

తా. తంగేడుసమూలము నీడనుయెండించి చూర్ణించి చూర్ణమునకు సగము ఉశిరికచూర్ణము, ఉశిరికచూర్ణములో సగము పసపు మానిపసపు వీనిచూర్ణము, ఇవి యన్నియు నేకముగ కలిపి తేనెతోగాని మజ్జిగతోగాని సేవించిన సర్వమేహములు నివర్తించును.

శిలాజితుచూర్ణము

శుద్ధశిలాజితు మాక్షీకమధుకం వ్యోషవిళంగఫలత్రయయుక్తమ్.
సర్వసమంతలపోటకబీజం చూర్ణమిదం దశమేహముపోహేత్,

తా. శుద్ధిజేసిన శిలాజతు, శుద్ధిజేసిన హేమమాక్షీకము, యష్టిమధుకము, త్రికటుకములు, వాయువిడంగములు, త్రిఫలములు వీనిని సమముగచేర్చి చూర్ణించి యీచూర్ణమునకుసమము తంగేడువిత్తులచూర్ణమును జేర్చి కర్షమువంతున తేనెతో సేవించిన సర్వమేహములు మానును.

---

* ఇదియుంప్రమేహమునకుగూడ పనికివచ్చునని నిఘంటులో జెప్పబడినది యిచ్చట వ్రాయబడెను.

**బహుమూత్రములకు తాలేశ్వరరసము**

మృతం సూతం మృతం వంగం మృతం లోహాభ్రకేసమం. ౨౬
మర్దయేన్మధునా సార్ధం రసోయం తాలకేశ్వరః,
మాషైకం భక్షయేత్ప్రాద్రే బహుమూత్రాపనుత్తయే. ౨౭

తా. రసభస్మము, వంగభస్మము, లోహభస్మము, అభ్రకభస్మము వీనినన్నియు సమముగఁజేర్చి ఖల్వమునందునిచి తేనెపైచి మర్దించిన తాలేశ్వరరసమనంబడు. దీనినొక మాషప్రమాణము తేనెతో పుచ్చుకొనిన బహుమూత్రము నివర్తించును.

**సర్వమేహములకు వంగేశ్వరరసము**

శుద్ధసూతం సమం గంధం వంగంచ ద్విగుణం భవేత్,
ఏకత్ర మర్దయేత్సర్వం వల్లమేకం ప్రమేహిణామ్. ౨౮
శర్కరామధుసంయుక్తం పథ్యం చ క్షారవర్జితం,
ఏష వంగేశ్వరో నామ్నా సర్వమేహనికృంతనః. ౨౯

తా. శుద్ధరసము ౧ భాగము, శుద్ధగంధకము ౧ భాగము, వంగభస్మము ౨ భాగములు వీనిని నేకముగఁజేర్చి చూర్ణించి వల్లప్రమాణము తేనె శర్కరతో సేవించి ఉప్పు, పులుసు, మొదలగువానిని వర్జించిన సర్వమేహములు నివర్తించును.

**ప్రమేహబద్ధరసము**

సూతభస్మమృతం కాంతం ముండభస్మశిలాజతు,
తుత్థం తాప్యం శిలావ్యోషం త్రిఫలాం కోలబీజకమ్. ౩౦
కపిత్థం రజనీచూర్ణం భృంగరాజేన భావయేత్,
త్రింశద్వారం విశోష్యాథ మధుయుక్తం లిహేత్సదా. ౩౧
నిష్కమాత్రం హరే న్మేహా న్మేహబద్ధరసో మహాన్,
మహానింబస్య బీజాని పిష్ట్వా షట్సంమితాని చ. ౩౨
పలతండులతోయేన ఘృతనిష్కద్వయేన చ,
ఏకీకృత్య పిబేచ్చాను హంతి మేహం చిరంతనమ్. ౩౩

తా. రసభస్మము, కాంతభస్మము, లోహభస్మము, శిలాజితుభస్మము, తుత్థభస్మము, హేమమాక్షికభస్మము, మణిశిలభస్మము, శొంఠి, పిప్పలి, మిరియాలు, కరక, తాడి, ఉశిరికలు, రేగువిత్తులు, వెలగవేరు, పసపు వీనినన్నియు సమభాగములుగఁజేర్చి చూర్ణించి గుంటగలగరరసముతో ౩౦ భావనలుచేసి యెండించి తేనె అనుపానములో నిష్క-

ప్రమాణము ఔషధమును సేవించిన మేహము నివర్తించును. పిదప * మహానింబబీజ ములు ౬ చూర్ణించి ౧ పలము బియ్యపుకడుగునందుకలిపి ౨ నిష్కములనెయ్యిచేర్చి సేవించిన చిరకాలముగనుండు మేహము నివర్తించును.

హరిశంకరరసము

సూతాభ్రమామలజలైస్సప్తవారం విభావయేత్,
హరిశంకరసంజ్ఞస్స్యాద్రసస్సర్వప్రమేహనుత్. ౧౪

తా. రసభస్మము, అభ్రకభస్మము వీనిని ఉశిరికరసమునందు ౭ మార్లు భావనజేసిన హరిశంకరరసమనంబడును. దీనిని సేవించిన సర్వమేహములు నశించును.

మేఘనాదరసము

సూతం కాంతం గంధతీక్ష్ణే తాప్యం వ్యోషం ఫలత్రికం,
శిలాజతు శిలాం కోలబీజం రాత్రికపిత్థకే. ౧౫
త్రిస్సప్తకృత్వో భృంగాద్భిర్భావయేన్నిష్కమానకం,
మధునా మేఘనాదోయం సర్వమేహాన్వినాశయేత్. ౧౬

తా. రసభస్మము, కాంతభస్మము, గంధకము, ఉక్కుభస్మము, హేమమాక్షిక భస్మము, శొంఠి, పిప్పలి, మిరియాలు, కరక, తాడి, ఉశిరికలు, శిలాజితు, మణిశిల, రేగువిత్తులు, పసపు, వెలగవేరు వీనినన్నియు సమభాగములుగ గ్రహించి గుంటగలగరరస ముచే ౨౧ మార్లుభావనజేసి ౧ నిష్కప్రమాణము తేనెతో సేవించిన సర్వమేహములు నివర్తించును.

మేహారిరసము

వంగభస్మమృతం సూతం తుల్యం క్షౌద్రేణ మర్దయేత్,
ద్విగుంజం లేహయేన్నిత్యం హంతి మేహాంశ్చిరంతనాన్. ౧౭

తా. వంగభస్మము, రసభస్మము వీనిని సమముగ తేనెతో మర్దించి ౨ గుంజముల యెత్తు సేవించిన చిరకాలముగనుండు మేహములు నివర్తించును.

లఘుచంద్రోదయరసము

అభ్రకం గంధకం సూతం వంగభస్మ సమాంశకం,
ఏలాశిలాజతూ చైవ రంభాసారేణ మర్దయేత్. ౧౮
ప్రమేహాన్వింశతిం హన్యాత్కామిలాపిత్తనాశనః,

తా॥ అభ్రకభస్మము, గంధకము, పాదరసము, వంగభస్మము, ఏలకులు, శిలాజితు వీనిని సమభాగములుగ చేర్చి, అరటిగడ్డరసముచే మర్దించిన చంద్రోదయరసమనంబడును. దీనిని సేవించిన వింశతిమేహములు, కామిల, పిత్తము ఇవి నివర్తించును.

## వంగేశ్వరరసము

రసమేకం త్రిశో వంగం వంగసామ్యేన గంధకమ్. ౮౯
మర్దయేద్దినమేకం తు కుమార్యాస్స్వరసేన తు,
సంస్థాప్యగోలకం కూప్యాం రుంధ్యాచ్చైవ దృఢం ముఖమ్. ౯౦
పాచయేద్వాలుకాయన్త్రే దినమేకం దృఢాగ్నినా,
స్వాంగశీతలమాదాయ సంపూజ్య ద్విజదేవతాః. ౯౧
పిప్పలీ మధునా యుక్తం సర్వమేహేషు యోజయేత్,
క్షీరాన్నం భోజయేత్పథ్యమనమ్లం క్షారవర్జితమ్. ౯౨
రసో వంగేశ్వరో నామ్నా సర్వమేహనికృంతనః,

తా॥ శుద్ధరసము ౧ భాగము, వంగభస్మము 3 భాగములు, గంధకము, 3 భాగములు వీనిని ఖల్వమునందునిచి కలబందరసముచే ఒకదినము మర్దించి మాత్రలుజేసి గాజుకుప్పెయందునిచి చీలజేసి వాలుకాయంత్రమున ఒకదినము గాఢాగ్నిచే పచనచేసి స్వాంగశీతలమునదీసి దేవబ్రాహ్మణపూజలుజేసి పిప్పలిచూర్ణము, తేనె అనుపానమున సేవించి పాలుఅన్నము భక్షించి, అమ్లక్షారవర్జితముగనుండిన సర్వమేహములు నివర్తించును.

## మేహకుంజరకేసరిరసము

రసగంధాయసాభ్రాణి నాగవంగౌ సువర్ణకమ్. ౯3
వజ్రకం మౌక్తికం సర్వమేకీకృత్యవిచూర్ణయేత్,
శతావరీ రసేనైవ గోలకం శుష్కమాతపే. ౯౪
బద్ధ్వా శుష్కం తముద్ధృత్య శరావే సుదృఢే క్షిపేత్,
సంధిలేపం మృదా కుర్యాత్ గర్తాంతర్గోమయాగ్నినా. ౯౫
పుటేద్యావచ్చతుర్యామముద్ధృత్యస్వాంగశీతలం,
శ్లక్ష్ణం ఖల్వే వినిక్షిప్య గోలం తం మర్దయేద్దృఢమ్. ౯౬
దేవబ్రాహ్మణపూజాం చ కృత్వా ధృత్వాచ కూపకే,
ఖాదేద్వల్లద్వయం ప్రాతశ్శీతం చాను పిబేజ్జలమ్. ౯౭
వింశతిం తు ప్రమేహాంశ్చ జయేన్మాస ప్రయోగతః,
తుష్టిం తేజో బలం వర్ణం శుక్రవృద్ధిం చ దారుణామ్. ౯౮

అగ్నేర్బలం వితనుతే మేహకుంజరకేసరీ,
దివ్యం రసాయనం శ్రేష్ఠం నాత్ర కార్యా విచారణా. ౯౯

తా. శుద్ధరసము, శుద్ధగంధకము, లోహభస్మము, అభ్రకభస్మము, సీసభస్మము, వంగభస్మము, సువర్ణభస్మము, వజ్రభస్మము, మౌక్తికభస్మము వీనినన్నియు సమాంశములుగ చేర్చి పిల్లిపీచరరసముతో మర్దించి బిళ్ల జేసి యెండించి మూకుటియందునిచి మూకుడుమూసి చీలజేసి యెరుపిడకలచే నాలుగుయామములు పుటంబిడి, సాంగశీతలమునదీసి ఖల్వమునందునిచి మర్దించి దేవబ్రాహ్మణపూజలంజేసి గాజుబుడ్డియందునిచి రెండువల్లములచొప్పున సేవించి పిదప శీతోదకమునుపుచ్చుకొనవలయును. ఇటుల నొకమాసము సేవించిన వింశతి ప్రమేహములు నశించుటయేగాక తుష్టి, తేజస్సు, బలము, వర్ణము, శుక్రవృద్ధి, అగ్నిదీప్తి ఇవి గలుగును.

పంచలోహరసాయనము

మృతాభ్రం కాంతలోహంచ నాగం వంగం విశోధితం,
యథోత్తరం భాగవృద్ధ్యా ఖల్వమధ్యే వినిక్షిపేత్. ౧౦౦
తలపోటేన వారాహ్యా శతావర్యా హిమాంబునా,
భావనాత్ర ప్రకర్తవ్యా యామంయామం పృథక్పృథక్.
చణమాత్రాం వటీం కృత్వా నవనీతేన సేవయేత్,
ప్రాతరుత్థాయ విధినా సర్వమేహకులాంతకః. ౧౦౨
శాల్యన్నం సపటోలం చ తండులీయకవాస్తుకే,
మత్స్యాక్షీం ముద్గయూషంచ హ్యాద్యాత్సకదలీ ఫలమ్ ౧౦౩
అర్శాంసి గ్రహణీదోషమూత్రకృఛ్రాశ్మరీర్జయేత్,
కామిలాం పాండుశోఫౌ చ హ్యపస్మారం క్షతక్షయమ్. ౧౦౪
రక్తకాసం మహాఘోరం పంచలోహరసాయనం,

తా. అభ్రకభస్మము ౧ భాగము, కాంతభస్మము ౨ భాగములు, లోహభస్మము ౩ భాగములు, నాగభస్మము ౪ భాగములు, వంగభస్మము ౫ భాగములు వీనిని ఖల్వమునందునిచి తంగేడు సమూలము, నేలతాడి, పిల్లపీచర, చందనము వీనికషాయములచే ప్రత్యేకము నొక్కొక్కయామము భావనజేసి శెనగగింజప్రమాణము మాత్రలుజేసి ప్రాతఃకాలమునందు వెన్నతో సేవించి శాల్యోదనము, పొట్లకాయ, చిర్రికూర, చక్రవర్తికూర, మత్స్యాక్షికూర, పెసరకట్టు, అరటిపండ్లు వీనిని భుజించిన సర్వమేహములు,

అర్శస్సు, గ్రహణీదోషము, మూత్రకృచ్ఛ్రము, అశ్మరీ, కామిల, పాండు, శోఫ, అప
స్మారము, క్షతక్షయ, రక్తకాస ఇవి యన్నియు నశించును.

మహావంగేశ్వరరసము

వంగం కాంతంచ గగనం హేమపుష్పం సమం సమమ్. ౧౦౪
కుమారీరసతో భావ్యం సప్తవారం భిషగ్వరైః.
ఏష వంగేశ్వరో నామ ప్రమేహాన్వింశతిం జయేత్. ౧౦౫
మూత్రకృచ్ఛ్రం సోమరోగం పాండురోగం మహాశ్మరీం,
రసాయనపరశ్శ్రేష్ఠో నాగార్జునవినిర్మితః. ౧౦౬

తా. వంగభస్మము, కాంతభస్మము, అభ్రకభస్మము, నేలతంగేడుపువ్వులు (హేమపుష్పము) వీనినన్నియు సమభాగములుగ జేర్చి కలుబందరసముతో ఏడుభావనలు జేసిన వంగేశ్వరరసమనంబడును; దీనిని సేవించిన వింశతిమేహములు, మూత్రకృచ్ఛ్రము, సోమరోగము, పాండువు, అశ్మరి ఇవి నశించును. ఇది నాగార్జున నిర్మితమైన మహా వంగేశ్వరరసము.

వసంతకుసుమాకరరసము

పృథక్ ద్వౌ హాటకం చంద్రం త్రయో వంగాహి కాంతజం,
చత్వారస్సూతమభ్రం చ ప్రవాళం మౌక్తికం తథా. ౧౦౭
భావనా గవ్యదుగ్ధేక్షువాసో శ్రీరజలైర్నిశా,
మోచకందరసైస్సప్తక్రమాద్భావ్యః పృథక్పృథక్. ౧౦౯
శతపత్రరసేనైవ మాలత్యాః కుసుమైస్తథా,
పశ్చాన్మృగమదైర్భావ్యస్సుసిద్ధో రసరాడ్భవేత్. ౧౧౦
కుసుమాకరవిఖ్యాతో వసంతపదపూర్వకః,
వల్లద్వయమితస్సేవ్యస్సితాజ్యమధుసంయుతః. ౧౧౧
వలీపలితహృన్మేధ్యః కామదస్సుఖదస్సదా,
మేహహృత్పుష్టిదః శ్రేష్ఠః పరం వృష్యో రసాయనమ్. ౧౧౨
ఆయుర్వృద్ధికరం పుంసాం ప్రజాజననముత్తమం,
క్షయ కాస తృషోన్మాదశ్వాస రక్తవిషార్తిజిత్. ౧౧౩
సితా చందనసంయుక్తమమ్లపిత్తాదిరోగజిత్,
హంతి పాండ్వామయాన్స్థూలమూత్రఘాతాశ్మరీన్హరేత్.

రోగానాహంత్యిదం సేవ్యం కాంతిశ్రీబలవర్ధనం,
స సాంత్ర్యంతిస్తుస్త్రీణాం చ రమతేస్త్రీమదాన్వితమ్. ౧౧౫
మదనం మదయన్నదముజ్జ్వలయన్ప్రమదానివహానతివిహ్వలయన్,
సురతైస్సుఖవైర్గతిభిర్వచనై ర్భవసారజుషామయ మేవసుహృత్.

తా. సువర్ణభస్మము ౨ భాగములు, రౌప్యభస్మము ౨ భాగములు, వంగభస్మము 3 భాగములు, నాగభస్మము 3 భాగములు, కాంతభస్మము 3 భాగములు, పారదభస్మము, ౪ భాగములు, అభ్రకభస్మము ౪ భాగములు, ప్రవాళభస్మము ౪ భాగములు, ముత్యకభస్మము ౪ భాగములు వీనినన్నియుం జేర్చి ఆవుపాలు, చెరుకురసము, అడ్డసరపాకురసము, చందనము వట్టివేరు, కురువేరు, పసుపు, ఆరటిగడ్డ ప్రత్యేకముగ వీనికషాయములు, కమలరసము, జాజిపూలరసము వీట్లచే ప్రత్యేకముగ యేడేసిభావనలుజేసి పిదప కస్తూరిచే భావనజేసిన వసంతకుసుమాకరరసమనంబడును. దీనిని తేనె, చక్కెర, నెయ్యి యీఅనుపానములతో రెండువల్లములయెత్తుసేవించిన ముదిమి, ప్రమేహము, క్షయ, కాస, తృష్ణ, ఉన్మాదము, శ్వాస, దుష్టరక్తము, విషము, పాండువు, శూల మూత్రాఘాతము, అశ్మరీ వీనినినశింపం జేయును. చక్కెర, చందనము వీనిచూర్ణముతో సేవించిన ఆమ్లపిత్తము నశించును. మరియు, శరీరస్థైర్యము, మేధ, కామము, సుఖము, పుష్టి, వృష్యత్వము, ఆయుస్సు, బుద్ధి, పురుషులకు సంతానోత్పత్తిసామర్థ్యము, కాంతి, బలము, మన్మథోద్దీపనము వీనినిగలుగం జేయును. మరియు నీ ఔషధమును సేవించి సాత్మ్యముగ భుజించిన ౧౦౦ గురుస్త్రీలతో రమించునట్టి సామర్థ్యము గలుగును.

### జలజామృతరసము

తుగాక్షీరీ శిలాధాతుర్వంగం కుండలిసత్వకం,
మేహారిబీజసంయుక్తం విదారీ జీవనీరసైః. ౧౧౬
భావయేత్తత్త్రివారం తు సితోపలసమన్వితః,
జలజామృతవిఖ్యాతో రసోయం మేహకృచ్ఛ్రనుత్. ౧౧౭

తా. తవక్షీరి, శిలాజతు, వంగభస్మము, తిప్పసత్తు, తంగేడువిత్తులు వీనినిసమముగా జేర్చి తెల్ల నేలగుమ్మడుగడ్డరసము, పాలకూరరసము వీనితో 3 భావనలుజేసి కలకండతో సేవించిన ప్రమేహమూత్రకృచ్ఛ్రములు మానును.

### మేహాంతకరసము

[illegible] త్ర[illegible] భాగాశ్చతుర్భాగంతు హాటకం,
వైక్రాంతమభ్రకమ్. ౧౧౮

శిలాగంధకచూర్ణంచ ప్రత్యేకం సూతతుల్యకం,
సుముహూర్తే తుఖల్వే త్రిఫలాక్వథమర్దితమ్. ౧౨౦
గుళికాః ఛాయశుష్కాంశ్చ త్రిపుటేత్స్వాంగశీతలం,
ఉశీర చందనక్వాథైశ్చ తత్రో భావనాశ్చరేత్. ౧౨౧
చతుర్గుంజాప్రమాణేన శర్కరామధుసంయుతం,
మధుమేహం చేక్షుమేహం దాహతాపౌ చ నాశయేత్. ౧౨౨
ఉదకం శుక్లమేహంచ లాలాతంతు వినాశనం,
క్షారమేహం వాతమేహం కాసశ్వాసాన్నిహన్తి చ. ౧౨౩
అంగదాహం శిరోదాహం నానారోగాన్నివారయేత్,
వంధ్యా చ లభతే గర్భం నష్టవీర్యం ప్రవర్ధతే. ౧౨౪
బలపుష్టికరం తేజో భక్షణాదస్యవర్ధతే,
మేహాన్తకరసో నామ్నా మూత్రరోగనివారణః. ౧౨౫

తా. రసభస్మము 3 భాగములు, సువర్ణభస్మము ౪ భాగములు, రజితభస్మము, ఉక్కుభస్మము, తామ్రభస్మము, నాగభస్మము, వైక్రాంతభస్మము, అభ్రకభస్మము, శిలాజితు భస్మము, గంధకచూర్ణము వీనిని ప్రత్యేకము 3 భాగములుచేర్చి సుముహూర్తమున ఖల్వమునందునిచి త్రిఫలకషాయముచే మర్దించి మాత్రలుజేసి నీడనుయెండించి 3 పుటంబులిడి సాంగశీతలమునదీసి వట్టివేళ్ళు, చందనము వీనికషాయముచే ౪ భావనలుజేసి ౪ గుంజములప్రమాణము శర్కర తేనె వీనితో పుచ్చుకొనిన మధుమేహము, ఇక్షుమేహము, దాహము, తాపము, ఉదకమేహము, శుక్రమేహము, లాలామేహము, తంతుమేహము క్షారమేహము, వాతమేహము, కాస, శ్వాస, అంగదాహము. శిరోదాహము, నానా రోగములు వీనిని నశింపజేయుంటయేగాక వంధ్యాస్త్రీ సేవించిన గర్భమును ధరించును. మరియు నష్టవీర్యవృద్ధి, బలము, పుష్టి, తేజస్సు, వీనిని గలుగంజేయును.

## మేహమృగాంకరసము

పారదం గంధకం వంగం మృగనాభిశ్చ హింగుళం,
ధాన్యకం కుంకుమం చైవ ధాత్రీచైలాచ చందనమ్. ౧౨౬
త్రికటు త్రిఫలాముస్తాకర్పూరం చ సమం సమం,
శ్రీగంధవారిణా చాపి మర్దయేద్యామయుగ్మకమ్. ౧౨౭
రక్తమూత్రవికారాంశ్చ సర్వమేహాపలాని చ,
శర్కరాజ్యానుపానేన మహాదాహం చ నాశయేత్. ౧౨౮

మృగాంకో మేహమృగాంకో నామ కాశ్యపేన వినిర్మితః,

తా॥ శుద్ధిజేసిన పాదరసము, గంధకము, వంగభస్మము, కస్తూరి, ఇంగిలీకము, ధనియాలు, సుంతుమపుష్పు, ఉశిరికవొలుపు, ఏలకులు, శ్రీగంధము, త్రికటుకములు, తుంగముస్తలు, పచ్చకర్పూరము వీనిని సమభాగములుగజేర్చి శ్రీగంధపుచెక్కకషాయముతో ౩ యామములు మర్దించి చిన్నమెత్తు అనుపానయుక్తముగ సేవించిన రక్తమూత్రము, సర్వమేహములు నివర్తించును. శర్కర, నెయ్యి యీ అనుపానముతో సేవించిన మహాదాహము నివర్తించును. ఇది కశ్యపమునిచే నిర్మింపబడిన మేహమృగాంకరసమని యెరుంగవలయును.

## మేహగజకేసరిరసము

మృతాభ్రకాస్తతీక్ష్ణాంశ్చ మృతసూతం సమం సమమ్. ౧౨౯
మృతనాగం మృతం వంగం మృతమండూరమేవ చ,
సర్వతుల్యం విచూర్ణ్యాథ మేహార్యాబీజకం క్షిపేత్. ౧౩౦
దినంతు త్రిఫలాద్రావైః పంచాంగే నాకులీరసైః,
కతకస్య రసేనైవ భావయేచ్చూర్ణయద్భిషక్. ౧౩౧
త్రివల్లసేవనాచ్చైవ గోతక్రేణ దినేదినే,
మేహానాం వింశతిం చైవ మూత్రఘాతం చ నాశయేత్. ౧౩౨
గజకేసరి నామాయం హరిపాదేన నిర్మితః,

తా॥ అభ్రకభస్మము, కాంతభస్మము, ఉక్కుభస్మము, రసభస్మము, నాగభస్మము, వంగభస్మము, మండూరము ఇవియన్నియు సమభాగములు వీనికిసమము తంగేడువిత్తుల చూర్ణము వీనిని నేకముగజేర్చి కరక, తాడి, ఉశిరికలు, తంగేడుసమూలము, చిల్లగింజలు వీనిని ప్రత్యేకముగ కషాయముబెట్టి యీకషాయములచే ప్రత్యేకము నొక్కొక్క దినము మర్దించి ఆవుమజ్జిగయందు 3 వల్లముల ప్రమాణము సేవించిన వింశతిమేహములు, మూత్రాఘాతములు ఇవి నశించును.

## నారికేళరసాయనము

నారికేళజలం క్షీరం కూశ్మాండం చ శతావరీ. ౧౩౩
మత్స్యాక్ష్యామలకీ చైవ కృష్ణరంభా చ మాసలీ,
కదలీ ఫలసారశ్చ గోకంటకరసస్తథా. ౧౩౪
పృథక్ ప్రస్థం సమాదాయ ఘృతప్రస్థం విపాచయేత్,
మంజిష్ఠా కుష్ఠతగరం జాతీ హ్రీబేరచందనం. ౧౩౫
ఏలాచ నాగకుసుమం యష్టితక్కోలచోరకమ్,

ఉశీరం పర్పటం ముస్తా మృణాళం శారిబాద్వయమ్, ౧౩౬
సర్వం సంచూర్ణ్య కుడుపం ఘృతార్ధం శర్కరాం క్షిపేత్,
పిబేత్తదౌషధం మర్త్యస్సోమరోగనివారణమ్. ౧౩౭
ప్రమేహం మూత్రకృచ్ఛ్రం చ హ్యంగదాహం చ నాశయేత్,
కృశానాం పుష్టిజనకం రసాయనమిదంపరమ్. ౧౩౮

తా. టెంకాయనీరు, ఆవుపాలు, పెద్దగుమ్మడికాయరసము, చల్లపిల్లిగెడ్డలరసము, పొన్నగంటిరసము, ఉశీరికరసము, నల్లఅరిటిదుంపరసము, నేలతాడిరసము, అరటిపండ్ల రసము, పల్లేరురసము, నెయ్యి వీనినన్నియు ప్రత్యేకము ఒక్కొకప్రస్థముచేర్చి వండి అందు మంజిష్ఠ, చెంగల్వకోష్ఠు, గ్రంధితగరము, జాజికాయలు, కురువేరు, చందనము, ఏలకులు, నాగకేసరములు, యష్టిమధుకము, తక్కోలములు, కచోరములు, వట్టివేరు, పర్పాటకము, తుంగముస్తలు, తామరతూండ్లు, గూడపాల, సుగంధిపాల వీనిని ప్రత్యేకము ౪ పలములు చూర్ణించి అర్ధప్రస్థము చక్కెరవైచి రసాయనపాకముగవండి సేవించిన సోమరోగము, ప్రమేహము, మూత్రకృచ్ఛ్రము, శరీరతాపము ఇవి నశించు టయేగాక కృశించియుండుమనుజునికి పుష్టియును గలుగును.

## శైలూషాదిరసాయనము

శైలూషం మధుకం ద్రాక్షాం ప్రస్థంప్రస్థం పృథక్పృథక్,
ఖండయిత్వా భాండగర్భే జలద్రోణద్వయే పచేత్. ౧౩౯
అష్టభాగావశేషంతు కషాయంచ పరిస్రుతం,
సర్పిషః ప్రస్థయుగ్మంచ పచేత్తత్ప్రిథమాగ్నినా. ౧౪౦
చందనద్వితయం ధాన్యం వరాళం నాగకేసరం,
కచోరం పత్రకం యష్టిర్జాతీఫలకటుత్రయమ్. ౧౪౧
ద్రాక్షాఖర్జూరరాస్నాశ్చ భార్గి మంజిష్ఠశారిబాః,
త్రిఫలా మోచ తక్కోల ముశీరం వాలకం తథా. ౧౪౨
ఏకైకం పలయుగ్మంచ సూక్ష్మచూర్ణం చ కారయేత్,
ఖండప్రస్థద్వయం పక్వే మేళయిత్వా శనైశ్శనైః. ౧౪౩
క్షౌద్రప్రస్థం ప్రదాతవ్యం శీతే చాపి ప్రయత్నతః,
ప్రాతరుత్థాయ సేవేత కర్షమాత్రం దినేదినే. ౧౪౪
రక్తమేహం సురామేహం శుక్రమేహంచ శర్కరాం,

ఇక్షుమేహం మహామేహం వసామేహం హారిద్రకమ్. ౧౪౫
లాలామేహం తంతుమేహం మంజిష్ఠాం నీకత్రాం తథా,
సురామేహం శీతమేహం శనైర్మేహంచ దారుణమ్. ౧౪౬
సర్వాన్ వింశతిమేహాంశ్చ ప్రదరం రక్తపిత్తకం,
ఋతుశూలన్యంచ రక్తశూలం కరపాదవిదాహకమ్. ౧౪౭
వ్రణంచ పిటకాం గ్రంధిం వాతమేహం విదాహకం,
పిపాసాం కంఠశోషంచ హృత్తాపం పాదశోషకమ్. ౧౪౮
కాసం శ్వాసం కఫోద్రేకం మూర్ఛాం సర్వాంచ విద్రధిం,
క్షయాన్వింశతికాన్ హన్యాజ్జిహ్వావదనశోషణమ్. ౧౪౯
ఏతాన్సర్వాన్నిహంత్యాశు నాత్రకార్యా విచారణా,
అశ్విభ్యాం నిర్మితం పూర్వం శైలూషాదిరసాయనమ్. ౧౫౦

తా. మారేడువేళ్లు, యష్టిమధుకము, ద్రాక్ష వీనిని ప్రత్యేకము ౫౦ పలములు నలియగొట్టి భాండమునందు రెండుద్రోణములనీళ్లయందువైచి యెనిమిదవభాగము మిగులునటుల కషాయముకాచి వడియగట్టి అందు ఆవునెయ్యి ౫ ప్రస్థములు, ఖండశర్కర ౫ ప్రస్థములుచేర్చి, మందాగ్నిచే పక్వముగవండి అందుచందనము, రక్తచందనము, ధనియాలు, లవంగాలు, నాగకేసరములు, కచోరములు, ఆకుపత్రి, యష్టిమధుకము, జాజికాయ, త్రికటుకములు, ద్రాక్ష, ఖర్జూరము, సన్నరాస్న, భారంగి, మంజిష్ఠ, సుగంధిపాలవలువు, త్రిఫలములు, బూరుగవేరు, తక్కోలములు, వట్టివేరు కురువేరు, వీనినన్నియు ప్రత్యేకము ౫ పలములు చూర్ణించి వస్త్రఘాలితమొనర్చి చేర్చి చల్లారినపిదప ఒకప్రస్థముతేనె చేర్చి కలియబెట్టి ప్రాతఃకాలమునందు కర్షప్రమాణమువంతున సేవించిన రక్తమేహము, సురామేహము మొదలగువింశతిమేహములు, మేహమువలన జనించెడి తాపము, ప్రదరము, రక్తపిత్తము ఋతుశూన్యత, ఋతుశూల, కరపాదతాపము, వ్రణములు, పిటకములు గ్రంధులు, వాతమేహతాపము, దప్పి, కంఠముఎండుట, హృదయతాపము, పాదశోష, కాస, శ్వాస, కఫోద్రేకము, మూర్ఛ, విద్రధి, వింశతిక్షయలు, నాలుక నోరుఎండుట ఇవి నివర్తించును. సందేహము వలదు. ఇది అశ్వినీదేవతలచే నిర్మింపబడిన శైలూషాదిరసాయన మనంబడును.

## మధుస్నుహీరసాయనము

ఫలత్రయం కటుత్రయం త్రిజాతకం యవానికా,
యుగ్మం చ కృష్ణజీరకం వితున్నయుగ్మ భార్గికా. ౧౫౧

స్వరాస్న జీరకం జటామాంసీ శీరకేశ్యశారిబా,
వరాహాకాశ్వగంధికే పృథక్చ కర్షసమ్మితాః. ౧౫౨
మధుస్నుహీసమైస్సమా సశర్కరం సశోధ్నుతం,
విపాచ్య తద్రసాయనం వతార్య సాంగశీతలే. ౧౫౩
నిధాయ మాక్షికం సమం ప్రగే చ సాయమాహరే,
స్మధు స్నుహీరసాయనం ప్రమేహ
వాతపిత్తహృత్వకుష్ఠగుల్మశూలహృత్. ౧౫౪
సుదీపనం చ వర్ధనం బలప్రదం
త్విదం తు పూజ్యపాదతో వినిర్మితం,

తా. త్రిఫలములు, త్రికటుకములు, త్రిజాతకములు, ఓమము, ఖరాసాని, ఓమము, నల్లజీలకఱ్ఱ, ధనియాలు, తుంబురులు, భారంగి, రాస్న, జీలకఱ్ఱ, జటామాంసి, వట్టివేళ్లు, కురువేరు, సుగంధపాలవేళ్లవలుపు, నేలతాడిగడ్డలు వీనిని ప్రత్యేకము ఒక కర్షముచొప్పునచేర్చి చూర్ణించి వీనికి సమము, పరంగిచూర్ణమునుజేర్చి 30 పలములు చక్కెరపాకముబట్టి ఆపాకమునందు పైనుదహరింపబడిన చూర్ణమునుకలిపి ఆవునెయ్యి వైచి పక్వముగవండి అందు ౧౬ పలముల తేనెచేర్చి కలిపి సేవించిన ప్రమేహము, పైత్యవాతములు, కుష్ఠువు, గుల్మము, శూల వీనిని నశింపజేయుటయేగాక సప్తధాతు వృద్ధి, దీపనము, బలము వీనిని గలుగంజేయును. ఇది పూజ్యపాదనిర్మితమైన మధుస్నుహీరసాయనము.

### మహాపరంగాదిరసాయనము

త్రింశత్పలం వృద్ధదారు వాతారిస్త్రిశతం తథా,
కుండలిద్వితయం చిత్రమూలం హింగుదిమూలకమ్. ౧౫౫
మరిచం మాగధీమూలం శరపుంఖీ చ పూతికా,
అశ్వగంధా చ వరుణా ప్రత్యేకం షోడశంపలమ్. ౧౫౬
తదష్టగుణకే క్షిప్త్వా జలే మహతి భాజనే,
శనైర్మృద్వగ్నినా సమ్యక్ పాచయేత్సప్తరాత్రకమ్. ౧౫౭
చతుర్భాగావశేషే తు కషాయే తు పరిస్రుతే,
పురాణస్య గుడస్యాపి తులాం కల్కాని దాపయేత్. ౧౫౮
కషాయద్రవ్యమూలాని చూర్ణీకృత్య ప్రయత్నతః,
ప్రత్యేకం ద్విపలం దత్వా త్రింశద్భల్లాతబీజకం. ౧౫౯

పరంగ్యష్టపలాం శ్చైవ వాతారివల్కశ్చ శతుష్పలమ్,
కటుత్రయం చ ఖదిరం రాస్నాకోష్ఠం విడంగకం. ౧౬౦
దీప్యన్యామం జాతిపత్రం తక్కోలం త్రుటికేసరే,
భార్గిటం కణమూలోష్యాచ ప్రత్యేకం పలమాత్రకం. ౧౬౧
గంధం చాష్టపలం చైవ చూర్ణీకృత్య యథావిధి,
యోజయేద్రసేంద్రాంపమష్టనిష్క ప్రమాణకం. ౧౬౨
క్షౌద్రం తులార్థకం చైవ తదర్ధం ఘృతమేవచ,
లేహ్యపాకం తథా కృత్వా సుపక్వేఽపి కారయేత్. ౧౬౩
విష్వక్సేనం సమభ్యర్చ్య ధన్వంతరిమథార్చయేత్,
దేవబ్రాహ్మణపూజాంచ వైద్యభాగం ప్రదాపయేత్. ౧౬౪
ప్రత్యహం ప్రాతరుత్థాయ భక్షయేత్కర్షమాత్రకమ్,
తదర్ధం చైవ సాయాహ్నే సేవయేన్మండలం క్రమాత్. ౧౬౫
మేహా వ్రణాని సర్వాణి మేహరోగాణి సర్వశః,
భగందరం చ పిటకాః కాసశ్వాసారుచీస్తథా. ౧౬౬
సర్వవాతాన్ హరేచ్చాశు సర్వవ్రణనివారకమ్,
పరంగ్యాదికనామేదమశ్విభ్యాం నిర్మితం పురా. ౧౬౭

తా. వృద్ధదారు 30 పలములు, ఎఱ్ఱఆముదపుచెక్క 300 పలములు, తెల్ల ఉప్పివేళ్ళు ౧౬ పలములు, నల్లఉప్పివేళ్ళు ౧౬ పలములు, చిత్రమూలము ౧౬ పలములు, గారవేళ్ళు ౧౬ పలములు, మిరియాలు ౧౬ పలములు, మోడి ౧౬ పలములు వెంపలివేళ్ళు ౧౬ పలములు, కలుగ్రానుగుచెక్క ౧౬ పలములు, పెన్నేరుగడ్డ ౧౬ పలములు, ఉలిమిడిచెక్క ౧౬ పలములు వీనినన్నిటిని నలియగొట్టి నేకముగచేర్చి వీనికెనిమిదింతలు ఉదకముపైచి మృద్వగ్నిచే ౭ దినములు నాలవభాగముమిగులునటుల కషాయముగాచి వడియగట్టి అందు ౧౦౦ పలములపాతబెల్లముకలిపి పాకముగ కాచి వృద్ధదారు, ఆముదపుచెక్క, నల్లవుప్పి, తెల్లవుప్పి, చిత్రమూలము, గారవేళ్లు, మిరియాలు, మోడి, వెంపలి, కనుగ్రానుగుచెక్క, పెన్నేరుగడ్డ, ఉలిమిడిచెక్క వీనిని ప్రత్యేకము రెండుపలములు, జీడిగింజలు 30 పలములు, పరంగిచెక్క ౨ పలములు, చిట్టాముదపువిత్తులు ౪ పలములు, శొంఠి, పిప్పళ్లు, మిరియాలు, చంద్రచావ, దుంపరాష్ట్ర, కోష్ఠు, వాయువిడంగాలు, కురాసాని ఓమము, జాపత్రి, జాజికాయ, ఏలకులు, నాగ

కేసరములు, గంటుభారంగి, వెలిగారము, జటామాంసి ఇవి ప్రత్యేకము ౧ పలము, శుద్ధిజేసినగంధకము ౮ పలములు, రససిందూరము ౮ వరహాలయెత్తు వీనినన్నియు చూర్ణించి అందువైచి వండి ౫౦ పలములతేనె, ౭౫ పలముల నెయ్యిచేర్చి కలియబెట్టి చల్లారిన పిదప విష్వక్సేనధన్వంతరి బ్రాహ్మణపూజలుజేసి వైద్యభాగమునిచ్చి ప్రాతఃకాలమున నొకకర్షయు, సాయంకాలమున అర్ధకర్షమువంతువ సేవించిన మేహవ్రణములు, సర్వమేహములు, భగందరము, పిటికరోగము, కాస, శ్వాస, అరుచి, సర్వవాతములు ఇవన్నియును నశించును. ఇది అశ్వినీదేవతలుచెప్పిన మహాపరంగాదిరసాయనము.

## మేహమునకు శిగ్రుపుష్పరసాయనము

పంచప్రస్థం శిగ్రుపుష్పం గోక్షీరం చ చతుర్గుణం,
శృతం పాదావశిష్టం తు శీతం తు సుపరిస్రుతమ్. ౧౬౮
ద్రాక్షాం ఖర్జూరమేలాం చ లవంగం విజయాం తథా,
దీప్యకం చాహిఫేనం చ "పోస్తుపత్రీ"ంచ తత్ఫలమ్. ౧౬౯
భూశర్కరాం చ వ్యోషం చ జాతీఫలంశ్చే తథా,
మదనాశ్వత్థయోర్బీజం బీజం చేక్షుంక్రైంశుకమ్ ౧౭౦
పృథక్పృథక్పంచనిష్కం విదారీం కదళీఫలం,
నారికేళం చ వారాహీం ప్రత్యేకం పట్పలం క్షిపేత్. ౧౭౧
సితా చషోడశపలం ఘృతం ద్వాదశసంఖ్యకం,
తత్సర్వం పాచయేత్సమ్యగ్రసాయనవిధానతః. ౧౭౨
సిద్ధే శీతే తతో దద్యాత్తత్ర మాక్షికమాజ్యతః,
సమం సర్వం విలోడ్యాథ వినిక్షిపేత్. ౧౭౩
యోనరశ్చర్ద్ధయా నిత్యం ప్రభాతే సేవతేత్విదం,
శతస్త్రియశ్చ రమతే స్తంభనం దేహపుష్టిదమ్. ౧౭౪
వీర్యవృద్ధిం కరోత్యేతత్ప్రమేహాంశ్చ వినాశయేత్,
అశ్విభ్యాం నిర్మితం పూర్వం శిగ్రుపుష్పరసాయనమ్. ౧౭౫

తా. ఆయిదుప్రస్థములు మునగపూలు, ౨౦ప్రస్థముల ఆవుపాలయందునిచి, నాలవపాలు మిగులునటుల కాచి అందు ౧౬ పలములచక్కెర, ౧౨ పలముల ఆవు నెయ్యిచేర్చి, ద్రాక్ష, ఖర్జూరము, ఏలకులు, లవంగములు, గంజాయివిత్తులు, ఓమము, అభిని, పోస్తుకాయ, గసగసాలు, భూశర్కరగడ్డ, శొంఠి, పిప్పలి, మిరియాలు, జాజి

కాయ, జాపత్రి, * మదనవిత్తులు, రావివిత్తులు, నీరుగొబ్బివిత్తులు, మోదుగవిత్తులు వీనిని ప్రత్యేకము ౧ తులముచొప్పున చూర్ణించివైచి నేలగుమ్మడిగడ్డరసము, అరటిపండ్లరసము, టెంకాయకోరు(తురుము)రసము, నేలతాడిగడ్డలు వీనిని ప్రత్యేకము అరసేరు పలములుచేర్చి పక్వముగవండి చల్లారినపిదప తేనె ౧౨ పలములుచేర్చి కలిపి ప్రాతఃకాలమునందు సేవించిన మేహరోగము, బహుమూత్రము వీనిని నివర్తింపచేయును. వీర్యస్తంభనము, దేహపుష్టి, వీర్యవృద్ధి ఇవికలుగును. ప్రతిదినము స్త్రీలను రమించును. ఇది అశ్వినీదేవతలచే నిర్మింపబడిన శీఘ్రపుష్పరసాయన మనంబడును.

### మేహములకు చణకయోగము

ద్విసిశా త్రిఫలాకాథ్యభస్మా తపే ఖరదేత్ర్యహం,
మృద్భాండే డోలికాయంత్రే చణకాన్ముష్టిమాత్రకాన్. ౧౭౬
అహోరాత్రోషితాన్ఖాదే ద్వర్ధమానా దినేదినే,
అసాధ్యం సాధయేన్మేహం సిద్ధయోగ ఉదాహృతః. ౧౭౭

తా. పసపు, మానిపసపు, త్రిఫలములు వీనిని కషాయముబెట్టి మృద్భాండమునందు వైచి 3 దినములు ఎండయందునిచి పిదప అందు పిడికెడు శెనగలను మూటగట్టి డోలాయంత్రమున ౧ రాత్రిపగ లునిచి పిదప దానినితీసి ప్రతిదినము క్రమవృద్ధిగభక్షించిన అసాధ్యమేహములు నశించును. ఇది సిద్ధయోగము.

### అంకోలాదియోగము

అంకోలముకుళం ధాత్రీం హారిద్రాం మధునా లిహేత్,
వింశతిం చ ప్రమేహానాం హంతి సత్యం న సంశయః. ౧౭౮

తా. ఊడుగమొగ్గలు, ఉశిరికవొలుపు, పసపు వీనినిచూర్ణించి తేనెతో సేవించిన వింశతిమేహములు నశించును.

### గంధకయోగము

గంధకం గుడసంయుక్తం కర్షం భుక్త్వా పయః పిబేత్,
వింశతిస్తేన నశ్యంతి ప్రమేహాః పిటికా అపి. ౧౭౯

తా. గంధకము, బెల్లము వీనిని సమముగచేర్చి భక్షించి పాలుత్రాగిన వింశతిమేహములు, మేహపిటికలు నివర్తించును.

### శిలాజితుయోగము

శిలాజతురజః పీత్వా ప్రాతః క్షీరసితాయుతం,
మనుష్యసేత్ భక్ష్యతో మేహాభక్ష్యః త్రిస్పృష్టదివసైర్ధ్రుతః. ౧౮౦

తా. శిలాజితుచూర్ణమునందు చక్కెర, పాలుజేర్చి ప్రాతఃకాలముననే ౨౧ దినములు పుచ్చుకొనిన సర్వమేహములు నివర్తించును.

## స్వర్ణమాక్షికభస్మయోగము

మాక్షికం మధునా లీఢం మేహం హరతి సర్వథా,
గుడూచీసత్వసంయుక్తం పిత్తమేహం వ్యపోహతి. ౧౦౧

తా. మాక్షికభస్మమునందు తేనెచేర్చి పుచ్చుకొనిన మేహము నివర్తించును తిప్పసత్తుచేర్చి పుచ్చుకొనిన పిత్తమేహము నివర్తించును.

## త్రిఫలాదియోగము

త్రిఫలావేణుపత్రాబ్దపాఠామధుయుతంశృతం,
కుంభయోనిరివాంభోధిం బహుమూత్రం తు శోషయేత్.

తా. త్రిఫలములు, వెదురుఆకులు, తుంగముస్తలు, విషబొద్దివేరు వీనిని కషాయము బెట్టి అందు తేనె చేర్చి పుచ్చుకొనిన బహుమూత్రము నివర్తించును.

## చంద్రకలావటుకములు

ఏలా చ కర్పూరశిలాజథాత్రీ
జాతీఫలం గోక్షురశాల్మలీచ,
సూతేంద్రవంగాయసభస్మసర్వ
మేతత్సమానం పరిభావయేచ్చ. ౧౦౩

గుడూచికాశాల్మలికాకషాయై
ర్నిష్కార్ధమానామధునా తతశ్చ,
బద్ధా వటీ చంద్రకలేతి నామ్నా
సర్వప్రమేహేషు నియోజయేత్తామ్. ౧౦౪

తా. ఏలకులు, పచ్చకర్పూరము, శిలాజితు, ఉశిరికవొలుపు, జాజికాయలు, పల్లేరు, బూరుగవేరు, శుద్ధరససిందూరము, వంగభస్మము, అయోభస్మము వీనిని సమభాగములుగజేర్చి తిప్పతీగ, బూరుగవేరుపట్ట వీనికషాయముతో మర్దించి భావనజేసి అర్ధ నిష్కప్రమాణము మాత్రలుజేసి (తేనెతో నొక్కొకమాత్రచొప్పున) సేవించిన సర్వమేహములు నివర్తించును.

## బహుమూత్రమునకు జాత్యాదివటుకములు

జాతీఫలం త్వేకభాగం జాతీపత్రం తథా మహత్,
అహిఫేనమేకభాగం తు ద్విభాగం దీప్యకం తథా. ౧౦౫

గాంధార్యాశ్చ చతుర్భాగం ఖల్వమధ్యే వినిక్షిపేత్,
నారికేళోదకేనాథ మర్దయేత్త్రిదినం దృఢమ్. ౧౪౬

చణకస్య ప్రమాణం తు మండలం భక్షయేన్నరః,
మధురాహారభోజీ తు బహుమూత్రప్రశాన్తయే. ౧౪౭

తా. గాజికాయ ౧ భాగము, జాపత్రి ౧ భాగము, పెద్దములకపండు ౧ భాగము, అభ్రిని ౧ భాగము, తురాసానిఓమము ౨ భాగములు, గంజాయిఆకు ౪ భాగములు వీనిని ఖల్వమునందుసిచి, టెంకాయనీళ్లతో 3 దినములు దృఢముగ మర్దించి శెనగలంత మాత్రలుజేసి ౪౦ దినములు ప్రాతఃసాయంకాలములయందు సేవించి మధురాహారములను భుజించిన బహుమూత్రము నివర్తించును.

## త్రికట్వాదిగుగ్గులు

త్రికటుత్రిఫలాముస్తం గుగ్గులుం చ సమాంశికం,
గోక్షురక్వాథసంయుక్తాః వటికాం కారయేద్బుధః. ౧౪౮

దేశకాలబలాపేక్షం భక్షయేచ్చానుపానతః,
న చాత్ర పరిహారోస్తి కస్య కుర్యాద్యథేప్సితమ్. ౧౪౯

ప్రమేహాన్వాతరోగాంశ్చ వాతశోణితమేవ చ,
మూత్రాఘాతం మూత్రదోషం ప్రదరం చాపి నాశయేత్.

తా. శొంఠి, పిప్పలి, మిరియాలు, కరక, తాడి, ఉశిరికలు, తుంగముస్తలు, గుగ్గిలము వీనిని సమాంశములుగచేర్చి పల్లేరువేళ్లకషాయముచే మర్దించి మాత్రలుజేసి దేశకాలబలానుసారముగ తగినఅనుపానముతో సేవించిన మేహములు, వాతరోగములు, వాతశోణితము, మూత్రాఘాతము, మూత్రదోషము, ప్రదరము ఇవియన్నియు నశించును. ఇందుకు ఇచ్ఛాపథ్యము.

## గోక్షురాదిగుగ్గులు

అష్టావింశతిసంఖ్యాని పలాన్యానీయ గోక్షురాత్,
విపచేత్ షడ్గుణే నీరే క్వాథో గ్రాహ్యోర్ధశేషితః. ౧౫౧

తతః పునఃపచేత్తత్ర పురం సప్తపలం క్షిపేత్,
గుడపాకసమాకారం జ్ఞాత్వా తత్ర వినిక్షిపేత్. ౧౫౨

త్రికటుత్రిఫలాముస్తం చూర్ణితం పలసప్తకం,
[illegible]ముపయోజయేత్. ౧౫౩

హన్త్యాత్ప్రమేహాం కృచ్ఛ్రం చ ప్రదరం మూత్రఘాతకం,
వాతాస్రం వాతరోగాంశ్చ శుక్రదోషం తథాశ్మరిమ్. ౧౯౪

తా. పల్లేరుసమూలము ౨౦ పలములు ౧౬౦ పలముల నీళ్లయందువైచి సగము మిగులునటుల కాచి వడియగట్టి అందు ౭ పలములు గుగ్గిలచూర్ణమువైచి గుడపాకము వచ్చువరకు కాచి త్రికటుకములు, త్రిఫలచూర్ణము, తుంగముస్తలు కలిపి ప్రత్యేకము నొక్కొకపలమువంతున చూర్ణించివైచి కలియబెట్టి మాత్రలుజేసి సేవించిన ప్రమేహములు మూత్రకృచ్ఛ్రము, ప్రదరము, మూత్రాఘాతము, వాతరక్తము, వాతరోగములు, శుక్రదోషము, అశ్మరి ఇవి యన్నియు నశించును.

## చందనాదితైలము

చందనం శారిబా ముస్తా మధుకోశీరవాలకం,
బలా ధాత్రీ కేతకీ చ చంపకం చ నళం తథా. ౧౯౫
సర్వం సమం పేషయిత్వా జలద్రోణే విపాచయేత్,
చాతుర్జాతం చ తక్కోలం త్రుటీతగరకర్కటీః. ౧౯౬
గుడూచీ త్రిఫలావ్యోషం మేహారేర్బీజమజ్జకం,
మృణాళం చందనం కుష్ఠం కచ్చూరం మృగనాభికామ్. ౧౯౭
కుంకుమాగరుకర్పూరం పౌష్కరం జీవనీయకం,
శతావరీం క్షిపేత్పిష్ట్వా జలే క్షీరం చ తత్సమమ్. ౧౯౮
తైలం ప్రక్షిప్య విపచేత్ నానాపుష్పసువాసితం,
పానాభ్యంజన నస్యాద్యైః త్రిదోషోద్భవమేహినామ్. ౧౯౯
అన్తర్దాహాంగదాహే చ జ్వరే మూత్రప్రవాహకే,
వ్రణాంగే శుక్లమేహే చ మూత్రకృచ్ఛ్రే వ్రణేషు చ. ౨౦౦
రక్తపిత్తే శిరోరోగే ప్రదరే చిత్తవిభ్రమే,
శస్యతే తైలయోగోయం పురా నారాయణోదితః. ౨౦౧

తా. చందనము, సుగంధపాల, తుంగముస్తలు, అతిమధురము, వట్టివేరు, కురువేరు, పేరాముట్టి, ఉశిరికవొలుపు, మొగిలిచన్నులరసము, సంపంగిమొగ్గలు, కామంచిగడ్డి వీనినన్నియు సమభాగములుగచేర్చి బాగుగ నలియగొట్టి నాలుగుఆఢకములనీళ్లయందునిచి అష్టభాగావశేషముగ కాచి వడియగట్టి అందు ఏలకులు, లవంగపత్రి, నాగకేసరములు, తక్కోలములు, పెద్దఏలకులు, గ్రంథితగరము, దోసవిత్తులు, తిప్పతీగె, కరక, తాడి, ఉశిరికలు, శొంఠి, పిప్పలి, మిరియాలు, తంగేడువిత్తులు, తామరపూలు, తామర

తూండ్లు, రక్తచందనము, చెంగల్వకోష్టు, కచోరములు, కస్తూరి, కుంకుమపువ్వు, అగరు, పచ్చకర్పూరము, పుష్కరమూలము, జీవనీయగణము, చల్లపిల్లిగడ్డ వీనినన్నియు సమముగ చూర్ణించివైచి కషాయమునకు సమము ఆవుపాలు, పాలకుసమము మంచినూనె చేర్చి కాచి పిదప కస్తూరిమొదలైనవాసనద్రవ్యములు పాకమైనతరువాత చేర్చవలెను. కస్తూరి, జవ్వాజి, కుంకుమపువ్వు, అగరు, పచ్చకర్పూరము వీనిని చూర్ణించి అందుచేర్చి పిదప నువ్వుసనగల నాలుగుప్రస్థములు జేర్చి వాసనకలిగించిన సిద్ధమగు దీనిని పానము, అభ్యంజనము, నస్యము, లేపముచేసికొనిన సన్నిపాతమువలనజనించిన మేహరోగములు, అంతర్దాహము, బహిర్దాహము, జ్వరము, మూత్రము, ప్రవాహిక, అంగవ్రణములు, శుక్లమేహము, మూత్రకృఛ్రము, వరుపులు, రక్తపిత్తము, శిరోరోగము, ప్రదరము, చిత్తభ్రమ ఇవి యన్నియు నశించును.

## అశ్వగంధాదిపాకము

అర్ధప్రస్థం చాశ్వగంధాం విపాచ్య గోదుగ్ధే షట్ ప్రస్థకే మందవహ్నా,
దర్వీలేపో యావదాస్తే సుపక్వశ్చాత్సుజాతం కర్షమానం క్షిపేచ్ఛ.
జాతీజాతం కేసరం వంశసత్వం మోచం మాంసీం చందనం కృష్ణసారం,
పత్రీం కృష్ణాంపిప్పలీమూలదేవపుష్పే కంకోలాభిధాక్షోటసారమ్.
భల్లీబీజం శృంగటం గోక్షురాఖ్యం సిందూరాభ్రేనాగవంగౌచలోహం,
కర్షార్ధార్ధం సర్వచూర్ణం ప్రకల్ప్యక్షిప్త్వాచాథో శర్కరాపక్వపాకే.
పక్త్వా శీతం కారయేదశ్వగంధా పాకశ్చాయం హంతి మేహానశేషాన్,
జీర్ణజ్వరం జీర్ణాం సర్వగుల్మాన్వికారాన్పైత్తాన్వాతాన్సుక్రవృద్ధిం కరోతి.
పుష్టిం దద్యాదగ్నిసందీపనోయం కాంతిం కుర్యాత్సౌమనస్యం నరాణాం,

తా. పెన్నేరుగడ్డచూర్ణము ౪ పలములు, ఆరుప్రస్థముల ఆవుపాలయందునిచి మందాగ్నిచే పక్వమగువరకు కఱ్ఱతో కలియబెట్టి వండి అందు లవంగపట్ట, ఏలకులు, ఆకుపత్రి, నాగకేసరములు ఇవిప్రత్యేకము ౧ కర్షము, జాజికాయలు, కుంకుమపువ్వు, వెదురుప్పు, ఖారుగబంక, జటామాంసి, చందనము, నల్లఇరుగుడుచేవ, జాపత్రి, పిప్పళ్లు, పిప్పలిమూలము, లవంగాలు, కంకోలములు, వద్ది, *అక్షోటసారము, †భల్లీబీజములు ‡శృంగటము, పల్లేరు, రససిందూరము, నాగభస్మము, వంగభస్మము, లోహభస్మము వీనిని ప్రత్యేకము అర్ధకర్షమువంతున చూర్ణించి అందువైచి మందాగ్నిచే పక్వముగవండి చల్లార్చి సేవించిన సకలమేహములు, జీర్ణజ్వరము, గుల్మములు, పైత్తవికారములు,

† నల్లజీడిగింజలు. ‡ చొటకొమ్ములు.

వాతములు వీనినినశింపజేయుటయేగాక శుక్రవృద్ధి, పుష్టి, అగ్నిదీప్తి, కాంతి, మనోనిర్మ లత్వము వీనిని గలుగంజేయును.

### శాలపాకము

క్షీరద్రోణయుతం చ శాల కుడవం మందాగ్నినా పాచితమ్.
[illegible]
[illegible] ౭
శుంఠీమాగధిశోషణాశ్వవిజయాలోహైశ్చ మిశ్రం శ్రుతం,
హృద్రోగక్షయశోషమారుతగదాన్హిక్కామసృక్ శోషణమ్.
సద్యాన్మేహాశిరోవికారజనితాన్ రోగాన శేషాన్జయేత్,

తా. ఒకద్రోణము ఆవుపాలయందు ఒకకుడుపప్రమాణము వడ్లిపట్టచూర్ణమును జేర్చి అందు ౧౬ పలములబెల్లము వైచి పాకమువచ్చువరకు మందాగ్నిచే వండి అందు లవంగపట్ట, ఏలకులు, తమాలపత్రి, నాగకేసరములు, లవంగములు, జాజికాయ, తుంగ ముస్తలు, తవక్షీరి, ధనియాలు, శొంఠి, పిప్పళ్లు, మిరియాలు, పెన్నేరుగడ్డ, కరక్కాయ వాలుపు, లోహభస్మము వీనినన్నియు సమభాగముగ చూర్ణించివైచి కలిపిసేవించిన హృద్రోగము, క్షయ, శోష, వాతరోగము, ఎక్కిళ్ళు, రక్తశోష, వింశతిమేహములు, శిరో వికారములు ఇవి యన్నియు నివర్తించును.

### ద్రాక్షాపాకము

ద్రాక్షాదుగ్ధసితాఃపృథక్ పరిమితాః ప్రస్థేన సంపాచితాః. ౨౦౯
యుక్త్యావైద్యవరేణచూర్ణమథునా దేయంపలార్ధంపృథక్,
చాతుర్జాత కటుత్రయం మృగమదంలోహాభ్రకే కేసరమ్. ౨౧౦
పత్రీజాతిఫలం మృగాంకరజతం కుస్తుంబరీచందనం,
సమ్యగ్జ్ఞాతరసం ప్రభాతసమయే సేవ్యం ద్వికర్షోన్మితమ్. ౨౧౧
స్నిగ్ధం శుక్రకరం ప్రమేహశమనంపిత్తామయధ్వంసనం,
మూత్రాఘాతవిబంధకృచ్ఛ్రశమనంరక్తార్తినేత్రార్తిహృ. ౨౧౨
త్పాదేపాణితలేవిదాహశమనంసౌఖ్యప్రదంప్రాణినాం,

తా. ద్రాక్ష, పాలు, చక్కెర వీనిని ప్రత్యేకము ౧ ప్రస్థమువంతునచేర్చి పక్వ ముగవండి అందు లవంగపట్ట, ఏలకులు, ఆకుపత్రి, నాగకేసరములు, శొంఠి, పిప్పలి, మిరి యాలు, కస్తూరి, లోహభస్మము, అభ్రకభస్మము, కుంకుమపువ్వు, జాపత్రి, జాజికాయ, పచ్చకర్పూరము, రజితభస్మము, ధనియాలు, చందనము వీనిని ప్రత్యేకముగచూర్ణించి

అరపలముచొప్పున చేర్చి బాగుగ కలియబెట్టి సిద్ధపరచి ప్రాతఃకాలమున రెండుకర్షముల చొప్పున సేవించిన మేహములు, పిత్తరోగములు, మూత్రాఘాతము, మలబంధము, మూత్రకృచ్ఛ్రము, రక్తపీడ, నేత్రపీడ, రొమ్మునయందుమంట, పాదదాహము, హస్తదాహము వీనిని నివర్తింపంజేయుటయేగాక శుక్రవృద్ధి, మిగుల సౌఖ్యము వీనిని సగా కలుగంజేయును.

## మేహరోగములకు పథ్యములు

పురాణశాలిగోధూమషష్టికాజాంగలామిషమ్. ౨౧౩
పిణ్యాకంతిలజంతక్రంనవనీతముపోదకీ,
తండులీయకవాస్తూకం జీవన్తీశిగ్రుపల్లవమ్. ౨౧౪
ముద్గయూషామ్లవేతధాత్రీపటోలంపత్రకంమధు,
ఔదుంబరఫలంబాలమపక్వంకదళీఫలమ్. ౨౧౫
రంభాప్రసూనం చాంగేరీ ఝురసీదుండుకంతథా,
కపిత్థంమేషశృంగీచ ముష్కకంకతకంతథా. ౨౧౬
కారవల్లీఖుకర్ణీచ తిక్తవర్గాణి యానిచ,
వ్యాయామస్నానమభ్యంగం ప్రమేహేషు హితంసదా. ౨౧౭

తా. పాతబియ్యము, గోధుమలు, అరువదిదినములకు పండెడివడ్లు, జాంగలమాంసము, గానిగెపిండి, మజ్జిగ వెన్న, బచ్చలికూర, చిల్లికూర, నల్లఉమ్మెత్త, పాలకూర, లేతమునగకూర, పెసరకట్టు, తిప్పతీగె, ఉసిరికకాయ, పొట్లకాయ, కొడిశకాయ, తేనె, లేత అత్తికాయ, లేతఅరటికాయ, అరటిపువ్వు, పులిచింత, చాతరాసికూర, దుందిలపుకాయ, వెలగపండ్లు, పద్దికూర, మొక్కపుకాయ, ఇందుపుకాయ, కాకరకాయ, ఎలుకచెవికూర, చేదుగలపదార్థములు, సంచారము, అభ్యంజనము, స్నానము ఇవి మేహరోగమునకు పథ్యములని తెలిసికొనవలయును.

## మేహరోగమునకు అపథ్యములు

దధిమధుగుడసర్పిః క్షీరమామ్లంచహింగులవణలశున నిద్రాసంగమః మత్స్యమాంసం, తిలకటుఫలశుంఠీనారికేరాంబుపిష్టం బృహతిపనసకందం మేహినాంశత్రువర్గః. ౨౧౮

తా. పెరుగు, కల్లు, బెల్లము, నెయ్యి, పాలు, పులుసు, ఇంగువ, ఉప్పు, వెల్లుల్లి, నిద్ర, స్త్రీసంగమము, మత్స్యమాంసము, నువ్వులు, ఆవాలు, శొంఠి, టెంకాయనీరు, పిండివంటలు, ములకకాయలు, పనసపండు, గడ్డలు ఇవి మేహరోగముగలవారలకు అపథ్యములని తెలియవలయును.

# మూత్రకృచ్ఛ్రప్రకరణమ్

## కర్మవిపాకము

గురుజాయాభిగమనా న్మూత్రకృచ్ఛ్రం ప్రజాయతే,
తేనాపి నిష్కృతిః కార్యా శాస్త్రదృష్టేన వర్త్మనా. ౧
పశుయోనౌ చ గమనాన్మూత్రకృచ్ఛ్రం ప్రజాయతే,
తిలపాత్రత్రయం చైవ స దద్యాదాత్మశుద్ధయే. ౨

తా. గురుభార్యతో సంగమము జేసినమనుజునికి మూత్రకృచ్ఛ్రము జనించును. అది నివర్తించుటకై శాస్త్రమునందు చెప్పంబడియుండు ప్రాయశ్చిత్తమును జేయవలయును. మరియు పశుసంగమము జేసినవానికిని మూత్రకృచ్ఛ్రము జనించును. అది నివ నివర్తించుటకై ఆత్మశుద్ధ్యర్థము 3 తిలపాత్రలను దానంబిడవలయును.

## జ్యోతిశ్శాస్త్రాభిప్రాయము

జన్మకాలే యదా యస్య స్మరే భవతి భాస్కరిః,
రాహుయుక్తః ప్రకురుతే మూత్రకృచ్ఛ్రాదికాం రుజమ్. 3

తా. ఏమనుజునికి జననకాలమునందు లగ్నమునకు సప్తమస్థానమునందు శని రాహువుతో గూడియుండునో ఆమనుజునికి మూత్రకృచ్ఛ్రాదిరోగములు జనించును.

## మూత్రకృచ్ఛ్రనిదానము

వ్యాయామతీక్ష్ణౌషధరూక్షమద్య
ప్రసంగతో నిత్యగజాశ్వయానాత్,
ఆనూపమత్స్యాధ్యశనాదజీర్ణా
త్స్యుర్మూత్రకృచ్ఛ్రాణి నృణాం తథాష్టౌ. ర

తా. వ్యాయామము, తీక్ష్ణముగనుండు ఔషధసేవన, మిగుల రూక్షమగు మద్యపానము, నిత్యముగ గజాశ్వాదులనెక్కి వేగముగ సంచరించుట, జలసమీపమునందుండు జంతువులు మత్స్యమాంసములుపీనిభక్షణ, మిక్కుటముగ భుజించుట, అజీర్ణకరమగు పదార్థసేవన వీనివలన ౮ విధంబులగు మూత్రకృచ్ఛ్రములు జనించునని యెరుంగవలయును.

## సంప్రాప్తి

పృథక్ మలాస్స్వైః కుపితాని దానైస్సర్వేథవా కోపముపేత్య వస్తౌ,
మూత్రస్య మార్గం పరిపీడయంతియదాతదామూత్ర యతీహకృచ్ఛ్రాత్.

తా. వాతాదిదోషములు ప్రత్యేకముగగాని లేక అన్నియు నేకకాలమునందు గాని స్వస్వకారణములచే ప్రకోపించి పొత్తికడుపు నాశ్రయించి మూత్రమార్గమును నడ్డగించి మూత్రకృచ్ఛ్రరోగమును గలుగఁజేయును.

## వాతజమూత్రకృచ్ఛ్రలక్షణము

తీవ్రాతిరుగ్వంక్షణవస్తిమేఢ్రేస్వల్పం ముహుర్మూత్రయతీహవాతాత్,

తా. గజ్జలు, పొత్తికడుపు, శిశ్నము వీనియందు మిగుల వేదన, అతికష్టముగ మాటిమాటికి కొంచెముకొంచెముగ మూత్రము వెడలుట ఇట్టిలక్షణములుగలది వాతజమూత్రకృచ్ఛ్రమని యెరుంగవలయును.

## పిత్తజమూత్రకృచ్ఛ్రలక్షణము

పీతం సరక్తం సరుజం సదాహం మూత్రం ముహుర్మూత్రయతీహపిత్తాత్.

తా. పసుపువర్ణముగను, రక్తమిశ్రమముగను, పోట్లు మంటవీనితోఁగూడి మాటిమాటికి మూత్రము వెడలుటయే పిత్తజమూత్రకృచ్ఛ్రలక్షణమని తెలిసికొనవలయును.

## కఫజమూత్రకృచ్ఛ్రలక్షణము

వస్తేస్సలింగస్య గురుత్వశోఫౌ మూత్రం సపిచ్ఛం కఫమూత్రకృచ్ఛ్రే,

తా. పొత్తికడుపు, శిశ్నము వీనియందు బరువు, వాపు వీనితోఁగూడి మూత్రము మాటిమాటికి చిక్కనగ వెడలుటయే శ్లేష్మజమూత్రకృచ్ఛ్రమనియెరుంగవలయును.

## సన్నిపాతమూత్రకృచ్ఛ్రలక్షణము

సర్వాణి రూపాణి తు సన్నిపాతా
ద్భవంతి తత్కృచ్ఛ్ర తమం హి కృచ్ఛ్రమ్. ౭

తా. పైజెప్పంబడిన వాత పిత్త శ్లేష్మమూత్రకృచ్ఛ్రలక్షణములన్నియు గలిగియుండిన దానిని సన్నిపాతజమూత్రకృచ్ఛ్రమని యెరుంగవలయును. ఇదికష్టసాధ్యము.

## శల్యజమూత్రకృచ్ఛ్రలక్షణము

మూత్రవాహిషు శల్యేన క్షతేష్వభిహతేషు చ,
మూత్రకృచ్ఛ్రం తదాఘాతాజ్జాయతే భృశదారుణమ్. ౮
వాతకృచ్ఛ్రేణ తుల్యాని తస్య లింగాని లక్షయేత్,

తా. మూత్రమునువహించు స్రోతస్సులయందు శల్యము ప్రవేశించుటచే గాయముగాని లేక దెబ్బగాని తగులుటచే మిగుల దారుణమగుమూత్రకృచ్ఛ్రముజనించి, వాతమూత్రకృచ్ఛ్రలక్షణంబులన్నియును గలిగియుండిన దానిని శల్యజమూత్రకృచ్ఛ్రమని

అశ్మరీజ-శుక్రజ మూత్రకృచ్ఛ్రలక్షణములు

ఆధ్మానం మేఢ్రశూలం చ మూత్రసంగం కరోతియత్, 
అశ్మరీహేతుకం తత్తు మూత్రకృచ్ఛ్రముదాహరేత్,
శుక్రేదోషైరుపహతే మూత్రమార్గే విధావితే. ౧౦
సశుక్రం మూత్రయేత్కృచ్ఛ్రాద్వస్తిమేహనశూలవాన్,

తా. కడుపుబ్బుట, శిశ్నమునందుశూలగలుగుట, మూత్రమును బిగబట్టుట ఇట్టి లక్షణములుగలది అశ్మరీజమూత్రకృచ్ఛ్రమని యెరుంగవలయును. మరియు వాతాదిదోషములచేత శుక్రము దూషితమై మూత్రమార్గ మడ్డుటచేత శుక్రముతోఁగూడ నతికష్టము మీద మూత్రమును విడుచుచుండిన నదిశుక్రజమూత్రకృచ్ఛ్రమనబడును.

పురీషమూత్రకృచ్ఛ్రలక్షణము

శకృతస్తు ప్రతీఘాతాద్వాయుర్విగుణతాం గతః. ౧౧
ఆధ్మానం వాతశూలం చ మూత్రసంగం కరోతి చ,

తా. మలమును బంధించుటచే తన్నిరోధజన్యవాతప్రకోపమువలన ఆధ్మానము, వాతశూల వీనితోఁగూడి జనించెడి మూత్రకృచ్ఛ్రము పురీషజమూత్రకృచ్ఛ్ర మనంబడును.

వాతమూత్రకృచ్ఛ్రోపచారములు

అభ్యంజనం స్నేహనిరూహవస్తిస్వేదోపనాహోత్తరవస్తిసేకాన్, ౧౨
స్థిరాదిభిర్వాతహరైశ్చ సిద్ధాన్ దద్యాద్రసాంశ్చానిలమూత్రకృచ్ఛ్రే,

తా. అభ్యంజనము (చమురుపూసికొనుట), స్నేహపానము, నిరూహవస్తిక్రియ, చెమటదీయుట, ఉపనాహక్రియ, ఉత్తరవస్తిక్రియ, సేకక్రియ, వాతహరములగు *స్థిరాది కషాయపానము ఇవి వాతమూత్రకృచ్ఛ్రమున కుపచారములని యెరుంగవలయును.

మఱియొక కషాయము

అమృతా నాగరం ధాత్రీ వాజిగంధా త్రికంటకమ్. ౧౩
నిష్క్వాథ్య ప్రపిబేత్క్వాథం మూత్రకృచ్ఛ్రే సమీరజే,

తా. తిప్పతీగె, శొంఠి, ఉశిరికవలుపు, పెన్నేరుగడ్డ, పల్లేరు వీనిని కషాయము బెట్టి పుచ్చుకొనిన వాతజ మూత్రకృచ్ఛ్రము నివర్తించును.

పిత్తజమూత్రకృచ్ఛ్రమునకు కుశకాశాదికషాయము

కుశకాశం శరో దర్భ ఇక్షుశ్చేతి తృణోద్భవమ్. ౧౪

---

* శాలపర్ణి మొదలగువానికషాయము.

పిత్తకృచ్ఛ్రహరం పంచమూలం వస్తివిశోధనం,
ఏతైస్సిద్ధం పయః పీతం మేఢ్రగం హంతి శోణితమ్. ౧౫

తా. కుశ, కాశ, శర, దర్భ, చెరుకు వీనివేళ్లను కషాయముబెట్టి పుచ్చుకొనిన పిత్తజమూత్రకృచ్ఛ్రము నివర్తించును. మరియు వీనిని పాలలోవైచి కాచి నాపాలు పుచ్చుకొనిన శిశ్నమునుంచి స్రవించెడి దుష్టరక్తము నివర్తించును.

## త్రికంటకాదికషాయము

త్రికంటకారగ్వధదర్భకాశయవాసధాత్రీగిరిభేదిపథ్యాః,
నిఘ్నంతిపీతామధునాశ్మరీం చ సమీరపమృత్యోగ్రపిమూత్రకృచ్ఛ్రమ్.

తా. పల్లేరువేరు, రేలగిజరు, దర్భవేరు, కాశదర్భవేరు, దూలగొండివేరు, ఉశిరికెపెచ్చు, * పాషాణభేది, కరక్కాయపెచ్చు వీనిని కషాయముబెట్టి అందు తేనె చేర్చి పుచ్చుకొనిన అశ్మరి, ప్రాణహారకమగు మూత్రకృచ్ఛ్రము నివర్తించును.

## శతావరీకషాయము

శతావరీకాశకుశశ్వదంష్ట్రా
విదారిశాలీక్షుకసేరుకాణాం,
క్వాథం సుశీతం మధుశర్కరాభ్యాం
యుక్తం పిబేత్పైత్తికమూత్రకృచ్ఛ్రీ. ౧౬

తా. పిల్లిపీచర, కాశదర్భ, కుశ, పల్లేరు, నేలగుమ్ముడు, చెరుకు, నమ్మదుంప వీనిని కషాయముబెట్టి చల్లార్చి అందు తేనె, చక్కెరచేర్చి పుచ్చుకొనిన పిత్తజమూత్రకృచ్ఛ్రము నివర్తించును.

## పాషాణభేదికషాయము

పాషాణభేదకృతమాలకధన్వయాస
పథ్యా త్రికంటక కషాయనిషేవణేన,
మధ్వన్వితేన సహసా విలయం ప్రయాతి
రుగ్దాహబంధ సహితం కిలమూత్రకృచ్ఛ్రమ్. ౧౭

తా. పాషాణభేది, రేల, దూలగొండి, కరకపిందెలు, పల్లేరు వీనిని సమభాగములుగ కషాయముబెట్టి తేనెచేర్చి పుచ్చుకొనిన శిశ్నమునందలి నొప్పి, మంట, మూత్రకృచ్ఛ్రము నివర్తించును.

---

* కొండపిండివేళ్లు.

### గోక్షురాదికషాయము

సమూలగోక్షురక్వాథస్సితామాక్షికసంయుతః,
నాశయేన్మూత్రకృచ్ఛ్రాణి తథా చోష్ణం సమీరణమ్. ౧౯

తా. పల్లేరు సమూలముగ కషాయముబెట్టి అందు చక్కెర, తేనెచేర్చి సేవించిన మూత్రకృచ్ఛ్రము, ఉష్ణము, వాయువు ఇవి నివర్తించును.

### హారీతక్యాదికషాయము

హారీతకీ దురాలంభా కృతమాలకగోక్షురైః,
పాషాణభేదసహితైః క్వాథో మాక్షికసంయుతః. ౨౦
విబంధే మూత్రకృచ్ఛ్రే చ సదాహే సరుజే హితః,

తా. కరకపించెలు, దూలగొండి, రేలగిజరు, పల్లేరు, పాషాణభేది వీనిని సమముగ కషాయముబెట్టి తేనెచేర్చి పుచ్చుకొనిన మలబద్ధము, మంట, నొప్పి వీనితోగూడియుండు మూత్రకృఛ్రము నివర్తించును.

### యవాదికషాయము

యవోరుబూకం తృణపంచమూలీ పాషాణభేదైస్సశతావరీకైః. ౨౧
కృచ్ఛ్రేషుశస్తస్త్వభయావిమిశ్రైః కృతః కషాయో గుడసంప్రయుక్తః,

తా. యవలు, ఆముదపువేరు, దర్భ, కాశ, శర, రెల్లు, చెరుకు వీనివేళ్లు పాషాణభేది, చల్లగడ్డలు, కరకవొలుపు వీనిని కషాయముబెట్టి అందు బెల్లముకలిపి పుచ్చుకొనిన మూత్రకృచ్ఛ్రము నివర్తించును.

### కఫజమూత్రకృచ్ఛ్రమునకు ఏలాచూర్ణము

తక్రేణ సురయా వాపి కదళీస్వరసేన వా. ౨౨
కఫకృచ్ఛ్రవినాశాయ సూక్ష్మాం కృత్వా త్రుటీం పిబేత్,

తా. ఏలకులు మెత్తగ చూర్ణించి మజ్జిగ లేక మద్యము లేక కదళీకందరసము వీనితో సేవించిన కఫజమూత్రకృచ్ఛ్రము నివర్తించును.

### వాతమూత్రకృఛ్రమునకు ఏలాదిచూర్ణము

ఏలాశ్మభేదకశిలాజతుగోక్షురాణా
మూర్వారుబీజలవణోత్తమకుంకుమానామ్. ౨౩
చూర్ణాని తండులజలే లులితాని పీత్వా
ప్రత్యక్షమృత్యురపి జీవతిమూత్రకృచ్ఛ్రీ,

తా. ఏలకులు, పాషాణభేది, శిలాజతు, పల్లేరు, దోసవిత్తులు, సైంధవలవణము, కుంకుమపువ్వు వీనిని సమముగ చూర్ణించి బియ్యపుకడుగులో కలిపి పుచ్చుకొనిన ఆసన్న మృత్యువుగలవాడైనను మూత్రకృఛ్రముగలమనుజుడు జీవించును.

వస్త్యామయాన్తక చూర్ణము

త్రిజాతదేవపుష్పంచ చందనోశీర వాలకమ్. ౨౮
ఘనసారశ్శిలాసారః కర్పూరకతకోత్పలం,
శీతనామాకృష్ణరంభాధాన్యకామృతశర్కరాః. ౨౯
గోక్షురంచమృణాళం చపద్మకం పద్మకేసరం,
సర్వేషాంతుసమాం కుర్యాన్మృద్వీకాం త్రిఫలాం సితామ్. ౨౬
ఘృతేనమధునా వాపి పిబేత్సర్వప్రమేహనుత్,
మూత్రామయాన్మూత్రకృఛ్రాణి సోమరోగాన్నిహన్తి తత్. ౨౭
వస్త్యామయాన్తకం చూర్ణం శంభునా నిర్మితం పురా,

తా. ఏలకులు, లవంగచెక్క, లవంగపత్రి, లవంగములు, శ్రీగంధము, పట్టివేళ్ళు, కురువేరు, పచ్చకర్పూరము, శిలాజిత్తు, హారతికర్పూరము, చిల్లగింజలు, కలువదుంప, పర్పాటకము, నల్లఅరటిదుంప, ధనియాలు, తిప్పసత్తు, పల్లేరువేళ్ళు, తామరతూండ్లు, తామరగడ్డలు, పద్మకేసరములు ఇవి సమాంశములుగ చూర్ణించి యీచూర్ణమునకు సమము ద్రాక్ష, త్రిఫలములు వీనిచూర్ణము, చక్కెరచేర్చి తేనె, నెయ్యి వీనితో పుచ్చుకొనిన సర్వప్రమేహములు, మూత్రరోగములు, మూత్రకృచ్ఛ్రములు, సోమరోగములు ఇవి నివర్తించును. ఇది వస్త్యామయాన్తకచూర్ణమని చెప్పబడును.

త్రిఫలాదిచూర్ణము

త్రిఫలాసైంధవం కుష్ఠం చందనం దేవదారుకమ్. ౨౮
ముస్తాపర్పటకోశీరం సమాంశంచూర్ణితం ఘృతే,
పాయయేత్త్రిదినం మూత్రకృచ్ఛ్రం హన్తినసంశయః. ౨౯

తా. త్రిఫలములు, సైంధవలవణము, చెంగల్వకోష్ఠు, చందనము, దేవదారు, తుంగముస్తలు, పర్పాటకము, పట్టివేళ్ళు వీనిని సమముగ చూర్ణించి నెయ్యికలిపి మూడు దినములు పుచ్చుకొనిన మూత్రకృచ్ఛ్రము నివర్తించును.

పురీషజమూత్రకృఛ్రమునకు ఖర్జూరాదిచూర్ణము

ఖర్జూరామలబీజాని పిప్పలీచశిలాజతు,
ఏలామధుకనగభిచ్చంచనార్యారుబీజకమ్. ౩౦

ధాన్యకం శర్కరాయుక్తం పాతవ్యం యష్టివారిణా,
అంగదాహం లింగదాహం నాశయేచ్చాశ్మ శుక్రజమ్. 31
శర్కరాశ్మరిజం కృచ్ఛ్రం బల్యం వృష్యకరం పరం,

తా. ఖర్జూరము, ఉసిరికగింజలలోని పిప్పళ్లు, శిలాజతు, ఏలకులు, యష్టిమధుకము, పాషాణభేది, చందనము, దోసవిత్తులు, ధనియాలు వీనిని చూర్ణించి చక్కెరచేర్చి అతి మధురకషాయముతో పుచ్చుకొనిన అంగదాహము, లింగదాహము, శుక్రజ, అశ్మరీజ, మూత్రకృఛ్రములు నశింపజేయుటయేగాక బలము, వృష్యత్వము వీనిని గలుగంజేయును.

## చంద్రకలారసము

ప్రత్యేకం కర్షమాత్రం స్యాత్సూతం తామ్రం తథాభ్రకమ్. 32
ద్విగుణం గంధకం చైవ కృత్వా కజ్జలికాం శుభాం,
ముస్తాదాడిమదూర్వోత్థైః కేతకీకాండజైర్ద్రవైః. 33
సహదేవ్యాః కుమార్యాశ్చ పర్పటస్య చ వారిణా,
రామశీతలికాతోయైశ్శతావర్యా రసేన చ. 34
భావయిత్వా ప్రయత్నేన దివసే దివసే పృథక్,
తిక్తాం గుడూచికాసత్వం పర్పటోశీరమాధవీః. 35
శ్రీగంధం శారిబాం చైతాన్ నిక్షిపేత్ సూక్ష్మచూర్ణితాన్,
ద్రాక్షాఫలకషాయేణ సప్తధా పరిభావయేత్. 36
తతః పాత్రాశ్రయం కృత్వా వట్యః కార్యాశ్చణోపమాః,
అయం చంద్రకలానామ రసేంద్రః పరికీర్తితః. 37
సర్వపిత్తగదధ్వంసీ వాతపిత్తగదాపహః,
అంతర్బాహ్యమహాదాహ విధ్వంసనమహాఘనః. 38
గ్రీష్మకాలే శరత్కాలే విశేషేణ ప్రశస్యతే,
కురుతే నాగ్నిమాంద్యం చ మహాతాపజ్వరం హరేత్. 39
భ్రమం మూర్ఛాం నిహంత్యాశు స్త్రీణాం రక్తం మహాస్రవం,
ఊర్ధ్వాధోరక్తపిత్తం చ రక్తవాంతిం విశేషతః. 40
మూత్రకృఛ్రాణి సర్వాణి నాశయేన్నాత్ర సంశయః,

తా. రససిందూరము, తామ్రభస్మము, అభ్రకభస్మము ఇవి ప్రత్యేకము 1 కర్షము శుద్ధగంధకము 2 కర్షములు వీనినన్నియు నేకముగజేర్చి కజ్జలిజేసి తుంగముస్తలు,

దాడింబ, గరిక, మొగలిచన్నా, సహదేవి, పలుబంద, పర్పాటకము, *రామశీతలికా, పిల్లి పీచర వీనిరసములచే ప్రత్యేకము నొక్కొకదానిచే నొక్కొకదినము భావనజేసి కటుక రోహిణి, తిప్పసత్తు, పర్పాటకము, వట్టివేరు, గురిగింజవేరు, శ్రీగంధము, సుగంధపాలవీనిని సమముగచూర్ణించి అందు పైచి ద్రాక్షకషాయముచే ౭ భావనలుజేసి పిదప శెనగలంత మాత్రలుజేసి పుచ్చుకొనినసర్వపిత్తరోగములు,సర్వవాతపిత్తములు, అంతర్బాహ్యదాహము, తాపజ్వరము, భ్రమ, మూర్ఛ, స్త్రీలకు జనించెడి అధికరక్తస్రావము, ఊర్ధ్వాధోరక్తపిత్తము, రక్తవాంతి, సర్వమూత్రకృచ్ఛ్రములు ఇవి నివర్తించుటయేగాక అగ్నిమాంద్యము ఎప్పటికి జనించదు. మరియు నిది గ్రీష్మశరత్కాలములయందు సేవించిన మిక్కిలి ప్రశస్తముగ నుండును.

## కృచ్ఛ్రకాంతకరసము

పారదాభ్రకవైక్రాంతహేమకాంతాని గంధకమ్. ౪౧
మౌక్తికం విద్రుమం చైవ ప్రత్యేకం స్యాత్సమం సమం,
జంభారసేన సమ్మర్ద్య మూషాయాం సన్నిరోధయేత్. ౪౨
కౌక్కుటం చ పుటం దత్వా తతః సూతం విచూర్ణయేత్,
మాషమాత్రం రసం దద్యాన్నవనీతసితాయుతమ్. ౪౩
మూత్రకృచ్ఛ్రాశ్మరీమేహవాతపిత్తకఫామయాన్,
క్షయానఖిలరోగాంశ్చ నాశయేన్నాత్ర సంశయః. ౪౪

తా. రసభస్మము, అభ్రకభస్మము, వైక్రాంతభస్మము, హేమభస్మము, కాంత భస్మము, శుద్ధగంధకము, మౌక్తికభస్మము, ప్రవాళభస్మము ఇవి ప్రత్యేకము సమములుగ గ్రహించి నిమ్మపండ్లరసముచే మర్దించి మూసయందునిచి చీలమన్నుఇచ్చి కుక్కుట పుటంబునిడి పిదప ఔషధమునుచూర్ణించి మాషమాత్రము వెన్న, చక్కెర వీనితోసేవించిన మూత్రకృచ్ఛ్రము, అశ్మరి, ప్రమేహము, వాతము, పిత్తము, కఫరోగము, వింశతి క్షయలు, అఖిలరోగములు నివర్తించును.

## లఘులోకేశ్వర రసము

రసభస్మైకభాగం చ చతుర్భాగం తు గంధకం,
పిష్ట్వా వరాటకే క్షిప్త్వా రసపాదాంశ టంకణమ్. ౪౫
క్షీరేణ పిష్ట్వా రుద్ధ్వాస్యం భాండే రుద్ధ్వా పుటే పచేత్,
స్వాంగశీతం విచూర్ణ్యాథ న్యసేల్లోకేశ్వరో రసః. ౪౬

*రామశీతలికయనగా అనాసపండని తెలియుచున్నది.

చతుర్గుంజో ఘృతైర్దేయో మరీచైకోనవింశతిం,
జాతీమూలం చైకపలమజాక్షీరేణ పాచయేత్. ౪౭
శర్కరాసహితం చానుపీతం కృచ్ఛ్రహరం పరం,

తా. పాదరసభస్మము ౧ భాగము, శుద్ధగంధకము ౪ భాగములు వీనినిచేర్చి మర్దించి గవ్వలయందునిచి, కాలు భాగము వెలిగారము పాలతో నూరి ఆగవ్వలముఖమును బంధించి భాండమునందునిచి పుటంబిడి సాంగశీతలమునదీసి చూర్ణించి ౪ గురిగింజలయెత్తు నేతితో పుచ్చుకొని పిదప జాజివేరు ౧ పలము మేకపాలతో ఉడికించి అందు ౧౯ మిరియాలచూర్ణము చక్కెర ఇవి కలిపి పుచ్చుకొనిన మూత్రకృచ్ఛ్రములు హరించును. ఇది లఘులోకేశ్వరరస మనంబడును.

## వైక్రాంతగర్భరసము

రసేంద్రబలివైక్రాన్తస్వర్ణం చాపి పృథక్సమమ్. ౪౮
ఖల్వమధ్యే వినిక్షిప్య మర్దయేజ్జంభజద్రవైః,
భూధరాఖ్యపుటే పక్త్వా చైకవారం విమర్దయేత్. ౪౯
మాషం సమధునా లేహ్యం మూత్రకృచ్ఛ్రప్రశాన్తయే,
వైక్రాన్తగర్భనామాయం సర్వకృచ్ఛ్రేషు యోజయేత్. ౫౦

తా. రసభస్మము, శుద్ధగంధకము, వైక్రాంతభస్మము, సువర్ణభస్మము వీనిని సమముగ జేర్చి నిమ్మపండ్లరసముచే మర్దించి మూసయందునిచి భూధరపుటమిడి సాంగశీతలమునదీసి మినపగింజలంత తేనెతో పుచ్చుకొనిన మూత్రకృచ్ఛ్రములు నివర్తించును. ఇది వైక్రాంతగర్భరస మనంబడును.

## బృహద్గోక్షురాదిలేహ్యము

గోకంటకం పలశతం కుశమూలం తథైవచ,
పాషాణభేదోష్టపలం గుడూచీపలపంచకమ్. ౫౧
ఏరండోష్టాభీరుమూలం క్షిపేద్దశపలం పృథక్,
పద్మమూలం చాశ్వగంధా ప్రత్యేకం పలవింశతిః. ౫౨
సర్వమేకత్ర సంకుట్య జలద్రోణే విపాచయేత్,
పాదశేషం తు సంగృహ్య వస్త్రపూతం సమాహరేత్. ౫౩
గవ్యాజ్యం ప్రస్థమేకం తు శిలాజం చ తథాక్షిపేత్,
ఘనీభూతే తు సంజాతే ద్రవ్యాణీమాని దాపయేత్. ౫౪

తాలమూలీ శతాహ్వా చ త్రికటుస్త్రిఫలా తథా,
సూక్ష్మైలా భూతకేశీ చ హ్రీబేరం నాగకేసరమ్. ౫౫
సద్మకం జాతిపత్రత్వఙ్మధుకం వంశరోచనా,
జాతిఫలముశీరం చ త్రిప్రకార క్తచందనమ్. ౫౬
[illegible]ం కటుకోతగరా [illegible] శృంగికా,
పుష్కరాహ్వాం శఠీ దార్వీ [illegible] హాంచ సంగ్రహమ్. ౫౭
ద్రవ్యాణీమాని సంమిశ్రీ ప్రత్యేకం పలమాత్రకం,
స్నిగ్ధభాండే నిధాయాథ నిత్యం లిహ్యాత్పలోన్మితమ్. ౫౮
ఏతద్బలాగ్నిసంప్రేక్ష్య పథ్యం ప్రీ చమానసః,
అశ్మరీమూత్రకృచ్ఛ్రంచ మూత్రాఘాతో విబధ్ధంకః. ౫౯
ప్రమేహో వింశతిశ్చైవ శుక్రదోష స్తథైవ చ,
ధాతుక్షయశ్చోష్ణవాతో వాతకుండలికాదయః. ౬౦
తే సర్వే ప్రశమం యాంతి భాస్కరేణ తమో యథా,
నాతఃపరతరం కించిత్కృష్ణాత్రేయేణ భాషితాత్. ౬౧
బృహద్గోక్షురలేహ్యశ్చ మూత్రకృచ్ఛ్ర నిబర్హణే,

తా. పల్లేరు ౧౦౦ పలములు, కుశదర్భవేరు ౧౦౦ పలములు, పాషాణభేది ౮ పలములు, తిప్పతీగ ౫ పలములు, ఆముదపువేరు ౮ పలములు, పిల్లపీచర ౧౦ పలములు, తామరదుంపలు, పెన్నేరుగడ్డ ఇవి ప్రత్యేకము ౨౦ పలములు వీనినన్నిటినిచేర్చి నలియగొట్టి ద్రోణప్రమాణోదకమునందువైచి నాలవపాలు మిగులునటుల కషాయము కాచి వడియగట్టి అందు ఆవునెయ్యి ౧ ప్రస్థము, శుద్ధ శిలాజితు ౧ ప్రస్థము వీనినిచేర్చి లేహ్యపాకముగవండి నేలతాడిగడ్డలు, పిల్లపీచర, త్రికటుకములు, త్రిఫలములు, సన్న ఏలకులు, జటామాంసి, కురువేరు, నాగకేసరములు, తామరకాడలు, జాపత్రి, లవంగపట్ట, అతిమధురము, వెదురుప్పు, జాజికాయలు, వట్టివేరు, తెగడ, రక్తచందనము, ధనియాలు, కటుకరోహిణి, యవక్షారము, వెలిగారము, నాగవల్లి, కర్కాటకశృంగి, పుష్కరమూలము, కచ్చూరములు, మానిపసపు వీనిని ప్రత్యేకము ౧ పలమువంతున చూర్ణించి నాగభస్మము, లోహభస్మము, వంగభస్మము వీనిని ప్రత్యేకము ౧ పలముచేర్చి అందువైచి కలియబెట్టి దానిని నేతితోమాగిన కుండయందున్చి ప్రాత కొకపలముచొప్పున అగ్ని బలమునమసరించి సేవించిన అశ్మరి, మూత్రకృచ్ఛ్రము, మూత్రాఘాతము, మూత్రబంధము, వింశతిమేహములు, శుక్రదోషము, ధాతుక్షయము, ఉష్ణవాతము, వాతకుండలి

మొదలైనవి నశించును. కృష్ణాత్రేయునిచే జెప్పబడిన యీబృహద్గోక్షురాదిలేహ్యముకంటె మూత్రకృచ్ఛ్రమును బోగొట్టున దింకొకటిలేదు.

## నారికేళ ఘృతము

నారికేళజలం క్షీరం కూశ్మాండంచ శతావరీ. ౬౨
ఏకైకమాఢ[illegible]దాపయేత్,
జీవకర్షభకౌ [illegible] శర్కరా [illegible]. ౬౩
పిష్ట్వా కల్కం సమా[illegible]న్మృద్వగ్నినా పచేత్,
అష్టౌ చ మూత్రకృచ్ఛ్రాణి సద్య ఏవ వినాశయేత్. ౬౪
అంగదాహం శిరోదాహం పిత్తకోపం విశేషతః,
అసృగ్దరం విశేషేణ యోనిరోగం క్షయం హరేత్. ౬౫
నారికేళఘృతం నామ్నా శుక్లవర్ధనముత్తమం,

తా. టెంకాయనీళ్లు, ఆవుపాలు, గుమ్మడిపండ్లరసము, పిల్లిగడ్డలరసము ఇవి ప్రత్యేకము ౧ అఢకము, నెయ్యి ౧ ప్రస్థము జీవకము, ఋషభకము, యష్టిమధుకము, ద్రాక్ష, వట్టివేరు, శర్కర వీనిని సమాంశములుగ నూరి కల్కముజేసి నేతికి ౘవ పాలుచేర్చి మృద్వగ్నితో ఘృతపక్వముగవండి సేవించిన ౘ మూత్రకృచ్ఛ్రములు, అంగదాహము, శిరోదాహము, పిత్తప్రకోపము, అసృగ్దరము, యోనిరోగము, క్షయ ఇవి నశించును. ఇది నారికేళఘృతము.

## శతావర్యాదిఘృతము

ఘృతప్రస్థం శతావర్యా రసస్యార్ధాఢకే పచేత్. ౬౬
అజాక్షీరేణ సంయుక్తం చతుఃప్రస్థాన్వితేన తు,
ద్విగోక్షురామృతానాం తాళశతంటకినీరసాన్. ౬౭
కుడవార్ధం పృథక్ దత్వా పిష్టైర్యష్టి కటుత్రికైః,
శ్వదంష్ట్రా ఫలనీ దుగ్ధా శిలాజత్వశ్మభేదకైః. ౬౮
త్రిసుగంధాన్వితైః కర్షపలాంశైస్తద్ఘృతం పునః,
శర్కరాద్విపలోపేతం క్షౌద్రపాదసమన్వితమ్. ౬౯
హంతి కృచ్ఛ్రాణి సర్వాణి మూత్రదోషాశ్చ శర్కరాః,
శతావరీ ఘృతం చైవ తతోప్రోక్తం ప్రాజ్ఞచికిత్సకైః. ౭౦

తా. నెయ్యి ౧ ప్రస్థము, పిల్లపీచరరసము అర్ధఆఢకము, మేకపాలు ౪ ప్రస్థములు, చిరిపల్లేరు, పెద్దపల్లేరు, తిప్పతీగ, దూలగొండి, కాళదర్భ ములక వీనిరసములు

ప్రత్యేకము ౨ పలములు వీనినన్నియు నేకముగచేర్చి వండి యష్టిమధుకము, త్రికటుకములును, పెద్దపల్లేరుకాయలు, ప్రేంఖణపువ్వు, పాలచెట్టుపండ్లు, శిలాజితు, పాషాణభేది, దాల్చిన్ని, ఏలకులు, ఆకుపత్రి వీనిని ప్రత్యేకము ౪ పలమువంతున చూర్ణించి అందు వైచి శర్కర ౨ పలములుచేర్చి పక్వముగ వండి పిదప తేనెచేర్చి కలిపి సేవించిన మూత్రకృచ్ఛ్రము, మూత్రదోషము, మూత్రశర్కర ఇవి నశించును.

## త్రికంటకాద్యగుగ్గులు

త్రికంటకానాం క్వథితేష్టనిఘ్నే పురం పచేత్పాకవిధానయుక్త్యా,
ఫలత్రికవ్యోషమహౌషధానాం చూర్ణం పురేణ ప్రమితం నిదధ్యాత్.
నటీప్రమేహాంశ్చ సమూత్రఘాతాన్ సవాతకృచ్ఛ్రం తథాశ్మరీంచ,
శుక్రస్య దోషాన్సకలాంశ్చ వాతాన్ హంతి మేఘానివ వాయువేగః.

తా. అష్టభాగావశేషముగ కాచినపల్లేరుకషాయమునందు గుగ్గిలచూర్ణమును జేర్చి పక్వముగవండి అందు త్రికటుకములు, త్రిఫలములు, తుంగముస్తలు వీనిని చూర్ణించి గుగ్గిలమునకు సమముగ జేర్చి కలిపి మాత్రలుజేసి సేవించిన ప్రమేహము, మూత్రాఘాతము, వాతజమూత్రకృచ్ఛ్రము, అశ్మరి, శుక్రదోషము, సర్వవాతములు ఇవియన్నియు నివర్తించును.

## దాడిమాదిరసపానము

దాడిమాద్దిస్వరసం తామేలాది పత్యుజీరకసంయుతాం,
పీత్వా సురాం సలవణాం మూత్రకృచ్ఛ్రాత్ప్రముచ్యతే. 23

తా. పుల్లదానింబపండ్లరసము, ఏలకులు, జీలకఱ్ఱ, సైంధవలవణము వీనిచూర్ణమును గాని మద్యమునందు సైంధవలవణముకలిపిగాని సేవించిన, మూత్రకృచ్ఛ్రము మానును.

## యవక్షారపానము

యవక్షారసమాయుక్తం పిబేత్తక్రంచ కామతః,
మూత్రకృచ్ఛ్ర వినాశాయ తథైవాశ్మరినుత్తయే. 24

తా. యవక్షారమును చూర్ణించి మజ్జిగతోకలిపి పుచ్చుకొనిన మూత్రకృచ్ఛ్రము అశ్మరి నివర్తించును.

అన్యచ్చ:—

మాషమేకం యవక్షారం కూష్మాండస్వరసం పలం,
శర్కరాకర్షసంయుక్తం మూత్రకృచ్ఛ్రనివారణమ్. 25

తా. ౧ పలము పెద్దగుమ్మడికాయరసమునందు మాష మెత్తు యవక్షారము, కర్ష మెత్తు చక్కెరచేర్చి సేవించిన మూత్రకృచ్ఛ్రము నివర్తించును.

ఏలాశ్మభేదశిలాజతు పిప్పలీనాం
చూర్ణాని తండులజలైర్లుళితాని పీత్వా,
యద్వా గుడేన సహితాన్యవలేహ్య ధీమా
నాసన్నమృత్యురపి జీవతి మూత్రకృచ్ఛ్రీ. ౭౬

తా. ఏలకులు, పాషాణభేది, శిలాజతుభస్మము, పిప్పలి వీనిని చూర్ణించి బియ్యపు కడుగులో కలిపి పుచ్చుకొనినను లేక బెల్లములో కలిపి పుచ్చుకొనినను ఆసన్నమృత్యువగు మూత్రజకృచ్ఛ్రరోగిగూడ బ్రతుకును.

మూత్రకృచ్ఛ్రమునకు పథ్యములు

వాతోద్భవేభ్యంగనిరూహవస్తిః స్నేహావగాహో త్తరవస్తిసేకః,
పైత్తేవగాహశ్శిశిరప్రదేహా ఇత్యాదిభిర్వస్తివిధిర్విరేకః. ౭౭
శ్లేష్మోద్భవే స్వేదవిరేకవాంతిక్షారో యవాన్నాని చ తీక్ష్ణమూలం,
త్రిదోషజేభ్యంగపురస్సరాణి సర్వాణ్యమూనీహ కిలోదితాని. ౭౮
అథో యథా దోషమయం జనోపి పురాతనాలోహితశాలయశ్చ,
తక్రం పయోదధ్యపి గోప్రభూతం ఘన్వాబిషం ముద్గరసాః సితాచ.
పురాణకూష్మాండఫలం పటోలం మహార్ద్రకం గోక్షురకం కుమారీ,
ఏర్వారుఖర్జూరకనారికేరం తాలద్రుమాణాంచ శిరాంసి పథ్యమ్.౭౯
సతండులీయే త్రపుసంత్రుటీ చ శీతాని పానాన్యశనాని చైవ,
ప్రతీరనీరం హిమవాలుకా చమిత్రంనృణాంస్యాత్పథ్యమూత్రకృచ్ఛ్రే.

తా. వాతజనితమూత్రకృచ్ఛ్రమునందు అభ్యంగనము, నిరూహవస్తి, స్నేహావగాహనము, ఉత్తరవస్తి వీనినిజేయవలయును. పిత్తజనితమూత్రకృచ్ఛ్రమునందు స్నానము శీతలపదార్థములు మొదలగునవియు, వస్తి, విరేకము వీనినిజేయవలయును. కఫజనిత మూత్రకృచ్ఛ్రమునందు స్వేదము, విరేచకము, వమనము, యవక్షారము, యవాన్నము చిత్రమూలము వీనిని సేవింపజేయవలయును. త్రిదోషజమూత్రకృచ్ఛ్రమునందు పైనుదహరింపబడిన వానినన్నిటిని అభ్యంగపురస్సరముగ నాయాదోషానుగుణ్యముగ జేయవలయును. మరియు, పాతయెఱ్ఱబియ్యము, ఆవుమజ్జిగ, ఆవునెయ్యి, ఆవుపాలు, నిర్జలదేశమునందలి పశుమాంసరసము, పెసరకట్టుతేట, చక్కెర, పండు బూడిదెగుమ్మడికాయ, పొట్లకాయ, శొంఠి, పల్లేరు, కలబంద, ములుదోసకాయ, ఖర్జూరము, టెంకాయ, తాటిమోవులు

దోస, వెలకలు, శీతలమగు అన్నపానములు, నదీతీరమునందలి ఉదకము, పచ్చకర్పూరము ఇవియన్నియు మూత్రకృచ్ఛ్రమునకు పథ్యములని యెరుంగవలయును.

### అపథ్యములు

మద్యం శ్రమం నిధువనం గజవాజియానం సర్వం విరుద్ధమశనం విషమాశనంచ, తాంబూలమత్స్యలవణార్ద్రకతైలభృష్ట పిణ్యాకహింగు తిలసర్షపమూత్రవేగాన్, మాషాన్ కరీరమతి తీక్ష్ణవిదాహి రూక్షమమ్లం ప్రముంచతు జనస్సతిమూత్రకృచ్ఛ్రీ. ౨౨

తా. మద్యము, శ్రమ, మైథునము, ఏనుగు గుఱ్ఱము వీనిసెక్కి దిరుగుట, విరుద్ధాన్నములు, విషమాన్నములు, తాంబూలము, మత్స్యములు, లవణము, అల్లము, తిలతైలముచే చేయబడిన పిండివంటలు, ఇంగువ, నువ్వులు, ఆవాలు, మూత్రము అడ్డగించుట, మినుములు, వెదురుమొలకలు, అతితీక్ష్ణము విదాహము రూక్షము పులుసు ఇవిగలపదార్థములు వీనినన్నిటిని మూత్రకృచ్ఛ్రరోగి విడువవలయును.

---

# మూత్రాఘాతప్రకరణమ్.

### మూత్రాఘాతనిదానము భేదములు

జాయంతే కుపితై ర్దోషై ర్మూత్రాఘాతాస్త్రయోదశ,
ప్రాయో మూత్రవిఘాతా ద్యై ర్వాతకుండలికాదయః. ౧

తా. మలమూత్రనిరోధమువలన వాత పిత్త శ్లేష్మములు ప్రకోపించి తరుచుగ వాతకుండలిక మొదలగు ౧౩ మూత్రాఘాతములుగలుగంజేయును. మరియు, మూత్రకృచ్ఛ్ర మూత్రాఘాతములయందు కొంచెము భేదము గలిగియుండును. అదియెటులనిన, క్లేశము అధికముగను, మూత్రనిరోధము కొంచెముగనుండిన మూత్రకృచ్ఛ్ర మనంబడును. నిరోధము అధికముగను, క్లేశము అల్పముగనుండిన మూత్రాఘాతమనంబడును.

### వాతకుండలికాసంప్రాప్తిలక్షణములు

రౌక్ష్యా ద్వేగవిఘాతాద్వా వాయుర్బస్తౌ సవేదనః,
మూత్రమావృత్య చరతి విగుణః కుండలీకృతః. ౨
మూత్రమల్పాల్పమథవా సరుజం సంప్రవర్తతే,
వాతకుండలికాం తు వ్యాధిం విద్యాత్సుదారుణమ్. ౩

తా. రూక్షపదార్థసేవన లేక మలమూత్రశుక్రనిరోధము వీనివలన వాతము ప్రకోపించి పొత్తికడుపుయందుచేరి మిగుల వేదనను గలుగంజేయుచు, దుష్టమైకుండలాకారముగ మూత్రమును ఆవరించి, కొంచెము కొంచెముగగాని వేదనతోగూడిగాని మూత్రమును వెడలింపంజేసిన దానిని వాతకుండలికామూత్రాఘాతమని తెలిసికొనవలయును.

## అస్యద్వాతకుండలికాలక్షణము

మూత్ర మల్పంచ గలత్యార్త్తి గాఢాసం గురుకుండుతా,
సరుజం మూత్రరోగోశ్చ కృచ్ఛ్రియం వాతకుణ్డలీ. ౪

తా. మూత్రద్వారమున పీడ, మూత్రము స్వల్పస్వల్పముగా వెడలుట, మూత్రాశయము పొంగియుండుట, బరువు, లోపల దురద (జిల) కలుగుట, పీడతోగూడ మూత్రము బంధించియుండుట ఇవి వాతకుండలికాలక్షణములు. ఇది చాలా కష్టసాధ్యమగును.

## అష్ఠీలాలక్షణము

ఆధ్మాపయన్వస్తిగుదం రుద్ధ్వా వాయుశ్చలోన్నతః,
కుర్యాత్తీవ్రార్తిమష్ఠీలాం మూత్రమార్గావరోధినీమ్. ౫

తా. వాతము పొత్తికడుపు నుబ్బింపజేసి, గుదస్థానమున నడ్డగించి ఊర్ధ్వముగ సంచరించుచు మూత్రమార్గనిరోధకమగు మిగుల పీడను గలుగంజేయునట్టి *అష్ఠీలను గలుగంజేయును. దానిని అష్ఠీలామూత్రాఘాతమని తెలిసికొనవలయును.

## వాతవస్తిలక్షణము

వేగం విధారయేద్యస్తు మూత్రస్యాకుశలోనరః,
నిరుణద్ధి ముఖం తస్య వస్తే ర్వస్తిగతోనిలః. ౬
మూత్రసంగో భవేత్తేన వస్తి కుక్షిరుజాకరః,
వాతవస్తి రితి జ్ఞేయ స్సవ్యాధిః కృచ్ఛ్రసాధనః. ౭

తా. మనుజుడు వివేకహీనుడై మూత్రమును బంధించుటవలన పొత్తికడుపుయందుండువాతము ప్రకోపించి వస్తిముఖము నడ్డగించి మూత్రమును బంధించి పొత్తికడుపు, కుక్షి వీనియందు పీడను గలుగజేయుచుండిన దానిని వాతవస్తి యనియెదరు; ఇది కష్టసాధ్యము.

## మూత్రాతీలక్షణము

చిరంధారయతోమూత్రం త్వరయా న ప్రవర్తతే,
మేహమానస్య మందం వా మూత్రాతీతస్స ఉచ్యతే. ౮

తా॥ మూత్రమును చిరకాలమునరకు నిరోధించుటవలన, గాని మూత్రవేగము నడ్డుచు, మెల్లమెల్లగా మూత్రమును విడుచుటవలనగాని మూత్రము ఎప్పుడును శీఘ్రముగ వెడలక మెల్లమెల్లన వెడలిన దానిని మూత్రాతీతమని తెలిసికొనవలయును.

### మూత్రజఠరలక్షణము

మూత్రస్య వేగేభిహతే తదుదావర్తహేతుకః,
అపానః కుపితో వాయురుదరం పూరయేద్భృశమ్. ౯
నాభేరధస్తాదాధ్మానం జనయేత్తీవ్రవేదనాం,
తం మూత్రజఠరం విద్యాదధోవస్తినిరోధజమ్. ౧౦

* అష్ఠీల యనగా గోలని ఱాయి. అటుల గట్టిగా నుండుదోషసంచయ మిచ్చట నష్ఠీల యనబడును.

తా॥ మూత్రవేగమును నిరోధించుటవలన ఉదావర్తరోగమునకు హేతువైన అపానవాయువు ప్రకోపించి మిగుల కడుపుబ్బరము, బొడ్డుక్రింద మిక్కుటమగు వేదనతో గూడియుండెడినుబ్బరమును గలుగంజేయును. దానిని అధోవస్తినిరోధమువలన గలిగిన మూత్రజఠరమని తెలిసికొనవలయును.

### మూత్రోత్సంగలక్షణము

వస్తౌవా ప్యథవా నాళే మణౌవా యస్య దేహినః,
మూత్రం ప్రవృత్తం సజ్జేత సరక్తం వా ప్రవాహతః. ౧౧
స్రవేచ్ఛనైరల్పమల్పం సరుజం వాథ నీరుజం,
విగుణానిలజో వ్యాధి స్సమూత్రోత్సంగసంజ్ఞితః. ౧౨

తా॥ వాతము దుష్టమై వెడలిన మూత్రమును వస్తిమధ్యమునందుగాని లేక శిశ్నమునందుగాని లేక శిశ్నాగ్రమణియందుగాని నిలిపివేసి గట్టిగా ముక్కినచో రక్తయుక్తముగను, మెల్లమెల్లగను, కొంచెకొంచెముగను, దాహయుక్తముగను లేక దాహవిహీనముగను మూత్రమును వెడలింపంజేయును. దానిని మూత్రోత్సంగమని తెలిసికొనవలయును.

### మూత్రక్షయలక్షణము

రూక్షస్య క్లాంతదేహస్య వస్తిస్థౌ పిత్తమారుతౌ,
మూత్రక్షయం సరుగ్దాహం జనయేతాం తదాహ్వయమ్. ౧౩

తా॥ రూక్షశరీరుఁడై ఎక్కువశ్రమచెందిన పురుషునియొక్క వస్తియందుండు చురుకు, మంట వీనితో గూడియుండెడి మూత్రక్షయమును

గలుగంజేయును. దానిని మూత్రక్షయమని తెలిసికొనవలయును. అనగా మూత్రము వెచ్చగిలి యినికిపోవుననుట.)

## మూత్రగ్రంథిలక్షణము

అంతర్వస్తి ముఖే వృత్తః స్థిరోల్పస్సహసా భవేత్,
అశ్మరీ తుల్యరుక్ గ్రంథిర్మూత్రగ్రంథిస్స ఉచ్యతే. ౧౪

తా. వస్తియొక్క-లోపలి ముఖమునందు గుండ్రముగను, స్థిరముగను, అల్పముగను, అశ్మరీరోగమునకు సమానముగ పీడను గలుగంజేయుగ్రంథి అకస్మాత్తుగ జనించెనేని దానిని మూత్ర*గ్రంథియని తెలిసికొనవలయును.

## మూత్రశుక్రలక్షణము

మూత్రితస్య స్త్రియం యాతో వాయునా శుక్రముద్ధతం,
స్థానాచ్చ్యుతం మూత్రయతః ప్రాక్పశ్చాద్వా ప్రవర్తతే. ౧౫
భస్మోదక ప్రతీకాశం మూత్రశుక్రం తదుచ్యతే,

తా. మూత్రమువచ్చునపుడు యామూత్రమును విసర్జింపక స్త్రీసంభోగము జేసెనేని వాతము, శుక్రమును ఊర్ధ్వముఖముగ స్థానభ్రష్టమగునటుల జేసి మూత్రద్వారమున నిలిచియుండుదానిని మూత్రము విడుచునపుడు ముందుగాని, వెనుకగాని భస్మముచే గలపబడినసీరువలె వెడలింపంజేయును. దానిని మూత్రశుక్రమని తెలిసికొనవలయును.

## ఉష్ణవాతలక్షణము

వ్యాయామాధ్వాతపైః పిత్తం వస్తిం ప్రాప్యానిలాయుతమ్.
వస్తిం మేఢ్రం గుదం చైవ ప్రదహేత్స్రావయేదధః,
మూత్రం హారిద్రమథవా। సరక్తం రక్తమేవవా. ౧౬
కృచ్ఛ్రాత్పునః పునర్జంతోరుష్ణవాతం వదంతి తం,

తా. మిగులపనిజేయుట, మిగులదారినడుచుట, ఎండయందుసంచరించుట వీనిచే పిత్తము ప్రకోపించి పొత్తికడుపు నాశ్రయించి వాతముతోగూడి వస్తి, మేఢ్రము, గుదము వీనియందు మంటను గలుగంజేయుచు పచ్చగను, ఎఱ్ఱగను, రక్తసహితముగను మాటిమాటికి కష్టముచే మూత్రమును వెడలింపంజేయును. దానిని ఉష్ణవాతమని తెలిసికొనవలయును.

## మూత్రసాదలక్షణము

పిత్తం కఫో వా ద్వావాపి సంహన్యేతేనిలేన చేత్. ౧౭

---

* గ్రంథియనగా కాయవంటి మాంసాంకురము.

కృచ్ఛ్రాన్మూత్రం తథా పీతం రక్తం శ్వేతం ఘనం స్రవేత్,
సదాహం రోచనాశంఖచూర్ణవర్ణం భవేచ్చ తత్. ౧౯
శుష్కం సమస్తవర్ణం వా మూత్రసాదం వదంతి తం,

తా. పిత్తకఫములు ప్రత్యేకముగగాని లేక కలిసిగాని వాతముతో జేరనేని పచ్చగను, ఎఱ్ఱగను, తెల్లగను, ఘట్టిగను, మంటతోఁగూడినదిగను, స్వల్పముగను మూత్రమును కష్టముగ వెడలింపఁజేయును. మరియు, మూత్రమును విడిచినపిదప భూమిపై యెండెనేని గోరోచనమువలెను, శంఖచూర్ణమువలెను లేక అనేకవర్ణములుగలదిగను ఉండినదానిని మూత్రసాదమని యెఱుఁగవలయును.

### విడ్విఘాతలక్షణము

రూక్షదుర్బలయోర్వాతాదుదావర్తం శకృద్యదా. ౨౦
మూత్రస్రోతోనుపద్యేత విట్సంసృష్టం తదా నరః,
విడ్గంధం మూత్రయేత్ కృచ్ఛ్రాద్విడ్విఘాతం వినిర్దిశేత్. ౨౧

తా. కారణవిశేషమువలన రూక్షత, దౌర్బల్యము ఇవిగలపురుషునికి వాతము ప్రకోపించుటచే మలము, మూత్రవాహినులగు నాడులం జెందెనేని మూత్రద్వారమునుండి అట్టిమలము మలముతో సమానగంధముగల మూత్రమును కష్టముగ విడుచును. దానిని విడ్విఘాతమని తెలిసికొనవలయును.

### వస్తికుండలికాలక్షణము

ద్రుతాధ్వలంఘనాయాసైరభిఘాతాత్ప్రపీడనాత్,
స్వస్థానాద్వస్తిరుద్వృత్తః స్థూలస్తిష్ఠతి గర్భవత్. ౨౨
శూలస్పందనదాహార్తో బిందుంబిందుం స్రవత్యపి,
పీడితస్తు సృజేద్ధారాం సంరంభోద్వేష్టనార్తిమాన్. ౨౩
వస్తికుండలమాహుస్తం ఘోరం శస్త్రవిషోపమం,
పవనప్రబలం ప్రాయో దుర్నివారమబుద్ధిభిః. ౨౪
తస్మిన్ పిత్తాన్వితే దాహశ్శూలం మూత్రవివర్ణతా,
శ్లేష్మణా గౌరవం శోఫస్స్నిగ్ధం మూత్రం ఘనం సితమ్. ౨౫

తా. త్వరితముగ మార్గమునడుచుట, దుముకుట, ఆయాసమును జెందుట, రాయి కఱ్ఱపిడివలన ఘాతను జెందుట, పిసుకుట ఈకారణములవలన మూత్రాశయము స్వస్థానమునుండి లేచి ఉబ్బి గర్భమువలె కఠినమైయుండుటవలన శూల కంపము తాపము [illegible] బొట్టుబొట్టుగ మూత్రము వెడలుట, వస్తిని బలాత్కారముగ పిసికిన

మూత్రము ధారగ వెడలుట, వస్తియందు తొందరకలుగుట, పొర్లాడుట, పీడకలుగుట ఈలక్షణములుగలది వస్తికుండలిమూత్రాఘాతమని తెలియవలయును. ఇది శస్త్రవిష తుల్యంబై భయంకరముగనుండును. ఇందు వాతము ప్రబలముగనుండుటవలన మందబుద్ధి గలవైద్యుడు దీనిని నివారింపచేయుట కసమర్థుడుగనుండును. మరియు దీనియం దన్యదోష సంబంధమువలనగలుగులక్షణంబు లెవ్వియనిన, పిత్తయుక్తంబైన దాహము, శూల, మూత్ర వివర్ణత ఇవిగలుగును. కఫయుక్తంబైన గురుత్వము వాపు ఇవిగలిగి మూత్రముజిడ్డుగను, గట్టిగను, తెల్లగను వెడలును.

### అసాధ్యలక్షణము

మూత్రాఘాతః కఫోత్పన్నో న సిధ్యతి కథంచన
శోషగౌరవయుక్స్నిగ్ధం శ్వేతం మేహతి రోగిణమ్. ౨౬

తా. కఫజన్యమూత్రాఘాతమునందు శోష, గురుత్వము ఇవిగలిగి జిడ్డుగను, దట్టముగను, తెల్లగను మూత్రము వెడలిన అది యసాధ్యము.

### సాధ్యాసాధ్యవిచారములు

శ్లేష్మరుద్ధగళో వస్తిః పిత్తోదీర్ణో న సిధ్యతి,
అవిభ్రాంతబిలస్సాధ్యో న చ యః కుండలీకృతః. ౨౭
స్యాద్వస్తౌ కుండలీభూతే తృణ్మోహశ్శ్వాసఏవచ,

తా. వస్తిముఖము శ్లేష్మముచే నడ్డగింపబడి పిత్తోద్రిక్తముగ నుండిన యామూత్రఘాత మసాధ్యము. వస్తిముఖము శ్లేష్మముచే నడ్డగింపబడకను వస్తి కుండలీకృతముగాక నుండిన నది సాధ్యము. మరియు వస్తికుండలీభూతముగనుండిన దప్పి, మోహము, శ్వాస యివిగలుగును. (అయ్యది యసాధ్యమనిభావము)

### త్రిఫలాదికషాయము

వరాంబులవణం చైవ ససూతం యః పిబేన్నరః. ౨౮
తస్య నశ్యంతి వేగేన మూత్రాఘాతాస్త్రయోదశ,

తా. త్రిఫలకషాయమునందు సైంధవలవణము, రసభస్మము వీనిని చేర్చి పుచ్చుకొనిన ౧౩ మూత్రాఘాతములు మానును.

### గోధావన్యాదికషాయము

* గోధావన్యామూలం క్వథితం ఘృతతైలగోరసోన్మిశ్రమ్. ౨౯
పీతం విరుద్ధమచిరాత్ భినత్తి మూత్రస్య సంఘాతం,

*గోధావన్యా అనునోషధికి తెలుగుపేరును విచారింపవలెను.

తా. గోధూమనాళమూలములను కషాయముబెట్టి అందు నెయ్యి, నూనె, ఆవుపాలు వీనిని చేర్చిపుచ్చుకొనిన విరుద్ధమగు మూత్రాఘాతము వెంటనే మానును.

దశమూలాదికషాయము

దశమూలీ శృతం పీతం సశిలాజతు శర్కరమ్. 30
వాతకుండలికాష్ఠీలా వాతవస్తిహరం పరం,

తా. దశమూలకషాయమునందు శిలాజతుభస్మము చక్కెరచేర్చి పుచ్చుకొనిన వాతకుండలిక, అష్ఠీల, వాతవస్తి ఇవి నివర్తించును.

గోక్షురాదికషాయము

పీతో గోకంటకక్వాథస్స శిలాంజతు కౌశికః. 31
మూత్రక్షయాన్మూత్రశుక్రా న్మూత్రోత్సంగాద్విముచ్యతే,

తా. పల్లేరుకషాయమునందు శిలాజతుభస్మము, గుగ్గిలము వీనినిచేర్చి పుచ్చుకొనిన మూత్రక్షయము, మూత్రశుక్రము, మూత్రోత్సంగము ఇవి నివర్తించును.

వరుణాదికషాయము

వరుణగోక్షురవిశ్వైశృతం జలం గుడయవాగ్రజకల్కసమన్వితమ్.
జయతి సాశ్మరిమూత్రవినిగ్రహం విరజమప్యతివిస్తరసంచయం,

తా. ఉలిమిడిపట్ట, పల్లేరు, శొంఠి వీనినికషాయముబెట్టి అందు బెల్లము, యవక్షారముకలిపి పుచ్చుకొనిన అశ్మరిసహితమగు మూత్రాఘాతము, మూత్రనిగ్రహము మూత్రశర్కర ఇవి నివర్తించును.

కర్కటీబీజాదిచూర్ణము

కర్కటీబీజసింధూత్థ త్రిఫలాసమభాగికమ్. 33
పీతముష్ణాంభసా చూర్ణం మూత్రరోధం నివారయేత్,

తా. దోసవిత్తులు, సైంధవలవణము, కరక, తాడి, ఉసిరికలు వీనిని సమముగ చూర్ణించి ఉష్ణోదకముతో పుచ్చుకొనిన మూత్రరోధము మానును.

స్వగుప్తాదిచూర్ణము

స్వగుప్తాఫలమృద్వీకా కృష్ణే క్షురసితారజః. 34
సమానమర్ధభాగాని క్షీరక్షౌద్రఘృతానిచ,
సర్వం సమ్యగ్విమర్ద్యాథమాత్రాం లీఢ్వా పయః పిబేత్. 35
శాంతి శుక్రక్షయోత్థాంశ్చ దోషాన్వాంఛ్యాసుతప్రదం,

తా. తెల్లదూలగొండికాయలు, గోస్తనీద్రాక్ష, పిప్పళ్ళు, గొబ్బివేళ్లు వీనిని సమముగ చూర్ణించి పిదప పాలు, తేనె, నేయి వీనిని అర్ధభాగముచేర్చి మర్దించి ప్రాతఃకాలమున అక్షప్రమాణము సేవించి పిదప పాలుత్రాగిన శుక్రక్షయమునలన జనించిన మూత్రదోషములు నివర్తించుటయేగాక వంధ్యాస్త్రీ సేవించిన పుత్రవతియగును.

## ఉశీరాదిచూర్ణము

ఉశీరం వాలకం పద్మం కుష్ఠం ధాత్రీ చ మాంసలీ. 3౬
ఏలా హరేణుకం ద్రాక్షా కుంకుమం నాగకేసరం,
పద్మకేసరకం చైవ కర్పూరం చందనద్వయమ్. 3౭
వ్యోషం మధుకలాజాశ్చ హ్యశ్వగంధా శతావరీ,
గోక్షురం కర్కటాఖ్యం చ జాతీకంకోలచోరకే. 3౮
ఏతాని సమభాగాని ద్విగుణామృతశర్కరా,
మత్స్యండికామధుభ్యాం చ ప్రాతరేవ చ భక్షితమ్. 3౯
క్షయంచ రక్తపిత్తం చపాదదాహామసృగ్దరం,
మూత్రాఘాతం మూత్రకృచ్ఛ్రం రక్తస్రావం చ నాశయేత్. ౪౦
అశీతిం వాతజాన్రోగాన్విశేషా న్మేహానుత్పరం,

తా. వట్టివేరు, కురువేరు, తామరపూలు, చెంగల్వకోష్ఠు, ఉశిరికవోలుపు, నేలతాడిగడ్డలు, ఏలకులు, రేణుకలు, ద్రాక్ష, కుంకుమపువ్వు, నాగకేసరములు, పద్మకేసరములు, పచ్చకర్పూరము, చందనము, రక్తచందనము త్రికటుకములు, యష్టిమధుకము, పేలాలు, పెన్నేరుగడ్డ, చల్లపిల్లిగడ్డలు, పల్లేరు, కర్కాటకశృంగి, జాజికాయలు, కంకోలములు, కచోరములు వీనిని సమభాగములుగ గ్రహించి చూర్ణముజేసి యీచూర్ణమునకు రెండింతలు తిప్పసత్తుగలిపి *కలకండ, తేనె, యీఅనుపానముతో ప్రాతఃకాలమున నక్షించిన క్షయ, రక్తపిత్తము, పాదదాహము, అసృగ్దరము, మూత్రాఘాతము, మూత్రకృచ్ఛ్రము, రక్తస్రావము, అశీతివాతరోగములు, మేహరోగములు ఇవి నివర్తించును.

## గోక్షురాదివటుకములు

త్రికటు త్రిఫలే తుల్యం గుగ్గులుం తత్సమాంశకమ్. ౪౧
గోక్షురక్వాథసంయుక్తం గుటికాః కారయేద్భిషక్,
దోషకాలబలాపేక్షీ భక్షయేచ్చానులోమికామ్. ౪౨

---

* మత్స్యండిక యనగా కలకండ కాదు. లేతపాకముగల బెల్లము.

న చాత్ర పరిహారోఽస్తి కర్మ సూర్యాద్యధేప్సితమ్,
ప్రమేహాన్వాతరోగాంశ్చ వాతశోణితమేవ చ. ౪౩
మూత్రాఘాతం మూత్రదోషం ప్రదరం చాశు నాశయేత్,

తా. త్రికటుకములు, త్రిఫలములు ఇవి సమభాగములు వీనికి సమము గుగ్గిలము వీనిని ఏకముగచేర్చి పఞ్చకోలకషాయముతో మర్దించి మాత్రలుచేసి దోషకాల బలానుసారముగ *అనులోమముగ భక్షించిన ప్రమేహము, వాతరోగము, వాతరక్తము, మూత్రాఘాతము, మూత్రదోషము, ప్రదరము ఇవి నివర్తించును. ఇందు కిచ్ఛాపథ్యము.

ఉష్ణవాతమునకు యవాదియోగము

శృతం శీతం పయో మాంసీ చందనం తండులాంబునా. ౪౪
పిబేత్సశర్కరం శ్రేష్ఠముష్ణవాతే సశర్కరే,

తా. కాచిచల్లార్చిన పాలయందు జటామాంసి, చందనము వీనిచూర్ణము బియ్యపు కడుగు వీనినిచేర్చి అందు చక్కెరవైచి పుచ్చుకొనిన మూత్రాఘాత సహితమగు ఉష్ణవాతము నివర్తించును. మఱియు మూత్రశర్కర నివర్తించును.

క్షౌద్రాద్యఘృతము

క్షౌద్రార్ధభాగః కర్తవ్యో భాగస్యాత్క్షీరసర్పిషోః. ౪౫
శర్కరాయాశ్చ చూర్ణంచ ద్రాక్షాచూర్ణంచ తత్సమమ్,
స్వయంగుప్తాఫలం చైవ తథైవేక్షురకస్య చ. ౪౬
పిప్పలీనాం తథా చూర్ణం సమభాగం ప్రదాపయేత్,
తదైకధ్యం మేళయిత్వా ఖల్వేనోన్మర్ద్య చ క్షణమ్. ౪౭
తచ్చ పాణితలం చూర్ణం లిహేత్క్షీరం తతః పిబేత్,
ఏతత్సద్యః ప్రయుంజానశ్శుద్ధదేహో నరస్సదా. ౪౮
శుక్రదోషాన్జయేత్సర్వాన్ నేవాతి భృశదుర్జయా,
జయేచ్ఛోణితదోషాంశ్చ వంధ్యాస్త్రీగర్భమాప్నుయాత్. ౪౯

తా. తేనె ౪ భాగము, పాలు, నెయ్యి, ప్రత్యేకము ౧ భాగము, శర్కర, ద్రాక్షాచూర్ణము, దూలగొండివిత్తులచూర్ణము, గొలిమిడివిత్తులచూర్ణము, పిప్పలిచూర్ణము వీనిని ప్రత్యేకము ౧ తులమువంతునచేర్చి ఖల్వమునందునిచి ఒకక్షణము మర్దించి ౧ తులము మర్దితచూర్ణమును భక్షించి పిదప పాలుత్రాగిన శుక్రదోషము, రక్తదోషము ఇ

*అనులోమ మనగా క్రమవృద్ధి.

నశించుటయేగాక దేహము పరిశుద్ధంబగును. మరియు వంధ్యాస్త్రీ సేవించిన గర్భవతి యగును.

### చిత్రకాద్యఘృతము

చిత్రకం శారిబా చైవ బలా కాలా చ శారిబా,
ద్రాక్షా విశల్యా పిప్పల్యా స్తథాచ త్రిఫలా భవేత్. ౫౦
తథైవ మధుకం దద్యా ద్దద్యాదామలకాని చ,
ఘృతాఢకం పచేదేతైః కర్షైరక్షసమన్వితైః. ౫౧
క్షీరద్రోణే జలద్రోణే తత్సిద్ధమవతారయేత్,
శీతం పరిస్రుతం చైవ శర్కరాప్రస్థసంయుతమ్. ౫౨
తుగాక్షీర్యాచ తత్సర్వం మతిమాన్పరిమిశ్రయేత్,
తతో మితం పిబేత్కాలే యథా దోషం యథాబలమ్. ౫౩
మూత్రగ్రంథిం మూత్రసాదముష్ణవాతమసృగ్దరం,
విడ్విఘాతం నిహంత్యేతత్ వస్తికుండలిమప్యలమ్. ౫౪
సర్పిరేతత్ర్పయుంజానా స్త్రీ గర్భం లభతేఽచిరాత్,
అసృగ్దోషే యోనిదోషే శుక్రదోషే తథైవచ. ౫౫
ప్రయోక్తవ్యమిదం సర్పిశ్చిత్రకాద్యం సదా బుధైః,

తా. చిత్రమూలము, సుగంధపాల, చిట్టాముట్టి, నీలి, *గూడపాల, ద్రాక్ష, తిప్పతీగె, పిప్పళ్లు, త్రిఫలములు, అతిమధురము, ఉశిరికెవొలుపు వీనినిప్రత్యేకము ౧ తులమువంతున చూర్ణించి ఆఢకము, ఘృతము ౧ ద్రోణము పాలు, ౧ ద్రోణము నీళ్లు వీనినన్నియు నేకముగ జేర్చి ఘృతపక్వముగవండి చల్లార్చి ౧ ప్రస్థము చక్కెర, ౧ ప్రస్థము వెదురుప్పు కలిపి దోషబలాబలముల నెరింగి సేవించిన మూత్రగ్రంథి, మూత్రసాదము, ఉష్ణవాతము, అసృగ్దరము, మలబంధము, వస్తికుండలి, రక్తదోషము, యోనిదోషము, శుక్రదోషము వీనిని నివర్తించుటయేగాక స్త్రీ సేవించిన గర్భవతియగును.

### మూత్రాఘాతమునకు పథ్యములు

అభ్యంజనం స్వేదవిరేకవస్తి స్నేకావగాహోత్తరవస్తయశ్చ. ౫౬
పురాతనాలోహితశాలయశ్చ మాంసాని ధన్వప్రభవాని మద్యం,
తక్రం పయో దధ్యతిమాషయూషః పురాణకూష్మాండఫలం పటోలమ్.

* గేదె (నల్ల)సుగంధి.

ఉర్వారుఖర్జూరకనారికేళం తాలప్రమాణాన్యపి మస్తకాని,
యథాబలం సర్వమిదం చ మూత్రాఘాతాతురాణాం హితమాదిశంతి.

తా. అభ్యంజనము, చెమటపట్టించుట, విరేచనము, వస్తికర్మ, స్నానము, అవగాహ స్నానము, ఉత్తరవస్తికర్మ, పాతయెఱ్ఱవడ్లబియ్యము, నిర్జలదేశమునందుండు జంతుమాంసము, మద్యము, మజ్జిగ, పెరుగు, పాలు, పెద్దమినుములయూషము, బూడిదెగుమ్మడిపండు, పొట్లకాయ, దోసకాయ, ఖర్జూరము, టెంకాయ, తాటిమోవులు వీనినన్నిటిని రోగబలాబలంబుల నెరింగి పథ్యంబిడవలయును.

## అపథ్యములు

విరుద్ధాన్నాని సర్వాణి వ్యాయామం మార్గలంఘనమ్,
రూక్షం విదాహి విష్టంభి వ్యవాయం వేగధారణమ్. ౫౯
కరీరం వమనం చాపి మూత్రాఘాతీ వివర్జయేత్.

విరుద్ధాన్నము, వ్యాయామము, దారినడుచుట, రూక్షపదార్థము, విదాహకర పదార్థము, మలబద్ధకరపదార్థము, మైథునము, మూత్రాదివేగనిరోధము, వెదురుమొలకలు వమనము వీనినన్నిటిని మూత్రాఘాతరోగముగల మనుజుడు వర్జించవలయును.

---

# అశ్మరీప్రకరణమ్

## కర్మవిపాకము

పరస్త్రీగామినో హ్యపస్మారీ భవత్యశ్మరివాన్,
స్వర్ణదానం కార్యం తస్య సర్వరోగే దానస్యోక్తత్వాత్. ౧

తా. పరస్త్రీగమనముజేయువానికి అపస్మారముగాని, అశ్మరీరోగముగాని జనించును. కావున అవి నివారించుటకై స్వర్ణదానములను జేయవలయును. (సర్వరోగములయందును దానము ప్రశస్తమని చెప్పబడెనుకదా!)

## జ్యోతిశ్శాస్త్రాభిప్రాయము

శూలప్రమేహపీడిత మశ్మర్యుపహతమానసం చాపి,
జనయతి రవిణా దృష్టో జీవ గృహే చంద్రజః పురుషః. ౨
గురుగ్రహావర్తమానరవిదృష్టబుధజనితాశ్మరీరోగ ప్రతీకారరూపం
శాస్త్రోక్తమేవజపాదికం కుర్యాత్.

తా. జననకాలమునందు గురువుతోడ బుధుడుండి సూర్యునిచే జూడబడిన శూల, ప్రమేహము, అశ్మరీరోగము ఇవిగలుగును. అది నివర్తించుటకై బుధగ్రహప్రీత్యర్థముగ పూర్వోక్తజపాదులం జేయవలయును.

## అశ్మరీనిదానము భేదములు

వాతపిత్తకఫైస్తిస్రశ్చతుర్థీ శుక్రజా మతా,
ప్రాయశ్శ్లేష్మాశ్రయాస్సర్వా హ్యశ్మర్యస్స్యుర్యమోపమాః. 3

తా. వాతాశ్మరి, పిత్తాశ్మరి, కఫాశ్మరి, శుక్రాశ్మరి అని అశ్మరీరోగములు నాలుగు విధంబులుగనుండును. ఇవి తరుచుగ కఫాశ్రితంబులై మృత్యుతుల్యంబులుగ నుండును.

## సంప్రాప్తి

విశోషయేద్వస్తిగతస్సశుక్రం మూత్రం సపిత్తం పవనః కఫం వా,
యదాతదాశ్మర్యుపజాయతే తు క్రమేణ పిత్తేష్వివ రోచనాగోః.

తా. వస్తిగతమగువాయువు కారణవిశేషమువలన ప్రకోపించి శుక్రమును, మూత్రమును, పిత్తమును, కఫమును క్రమముగ శోషింపజేసి గోగర్భమునందు గోరోచనోత్పత్తి క్రమముగ అశ్మరీరోగమును గలుగంజేయును.

## అశ్మరీపూర్వరూపము

(నైకదోషాశ్రయాస్సర్వాః) అశ్మర్యాః పూర్వలక్షణం,
వస్త్యాధ్మానం తదాసన్నదేశేషు పరితోఽతిరుక్. ౪
మూత్రే బస్తసగంధత్వం మూత్రకృచ్ఛ్రం జ్వరోఽరుచిః,

తా. వాతాద్యనేకదోషజన్య అశ్మరీరోగములయందు మూత్రాశయమునందు ఉబ్బరము, దానిసమీపదేశములయందంతట మిక్కిలిపీడ, మూత్రమునందు గొఱ్ఱెమూత్రము వంటిగంధము, మూత్రకృఛ్రము, జ్వరము, అరుచి ఇవి పూర్వరూపములని తెలిసికొనవలయును.

## సామాన్యలక్షణము

సామాన్యలింగం రుజాభిసేవనీ వస్తిమూర్ధసు. ౫
విశీర్ణధారం మూత్రం స్యాత్తయా మార్గనిరోధనే,
తద్వ్యపాయాత్సుఖం మేహేదచ్ఛంగోమేదకోపమమ్. ౬
తత్సంక్షోభాత్క్షతేసాస్రమాయాసాచ్చాతిరుగ్భవేత్,

తా. నాభి, *సేవని, వస్త్యగ్రభాగము వీనియందు శూలల, అశ్మరీసంబంధముకలిగి మూత్రరంధ్రము, అడ్డగింపబడినప్పుడు ధారవిచ్ఛిన్నమై మూత్రము వెడలుట అశ్మరి మూత్రద్వారమునుండితొలంగిన స్వచ్ఛముగను గోమేధకరత్నతుల్యముగను సుఖముగ మూత్రము వెడలుట, మూత్రాశయాంతమునందు అశ్మరీసంబంధముచే గాయము తగిలె నేని మూత్రము రక్తమిశ్రముగ వెడలుట, బలాత్కారముగ మూత్రము విడిచినమిగులపీడ ఇవి అశ్మరీసామాన్యలక్షణములని తెలిసికొనవలయును.

## వాతాశ్మరీ లక్షణము

తత్ర వాతాద్భృశం చార్తో దంతాన్ ఖాదతి వేపతే. ౮
మృద్నాతి మేహనం నాభిం పీడయత్యనిశం క్వణన్,
సానిలం ముంచతి శకృన్ముహుర్మేహతి బిందుశః. ౯
శ్యావారుణాశ్మరీచాస్య స్యాచ్చితాకంటకైరివ,

తా. మిగుల పీడగలుగుట, పండ్లు పటపటకొరుకుట, వణుకుట, శిశ్నమును నలుపు కొనుట, నాభియందు పిసికికొనుట, బాధవలన రాత్రింబగలుఅరుచుట, అపానవాయువుతో మలము వెడలుట, బిందువులు బిందువులుగ మూత్రమును విడుచుట, అందు అశ్మరి నీల వర్ణముగను, అరుణవర్ణముగను, గరుకులుగనుండుట ఇట్టిలక్షణములుగలది వాతాశ్మరి యని యెరుంగవలయును.

## పిత్తాశ్మరీలక్షణము

పిత్తేన దహ్యతే వస్తిః పచ్యమాన ఇవోష్మవాన్. ౧౦
భల్లాతకాస్థి సంస్థానా రక్తా పీతాఽసితాశ్మరీ,

తా. పొత్తికడుపుయందుమంట, పొత్తికడుపుతాకిన ఉడుకునటుల వేడిమిగ నుండుట, అశ్మరి నల్లగను యెఱ్ఱగను జీడిగింజలోని పప్పువలె గట్టిగనుండుట ఇట్టిలక్షణ ములుగలది పిత్తాశ్మరి యని యెరుంగవలయును.

## కఫాశ్మరీలక్షణము

వస్తిర్నిస్తుద్యత ఇవ శ్లేష్మణా శీతలో గురుః. ౧౧
అశ్మరీ మహతీ శ్లక్ష్ణా మధువర్ణాథవా సితా,

తా. పొత్తికడుపుయందు పోటుగలిగి శీతలముగను, బరువుగను, గొప్పదిగను, మధువర్ణముగను లేక శుభ్రవర్ణముగనుండిన కఫాశ్మరియని యెరుంగవలయును.

---

*సేవని యనగా మేఢ్రాధోభాగమునందు కుట్టువంటిభాగము.

బాలుల కశ్మరీ సుఖసాధ్యత

ఏతా భవన్తి బాలానాం తేషామపిచ భూయసా. ౧౨
ఆశ్రయోపచ యాల్పత్వాద్గ్రహణాహరణే సుఖాః,

తా. (గురువు, మధురము, శీతలము, స్నిగ్ధములగు పదార్థముల సేవించుటవలన) వాత, పైత్య, కఫాద్యశ్మరులు, బాలురకు ఎరుచుగ జనించును. అయినను వారలయొక్క వస్తి స్వల్పముగను, మిగుల వృద్ధిజెందకనుండుటవలన దానిని గ్రహించుటకును బైలువెడలింపజేయుటకును మిక్కిలి సులభముగనుండును.

శుక్రాశ్మరీనిదానము సంప్రాప్తి

శుక్రాశ్మరీతు మహతాం జాయతే శుక్రధారణాత్. ౧౩
స్థానాచ్చ్యుతమముక్తం హి ముష్కయోరంతరేనిలః,
శోషయత్యుపసంగృహ్య శుక్రం తచ్ఛుక్రమశ్మరీ. ౧౪

తా. యావనకాలమునందు శుక్రధారణమువలన శుక్రము ఘనీభవించి మైథునకాలమునందు స్వస్థానమునుండి వెడలి పూర్తిగ మైథునము జేయబడకయుండుటచే బైలువెడలక శిశ్నవృషణమధ్యములయందు వాతముచే చేర్చబడి శోషించును. దానిని శుక్రాశ్మరి యని తెలిసికొనవలయును.

శుక్రాశ్మరీలక్షణము

వస్తిరుక్కృచ్ఛ్రమూత్రత్వం ముష్కశ్వయథుకారణీ,
తస్యాముత్పన్నమాత్రాయాం శుక్రమేతి విలీయతే. ౧౫
పీడితేత్వవకాశేస్మిన్..........

తా. వస్తియందు శూల, మూత్రకృచ్ఛ్రము, వృషణములయందు వాపుగలిగి చేతితో మర్దించిన తత్క్షణమునందే శుక్రమువెడలుట ఇట్టిలక్షణములుగలది శుక్రాశ్మరి యని తెలిసికొనవలయును.

శర్కరాశ్మరీలక్షణము

.........అశ్మర్యేవచశర్కరా,
అణుశో వాయునా భిన్నా సా తస్మిన్ననులోమగే. ౧౬
నిరేతి సహమూత్రేణ ప్రతిలోమే విబధ్యతే,
మూత్రస్రోతః ప్రవృత్తా సా సక్తా కుర్యాదుపద్రవాన్. ౧౭
దౌర్బల్యం సదనం కార్శ్యం కుక్షిశూలమథారుచిం,
పాండుత్వముష్ణవాతఞ్చ తృష్ణాహృత్పీడనం వమిమ్. ౧౮

తా. శర్కరాశ్మరియందు, కలిసమగుశుక్రముయొక్క తునకలే వాయువుచే ప్రేరితములై అనులోమమైనప్పుడు మూత్రముతోడ బైలువెడలు ప్రతిలోమమైనప్పుడు బంధింపబడు మూత్రమును బంధింపబడును. అట్టివలనుసులుమూత్రముతో బైలువెడల నపుడు దౌర్బల్యము, శ్రమ, కృశత్వము, కుక్షియందుశూల, అరుచి, శరీరము తెల్లబారుట, ఉష్ణవాయువుదప్పి రొమ్మునందు నొప్పి, వాంతి ఇట్టియుపద్రవములు గలిగియుండును.

### శర్కరాశ్మరీఅసాధ్యలక్షణము

ప్రశూనసాభివృషణం బద్ధమూత్రం రుజాన్వితం,
అశ్మరీక్షపయత్యాశు శర్కరా సికతాన్వితా.

తా. సికతా శర్కరలతోగూడి నాభి, వృషణములు వీనియందు మూత్రబంధము, మిగులవేదన ఇవి గలిగియుండిన నసాధ్యంబులని తెలిసికొనవలయును.

### వరుణమూలకషాయము

క్వాథో వరుణమూలస్య తస్య కల్కేన సంయుతః,
శిగ్రుమూలస్యచ క్వాథః కదుష్ణశ్చాశ్మరీం జయేత్.

తా. ఉలిమిడివేరు కషాయము బెట్టి అందు ఉలిమిడిమూలకల్కమునే పుచ్చుకొనినను లేక మునగవేళ్లకషాయము కొంచెముష్ణముగ పుచ్చుకొనినను నివర్తించును.

### పిత్తాశ్మరికి పాషాణభేదికషాయము

పీతః పాషాణభిత్క్వాథః సశిలాజతు శర్కరః,
పిత్తాశ్మరీం నిహంత్యాశు వృక్షమింద్రాశనిర్యథా.

తా. పాషాణభేది కషాయమునందు శిలాజతుచూర్ణము, చక్కెర కలిపి పుచ్చుకొనిన పిత్తాశ్మరి నివర్తించును.

### కఫాశ్మరికి శిగ్రుకషాయము

క్వాథో నిపీతస్సక్షారశ్శిగ్రుత్వగ్వరుణత్వచోః,
కఫజామశ్మరీం హంతి శక్రాశని రివ ద్రుమమ్.

తా. మునగవేరుపట్ట, ఉలిమిడివేరుపట్ట వీనిని కషాయము బెట్టి అందుయవక్షారవ[illegible]ను.

### శర్కరాశ్మరికి వరుణాదికషాయము

వరుణస్య త్వచం శ్రేష్ఠాం శుంఠీ గోక్షురసంయుతాం,
యవక్షారం గుడం దత్వా క్వాథం కృత్వా పిబేద్ధిమమ్. ౨౩
అశ్మరీ శర్కరామూత్రకృచ్ఛ్రాఘాతరుజాపహం,

టీ. ఉలిమిడిపట్ట, శొంఠి, పల్లేరు వీనిని కషాయముబెట్టి అందు యవక్షారము చ్చి పుచ్చుకొనిన శర్కరాశ్మరి, మూత్రకృచ్ఛ్రము, మూత్రాఘాతము ఇవి ను.

### ఏలాదికషాయము

లామధుకగోకంటురేణుకైరండవాసకాః. ౨౪
ష్ణాశ్మభేద సహితాః క్వాథ ఏషాం సుసాధితః,
శిలాజతు యుతః పేయశ్శర్కరాశ్మరికృచ్ఛ్రహా. ౨౫

టీ. *ఏలకులు ౧ భాగము, అతిమధురము ౨ భాగములు, పల్లేరు 3 భాగములు కల ౪ భాగములు, ఆముదపువేరు ౫ భాగములు, అడ్డసరము ౬ భాగములు, ౭ భాగములు, పాషాణభేది ౮ భాగములు వీనిని కషాయముబెట్టి శిలాజతుచూర్ణ చేర్చి పుచ్చుకొనిన శర్కరాశ్మరి నివర్తించును.

### అన్యవరుణాదికషాయము

వరుణత్వక్కషాయస్తు పీతో గుడసమన్వితః,
అశ్మరీం పాతయత్యాశు వస్తిశూలంచ నాశయేత్. ౨౬

టీ. ఉలిమిడిపట్టకషాయమున బెల్లముకలిపిత్రాగిన అశ్మరి పడుటయేగాక వస్తిశూల ను.

### శుంఠ్యాదికషాయము

శుంఠ్యగ్నిమంథాపామార్గశిగ్రువారుణగోక్షురైః,
అభయారగ్వధయుతైః క్వాథం కుర్యాద్విచక్షణః. ౨౭
రామఠక్షారలవణచూర్ణం దత్వా పిబేన్నరః,
అశ్మరీమూత్రకృచ్ఛ్రఘ్నం దీపనం పాచనం పరమ్. ౨౮

---

* ఏలకులు మొదలైనవానికి భాగవృద్ధిమూలమున చెప్పబడలేదు. టీకలో హేతువు కానరాదు.

తా. శొంఠి, సుగంధిపాల, ఉత్తరేణి, మునగవేరుపట్ట, ఉలిమిడిపట్ట, పల్లేరు కాయ, ఏలకి, కుంకుడుకాయ, ఆవాలు. ఇవి సమభాగములుగ కషాయము పెట్టి అందు యవక్షారము, సైంధవలవణము వీనిని చేర్చి సేవించిన అశ్మరి, మూత్రకృచ్ఛ్రము నశించుటయేగాక దీపనపాచనములు కలుగును.

## పాషాణభేదికషాయము

పాషాణ బిద్వరుణగోక్షురకోరుబూక
క్షుద్రాద్వయేక్షురకమూలకృతః కషాయః,
దధ్నా యుతో జయతి మూత్రవిబంధశుక్ర
దోషాశ్మరీమపి చ శర్కరయా సమేతామ్.

తా. పాషాణభేది, ఉలిమిడిపట్ట, పల్లేరు, ఆముదపువేరు, వాకుడువేరు, నేరు, గొలిమిడివేరు వీనిని కషాయముపెట్టి పెరుగుచేర్చి పుచ్చుకొనిన మూత్రాఘా శుక్రదోషము, (ఉగ్రమగు) అశ్మరి, శర్కరాశ్మరి ఇవి నివర్తించును.

## కులుత్థకషాయము

పలద్వయమితే క్వాథే కులిత్థస్య శృతే తు యః,
లవణం శరపుంఖేన సార్థం మాషద్వయోన్మితమ్.
క్షిప్త్వా పిబేత్పతేత్తస్య మూత్రేణ సమమశ్మరీ,
శర్కరా సికతా చాపి దృష్టమేతదనేకధా.

తా. రెండుపలములు గోరువెచ్చని ఉలవలకషాయముగ్రహించి అందు ... వలవణము, వెంపలివేరుచూర్ణము వీనిని రెండుమాషములయెత్తువంతున కలిపి పుచ్చుకొ అశ్మరి మూత్రముతో బైటికి వెడలుటయేగాక శర్కరాశ్మరి, సికతాశ్మరి ఇవినిన చును. ఇది యనేకసార్లు ప్రత్యక్షముగా జూడబడెను.

## మంజిష్ఠాదిచూర్ణము

మంజిష్ఠా త్రాపుసం బీజం జీరకశ్శతపుష్పికా,
ధాత్రీఫలం బదరకం గంధకంచ మనశ్శిలా.
ఏతేషాం సమభాగానాం చూర్ణం టంకమితం నరః,
భక్షయే న్మధునా సార్థం పతేత్తస్యాశ్మరీ ధ్రువమ్.

తా. మంజిష్ఠ, దోసవిత్తులు, జీలకఱ్ఱ, సదాప, ఉశిరికవొలుపు, రేగుగిజరు, వేసిన గంధకము, శుద్ధిచేసినమణిశిల వీనినన్నియు సమభాగములుగ చూ ప్రమాణము తేనెతో సేవించిన అశ్మరి బయలువెడలును. ర

## త్రికంటకాదిచూర్ణము

త్రికంటకస్య బీజానాం చూర్ణం మాక్షికసంయుతం,
అవిక్షీరేణ సప్తాహం పిబేదశ్మరిభేదనమ్. ౩౪

తా. పల్లేరుకాయలచూర్ణమునందు తేనె, మేకపాలుకలిపి ౭ దినములు పుచ్చు అశ్మరి నివర్తించును.

## వరుణాదిఘృతము

వరుణస్య తులాం క్షుణ్ణాం జలద్రోణే విపాచయేత్,
పాదశేషం పరిస్రావ్య ఘృతప్రస్థం విపాచయేత్. ౩౫
వారుణీ కదళీబిల్వం తృణజం పంచమూలకం,
అమృతాత్వశ్మజం దేయం బీజం చత్రపుసస్య చ. ౩౬
శతపర్వాతిలక్షారః పలాశక్షారఏవచ,
యూథికాయాశ్చ మూలాని కర్షాంశాని సమర్పయేత్. ౩౭
అస్య మాత్రాం పిబేజ్జంతుర్దేశకాలాద్యపేక్షయా,
జీర్ణేచాను పిబేత్సర్వమజీర్ణే మస్తుమేవచ. ౩౮
అశ్మరీం శర్కరాం చైవ మూత్రకృచ్ఛ్రం చ నాశయేత్,

తా. ఉలిమిడిపట్ట ౧౦౦ పలములు నలియగొట్టి, ద్రోణప్రమాణోదకమునందు నాలవపాలుమిగులునటుల కషాయముకాచి వడియగట్టి అందు ౧ ప్రస్థము నెయ్యి (వారుణి) మద్యముచేర్చి, అరటిగడ్డ, బిల్వపలము తృణపంచమూలములు, తిప్పతీగ, ...తు, ములుదోసవిత్తులు, గరికెవేరు తిలజక్షారము, పలాశక్షారము, అడవిమల్లెవేరు వీని ...ము ప్రత్యేకము ౧ కర్షప్రమాణము చూర్ణించివైచి కలియబెట్టి నెయ్యిమిగులు ...వండి దించి దేశకాలానుగుణ్యముగ జీర్ణశక్తికలిగియుండువాడు సేవించవలయును. ...క్తిలేనివాడు దీనిని సేవించి పిదప పెరుగుమీదితేటను పుచ్చుకొనిన అశ్మరి, శర్కర, ...త్రకృచ్ఛ్రము ఇవి నివర్తించును.

## పాషాణభేదిరసము

శుద్ధసూతా ద్ద్విధాగంధం శిఖితుత్థం రసోపమమ్. ౩౯
శ్వేతా పునర్నవా వాసాగిరికర్ణీరసోద్భవైః,
ప్రతిద్రావై స్త్ర్యహం మర్ద్యం శుష్కం క్షిప్త్వాతు సంపుటే.రం
స్వేదయే ద్వాలుకాయంత్రే దినం తచ్చ విచూర్ణయేత్,

పాషాణభేదం సంయోజ్య చూర్ణతుల్యం ద్విమాషకం,
భక్షయేదశ్మరీం హంతి రసః పాషాణవజ్రకః. ౪౮
గోపాలకర్కటీమూల క్వాథం మధుయుతం పిబేత్,
గోకంటకశుభా భద్రా మూలక్వాథం పిబేన్నిశి. ౪౯

తా. శుద్ధరసము ౧ భాగము, శుద్ధగంధకము ౨ భాగములు వీనిని ఖల్వమునం తెల్లగలిజేరు రసములో ౧ దినము మర్దించి గాజుకుప్పెయందునించి మూతిని బిగించి మము భూధరపుటంబిడి చల్లారినపిదప దీసి మెత్తగ మార్దించి చూర్ణమునకు సమము పిండివేళ్ల చూర్ణమును చేర్చి పవటియందు బుడమవేరు దోస గింజలువీని కషాయములో చేర్చి ౨ మాషములయెత్తు ఔషధమును రాత్రులయందు పల్లేరు, వెదురుప్పు, భద్ర వీనికషాయముతోడను సేవించిన అశ్మరీరోగములన్నియు నశించును.

పథ్యములు

కుళుత్థముద్గగోధూమజీర్ణశాలి యవాహితాః,
ధన్వామిషం తండులీయం జీర్ణం కూశ్మాండకం ఫలమ్. ౫౦
ఆర్ద్రికం యావశూకశ్చ పథ్యమశ్మరిరోగిణాం,

తా. ఉలవలు, పెసలు, గోధుమలు, పాతబియ్యము, యవలు, నిర్జలప్రదేశము డు జంతుమాంసము, చిర్రికూర, గుమ్మడిపండు, అల్లము, యవక్షారము ఇవియన్నియు రోగములయందు పథ్యములని యెరుఁగవలయును.

వస్తి వమనంచ లంఘనం వగాహనం స్వేదనవారిసేచనే. ౫౧
ః కుళుత్థాశ్చ పురాణశాలయోమద్యాని ధన్వాండజసంభవోరసః,
ణకూశ్మాండఫలంచ ఝిల్లిగోకంటకో వారుణ మార్ద్రికంచ. ౫౨
ాణభేదో యవశూకజంచ భిత్త్వా సమాకర్షణమశ్మనాశ్చ,
ని సర్వాణి భవంతి సర్వముదేఽశ్మరీరోగనిపీడితానామ్. ౫౩

తా. విరేచనము, వస్తికర్మ, వమనము, లంఘనము, చెమటదీయుట, స్నానము, ంపై ఉదకము ప్రోక్షించుట, యవలు, ఉలవలు, పాతసన్నబియ్యము, మద్యము, శమునందు జనించిన పక్షిమాంసరసము, పాతగుమ్మడికాయ, ఝిల్లిశాకము, పల్లేరు, డి, అల్లము, కొండపిండివేరు, యవక్షారము ఇవియు మూత్రస్థానమునందుండు భేదించి బైలుపరుచుట ఇవి అశ్మరీరోగములకు హితకరపథ్యములని యెరుంగ

### అపథ్యములు

మూత్రస్య శుక్రస్య మలస్య రోధం విష్టంభిరూక్షం గురుచాన్నః
విరుద్ధపానాశనమశ్మరీ వా న్వ్రివర్జయేత్సంతత మప్రమత్తః.

తా. మూత్రము, శుక్రము, వీని వేగముల సద్దగించుట, మలమును బంధి చేయునట్టి అన్నము, రూక్షాన్నము, గుర్వన్నము, పానము, విరుద్ధాన్నపానము యన్నియు అపథ్యములని యెరుంగవలయును.

గద్యము. ఇతి శ్రీమదాపస్తంబసూత్రకులసుధార్ణవపూర్ణసుధాకర, శ్రీవత్సగోత్రతి విద్యాప్రవీణ, శ్రీమదమరేశ్వరభట్టారకప్రియతనూజ, భైషజ్య విద్యాపారీణ పాండిత్యప్రవీణ, శ్రీమందిచ్రకంఠవల్లభాచార్యవిరచిత వైద్యచింతామణౌ మూత్రకృచ్ఛ్ర మూత్రఘాత అశ్మరీప్రకరణం నామ ఏకాదశోవిలాసః.

చెన్నపురి: వావిళ్ల రామస్వామిశాస్త్రులు అండ్ సన్స్ వారి
'వావిళ్ల' ప్రెస్సున ముద్రితము.—1952

# వైద్యగ్రంథములు

| | | ప్రతి 1-కి రూ. | అ. |
|---|---|---|---|
| ంజరి | ... | 0 | 6 |
| నమంజరి | ... | 0 | 12 |
| గహృదయము, సూత్రస్థానము | ... | 8 | 0 |
| డిటో చికిత్సాకల్పస్థానములు | ... | 6 | 0 |
| డిటో శారీరనిదానస్థానములు | ... | 4 | 0 |
| డిటో ఉత్తరస్థానము | ... | 6 | 0 |
| ర్వేదసారసంగ్రహనిధి | ... | 4 | 0 |
| ల్ గుర్బా, యూనానివైద్యము | ... | 5 | 0 |
| ంహిత, సూత్రస్థానము | ... | 8 | 0 |
| ,, శారీర, ఇంద్రియ, నిదాన, విమానస్థానములు | ... | 6 | 0 |
| ,, చికిత్సాస్థానము | ... | 10 | 0 |
| ,, సిద్ధి-కల్పస్థానములు | ... | 4 | 0 |
| నము, ఆంధ్ర తాత్పర్యసహితము | ... | 0 | 8 |
| తశ్లోకి ,, | ... | 0 | [illegible] |
| సమారతంత్రము ,, | ... | 0 | 10 |
| హము ,, | ... | 5 | |
| రంగము ,, | ... | 1 | 4 |
| సారము ,, | ... | 4 | 0 |
| బీయము ,, | ... | 12 | 0 |
| ల్పము, సాంధ్రతాత్పర్యము | ... | 0 | 12 |
| త్వనిర్ణయము ,, | ... | 0 | 6 |
| వైద్యవిజ్ఞానము, తెనుగువచనము | ... | 1 | 8 |
| పర్య, భోజరాజకృతము, ఆంధ్రపద్యలఘుటీకలతో | ... | 0 | 6 |
| ాకరము, ఆంధ్ర తాత్పర్యము | ... | 8 | 0 |
| ార్తాండము ,, | ... | 0 | 12 |
| బరాజీయము, సద్వైద్యజీవనము | ... | 0 | 12 |
| ణమహోదధి, తెనుగువచనము | ... | * | |
| కసంహిత, ఆంధ్రతాత్పర్యసహితము | ... | 8 | 0 |
| యుర్వేదము, తాత్పర్యసహితము | ... | 0 | 0 |
| రకృతత్రిశతి ,, | ... | 6 | 12 |
| తశారీరము ,, | ... | 3 | 0 |
| నిఘంటువు, అభిధానరత్నమాల | ... | 1 | 0 |

# నిఘంటువులు

త్రికాండశేషము, సటీక ...
విశ్వకోశము, (విశ్వనిఘంటువు) సటీక ...
మేదినీకోశము ,, ...
హారావళి, ఏకాక్షరీకోశము ,, ...
అమరము, ప్రథమకాండము మూలము టీక ...
అమరము 3 కాండలు, మూలము ...
అమరము. సటీక, మేలుకాగితములు, కలికో ...
వావిళ్ళనిఘంటువు 1-వ సంపుటము (అ మొదలు ఔ వఱకు) ...
,, 2-వ సంపుటము (క మొదలు ఘ వఱకు) ...
శబ్దార్థచంద్రిక, శ్రీమహాకాళి సుబ్బారాయకృతఆంధ్రనిఘంటువు
లఘుశబ్దార్థచంద్రిక ,, ...
శ్రీవేంకటేశాంధ్రము, పద్యము ...
ఆంధ్రనామసంగ్రహము, ఆంధ్రనామశేషము, సాంబనిఘంటువు,
టీక, అకారాద్యనుక్రమణికతో ...
బాలచంద్రోదయము, అలఘుకౌముది ...
నేటికాలపుకవిత్వము, శ్రీ ఉ॥ ఉమాకాన్తముగారిది ...
తెనుగుసామెతలు with English Translation by Captain Carr
Translation Guide, English to Telugu & *Vice Versa*
సులక్షణసారము, సటీక, క్రొత్తకూర్పు ...
ఆంధ్రశబ్దమంజరి, బ॥ సీతారామాచార్యులు ...
Sankaranarayana's English-Telugu Dictionary, శ్రీశంకర
నారాయణగారి నిఘంటువు, (ఇంగ్లీషుపదములకు తెనుఁగు
అర్థముగలది) ...
English-Telugu Pocket Dictionary ఇంగ్లీషు-తెనుఁగు
పాకెట్టుడిక్షనరి ...
సంస్కృతాంధ్రనిఘంటువు (సంస్కృతపదములకు తెనుగు అర్థముగలది)
ఆంధ్రభాషాభూషణము, పద్యవ్యాకరణము ...
ప్రౌఢవ్యాకరణము, బ॥ సీతారామాచార్యులు ...
బాలవ్యాకరణము, చిన్నయసూరిగారిది ...
డిటో శ్రీ బులుసు వేంకటరమణయ్యగారి టీకతో ...
ఘువ్యాకరణము, శ్రీ వేదము వేంకటరమణశాస్త్రి ...
[illegible]త్తరాంధ్రవ్యాకరణము
పోస్టుబాక్సు